RAMAYANA Tour Package in SRI LANKA.
FIXED GROUP DEPARTURE ON 24 JAN'18.
INR 34,999* Per person . 4Nights / 5Days
1N Dambulla / 2N Kandy / 1N Negambo
Above cost including:
Airfare ex Hyderabad on Srilankan Airlines / Current Taxes / Visa charges.
Stay for 4N in Budget hotel with Breakfast- Lunch - Dinners / Transfers.
Visit 4 Ramayana Sites & Shankari Devi temple (Shakti Peetam)
City tour of Kandy / City tour of Nuwara Eliya / City tour of Colombo.
*Terms & Conditions Apply :
Valid for booking before 08 DEC'17 Only.
Contact us @ Hyd office :
040 23311495 / 9553304546
SriLankan Holidays

ఆంధ్రభూమి

THAILAND DELIGHT
With 1N SRILANKA FREE
GROUP DEPARTURE ON 07JAN'18
INR 27,999* Per Person.
4Nights / 5Days
Above cost includes :
Airfare ex Hyderabad on Srilankan Airlines / Airport Taxes.
Airport transfers / 2N Pattaya - 1N Bangkok - 1N Negambo
Stay in 3* Hotel with Breakfast / Coral island tour with lunch
City tour of Bangkok / City tour of Colombo.
*Terms and conditions apply:
Booking First come basis only / Govt Taxes extra.
Visa charges extra / Rates are subject to change.
Contact us @ Hyd office :
040 23311495 / 9553304546.
SriLankan Holidays

సంపుటి: 29 . సంచిక: 187 | విజయవాడ సిటీ | హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, రాజమహేంద్రవరం, అనంతపురం, కరీంనగర్, నెల్లూరు | www.andhrabhoomi.net | గురువారం 7 డిసెంబర్, 2017 | 20 పేజీలు | ధర: ₹3.00



నేనేంటో.. నాకు తెలుసు!

- ఎవరిని ఎలా ఎదుర్కోవాలో బాగా తెలుసు..
- రాజకీయ ప్రయాణంపై క్లారిటీ ఇచ్చిన పవన్

ఆంధ్రభూమి బ్యూరో

విశాఖపట్నం, డిసెంబర్ 6: తన రాజకీయ భవిష్యత్‌పై నిన్న మొన్నటి వరకూ స్పష్టత లేని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పుడు పొలిటికల్ ప్రయాణంపై స్పష్టత తీసుకున్నట్టు కనిపిస్తోంది. విశాఖలో బుధవారం జరిగిన పార్టీ కార్యకర్తల తొలి సమావేశంలో పవన్ విసిరిన పంచ్ డైలాగులు అన్ని రాజకీయ పార్టీలను ఒక్కసారిగా అయోమయంలో పడేశాయి. 2014 ఎన్నికల్లో బీజేపీ, టీడీపీలకు కాపుకాసిన పవన్ కళ్యాణ్, 2019 ఎన్నికల్లో ఆయన ఏ పార్టీకి వెన్నుదన్నుగా ఉంటారోనన్న అంశంపై రాజకీయ పార్టీల్లో చర్చోపచర్చలు సాగుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్‌ను ట్రంప్ కార్డుగా వాడుకోవాలని టీడీపీ, బీజేపీలు ప్రయత్నిస్తున్నాయి. పవన్‌కు వ్యతిరేకంగా పల్లెత్తు మాట కూడా మాట్లాడొద్దని బీజేపీ అధిష్ఠానం పార్టీ శ్రేణులకు సూచించడం వలనే, మోదీపై పవన్ ప్రత్యక్ష, పరోక్ష విమర్శలు చేసినా ఆ పార్టీ నేతలు స్పందించలేదు. ఇక జగన్ దూకుడును తట్టుకోవాలంటే పవన్‌ను పవర్‌ఫుల్ వెపన్‌గా వాడుకోవాలని చంద్రబాబు ఆలోచిస్తున్నారు. అయితే, బుధవారం విశాఖ వేదికగా మాట్లాడిన పవన్ కళ్యాణ్, రెండు పార్టీలకు సమాన దూరాన్ని పాటిస్తానే తప్ప మద్దతిచ్చేది లేదని కుండ బద్దలు కొట్టేశారు. అలాగే, వైసీపీకి ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ఇవ్వనని తేల్చి చెప్పేశారు.

రాజకీయంగా ఎదగాలంటే అనుభవం కలిగిన రాజకీయ పార్టీల సహకారం కొంతవరకూ తీసుకోవాలని, దాని ఆసరాగా ఎదగాలని పవన్ తన ప్రసంగంలో పేర్కొనడం వెనుక ఆయన దూరాలోచనను అర్థం చేసుకోవచ్చు. 2014 నుంచి ఇప్పటి వరకూ బీజేపీ, టీడీపీల - మిగతా 7వ పేజీలో

ఏ పార్టీ కాదనుచును
కాపాడే గబ్బరునని కాలును దువ్వే
ఈ పవన మెట్లు వీచునొ
ఏ పక్షము వైపు మొగ్గు ఎరుగన్ తరమే?!

అయోధ్యపై సయోధ్య!?

- వివాదాన్ని త్వరగా ముగించాలి
- అదే.. దేశానికీ మంచిది
- తీర్పు ఏదైనా శిరసావహిస్తాం
- స్పష్టం చేసిన హాజీ మహబూబ్
- సిబల్ వాదనపై సున్ని ఆగ్రహం
- ఇరకాటంలో పడిన కాంగ్రెస్
- తెరవెనుక కథ నడుపుతున్న ఎన్డీయే?
- 2018 నాటికి ముగించే యోచన



ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: అయోధ్యలో రామమందిర నిర్మాణానికి ఏకాభిప్రాయం కుదురుతుందా? సున్ని వక్ఫ్ బోర్డు సభ్యుడు హాజీ మహబూబ్ చెబుతున్నది నిజమే అయితే వందల సంవత్సరాలుగా కొనసాగుతున్న బాబ్రీ మసీదు, రామజన్మభూమి వివాదానికి తెరపడి అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. వీలైనంత త్వరగా వివాదానికి తెరదించేందుకు వెంటనే సుప్రీం కోర్టు విచారణ ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. 2019 లోక్‌సభ ఎన్నికలు పూర్తయ్యేంత వరకు కేసు విచారణ వాయిదా వేయాలన్న కపిల్ సిబల్ డిమాండ్‌ను ఆయన తోసిపుచ్చారు. ఆయన సున్ని వక్ఫ్ బోర్డు న్యాయవాదిగా కాకుండా కాంగ్రెస్ లాయరుగా మాట్లాడారని అభిప్రాయపడ్డారు. 'ఎవరి రాజకీయం వారు చేస్తున్నారు. ఇది మంచిది కాదు. ఈ వివాదంపై సుప్రీం కోర్టు వెంటనే విచారణ పూర్తి చేసి తీర్పు చెప్పాలి' అని హాజీ మహబూబ్ బుధవారం డిమాండ్ చేశారు. సుప్రీం తీర్పు శిరసావహిస్తామని కూడా ప్రకటించారు. 'అయోధ్యలో రామమందిర నిర్మాణానికి అత్యున్నత కోర్టు ఆదేశిస్తే అలాగే కానివ్వండి. అయితే వివాదానికి వీలైనంత త్వరగా తెరదించితే దేశానికి మంచిది' అని మహబూబ్ అభిప్రాయపడ్డారు. సున్ని వక్ఫ్ బోర్డుకు చెందిన మరో ఇద్దరు సభ్యులూ ఇదే అభిప్రాయం వ్యక్తం చేయడం గమనార్హం. అయోధ్యలో - మిగతా 7వ పేజీలో



గడ్చిరోలి ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన నక్సల్స్

ఏడుగురు నక్సల్స్ హతం

ప్రాణహిత తీరంలో భారీ ఎన్‌కౌంటర్

ఆంధ్రభూమి బ్యూరో

ఆదిలాబాద్, డిసెంబర్ 6: మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా ప్రాణహిత నదీ తీరంలో బుధవారం తెల్లవారుజామున పోలీసులు, నక్సల్స్‌కు మధ్య జరిగిన భీకర ఎదురుకాల్పుల ఘటనలో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. మావోయిస్టుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గడ్చిరోలి జిల్లా సిరోంచ తాలూకా ఇంగనూర్‌కర్లాడి అటవీ ప్రాంతంలో పీపుల్స్ - మిగతా 7లో

ఇదిగో.. డియస్సీ

- 2018 షెడ్యూల్ విడుదల
- 12,370 టీచర్ పోస్టుల భర్తీ
- 15న నోటిఫికేషన్
- 26 నుంచి దరఖాస్తుల స్వీకరణ
- మార్చి 23 నుంచి పరీక్షలు
- డిసెంబర్ -జనవరిలో టెట్
- మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడి

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 6: రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ప్రభుత్వం శుభ వార్త అందించింది. 12,370 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకోసం డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ (డిఎస్సీ) 2018 నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేసింది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే పోస్టింగ్‌లు ఇచ్చేలా షెడ్యూల్‌ను రూపొందించింది. సచివాలయంలోని నాలుగో బ్లాక్ పబ్లిసిటీ సెల్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు డీఎస్సీ 2018 షెడ్యూల్‌ను ప్రకటించారు. రాష్ట్రాన్ని నాలెడ్జ్ సెంటర్‌గా, ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందన్నారు. ఇందుకోసం రూ.23,209 వేల కోట్లకు పైగా వెచ్చిస్తోందన్నారు. కేవలం పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.5 వేల కోట్లను ప్రభుత్వం ఖర్చుపెడుతోందన్నారు. డిఎస్సీ 2018 ద్వారా 12,370 పోస్టులు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఈ పోస్టుల్లో స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ, లాంగ్వేజ్ పండిట్ పోస్టులు 10,313, మోడల్ పాఠశాలల్లో 1,197, స్పెషల్ ఎడ్యుకేటర్‌కు సంబంధించిన 860 పోస్టులు ఉన్నాయన్నారు. 10,313 పోస్టులకు ఆర్థిక శాఖ అంగీకారం తెలిపిందని, మిగిలిన పోస్టులకు క్లియరెన్స్ రావాల్సి ఉందన్నారు. డిఎస్సీ - మిగతా 7వ పేజీలో



మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు



కందిపప్పు గింజలతో జనగణమన గీతం చెక్కుతున్న కౌశిక్. ఇన్‌సెట్‌లో కందిపప్పుతో జనగణమన గీతం

భళా.. కౌశిక్ కళాప్రతిభ!


- కందిపప్పుతో జనగణమన మలచిన వైనం
- గిన్నిస్ బుక్‌లో చోటుకోసం యత్నం

విజయవాడ (బెంజిసర్కిల్), డిసెంబర్ 6: అకుంఠిత దీక్ష... అధ్యాపకుల తర్ఫీదు.. తల్లిదండ్రుల ప్రోత్సాహం.. లక్ష్యసాధనలో అలుపెరగని ప్రయత్నం.. కలగలిపి ఒక బాలుడిని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ దరిచేరేలా చేసింది. జనగణమన గేయంతో దేశ భక్తిని పెంపొందించే క్రమంలో మరెందరికో స్ఫూర్తినిచ్చేలా.. కౌశిక్ తన కళా ప్రతిభతో కందిపప్పు గింజలతో జనగణమన గీతాన్ని తీర్చిదిద్దిన తీరు అద్భుతాన్ని తలపించింది. అలసటను పక్కనపెట్టి నిర్విరామంగా పదిగంటలపాటు శ్రమించి చివరకు విజయం సాధించాడు.

విజయవాడ నగరంలోని మారుతీనగర్‌లో నివాసముంటున్న ఇమ్మరశెట్టి విశ్వనాథ శ్రీనివాస్ కుమారుడు కౌశిక్ స్థానిక నారాయణ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. చిన్ననాటి నుండి సృజనాత్మకతను ప్రదర్శించే కౌశిక్ ఏదైనా వినూత్నంగా ప్రయత్నించాలని చివరకు జనగణమన గీతాన్ని వినూత్నంగా రాయాలని తలచాడు. ఇప్పటి వరకు కందిపప్పుతో జనగణమన గీతాన్ని ఎవరూ ప్రదర్శించలేదని గుర్తించి, ఆ దిశగా ప్రయత్నానికి పదునుపెట్టాడు. ఇదేక్రమంలో సుమారు ఏడాదిపాటు మైక్రో కార్వింగ్ ద్వారా కందిపప్పు గింజలను అక్షరాలుగా చెక్కి జనగణమన గీతాన్ని రూపొందించే ప్రయత్నం చేశాడు. చివరకు పూర్తిస్థాయిలో నేర్చుకున్న తరువాత చివరగా గిన్నిస్ బుక్ రికార్డ్స్ కోసం బుధవారం సాహసించాడు. దీనిలో భాగంగా బుధవారం తన గృహంలో ఉదయం 10.30 గంటల నుండి కందిపప్పు గింజలతో జనగణమన గీతాన్ని చెక్కటం ప్రారంభించి రాత్రి తొమ్మిది గంటల ప్రాంతానికి పూర్తి గీతాన్ని చెక్కి అందరినీ అబ్బుర పరిచాడు. జనగణమన గీతంలోని మొత్తం 288 అక్షరాలను కందిపప్పు గింజలపై ఒక పదునైన బ్లేడ్ సహాయంతో సుందరంగా చెక్కి తీర్చిదిద్దాడు.

ఈక్రమంలో ఎటువంటి అలసట, వైద్య పరమైన చిక్కులు వచ్చినా సత్వరం వైద్యం అందించేందుకు వైద్యుడి పర్యవేక్షణలో రికార్డును నెలకొల్పాడు. అక్షరాలు చెక్కిన తీరు బాలుడి సంవత్సరాల కృషిని ప్రతిబింబించింది. కౌశిక్ ప్రయత్నాన్ని ఆద్యంతం జ్యూరీ మెంబర్ల పర్యవేక్షణలో పూర్తిగా రికార్డ్ చేశారు. కౌశిక్ చేసిన ప్రయత్నాన్ని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌కి పంపిస్తున్నామని, రెండు రోజుల్లో వారి నుండి ప్రతి స్పందన వస్తుందని, కౌశిక్‌కు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుడు శివ 'ఆంధ్రభూమి'కి వివరించారు.

ఇప్పటి వరకు ఇటువంటి ప్రయత్నం ఎక్కడా ఎప్పుడూ చేయలేదని, తమ కుమారుడి ప్రయత్నం తప్పకుండా రికార్డ్స్‌లో నమోదు అవుతోందని కౌశిక్ తండ్రి శ్రీనివాస్ తెలిపారు. విషయం తెలుసుకున్న తెదేపా యువనేత దేవినేని అవినాష్‌తో పాటు పలువురు నగరానికి చెందిన ప్రముఖులు కౌశిక్‌ను కలిసి అభినందించారు. కార్వింగ్‌లో కౌశిక్‌కు తర్ఫీదునిచ్చిన గురువు శివ, పిల్లాడిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు పలువురు అభినందనలు తెలిపారు.



మే 10న నీట్

65 వేల సీట్లకు
12 లక్షల మంది హాజరు

ఆంధ్రభూమి బ్యూరో

హైదరాబాద్, డిసెంబర్ 6: దేశవ్యాప్తంగా మెడికల్, డెంటల్ కాలేజీల్లో అడ్మిషన్లకు నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (నీట్ యుజి- 2018)ను వచ్చే ఏడాది మే 10న నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ జనవరిలో మొదలవుతుంది. దరఖాస్తులను మార్చి మొదటివారం వరకూ ఆన్‌లైన్‌లో పంపించుకునేందుకు, ఫీజు చెల్లించేందుకు గడువు ఉంటుంది. దరఖాస్తులో ఆధార్ కార్డు నెంబర్‌ను నమోదు చేయాల్సి ఉంది. అలాగే మొబైల్ నెంబర్, ఇమెయిల్‌ను కూడా ఇవ్వాలి. కనీసం 17 ఏళ్ల వయస్సు నిండిన వారే నీట్‌కు అర్హులు కాగా ఎస్సీ, ఎస్టీ , ఓబీసీలకు మాత్రం ఐదేళ్ల వయోపరిమితి ఉంటుంది. 2017 కంటే ముందు నీట్‌కు హాజరైన వారు ఈసారి పరీక్ష రాసేందుకు అనర్హులు. దేశవ్యాప్తంగా 470 మెడికల్, 308 డెంటల్ కాలేజీల్లో 65,170 సీట్లు ఎంబిబిఎస్‌లోనూ, మరో 25,730 సీట్లు బిడిఎస్‌లోనూ అందుబాటులో ఉన్నాయి. గత ఏడాది పరీక్షకు 10,90,085 మంది దరఖాస్తు చేయగా, అందులో 6,11,539 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు.

ఇంటర్ ఫీజు చెల్లింపునకు గడువు

ఇంటర్ ఫస్టియర్ పరీక్షలకు హాజరయ్యే ప్రైవేటు అభ్యర్థులు అటెండెన్స్ మినహాయింపునకు దరఖాస్తు చేసుకునే గడువును డిసెంబర్ 30 వరకూ పొడిగించినట్టు బోర్డు కార్యదర్శి డాక్టర్ ఎ అశోక్ తెలిపారు. అయితే వీరు వెయ్యి రూపాయిలు అదనంగా చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు.

సాంకేతిక విద్యారంగంలో విశేష కృషి చేస్తూ అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పిన హోలీ మేరీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌కు నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (నేక్) ఎ గ్రేడ్ ఇచ్చినట్టు సంస్థ చైర్మన్ డాక్టర్ అరిమండ వరప్రసాద్ రెడ్డి, కార్యదర్శి అరిమండ విజయ శారదారెడ్డి, డైరెక్టర్ పి భాస్కరరెడ్డిలు తెలిపారు. ఇటీవల కాలేజీని సందర్శించిన నేక్ బృందం అన్ని డిపార్టుమెంట్లకు ఏ గ్రేడ్ ఇచ్చిందని అన్నారు.



స్మార్ట్ నగరాలకు 'మాస్టర్ ప్లాన్'

● యూఎంటీసీ సంస్థకు టెండర్లు ఖరారు

ఆంధ్రభూమి బ్యూరో


గుంటూరు, డిసెంబర్ 6: రాష్ట్రంలో స్మార్ట్ నగరాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపకల్పన జరుగుతోంది. రెండు దశల్లో 9 నగరాలకు రెండు దశల్లో కాంప్రెహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ (సీఎంపీ)ని సిద్ధంచేసే బాధ్యతను గుర్‌గావ్‌కు చెందిన మెస్సర్స్ యూఎంటీసీ సంస్థకు అప్పగించనున్నారు. ఇందుకు సంబంధించి త్వరలో అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్, పురపాలకశాఖలతో సంస్థ ఒప్పందం కుదుర్చుకో నుంది. తొలిదశలో ఐదు నగరాలు ఏలూరు, కాకినాడ, నెల్లూరు, ఒంగోలు, రాజమండ్రి రెండవ దశలో అనంతపురం, చిత్తూరు, కడప, కర్నూలు నగరాల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 14 నగరాలను స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో విజయనగరం, శ్రీకాకుళం, మచిలీపట్నం, గుంటూరు, తెనాలి పట్టణాలు కూడా ఉన్నాయి. వీటిలో గుంటూరు, తెనాలి సీఆర్డీఏ పరిధిలో ఉన్నందున మాస్టర్‌ప్లాన్ ఇప్పటికే సిద్ధమైంది. కాగా విజయనగరం, శ్రీకాకుళం, మచిలీపట్నం పట్టణాల అభివృద్ధికి వెసులుబాటు కల్పించాల్సిందిగా ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదన చేయనుంది. కాంప్రెహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ (సీఎంపీ)కి మొత్తం నాలుగు సంస్థలు ఫైనాన్స్, టెక్నికల్ బిడ్‌లలో పోటీపడ్డాయి. ఢిల్లీకి చెందిన డిమిట్స్, చెన్నైకు చెందిన మెసర్స్ ఎల్ అండ్ టీ ఇన్‌ఫ్రా ఇంజనీరింగ్, గుర్‌గావ్‌లోని ఏసీఆర్‌ఏ, యూఎంటీసీ సంస్థల దరఖాస్తులు పరిశీలించిన అనంతరం యూఎంటీసీ సంస్థకు అన్ని అర్హతలు ఉన్నట్లు తేలింది. ఈ మేరకు కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ నగరాల అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. మొదటి రెండు దశల్లో 9 పట్టణాలకు సంబంధించి 20 ఏళ్ల కాల వ్యవధిలో పెరుగుతున్న జనాభా, మౌలిక వసతుల కల్పన, ఆర్థికాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, భౌగోళిక స్థితిగతులపై సంస్థ అధ్యయనం చేసి ప్రణాళిక రూపొందిస్తుంది. ప్రస్తుతం నగరాలు, పట్టణాల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న నేపథ్యంలో స్మార్ట్ నగరాలకు అంకురార్పణ జరుగుతోంది. మాస్టర్‌ప్లాన్ పర్యవేక్షణ బాధ్యతలను అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ పర్యవేక్షిస్తుంది. ఈ మేరకు ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీచేసింది.

ప్రజల విరాళాలతో పోలవరం?

- ప్రజాఉద్యమంగా మారనున్న నిధుల వ్యవహారం
- సోషల్ మీడియాలో వెల్లువెత్తుతున్న స్పందన
- కేంద్రంపై పెరుగుతున్న నెటిజన్ల వ్యతిరేకత
- ఎంపి మాగంటి సమక్షంలో విరాళాలిస్తామన్న కృష్ణాడెల్టా రైతులు
- ఉద్యోగ, వ్యాపార వర్గాలు విరాళాలివ్వాలని పిలుపు

ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి

అమరావతి, డిసెంబర్ 6: తమిళనాడులో జల్లికట్టు ఉద్యమం గుర్తుందా? జల్లికట్టు క్రీడను కోర్టు నిషేధించిన సమయంలో దానిని వ్యతిరేకిస్తూ ప్రజలు ఎవరికి వారు మెరినాబీచ్ వద్దకు లక్షలాదిమంది హాజరయి దేశాన్ని విభ్రమపరిచారు. నాయకుడు లేని ఆ ఉద్యమానికి కేంద్రమే తలవంచింది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం ప్రాజెక్టు వ్యవహారం కూడా అదే దారి పట్టనుందా? అవును.. సోషల్ మీడియాలో వివిధ వర్గాల ఆగ్రహం, కేంద్ర సహాయ నిరాకరణకు ప్రత్యామ్నాయ మార్గాలు, రైతుల స్పందన చూస్తే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తికి ప్రజలే స్వచ్ఛందంగా విరాళాలిచ్చేందుకు ముందుకువచ్చే పరిస్థితి కనిపిస్తోంది. ప్రతిష్టాత్మకమైన పోలవరం ప్రాజెక్టును వచ్చే ఏడాదిలోగా పూర్తి చేస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ నెరవేరే సూచనలు కనిపించడం లేదు. 2108 కల్లా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం. దీన్ని రాసిపెట్టుకోండి. మీ పత్రికలో రాసుకోండని అసెంబ్లీ సాక్షిగా జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమ వైసీపీ నేత జగన్‌కు చేసిన చాలెంజ్ అమలయ్యే అవకాశం కనిపించడం లేదు. కేంద్రం వేస్తున్న కొర్రీలతో విసిగిపోతున్నట్లు ముఖ్యమంత్రి, మంత్రుల వాదన స్పష్టంగా కనిపిస్తూనే ఉంది. కావాలంటే మీకే ఇస్తాం. మీరే పూర్తి చేయండని సీఎం చంద్రబాబు దండం పెట్టే పరిస్థితి ఏర్పడింది. కొత్తగా తెరపైకి వచ్చిన టెండర్ల రద్దు, కేంద్రం రాష్ట్రానికి పంపుతున్న లెక్కల వివరాలు, కేంద్రజలవనరుల శాఖ ఇస్తున్న నోటీసులు పరిశీలిస్తే, 2019 ఎన్నికల సమయానికి సైతం పోలవరం పూర్తి కాదని స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలో పోలవరం సహా, మిగిలిన పెండింగ్ ప్రాజెక్టులపై కేంద్రం అనుసరిస్తోన్న తాత్సార, సహాయ నిరాకరణ వ్యవహారం చివరకు ఆత్మగౌరవ పోరాటం దిశగా వెళ్లే పరిస్థితి కనిపిస్తోంది. ప్రత్యేక హోదా, ప్యాకేజీ సహా విభజన హామీలను పెండింగ్‌లో పెట్టిన కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వ విధానాలపై, ఇప్పటికే వివిధ వర్గాల్లో ఆగ్రహావేశాలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియాలో ఈ వ్యవహారాన్ని ప్రజలు ఆత్మగౌరవ పోరాటం దిశగా తీసుకువెళ్లాలన్న కాంక్ష వారి వ్యాఖ్యల్లో స్పష్టంగా కనిపిస్తోంది. సోషల్ మీడియాలో దానిపై స్పందన రాను రాను కేంద్రానికి వ్యతిరేకంగా మారుతోంది. ఈ నేపథ్యంలో కేంద్రంపై ఆధారపడే కంటే మన పోలవరం ప్రాజెక్టు మనమే పూర్తి చేసుకుందామన్న ఆత్మగౌరవ భావన పెరుగుతోంది. ఆ ప్రకారంగా.. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో పనిచేసే ఉద్యోగులతో పాటు, వ్యాపార, వాణిజ్య వర్గాలు ముందుకువచ్చి తమ వంతు స్వచ్ఛంద విరాళాలివ్వడం ద్వారా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసుకుందామన్న పిలుపు సోషల్ మీడియాలో తీవ్రస్థాయిలో వైరల్ అవుతోంది. ఈ సందేశాలు ఆండ్రాయిడ్ ఫోన్లు ఉన్న ప్రతి ఒక్కరికీ చేరడంతో పాటు, ఫేస్‌బుక్‌లలో చేరుతుండటం చర్చనీయాంశమయింది. దానికి సంబంధించిన ఓ సందేశంతోపాటు, వేసిన కార్టూన్‌కు అనూహ్య స్పందన లభిస్తోంది. కాగా, పట్టిసీమతో ఇప్పటికే ఆర్థికంగా లబ్ధిపొందిన కృష్ణా డెల్టా రైతాంగంతోపాటు, పశ్చిమ గోదావరి జిల్లా రైతాంగం కూడా ఇలాంటి భావనకు స్పందించి ఎవరికి వారు ముందుకు రావడం బట్టి, కేంద్రంపై వ్యతిరేకత ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతోంది. గత రెండు రోజుల నుంచి ఏలూరు ఎంపి మాగంటి బాబు కృష్ణా డెల్టా ప్రాంతంలోని గ్రామాల్లో పర్యటిస్తోన్న సందర్భంలో, స్వయంగా రైతుల నుంచే ఇలాంటి ప్రతిపాదన రావడం విస్మయపరుస్తోంది. కేంద్రం ఇచ్చే డబ్బుల కోసం ఎదురు చూసే కంటే తామే ఎకరానికి ఇంత అని చందాలు వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని, కృష్ణాడెల్టాకు సకాలంలో నీళ్లిచ్చి తమ ఆదాయం పెంచిన ప్రభుత్వ రుణం తీర్చుకుంటామని, ఈ విషయాన్ని మీరు ముఖ్యమంత్రికి చెప్పండని రైతులే ముందుకు రావడం ఎంపి, ఆయనతో వచ్చిన మంత్రినీ ఆశ్చర్యపరిచింది. దానితో ఈ విషయాన్ని తాను సీఎం దృష్టికి తీసుకువెళతామని ఎంపి బాబు వారికి హామీ ఇచ్చారు. కృష్ణాడెల్టా పరిధిలో 13 లక్షల ఎకరాలున్నాయి. ప్రజల విరాళాలతో పోలవరం పూర్తి చేసుకుని కేంద్రానికి గుణపాఠం చెబుతామన్న ఆత్మగౌరవ పోరాటం క్షేత్రస్థాయికి వెళితే, కేంద్రంలోని బీజేపీ మరింత బలహీనపడటం ఖాయమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇప్పటికే కొన్ని మీడియా సంస్థలు,ప్రజాసంఘాలు పోలవరంపై కేంద్ర సహాయ నిరాకరణకు సంబంధించి ప్రత్యేక చర్చలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.



పోలవరంపై సోషల్ మీడియాలో వచ్చిన కార్టూన్

ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లకు రూ. 1000 కోట్ల రుణం

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 6: రాష్ట్రంలోని వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిధులు సమకూర్చేందుకు వీలుగా 1000 కోట్ల రూపాయలను విజయా బ్యాంక్ నుంచి రుణంగా తీసుకునేందుకు రాష్ట్ర జలవనరుల అభివృద్ధి సంస్థకు బుధవారం ప్రభుత్వం అనుమతిచ్చింది. వివిధ ప్రాజెక్టుల కోసం 3000 కోట్ల రూపాయల మేర నిధులు కావాలని ఆ సంస్థ ప్రతిపాదనలు పంపింది. ఇందులో భాగంగా 1000 కోట్ల రూపాయల మేరకు అనుమతి ఇచ్చింది.

ప్రపంచ బ్యాంక్ రుణానికి ప్రభుత్వం ఆమోదం

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 6: రాష్ట్రంలో నిరంతరాయంగా అందరికీ విద్యుత్ ప్రాజెక్టు కింద ప్రపంచ బ్యాంక్ నుంచి వివిధ విద్యుత్ సంస్థలు 240 మిలియన్ డాలర్ల మేర రుణాన్ని తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అందరికీ విద్యుత్ కింద ప్రపంచ బ్యాంక్ 240 మిలియన్ డాలర్లను, మరో 160 మిలియన్ డాలర్లను ఎఐఐబి అందచేసేందుకు వీలుగా కేంద్రం ఒప్పందం చేసుకుంది. ఆ మేరకు ప్రపంచ బ్యాంక్ నుంచి రుణం తీసుకునేందుకు ఏపీట్రాన్స్‌కో, ఏపీఈపీడీసీఎల్, ఎపీఎస్‌పీడీసీఎల్‌లను అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు బుధవారం జారీ చేసింది. ఆర్థిక శాఖ ఆమోదించడంతో ఈ రుణాలను తీసుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

రూ.21,968 కోట్లతో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు

● మంత్రి లోకేష్

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 6: రాష్ట్రంలో మంచినీటి సరఫరాను మెరుగుపరిచేందుకు 21,968 కోట్ల రూపాయలతో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి లోకేష్ వెల్లడించారు. వెలగపూడి సచివాలయంలో గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులతో ఆయన బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిదశలో 10 వేల కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించాలన్నారు. వీలైనంత త్వరగా ఈ కార్పొరేషన్ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి ఏర్పాటు అనుకున్నంత వేగంగా జరగడం లేదని, పనితీరు మార్చుకోకపోతే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. జలవాణి, సోషల్ మీడియా ద్వారా వస్తున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంపై జరిగిన సమీక్షలో 6300 డంపింగ్ యార్డులను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే 3534 కేంద్రాలు పూర్తి అయ్యాయని, మిగిలిన వాటిని త్వరగా నిర్మించాలని ఆదేశించారు. ఎన్టీఆర్ జలసిరిపై జరిగిన సమీక్షలో ఈ పథకం కింద 35 వేల బోర్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. నిర్ణీత లక్ష్యాలను చేరుకునేందుకు వీలుగా నిధులు కేటాయిస్తామని, సోలార్ పంపు సెట్లను కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఎల్ఇడి బల్బుల ఏర్పాటుపై జరిగిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో 30 లక్షలకు పైగా ఎల్ఇడి బల్బులను అమర్చాలని, పనులు వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. బల్బుల ఏర్పాటుకు అవసరమైన మూడో వైరు ఏర్పాటుపై విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. 2019 అక్టోబర్ 2 నాటికి రాష్ట్రాన్ని బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత రాష్ట్రంగా చేయాలన్న లక్ష్యంతో 3,168 కోట్ల రూపాయలతో 21.12 లక్షల మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఇందుకు అందరూ సహకరించాలన్నారు.



జనవరి 16 నుంచి సూర్యలంక వద్ద మిలటరీ శిక్షణ

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 6: భారత మిలటరీ శిక్షణా కార్యక్రమాల్లో భాగంగా గుంటూరు జిల్లా బాపట్ల మండలంలోని సూర్యలంక వద్ద సాయుధ దళానికి (నేవీ) శిక్షణ ఇవ్వనున్నారు. జనవరి 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు 15 రోజులపాటు జరిగే శిక్షణా కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఈ విషయమై రాష్ట్ర పొలిటికల్ కార్యదర్శి నాగులాపల్లి శ్రీకాంత్ ఓ ప్రకటనలో తెలిపారు.

బోయలకు దేవుడు చంద్రబాబు

● వాల్మీకి, బోయ ఫెడరేషన్ చైర్మన్ బీటీ నాయుడు

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 6: రాష్ట్రంలో వాల్మీకి, బోయల స్థితిగతులను అర్థం చేసుకుని వారిని ఎస్టీల జాబితాలో చేర్చాలని నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బోయల దేవుడని వాల్మీకి, బోయ ఫెడరేషన్ చైర్మన్ బీటీ నాయుడు అన్నారు. వెలగపూడి సచివాలయం 4వ బ్లాక్ పబ్లిసిటీ సెల్‌లో బుధవారం మధ్యాహ్నం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాజ్యాంగ పరంగా, ప్రభుత్వపరంగా అందవలసిన పథకాలు, విద్య, ఉపాధి అవకాశాలు అందక అనేక బాధలు పడుతూ 61 ఏళ్లుగా పోరాటం చేస్తున్న వాల్మీకులకు, బోయలకు సీఎం న్యాయం చేయదలుచుకున్నారని, అందుకు తమకు సంతోషంగా ఉందని అన్నారు. 1956లో రాష్ట్రంలోని వాల్మీకి, బోయలను కుట్రపూరితంగా మూడు ముక్కలుగా చేశారని పేర్కొన్నారు. బ్రిటీష్ వారి పాలనలో ఎరుకలు, యానాది, లంబాడీలను క్రిమినల్ ట్రైబల్ యాక్ట్ కింద పోలీస్ స్టేషన్లలో పెట్టడం, జైళ్లకు పంపడం చేసేవారని, అంతేకాకుండా వారిపై నేరస్తులుగా ముద్రవేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం పాదయాత్ర సందర్భంగా తమ పరిస్థితులను తెలుసుకుని తమ సమస్యను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చారని, అధికారంలోకి వచ్చిన తరువాత గవర్నర్ ప్రసంగంలో చేర్చారని, ఎస్టీ, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కారెం శివాజీ నాయకత్వంలో బహిరంగ విచారణ జరిపించారని వివరించారు. ఆ తరువాత 10 మంది మేధావులతో సత్యపాల్ కమిటీని ఏర్పాటు చేసి బోయల స్థితిగతులను అధ్యయనం చేయించి, వారిని ఎస్టీల జాబితాలో చేర్చాలని కేంద్రానికి సిఫారసు చేస్తూ మంత్రి మండలిలో తీర్మానం చేయించి, ఆ మరుసటి రోజునే శాసనసభలో ఆమోదింపచేసిన చంద్రబాబు బోయలకు దేవుడులాంటి వారన్నారు. అటువంటి నేత చంద్రబాబుకు వచ్చే ఏడాది మార్చిలో లక్ష మంది బోయల సమక్షంలో సన్మానం చేస్తామని ఆయన చెప్పారు.

మోడల్ టీచర్ల సమస్యలపై నేడు విద్యాశాఖ కమిషనర్‌తో భేటీ

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 6: మోడల్ స్కూళ్లను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని టీచర్లకు 010 పద్దు కింద జీతాలు చెల్లించాలని కోరుతూ శుక్రవారం మోడల్ టీచర్లు తలపెట్టిన చలో సెక్రటేరియట్ నేపథ్యంలో విద్యాశాఖ కమిషనర్ కె.సంధ్యారాణి మోడల్ స్కూళ్ల టీచర్ల అసోసియేషన్ ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించారు. విజయవాడలోని ఒక హోటల్‌లో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం ఉంటుందని, మోడల్ స్కూళ్ల ప్రతినిధులందరూ పాల్గొని తమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లే విధంగా చేయాలని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ సమావేశంలో మోడల్ స్కూళ్ల సమస్యల మీద ప్రధానంగా చర్చిస్తున్నట్లు మోడల్ స్కూల్స్ ప్రోగ్రెసివ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోమటి రెడ్డి, శివశంకర్ రెడ్డి, జి.చంద్రశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు.

ఆత్మరక్షణపై మహిళలకు శిక్షణ

- అకాడమి ఏర్పాటు యోచన
- నిబంధనలు అనుమతిస్తే శాసనసభలో యూత్ అసెంబ్లీ: మంత్రి కొల్లు

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 6: రాష్ట్రంలో మహిళలకు ఆత్మరక్షణపై శిక్షణకు అకాడమీ ఏర్పాటు చేసే యోచన ఉందని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. వెలగపూడి సచివాలయంలో ఆయన ఆ శాఖ అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆపద సందర్భాల్లో తమను తాము రక్షించుకునేందుకు వీలుగా శిక్షణ ఉంటుందన్నారు. త్వరలోనే దీనిపై ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జనవరి 12న యువ జన పాలసీపై భారీ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సచిన్ టెండూల్కర్, సింధూ, కిడాంబి శ్రీకాంత్ వంటి యూత్ ఐకాన్‌లను ఆహ్వానిస్తామన్నారు. యువజన పాలసీపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. నిబంధనలు అనుమతిస్తే, శాసనసభలో యూత్ అసెంబ్లీ నిర్వహిస్తామన్నారు. యువత కోసం ప్రత్యేక యాప్ తయారు చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో పలు చోట్ల శాశ్వత ఆర్మీ శిక్షణా తరగతులను ఏర్పాటు చేస్తామని, ఇందుకు పదవీ విరమణ చేసిన ఆర్మీ సిబ్బంది సేవలు వినియోగంపై అధ్యయనం చేస్తామన్నారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో క్రీడా మైదానాలు నిర్మిస్తున్నామని, నిర్మాణంలో జాప్యం జరిగితే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విజయవాడ, విశాఖ, విజయనగరం, కాకినాడ, మచిలీపట్నంలో స్టేడియాలకు స్థల సేకరణ వేగవంతం చేయాలన్నారు. క్రీడా, యువజన శాఖల్లో నిధులున్నా, ఖర్చు పెట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు.

రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ

● ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 6: రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువగా వస్తున్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (హోం) చినరాజప్ప తెలిపారు. విజయవాడలో ఒక హోటల్‌లో సిఐఐ దక్షిణాది ప్రాంతీయ సదస్సును బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖలో గత రెండు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న భాగస్వామ్య సదస్సు తరువాత భారీగా రాష్ట్రంలోకి పెట్టుబడులు వస్తున్నాయన్నారు. పారిశ్రామిక పెట్టుబడుల ఆకర్షణలో 2022 నాటికి దేశంలో అగ్రగామిగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయత్నిస్తున్నారన్నారు. ఏపీలో విస్తృతంగా ఉన్న వ్యాపార అవకాశాలను విశ్వవ్యాప్తంగా సీఎం చాటి చెబుతున్నారన్నారు.

ఎయిడెడ్ విద్యా సంస్థల్లో పనిచేసే సిబ్బందికి హెల్త్‌కార్డులు, పదోన్నతులు కల్పించాలి

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 6: రాష్ట్రంలోని ఎయిడెడ్ సంస్థల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి తక్షణం హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ప్రత్యేక సర్వీస్ నిబంధనలు రూపొందించి పదోన్నతులు కల్పించాలని ఎపిజెఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన జెఏసీ విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎయిడెడ్ సిబ్బంది కోసం ప్రభుత్వం గత నవంబర్ 27వ తేదీ జారీ చేసిన 186 ఉత్తర్వుల ప్రకారం ఆర్జిత, అర్ధవేతన సెలవులను నగదుగా మార్చుకునే విధానాన్ని 2010 మే 4వ తేదీ నుంచి అమలయ్యేలా జీవోను సవరించాలన్నారు. జీవో 35ను సవరించి ఎయిడెడ్ సంస్థల్లో పనిచేస్తూ చనిపోయిన ఉద్యోగి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు జరుపుకునే అనుమతినివ్వాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న లైబ్రేరియన్లకు అదే శాఖలో పదోన్నతులు కల్పించాలని మహిళా లైబ్రేరియన్స్‌కు మహిళా అధ్యాపకులతో సమానంగా ఐదు రోజులు ప్రత్యేక సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ లైబ్రేరియన్ అసోసియేషన్, జూనియర్ కాలేజీ లెక్చరర్స్ అసోసియేషన్లు, ఎయిడెడ్ జూనియర్ కాలేజీ లైబ్రేరియన్స్, అసోసియేట్స్, ఎయిడెడ్ జూనియర్ కాలేజీ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అమరావతి జేఏసీలో విలీనం అయ్యాయి.

తెలుగుదేశంతోనే బీసీల అభివృద్ధి

● ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యే అనగాని

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 6: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని, అసలు తెలుగుదేశం పార్టీకి బీసీలే వెన్నెముక అని వారి అభివృద్ధి కోసం తెలుగుదేశం ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలోనే తొలిసారిగా బీసీ సబ్ ప్లాన్ ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేవం ప్రభుత్వానిదేనన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం బీసీల కోసం ప్రభుత్వం సబ్ ప్లాన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. 2015-16 సంవత్సరానికి 21 శాఖలకు రూ.6,640 కోట్లు, 2016-17లో 33 శాఖలకు సంబంధించి రూ.8,832 కోట్లు, 2017-18కు 37 శాఖల కింద రూ.10 వేల కోట్లు కేటాయించారన్నారు. ఇవే కాకుండా చంద్రన్న పెళ్లికానుక కింద బీసీ కుటుంబాలకు రూ.30 వేలుఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు కేటాయించారన్నారు.

పనిచేయని అధికారులను ఉపేక్షించేది లేదు


● గృహ నిర్మాణంపై వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ హెచ్చరిక

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 6: రాష్ట్రంలో అమలు చేస్తున్న ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ కార్యక్రమాల్లో నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పని చేయని అధికారులు, సిబ్బందిని ఎంతమాత్రం ఉపేక్షించేది లేదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. గ్రామీణ గృహ నిర్మాణ కార్యక్రమంపై బుధవారం వెలగపూడి సచివాలయంలో ఆ శాఖ ఇంజనీర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ఎన్టీఆర్ రూరల్, ప్రధాన మంత్రి ఆవాస యోజన పథకాల కింద గృహ నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం వద్ద నిధులు అందుబాటులో ఉన్నాయని, వాటిని సక్రమంగా వినియోగించుకునేందుకు వీలుగా ఆయా పథకాల కింద మంజూరైన గృహాలను సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖలో పనులు సక్రమంగా జరగకుంటే ఎంతమాత్రం ప్రేక్షకపాత్ర వహించవద్దని, సరిగా పనిచేయని ఒక రిద్దరు అధికారులు లేదా ఇంజనీర్లపై చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కాంతిలాల్ దండేకు సీఎస్ స్పష్టం చేశారు. సొంత ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇల్లు నిర్మించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందరికీ ఇళ్లు కార్యక్రమాన్ని పెద్దఎత్తున అమలు చేస్తున్న నేపథ్యంలో వివిధ పథకాల కింద మంజూరైన ఇళ్లన్నిటినీ నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గృహ నిర్మాణాలను మరింత వేగవంతంగా పూర్తి చేసేందుకు వీలుగా ప్రత్యేకంగా గృహ నిర్మాణ శాఖపై రానున్న మూడు మాసాల్లో నెలకొకసారి జిల్లా కలెక్టర్లు, ప్రాజెక్టు డైరెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షిస్తామన్నారు. హుద్‌హుద్ తుపాను గృహ నిర్మాణాలపై ఆయన సమీక్షిస్తూ శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల్లో 9 వేల 170 ఇళ్లను మంజూరు చేసి మూడేళ్లు దాటినా వాటిని ఇంకా పూర్తి చేయలేక పోవడమేమిటని ప్రశ్నించారు. వెంటనే పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత ఏజెన్సీలతో మాట్లాడి సకాలంలో ఆ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకానికి ముందు చేపట్టిన ఐఏవై గృహ నిర్మాణాలను వచ్చే ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలని చెప్పారు. ఈ పథకం కింద మొత్తం లక్షా 48 వేల గృహాలను నిర్మించాల్సి ఉండగా ఇప్పటికే లక్షా 37 వరకూ ఇళ్లు నిర్మించగా మరో 11 వేల వరకు నిర్మించాల్సి ఉందని వాటిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. అంతకు ముందు గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శాంతిలాల్ దండే గృహ నిర్మాణ పథకాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ రాష్ట్రంలో ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ పథకం కింద ఇప్పటికే లక్షా 82 వ

రాజకీయాల ప్రక్షాళనకే జనసేన

ఎన్నికల్లో టిక్కెట్‌లు ఆశించవద్దు ◆ అభిమానులకు పవన్ సలహా





సమావేశానికి హాజరైన ఉత్తరాంధ్ర జనసేన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న పవన్ కళ్యాణ్

ఆంధ్రభూమి బ్యూరో

విశాఖపట్నం, డిసెంబర్ 6: దేశంలో రాజకీయ వ్యవస్థ కుళ్లిపోయిందని, రాజకీయ నాయకుల దోపిడీతో వ్యవస్థ భ్రష్టుపట్టిందని, ఈ పరిస్థితిని మార్చి, రాజకీయాలకు కొత్త రక్తం ఎక్కించేందుకే తాను జనసేన పార్టీని స్థాపించానని ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. అవినీతి రాజకీయాలతో దేశాన్ని బీడుగా మార్చేశారని, దాన్ని తిరిగి సస్యశ్యామలం చేసేందుకు తను రంగంలో దిగానని పవన్ కళ్యాణ్ అన్నారు. జనసేన పార్టీ ఆవిర్భవించిన తరువాత మొట్టమొదటి పార్టీ కార్యకర్తల సమావేశం ఉత్తరాంధ్ర జిల్లాల కార్యకర్తలతో బుధవారం విశాఖలో జరిగింది. ఈ సమావేశంలో పవన్ కళ్యాణ్ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపుతూ ఎన్నికలకు కార్యోన్ముఖులను చేసే విధంగా ప్రసంగించారు. భయంతో వెన్నెముక వంగిపోయే వ్యవస్థను నేటి రాజకీయ పార్టీలు తయారు చేశాయి. భయంలేని వ్యవస్థను నిర్మించేందుకు తాను నడుంబిగించానని పవన్ అన్నారు. అన్యాయాన్ని ఎదిరించే మనస్తత్వం నాది. ప్రజలు బాధపడితే తట్టుకోలేను. తనలా ఆలోచించేవారు మాత్రమే తనతో నడవాలని పవన్ చెప్పారు. సినిమాల్లో హీరోయిజాన్ని ప్రదర్శించి, బయట స్వార్థంతో వ్యవహరించడం తనకు తెలియదు. గడచిన 25 ఏళ్ళుగా తనను తాను నిగ్రహించుకుని, ప్రజా సేవకు అనుగుణంగా మలుచుకున్నాను. 'నా మనస్సాక్షికి సమాధానం చెప్పుకోవడం కోసమే రాజకీయాల్లోకి వచ్చాను.' అని ఆయన అన్నారు. ఇప్పుడు సినిమాలు పక్కన పెట్టేశాను. రాజకీయాల్లో ఓడిపోయినా, దెబ్బలుతిన్నా కుళ్లు పట్టిన వ్యవస్థను ప్రక్షాళన చేయాలన్నది తన సంకల్పమని అన్నారు. తను రష్యా టోపీ, లండన్ సూట్, జర్మన్ షూస్ వాడినా, హృదయం మాత్రం భారతదేశానిదే, అది ఇక్కడి ప్రజల కోసమే నిరంతరం తపన పడుతుందని పవన్ అన్నారు. బ్రిటిష్ ఇండియా నుంచి బ్రిటిష్‌ను పారదోలడానికి గాంధీ ఆరోజు ప్రయత్నించకపోయి ఉంటే, మనం ఇప్పుడు స్వేచ్ఛా భారతాన్ని అనుభవించలేకపోయే వారమని అన్నారు. దేశంలో దాదాపూ అన్ని రాజకీయ పార్టీలు కులాలు, మతాల పరంగా విడిపోయాయని, జాతీయ భావం ఉన్న పార్టీ ఎందుకు ఉండకూడదన్న ఆలోచన ఎప్పుడూ తన మదిలో మెదులుతుంటుందని పవన్ అన్నారు. తను మరణించేలోగా దేశానికి ఏం చేయగలనన్న వేదన వేధిస్తుంటుందని అన్నారు. మన దేశంలో వంశపారంపర్య రాజకీయాలు నడుస్తున్నాయి. వాటికి స్వస్తి పలకాలని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి మరణించిన వెంటనే, ఆయన కుమారుడు ఆ పదవి కోసం ప్రయత్నించడం హేయమైన చర్యగా పవన్ అభివర్ణించారు. సీఎం కావాలనుకున్న వ్యక్తి తనేంటో నిరూపించుకుని ఆ పదవిని చేపట్టాలని జగన్‌పై పవన్ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో ఆయా రాజకీయ పార్టీలతో జతకట్టానని చాలా మంది తనను ప్రశ్నించారని, రాజకీయాల్లో ఎదగాలంటే, ఏదో ఒక పార్టీ అండ తీసుకోవాలి. చిన్న మొక్క, పెద్ద చెట్టును ఆసరాగా తీసుకుని ఎదుగుతుంది. బీజేపీని, టీడీపీని వెనకేసుకు వస్తున్నారని కొంతమంది తనతో అంటుంటారు. ఏ పార్టీకి ఉన్న అనుభవం ఆ పార్టీకి ఉంది. పార్టీలు, ప్రభుత్వాల అనుభవాన్ని ఆకళింపు చేసుకుని ఇప్పుడు ఓ పార్టీ అధినేతగా ప్రజల ముందుకు వచ్చానని పవన్ చెప్పారు.

ప్రస్తుతం చాలా మంది రాజకీయ నాయకులు వేల కోట్ల రూపాయలను ఆర్జిస్తున్నారు. ఎన్ని వేల కోట్ల రూపాయలు సంపాదిస్తే, వారు సంతృప్తి చెందుతారని పవన్ ప్రశ్నించారు. ప్రతిపక్ష నేత లక్ష కోట్లు ఆర్జించాడని అధికార పక్షం. అలాగే అధికార పక్షం లక్ష కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందని ప్రతిపక్షణ విమర్శించుకుంటున్నాయి. దొంగ, దొంగ డబ్బులు పంచుకుని, జనాన్ని గాలికొదిలేస్తున్నారని ఆయన విమర్శించారు. అందుకే అవినీతిలో కూరుకుపోయిన వైసీపీకి తాను మద్దతు ఇవ్వదలచుకోలేదని పవన్ స్పష్టం చేశారు. అలాగని జగన్‌పై తనకు ఎటువంటి ద్వేషం లేదని ఆయన చెప్పారు. డబ్బు, అధికార దాహం నేటి రాజకీయ నాయకుల్లో పేరుకుపోయిందని చెప్పారు.

ఏ పార్టీకీ మద్దతు ఇవ్వను



ఆంధ్రభూమి బ్యూరో

విశాఖపట్నం, డిసెంబర్ 6: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దేశ, రాష్ట్ర రాజకీయాలపై ఘాటుగా స్పందించారు. బీజేపీ, టీడీపీ సహా అన్ని రాజకీయ పార్టీల నేతలపై విమర్శనాస్త్రాలను సంధించారు. డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(డీసీఐ) ప్రైవేటీకరణకు మనస్తాపం చెంది ఆ సంస్థ ఉద్యోగి వెంకటేష్ ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. ఆయన కుటుంబాన్ని ఓదార్చేందుకు పవన్ కళ్యాణ్ బుధవారం ఇక్కడికి వచ్చారు. డీసీఐ ఉద్యోగులు చేస్తున్న దీక్షా శిబిరం వద్ద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తరువాత జరిగిన బహిరంగ సభలో పవన్ ప్రసంగించారు. రాజకీయ నాయకులు ప్రజలకు జవాబుదారులుగా ఉండాలి. ఓట్లు కావల్సి వచ్చినప్పుడు ప్రజల వద్దకు వెళ్లే నాయకులు, సమస్యల గురించి అడిగితే, హైకమాండ్‌ని అడిగి చెబుతామని తప్పించుకుంటున్నారని విమర్శించారు. ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజా సమస్యలను విస్మరించి, బుగ్గకార్లలో తిరుగుతున్న రాజకీయ నాయకులను ఎందుకు నిలదీయకూడదని పవన్ ప్రశ్నించారు. ప్రజా సమస్యలను పరిష్కరించని నాయకులకు 2019లో ఓట్లు అడిగే హక్కు లేదని ఆయన అన్నారు. తను బీజేపీకి, టీడీపీకి, వైసీపీకి మద్దతు ఇవ్వడం లేదు. దేశ రాజకీయాల్లో మార్పు వస్తుందని భావించి ప్రజలకు అండగా నిలిచానే తప్ప, బీజేపీకి ఆనాడు అండగా నిలబడలేదని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. 2019 ఎన్నికల బరిలో దిగుతాను. యువతకు ప్రాధాన్యం ఇస్తానని పవన్ వెల్లడించారు. నాలుగేళ్ళుగా రాష్ట్రంలో, దేశంలో ఏదో అద్భుతం జరుగుతుందని ఊహించుకున్నాను. కానీ జరగలేదన్నారు.

పీఆర్పీకి ద్రోహం చేసిన వారిని వదలను

ఆంధ్రభూమి బ్యూరో

విశాఖపట్నం, డిసెంబర్ 6: ప్రజారాజ్యం పార్టీకి ద్రోహం చేసిన వారెవ్వరినీ వదిలిపెట్టనని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. బుధవారం ఇక్కడ జనసేన పార్టీ కార్యకర్తల సమావేశంలో పవన్ మాట్లాడుతూ చిరంజీవి గొప్ప వ్యక్తి. ప్రజలకు మంచి చేయాలన్న వ్యక్తిత్వం ఉన్న మనిషి. ముఖ్యమంత్రి కావల్సిన వ్యక్తిని కొంతమంది తమ లబ్ధికోసం పార్టీని బలిపెట్టారు. దీనికి కారణమైన ఎవరెవరన్నది నాకు బాగా తెలుసు. వారిలో ఏ ఒక్కరిని వదిలిపెట్టనని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. పీఆర్పీలో చిత్తశుద్ధి లేనివారంతా చేరడంవలనే పార్టీ నాశనమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మార్పుకోసం వచ్చిన జనానేతకి పార్టీలోని వారే ద్రోహం చేశారని అన్నారు. అధికారంలోకి రావల్సిన పీఆర్పీ ఓటమి తనను ఎంతగానో బాధించిందని ఆయన అన్నారు. ఆ సంఘటన తలుచుకున్నప్పుడల్లా, నా కడుపు తరుక్కుపోతుందని, కళ్లు చమర్చుతాయని పవన్ ఉద్వేగంగా చెప్పారు. పార్టీకి ద్రోహం చేసిన ప్రతి ఒక్కడూ తనకు తెలుసని, గుండెల్లోనే దాచుకున్నానని పవన్ చెప్పారు. పీఆర్పీ ద్రోహులకు జనసేనతోనే చెంపదెబ్బకొడతానని పవన్ అన్నారు. అన్నయ్యకు జరిగిన అన్యాయం నన్ను కలిచివేస్తోంది. పార్టీకి ద్రోహం చేసిన వారిని శిక్షించే శక్తి ఇవ్వమని దేవుడ్ని ప్రార్థిస్తుంటాను. ఆ శక్తిని దేవుడు మీ రూపంలో ప్రసాదించాడని పవన్ చెప్పారు. పీఆర్పీకి ఉన్నంత బలం తనకు లేదు. ఆ పార్టీకి చాలా మంది విరాళాలు ఇచ్చారు. ఇప్పటి వరకూ తనకు ఎవ్వరూ విరాళాలు ఇవ్వలేదు. ఇప్పుడిప్పుడే విరాళాలు ఇస్తున్నారని పవన్ కళ్యాణ్ చెప్పారు. పీఆర్పీలో ఉన్నంత లగ్జరీ నాదగ్గర లేదని పవన్ స్పష్టం చేశారు. పీఆర్పీకి ఉన్న అభిమానులు కూడా నాకు లేరని పవన్ అన్నారు.

బెజవాడలో రౌడీషీటర్ హత్య

పాతకక్షలే కారణం? .. ఇద్దరు నిందితుల గుర్తింపు



విజయవాడ (పటమట), డిసెంబర్ 6: విజయవాడ నగరంలో పట్టపగలే నడిరోడ్డుపై రౌడీషీటర్ కాళిదాసు సుబ్రహ్మణ్యం(35)ను దుండగులు పాశవికంగా హత్య చేశారు. ఈ సంఘటన బుధవారం ఉదయం నగరంలోని మాచవరం పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుబ్రహ్మణ్యం నగరంలోని ఎన్టీఆర్ కాంప్లెక్స్‌లో టీవీ కొనటానికి వెళ్లగా గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి మాచవరం రమ్మని పిలిచారు. దీంతో అతను మాచవరం డౌన్ ప్రాంతానికి చేరుకున్నాడు. అప్పటికే అక్కడ మాటువేసిన ఆరుగురు దుండగులు మూడు బైక్‌లపై వచ్చి విజయకృష్ణ సూపర్ మార్కెట్ దగ్గరలోని టీస్టాల్ వద్ద గొడ్డళ్లు, కత్తులతో అతనిపై దాడి చేసి దారుణంగా నరికి చంపారు. సంఘటనా స్థలంలోనే రక్తపు మడుగులో సుబ్రహ్మణ్యం ప్రాణాలు విడిచాడు. డీసీపీ గజరాజ్ భూపాల్ నేర స్థలాన్ని పరిశీలించారు. హత్యకు పాతకక్షలే కారణమని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. సుబ్రహ్మణ్యం ఏడు నెలల క్రితం గుంటూరు జిల్లా తెనాలి నుంచి నగరానికి వచ్చి న్యూరాజరాజేశ్వరిపేటలో భార్యా బిడ్డలతో కలిసి నివాసముంటున్నాడు. గతంలో తెనాలి పోలీసు స్టేషన్‌లో అతనిపై రౌడీషీట్ నమోదై ఉంది. ఇటీవలి కాలంలో హైదరాబాద్‌లో అక్రమంగా తుపాకీ కొంటూ పోలీసులకు పట్టుబడటంతో జైలుకు పంపగా, తరువాత బెయిల్‌పై బయటికి వచ్చాడు. కాగా, ఈ హత్య వెనుక మాచవరానికి చెందిన టీడీపీ యువ నాయకుడి హస్తం ఉందని మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపించారు. అయితే పోలీసులు మోటార్ బైక్‌ల ఆధారంగా తెనాలికి చెందిన సముద్రాల పవన్‌కుమార్, టీ సురేంద్రలను నిందితులుగా గుర్తించారు.

రైతుల కష్టాన్ని దోచుకుంటున్న సర్కార్

చంద్రబాబు నిర్వాకంతోనే వ్యవసాయం కుదేలు ★ తరిమెల ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్ నిప్పులు

ఆంధ్రభూమి బ్యూరో

అనంతపురం, డిసెంబర్ 6: రాష్ట్ర ప్రజలు, రైతుల కష్టాలు పట్టించుకోకుండా, తన స్వలాభం, రాజకీయ ప్రయోజనాలే లక్ష్యంగా పని చేస్తూ, రైతుల కష్టాన్ని దోచుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఓ దగాకోరీ అని వైకాపా అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజా సంకల్ప యాత్ర 28వరోజు బుధవారం అనంతపురం జిల్లా శింగనమల మండలం తరిమెలలో జరిగిన సభలో జగన్ మాట్లాడుతూ 'చంద్రబాబుకు హెరిటేజ్ అనే సంస్థ ఉంది. దాని కోసం తక్కువ ధరకే వ్యవసాయ ఉత్పత్తుల్ని కొనుగోలు చేస్తారు. వాటిని అందంగా ప్యాక్ చేయించి మార్కెట్లో అధిక ధరకు మనకే అమ్మేస్తుంటారు. మరోవైపు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరల లేకుండా చేసి వారినీ దగాలకు అమ్మేశారు. ఆయనే ఓ దగాకోరీ కాబట్టి ఈపని చేస్తున్నారన్నాని' విరుచుకుపడ్డారు. నాలుగేళ్ల చంద్రబాబు ప్రభుత్వంలో మహిళా సంఘాలు, రైతుల రుణాల మాఫీ చేయక పోవడాన్ని మనం చూశామని, బ్యాంకుల్లో వడ్డీ లేని రుణాలు రైతులకు అందడం లేదన్నారు. తాకట్టుపెట్టిన బంగారం బయటకు రాలేదని, మహిళా సంఘాలకు రుణమాఫీ జరగలేదని, ఇది అన్యాయమైన పాలన అని దుయ్యబట్టారు. నవరత్నాల్లో మహిళలు, విద్యార్థులు, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశామన్నారు. మీ అందరి ఆశీస్సులు, దేవుడి ఆశీర్వాదంతో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే రైతుల కష్టాలు తీరుస్తామన్నారు. రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తామని, పోతిరెడ్డిపాడు నుంచి 44,000 క్యూసెక్కుల నీటిని తరలిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి రైతుకూ వ్యవసాయానికి పగటి పూట 9 గంటలు ఉచిత కరెంటు ఇస్తామన్నారు. జూన్‌లో పంటల సాగుచేయడానికి ముందే మే నెలలో ప్రతి రైతు కుటుంబానికి రూ.12,500 పెట్టుబడిగా అందజేస్తామన్నారు. రూ.3000 కోట్లతో నిధి ఏర్పాటు చేస్తామని, కరవు, అకాలవర్షాల కారణంగా రైతన్నలు సమయంలో ఆదుకోవడానికి ఈ మొత్తాన్ని వినియోగిస్తామన్నారు. ం కరవు తాండవిస్తున్నా, కరవు మండలాలను ఈ ప్రభుత్వం ప్రకటించలే పరిస్థితి లేకుండా పోయిందని విమర్శించారు. రూ.2,000 కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తామన్నారని, అది ఏమైందని నిలదీశారు.



తరిమెల సభలో ప్రసంగిస్తున్న జగన్

పోలవరం బాధ్యత కేంద్రానిదే

ఎలాంటి అనుమానాలూ వద్దు: బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు

ఆంధ్రభూమి బ్యూరో

విశాఖపట్నం, డిసెంబర్ 6: రాష్ట్రంలో టీడీపీతో పొత్తు కొనసాగుతున్నంత కాలం మిత్రపక్షంగా తాము విమర్శలకు దిగబోమని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు స్పష్టం చేశారు. విశాఖలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో టీడీపీ నాయకులు బీజేపీ తీరుపై చేస్తున్న విమర్శలపై విలేఖరులు అడిగిన ప్రశ్నలకు ఆయన సంయమనంతో సమాధానం చెప్పారు. పోలవరం ప్రాజెక్టు సహా పలు కేంద్ర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తమ గొప్పతనంగా ప్రచారం చేసుకుంటోందంటూ ఇటీవల బీజేపీ నేతల ప్రకటనలపై టీడీపీ నేతలు స్పందిస్తూ డూప్లికేట్ నాయకులుగా చిత్రీకరించడంపై బీజేపీ వైఖరి ఏమిటని ప్రశ్నించగా, వారు మాట్లాడుతున్నారని, మేం మాట్లాడితే ఇక మిత్రబంధం ఏముంటుందని సమాధానమిచ్చారు. వచ్చే ఎన్నికల నాటికి ఎవరు ఎవరితో పొత్తులు పెట్టుకుంటారన్న అంశం పూర్తిగా అప్రస్తుతమని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టును అనుకున్న విధంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందన్నారు. కొన్ని సాంకేతిక కారణాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాలు కోరడం, లేఖలు రాయడం జరుగుతోందని, ఈ విషయంలో ఎటువంటి అపోహలకు తావు లేదని ఉద్ఘాటించారు. చిన్న చిన్న సమస్యలను రాజకీయ చిత్తశుద్ధితో పరిష్కరించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర హక్కుల పరిరక్షణలో బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. కాపులకు విద్య, ఉద్యోగాల్లో 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ టీడీపీ అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించి, కేంద్రానికి నివేదించడంపై ఆయన స్పందించారు. గుజరాత్‌లో పటేళ్లు, మహారాష్ట్రలో మరాఠీలు, రాజస్థాన్‌లో జాట్‌లు బీసీ రిజర్వేషన్లు కోరుతూ ఆందోళనలు చేస్తున్నాయని గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా పలు కులాలు బీసీల్లో చేర్చాలని కోరుతూ వస్తున్న విజ్ఞప్తుల మేరకు బీసీ రిజర్వేషన్లపై బీజేపీ ప్రభుత్వం సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ అంశంపై స్పందిస్తూ వాటి సామర్థ్యాన్ని పెంచేందుకే కేంద్రం నిర్ణయాత్మకంగా ముందుకు సాగుతుందన్నారు. కార్మికులు ఆవేశాలు, భావోద్వేగాలకు గురికావద్దని విజ్ఞప్తి చేశారు.

గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల ఫలితాల అనంతరం దేశ వ్యాప్తంగా ఎన్నికల వాతావరణమే నెలకొంటుందని మురళీధర రావు అభిప్రాయపడ్డారు. ఈ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించి, 2019 ఎన్నికలకు సమాయత్తం అవుతుందన్నారు.

అనంతలో వైసీపీ నేత చెన్నారెడ్డి దారుణ హత్య

ధర్మవరం, డిసెంబర్ 6: అనంతపురం జిల్లాలో వైసీపీ నేత చెన్నారెడ్డి హత్యకు గురయ్యారు. పాతకక్షల నేపథ్యంలోనే ఈ హత్య జరిగినట్లు సమాచారం. ధర్మవరం మండలం బడన్నపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నేత యర్రగుంట చెన్నారెడ్డి(56)ని ప్రత్యర్థులు వేటకొడవళ్లతో నరికి చంపారు. ఉదయం మోపెడ్‌పై పొలానికి వెళ్తున్న చెన్నారెడ్డిని మార్గ మధ్యంలో సపోటా తోట వద్ద మాటు వేసిన ప్రత్యర్థులు అడ్డుకున్నారు. వెంట తెచ్చుకున్న వేటకొడవళ్లతో విచక్షణారహితంగా నరకడంతో చెన్నారెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలియగానే ధర్మవరం ఇన్‌చార్జి డీఎస్పీ రమావర్మ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్‌ను రంగంలోకి దించారు.

విదేశీ పర్యటనలు వృథా ప్రయాస

మోదీ, చంద్రబాబు టూర్లపై రఘువీరా విసుర్లు



మడకశిర, డిసెంబర్ 6: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న విదేశీ పర్యటనల వల్ల ప్రజాధనం వృథా కావడం తప్ప దేశం, రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనాలు ఉండవని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి అన్నారు. బుధవారం అనంతపురం జిల్లా మడకశిరలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఏమాత్రం అమలు చేయకుండా ప్రజల నుండి తప్పించుకుని తిరగడానికి విదేశీ పర్యటనలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్ని దేశాలు తిరిగినా పరిశ్రమలు రావన్నారు. పోలవరం ప్రాజెక్టుపై కేంద్రం, రాష్ట్రం ఒకరిపై ఒకరు చాడీలు చెప్పుకోవడమే సరిపోయిందన్నారు. 2019 నాటికి కూడా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయలేరన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి రూ.58 వేల కోట్లు అవసరం కాగా కేంద్రం అరకొరగా భిక్షం వేసినట్లు నిధులు విడుదల చేయడం అన్యాయమన్నారు. పోలవరంపై కేంద్ర మంత్రి గడ్కరీ ఒకటి చెబితే రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వర్‌రావు మరోటి చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. పోలవరం పూర్తి చేసేంత వరకు కాంగ్రెస్ పార్టీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ అధికారులపై చంద్రబాబు ప్రోద్బలంతోనే దాడులు జరుగుతున్నాయని రఘువీరా ఆరోపించారు. అధికారులపై దాడులు జరుగుతున్నా అందుకు బాధ్యులైన వారిని ఎందుకు శిక్షించడం లేదని ప్రశ్నించారు. చేయని పనులకు అధికంగా బిల్లులు చేసుకుంటూ ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని అన్నారు.

'పోలవరం' మాటున ఇసుక దందా!

గృహ నిర్మాణానికి ఉచిత ఇసుక ◆ఎన్‌సిసికి ధారాదత్తమైన డ్రెడ్జింగ్

ఆంధ్రభూమి బ్యూరో

రాజమహేంద్రవరం, డిసెంబర్ 6: అఖండ గోదావరి ఎడమ గట్టుపై ఇసుక దందా కొనసాగుతోంది..పోలవరం నిర్మాణ పనుల మాటున ఇసుక అక్రమ రవాణా యధేచ్ఛగా జరిగిపోతోందని తెలుస్తోంది..సీతానగరం మండలం కాటవరం ఇసుక ర్యాంపు నుంచి ప్రభుత్వ పనులకు ఇసుక ఉచితంగా తీసుకెళ్లవచ్చని ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ అనుమతిని అడ్డు పెట్టుకుని ఇసుక అక్రమ రవాణా జరిగిపోతోందని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అన్ని రకాల అనుమతులు ఉన్నాయని సదరు నిర్మాణ సంస్థల రవాణా కాంట్రాక్టర్లు ఇసుక దందాకు పాల్పడుతున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రధానంగా కాటవరం ర్యాంపు నుంచి గృహ నిర్మాణానికి, పోలవరం పనులకు సంబంధించి ఇసుక కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ మేరకు



కాటవరం ర్యాంపులో ఇసుక స్టాక్ పాయింట్‌లో ఇసుక లోడింగ్



రాజమహేంద్రవరం సమీపంలో ఎన్‌సిసి సంస్థకు కేటాయించిన డ్రెడ్జింగ్

ర్యాంపుల్లో మైనింగ్ శాఖ నిర్దేశించిన పరిధికి లోబడి ఇసుకను మాన్యువల్‌గా తీసుకోవాల్సి వుంది. ఈ విధంగా తీసిన ఇసుకను ట్రాక్టర్లతో ఒడ్డున స్టాక్ పాయింట్‌లో నిల్వ చేసుకుని అక్కడ నుంచి రవాణా చేసుకోవాలి. అయితే పోలవరం పనుల నిమిత్తం కేటాయించిన ఇసుక అక్రమ రవాణా జరిగిపోతోందని తెలుస్తోంది. భారీ లారీలతో విశాఖ వైపు తరలిస్తూ విక్రయాలు సాగిస్తున్నట్లు స్థానికంగా ఆందోళన వ్యక్తమవుతోంది. పోలవరం ఎడమ ప్రధాన కాలువ 5వ ప్యాకేజీలో ఇంకా పనులు ప్రారంభం కాలేదు. కానీ ఇక్కడ నుంచి తీసుకెళ్ళే ఇసుక ఎక్కడికి పోతోందో అధికారులకే తెలియాలి. దీనికి తోడు నిర్దేశిత మార్కింగ్‌లో కాకుండా అక్రమంగా కూడా తవ్వకాలు జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. బాహాటంగానే ఇసుక దందా సాగుతున్నప్పటికీ అధికారులు చోద్యం చూస్తున్న చూస్తున్నారు. ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ఇసుకను తీయాల్సి ఉంది. ఈ మేరకు రోజుకు సుమారు 90 భారీ లారీలు, టిప్పర్ల ద్వారా ఇసుక రవాణా జరిగిపోతోంది. గృహ నిర్మాణ సంస్థ పట్ల అధికార యంత్రాంగం చాలా ఉదారంగా వ్యవహరిస్తోంది.

రాజమహేంద్రవరంలో 4200 ఇళ్ళ అపార్టుమెంట్ల నిర్మాణానికి సంబంధించి ఎన్‌సిసి సంస్థకు గాయత్రి ర్యాంపులో 5వేల క్యూబిక్ మీటర్లు, కోటిలింగాలర్యాంపులో 5వేల క్యూబిక్ మీటర్లు, కాటవరం ర్యాంపులో 40వేల క్యూబిక్ మీటర్లు, కోరుమిల్లి, కోరుమిల్లి-3లో 7000 క్యూబిక్ మీటర్లు, కపిలేశ్వరపురం-2 ర్యాంపులో 4500 క్యూబిక్ మీటర్లు, జొన్నాడ-4 ర్యాంపులో 2,500, కొత్తపేట కేదార్లంక-2, మందపల్లి-1లో 4వేలు వెరసి 68వేల క్యూబిక్ మీటర్ల ఇసుక కేటాయించారు.

బీసీలకు నష్టం లేదు

★ రెండు వర్గాలూ పండుగ చేసుకుంటున్నాయి
★ కాపు రిజర్వేషన్లపై రామానుజం అభిప్రాయం

ఆంధ్రభూమి బ్యూరో

ఒంగోలు, డిసెంబర్ 6 : రాష్ట్రంలో కాపుల రిజర్వేషన్ల వలన వెనుకబడిన వర్గాల వారికి ఎలాంటి నష్టం వాటిల్లదని కాపు కార్పొరేషన్ చైర్మన్ సిహెచ్ రామానుజయ అభిప్రాయపడ్డారు. బుధవారం ఒంగోలులోని ఎన్ఎస్పి అతిథి గృహంలో విలేఖర్లతో మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుండి రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా బిసిలు, కాపులు ఇద్దరూ సోదరులవలె మెలుగుతున్నారని తెలిపారు. 70 సంవత్సరాల క్రితం విడిపోయిన వాటి గత స్మృతులు గుర్తు చేసుకుంటూ బిసిలు, కాపులు పండుగలు చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో కాపులను బిసిల్లో చేర్చుతానని ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకున్నారన్నారు. బిసిలకు ఏ మాత్రం నష్టం లేకుండా విద్యా , ఉద్యోగ పరమైన రిజర్వేషన్లు కాపులు కోరారన్నారు. కాపులు నిజంగా అన్ని రంగాల్లో వెనుబడి ఉన్నారని, రిజర్వేషన్లు కల్పించడంలో ఎలాంటి అభ్యంతరాలు రాలేదన్నారు. ముఖ్యమంత్రి చక్కని ఫార్ములాతో కాపులకు రిజర్వేషన్లు కల్పించారని, బిసిలు, కాపులు రెండు కళ్ళు లాంటివారని చెప్పారన్నారు. ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో కాపులకు రిజర్వేషన్లు కల్పించాలని అందరూ అభినందించాలన్నారు. రాష్ట్రాన్ని వ్యవసాయ దేశంగా తీర్చిదిద్దేందుకు బిల్‌గేట్స్ భాగస్వామ్యంతో కొత్త తరహా వ్యవసాయాన్ని తీసుకు వచ్చేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు.

ఆంధ్రభూమి
జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ
గురువారం, 7 డిసెంబర్ 2017

చదువుల చెఱ

ఐ మాకు 'ఎగ్జామ్స్'... ఐ మాకు 'ఎగ్జామ్స్'... అని ఇల్లంతా తిరిగి గంతులేస్తోంది నాలుగేళ్ల పాప! ఇంకా ఒకటవ తరగతికి కూడా రాని ఆ పాపకు 'ఎగ్జామ్స్' అంటే అవగాహన కూడా ఉన్నట్లు లేదు.. ఆ చిట్టిపాపకు తెలిసిందల్లా ఒక్కటే... 'ఎగ్జామ్' - 'పరీక్షలు' - అయిపోగానే 'హాలీడేస్' వస్తాయన్నది! హాలీడేస్ - సెలవులు - వస్తే స్కూల్‌కు - కాన్వెంట్‌కు - వెళ్లనక్కర లేదు. వీపుమీద పుస్తకాల మూట, కాళ్లకు 'బూట్ల' మోత, చేతిలో వాటర్ బాటిల్. టిఫిన్ బాక్స్ వీపుమీద ఉన్న 'బ్యాగ్'లోనే ఉంది... ఈ 'తతంగం'న్ని మోసుకొని నడవనక్కరలేదు! 'టీచర్' బెదరింపులకు గురికానక్కర లేదు. రోజంతా ఇంటిలో ఉండవచ్చు, ఎగరవచ్చు, గంతులేయవచ్చు, పరిగెత్తవచ్చు, ఆడుకోవచ్చు.. అందువల్ల 'హాలీడేస్' అంటే నాలుగేళ్ల పాపకు, మూడేళ్ల బాబుకు అంత ఇష్టం. పరీక్షలు కాగానే సెలవులు వస్తాయి మరి!! ఐదేళ్లవరకూ బడి 'బడితె'కు గురికాకుండా నిశ్చింతగా బాలబాలికలు మనగలగడం గతం.. రెండేళ్లు నిండగానే 'ప్లేక్లాస్' - ఆటల తరగతి - పేరుతో బుడతలను 'బడి'పాలు చేస్తున్న నగర జీవితం వర్తమానం... ఇంటికి దూరంగా తల్లిదండ్రులకు దూరంగా 'బడి' నిర్బంధానికి గురి అవుతున్న రెండేళ్ల పాపల 'మనోభావాల'ను అంచనా వేయగల చదువు మాత్రం ఎవ్వరికీ రాదు, తల్లిదండ్రులకు రాదు, అధ్యాపకులకు అసలే రాదు! రెండేళ్లకు 'ప్లేక్లాస్', మూడేళ్లకు పూర్వం శిశు తరగతి, అంటే 'ఎల్‌కెజి'... నాలుగేళ్లకు ఉత్తర శిశు తరగతి అంటే 'యూకేజీ'.. ఐదేళ్లకు ఒకటవ తరగతిలో చేరేలోగా ఊహ తెలియని చిన్నారులు 'కృత్రిమ' విద్య లలో కూరుకొనిపోయి ఉక్కిరిబిక్కిరి అయిపోతున్నారు... ఐదవ ఏట ఐదవ నెలలో ఐదవ శుభ దినాన శిశువులకు అక్షరాభ్యాసం చేయించాలన్నది అనాదిగా భారతీయ పద్ధతి, జీవన సంస్కారం. అంతవరకు పాపలను బాబులను యథేచ్ఛగా తిరగనివ్వాలి, ఆడనివ్వాలి! ''రాజవత్ పంచ వర్షాణి...'' - ఐదేళ్లు నిండే వరకు శిశువులను రాజులవలె, రాణుల వలె ఎదగనివ్వాలన్నది కూడ ఈ జీవన సంస్కారం! ఈ జీవన సంస్కారం భారతదేశమంతటా ఇప్పుడు పాశ్చాత్య భావదాస్యగ్రస్తమైంది, 'కాన్వెంటు'గ్రస్తమైపోయింది. 'శకత్రిశతి' అన్న కావ్యం రచించిన టిహెచ్ నటరాజారావు అన్న కవి చెప్పినట్లు, ''మమ్మీ డాడీ మోజున, మమ్మీ కాన్వెంటు జైళ్ల మాడ్చెద రెపుడున్, అమ్మో రాతలు మోతలు, తుమ్మేందుకు వీలు లేని తొందర చిలకా!'' అన్నది వ్యక్తం కాని శిశువుల అంతరంగం... అందువల్లనే 'పరీక్షలు' తరువాత 'సెలవులు' వస్తాయన్నది శిశువుల అవగాహన! 'బడి' అంటే శిశువులు హడలెత్తిపోతున్నారు మరి...

తరగతి గదిలో అధ్యయనం - నేర్చుకోవడం -, అధ్యాపనం - నేర్పించడం చక్కగా జరిగినట్టయితే బడి వేళల తరువాత మళ్లీ 'ట్యూషన్ల' పేరుతో విద్యార్థులను గంటల తరబడి కూలేయవలసిన పనిలేదు. కానీ ఇప్పుడు నగరాలలో పది గంటలపాటు పిల్లలను బడికి బందీలుగా చేస్తున్నారు. ప్రాథమిక పాఠశాలల పిల్లలు నాలుగున్నర గంటల పాటు, మాధ్యమిక ఉన్నత పాఠశాలల పిల్లలు ఐదున్నర గంటలపాటు బడిలో చదివితే చాలు... ఇళ్లకు వెళ్లిన తరువాత గంటసేపులో 'హోమ్ వర్క్' పూర్తయిపోతుంది. ఈ పద్ధతి దశాబ్దాల తరబడి అమలు జరిగింది. పల్లెలలోను పట్టణాలలోను ఉదయం ఏడున్నర నుంచి పదిన్నర గంటల వరకు పాఠశాలల గది చేరి, మళ్లీ మధ్యాహ్నం రెండున్నర నుంచి నాలుగున్నర గంటల వరకు బడి... అతని తరువాత ఆటలు ఆడించేవారు! ఆ పద్ధతి పోయింది. ఏకబిగిన పది గంటల నుంచి నాలుగున్నర వరకూ ప్రాథమిక పాఠశాలలో బోధనను నిర్వహించడం మొదలైంది. కానీ కార్పొరేట్ స్కూళ్లు పెరిగిన తరువాత ఉదయం తొమ్మిది లోపే 'స్కూళ్లు' మొదలవుతున్నాయి. సాయంత్రం పాఠశాలలు ముగిసిన తరువాత 'స్టడీ' అవర్స్ పేరుతో బుడతలను రాత్రి ఏడు గంటల వరకూ నిర్బంధానికి గురి చేస్తున్నారు. ఆటలు లేవు. పాటలు లేవు. గతంలో ప్రతి విద్యాలయానికి అనుబంధంగా సువిశాల క్రీడా ప్రాంగణం ఉండేది. ఆ మైదానంలో పిల్లల చేత 'డ్రిల్లు' - శారీరక వ్యాయామం - చేయించేవారు, ఆటలు ఆడించేవారు. ఆకాశం కింద, ఆరుబయట ప్రదేశాలలో చెట్ల నీడలో ప్రకృతి ఒడిలో చిన్నపిల్లలు కనీసం గంట సేపు అలా గడిపేవారు. ఇప్పుడు ఆటస్థలాలు లేవు, శరీర క్షమతను పెంచగల వ్యాయామం లేదు, ఆటలు లేవు! పిల్లలు నిరంతరం నాలుగు గోడల మధ్య బందీలు... ఆదివారం సెలవులలో 'శరీర శ్రమ' అవసరం లేని 'క్రికెట్' తప్ప పిల్లలు మరో ఆట ఆడటం లేదు. పిల్లల మనోవికాసాన్ని బౌద్ధిక ప్రగతిని 'దృశ్య మాధ్యమాల'లోని విచిత్ర వికృత నికృష్ట కార్యక్రమాలు నియంత్రిస్తున్నాయి. నిర్దేశిస్తున్నాయి!!

ఇలా బడిపిల్లల బతుకులు వీపుమీద బరువులో తలలో ఉద్రిక్తతతో మనస్సులో ఉత్కంఠతో ఇరుకైన ఊపిరాడని వాణిజ్య - కార్పొరేట్ - పథం వెంట తొక్కిస లాటగా సాగిపోతున్నాయి. ఈ చదువుల 'బరువు' గురించి ఓ విద్యార్థి తెలంగాణ మంత్రి కె.తారక రామారావుకు ఫిర్యాదు చేశాడట! తమను ఉదయం ఎనిమిది న్నర నుంచి సాయంత్రం ఐదున్నర గంటల వరకు 'బోధన'కు గురిచేస్తున్నారని హైదరాబాద్‌కు చెందిన ఈ తొమ్మిదవ తరగతి విద్యార్థి మంత్రికి నివేదించాడట! ఈ 'చదువుచెఱ' నుంచి 'బాల్యాని'కి విముక్తి కలిగించడానికి అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు కేంద్రప్రభుత్వం ఇప్పుడైనా నడుం బిగించాలి! విద్యాభ్యాసం ఒక క్రీడగా కొనసాగడం భారతీయత, అది చిన్నారుల పాలిట గోడగా మారి ఉండడం వాణిజ్య - కార్పొరేట్ - వికృతి! కోట్ల రూపాయలను సక్రమంగాను, అక్రమంగాను ఆర్జించడమే లక్ష్యమైన వాణిజ్య పాఠశాలల యాజమాన్యాలు పోటీపడి 'చదువుల'ను, సంస్కార రాహిత్యమైన కృత్రిమ విద్యను పిల్లల నెత్తిన రుద్దుతున్నారు! మానసికమైన ఒత్తిడికి గురికాని రీతిలో పిల్లలు హాయిగా అభ్యసించగల పరిస్థితులు మళ్లీ నెలకొల్పడం ప్రభుత్వాల బాధ్యత! రానున్న రోజులలో ప్రపంచంలో అత్యధిక శాతం యువజనులు ఉండే దేశంగా మన దేశం రూపొందనుంది! కానీ చదువుకాని చదువులు చదివి కేవలం ఆర్థిక జీవులుగా రూపొందుతున్న యువ జనులు స్వార్థపు ముద్దలుగా మారనున్నారు. మానవీయ సంస్కార స్వభావులుగా భరతమాత వరాలబిడ్డలుగా యువజనులు ఎదగగల 'విద్యల విప్లవం' ఎప్పుడు వస్తుంది??

పాఠశాలలలో సాయంత్రం నాలుగున్నర గంటల తరువాత బోధించరాదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 2013 సెప్టెంబర్‌లో ఆదేశించింది. పిల్లలకు భారం తగ్గించాలని ప్రభుత్వాలు కూడా సూచించి ఉన్నాయి! అయిన ప్పటికీ వాణిజ్య విద్యాలయాల యాజమాన్యాలు మాత్రం నిబంధనలను ఉల్లంఘించడం, ప్రభుత్వాలు చర్య తీసుకోకపోవడం అంతంతమాత్రం వ్యవహారం. అనేక దేశాలలో ప్రాథమిక పాఠశాలలు వారానికి మూడు రోజులు మాత్రమే నడుస్తుండడం ప్రచారం కాని వాస్తవం. అలాకాకపోయినా ఐదురోజులు మాత్రమే రోజునకు ఐదు గంటల చొప్పున ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు పనిచేసే వ్యవస్థను అమలు జరపాలి!

నక్కిన 'గోమాయువు'.. దిక్కులేని ఆవు!

విశ్లేషణ

గోసంతతిని పరిరక్షించుకొనడానికై దేశ ప్రజలు ఎవరికి వారు పూనుకొనవలసిన సమయం ఇది.. ఎందుకంటే గో సంరక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం మాట మార్చింది, మాట తప్పింది, గోసంతతి పరిరక్షణ వ్యవస్థను భగ్నం చేసింది, జనాన్ని వంచించింది! ఆవుల సంఖ్య గోసంతతి సంఖ్య పెరగడంవల్ల భూసారానికి రక్షణ ఏర్పడుతుంది, పర్యావరణం మళ్లీ సమతుల్యవంతమౌతుంది. అందువల్లనే అడవులను ఆవులను రక్షించుకొనడం ఈ దేశంలో అనాది సంప్రదాయమైంది. కలియుగం పద్దెనిమిదవ శతాబ్ది నుంచి విదేశీయ బర్బర బీభత్స మూకలు మన దేశంలో చొరబడడం ఆరంభమైంది. కలియుగం పంతొమ్మిదవ శతాబ్ది నాటి- అంటే క్రీస్తునకు పూర్వం పదమూడవ శతాబ్దినాటి - శుంగ వంశపు పుష్యమిత్రుడు ఈ విదేశీయ బీభత్స దురాక్రమణకు అడ్డుకట్ట వేశాడు. అప్పటినుంచి మూడు సహస్రాబ్దులకు పైగా విదేశీయ తస్కర ముష్కరులతో మన దేశం సంఘర్షణ సాగించడం చరిత్ర! ఈ సంఘర్షణ సమయంలోను, దాదాపు ఎనిమిది శతాబ్దులపాటు సాగిన విదేశీయ దుర్మార్గపు'పాలన' సమయంలోను కూడా ఈ సనాతన- శాశ్వత- జాతి స్వజాతీయ సంప్రదాయాలను నిలబెట్టుకోగలిగింది. గోసంరక్షణ భూసంరక్షణతో ముడిపడిన జాతీయ సంప్రదాయం.. బ్రిటన్ బీభత్సకారులు అడవులను తెగనరికి కలపను తరలించుకొనిపోవడాన్ని ప్రతిఘటించిన స్వజాతి గోవధను కూడా తీవ్రంగా నిరసించింది! మహాకవి గరిమెళ్ల ప్రచారం చేసినట్టుగా,

"చూడి ఆవుల కడుపు/ వేడి వేడి మాంసం
వాడికి బహు ఇష్టమంట.. మా/ పాడి పశువుల కోస్తాడంట, మా
చూడి ఆవుల మంద/ సురిగి ఇంటికి రాదు..
మా కొద్ది తెల్లదొరతనము!"

అని దేశ ప్రజలు బ్రిటన్ పెత్తందారులను నిరసించారు. 'స్వాతంత్ర్యం' వచ్చిన తరువాత ప్రజలలో ప్రధానంగా వ్యవసాయదారులలో గోపరిరక్షణ స్ఫూర్తి సన్నగిల్లడం మన ఆవుల మందలు హరించుకొనిపోవడానికి ప్రధాన కారణం! ''యథా ప్రజాః తథా రాజా..''

అడిగిన జీతంబివ్వని
మిడిమేలపు దొరల కొలచి మిడుగుట కంటెన్
వడిగల 'ఎద్దులు' కట్టుక
మడి దున్నుక బతుకవచ్చు మహిలో సుమతీ"

అన్నది భారతీయ జీవనరీతి. పట్టణాలకు 'ఎగబాగక' పల్లెలలో హాయిగా పాలం దున్ని బతకాలన్నది నీతి.. ఈ జీవన రీతిలో ఎద్దులు, ఆవులు అత్యంత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. సహస్రాబ్దుల ఈ జీవన రీతిని గత కొన్ని దశాబ్దుల కృత్రిమ సిద్ధాంతాలు నష్టభ్రష్టం చేశాయి. ఆవులను ఎద్దులను కోడెలను దూడలను సంతలకు తోలి అమ్మేశారు. ఆవుల దొడ్లు పాడుపడిపోయాయి. అందువల్ల 'మడి దున్నుక' బతికినవారు 'మడి దున్నని' స్థితి ఏర్పడింది. పల్లెల నుంచి పట్టణాలకు 'ఎగబాకడం' మొదలైంది!

ఒకప్పుడు ఎద్దుల మేళాలు ఎద్దుల 'పరష'- జాతర-లు, ఆవుల సంతలు జరిగేవి! 'ముంగారు'- తొలకరి- సమయానికంటె ముందే కృషీవలురు ఈ సంతలకు 'పరష'లకు వెళ్లి, వ్యవసాయం కోసం ఎద్దులను కొనుగోలు చేసేవారు, 'పాడి' కోసం ఆవులను కొనుక్కుని వెళ్లేవారు. ఎక్కువగా వున్న పశువులను అమ్మిన 'గోపాలుర' దృష్టి కూడా ఇదే! కానీ 'స్వాతంత్ర్యం' వచ్చిన తరువాత ఈ జీవన 'దృష్టి' మారిపోయింది. దశాబ్దుల తరబడి సంతలలో ఆవులను, దూడలను, ఎద్దులు, కోడెలను కొనుగోలు చేస్తున్నవారు వాటిని చంపేస్తున్నారు! మాంసాన్ని డబ్బాలలో భద్రపరచి విదేశాలకు పంపిస్తున్నారు. **కొండ గడ్డి మేసిన దేశవాలీ ఆవుల పాలు అమృతమన్న, ఆరోగ్య పరిపోషక ఔషధమన్న భారతీయ వాస్తవం గ్రహణ గ్రస్తమైంది. కొండగట్టు మేసిన దేశవాలీ ఆవుల దూడల మాంసం అమిత రుచికరమన్న విదేశీయ వికృత ప్రభావం విస్తరించిపోయింది..!** బ్రిటన్ రాజకీయ బీభత్సకారులు మన దేశాన్ని 'పాలించిన' సమయంలో ఈ 'రుచి'ని కనిపెట్టారు. ఐరోపాలో పశ్చిమాసియాలో ప్రచారం చేశారు! ఫలితంగా భారతీయ గోసంపద, ధవళ సువర్ణ సంపద హరించిపోతోంది! దాదాపు శతాబ్ది క్రితంవరకు మన దేశంలో రెండు వందల 'జాతుల' ఆవులు ఉండేవి. ప్రస్తుతం ఇరవై తొమ్మిది జాతుల ఆవులు మాత్రమే మిగిలి ఉన్నాయిట! మిగిలిన జాతుల ఆవులన్నీ 'సంతల'లో చేతులు మారి యంత్ర వధ్యశాలల 'కోరల'లో పడి మాంస ఖండాలుగా మారి విదేశాలకు వెళ్లిపోయాయి.

ఇలాంటి హంతక 'సంత'లను నియంత్రించడానికి గోహనానాన్ని నిరోధించడానికి కేంద్ర ప్రభుత్వం ఆరునెలల క్రితం నడుం బిగించినప్పుడు దేశ ప్రజలు హర్షించారు. ఊపిరి మిగిలి వున్న గోసంతతి అయినా 'మనుగడ' సాగించగలదని ఆనందించారు. గత మే నెల 23వ తేదీన కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన 'జిఎస్ఆర్ 493-ఇ' ఉత్తర్వు ప్రకారం **'వధించడం కోసం సంతలలో ఆవులను, గోసంతతిని, ఇతర పాడి పశువులను అమ్మడాన్ని కొనడాన్ని'** నిషేధించారు. అంటే వ్యవసాయ ప్రయోజనాలకోసం, 'పాడి' అవసరాల కోసం మాత్రమే సంతలలో ఆవులను, గోసంతతిని, పాడి పశువులను విక్రయించాలని కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది! కానీ ఈ గోరక్షణ స్ఫూర్తి ఆరు నెలలలోనే నీరుకారిపోయింది! ఈ ఉత్తర్వును కేంద్ర ప్రభుత్వం నవంబర్ ముప్పయ్యవ తేదీన చడీ చప్పుడు కాకుండా ఉపసంహరించింది, చంపడం కోసం గోసంతతిని సంతలకు తోలరాదన్న నియమాన్ని రద్దుచేసింది! అంటే యథాపూర్వకంగా, వధించడం కోసం ఆవులను గోసంతతిని 'సంత'లో అమ్మవచ్చునని కొనవచ్చునని కేంద్ర ప్రభుత్వం చెప్పినట్టయింది! **ఈ నిర్ణయం ఆవులపై అశనిపాతం.. కేంద్ర ప్రభుత్వం ఆరునెలల క్రితం ఎందుకు గోవధ నిషేధపు ఉత్తర్వును జారీ చేసినట్టు? ఇపుడు ఎందుకు ఉపసంహరించినట్టు??** ఇలా కేంద్ర ప్రభుత్వం గోవధను ప్రోత్సహించడానికి నడుం బిగించడం విస్మయకరమైన విపరిణామం! గోవధను సంపూర్ణంగా నిషేధిస్తూ పార్లమెంటులో సర్వసమగ్రమైన 'బిల్లు'ను ఆమోదించాలన్న జనాభిప్రాయాన్ని దశాబ్దుల తరబడి భారతీయ జనతా పార్టీ సమర్థించింది! కానీ ఆ పార్టీ నాయకత్వంలోని ప్రభుత్వం ఇపుడు ఇలా జనాదేశానికి విఘాతకరంగా ప్రవర్తిస్తోంది..

కేంద్ర ప్రభుత్వం గత మే నెలలో 'గోసంరక్షక' ఆదేశాన్ని జారీ చేసిన వెంటనే 'బహుళ జాతీయ వాణిజ్య సంస్థల' దళారీలు పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తంచేశారు! ప్రభుత్వ ఆదేశాన్ని కొన్ని ఉన్నత న్యాయస్థానాలు నిలిపివేశాయి, మరికొన్ని ఉన్నత న్యాయస్థానాలు నిలిపివేయలేదు. ఆవును జాతీయ ప్రాణిగా ప్రకటించి, గోవధను పూర్తిగా ఆపివేయాలని రాజస్థాన్ ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది! చివరికి సర్వోన్నత న్యాయస్థానం ప్రభుత్వ ఉత్తర్వు అమలుజరుగరాదని గత జూలైలో తాత్కాలిక ఆదేశాన్ని జారీ చేసింది. సుప్రీంకోర్టు ఇప్పటికీ తుది తీర్పు చెప్పలేదు. తమ ఉత్తర్వును సమర్థించుకోంటూ సర్వోన్నత న్యాయస్థానంలో వాదించి విజయం సాధించడానికి కేంద్రప్రభుత్వం కృషి చేయగలదన్న ప్రజావిశ్వాసం వమ్మయిపోయింది, కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని తానే రద్దు చేసుకుంది! ప్రభుత్వం గత మే నెలలో నిషేధ పుటుత్తరువును జారీచేసినపుడు 'గోమాంసం' ఎగుమతి సంస్థల వారు వారి దళారీలు ఆకాశం బద్దలయ్యేలాగా వ్యతిరేక ధ్వానాలు చేశారు. రాక్షసులకు వలె వారి నోళ్లు కూడా పెద్దవి, 'మాధ్యమాల'లలో వారి మాటలకు ప్రచారం కూడా ఆర్భాటంగా జరిగింది. కానీ ఇపుడు ప్రభుత్వం ఉత్తర్వులను ఉపసంహరించుకొన్న తరువాత 'గోభక్తులు', 'గోరక్షకులు' గోవధ నిషేధ ఉద్యమకారులు సంస్థలు నోరెత్తకపోవడం మరింత విస్మయకరం...

ఆవులను గోసంతతికి రక్షణ ఏర్పడినట్టయితే గోమాంసం విదేశాలకు ఎగుమతి చేస్తున్నవారి వ్యాపారం దెబ్బతింటుంది, గోసంతతి సంఖ్య పెరిగినట్టయితే 'గవ్యాల' ద్వారా సేంద్రియ వ్యవసాయం, ప్రజల ఆరోగ్యం, పరిసరాల పారిశుద్ధ్యం ప్రకృతిలో సమతౌల్యం పెంపొందుతాయి. ఆవు పేడ - గోమయం- ఆవు పంచితం- సురభిజలం- పాలు, పెరుగు, నెయ్యి- ఇవీ పంచగవ్యాలు! ఆవు పేడ వాసన తగులగానే కోట్లకొలది వానపాములు- ఎఱలు- భూమిలోతులనుంచి బిలబిలమంటూ పై పొరలలోకి వచ్చేస్తాయి. వానపాములు నిరంతరం దున్నడంవల్ల వ్యవసాయ భూమి సారవంతం అవుతోంది, సహజ పరిపుష్టమౌతోంది! ఈ పరిపుష్టి కారణంగానే అనాదిగా వ్యవసాయ క్షేత్రాలు విరగపండాయి, అన్నసమృద్ధిని కల్పించాయి. ఈ సహజ సేంద్రీయ ప్రక్రియలో రసాయన విషపూరితమైన ఎరువులకు, మందులకు తావు లేదు. అందువల్ల మన దేశంలో దేశవాలీ ఆవు అన్నది మిగలరాదన్నది 'బహుళ జాతీయ సంస్థల', విదేశీయ సంస్థల లక్ష్యం! అలా జరిగినపుడు తమ విషపుటెరువులను, క్రిమి సంహార రసాయనాలను ఈ సంస్థలు విరివిగా అమ్ముకోవచ్చు! కృత్రిమమైన, రసాయన విషపూరితమైన ఎరువుల దిగుమతివల్ల మన 'విదేశీయ వినిమయ' ద్రవ్యం - ఫారిన్ ఎక్స్‌ఛేంజ్ కరెన్సీ- లక్షల కోట్ల రూపాయల స్థాయిలో తరలిపోతోంది! అందువల్ల గోవధ నిషేధం విదేశీయ దళారులకు నచ్చని వ్యవహారం! కానీ కృత్రిమ రసాయనాలు 'వానపాముల'కు నచ్చడంలేదు, ఈ 'విషాల' వాసన సోకగానే 'వానపాములు' భూగర్భంలో ముప్పయి అడుగుల లోనకు పారిపోతున్నాయి. ఫలితంగా 'వానపాములు' లేని భూమిపై పొరలు నిస్సారమవుతున్నాయి. మరింతగా విష రసాయనాలను రైతులు కొనవలసి వస్తోంది!

ఇలా భూమిని పరిపుష్టం చేసి పండిస్తున్న అన్నప్రదాత ఆవు.. భూమిని ''పయోధరీ భూత చతుస్సముద్ర'' గోరూపంగా క్రీస్తునకు పూర్వం ఒకటవ శతాబ్ది నాటి మహాకవి కాళిదాసు వర్ణించడంవొని ఔచిత్యం ఇది! ''హిమాలయం దూడ కాగా గోమాత రూపమైన భూమిని పృథు చక్రవర్తి పితికి పాల వంటి ఓషధులను రత్నాలను పించిపెట్టాడ''ని కూడా మహాకవి వివరించాడు. త్రేతాయుగంలో దిలీప చక్రవర్తి, ఆయన భార్య సుదక్షిణాదేవి వసిష్ఠుని ఆవును పాలించడం- మేపడం చరిత్ర... ఒక సముత్కర్ష సంస్కారాన్ని వివరించవలసినప్పుడల్లా ఆవును ఉపమానంగాను, ఉపమేయంగాను చెప్పడం భారత జాతీయ జీవన సంప్రదాయం. వేదాన్ని 'శాస్త్రం' అనుసరించడం ఈ దేశంలోని సనాతన - శాశ్వత - సంస్కార పరంపర.. ''వేదాన్ని 'శాస్త్రం' అనుసరించినట్టుగా పవిత్రవంతమైన మహిళలలో అగ్రగణ్యురాలైన సుదక్షిణాదేవి ఆవును, అడుగులో అడుగు వేసుకుంటూ, అనుసరించిందట..'' మహాకవి చెప్పాడు..

"తస్యాః ఖుర్యాస పవిత్రపాంసుం/అపాం సులానాంధురి కీర్తనీయా,
మార్గం మనుష్యేశ్వర ధర్మపత్నీ/ శ్రుతే రివార్థం స్మృతిరన్వ గచ్ఛత్"

'సుదక్షిణ' శాస్త్రం, ఆవు వేదం.. అందువల్లనే ''ఉపనిషత్తులనే ఆవులను యదుకుల కృష్ణుడు పితికినాడు..'' ''సర్వోపనిషదో గావః దోగ్ధా గోపాల నందనః'' అని అన్నారు.. గోపాలకుడైన దిలీపుడు నడచిన బాటలోనే యదుకుల కృష్ణుడు ద్వాపర యుగంలో నడిచాడు, కలియుగంలో భోజుడు నడిచాడు, ఛత్రపతి శివాజీ నడిచాడు, కోట్లాది 'కర్షకులు' నడిచారు, నడుస్తున్నారు...

మహాభారత యుద్ధం జరిగిన తరువాతి సమయంలో కృష్ణా గోదావరీ మధ్య ప్రాంతమైన సముద్ర తీరంలోని తొట్టుపట్టులను కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ తన 'భగవంతుని మీద పగ' అన్న చారిత్రక రచనలో వర్ణించాడు. ఆ 'తొట్టు పట్టు'లో **''ఎఱ్ఱావులు, తెల్లావులు, దోరావులు, దేహమంతయు నల్లగా నుండి మొగము తెల్లగానున్న యావులు, మొగాన మచ్చలుగల ఆవులు, పొట్టి ఆవులు, భారీ ఆవులు..."** ఉండేవట!

వీటికంటె మరింత ముచ్చటయినది అడివి బాపిరాజు తన 'నారాయణరావు' నవలలో దర్శించిన గుమ్మడి పండు ఆవు...!!

గుమ్మడి పండు ఆవు ఇపుడు ఎక్కడ ఉంది?? గోమాయువు-నక్క- మాత్రం విశృంఖల విహారం చేస్తోంది...

-హెబ్బార్ నాగేశ్వరరావు
9951038352

సృష్టికర్తల కేంద్రం

ఆకలి ఉంటేనే దేశంలో ఆహారం ప్రాధాన్యత తెలుస్తుంది. ఒక ప్రసిద్ధ నవలాకారుడు ప్రేమ్‌చంద్ ''వాపస్'' అన్న నవలలో స్వర్గం నుంచి వాపస్ వస్తున్నానని రాశాడు.

''స్వర్గంలో అప్సరసలున్నారు.. కామం లేదు''

కావలసినన్ని వంటల రాసులున్నాయి. కానీ ఆకలి లేదు''..

అట్లాంటి స్వర్గంలో ఉండేదానికన్నా ఆకలితో అలమటించే ప్రపంచంలో ఉంటేనే కదా ధాన్యపు రాసులకు విలువ దొరుకుతుంది!

అదే మాదిరిగా తరగతి గదికి ప్రాధాన్యత ఇచ్చేది ఆవిష్కరణలే. మనిషి అవసరాల్ని బట్టి 21వ శతాబ్దంలో ఎన్ని ఆవిష్కరణలు వస్తున్నాయో చూస్తున్నాం కదా! ఈ ఆవిష్కరణలు ఇంత వేగంగా రావటానికి తరగతి గదే కారణం కదా! ఈనాడు తరగతి గదిలో నేర్చుకుంటున్న పిల్లలైనా బోధించే ఉపాధ్యాయుడైనా పరీక్ష మార్కుల కోసం కాదు, పిల్లల్లో దాగి ఉన్న ఆవిష్కరణలను సమాజ అవసరాలు తీర్చటానికి తరగతి గది నిలుస్తుంది. కొత్త ఆవిష్కరణలు ప్రవాహంగా బైటకు వస్తున్నాయి. తరగతి లక్ష్యం సేవారంగంలో నిండిపోయింది. మని, అవసరాలను కేంద్రంగా చేసుకుని కొత్త ఆవిష్కరణలు రావాల్సిన అవసరం ఉంది. జ్ఞానం ఇప్పుడు కొత్త సృష్టి కోసమే. లెర్నింగ్ అంటే టీచింగ్ అన్నవి క్రియేట్ థింకింగ్ చుట్టూ అల్లుకుని పోతున్నాయి. ఈనాటి తరగతి గది లక్ష్యం సృష్టికర్తలను సృష్టించడం.

తరగతి గది చిరాయువు..

తరగతి గదిలో విద్యార్థి ఊహించిన కలలు నిజజీవితంలో ముప్పై ఏళ్ల తరువాత అవి యదార్థమై ఆ విద్యార్థి ప్రజలతో మన్ననలను పొందుతుంటే ఉపాధ్యాయుని కళ్ల నుంచి కారే అశ్రువులనే ఆనందభాష్పాలంటాం. సన్మానించబడే విద్యార్థికన్నా ఎక్కడో మూలలో కూర్చుని బిక్కుబిక్కుమనే ఉపాధ్యాయుడు ఆ వార్త విని సన్మానితునికన్నా తానే సన్మానించబడుతున్నట్లు ఆనందిస్తాడు. తరగతి గది కట్టిన భవనాలు సంవత్సరంలోనే కనుమరుగవ్వచ్చు. అవి కేవలం విద్యార్థికి పాస్, ఫెయిల్‌లాంటివి. ఉపాధ్యాయుని కది తన చదువుపై సమాజం ముద్ర పడిందనుకుంటాడు. కానీ ముప్పై సంవత్సరాల తరుత అదే విద్యార్థి ఆ పాఠం వాస్తవ రూపాన్ని చూపిస్తాడు. దాని ఫలితాలు సామాన్యునికి కనపడితే ప్రజలు ప్రభుత్వాలను అభినందిస్తారు. కానీ విద్యార్థి ఉపాధ్యాయుడు మాత్రం తరగతి గదిని అభినందిస్తూ ఉంటారు. తరగతి గది ఫలితం ఐదు పది సంవత్సరాలకే కనపడదు. కొన్నిసార్లు అందుకు ముప్పై నలబయి సంవత్సరాల గడువు కూడా పడుతుంది. విద్యార్థిని అందరూ అభినందిస్తూంటే అతని మనసులో మాత్రం గురువును తలచుకుంటూ కృతజ్ఞతలు చెప్పుకుంటూంటాడు. అందుకే తరగతి గదిని ఎవరూ మరచిపోలేరు. అది చిరాయువు. అందువల్లే కొఠారి అంటాడు... ''జాతి రూపురేఖలు, భవిష్యత్తు తరగతి గదిలో నిర్మించబడుతుంది.''

-డా.చుక్కా రామయ్య

యూపీ ఫలితాలు దేనికి సంకేతం?

మొన్న ఒకాయన చమత్కారంగా ఇలా అన్నాడు. ''మన ఎన్నికలు అభివృద్ధి మంత్రంతో మొదలై అయోధ్యతో ముగుస్తాయి''...అంటే ఏమిటి? డెవలప్‌మెంట్ అనే మాటతో ప్రచారం మొదలుపెట్టి కులం-మతం వంటి అంశాలను తెరపైకి తెస్తారని తాత్పర్యం. రాహుల్‌గాంధీ హిందువుకాదు - అని వాదించేవరికి ''అమిత్ షా హిందువు కాదు - అంటూ కాంగ్రెస్ పార్టీ ఎదురుదాడికి దిగింది. ఇంతకూ ఈ దేశంలో ఎవడు హిందువో ఎవడు కాదో తేల్చుకోవలసిన సమయం వచ్చింది. ''గంగ - గోవు - గాయత్రి - మీద గౌవరం లేనివాడు హిందువు కాదు'' అన్నాడు అశోక్ సింఘాల్ (విశ్వ హిందూ పరిషత్ నాయకుడు). మొన్న ఉత్తర ప్రదేశ్‌లో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగాయి. 22 కోట్లమంది ప్రజలు గల రాష్ట్రమిది. ఇక్కడ కులం మతం ప్రాంతం భాష - వంటివన్నీ ఎన్నికలలో ప్రభావితం చూపుతూంటాయి. డిసెంబర్ 1వ తేదీన ఫలితాలు వెలువడ్డాయి. 347 స్థానాలు బిజెపి గెలుచుకొని ప్రథమ స్థానంలో ఉంది. 116 స్థానాలు గెలిచి మాయావతి పార్టీ బిఎస్‌పి ద్వితీయ స్థానంలో ఉంది. 81 స్థానాలు గెలిచి ములాయంసింగ్ యాదవ్ గారి సమాజవాది పార్టీ తృతీయ స్థానంలో ఉండగా కేవలం 19 చోట్ల గెలిచి రాహుల్ గాంధీగారి కాంగ్రెస్ పార్టీ నాల్గవ స్థానంలో ఉంది. బిజెపికి మొత్తం పోలైన ఓట్లలో 53 శాతం రాగా కాంగ్రెసుకు 3 శాతంకన్నా తక్కువ వచ్చాయి. 14 మేయర్ స్థానాలు బిజెపి గెలువగా 2 స్థానాలు ఇతరులు గెలిచారు. కానీ కాంగ్రెసు గెలువలేదు. దీని ప్రభావం భారత రాజకీయాలమీద ఉంటుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. అన్నింటికన్నా పెద్దవార్త.. రాహుల్ గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్న అమేథీ నియోజకవర్గంలోని ఓటర్లు కాంగ్రెసును తిరస్కరించారు. అక్కడ బిజెపి గెలిచింది. దీనికి కాంగ్రెసు అధికార ప్రతినిధి చెప్పిన సమాధానం ఇలా ఉంది..''ఎన్నికలలో గెలుపు ఓటములు సహజమే. ఆ మధ్య బిజెపి చిత్రకూట్ అసెంబ్లీ స్థానం గురుదాస్‌పూర్ పార్లమెంటు స్థానం కోల్పోలేదా ఏమిటి?'' - నిజమేకదా మరి??

ఇంట్లో కూర్చొని పత్రికలలో పతాక శీర్షికలు చదివినంత మాత్రాన దేశంలో 'గ్రౌండ్ లెవెల్'లో ఏమి జరుగుతున్నదో తెలుసుకోవడం కష్టం. ఉత్తరప్రదేశ్‌లో 2014-2017 సాధారణ ఎన్నికలలోను, ఇప్పుడు మునిసిపల్ ఎన్నికలలోను బిజెపి ఎందుకు ఘనవిజయం సాధించింది? కాంగ్రెసు పార్టీ ఎందుకు అడ్రసు లేకు





బాబ్రీ మసీదును కూల్చివేసి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అలహాబాద్‌లో శౌర్యదివస్‌ను పాటిస్తూ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ కార్యకర్తలు. ఢిల్లీలో బ్లాక్ డే నిర్వహిస్తూ నిరసన తెలుపుతున్న ముస్లిం సంఘాలు

ప్రశాంతంగా బ్లాక్ డే

- బలవంతంగా దుకాణాలు మూయించేందుకు డీజేఎస్, ఎంబీటీ కార్యకర్తల యత్నం.. అడ్డుకున్న పోలీసులు
- అయోధ్యలోనే బాబ్రీ మసీదు నిర్మాణానికి డిమాండ్

ఆంధ్రభూమి బ్యూరో

హైదరాబాద్, డిసెంబర్ 6: హైదరాబాద్ పాతబస్తీలో బ్లాక్ డే ప్రశాంతంగా ముగిసింది. బాబ్రీ మసీదు కూల్చివేతను నిరసిస్తూ డిజెఎస్, ఎంబిటి పాతబస్తీ బండ్‌కు పిలుపునిచ్చింది. ఈ మేరకు పాతబస్తీలో బుధవారం డిజెఎస్, ఎంబిటి కార్యకర్తలు దుకాణాలను బలవంతంగా మూయించేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో పలువురు ముస్లిం సంస్థలకు చెందిన కార్యకర్తలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. యాకుత్‌పుర, బార్కస్, సలార్ ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించేందుకు సిద్ధమైన కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా డిజెఎస్, ఎంబిటి నాయకులు మాట్లాడుతూ, 1992 డిసెంబర్ 6న కొందరు హిందూ మతోన్మాదులు బాబ్రీ మసీదును కూల్చివేశారని, కూల్చినచోటే బాబ్రీ మసీదు నిర్మించాలని డిమాండ్ చేశారు. పాతబస్తీలో నిషేధాజ్ఞలు కొనసాగుతున్నాయని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్టు సౌత్‌జోన్ డీసీపీ విసత్యనారాయణ తెలిపారు. దాదాపు మూడువేల మంది సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు.

ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, అశ్వదళాలు, ఆర్మ్డ్ రిజర్వ్డ్ ఫోర్స్, అదనపు బలగాలను మోహరింపజేశారు. బాబ్రీ మసీదు కూల్చివేతకు నిరసనగా ఇచ్చిన బంద్ మొత్తం మీద ప్రశాంతంగా జరిగింది. ఎక్కడా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని సౌత్‌జోన్ డీసీపీ సత్యనారాయణ వివరించారు.

ఎన్నికలకు, అయోధ్య వివాదానికి సంబంధమేమిటి?

కాంగ్రెస్‌పై మోదీ నిప్పులు ■ సున్నీ వక్ఫ్ బోర్డుకు అభినందనలు

ధండూక (గుజరాత్), డిసెంబర్ 6: 2019లో జరిగే సార్వత్రిక ఎన్నికలతో అయోధ్య వివాదాన్ని ముడి పెట్టాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. బుధవారం ఇక్కడ జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ, రామజన్మభూమి-బాబ్రీ మసీదు కేసుపై సుప్రీం కోర్టులో కాంగ్రెస్ నేత కపిల్ సిబల్ వాదన సరికాదని మండిపడ్డారు. మసీదు నిర్మాణం కోసం వాదిస్తున్న కపిల్ సిబల్ కేసు విచారణను 2019 ఎన్నికల వరకూ వాయిదా వేయాలని వాదించడం విడ్డూరంగా ఉందన్నారు. రామమందిరానికి, ఎన్నికలకు సంబంధం ఏమిటి? ఇలా ఆలోచించడం సమంజసమేనా?- అని మోదీ ప్రశ్నించారు. అయోధ్యలో బాబ్రీ మసీదును కూల్చివేసి పాతికేళ్లు పూర్తయిన నేపథ్యంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. కాగా, సిబల్ చేస్తున్న వాదనను కాంగ్రెస్ సమర్థిస్తోందా? అని బీజేపీ నేతలు నిలదీస్తున్నారు. మసీదు-మందిరంపై తమ విధానాన్ని కాంగ్రెస్ బహిర్గతం చేయాలని బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా డిమాండ్ చేశారు. కాగా, 'ట్రిపుల్ తలాక్‌పై తాను ఇప్పుడు మౌనంగా ఉండాల్సిన పని లేదని, ఇది ఎన్నికలకు సంబంధించిన అంశం కాదు, ఇది ముస్లిం మహిళల ప్రధాన సమస్య.. ముందు మానవత్వం, ఆ తర్వాతే ఎన్నికల రాజకీయాలు' అని మోదీ అన్నారు.

సున్నీలది దృఢ నిర్ణయం

కపిల్ సిబల్ వాదనను తప్పుపట్టిన సున్ని వక్ఫ్ బోర్డును ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. మందిరం-మసీదు వివాదంపై సున్నీ వక్ఫ్ బోర్డు తరఫున సుప్రీం కోర్టులో వాదించిన కాంగ్రెస్ నేత కపిల్ సిబల్‌కు అదే వక్ఫ్ బోర్డు నుంచి చుక్కెదురు కావడంపై మోదీ స్పందించారు. 'దృఢమైన నిర్ణయాన్ని తీసుకున్నందుకు సున్నీ వక్ఫ్ బోర్డును అభినందించి తీరాలి.. కపిల్ సిబల్ వాదనతో తమకు సంబంధం లేదని ప్రకటించడం హర్షణీయం' అని మోదీ వ్యాఖ్యానించారు.

దశాబ్దాల తరబడి నలుగుతున్న వివాదంలో సున్నీ వక్ఫ్ బోర్డు తరఫున కాకుండా, కాంగ్రెస్ పార్టీ ఏజెంట్‌లా కపిల్ సిబల్ వ్యవహరించారని బీజేపీ శ్రేణులు ఆరోపిస్తున్న నేపథ్యంలో సున్నీ వక్ఫ్ బోర్డు స్పందన చర్చనీయాంశంగా మారింది. కాగా, న్యాయవాదిగా కపిల్ సిబల్ చేసిన వాదనతో తమకెలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ప్రధాని మోదీ వ్యాఖ్యలపై కపిల్ సిబల్ స్పందిస్తూ- 'మోదీ వాస్తవాలను చూడకుండా మాట్లాడుతున్నారు.. నేను సున్నీ వక్ఫ్ బోర్డు తరఫున సుప్రీం కోర్టులో వాదించడం లేదు.. తాను సున్నీ వక్ఫ్ బోర్డు తరఫున వాదిస్తున్నట్లు బోర్డు సభ్యులు ప్రకటించినందుకు కృతజ్ఞతలు.. ప్రధాని మోదీ కాస్త జోరు తగ్గి వ్యాఖ్యలు చేయాలి' అని అన్నారు. 'దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించాలి.. ప్రజలను మతం పేరిట ఇలా విభజించి చూడడం సరికాదు.. మానసికంగా మీరు విజయం సాధించవచ్చు.. దేశ శ్రేయస్సు గురించి మీరు ఆలోచించకపోతే జాతి యావత్తూ ఎంతో నష్టపోతుంది..'



అని ఆయన పేర్కొన్నారు. ఇలావుండగా 2019 ఎన్నికల వరకూ అయోధ్య కేసు విచారణను వాయిదా వేయాలన్న కపిల్ సిబల్ వాదన రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టించింది.

నేనూ మనిషినే!

ట్విట్టర్‌లో 'తప్పు'పై రాహుల్ వివరణ



న్యూఢిల్లీ, డిసెంబర్ 6: సోషల్ మీడియాలో తనపై వస్తున్న విమర్శలపై కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ అంతే వేగంగా స్పందించారు. దేశంలో అధిక ధరలను కోడ్ చేస్తూ రాహుల్ తన ట్విట్టర్‌లో కేంద్రంపై విమర్శలు చేశారు. 2014-2017 మధ్య పెరిగిన ధరల వ్యత్యాసాన్ని ట్విట్టర్‌లో ఎత్తిచూపిన రాహుల్ పెరుగుదల శాతం చూపడంలో మాత్రం తప్పుదొర్లింది. దీనిపై బీజేపీ శ్రేణులు, నెటిజన్లు మండిపడ్డారు. లెక్కలు రాని నేత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలా అవుతారని నిలదీశారు. అయితే దీనిపై రాహుల్ కూడా అదేస్థాయిలో స్పందించారు. 'నేనూ మానవమాత్రుడినే.. తప్పులు జరుగుతాయి' అని ఘాటుగానే బదులిచారు. అంతటితో ఆగలేదు. 'బీజేపీ మిత్రులకు ధన్యవాదాలు. నా తప్పులు ఇలానే ఎత్తి చూపుతూ ఉండండి. అప్పుడే సరిదిద్దుకోడానికి వీలవుతుంది' అని ట్వీట్ చేశారు. 'నరేంద్ర మోదీని కాదు.. మనిషిని కాబట్టే దేనిలోనూ మినహాయింపు లేదు.. లవ్ యూ ఆల్' అని ముగించారు.

అంబేద్కర్‌కు జాతి నివాళి

దేశవ్యాప్తంగా వర్ధంతి సభలు ■ రాష్ట్రపతి, ప్రధాని ఘన నివాళి

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్‌కు జాతి ఘన నివాళులర్పించింది. అంబేద్కర్ 61వ వర్ధంతి సందర్భంగా రాజధాని ఢిల్లీ సహా దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. అంబేద్కర్ దేశానికి, ముఖ్యంగా దళితుల ఉద్ధరణకు ఎనలేని కృషి చేశారని పలువురు శ్లాఘించారు. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు, ప్రధాని నరేంద్ర మోదీ తదితరులు అంబేద్కర్ సేవలను కొనియాడారు. పార్లమెంట్ ప్రాంగణంలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, తన్వర్ చంద్ గెహ్లోట్, సీనియర్ కాంగ్రెస్ నేత మల్లిఖార్జున ఖర్గే బాబాసాహెబ్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. 65వ ఏట 1956లో అంబేద్కర్ కన్నుమూశారు. మహానీయుడు అంబేద్కర్ వర్ధంతిని మహాపరినిర్వాణ్ దివస్‌గా పాటిస్తున్నట్లు ప్రధాని మోదీ తన ట్విట్టర్‌లో తెలిపారు. కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ కూడా అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు. ఆయన ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలని రాహుల్ పిలుపునిచ్చారు. దళితుల ఉద్ధరణకు అంబేద్కర్ అహర్నిశలు పాటుపడ్డారని ఆయన అన్నారు.



అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పార్లమెంట్ హౌస్‌లో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ప్రధాని నరేంద్ర మోదీ.

ముంబయిలో...

ముంబయి: బాబా సాహెబ్ అంబేద్కర్ 61 వర్ధంతిని ఘనంగా జరుపుకొన్నారు. మహారాష్ట్రలో బుధవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముంబయిలోని బాబా సాహెబ్ చైత్యభూమిలో ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. దాదర్‌లోని శివాజీ పార్కు వద్ద ఉన్న స్మారక స్థలికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ విచ్చేశారు. ఇందూమిల్ స్థలంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అంబేద్కర్ స్మారక మందిరం పనులు నెలలో ప్రారంభవుతాయని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రకటించారు. చైత్యభూమిలో మహారాష్ట్ర గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్‌రావు రాజ్యాంగ నిర్మాతకు నివాళులర్పించారు. రెండ్రోజుల క్రితం కురిసిన వర్షాలకు ఆ ప్రాంతమంతా చిత్తడిగా మారిపోయింది. అయినప్పటికీ దేశం నలుమూలల నుంచి వందలాది మంది అంబేద్కర్ అభిమానులు తరలి వచ్చి ప్రియతమ నాయకుడికి అంజలి ఘటించారు. జై భీమ్, బాబా సాహెబ్ అమర్‌రహే అంటూ నినాదాలు చేశారు. రాష్ట్ర సచివాలయం మంత్రాలయలో అంబేద్కర్ వర్ధంతి ఘనంగా జరిగింది. విధాన్ భవన్‌లోనూ ఉద్యోగులు బాబా సాహెబ్‌కు నివాళులర్పించారు. దాదర్ నుంచి శివాజీపార్క్ వద్దకు రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక బస్సులను నడిపింది. బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ చైత్యభూమి వద్ద తాత్కాలిక షెడ్లు, సంచార మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసింది. అంబేద్కర్ నివాసం 'రాజ్‌గృహ', కుర్లా టెర్మినస్ వద్ద పెద్ద సందర్శకుల రద్దీ కనిపించింది. దళిత నేతకు నివాళులర్పించడానికి వచ్చే వారి కోసం ప్రభుత్వ అన్ని ఏర్పాట్లు చేసింది.

జవాను హత్యకేసులో
మిలిటెంట్ అరెస్టు

శ్రీనగర్, డిసెంబర్ 6: ఆర్మీ జవాను ఇర్ఫాన్ దర్ హత్యకేసును ఛేదించి, ఓ మిలిటెంట్‌ను అరెస్టు చేసినట్లు స్థానిక పోలీసులు బుధవారం ప్రకటించారు. జవాను ఇర్ఫాన్‌ను గత నెలలో మిలిటెంట్లు హతమార్చిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టి, షోపియాన్ జిల్లా షిర్మల్‌కు చెందిన ముజామిల్ అనే మిలిటెంట్‌ను అరెస్టు చేశారు. గత నెల 25న బుల్లెట్లతో తూట్లుపడిన జవాను మృతదేహాన్ని ఉత్ముల ప్రాంతంలో పోలీసులు కనుగొన్నారు. అనంతరం కేసు నమోదు చేశాక పోలీసులు తీవ్రంగా పరిశోధించారు. ఇర్ఫాన్‌ను హతమార్చేందుకు కుట్రపన్నిన మిలిటెంట్లను సద్దామ్ పద్దేర్, బిలాల్ మొహంద్‌గా పోలీసులు గుర్తించారు. మిలిటెంట్ల బృందంలో కొత్తగా చేరి కుట్రకు సహకరించిన ముజామిల్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఇర్ఫాన్‌పై తుపాకులు గురిపెట్టి ఈ మిలిటెంట్లు కాల్పులు జరిపారని పరిశోధనలో తేలింది. హత్య జరిగిన తీరును నిందితుడు ముజామిల్ తమకు వివరించాడని పోలీసులు తెలిపారు. జవాను హత్యకేసుకు సంబంధించి మిగతా ముగ్గురు మిలిటెంట్ల కోసం పోలీసులు ఆరా తీస్తున్నారు.

అనర్హత నిర్ణయంపై విమర్శలు తగదు



రాజ్యసభ చైర్మన్ వెంకయ్య నాయుడు

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: జెడి(యు) రెబెల్ ఎంపీలు శరద్ యాదవ్, అనిల్ అన్వర్‌లను అనర్హులుగా ప్రకటిస్తూ ఇచ్చిన తన ఉత్తర్వు నిర్ణయాన్ని విమర్శించటం ఎంతమాత్రం సహేతుకం కాదని రాజ్యసభ చైర్మన్ వెంకయ్యనాయుడు ఖండించారు. న్యాయాన్ని ఆలస్యం చేయడం అంటే ఖండించడమేనని, ఇలాంటి వ్యవహారాల్లో ఉపేక్ష ఎంతమాత్రం సమ్మతం కాదన్నారు. కేంద్ర సమాచార కమిషన్ 12వ వార్షిక సమావేశంలో మాట్లాడుతూ తమవద్దకు వచ్చిన కేసులను వేగంగా పరిష్కరించేందుకు కమిషనర్లూ ఇదే తరహాలో నిజాయితీగా, వేగంగా ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. 'సభ్యుల అనర్హతకు సంబంధించి నిన్న నేనొక ఉత్తర్వు జారీ చేస్తూనే ఓ సంకేతాన్నీ ఇచ్చాను. అది, ఇలాంటి కేసులపై మూడు నెలల వ్యవధిలోనే న్యాయబద్ధమైన నిర్ణయం తీసుకోవాలన్నది. ఇలాంటి కేసులను కొంతమంది ఏళ్ల తరబడి నాన్చడం చూస్తున్నాం' అని నాయుడు వ్యాఖ్యానించారు. జెడి(యు) సభ్యుల అనర్హత విషయంలో తన నిర్ణయాన్ని దేశం మొత్తం అంగీకరించినా, 'అంత తొందరగా చైర్మన్ నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఏమొచ్చింది' అని కొందరు సన్నాయి నొక్కులు నొక్కుతూనే ఉన్నారు' అంటూ విమర్శకులపై చలోక్తులు విసిరారు. ఏ వ్యవహారంలోనైనా 'న్యాయాన్ని ఆలస్యం చేయడం అంటే, దాన్ని ఖండించడమే'నని నాయుడు నొక్కి చెప్పారు. కేసుల విషయంలో సమాచార కమిషనర్లు అప్రమత్తంగా వ్యవహరించారని 'సరైన సమయంలో సరైన సమాచారం' ప్రజలకు అందించాలన్న విద్యుక్త ధర్మాన్ని మరువద్దని వెంకయ్యనాయుడు సూచించారు.

8 మంది ఉగ్రవాదులకు
జీవిత ఖైదు

జైపూర్, డిసెంబర్ 6: పాకిస్తాన్ కేంద్రంగా పనిచేసే లష్కరే తోయిబాకు చెందిన ఎనిమిది మంది ఉగ్రవాదులకు రాజస్థాన్ కోర్టు జీవిత ఖైదు విధించింది. శిక్షపడ్డవారిలో ముగ్గురు పాకిస్తాన్ జాతీయులున్నారు. ఎనిమిది మంది ఉగ్రవాదులను 2010-11లో రాజస్థాన్ యాంటీ టెర్రరిస్టు పోలీసులు అరెస్టు చేశారు. ఆరేళ్లపాటు విచారణ తరువాత బుధవారం వారందరికీ శిక్ష వేస్తూ కోర్టు తీర్పును వెలువరించింది. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద దోషులకు జీవిత ఖైదుతోపాటు ఒక్కొక్కరికి మూడేసి లక్షల రూపాయల జరిమానా విధిస్తూ జైపూర్ అదనపుజిల్లా, సెషన్స్ కోర్టు తీర్పును ఇచ్చిందని ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ మహావీర్ జిందాల్ వెల్లడించారు. సెక్షన్ 13 (చట్టవ్యతిరేక కార్యకలాపాలు), సెక్షన్ 18(బి) (ఉగ్రవాద సంస్థలోకి రిక్రూట్‌మెంట్లు), సెక్షన్ 18 (కుట్ర), సెక్షన్ 20 (ఉగ్రవాద సంస్థలో భాగస్వామ్యం) కింద ఎనిమిది మందిని కోర్టు దోషులుగా తేల్చింది. పాకిస్తానీ లష్కరే ఉగ్రవాది అస్గర్ అలీ, షక్కర్ ఉల్లా, షాహిద్ ఇక్బల్ జాతి వ్యతిరేక కార్యకలాపాలను ప్రోత్సహించడంతోపాటు రిక్రూట్‌మెంట్లు నిర్వహించేవారు. ఈ ముగ్గురితోపాటు ఐదుగురికి కోర్టు శిక్షలు విధించింది. బాబు అలియాస్ నిషాచంద్ అలీ, హఫీజ్ అబ్దుల్, పవన్ పూరి, అరుణ్ జైన్, కబిల్, జిందాల్‌లకు జీవితఖైదు పడింది. బాబు, పవన్ పూరి బీకనెర్ జైలులో ఉన్న అస్గర్ జైలులో కలిసి కుట్ర పన్నారు. మొత్తం ఐదుగురు సభ్యులకు పాకిస్తాన్ లష్కరే తోయిబా కమాండర్‌తో సంబంధాలుండేవని, మొబైల్ ఫోన్లో సంప్రదింపులు జరుపుతుండేవారని కోర్టు నిర్ధారించింది. కేంద్ర నిఘావర్గాల సమాచారం మేరకు రాజస్థాన్ ఏటీఎస్ పోలీసులు అప్రమత్తమయ్యారు. లష్కరే తోయిబా కమాండర్‌తో ఫోన్ సంభాషణలపై నిఘా పెట్టిన వారిని అదుపులోకి తీసుకున్నారు.

తల్లీకూతుళ్ల దారుణ హత్య

- అపార్టుమెంట్‌లోనే కొట్టి చంపేసిన వైనం
- హత్య జరిగిన రోజునుంచీ కనిపించని కుమారుడు
- అతడినే అనుమానిస్తున్న పోలీసులు

నోయిడా, డిసెంబర్ 6: నోయిడాలోని ఓ అపార్టుమెంట్‌లో తల్లి, కుమార్తె దారుణ హత్యకు గురయ్యారు. బ్యాట్‌తో కొట్టి, స్క్రూడ్రైవర్‌తో పొడిచి చంపేశారు. రెండు రోజులుగా అపార్ట్‌మెంట్ తలుపులు మూసివుండటం, ఫోన్లకు స్పందించకపోవడంతో ఆ కుటుంబానికి సన్నిహితుడైన అపార్ట్‌మెంట్ వాసి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు తలుపులు పగులగొట్టడంతో వీరిద్దరి హత్య వెలుగుచూసింది. డాగ్ స్క్వాడ్‌ని, ఫోరెన్సిక్ నిపుణుల్ని పోలీసులు రంగంలోకి దింపారు. హత్య జరిగిన రోజునుంచీ ఆమె కుమారుడు కనిపించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. తల్లీకూతుళ్ల మృతదేహాలను ఓ దుప్పటిలో చుట్టి ఉన్నాయని బిస్రాఖ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ అజయ్ శర్మ వెల్లడించారు. వారిద్దర్నీ బ్యాట్‌తో తీవ్రంగా కొట్టారనీ, స్క్రూడ్రైవర్‌తో పొడిచారని ఆయన తెలిపారు. సీసీటీవీ ఫుటేజ్ ప్రకారం తల్లీ కూతుళ్లిద్దరూ సోమవారం రాత్రి 7.15కు బయటకు వెళ్లారని, తిరిగి 8 గం.కు వచ్చారని, ఆ తర్వాత వారు బయటకు రాలేదని సీనియర్ పోలీస్ సూపరింటెండెంట్ లవ్‌కుమార్ వెల్లడించారు. ఆమె భర్త వ్యాపారం పనిమీద టూర్‌లో ఉన్నాడని, ఇంట్లో తల్లి, కూతురు, కుమారుడు మాత్రమే ఉంటారని ఆయన తెలిపారు. కుమారుడి ఆచూకీ మాత్రం తెలియలేదని, అతని కోసం గాలిస్తున్నామన్నారు. అతడు దొరికితే అపార్టుమెంట్‌లో ఏం జరిగిందనేది తెలుస్తుందని పేర్కొన్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని, హంతకులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. చోరీ కోణాన్ని కూడా కాదనలేమనీ, యజమాని వచ్చిన తర్వాత గానీ ఆ విషయం బయటపడే అవకాశం లేదని పేర్కొన్నారు. వ్యాపార పనిమీద టూర్ వున్న ఆమె భర్త ఫోన్ చేసినా స్పందించకపోవడంతో నన్ను సంప్రదించారని మరో అపార్ట్‌మెంట్ వాసి వెల్లడించారు. ఇంటర్‌కమ్‌లో ప్రయత్నించినా ఎవరూ తీయకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. పోలీసులు వచ్చి తలుపులు పగులగొట్టడంతో జంట హత్యల విషయం వెలుగుచూసింది.

'తలాక్' ముసాయిదా బిల్లుకు యూపీ ఓకే
ఆమోదం తెలిపిన తొలి రాష్ట్రంగా ఖ్యాతి

లక్నో, డిసెంబర్ 6: ముమ్మారు 'తలాక్' చెప్పి ముస్లిం పురుషులు విడాకులు తీసుకోవడాన్ని నిరోధిస్తూ కేంద్రం ప్రతిపాదించిన ముసాయిదా బిల్లుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సుముఖత తెలిపింది. ఈ ముసాయిదా బిల్లును ఆమోదించిన తొలి రాష్ట్రంగా యూపీ నిలిచింది. మూడు సార్లు 'తలాక్' చెప్పి అప్పటికప్పుడు విడాకులు తీసుకోవడాన్ని తీవ్రమైన నేరంగా, బెయిల్ ఇవ్వకూడని నేరంగా పరిగణిస్తూ కేంద్రం ఓ ముసాయిదా బిల్లును ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ఈ బిల్లు ప్రకారం మూడుసార్లు తలాక్ చెప్పి విడాకులు పొందే ముస్లిం పురుషుడికి మూడేళ్ల కఠిన కారాగారంతోపాటు జరిమానా కూడా విధిస్తారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అధ్యక్షతన మంగళవారం రాత్రి జరిగిన మంత్రిమండలి సమావేశంలో 'తలాక్' ముసాయిదా బిల్లును తమ రాష్ట్రంలో అమలు చేయాలని నిర్ణయించారు.

కారులో మహిళను బంధించి..
ఓలా డ్రైవర్ లైంగిక దాడి

బెంగళూరు, డిసెంబర్ 6: మహిళా ప్రయాణీకురాలిని కారులో బంధించి, ఆమెపై ఓలా డ్రైవర్ లైంగిక దాడికి పాల్పడ్డ ఘటన బెంగళూరులో జరిగింది. బాధితురాలు ఫిర్యాదు చేశాక ఈ ఉదంతం మూడు రోజుల ఆలస్యంగా వెలుగుచూసింది. ఈ ఘటన ఆదివారం రాత్రి పదిన్నర గంటల సమయంలో నగరంలోని రింగ్‌రోడ్డులో జరిగిందని బాధితురాలైన 23 ఏళ్ల ఫ్యాషన్ డిజైనర్ పోలీసులకు సమాచారం ఇచ్చింది. ఆమె కథనం ప్రకారం, ఓలా టాక్సీ డ్రైవర్ రాజశేఖర రెడ్డి కారు తలుపులకు తాళం వేసి లైంగిక దాడికి యత్నించాడు. ఆమె గట్టిగా కేకలు వేస్తూ కారు అద్దాలను బద్దలు కొట్టేందుకు యత్నించింది. ఆ సమయంలో రోడ్డుపై జన సంచారం లేదని, ఆకస్మికంగా తన కాళ్లను తాకుతూ డ్రైవర్ అసభ్యకరంగా ప్రవర్తించాడని, వెంటనే తాను ప్రతిఘటిస్తూ కారు అద్దాలను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించానని ఆమె వివరించింది. దీంతో అతను తనను విడిచిపెట్టాడని, ఎవరికీ ఫిర్యాదు చేయవద్దని బెదిరించాడని ఆమె తెలిపింది. కాగా, లైంగిక దాడికి యత్నించిన డ్రైవర్‌ను విధుల నుంచి తొలగించామని, ఈ ఘటన పట్ల తాము క్షమాపణలు చెబుతున్నట్లు 'ఓలా' ప్రతినిధి తెలిపారు. విని యోగదారుల భద్రతకు తాము ప్రాధాన్యత ఇస్తామని, నిందితుడిపై సమగ్ర విచారణ జరిపేందుకు సహకరిస్తామని ఆయన తెలిపారు.

ఎన్నికలే ఆయనను నేతను చేశాయి

- ప్రత్యర్థిగా రాహుల్‌ను మోదీ అంగీకరించినట్టే
- సామ్నా సంపాదకీయంలో శివసేన వ్యాఖ్య

ముంబయి, డిసెంబర్ 6: గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు రాహుల్ గాంధీని నాయకుడిని చేశాయని శివసేన అభివర్ణించింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఆలయ సందర్శనలు చేపట్టడం హిందుత్వ విజయంగా పేర్కొంది. ఈ పరిస్థితిని బీజేపీ ఆహ్వానించక తప్పదని వ్యాఖ్యానించింది. శనివారం తొలి దశ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న గుజరాత్‌లో రాహుల్ గాంధీ విస్తృత ప్రచారం నిర్వహించడం తెలిసిందే. ఎన్నికల ప్రచారంలో భాగంగా గుజరాత్‌లోని ఎన్నో ఆలయాలను రాహుల్ సందర్శించడం, ప్రత్యర్థి పార్టీ బీజేపీ ప్రచారం చేసుకుంటున్న హిందుత్వ కార్డుకు కౌంటర్ వంటిదేనని కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నాయి. 'కచ్చితంగా విజయం సాధిస్తామని భావిస్తున్న బీజేపీ, విస్తృత ప్రచారంతో అలసిపోయినట్టు కనిపిస్తున్న నరేంద్రమోదీ.. రాహుల్ గాంధీ నాయకుడేనన్న విషయం అంగీకరించక తప్పని పరిస్థితిని ఎన్నికలు కల్పించాయి' అంటూ సామ్నా పత్రిక సంపాదకీయంలో శివసేన ప్రస్తావించింది. 'రాహుల్ గాంధీ పప్పు కాదు, నాయకుడేనన్న విషయాన్ని ఎన్నికలు రుజువు చేస్తున్నాయి. ఈ విషయాన్ని అంగీకరించడానికి బీజేపీకి పెద్ద మనసు కావాలి' అంటూ ఒకప్పటి సుదీర్ఘ మిత్రపక్షమైన బీజేపీకి చురకలు అంటించింది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గడ్డు పరిస్థితి ఎదుర్కొంటోందన్న బీజేపీ వ్యాఖ్యలను గుర్తుచేస్తూనే 'మీరు కృత్రిమంగా కమ్మేసిన మసక చీకట్లను తొలగించుకుని వెలుతురు వైపు అడుగులేయడానికి రాహుల్‌కు మార్గం లేకపోలేదు' అని గుర్తుచేసింది. 'ఆలయాలను సందర్శించి రాహుల్ ప్రార్థనలు జరపడంపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. నిజానికి ఇది ఆహ్వానించదగ్గ పరిణామం. ఆయన ఆలయ సందర్శనలు హిందూత్వ విజయంగా భావించాలి. బోగస్ సెక్యులరిజాన్ని పక్కనపెట్టి, కాంగ్రెస్‌ను హిందూత్వవైపు నడిపించడమే నిజమైతే ఆరెస్సెస్ సైతం ఆహ్వానం పలకాలి' అని సంపాదకీయంలో పేర్కొంది.

ఆ శిశువు నిజంగానే మరణించింది!

- ఢిల్లీలో ఓ ప్రైవేటు ఆస్పత్రి నిర్వాకం
- సమగ్ర విచారణకు మంత్రి ఆదేశం


న్యూఢిల్లీ, డిసెంబర్ 6: సరైన ఎదుగుదల లేకుండా వారం రోజుల క్రితం జన్మించిన శిశువు ప్రసవ సమయంలోనే మరణించినట్లు వైద్యులు పొరపాటున ప్రకటించగా, చికిత్స పొందుతూ ఆ శిశువు బుధవారం నిజంగానే మరణించింది. ఈ ఉదంతం దేశ రాజధానిలోని మాక్స్ ఆస్పత్రిలో జరిగింది. గత నెల 30వ తేదీన తమ ఆస్పత్రిలో జన్మించిన శిశువు వారం రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఆ ఆస్పత్రి వర్గాలు బుధవారం తెలిపాయి. ఎదుగుదల లేని 23 వారాల శిశువు మరణించినట్లు తొలుత పొరపాటున ప్రకటించామని, అయితే ఆ తర్వాత తప్పు తెలుసుకుని వైద్యచికిత్స అందించినట్లు ఆస్పత్రి వైద్యులు తెలిపారు. ఈ ఘటనను వాయవ్య ఢిల్లీ డిప్యూటీ పోలీసు కమిషనర్ అస్లాం ఖాన్ ధ్రువీకరించారు. ఈ ఉదంతంపై విచారణ జరిపేందుకు అధికారులతో ఒక కమిటీని నియమించినట్లు ఢిల్లీ ప్రభుత్వం తెలిపింది. గత నెల 30న ఢిల్లీలోని షాలిమార్ బాగ్‌లో ఓ గర్భిణి కవల పిల్లలను (మగ, ఆడ) ప్రసవించింది. కవలలిద్దరూ మరణించినట్లు ప్రకటించి, ఆస్పత్రి సిబ్బంది మృతదేహాలను తల్లిదండ్రులకు అందజేశారు. అయితే, ఆ తర్వాత మగ శిశువులో కదలిక ఉన్నట్లు తల్లిదండ్రులు గుర్తించి వైద్యులను సంప్రదించారు. ఆ మగశిశువుకు వారం రోజులపాటు వెంటిలేటర్‌పై వైద్యచికిత్స అందించినా ఫలితం లేకుండా పోయింది. ఈ ఘటనపై విచారణ జరిపి, ఆస్పత్రి సిబ్బంది తప్పుగా వ్యవహరించారని తేలితే తగిన చర్యలు తీసుకుంట

బిజినెస్

ఆర్‌బీఐ నిర్ణయంతో మార్కెట్లు కుదేలు


● సెన్సెక్స్ 205 పాయింట్ల పతనం ● 74 పాయింట్లు తగ్గిన నిఫ్టీ
● నష్టాల్లో బ్యాంకింగ్, రియాల్టీ, ఆటో రంగాల షేర్లు

ముంబయి, డిసెంబర్ 6: ద్రవ్యోల్బణం పెరుగుతుందనే భయంతో రిజర్వ్ బ్యాంక్ (ఆరీబీఐ) కీలక వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించడం దేశీయ స్టాక్ మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపింది. కీలక వడ్డీ రేట్లు మారకపోవచ్చనే సంకేతాలు వెలువడంతో మంగళవారం పడిపోయిన మార్కెట్ ప్రధాన సూచీలు, బుధవారం ఆర్‌బీఐ నిర్ణయం వెలువడటంతో వరుసగా రెండో రోజూ పతనమయ్యాయి. కీలక వడ్డీ రేట్లలో కోత పడుతుందనే ఆశలు వమ్ము కావడంతో ముఖ్యంగా బ్యాంకింగ్ షేర్లలో విక్రయాలు భారీగా జరిగాయి. బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్‌ఈ) సెన్సెక్స్ బుధవారం 205 పాయింట్లు పడిపోయి, 32,597.18 పాయింట్ల వద్ద ముగిసింది. 50 షేర్లతో కూడిన నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) నిఫ్టీ 74.15 పాయింట్లు తగ్గి 10,044.10 వద్ద స్థిరపడింది. 30 షేర్లతో కూడిన సెన్సెక్స్ 205.26 పాయింట్లు (0.63 శాతం) తగ్గి, 32,597.18 వద్ద ముగిసింది. ఆర్‌బీఐ తన ద్రవ్య విధాన నిర్ణయాన్ని ప్రకటించిన కొద్ది సేపటికే ఈ సూచీ 32,565.16 పాయింట్ల కనిష్ట స్థాయికి పడిపోయింది. నిఫ్టీ కూడా 10,033.35 పాయింట్ల కనిష్ట స్థాయిని తాకింది. అయితే ఈ రెండూ తరువాత కొంత పుంజుకున్నాయి. చివరకు నిఫ్టీ 74.15 పాయింట్లు (0.73 శాతం) తగ్గి 10,044.10 పాయింట్ల వద్ద ముగిసింది. అంతకు ముందు ఈ సూచీ ఇంట్రా-డేలో 10,104.20 పాయింట్లను తాకింది.



పడిపోయిన బ్యాంకింగ్ షేర్లు

ఆర్‌బీఐ ద్రవ్య విధాన నిర్ణయంతో ప్రభావితమయ్యే బ్యాంకింగ్, రియాల్టీ, ఆటో రంగాల షేర్లు బుధవారం ఎక్కువగా పడిపోయాయి. కొటక్ మహీంద్ర బ్యాంక్, యెస్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఫెడరల్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా షేర్ల ధరలు పతనమయ్యాయి. బీఎస్ఈ బ్యాంక్ సూచీ 1.23 పాయింట్లు తగ్గి, 28,110.49 పాయింట్ల వద్ద ముగిసింది. రియాల్టీ రంగంలో గోద్రెజ్ ప్రాపర్టీస్, ప్రెస్టీజ్ ఎస్టేట్స్, ఒబెరాయి రియాల్టీ కంపెనీల షేర్లు పడిపోయాయి. బీఎస్ఈ రియాల్టీ సూచీ 0.63 శాతం పడిపోయి, 32,597.18 పాయింట్ల వద్ద ముగిసింది.



ఆస్ట్రేలియాలో ప్రవాస భారతీయులు, పారిశ్రామికవేత్తలతో తెలంగాణ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి

తెలంగాణ-ఆస్ట్రేలియా మధ్య వ్యాపార బంధానికి సహకరించండి

ప్రవాస భారతీయులను కోరిన హోంమంత్రి నాయిని

ఆంధ్రభూమి బ్యూరో

హైదరాబాద్, డిసెంబర్ 6: ఆస్ట్రేలియాలోని విక్టోరియా రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర హోంమంత్రి నాయిని నార్సింహారెడ్డి పర్యటిస్తున్నారు. విక్టోరియాలోని పారిశ్రామిక దిగ్గజాలు, ప్రవాస భారతీయులతో ఆయన బిజీగా ఉన్నారు. విక్టోరియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సీఈవో అర్జున్ సూరపనేని, హాన్ క్రేఫ్ట్ ఒందర్చియే, ఎంపి సాన్ అలాన్ గ్రిఫిన్, ప్రొఫెసర్ రిచర్డ్ కార్టర్‌లతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ-ఆస్ట్రేలియాల మధ్య వాణిజ్య, వ్యాపార సంబంధాల పెంపునకు సహకరించాలని మంత్రి నాయిని కోరారు.

తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో పెట్టుబడుల అవకాశాల గురించి, రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సానుకూల పరిస్థితుల గురించి వారికి వివరించారు. తెలంగాణ సీఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన టీఎస్ ఐపాస్ విప్లవాత్మకమైన పారిశ్రామిక విధానమని, ప్రపంచ దేశాల ఇండస్ట్రియల్ పాలసీలను అధ్యయనం చేసి టీఎస్-ఐపాస్‌ని తీసుకొచ్చామని తెలిపారు. టీఎస్-ఐపాస్ ద్వారా 15 రోజుల్లో పరిశ్రమలకు అనుమతులిస్తున్నామని తెలిపారు. టీహబ్ టాస్క్ వంటి ప్రభుత్వ సంస్థలు క్వాలిటీ సాఫ్ట్‌వేర్ డెవలప్ చేయడంలో ఎంతో తోడ్పడుతున్నాయని ఇన్వెస్టర్లకు వివరించారు. తెలంగాణలో ఉన్న ట్యాలెంట్ నేడు ప్రపంచానికి అవసరమని, తెలంగాణ సీఎం కేసిఆర్, పరిశ్రమల శాఖ మంత్రి కేటిఆర్ పట్టుదలతో నేడు తెలంగాణ దేశంలోనే ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో, అభివృద్ధిలో కూడా ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆస్ట్రేలియాలోని పలువురు అధికార, అనధికార ప్రముఖులు, ప్రవాస భారతీయులు ఆస్ట్రేలియాకు చేస్తున్న సేవలను, దేశ అభివృద్ధిలో వారి భాగస్వామ్యాన్ని కొనియాడారు. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి శ్రీనివాస్‌రెడ్డి, మహమ్మద్ ఆజమ్ అలీ, తెలంగాణ బిజినెస్ కౌన్సిల్ ఫోరణ సభ్యులు నల్లా ప్రవీణ్‌రెడ్డి, కపిల్ కాటెపల్లి, వినయ్ కోల్కాప్పె, ఆనంద్ చుక్క, మిథున్ తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

అందరూ ఊహించినట్లే...

● కీలక వడ్డీరేట్లు యథాతథం ● వృద్ధి రేటు అంచనా 6.7 శాతం
● పెరిగిన ద్రవ్యోల్బణం అంచనా ● ఆర్‌బీఐ ద్రవ్య విధాన కమిటీ నిర్ణయం

ముంబయి, డిసెంబర్ 6: అందరూ అంచనా వేసినట్టుగానే జరిగింది. రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) ద్రవ్యోల్బణం పెరుగుతుందనే భయంతో కీలక వడ్డీ రేట్లను మార్చకుండా యథాతథంగా ఉంచింది. అయితే ఇంటి, వాహన రుణాలపై వడ్డీ రేట్లను కాస్త తగ్గించుకునేందుకు బ్యాంకులకు కొంచెం అవకాశం కల్పించింది. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో అర్ధ భాగంలో ద్రవ్యోల్బణం అంచనాను కూడా 4.3-4.7 శాతానికి పెంచింది. ఈ కాలంలో ద్రవ్యోల్బణం 4.2-4.6 మధ్య ఉంటుందని ఆర్‌బీఐ గతంలో అంచనా వేసిన విషయం విదితమే. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో గ్రాస్ వాల్యూ యాడెడ్ (జీవీఏ) 6.3 శాతానికి పెరిగినప్పటికి 2017-18 ఆర్థిక సంవత్సర వృద్ధి అంచనాను మాత్రం 6.7 శాతంగానే ఉంచింది. ఆర్‌బీఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యులతో కూడిన ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) ఈ ఆర్థిక సంవత్సర అయిదో ద్వై-మాసిక సమీక్షలో కీలక వడ్డీ రేట్లను ఏమాత్రం మార్చలేదు. రెపో రేటును ఆరు శాతంగా, రివర్స్ రెపో రేటును 5.75 శాతంగా కొనసాగించాలని నిర్ణయించింది. వృద్ధికి ఊతమిస్తూనే, ప్రస్తుతం నాలుగు శాతంగా ఉన్న వినియోగ వస్తువుల ధరల సూచీ (సీపీఐ) ద్రవ్యోల్బణాన్ని పాజిటివ్ రెండు నుంచి నెగెటివ్ రెండు శాతం మధ్యకు తగ్గించాలనే మధ్యకాలిక లక్ష్యాన్ని సాధించడానికి కీలక వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచాలని నిర్ణయించినట్లు ఆర్‌బీఐ పేర్కొంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఏడో వేతన సంఘం సిఫార్సులను అమలు చేయడం వల్ల ఇంటి అద్దె అలవెన్సు (హెచ్‌ఆర్ఏ) ప్రభావం 35 శాతం వరకు ఉంటుందని ఆర్‌బీఐ అంచనా వేసింది. హెచ్‌ఆర్ఏ ప్రభావం డిసెంబర్ నెలలో ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు ఉద్యోగులకు పెంచే వేతనాల వల్ల హెచ్‌ఆర్ఏ ప్రభావం మరింత పెరుగుతుందని, తద్వారా హౌసింగ్ ద్రవ్యోల్బణం 2018లో మరింత పెరుగుతుందని ఆర్‌బీఐ తెలిపింది. 2017-18 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో మొత్తం మీద ఆహారం, ఇంధనం మినహా ద్రవ్యోల్బణం కాస్త పెరిగిందని, సమీప భవిష్యత్తులో ఈ పెరుగుదల కొనసాగే ప్రమాదం ఉందని ఆర్‌బీఐ పేర్కొంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు ఇటీవలి కాలంలో పెరిగాయని, ఈ పెరుగుదల ఇలాగే కొనసాగే అవకాశం ఉందని, ముఖ్యంగా వచ్చే సంవత్సరం అంతా ముడి చమురు ఉత్పత్తిలో కోతను కొనసాగించాలని పెట్రోలియం ఉత్పత్తులను ఎగుమతి చేసే దేశాల సంస్థ (ఒపెక్) నిర్ణయించడం వల్ల ముడి చమురు ధరల పెరుగుదల కొనసాగుతుందని తెలిపింది.



ఎంపీసీలోని ఆరుగురు సభ్యుల్లో రవీంద్ర హెచ్ ధోలకియా మాత్రం కీలక వడ్డీ రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించాలని వాదించారు. మిగతా సభ్యులంతా యథాతథంగా ఉంచాలని, ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన గణాంకాలను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. ఎంపీసీ తరువాత సమావేశం వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 6,7 తేదీలలో జరుగుతుంది.

ఉక్కు ఫ్యాక్టరీల ఏర్పాటుకు ఎన్ఎండీసీ చూపు

● డిసెంబర్ 8న వజ్రోత్సవం
● సీఎండి బైజేంద్ర కుమార్

ఆంధ్రభూమి బ్యూరో

హైదరాబాద్, డిసెంబర్ 6: దేశంలో ఎన్ఎండీసీ నేతృత్వంలో ఉక్కు ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసే అంశం పరిశీలనలో ఉందని ఈ కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బైజేంద్రకుమార్ తెలిపారు. ఎన్ఎండిసి ఏర్పాటై అరవై సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 8 న ప్రత్యేకంగా వజ్రోత్సవం హైదరాబాద్ (శిల్పకళావేదిక) లో నిర్వహిస్తున్నామన్నారు. బుధవారం ఆయన ఇక్కడ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఏడాదిపొడవునా జరిపే ఉత్సవాలను ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు ప్రారంభిస్తారని తెలిపారు. వజ్రోత్సవాల లోగోను, స్టాంపును కూడా ఉపరాష్ట్రపతి ఆవిష్కరిస్తారన్నారు. సంస్థ రూపొందించిన ప్రణాళికలను వివరిస్తూ, ఇనుప ఖనిజం (ఐరన్ ఓర్) తో పాటు బంగారు, వజ్రాల మైనింగ్‌లో భాగస్వామ్యం కావాలని ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. గత ఏడాది 34 మిలియన్ టన్నుల ఇనుప ఖనిజాన్ని వెలికి తీశామన్నారు. దేశంలో అత్యధిక ఇనుప ఖనిజం ఉత్పత్తి సంస్థగా తమకు పేరుందని వివరించారు. 2022 వరకు ఇనుప ఖనిజం ఉత్పత్తి సామర్థ్యాన్ని 67 మిలియన్ టన్నులకు పెంచాలని భావిస్తున్నామని తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని పన్నా గనుల్లో భాగస్వామ్యం అవుతున్నామని, దేశంలోని ఇతర గనులను కూడా స్వాధీనం చేసుకోవాలని భావిస్తున్నామన్నారు. ఆస్ట్రేలియా, మొజాంబిక్, టాంజానియా తదితర దేశాల్లో కూడా గనుల తవ్వకంలో భాగస్వామ్యం అవుతున్నామన్నారు. గత ఏడాది 3196 కోట్ల పెట్టుబడులు పెట్టామని, ఈ ఏడాది 3500 కోట్ల పెట్టుబడులు పెడతామన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో తమ సంస్థ టర్నోవర్ 8829 కోట్లుగా ఉందని, ఆరువేల కోట్ల రిజర్వ్స్ ఉన్నాయని బైజేంద్రకుమార్ తెలిపారు. ఎన్ఎండిసి 1958 నవంబర్ 15 న ప్రారంభమైందని బైజేంద్ర కుమార్ తెలిపారు. వజ్రోత్సవాల సందర్భంగా స్టీల్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నామని, టాటా, జెఎస్‌డబ్ల్యు తదితర కంపెనీలు ఈ ఎగ్జిబిషన్‌లో పాల్గొంటాయన్నారు.

వసతులు కల్పిస్తాం.. వచ్చేయండి!

● బూసన్-కృష్ణపట్నం పోర్టుల అనుసంధానం
● దక్షిణ కొరియా కంపెనీలకు ఏపీ సీఎం చంద్రబాబు పిలుపు
● స్పెషల్ ఇన్వెస్ట్‌మెంట్ జోన్‌పై జీఎమ్మార్ ప్రజెంటేషన్
● కామా డిప్యూటీ డైరెక్టర్ జనరల్‌తో బాబు భేటీ

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 6: రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రావాలని, కావల్సిన వసతులు కల్పిస్తామని దక్షిణ కొరియాకు చెందిన వివిధ కంపెనీల ప్రతినిధులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు. కృష్ణపట్నం పోర్టుతో బూసన్ పోర్టు అనుసంధానం, లాజిస్టిక్ వర్సిటీ ఏర్పాటు, కార్గో వ్యాపారానికి ఉన్న అవకాశాలను వివరించారు. దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా ఆయన బుధవారం తొలుత కియా మోటార్స్ బిజినెస్ సెమినార్‌లో పాల్గొన్నారు. అక్కడ కృష్ణపట్నం పోర్టు గురించి ప్రస్తావించారు. బూసన్, కృష్ణపట్నం పోర్టులను అనుసంధానం చేసేందుకు అవకాశం ఉందన్నారు. ఈ రెండు పోర్టుల మధ్య ప్రయాణ కాలం 19 గంటలని వివరించారు. కాకినాడలో ఏర్పాటు చేయనున్న సెజ్ గురించి జీఎమ్మార్ సంస్థ ప్రజెంటేషన్ ఇచ్చింది.

ద్వైపాక్షిక సమావేశాల్లో భాగంగా గ్రీన్ క్రాస్ సెల్ సంస్థ ఎండీ లీ డక్ జూతో సీఎం సమావేశమయ్యారు. ఈ సంస్థ ఉత్పత్తుల్లో క్యాన్సర్‌కు సంబంధించి ఔషధాలు ఎక్కువగా ప్రాచుర్యంలో ఉన్నాయి. తూర్పు ఆసియా దేశాల్లో వ్యాపారాభివృద్ధికి ఆసక్తి చూపుతున్నట్లు జూ తెలిపారు. కామా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ కిమ్ యాంగ్ హ్యూస్‌తో సీఎం సమావేశమయ్యారు. ఏపీలో కియా అడుగుపెట్టిన తరువాత చాలా కొరియన్ ఆటోమొబైల్ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని కిమ్ తెలిపారు. తమ ప్రతినిధులను ఉన్నాయన్నారు. విమానాశ్రయాలు, రోడ్డు నెట్‌వర్క్, అంతర్గత జలరవాణా, ఎకనమిక్ జోన్లు వంటివి ఈ బిజినెస్‌కు సానుకూల అంశాలన్నారు. దీనిపై స్పందించిన కిమ్ మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్టును తమ ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్టుగా మార్చుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు. గత రెండేళ్లలో భారత్‌లో తమ వ్యాపారం 50 శాతం పెరిగిందని, భారత్ మార్కెట్‌పై తమకు సంపూర్ణ అవగాహన ఉందని సీఎంకు వివరించారు.



బిజినెస్ సెమినార్‌లో మాట్లాడుతున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు

ఏపీలో లాజిస్టిక్ వర్సిటీ ప్రారంభిస్తున్నామని, అధునిక రవాణా సాధనాలపై పరిశోధనా కోర్సులను ప్రవేశపెడతామని తెలిపారు. యంగ్ ఒన్ సంస్థ చైర్మన్ సన్ కియాక్‌తో సీఎం భేటీ జరిగింది. గతంలో చెన్నై, కొయంబత్తూరులో పెట్టుబడులు పెట్టేందుకు ప్రయత్నించామని, కానీ పరిస్థితులు అనుకూలించక విరమించుకున్నామని కియాక్ తెలిపారు. అన్ని వసతులు కల్పిస్తామని, ఏపీకి రావాలని సీఎం ఆహ్వానించారు. టైక్స్‌టైల్స్, అపెరల్ రంగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని, విశాఖ భాగస్వామ్య సదస్సుకు వచ్చి, స్వయంగా పరిశీలించాలని కోరారు.

స్పోర్ట్స్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ టాప్-10లో జోహ్రీకి చోటు



న్యూఢిల్లీ, డిసెంబర్ 6: భారత క్రికెట్ నియంత్రణ బోర్డు (బీసీసీఐ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ రాహుల్ జోహ్రీకి అరుదైన గౌరవం లభించింది. స్పోర్ట్స్‌బిజినెల్ డాట్ కామ్ నిర్వహించిన ఒక సర్వేలో, ఈ ఏడాది అత్యుత్తమ బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ 'టాప్-10' జాబితాలో జోహ్రీ నాలుగో స్థానాన్ని సంపాదించాడు. ప్రపంచంలోనే అత్యధిక ఆదాయ వనరులు ఉన్న బీసీసీఐ ఆధ్వర్యంలో నడుస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రసార హక్కులను స్టార్ స్పోర్ట్స్‌కు కేటాయించడం ద్వారా 340 మిలియన్ డాలర్లు లభించాయి. జోహ్రీ సీఈవోగా ఉన్న సమయంలోనే ఈ వేలం జరిగింది. ఇలా వుంటే, స్టార్ ఇండియా అధ్యక్షుడు దాస్‌గుప్తా ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. గత ఏడాది కూడా అతను 'టాప్-10'లో చోటు సంపాదించాడు. ఈ ఏడాది ఇద్దరు భారతీయులకే ఇందులో స్థానం లభించింది.

భద్రత, సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

● సికింద్రాబాద్ స్టేషన్ నిర్వహణ, లాలాగూడ వర్క్‌షాప్ పని తీరు అద్భుతం
● ద.మ. రైల్వేపై ప్రశంసల జల్లు కురిపించిన రైల్వే బోర్డు చైర్మన్

ఆంధ్రభూమి బ్యూరో

హైదరాబాద్, డిసెంబర్ 6: రైల్వేలో భద్రత, సమయ పాలనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రైల్వే బోర్డు చైర్మన్ అశ్వనీ లోహానీ అన్నారు. భద్రత, నిర్వహణ వంటి అంశాల్లో దక్షిణ మధ్య రైల్వే అద్భుతంగా పని చేస్తోందని ప్రశంసించారు. ఉత్తర, దక్షిణ భారత దేశ కార్యాచరణ పద్ధతులను సమన్వయం చేస్తూ తనదైన ప్రత్యేక గుర్తింపును నిలుకుంటున్నదని కొనియాడారు. బుధవారం రైల్వే బోర్డు చైర్మన్ లోహాని తొలిసారి దక్షిణ మధ్య రైల్వేను సందర్శించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, క్యారేజ్ వర్క్‌షాప్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం జోనల్ ప్రధాన కార్యాలయం రైల్ నిలయంలో ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ద.మ.రైల్వే జనరల్ మేనేజర్ వినోద్ కుమార్ యాదవ్ కూడా రైల్వే బోర్డు చైర్మన్ వెంట సందర్శించారు. తొలుత సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ తనిఖీ చేసిన అశ్వనీ లోహాని మాట్లాడుతూ ఉన్నత ప్రమాణాలతో స్టేషన్ నిర్వహణ కొనసాగుతోందని అభినందించారు. సిసిటివి కెమెరాల నిర్వహణ, భద్రత పరంగా తీసుకుంటున్న చర్యలను స్వయంగా ఆయన పరిశీలించారు. స్టేషన్ పరిశుభ్రంగా ఉంచుతున్నందుకు గాను స్టేషన్ సిబ్బందికి రూ.లక్ష అవార్డును అక్కడికక్కడే ప్రకటించారు. అనంతరం లాలాగూడలోని సిడబ్ల్యూఎస్ వర్క్‌షాప్‌ను సందర్శించారు. అక్కడ చీఫ్ మెకానికల్ ఇంజినీర్ అర్జున్ ముండియా, చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్ విజయ్‌కుమార్‌తో మాట్లాడారు. వర్క్‌షాప్‌లో వినియోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం గురించి, కోచ్ నిర్వహణ సదుపాయం దేశంలోనే ప్రసిద్ధి చెందిందని వారు చైర్మన్‌కు వివరించారు. ఈ పర్యటన ముగిసిన తర్వాత రైల్ నిలయంకు చేరుకున్న చైర్మన్ ఉన్నతాధికారులతో, వీడియో కాన్ఫెరెన్స్‌లో పాల్గొన్న డిఆర్ఎంలతో సమీక్షించారు. పని చేసే చోట మహిళా ఉద్యోగులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఉద్యోగుల పనితీరును సరళతరం చేస్తూ సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ యాదవ్ ద.మ.రైల్వే ప్రగతిని, పనితీరును పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా చైర్మన్ లోహానికి వివరించారు.

24 తత్కాల్ వారాంతపు ప్రత్యేక రైళ్లు

యశ్వంత్‌పూర్-విశాఖపట్నం-యశ్వంత్‌పూర్ మధ్య 24 వారాంతపు ప్రత్యేక తత్కాల్ రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈ నెల 8, 15, 22, 29, జనవరి 5, 12, 19, 26, ఫిబ్రవరి 2, 9, 16, 23 తేదీ (ప్రతి శుక్ర వారం)ల్లో యశ్వంత్‌పూర్ నుంచి నెం.06579 రైలు బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో విశాఖపట్నం నుంచి నెం.06580 రైలు ప్రతి ఆదివారం అంటే ఈ నెల 10, 17, 24, 31, జనవరి 7, 14, 21, 28, ఫిబ్రవరి 4, 11, 18, 25 తేదీల్లో బయలుదేరుతుందని రైల్వే తెలిపింది.

పెట్టుబడుల గమ్యస్థానం ఏపీ

● ప్రశంసలతో ముంచెత్తిన కియా ప్రెసిడెంట్ హూన్ పార్క్
● సౌర విద్యుత్తు రంగంలో పనిచేయడానికి ఓసీఐ ఆసక్తి
● ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పాదక యూనిట్ల స్థాపనకు ఎల్‌జీ సంసిద్ధత
● ఇంత టెక్నాలజీ ఉన్న సీఎంను ఎక్కడా చూడలేదు: ఎల్‌జీ కితాబు
● చంద్రబాబు మూడోరోజు పర్యటనకు అపూర్వ స్పందన

ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి

అమరావతి, డిసెంబర్ 6: పెట్టుబడుల విస్తరణకు, ఆంధ్ర ప్రదేశ్‌ను సరైన స్థానంగా గుర్తించినట్లు కియా సంస్థ ప్రెసిడెంట్ హూన్‌పూ పార్క్ స్పష్టం చేశారు. దక్షిణ కొరియా పర్యటనలో మూడోరోజు బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం పాల్గొన్న కియా మోటార్స్, కొరియాలోని ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన సంయుక్త బిజినెస్ సెమినార్‌లో హూన్ పూ పార్క్ ప్రసంగించారు. భారత మార్కెట్ వాల్యూపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో తమ పరిశ్రమకు అనుమతులు త్వరితగతిన పూర్తి చేశారని, ఏడాదిలో చేస్తారని తాము భావిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం కేవలం మూడు నెలల్లో తమకు కేటాయించిన భూమిలో అభివృద్ధి పనులు పూర్తిచేసి ఆశ్చర్యంలో ముంచెత్తిందని ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమ ఏర్పాటు తమకు మంచి అనుభవం అని హూన్ పూ పార్క్ అన్నారు. సదస్సుకు స్వాగతం పలికిన భారత రాయబారి విక్రమ్ దొరైస్వామి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం అన్నారు. పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయన్నారు. కొరియన్ పారిశ్రామిక వేత్తలు ఏపీలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.

సౌర విద్యుత్తు ప్లాంట్‌కు ఓసీఐ కంపెనీ ఆసక్తి

మూడోరోజు ముందుగా ముఖ్యమంత్రి ఓసీఐ కంపెనీ సీఈవో వు హ్యూమ్ లీతో సమావేశమయ్యారు. సౌర విద్యుత్తు రంగంలో వివిధ దేశాలలో తమ సంస్థ జరుపుతున్న కార్యకలాపాలు, తమ బలాలు, సామర్థ్యాలపై ప్రెజెంటేషన్ ఇచ్చారు. భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఆసక్తిగా ఉన్నట్టు ఈ సందర్భంగా ఓసీఐ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. కొరియా చిన్న దేశమైనందున వివిధ దేశాలలో తమ విస్తృతిని పెంచుకునేందుకు సంస్థ కృషి చేస్తోందన్నారు. గత ఏడాది విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సుకు ఓసీఐకి ప్రాతినిధ్యం వహిస్తూ తాము హాజరయ్యామని సీఈవో హ్యూమ్ లీ గుర్తు చేశారు. అప్పటినుంచి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని నిశితంగా పరిశీలిస్తున్నామని హ్యూమ్ లీ తెలిపారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగంలో ఆంధ్రప్రదేశ్ విధానం తనను ఎంతగానో ఆకట్టుకుందని ప్రశంసించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ సౌర విద్యుత్ రంగంలో ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఓసీఐ సిఈఓను కోరారు. సమావేశంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కిమూ హియో సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సుంగ్ జూన్ కిమ్, టీమ్ మేనేజర్ జే వూక్ బేక్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఓసీఐ సంస్థ అమెరికాలోని టెక్సాస్, న్యూజెర్సీ, జార్జియా రాష్ట్రాలలో, మలేసియాలో సౌర విద్యుత్తు రంగంలో కార్యకలాపాలు కొనసాగిస్తోంది.

ముందుగా ఏపీలోనే మా పరిశ్రమ: ఎల్‌జీ!

సుప్రసిద్ధ ఎలక్ట్రానిక్ సంస్థ ఎల్‌జీ ప్రెసిడెంట్ సూన్‌క్వోన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తమ సంస్థ కార్యకలపాలను బాబుకు ఎల్‌జీ ప్రెసిడెంట్ వివరించారు. ఏపీలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరగా సూన్ క్వోన్ సానుకూలంగా స్పందించారు. ఇప్పటివరకూ తాము తయారీ రంగంలో కొరియా దాటి పూర్తిస్థాయిలో మరే దేశానికి వెళ్లలేదని, అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రతిపాదనను పరిశీలిస్తామని స్పష్టం చేశారు. ఇండియాలో మిగిలిన రాష్ట్రాల కంటే ఏపీకి ఉన్న అనుకూలతలు ఏమిటని ఎల్‌జీ ప్రెసిడెంట్ సీఎంను అడిగి తెలుసుకున్నారు. దేశంలో వ్యాపార అనుకూలత కలిగిన రాష్ట్రాలలో ఇప్పటికే తాము నెంబర్ వన్‌గా ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

మరో కొరియన్ కంపెనీ కియా మోటార్స్ ఏపీలో స్థిరపడిన విధానం, ఫాక్స్‌కాన్ తమిళనాడును వదిలి ఏపీకి వచ్చి 13 వేల మందితో పనిచేస్తున్న వివరాలను ముఖ్యమంత్రి ఎల్‌జీ కంపెనీ సీఈఓ సూన్ క్వోన్ దృష్టికి తెచ్చారు. దేశ సగటు వృద్ధి రేటు కంటే, రెట్టింపు వృద్ధి రేటు సాధిస్తున్నామని చెప్పారు. ఏపీకి విస్తరించే ప్రతిపాదనను తమ బోర్డుతో చర్చిస్తామని సూన్ తెలిపారు. స్టోరేజ్ బ్యాటరీలు, ఎలఅక్టానిక్స్ రంగాలలో పెట్టుబడులకు తమకు ఆసక్తి ఉందని ఆయన చెప్పారు. ఒకసారి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి అక్కడ ఉన్న వ్యాపార అనుకూలతను పరిశీలించాలని చంద్రబాబు సూచించారు. కాగా ఇంత సాంకేతిక పరిజ్ఞానంతో ఒక ప్రభుత్వాధినేతను చూడటం తనను ఆశ్చర్యపరుస్తోందని ఎల్‌జీ సంస్థ ప్రెసిడెంట్ సూన్ ప్రశంసాపూర్వకంగా అన్నారు.

డార్ఫ్స్ డైరెక్టర్ బెన్నీ కాంగ్‌తో భేటీ

తర్వాత దక్షిణ కొరియాలోని అతి పెద్ద లాజిస్టిక్ సంస్థ డార్ఫ్స్ డైరెక్టర్ బెన్నీ కాంగ్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. ఏపీలో ఏర్పాటు చేస్తున్న లాజిస్టిక్ యూనివర్శిటీలో భగస్వామి కావాలని ఆయన్ని క

వెంకయ్య బాటలో వెళతారా?

◆ అనర్హతపై 'తెలుగు' స్పీకర్లకు నైతిక సంకటం ◆ విపక్షాల్లో నూతనోత్సాహం
◆ శరద్‌యాదవ్‌పై నెలరోజుల్లోనే అనర్హత వేటు వేసిన వెంకయ్య
◆ ఇంకా పెండింగ్‌లోనే 42 ఫిరాయింపు కేసులు
◆ వేటు వేయకుంటే చట్టం స్ఫూర్తికే విఘాతమన్న ఉప రాష్ట్రపతి

ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి

అమరావతి, డిసెంబర్ 6: పార్టీ ఫిరాయింపుల చట్టం అమలుపై ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ స్పీకర్లకు నైతిక సంకటంలా పరిణమించింది. సభ్యుల అనర్హతపై నిర్ణయం ఆలస్యమైతే ఫిరాయింపు నిరోధక చట్టం లక్ష్యాన్ని దెబ్బతీసినట్లేనని వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. అనర్హతపై అందిన ఫిర్యాదులను అసెంబ్లీ ప్రిసైడింగ్ అధికారులు 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్న ఆయన తాజా వ్యాఖ్య, తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న ఫిరాయింపు కేసులపై ప్రభావం చూపుతుందా? అన్న చర్చకు తెరలేపింది.

రాజ్యసభ సభ్యులైన జనతాదళ్ (యు) నేత శరద్‌యాదవ్, అలీ అన్వర్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, ఫిర్యాదు వచ్చిన నెలలోపే రాజ్యసభ చైర్మన్ కూడా అయిన వెంకయ్యనాయుడు విచారించి, సభాహక్కుల సంఘానికి సైతం పంపకుండా వారిద్దరిపై అనర్హత వేటు వేయడం రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించింది. మిగిలిన చట్టసభల మాదిరిగా అనర్హత ఫిర్యాదులను ఏళ్లపాటు పెండింగ్‌లో ఉంచకుండా, సత్వర నిర్ణయంతో రాజకీయాల్లో నైతిక విలువలు పాటించిన వెంకయ్యనాయుడు నిర్ణయాన్ని ప్రజాస్వామ్యవాదులు ప్రశంసిస్తున్నారు. ఒక పార్టీ నుంచి ఎన్నికైన సభ్యుడెవరైనా తమ పార్టీ నిర్ణయంపై బహిరంగంగా విమర్శించినా, వేరే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నా అనర్హులేనన్న పదో షెడ్యూల్ నిబంధన ప్రకారం, వారిద్దరిపై వేటు వేయడాన్ని రాజకీయ పార్టీలు స్వాగతిస్తున్నాయి. శరద్‌యాదవ్ మరొక పార్టీ కార్యక్రమంలో పాల్గొన్నారని ఆయన ప్రత్యర్థులు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. కాగా, వెంకయ్యనాయుడు తాజా వ్యాఖ్యలు, ఇద్దరు ఎంపీలపై ఆయన తీసుకున్న నిర్ణయం ఏపి, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్లు, ప్రభుత్వాలకు నైతిక సంకటంలా పరిణమించగా, వైసీపీ, కాంగ్రెస్ పార్టీలలో ఉత్సాహం నింపింది. ఇప్పటికే ఏపిలో 22 మంది, తెలంగాణలో 20 మంది శాసనసభ్యులు వైసీ పీ, కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ నుంచి పార్టీ ఫిరాయించారు. వారిలో రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలు ఫిరాయించిన ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో స్థానం కూడా కల్పించడం విమర్శలకు గురయిన విషయం తెలిసిందే. పార్టీ మారిన తమ శాసనసభ్యులపై అనర్హత వేటు వేయాలని, రెండు రాష్ట్రాల ప్రతిపక్షాలు ఏడాదికి పైగానే స్పీకర్లకు ఫిర్యాదు చేశాయి. గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లాయి. కొంద రు వ్యక్తిగతంగా కోర్టుకెళ్లారు. తాజాగా ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు తీసుకున్న నిర్ణయం, చేసిన వ్యాఖ్యలు ఏపి, తెలంగాణ స్పీకర్లకు ఆదర్శం కావాలన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఓ వైపు వెంకయ్యనాయుడు సేవలను, ఆయన పాటించే నైతిక విలువలను కొనియాడే రెండు ప్రభుత్వాలు, అనర్హత విషయంలో ఆయన మార్గాన్ని ఎందుకు అనుసరించరన్న ప్రశ్నలు ఇప్పుడు తెరపైకొస్తున్నాయి. ప్రధానంగా వెంకయ్యను విపరీతంగా ప్రస్తుతించే ఏపి ప్రభుత్వం, స్పీకర్.. ఫిరాయింపులపై ఆయన తీసుకున్న నిర్ణయాన్ని తాము కూడా ఎందుకు పాటించడం లేదన్న చర్చకూ సహజంగా తెరలేచింది. 'వెంకయ్యనాయుడు గారు తీసుకున్న నిర్ణయం, ఫిరాయింపులపై చేసిన వ్యాఖ్యలు మన ప్రభుత్వానికి, స్పీకర్‌కు ఆదర్శం, కనువిప్పు కావాలి. సభల్లో ఉప రాష్ట్రపతిని పొగడటం కాదు. ఆయన పాటించిన సూత్రాన్ని ఇక్కడా అమలుచేసినప్పుడే ఆయనకు నిజమైన గౌరవం ఇచ్చినట్లు లెక్క.. ఫిరాయించిన సభ్యులపై చర్య తీసుకోమని మేము ఫిర్యాదు చేసి ఎన్నాళ్లయింది? ఇప్పటి వరకూ దానిని పెండింగ్‌లో పెట్టారు. కానీ నాయుడుగారు కేవలం నెలరోజుల్లో తేల్చివేసి, రాజకీయాల్లో నైతిక విలువలు, రాజ్యాంగ పరిరక్షణ అంటే ఏమిటో చేసి చూపించారు. ఇప్పటికైనా పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకుని నాయుడుగారి బాటలో నడిస్తే మంచిద'ని నర్సరావుపేట వైసీపీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అంబటి రాంబాబు ఆంధ్రభూమి ప్రతినిధితో వ్యాఖ్యానించారు.

రాజ్యాంగ ఫలాలు అణగారిన వర్గాలకు అందాలి

సచివాలయ ఉద్యోగుల బాధ్యతలు కీలకం ◆ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 6: బాబా సాహెబ్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగ ఫలాలు దిగువ స్థాయి వారికి చేరాలంటే సచివాలయ ఉద్యోగుల బాధ్యతలే కీలకమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ అన్నారు. వెలగపూడి సచివాలయం 3వ బ్లాక్ మొదటి అంతస్తు సమావేశ మందిరంలో బుధవారం మధ్యాహ్నం సచివాలయ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 62వ అంబేద్కర్ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్‌కు దేశంలో సంస్కృతం నేర్పించకపోతే ఆయన జర్మనీ వెళ్లి ఆ భాష నేర్చుకున్నారని తెలిపారు. భారతదేశాన్ని పట్టిపీడిస్తున్న కుల వ్యవస్థ మూలాలను పెకలించేందుకు, సంస్కృతంలో ఉన్న మను ధర్మశాస్త్రాన్ని అధ్యయనం చేసి అందులోని విషయాలను తెలుసుకుని దానిని తగులబెట్టారని చెప్పారు. ఆయన చదువునే ఆయుధంగా చేసుకుని మనువాదం, కుల వ్యవస్థ, అంటరానితనంపై పోరాటం చేశారన్నారు. దేశంలోని ప్రజలందరూ అన్నదమ్ముల్లా ఐకమత్యంతో ముం దుకు



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ, తదితరులు

వెళుతున్నామంటే ఆయన రూపొందించిన రాజ్యాంగ వల్లనేనని, మన రాజ్యాంగంలోని అంశాలను చూసి ప్రపంచ దేశాలు హర్షిస్తున్నాయని చెప్పారు. ఎస్సీ, ఎస్టీల ప్రమోషన్ల విషయంలో పోరాటం చేయవలసిరావడం బాధాకరంగా ఉందన్నారు. దేశంలో ఉన్న చట్టాలను సక్రమంగా అమలు చేస్తే కుల వివక్ష దానంతట అదే పోతుందని తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల్లో వివక్షకు గురైన వారు పీడిత, అణగారిన వర్గాలు, మహిళలకు న్యాయం కోసం అంబేద్కర్ శ్రమించారని, ఆ విధంగా ఆయ న అందరివాడని ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముద్దాడ రవిచంద్ర అన్నారు. సచివాలయ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు కత్తి రమేష్ మాట్లాడుతూ భారతదేశమంటే అంబేద్కర్‌కు ముందు, తరువాత అనే ఆలోచన చేసే రోజులు వస్తాయన్నారు. కుల వివక్ష పోరాట సమితి అధ్యక్షుడు మాల్యాద్రి మాట్లాడు తూ దేశంలో కుల సమస్యలను అంబేద్కర్ స్వానుభవంతో పరిశీలించి పరిష్కార మార్గాలను కనుగొన్నారన్నారు. ప్రమోషన్ల విషయంలో న్యాయం కోసం అన్ని సంఘాల నాయకులతో ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేయించాలని ఆయన శివాజీని కోరారు. తొలుత కారెం శివాజీ, రవిచంద్రలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

పురపాలక ఉపాధ్యాయుల పదోన్నతులకు షెడ్యూల్ విడుదల

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 6: రాష్ట్రంలోని పురపాలక, నగరపాలక సంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల పదోన్నతుల కౌన్సిలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేస్తూ మున్సిపల్ డైరెక్టర్ కె కన్నబాబు ఆర్‌సీ నెం 3276ను బుధవారం విడుదల చేశారు. మున్సిపల్ టీచర్ల పదోన్నతులకు గత నెలలోనే పురపాలక శాఖ ఉత్తర్వులిచ్చినప్పటికీ సర్వీస్ రూల్స్, పదోన్నతుల సీనియార్టీ జాబితాలపై ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఆ షెడ్యూల్‌ను వాయిదా వేసారు. తాజాగా పదోన్నతుల అమలుకు సంబంధించిన అంశాలపై శాఖాపరంగా మార్గదర్శకాలు ఇవ్వడంతో నూతన షెడ్యూల్‌ను ఖరారు చేశారు. తాజా షెడ్యూల్ ప్రకారం 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు టీచర్ల సీనియారిటీ జాబితాల తయారీ, ఖాళీల ప్యానల్ లిస్టులను తయారు చేసి పదోన్నతుల కమిటీకి అందజేస్తారు. 11వ తేదీ నుండి 12వ తేదీ వరకు రెండు రోజులపాటు ప్యానెల్ కమిటీ సమావేశం. 13వ తేదీ నుండి 16వ తేదీ వరకు హైస్కూల్ హెచ్ఎం, పీఎస్‌హెచ్ఎం, స్కూల్ అసిస్టెంట్ తత్సమాన క్యాడర్ల టీచర్లకు మున్సిపల్ ఆర్‌డీ నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం పదోన్నతుల కౌన్సిలింగ్ నిర్వహిస్తారు. 17వ తేదీ నుండి 18వ తేదీ వరకు పదోన్నతుల కాపీలను జారీ చేస్తారు.

నేడు పోలవరాన్ని సందర్శించనున్న వైఎస్ఆర్‌సీపీ బృందం

◆ త్వరలో కార్యాచరణ ప్రకటించనున్న వైఎస్ జగన్
◆ వెల్లడించిన ఆ పార్టీ ఎంపీ వైవి సుబ్బారెడ్డి

ఆంధ్రభూమి బ్యూరో

హైదరాబాద్, డిసెంబర్ 6: పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పరిశీలించేందుకు వైఎస్ఆర్‌సిపి ప్రజా ప్రతినిధుల బృందం ఈ నెల 7వ తేదీన బయలుదేరుతుందని ఆ పార్టీ ఎంపి వైవి సుబ్బారెడ్డి తెలిపారు. పోలవరం ప్రాజెక్టుపై వస్తున్న ఆరోపణలు, కేంద్రప్రభుత్వ సాగదీత ధోరణి తదితర అంశాలపై క్షేత్రస్థాయి పోరాటానికి తమ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ కార్యాచరణ రూపొందిస్తున్నారని అన్నారు. బుధవారం నాడిక్కడ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహుళార్థ సాధక ప్రాజెక్టు అయిన పోలవరం ప్రాజెక్టును కేంద్రం బాధ్యత తీసుకుని పూర్తి చేస్తుందని హామీ ఇస్తే ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు ఈ ప్రాజెక్టు ద్వారా అవినీతికి పాల్పడేందుకు కేంద్రం నుంచి ఆ బాధ్యతను స్వీకరించారని విమర్శించారు. కేంద్రం లేవనెత్తిన కొన్ని సాంకేతిక అంశాలపై ఇంతవరకు చంద్రబాబు ప్రభుత్వం సరైన వివరణ ఇవ్వలేదని అన్నారు. గతంలో ఉన్న అంచనాలను బట్టి కేంద్రం నిధులు ఇచ్చేందుకు ముందుకు వస్తే కొత్త అంచనాలతో ప్రాజెక్టు వ్యయం పెంచడం వల్ల ఈ పరిస్థితి తలెత్తిందని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. చంద్రబాబు నాయుడు ఏ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయలేదని విమర్శించారు. చివరకు తెలుగు గంగ ప్రాజెక్టుకు ఎన్టీఆర్ పునాది వేస్తే దానిని వైఎస్ రాజశేఖరరెడ్డి పూర్తి చేశారని సుబ్బారెడ్డి వివరించారు. తమ పార్టీ ప్రతినిధుల బృందం పోలవరం సందర్శించి వచ్చిన తర్వాత సమగ్ర నివేదిక అందిస్తారని, ఆ తర్వాత అధ్యక్షుడు జగన్ కార్యాచరణ ప్రకటిస్తారని తెలిపారు.

నేడు విశాఖకు రాష్ట్రపతి

రెండు రోజుల పర్యటన

ఆంధ్రభూమి బ్యూరో

విశాఖపట్నం, డిసెంబర్ 6: రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తొలిసారిగా విశాఖ రానున్నారు. గురువారం నుంచి రెండు రోజుల పాటు రాష్ట్రపతి నగరంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. విశాఖ ఆర్కే బీచ్‌లో విశాఖ నగరాభివృద్ధి సంస్థ(వుడా) ఏర్పాటు చేసిన టీయూ-142 విమాన మ్యూజియంను ప్రారంభిస్తారు. అనంతరం ఆంధ్రా యూనివర్శిటీలో ఈ-క్లాస్‌రూం కాన్సెప్ట్‌కు శంకుస్థాపన చేస్తారు. అనంతరం సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్‌ను ప్రారంభించనున్నారు. అక్కడ నుంచి నగరంలోని అంబేద్కర్ మెమోరియల్ స్కూల్‌ను రాష్ట్రపతి సందర్శిస్తారు. అక్కడ నుంచి తూర్పునౌకదళం ఆఫీసర్స్ మెస్‌కు చేరుకుని ఐఎన్ఎస్ కల్వరి తపాలాబిళ్లను ఆవిష్కరిస్తారు. అనంతరం నౌకాదళం ఇచ్చే విందులో పాల్గొంటారు. శుక్రవారం ఉదయం నౌకాదళ జలాంతర్గాములకు కలర్స్ ప్రజెంటేషన్‌లో పాల్గొంటారు. అనంతరం నౌకదళం గౌరవ వందనాన్ని స్వీకరిస్తారు. అనంతరం ఎన్ఐ జెట్టీ వద్ద నౌకాదళ ప్రతినిధులతో ఫోటో కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం తిరిగి ఢిల్లీ బయలుదేరి వెళ్తారు.

గీతం కళాశాల విద్యార్థి ఆత్మహత్య

విశాఖపట్నం(క్రైం), డిసెంబర్ 6: ఇక్కడి గీతం కళాశాలకు చెందిన మెడికల్ విద్యార్థి హాస్టల్ మూడో అంతస్తు పై నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రుషికొండ సమీపంలోని గీతం కళాశాలలో హైదరాబాద్‌కు చెందిన కె.శశికుమార్(19) బి-ఫార్మసీ చదువుతున్నాడు. బుధవారం సాయంత్రం హాస్టల్ మూడో అంతస్తు పై నుండి దూకడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే శశికుమార్ మృత్యువాత పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. మద్యం సేవించి హాస్టల్‌కు రావడంతో వార్డెన్ గమనించి మందలించడంతో మనస్తాపానికి గురై మృతి చెందినట్టు తోటి విద్యార్థులు తెలిపారు. ఆరిలోవ పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

మచిలీపట్నానికి సమీపంలో వాయుగుండం

అన్ని పోర్టుల్లో ఒకటో ప్రమాద సూచిక

ఆంధ్రభూమి బ్యూరో

విశాఖపట్నం, డిసెంబర్ 6: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం బుధవారం సాయంత్రానికి మచిలీపట్నానికి తూర్పు ఆగ్నేయ దిశగా 1020 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం అధికారులు బుధవారం రాత్రి తెలిపారు. ఇది ఉత్తర వాయువ్య దిశగా కదులుతూ రాగల 24 గంటల్లో తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందన్నారు. తీవ్ర వాయుగుండం ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశాల వైపు కదులుతోందన్నారు. దీని ప్రభావం ప్రస్తుతానికి పెద్దగా లేనప్పటికీ వచ్చే 24 గంటల అనంతరం ఒక మోస్తరు నుంచి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. తీవ్ర వాయుగుండంగా మారే అవకాశాల నేపథ్యంలో మత్స్యకారులను వేటకు వెళ్లకుండా అప్రమత్తం చేసినట్టు తెలిపారు. తీరం అంతటా పోర్టుల్లో ఒకటవ నెంబర్ ప్రమాద సూచీ ఎగురవేసినట్టు వెల్లడించారు. గంగవరం, కాకినాడ పోర్టుల్లో సెక్షన్ సిగ్నల్ 5 ప్రకటించామన్నారు.

మాజీ మంత్రి జానకిరామ్ మృతి

ఉదయగిరి, డిసెంబర్ 6: నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మాదాల జానకిరామ్ (67) బుధవారంనాడు నెల్లూరులోని బొల్లినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. రెండురోజుల క్రితం అస్వస్థతకు గురికావడంతో బంధువులు ఆయనను వైద్యశాలలో చేర్పించారు. ఈక్రమంలో ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో బుధవారం మృతి చెందారు. దుత్తలూరు మండలం ఉలవపాళెంకు చెందిన మాదాల జానకిరామ్ 1978లో రాజకీయ ప్రవేశం చేశారు. ఆ ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి అప్పటి జనతా అభ్యర్థి వెంకయ్యనాయుడి చేతిలో ఓటమి పాలయ్యారు. 1989 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి కంభం విజయరామిరెడ్డిపై పోటీ చేసి గెలుపొందారు. 1991-92 సంవత్సరాల్లో సిఎం నేదురుమల్లి జనార్ధనరెడ్డి కేబినెట్‌లో భూగర్భ, గనులశాఖ సహాయ మంత్రిగా రాణించారు.

1వ పేజీ తరువాయి

అజ్ఞాతవాసి వచ్చేశాడు

నుంచి రాజకీయ పాఠాలు నేర్చుకుని, ఇప్పుడు తన స్కూలు తనే నడుపుకోవాలని ప్రయత్నిస్తున్నట్టు కనిపిస్తోంది. అంటే 2019 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ఒంటరిగా ఎన్నికల బరిలోకి దిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. 2019లో ఎవరెవరిని ఏయే విధంగా ఎదుర్కోవాలో తనకు తెలుసని పవన్ ప్రకటించడాన్ని విశ్లేషిస్తే, తన రాజకీయ ప్రత్యర్థులను ఇప్పటికే ఖరారు చేసుకున్నట్టు అర్థమవుతోంది. 2014 ఎన్నికలకు ముందు దేశంలో, రాష్ట్రంలో రాజకీయ ప్రక్షాళన చేయగలరన్న నమ్మకంతో బీజేపీ, టీడీపీలకు మద్దతు ఇవ్వాల్సి వచ్చింది. నాలుగేళ్లుగా ఈ రెండు పార్టీలు ఏదో అద్భుతాన్ని చేస్తాయని వేచి చూసినా ఫలితం లేదని తేలిపోయిందని పవన్ ప్రకటించడం చూస్తే, ఈ రెండు పార్టీలపై ఆయన విశ్వాసం కోల్పోయినట్టు అర్థమవుతోంది. రాష్ట్రంలో అవినీతి గురించి మాట్లాడినప్పుడు జగన్‌ను ఎండగడుతూనే, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో కూడా అవినీతి జరిగిందని పవన్ పేర్కొనడం గమనార్హం. ఇక ప్రజారాజ్యం పార్టీకి జరిగిన ద్రోహాన్ని పవన్ జీర్ణించుకోలేకపోతున్నారు. పీఆర్పీ ఓటమి బాధ ఆయన గుండెల్లో గూడుకట్టుకుపోయినట్టు అర్థమవుతోంది. పీఆర్పీలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకుంటానని చెప్పుకొచ్చారు. రాజకీయాల్లో కొత్త రక్తం నింపేందుకు జనసేన పార్టీని స్థాపించానని చెబుతూ, ప్రజలకు పార్టీ కార్యకర్తలు వెన్నుదన్నుగా నిలబడాలని దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం ఉన్న సినిమాలు పూర్తి చేసి, పూర్తి కాలాన్ని పార్టీ కోసం వెచ్చిస్తానని పవన్ స్పష్టం చేయడంతో పార్టీ కార్యకర్తలు, అభిమానుల్లో కొంత ఉత్సాహం... అంతే నిరుత్సాహం కనిపించింది. పవన్ కళ్యాణ్ కూడా పాదయాత్ర చేయాలని భావిస్తున్నారన్న వార్తలు ఉన్నాయి. అందుకు ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పాదయాత్రపై అభిమానులు మాట్లాడినప్పుడు 'సీఎం కావాలని కొంత మంది పాదయాత్ర చేస్తున్నారు. సీఎం కావాలని నాకు లేదు కాబట్టి, పాదయాత్ర చేయను' అని స్పష్టం చేశారు. జనవరి నుంచి ప్రతి ఒక్క కార్యకర్తను వ్యక్తిగతంగా కలుసుకునేందుకు పవన్ కళ్యాణ్ ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు. తరువాత పార్లమెంట్ స్థాయి కమిటీలతో పార్టీ నిర్మాణ ప్రక్రియకు శ్రీకారం చుట్టనున్నారు. అంటే, 2019 ఎన్నికల్లో ఒంటరి పోరాటానికే పవన్ పునాదులు వేస్తున్నట్టు చెప్పవచ్చు.

'పవర్' పంచ్‌లు

◦ చంద్రబాబు నన్ను వాడుకుని వదిలేస్తాడని నాకు తెలియదా?

◦ కొన్ని రాజకీయ పార్టీలు భవిష్యత్‌లో నన్ను దెబ్బతీస్తాయని తెలుసు. పీఆర్పీలో స్వపక్షీయులు కొట్టిన దెబ్బను తట్టుకున్న వాడిని. బయట వారు నన్ను చంపేయడానికి కూడా వెనకాడరని నాకు తెలుసు.

◦ రాష్ట్ర విభజన విషయంలో బీజేపీ తప్పు చేసింది. అయితే, అందరితో ఒకేసారి శత్రుత్వం దేనికని ఆలోచిస్తున్నా.

◦ నన్ను ఇప్పటి నుంచే సీఎం చేయకండి. అందరూ చేసిన రొటీన్ నినాదాలు జనసేన చేయదని అనుకుంటున్నాను.

అయోధ్యపై సయోధ్య!?

రామమందిర నిర్మాణాన్ని కోరుతూ షియా వక్ఫ్ బోర్డు సభ్యులు చేసిన ప్రకటనను ప్రస్తావించినపుడు 'షియా వర్గానికి ఈ వివాదంతో ఎలాంటి సబంధం లేదు. వివాదాస్పద భూమి షియాలదని చెప్పేందుకు ఎలాంటి సాక్ష్యాలూ లేవు. ఉంటే తమముందు పెట్టాలి' అని మహబూబ్ డిమాండ్ చేశారు. అయోధ్య వివాదాన్ని అంతా రాజకీయం చేస్తున్నారు, ఇది దేశానికి మంచిదికాదు అని అభిప్రాయపడ్డారు. అయోధ్య వివాదంలో అసలు కక్షిదారుడిని తాను మాత్రమేనని, సుప్రీం కోర్టు ఈ వివాదంపై వీలైనంత త్వరగా తీర్పు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. కపిల్ సిబల్, శ్రీశ్రీ రవిశంకర్ తదితరులంతా ఏదేదో చేస్తున్నారు. సుప్రీం త్వరగా తీర్పు ఇవ్వటం ద్వారా వీరందరి కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు.

'2019లో లోక్‌సభ ఎన్నికలు పూర్తయ్యేంత వరకూ విచారణ వాయిదా వేయమనడం అసంబద్ధం. ఈ వివాదం కొనసాగినంత కాలం కొందరు రాజకీయం చేస్తూంటారు. ఇది దేశానికి మంచిది కాదు' అని స్పష్టం చేశారు.

ఇరకాటంలో కాంగ్రెస్

లోక్‌సభ ఎన్నికలు పూర్తయ్యేంత వరకు అయోధ్య విచారణ వాయిదా వేయాలంటూ సుప్రీంలో కపిల్ సిబల్ చేసిన వాదన కాంగ్రెస్‌ను ఇరకాటంలో పడేసింది. సున్ని వక్ఫ్ బోర్డు లాయరుగా కాకుండా కాంగ్రెస్ లాయర్‌గా సిబల్ వ్యవహరించారని సున్ని వక్ఫ్ బోర్డు ముగ్గురు సభ్యులు స్పష్టం చేశారు. కపిల్ సిబల్ తన పరిధిదాటి వ్యవహరించారని దుయ్యబట్టారు. విచారణ వాయిదా తాము కోరుకోవడం లేదని, వీలైనంత త్వరగా సమస్య పరిష్కారాన్ని కోరుకుంటున్నామని వారు వెల్లడించారు. ఈ ప్రకటన కాంగ్రెస్‌ను మరింత ఇరకాటంలో పడేసింది. కపిల్ సిబల్ సున్ని వక్ఫ్ బోర్డుకు ప్రాతినిధ్యం వహిస్తున్న అడ్వకేట్ కానేకాదని బోర్డు సీనియర్ సభ్యుడు జఫర్ ఫారూకీ స్పష్టం చేయటం ఆ పార్టీకి మరో దెబ్బ. కపిల్ సిబల్ ఒక ప్రయివేట్ పార్టీ తరపున సుప్రీం విచారణలో పాల్గొన్నారని ఆయన అన్నారు.

ఇదిలావుంటే, ప్రధాని మోదీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం సుప్రీం విచారణలోవున్న అయోధ్య వివాదాన్ని 2018 డిసెంబర్ నాటికి పూర్తి చేయించటం ద్వారా రామమందిర నిర్మాణానికి తెరలేపాలని యోచిస్తున్నట్లు తెలిసింది. సుప్రీంలో తమకు అనుకూలంగా తీర్పు వచ్చిన వెంటనే మందిర నిర్మాణానికి సంబంధించిన పని మొదలుపెట్టాలన్నది సంఘ్ పరివార్ వ్యూహంగా చెబుతున్నారు. దీనిపై సుప్రీం కోర్టులో ఒకవైపు విచారణ కొనసాగుతున్న సమయంలోనే మోదీ ప్రభుత్వం తెరవెనక ఏకాభిప్రాయ సాధన యత్నాలు కొనసాగిస్తోంది. శ్రీశ్రీ రవిశంకర్‌తోపాటు పలువురు ఇతర మతపెద్దలూ ముస్లిం నేతలతో చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. వీలైతే సమస్యపై కోర్టు వెలుపలే ఒక అవగాహనకు రావాలన్నది ఎన్డీయే ప్రభుత్వ వ్యూహంగా చెబుతున్నారు. అయోధ్యలో రామమందిరం, లక్నోలో భవ్య మసీదు నిర్మాణం ప్రాతిపదికన తెరవెనక చర్చలు జరుగుతున్నట్లు సమాచారం.

ఇదిగో.. డిఎస్సీ

రాత పరీక్ష మాత్రం 12,370 పోస్టులకు సంబంధించే జరుగుతుందన్నారు. ఈ ఏడాది నుంచి ఇంటర్‌లో జంబ్లింగ్ విధానం ప్రవేశపెడుతున్నట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం మొదటి ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు గ్రేడింగ్ విధానం అమలు చేయనున్నట్లు మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ప్రభుత్వం జీతాలు చెల్లించడం లేదంటూ ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి ఆరోపణలు చేయడం సరికాదని మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లింపునకు ప్రభుత్వం ముందుకొచ్చిందని తాను ప్రకటించానని, ఆ విషయం తెలుసుకోకుండా జగన్ నిర్లక్ష్యంగా మాట్లాడటం సరికాదని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రూ.82 కోట్లు కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోయినా, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ప్రభుత్వం అండగా ఉంటోందన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల మాదిరిగా జీతాలు చెల్లిస్తామన్నారు. కడప జిల్లాలో నవ వధువుపై దాడికి పాల్పడిన ఉపాధ్యాయుడు రామకృష్ణారెడ్డిని విధుల నుంచి తొలగించినట్లు మంత్రి గంటా తెలిపారు. పూర్తి నివేదిక రావాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్, ఇంటర్ విద్యా కమిషనర్ ఉదయలక్ష్మి, ఉన్నత విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ (డిఎస్సీ) 2018 షెడ్యూల్ వివరాలు:

డిసెంబర్ 15, 2017న నోటిఫికేషన్ జారీ. డిసెంబర్ 26, 2017 నుంచి ఫిబ్రవరి 8, 2018 వరకు (45 రోజుల పాటు... ఆన్‌లైన్ ద్వారా) దరఖాస్తుల స్వీకరణ. మార్చి 9 నుంచి హాల్ టికెట్ల డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మార్చి 23, 24, 26 తేదీల్లో పరీక్షల నిర్వహణ. ఏప్రిల్ 9న ప్రారంభ కీ విడుదల. ఏప్రిల్ 10 నుంచి 16 వరకు ఆరు రోజుల పాటు కీపై అభ్యంతరాల స్వీకరణ. ఏప్రిల్ 30న ఫైనల్ కీ విడుదల. మే 5న మెరిట్ లిస్టు ప్రకటన. మే 11న అభ్యర్థులకు సమాచారం అందచేత. మే 14 నుంచి 19 వరకు ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన. జూన్ 1 నుంచి 6 వరకు ఫైనల్ సెలక్షన్ జాబితా. జూన్ 8నుంచి 11 వరకు ఎంపికైన అభ్యర్థులకు పోస్టింగ్‌లు

ఏడుగురు నక్సల్స్ హత

క్రీడ


భారత్ విజయావకాశాలపై

ధనంజయ దెబ్బ

లంకను ఆదుకున్న యువ బ్యాట్స్‌మన్
చివరి టెస్టు డ్రా • భారత్‌కే సిరీస్

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: యువ ఆటగాడు ధనంజయ సిల్వ సెంచరీతో ఆదుకోవడంతో, భారత్‌తో ఇక్కడి ఫిరోజ్ షా కోట్లా మైదానంలో జరిగిన చివరి, మూడో టెస్టును శ్రీలంక డ్రా చేసుకోగలిగింది. భారత బౌలింగ్ విభాగంలో లోపాలను తెరపైకి తెచ్చే విధంగా ధనంజయ, నిరోషన్ డిక్‌విల్లా, రోషన్ సిల్వ అసాధారణ పోరాటం కొనసాగింది. విజయంపై ధీమాతో ఉన్న టీమిండియాకు లంక యువ ఆటగాళ్లు ఓటమి నుంచి జట్టును బయపడేసి, పోరాడితే అసాధ్యమేమీ ఉండదని నిరూపించారు. 410 పరుగుల విజయ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌ను మొదలుపెట్టి, నాలుగో రోజు, మంగళవారం ఆట ముగిసే సమయానికి 31 పరుగులకే మూడు వికెట్లు చేజార్చుకొని కష్టాల్లో పడిన లంక అత్యంత నాటకీయంగా సమస్యను అధిగమించింది. కాగా, నాగపూర్ టెస్టును గెల్చుకోవడం ద్వారా, మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను టీమిండియా 1-0 తేడాతో కైవసం చేసుకుంది.

భారత్ తొలి ఇన్నింగ్స్‌ను ఏడు వికెట్లకు 536 పరుగుల వద్ద డిక్లేర్ చేయగా, అందుకు సమాధానంగా లంక మొదటి ఇన్నింగ్స్‌లో 373 పరుగులకు ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్‌లో 163 పరుగుల ఆధిక్యాన్ని సంపాదించిన టీమిండియా రెండో ఇన్నింగ్స్‌ను 62.2 ఓవర్లలో ఐదు వికెట్లకు 246 పరుగుల వద్ద డిక్లేర్ చేసిన విషయం తెలిసిందే. దీనితో లంక ముందు 410 పరుగుల భారీ లక్ష్యం ఉండగా, రెండో ఇన్నింగ్స్ ఆరంభంలోనే మూడు వికెట్లు కోల్పోవడంతో, చివరి రోజైన బుధవారం మిగతా వికెట్లు చేజారకుండా కాపాడుకోవడం అసాధ్యమన్న అభిప్రాయం వ్యక్తమైంది. అప్పటికి ఇంకా విజయానికి 379 పరుగులు చేయాల్సి ఉండగా, ఆ స్కోరును సాధించే మాట ఎలావున్నా, ఆలౌట్ కాకుండా జాగ్రత్త పడితే మ్యాచ్‌ని గెలిచినంత గొప్ప అని విశ్లేషకులు వ్యాఖ్యానించారు. అందరూ అనుమానించిన రీతిలోనే, బుధవారం ఆట మొదలైన కొద్దిసేపటికే మాజీ కెప్టెన్ ఏంజెలో మాథ్యూస్ వికెట్ కూలింది. 20 బంతులు ఎదుర్కొని, ఒక పరుగు చేసిన అతనిని అజింక్య రహానే క్యాచ్ అందుకోగా, రవీంద్ర జడేజా ఔట్ చేశాడు. 35 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోవడంతో, లంక పరాజయం ఖాయంగా కనిపించింది. అయితే, అందరి అంచనాలకు భిన్నంగా శ్రీలంక పోరాటం కొనసాగింది. నాలుగో వికెట్‌కు 112 పరుగుల విలువైన భాగస్వామ్యాన్ని అందించిన కెప్టెన్ దినేష్ చండీమల్ 36 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద రవిచంద్రన్ అశ్విన్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. 147 పరుగుల వద్ద ఐదో వికెట్ కూలింది. కండరాల నొప్పితో రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగిన ధనంజయ సిల్వ 219 బంతుల్లో 119 పరుగులు చేశాడు. చివరిలో రోషన్ సిల్వ (74 నాటౌట్), నిరోషన్ డిక్‌విల్లా (44 నాటౌట్) మరో వికెట్ కూలకుండా జాగ్రత్త పడుతూ, మ్యాచ్‌ని డ్రాగా ముగించారు. రెండో ఇన్నింగ్స్‌లో శ్రీలంక 103 ఓవర్లలో 5 వికెట్లకు 299 పరుగులు చేయగలిగింది. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా 81 పరుగులిచ్చి మూడు వికెట్లు పగొట్టాడు. మహమ్మద్ షమీ, రవిచంద్రన్ అశ్విన్ చెరొక వికెట్ కూల్చారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు భారత కెప్టెన్ విరాట్ కోహ్లీకి లభించాయి.


సెంచరీతో లంకను ఆదుకున్న ధనంజయ

స్కోరుబోర్డు

భారత్ తొలి ఇన్నింగ్స్: 127.5 ఓవర్లలో 7 వికెట్లకు 536 డిక్లేర్డ్ (మురళీ విజయ్ 155, విరాట్ కోహ్లీ 243, రోహిత్ శర్మ 65, లాహిరు గామగే 2/95, దిల్‌రువాన్ పెరెరా 1/145, లక్షన్ సండాకన్ 4/167).

శ్రీలంక తొలి ఇన్నింగ్స్: 135.3 ఓవర్లలో 373 ఆలౌట్ (దిల్‌రువాన్ పెరెరా 42, ఏంజెలో మాథ్యూస్ 111, దినేష్ చండీమల్ 164, సదీర సమరవిక్రమ 33, మహమ్మద్ షమీ 2/85, ఇశాంత్ శర్మ 3/98, రవీంద్ర జడేజా 2/86, రవిచంద్రన్ అశ్విన్ 3/90.

భారత్ రెండో ఇన్నింగ్స్: 52.2 ఓవర్లలో 5 వికెట్లకు 246 డిక్లేర్డ్ (శిఖర్ ధావన్ 67, చటేశ్వర్ పుజారా 49, విరాట్ కోహ్లీ 50, రోహిత్ శర్మ 50 నాటౌట్, సురంగ లక్మల్ 1/60, లాహిరు గామగే 1/48, దిల్‌రువాన్ పెరెరా 1/54, ధనంజయ డి సిల్వ 1/31, లక్షన్ సండాకన్ 1/50.

శ్రీలంక రెండో ఇన్నింగ్స్ (ఓవర్‌నైట్ స్కోరు 3 వికెట్లకు 31): దిముత్ కరుణరత్నే సి వృద్ధిమాన్ సాహా బి రవీంద్ర జడేజా 13, సదీర సమరవిక్రమ సి అజింక్య రహానే బి మహమ్మద్ షమీ 5, ధనంజయ డిసిల్వ రిటైర్డ్ హర్ట్ 119, సురంగ లక్మల్ బి రవీంద్ర జడేజా 0, ఏంజెలో మాథ్యూస్ సి అజింక్య రహానే బి రవీంద్ర జడేజా 1, దినేష్ చండీమల్ బి అశ్విన్ 36, రోషన్ సిల్వ 74 నాటౌట్, నిరోషన్ డిక్‌విల్లా 44 నాటౌట్, ఎక్స్‌ట్రాలు 7, మొత్తం (103 ఓవర్లలో 5 వికెట్లకు) 299.

వికెట్ల పతనం: 1-14, 2-31, 3-31, 4-35, 5-147.

బౌలింగ్: ఇశాంత్ శర్మ 13-2-32-0, మహమ్మద్ షమీ 15-6-50-1, రవిచంద్రన్ అశ్విన్ 35-3-126-1, రవీంద్ర జడేజా 38-13-81-3, మురళీ విజయ్ 1-0-3-0, విరాట్ కోహ్లీ 1-0-1-0.



షూటౌట్‌లో భారత్ గెలుపు

హాకీ వరల్డ్ లీగ్ ఫైనల్ టోర్నీ సెమీస్‌లో స్థానం

భువనేశ్వర్, డిసెంబర్ 6: పెనాల్టీ షూటౌట్ ద్వారా ఫలితాన్ని నిర్ధారించాల్సి వచ్చిన హాకీ వరల్డ్ లీగ్ ఫైనల్ టోర్నమెంట్ క్వార్టర్ ఫైనల్‌లో బెల్జియంను 2-3 తేడాతో ఓడించిన భారత్ సెమీ ఫైనల్ చేరింది. నిర్ణీత సమయం ముగిసే వరకూ ఇరు జట్లు చెరి మూడు గోల్స్‌తో సమఉజ్జీలుగా నిలవడంతో, పెనాల్టీ షూటౌట్ అనివార్యమైంది. అమీతుమీ తేల్చుకోవాలన్న ఉద్దేశంతో, మ్యాచ్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన భారత్‌కు బెల్జియం దీటైన సమాధానమే ఇచ్చింది. దీనితో అరగంట పాటు రెండు జట్ల మధ్య సంకుల సమరం జరిగింది. 31వ నిమిషంలో గుర్జాంత్ సింగ్ భారత్ ఖాతా తెరవగా, మరో నాలుగు నిమిషాల్లోనే హర్మన్‌ప్రీత్ సింగ్ మరో గోల్ చేశాడు. దీనితో భారత్ 2-0 ఆధిక్యాన్ని సంపాదించగా, బెల్జియం ఎదురుదాడికి దిగింది. నాలుగు నిమిషాల్లోనే తొలి గోల్‌ను సంపాదించింది. లోయిక్ లూపర్ట్ ఈ గోల్‌ను అందించాడు. 46వ నిమిషంలో తిరిగి అతనే బెల్జియంకు ఈక్వెలైజర్‌ను సాధించిపెట్టాడు. పట్టువీడని భారత్ నిమిషంలోగానే గోల్ చేసి, తిరిగి ఆధిక్యాన్ని సంపాదించింది. రూపీందర్‌పాల్ సింగ్ భారత్‌కు విజయావకాశాలను మెరుగుపరచగా, 53వ నిమిషంలో అమరీ క్యూస్టర్స్ చేసిన గోల్‌తో స్కోరు సమమైంది. ఆతర్వాత మరో గోల్ నమోదు కాలేదు. ఇంజురీ టైమ్‌తోపాటు, ఎక్స్‌ట్రా టైమ్‌లోనూ పరిస్థితి మెరుగుపడలేదు. ఇది నాకౌట్ దశ కావడంతో, ఫలితాన్ని తేల్చడానికి పెనాల్టీ షూటౌట్‌ను ప్రకటించారు బెల్జియం తరపున ఫ్లోరియంట్ వాన్ అబెల్, వాన్ డోరెన్ ఆర్థర్ మాత్రమే గోల్ చేయగలిగారు. విక్టర్ వాగ్నే, గాధియర్ బొకార్డ్, ఎమాన్యుయెల్ స్టాక్ బ్రోయెక్స్ తమతమ ప్రయత్నాల్లో విఫలమయ్యారు. ఒకసారి గోల్ చేసిన వాన్ డోరెన్ ఆర్థర్ తన రెండో ప్రయత్నంలో సఫలం కాలేదు. భారత్ తరపున సుమీత్, ఆకాశ్‌దీప్ సింగ్ గోల్స్ చేయలేకపోయారు. హర్మన్‌ప్రీత్ సింగ్ తన మొదటి ప్రయత్నంలో విఫలమైనప్పటికీ, రెండో ప్రయత్నంలో గోల్ సాధించాడు. రూపీందర్ పాల్ సింగ్, లలిత్ ఉపాధ్యాయ కూడా తమ తమ ప్రయత్నాల్లో రాణించడంతో భారత్ 3-2 తేడాతో గెలిచి, సెమీస్ చేరింది.

దర్జాగా సెమీస్‌కు ఆస్ట్రేలియా

డిఫెండింగ్ చాంపియన్, ప్రపంచ నంబర్ వన్ ఆస్ట్రేలియా ఎలాంటి ఇబ్బంది లేకుండా సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లింది. స్పెయిన్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో 4-1 తేడాతో ఘన విజయాన్ని నమోదు చేసింది. మ్యాచ్ 20వ నిమిషంలోనే మార్క్ గార్సియా ద్వారా గోల్ లభించడంతో 1-0 ఆధిక్యాన్ని సంపాదించిన స్పెయిన్ ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయింది. ప్రత్యర్థిని తక్కువ అంచనా వేసి, భారీ మూల్యాన్నే చెల్లించుకుంది. 28వ నిమిషంలో జెరెమీ హేవార్డ్ ఈక్వెలైజర్‌ను అందించడంతో ఊపిరి పీల్చుకున్న ఆస్ట్రేలియా ఆతర్వాత దూకుడుగా ఆడింది. ఒకవైపు స్పెయిన్‌ను నిలువరిస్తూనే, మరోవైపు ముమ్మర దాడులను కొనసాగించింది. 48వ నిమిషంలో అరోన్ క్నీచ్‌మిడ్ గోల్ సాధించగా, 50వ నిమిషంలో, కొన్ని సెకెన్ల తేడాలో బ్లేక్ గోవర్స్ రెండు గోల్స్ చేశాడు. 4-1 ఆధిక్యాన్ని సంపాదించిన ఆస్ట్రేలియా, అదే తేడాతో మ్యాచ్‌ని పూర్తి చేసి, దర్జాగా సెమీస్‌లోకి అడుగుపెట్టింది.



వరల్డ్ లీగ్ సెమీస్ చేరిన భారత ఆటగాళ్ల ఆనందం

వంద మంది బోల్ట్‌లను తయారు చేయగలం

కేంద్ర క్రీడాశాఖ మంత్రి రాథోడ్ ధీమా

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: అందరూ సమష్టిగా కృషి చేస్తే, మన దేశం మంద మంది బోల్ట్‌లను సృష్టించగలుతుందని కేంద్ర క్రీడాశాఖ మంత్రి రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రతిభావంతులకు దేశంలో కొదువ లేదని అన్నారు. సరైన సమయంలో వారిని గుర్తించి, ఉత్తమ శిక్షణను ఇప్పించాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడలకు కేంద్రం ఇతోధిక ప్రాధాన్యం ఇస్తున్నదని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్సహించేందుకు చేతులు కలపాలని పిలుపునిచ్చారు. పాఠశాల స్థాయి నుంచే ప్రతిభావంతులను ఎంపిక చేసుకొని, ఎవరు, ఏ క్రీడలో రాణిస్తారో గుర్తించి, అందుకు తగినట్టు శిక్షణనిస్తే, ప్రపంచ మేటి క్రీడాకారులను అందించగలుగుతామని చెప్పారు. వచ్చే ఏడాది మే, జూన్ మాసాల్లో జరిగే టాలెంట్ హంట్ ద్వారా పాఠశాల స్థాయిలో సమర్థులను గుర్తించి, శిక్షణనిప్పిస్తామని తెలిపారు. 'కేవలం 12 ఏళ్ల వయసులోనే 5 అడుగులా 11 అంగుళాల పొడవు ఉంటే.. అలాంటి వారు వాలీబాల్ లేదా బాస్కెట్‌బాల్‌లో రాణిస్తారు. మౌలిక సదుపాయాలు లేకపోయినా, క్రీడా నిబంధనలు తెలియకపోయినా, వేగంగా పరిగెత్తే సామర్థ్యం ఉన్న వారిని 100 మీటర్ల పరుగులో పోటీకి దింపాలి. 125 కోట్ల జనాభా ఉన్న దేశం నుంచి, మనమంతా ఏకాగ్రతతో ప్రయత్నిస్తే వందలాది మంది బోల్ట్‌లు వస్తారు' 2004 ఒలింపిక్స్ షూటింగ్‌లో రజత పతకాన్ని సాధించిన రాథోడ్ అన్నారు. పాఠశాల స్థాయి పోటీలను తిలకించేందుకు భారీగానే ప్రజలు వస్తారని, జాతీయ స్థాయి ఈవెంట్స్‌కు ప్రేక్షకులే ఉండరని వ్యాఖ్యానించారు. కింది స్థాయి నుంచి ప్రతి క్రీడా పోటీలను ప్రత్యక్ష ప్రసారం చేయించడానికి కృషి చేస్తున్నామని రాథోడ్ తెలిపారు. ప్రైవేటు, ప్రభుత్వ ఉమ్మడి భాగస్వామ్యంతో క్రీడాభివృద్ధి మరింత చురుగ్గా సాగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం వద్ద డబ్బు ఉందని, కార్పొరేట్ రంగం తన వంతు చేయూతనిచ్చి, సరైన దిశగా చర్యలు తీసుకుంటే, ఉత్తమ క్రీడాకారులను అందించగలుగుతామని అన్నారు. క్రీడల కోసం ఒక ప్రత్యేక యాప్‌ను రూపొందిస్తున్నట్టు రాథోడ్ వివరించారు. దాని ద్వారా దగ్గరలో ఉన్న క్రీడా మైదానం, సంఘం, అక్కడ అందుబాటులో ఉన్న సౌకర్యాలు వంటి పలు వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. రెజ్లింగ్, వెయిట్‌లిఫ్టింగ్ వంటి కొన్ని క్రీడలకు ఇలాంటి సౌకర్యం ఉందని, దీనిని అన్ని క్రీడలకూ విస్తరించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.


ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ షాన్ మార్ష్

బౌలర్లు గెలిపించారు

ఇంగ్లాండ్‌ను ఓడించిన ఆసీస్‌కు 2-0 ఆధిక్యం

అడెలైడ్, డిసెంబర్ 6: ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌తో జరిగిన ఆధిపత్య పోరులో ఆస్ట్రేలియా బౌలర్లే గెలిచారు. కష్టసాధ్యమనుకున్న విజయాన్ని వారే జట్టుకు అందించారు. దీనితో, రెండో టెస్టును తన ఖాతాలో వేసుకున్న ఆస్ట్రేలియా, ఐదు మ్యాచ్‌ల ప్రతిష్ఠాత్మక యాషెస్ సిరీస్‌లో 2-0 ఆధిక్యాన్ని సంపాదించింది. చివరి వరకూ ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్‌ను 8 వికెట్ల నష్టానికి 442 పరుగుల వద్ద డిక్లేర్ చేయగా, అందుకు సమాధానంగా ఇంగ్లాండ్ 227 పరుగులు మాత్రమే సాధించగలిగింది. మొదటి ఇన్నింగ్స్‌లో 215 పరుగుల ఆధిక్యాన్ని సంపాదించిన ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో దారుణంగా విఫలమై, 138 పరుగులకే కుప్పకూలింది. అయితే, తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యాన్ని అందుకోవడంతో ఇంగ్లాండ్ ముందు 354 పరుగుల లక్ష్యాన్ని ఉంచగలిగింది. దీనిని ఛేదించడానికి రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన ఇంగ్లాండ్ మ్యాచ్ నాలుగో రోజు, మంగళవారం ఆట ముగిసే సమయానికి 4 వికెట్లకు 176 పరుగులు చేసింది. దీనితో చివరి రోజున ఆటలో 178 పరుగులు చేయాల్సి ఉండగా, చేతిలో ఆరు వికెట్లు మిగిలాయి. ఆఖరి రోజు ఆటలో ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌ది పైచేయి అవుతుందా లేక ఆస్ట్రేలియా బౌలర్లు అనుకున్నది సాధిస్తారా అన్నది చర్చనీయాంశమైంది. ఇంగ్లాండ్‌కు విజయం అసాధ్యమేమీ కాదన్న వాదన బలంగా వినిపించింది. అయితే, కీలకమైన చివరి రోజున ఆస్ట్రేలియా బౌలర్ల హవా కొనసాగింది. ఆట మొదలైన తొలి ఓవర్‌లోనే క్రిస్ వోక్స్ ఔటయ్యాడు. 5 పరుగులు చేసిన అతనిని వికెట్‌కీపర్ టిమ్ పైన్ క్యాచ్ పట్టగా జోష్ హాజెల్‌వుడ్ పెవిలియన్‌కు పంపాడు. క్రీజ్‌లో నిలదొక్కుకోవడానికి విశేష ప్రయత్నం చేస్తూ, పోరాటాన్ని కొనసాగించిన కెప్టెన్ జో రూట్ 67 పరుగులు చేసి, హాజెల్‌వుడ్ బౌలింగ్‌లోనే పైన్‌కే దొరికిపోయాడు. జట్టును ఆదుకుంటాడనుకున్న మొయిన్ అలీ కేవలం రెండు పరుగులు చేసి, నాథన్ లియాన్ బౌలింగ్‌లో ఎల్‌బీగా వెనెనుదిరిగాడు. చివరిలో జానీ బెయిర్‌స్టో జట్టును ఆదుకోవడానికి విఫలయత్నం చేశాడు. స్టువర్ట్ బ్రాడ్ 8 పరుగులు చేసి, మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో పైన్‌కు చిక్కగా, బెయిర్‌స్టో 36 పరుగులు సాధించి, మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. అతని వికెట్‌తో ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌కు 84.2 ఓవర్లలో 233 పరుగుల వద్ద తెరపడింది. నాటౌట్‌గా నిలిచిన జేమ్స్ ఆండర్సన్‌కు ఒక్క బంతిని ఎదుర్కొనే అవకాశం కూడా రాలేదు. మిచెల్ స్టార్క్ 88 పరుగులిచ్చి ఐదు వికెట్లు పడగొట్టగా, జోష్ హాజెల్‌వుడ్, నాథన్ లియాన్ చెరి రెండు వికెట్లు తీశారు. కాగా, మొదటి ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించి, ఆస్ట్రేలియా మెరుగైన స్కోరును సాధించేందుకు తోడ్పడిన షాన్ మార్ష్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. యాషెస్ సిరీస్ చరిత్రలో మొట్టమొదటిసారి డే/నైట్ ఈవెంట్‌గా జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా చిరస్మరణీయ విజయాన్ని అందుకొని, ఈనెల 14 నుంచి పెర్త్‌లో మొదలయ్యే మూడో టెస్టులోనూ గెలవడం ద్వారా సిరీస్‌ను సొంతం చేసుకోవాలనే దూకుడు మీద ఉంది. ఆలోగా 9, 10 తేదీల్లో క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) ఎలెవెన్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఒక ప్రాక్టీస్ మ్యాచ్ జరుగుతుంది.

సంక్షిప్త స్కోర్లు

ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్: 149 ఓవర్లలో 8 వికెట్లకు 442 డిక్లేర్డ్ (డేవిడ్ వార్నర్ 47, ఉస్మాన్ ఖాజా 53, స్టీవెన్ స్మిత్ 40, పీటర్ హ్యాండ్స్‌కోమ్ 36, షాన్ మార్ష్ 126, టిమ్ పైన్ 57, జేమ్స్ ఆండర్సన్ 1/74, స్టువర్ట్ బ్రాడ్ 2/72, క్రిస్ వోక్స్ 1/84, క్రెగ్ ఓవర్టన్ 3/105).

ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్: 76.1 ఓవర్లలో 227 ఆలౌట్ (అలస్టైర్ కుక్ 37, క్రిస్ వోక్స్ 36, క్రెగ్ ఓవర్టన్ 41, నాథన్ లియాన్ 4/60, మిచెల్ స్టార్క్ 3/49, పాట్ కమిన్స్ 2/47).

ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్: 58 ఓవర్లలో 138 ఆలౌట్ (ఉస్మాన్ ఖాజా 20, మిచెల్ స్టార్క్ 20, షాన్ మార్ష్ 19, జేమ్స్ ఆండర్సన్ 7/43, క్రిస్ వోక్స్ 4/36).

ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్: 84.2 ఓవర్లలో ఆలౌట్ 233 (మార్క్ స్టోన్‌మన్ 35, జో రూట్ 67, దావీద్ మలాన్ 29, జానీ బెయిర్‌స్టో 36, మిచెల్ స్టార్క్ 3/88, జోష్ హాజెల్‌వుడ్ 2/49, పాట్ కమిన్స్ 1/39, నాథన్ లియాన్ 2/45).

ధోనీకి లైన్ క్లియర్

ఐపీఎల్‌లో సీఎస్‌కే తరపున ఆడే అవకాశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో తాను గతంలో ప్రాతినిధ్యం వహించిన చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే)తోనే ఉండేందుకు లైన్ క్లియరైంది. బుధవారం ఇక్కడ సమావేశమైన ఐపీఎల్ పాలక మండలి ఈ విషయంపై కీలక నిర్ణయం తీసుకుంది. స్పాట్ ఫిక్సింగ్ కేసులో రాజస్థాన్ రాయల్స్‌తోపాటు సీఎస్‌కేపైన కూడా రెండేళ్ల సస్పెన్షన్ వేటు పడిన విషయం తెలిసిందే. దీనితో గత రెండు ఐపీఎల్ పోటీల్లో ఈ రెండు జట్లు ఆడలేదు. వాటి స్థానంలో రైజింగ్ పుణే సూపర్‌జెయింట్స్, గుజరాత్ లయన్స్ జట్లు తరపైకి వచ్చాయి. ధోనీ రైజింగ్ పుణే తరపున ఆడాడు. మొదట్లో అతనికి కెప్టెన్సీ పగ్గాలు అప్పచెప్పినప్పటికీ, ఆతర్వాత బాధ్యతలను స్టీవెన్ స్మిత్‌కు అప్పగించారు. ఇలావుంటే, రెండేళ్ల విరామం తర్వాత, సీఎస్‌కే, రాజస్థాన్ జట్లకు గతంలో ప్రాతినిధ్యం వహించిన ఆటగాళ్లు అవే ఫ్రాంచైజీల తరపున ఆడేందుకు వీలు ఉంటుందా? లేదా? అన్న ప్రశ్న తలెత్తింది. ఆటగాళ్ల వేలంలో ఈ రెండు ఫ్రాంచైజీలు లేవు కాబట్టి, 2015లో వాటి తరపున ఆడిన క్రికెటర్లకు తిరిగి అవే జట్లకు ప్రాతినిధ్యం వహించే అవకాశం లేదన్న వాదన వినిపించింది. అయితే, ఈ సందేహాలకు ఐపీఎల్ పాలక వర్గం తెరదించింది. సీఎస్‌కే, రాజస్థాన్ ఫ్రాంచైజీలు 2015లో తమ వద్ద ఉన్న ఆటగాళ్లలో చెరి ఐదుగురిని రీటైన్ చేసుకోవచ్చని ప్రకటించింది. మిగతా వారు వేలానికి వెళతారని పేర్కొంది. ఇలావుంటే, ఐదుగురు ఆటగాళ్లను తమ వద్దే ఉంచుకునే అవకాశం ఉందికాబట్టి, ధోనీకి సీఎస్‌కేలో చోటు ఖచ్చితంగా లభిస్తుంది. మొత్తం మీద చాలాకాలంగా వేధిస్తున్న ప్రశ్నలకు ఐపీఎల్ పాలక మండలి సమాధానం చెప్పి, స్పెన్స్‌కు తెరదించింది.

Printed and Published from Vijayawada by **K.Sudhakar** on behalf of Deccan Chronicle Holdings Limited at Deccan Chronicle Holdings Press, No.C 3 & 4, Patamata, Industrial Estate, Vijayawada. Chief Editor **T.V.Ravi Reddy,** Phones:2555284,2555185,2555287 Regd. No.AP/VJA/41/51/2000. RNI Registration No.52743/90

భూమిక

ఆంధ్రభూమి గురువారం 7, డిసెంబర్ 2017

క్యాన్సర్‌తో మహిళల జీవితాలు చిద్రం



క్యాన్సర్ అనే శత్రువుతో యుద్ధం చేసి విజయాన్ని సాధించే స్థాయికి ఆధునిక వైద్యం అభివృద్ధిసాధించింది. మహిళల్లో రొమ్ము క్యాన్సర్ అనేది వారి జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. క్యాన్సర్ బారిన పడిన మహిళల్లో రెండువంతుల మంది మరణానికి చేరువ అవుతున్నారు. దీనికి కారణం అవగాహన లోపమే. స్క్రీనింగ్ పరీక్షల ద్వారా క్యాన్సర్‌ను గుర్తించి నయం చేయటం తేలిక. దీనివల్ల ఆయుర్దాయం పెరుగుతోంది. ఇప్పటికీ 70శాతానికి పైగా క్యాన్సర్ బాధితులు వ్యాధి బాగా ముదిరిన తరువాతే వైద్యానికి వస్తున్నారు. కుటుంబంలో ఎవరికైనా క్యాన్సర్ ఉన్నదని తెలిస్తే మరింత ముందు జాగ్రత్తలు తీసుకుంటే మంచిది. చక్కటి జీవనశైలి అవలంబిస్తే క్యాన్సర్ బారిన పడకుండా బయటపడగలం.

స్నేహగీతం..



- సంగీత వినీలాకాశంలో మెరిసే నక్షత్రం..
- శంకర్‌జీ వారసత్వాన్ని అందిపుచ్చుకున్న ముని మనవరాలు
- నాలుగేళ్లకే సంగీత పాఠాలు

ఆ ఇంటిలో అడుగుపెడితే ఆ ఇంటి గోడలు సరిగమలు వినిపిస్తాయి. ఆ ఇంటిలో ఉండే ప్రతి వస్తువు రాగాలాపన చేస్తోంది. అదే పండిట్ శంకర్‌జీ కుటుంబం. ఆ కుటుంబ పాటల పూదోట నుంచి మరో కుసుమం వికసించింది. ఆ కుసుమమే స్నేహా శంకర్. ఔత్సాహిక గాయకురాలిగా తనను తాను నిరూపించుకుంటున్న పదకొండేళ్ల స్నేహా శంకర్ సంగీత వినీలాకాశంలో మెరుస్తున్న మరో నక్షత్రం. పిల్లలు బొమ్మలతో ఆడుకుంటారు. కాని స్నేహా శంకర్ పసిప్రాయం నుంచే సంగీత పరికరాలతో ఆడుకోవటం అలవాటుగా చేసుకున్నారు. మ్యూజిక్ పరికరంతో స్టేజ్ మీదకు రాగానే కరతాళ ధ్వనులు వినిపిస్తాయి. మెగా మ్యూజిక్ రియాలిటీ షో విజేత. ఆసియా సింగింగ్ సూపర్‌స్టార్ ప్రోగ్రామ్‌లోనూ, అలాగే 2016లో జరిగిన 'సరిగమప' ప్రోగ్రామ్‌లోనూ స్నేహ తన గానమాధుర్యంతో మంత్రముగ్ధులను చేసింది.

ముంబయిలో పుట్టిపెరిగిన స్నేహ శంకర్ సుప్రసిద్ధ సుఫీ గాయకులు శ్రీశంకర్జీ మునిమనవరాలు. మూడేళ్ల వయసు నుంచే తండ్రి రామ్ శంకర్ నుంచి శాస్త్రీయ సంగీత పాఠాలు నేర్చుకోవటం ఆరంభించారు. తండ్రి శిక్షణలో సుస్వరాలు అందించే కోయిలగా మారారు. ఎన్నో సంగీత పోటీల్లో పాల్గొన్నారు.

తండ్రి శిక్షణలో..

తండ్రి శిక్షణలోనే స్నేహ గాయకురాలిగా తొలి అడుగులు వేసింది. ప్రతిరోజూ కనీసం అరగంట సేపు సాధన తప్పని సరి. ఇప్పటి వరకు కూడాఈ సాధన చేయటం ఏనాడు మరువలేదు. తన గారాలపట్టి సంగీత సాధనకు అనుగుణంగానే తండ్రి రామ్ శంకర్ తన రోజూవారీ షెడ్యూల్‌ను మలుచుకుంటారంటే అతిశయోక్తి కాదు. తండ్రి పాడిన వీడియోలను ప్రతినిత్యం స్నేహ చూస్తుంటుంది. రెండేళ్ల వయసులోనే తండ్రి వీడియోను గమనించిన ఆ చిన్నారి తండ్రి పెదాల కదలికలను ఇట్టే పసిగట్టింది. తల్లిదండ్రుల ఆకాంక్ష మేరకే గాయకురాలిగా తనను తాను మలుచుకుంటుంది.

స్నేహా తన తండ్రి వలే కాకుండా ఘోషల్, అజిత్‌సింగ్ వలే ప్లేబాక్ సింగర్‌గా స్థిరపడాలని ఆరాటపడుతోంది. లతా మంగేష్కర్‌జీ, ఆషాభోంస్లే పాటలు అంటే ఎంతో ఇష్టం. వాటినే ఆమె తన ప్రోగ్రామ్స్‌లో పాడుతుంటుంది. ఇంత చిన్న వయసులోనే పాటలు పాడటానికి భయపడుతున్నారా అని ప్రశ్నిస్తే.. పాట అంటే భయం లేదు ప్రేమ ఉంది అని చెబుతుంది. ఎలాంటి బెరుకు భయం లేకుండా వేదికమీద ఆమె పాడుతుంటే ప్రేక్షకులు తన్మయులవుతారు. శంకర్ మహాదేవన్, సురేష్ వడేకర్ వంటి సంగీతకారులు ఓ నటుడులో చిత్రంపై నమ్మకాన్ని కలిగిస్తారని స్నేహాశంకర్ నిశ్చితాభిప్రాయం. తన పాఠశాలలోనే కాదు ముంబయిలోని అనేక పాఠశాలల్లో స్నేహాశంకర్ కచ్చేరీలు చేస్తోంది. పాఠశాల పాఠాలను టీచర్లు సైతం మళ్లీ బోధిస్తూ ఆమెను ప్రోత్సహిస్తారు. ఈ వయసులో పిల్లలు ఐస్‌క్రీమ్స్, కూల్‌డ్రింక్స్‌ను అమితంగా ఇష్టపడుతుంటారు. కాని స్నేహ శంకర్ సంగీతపై ఉండే మక్కువ వల్ల వాటిని అసలు ముట్టుకోదు. తన ఇతర అలవాట్లు గురించి చెబుతూ.. సంగీతమే ఆట. సంగీత పరికరాలే ఆట వస్తువులు అని అంటుంది. నాకు విసుగు అనిపించినపుడు పియానో వాయిస్తాను. స్నేహితులతో సైకిల్ తొక్కుతూ ఆనందాన్ని పొందుతానని ముగించింది.

ఆమె చిత్రం.. కళాత్మకం



ఆమె కుంచె కదిలిస్తే అద్భుతాలు ఆవిష్కృతమవుతాయి. పచ్చటి ప్రకృతి పరుచుకుని కనుల విందు చేస్తోంది. ఆధ్యాత్మిక భావనలు ప్రోదిచేస్తోంది. ఇటీవల హైదరాబాద్ నగరంలో జరిగిన చిత్ర కళాప్రదర్శనలో ఆమె పెయింటింగ్స్ వీక్షకుల దృష్టిని విపరీతంగా ఆకట్టుకున్నాయంటే అతిశయోక్తి కాదు. బొమ్మల్లో జారువాలే రంగుల ప్రవాహం కలల్లో విహరింపజేస్తోంది. కనుల ముందు మనోహరమైన చిత్రం కదలాడేటట్లు చేసింది. ఆమే పాటిబండ్ల ఉష. ప్రభాతవేళలో ఉదయించే సూర్యుడు వలే విశ్వంలోని గెలాక్సీని ప్రతిబింబించేలా ఉంటాయి. టెలిస్కోప్‌తో ఆకాశంలోని వింతలు,విశేషాలు చూసినట్లే ఉషా చిత్రాల్లోనూ చూడగలుగుతాం.

ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఫైన్ ఆర్ట్స్‌లో పట్టా పుచ్చుకున్న ఉష చిత్రాలు గీయటాన్ని ఎన్నో ఏళ్ల నుంచి కొనసాగిస్తోంది. కళ్ల ముందు కనిపించే అందమైన దృశ్యాలను గీయటం చేస్తుండేవారు. తన అభిరుచికి తగ్గట్టు ఆమె ఫైన్ ఆర్ట్స్‌లో పట్టా పుచ్చుకున్నారు. చిత్రాలను గీయటంలో నేడు ఆమె ఆధునిక పద్ధతులను అవలంభిస్తున్నారు. ముఖ్యంగా చెక్క మీద చిత్రం గీయటం అనేది అరగంట పని మాత్రమే కాని అది ఎండిపోయే వరకు దాదాపు 24 గంటలు వేచి ఉండాల్సిన పరిస్థితి. ఆ తరువాతే తదుపరి పొరను అంటించగలను అని ఉషా చెబుతున్నారు. ఇది ఒక సవాల్‌తో కూడుకున్న పని అంటారు.





మన మేధావులకు ఈ దమ్ముందా?



సుదీర్ఘకాలం వాదోపవాదాలు జరిగిన తరువాత ఎట్టకేలకు ముస్లిం మహిళలు బురఖా ధరించడాన్ని నిషేధించే విషయమై డెన్మార్క్ పార్లమెంట్‌లో అన్ని పార్టీలు ఒక్క తాటిపైకి వచ్చాయి. అయితే ఈ నిషేధం మహిళలకు పరదా మాటున ఉంచేయ దాన్ని వ్యతిరేకించడానికే గాని సంప్రదాయ వస్త్రధారణను వ్యతిరేకించడం కాదని డెన్మార్క్ లిబరల్ పార్టీ అధికార ప్రతినిధి జాకోబ్ ఎల్లేమాన్ జెన్సేన్ అంటారు. డెన్మార్క్ సంకీర్ణ ప్రభుత్వంలో లిబరల్ పార్టీ అతి పెద్ద భాగస్వామి పార్టీ.

ఐరోపా దేశాలలో ముస్లిం మహిళలు బురఖా ధరించడాన్ని నిషేధించిన మొదటి దేశం ఫ్రాన్స్. ఇది 2011లో బురఖా ధరించడాన్ని నిషేధించింది. ఆ తరువాత ఆస్ట్రియా, బెల్జియంలు కూడా బురఖాను నిషేధించాయి. స్విట్జర్లాండ్ త్వరలో బురఖాను నిషేధించబోతోంది.

బురఖా నిషేధాన్ని వ్యతిరేకిస్తున్నవారు మాత్రం డెన్మార్క్ పార్లమెంట్ నిర్ణయాన్ని ముస్లిం సంస్కృతినే లక్ష్యంగా పెట్టుకుని ఒక క్రమపద్ధతిలో జరుపుతున్న దాడిలో భాగంగా పేర్కొంటున్నారు. యూదులు సంప్రదాయకంగా ధరిస్తున్న టోపీని (కిప్పా) లేదా తలపాగాను ఎందుకు నిషేధించలేదని వీరు అంటున్నారు. అయితే ఇక్కడ ఒక ప్రశ్న సభ్య సమాజం ముందున్నది. అదేమిటంటే, ఒక్క అంగుళం శరీరం కూడా కనిపించకుండా స్త్రీలచే బురఖా ధరింపజేయడం ఏ విధంగా సాంస్కృతిక వస్త్రధారణ అవుతుంది అని. ఇది ఎలా ఉందంటే ఆడవాళ్ళు ఏ వస్త్రాలు ధరించాలో మగవాళ్ళే నిర్ణయించడమన్నమాట.

ప్రతి వ్యక్తికీ భావోద్వేగాలు ఉంటాయి. వాటిని వ్యక్తం చేసే స్వాతంత్ర్యం కూడా ప్రతి ఒక్కరికీ ఉంటుంది. ఇందులో లింగ వివక్షతకు తావులేదు. కానీ 'బురఖా' వల్ల ముస్లిం మహిళలు బాహ్య సమాజంలో తమ భోవోద్వేగాలు వ్యక్తం చేసే అవకాశాన్ని కోల్పోతారు. ఇది నిజంగా అమానుషం, అనాగరికం అయినది. ప్రపంచంలో ఒక్క ఇస్లాంలోనే ఈ వికృతి కొనసాగుతోంది.

''మరి క్రైస్తవ సన్యాసినులు కూడా పైనించి క్రిందిదాకా బురఖా లాంటి వస్త్రధారణ చేస్తారు కదా?'' అని కొందరు అడుగుతుంటారు. కానీ వారొక విషయాన్ని గమనించాలి. క్రైస్తవ మతంలో సన్యాసినులు అవుదామని నిర్ణయించుకున్న స్త్రీలకు మాత్రమే బురఖా వంటి వస్త్రధారణ ఉంటుంది. మిగిలిన క్రైస్తవ స్త్రీలు ఆ వస్త్రధారణ చేయరు. కానీ ఇస్లాంలో స్త్రీగా పుడితే చాలు, బురఖా తప్పనిసరి. ఇక్కడ ఎవరి ఇష్టాయిష్టాలతో పనిలేదు.

ఈ బురఖా వ్యవహారాన్ని డెన్మార్క్ రాజకీయ కోణంలోంచి కనుక చూసినట్లయితే మనకు ఒక విషయం అవగతమౌతుంది. డానిష్ పార్లమెంట్‌లోని అన్ని పార్టీలూ ముస్లిం మహిళలు బురఖా ధరించడాన్ని వ్యతిరేకించాయి. మూడు పార్టీల మైనారిటీ సంకీర్ణ ప్రభుత్వం దాని భాగస్వామ్య పక్షమైన డానిష్ పీపుల్స్ పార్టీ, ప్రధాన ప్రతిపక్షమైన సోషల్ డెమోక్రాట్స్ వీరంతా బురఖా నిషేధంపై ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అయితే డెన్మార్క్‌లోని వివిధ శాసనసభలలో మాత్రం ఈ నిషేధంపై చర్చలు జరుగుతున్నాయి.

''బురఖా అనేది మహిళల స్వాతంత్ర్యం అణచివేతకు నిదర్శనం. ప్రాచీన మత గ్రంథాలకు కొందరు స్వార్థపరులు చేసిన అమానుష వ్యాఖ్యానాలని గుడ్డిగా ఆమోదించడమే ఇలాంటి అణచివేత ధోరణులకు కారణమౌతాయి. మహిళల స్వాతంత్ర్యాన్ని హరించే ఇలాంటి ధోరణులపై ప్రతి ఒక్కరూ పోరాడాలి'' అని ఆండ్రూస్ శామ్యూల్‌సెన్ అంటారు. ఈయన డెన్మార్క్ విదేశీ వ్యవహారాల మంత్రి.


స్వేచ్ఛా విఫణి, లైంగిక సమానత్వం వంటి వాటిని సమర్థించే డెన్మార్క్ లిబరల్ పార్టీకూడా ముస్లిం మహిళా బురఖా ధారణని వ్యతిరేకిస్తోంది.

మరి మన భారతదేశంలో స్వేచ్ఛావాదులు, సెక్యులరిస్టులుగా చెలామణీ అయ్యే మేధావులు ఉన్నారు. వాళ్ళెప్పుడూ ఇస్లాంలోని కాలం చెల్లిన ఛాందస ధోరణుల జోలికి వెళ్ళే సాహసం చెయ్యరు. అలా చేస్తే పవిత్రమైన వారి 'సెక్యులర్ మడి' మంటకలిసిపోతుంది కదా!

భారతదేశంలోనే కాదు దక్షిణాసియా దేశాలలో కూడా సెక్యులర్ పండితులు ఇస్లాంలోని కాలం చెల్లిన ధోరణుల గురించి ప్రస్తావించరు. వాటి గురించిన చర్చలలో పాల్గొనడానికి కూడా సుముఖత చూపారు. ఒకవేళ ఎవరైనా ఇస్లాం మతంలోని ఛాందస ధోరణులను ప్రశ్నిస్తే మాత్రం ఈ సెక్యులర్ పెద్దలు అంతెత్తున విరుచుకపడతారు. పైగా ఈ సెక్యులర్ మేధావులు రాజకీయాలను శాసించే స్థితిలో ఉన్నారు కూడా.

ప్రతిదానినీ మతపరమైన దృష్టితో చూడడం, ఆ మేరకు నిర్ణయాలు చేయడం కాకుండా ఆధునిక దృక్పథంతో, వివేకంతో మసలుకోవాలన్నది ప్రపంచానికి డెన్మార్క్ చెప్పిన పాఠం.

-దుగ్గిరాల రాజకిశోర్



ముస్లిం స్త్రీల బురఖాధారణను నిషేధించిన డెన్మార్క్ నుండి మనం నేర్చుకోవలసింది చాలా ఉంది. వ్యక్తి స్వేచ్ఛ, వివేకము అనేవి మతపరమైన మూఢ విశ్వాసాల కంటే ఎంతో ఉన్నతమైనవి. వ్యక్తి స్వేచ్ఛను దేనికోసమూ పణంగా పెట్టరాదు. భారతీయ స్వేచ్ఛావాదులు తెలిసికోవాల్సిన ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఎప్పుడూ ఒక వర్గాన్నీ లక్ష్యంగా చేసుకుని వారినే విమర్శిస్తూ ఇతరులని వెనకేసుకురావడం, వాస్తవాలను విస్మరించి ఊహాలోకాలలో విహరించడం స్వేచ్ఛావాదం ఎన్నటికీ కానేరదు. స్వేచ్ఛావాదులు సమాజంలో రావలసిన మార్పులకు ప్రతినిధులుగా ఉండాలే గాని మతమౌఢ్యులను కొమ్ముకాసేవారిగా ఉండిపోరాదు. ఈ విషయంలో ప్రపంచంలోని ఇతర దేశాల ముందు డెన్మార్క్ ఒక ఆచరణాత్మక ఆదర్శాన్ని ఉంచింది.

చిటికెడు బెల్లం కొండంత లాభం



ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం భోజనం అయిన తరువాత బెల్లం తింటే జీర్ణశక్తి పెరుగుతుంది. రక్తం శుద్ధి అవుతుంది. అంతేకాదు ఊపిరితిత్తులు, శ్వాసనాళాలు, ఆహారనాళాలు చక్కగా పనిచేస్తాయి. రక్తం వృద్ధి అవుతుంది. వేసవి కాలంలో వేడి నీటిలో బెల్లం కరిగించి తాగితే శరీరానికి చలువ చేస్తోంది. సహజమైన తీపి వున్న బెల్లం శరీర శక్తిని పెంచుతుంది. మలబద్ధకం సమస్య అదుపులోకి వస్తుంది. ఆయుర్వేదంలో పొడిదగ్గు, జలుబు, దగ్గు సమస్యలు ఉన్నవారికి ఉపశమనం కోసం చేసే మందుల్లో బెల్లాన్ని వాడతారు. బెల్లంలో ఇనుము పోషకం ఎక్కువగా లభిస్తోంది. రక్తాన్ని శుద్ధిచేసి కాలేయ పనితీరును మెరుగుపరుస్తుంది.



వాక్-వ్యాఖ్య

-వీరాజీ

క్యాంటీన్ల మధ్య పోరాటం షురూ!

ఇపుడు కర్ణాటక- 'మాండ్యా'లో రమ్యా క్యాంటీన్ అని ఒకటి లేచింది- దుమ్ము లేపేస్తోంది. 'అమ్మ' 'నమ్మ' క్యాంటీన్లను మించిపోతోంది. ఒకరకంగా రేపటి ఎన్నికల్లో క్యాంటీన్ యుద్ధం తథ్యం అన్నది ఇది చూశాకా- జనవాక్యం. తార రమ్య సినిమా స్టారే కాదు కాంగ్రెస్ పార్టీ 'స్పోక్స్‌పర్సన్' కూడా. కాకపోతే- ఈ క్యాంటీన్ నాది కాదు మొర్రో అంటున్నదామె. ఎందుకంటే, ఇందిరా గవర్నమెంటు క్యాంటీన్లు లంచ్ 10 రూపాయలకి, టిఫిన్ 5కి కోటిమందికి పైగా సప్లై చేస్తున్నాయ్- కర్ణాటకలో ముఖ్య మంత్రి సిద్ధ రామయ్యగారే రానున్న ఎన్నికలలో మోదిగారి టైపు ఛాయ్‌వాలా పోటీకి టీ దుకాణాలతో గాక కొంచెం మార్పు కోసం క్యాంటీన్‌ల పోరుకు రంగం సిద్ధం చేశాడు. ''మొన్న మార్చిలోనే 'నమ్మ' క్యాంటీన్లు ఒకేసారి 198 బంగళూరులో మొదలుపెట్టించాడు- అచ్చం అమ్మ క్యాంటీన్ల నమూనాలో. ఈ టిఫిన్ దుకాణాల్లో లంచ్ 10 రూపాయలు, టిఫిన్లు 5 రూపాయలకి పెట్టి కాం.పా అభిమానుల్ని పోగెయ్యడం మొదలెట్టింది. ఇదేదో బాగుందే అనుకున్నారు ఇతర పొలిటికల్ పార్టీల వాళ్ళు కూడా. అయితే నమ్మ (మన) క్యాంటీన్లు అంటే జయమ్మ పేరిట వెలసిన అల్పాహార దుకాణాలు అనే భ్రమ కలుగుతుందేమోనని- ఇందిరా క్యాంటీన్‌లు అని పేరు మార్చారు- మోడీ చాయా? రాగా పాలా? అన్న 'ఎలెక్షన్ వార్' జ్ఞాపకం ఉందిగా. ఇపుడు కర్ణాటకలో మాండ్యాలోని రమ్య క్యాంటీన్ స్టైల్లో అప్పాజీ క్యాంటీన్లు జిల్లాకొకటి వెలుస్తున్నాయి ఐదూ - మూడూ అంటూ. అంటే, నాష్టా రూ.3, బిస్బిల్లహులి రూ.5 అని అర్థం. ఇది జనతాదళ్ సెక్యులర్ షో. అప్పాజీ అంటే దేవెగౌడా మహాశయుడు. భాజపా టీ స్టాల్స్ పెడితే లాభం లేదు. డిన్నర్ స్టాల్స్ పెట్టాలి అంటున్నారు ఔత్సాహిక కార్యకర్తలు. ఆడక్షకే కేటాయించాలి వాటిని అంటున్నారు ఇవాంక అభిమానులు.



గోడమీద హిందూస్తాన్ రాస్తే నేరమే!



పాకిస్తాన్ రేడియో వార్తల్లో మన ఇండియాని హిందూస్తాన్ అనే రెఫర్ చేస్తుంది కాని ఖైబర్ ఫక్తూన్‌ఖ్వాలోని హరీపూర్‌కి చెందిన నారా అమ్జాయి అనే వూళ్ళో ఓ కుర్రాడు తన ఇంటి గోడమీద హిందూస్తాన్ జిందాబాద్ అని పెద్ద అక్షరాల్లో రాసుకున్నాడు. అతను పెరిషన్ భాషలో నినాదం రాశాడు. పెరిషియా భాషలో ఒకప్పుడు మొత్తం దక్షిణ ఆసియా అంతటిని హిందూస్తాన్ అనేవాళ్లట. కాని స్వతంత్రం వచ్చాక ఇండియాని మాత్రమే అక్కడ హిందూస్తాన్ అని పిలుస్తున్నారు. కానీ స్థానికులు ఈ గోడ వీడియోలు తీసి పోలీసులకి పంపించారు. దానితో పోలీసులు ఆ కుర్రవాణ్ణి పట్టుకుపోయి మూసేశారు. పాకిస్తాన్ పీనల్ కోడ్ 500 సెక్షన్ క్రింద దేశద్రోహం కేసు పెట్టారు. ఆ యువకుని పేరు సాజ్జాద్‌ఖాన్. మన దేశాన్ని ఒక ఊపు ఊపిన ఇక్బాల్ రాసిన పాట సారే జహాసె అచ్చా హిందూస్తాన్ హామారా విన్నాడు కాబోలు. పాటని మనకి వదలి తను పాకిస్తాన్‌కి వెళ్లిపోయాడు ఇక్బాల్ మియా.. అయినా మనం ఆ పాటని మక్కువగా పాడుతాం. అది వేరే సంగతి!

కొండముచ్చులతో ముచ్చట్లు, ముద్దులు!

హుబ్లీ జిల్లాలోని అల్లాపూర్ శివారు అడవి ప్రాంతంలో ఏణ్ణార్థం వయస్సున్న బాలుడు కొండముచ్చుతో నేస్తం గట్టాడు. కోతి బట్టి తెచ్చి పుట్టము గట్టి చేరి కొండ ముచ్చులేల్ల కొలిచినయట్లు- అన్నాడు వేమనగారు. కాని ఈ పసివాడు అడవి మనిషి కాదు మామ్మూలు మనిషి (మన బాలుడు). వాడి ఆరో నెల నుంచి కొండ ముచ్చులతో ముద్దుముచ్చట్లు - దోబూచి మొదలెట్టాడు. వాణ్ణి ప్రొద్దుటే ఓ పది నల్లమూతి కోతులు సుప్రభాతం పాడి బయటకి లాక్కుపోయి- వాడు పెట్టిన చిరుతిండి బుద్ధిగా తింటూ వాడు ముద్దెట్టినా తోకపట్టిలాగినా నోరిప్పి పళ్లు ఇకిలించి ప్రొటెస్ట్ కూడా చెయ్యవు. అస్సలు కరవవండీ అవీ వాడి ఫ్రెండ్సు.. అంటుంది వాళ్ళమ్మ. అమ్మా నాన్నలతోనే ఉంటాడు వాడు- ఫ్రెండ్సు మాత్రం



మర్కట దండు- రేపు స్కూల్లో వేస్తే వీడిని- ఈ కోతి బృందం ఇస్కూలు గోడలమీదే కాపలా కాస్తాయేమో? జై హనుమాన్!

veeraji.pkm@gmail.com

సింధు నాగరికతలో ప్రేమకథ

30

-పులిగడ్డ విశ్వనాథరావు

మోరీ మిరుమిట్లుగొలిపే సౌందర్యాన్ని, గుణాలనీ చూశాక, హృదయాన్ని చిందులు వేయించే మధుర కంఠాన్ని విన్నాక, ముగ్ధ మనోహరమైన ఆమె నృత్యాన్ని తిలకించాక అక్క ప్రభావితం అవక తప్పదు.

అప్పుడు అక్కకు తన ఎదలోతుల్లో నెలకొన్న కోరికను వెల్లడించి అమ్మా నాన్నలను ఒప్పించ మని వేడుకుంటాడు. తనంటే ఆమెకు వల్లమాలిన అభిమానం. తమ్ముడు మనసు చివుక్కుమంటే సహించలేదు. అమ్మ నాన్నలను కూడా ఆమె తప్పక ఒప్పిస్తుందని అతడి నమ్మకం. అమ్మా నాన్నలు ఆమె మాటను కాదనరు.

మోరీ మాగీర్ అక్కతో హనాడో భవంతిలో తాను చేస్తున్న పని గురించి వివరించి మధ్యాహ్నం పాఠశాలకు వస్తూంటాను అని చెప్పింది.

''ఔను, మాగీర్‌తో అజోడాగారు కూడా ఈ విషయం చెప్పారుట, ఫర్వాలేదు మోరీ. మధ్యాహ్నమేరా. నువ్వు ఇక్కడకు వచ్చి విద్యార్థినులకు నృత్య పాఠాలు నేర్పడం ముఖ్యం అంది మాగీర్ అక్క.

ఆమె రోజూ హనోడా భవంతి వెల్లపని, అలంకరణ పని ఆజమాయిషీతో బాటు కళా సామగ్రి కొనుగోలు కూడా చేస్తూ మధ్యాహ్నం పాఠశాలకు చేరింది. అక్కడి శిష్యురాళ్లకి నృత్యగానం నేర్పుతూంటే ఆమె మనసుకు చాలా హాయిగా ఉండేది. ఆమెను చూసి శిష్యురాళ్ళలో నూతన ఉత్సహం పుట్టుకొచ్చేది. ఆ వాతావరణంలో ఆమెలో పురివిప్పిన కళాచైతన్యం చిందులు వేసేది.

ఆమెలో తేజరిల్లే ఉత్సాహానికి మరో కారణం కాబోయే భర్తతో ప్రేమాలాపన కూడా. ఇంటికి వెళుతూ మాగీర్ ఇంటిలో నేలమాళిగలో వేచి వున్న అజోడాతో ఆమె గడిపే ఘడియలు క్షణాల్లో పరుగుతీసేవి. ప్రేమికులు ఈ సంసారాన్ని మరిచి సుమధుర భవిష్యత్తులో విహరించేవారు.

''ఏవండోయ్, మన పెళ్ళాయ్యాక జోగార్ వెళ్లి ఆ ఊళ్ళో కొన్ని దినాలు గడుపుదాం'' అంది ఆమె కాబోయే భర్తతో.

దానికి ముందు మనం సరయూ నది దీనిలో వున్న గుడిలో మొక్కు తీర్చాలి.

''ఔను చెట్టుకున్న పీలికను తీసి నదిలో పారించాలి కదా! ఆ తర్వాత జోగార్‌కు వెళదాం''.

''తప్పకుండా వెళదాం మహారాణీ! ఐతే మనం మళ్ళా ఏడాదికి ఓసారి ఆ దేవి గుడికి వెళ్లాలి. ఆ తర్వాత ప్రతి రెండేళ్లకి వెళుతుండాలి''.

''ప్రతి రెండేళ్ళకా? ఎందుకని?''


''బిడ్డలు కనవా ఏమిటి?''

''ప్రతి రెండేళ్ళకా? నాకంత ఓపిక లేదు.''

''నాకుందిగా?''

'మీ కొంటె మాటలకేం కానీ, నే వెళ్లి వస్తా''.

''అప్పుడేనా?''



''ఇంటిలో ఎదురుచూస్తూంటారు.'

''ఇంకాసేపు ఉండు మోరీ''

''నాకూ ఉండాలనే ఉంటుంది. రేపు భవంతిలో కలుసుకుంటాం కదా!''

''అదీ కలయికేనా? కాస్త దగ్గరకొస్తే దూరంగా ఉండమంటావు''.

''సెలవు స్వామీ'' అంది నవ్వుతూ.

⁘⁘⁘

ఆ రోజు మధ్యాహ్నం ఓ పరిచారిక హనోడా వద్దకు ఏడుస్తూ వచ్చి ''అయ్యగారూ! నా పెనిమిటిని కాపాడాలి. మా పంచాయతీ అతడికి 50 కొరడా దెబ్బల దండన విధించింది'' అంది.

''మీ ఆయన చేసిన నేరం ఏమిటి?'' అడిగాడు హనోడా.

''పొరుగునున్న రాళ్ళతో కూడిన బంజరు పొలాన్ని తన కండలను కరిగించి బాగు చేసి యవలు పండించాడు. తీరా పండాక పంచాయితీ పంటని కోయించి పంచాయతీ గిడ్డంగికి తరలించింది. ''మరి దాన్ని సాగు చేసే అనుమతి శిస్తు కట్టి పంచాయతీ నుంచి పొందాలి కదా! అది చేసి ఉండడు. దానికి శాస్తి పంట జప్తు, కొరడా దెబ్బలు.

''పంట జప్తు చేశాక దండన ఎందుకు అయ్యగారూ!''

''మన మొహంజోదడోలో నియమాల పాలన పకడ్బందీగా జరుగుతుంది కాబట్టి మన పాలనా వ్యవస్థ అంతా సవ్యంగా ఉంటోంది. వీధులు శుభ్రంగా ఉంటాయి. నేరాలు తక్కువ. అవినీతి లేదు. తీవ్ర శిక్షల వలనే ఇది సాధ్యం అవుతోంది''.

''అయ్యగారూ! నగర పాలనా సంస్థలో తమకు అంత పలుకుబడి ఉంది. ఎవరితోనైనా మా పంచాయతీకి చెప్పించి మా ఆయన దండన తగ్గేలా చూడండి అయ్యగారూ. అమ్మవారు మిమ్మల్ని మీ కుటుంబాన్ని చల్లగా చూస్తుంది''.

''నీకు తెలుసు కదమ్మా! నేనే కాదు, ప్రధాన పూజారి కూడా పరిపాలనా విషయాల్లో కలుగజేసుకోరని. 50 కొరడా దెబ్బలకి బతికే ఉంటాడు. మరీ అయితే తెలివి తప్పుతాడు. ఫర్వాలేదు, 100 కొరడా దెబ్బలకైతే చావడం ఖాయం కాబట్టి నువ్వు క్షమాపణ కోరి కొరడా దెబ్బలు తగ్గించమని అడగొచ్చు.''

ఆమె ఏడుస్తూ వెళ్లిపోయింది.

పంచాయతీ శారీరక శిక్షలే కాక సామాజిక బహిష్కరణ, నిప్పు బహిష్కరణ మొదలగు శిక్షలు విధించేది. సామాజిక బహిష్కరణ అంటే నేరస్త కుటుంబాలతో మాటలతో సహా అన్ని సంబంధాల తెగతెంపు. నిప్పు బహిష్కరణ మరీ తీవ్రమైన శిక్ష.

చెకుముకి రాళ్ళు, ఇతర సాధనాలతో అగ్గి రగల్చడం తక్షణం అయే పనికాదు. రగిల్చినా ప్రతి ఇంటిలో రాత్రింబవళ్ళు నిప్పు మండుతూ ఉంచడం కష్టసాధ్యమే. అందుకోసం పంచాయితీ గ్రామంలో లేక పేటలో ఓ కుటుంబానికి ఆహార ధాన్యాలు, డబ్బులు ఇచ్చి ఎల్లప్పుడు నిప్పు మండుతూ ఉంచే పని అప్పజెప్పేది. ఆ ఇంటి నుండి అంతా నిప్పు తీసుకెళ్ళేవారు ఆ పరిస్థితిలో నిప్పు బహిష్కరణకు గురయే కుటుంబం పడే యాతన మనం ఊహించుకోవచ్చు.

భవంతికి వెల్లవేసే పని పూర్తయింది. మోరీ అజ మాయిషీలో రంగు రంగుల చిక్కని వెల్లలతో భవంతి బయట గోడలు, గదులు, నడవలు, వసారాలు, వాకిళ్ళు, ముంగిళ్ళు వన్నెలీనుతున్నాయి.

గోడలకు కొంత ఎత్తువరకు లేత నీలం వెల్ల పూసి దానిపై వెండి రంగులో చుక్కలు చిత్రించారు. అక్కడక్కడ గోడలమీద రంగవల్లులు, జంతువులు, నావలు, రథాలు, ప్రకృతి దృశ్యాలు చిత్రించారు. పులి, ఉడత, వేటకుక్క, కోతి, నర్తకి, ఖడ్గమృగం, ఏనుగు మొదలగు చిత్రాలు కూడా చిత్రించారు.

- ఇంకాఉంది

నేర్చుకుందాం

శ్రీ కృష్ణ శతకములోని పద్యము




భద్రార్చిత శుభచరణ సు
భద్రాగ్రజ! సర్వలోక పాలన!హరి! శ్రీ
భద్రాధిప ! కేశవ! బల
భద్రానుజ!నన్ను బ్రోవు భవహర ! కృష్ణా!

భావం: కృష్ణా నీ పాదములు శుభప్రదములు. నీవు సమస్త లోకపాలకుడవు. బలరామునకు సుభద్రాదేవికి నీవు తోబుట్టువు. భద్రావతికి భర్తవు. భవబంధ విమోచనుడవు. నన్ను సంరక్షింపుము.

భద్రమవ్వాలని జీవితంలో శ్రీకృష్ణ చరణావిందములను పట్టుకొంటే భద్రాగ్రజుడైన హరి ఇహలోకంలో సుఖాలను ఇచ్చి పరలోకంలో తన సాయుజ్యంలో స్థానమిస్తాడని ఎందరో భక్తుల జీవితాలు మనకు ఆదర్శంగా కనిపిస్తాయి. అస్తవ్యస్తమైన జీవితాన్ని కూడా సరిదిద్దేవాడే భద్రుడైన కృష్ణుడు.

మాటాట : 1507

నిర్వహణ: సుధామ




ఆధారాలు

అడ్డం:
1. అనుకోకుండా
5. కోరిక
7. కసవు
8. మాత
9. నామము
10. మీరు కాదు భవదీయులం
12. పేర్లకుచివర దీనిని తెలిపే నామాలు కొందరు తెలగించుకుంటారు
14. దేవుడి కిధూపం.. అంబికది ప్రసిద్ధం

నిలువు:
2. పిల్లలకు పూరించి పెట్టే తినుబండారం
3. సోదరుడు
4. ఒక నక్షత్రం
6. కొలదిగ, అధికం కాదు
7. ఇక్షువు
10. ఓ రకం బల్ల
11. అహంకారం
13. ప్రభుత్వోద్యోగులు పనులు చేయడానికి కొందరు అడిగేది

మాటాట - 1506 సమాధానం



పంచాంగం | గురువారం 7 డిసెంబర్ 2017

శ్రీ చాంద్రమాన హేమలంబ నామ సం।
దక్షిణాయనం, హేమంత ఋతువు, మార్గశిరమాసం, కృష్ణపక్షం
తిథి: బహుళ చవితి మ.12.41 నక్షత్రం: పుష్యమి రా.1.49
వర్జ్యం: ఉ.10.49 నుండి 12.18 వరకు
దుర్ముహూర్తం: ఉ.10.00 నుండి 10.48 వరకు,
తిరిగి మ.02.48 నుండి 03.36 వరకు
రాహుకాలం: మ.1.30 నుండి 3.00 వరకు



రాశిఫలం

- గౌరీభట్ల దివ్యజ్ఞాన సిద్ధాంతి

- **మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1పా.)**
  కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా వుండును. ఆరోగ్యం గూర్చి శ్రద్ధ వహించాలి. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతారు. నూతన కార్యాలు ప్రారంభించకుండా నుండుట మంచిది.
- **వృషభం (కృత్తిక 2, 3, 4పా., రోహిణి, మృగశిర 1, 2పా.)**
  ముఖ్యమైన వ్యక్తులను కలుస్తారు. భయాందోళనలు దూరమవుతాయి. ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబంలో మనశ్శాంతి లోపిస్తుంది.
- **మిథునం (మృగశిర 3, 4 పా., ఆరుద్ర, పునర్వసు 1, 2, 3పా.)**
  ఉద్యోగ రంగాల్లో స్థానచలన సూచనలున్నవి. ఆర్థిక పరిస్థితిలో మార్పులు వుంటాయి. ఋణప్రయత్నాలు చేస్తారు. ఆత్మీయుల సహకారం లభిస్తుంది.
- **కర్కాటకం (పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష)**
  నూతన వస్తు, ఆభరణాలు పొందుతారు. ఆకస్మిక ధనలాభముంటుంది. విద్యార్థుల ప్రతిభకు తగిన గుర్తింపు లభిస్తుంది. వినోదాల్లో పాల్గొంటారు. చర్చలు, సదస్సులు మిమ్మల్ని ఆకర్షిస్తాయి.
- **సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)**
  ఆకస్మిక ధననష్టం పట్ల జాగ్రత్త అవసరం. కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. స్వల్ప అనారోగ్య బాధలుంటాయి.
- **కన్య (ఉత్తర 2, 3, 4పా., హస్త, చిత్త 1, 2 పా.)**
  లాభదాయకంగా వుంటుంది. తొందరపాటువల్ల ప్రయత్న కార్యాలు చెడిపోతాయి. చెడును కోరేవారికి దూరంగా నుండుట మంచిది.
- **తుల (చిత్త 3, 4పా., స్వాతి, విశాఖ 1, 2, 3పా.)**
  కుటుంబమంతా సంతోషంగానుంటారు. గతంలో వాయిదా వేసిన పనులన్నీ పూర్తిచేసుకుంటారు. సంపూర్ణ ఆరోగ్యమేర్పడుతుంది. స్థిర నివాసముంటుంది. వ్యవసాయ మూలకంగా లాభాలను పొందుతారు.
- **వృశ్చికం (విశాఖ 4 పా., అనూరాధ, జ్యేష్ఠ)**
  విదేశయాన ప్రయత్నం సులభమవుతుంది. కుటుంబ కలహాలకు తావీయరాదు. ధననష్టమేర్పడే అవకాశముంది. పిల్లలతో జాగ్రత్త వహించుట మంచిది. వృత్తి, ఉద్యోగ రంగంలోనివారికి ఆటంకాలెదురవుతాయి.
- **ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.,)**
  ఊహించని కార్యాల్లో పాల్గొనే అవకాశముంటుంది. వృత్తి, ఉద్యోగ రంగాల్లో అభివృద్ధి ఉంటుంది. ఆత్మీయులను కలియుటలో విఫలమవుతారు.
- **మకరం (ఉత్తరాషాఢ 2, 3,4పా., శ్రవణం, ధనిష్ఠ 1, 2పా.)**
  అద్భుతమైన అవకాశాలను పొందుతారు. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేరుతాయి. ముఖ్యమైన శుభవార్తలు వింటారు. ఆత్మీయుల సహాయ సహకారాలు సంపూర్ణంగా లభిస్తాయి.
- **కుంభం (ధనిష్ఠ 3, 4పా., శతభిషం, పూర్వాభాద్ర 1,2, 3పా.)**
  నూతన గృహ కార్యాలపై శ్రద్ధ వహిస్తారు. ఆకస్మిక ధనలాభంతో ఆనందిస్తారు. బంధు, మిత్రులతో కలిసి విందులు, వినోదాల్లో పాల్గొంటారు.
- **మీనం (పూర్వాభాద్ర 4 పా., ఉత్తరాభాద్ర, రేవతి)**
  శుభవార్తలు వింటారు. బంధు, మిత్రులతో కలిసి విందులు, వినోదాల్లో పాల్గొంటారు. ధనలాభాన్ని పొందుతారు. నూతన వస్తు, ఆభరణాలను ఖరీదు చేస్తారు.

మంచిమాట

తత్వశాస్త్రవేత్త

తత్వశాస్త్రములో గాని మనస్తత్వ విషయములోగాని పరిశోధనలలో గాని, ఉద్యమాలలోగాని సంభవించిన మార్పులకన్నింటికి కారణం మహాజనకుడు కపిల మహర్షియే. మహాభారతములో, భాగవతములోనే కాకుండా ఉపనిషత్తులలో కూడా కపిల మహర్షి ప్రశంస ఉన్నది.

మనస్తత్వ శాస్త్రవేత్తలందరిలో కపిలుడు మూలపురుషుడు. ఇతడు గొప్ప మహర్షియే కాదు ఉత్తమ వివేచనాదక్షుడు. ఇతని నుండి భారతీయ తత్వశాస్త్రము ప్రారంభమై దేశ విదేశాలకు ప్రాకింది. భారతదేశం నుండియే పైథాగరస్ మనస్తత్వ శాస్త్రాన్ని నేర్చుకొని గ్రీకులకు నేర్పించాడు. ఆ తర్వాత ప్లేటో కూడా నేర్చుకొని అలెగ్జాండ్రియా, యూరపు దేశాలకు అందజేశాడు.

ఉత్తర భారతదేశంలోని త్రివేణి సంగమం అతి పవిత్రమైనది (గంగా యమునా సరస్వతీ నదులు). సరస్వతీని ఇప్పుడు గంగానదిలో అంతర్భాగమై యున్నది. ఒకప్పుడీ సరస్వతీ నదీ తీరంలో కర్దమ ప్రజాపతి ఆశ్రమం ఉండేది. ఇక్కడనే కపిలుడు జన్మించాడు. కావున కపిలుని జన్మ స్థానం, నివాస స్థానం ఉత్తరప్రదేశ్‌గానే పరిగణించారు. ఇది అంబాలా (హర్యానా) నగరమునకు దగ్గరలోనున్న రేణుకా సదస్సు దరిదాపులలో నున్నది.

బుద్ధునికి పూర్వమే కపిలుడు బౌద్ధమత భావాలను ప్రజలలో వ్యాపింపజేశాడని కొన్ని ఆధారాలు లభించాయి. కపిలుని భావాల సంకలనమే సాంఖ్య దర్శనము. దీనినే సాంఖ్య ప్రవచనముగా వ్యవహరించారు. ఈ ప్రవచనములో 60 విషయాలపై చర్చ ఉన్నందున దీనిని షష్ఠి తంత్రముగా పేర్కొన్నారు. మనస్సు, మనస్సుయొక్క తత్వాన్ని వెదుకుట వలన ఇది దర్శనం అయినది.

సమ్యక్ ఖ్యాతి, సరియైన జ్ఞానము ఇచ్చుటవలన సాంఖ్యం అయినది. అంతేగాకుండా గుణాలు, ప్రకృతి పరిణామములు లెక్కలు తెలుపుటవలన కూడా సాంఖ్యయోగమైనది. మనస్సును, బుద్ధిని నడిపించేది ఆత్మ. ఆత్మ ఎంతో సూక్ష్మమైనది. మనస్సు ఒక మట్టి ముద్దలాంటిది. దీనికి స్వంత ప్రకాశము లేదు. కాని ఆలోచిస్తుంది. ఆ ఆలోచన వెనుక ఏదో ఉంటుంది. ఆ ఏదో అనునదియే పురుషుడు అని కపిలుడు నిర్ధారించాడు. ఆ పురుషుడినే వేదాంతులు ఆత్మ అన్నారు. అంటే మనస్సుకు బుద్ధి కాకుండా ఇంకొకటిగానున్నదానినే ఆత్మ అన్నాడు.

ఈ ఆత్మ అనేది సర్వస్వతంత్రమైనది. ఇది భౌతిక పదార్థము ఎంత మాత్రము కాదు. వాస్తవమునకు ఈ ఆత్మకు సుఖములేదు. దుఃఖము లేదు. సమస్తమైన కార్యకలాపములకు శాశ్వత సాక్షియే ఆత్మ. అనుభవించేవాడు భోక్త, చూచేవాడు ద్రష్ట. పరమార్థతత్వం, ప్రభువు జీవాత్మ అన్నది కపిల మహర్షి తత్వం.

ప్రాణం వున్న జీవులన్నియు మూడు రకాలైన దుఃఖాలకు గురి అగుతుంటాయి. అందువలన తీవ్రమైన బాధలు కలుగుతాయి. అవి- ఒకటి ఆధ్యాత్మిక దుఃఖం, రెండవది భౌతిక దుఃఖం. ఇక మూడవది ఆదిదైవికము. శరీరానికి కష్టము కలిగినపుడు మనస్సు ద్వారా బాధపడడమే ఆధ్యాత్మిక దుఃఖం. ఇతర ప్రాణులవలన, దొంగలవలన కలిగిన దుఃఖము ఆదిభౌతికము. ఇక ప్రకృతివలన అనగా వర్షము శీతోష్ణస్థితి వలన కలుగు బాధలేమో దైవము వలన సంభవించిన దుఃఖము.


ఒక వస్తువునుండి ఇంకొక వస్తువు రూపొందుచున్నదని మొట్టమొదటగా ప్రతిపాదించిన మహావ్యక్తి కపిల మహర్షియే. జీవునిలో వున్న ఆత్మ స్వభావము చేత పవిత్రమైనది. స్వభావం చేత మానవుడు అపవిత్రుడైనచో కొంతసేపు పవిత్రుడైనప్పటికినీ అతడు ఎప్పుడూ అపవిత్రునిగానే ఉండిపోతాడని మహాతత్వవేత్తయైన కపిల మహర్షి ప్రపంచానికి గొప్ప సందేశమిచ్చిన దివ్యజ్ఞాని.

కపిల మహర్షి సూచనలను సిద్ధాంతాలను పాటించి ప్రవర్తించిన వారికి కష్టసుఖములు సమానముగా తోచును. అట్టివారిని ఈతిబాధలు ఏమీ చేయలేవు. నేటి మనస్తత్వ శాస్త్రవేత్తలందరూ కపిల మహర్షి సూత్రాల ఆధారంగానే మనస్తత్వ శాత్రముల పరిశోధనలు చేసి లోకానికి అందించుచున్నారు. వారికి లోకం ఎంతో ఋణపడి ఉంటుంది.

ఇట్లాంటి శాస్త్ర విషయాలు కాని, విజ్ఞాన విషయాలు కాని తెలుసుకోవాలంటే ముందుగా మనకు త్వరగా అర్థమయ్యేటట్టుగా ఉన్న భారత, భాగవతాదులను, రామాయణాదులను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి.

- పెండెం శ్రీధర్

శ్రీ సాయి లీలామృతం



- జంగం శ్రీనివాసులు 837 489 4743

93

బాబా చెప్పిన ఆమాట వినేసరికి కాకాకు భయపట్టుకుంది. పైన చెప్పేటపుడు సాయి కాకాకు విసుగ్గాకూడా కనిపించారు. దాంతో చాలా భయపడ్డారు. ఇంటికి వెళ్లాడు. కాని అతని మనసు బాబా దగ్గర లేకుంటే ఏదైనా ప్రమాదం జరుగుతుంది అని అనిపించసాగింది. అందుకే ఏది నిర్ణయించుకోలేక సతమతమౌతున్నాడు. అపుడు వారింటికి శ్యామా వచ్చాడు. తన బాధను పంచుకోవడానికి వీలు అవుతుంది.

''రా శ్యామారారా కూర్చో'అన్నాడు కాకా

''లేదు తొందరగా పని ఉంది. నేను వెళ్తుంటే బాబా నీవు బొంబాయి వెళ్తున్నావని, నీ జ్వరంగా ఉందని నీకు ధైర్యంగా ఉంటుంది ఈ విబూదిని ధరించమని చెప్పు కాకాతో అని నన్ను పంపించారు. ఇదిగో తీసుకో''అంటూ తొందర పెట్టేశాడు.

కాకా ఏమీ మాట్లాడక ముందే ''బాబా జాగ్రత్తగా వెళ్లి రమ్మని చెప్పారు నిన్ను''అని కూడా చెప్పేసి గబగబా వెళ్లిపోయారు శ్యామా.

చేసేది ఏమీ లేక అంతాబాబానే చూసుకొంటారులే అని మనసు నిశ్చింత చేసుకొని బొంబాయి ప్రయాణమయ్యాడు. అక్కడ బంధువుల ఇంటిలో దిగాడు. వారంతా ఇంతజ్వరం ఉంది కదావైద్యుని దగ్గరకు వెళ్దాం అన్నారు. కానికాకా మాత్రం బాబా ఊది పెట్టుకుంటేచాలన్నారు.



అందుకేనేను ఊది తప్ప ఏమీ పెట్టుకోనుఅనివారికి చెప్పడమేకాదు. చేసి చూపించేవారు.

బాబా దక్షిణ తీసుకోవడంలో కూడా ఎంతో గూడార్థం ఉండేది. ఒక్కొక్కప్పుడు భక్తులు దాన్ని అర్థం చేసుకొనే వారు కాదు. మరొకప్పుడు బాబానేవారికి అర్థం అయ్యేలా చేసేవారు. ఒకసారి శ్యామా వచ్చారు. ''బాబా నేను గురుచరిత్రను చదవాలనుకొంటున్నాను. నాకు అనుమతి నివ్వు''అని అడిగాడు.

'గురు చరిత్ర చదవడానికి నీకు నా అనుమతి ఎందుకు ఊరికినే చదివితే ఏంలాభం వస్తుంది' అన్నారుబాబా.

'గురు చరిత్ర చదివితే జ్ఞానం వస్తుంది కదా బాబా' అన్నాడు శ్యామా.

'కేవలం చదివితే చాలదు శ్యామా. దాన్ని ఆచరించాలి. అపుడే దాని వల్ల జ్ఞానం వస్తుంది 'అన్నాడు బాబా.

అంతలో నానా వచ్చాడు. బాబా 'నానా వచ్చావా నీవు నాకు ఇస్తాను అంటున్నావు కాని ఇవ్వడంలేదు. 'అన్నారు.

'నేను ఏమి ఇస్తానని అన్నానో నాకు గుర్తులేదుబాబా'అన్నాడు నానా.

'అదేమి అట్లా అంటున్నావు. నాకు నీవు పదకొండు రూపాయలు ఇవ్వాలి కదా'అన్నారుబాబా.

'నేను చాలా సార్లు పదకొండు రూపాయలు ఇచ్చాను బాబా' అన్నాడు నానా.

అంతలో సాఠె వచ్చాడు. బాబా 'సాఠె నీవు నాకు పదకొండు రూపాయలు ఎపుడిస్తావు'అన్నారు.

సాఠె 'బాబా నేను ఎపుడో మీకు సమర్పించాను. ఇదిగోండి తీసుకోండి అంటూ సాష్టాంగ నమస్కారం చేశాడు'సాఠె.

బాబా చిరునవ్వు నవ్వాడు.

అక్కడే ఉన్నా శ్యామా 'అదేంటి బాబా నీకు 11రూపాయలు ఇవ్వమంటే సాష్టాంగ నమస్కారం చేశాడు. నీవు నవ్వుతున్నావు. నేను నిజంగా 11 రూపాయలు ఇస్తే నన్ను మళ్లీమళ్లీ అడుగుతున్నావు'అన్నాడు.

అపుడు సాఠె 'శ్యామా! నీకు బాబా ఏం చెపుతున్నారో అర్థం చేసుకో. నీవు నా సహనం, కర్మేంద్రియాలు ఐదూ, జ్ఞానేంద్రియాలు ఐదు ఈ మూడింటిని కలసి పదకొండు రూపాయలను అని బాబా అంటున్నారు.'అన్నాడు.

బాబా ''నిజం శ్యామా నీవే తెలుసుకొంటే ఏం లాభం లేదు. ఆచరిస్తే దాని ఫలితం ఉంటుంది'' అది తెలుసుకొన్నవాడే నిజమైన జ్ఞాని.

దీక్షిత్ ఒకసారి ఓ వేదాంత గ్రంథము చదువుతున్నాడు. అందులో బ్రహ్మ సత్యమని, కనిపించే జగత్తు అసత్యము అని ఉంది. కనిపిస్తుంటే అది అసత్యమంటారు. కనిపించని దైవాన్ని సత్యమని అంటారు ఇది నేను ఏలా భావించాలి అని మనసులో అనుకొన్నాడు. అపుడు శ్యామా బాబా దగ్గర నుంచి వచ్చి 'దీక్షిత్ బాబా నిన్ను వందరూపాయలు ఇవ్వమని అడిగారు'అని చెప్పాడు. అంతే దీక్షిత్ మనసులోజ్ఞానోదయం అయింది . ఇపుడు అర్థం అయింది. జగత్తు బ్రహ్మ అంతా ఒక్కటే నని బాబా చెప్తున్నాడు. మనమే రెండువిధాలుగా చూస్తున్నాం కాని ఉన్నది మాత్రం ఒకటే.

-ఇంకాఉంది

రచనలు పంపవలసిన చిరునామా: **ఎడిటర్,** ఆంధ్రభూమి దినపత్రిక,
36, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-500 003

ఫోకస్
11
ఆంధ్రభూమి
గురువారం
7 డిసెంబర్
2017

మహిళా భాగస్వామ్యం

ఏపీ ఎప్పుడూ ముందంజే



మహిళా సాధికారతను సాధించడంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి ఆంధ్రప్రదేశ్ ఎప్పుడూ ముందంజలోనే ఉంది. దివంగత నందమూరి తారక రామారావు హయాంలో దేశంలోనే తొలిసారిగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్, మహిళలకు ఆస్తిలో హక్కు, ప్రత్యేక వర్శిటీ ఏర్పాటు చేశారు. చంద్రబాబు హయాంలో స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లను 50 శాతానికి పెంచారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన డ్వాక్రా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది. రికార్డు స్థాయిలో 9 లక్షల గ్రూపులు ఏర్పాటు కావడమే కాకుండా రుణమాఫీ కూడా జరిగింది. ప్రస్తుతం డ్వాక్రా మహిళలు వారి కాళ్లపై వారు ఆధారపడటమే కాకుండా కుటుంబాన్ని కూడా పోషించే స్థాయిలో వ్యాపారాలు చేసుకునేలా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సాహం కల్పిస్తున్నారు. తాజాగా జరిగిన ఉమెన్ పార్లమెంట్ అనంతరం ప్రకటించిన అమరావతి డిక్లరేషన్ మహిళల్లో ఆత్మస్థైర్యాన్ని నింపింది. జీవనోపాధికై ఉభయ గోదావరి జిల్లాలు, కడప జిల్లాల నుంచి మహిళలు ఎందరో వెలస వెళుతున్నారు. మొత్తంమీద ఆంధ్ర ప్రదేశ్‌లో మహిళలకు ఆర్థిక స్వావలంబన ఏర్పడింది.

- పంచుమర్తి అనూరాధ
చైర్‌పర్సన్, మహిళా సహకార ఆర్థిక సంస్థ, ఆంధ్రప్రదేశ్

సమాజ సమగ్ర పురోగతిని కాంక్షించే వారంతా కోరుకునేది ఒక్కటే, అన్ని రంగాల్లో మహిళలు పూర్తిస్థాయిలో భాగస్వామ్యం కావాలి. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచ ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సు తుది సందేశం కూడా అదే. సాధికారత సాధించాలంటే మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా కూడా ఎదగాల్సి ఉంటుంది. మరీ ముఖ్యంగా విద్యావ రంగా ఎదిగినపుడు వారు మిగిలిన అన్ని రంగాల్లో కూడా రాణించగలుగుతారు. మహిళల సమస్యలు, వాటి పరిష్కారాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దశాబ్దాలుగా ఎనలేని కృషి చేయడంతోపాటు వారి రక్షణకు అనేక చట్టాలు తీసుకువచ్చాయి. ఆధునిక సమాజంలో పురుషులతో సమానంగా నిర్ణయాత్మక స్థితిలో మహిళలు ఎదుగుతున్న తరుణంలో పురుషులతో పాటు సమానమైన గౌరవాన్ని, స్థితిని పొందాల్సి ఉంటుంది. అపుడే వారికి సమానస్థితి సాధ్యమపుతుంది. భారతదేశం మొదటి నుండీ స్త్రీని ఆదిశక్తిగా, అపరశక్తిగా గౌరవిస్తూనే ఉంది. వేదకాలం తర్వాత మహిళల స్థితి, హోదా, గౌరవం తగ్గుతూ వచ్చాయి. అనేక ఆంక్షలు వారిని తక్కువ స్థాయికి నెట్టేశాయి. సతీసహగమనం, బాల్య వివాహాలు వంటి సాంఘిక దురాచారాలు సైతం వారి పట్ల వివక్షకు కారణమయ్యాయి. మహిళలకు రానురాను కనీస మానవ హక్కులను దూరం చేశారు. ప్రాథమిక హక్కులైన విద్య, ఆర్థిక స్వాతంత్ర్యం, సమాన హోదా నిరాకరిస్తూ వచ్చారు. మహిళలపై సమాజ వైఖరి కూడా వివక్షతో కూడుకోవడం, గృహ హింస, మానసిక-లైంగిక హింసలు , భౌతిక హింస పెరగడం, నాలుగు గోడలకే చాలామంది మహిళలను పరిమితం చేయడం, నిర్ణయాల్లో వారికి ప్రాధాన్యత లేకపోవడంతో స్త్రీ శక్తి ద్వితీయశ్రేణికి చేరింది. మరోపక్క వారికి సరైన పౌష్టికాహారం అందకపోవడం, ఆరోగ్యంపై అవగాహన లేకపోవడం మరింత వేదనకు కారణమైంది. రాజ్యాంగంలో స్త్రీల రక్షణకు అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. అధికరణం -14 ప్రకారం చట్టం ముందు అందరూ సమానులే, అధికరణం 16-1లో లింగబేధం ఆధారంగా ఎవరినీ వివక్షకు గురి చేయకూడదు, 16-3లో రాజ్యం మహిళలకు ప్రత్యేక సదుపాయాలు కల్పించవచ్చు. 39-ఎలో మహిళలకు పురుషులతో సమానంగా ఉపాధి కల్పించాలి. అధికరణం 42లో పనిచేసే ప్రదేశాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి. అధికరణం-46 ప్రకారం సామాజిక న్యాయం, 47 నుండి పోషకాహార భద్రత, 51-ఇ నుండి వివక్ష నిరోధం, 243డి నుండి పంచాయతీ ఎన్నికల్లో మూడో వంతు సీట్ల కేటాయింపు, 243-డి(4) ద్వారా చైర్మన్ పోస్టుల్లో మూడో వంతు కేటాయింపు, అలాగే మున్సిపాల్టీ సీట్లలో కేటాయింపు, చైర్మన్ ఇతర పదవుల్లో మూడో వంతు సీట్ల కేటాయింపునకు కూడా రాజ్యాంగ రక్షణ ఉంది. వీటితోపాటు జాతీయ మహిళా విధానం, సాంఘిక సాధికారత సహా అనేక పథకాలను సైతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్నాయి. అయినా పరిస్థితులు మెరుగుపడటం లేదు. ఈ క్రమంలోనే కొంతమంది ప్రముఖుల అభిప్రాయాలే ఈ వారం ఫోకస్.

వినూత్న కార్యక్రమాలు

కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ మహిళలకోసం ప్రత్యేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా సాధికారతకోసం ఎనలేని కృషి చేస్తున్నారు. దేశంలోనే తొలిసారిగా పొదుపు గ్రూపులను ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక బలోపేతానికి శ్రీకారం చుట్టిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. ప్రస్తుతం ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల పట్ల మహిళలకు పూర్తి అవగాహన కల్పించి, అవి వారికి ఉపయోగపడేలా చేసేందుకు వినూత్న కార్యక్రమాలు రూపొందిస్తున్నారు. ప్రతి 35 ఇళ్లకు ఒక మహిళను ఎంపిక చేసి ఆమెకు శిక్షణనివ్వడం ద్వారా మహిళలకు ఉద్దేశించిన ప్రభుత్వ కార్యక్రమాలపై స్థానిక మహిళల్లో అవగాహన పెంచే చర్యలు తీసుకుంటున్నాం. నెల్లూరు నగరంలో ఒక పొదుపు మహిళా బ్యాంక్ నుండి రూ.50లక్షల మేర రుణం తీసుకొని ఒక పెద్ద రెస్టారెంట్ ఏర్పాటు చేయడమే రాష్ట్ర ప్రభుత్వం పొదుపు మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యతను తెలియచేస్తోంది. అయితే మహిళలు ఉన్నత స్థితికి చేరుకునేందుకు, ఆర్థిక, సామాజిక ప్రగతి సాధించేందుకు విద్య అవసరమనే విషయాన్ని గుర్తించి విద్యావంతులుగా మారాల్సిన అవసరం ఉంది. ఇటీవల అమరావతిలో జరిగిన మహిళా పార్లమెంటేరియన్ల సదస్సులో చేసిన తీర్మానాలు అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లతో పాటు సదస్సులో మరో 10 ముఖ్యమైన తీర్మానాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ తీర్మానాలను పరిగణనలోకి తీసుకోవాలి. ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలు కుటుంబాల బాధ్యతలను నిర్వర్తించడంతోపాటు అన్ని రంగాల్లోనూ రాణించినపుడే ఆ రాష్ట్ర ప్రగతి పుంజుకుంటుందని ఎన్నో సందర్భాల్లో పేర్కొనడమే కాకుండా ఆ దిశగా మహిళా సాధికారత సాధించేందుకు రూపొందిస్తున్న పథకాల వలన రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ మహిళలు మరోసారి దేశానికే మార్గదర్శకంగా మారుతారనేది స్పష్టం.



- తాళ్లపాక అనూరాధ, టీడీపీ ఏపీ ఉపాధ్యక్షురాలు

అరచేతిలో స్వర్గం



మహిళా సాధికారిత, అభివృద్ధి. ఇవన్నీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్న అందమైన అబద్ధాలు మాత్రమే. ఆకాశంలో సగమైన మహిళా లోకానికి అరచేతిలో స్వర్గం చూపిస్తూ ప్రభుత్వాలు పబ్బం గడుపుకొంటున్నాయి. మహిళలు సాధికారిత సాధించి, అభివృద్ధి పథంలో నడవాలంటే చట్టసభల్లో వారికి సముచిత స్థానం ఉండాలి. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు దశాబ్దాలుగా పార్లమెంట్‌లో మూలుగుతోంది. పార్లమెంటుకు 180 మంది మహిళలు ఎన్నికైతే వారి అభ్యున్నతికి ఎటువంటి చట్టాలు తీసుకురావాలి, మహిళల రక్షణకు ఏమేం చర్యలు చేపట్టాలి వంటి అంశాలపై గళమెత్తేందుకు వీలవుతుంది. మహిళలపై అత్యాచారాలను అణచివేయాలన్న లక్ష్యంతో 2012లో నిర్భయ చట్టాన్ని రూపొందించారు. చట్టం ఏర్పాటుచేసిన తొలి నాళ్లలో రూ.100 కోట్ల నిధులు అప్పటి కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. నాటినుంచి నేటి వరకూ నిర్భయ చట్టంలో బాధితులను ఆదుకునేందుకు కనీసం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదంటే మహిళల పట్ల ఈ ప్రభుత్వాలకు ఉన్న చిత్తశుద్ధి విశదమవుతోంది. ప్రధాని మోదీ గొప్పగా ప్రకటించుకున్న 'బేటీ బచావ్', 'బేటీ పడావ్' వంటి పథకానికి నిధులు లేని పరిస్థితులున్నాయి. ఇక రాష్ట్రాల్లోనూ మహిళా సాధికారిత, అభివృద్ధిలో చెప్పుకునే పురోగతి ఏమీ లేదు. మహిళలకు పెద్దపీట వేస్తున్నామంటూ గొప్పలు చెప్పుకుంటున్న తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత నేషనల్ క్రైం బ్యూరో రికార్డుల ప్రకారం మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యల్లో రాష్ట్రం రికార్డులు సృష్టిస్తోంది. అమ్మాయిల కిడ్నాప్‌లలో అగ్రస్థానం, అమ్మాయిల అక్రమ రవాణాలో రెండో స్థానం, అత్యాచారాల్లో 12వ స్థానం సాధించి రాష్ట్రం తన ఘనతను చాటుకుంటోంది. గృహహింస, వరకట్న కేసుల్లో నిందితులు తప్పించుకునేలా చట్టాలను సవరిస్తున్నారు. అత్యాచారం, హత్య తదితర కేసుల్లో కూడా మహిళలకు న్యాయం జరిగేలా చట్టాలను పటిష్ట పరిచే చర్యలు శూన్యం. స్త్రీని ఆటవస్తువుగా, వ్యాపార వస్తువుగా చూసే సంప్రదాయానికి రాష్ట్ర ప్రభుత్వం కొత్త నిర్వచనం చెబుతోంది. అందాల పోటీల నిర్వహణ, నైట్‌క్లబ్‌లు లేకపోవడంవల్ల రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయి కంపెనీలు రావట్లేదంటూ ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ప్రకటించడం చూస్తే భారతీయ మహిళల సంప్రదాయాలకు మనం ఇస్తున్న విలువ ఏమిటో అర్థం అవుతుంది. ఇక శారీరక శ్రమను నమ్ముకుని జీవించే మహిళకు కనీసం రక్షణ లేని పరిస్థితులు నెలకొన్నాయి. అంగన్‌వాడీ, ఆశావర్కర్లకు కనీస వేతనాల్లేవు. శ్రమ దోపిడీకి పూర్తి నిర్వచనంగా మహిళను పేర్కొనే పరిస్థితి ఉంది. ప్రైవేటు సంస్థలు, వ్యక్తులకు ఎర్రతివాచీ పరిచే ప్రభుత్వాలు మహిళల రక్షణ, భద్రతకు కఠిన చట్టాలు తీసుకురావాలి, ఉన్న చట్టాలకు మరింత పదును పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- బలివాడ ప్రభావతి
ఐద్వా ఏపీ అధ్యక్షురాలు

తెలంగాణలో ముందడుగు



మహిళా సాధికారిత విషయంలో తెలంగాణ ప్రభుత్వం వేగంగా ముందడుగు వేస్తోంది. ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళాభివృద్ధిని కాంక్షిస్తు అమలుచేస్తున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ విధానాల ఫలితంగా అన్ని రంగాల్లో సాధికారికత దిశగా పురోగమిస్తున్నారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఉపాధి కల్పన కార్యక్రమాలను అమలుచేస్తూనే టిఎస్ ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు ముందుకువచ్చే మహిళలకు సబ్సిడీలు కల్పిస్తు ప్రోత్సహిస్తుంది. మహిళా ఇండస్ట్రీయల్ పార్కులను రూపకల్పన చేసింది. కుటీర, చిన్నతరహా పరిశ్రమలు, ఉపాధి కల్పన చర్యలతో మహిళార్థికాభివృద్ధికి కెసిఆర్ ప్రభుత్వం కృషి చేస్తుంది. ఇటీవల పారిశ్రామికరంగంలో మహిళాభ్యున్నతి లక్ష్యంగా హైదరాబాద్‌లో జిఈఎస్ సదస్సును విజయవంతంగా నిర్వహించింది. రాజకీయంగా మహిళా సాధికారికత, మహిళాభివృద్ధి దిశగా సీఎం కెసిఆర్ ప్రభుత్వం దేశంలోనే అతికొద్ది రాష్ట్రాల బాటలో స్థానిక సంస్థల్లో 50శాతం రిజర్వేషన్లు అమలు చేస్తు పరిపాలనలో మహిళాను సగభాగం చేయడంతో పాటు ఇతర రాష్ట్రాల్లో లేని రీతిలో నామినేటెడ్ పదవుల్లోనూ రిజర్వేషన్లను అమలు చేశారు. చట్టాల రూపకల్పనలో మహిళా ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసే క్రమంలో రెవెన్యూ రికార్డు శుద్ధీకరణ, పంచాయితీరాజ్ నూతన చట్ట రూపకల్పన, ఎస్సీ, ఎస్టీ పథకాల సమీక్షలో తనతో పాటు డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి సహా ఇతర మహిళా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీలను కెసిఆర్ భాగస్వామ్యం చేశారు. చట్టసభల్లో 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతినిస్తున్నాం. సామాజికంగా మహిళాభ్యున్నతికి సైతం తెలంగాణ ప్రభుత్వం ఆడపిల్ల పుట్టిన పుటి నుండి కెసిఆర్ కిట్ పథకం మొదలుకుని ఆరోగ్యలక్ష్మి, బాలికల గురుకుల పాఠశాలల, కళాశాల ఏర్పాటు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలతో బాసటనిస్తుంది. మిషన్ భగీరథతో ఇంటింటికి మంచినీటి నల్లాతో మహిళలకు ఇక్కట్లను దూరం చేస్తుంది. ఒంటరి మహిళలకు పింఛన్ వసతి అమలవుతుంది.

- గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ విప్

టీఆర్ఎస్ పాలనలో అర్థమే మారిపోయింది



పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో మహిళా సాధికారత అర్థమే మారిపోయింది. టీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల పట్ల చిన్న చూపు చూస్తూ వారిని విస్మరించింది. గతంలో తెలుగుదేశం, కాంగ్రెస్ ప్రభుత్వాలు మహిళల ఆర్థిక స్వావలంబనకోసం డ్వాక్రాలతోపాటు అనేక కార్యక్రమాలతో కొంత పురోగతి సాధించాయి. ప్రతిభా భారతి వంటి వారిని ఎస్టీఆర్ స్పీకర్‌గా చేయడంతోపాటు స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించారు. కానీ ప్రస్తుత ప్రభుత్వంలో ఒక మహిళా మంత్రి కూడా లేకుండానే మహిళల గురించి మాట్లాడే నేతలు అధికమయ్యారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచ పారిశ్రామిక వేత్తల సదస్సులో వేదికపై ఒక్క మహిళకు కూడా రాష్ట్రంనుంచి చోటు దక్కలేదు. దీనిపై కొందరు మీడియా ప్రతినిధులు అడిగితే సామర్థ్యం ఉన్న మహిళా నేతలు లేరని కేటీఆర్ చెప్పినట్లు వార్తలు కూడా వచ్చాయి. మహిళా సమస్యలు చెప్పుకునేందుకు ప్రభుత్వంలో మహిళా నేతలే లేకపోగా, మహిళలను కించపరచేలా మాట్లాడే మంత్రులే మహిళల గురించి ఏదో చేస్తున్నామని చెబుతుండటం బాధ కలిగిస్తోంది. మహిళలపై లైంగిక వేధింపులు జరుగుతున్నా చర్యలు లేవు. కేవలం స్వప్రయోజనాలకోసం కేసీఆర్ తన కూతురు కవితను ముందుపెడుతూ కాలం గడుపుతున్నారు. మూడున్నరేళ్ళ టీఆర్ఎస్ పాలనలో మహిళా సాధికారత అంశమే మరుగున పడిపోయింది. మహిళలను చులకనగా చూసే నేతలే మహిళా సాధికారత సాధిస్తున్నామంటూ గొప్పలు చెబుతున్నారు కానీ కనీస గుర్తింపు ఇవ్వడం లేదు. కనీసం వారి ఎదుగుదలకు అవసరమైన అవకాశాలను కూడా ఇవ్వకపోవడం దారుణం. మహిళా ఆర్థిక పరిస్థితి, మహిళల సమస్యలపై ఇటీవల జరిగిన ప్రపంచ సదస్సులో కేటీఆర్ అనుసంధానకర్తగా వ్యవహరించడం మహిళలపట్ల టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియచేస్తోంది.

- మద్దినేని బేబీ స్వర్ణకుమారి
టీడీపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు

ప్రచారం జరగాలి



మహిళా సాధికారతకోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు, కార్యక్రమాలు చేపట్టింది. ఇవి ఇప్పటికే సత్ఫలితాలు ఇస్తున్నాయి. అయితే ఎలాంటి చదువురాని మహిళలు, గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు కూడా ప్రభుత్వం కల్పించిన అవకాశాలను ఉపయోగించుకునేందుకు విస్తృతంగా ప్రచారం జరగాలి. ఇందుకోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలి. స్వయం సహాయ సంఘాలకు (ఎస్‌హెచ్‌జి) ప్రభుత్వం ఇస్తున్న చేయూత దేశంలో ఏ ఇతర రాష్ట్రాల్లోనూ లభించడం లేదంటే అతిశయోక్తి కాదు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు మహిళల్లో ఆత్మస్థైర్యాన్ని, ఆర్థిక బలాన్ని చేకూర్చడమే కాకుండా, పేదకుటుంబాలకు ఒక వరంలా మారింది. విద్య, ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్లతో సమాజంలో ఊహలకు అతీతంగా మార్పులు వచ్చాయి. స్థానిక సంస్థల పరిపాలనలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉంది. ప్రధానంగా దళితులు, గిరిజన తెగలకు చెందిన మహిళలు గ్రామపంచాయితీ సభ్యులుగా, సర్పంచ్‌లుగా, ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలుగా, మండలాధ్యక్షులుగా, జిల్లాపరిషత్ చైర్మన్లు, మున్సిపాలిటీ, కార్పొరేషన్ల చైర్‌పర్సన్లుగా ఎన్నికై పాలన కొనసాగిస్తున్నారు. చట్టసభల్లో కూడా మహిళా సభ్యులకు సముచిత ప్రాధాన్యత లభిస్తోంది. మహిళా బిల్లును పార్లమెంట్ ఆమోదిస్తే భవిష్యత్తు మహిళలదే అవుతుంది. ఆకాశమే హద్దుగా మహిళలకు అవకాశాలు ఉండాలని నాలాంటి వాళ్లు పోరాటం చేస్తున్నాం. సామాజిక పరంగా, శారీరకపరంగా మహిళలకు కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ, అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నాం. కొన్ని ప్రాంతాల్లో, కొన్ని కుటుంబాల్లో కుటుంబ సభ్యుల నుండే మహిళలకు సహకారం అందడం లేదు. అందుకే ప్రతికుటుంబంలో కూడా మగ, ఆడ అన్న తేడాలేకుండా అందరికీ సమాన అవకాశాలు ఉండేలా చూడాల్సిన అవసరం ఉంది. ఎంబిఎస్ లాంటి సంస్థలు మహిళల హక్కుల కోసం, ఆర్థికంగా లబ్ధి చేకూరేందుకు చక్కని ప్రయత్నాలు చేస్తున్నాయి. సమాజంలో అన్ని సంఘాలు, సంస్థలు కూడా మహిళలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. చిన్న, చిన్న వ్యాపారాలు, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు మహిళలకు చేయూత ఇవ్వడం వల్ల కుటుంబాల ఆర్థిక పరిస్థితిలో మాకు భాగస్వామ్యం లభించినట్లవుతుంది. 'కృషి ఉంటే మనుషులు రుషులవుతారు, మహా పురుషులవుతారు' అన్న సూక్తిని మహిళలు ఆదర్శంగా తీసుకోవాలి. అభివృద్ధిలో ముందుకు సాగేందుకు మహిళలకు మహిళలే చేయూత ఇస్తూ, మార్గదర్శకులుగా నిలవాల్సి ఉంది.

- పి. గిరిజ
ఇంటీరియర్ డిజైనర్, మెంబర్ మనబ్రాహ్మణ సమాజం

చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలి



దేశ జనాభాలో సగభాగం మహిళలు ఉన్నప్పటికీ మహిళలు ఇంకను అన్ని రంగాల్లో వెనుకబడే ఉన్నారు. మహిళలు సాధికారత సాధించేందుకు ప్రభుత్వం ఇస్తున్న తోడ్పాటును అందుకునేందుకు అవకాశాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఈ పరిస్థితిని అధిగమించాలంటే చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాల్సిన అవసరం ఉంది. ఈ బిల్లు పార్లమెంట్‌లో పెండింగ్‌లో ఉన్న విషయం విదితమే. ఈ బిల్లును చట్టం కింద తీసుకువస్తే ఎక్కువమంది మహిళలు రాజకీయాల్లో అడుగుపెట్టే అవకాశం కలుగుతుంది. తద్వారా మహిళలకు మరింత ప్రోత్సాహం, అవకాశాలు పెరుగుతాయి. కాగా, రాష్ట్రంలో మహిళా సాధికారతకోసం తెలుగుదేశం ప్రభుత్వం ఆనాటినుంచి నేటివరకు తోడ్పాటునందించింది. అప్పటి ముఖ్యమంత్రి దివంగత ఎన్‌టి రామారావు చేసిన చట్టం వల్ల తల్లిదండ్రుల ఆస్తిలో మగపిల్లలతో సమానంగా ఆడపిల్లలకు ఆస్తిని కట్టబెట్టాలని చట్టం చేశారు. దీనివల్ల మహిళలకు భరోసా వచ్చింది. నేడు ఆడపిల్లలు హైస్కూల్ స్థాయిలోనే చదువు మానేయకుండా ఉండేందుకు తెలుగుదేశం ప్రభుత్వం విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేస్తోంది. మహిళా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా బాలికల విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారు. ఆడపిల్లలకు ఉచిత విద్య, ఆడపిల్లలు పిజి వరకు చదువుకోడానికి, విదేశీ విద్యను అభ్యసించేందుకు రూ.10 లక్షలు వరకు రుణ సౌకర్యం కల్పిస్తున్నారు. గిరిజనులు, ముస్లిం తరగతికి చెందిన ఆడపిల్లలు వివాహం చేసుకునేందుకు ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తోంది. మరోపక్క డ్వాక్రా మహిళలకు పెట్టుబడి నిధి కింద రాష్ట్రంలో 90 లక్షలు మంది మహిళలకు ఒకొక్కరికి రూ.10వేలు చొప్పున ప్రభుత్వం అందజేసింది. ఈ విధంగా సమాజంలో మహిళలు సాధికారత సాధించేందుకు అన్ని విధాల ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తోంది.

- మీసాల గీత
ఏపీ శాసనసభ స్త్రీ శిశు సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్

పార్లమెంటులో మహిళా బిల్లును ఆమోదించాలి



మహిళలకు చట్టసభల్లో సరైన గౌరవం లభించడానికి కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో మహిళ సాధికారిత బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలి. గత ప్రభుత్వాలు మహిళా బిల్లుపై సరియైన దృష్టి సారించకపోగా స్త్రీల డిమాండ్‌ను గొంతెమ్మ కోరిగా మార్చివేశాయి. కేవలం స్థానిక సంస్థల్లో మాత్రమే మహిళలకు సగభాగం ఎన్నుకునే అవకాశం ఉన్నా, అసెంబ్లీ, పార్లమెంటులో కూడా 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే రాజకీయపరంగా స్త్రీలు ఎదిగేందుకు దోహదపడుతుంది. తెలంగాణలో సిఎం కేసీఆర్ మహిళలకు అన్ని రంగాల్లో గుర్తింపునిస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తున్నారు. ప్రధానంగా అమ్మ ఒడి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సుఖ ప్రసవాలు, కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ తదితర కార్యక్రమాలను చేపడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై మహిళలకు అపారమైన నమ్మకం ఏర్పడింది. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ వైద్యానికి మొగ్గుచూపిస్తున్నారు. 119 అసెంబ్లీ స్థానాలకుగాను దామాషా ప్రకారంగా మహిళా మంత్రులను నియమించుకోలేకపోయాం. అయినప్పటికీ పద్మా దేవేందర్‌రెడ్డిని కీలకమైన ఉప సభాపతి బాధ్యతను అప్పగించిన కేసీఆర్ మహిళలను గౌరవించారు. పార్లమెంటులో మహిళా సాధికారిత బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలి. అప్పుడే మహిళలు హక్కులను సాధించుకుంటారు.

- చింతా ప్రభాకర్
సంగారెడ్డి ఎమ్మెల్యే

సంఘటిత శక్తితోనే సాధికారత

స్వయంకృషితో పారిశ్రామిక, ఆర్థిక, వైద్య, సామాజిక తదితర రంగాల్లో మహిళలు ఎదగాలి. ఎవరో వస్తారు.. ఏదో చేస్తారనే ఆలోచనలకు స్వస్తి చెప్పాలి. మహిళా సాధికారత అనేది ఒకళ్లు ఇస్తే వచ్చేది కాదు. కాని మహిళలు స్వయంకృషితో ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు అవసరమైన వేదికను, అవకాశాలను ప్రభుత్వాలు కల్పించాలి. అప్పుడే త్వరితగతిన మహిళలు ఉన్నత లక్ష్యాలను సాధిస్తారు. ఫిక్కీ వుమెన్ సంస్థ మహిళలకు ఉద్యోగాలను కల్పించడంలో, మహిళా వ్యాపారవేత్తలను ప్రోత్సహించడంలో బాగా కృషి చేస్తోంది. మహిళల్లో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్న ఆకాంక్ష ఉంటే తప్పనిసరిగా సరైన శిక్షణ ఫిక్కీ ఇస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాగా సహకరిస్తున్నాయి. మహిళా సాధికారత అనేది సుదీర్ఘ ప్రయాణం. అనేక కార్యక్రమాలు ఆ లక్ష్యసాధనకు ఉన్నాయి. వీటిని వేగవంతం చేయాలి. సాధికారం పొందడానికి ఈ ప్రయాణపు వేగాన్ని పెంచాలి. మహిళల పాత్రను సమాజం ఎటూ గుర్తిస్తుంది. సైన్స్ లేదా నాయకత్వమైనా, వ్యాపారమైనా, వైద్యం అయినా, కొత్త పరిశ్రమలు స్థాపించాలన్న ఆకాంక్ష ఉన్నా, పరిపూర్ణత సాధించే శక్తి మహిళలకు ఉంది. మనలో ఉన్న శక్తిని కనుగొని దానిని బయటకు తీయాలి. దార్శనికత, అభిరుచి ఉండాలి. అప్పుడు ఈ ప్రపంచాన్ని మనకు అనుకూలంగా మార్చుకోవచ్చు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మహిళల నిజమైన జీవితాలు, సాహస ఘట్టాలను చదవాలి. దీనివల్ల మనలో ఉన్న పిరికితనం పోతుంది. స్పష్టమైన ప్రణాళిక ఉండాలి. ముందుగా మన కేమికావాలో నిర్దేశించుకోవాలి. ఆ దారిలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తగిన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. ప్రతి మహిళ సాటి మహిళకు తోడ్పాటు అందించాలి. మహిళలు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వం మంచి అవకాశాలు కల్పించాలి. మహిళా సాధికారత ఉంటే ఆ సమాజం, దేశం అద్భుతమైన ప్రగతిని సాధిస్తుంది.



- డాక్టర్ సంగీతా రెడ్డి
జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్, అపోలో హాస్పిటల్స్

మహిళా మంత్రి ఒక్కరూ లేరు..

మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా స్థానం కల్పించకుండా తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు మహిళల సాధికారిత ఎలా సాధిస్తారు? మా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రివర్గంలో ఆరుగురు మహిళలకు స్థానం ఉండగా, అందులో ఐదుగురు తెలంగాణకు చెందినవారేనన్న విషయాన్ని మరచిపోరాదు. నేను, సబితా ఇంద్రారెడ్డి, డికె అరుణ, సునీతా లక్ష్మారెడ్డి, కొండా సురేఖ. కాగా ఆంధ్ర ప్రాంతం నుంచి గల్లా అరుణ ఒక్కరే ఉన్నారు. ఇక మహిళా సాధికారతకోసం, మహిళల అభివృద్ధికోసం అనేక పథకాలు చేపట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నదే తప్ప, ఆచరణలో ఏమాత్రం కనిపించడం లేదు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కుమార్తె, సలహాదారు ఇవాంక ట్రంప్ లాంటి ఒకరిద్దరికోసం హైటెక్స్‌లో జిఇ సదస్సు నిర్వహించగానే సరిపోతుందా? అభివృద్ధి జరిగిపోతుందా? రాష్ట్ర ప్రభుత్వానికి మహిళా సాధికారత పట్ల చిత్తశుద్ధి ఉంటే గ్రామీణ ప్ర

ఆంధ్రభూమి
చిత్ర
గురువారం, 7 డిసెంబర్, 2017
12



సైరా ప్రారంభం



అటు అభిమానులు ఇటు తెలుగు సినీ పరిశ్రమ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటించనున్న 151వ చిత్రం 'సైరా నరసింహారెడ్డి' బుధవారం అధికారికంగా సెట్స్‌కు వెళ్లింది. హైదరాబాద్‌లోనే నేటినుంచి డిసెంబర్ 22 వరకూ సినిమా కోసం ప్రత్యేకంగా నిర్మించిన సెట్స్‌లో ఏకధాటిగా షూటింగ్ జరగనుంది. ఈ క్రేజీ చిత్రాన్ని స్టైలిష్ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. రత్నవేలు సినిమాటోగ్రఫి అందిస్తున్నారు. ఈ హిస్టారికల్ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ కొణిదెల ప్రొడక్షన్స్ కంపెనీపై నిర్మిస్తున్నారు.



అమ్మో..అలాగా!

బాలకృష్ణతో రెండు చిత్రాల్లో నటించిన రాధికా ఆప్టే ఆ తర్వాత బాలీవుడ్‌కు వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. 'కబాలి' చిత్రంతో జోడీ కట్టిన ఎటువంటి అవకాశాలు రాలేదు. సినిమా విజయాల కన్నా వివాదాస్పద కామెంట్స్‌తోనే ఈ అమ్మడు పాపులర్ ఆయింది. మీడియాలో హల్‌చల్ కోసం సంచలన వ్యాఖ్యలు చేసిందో లేక లైంగిక వేధింపులు నిజంగానే ఎదుర్కొందో తెలియదుగానీ, మొత్తానికి ఆ వ్యాఖ్యలతోనే రాధికా ఆప్టే ఫేమస్ అయింది. తాజాగా మరోసారి ఇలాంటి వ్యాఖ్యానాలే చేసింది. చిత్రసీమలో కేవలం ఆడవారిపైనే లైంగిక వేధింపులు అంటే ఒప్పుకోనని, ఈ చిట్టాలో మగవారు, చిన్నారులు కూడా వున్నారని సంచలనం రేపింది. మీరు ఇలా ఎన్నోసార్లు ఇలాంటి సమస్యను ఎదుర్కొన్నారు కదా.. మిమ్మల్ని ఇబ్బంది పెట్టిన వారి పేర్లు చెబితే సరిపోతుంది కదా అని ప్రశ్నిస్తే- ''అమ్మో.. అలాకూడా చేయగలమా? అలా చేస్తే అసలు మేము బతికి వుండగలమా?''అంటూ ఎదురు ట్రీట్ వేసింది. మొత్తానికి తాను లైంగిక వేధింపులు ఎదుర్కొన్నాను అని పరోక్షంగానే చెబుతోంది అన్నమాట!



కారుణ్య

పడిపోయా నీ మాయలో..

అరుణ్‌గుప్తా, సావేరి, జయవర్ధన్ ప్రధాన తారాగణంగా శ్రీరాజన్నా మూవీస్, మహేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై ఆర్.కె.కాంపల్లి దర్శకత్వంలో మహేష్ పైడా, భరత్ అంకతి రూపొందించిన చిత్రం 'పడిపోయా నీ మాయలో'. జయవర్ధన్ సంగీతం అందించిన ఈ చిత్రానికి సంబంధించిన ఆడియో సీడీని హైదరాబాద్ ప్రసాద్ లాబ్‌లో తెలంగాణ ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్ విడుదల చేశారు. తొలి సీడీని ఎన్.శంకర్ అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ- తెలంగాణలో సినిమా రంగం కొన్ని కుటుంబాలకు పరిమితమైపోతున్న ఈ రోజుల్లో తెలంగాణ యువత సినిమా తీయడానికి ముందుకు రావడం గొప్ప పరిణామమని, హైదరాబాద్‌లో సినీ పరిశ్రమ అంతరించిపోతుందని చాలామంది అన్నారని, ఇది అవాస్తవమని తెలంగాణ ప్రభుత్వం నిరూపించిందని తెలిపారు. కరీంనగర్ జిల్లా వాళ్లంతా కలిసి ఈ చిత్రాన్ని తీయడం అభినందనీయమని, ఈ సినిమా మంచి విజయం సాధించాలని ఆయన కోరుకున్నారు. కథానుగుణంగా ఈ టైటిల్ అయితేనే బాగుంటుందని నిర్ణయించామని, దర్శకుడు పూరి అంటే వున్న పిచ్చితోనే ఈ సినిమా డిజైన్ చేసుకున్నానని ఈ బ్యానర్‌లోనే రెండో సినిమా కూడా చేస్తానని, త్వరలో ఈ సినిమాను విడుదల చేయనున్నామని దర్శకుడు ఆర్.కె.కాంపల్లి తెలిపారు. దర్శకుడు చెప్పిన కథ నచ్చడంతో ఈ సినిమా చేయడానికి ముందుకు వచ్చామని, వినోదాత్మక ప్రేమ కథా చిత్రంగా వరంగల్, ఖమ్మం, విశాఖపట్నం తదితర ప్రాంతాల్లో షూటింగ్ చేశామని నిర్మాతలు తెలిపారు. కార్యక్రమంలో తమ్మారెడ్డి భరద్వాజ, ఎన్.శంకర్, ప్రతాని రామకృష్ణగౌడ్, సంగీత దర్శకుడు జయవర్ధన్ తెలిపారు. ఎంఎల్ఏ విద్యాసాగర్, రాజ్ కందుకూరి తదితరులు పాల్గొని విశేషాలు తెలిపారు. ఫణిందర్, రాధాకృష్ణ, భరత్, మల్లికార్జున్, రాధారపు ప్రభాకర్, పూర్ణచందర్, మల్లేశం, రమేష్ ఆరె తదితరులు నటించిన ఈ చిత్రానికి పాటలు:నరేష్ చైతన్య, వీరు, కెమెరా:విక్రమ్ తలశిల, ఎడిటింగ్:గోపీ సింధం, నిర్మాతలు:మహేష్ పైడ, భరత్ అంకితి, కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం:ఆర్.కె.కాంపల్లి.



సీతగా గుర్తుంటా

గతంలో కొన్ని చిత్రాలు చేసినా అవి సరిగా గుర్తింపు తీసుకురాలేదు. కానీ ఇప్పుడు చేసిన సీత.. రాముని కోసం చిత్రం నాకు మంచి గుర్తింపు తీసుకువస్తుంది అని కథానాయిక కారుణ్య తెలిపారు. అనిల్ గోపిరెడ్డి దర్శకత్వంలో శరత్ శ్రీరంగం, కారుణ్య జంటగానటించిన 'సీత.. రామునికోసం'. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈనెల 15న విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా కథానాయిక కారుణ్య చిత్ర విశేషాలు తెలిపారు. ''ఈ చిత్రాన్ని నా డెబ్యూ సినిమాగా భావిస్తా. దర్శకుడు ఈ చిత్రంలో సీత పాత్రను వైవిధ్యంగా డిజైన్ చేశా. ఫ్యామిలీ ఎమోషనల్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో రాముడి కోసం సీత ఏం చేసింది అనేది కథనం. టీజర్, ట్రైలర్ చూసినవారందరూ బాగుందని మెచ్చుకుంటున్నారు. ఈ సినిమాతో నన్ను సీతగా అందరూ గుర్తుపెట్టుకుంటారు. సినిమా చూసి బైటికి వచ్చే ప్రేక్షకులు పాజిటివ్ ఫీల్‌తో వస్తాడని మాత్రం ఖచ్చితంగా చెప్పగలను. సినిమాలో స్క్రీన్‌ప్లే కొత్తగా వుంటుంది. హీరో శరత్, బేబి శాన్వి పాత్రల్లో ఒదిగిపోయి నటించారు. ప్రస్తుతం పలు చిత్రాల్లో అవకాశాలు వస్తున్నాయి. అన్ని వివరాలు త్వరలో చెబుతాను అంటూ ముగించారు.

నీలేష్ నరేందర్



ఇషాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై జయంత్ సి.పరాంజి దర్శకత్వంలో ఓ కొత్త చిత్రం రూపొందిస్తున్నారు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్న ఈ చిత్రంతో నీలేష్ అనే కొత్త యువకుడిని హీరోగా పరిచయం చేస్తున్నారు. ఈ చిత్రానికి నరేందర్ అన్న టైటిల్‌ను ఖరారు చేశారు. ల్యాక్మీ ఫేమ్ ఇజబెల్లా కథానాయికగా పరిచయం అవుతోంది. జనవరి నెలలో హైదరాబాద్, గుజరాత్‌లో నాన్‌స్టాప్ షెడ్యూల్‌లో షూటింగ్ చేయనున్నారు. పాకిస్తాన్ నేపథ్యంలో సాగే ఈ సినిమాకు సంబంధించిన వివరాలు త్వరలో ప్రకటించనున్నారు.

నాకంటూ ఓ గోల్ ఉంది

సప్తగిరి



కమెడియన్‌గా దాదాపు 70 చిత్రాలు చేశా. ఇంకా లైఫ్‌లో కొత్తదనం ఏముంది? ఏ సినిమాలో చూసినా సప్తగిరి ఒకేలా వున్నాడు అని ప్రేక్షకులు అనుకోకుండా నాకంటూ ఓ గోల్‌ను పెట్టుకుని హీరో అయ్యాను. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ మంచి కథలు ఎంపిక చేసుకుంటూ వస్తున్నాను. ఈ సినిమాతో మరింత విజయం సాధిస్తానన్న నమ్మకం వుంది అని నటుడు సప్తగిరి చెప్పారు. సాయి సెల్యులాయిడ్ సినిమాటిక్ పతాకంపై చరణ్ లక్కాకుల దర్శకత్వంలో డా.రవికిరణ్ రూపొందించిన చిత్రం 'సప్తగిరి ఎల్ఎల్బి'. ఈ సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని నేడు విడుదలవుతోంది. ఈ సందర్భంగా సినిమా హీరో సప్తగిరి విశేషాలు తెలిపారు.

అలా వుంటుంది

ఓ కామన్ మెన్ కథతో సందేశాత్మకంగా ఈ చిత్రం రూపొందింది. భారతదేశంలో పుట్టిన ప్రతి పౌరుడికి సమానమైన హక్కు ఉండాలి. ప్రతి ఒక్కరికీ న్యాయం దక్కాలి అని పోరాడే ఓ చిన్న లాయర్ కథ ఇది. నీతి నిజాయితీతో మనసుకు హత్తుకునేలా అలా వుంటుంది.

అందుకే రీమేక్

మెసేజ్ ఓరియెంటెడ్ సినిమా చేయాలన్న నా కోరిక ఈ సినిమాతో తీరింది. హిందీలో సూపర్‌హిట్ అయిన జాలీ ఎల్ఎల్బి కథలో మంచి బలమైన కంటెంట్ ఉంది. దానిని తీసుకుని తెలుగు నేటివిటీకి తగ్గట్టు మార్పులు చేసి కమర్షియల్ ఎలిమెంట్స్‌తో జోడించి ఈ సినిమా రూపొందించాము. నా ఆలోచనలకు తగిన విధంగా కెమెరామెన్ ఈ సినిమాను తీశాడు. ఈ సినిమాను లాయర్లకు అంకితం చేశాం.

స్క్రీన్‌పై చూస్తారు

చిత్రంలో చివరి 45 నిమిషాలు చాలా ఉత్కంఠగా వుంటుంది. సినిమా చూసిన ప్రతి ఒక్కరూ భావోద్వేగానికి గురి అవుతారు. సప్తగిరి అనే కామెడీ నటుడిలో వున్న సెంటిమెంట్, ఎమోషన్ సన్నివేశాలు ఎలా చేశాననేది ప్రేక్షకులు స్క్రీన్‌పై చూస్తారు. నాకు తగిన విధంగా పరుచూరి బ్రదర్స్ మాటలు రాశారు. నాకు మెచ్యూరిటీ ఎంత వుందో తెరపై చూశాక మీరే చెప్పండి.

దర్శకుడు గురించి

చాలా సీనియర్ మోస్ట్ కోడైరెక్టర్ ఆయన. అనుకున్న సమయంలోనే సినిమా పూర్తవ్వాలన్న ఆలోచనతో ఆయన్ని తీసుకున్నాము. ఇప్పటికే ఇది రీమేక్ కనుక అవగాహన వున్న మంచి దర్శకుడు అయితే బాగుంటుందనుకున్నాం. అనేక ప్రొడక్షన్ సంస్థలలో చేసిన అనుభవం ఆయనకు వుంది. నేను అనుకున్న ఔట్‌పుట్ ఆయన కరెక్ట్‌గా ఇచ్చారు.

అన్ని సప్తగిరులేనా?

నా తొలి చిత్రానికి కాటమరాయుడు అన్న పేరు పెట్టాం. అది పవన్‌కళ్యాణ్ అడిగితే ఇచ్చేశాం. అసిస్టెంట్ డైరెక్టర్ సలహాతో సప్తగిరి ఎక్స్‌ప్రెస్ అని పేరుపెట్టాం. ఈ సినిమా కూడా అదే సెంటిమెంట్‌తో సప్తగిరి ఎల్ఎల్బి అని పెట్టాం. ఇంకా అనేకమంది తదుపరి చిత్రాలకు సప్తగిరి వెడ్స్ సన్నీలియోన్, సప్తగిరి దెయ్యం పట్టింది, సప్తగిరి బంగాళాఖాతం అంటూ రకరకాల టైటిల్స్ చెబుతున్నారు. సెంటిమెంట్ బాగా వుంది కనుక అలా ముందుకెళుతున్నా.

మేకింగ్ విలువలు

నిర్మాత రవికిరణ్ చేసిన తొలి సినిమా సూపర్‌హిట్ అయింది. ఆయన హ్యాపీ. మేం కూడా హ్యాపీ. ఈ సినిమాను కూడా ఆయన గ్రాండియర్‌గానే తీశారు. మా బావగా ఓ చిన్న పాత్రలో ఆయన నటించడం మరింత హ్యాపీ.

ముగ్గురం హీరోలం

సాయికుమార్ పాత్ర చాలా కీలకం. హిందీలో బొమన్ ఇరానీ చేసిన పాత్రను ఆయన చేశారు. ఓ వైపు సాయికుమార్, మరోవైపు శివప్రసాద్, నేను కలిసి ముగ్గురం హీరోలుగానే పోటా పోటీగా నటించాం.

నెక్స్ట్ మూవీస్

ఎక్కువగా రీమేక్‌లే వస్తున్నాయి. సినిమా బాగుంటే తప్పక చేస్తా. నేను బాగుండడమే కాదు నా నిర్మాత, దర్శకుడు కూడా బాగుండాలని కోరుకుంటా. అలా సేఫ్ జోన్‌లో వుండే సినిమాలే చేస్తా.





www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి



గురువారం | 7-12-2017 | పేజీలు: 18 + 20 | వెల: రూ.5.00 | సంపుటి: 58 సంచిక: 232 | శ్రీహేవళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, మార్గశిరమాసం, బహుళపక్షం; తిథి: చవితి ఉ. 7.16 తదుపరి పంచమి తె. 4.45 వరకు; నక్షత్రం: పుష్యమి రా. 7.54 తదుపరి ఆశ్లేష; వర్జ్యం: శేషం ఉ. 6.44 వరకు; దుర్ముహూర్తం: ఉ. 10.17-11.01; మ. 2.41-3.25; అమృతఘడియలు: మ. 2.03-3.31; రాహుకాలం: మ. 1.30-3.00; సూర్యోదయం: 6.37; సూర్యాస్తమయం: 5.37 | విజయవాడ సిటీ

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai

12370 టీచర్ పోస్టులు

నిరుద్యోగులకు శుభవార్త

డీఎస్సీ షెడ్యూల్ విడుదల

- 15న నోటిఫికేషన్.. 26 నుంచి దరఖాస్తుల స్వీకరణ
- మార్చి 23, 24, 26 తేదీల్లో రాత పరీక్షలు
- ఎంపికైన అభ్యర్థులకు జూన్ 12 కల్లా పోస్టింగ్

ఏపీపీఎస్సీ ద్వారా నిర్వహణ?.. అధికారులతో గంటా చర్చలు

అమరావతి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగ యువతకు శుభవార్త. జిల్లా ఎంపిక కమిటీ (డీఎస్సీ)ల ద్వారా రాష్ట్రంలో భారీగా ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. మొత్తం 12,370 ఉపాధ్యాయ

మిగతా 6వ పేజీలో...

'టెట్' పాసైతేనే టీచర్!

- ఎన్‌సీటీఈ రూల్స్ ప్రకారం తప్పనిసరి
- వారంలోగా టెట్ నోటిఫికేషన్ జారీ
- 80% డీఎస్సీ.. టెట్‌కు 20% వెయిటేజి
- డీఎస్సీకి వయోపరిమితి 42 ఏళ్లు



విశాఖలో జరిగిన జనసేన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పవన్‌కల్యాణ్

వైసీపీ అంటే భయం!

కార్యకర్తల భేటీలో జగన్‌పై జన సేనాని విసుర్లు

- దోచుకున్న వ్యక్తి నాయకుడైతే మొత్తం సమాజంపై ప్రభావం
- అందుకే వైసీపీకి మద్దతివ్వలేదు.. టీడీపీ, బీజేపీయే కనిపించాయి
- వేల కోట్ల సంపాదన ఎందుకు?.. తండ్రి చనిపోతే కుమారుడికి పదవా?
- ఇది రాచరికమా? ప్రజాస్వామ్యమా?.. పాదయాత్రలతో సీఎం అయిపోరు
- పీఆర్పీ ఓటమి బాధించింది.. ఆ పార్టీని దెబ్బతీసిన ప్రతి వాడినీ గుర్తుంచుకున్నా
- అధికారం కాదు.. సరికొత్త రాజకీయం సృష్టించలేకపోయామనేదే బాధ
- బీజేపీ హిందూ పార్టీ.. నాది ప్రజాపక్షం.. ప్రజల కోసం ప్రాణాలైనా ఇస్తా
- జనాన్ని పట్టించుకోని నేతలను 2019 ఎన్నికల వరకు గుర్తుంచుకుంటా
- డీసీఐపై స్పందించకుంటే విశాఖ నుంచే బీజేపీ ఓటమి ప్రారంభం: పవన్

2014 ఎన్నికల్లో కాంగ్రెస్, వైసీపీలను ఎందుకు వ్యతిరేకించారు? టీడీపీ, బీజేపీలకు ఎందుకు జై కొట్టారు? ఈ ప్రశ్నలకు జనసేన అధిపతి పవన్ కల్యాణ్ సమాధానం ఇచ్చారు. 'సంపదను దోచుకున్న, లంచాలు తీసుకున్న వ్యక్తి సీఎం అయితే ఆ ప్రభావం మొత్తం సమాజంపై పడుతుంది. అందుకే... వైసీపీ అంటే భయపడ్డాను' అని తెలిపారు. కొందరు 'హ్రస్వదృష్టి'గల వ్యక్తుల వల్లే ప్రజారాజ్యం పార్టీ విఫలమైందని పవన్ పేర్కొన్నారు.

13

వసతులకు మాదీ పూచీ

భారీ పెట్టుబడులతో రండి

- దక్షిణ కొరియా పారిశ్రామికవేత్తలకు చంద్రబాబు పిలుపు
- పరిశ్రమల స్థాపనకు ఏపీ భేష్.. కియ ప్రెసిడెంట్ పార్క్ ప్రశంస
- నవ్యాంధ్రలో పెట్టుబడులకు ఓసీఐ, డార్సెల్ సంస్థల ఆసక్తి

6

- హ్యుందాయ్ ట్రాన్స్‌షిప్‌మెంట్ హబ్‌గా కృష్ణపట్నం పోర్టు



సీజే డార్సెల్ లాజిస్టిక్స్ కంపెనీ డైరెక్టర్, డిప్యూటీ సీఈవోను సత్కరిస్తున్న సీఎం చంద్రబాబు

మీ బ్యాంకు భద్రమేనా?

16

- దివాలా తీస్తే 'సేవింగ్స్' సొమ్ములు ఖల్లాస్.. భయపెడుతున్న ఎఫ్ఆర్‌డీఐ బిల్లు
- ఎఫ్‌డీలూ సమయానికి అందవు.. గతంలో ఖాతాదారుల ప్రయోజనాలకే పెద్ద పీట
- దివాలా బ్యాంకులకు వరంగా కొత్త బిల్లు.. చట్టమైతే డిపాజిటర్ల కొంప కొల్లేరే
- డిపాజిటర్ల డబ్బుకు మాదీ పూచీ.. కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వివరణ

టీటీడీలో అన్యమత వివాదం



16

- డిప్యూటీ ఈవోపై హిందూ సంస్థల భగ్గు
- చర్చికి వెళ్తున్నారని ఫొటోల ప్రదర్శన
- విజిలెన్స్ దర్యాప్తునకు టీటీడీ ఆదేశం

టీటీడీ ఆలయాల్లో ఎస్సీ, ఎస్టీ అర్చకులు

18

త్వరలోనే నియామకాలు: ఈవో.. మొదటి బ్యాచ్‌కు పూర్తయిన శిక్షణ



2

మాజీ మంత్రి మాదాల కన్నుమూత















Paramjyothi

పరంజ్యోతి

భగవత్ పాదోదకం.. పావనం.. శుభం

భగవత్పాద తీర్థంతు నిత్యం యః పిబేన్నరః
ఆరోగ్యవాన్ సదా భూత్వాసాయుజ్యం లభతే మమ
సాలగ్రామశిలావారి తులసీదళ సంయుతం
సర్వరోగాదిశమనం సర్వపాపహరం భవేత్

భగవంతుని తీర్థాన్ని పుచ్చుకునేవారికి రోగాలుండవని.. వారు పరమేశ్వర సాయుజ్యాన్ని పొందుతారని.. తులసీదళాలతో కూడిన సాలగ్రామ తీర్థం అన్ని రోగాలనూ పోగొడుతుందని దీని భావం. దేవాలయాల్లోగానీ ఇంట్లో పూజాసమయంలోగానీ మనకు తీర్థం పుచ్చుకునే అలవాటు ఉంది. మన హిందూ సంప్రదాయంలో ఏ ఆచరణా మూఢంగా ప్రచారంలోకి రాలేదు. ఇందులో ఎంతో పరమార్థం ఇమిడి ఉంది. తీర్థాన్ని కేవలం నీరని భావించడం పొరబాటు. భగవంతుని ప్రతిమను రాయి అని, గురువును కేవలం మనిషి అని, హరి పాదోదకాన్ని కేవలం నీరని భావించడం పాపకారణమని మన పెద్దలు అన్నారు. తీర్థాన్ని మూడుసార్లు స్వీకరించాలి. ఒకటోసారి స్వీకరించింది వాక్కును శుద్ధపరుస్తుంది. రెండోసారి తీసుకుంది శరీరాన్ని పవిత్రం చేస్తుంది. మూడోసారి పుచ్చుకున్నది మనసును శుభ్రం చేస్తుంది. అసలు తీర్థానికి అన్ని రోగాలను పోగొట్టే శక్తి ఎలా ఏర్పడిందంటే.. పచ్చకర్పూరం, కేసరి, శ్రీగంధం, ఏలకులు మొదలైనవి కలవడం వల్ల తీర్థానికి రోగనివారణ శక్తి వస్తుంది. వెండి, బంగారం, తామ్రం, పంచలోహాలతో తయారుచేసిన ప్రతిమలను అభిషేకించడం వల్ల ఆయా లోహాల గుణాలు నీటిలో కలిసిపోతాయి. వెండిలో పైత్యాన్ని, శ్లేష్మాన్ని హరించే స్వభావం ఉంది. తామ్రం దృష్టి సామర్థ్యాన్ని, కాంతిని కలిగిస్తుంది. సూక్ష్మక్రిములను, హృద్రోగాలను బాపుతుంది. బంగారంలో జఠరాగ్నిని ప్రజ్వరిల్లజేసే శక్తే గాక పైత్యనివారక శక్తి.. శరీరానికి, మనసుకు తేజస్సును ఇచ్చే శక్తి ఉన్నాయి. ఇక ఇత్తడికి పైత్యనివారక శక్తి, నేత్ర రోగ నివారక శక్తి ఉంటాయి. ఇనుము వాంతిని నిరోధించి, బలాన్ని ఇస్తుంది. పాండురోగం రాకుండా చేస్తుంది. శంఖంలో మన శరీరాభివృద్ధికి, ఆరోగ్యానికి అవసరమైన కాల్షియం ఉంది. తీర్థంలో వేసిన ఆయా ద్రవ్యాల, లోహాల, శంఖ, సాలగ్రామ పంచాయతనాల దివ్యగుణాలు అభిషేక జలానికి సంక్రమిస్తాయి. అభిషేక సమయంలో ఉచ్చరించే భగవన్నామాల వల్ల, మంత్రశక్తి వల్ల తీర్థం శక్తిమంతమవుతుంది. ఇలాంటి తీర్థాన్ని భగవన్నామస్మరణ పూర్వకంగా పుచ్చుకున్నప్పుడు దానికి దివ్యమహిమ సంక్రమించి బ్రహ్మతేజస్సు కలుగుతుంది. చిత్తశుద్ధి పెరుగుతుంది. శ్రేయస్సు చేకూరుతుంది.



-స్వామి స్వరూపానందేంద్ర సరస్వతి

లోకం తీరు



మన మాయాజాలంలో పడకుండా ఉంటాడా!!

ఎండిన చెట్టుకు పాత్రలు పూశాయి!



అరే.. కొమ్మకొమ్మకో స్టీలు గ్లాసు.. ఇంకా ఏవోవే పాత్రలు ఉన్నాయేమిటనుకుంటున్నారా?.. అది నిజమే.. అగ్గిపుల్ల.. సబ్బుబిళ్లా.. కాదేదీ కవితకనర్హం అన్నట్లు.. పెరట్లో ఎండిన చెట్టును ఓ గిరిజనుడు ఇలా తనకనుకూలంగా మలచుకున్నాడు. తూర్పుగోదావరి జిల్లా చింతూరు మండలం దబ్బగూడెంలో ఓ గిరిజనుడి ఇంటి వద్ద శుభ్రం చేసిన వంటపాత్రలను, గ్లాసులను ఇలా ఎండిపోయిన చెట్టు కొమ్మలకు తగిలించడం స్థానికులను విశేషంగా ఆకర్షిస్తోంది.


- మోతుగూడెం

డాక్టర్లపై వలపు వల

వైద్యం కోసం వచ్చి తీపి కబుర్లు.. ఇంటిదాకా రప్పించి రాసలీలలు..కెమెరాలో చిత్రీకరించి బ్లాక్‌మెయిల్

- లక్షలు గుంజుతున్న ముఠా
- గుంటూరు, విజయవాడ, ఒంగోలులో 11 మంది బాధితులు

గుంటూరు(మెడికల్), డిసెంబరు 6: 'నమస్కారం డాక్టర్ గారు! నా పేరు మాయ(పేరు మార్చాం)! కడుపు నొప్పిగా ఉంది. మీరు బాగా చూస్తారని చెబితే వచ్చాను"... అంటూ ఓ అందమైన యువతి కుర్చీని డాక్టర్‌కు బాగా దగ్గరగా లాగి కూర్చుంది. "ఇక్కడ బాగా నొప్పిగా ఉందండి... చూడండి" అంటూ డాక్టర్ ఏమీ అడగకముందే చీరను మరింత కిందికి లాగింది. అదోరకం చూపు కూడా విసిరిం ది. అంతే... ఆ కుర్ర డాక్టర్ గుండె లయ తప్పింది. అయినా... వైద్యుడిగా తన విద్యుక్త ధర్మం గుర్తుకొచ్చి నిగ్రహించుకున్నాడు. ఆ యువతి 'అవాంఛనీయమైన' చొరవ చూపడంపట్ల లోలోపల ఆశ్చర్యపోతూనే.. చికిత్స కు ఉపక్రమించాడు. ఆ తర్వాత ఆమె తన 'రోగానికి' సంబంధం లేని కబుర్లు మొదలుపెట్టింది. "నాకు పెళ్లై రెండేళ్లయ్యిందండీ. మా వారు బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. కొద్దికాలం తర్వాత అక్కడ కు తీసుకువెడతానంటున్నాడు. ప్రస్తుతం అపార్టుమెంటులో ఒంటరిగా ఉంటున్నాను. రాత్రిళ్లు అసలు నిద్ర పట్టడం లేదు" అంటూ హాయలు పోయింది. ఆ తర్వాత... "నాకు పిల్లలంటే బాగా ఇష్టం. మా వారికి సంసారం ఇంటే పెద్దగా ఆసక్తి ఉండదు. నాకు ఏం చేయాలో తెలీడం లేదు" అంటూ ఉన్నట్టుండి ఏడుపు మొదలుపెట్టింది. దీంతో డాక్టర్ ఆమె భుజంపై చేయి వేసి ఓదార్చాడు. వెంటనే ఆయన భుజంపై తల పెట్టి ఏడ్వసాగింది. కొద్దిసేపటికి ఆమె తేరుకొని "సారీ డాక్టర్ గారు... నా కష్టాలు చెప్పి మిమ్మల్ని ఇబ్బందిపెట్టాను" అంటూ కన్నీళ్లు తుడుచుకుని అప్పటికి వెళ్లిపోయింది. ఇలా రెండు మూడు పర్యాయాలు అదే డాక్టర్‌ను వైద్యం పేరిట కలిసి పరిచయం పెంచుకుంది. ఆ తర్వాత... ఒక రోజు భోజనానికి రావాలని ఇంటికి ఆహ్వానించింది. కుర్ర డాక్టర్ ఆమె ఇంటికి వెళ్లాడు! బుక్కై పోయాడు! ఇక అసలు కథ మొదలైంది. అది... బ్లాక్ మెయిలింగ్! ఇది సినిమాలో ఓ సన్నివేశం కా ద ు. గుంటూరు, విజయవాడ, ఒంగోలు పట్టణాలకు ఈ ముఠా విస్తరించినట్లు తెలిసింది. గుంటూరులో నలుగురు డాక్టర్లు, విజయవాడలో ఐదుగురు, ఒంగోలులో ఇద్దరు అందాల వలలో పడినట్లు సమాచారం. మోసపోయి, లక్షలు పోగొట్టుకున్నప్పటికీ ఈ వైద్యులు తమ బాధను బయటికి చెప్పుకోలేకపోతున్నారు. సమాజంలో గౌరవప్రదమైన వృత్తిలో ఉన్న తాము ఇలా వలలో పడినట్లు తెలిస్తే... పరువు పోతుందనే భయంతో మౌనంగా ఉంటున్నారు. గుంటూరులోని ఒక యువ డయాబెటాలజిస్ట్ నుంచి ఇప్పటికే భారీగా సొమ్ము వసూలు చేసిన ముఠా... మరింత వేధిస్తున్నట్లు తెలిసింది. సదరు డయాబెటాలజిస్ట్ తన బాధ ను స్నేహితుడైన మరో సూపర్ స్పెషాలిటీ డాక్టర్‌తో పంచుకున్నారు. దీంతో ఆయన మరింతగా కూపీ లాగారు. వాట్సప్ గ్రూప్‌ల ద్వారా సమాచారం పంపి.. డాక్టర్ల పేర్లు వెల్లడించనవసరం లేదని.. ఎవరైనా డాక్టర్లు ఇలా బ్లాక్‌మెయిల్‌కు గురైతే వివరాలు చెప్పాలన్నారు.



వైద్యుల వలపు వల



ఐఎస్ ఉగ్రవాద సంస్థలా బీజేపీ

ఐఎస్ ఉగ్రవాద సంస్థలా ప్రవర్తిస్తూ రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కల్పించడమే బీజేపీ పనిగా పెట్టుకుంది. భయానక వాతావరణం సృష్టించేందుకు కుట్ర పన్నుతోంది. శాంతికి విఘాతం కలిగించేవారు ఎవరైనా సరే ఉపేక్షించే ప్రసక్తే లేదు.

- కర్ణాటక హోంమంత్రి రామలింగారెడ్డి

ఉష్ణోగ్రతలు

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
విశాఖపట్నం	16.6	29.0
గుంటూరు	17.0	31.5
ఏలూరు	18.0	29.0
రాజమండ్రి	18.0	34.0
హైదరాబాద్	18.3	31.4
కడప	19.0	31.0
విజయవాడ	19.4	30.4
ఒంగోలు	21.1	31.1
అనంతపురం	21.2	30.2
చిత్తూరు	22.6	30.7
నెల్లూరు	23.0	32.0
శ్రీకాకుళం	23.0	34.0
కర్నూలు	25.6	32.1

ప్రాజెక్టు వర్క్ చేయలేదని బాదేసింది!

- విద్యార్థులపై ఉపాధ్యాయురాలి దాష్టీకం



శరీరంపై ఉన్న దెబ్బలు చూపుతున్న విద్యార్థి శీను

దుత్తలూరు, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): ప్రాజెక్టు వర్క్ చేయలేదన్న కోపంతో ఓ టీచరు విద్యార్థులను వాతలు పడేలా చితకబాదేసింది. నెల్లూరు జిల్లా దుత్తలూరు ఆదర్శ పాఠశాలలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఏపీ ఆదర్శ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులు 95మంది వరకు ఉన్నారు. ఇక్కడ గెస్ట్ టీచర్‌గా సైన్స్ సబ్జెక్టు బోధిస్తున్న శ్రుతి వారంక్రితం ప్రాజెక్టు వర్క్ చేసుకురమ్మని విద్యార్థులకు చెప్పింది. 24మంది విద్యార్థులు ప్రాజెక్టు చేయకపోవడంతో మంగళవారం వారిని కర్రతో చితకబాదింది. దీంతో వారి భుజం, చేతుల దగ్గర శరీరం ఎర్రగా మారి వాతలుపడ్డాయి. బాధిత విద్యార్థుల్లో వంశీ పరిస్థితి తీవ్రంగా ఉండటంతో విజయనగరం వైద్యశాలకు తరలించారు. బాధ్యురాలైన ఉపాధ్యాయురాలు శ్రుతిని విధుల నుంచి తొలగించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

శాడిస్టు భర్తకు పుంసత్వ పరీక్ష..
ఇష్టమో కాదో రేపటిలోగా చెప్పండి

గంగాధరనెల్లూరు, డిసెంబరు 6: శోభనం రాత్రి నవవధువుకు నరకం చూపించిన శాడిస్టు మొగుడు రాజేశ్‌కు పుంసత్వ పరీక్ష చేయించుకోవడానికి ఇష్టం ఉందా లేదా అనేది తెలుసుకోవాలని న్యాయస్థానం కోరింది. దీనిపై వచ్చే శుక్రవారం న్యాయవాది ద్వారా తమకు తెలపాలని చిత్తూరు మూడో కోర్టు జడ్జి శైలజ నోటీసు జారీ చేశారు. చిత్తూరు జిల్లా గంగాధరనెల్లూరు చిన్నదామరగుంటకు చెందిన శైలజకు మోతరంగనపల్లెకు చెందిన రాజేశ్‌తో పెళ్లి చేయగా, పడకగదిలో ఆమెపై దాడి చేసిన కేసులో అతనితోపాటు, తండ్రి కుమారస్వామి రెడ్డిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే.

వార్డెన్ మందలించాడని విద్యార్థి ఆత్మహత్య



ఆరిలోవ (విశాఖపట్నం), డిసెంబరు 6 : హాస్టల్‌కు ఆలస్యంగా వచ్చాడని, మందలించాడు. మనస్తాపం చెందిన ఆ విద్యార్థి ఆత్మహత్య చేసుకొన్నాడు. ఈ ఘటన విశాఖలోని గీతం బీ ఫార్మశీ కళాశాల హాస్టల్‌లో జరిగింది. పి.రుషికుమార్ (19) బీ ఫార్మశీ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. పోలీసుల కథనం ప్రకారం, బుధవారం సాయంత్రం రుషికుమార్ మద్యం సేవించి.. ఆలస్యంగా హాస్టల్‌కు వచ్చాడు. రుషిని వార్డెన్ మందలించి, హైదరాబాద్‌లోని అతని తల్లిదండ్రులకు ఫోన్‌లో ఫిర్యాదు చేశాడు. తన విషయం తల్లిదండ్రులకు తెలిసిపోయిందనే బాధతో రుషికుమార్ హాస్టల్‌పై అంతస్థు నుంచి దూకేశాడు. ఆస్పత్రికి తరలించేలోపే మృతిచెందాడు.

మాజీ మంత్రి మాదాల కన్నుమూత

- కాంగ్రెస్‌వాదిగా జైఆంధ్ర పోరులో..
- ఉదయగిరినుంచి రాజకీయ ప్రస్థానం



ఉదయగిరి, డిసెంబరు 6: ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మాదాల జానకిరాం(73) బుధవారం కన్నుమూశారు. కొంతకాలంగా నెల్లూరు బొల్లినేని వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్యం ఒక్కసారిగా విషమించింది. రేణిగుంట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో హైదరాబాద్ కిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గురువారం మధ్యాహ్నం ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు కుటుంబసభ్యులు తెలిపారు. నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం నర్రవాడలో మాదాల జానకిరాం జన్మించారు. 1970లో జనకిరాం ఆంధ్రసేన పేరిట జై ఆంధ్ర ఉద్యమంలో మురుగ్గా పాల్గొన్నారు. 1978లో కాంగ్రెస్ అభ్యర్థిగా తొలిసారి ఎన్నికల్లో పాల్గొన్నారు. అప్పటి జనతా పార్టీ అభ్యర్థి వెంకయ్యనాయుడిపై ఉదయగిరిలో పోటీ చేసి ఓడిపోయారు. 1989లో తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు. ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి కేబినెట్‌లో భూగర్భ గనులశాఖ మంత్రిగా పనిచేశారు. 1994లో మరోసారి ఉదయగిరి ఎమ్మెల్యేగా తన భవిష్యత్తుని పరీక్షించుకొన్నారు. 2004లో టీడీపీలో చేరి..కావలి నియోజకవర్గంలో ఓడిపోయారు.

రెండు కొళ్ల దూడ



సృష్టిలో ఎన్నోవింతలు.. అలాంటిదే ఇది కూడా! నాలుగు కాళ్లు ఉండాల్సిన దూడకు రెండు కాళ్లే ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం నగిరికటకం గ్రామం కొట్టు అప్పారావుకు చెందిన ఆవు ఇటీవలే ఈ దూడకు జన్మనిచ్చింది. దూడకు రెండు కాళ్ల విషయమై జలుమూరు పశువైద్యాధికారిని సంప్రదించగా, పిండం అభివృద్ధి చెందే దశలో ముందు కాళ్లు ఎదుగుదలకు సంబంధించిన జన్యువులు లోపించడం వల్ల వెనుక రెండుకాళ్లతో దూడ పుట్టినట్లు ఆయన తెలిపారు.

- జలుమూరు

ఉత్తర కోస్తాకు వాయుగండం!

- నేటి సాయంత్రం నుంచే వర్షాలు

విశాఖపట్నం, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఉత్తర కోస్తాకు వాయుగుండం పొంచి ఉంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉన్న తీవ్ర అల్పపీడనం బుధవారం వాయుగుండంగా మారి వాయవ్యంగా పయనిస్తోంది. ఇది మచిలీపట్నానికి ఆగ్నేయంగా 1,120 కి.మీ. దూరంలో, గోపాల్‌పూర్‌కు దక్షిణ ఆగ్నేయంగా 1,200కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఈ క్రమంలో 48 గంటల్లో తీవ్ర వాయుగుండంగా బలపడి తరువాత కోస్తా తీరం దిశగా వస్తూ బలహీనపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో గురువారం నుంచి కోస్తా, ఒడిశా తీరం వెంబడి గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయి. 8వ తేదీనాటికి వీటి వేగం మరింత పెరగనుంది. సముద్రం అల్లకల్లోలంగా ఉన్నందున మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని వాతావరణ శాఖ హెచ్చరించింది. వాయుగుండం ప్రభావంతో కోస్తాలో అన్ని ఓడరేవుల్లో ఒకటో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. 7న సాయంత్రం నుంచే వర్షాలు ప్రారంభమవుతాయని అంచనా వేస్తున్నారు. 8, 9 తేదీల్లో శ్రీకాకుళం నుంచి తూర్పుగోదావరి జిల్లా వరకూ విస్తారంగా, అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయి. కోస్తాలో మిగిలిన ప్రాంతాల్లో పలుచోట్ల వర్షాలు పడే అవకాశం ఉంది. కాగా, వాయుగుండం బలపడి తీవ్ర వాయుగుండమై తరువాత తుఫాన్‌గా కూడా మారే అవకాశం ఉందని కొందరు నిపుణులు చెబుతున్నారు. తుఫాన్‌గా మారినా తీరం దిశగా వచ్చే క్రమంలో తీవ్ర వాయుగుండం బలహీనపడుతుందని వాతావరణ నిపుణుడు ఆర్.మురళీకృష్ణ అంచనా వేశారు. ఉత్తరాదిలో వెస్ట్రన్ డిస్టర్బెన్స్ ప్రభావం దీనిపై పడనుందని చెప్పారు. ఓఖీ తుఫాన్ ముంబైకి సమీపంలోకి వచ్చిన వెంటనే బలహీనపడటానికి కూడా ఈ వెస్ట్రన్ డిస్టర్బెన్సే కారణమన్నారు. అదేవిధంగా ప్రస్తుత వాయుగుండం కోస్తా తీరం దిశగా వచ్చినప్పుడు చల్లని గాలులు ఎక్కువ కావడంతో బలహీనపడుతుందన్నారు. తీరం దిశగా వచ్చిన తరువాత దిశ మార్చుకునే అవకాశాలు కూడా లేకపోలేదని ఆయన అభిప్రాయపడ్డారు. కాగా వాయుగుండం మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇస్రో అప్రమత్తం చేసింది. తీరం దిశగా పయనించి తీవ్ర అల్పపీడనంగా మారి ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశా వైపు రానుందని అంచనా వేస్తోంది.

కాంగ్రెస్‌కు ఓటేస్తే విద్యార్థినులకు
శానిటరీ నేప్‌కిన్లు ఫ్రీ



గుజరాత్‌లో మేము అధికారంలోకి వస్తే విద్యార్థినులకు శానిటరీ నేప్‌కిన్లు ఉచితంగా అందజేస్తాం. అత్యాచార బాధితుల సహాయార్థం జిల్లాకో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తాం.

- సుస్మిత, పీసీసీ మహిళా అధ్యక్షురాలు

తిరుమలలో నకిలీ టికెట్ల కలకలం

- రూ.300 టికెట్లు 188 పట్టివేత

తిరుమల, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): తిరుమలలో నకిలీ దర్శన టికెట్లు మరోసారి వెలుగుచూశాయి. ఏకంగా 188 నకిలీ రూ.300 ఆన్‌లైన్ ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ముంబైకి చెందిన ఓ భక్త బృందాన్ని బురిడీ కొట్టించి నకిలీ టికెట్లను విక్రయించిన నిందితుడిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ముంబైకి చెందిన 'తిరుపతి యాత్ర సంఘం'లోని 192 మంది భక్తులు శ్రీవారి దర్శనం కోసం అదే ప్రాంతానికి చెందిన ప్రశాంత్ దయానంద్ భగత్‌ను సంప్రదించారు. వారినుంచి రూ.400 చొప్పున రూ.76,800 వసూలు చేసిన ప్రశాంత్ టికెట్ల జిరాక్స్‌లు ఇచ్చాడు. అదే బృందంతో కలిసి అతనూ తిరుమలకు వచ్చాడు. బుధవారం ఈ టికెట్లలో 2 మాత్రమే స్కాన్ అయ్యాయి. మిగతా 188మందికి చెందిన టికెట్ల బార్‌కోడింగ్‌ను స్కాన్ చేయగా అవి నకిలీవని తేలింది.

రౌడీషీటర్ దారుణ హత్య



- కత్తులు, గొడ్డళ్లతో దాడి.. పోలీసుల అదుపులో ఇద్దరు
- బెజవాడలో పట్టపగలే దారుణం

విజయవాడ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): విజయవాడలో రౌడీషీటర్ కాళిదాసు సుబ్రహ్మణ్యం అలియాస్ సుబ్బు(32) పట్టపగలే దారుణ హత్యకు గురయ్యాడు. మాచవరం డౌన్‌లో సుబ్బు తెలిసిన వారితో మాట్లాడుతుండగా కాపుకాసిన ప్రత్యర్థులు గొడ్డళ్లు, కత్తులతో నరికి పరారయ్యారు. దీంతో అతను అక్కడికక్కడే కుప్పకూలి మృతిచెందాడు. తెనాలికి చెందిన సుబ్రహ్మణ్యం పలు కేసుల్లో ముద్దాయి. తెనాలి ఒన్‌టౌన్ స్టేషన్‌లో రౌడీషీట్ తెరిచిన నేపథ్యంలో పోలీసులు అతడ్ని పట్టణం నుంచి బహిష్కరించారు. దీంతో అతను విజయవాడలోని అజిత్‌సింగ్‌నగర్‌కు మకాం మార్చాడు. ఈ క్రమంలో మాచవరానికి చెందిన అధికార పార్టీ నాయకుడు కాట్రగడ్డ శ్రీనుకు ప్రధాన అనుచరుడిగా మారి దందాలు చేయడం మొదలు పెట్టినట్లు సమాచారం. కేసు వాయిదాల నిమిత్తం సుబ్బు తరచూ తెనాలి వెళ్లి వస్తుంటాడు. 2014లో తెనాలికి చెందిన వైసీపీ నాయకుడు మేడికొట్టి కృష్ణను సుబ్బు, అతని అనుచరులు దారుణంగా చంపారు. దీనికి ప్రతీకారంగా మేడికొట్టి అనుచరుడుగా పేరున్న గడ్డేటి సురేంద్ర, అతని వర్గం 2015లో సుబ్బు అన్న కాళిదాసు సత్యనారాయణను హతమార్చారు. తన సోదరుడిని హత మార్చిన ప్రత్యర్థులపై ప్రతీకారం తీర్చుకోవడానికి సుబ్బు హైదరాబాద్‌లో పిస్టల్ కొన్నాడు. ఈ విషయం బయటకు పొక్కడంతో హైదరాబాద్ పోలీసులు అతడిని అరెస్టు చేయగా బెయిల్‌పై బయటకొచ్చాడు. ఈ నేపథ్యంలో బుధవారం ఇంటినుంచి బయటకు వచ్చిన సుబ్బుపై మాచవరం డౌన్ వద్ద కాపుకాసిన ప్రత్యర్థులు కత్తులు, గొడ్డళ్లతో దాడిచేసి హతమార్చారు. ఈ వ్యవహారంలో పోలీసులు ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఘటనా స్థలం నుంచి రెండు స్కూటర్లు, ఒక బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాలుష్య కోరల్లో భాగ్యనగరం

- ఢిల్లీ కాలుష్యంలో సగం హైదరాబాద్‌లో..
- ప్రమాదకర స్థాయిలో గాలిలో ధూళికణాలు
- ఎన్‌జీఆర్‌ఐ సదస్సులో అధ్యయన ఫలితాలు విడుదల

హైదరాబాద్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో వాయుకాలుష్యం శృతిమించిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా దానిపై విస్తృత చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా హైదరాబాదులో వాయు కాలుష్యం ఏ స్థాయిలో ఉంది? ప్రజల ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం పడుతోంది? నివారణ చర్యలేంటి?' తదితర అంశాలపై బుధవారం ఎన్‌జీఆర్‌ఐలో జరుగుతున్న జాతీయ భూభౌతిక శాస్త్ర సదస్సులో చర్చ జరిగింది. ఇందులో భాగంగా ఉస్మానియా వర్సిటీ పూర్వ ప్రొఫెసర్ డాక్టర్ బి.మధుసూధన్‌రావు నేతృత్వంలో పరిశోధక విద్యార్థులు సుదర్శన్, తదితరులు హైదరాబాద్‌లో గాలిలో ధూళి కణాలు అధికంగా ఉన్న ప్రాంతాలపై చేపట్టిన అధ్యయన వివరాలను వెల్లడించారు. గత ఏడాదిగా జీహెచ్ఎంసీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో అధ్యయనం చేపట్టగా.. హబ్సిగూడ నుంచి చర్లపల్లి మార్గంలో గాలిలో ధూళికణాలు అత్యధికంగా ఉన్నాయని డాక్టర్ మధుసూధన్‌రావు తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీతో పోలిస్తే గాలిలో ధూళి కణాలు జీహెచ్ఎంసీ పరిధిలోని పలుప్రాంతాల్లో దాదాపు సగం ఉన్నట్లు గుర్తించామన్నారు. కంటికి కనిపించని ధూళి ఎక్కువగా ఉందని మ్యాగ్నెటిక్ విధానంలో చేసిన అధ్యయనంలో గుర్తించామన్నారు. జీహెచ్ఎంసీ కార్మికులు నగర రహదారులను పరిశుభ్రంగా ఉంచకపోవడం, భవన నిర్మాణ పనులు, పురాతన భవనాల తొలగింపు పనులు, రోడ్డుపక్కన ఉన్న చెత్తను ఏ రోజుకారోజు తరలించకపోవడం ఈ సమస్యకు ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. కాగా, ఎన్‌జీఐఆర్‌లో జరుగుతున్న భారత భూభౌతిక సమాఖ్య 54వ వార్షిక సదస్సు బుధవారం ముగిసింది. సదస్సులో జాతీయ, అంతర్జాతీయ శాస్త్రవేత్తలు, 266 మంది పరిశోధక విద్యార్థులు ముగింపు కార్యక్రమంలో సీఎస్ఐఆర్-ఎన్‌జీఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ వీఎం తివారీ చెప్పారు.



నేడు విశాఖకు రాష్ట్రపతి

విశాఖపట్నం, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ గురువారం విశాఖపట్నం రానున్నారు. గురు, శుక్రవారాల్లో ఆయన నగరంలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో విశాఖపట్నం నేవల్ ఎయిర్‌స్టేషన్‌లోని ఐఎన్ఎస్ డేగాకు రాష్ట్రపతి చేరుకుంటారు.

నిషేధం ఉంటే రిజిస్ట్రేషన్ కుదరదు: హైకోర్టు

హైదరాబాద్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ చట్టంలోని సెక్షన్ 22ఏ కింద స్థలాల రిజిస్ట్రేషన్‌పై కలెక్టర్ నిషేధం విధిస్తే.. ముందు ఆ నిషేధాన్ని ఎత్తివేయించుకోవాలని హైకోర్టు తెలిపింది. ఇలాంటి కేసుల్లో కొత్త తీర్పులు పొందజాలరని పేర్కొంది. విశాఖపట్నం, వాల్తేరు డివిజన్‌లోని 636 చదరపు గజాల స్థలాన్ని ఎస్ఎస్ఎన్ఆర్ ప్రాజెక్ట్స్ సంస్థకు రిజిస్టర్ చేయాలంటూ సింగిల్ జడ్జి తీర్పును డివిజన్ బెంచ్ రద్దు చేసింది. జిల్లా కలెక్టర్ జారీచేసిన ఉత్తర్వులను సవాల్ చేయడానికి ఎస్ఎస్ఎన్ఆర్ సంస్థకు అనుమతించింది. ఈ మేరకు హైకోర్టు ధర్మాసనం బుధవారం ఆదేశాలు జారీచేసింది.

21 వేల కోట్లతో వాటర్ గ్రిడ్!

ప్రతి ఇంటికీ రక్షిత తాగునీరే లక్ష్యం

- త్వరలో 10 వేల కోట్లతో తొలి దశ పనులు
- జలవాణి, సోషల్ మీడియా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక నిధులు
- తక్షణం ఫీల్డ్ అసిస్టెంట్ల నియామకం: లోకేశ్


ఉన్నతాధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష

అమరావతి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రతి ఇంటికీ రక్షిత తాగునీటి సరఫరా కోసం రూ.21,968 కోట్ల అంచనాతో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టును ఏర్పాటు చేయనున్నట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. త్వరలో రూ.10 వేల కోట్ల అంచనా వ్యయంతో తొలి దశ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. బుధవారం సచివాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాగునీటి కార్పొరేషన్ ద్వారా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు నిర్వహిస్తామని చెప్పారు. ఎన్టీఆర్ సుజల కార్యక్రమంలో 100 క్లస్టర్లు ఏర్పాటు చేయాలని, 2018 జూన్‌లోపు అన్ని క్లస్టర్ల ఏర్పాటు పూర్తి కావాలని సూచించారు. ఉద్దానం ప్రాంతంలో మిగిలిన ఇచ్ఛాపురం, మందస క్లస్టర్ల ఏర్పాటు కూడా త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఎన్టీఆర్ సుజల ప్లాంట్ల ఏర్పాటు అనుకున్నంత వేగంగా జరగడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. పనితీరు మెరుగుపర్చుకోకపోతే చర్యలు తీసుకుంటానని అధికారులను హెచ్చరించారు. ఇకపై ఎన్టీఆర్ సుజల కార్యక్రమంపై ప్రతిరోజూ సమీక్ష చేస్తానని తెలిపారు. ఓవర్ హెడ్ ట్యాంకుల మరమ్మతులకు నిధులు కేటాయించామని, వీలైనంత త్వరగా వాటిని పూర్తి చేయాలని సూచించారు. జలవాణి, సోషల్ మీడియా ద్వారా వస్తున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తానని ఈ సమస్యలకు తొలి ప్రాధాన్యం ఇచ్చి యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు. ఉపాధిహామీ పథకం కింద గత 6 నెలల్లో తక్కువ పనులు జరిగిన గ్రామాలను సగానికి పైగా తగ్గించగలిగామని అధికారులు మంత్రి దృష్టికి తెచ్చారు. 13 పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం కింద ఒక్క పని కూడా ఎందుకు జరగలేదని మంత్రి అధికారులను ప్రశ్నించారు. తక్షణమే ఫీల్డ్ అసిస్టెంట్లు లేని చోట నియామకాలు జరపాలని ఆదేశించారు. ప్రతిగ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా 2018 మార్చి నాటికి కనీసం రూ.20 లక్షలకు తగ్గకుండా పనులు జరగాలని సూచించారు.

కల్యాణ సంరంభం 25న

రిజిస్ట్రేషన్లకు చివరి తేదీ ఈనెల 10

హైదరాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మూడు దశాబ్దాలకుపైగా హైదరాబాద్‌లోని కల్యాణ కల్పతరువు సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న అఖిల భారత తెలుగు బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదిక 'కల్యాణ సంరంభం' ఈనెల 25వ తేదీన జరగనుంది. మెహదీపట్నంలోని పుల్లారెడ్డి ఫార్మసీ కాలేజీ ఆవరణలో జరిగే కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాల్లోని తెలుగువారు కూడా వధూవరుల ఫొటోలతో పాల్గొనవచ్చు. కల్యాణ సంరంభంలో పాల్గొనడానికి ఈనెల పదో తేదీలోపు రిజిస్ట్రేషన్లు చేయించుకోవాల్సి ఉంటుంది. జిల్లాలు, ఇతర రాష్ట్రాల్లోని వారు www.kktvivaha.org వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చు. 040-23344550, 99519 05259, 81430 60027, 80085 79012, 72078 89441, 99890 33097, 98492 96170 నంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని కల్యాణ కల్పతరువు గౌరవ ప్రధాన నిర్వాహకులు కలవకొలను శ్రీనివాసరావు తెలిపారు.

కాపు కార్పొరేషన్ ఎండీగా
కె.శివశంకరరావు

అమరావతి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): కాపు కార్పొరేషన్ ఎండీగా కె.శివశంకరరావు నియమితులయ్యారు. ప్రణాళిక శాఖలో జాయింట్ డైరెక్టర్‌గా ఉన్న ఆయన్ను కార్పొరేషన్ ఎండీగా పంపుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఒక సంవత్సరం పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. బుధవారం విజయవాడలోని కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టి ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు.

ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ కావలెను
హేమాద్రి సిమెంట్స్ లిమిటెడ్, వేదాద్రి, కృష్ణాజిల్లా నుండే ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతములకు (నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణ, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, విశాఖపట్నం మరియు శ్రీకాకుళం) సిమెంట్ సరఫరా చేయుటకు సొంత లారీలు ఉన్న కాంట్రాక్టర్స్ కావలెను. ఆసక్తి కలవారు...
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :-
9052117851
9052117828

అవన్నీ 'పాము'వే



- 7 ఆస్తుల హామీతో రుణం
- సుధర్మ ఇన్‌ఫ్రా చెప్పినది తప్పు
- హైకోర్టుకు నివేదించిన ఏసీబీ

హైదరాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలో సుధర్మ ఇన్‌ఫ్రాటెక్ (ప్రై) లిమిటెడ్ సంస్థ తీసుకున్న రుణానికి పాము పాండురంగారావు మొత్తం ఏడు ఆస్తులను హామీగా పెట్టారని ఏపీ ఏసీబీ హైకోర్టుకు నివేదించింది. ఒకే ఆస్తిని హామీగా పెట్టిందని చెప్పిన దాంట్లో నిజం లేదని వివరించింది. సుధర్మ తరపు న్యాయవాది వాదిస్తూ... ఏసీబీ చూపుతున్న ఆస్తుల విలువకు సరిపడా ఇతర ఆస్తులను హామీగా పెడతామని, సుధర్మ ఇన్‌ఫ్రా సంస్థ బ్యాంకు ఖాతాలు నిర్వహించుకోడానికి అనుమతించాలని కోరారు. ఈ వాదనలపై స్పందించిన ధర్మాసనం సుధర్మ ఇన్‌ఫ్రా హామీగా పెట్టిన ఆస్తులకు సమానంగా చూపుతున్న ప్రత్యామ్నాయ ఆస్తులపై సంతృప్తి చెందిన తర్వాతే... ఆసంస్థ బ్యాంకు ఖాతాలు నిర్వహించుకోడానికి అనుమతించాలని బ్యాంకులకు స్పష్టం చేసింది. కేసు దర్యాప్తు చేయడానికి కోర్టుఉత్తర్వులు అడ్డంకి కాబోవని తేల్చి చెప్పింది. ఈ మేరకు హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేష్ రంగనాథన్, జస్టిస్ జి.శ్యాంప్రసాద్‌లతో కూడిన ధర్మాసనం బుధవారం ఆదేశాలు జారీ చేసింది. ఏపీ వైద్య ఆరోగ్యశాఖలో చీఫ్ ఇంజినీరుగా పనిచేస్తూ.. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్న కేసులో ఏపీ ఏసీబీ అధికారులు 'పాము' ఆస్తులపై దాడులు చేసిన విషయం తెలిసిందే. సుధర్మ ఇన్‌ఫ్రాటెక్ సంస్థ బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేయాలని కోరుతూ ఏసీబీ అధికారులు ఎస్‌బీఐ, కార్పొరేషన్ బ్యాంకులకు లేఖలు రాయడంతో ఖాతాలను ఫ్రీజ్ చేసారు. ఆసంస్థ హైకోర్టును ఆశ్రయించడంతో ఖాతాల నిర్వహణకు అనుమతించాలని హైకోర్టు సింగిల్ జడ్జి మధ్యంతర ఆదేశాలు జారీ చేయగా దానిపై ఏసీబీ డివిజన్ బెంచ్‌కు అప్పీలు చేసింది.

'సమ్మతం' కాదన్న వధువు

సిరిపురంలో ఆగిపోయిన పెళ్లి

మేడికొండూరు, డిసెంబరు 6: ముహూర్తం సమయానికి వధువు తనకు పెళ్లి ఇష్టంలేదని చెప్పడంతో వధూవరుల తల్లిదండ్రులతో పాటు పెళ్లికి వచ్చిన వారు ఉలిక్కిపడ్డారు. బుధవారం గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం సిరిపురంలో ఈ ఘటన జరిగింది. సిరిపురం గ్రామానికి చెందిన యువకుడితో గుంటూరు గుజ్జనగుండ్లకు చెందిన యువతికి వివాహం నిశ్చయమైంది. పెళ్లి చూపులయ్యాక యువతి, యువకుడు అంగీకారం తెలపడంతో ఇరువర్గాల పెద్దలు పెళ్లి ఏర్పాట్లు ఘనంగా చేశారు. బుధవారం సాయంత్రం వరుడి ఇంటి వద్ద వివాహానికి ఇరువర్గాల బంధువులంతా హాజరయ్యారు. వధూవరులిద్దరూ పెళ్లి దుస్తులు ధరించి సిద్ధమయ్యారు. పాస్టర్ ఆచారం ప్రకారం ముందుగా వధూవరుల పరస్పర అంగీకారంతో పాటు తరువాత పెద్దలను కూడా ఈ పెళ్లి మీకిష్టమేనా అని అడుగుతారు. ఈ పెళ్లి నీకు ఇష్టమేనా అని వరుడిని అడగగా తనకు ఇష్టమేనని చెప్పాడు. అదే విధంగా వధువును కూడా ఈ పెళ్లి నీకిష్టమేనా అని పాస్టర్ ప్రశ్నించారు. అటు ఇటు చూసిన వధువు ఈ పెళ్లి తనకు ఇష్టం లేదని చెప్పి హడావుడిగా వేదికపై నుంచి దిగి అందరూ చూస్తుండగానే మరో యువకుడి ద్విచక్ర వాహనం ఎక్కి వెళ్లి పోయింది. దీంతో వధూవరుల తల్లిదండ్రులు, హాజరైన బంధువులు నిర్ఘాంతపోయారు. 'మీ అమ్మాయికి మరొక యువకుడితో ప్రేమ వ్యవహారం ఉండడం వల్లనే వెళ్లిపోయింది. మీకు ముందుగా తెలిసినప్పటికీ చెప్పకుండా దాచారు' అంటూ వధువు బంధువులపై వరుడి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య కొంత సేపు వివాదం జరిగింది.

దేవుడి దగ్గర సినిమా పోకిరీ వేషాలు వేయడం ఎమ్మెల్యే రోజాకు తగదని టీడీపీ ఎమ్మెల్సీ బాబూ రాజేంద్రప్రసాద్ బుధవారం తిరుమలలో వ్యాఖ్యానించారు.

NRT
ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ
No.02/2017 ప్రకటన తేది:07-12-2017
APNRT సొసైటీ కొరకు పబ్లిక్ రిలేషన్స్ ఏజెన్సీ ఎంపిక కొరకు ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ దరఖాస్తులు కోరుతోంది. తదుపరి వివరాల కొరకు వెబ్‌సైట్ www.apnrt.comను దర్శించగలరు. దరఖాస్తుల ఆఖరి తేది: 15.12.2017, మెయిల్ id: info@apnrt.com ద్వారా.
విజయవాడ, తేది :21.11.2017 సం/- చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
DIPR RO No.485pp/CL/ADVT/1/1/2017-18, తేది:06.12.2017

APGVB ANDHRA PRADESH GRAMEENA VIKAS BANK
Head office:: Warangal
NOTICE INVITING TENDERS
Tender for Security Equipment (Cash, Jewel Safe & Lockers)
(Refer Tender Notice APGVB/P&D/9/2017-18 dated 06/12/2017)
We invite sealed tenders for procurement of Security Equipment, viz ;
1. Hand Safe, 2. Jewel Safe, 3. Cash Safe, 4. Safe deposit Lockers
For details, see tender documents placed in our Banks' website : www.apgvbank.in. The cost of Tender is Rs.3000/-. The last date of submission of tender is 29/12/2017 by 2.00 PM at HO, Warangal.
For General Manager (I)

aptdc ANDHRA PRADESH TOURISM DEVELOPMENT CORPORATION LIMITED
D.No.55-17-2 to 4, Stalin Corporate 5th Floor, Near CGO Complex, Industrial Estates, Autonagar, Vijayawada - 520007.
"e"Procurement Notice
Tender Notice No.31/APTDC/2017-18, dt: 06.12.2017

Sl.No.	Name of the work
1	The APTDC invites tender for the work of DEVELOPMENT OF ADVENTURE SPORTS AT TATIPUDI RESEROVIR IN VIJAYANAGARAM DISTRICT under local Tourism scheme-2017-18 Est Rs.150.00 Lakhs. The details can be seen at www.apeprocurement.gov.in

Superintending Engineer, APTDC Ltd, VJA

తిరుమల తిరుపతి దేవస్థానములు : SE-II సర్కిల్ : తిరుపతి
ఇ-ప్రాక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
Adv. No. 26/TA/SE-II/TTD/TPT/2017-18 తేది : 06-12-2017
SE-II సర్కిల్‌లో పడిపేహు (17) పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్‌పై ఇ-టెండర్లు కోరబడుచున్నవి. NIT నం.లు దిగువ విధంగా ఉన్నవి.

SE-II	NIT నం.లు 180 & 187/SE-II/2017-18	(8 పనులు)
EE-I	NIT నం.లు 94 & 98/EE-I/2017-18	(5 పనులు)
EE-V	NIT నం. 72 / EE-V/2017-18	(1 పని)
EE-VIII	NIT నం. 41 / EE-VIII/2017-18	(1 పని)
EE-IX	NIT నం.లు 82&83/EE-IX/2017-18	(2 పనులు)

వివరాలకు www.tirupati.org లేదా www.tirumala.orgకి లాగాన్ అవ్వండి. పని వివరాలకు https://tender.eprocurement.gov.in కి లాగాన్ అవ్వండి. సం/- కార్యనిర్వహణాధికారి
Roc.No.PR4/11937/Adv.No.328/PRO/2017, తేది: 06-12-2017

వాహనాలు అమ్మకము

Vehicle No.	Make & Model	Year
AP26AD5556	SWIFT LDI	2009
AP20TV0652	MAHINDRA XYLO	2010
AP16TVA0503	TATA MAGIC IRIS	2013
AP16TV8233	TATA MAGIC	2009
AP05V6847	TATA LPT 1613	2005
AP16TT9052	TATA LPT 1612	1996
AP29TB1874	TATA LPT 909 FBT	2011
AP05X4121	TATA SE 1210 FBT	1998
AP31V5099	TATA LPT 1612 FBT	1997
AP05TX7348	AL DOST	2013
AP16TD4707	AL DOST	2013
AP07TC2134	TATA ACE	2012
AP16TA8738	TATA ACE	2012
AP07TB7239	TATA ACE	2011
AP31TB9069	AL DOST	2012
AP07TC0689	AL DOST	2011
AP16TA2105	TATA ACE	2009
AP07AM5172	EICHER 380	2009
AP16DA6352	SWARAJ 744 FE	2013
AP36F1205	MAHINDRA 275DI	1999

AUCTION PLACE : SHRIRAM AUTO MALL, GUTTIKONDA SIVANARAYANA YARD, NEW AUTONAGAR, KANURU, VIJAYAWADA
AUCTION DATE : 07-12-2017
Cont : SHRIRAM TRANSPORT FINANCE Co. Ltd.
40-1-100/1 Khans Plaza, 2nd Floor, Nara Chandrababu Colony, Benz Circle, VJA-10. Ph: 0866-2490659, 98499 81313, 98499 93011, 99499 11574

REGIONAL RESEARCH CENTRE
ICAR - Central Institute of Freshwater Aquaculture
Fish seed farm, Penamaluru, Poranki P.O., Vijayawada - 521137, A.P.
e-mail:rrcvijayawada@rediffmail.com, Ph. 0866 - 2581611, Mobile: 9989187745
No.472/CIFA/Estt./DBT/Vijayawada/2017 Date: 07.12.2017
WALK-IN-INTERVIEW
The following posts is to be filled purely on temporary basis under DBT funded project entitled "Upliftment of tribal community through scientific adoption of aquaculture technologies for the improvement of their livelihood and socioeconomic status in selected districts of Andhra Pradesh and Telangana states" for the period of One (01) year Three (03) months. The posts are coterminous with the project.

Date & Time	14th December 2017 Thursday at 10.30 AM
Venue	Regional Research Centre, ICAR-CIFA, Fish seed farm, Penamaluru, Poranki P.O., Vijayawada - 521137, Andhra Pradesh.

S.No.	Name of the Post	Emoluments	Age Limit	Qualifications
01.	Junior Research Fellow (01 post)	Rs.25,000/- per month + 20% HRA with NET or Rs.12,000/- per month + 20% HRA without NET	Below 35 years for men and 40 years for women as on date of interview. Age relaxation to the SC / ST / OBC and PH candidates as per rules	Essential: M.F.Sc. or M.Sc. (Fisheries/Aquaculture/ Zoology/ Marine biology or equivalent from a recognized university). Desirable: Work experience in the field of Fisheries and Aquaculture
02.	Project Assistant (01 post)	Rs. 8,000/- per month fixed	Below 35 years for men and 40 years for women as on date of interview. Age relaxation to the SC / ST / OBC and PH candidates as per rules	Essential: Graduate in life sciences

Candidates who fulfill the above mentioned qualifications may appear for the walk-in-interview along with their i) Bio-data (5 Copies) enclosing one set of attested copies of educational qualifications and experience certificates ii) Two passport size photographs iii) The original certificates and proof of age and caste to be produced at the time of interview for verification. No TA/DA will be paid for attending the interview. For further details please visit to ICAR-CIFA website www.cifa.nic.in
Principal Investigator





‘బెయిల్ ఇన్’ భయాలు!

గవర్నమెంటోడు అన్యాయం చేయడు అన్న నమ్మకం జనంలో బలంగా ఉండివుంటే, ఇప్పుడు ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ వాపోతున్నట్లుగా విపక్షాల దుష్ప్రచారానికి ఇంత ప్రాధాన్యం దక్కివుండేది కాదు. రాబోయే శీతాకాల సమావేశాల్లో పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సిద్ధం చేస్తున్న ‘ఫైనాన్షియల్ రిజల్యూషన్ అండ్ డిపాజిట్ ఇన్సూరెన్స్ (ఎఫ్‌డీఆర్‌ఐ) బిల్లు’ విషయంలో ప్రతిపక్షాలు ప్రజల్లో అనవసరపు భయాలు రేకెత్తిస్తున్నాయని ఆయన వాదన. ఎవరో ఈ కుట్రకు పాల్పడుతున్నారన్న ఆయన వాదనే నిజమనుకున్నా, అది ప్రజల్లో ఎందుకంత భయం కలిగిస్తున్నదో గుర్తించాల్సింది పాలకులే. దూకుడు నిర్ణయాలు తీసుకోవడంలో మోదీకి ఎవరూ సాటిరారు. ఓ రాత్రివేళ పెద్దనోట్లను రద్దుచేస్తున్నట్టు మోదీ చేసిన ప్రకటన ఆర్థికరంగాన్ని కుదిపేసింది. కిందామీదా చూడకుండా మోదీ దుస్సాహసాలకు ఒడిగడతారన్న భయమే ఇప్పుడు ఈ బిల్లుపైనా, అందులో ఉన్న ‘బెయిల్ ఇన్’ అనే మాట విషయంలోనూ జరుగుతున్న ప్రచారానికి అధిక ప్రాధాన్యం కల్పించింది.

ఈ బిల్లును మంత్రివర్గం జూన్‌లో ఆమోదించి మొన్నటి సమావేశాల్లోనే పార్లమెంటులో ప్రవేశపెట్టే ప్రయత్నం చేసింది. ప్రస్తుతం ఇది పార్లమెంటు సెలక్ట్ కమిటీ దగ్గరకు చేరింది కనుక, దాని సూచనలమేరకు మార్పుచేర్పులతోనో, యథాతథంగానో రాబోయే సమావేశాల్లో మళ్ళీ పార్లమెంటుకు రాబోతున్నది. అరుణ్‌జైట్లీ అంటున్నట్లుగా బిల్లులో అనేకానేక మార్పులకు అవకాశాలు ఉండివుండవచ్చు. ఈ బిల్లు తయారీదశలోనే వివాదం సృష్టించింది. కేబినెట్ ఆమోదం తరువాత దీనిని వ్యతిరేకిస్తూ బ్యాంకు ఉద్యోగులు సమ్మెలు కూడా చేశారు. బ్యాంకులను రక్షించే కంటే భక్షించేందుకు ఉద్దేశించిన బిల్లు ఇదని వారి వాదన. ఈ బిల్లుతో బ్యాంకులు దివాలాతీస్తాయన్న ఉద్యోగుల వాదన జనానికి పెద్దగా ఎక్కకున్నా, ఇప్పుడు అందులో ఉన్న ‘బెయిల్ ఇన్’ అన్న మాట మాత్రం వారిని బాగా భయపెడుతున్నది. యూరోపియన్ దేశాలు ఆర్థిక సంక్షోభం ఎదుర్కొన్నప్పుడు పుట్టుకొచ్చిన ఈ మాట ఆధారంగానే సైప్రస్ వంటి దేశాల్లో బ్యాంకుల్లో నిక్షేపంగా ఉన్న జనం సొమ్ము క్షవరం కావడం గతంలో జరిగింది. దివాలాతీసిన బ్యాంకులను బతికించేందుకు ఈ చిన్నదేశంలో లక్షలాది యూరోలు గుట్టుచప్పుడు కాకుండా మాయమైపోయాయట. ఆ సమయం, సందర్భం, సంక్షోభం వేరు కావచ్చును కానీ, ఇప్పుడు మనదేశ బ్యాంకులు నిరర్థక ఆస్తులతో కృంగి కృశించిపోయి ఆకలితో ఆర్తిగా ఎదురుచూస్తున్న తరుణంలో వాటిని ఒడ్డునపడవేసేందుకే బిల్లులో ఈ క్లాజు వచ్చిందని కొందరి అనుమానం. బ్యాంకుల దుస్థితికి కారణమైన ప్రభుత్వాలు వాటిని రక్షించే పేరిట ఇలా ఖాతాదారుల సొమ్మును అడ్డగోలుగా నొక్కేస్తాయా? అన్న ప్రశ్నా, అలా జరగదన్న వాదన ఒకపక్కన ఉన్నప్పటికీ, భరోసాగా ఉండగలిగే వాతావరణం కూడా ఇప్పుడు లేదు. బ్యాంకులు కుప్పకూలుతున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తున్నది కనుకనే జనాన్ని కూడా ముంచే ఈ క్లాజు తొలగించాలన్న డిమాండ్ ఊపందుకుంటున్నది.

దివాలా తీసిన బ్యాంకు డిపాజిటర్ల సొమ్ముతో నష్టాలను కొంతమేరకు పూడ్చుకొనే అవకాశం బెయిల్ ఇన్ క్లాజ్ ఇస్తున్నది. ఇది కేవలం ఫిక్స్‌డ్ డిపాజిట్లనే కాక, సొమ్ము పెద్దమొత్తంలో ఉన్న సేవింగ్స్ ఖాతాల నుంచి కొంత గొరిగేందుకు కూడా ఉపకరిస్తుందని కొందరి విశ్లేషణ. ఈ క్లాజ్ అన్వయం విషయంలో భిన్నమైన వాదనలు అటుంచితే, ప్రధానంగా ఇప్పటివరకూ ఒక బ్యాంకు దివాలా తీస్తే ఖాతాదారులకు నమ్మకంగా చేతికొచ్చే లక్షరూపాయల కనీస మొత్తం విషయంలోనూ పలు అనుమానాలు పుట్టుకొచ్చాయి. 1960లలో రెండు బ్యాంకులు కుప్పకూలిన నేపథ్యంలో ప్రభుత్వం డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయడం ద్వారా ఈ హామీ కల్పించింది. ప్రస్తుత నిబంధనల ప్రకారం దివాలా తీసిన బ్యాంకులో ఉన్న మొత్తం సొమ్ము ఎలాగూ ఖాతాదారుడి చేతికి రాదు. కానీ, లక్షరూపాయల కనీస మొత్తానికి హామీగా ఉన్న ఈ కార్పొరేషన్‌ను కూడా రద్దుచేయాలని కొత్త బిల్లు ప్రతిపాదించడం భయాలను రెకెత్తిస్తున్నది. 1993లో ప్రమాణంగా నిర్ణయించిన ఈ కనీస మొత్తాన్ని నిజానికి ఇప్పటికే పెంచవలసి ఉండగా, ఎఫ్‌డీఆర్ఐ బిల్లులో ఆ మొత్తానికి కూడా భరోసా స్పష్టంగా లేదని కొందరి వాదన. అరుణ్‌జైట్లీ అంటున్నట్టుగా అనవసర భయాలు ప్రచారం అవుతూండవచ్చు, రేపు సెలక్ట్ కమిటీ ప్రతిపాదించిన పలుమార్పులతో ఇవన్నీ వీగిపోనూవచ్చు. కానీ, బిల్లు రూపకల్పన దశలోనే తలెత్తబోయే వివాదాలను గుర్తించివుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఈ ఏడాది మొదటి ఆర్నెల్ల కాలంలోనే బ్యాంకులు యాభైఐదువేల కోట్ల రూపాయలు రైటాఫ్ చేశాయన్న వార్తలు ఇప్పుడు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. గత ఏడాది ఆర్నెల్ల కాలంతో పోలిస్తే ఇది యాభైనాలుగు శాతం అధికమంటూ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ ఆఫ్ ఇండియా (ఇక్రా) చెప్పిన లెక్కలను జైట్లీ సరికాదంటూ కొట్టిపారేస్తున్నారు. మొండిబకాయిలను బ్యాంకులు బ్యాలెన్స్ షీట్లనుంచి చెరిపేస్తున్నాయన్న విమర్శలు ఇక సరేసరి. మూడున్నర లక్షలకోట్ల మేరకు కుదేలయిన బ్యాంకులను రెండులక్షల కోట్లతో పరిపుష్టం చేస్తామంటూ ప్రభుత్వం హామీ ఇచ్చిన నేపథ్యంలో పాలకుల విధానాలపై ప్రజల కన్ను కచ్చితంగా ఉంటుంది. రైటాఫ్‌లతోనూ, బెయిల్‌ఔట్ ప్యాకేజీలతోనూ బడాపారిశ్రామికవేత్తలు బలపడుతుంటే, వారికి అడ్డగోలు రుణాలు ఇచ్చిన బ్యాంకులను నిలబెట్టడానికి ఖాతాదారులను శిక్షించడం సముచితం కాదు. బిల్లులో మార్పుచేర్పులుంటాయన్న ముక్తసరి మాటలు కాక, ఈ క్లాజ్‌ను అంతిమంగా ప్రయోగించే అవసరాలను, పరిస్థితులను, పరిమితులను ప్రజలకు విప్పి చెప్పి వారి సొమ్ముకు ఎటువంటి నష్టమూ వాటిల్లదని భరోసా ఇవ్వడం ముఖ్యం.

నేడు పార్టీ, రేపు దేశం.. సారథ్యం ఖాయం

వంద సంవత్సరాలకు పైగా చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షునిగా రాహుల్ గాంధీ బాధ్యతలు స్వీకరిస్తుండడం శుభపరిణామం. ఏడాదిన్నరలో భారత పార్లమెంటుకు జరిగే ఎన్నికలు ఎదుర్కోవడానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఈ పరిణామం ఉత్సాహం నింపుతుంది. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులను ఒక్క తాటిపైకి తెస్తుంది. రాహుల్ గాంధీ తనదైన శైలిలో నిర్ణయాలు తీసుకోవడం ద్వారా పార్టీని బలోపేతం చేయడం తథ్యం. ప్రధానమంత్రి సొంత రాష్ట్రం, తమ కంచుకోటగా భావించే గుజరాత్‌లోనే బీజేపీని రాహుల్ పరుగెత్తిస్తుండడం విశేషం. మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ ముందుకు దూసుకుపోతున్నారు. ఒకప్పుడు మోదీని ఆకాశానికెత్తి, రాహుల్ గాంధీని తక్కువ చేసి చూపించిన మీడియా సైతం దేశానికి నాయకత్వం వహించే నేతగా రాహుల్ పరిపక్వతను హైలెట్ చేస్తున్నది.

మూడేళ్ల క్రితం జరిగిన సాధారణ ఎన్నికల సందర్భంగా భారత్ భవితను శిఖరాగ్రానికి చేర్చే భవ్య నాయకుడిగా నరేంద్ర మోదీ పేరు దేశ విదేశాల్లో మార్మోగింది. ఎన్‌డీఏలోని భాగస్వామ్య పక్షాల తోడ్పాటు లేకుండానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన మెజారిటీని బీజేపీ సాధించడం, నరేంద్ర మోదీ ప్రధానమంత్రి కావడం జరిగిపోయాయి. అయితే గడచిన మూడున్నరేళ్లుగా నరేంద్రమోదీ వ్యవహారశైలి చూసిన ప్రజలకు ఆయనపై భ్రమలు తొలగిపోయాయని నిస్సందేహంగా చెప్పవచ్చు. ‘అవినీతిని తుదముట్టిస్తా, బడాబాబులు విదేశాలకు తరలించిన నల్లధనాన్ని వెనక్కు తెప్పిస్తా, ఏడాదికి కోటి మంది యువతకు ఉద్యోగాలు ఇస్తా, నిత్యావసర ధరలను నియంత్రిస్తా’ నంటూ ఆయన గుప్పించిన హామీలన్నీ నీటిమీది రాతలుగా నిరూపించబడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌కు పదేళ్లపాటు ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, ఆర్థికలోటు భర్తీ, విభజన చట్టంలో పేర్కొన్న హామీలన్నీ అమలు చేస్తామని హామీల జల్లు కురిపించారు. కానీ ఇవేమీ నెరవేరలేదు. పైగా నల్లధనం వెలికితీసే పేరుతో పెద్ద నోట్ల రద్దు ద్వారా ప్రత్యక్షంగా లక్షలాది మందిని రోడ్డునపడేశారు. పరోక్షంగా కోట్లాదిమందిపై పెను ప్రభావం కలిగించారు. ఇంత చేసి సాధించింది సున్నా మాత్రమే. పెద్ద నోట్లు ఎన్ని రద్దయ్యాయో అన్నీ బ్యాంకుల్లోకి వచ్చి చేరాయి. దేశ ఆర్థిక వృద్ధి రేటు పడిపోయింది. తగిన సన్నద్ధత లేకుండా జీఎస్‌టీని తీసుకొచ్చి ప్రజలపై ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలపై పెను భారం మోపారు. పొరుగున వున్న పాకిస్థాన్‌లో సైతం పెట్రోలు ధర 50 రూపాయల లోపే వుంటే, మనదేశంలో మాత్రం 70 రూపాయల పైకి ఎగబాకింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు తగ్గినా ఆ ఫలాలు ప్రజలకు దక్కనీయకుండా చేస్తున్న ఘనత మోదీ సర్కారుకే దక్కింది. అవినీతి లేని ప్రధాని, ప్రభుత్వం అంటూ బీజేపీ నేతలు గొప్పలు చెబుతుంటారు. కానీ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కొంతమంది మోదీ మంత్రివర్గంలోనే ఉన్నారు. దేశానికి రక్షణకల్పించే యుద్ధవిమానాల (రాఫెల్) కొనుగోలులో జరిగిన అవినీతి బట్టబయలైంది. దీనికి ఏం సమాధానం చెబుతారు?



దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలను పూర్తి చేసుకుంది. అన్ని రాష్ట్ర శాఖల నుండి రాహుల్ గాంధీ అధ్యక్ష పీఠం అధిరోహించేందుకు సంపూర్ణ మద్దతు లభించింది. విద్యావంతుడు, కష్టపడే నైజం, ప్రజల కష్టాలు ఎరిగి మసలు కొనే తత్వం, అన్నింటికీ మించి క్లీన్ ఇమేజ్ వున్న రాహుల్ గాంధీ కాంగ్రెస్‌తో పాటు దేశానికి నాయకత్వం అందించే సమయం ఆసన్నమవుతోంది.

ప్రస్తుతం పన్నుల రూపంలో ప్రభుత్వానికి ఇబ్బడి ముబ్బడిగా ఆదాయం లభిస్తోంది. బ్యాంకుల్లో కరెన్సీ కట్టలు మూలుగుతున్నాయి. అయితే ఆర్థికంగా చితికిపోయిన సామాన్య ప్రజానీకానికి స్వాంతన కలిగించే చర్యలు మాత్రం మోదీ ప్రభుత్వం చేపట్టడం లేదు. దేశంలో ఈ రోజున భారీగా వేతనాలు అందుకునే ఉద్యోగులు, బడా కార్పొరేట్లకు కావల్సినంత రుణం, తగిన సౌకర్యాలు అందుతున్నాయే కానీ దేశానికి వెన్నెముకగా నిలిచిన రైతులు, కార్మిక వర్గానికి మాత్రం ఎటువంటి మేలు జరగడం లేదు. విదేశాల్లోని నల్లధనాన్ని తెచ్చి తమకు పంచుతారని, సామాన్య కుటుంబం నుంచి వచ్చిన నేత తమ కష్టాలు కొంతవరకైనా కడతేరుస్తారని మోదీ పట్ల ఎన్నికలకుముందు అమాయక జనం పెట్టుకున్న ఆశలు ఆవిరయ్యాయి. స్టార్టప్ ఇండియా, మేకిన్ ఇండియా, స్వచ్ఛ భారత్, చాయ్‌వాలా నంటూ తనదైన శైలిలో ఉపన్యాసాలు దంచడం, లక్షలాది రూపాయల ఖరీదుచేసే సూటు బూటు వేసుకొని నెలకు మూడు దేశాలను చుట్టి రావడం, కోట్లాది రూపాయలు వెచ్చించి పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడం తప్ప మోదీ ఆచరణలో ఏమీ చేయలేకపోయారని ప్రజలు మెల్లమెల్లగా గ్రహిస్తున్నారు.

మోదీ ప్రధానమంత్రి అయ్యాక దేశంలో మతపరమైన అసహనం పెరిగిపోయింది. సంఘ్ పరివార్ అకృత్యాలు సాగిస్తోంది. సాహిత్యవేత్తలు, నిజాన్ని నిర్భయంగా చెప్పే జర్నలిస్టులు హత్యలకు గురవుతున్నారు. మహిళలకు రక్షణ లేకుండా పోయింది. దేశ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాశ్మీర్‌లో నిత్యం సైనికులు చనిపోతున్న ఘటనలు జరుగుతున్నాయి. చైనా సరిహద్దు, ఇతర ద్వైపాక్షిక సంబంధాలు నెరపడంలో వ్యూహాత్మకంగా మోదీ సర్కారు వైఫల్యం చెందింది.

దేశ సేవలో ప్రాణాలే కోల్పోయిన ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలు ప్రజల గుండెల్లో గూటుకట్టుకున్నారు. పదేళ్ల పాటు ప్రధానిగా పనిచేసే అవకాశాన్ని సైతం వదులుకుని ఒక ఆర్థిక మేధావిని ప్రధాని పీఠంపై కూర్చోబెట్టి, భారత దేశాన్ని ప్రగతి బాటలో నడిపిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీని భారతదేశ ప్రజలు అక్కున చేర్చుకున్నారు. ఇదే కోవలో పార్టీలో పదేళ్లపాటు వివిధ స్థాయిల్లో సేవలందించిన రాహుల్ ఇప్పుడు అధ్యక్షుడవ్వడాన్ని కాంగ్రెస్ పార్టీ యావత్తు స్వాగతిస్తోంది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలను పూర్తి చేసుకుంది. అన్ని రాష్ట్ర శాఖల నుండి రాహుల్ గాంధీ అధ్యక్ష పీఠం అధిరోహించేందుకు సంపూర్ణ మద్దతు లభించింది. విద్యావంతుడు, కష్టపడే నైజం, ప్రజల కష్టాలు ఎరిగి మసలుకొనే తత్వం, అన్నింటికీ మించి క్లీన్ ఇమేజ్ వున్న రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీతో పాటు భారతదేశానికి నాయకత్వం అందించే సమయం ఆసన్నమవుతోంది. దేశ హితాన్ని కాంక్షించే విజ్ఞులైన భారత పౌరులు 2019లో పార్లమెంటుకు జరిగే సాధారణ ఎన్నికలు, అంతకు ముందు పలు రాష్ట్రాల అసెంబ్లీలకు జరిగే ఎన్నికల్లో నిర్ణయం తీసుకుంటారని ఆశిద్దాం.

■ కొలనుకొండ శివాజీ
ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి

జనవాక్యం

లైఫ్ సర్టిఫికేట్లకు పాత పద్ధతే మేలు!

ప్రభుత్వ పింఛనుదారులు ఇపుడు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించవలసి ఉన్నది. అయితే ముసలి వారికి వేలి గుర్తులు అరిగిపోయినందున ఆధార్ అనుసంధానం కావడం లేదు. దీనివలన వారు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించలేకపోతున్నారు. కావున ప్రభుత్వం దీనికి ప్రత్యామ్నాయం వెతకాల్సిన అవసరంవుంది. లేదా పాత పద్ధతిలోనే ట్రెజరీలో సమర్పించడానికి అనుమతివ్వాలి. లేకుంటే వృద్ధులు పెన్షన్ రాక ఇబ్బందిపడతారు.

- మల్లవరపు శ్రీనివాసరావు, నెల్లూరు

ఎంపీలు చొరవ చూపాలి

రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉన్నట్లు నిత్యం పత్రికలలో వార్తలు వస్తున్నాయి. ప్రభుత్వ రుణ భారం పెరిగి, ప్రజలపై పరోక్షంగా మరింత భారం మోపుతున్నారు. పోలవరం ప్రాజెక్టుతో సహా రాష్ట్రంలో నెలకొల్పవలసిన అనేక కేంద్ర ప్రభుత్వ సంస్థలకు నిధుల విడుదలలో అనవసర, అంతులేని జాప్యం రాష్ట్ర ప్రజలను అసహనానికి గురిచేస్తున్నది. విభజన చట్టం మేరకు ఇంకా అనేక హామీలను నెరవేర్చవలసి ఉన్నా, కేంద్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటంపై ప్రజలు పూర్తిగా అసంతృప్తితో ఉన్నారు. కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించిన ప్రాజెక్టులకు సైతం కేంద్ర అధికారులు మోకాలడ్డటం అసమంజసం, అభ్యంతరకరం కూడా! ఈ నేపథ్యంలో మన పార్లమెంట్ సభ్యులు పార్టీలకతీతంగా కేంద్రంపై పార్లమెంట్‌లో, బయట కూడా ఒత్తిడి పెంచాలి. అలాగే మన రాష్ట్ర బీజేపీ నేతలు రాష్ట్రానికి రావలసిన నిధులపై కేంద్రం వద్ద తమ పరపతిని వినియోగించి ప్రాజెక్టులు సత్వరం పూర్తయ్యేలా కృషి చెయ్యాలి. ఇందులో రెండు అభిప్రాయాలకు తావులేదు.

- జి. రామకృష్ణ, ఏలూరు

‘సుప్రీం’ ఆదేశాలు పాటించాలి

అన్ని జిల్లాలలోనూ క్రైస్తవ భవనాలు నిర్మిస్తానని ఇటీవల మంగళగిరిలో సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి నక్కా ఆనందబాబు ప్రకటించటం రాజ్యాంగ విరుద్ధం. మనది లౌకికదేశం. మతం, దేవుడు వ్యక్తిగతంగా వుండాలి. ప్రభుత్వపరంగా మతాన్ని ప్రోత్సహించకూడదు. అందుకోసం ప్రజాధనాన్ని ఉపయోగించరాదు. ఎందుకంటే మనదేశం భిన్న మతాలు, భిన్న సంస్కృతులు, భిన్న ఆచారాలు గల దేశం. ఒకవేళ మతస్తులకు భవనాలు కట్టి ఇవ్వాలనుకుంటే స్వంత స్థలంలో స్వంత డబ్బుతో కట్టివ్వాలి. అంతేకాదు ప్రభుత్వ స్థలాలలో ఏ రకమైన మందిరాలు గానీ బొమ్మలు గానీ నిర్మించరాదని, ఒకవేళ ఇప్పటికే నిర్మించినట్లయితే నిర్మొహమాటంగా తొలగించాలని సుప్రీం కోర్టు పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించిన విషయాన్ని గుర్తుంచుకోవాలి. కనుక ప్రభుత్వం ఈ రకమైన ప్రతిపాదనలను తక్షణమే ఉపసంహరించుకోవాలి.

- నార్నె వెంకటసుబ్బయ్య, ఏపీ హేతువాద సంఘం

కోహ్లీ కోహినూర్ వజ్రం

కెప్టెన్సీ ఒత్తిడిని జయించి, భీకరమైన ఫామ్‌లో వుండి వరుస సెంచరీలు, డబుల్ సెంచరీల మోత మోగిస్తున్న కోహ్లీ భారత్ క్రికెట్ జట్టుకు గొప్ప వరం. కెప్టెన్‌గా జట్టును విజయపథంలో నడిపిస్తున్నాడు. బ్యాటింగ్‌లోనూ అలుపెరుగని పోరాటాన్ని సలుపుతున్నాడు. విరాట్ కోహ్లీ జట్టులో ఉన్నన్ని రోజులు భారత్ విజయాల పరంపర కొనసాగుతూనే ఉంటుంది. సచిన్ టెండూల్కర్‌లా కోహ్లీ సైతం అందరి ఆటగాళ్ళతోనూ సఖ్యతతో ఉంటూ, ఉత్సాహాన్ని నింపుతూ జట్టు విజయాల్లో కీలకపాత్ర వహించడం అభినందనీయం. కోహ్లీ భారత జట్టుకు లభించిన కోహినూరు వజ్రం.

- ఎన్. శ్రీనివాసరాజు, వనస్థలిపురం


వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన మెయిల్:
editpage@andhrajyothy.com

నవ్యాంధ్ర చుక్కాని సామాజిక న్యాయం

రాష్ట్ర విభజన జరిగిన తరువాత ప్రతిబింబిస్తున్న వాస్తవ పరిస్థితులను రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా శాస్త్రీయంగా, భౌగోళిక పరిస్థితులను బట్టి ఏ వర్గాన్నీ నొప్పించకుండా కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలను బీసీల్లో చేరుస్తూ, బోయ కులస్థులను ఎస్టీలో చేరుస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకం. గతంలో చాలా మంది రాజకీయ ప్రయోజనాల కోసం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి అనేక సార్లు రాష్ట్ర ప్రజలను మోసం చేశారు. నేడు ఆ విధంగా కాకుండా స్పష్టమైన దృక్పథంతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది. స్వాతంత్ర్యం వచ్చాక ఏ ప్రభుత్వం చేయని పనిని చంద్రబాబునాయుడు ప్రభుత్వం చేసింది. పేద వర్గాలకు రిజర్వేషన్ల ద్వారా సువర్ణ అవకాశాన్ని కల్పించి సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకునేందుకు బాటలు వేసింది

సామాజిక న్యాయం, అసమానతల నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందనడానికి అసెంబ్లీ సాక్షిగా కల్పించిన రిజర్వేషన్లే నిదర్శనం. కాపులకు 5 శాతం రిజర్వేషన్లు, బోయలకు ఎస్టీ హోదా కల్పించడంవల్ల చెప్పింది చేసే ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు చరిత్రలో నిలిచిపోయారు. దీర్ఘకాలిక ఫలితాల సాధన దిశగా నవ్యాంధ్ర ప్రదేశ్‌ను నడిపిస్తూ, రిజర్వేషన్లపై ఆయా వర్గాలు కన్న కలలు చంద్రబాబునాయుడు నెరవేరుస్తున్నారు.

రాష్ట్ర అభివృద్ధికి నిబద్ధతతో కృషి చేద్దామనే ఆలోచన ప్రతిపక్షానికి లేదు. బీసీ, ఎస్టీల ప్రయోజనాలకు ఎలాంటి ఢోకా లేకుండా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రజాసంఘాలు, సామాజికవేత్తలు అందరూ స్వాగతించాలి. వ్యవస్థీకృత సామాజిక అసమానతలు తొలగించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి సహకారం అందించాల్సిన బాధ్యత అందరిపై ఉంది.



కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన అనేక మంది ఆర్థిక, సామాజిక వెనుకబాటు కారణంగా విద్యా, ఉపాధి అవకాశాలు పొందలేకపోయారు. నేడు ఆ కష్టాలు రిజర్వేషన్ల ద్వారా దూరం కానున్నాయి. రాత్రికి రాత్రే కాపులను బీసీల్లో చేర్చడం సాధ్యంకాదని, అందుకు నిర్దిష్ట పద్ధతిప్రకారం వెళ్లాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పినా పట్టించుకోకుండా విమర్శలు చేసిన నేతలు ఇప్పుడు ఏం సమాధానం చెబుతారు? కాపు జాతి ప్రయోజనాల కోసం చంద్రబాబు ప్రభుత్వం చేసినన్ని మేళ్లు గతంలో ఏ ప్రభుత్వమైనా చేసిందా? రాష్ట్ర చరిత్రలో మొట్టమొదిసారిగా కాపు కార్పొరేషన్ ఏర్పాటుచేసి, మూడేళ్లలో రూ. 2100 కోట్లు ఖర్చు చేయడంతో పాటు కొత్తగా కాపుల కోసం 9 పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధికి బాటలు వేయడం జరిగింది.

కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలను బీసీల్లో చేర్చే అంశం ఒక క్రమపద్ధతిలో నిబంధనలకు అనుగుణంగా జరిగింది. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ప్రభుత్వం తొందర పాటు నిర్ణయం కాపులకు తీరని అన్యాయం చేసింది. ఆ తరువాత వైఎస్ ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేసింది. వైఎస్ ప్రభుత్వం అనాలోచిత చర్యల వల్ల ముస్లింలకు తీరని అన్యాయం జరిగింది. ముస్లిం రిజర్వేషన్‌ల విషయంలో ఎదురైన కోర్టు సమస్యలను దృష్టిలో ఉంచుకుని తెలుగుదేశం ప్రభుత్వం కాపు రిజర్వేషన్‌ల విషయంలో పకడ్బందీగా వ్యవహరించింది. 2014 మార్చిలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం భారతదేశంలో ఏ రాష్ట్రంలో అయినా ఒక సామాజిక వర్గానికి బీసీ స్టేటస్ కల్పించాలంటే ముందుగా ఆ రాష్ట్రం ఆ స్టేటస్ కల్పించాలి. కాపులకి బీసీ స్టేటస్ కల్పించేందుకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఏమిచేయాలో రాష్ట్ర ప్రభుత్వం అవి చేసింది. 9 నెలల్లో నివేదిక ఇవ్వాలని, 2016 జనవరి 16న బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేయటం జరిగింది. బీసీ కమిషన్‌ను నియమించడం ద్వారా రిజర్వేషన్‌ల కేటాయింపునకు భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూసింది. ఈ కమిషన్ 13 జిల్లాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి కాపులకు సంబంధించిన జీవన స్థితిగతులు, ఆర్థిక, సామాజిక అంశాలను పరిశీలించి ప్రజాభిప్రాయాన్ని సేకరించింది. ప్రజా సాధికారత సర్వే వివరాలను కూడా క్రోడీకరించి 266 రోజులు సుదీర్ఘ అధ్యయనం చేసి నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందజేసింది. బీసీ కమిషన్‌ను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ రాష్ట్ర కేబినెట్ 6 నెలల్లో మూడు సార్లు రిపోర్టు కోరడం జరిగింది. బీసీ కమిషన్‌లోని మెజార్టీ సభ్యులు ఇచ్చిన నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకుంది. నివేదికను రెండుసార్లు కేబినెట్‌లో చర్చించి ఉభయ సభల్లో ప్రవేశపెట్టి తీర్మానంచేసి, గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపించటం జరిగింది. తమిళనాడు తరహాలో కాపులకు రిజర్వేషన్‌లు కల్పించి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవటం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం.

కాపులను బీసీ జాబితాలో చేర్చటం వల్ల ఇప్పటికే బీసీలుగా ఉన్న వారికి ఎటువంటి నష్టం ఉండదు. దీనికోసం కమిషన్ అధ్యయనం చేసిన తర్వాత ప్రణాళికాబద్ధంగా కాపులను బీసీల్లో చేర్చడం జరిగింది. ప్రస్తుతం వెనుకబడిన తరగతుల్లో ఉన్న ఏ ఒక్కరికి నష్టం జరగకుండా ఏ, బీ, సీ, డీ, ఈ కోటాల్లో కోత వేయకుండా కొత్తగా ‘ఎఫ్’ కేటగిరీని చేర్చి 5 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగింది. షెడ్యూల్ 9లో 5 శాతం రిజర్వేషన్లు అదనంగా కాపులకు కల్పించడం జరిగింది. బీసీ(ఏ) కేటగిరిలో ఉండే వాల్మీకి బోయలను ఎస్టీల్లో చేర్చటం వలన మిగిలిన 51 ఉప కులాలకు మేలు జరుగుతుంది. బీసీ(సీ) కేటగిరిని మతం మార్చుకున్న వారి కోసం కేయించడం జరిగింది. వీరి రిజర్వేషన్ శాతంలోనూ కోత పెట్టలేదు. బీసీ(డీ) కేటగిరిలో 48 కులాలు ఉండగా, అందులో మున్నూరు కాపు, తమ్మర, లక్కమర్రి కాపు, వరల అనే నాలుగు కులాలు అసలు ఆంధ్రలోనే లేవు. అయినా వీరికి కేయించిన 7 శాతం రిజర్వేషన్లలోనూ ఎక్కడా కోత పెట్టలేదు. బీసీ(ఇ) కేటగిరీని వెనుకబడిన ముస్లిం ఉప కులాల కోసం కేయించారు. దీనిలోని 4 శాతం రిజర్వేషన్లలోనూ కోత విధించలేదు. ఏపీలో ప్రస్తుతం 136 కులాల వారు బీసీలుగా ఉన్నారు. అందులో 18 కులాలు ఆంధ్రాలోనే లేవు. బీసీలకు కేయించిన రిజర్వేషన్‌లో ఎలాంటి మార్పు చేయకుండా బీసీ (ఎఫ్)గా కాపులకు 5 శాతం రిజర్వేషన్‌ను కల్పించడం జరిగింది. కాపులకు 5 శాతం ఇవ్వడంతో రిజర్వేషన్ల శాతం 55కు చేరింది. బీసీలకు అన్యాయం జరగలేదు, కాపులకు న్యాయం జరిగింది. ఇద్దరికీ మేలు చేసేలా తీసుకున్న ఈ నిర్ణయం చాలా గొప్పది.

ఎస్టీలకు ఎటువంటి నష్టం జరగకుండా వాల్మీకి, బోయ కులస్థులను ప్రభుత్వం చట్టబద్ధంగా ఎస్టీలో చేర్చడం జరిగింది. సంచార జాతులైన వాల్మీకి, బోయలకు ఎస్టీ హోదా కల్పించడం వారిపురోభివృద్ధికి దోహదపడుతుంది. అత్యంత పురాతనమైన ఆటవిక తెగగా బోయలను గుర్తించారు. 1962లో సెన్సెస్ ఆఫ్ ఇ



నిందితుల వద్ద దొరికిన నకిలీ కరెన్సీ నోట్లు

సంక్రాంతి బరిలోకి నకిలీ నోట్లు

- కోడి పందాల్లో చలామణికి ఏర్పాట్లు
- 26 లక్షలు తయారు చేసిన ముఠా.. పోలీసుల దాడితో గుట్టు రట్టు

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 6: సంక్రాంతి బరిలో దిగేందుకు కోడి పుంజులు.. కత్తులు.. జూదరులే కాదు. నకిలీ కరెన్సీ కూడా సిద్ధమవుతోంది. ఇప్పటికే 26 లక్షల 18 వేల 30 రూపాయల నకిలీ నోట్లను ముద్రించేసింది. వీటిలో రెండు వేలు, 500 నోట్లు మొదలుకుని చిల్లరకు ఇబ్బంది లేకుండా 100, 50, 20 నోట్లు కూడా ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ మండలం బొమ్మూరు లోని మురళీకొండపైగల ఒక ఇంటిలో ఈ ముఠా గుట్టుగా నోట్లు ముద్రిస్తోంది. అసలు నోటును స్కాన్‌చేసి.. దాన్ని జిరాక్స్ తీసేసి.. సిల్వర్ గ్లిట్టర్ పెన్ సహాయంతో గీత గీసేస్తున్నారు. వీటిని చూస్తే అసలు నోటుకు ఏమాత్రం తీసిపోవు. ఈ నోట్లను సంక్రాంతికి ఉభయ గోదావరి జిల్లాల్లో పెద్ద ఎత్తున జరిగే కోడిపందాలు, పేకాట, గుండాట వంటి జూదాల్లో చలామణి చేసేందుకు పథకం పన్నారు. సంక్రాంతికి జూదాలు జరిగే ప్రాంతాల్లో అంతా రద్దీగా.. హడావుడిగా ఉంటుంది. జూద క్రీడల్లో లక్షలాది రూపాయలు చేతులు మారతాయి. ఆ హడావుడిలో ఏది నకిలీనో.. ఏది అసలు నోటో పరిశీలించే అవకాశం కూడా ఉండదు. సరిగ్గా ఇటువంటి సందర్భాన్నే ఎంచుకుని నకిలీ నోట్లను మార్పిడి చేసేందుకు ఈ ముఠా సన్నద్ధమయ్యింది. తూర్పు గోదావరిలో కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం, భీమవరం ప్రాంతాల్లో జరిగే కోడి పందేల్లో కొంతమందిని దింపి ఈనకిలీ నోట్లను మార్చేసేందుకు ఈ ముఠా పథకం పన్నింది. రాజమహేంద్రవరం పోలీసులు నకిలీ నోట్ల తయారీ కేంద్రంపై దాడి చేసి, తేతలి శివారెడ్డి, ఉమామహేశ్వరరావు అలియాస్ మహేష్‌లను అరెస్టు చేశారు. వీరి నుంచి నకిలీ కరెన్సీ నోట్లు, ప్రింటర్, స్కానర్ తదితర పరికరాలతోపాటు నాలుగు నకిలీ బంగారం బిస్కెట్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. నకిలీ నోట్లు తయారుచేసే ముఠాలు, వారికి సహకరిస్తున్న వారి గురించి ఆరా తీస్తున్నామని అర్బన్ ఎస్పీ రాజకుమారి మీడియాకు చెప్పారు.

దక్షిణ మధ్య రైల్వే

Follow us on: @SCRailwayIndia

www.scr.indianrailways.gov.in

సవరణ నెం. 03/2017
తేది: 05-12-2017

1. 22-12-17 తేదీన తెరుచుటకు షెడ్యూలు కలిగిన ఇ-టెండరు ప్రకటన నం. 279/DRM/W/GNT తేది: 20.11.17 కొరకు దిగువ మార్పులు చేయబడినవి:

ప్రస్తుతం ఉన్నది: 21 రోజుల సంక్షిప్త ఇ-టెండరు ప్రకటన

మార్పు చేసినది: 30 రోజుల టెండరు ప్రకటన

గమనిక: పైన పేర్కొనబడిన సాధారణ ఇ-టెండరు ప్రకటనతో పాటుగా ఆన్‌లైన్ ఇ-టెండరు ID 1963 మరియు 1964 కొరకు నిర్దేశించిన ప్రదేశాలు రైల్వేలు అవసరతలను బట్టి మారవచ్చును.

2. టెండరు ప్రకటన నం. 281/DRM/W/GNT తేది 25-11-2017 క్రింద ఆహ్వానించిన ఇ-టెండరు ID 1970 కొరకు దిగువ మార్పులు చేయబడినవి:

ప్రస్తుతం ఉన్న ప్రకటించిన టెండరు విలువ: రూ. 3,22,84,675/-

మార్పుచేసిన ప్రకటించిన టెండరు విలువ: రూ. 3,22,84,586/-

అన్ని ఇతర నియమ మరియు నిబంధనలలో ఎట్టి మార్పులూ లేవు.

డివిజనల్ రైల్వే మేనేజర్/పనులు/గుంటూరు

TENDER No: C-SG-P-T-Repl-STM-11
Dated: 04.12.2017

For and on Behalf Of President of India, Deputy Chief Signal & Telecom Engineer (Project/Tele) S.C. Railway, Secunderabad invites E-Tenders (Open) for the following works

Description of work in short : Replacement of aged STM equipment in Wadi —Secunderabad of Secunderabad Division & Vijayawada-Visakhapatnam Section of Vijayawada Division on South Central Railway

Approximate value : ₹. 6,30,52,692.82/-

EMD : ₹. 4,65,2707-

Period of completion : 6 months

Cost of tender document in : ₹.10,000/-

Validity of offer : 90 days

Date and time of closing : 15.00 Hrs of 12.01.2018

Dy. Chief Signal & Telecom Engineer (Projects/Tele), Secunderabad

టెండర్ నోటీసు నం. LGD/L/13/2017-18/OT
తేది: 30.11.2017.

భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తూ Dy.CEE/LGDS వారు టెండరు నెం.LGD/L/13/2017-2018/OT-E- Tender-2017-18, ముగింపు తేది 22-01-2018న 11.00 గం.వరకు కలిగిన దాని కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు. ముగింపు తేది మరియు సమయం వరకు మాత్రమే బిడ్డరు తమ ఒరిజినల్/మార్పు చేయబడిన బిడ్డు డాకులు వేయగలరు. ఈ టెండరు కొరకు మాన్యువల్ ఆఫర్లు ఆమోదించబడవు మరియు ఏవేని అట్టి మాన్యువల్ ఆఫరు స్వీకరించిననూ అది వరలివేయబడును.
కాంట్రాక్టర్లు నెట్ బ్యాంకింగ్, డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డ్ వంటి IREPS పోర్టల్‌లో లభించే ఆన్‌లైన్ చెల్లింపు విధానాల ద్వారా మాత్రమే టెండరు డాక్యుమెంటు ధర మరియు బయానా నిమిత్తం ఈ టెండరుపై చెల్లింపులు చేసేందుకు అనుమతించబడతారు. డిమాండ్ డ్రాఫ్ట్, బ్యాంక్స్ చెక్, డిపాజిట్ రిసీప్ట్‌లు, FDR మొదలగు వాటి ద్వారా మాన్యువల్ చెల్లింపులు అనుమతించబడవు.

టెండరు నం. LGD/L/13/2017-18/OT.
పని వివరణ: క్యారేజ్ వర్క్‌షాప్స్/లాలాగూడ వద్ద 25 KW ఆల్టర్‌నేటర్లు-30 నంబర్ల యొక్క రీవైండింగ్ మరియు రీకండీషనింగ్.
సుమారు వ్యయము: రూ.27,19,290/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల పంతొమ్మిది వేల రెండు వందల తొంభై మాత్రమే)
బయానా: రూ. 54,390/- (రూపాయలు యాభై నాలుగు వేల మూడు వందల తొంభై మాత్రమే)
పూర్తిచేయు కాలము: అంగీకార లేఖ జారీ తేదీ నుండి ఇరవై నాలుగు నెలలు.
ముగింపు తేది: 22-01-2018న 11.00 గం.వరకు
వెబ్‌సైట్ వివరాలు : www.ireps.gov.in
టెండరు పూర్తి వివరాలు చూసేందుకు నోటీసు బోర్డ్ ఉంచు ప్రదేశం: డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ వారి కార్యాలయం, క్యారేజ్ వర్క్‌షాప్, లాలాగూడ, సికింద్రాబాద్-500017.
తదుపరి టెండరు సవరణలు/వివరాలు (టెండరు డాక్యుమెంట్లలో లభించును) కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్, సవరణ కొరకు మా వెబ్‌సైట్ https://www.ireps.gov.inని దర్శించగలరు.
డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, CWS, లాలాగూడ, సికింద్రాబాద్

ఇ-టెండరు ప్రకటన నం : 20&21

దిగువ పనుల కొరకు 08-01-2018న 15.30 గం॥ వరకు చెల్లుబాటగు 'B' గ్రేడ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ లైసెన్స్ కలిగిన కాంట్రాక్టర్ల నుండి దిగువ సంతకందారు ఇ-టెండర్లు కోరుచున్నారు.

1. **టెండరు టైటిల్ :** గుంటూరు డివిజన్ : కాపలాలేని లెవెల్ క్రాసింగ్స్ (46 నం.లు) కు కాపలా కల్పించుట-విద్యుత్ సరఫరా & విద్యుత్ ఏర్పాట్లు.
టెండరు ఐడెంటిఫికేషన్ నం : GNT/E.20/2017-18
తేది : 04-12-2017
సుమారు విలువ : రూ. 8107478.52
బయానా : రూ. 162150/-
టెండరు ఫారం ధర (వాపసు రాదు) : రూ. 5000.00

2. **టెండరు టైటిల్ :** గుంటూరు డివిజన్ : గుంటూరు రైల్వే స్టేషన్ న్యూ ఫుట్ ఓవర్ బ్రిడ్జి కొరకు ఎస్కలేటర్లు - 2 నం.లు ఏర్పాటు చేయుట - విద్యుత్ ఏర్పాట్లు.
టెండరు ఐడెంటిఫికేషన్ నం : GNT/E.21/2017-18
తేది : 04-12-2017
సుమారు విలువ : రూ. 1235950.40
బయానా : రూ. 24720/-
టెండరు ఫారం ధర (వాపసు రాదు) : రూ. 2000.00

ఆన్‌లైన్‌లో ఇ- బిడ్ డాకులు ఆఖరి తేది, సమయం : 08-01-2018న 15.30 గం॥ వరకు

ఏదేని వివరమైన సమాచారం కొరకు 08-01-2018న 15.30 గం॥ వరకు వెబ్‌సైట్ www.ireps.gov.inను లాగిన్ అవండి.
ఏదేని తదుపరి సమాచారం/సవరణ ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా మాత్రమే తెలియజేయబడును.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, గుంటూరు
A1799/17

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

దేవాదాయ శాఖలో సిబ్బంది తొలగింపు

అమరావతి, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఒక ఔట్ సోర్సింగ్ ఉద్యోగి, ఒక డ్రైవర్‌ను దేవాదాయశాఖ విధుల నుంచి తొలగించింది. అసిస్టెంట్ కమిషనర్ ఎం.విజయరాజుపై ఇటీవల ఏసీబీ దాడుల నేపథ్యంలో ఈమేరకు చర్యలు చేపట్టింది. ఆయన విభాగంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న శ్యామలకూ అవినీతితో సంబంధాలు ఉన్నాయన్న విషయాన్ని 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తీసుకొచ్చింది. దీంతోను ఆమెనూ విధుల నుంచి తొలగించారు. కాగా, శాఖతో సంబంధం లేకపోయినా వేతనం తీసుకుంటున్న విజయరాజు కారు డ్రైవర్‌కు వేతనం నిలిపివేశారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ట్రెజరీ ఉద్యోగుల బదిలీ

రాష్ట్రంలో సబ్‌ట్రెజరీల్లో జరుగుతున్న అక్రమాలపై చర్యలు శూన్యం అంటూ 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన కథనం ఆ శాఖలో కదలిక తెచ్చింది. విశాఖపట్నం జిల్లా సీతమ్మధార సబ్‌ట్రెజరీలో పనిచేస్తున్న ఉద్యోగుల్ని బదిలీ చేశారు. ఈ కార్యాలయంలో నకిలీ పింఛను దారులకు దశాబ్దాల నుంచి రూ.30 కోట్ల మేర అక్రమంగా చెల్లింపులు చేశారు. ఈ నేపథ్యంలో సీతమ్మధార సబ్‌ట్రెజరీ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులను బదిలీ చేస్తూ బుధవారం ఆర్థిక శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. మరికొందరిని కూడా సస్పెండ్ చేయాలని నిర్ణయించినట్లు సమాచారం.

లైంగిక వేధింపులపై పోరాటానికి టైమ్ మ్యాగజైన్ గుర్తింపు

న్యూయార్క్, డిసెంబరు 6: వివిధ రంగాల్లో తాము ఎదుర్కొన్న లైంగిక వేధింపులు, దాడుల గురించి ధైర్యంగా పెదవి విప్పిన మహిళలను 'పర్సన్ ఆఫ్ ది ఇయర్'గా టైమ్ మ్యాగజైన్ ఎంపిక చేసింది. ఈ ఏడాది ప్రారంభంలో ప్రముఖ హాలీవుడ్ నిర్మాత హార్వే వెయిన్‌స్టీన్ లైంగిక ఆగడాల నుంచి 'మీటూ' హ్యాష్‌ట్యాగ్ పేరుతో పలువురు నటీమణులు, మహిళా ప్రముఖులు తమపై జరిగిన వేధింపులను బయటపెట్టారు. ఇలాంటి వారందరినీ 'సైలెన్స్ బ్రేకర్స్'గా గుర్తిస్తూ టైమ్ మ్యాగజైన్ ఈ ఏటి వ్యక్తిగా ఎంపిక చేసింది.

పాత పీఎఫ్ ఖాతాలన్నీ.. ఒకే ఖాతా కిందకు!

న్యూఢిల్లీ, డిసెంబరు 6: భవిష్య నిధి (పీఎఫ్) ఖాతాదారులకు ఈపీఎఫ్‌వో మరో కొత్త సదుపాయాన్ని కల్పించింది. ఒక వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ పీఎఫ్ ఖాతాలుంటే వాటన్నింటినీ విలీనం చేసి ఒకే ఖాతాగా మార్చుకునే వెసులుబాటు కల్పించింది. వాటిని యూనివర్సల్ పోర్టబుల్ అకౌంట్ నెంబరు (యూఏఎన్)తో జత చేసుకోవచ్చు. ఒకేసారి గరిష్ఠంగా 10 ఖాతాలను విలీనం చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఒక ఉద్యోగికి ఒకే పీఎఫ్ ఖాతా ఉండాలనే ఉద్దేశంతో ఈ సదుపాయాన్ని కల్పించినట్లు వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు : తాడేపల్లిగూడెం

బహిరంగ ప్రకటన

నోటిఫికేషన్ నం.ఏ3/ఈ.ఎం.ఇఇ-టిపిజి/3వ పార్టీ/2017, తేది: 28.11.2017

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు, తాడేపల్లిగూడెం డివిజన్ వారు జి.ఓ.యం.ఎస్.నం.67(హెచ్.జి) హెచ్.బి-2, తేది: 08.09.2001 యొక్క షరతులు అనుసరించి కేటాయింపుదారులు ఈ థర్డ్ పార్టీల మధ్య చేసుకున్న లావాదేవీ ఆధారంగా మరియు వారి అభ్యర్థన మేరకు పాలకొల్లు, నర్సాపురం, రాజమండ్రి, అమలాపురం, రామచంద్రాపురం వద్ద ఈ దిగువన తెలిపిన ఎల్.ఐ.జి., ఎమ్.ఐ.జి. & హెచ్.ఐ.జి. ఇళ్ళు థర్డ్ పార్టీ బదలాయింపు మరియు రిజిష్టర్ చేయుటకు ప్రతిపాదించుచున్నారు.

వరుస సంఖ్య	ప్రాంతము, కేటగిరి & ఇంటి నం.	అసలు కేటాయింపుదారు పేరు	థర్డ్ పార్టీ పేరు
1.	ఎల్.ఐ.జి.51, ఫేసు-2, పాలకొల్లు	కొసూరు సత్యనారాయణ తండ్రి: సత్యనారాయణ	తోటి ప్రభుదాస్ తండ్రి సుబ్బారావు
2.	ఎల్.ఐ.జి.51, ఫేసు-1, నర్సాపురం	బోరుసు పెద్దిరాజు తండ్రి వెంకటరాజు	కోసూరి రంగప్రసాద్ తండ్రి లేటు కేశవరావు
3.	ఎల్.ఐ.జి.275, ఫేసు-2, రాజమండ్రి	శ్రీధర లక్ష్మీనారాయణ తండ్రి ఎస్.ఎస్.సోమయాజులు	చనపతి ఆదినారాయణ తండ్రి రాములు
4.	ఎల్.ఐ.జి.274, ఫేసు-2, రాజమండ్రి	కురెళ్ళ వెంకట సుబ్బలక్ష్మి భర్త కె.వి.ఎస్.లక్ష్మీనారాయణ	కురసాల కృష్ణ కుమారి భర్త సత్యనారాయణ
5.	హెచ్.ఐ.జి.121, ఫేసు-10, రాజమండ్రి	ఏలూరి వెంకటబాపు బసవయ్య తండ్రి రామకృష్ణారావు	ఏలూరి వెంకట సత్యప్రసాద్ తండ్రి లేటు బాపనయ్య
6.	ఎల్.ఐ.జి.48, ఫేజు-1, అమలాపురం	పోలిశెట్టి సాంబశివరావు తండ్రి నాగభూషణం	నల్లా కృష్ణమూర్తి తండ్రి కృష్ణారావు
7.	ఎల్.ఐ.జి.94, ఫేసు-1, రామచంద్రాపురం	మేడిశెట్టి కృష్ణమూర్తి తండ్రి కామరాజు	కర్రిచిట్టి రామరెడ్డి తండ్రి అప్పారెడ్డి
8.	ఎల్.ఐ.జి.35, ఫేసు-1, రామచంద్రాపురం	కోరాడ బాబ్జి తండ్రి అప్పారావు	పేకేటి శ్యామలాదేవి తండ్రి సూర్యచక్రవర్తి

పైన తెలియజేసిన సదరు బదలాయింపు కొరకు ఎవరినీ అలాట్/నామినీ/3వ పార్టీ లేదా ఎవరేని ఇతర వ్యక్తి లేదా వ్యక్తులు యేవని అభ్యంతరాలు కలిగి ఉన్నయెడల సంబంధిత డాక్యుమెంట్లతో వారి అభ్యంతరాలకు ఈ ప్రకటించిన తేది నుండి 15 రోజులలోపల కార్యనిర్వాహక ఇంజనీరు, ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు, తాడేపల్లిగూడెం వారికి సమర్పించవలెను. ఆ తర్వాత ఎటువంటి అభ్యంతరాలు పరిశీలించబడవు మరియు ఎటువంటి అభ్యంతరాలు లేవని భావించి మరియు భవిష్యత్తులో ఉత్పన్నమయ్యే పరిణామాలకు ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు బాధ్యత వహించదు.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, ఆం.ప్ర. హౌసింగ్ బోర్డు, తాడేపల్లిగూడెం

DIPR RO No.486PP/CL/ADVT/1/1/2017-18, తేది: 06.12.17





నరేంద్ర మోది
ప్రధాన మంత్రి

ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం

వ్యాక్సిన్‌తో నివారించగల వ్యాధుల నుండి ప్రతి శిశువును కాపాడుకుందాం

సమీప ఆరోగ్య కేంద్రం వద్ద 7 డిసెంబర్ నుండి

మీ శిశువుకు టీకాలు వేయించండి



మిషన్ ఇంద్రధనుష్
తెలివిగా వ్యవహరించండి!
మీ శిశువుకు పూర్తిగా రక్షణ కల్పించండి

మిషన్ ఇంద్రధనుష్

ఇప్పుడు ఉధృతం చేయబడింది

మీ శిశువుకు పూర్తిగా రక్షణ కల్పించబడిందని రూఢీ చేసుకొనుటకు సమీప ఆరోగ్య కార్యకర్తను సంప్రదించండి

davp 17102/13/0072/1718

అన్ని వ్యాక్సిన్లు మీ సమీప ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా లభిస్తాయి

ఈ కార్యక్రమంలో భాగంగా క్రింది రాష్ట్రాలలోని 172 జిల్లాలు మరియు 17 నగరాలు విస్తరించబడినవి

ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం,బీహార్, ఢిల్లీ, గుజరాత్, హర్యానా, జమ్ము & కాశ్మీర్, జార్ఖండ్, కర్ణాటకా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపుర్, మేఘాలయా, మిజోరామ్, నాగాలాండ్, ఒడిస్సా, రాజస్థాన్, సిక్కిమ్, త్రిపుర, ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్

జీవితాన్ని రంగులమయం చేయండి!

NATIONAL HEALTH MISSION

@MoHFW_INDIA

YouTube mohfwindia

www.mohfw.nic.in
www.pmindia.gov.in
www.mygov.in



డీఎస్సీ షెడ్యూల్ విడుదల చేస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు, ఉదయలక్ష్మి, సంధ్యారాణి

టీచర్ల నియామక పరీక్షల బాధ్యత ఏపీపీఎస్సీకి?

- ఉన్నతాధికారులతో మంత్రి గంటా చర్చలు
- పరీక్షల నిర్వహణకు సర్వీస్ కమిషన్ ఓకే

అమరావతి, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ పోస్టుల నియామక పరీక్షల బాధ్యతను ఏపీపీఎస్సీకి అప్పగించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటి వరకు పాఠశాల విద్యా కమిషనరేట్ ఆధ్వర్యంలో జిల్లా ఎంపిక కమిటీ(డీఎస్సీ)ల ద్వారా ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అన్ని జిల్లాలకు కలిపి కామన్‌గా రాత పరీక్షలు నిర్వహించి.. మార్కులను మాత్రం జిల్లాల వారీగా పంపిస్తున్నారు. జిల్లాలో ఉన్న పోస్టుల సంఖ్యకు అనుగుణంగా రిజర్వేషన్లు, రోస్టర్ పాయింట్లను నిర్ధారించేవారు. అయితే, ఈ పరీక్షల నిర్వహణ బాధ్యతను ఏపీపీఎస్సీకి అప్పగించాలని సర్కారు యోచిస్తోంది. ఈ క్రమంలో దీనిపై బుధవారం మంత్రి గంటా శ్రీనివాసరావు విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్, సీఎం కార్యాలయ కార్యదర్శి గిరిజా శంకర్‌లతో చర్చించారు. అలాగే, ఏపీపీఎస్సీ చైర్మన్ ఉదయభాస్కర్‌తోనూ మాట్లాడారు. ఈ ప్రతిపాదనకు సదరు ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. టీచర్ల నియామక పరీక్షల నిర్వహణ బాధ్యతను తీసుకునేందుకు ఏపీపీఎస్సీ చైర్మన్ సుముఖత వ్యక్తం చేశారు. తెలంగాణలో ఇప్పటికే ఈ బాధ్యతల్ని టీఎస్‌పీఎస్సీకి అప్పగించారు. ఏపీలో విషయంపై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నారు.

12370 టీచర్ పోస్టులు

(మొదటి పేజీ తరువాయి)

పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు బుధవారం సచివాలయంలో మీడియాకు డీఎస్సీ షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పాఠశాలలు పునఃప్రారంభమయ్యే 2018 జూన్ 12 నాటికి డీఎస్సీ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు పోస్టింగ్‌లు ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ నెల 26 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 8 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఫీజు చెల్లింపునకు ఫిబ్రవరి 7 ఆఖరి తేదీ అని తెలిపారు. మార్చి 23, 24, 26 తేదీల్లో డీఎస్సీకి సంబంధించి రాత పరీక్షలు జరుగుతాయన్నారు. స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ, లాంగ్వేజ్ పండిట్, పీఈటీ, ఇతరత్రా పోస్టులు 10,313తోపాటు ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం మంజూరైన 860 పోస్టులు, ఏపీ మోడల్ స్కూళ్లలోని 1197 పోస్టులు డీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్నట్లు మంత్రి గంటా వెల్లడించారు. పదో తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షల తేదీలను కూడా పరిశీలించి అవసరమైతే డీఎస్సీ నిర్వహణ తేదీల్లో స్వల్ప మార్పులు చేసే అవకాశముందని చెప్పారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. గతంలో నిర్వహించిన మూడు డీఎస్సీలకు సంబంధించి తలెత్తిన వివాదాలపై కమిటీని ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. మీడియా సమావేశంలో.. విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్, పాఠశాల విద్యా కమిషనర్ కె.సంధ్యారాణి, ఇంటర్ బోర్డు కార్యదర్శి బి.ఉదయలక్ష్మి పాల్గొన్నారు.

డీఎస్సీ తాత్కాలిక షెడ్యూల్

- నోటిఫికేషన్ జారీ (సిలబస్‌తో సహా) 15/12/17,
- ఏపీ ఆన్‌లైన్ /మీసేవ/ఈసేవలో ఫీజు చెల్లింపు 26/12/2017 నుంచి 07/02/2018 వరకు
- ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ 26/12/2018 నుంచి 08/02/2018 వరకు
- హాల్ టికెట్ల డౌన్‌లోడ్ 09/03/2018 నుంచి
- రాత పరీక్షల నిర్వహణ 23/03/2018, 24/03/2018, 26/03/2018
- ప్రాథమిక కీ విడుదల 09/04/18
- ప్రాథమిక కీ పై ఆన్‌లైన్‌లో అభ్యంతరాల స్వీకరణ 10/04/2018 నుంచి 16/04/2018 వరకు
- తుది కీ విడుదల 30/04/18
- మెరిట్ లిస్టు విడుదల 05/05/18
- ప్రొవిజినల్ సెలెక్షన్ లిస్టు విడుదల చేసి అభ్యర్థులకు సమాచారం 11/05/18
- ఎంపికైన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన 14/05/2018 నుంచి 19/05/2018 వరకు
- అభ్యర్థుల మెడికల్ సర్టిఫికెట్లు డీఈవోలకు సమర్పణ 31/05/18
- డీఎస్సీ ద్వారా ఫైనల్ సెలక్షన్ లిస్టు ధ్రువీకరణ 01/06/2018 నుంచి 06/06/2018 వరకు
- కౌన్సెలింగ్ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు పోస్టింగ్ ఆర్డర్స్ జారీ, 08/06/2018 నుంచి 11/06/2018 వరకు.

‘టెట్’ పాసైతేనే డీఎస్సీ!

- ఎన్‌సీటీఈ రూల్స్ ప్రకారం తప్పనిసరి
- వారంలోగా టెట్ నోటిఫికేషన్ జారీ
- 80% మార్కులకు డీఎస్సీ.. టెట్‌కు 20% వెయిటేజ
- డీఎస్సీకి వయోపరిమితి 42 ఏళ్లు

అమరావతి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్)లో పాసైన వారికే డీఎస్సీలో టీచర్ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అర్హత ఉంటుందని పాఠశాల విద్యాశాఖ స్పష్టం చేసింది. డీఎస్సీ-2014లో మాదిరిగా ఈసారి టెట్ - డీఎస్సీ సిలబస్‌తో కలిపి రాత పరీక్షలు నిర్వహించడం లేదని విద్యాశాఖ తెలిపింది. నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సీటీఈ) నిబంధనల ప్రకారం ఉపాధ్యాయునిగా ఎంపిక కావాలంటే తప్పనిసరిగా టెట్ పాసై ఉండాలని స్పష్టం చేయడంతో పాఠశాల విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఈసారి ఆన్‌లైన్‌లో టెట్ నిర్వహించాలని నిర్ణయించారు. డీఎస్సీ షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఈ వారంలోనే టెట్ నిర్వహణకు సంబంధించిన ఉత్తర్వులనూ విడుదల చేసేందుకు పాఠశాల విద్యాశాఖ సిద్ధమవుతోంది. జీవో విడుదల కాగానే నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఉంది. జనవరి నెలాఖరులోగా టెట్ నిర్వహించాలని భావిస్తున్నారు. నవ్యాంధ్రప్రదేశ్‌లో నిర్వహించే తొలి టెట్ ఇదే కానుంది. ఉమ్మడి రాష్ట్రంలో మూడు పర్యాయాలు టెట్ నిర్వహించారు. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణలో రెండు సార్లు టెట్ నిర్వహించగా ఏపీలో మాత్రం నిర్వహించలేదు. ఇదిలా ఉండగా.. గతంలో నిర్వహించిన టెట్‌లో పాసైన అభ్యర్థులకు అప్పటి నుంచి ఏడేళ్లపాటు ఆ సర్టిఫికెట్ ఉపయోగపడుతుంది. అంటే ఆ సర్టిఫికెట్‌తో డీఎస్సీకి దరఖాస్తు చేసుకునే వీలుంది. ఆయా అభ్యర్థులు మళ్లీ ఇప్పుడు టెట్ రాసి క్వాలిఫై అయితే ఈ రెండింటిలో దేనిలో ఎక్కువ మార్కులు వస్తే వాటిని పరిగణనలోకి తీసుకుంటారు. డీఎస్సీని 80 శాతం మార్కులకు నిర్వహిస్తారు. టెట్‌లో అభ్యర్థులు పొందిన మార్కులకు 20 శాతం వెయిటేజి కల్పిస్తారు. ఆన్‌లైన్‌లో టెట్ నిర్వహిస్తున్నందున ఆలస్యం లేకుండా త్వరితగతిన ఫలితం వస్తుందని పాఠశాల విద్యాశాఖ వర్గాలు పేర్కొంటున్నాయి.

డీఎస్సీ కంటే ముందుగా టెట్: సంధ్యారాణి

రాష్ట్ర విభజన తర్వాత మొదటిసారిగా ఉపాధ్యాయ అభ్యర్థులకు ప్రత్యేకంగా టెట్ నిర్వహిస్తామని ఆ తర్వాత షెడ్యూల్ మేరకు డీఎస్సీని నిర్వహిస్తామని పాఠశాల విద్యా కమిషనర్ కె.సంధ్యారాణి తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ పాఠశాలల టీచర్లందరికీ టెట్ తప్పనిసరి అన్నారు. డీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్న పోస్టులు 12,370గా ప్రకటించినప్పటికీ ఇందులో స్వల్పంగా మార్పులు ఉంటాయని చెప్పారు. ఇప్పుడు ప్రకటించిన పోస్టుల్లో ఆర్థికశాఖకు పంపిన 3407 పోస్టులు కూడా కలిపే ఉన్నాయని తెలిపారు. డీఎస్సీ -2014 ద్వారా 8,926 టీచర్ పోస్టులు భర్తీ అయ్యాయని చెప్పారు. డీఎస్సీకి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు కూడా 42 సంవత్సరాల గరిష్ఠ వయోపరిమితి ఉత్తర్వులు వర్తిస్తాయని సంధ్యారాణి స్పష్టం చేశారు.



డీఈవో పోస్టింగ్స్‌పై వీడిన సస్పెన్స్!

- రెగ్యులర్ ప్రాతిపదికగా 13జిల్లాలకు పోస్టింగులు
- పాఠశాల విద్యాశాఖలో భారీగా పదోన్నతులు

అమరావతి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): జిల్లా విద్యాధికారి(డీఈవో) పోస్టింగ్స్‌పై పది నెలలుగా కొనసాగుతున్న సస్పెన్స్‌కు ప్రభుత్వం ఎట్టకేలకు తెరదించింది. పాఠశాల విద్యాశాఖలో 27 మంది విద్యాధికారులకు పదోన్నతులు, పోస్టింగ్‌లు కల్పించింది. తాజాగా నిర్వహించిన రెండు డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ(డీపీసీ)లు సిఫారసు చేసిన అధికారులందరికీ ఉన్నత హోదా దక్కింది. 13 జిల్లాలతో పాటు పాడేరు ఐటీడీఏ ప్రాంతానికి రెగ్యులర్ ప్రాతిపదికన డీఈవోలను నియమించింది. విజయనగరం జిల్లా డీఈవోగా పనిచేస్తోన్న అరుణకుమారిని ప్రభుత్వానికి సరెండర్ చేసి, ఆ జిల్లాకు రెగ్యులర్ డీఈవోగా జి.నాగమణిని పోస్టింగ్ ఇచ్చారు. ఒక్క రంపచోడవరం ఐటీడీఏ ప్రాంతానికి మాత్రమే ఇన్‌చార్జి డీఈవో కొనసాగుతున్నారు. అలాగే పాఠశాల విద్యా కమిషనరేట్, సర్వశిక్షా అభియాన్, ప్రభుత్వ బీఈడీ కాలేజీల(ఐఏఈఎ)లో అవసరమైన డిప్యూటీ డైరెక్టర్లు, ప్రాజెక్టు ఆఫీసర్లు, ప్రిన్సిపాళ్ల ఖాళీలపై మంత్రి గంటా శ్రీనివాసరావు గత వారం రోజులుగా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎట్టకేలకు పదోన్నతులతో కూడిన పోస్టింగ్‌కు సంబంధించిన ఫైలుపై బుధవారం సంతకం చేశారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు విడుదల కావాల్సి ఉంది. దీని ద్వారా రాష్ట్రంలోని విద్యాశాఖ కార్యాలయాల్లో రెగ్యులర్ అధికారుల పాలనకు మార్గం సుగమమైంది. పరీక్షలకు కౌంట్‌డౌన్ అవుతున్న తరుణంలో ఈ చర్య జిల్లాల్లో విద్యా వ్యవస్థ పర్యవేక్షణకు దోహదపడుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఏ అధికారికి ఏ పోస్టింగ్...

పేరు	ప్రస్తుత కేడర్	కొత్త పోస్టింగ్
ఎం.జ్యోతి కుమారి	అసిస్టెంట్ డైరెక్టర్	డీఈఓ- పాడేరు
బి.విజయభాస్కర్	డిప్యూటీ ఈఓ	డిడి ట్రైనింగ్ - సిఎస్ఇ
వి.ఎస్.సుబ్బారావు	డిప్యూటీ ఈఓ	డీఈఓ- ప్రకాశం
ఎం.జనార్ధనాచార్యులు	అసిస్టెంట్ డైరెక్టర్	డీఈఓ- అనంతపురం
వి.మేరీ చంద్రిక	లెక్చరర్ ఇన్ సీటీఈ/ ఐఎఎస్ఇ/ఎస్‌సిఇఆర్‌టి	ఎస్ఎస్ఏ ఎస్పీడీకి కేటాయింపు
బి.లింగేశ్వరరెడ్డి	డిప్యూటీ ఈఓ	డీఈఓ- విశాఖపట్నం
ఎ.సాయిబాబు	సీనియర్ లెక్చరర్ ఇన్ డైట్	ఎస్ఎస్ఏ ఎస్పీడీకి కేటాయింపు
ఎం.సాయిరాం	అసిస్టెంట్ డైరెక్టర్	డీఈఓ- శ్రీకాకుళం
వై.రాఘవరెడ్డి	లెక్చరర్ ఇన్ సీటీఈ/ ఐఎఎస్ఇ/ఎస్‌సిఇఆర్‌టి	ప్రిన్సిపాల్-ఐఎఎస్ఇ , కర్నూలు
ఆర్.ఎస్.గంగాభవాని	డిప్యూటీ ఈఓ	డీఈఓ- గుంటూరు
జి.విజయలక్ష్మి	అసిస్టెంట్ డైరెక్టర్	డిడి- మోడల్ స్కూల్స్
పి.విజయలక్ష్మి	లెక్చరర్ ఇన్ సీటీఈ/ ఐఎఎస్ఇ/ఎస్‌సిఇఆర్‌టి	ఎస్ఎస్ఏ ఎస్పీడీకి కేటాయింపు
అబ్రహం	డిప్యూటీ ఈఓ	డీఈఓ - తూర్పుగోదావరి
కె.శామ్యూలు	డిప్యూటీ ఈఓ	డీఈఓ- నెల్లూరు
ఎం.వి.రాజ్యలక్ష్మి	సీనియర్ లెక్చరర్ ఇన్ డైట్	డీఈఓ- కృష్ణా
ఎ.వీరేశ్వరరావు	అసిస్టెంట్ డైరెక్టర్	ఎస్ఎస్ఏ ఎస్పీడీకి కేటాయింపు
వి.పార్వతీ దేవి	లెక్చరర్ ఇన్ సీటీఈ/ ఐఎఎస్ఇ/ఎస్‌సిఇఆర్‌టి	ఎస్ఎస్ఏ ఎస్పీడీకి కేటాయింపు
పి.శైలజ	డిప్యూటీ ఈఓ	డీఈఓ- కడప
కుసుమచంద్రకళ	సీనియర్ లెక్చరర్ ఇన్ డైట్	ఎస్ఎస్ఏ ఎస్పీడీకి కేటాయింపు
పిల్లి రమేశ్	డిప్యూటీ ఈఓ	ఎస్ఎస్ఏ ఎస్పీడీకి కేటాయింపు
ఎం.ప్రభాకరరావు	అసిస్టెంట్ డైరెక్టర్	ఎస్ఎస్ఏ ఎస్పీడీకి కేటాయింపు
కె.పాండురంగ స్వామి	లెక్చరర్ ఇన్ సీటీఈ /ఐఎఎస్ఇ/ఎస్‌సిఇఆర్‌టి	డీఈఓ- చిత్తూరు
తహెరా సుల్తానా	డిప్యూటీ ఈఓ	డీఈఓ- కర్నూలు
టి.కరుణాకర్	అసిస్టెంట్ డైరెక్టర్	ఎస్ఎస్ఏ ఎస్పీడీకి కేటాయింపు
జి.నరసింహారెడ్డి	లెక్చరర్ ఇన్ సీటీఈ/ ఐఎఎస్ఇ/ఎస్‌సిఇఆర్‌టి	ఎస్ఎస్ఏ ఎస్పీడీకి కేటాయింపు
సి.వి.రేణుక	డిప్యూటీ ఈఓ	డీఈఓ- పశ్చిమగోదావరి
జి.నాగమణి	డిప్యూటీ ఈఓ	డీఈఓ- విజయనగరం

విశ్రాంతి కోసమే విదేశీ పర్యటనలు: రఘువీరా

మడకశిర, డిసెంబరు 6: ‘ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ఎన్ని విదేశీ పర్యటనలు చేసినా ఒరిగిందేమి లేదు. సమస్యల నుంచి తప్పించుకోవడానికి, విరామం పొందడానికే పర్యటనలు చేస్తున్నారు.’ అని పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఆరోపించారు. అనంతపురం జిల్లా మడకశిరలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తే విదేశాలు తిరగాల్సిన అవసరం లేదని పెట్టుబడులు వాటంతట అవే వస్తాయని చెప్పారు. పోలవరం పూర్తి ్తచేయాలని కేంద్రమంత్రి గడ్కరీకి వినతిపత్రం ఇస్తే ఆయన చేతులెత్తేశారని, సీఎం చంద్రబాబు బాధ్యతలు తీసుకుంటానన్నారని చెప్పారని వివరించారు. కేంద్రంపై రాష్ట్రం, రాష్ట్రంపై కేంద్రం వేసుకుంటూ ప్రాజెక్టు పనులు జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. పోలవరం నిర్మాణానికి రూ.58 వేల కోట్లు అవసరమంటే కేవలం రూ.4 వేల కోట్లు విడుదల చేశారన్నారు. మరో 300 కోట్లు ఇస్తామని కేంద్ర మంత్రి అంటున్నారని.. ఎన్ని 300 కోట్లు ఇస్తే రూ.58 వేల కోట్లవుతుందన్నారు.

టీడీపీకి వెన్నెముక బీసీలే!

- ఇన్ని నిధులు మరే ప్రభుత్వం ఇవ్వలేదు: బీదా, సత్యప్రసాద్

అమరావతి, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): ‘టీడీపీకి బీసీలే వెన్నెముక. వారి అభివృద్ధికి తమ ప్రభుత్వం ఇచ్చినన్ని నిధులు మరే ప్రభుత్వం ఇవ్వలేదు’ అని ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీల కోసం ప్రత్యేకంగా సబ్‌ప్లాన్ మంజూరు చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని తెలిపారు. బీసీ సబ్ ప్లాన్ అమలు కోసం 2015-16లో రూ.6640 కోట్లు, 2016-17లో రూ.8832 కోట్లు, 2017-18లో రూ.పది వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. బీసీల్లో పేదలకు వివాహ ఖర్చుల నిమిత్తం చంద్రన్న పెళ్లి కానుక పేరుతో రూ.30 వేలు ఇస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులకు పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పుల కోసం రూ.274 కోట్లు కేటాయించారని చెప్పారు. ట్యూషన్ ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ కింద రూ.1042 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారికి రూ.432 కోట్లు కేటాయించారని తెలిపారు.

పోలవరం బాధ్యత కేంద్రానిది

- కాపు రిజర్వేషన్‌పై సరైన సమయంలో నిర్ణయం: మురళీధరరావు

విశాఖపట్నం, డిసెంబర్ 6: ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధరరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహిస్తుందన్నారు. వేగంగా, లక్ష్యాన్ని చేరుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేయాలని కోరుతున్నామన్నారు. సాంకేతిక, సమన్వయలోపాల కారణంగా ప్రాజెక్టుపై అనవసరమైన రాద్ధాంతం చేస్తున్నారన్నారు. పోలవరం బాధ్యత తమదేనని ఈ విషయంలో టీడీపీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సరైన సమయంలో కాపు రిజర్వేషన్‌పై నిర్ణయాన్ని ప్రకటిస్తామని చెప్పారు.

అన్ని వసతులూ కల్పిస్తాం!

- భారీ పెట్టుబడులతో రండి
- దక్షిణ కొరియా పారిశ్రామికవేత్తలకు సీఎం చంద్రబాబు పిలుపు
- పరిశ్రమల స్థాపనకు ఏపీ భేష్
- కియ ప్రెసిడెంట్ పార్క్ ప్రశంస



చంద్రబాబుతో ఓసీఐ ప్రెసిడెంట్, సీఈవో వూ హూన్ లీ

అమరావతి, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): భారీ పెట్టుబడులతో రాష్ట్రానికి వచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని వసతులూ కల్పిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఏపీకి పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా బాబు చేపట్టిన దక్షిణ కొరియా పర్యటన మూడో రోజైన బుధవారమూ బిజీ బిజీగా సాగింది. కియ మోటార్స్, కొరియాలోని ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ సంయుక్తంగా నిర్వహించిన బిజినెస్ సెమినార్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో సులభ సరళి వ్యాపార విధానం కొనసాగుతుందని.. ఇందుకు ఆటోదిగ్గజ సంస్థ ‘కియ’ను ఆదర్శంగా తీసుకుని రాష్ట్రంలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సదస్సులో కియ ప్రెసిడెంట్ హాన్ వూ పార్క్ మాట్లాడుతూ..‘ఏపీలో పరిశ్రమ స్థాపనకు పూర్తి అనుకూల వాతావరణం ఉంది. అనుమతులు, భూ కేటాయింపులు, అభివృద్ధి పనులు వేగంగా చేస్తారు. ఏపీలో పరిశ్రమ స్థాపన మాకు ఓ మంచి అనుభవం’ అంటూ కియ ప్రెసిడెంట్ హాన్ వూ పార్క్ ఏపీపై ప్రశంసల వర్షం కురిపించారు. కియ పెట్టుబడుల విస్తరణకు ఏపీ సరైన స్థావరంగా గుర్తించామని పార్క్ వెల్లడించారు. ఈ సదస్సుకు హాజరైన పారిశ్రామికవేత్తలకు రాష్ట్రంలోని అవకాశాలు, వనరులు, ఇక్కడ కల్పిస్తున్న ప్రోత్సాహకాలపై సీఎం ప్రజెంటేషన్ ఇచ్చారు. కియ మోటార్స్ బిజినెస్ సెమినార్‌లో కృష్ణపట్నం ఓడరేవుపై ప్రత్యేక ప్రస్తావన వచ్చింది. పోర్టు అభివృద్ధి పనులపై సీఈవో అనిల్ ఎండూరి ప్రజెంటేషన్ ఇచ్చారు. బుసాన్, కృష్ణపట్నం పోర్టుల అనుసంధానం గురించి అనిల్ వివరించారు. బుసాన్ నుంచి కృష్ణపట్నానికి 19 గంటల ప్రయాణ సమయం పడుతుందని వివరించారు. అనంతరం శ్రీసిటీ సెజ్‌పై సంస్థ ప్రతినిధులు వీడియో ప్రజెంటేషన్ ఇచ్చారు. కాకినాడలో ఏర్పాటు చేయనున్న స్పెషల్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్‌పై జీఎంఆర్ ప్రజెంటేషన్ ఇచ్చింది. దక్షిణ కొరియాలో భారత రాయబారి విక్రమ్ దొరైస్వామి మాట్లాడుతూ.. ఏపీ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.

పలు కంపెనీల సీఈవోలతో భేటీ

ఓసీఐ కంపెనీ సీఈవో వు హ్యామ్‌లీతో సీఎం సమావేశమయ్యారు. ఓసీఐ సంస్థ అమెరికాలోని టెక్సాస్, న్యూజెర్సీ, జార్జియా రాష్ట్రాల్లో, మలేషియాలో సౌర విద్యుత్ రంగంలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. వివిధ దేశాల్లో తమ సంస్థ నిర్వహిస్తున్న కార్యకలాపాలపై లీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. భారత్‌లో కార్యకలాపాలను ప్రారంభించేందుకు ఆసక్తిగా ఉన్నట్లు లీ వెల్లడించారు. గత ఏడాది విశాఖలో జరిగిన పారిశ్రామిక భాగస్వామ్య సదస్సు తాను హాజరయ్యానని లీ వివరించారు. అప్పటి నుంచి ఏపీని నిశితంగా గమనిస్తున్నానని చంద్రబాబుకు చెప్పారు. పునరుత్పాదక విద్యుత్తు రంగంలో ఏపీ అమలు చేస్తున్న విధానాలు బాగా నచ్చాయన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని లీని సీఎం కోరారు. అనంతరం ప్రసిద్ధ ఎలక్ట్రానిక్ సంస్థ ఎల్‌జీతో సీఎం సమావేశమయ్యారు. సంస్థ కార్యకలాపాల గురించి సీఎంకి ఎల్‌జీ ప్రెసిడెంట్ సూన్ క్వో వివరించారు. భారత్‌లో పెద్ద ఎత్తున ఎల్‌జీ ఉనికి చాటుకుంటుందన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఎల్‌జీ ప్రెసిడెంట్ క్వోను చంద్రబాబు కోరారు. ఇప్పటిదాకా తాము తయారీ రంగంలో కొరియా దాటి మరోదేశానికి పూర్తి స్థాయిలో వెళ్లలేదని క్వో వివరించారు. అయితే.. బాబు ప్రతిపాదనను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. మిగిలిన రాష్ట్రాల కంటే ఏపీలో ఉన్న సానుకూలతలేమిటని సీఎంని క్వో ప్రశ్నించారు. రాష్ట్రంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అమలు చేస్తున్నామని, ప్రపంచ బ్యాంకు నిర్వహించిన సర్వేలో ఏపీ మొదటి ర్యాంకు సాధించిందని చంద్రబాబు వివరించారు. ‘కియ’ పెట్టుబడుల విషయాన్ని సీఎం ప్రస్తావించారు. ఫాక్స్‌కాన్ తమిళనాడును వదిలి ఏపీకి వచ్చి 13 వేల మంది మహిళలతో పనిచేయిస్తున్న వైనం వివరించారు. దేశ సగటు వృద్ధి రేటు కంటే ఏపీలో రెట్టింపు ఉందని బాబు వివరించారు. ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడుల విస్తరణ గురించి తమ బోర్డు సమావేశంలో చర్చిస్తామని క్వో తెలిపారు. స్టోరేజీ బ్యాటరీలు, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెట్టుబడులకు ఎల్‌జీ ఆసక్తిని కనబరిచింది. ఇంతటి సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఒక ప్రభుత్వాధినేతను చూడడం తనను ఆశ్చర్యపరుస్తోందని క్వో వ్యాఖ్యానించారు. దక్షిణ కొరియాలో అతిపెద్ద లాజిస్టిక్ సంస్థ డార్సల్ డెరెక్టర్ టెన్నీ కాంగ్‌తో సీఎం సమావేశమయ్యారు. ఏపీలో ఏర్పాటు చేస్తున్న లాజిస్టిక్ వర్సిటీలో భాగస్వామ్యం కావాలని కాంగ్‌ను సీఎం కోరారు. లాజిస్టిక్ వర్సిటీ ఏర్పాటు చేయడం అపూర్వమని కాంగ్ ప్రశంసించారు. భాగస్వామ్యం కావడానికి ఆసక్తిగా ఉన్నామన్నారు. గ్రీన్ క్రాస్ సెల్ సంస్థ ఎండీ లీడక్ జుతో సీఎం భేటీ అయ్యారు. కేన్సర్ వ్యాధి చికిత్సకు సంబంధించిన ఔషధాలపై పరిశోధన, ఉత్పత్తిలో గ్రీన్ క్రాస్ సెల్ పేరుగాంచింది. దక్షిణ కొరియాలో ఈ ఔషధాలకు గిరాకీ ఉంది. కొరియాలో జాతీయ కార్గో కంపెనీ కామా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ కిమ్ యాంగ్ హ్యూస్‌తో సీఎం సమావేశమయ్యారు. కియ సంస్థ ఏపీలో అడుగు పెట్టాక పలు కొరియన్ ఆటోమొబైల్ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిని చూపుతున్నాయని సీఎం చంద్రబాబుతో హ్యూస్ చెప్పారు. ఇప్పటికే యూరోపియన్ మార్కెట్‌పై దృష్టి సారించిన కొరియన్ కంపెనీలు భారత్‌కు రావడానికి ఆసక్తిగా ఉన్నాయని వివరించారు. హ్యుందాయ్ మర్చంట్ మెరైన్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ సూహో కిమ్, జనరల్ మేనేజర్ డేవిడ్ సియోస్గ్‌తో సీఎం సమావేశమయ్యారు. ఏపీలో పోర్టు విస్తరణ, కంటైనర్ బిజినెస్‌కు గల అవకాశాలను సీఎం వివరించారు. వైజాగ్-చెన్నై పారిశ్రామిక కారిడార్, బెంగళూరు-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్లు తమకు అదనపు బలమన్నారు. కృష్ణపట్నం పోర్టును భారత్‌లో తమ ట్రాన్స్‌షిప్‌మెంట్ హబ్‌గా మార్చుకోవాలని భావిస్తున్నట్లుగా కిమ్ చెప్పారు.



ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ప్రెసిడెంట్ సూన్ కౌన్ తదితరులతో చంద్రబాబు బృందం

ముగిసిన కొరియా పర్యటన

- నేడు రాష్ట్రానికి చంద్రబాబు

పారిశ్రామిక పెట్టుబడుల ఆకర్షణకు దక్షిణ కొరియా పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం తెల్లవారుజామున రాష్ట్రానికి తిరిగి వస్తారు. బుధవారం అర్ధరాత్రి ఒకటిన్నర గంటలకు ఆయన ముంబాయిలో దిగుతారు. అక్కడ నుంచి బయలుదేరి గురువారం తెల్లవారు జామున మూడున్నర గంటలకు విజయవాడకు వస్తారు. మధ్యాహ్నం 12.30కు బయలుదేరి విశాఖపట్నం వెళ్తారు. విశాఖ పర్యటనకు వస్తున్న రాష్ట్రపతి రామనాథ్ కోవింద్‌కు చంద్రబాబు స్వాగతం పలుకుతారు. శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్రపతి తిరిగి వెళ్లేవరకూ సీఎం విశాఖలోనే ఉంటారు. అక్కడ నుంచి హైదరాబాద్ వెళ్తారు. మధ్యాహ్నం 3 గంటలకు ఎన్టీఆర్ భవన్‌లో జరిగే తెలంగాణ రాష్ట్ర టీడీపీ సమావేశంలో పాల్గొంటారు. శనివారం కూడా హైదరాబాద్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని ఆదివారం





నవ్య
కుటుంబ కదంబం

చదివింది బీటెక్. కానీ హాబీగా మొదలుపెట్టిన కేక్ మేకింగ్‌నే కెరీర్‌గా చేసుకున్నారు. 'సుమేరు క్రియేషన్స్' పేరిట లెర్నింగ్ సెంటర్‌ను ఏర్పాటుచేసి... బేకింగ్ క్లాసులు తీసుకుంటూనే, ఆర్డర్ల మీద కేక్‌లు, బిస్కెట్లు, చాకొలెట్లు తయారు చేస్తున్నారు ప్రసన్న రవికిరణ్. ఇంటివద్దే ఇప్పటివరకు వెయ్యి మందికి బేకింగ్ క్లాసులు తీసుకున్నారు. 'మనసు పెట్టి చేయాలే కానీ ఈ రంగంలో భవిష్యత్తు చాలా బాగుంటుంది' అంటున్న ఆమె మాటల్లోనే అదెలాగో చదివేయండి...

కేక్ మేకింగ్ కెవ్వు కేక!

చిన్నప్పుడు కూతురు డ్రాయింగ్ బాగా వేస్తుందని పెయింటింగ్ క్లాసులో చేర్పించారు ప్రసన్న వాళ్ల అమ్మ. ఆ తర్వాత బీటెక్ చదువుతున్న ప్రసన్నను చాకొలెట్ మేకింగ్ కోర్సులో చేర్పించారు. హాబీగా నేర్చుకున్న అదే నేడు కెరీర్‌గా మారింది. "మా అమ్మానాన్నలది కాకినాడ. హైదరాబాద్ వచ్చి స్థిరపడ్డారు. నేను పుట్టింది, పెరిగింది ఇక్కడే. ఎనిమిదో తరగతి చదువుకునే రోజుల్లో డ్రాయింగ్ బాగా చేస్తున్నానని మా అమ్మ నన్ను పెయింటింగ్ క్లాసుల్లో చేర్పించారు. అది మొదలు ప్రతీ వేసవి సెలవులకి పెయింటింగ్ క్లాసులకు వెళ్లేదాన్ని. ఆ తరువాత బీటెక్ కంప్యూటర్ సైన్సులో చేరాను. టీవీలో చాకొలెట్ మేకింగ్ ప్రోగ్రామ్ చూసి మా అమ్మ నన్ను అక్కడకు పంపారు. అప్పుడు నేను మూడో సంవత్సరం చదువుతున్నాను. చదువుకుంటూనే చాకొలెట్ మేకింగ్‌కు ఆర్డర్లు తీసుకునేదాన్ని. ఆ తరువాత రెండు నెలలకు కేక్స్ తయారీ నేర్చుకున్నాను. కేక్స్‌కు చాలా డిమాండ్ ఉంటుందనే విషయం ఆ క్లాసులు పూర్తయిన నాలుగు రోజులకే తెలిసింది. నేను కేక్స్ తయారీ నేర్చుకున్న నాలుగు రోజులకే 'న్యూ ఇయర్' వేడుకలు వచ్చాయి. మా ఇంటి దగ్గర్లో ఉన్న ఒక స్కూల్ వాళ్లు ప్రతీ న్యూ ఇయర్‌కీ కేక్‌లు బేకరీ నుంచి తీసుకుంటుంటారు. ఆ స్కూల్‌లో మాకు తెలిసిన వాళ్లున్నారు. అలా ఆ స్కూల్‌కు 36 కేజీల కేక్‌లు తయారు చేసిచ్చే ఆర్డరు వచ్చింది. అలా వచ్చిన మొదటి ఆర్డరు నాలో ఉత్సాహాన్ని నింపింద"ని వివరించారు ప్రసన్న.

ఆన్‌లైన్ కేక్‌తో వచ్చిన ప్రాచుర్యం!

ఆ తరువాత కేక్‌ల తయారీ గురించి ఇంకా తెలుసుకోవాలి అనిపించింది. అందుకని బయట క్లాసులకి వెళ్లారు. కానీ సరిగ్గా నేర్పించినట్టు అనిపించలేదామెకు. "నేర్పించే వాళ్లకు... నేర్చుకునే వాళ్లం పోటీ అవుతామన్న భావన పల్లనేమో సరిగా చెప్పేవారు కాదు. వాళ్లు నాకు బాగా నేర్పించలేదన్న అసంతృప్తి ఉండేది. అంతలో నా చదువు పూర్తయ్యింది. అప్పటికి కూడా కేక్ తయారీని కెరీర్‌గా చేసుకోవాలని అనుకోలేదు. చదువు పూర్తవ్వగానే ఉద్యోగంలో చేరాను. ఒక పక్క ఉద్యోగం చేస్తూనే కేక్‌లు, చాకొలెట్లు తయారు చేస్తుండేదాన్ని. చదువు పూర్తయ్యి ఉద్యోగం చేస్తుండడంతో ఇంట్లో వాళ్లు నాకు పెళ్లి సంబంధం కుదిర్చారు. ఆయనకు బెంగళూరులో ఉద్యోగం కావడంతో పెళ్ళి అవ్వగానే హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్లిపోయాను. అక్కడికెళ్లాక కేక్ తయారీ డెమో క్లాసులకు వారాంతాల్లో వెళ్లేదాన్ని. అక్కడ కూడా వాళ్లు పెద్దగా నేర్పించిందేమీ లేదు. నేను ఇంట్లో ప్రాక్టీసు చేస్తుండేదాన్ని. అలా నేను తయారు చేసిన కేక్‌ను ఒకసారి ఆన్‌లైన్‌లో పోస్ట్ చేశాను. ఆ పోస్ట్‌ను ఒక ఆంగ్ల పత్రిక ప్రచురించింది. దాంతో బెంగళూరులో నా కేక్‌లకు పబ్లిసిటీ లభించింది" అని చెప్పారు.

ఆ లాజిక్ తప్పనిసరి!

అలా బెంగళూరులో తనకంటూ ఒక బేస్ ఏర్పడుతున్న ప్పుడు ప్రెగ్నెన్సీ రావడంతో హైదరాబాద్ వచ్చేశారు. "బాబు పుట్టాక తల్లి బాధ్యత వచ్చిందని ఆ పనికే పరిమితం కాలేదు. వాడ్ని వెంట పెట్టుకునే పూనేలో 'చాకొలెట్ బోకేస్', ముంబయిలో 'ఫాండెంట్' క్లాసులకి హాజరయ్యాను. ఆ తరువాత అమ్మాయి పుట్టింది. తను పుట్టిన ఒకటిన్నర నెలకు చెన్నయ్ వెళ్లి సుభాషిణి గారి వద్ద కేక్స్‌లో వెరైటీలు చేయడం నేర్చుకున్నా. కేక్‌ల తయారీ కోసం పనివాళ్లతో అంతంత దూరాలు వెళ్లడం అవసరమా? అనిపించొచ్చు. కానీ ఆన్‌లైన్‌లో చూసి చేస్తే కేక్ సరిగా రాదు. కేక్ తయారీకి లాజిక్ ఉంటుంది. అది మిస్ కాకూడదంటే ట్యూటర్ దగ్గర నేర్చుకోవాల్సిందే" అన్నారు.

అనవసరపు ఖర్చు అనుకోకూడదు

ట్యూటర్లు సరిగా నేర్పించకపోయినా తనలో ఉన్న ఆర్ట్ స్కిల్‌తో ఈ రంగంలో నిలబడ్డాను అంటారు ప్రసన్న. "నేర్చుకునే దశలో నేను చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాను. నేర్పించే వాళ్లు సరిగా నేర్పకపోయినా నాలో ఉన్న ఆర్ట్‌స్కిల్ నన్ను నిలబెట్టింది. ఒకసారి చూశానంటే చాలు దాన్లో ఉన్న కీలక అంశాన్ని వెంటనే పట్టుకుంటా. ఆ టెక్నిక్ నాకెంతో సాయపడుతోంది. "ఫలానా విడ దగ్గర నేర్చుకున్నాను. నాలుగు డబ్బులు సంపాదించుకోగలుగుతున్నాను" అనుకోవాలే కానీ, "అనవసరంగా డబ్బులు ఖర్చుపెట్టాను" అనుకోకూడదు. అందుకనే బ్యాచ్‌కు మూడు నుంచి ఐదు మందిని మాత్రమే తీసుకుంటాను. క్లాసులు ఉదయం పదకొండు గంటలకి మొదలైతే రాత్రి ఎనిమిది వరకు జరుగుతాయి" అంటున్న ప్రసన్న స్టూడెంట్స్‌కు నేర్పించడం మీదనే దృష్టి పెట్టారు. ఆమె క్లాసులకు ఇప్పటివరకు వెయ్యిమంది హాజరయ్యారు. కోర్సును బట్టి ఒకటి నుంచి నాలుగు రోజులు ఉంటాయి క్లాసులు. "నా స్టూడెంట్స్‌లో 13 ఏళ్ల నుంచి 64 ఏళ్ల వయసు వాళ్లు ఉన్నారు. డెడికేషన్, కాన్‌సన్‌ట్రేషన్, ఇంట్రెస్ట్ ఉంటే విజయం మీదే" అంటున్న ప్రసన్న క్లాసులు కేవలం మహిళలకి మాత్రమే చెప్తారు.

> కళ చేతిలో ఉంటే పలు రకాల బొమ్మలను, ఆకారాలను కేక్‌ల రూపంలో ఆకర్షణీయంగా మల చొచ్చు. అలా నేను లక్ష్మీదేవి, రజనీకాంత్, బాహుబలి వంటి పలు బొమ్మలను కేక్, బిస్కెట్ల మీద వేశాను. ఇక్కడ మీరు చూస్తున్న రజనీకాంత్ బొమ్మను బిస్కెట్ బేస్ మీద వేశాను. బిస్కెట్ బేస్ మీద ముందుగా అవుట్ లైన్ డ్రా చేసుకుని, దాని మీద ఫుడ్ కలర్స్‌తో బొమ్మను గీయాలి.



టేస్ట్ చూసి కొనరు...?

"ఆకర్షణీయంగా కనిపిస్తేనే కేక్స్ కొంటారు. కానీ టేస్ట్ చూసి కొనరు. అందుకని కేక్‌లను చూడగానే ఆకట్టుకునేలా తయారుచేసే కళ సొంతం చేసుకోవాలి. నా స్టూడెంట్స్‌తో కలిసి వాట్సాప్ గ్రూప్‌నొకదాన్ని ఏర్పాటుచేసుకున్నాం. ఏవైనా సందేహాలుంటే దాని ద్వారా ఒకరికొకరు సాయం చేసుకుంటారు" అంటూ ముగించారు.

• కిరణ్మయి
ఫోటోలు: రాజ్‌కుమార్

భలే డిమాండ్...

కేక్స్‌లో వంద రకాల రెసిపీలు ఉంటాయి. అయితే బేసిక్ విధానం వచ్చి ఉండాలి. వంట చేయడం కంటే కూడా బేకింగ్ చేయడం చాలా సులభం. ఎందుకంటే బేకింగ్‌లో పదార్థాలన్నీ కొలతల బట్టి వాడాలి. చెప్తే అతిశయోక్తి అనుకుంటారు కానీ...! బేకరీ పెట్టే వాళ్లకి వచ్చే ఆదాయం కంటే కూడా ఇంటి నుంచి కేక్స్ చేసే వాళ్ల ఆదాయం ఎక్కువ. నలుగురితో పరిచయాలు ఉండి, కాస్త పేరొస్తే చాలు 'హోంబేకర్స్'కి డిమాండ్ ఉంటుంది. దీనికి పెట్టుబడి కూడా ఎక్కువ అక్కర్లేదు. ఐదు వేల రూపాయలతో మొదలుపెట్టేయొచ్చు.





ఇక్కడి భాషా సంస్కృతులు

ఇతరులకు తెలియాల్సిన సమయమిది

కొత్తగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించాలనే ఆలోచన చేయడం సరైన నిర్ణయం. ఎందుకంటే తెలంగాణ భాషా సంస్కృతుల పట్ల వివక్ష చూపుతున్నారనే ప్రజలు ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నారు. ఒక ప్రత్యేక మాండలికంతో కూడిన తెలుగు భాష తెలంగాణలో ఉంది. ఆ భాషను బయటివాళ్ల అర్థం చేసుకునేందుకు ఇది సరైన సమయం. నన్నయ్య కన్నా పూర్వం నుంచే తెలంగాణ మాగణంలో సాహిత్యం ఉంది. అనేక విలక్షణమైన ప్రక్రియలు ఇక్కడి నుంచే వచ్చాయని పరిశోధనల్లో తెలుస్తోంది. ఈ మహాసభలకు విదేశాల నుంచి కూడా ప్రతినిధులు వస్తున్నారు కాబట్టి అందరూ విస్మృత చరిత్రను తెలుసుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా చిత్రకళలో తెలంగాణకు ప్రత్యేక స్థానముంది. బెంగాల్ తర్వాత ఆ కళ ఇక్కడే ఎన్నో ఏళ్లగా వెలుగుతోంది. కాకపోతే ఇన్నాళ్లకు అవన్నీ చెప్పుకోవడానికి ఒక వేదిక ఏర్పడింది. ఈ సభలు భాష గురించి ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాయని విశ్వసిస్తున్నా. 'ప్రపంచ తెలుగు మహాసభల' సందర్భంగా ఎన్నో పుస్తకాలు వెలుగుచూస్తున్నాయి. తెలుగు అకాడమీకి నేను ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు కొండా వెంకట రంగారెడ్డి గురించి మోనోగ్రాఫ్ రాశాను. 'నవచేతన' పబ్లిషింగ్ హౌస్‌కు 'తెలంగాణ రచయిత్రుల కథల' సంకలనాన్ని పర్యవేక్షించాను. ఇందులో 120 కథలుంటాయి. తెలంగాణ ప్రాచీన సాహిత్య చరిత్ర, తెలంగాణలో సంస్కృత సాహిత్య వైభవం గురించి వ్యాసాలు కూడా రాశాను. గత తెలుగు మహాసభల కన్నా ఈసారి అందర్నీ భాగస్వామ్యులను చేయడం బాగుంది. తప్పకుండా ఈ మహాసభలు తెలంగాణ ఖ్యాతిని నలుదిశలా చాటుతాయనడంలో సందేహం లేదు.

డా. ముదిగంటి సుజాతారెడ్డి



ఈ మసాజ్‌లతో సేద తీరొచ్చు...

మసాజ్‌లు ఇచ్చే ఉపశమనం మాటల్లో చెప్పలేనిది. వీటి వల్ల శరీరం ఎంతో ఉల్లాసంగా ఉంటుంది. ఆరోగ్యమైన జీవనశైలికి డైట్, వ్యాయామాలు ఎంత ముఖ్యమో మసాజ్ కూడా అంతే అవసరం. మసాజ్‌ల వల్ల రక్తప్రసరణ బాగా జరుగుతుంది. నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలో పేరుకుపోయిన మలినాలు బయటకు పోతాయి.

టెంపుల్ మసాజ్...

ఈ మసాజ్ శరీరంపై తేలికపాటి ఒత్తిడిని కలుగజేస్తుంది. స్మైచింగ్‌కు సహాయపడుతుంది. ఒత్తిడి నుంచి ఉపశమనం పొందుతారు. నిద్ర బాగా పడుతుంది. అంతేగాక శరీరంలోని ఎనర్జీని సమతుల్యం చేస్తుంది. కండరాల ఒత్తిడిని పోగొట్టి ఫ్లెక్సిబుల్ చేస్తుంది.

డీప్ టిష్యూ మసాజ్...

నిత్యం వర్కవుట్లు చేయలేనివారికి ఈ మసాజ్ బాగా ఉపయోగపడుతుంది. వర్కవుట్లు చేయలేని వాళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే వారానికొకసారి ఈ మసాజ్‌ని చేయించుకోవాలి. దీని వల్ల రక్తప్రసరణ బాగా జరుగుతుంది. మెదడు, శరీరం బాగా రిలాక్స్ అవుతాయి. రకరకాల శరీర నొప్పుల్ని, బాధల్ని పోగొడుతుంది. 'టెక్స్టింగ్ నెక్' (మొబైల్‌లో తరచూ మెసేజ్‌లిస్తుండడం వల్ల మెడకు తలెత్తే నొప్పులు), 'హంచ్డ్ ఒవర్ లాప్‌టాప్ సిండ్రోమ్' (హెచ్ఒఎల్ఎస్) సమస్యలు కూడా తగ్గుతాయి.

లైఫ్ స్టైల్



కొవ్వును ఇవి కరిగిస్తాయి...

పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోతే ఆరోగ్యానికి మంచిది కాదు. వంటింట్లో లభించే కొన్నింటితో కొవ్వును సులభంగా కరిగించవచ్చు. అవేమిటంటే..

నిమ్మరసం: కాలేయంలోని వ్యర్థపదార్థాలను తొలగించడంలో నిమ్మ రసం బాగా పనిచేస్తుంది. అందుకే గోరువెచ్చటి నీళ్లల్లో కొద్దిగా నిమ్మరసం, తేనె కలిపి ఉదయాన్నే తాగితే జీర్ణక్రియకు ఎంతో మంచిది.

అల్లం టీ: అల్లం టీ తాగడం వల్ల శరీర బరువు తగ్గుతారు. ఇది శరీర ఉష్ణోగ్రతను పెంచి కొవ్వును కరిగిస్తుంది. హెర్బల్ టీలు కూడా శరీర బరువును తగ్గిస్తాయి.

బాదంపప్పులు: బాదంపప్పులను రోజూ తింటే పొట్ట చుట్టూ పేరుకున్న కొవ్వు తగ్గుతుంది.. బాదంలోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ శరీరంలో పేరుకున్న ఫ్యాట్‌ని తగ్గిస్తాయి. అందుకే రోజూ రాత్రి పడుకోబోయే ముందర 6-7 బాదం పప్పులను నీళ్లల్లో నానబెట్టి పొద్దున్నే లేచి తినాలి.

యాపిల్‌సైడర్ వెనిగర్: ఇది ఆకలిని బాగా తగ్గిస్తుంది. ఒక గ్లాసు నీళ్లల్లో ఒకటి లేదా రెండు టేబుల్ స్పూన్లు యాపిల్ సైడర్ వెనిగర్‌ని వేసి బాగా కలపాలి. అన్నం తినేముందు దీన్ని తాగాలి.

పుదీనా: పొట్టచుట్టూ ఉన్న కొవ్వును కరిగించడంలో ఇది ఎంతో శక్తివంతంగా పనిచేస్తుంది. గ్యాస్ సమస్యను తగ్గిస్తుంది. ఇందులోని యాంటాక్సిడెంట్లు జీవక్రియ సరిగా జరిగేట్లు సహాయపడతాయి. పుదీనా, కొత్తిమీర ఆకుల్ని రెండింటినీ కలిపి బాగా నూరి అందులో నిమ్మరసం వేసి పేస్టులా చేసి చిటికెడు ఉప్పు అందులో కలపాలి. దాన్ని రోటి, ఇడ్లీల్లో చెట్నీగా తింటే జీర్ణ శక్తికి ఎంతో మంచిది. పుదీనాలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి.

కలబంద: ఇది కూడా శరీర బరువును తగ్గిస్తుంది. రెండు టేబుల్ స్పూన్ల కలబంద జ్యూసులో ఒక టీ స్పూను ధనియాల పొడి వేసి దాన్ని అరగ్లాసు గోరువెచ్చటి నీళ్లల్లో కలిపి పొద్దున్నే ఖాళీ కడుపుతో తాగితే ఎంతో మంచిది. ఈ డ్రింకు తాగిన గంట వరకూ ఏమీ తినకూడదు.



నగ ధగ

కళకళలాడే కడియాలు

చేతులు నిండుగా కనిపించాలంటే డజను గాజులు వేసుకోన వసరం లేదు. ఒకే ఒక్క కడియంతో ముచ్చటగా కనిపించొచ్చు. ఇప్పుడు సంప్రదాయ దుస్తులకు మ్యాచ్ అయ్యే కడియాలెన్నో మార్కెట్లో దొరుకుతున్నాయి. వాటిలో మీ డ్రస్సింగ్ స్టయిల్‌కు తగినవి ఎంచుకోండి.


కుందన్ పోల్కి కడియం: కుందన్‌లతోపాటు పోల్కీలు పొదిగిన కడియాలు ముదురు రంగు కాంచీవరం చీరలకు చక్కగా నప్పుతాయి. ఒకటిన్నర అంగుళం వెడల్పుతో ఉండే ఈ కడియాలు చేతులకు నిండుగా కనిపించటంతోపాటు హుందాగానూ ఉంటాయి. వీటిని కొనేటప్పుటు కుందన్‌లు, పోల్కిలు బంగారంలో ఒద్దికగా పొదగబడ్డాయో లేదో గమనించుకోవాలి.

ఫిలిగ్రీ కడియం: సన్నని బంగారు దారంతో చిక్కగా అల్లినట్టుండే ఫిలిగ్రీ కడియాలు వినూత్నంగా ఉంటాయి. ప్లెయిన్ గోల్డ్‌తో తయారయ్యే ఈ కడియాలు పట్టు చీరలకు చక్కగా మ్యాచ్ అవుతాయి. అయితే ఈ బంగారు దారాల అల్లిక చిక్కగా ఉంటుంది కాబట్టి వీటిని ధరించినప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలి.

నక్షి కడియం: అన్‌కట్ డైమండ్స్‌తో పొదిగిన నక్షి కడియాలు విభిన్నమైనవి. డైమండ్స్‌ను అందంగా పొదుగుతారు కాబట్టే ఈ కడియాలకు నక్షి అని పేరు. ఇవి ఖరీదైన మోడర్న్ చీరకట్టుకు ఇట్టే నప్పుతాయి.

క్రెసెంట్ కడియం: అర్ధచంద్రుళ్లని తెచ్చి కడియం చుట్టూ అతికించినట్టుగా కనిపించే క్రెసెంట్ కడియాలు భారీగా కనిపించే మహిళలకు బాగుంటాయి. కుందన్‌లు, జాతిరాళ్లు పొదిగిన ఈ రకం కడియాలు వేడుకుల్లో అందరి దృష్టినీ ఆకర్షిస్తాయి.





నేచర్ టూరిజం



శీతకాలం దగ్గర పడుతున్న కొద్దీ దేశంలోని వివిధ తీరప్రాంతాలకు పక్షుల రాక ఆరంభం అవుతుంది. తెలుగు రాష్ట్రాలకు కూడా సైబీరియన్ కొంగల నుంచి గ్రేటర్ ఫ్లెమింగోల వరకూ రకరకాల పక్షులు అతిథులుగా వస్తాయి. వీటి రాక శుభసూచకమని కూడా కొన్ని ప్రాంతాల్లో ప్రజలు భావిస్తారు. శీతకాలంలో సాధారణంగా సెప్టెంబర్‌లో వీటి రాక మొదలవుతుంది. దాదాపు ఆరేడు నెలల వరకూ ఇవి ఇక్కడ విడిది చేస్తాయి. పిల్లల్ని పెడతాయి. తరువాత స్వదేశాలకు తరలిపోతాయి. కక్కు చెదిరే అందాలతో రెక్కలల్లార్చుతూ ఎగిరే పక్షుల్ని సందర్శించడం మరపురాని మధురానుభూతి. పలు ప్రాంతాల్లో పక్షి సంరక్షణ కేంద్రాలు, అభయారణ్యాలు వీటికి ఆశ్రయం ఇస్తున్నాయి. మరి అలాంటి వింటర్ బర్డ్ డెస్టినేషన్స్‌లో కొన్నిటికి బయల్దేరుదామా!

తెల్లని కొంగలు బారులు బారులు

పులికాట్- నేలపట్టు (ఆంధ్రప్రదేశ్)

ఎక్కడున్నాయి: నెల్లూరు జిల్లా సూళ్ళూరుపేట నుమీపంలో.

ఎలా వెళ్ళాలి: నెల్లూరు నుంచి తొంభై ఆరు కిలోమీటర్ల దూరంలో సూళ్ళూరుపేట ఉంది. అక్కడికి పన్నెండు కిలోమీటర్ల దూరంలో పులికాట్, దాదాపు ఇరవై కిలోమీటర్ల దూరంలో నేలపట్టు ఉన్నాయి. నేలపట్టు, పులికాట్ మధ్య దూరం సూరూరు ముప్పై కిలోమీటర్లు. ఒకే త్రిపుల్లో రెండూ చూసెయ్యొచ్చు.



ప్రధానంగా వచ్చే పక్షులు: ఫ్లెమింగో, పెలికాన్, నారాయణ పక్షులు, పాపల్ పక్షులు, ఎర్రకాళ్ళ కొంగలు, నత్తగుల్ల కొంగలు, గూడ బాతులు, తెప్ప ముష్క కొంగలు, తెల్ల కొంగలు... ఇంకా చాలా రకాలు. ముఖ్యంగా దక్షిణాసియాలో పెలికాన్లు, ఫ్లెమింగోలకు నేలపట్టు అతి పెద్ద వలస ప్రదేశం.

బెస్ట్ సీజన్: సెప్టెంబర్ నుంచి మార్చి వరకూ.

ప్రత్యేక ఆకర్షణ: ప్రతి ఏటా జరిగే ఫ్లెమింగో ఫెస్టివల్. వచ్చే జనవరి ఏడో తేదీ నుంచి తొమ్మిదో తేదీ వరకూ సూళ్ళూరుపేట, నేలపట్టు, వి.వి.పాలెం, ఆతకానితివ్వ గ్రామాల్లో దీన్ని నిర్వహిస్తారు.

ఒరిస్సాలోని చిల్కా సరస్సు తరువాత దేశంలో రెండవ అతి పెద్ద సరస్సు పులికాట్.

కొల్లేరు (ఆంధ్రప్రదేశ్)



ఎక్కడుంది?: పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల మధ్య

ఎలా వెళ్ళాలి?: ఏలూరు నుంచి సుమారు 17 కిలోమీటర్ల దూరంలో ఉంది. రేపు మార్గంలో చేరుకోవచ్చు.

ప్రధానంగా వచ్చే పక్షులు: పెలికాన్, ఎర్రకాళ్ళ కొంగ, నత్తగుల్ల కొంగ, కంఠకాల పిట్ట, పెయింటెడ్ స్టార్క్స్, చిలువ బాతులు, ముళ్ళు పరజలు, నత్తగొట్టియ, గుడికొక్కిరాయిలు, పహారాయిలు, కొండింగాయిలు... ఇంకా చందల రకాలు.

బెస్ట్ సీజన్: నవంబర్ నుంచి మార్చి వరకూ

ప్రత్యేకత: సుమారు ఒక వికరాల్లో విస్తరించిన కొల్లేరు సరస్సు ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందింది. అద్భుతమైన ప్రకృతి సౌందర్యం కళ్ళు తిప్పుకోనివ్వదు.

ఉప్పలపాడు (ఆంధ్రప్రదేశ్)



ఎక్కడుంది?: గుంటూరు జిల్లా పెదకాకాని మండలంలో

ఎలా వెళ్ళాలి?: తెనాలి నుంచి 18 కిలో మీటర్ల దూరంలో, గుంటూరు నుంచి ఏడు కిలోమీటర్ల దూరంలో

ప్రధానంగా వచ్చే పక్షులు: చుక్కమారి బాతులు, నత్తకొయ్య కొంగలు, తెల్ల కంకణాలు, ఎర్రకాళ్ళ కొంగలు, చుక్కల ముక్కు గూడ బాతులు, కలిజ పక్షులు, జాకానాలా... ఇంకా చాలా రకాలు.

బెస్ట్ సీజన్: ఏడాది పొడుగునా వివిధ రకాల పక్షులు వస్తూ, పోతూ ఉంటాయి.

ప్రత్యేక: అరుదైన అంతర్జాతీయ పక్షులను ఇక్కడ చూడవచ్చు.

తేలిలేపురం - తేలుకుంచి (ఆంధ్రప్రదేశ్)

ఎక్కడున్నాయి?: శ్రీకాకుళం జిల్లాలో

ఎలా వెళ్ళాలి? టెక్కలికి ఆరు కిలోమీటర్ల దూరంలో తేలిలేపురం ఉంది. ఇచ్ఛాపురానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో తేలుకుంచి ఉన్నాయి. రోడ్డు మార్గంలో చేరుకోవచ్చు. టెక్కలి, ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్లలో కొన్ని రైళ్ళకు హాల్టింగ్ ఉంది.



ప్రధానంగా వచ్చే పక్షులు: రకరకాల పెలికాన్లు, ఓపెన్ బిల్డ్ స్టార్క్స్ (నత్తగొట్టు కొంగలు)

బెస్ట్ సీజన్: సెప్టెంబర్ నుంచి మే వరకు

ప్రత్యేక: వంద రకాలకు పైగా విదేశీ పక్షులను ఇక్కడ చూడొచ్చు. స్థానికులకు ఈ పక్షులు ఒక సెంటిమెంట్. వాటి రక్షణ బాధ్యత వాళ్ళే తీసుకుంటారు.

ఇంకా ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ జిల్లా కొండకర్ల, కర్నూలు జిల్లాలోని రోళ్ళపాడు, అనంతపురం జిల్లా వీరాపురం బర్డ్ శాంక్చురీలు, తెలంగాణలో హైదరాబాద్ సమీపంలోని అమీన్‌పూర్ చెరువు, ఉస్మాన్‌సాగర్ లేక్, ఖమ్మానికి పదిహేను కిలోమీటర్ల దూరంలో ఉన్న దంతలపల్లి లాంటి అనేక ప్రాంతాల్లో చెరువులు, నీటి వనరులు ఈ సీజన్‌లో పక్షులతో కనువిందు చేస్తాయి.

మంజీరా అభయారణ్యం (తెలంగాణ)

ఎక్కడుంది?: మెదక్ జిల్లాలో. హైదరాబాద్‌కు సుమారు యాభై కిలోమీటర్ల దూరంలో.

ఎలా వెళ్ళాలి?: హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంలో చేరుకోవచ్చు.

ప్రధానంగా వచ్చే పక్షులు: గ్రేటర్ ఫ్లెమింగోలు, గ్రే పెలికాన్, ఓపెన్ బిల్ కొంగ, బార్-తలల బాతు, పెయింటెడ్ గూడకొంగ, తెయ్యమూతి కొంగ, ముష్క బాతు. ఇంకా చాలా రకాలు.

బెస్ట్ సీజన్: నవంబర్ నుంచి మార్చి వరకూ

ప్రత్యేకత: మొసళ్ళ సంరక్షణ కేంద్రం, పర్యావరణ విద్యా కేంద్రం ఉన్నాయి. అంతువుల గురించి వివరించే చలన చిత్ర ప్రదర్శనలుంటాయి. బోట్‌లలో తిరుగుతూ పక్షుల్ని సందర్శించవచ్చు.

పాపికొండ అభయారణ్యం (తెలంగాణ)

ఎక్కడుంది?: నిజామాబాద్ జిల్లాలో. హైదరాబాద్‌కు సుమారు నూటపదిహేను కిలోమీటర్ల దూరంలో, మెదక్ నుంచి పదిహేను కిలోమీటర్ల దూరంలో ఉంది.

ఎలా వెళ్ళాలి?: మెదక్ నుంచి రోడ్డు మార్గంలో చేరుకోవచ్చు

ప్రధానంగా వచ్చే పక్షులు: బ్రాహ్మణి బాతులు, ఓపెన్ బిల్ కొంగ, బార్-తలల బాతు

బెస్ట్ సీజన్: అక్టోబర్ నుంచి జూన్ వరకూ

ప్రత్యేక ఆకర్షణ: ఈ అభయారణ్యంలోని వన్యప్రాణులు, పచ్చదనం ఆకట్టుకుంటాయి. నిజాం పాలకులకు ప్రధానమైన వేట ప్రదేశంగా ప్రసిద్ధికెక్కింది. ఎకో టూరిజం ఇష్టపడేవారికి మంచి గమ్యం.













ఆరెంజ్ ఫెస్టివల్

సాహసులకూ... సంగీత ప్రియులకూ...



సాహసాలంటే మీకు ఇష్టమా? సంగీతమంటే చెవి కోసుకుంటారా? అర్వంవర్షని ఇష్టపడే వారిని, సంగీత ప్రియులనూ ఏకకాలంలో అలరించే వేడుక ఇది. మరి అభిరుచులు రెండూ మీలో కలగలిసి ఉంటే... వండగే వండగ. భారతదేశపు మొదటి అడ్వెంచరస్ అండ్ మ్యూజికల్ ఫెస్టివల్ - 'ఆరెంజ్ ఫెస్టివల్'! గుండె గుబేలుమనిపించే సాహస విన్యాసాల కోసం, ఉర్రూతలూగించి ఉరకలెత్తించే దేశ, విదేశీ కళాకారుల లైవ్ మ్యూజిక్ ఈవెంట్స్ కోసం... బయల్దేరండి!

ఎక్కడ జరుగుతుంది?: అరుణాచల్‌ప్రదేశ్‌లోని లోవర్ దిబాంగ్ వ్యాలీ జిల్లా పరిధిలో ఉన్న దంబక్

ఎప్పుడు?: ఈ డిసెంబర్ 15 నుంచి 18 వరకూ

ఎలా వెళ్ళాలి?: రైలు, విమాన మార్గాల్లో గౌహతి (630 కి.మీ.) లేదా దిబ్రూమర్ (190 కి.మీ.) దాకా. అక్కడి నుంచి దంబక్ చేరుకోవచ్చు. దిబ్రూమర్ నుంచి బయలుదేరితే, బ్రహ్మపుత్రానదిని ఫెర్రీలో దాటాలి. తరువాత రోడ్డు మార్గంలో దంబక్ వెళ్ళొచ్చు. గౌహతి నుంచి మార్గంగానైతే వరకూ ఇంటర్‌నెట్ లైబ్రరీ ఉంది. అక్కడి నుంచి ఆరెంజ్ ఫెస్టివల్ పబ్లిక్‌లో దంబక్ చేరుకోవచ్చు.

బస ఎక్కడ?: వ్యక్తిగతంగానూ, బృందాలుగానూ విడిది చెయ్యడానికి టెంట్లు అద్దెకిస్తారు. సొంతంగా గుడారం వేసుకోవచ్చు. స్థలాన్ని అద్దె కట్టాలి.

ప్రత్యేకతలేంటి?: ఆర్చరీ, ఎత్తువల్లాల కొండ ప్రాంతాల్లో మోటార్ క్రాస్, వైట్ వాటర్ రాఫ్టి, ఆల్-టెర్రైన్ వెహికిల్ (ఎటివి) డ్రైవింగ్, బురదలో పరుగు (మడ్ రన్), జిప్ లైనింగ్, హంపాసెక్కించే మ్యూజికల్ బ్యాండ్స్, కళాకారుల కోసం ఏర్పాటు చేసిన గ్రామం ... ఇలాంటివెన్నెన్నో!

గమనించాల్సినవి: ఈ టూర్ కోసం కొన్ని సంస్థలు ప్యాకేజీలు కూడా అందిస్తున్నాయి. అరుణాచల్‌ప్రదేశ్‌లో ప్రవేశించడానికి భారతీయులైతే విదేశీయులైతే ఇన్నర్ లైన్ పర్మిట్ (ఐఎల్‌పి) లేదా ప్రొటెక్టెడ్ ఏరియా పర్మిట్ (పిఏపి) తప్పనిసరి. ఇది టింబర్ కాబట్టి చలి బాగిన పదకుండా గట్టి జాగ్రత్తలు తీసుకోవాలి.

ట్రావెల్ గ్యాడ్జెట్

హైటెక్ సూట్‌కేస్

ఒక్క సూటకేసునకు సరిపడా సామాన్లతో ఫ్లయిట్ ఎక్కుతున్నారా? అయితే మీకీ హైటెక్ సూటకేసు కావాల్సిందే! బోల్డెన్ని సౌకర్యాలు మీ చెంత ఉంటాయి.

- మనం ఎక్కిన విమానంతో పాటు లగేజ్ కూడా మనతో పాటు వచ్చేస్తే మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఇదే రాకపోతే ఆపుదు చడ బాద వర్ణనాతీతం. కానీ ఈ సూటకేసుతో ఆలాంటి ఇబ్బంది ఉండదు. ఒకవేళ మీ సూటకేసు దారి తప్పినా అంతోనా చెందాల్సిన అవసరం లేదు. అసలు సూటకేసు ఎక్కడ ఉంది... సూటకేసుకు అమర్చి ఉన్న జీపీఎస్ సిస్టమ్ ద్వారా పోనకు మెసేజ్ వస్తుంది. అలాగే ఈ సూటకేసును ఓవర్‌లోడ్ కారణంతో అనుమతించకపోయినా సరే, ఎక్కడ ఉందో లొకేషన్ కూడా తెలిసిపోతుంది.
- విమానంలోకి వరిమితికి మించి లగేజ్‌ను అనుమతించని విషయం తెలిసిందే. ఒక్కోసారి పొరబాటున ఎక్కువ నర్తేని, ఎయిర్‌పోర్ట్‌లో లగేజ్‌ను అనుమతించకపోతే ఉసూరుమంటాం. అయితే ఈ సూటకేసును సరుకున్నాక ఇంటి దగ్గరే బరువు చూడవ్చు. ముందుగా కంపెనీ యాప్‌తో ఈ సూటకేసును కనెక్ట్ చేసుకోవాలి. సూటకేసు హ్యాండిల్‌ను లాగితే చాలు, బరువు ఎంతో మీ ఫోన్‌లోని యాప్ ద్వారా తెలిసిపోతుంది.
- ఈ సూటకేసును ఎలక్ట్రానిక్ లాకింగ్ సౌకర్యం ఉంటుంది. దీన్ను కూడా యాప్ ద్వారా నియంత్రించవచ్చు. ఒకవేళ ఫోన్‌లో చార్జ్ అయిపోయినా బాధపడాల్సిన పనిలేదు. ఈ సూటకేసుతోనే చార్జ్ చేసుకునే ఆప్షన్ ఉంది.



ఇ-జీ ట్రావెల్

ఇక అన్నీ సర్దుకోవచ్చు!

టూర్‌కి వెళ్లేటపుడు ఎలాంటి వస్తువులు సరుకోవాలి? ఎలాంటి గాడ్జెట్స్ పెట్టుకోవాలి? అనే వాటిని ఎంత గురుపెట్టుకుందామనుకున్నా చివరి నిమిషంలో ఏదో ఒకటి మర్చిపోతూ ఉండటం సహజం. కానీ ఆ బ్బంది పోగొట్టడానికే ఒక యాప్ మీ ఫోన్‌లోని స్టోర్‌లో రెడీగా ఉంది. దాని పేరే ప్యాక్ పాయింట్ ట్రావెల్ ప్యాకింగ్ లిస్ట్. దీన్ని డౌన్‌లోడ్ చేసుకుంటే చాలు!



- ముందుగా ఈ యాప్ ఓపెన్ చేసి, మీ టూర్ డేట్, ఎన్ని రోజులు...? మీ జెండర్ వివరాలను ఎంటర్ చేయాలి. ఆ ప్రదేశం, అక్కడి వాతావరణం అనుగుణంగా అన్ని వస్తువుల జాబితాను అందుబాటులో ఉంచుతుంది.
- ఎవ్రిథింగ్ నుంచి మందుల వరకు అన్ని వేర్వు ఐదులో ముందు గానే ఫీడ్ అయి ఉంటాయి. వాటి మీద క్లిక్ చేసి సెలక్ట్ చేయాలి ఒక వేళ మీరు అనుకునే వేరు లేకపోతే యాడ్ చేయవచ్చు కూడా. అవ్యాయకు, అమ్మాయిలకు వేర్వేరుగా సర్దుకోవాల్సిన సామాన్ల లిస్ట్ చూపించడం విశేషం.
- ట్రెక్కింగ్, స్కైకింగ్, స్విమ్మింగ్... ఇలా ఏది చేయాలనుకున్నా వాటికి అనువైన దుస్తులు కావాల్సిందే. ఏం చేయాలనుకుంటున్నారో ఈ యాప్‌లో ఎంటర్ చేస్తే చాలు... ఏం కావాలో, ఎలాంటి దుస్తులు వేసుకోవాలో సూచిస్తుంది కూడా.
- అన్ని సెలక్ట్ చేసుకున్నాక అన్నిటినీ ఓ లిస్ట్ రూపంలో చూపిస్తుంది. ఈ లిస్ట్‌ను ఈ యాప్ నుంచే మెయిల్ చేసుకోవచ్చు లేదా మీ కుటుంబసమ్యంతో పేరే చేసుకోవచ్చు. ఆండ్రాయిడ్‌తో పాటు ఐఓఎస్ ఫోన్లలో కూడా ఇది పనిచేస్తుంది.

మీకు తెలుసా?

ప్రపంచంలో ఎక్కువ మంది సందర్శించే దేశం- ఫ్రాన్స్



స్టార్ వెకేషన్

ఆ సముద్రం అద్భుతం...



ఇటీవల పద్మావతి సినిమా వివాదం కారణంగా మరోసారి ప్రముఖంగా వార్తల్లోకెక్కిన బాలీవుడ్ టాప్ హీరోయిన్ దీపికా పదుకొనేకి ప్రయాణాలంటే చాలా ఇష్టం. అంతేకాదండోయ్, ఫేవరెట్ ప్లేసెస్ కూడా చాలానే ఉన్నాయి. వీటిలో స్పెషల్ ఏదంటే...

ఇష్టమైన పర్యాటక ప్రదేశాలు: మనికి చిరామం ఉండే రోజులంటే ఎంజాయ్ చేసే సమయం. ఎవరైనా నీకు నచ్చిన ఒకే ఒక ఫేవరెట్ హాలిడే డెస్టినేషన్ ఏదని అడిగారనుకోండి, సౌత్ ఆఫ్ ఫ్రాన్స్(ఫ్రాన్స్‌లో దక్షిణ ప్రాంతం) అని ఒట్టేసి చెబుతా.

ఎందుకంటే: ఎంద, ఇసుక, సముద్రం... వీటి అత్యద్భుతమైన సమ్మేళనం. వీలైనంతసేపు వీటిని ఆస్వాదించి, తీరంలో ఉన్న కాటేజీల్లో సేద తీరొచ్చు కొందలూ... నిశ్చలంగా కనిపించే నీరూ... ఓహ్... ప్రకృతి సౌందర్యం అక్కడే కొలువైనట్టుంటుంది.

మరపురాని జ్ఞాపకాలు: ఆ ప్రాంతంతో నాకు ఎన్నటికీ మరచిపోలేని మెమొరీస్ ఎన్నో ఉన్నాయి. పదోతరగతి పరీక్షలు అయిపోయిన తరువాత, నా బెస్ట్ ఫ్రెండ్స్‌తో కలిసి అక్కడికి వెళ్ళాను. అప్పుడే నేను ఆ ప్రాంతంలో ప్రేమలో పడిపోయాను. తరువాత ప్రసిద్ధ 'కాన్' సెప్టెంబర్‌లు వెళ్ళినప్పుడు రెండేసార్లు సందర్శించాను. ఫ్రాన్స్‌ను వెళ్ళినప్పుడల్లా వీలు చూసుకుని దక్షిణాదిలో వాలిపోతాను.

ఇష్టపడే మరికొన్ని గమ్యాలు: విదేశాల్లో మాల్దీవులు, ఇండియాలో లెహ్, కేరళ

డైలీ సుడోకు - 41

		8	6	7				
	6			2				
		1			3			
8	1							6
2			7		8			4
9							2	7
			2			1		
				9			3	
				6	1	5		

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి.

నిలువుగానూ, అడ్డంగానూ ప్రతి లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి.

ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు- 40 సమాధానం



షూటింగ్ మొదలెట్టేశారు!



రామ్‌చరణ్, సురేందర్ రెడ్డి



చిరంజీవి

అటు మెగాభిమానులు, ఇటు తెలుగు చిత్ర ప్రముఖులు ఆశగా ఎదురుచూస్తున్న మెగాస్టార్ చిరంజీవి 151వ చిత్రం 'సైరా నరసింహారెడ్డి' రెగ్యులర్ షూటింగ్ బుధవారం ఉదయం హైదరాబాద్‌లో మొదలైంది. సరిగ్గా ఉదయం ఏడున్నర గంటలకు ఫస్ట్ షాట్ తీశారు దర్శకుడు సురేందర్‌రెడ్డి. హైదరాబాద్ నగర శివార్లలో ఉన్న అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన ప్రత్యేక సెట్‌లో 'సైరా నరసింహారెడ్డి' షూటింగ్ మొదలైంది. అంతకుముందు అంటే బుధవారం తెల్లవారు జామున కొండారెడ్డిపల్లి గ్రామ శివారులో వెలసిన పెద్దగుట్ట వెంకటేశ్వర స్వామి ఆలయంలో 'సైరా నరసింహారెడ్డి' స్క్రిప్ట్‌కు ప్రత్యేక పూజలు చేయించారు దర్శకుడు సురేందర్‌రెడ్డి. రామ్‌చరణ్ హీరోగా నటించిన 'ధ్రువ' చిత్రం స్క్రిప్ట్‌కి కూడా ఈ ఆలయంలోనే ఆయన పూజలు చేయించారు. ఆ సినిమా హిట్ కావడంతో ఆ సెంటిమెంట్‌తో 'సైరా నరసింహారెడ్డి' స్క్రిప్ట్‌కు కూడా అక్కడ పూజలు చేయించారు.

సెల్ఫీల సందడి

యుద్ధ సన్నివేశాలతో 'సైరా నరసింహారెడ్డి' షూటింగ్ పార్ట్ ప్రారంభించడం విశేషం. ఫైట్ మాస్టర్ లీ విట్టేకర్ సారథ్యంలో ఈ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. దాదాపు 12 నెలల అనంతరం మళ్లీ కెమెరా ముందుకు వచ్చారు మెగాస్టార్. ఎన్నో అవరోధాలను అధిగమించి ఈ సినిమా సెట్‌కు చేరుకోవడంతో తొలి రోజున సందడి వాతావరణం కనిపించింది. నిర్మాత రామ్‌చరణ్, దర్శకుడు సురేందర్‌రెడ్డి, ఛాయాగ్రాహకుడు రత్నవేలు, ఫైట్ మాస్టర్ విట్టేకర్ సెల్ఫీలు దిగారు. ఈ ఫొటోలతో పాటు షూటింగ్ స్పాట్‌లో తీసిన పది సెకన్ల వీడియో క్లిప్పింగ్‌ను కొణెదల ప్రొడక్షన్స్ అఫీషియల్ పేజ్‌లో పోస్ట్ చేశారు. అలాగే 'కొణిదెల కుటుంబానికి ఇదో కొత్త ప్రారంభం. మిస్టర్ సి(చరణ్) రెండో సారి నిర్మాతగా మామయ్య 151వ చిత్రాన్ని ఈ రోజు నుంచి ప్రారంభించారు. ఈ సినిమాలోని సైరా నరసింహారెడ్డి పాత్ర, చిత్రబృందం మిమ్మల్ని తప్పకుండా మెస్మరైజ్ చేస్తాయి' అని ఉపాసన ట్వీట్ చేశారు. ప్రథమ స్వాతంత్య్ర సంగ్రామానికన్నా ముందే భారతదేశంలో తెల్లదొరలపై పోరాటం చేసిన తొలి స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవితకథ ఆధారంగా రూపుదిద్దుకొనే ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. డిసెంబర్ 22 వరకూ ఈ షెడ్యూల్ ఉంటుందని నిర్మాత రామ్‌చరణ్ చెప్పారు. నయనతార కథానాయికగా నటించే ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్, జగపతిబాబు, విజయ్ సేతుపతి, సుదీప్ కీలక పాత్రలు పోషించనున్నారు.

'మనం' చూసి.. ప్రజలు మాకు గుండెలిచ్చారు

- నాగార్జున



'మనం' అనేది నాన్నగారు అక్కినేని నాగేశ్వరరావుగారు నటించిన ఆఖరు సినిమా. ఆ సినిమాకు ప్రేక్షకులు తమ గుండెలిచ్చారు. వారి ఆదరణ మాకు ఆస్కార్ కన్నా ఎక్కువ. అంతకన్నా మాకు ఇంకేం కావాలి" అని అక్కినేని నాగార్జున అన్నారు. ఇటీవల 'మనం' చిత్రానికి నంది అవార్డు రాలేదని బాధపడ్డారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన ఇలా సమాధానమిచ్చారు. అఖిల్, కల్యాణి జంటగా విక్రమ్.కె.కుమార్ దర్శకత్వంలో అక్కినేని నాగార్జున నిర్మిస్తున్న చిత్రం 'హలో'. ఈ సినిమా ఈ నెల 22న విడుదల కానుంది. ఈ సందర్భంగా అక్కినేని నాగార్జున బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లో విలేకరులతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ "ట్రైలర్‌కి, టీజర్‌కి చాలా మంచి స్పందన వచ్చింది. ఆన్‌లైన్‌లో మొత్తం ఎనిమిది మిలియన్ల మందికి రీచ్ అయింది. అందరం చాలా హ్యాపీగా ఉన్నాం. ట్రాక్స్ విషయంలో జరిగిన చిన్న కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల ఆన్‌లైన్ నుంచి టీజర్‌ను కాసేపు డిలీజ్ చేయాల్సి వచ్చింది. దాంతో దర్శకుడికి ఎలాంటి సంబంధం లేదు. అందువల్ల ట్రైలర్‌కి ముందస్తుగా జాగ్రత్తపడి అనూప్ చేత మ్యూజిక్ స్కోర్ చేయించాం. ఈ నెల 10న ఆడియో వేడుకను వైజాగ్‌లోని ఎంజీఎం గ్రౌండ్స్‌లో చేస్తున్నాం. స్టూడియోల్లో పాటలు పాడటం కాదు.. లైవ్‌లో కూడా ఆడిపాడాలని అఖిల్‌కి చెప్పాను. ఒన్ మినిట్స్ సాంగ్స్‌ని ఆ వేదిక మీద విడుదల చేస్తాం. తుఫాను ఉందని అంటున్నారు. అయినా పట్టించుకోకుండా మేం ముందడుగేస్తున్నాం. అఖిల్ ఈ నెల 12న యు.ఎస్. వెళ్తున్నాడు. అక్కడ నాలుగు రోజులు ఉండి వచ్చాక ప్రీ రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేస్తాం. విక్రమ్ 'మనం' సినిమాని ఎంత సింపుల్‌గా చూపించాడో ఈ సినిమా అంత సింపుల్‌గా ఉంటుంది. 8-9 నెలలు కేవలం స్క్రిప్ట్ మీద పనిచేశాం. మంచి యాక్షన్‌తో కూడిన అందమైన రొమాంటిక్ లవ్‌స్టోరీ ఇది. సినిమా బాగా వచ్చింది. ఇంకా బాగా జనాల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నాం. 'హలో'ని చూడగానే నాకు 'యాదోంకే బారాత్' గుర్తుకొచ్చింది. నా దృష్టిలో అఖిల్‌ని నేను లాంచ్ చేస్తున్న సినిమా ఇదే. కొంచెం టెన్షన్ కూడా ఉంది. అఖిల్ కూడా రెండేళ్లుగా మంచి సినిమాకోసం వెయిట్ చేస్తున్నాడు. ఈ సినిమాకు కొడుకు మీద ప్రేమతో ఖర్చుపెట్టాను. మేం పెట్టిన ప్రతి పైసా తెరమీద కనిపిస్తుంది. అనవసరమైన ఖర్చు చేయలేదు. మా పిల్లలతో మల్టీస్టారర్లు చేయడానికి ఇంకా సమయం ఉంది. ఎవరైనా మంచి కథతో ముందుకొస్తే చేయడానికి సిద్ధం. నేను, అమల కలిసి నటించిన 'నిర్ణయం'ను తెరకెక్కించిన ప్రియదర్శన్ కుమార్తె కల్యాణి ఈ సినిమాలో నటించారు. కల్యాణి మదర్ లిజీ తొలుత నా సినిమాతో తెలుగు తెరకు పరిచయం కావాల్సింది. 'అప్పుడు మన కాంబినేషన్ మిస్ అయినా, మా అమ్మాయి మీ అబ్బాయితో చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది' అని ఈ మధ్య ఫోన్‌లో మాట్లాడుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కృష్ణానగర్ రూఫ్స్ మీద చేసిన ఫైట్, హైదరాబాద్ మెట్రోలో చేసిన యాక్షన్ ఎపిసోడ్, చిన్న పిల్లల మీద సాగే క్యూట్ ఎపిసోడ్ హైలైట్ అవుతాయి. కథకు అవసరమైనంత మేర డ్యాన్సులు ఉంటాయి. చుట్టూ 50 మందితో అనవసరంగా చేసే ఎక్సర్‌సైజ్‌ల లాంటి డ్యాన్సులు ఉండవు. ఈ సినిమాతో పాటు ఇతర సినిమాలు విడుదలవుతున్నాయనే టెన్షన్ లేదు. మంచి సందర్భానికి తగ్గట్టు ఎన్ని సినిమాలు విడుదలైనా వాటికి తగ్గ థియేటర్లు ఇప్పుడు మన దగ్గర ఉన్నాయి. అన్నపూర్ణ స్టూడియోతో పాటు మనం ఎంటర్‌ప్రైజెస్ అనే సంస్థ కూడా ఈ సినిమాను నిర్మించింది. అందులో నేను, నాగచైతన్య, అఖిల్ కలిసి ఉంటాం. భవిష్యత్తులో పిల్లలు సినిమాలు తీసుకోవాలనుకుంటే ఆ బ్యానర్ మీద తీసుకోవచ్చు. మా సంస్థలో విక్రమ్ దర్శకత్వంలో నాగచైతన్యతో ఓ సినిమా చేస్తాం. మధ్యలో నేను నా నటన మీద దృష్టి పెడతాను. ప్రస్తుతం రామ్‌గోపాల్ వర్మ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నా. ఇంకా టైటిల్‌ని నిర్ణయించలేదు. జనవరి నుంచి మరో షెడ్యూల్ ఉంటుంది. వేసవికి విడుదల చేస్తాం" అని చెప్పారు. 'యాదోంకి బారాత్' చిత్రాన్ని రీమేక్ చేసే ఆలోచనలు ఉన్నాయా అని ప్రశ్నించగా "కొన్ని కల్ట్ క్లాసిక్ చిత్రాలను చూడాలే తప్ప, తీయాలని ప్రయత్నించకూడదు" అని సమాధానమిచ్చారు.



మైఖేల్, శ్రుతిలతో కమల్‌హాసన్

ఓపెన్ అయిపోయినట్టేనా ?

లండన్ నటుడితో శ్రుతిహాసన్ లవ్‌లో పడిందా? వారిద్దరూ త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారా?.. కొన్ని నెలలుగా కోలీవుడ్‌లో హాట్‌టాపిక్‌గా మారిన ప్రశ్నలు ఇవి. పెళ్లి సంగతి ఏమో గానీ, లవ్‌లో పడడం మాత్రం నిజమేనని తేలిపోయింది. ఇన్నాళ్లూ రహస్యంగా ఉంచిన ప్రేమ వ్యవహారాన్ని ఇకపై ఓపెన్ చేసేయాలని శ్రుతిహాసన్ నిర్ణయించుకున్నట్లు కన్పిస్తోంది. వారి ప్రేమకి కమల్‌హాసన్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కవి అరసు కన్నదాసన్ మనవడు ఆదవ్ పెళ్లి, రిసెప్షన్‌కి లండన్ నటుడు మైఖేల్ కార్సోల్‌తో కలిసి శ్రుతిహాసన్ హాజరైంది. ఇద్దరూ సంప్రదాయ దుస్తుల్లో ధరించి, కమల్‌హాసన్ కలిసి పెళ్లి వేడుకలో సందడి చేశారు. దీంతో శ్రుతి -మైఖేల్ ప్రేమ గురించి ఇక రహస్యాలు ఏమీ లేవని తేలిపోయింది.

ఆంధ్రజ్యోతి, చెన్నై

సావిత్రి జయంతి రోజున...



కీర్తి సురేశ్

ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో 'మహానటి' ఒకటి. మహానటి సావిత్రి జీవిత కథ ఆధారంగా రూపుదిద్దుకొంటున్న ఈ చిత్రాన్ని వైజయంతీ ఫిల్మ్స్ బేనరుపై అశ్వనీదత్ అందిస్తున్నారు. కీర్తీ సురేశ్ సావిత్రి పాత్రను పోషిస్తున్న ఈ చిత్రంలో సమంత మరో కీలక పాత్ర ధరిస్తోంది. మోహన్‌బాబు, దుల్కర్ సల్మాన్, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, రాజేంద్రప్రసాద్ వంటి ప్రముఖ తారాగణంతో తయారవుతున్న ఈ సినిమాకి నాగ అశ్విన్ దర్శకుడు. మహానటి సావిత్రి జయంతి సందర్భంగా బుధవారం ఈ చిత్రం టైటిల్ లోగోని సోషల్ మీడియాలో విడుదల చేశారు. ఆ టైటిల్ లోగో, నేపథ్య సంగీతం, దానిని రూపొందించిన విధానం గమనిస్తే ఈ చిత్రాన్ని ఎంత ప్రతిష్టాత్మకంగా నిర్మాతలు తీసుకొన్నారో అర్థమవుతుంది. వచ్చే ఏడాది మార్చి 29న సినిమా విడుదలవుతుందని కూడా ఈ లోగోతో పాటు చెప్పేశారు. తెలుగు సహా తమిళ, మలయాళ భాషల్లో 'మహానటి' విడుదల కానుంది.



ఆంధ్రజ్యోతి

బిజినెస్

విజయవాడ • గురువారం 7 డిసెంబరు 2017

andhrajyothibusiness@gmail.com

విశాఖ ఉక్కు అమ్మకాలు రూ.9,650 కోట్లు



విశాఖపట్నం (ఆంధ్రజ్యోతి): విశాఖ ఉక్కు కర్మాగారం (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్) ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి నవంబరు వరకు రూ.9,650 కోట్ల విలువైన ఉక్కు ఉత్పత్తులను విక్రయించింది. టర్నోవరులో 31 శాతం వృద్ధి సాధించింది. గత ఏడాదితో పోల్చితే ఉక్కు ఉత్పత్తిలో 15 శాతం వృద్ధి సాధించినట్టు సంస్థ సిఎండి పి మధుసూదన్ చెప్పారు. గత ఏడాది ఇదే కాలానికి 24 లక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయగా, ఈ ఏడాది 27.6 లక్షల టన్నులు ఉత్పత్తి చేశామన్నారు. డిసెంబరులో మరింత అధిక ఉత్పత్తిని సాధిస్తామని ప్రకటించారు.

రెక్కలు విప్పనున్న ద్రవ్యోల్బణం

కట్టు తప్పనున్న విత్త లోటు.. ప్రమాద ఘంటికలపై ఆర్‌బిఐ హెచ్చరిక

వడ్డీ రేట్లు యథాతథం.. సామాన్యులకు లేదు ఊరట



ద్రవ్య పరపతి విధాన సమీక్ష అనంతర సమావేశంలో ఆర్‌బిఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్, డిప్యూటీ గవర్నర్లు

ముంబై: భారత రిజర్వు బ్యాంకు (ఆర్‌బిఐ) కార్పొరేట్ రంగాన్ని, వ్యక్తిగత రుణ చెల్లింపుదారులను నిరాశ పరిచింది. ద్రవ్యోల్బణ భయాలతో కీలకమైన రెపో రేటు తగ్గించేందుకు సాహసించలేదు. రెపో రేటును ఆరు శాతంగా కొనసాగించాలని నిర్ణయించింది. ఎంపిసి (మానిటరీ పాలసీ కమిటీ)లోని మొత్తం ఆరుగురు సభ్యుల్లో ఐదుగురు ఇందుకు అనుకూలంగా ఓటేశారు. ఒకరు మాత్రం పావు శాతం తగ్గిస్తే బాగుంటుందని సూచించారు. కానీ రెపో రేటు తగ్గించకపోవడంతో వడ్డీ రేట్లు తగ్గుతాయని గంపెడాశలు పెట్టుకున్న కార్పొరేట్ రంగానికి, వ్యక్తిగత రుణ చెల్లింపుదారులకీ ఈసారీ నిరాశే మిగిలింది. ఈ నిర్ణయంతో ఆటో, గృహ రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించేందుకు బ్యాంకులకు పెద్దగా అవకాశం లేదని భావిస్తున్నారు. ఫిబ్రవరిలో జరిగే పరపతి, ద్రవ్య సమీక్షలోనూ ఆర్‌బిఐ రెపో రేటు తగ్గించకపోవచ్చనే అంచనాలు వినిపిస్తున్నాయి. కొంత మంది నిపుణులైతే ద్రవ్యోల్బణం సెగతో ఫిబ్రవరిలో జరిగే ఎంపిసి సమావేశం రెపో రేటు కొద్దిగా పెంచే అవకాశమే ఉందని చెబుతున్నారు.

ఆర్‌బి పరపతి విధాన ప్రధాన అంశాలు

- రెపో రేటు యథాతథం : 6 శాతం
- రివర్స్ రెపో రేటులో మార్పు లేదు : 5.75 శాతం
- బ్యాంక్ రేటు, ఎంఎస్ఎఫ్ వడ్డీ రేటు (6.25 శాతం) లోనూ మార్పు లేదు
- రెండు శాతం అటు ఇటుగా రిటైల్ ద్రవ్యోల్బణాన్ని 4 శాతం వద్ద కట్టడి.
- 2017-18లో 6.7 శాతం జిడిపి వృద్ధి రేటు
- ఫిబ్రవరి 6-7 తేదీల్లో తదుపరి ఎంపిసి సమావేశం

ద్రవ్య లోటుకు ఎసరు?

ఈ ఆర్థిక సంవత్సరం ద్రవ్య లోటు కట్టు తప్పే ప్రమాదం పొంచి ఉందని ఆర్‌బిఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ అధ్యక్షతన బుధ వారం ముగిసిన ఎంపిసి సమావేశం హెచ్చరించింది. పెట్రోలియం ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకం, వ్యాట్ తగ్గించడం, కొన్ని వస్తువులపై జిఎస్‌టి రేట్ల సవరణ, కొన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్న వ్యవసాయ రుణాల మాఫీ.. ప్రభుత్వ రాబడులకు చిల్లు పెట్టే ప్రమాదం ఉందని బుధవారం విడుదల చేసిన ఐదో ద్వైమాసిక ద్రవ్య విధాన ప్రకటనలో పేర్కొంది. ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్రతో సహా ఏడు రాష్ట్రాల్లో అమలు చేసే వ్యవసాయ రుణాల మాఫీతో ఈ ఆర్థిక సంవత్సరం ఖజానాపై రూ.88,000 కోట్ల భారం పడుతుందని ఆర్‌బిఐ ఇంతకు ముందే పేర్కొంది. దీంతో ద్రవ్యోల్బణం 0.2 శాతం పెరుగుతుందని అంచనా. కీలకమైన రెపో రేటు తగ్గించకపోవడంపై కార్పొరేట్ వర్గాలు తీవ్ర నిరాశ వ్యక్తం చేశాయి.

పొంచి ఉన్న ధరల సెగ

ద్రవ్య లోటు అదుపు తప్పితే రిటైల్ ద్రవ్యోల్బణమూ అదుపు తప్పే ప్రమాదం ఉందని ఎంపిసి ఆందోళన వ్యక్తం చేసింది. చమురు ధరల పెరుగుదల, కూరగాయలతో ఈ ఆర్థిక సంవత్సరం మూడు, నాలుగు త్రైమాసికాల్లో ద్రవ్యోల్బణం 4.3 శాతం నుంచి 4.7 శాతం మధ్య ఉండే అవకాశం ఉందని అంచనా వేసింది. గతంలో పేర్కొన్న దానికంటే ఇది 0.1 శాతం ఎక్కువ. ఏడో వేతన కమిషన్ సిఫారసుల అమలు కూడా ప్రభుత్వంపై అదనపు భారం మోపుతుందని తెలిపింది. ఇన్ని సవాళ్లు ఉన్నా వృద్ధికి వీలు కల్పిస్తూనే వీలైనంత వరకు రిటైల్ ద్రవ్యోల్బణాన్ని నిర్దేశిత లక్ష్యమైన నాలుగు శాతానికి అటుఇటుగా రెండు శాతం మించకుండా చర్యలు తీసుకుంటామని ఎంపిసి పేర్కొంది.

ఆర్థిక వ్యవస్థ కోలుకుంటోంది

ఆర్థిక వ్యవస్థ మళ్లీ వృద్ధి బాట పట్టిందని ఆర్‌బిఐ పేర్కొంది. అక్టోబరులో చెప్పినట్టు ఈ ఆర్థిక సంవత్సరం జిడిపి వృద్ధి రేటు 6.7 శాతం వరకు ఉంటుందని ఎగ్జిక్యూటివ్ గవర్నర్ మైకేల్ పాత్ర చెప్పారు. మూడో త్రైమాసికంలో ఏడు శాతం, నాలుగో త్రైమాసికంలో 7.8 శాతం చొప్పున జిడిపి పెరిగే అవకాశం ఉందన్నారు.

బ్యాంకర్లకు ఊరట

కార్పొరేట్ రంగాన్ని, వ్యక్తిగత రుణ గ్రహీతలను నిరాశ పరిచిన ఎంపిసి బ్యాంకర్లకు మాత్రం కొంచెం ఊరట ఇచ్చింది. ట్రిపుల్ ఎ పరపతి రేటింగ్ ఉన్న దేశీయ కంపెనీల విదేశీ మారక ద్రవ్యం రూపంలో సమీకరించే రుణాలను దేశీయ బ్యాంకుల విదేశీ శాఖలు రీఫైనాన్స్ చేసేందుకు అనుమతించింది. దీని వల్ల ఆర్థికంగా పటిష్టంగా ఉన్న మంచి కంపెనీలు రుణ అవసరాల కోసం వేరే సంస్థలను ఆశ్రయించకుండా కాపాడుకునే అవకాశం ఏర్పడిందని బ్యాంకర్లు భావిస్తున్నారు. దీంతో దేశంలో ప్రైవేట్ పెట్టుబడులకూ ఊతం లభిస్తుందని అంచనా. మూలధన పునర్ వ్యవస్థీకరణ బాండ్ల నిధులు కూడా తోడైతే రుణాల మంజూరు ఊపందుకుంటుందని భావిస్తున్నారు.



దేశీయ బ్యాంకుల విదేశీ శాఖలు, ట్రిపుల్ ఎ పరపతి రేటింగ్ ఉన్న దేశీయ కంపెనీల విదేశీ రుణ అవసరాలను తీర్చేందుకు అనుమతించడం మంచి చర్య. దీని వల్ల దేశీయ బ్యాంకులు మంచి ఆస్తుల కల్పనకు రుణాలు ఇస్తూ, ఖాతాదారులను కాపాడుకునే అవకాశం ఏర్పడింది.

- రజనీష్ కుమార్, ఎస్‌బిఐ చైర్మన్



తాజా చర్యల ద్వారా ద్రవోల్బణాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఆర్‌బిఐ తెలియజేసింది.

- చందా కొచ్చార్, ఐసిఐసిఐ బ్యాంక్ ఎండి

వడ్డీ రేట్లు తగ్గించి ఉంటే బాగుండేది. ఆర్థిక, ద్రవ్య విధానాల ద్వారానూ వృద్ధి రేటు పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే సంకేతాలు అందేవి.

- చంద్రజిత్ బెనర్జీ, సిఐఐ డైరెక్టర్ జనరల్

ఇతర దేశాలతో పోలిస్తే మన దేశంలో ఇప్పటికే నిధుల సేకరణ ఖర్చులు ఎక్కువ. ద్రవ్యోల్బణం భయం ఉన్నా, ఎంపిసి వృద్ధికి సంబంధించిన ఆందోళనను కూడా పరిగణనలోకి తీసుకుని ఉండాల్సింది.

- సందీప్ జజోడియా, అసోచామ్ ప్రెసిడెంట్

ఎగుమతుల పెంపు కోసం ప్రభుత్వం ఇప్పటికే అనేక చర్యలు చేపట్టింది. వడ్డీ రేట్ల తగ్గింపు ద్వారా ఆర్‌బిఐ కూడా ఇందుకు సాయ పడి ఉండాల్సింది.

- టిఎస్ భాసిన్, ఇఐపిసి ఇండియా చైర్మన్

పిఎస్‌బిలకు మూలధన పునర్ వ్యవస్థీకరణ బాండ్లు

ప్రభుత్వ రంగ బ్యాంకు(పిఎస్‌బి)లను పూర్తిగా సంస్కరించేందుకే రూ.2.11 లక్షల కోట్లతో వాటి మూలధన పునర్ వ్యవస్థీకరణ చేపడతాం. ఇది కేవలం మూలధన పునర్ వ్యవస్థీకరణ ప్యాకేజీ మాత్రమే కాదు. ఇదో సంస్కరణ. భవిష్యత్‌లో మళ్లీ సమస్యలు రాకుండా ఈ నిధులను పిఎస్‌బిల ఆస్తుల పటిష్టత కోసం ఉపయోగిస్తాం. ఏ బ్యాంకుకు ఎంత మొత్తంలో నిధులు సమకూర్చాలనే విషయంపై కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖతో చర్చిస్తున్నాం.

- ఆర్‌బిఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్

రియల్టీకి నిరాశ

ఆర్‌బిఐ పరపతి, ద్రవ్య విధానంపై రియల్టీ రంగం నిరాశ వ్యక్తం చేసింది. పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి, రెరా చట్టాలతో కుదుపునకులోనైన రియల్టీ రంగం వడ్డీ రేట్లు కొద్దిగా తగ్గించినా పూర్తిగా గాడిలో పడి ఉండేదని పరిశ్రమ వర్గాలు చెప్పాయి. వడ్డీ రేట్లు తగ్గితే ఇఎంఐల భారం తగ్గి మరింత మంది కొనుగోళ్లకు ముందుకు వచ్చే వారని క్రెడాయ్ జాతీయ ఉపాధ్యక్షుడు మనోజ్ గౌర్ అన్నారు. కనీసం వచ్చే ఫిబ్రవరిలో అయినా ఆర్‌బిఐ రెపో రేటు తగ్గిస్తుందని ఆశిస్తున్నట్టు చెప్పారు. కొంత మంది రియల్టర్లు మాత్రం సమీప భవిష్యత్‌లో కూడా ఆర్‌బిఐ వడ్డీ రేట్ల తగ్గింపు జోలికిపోకపోవచ్చని భావిస్తున్నారు. ఇక్కడి నుంచి ఆర్‌బిఐ ద్రవ్యోల్బణ కట్టడిపై దృష్టి పెడుతుంది తప్ప, వడ్డీ రేట్ల తగ్గింపు జోలికిపోదని అంచనా వేస్తున్నారు.

తగ్గనున్న డెబిట్ కార్డు చార్జీలు?



డెబిట్, క్రెడిట్ కార్డు చెల్లింపులను అనుమతించే వ్యాపారులకు ఆర్‌బిఐ తీపి కబురు చెప్పింది. వీరి నుంచి బ్యాంకులు వసూలు చేసే మర్చంట్ డిస్కౌంట్ రేట్ల (ఎండిఆర్)ను సవరించింది. టర్నోవర్ ఆధారంగ వ్యాపారులను చిన్న, పెద్ద వ్యాపారులుగా వర్గీకరించి ఎండిఆర్ వసూలు చేయాలని బ్యాంకులను కోరింది. ఏటా రూ.20 లక్షల వరకు టర్నోవర్ ఉండే వ్యాపారులు, వ్యాపార సంస్థల నుంచి బ్యాంకులు ఇక ఒక్కో డెబిట్ కార్డు లావాదేవీ విలువపై రూ.200 గరిష్ఠ పరిమితికి లోబడి 0.4 శాతం మాత్రమే ఎండిఆర్‌గా వసూలు చేయాలి. పాయింట్ ఆఫ్ సేల్, ఆన్‌లైన్ లావాదేవీలకూ ఇది వర్తిస్తుంది. క్విక్ రెస్పాన్స్ (క్యూఆర్) కోడ్ ఆధారంగా జరిగే లావాదేవీలపై మాత్రం 0.3 శాతం ఎండిఆర్‌ను అనుమతిస్తారు. అయితే ఇక్కడా ఒక్కో లావాదేవీపై రూ.200కు మించి ఎండిఆర్‌ను అనుమతించరు. వ్యాపారి లేదా వ్యాపార సంస్థల వార్షిక టర్నోవర్ రూ.20 లక్షల పైన ఉంటే మాత్రం లావాదేవీ విలువలో రూ.1,000 గరిష్ఠ పరిమితికి లోబడి 0.9 శాతం ఎండిఆర్‌గా అనుమతిస్తారు. అదే క్యుఆర్ కోడ్ లావాదేవీలపైతే లావాదేవీల విలువలో 0.8 శాతాన్ని ఎండిఆర్‌గా అనుమతిస్తారు. ఈ నిబంధనలు జనవరి 1 నుంచే అమలులోకి వస్తాయని ఆర్‌బిఐ తెలిపింది. చిన్న వ్యాపారులు పెద్ద ఎత్తున డెబిట్ కార్డు చెల్లింపులను అనుమతించేందుకు వీలుగా ఎండిఆర్ చార్జీలు హేతుబద్ధం చేస్తున్నట్టు పేర్కొంది. ఆర్‌బి తాజా చర్యతో కొత్త సంవత్సరం తొలి రోజు నుంచే డెబిట్ కార్డుల ద్వారా చెల్లింపులు చేసే వినియోగదారులపై ఫీజు భారం తగ్గనుంది.

సైయెంట్ 'హ్యాకథ్రాన్ 2018'

రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ జనవరి 10

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ఇంజనీరింగ్ సర్వీసులు అందిస్తున్న సైయెంట్ దేశంలోనే తొలిసారిగా యుఎవి హ్యాకథాన్ 'హ్యాకథ్రాన్ 2018'ను నిర్వహించనుంది. ఇందులో దేశవ్యాప్తంగా ఉన్న డెవలపర్లు, స్టార్టప్స్, కళాశాల విద్యార్థులు, ఇండిపెండెంట్ సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామర్లు పాల్గొనవచ్చు. జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీలో రిజిస్ట్రేషన్‌తోపాటు ఐడియాలను సమర్పించేందుకు వచ్చే జనవరి 10 చివరి తేదీ. www.hackadrone.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. డ్రోన్ టెక్నాలజీని వినియోగించి ఇన్నోవేటివ్ కమర్షియల్, ఇండస్ట్రియల్ సొల్యూషన్లను అభివృద్ధి చేయాలనుకునే వారు ఇందులో పాల్గొనవచ్చు. తుది ఎంట్రీలను జనవరి 25న ఎంపిక చేస్తారు. వచ్చే ఫిబ్రవరి 5 నుంచి 9 వరకు హైదరాబాద్‌లో గ్రాండ్ ఫినాలేను సైయెంట్ నిర్వహిస్తుంది. ఇందులో విజయం సాధించిన టీమ్స్‌కు నగదు బహుమతులను అందించనున్నారు. మహిళా బృందాలకు ప్రత్యేక గుర్తింపును అందించనున్నట్టు సైయెంట్ వైస్ ప్రెసిడెంట్, హెడ్ (న్యూబిజినెస్ యాక్సిలరేటర్) జాన్ రడ్కే తెలిపారు.

టాప్ 10 జాబితాలోకి ఫ్యూచర్స్ గ్రూప్

కిశోర్ బియానీ ధీమా



న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా ఫ్యాషన్ రంగంలో తమ గ్రూప్ టాప్ 10 సంస్థల్లో ఒకటిగా ఉంటుందని గ్రూప్ సిఇఒ కిశోర్ బియానీ చెప్పారు. బిగ్ బజార్, బ్రాండ్ ఫ్యాక్టరీ, సెంట్రల్ బ్రాండ్లతో దేశవ్యాప్తంగా ఫ్యూచర్స్ గ్రూప్ రిటైల్ దుకాణాలను నిర్వహిస్తోంది. బిగ్‌బజార్‌లో ఫ్యాషన్ ఎట్ బిగ్‌బజార్ పేరుతో షాప్ ఇన్ షాప్ నిర్వహిస్తోంది. ఈ సంస్థ ప్రధానంగా రెడీమేడ్ దుస్తుల రిటైలింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే. నాగ్‌పూర్‌లో ఇటీవలనే 30 కోట్ల గార్మెంట్స్‌ను నిల్వచేయగల సామర్థ్యంలో భారీ వేర్‌హౌజ్‌ను సంస్థ నిర్మించింది. లైఫ్‌స్టయిల్, ఫ్యాషన్ పై వినియోగదారుల్లో ఆసక్తి పెరుగుతోందని బియానీ చెప్పారు. 2019 నాటికి తమ ఉత్పత్తి 35 కోట్ల గార్మెంట్స్‌కు చేరుకుంటుందని ఆయన అన్నారు. వచ్చే ఏడాది కేవలం ఫ్యాషన్ యూనిట్స్ నుంచే 300-350 కోట్ల డాలర్ల (20 వేల కోట్ల రూపాయలు) టర్నోవర్ అంచనావేస్తున్నట్టు తెలిపారు. తమకు కేవలం భారత్‌లోనే ఉత్పత్తి కేంద్రాలున్నాయనీ, ఇతర సంస్థలు గ్లోబల్ కంపెనీలైనప్పటికీ తాము గట్టి పోటీ ఇవ్వగలుగుతున్నామని ఆయన అన్నారు.

ఆక్వాలో కాంట్రాక్టు హేచరీ విధానం

అమలు చేసేందుకు 'నాక్సా' సన్నాహాలు

కాకినాడ (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని రొయ్యల రైతులకు నాణ్యమైన రొయ్య పిల్లలు సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ జాతీయ సుస్థిర జలసేద్య కేంద్రం (నాక్సా) సిద్ధమవుతోంది. కాంట్రాక్ట్ హేచరీ విధానం ద్వారా ఇందుకు చర్యలు తీసుకోబోతోంది. ఇది అమల్లోకి వస్తే ఆక్వా సాగులో రైతులు ఎదుర్కొంటున్న వైరస్ భూతాన్ని చాలా వరకు అరికట్టేందుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. వైరస్ దెబ్బతో ఏటా రొయ్యల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కీలకమైన సీడ్‌లో నాణ్యత లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణం. కోస్టల్ ఆక్వాకల్చర్ అథారిటీ నుంచి అనుమతి పొందిన హేచరీలలో ఉత్పత్తి అయ్యే సీడ్‌ను ఎక్కువ ధరకు కొనుగోలు చేయలేక తక్కువ ధరకు వస్తోందని చాలా మంది రైతులు నాసిరకం సీడ్ కొని సాగు చేయడంతో మొదటికే మోసం వస్తోంది.

ఎపిలోనే 70 శాతం సాగు

ఆక్వా సాగులో దేశంలో 70 శాతం మన రాష్ట్రంలో జరుగుతోంది. కోస్తాలోని తొమ్మిది జిల్లాల్లో సాగును పరిశీలిస్తే 50 శాతానికిపైగా సాగు ఉభయగోదావరి జిల్లాల్లోనే ఉంది. దీంతో కాంట్రాక్ట్ హేచరీ పథకం ద్వారా రాష్ట్రంలోని రొయ్యల రైతులకు నాణ్యమైన రొయ్య పిల్లలు సరఫరా చేయాలని నాక్సా భావిస్తోంది. ఈ పథకం కింద ముందుగా కోస్టల్ ఆక్వా అథారిటీ (సిపిఏ) అనుమతి ఉన్న హేచరీలతో నాక్సా ఒప్పందం కుదుర్చుకుంటుంది. ఈ హేచరీలు బహిరంగ మార్కెట్ ధరలతో సంబంధం లేకుండా సీడ్ ఉత్పత్తికి అయ్యే ఖర్చుకి స్వల్ప లాభం వేసుకుని రొయ్యల సాగు రైతులకు రొయ్య పిల్లలు సరఫరా చేయాలి. రొయ్య పిల్లల ఉత్పత్తికి ఎంత ఖర్చవుతుందనే దానిని నిర్ధారించేందుకు కమిటీ ఏర్పాటు చేసి, ఆ కమిటీ సిఫారసు చేసే ధరల ప్రకారం రైతులకు సరఫరా చేస్తారు. ఈ పథకానికి ఇప్పటికే కేంద్ర వాణిజ్య, పరిశ్రమ మంత్రిత్వ శాఖ నుంచి అనుమతి లభించింది. రాష్ట్ర మత్స్యశాఖ సహకారంతో త్వరలోనే ఎపిలో కాంట్రాక్టు హేచరీ సిస్టమ్ అమలు చేస్తామని కాకినాడలోని నాక్సా సిఇఒ కె షణ్ముఖ రావు చెప్పారు.



2025 నాటికి భారత్‌లో 15,000 కొలువులు: ఐకియా

న్యూఢిల్లీ: స్వీడన్‌కు చెందిన ఫర్నీచర్ సంస్థ ఐకియా.. దేశంలో భారీగా ఉద్యోగాల కల్పనకూ సిద్ధమవుతోంది. 2025 నాటికి ఐకియా గ్రూపు సంస్థల్లో 15,000 ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించింది. ఇందులో సగం మంది మహిళలే ఉంటారని తెలిపింది. లాయల్టీ కింద తమ స్టోర్లలో పని చేసే ఉద్యోగుల్లో ఐదేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న ప్రతి ఉద్యోగి పెన్షన్ ఖాతాకు అదనంగా రూ.1.5 లక్ష జమ చేస్తామని తెలిపింది. 'ప్రస్తుతం దేశంలోని ఐకియా ఫర్నీచర్ స్టోర్లలో 400 మంది పని చేస్తున్నారు. 2025నాటికి వీరి సంఖ్య 15,000కు పెరుగుతుంది. ఇందులో 50 శాతం మంది మహిళలు. హైదరాబాద్, ముంబై, బెంగళూరు, ఢిల్లీలో ప్రారంభించే స్టోర్ల కోసం ఒక్కో స్టోరుకు 500 నుంచి 700 మంది ఉద్యోగులను తీసుకుంటున్నాం' అని ఐకియా ఇండియా కంట్రీ హెచ్‌ఆర్ మేనేజర్ అన్నా కెరిన్ మాన్సన్ చెప్పారు.

కార్ల ధరలు పెంచనున్న హోండా



న్యూఢిల్లీ: వచ్చే జనవరి ఒకటో తేదీ నుంచి కార్ల ధరలను 25,000 రూపాయల వరకు పెంచనున్నట్టు హోండా కార్స్ ఇండియా వెల్లడించింది. ముడిసరుకుల ధరలు పెరిగిన నేపథ్యంలో కార్ల ధరలను పెంచాల్సి వస్తోందని తెలిపింది. మోడల్ ను బట్టి కార్ల ధర 1-2 శాతం మేర పెరుగుతుందని హోండా కార్స్ ఇండియా ఉన్నతాధికారి తెలిపారు. ప్రారంభ శ్రేణిలో ఈ కంపెనీ విక్రయించే బ్రియో మోడల్ ధర 4.66 లక్షల రూపాయలుండగా.. హై ఎండ్‌లోని అకార్డ్ హైబ్రిడ్ ధర 43.21 లక్షల రూపాయలు (ఎక్స్‌షోరూమ్ ఢిల్లీ)గా ఉంది. ఇప్పటికే ఇసుజు తన వాహనాల ధరలను లక్ష రూపాయల వరకు పెంచనున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. 2-3 శాతం మేర ధరలను పెంచనున్నట్టు స్కోడా ఆటో ఇండియా కూడా ప్రకటించింది.

మార్కెటింగ్ అనలిటిక్స్‌లోకి నెట్‌కోర్

బెంగళూరు: మార్కెటింగ్ టెక్నాలజీ సొల్యూషన్లు అందిస్తున్న నెట్‌కోర్ సొల్యూషన్స్.. మార్కెటింగ్ అనలిటిక్స్, కస్టమర్ అనలిటిక్స్ విభాగంలోకి ప్రవేశించింది. కస్టమర్ అనలిటిక్స్, క్రాస్‌చానల్ మార్కెటింగ్ ఆటోమేషన్, మార్కెటింగ్ అనలిటిక్స్‌లతో కూడిన ఇంటిగ్రేటెడ్ సొల్యూషన్‌ను దేశంలో తమ కంపెనీ ఒక్కటే అందిస్తోందని కంపెనీ సిఇఒ కల్పిత్ జైన్ తెలిపారు. తాజా విభాగం ద్వారా తమ ఆర్డర్ బుక్ విలువ 15 శాతం వృద్ధి చెందే అవకాశం ఉందని, రాబడిలోనూ మెరుగైన వృద్ధికి ఆస్కారం ఉందని చెప్పారు. తాము అందించే సొల్యూషన్ ద్వారా కస్టమర్ల చేపట్టే లావాదేవీలకు సంబంధించిన ప్రవర్తనను తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం దేశీయ మార్కెటింగ్ అనలిటిక్స్ పరిశ్రమ వార్షిక రాబడి 203 కోట్ల డాలర్ల స్థాయిలో ఉందని, 2020నాటికి ఇది సగటున 23.8 శాతం వృద్ధిని సాధించే అవకాశం ఉందని కంపెనీ అంచనా వేస్తోంది.

సెబితో రాజీకి ఇన్ఫీ రెడీ

న్యూఢిల్లీ: దేశంలో రెండో అతిపెద్ద ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్.. మాజీ సిఎఫ్ఒ రాజీవ్ బన్సల్‌కు చెల్లించిన సెవెరెన్స్ పే (తెగదెంపుల కోసం జరిపే చెల్లింపులు) ప్యాకేజీపై క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి సెబితో రాజీకి సిద్ధమైంది. ఇందుకోసం బుధవారం సెబికి సెటిల్‌మెంట్ అప్లికేషన్‌ను సమర్పించినట్లు బిఎస్ఇకి సమాచారం అందించింది. బన్సల్‌కు సెవెరెన్స్ పే ప్యాకేజీ విషయంలో కంపెనీ సమాచార బహిర్గత నిబంధనలను ఉల్లంఘించిందన్న ఆరోపణలపై సెబీ దర్యాప్తు చేస్తున్నది. బన్సల్ సంస్థను వీడిన సందర్భంగా కుదుర్చుకున్న ఈ సెటిల్‌మెంట్ ప్యాకేజీ కోసం నామినేషన్ అండ్ రెమ్యునరేషన్ కమిటీ, ఆడిట్ కమిటీ నుంచి ఇన్ఫీ బోర్డు ముందస్తు అనుమతి తీసుకోలేదన్న ఆరోపణలున్నాయి.

ఇంటెక్స్‌తో ఎయిర్‌టెల్ జట్టు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): అందుబాటు ధరల్లో 4జి ఫోన్లను అందించేందుకుగాను మొబైల్ ఫోన్ల కంపెనీ ఇంటెక్స్‌తో టెలికాం సర్వీసుల కంపెనీ ఎయిర్‌టెల్ జట్టు కట్టింది. ఈ భాగస్వామ్యంలో భాగంగా ఇంటెక్స్ ఆక్వా లయన్స్ ఎన్1ను విడుదల చేసింది. ఈ ఫోన్ కోసం ఎయిర్‌టెల్ కస్టమర్ రూ.3,149 చెల్లించాల్సి ఉంటుంది. వరుసగా 36 నెలల పాటు నెలకు రూ.169 తో రీచార్జ్ చేసుకోవాలి. 18 నెలల తర్వాత రూ.500, 36వ నెల పూర్తయిన తర్వాత రూ.1,000 క్యాష్‌బ్యాక్ కింద ఎయిర్‌టెల్ అందిస్తుంది. ఈ క్యాష్‌బ్యాక్ పోగా ఫోన్ కోసం కస్టమర్ చెల్లించే మొత్తం 1,649 రూపాయలవుతుంది. మేరా పెహలా స్మార్ట్‌ఫోన్ కార్యక్రమం కింద అందుబాటు ధరల్లోనే స్మార్ట్‌ఫోన్లను అందుబాటులోకి తెస్తున్నామని భారతి ఎయిర్‌టెల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (భారత్, దక్షిణాసియా) అజయ్ పూరి తెలిపారు.

గోల్డ్, డైమండ్ మైనింగ్ కార్యకలాపాల విస్తరణ

ఎన్ఎండిసి సిఎండి ఎన్ బైజేంద్ర కుమార్ వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్ఎండిసి చైర్మన్ బైజేంద్ర కుమార్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): దేశంలో అతి పెద్ద ప్రభుత్వ రంగ ముడి ఇనుము ఉత్పత్తి సంస్థ ఎన్ఎండిసి.. బంగారం, వజ్రాల మైనింగ్ కార్యకలాపాల విస్తరణపైనా దృష్టి పెట్టింది. ప్రస్తుతం సంస్థ మధ్యప్రదేశ్‌లోని పన్నాలో వజ్రాల గనిని నిర్వహిస్తున్నది. ముస్ముందు మరిన్ని గనులను దక్కించుకునేందుకు ప్రయత్నించనున్నట్లు ఎన్ఎండిసి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (సిఎండి) ఎన్ బైజేంద్ర కుమార్ తెలిపారు. విదేశీ అనుబంధ విభాగాల ద్వారా ఆస్ట్రేలియా, టాంజానియాలో గోల్డ్ మైనింగ్ కార్యకలాపాలను ప్రారంభించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఎన్ఎండిసి వజ్రోత్సవాల నిర్వహణ వివరాలను తెలిపేందుకు హైదరాబాద్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం సందర్భంగా ఈ వివరాలను వెల్లడించారు.

2020కల్లా ఉత్పత్తి సామర్థ్యం రెట్టింపు

గడిచిన ఆర్థిక సంవత్సరంలో సంస్థ 3.4 లక్షల టన్నుల ముడి ఇనుమును (ఐరన్ ఓర్) ఉత్పత్తి చేసిందని బైజేంద్ర కుమార్ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ ఉత్పత్తి గత ఏడాది స్థాయికి తగ్గకుండా నమోదుకావచ్చని ధీమా వ్యక్తం చేశారు. 2020కల్లా వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని 6.7 కోట్ల టన్నులకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. ఐరన్ ఓర్ ధరల్లో పెద్దగా మార్పులుండకపోవచ్చని, ముస్ముందు రేట్ల కదలికలు ప్రస్తుత స్థాయికి 5 శాతం అటు, ఇటుగా ఉండవచ్చన్నారు.

ఈసారి రూ.3,500 కోట్ల పెట్టుబడులు

సంస్థ పెట్టుబడి ప్రణాళికలపై ఎన్ఎండిసి చైర్మన్ స్పందిస్తూ.. గత ఆర్థిక సంవత్సరంలో (2016-17) రూ.3,196 కోట్లు ఇన్వెస్ట్ చేశామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2017-18) రూ.3,500 కోట్ల మేర పెట్టుబడులు పెట్టనున్నట్లు ఆయన చెప్పారు. గత ఏడాది రూ.8,830 కోట్ల టర్నోవర్‌ను నమోదు చేసుకున్న సంస్థ వద్ద రూ.5,600 కోట్ల మేర నగదు నిల్వలున్నాయి.

వియత్నాం సంస్థతో త్వరలో ఒప్పందం

వియత్నాంలో టంగ్‌స్టన్ మైన్‌లో మైనారిటీ వాటా కొనుగోలు చేసే ప్రయత్నాల్లో ఉన్న ఎన్ఎండిసి.. ఆ దేశానికి చెందిన మసన్ రిసోర్స్‌తో అవగాహన ఒప్పందం (ఎంఒయు) కుదుర్చుకునే అవకాశం ఉంది. ఎంఒయు కుదుర్చుకునేందుకు ఉక్కు శాఖ నుంచి క్లియరెన్స్ లభించిందని, త్వరలోనే మసన్ రిసోర్స్‌తో ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు ఎన్ఎండిసి

ఆంధ్రజ్యోతి

బిజినెస్

విజయవాడ • గురువారం 7 డిసెంబరు 2017

andhrajyothibusiness@gmail.com

సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం	వెండి	రూపాయి డాలర్	ముడి చమురు
32597.18	10044.10	29135	37305	64.52	62.22
205.26	74.15	ముంబై 10 గ్రాములు (99.9 స్వచ్ఛత)	110	405	



ఎలక్ట్రిక్ టిగోర్‌ను జెండా ఊపి విడుదల చేస్తున్న రతన్ టాటా, చంద్రశేఖరన్

ఎలక్ట్రిక్ టిగోర్ వచ్చేసింది..

ఇఇఎస్ఎల్‌కు అందించనున్న టాటా మోటార్స్

ముంబై: టాటా మోటార్స్ తన కాంపాక్ట్ సెడాన్ టిగోర్ మోడల్‌లో ఎలక్ట్రిక్ వేరియంట్‌ను విడుదల చేసింది. గుజరాత్‌లోని సనంద్ ప్లాంట్‌లో తొలి బ్యాచ్ కార్లను తయారు చేసింది. ఎనర్జీ ఎఫీషియన్సీ సర్వీసెస్ (సిసిఎస్ఎల్) కోసం ఈ కార్లను ఉత్పత్తి చేశారు. బుధవారంనాడు ప్లాంట్‌లో జరిగిన కార్యక్రమంలో టాటా గ్రూప్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్, టాటా గ్రూప్ గౌరవ చైర్మన్ రతన్ టాటా, టాటా మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ గుంటెర్ బషెక్‌లు జెండా ఊపి ఈ కార్లను విడుదల చేశారు. ఇఇఎస్ఎల్ గత అక్టోబరులో 10,000 ఎలక్ట్రిక్ కార్ల కోసం ఆర్డరు జారీ చేసింది. ఇందులో 350 కార్ల ఆర్డరును టాటా మోటార్స్ సొంతం చేసుకుంది. ఎలక్ట్రిక్ మొబిలిటీ కోసం కలిసి పని చేస్తామని, తాము తెచ్చిన టిగోర్ ఎలక్ట్రిక్ మోడల్‌కు కస్టమర్ల నుంచి మంచి స్పందన లభిస్తుందన్న విశ్వాసం ఉందని చంద్రశేఖరన్ తెలిపారు. అధిక ముడిచమురు దిగుమతి, పర్యావరణ కాలుష్యం నేపథ్యంలో 2030నాటికి ఎలక్ట్రిక్ కార్లు మాత్రమే ఉండాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. ప్రభుత్వ విజన్‌కు తాము కూడా కట్టుబడి ఉన్నట్టు టాటా మోటార్స్ పేర్కొంది.

టీవీఎస్ నుంచి అపాచీ ఆర్ఆర్ 310



ధర రూ.2.05 లక్షలు

న్యూఢిల్లీ: టీవీఎస్ మోటార్ కంపెనీ సూపర్ ప్రీమియం సెగ్మెంట్లోకి ప్రవేశించింది. బుధవారం నాడు ఈ విభాగంలో అపాచీ ఆర్ఆర్ 310 బైక్‌ను విడుదల చేసింది. దీని ధర 2.05 లక్షల రూపాయలు (ఎక్స్‌షోరూమ్). విదేశీ మార్కెట్లోకి కూడా ఈ బైక్‌ను తీసుకువెళ్లనున్నట్టు కంపెనీ పేర్కొంది. 312 సిసి, సింగిల్ సిలిండర్, 4స్ట్రోక్, 4 వాల్వ్ ఇంజన్ కలిగిన ఈ బైక్ గరిష్ఠంగా గంటకు 160 కిలో మీటర్ల వేగంతో వెళుతుంది. 2.9 సెకన్ల వ్యవధిలోనే 0 నుంచి 60 కిలో మీటర్ల వేగాన్ని అందుకుంటుందని కంపెనీ పేర్కొంది. రైడింగ్ డైనమిక్స్‌కు అనుగుణంగా ఉన్న ఈ బైక్‌కు కస్టమర్ల నుంచి మంచి స్పందన లభిస్తుందని భావిస్తున్నట్టు టీవీఎస్ మోటార్ కంపెనీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ వేణు తెలిపారు. కెవైబి సస్పెన్షన్, యాంటీలాక్ బ్రేకింగ్ సిస్టమ్ (ఎబిఎస్), ఎలక్ట్రానిక్ ఫ్యూయల్ ఇంజెక్షన్ (ఇఎఫ్ఐ) సిస్టమ్ వంటి ఫీచర్లు ఈ బైక్‌లో ఉన్నాయని ఆయన చెప్పారు. కస్టమర్ల అంచనాలకు మించిన ఉత్పత్తులను తీసుకువస్తామనడానికి అపాచీ ఆర్ఆర్ 310 నిదర్శనమని కంపెనీ ప్రెసిడెంట్, సిఇఒ కెవెన్ రాధాకృష్ణన్ తెలిపారు. ప్రీమియం నుంచి సూపర్ ప్రీమియంకు మారే వారికి ఇది సరిగ్గా సరిపోతుందని ఆయన చెప్పారు.

దెబ్బతీసిన ఆర్‌బిఐ పాలసీ

205 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్



ముంబై: వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించాలన్న ఆర్‌బిఐ నిర్ణయం స్టాక్ మార్కెట్‌ను తీవ్రంగా ప్రభావితం చేసింది. బిఎస్ఇ సూచీ సెన్సెక్స్ బుధవారం 205 పాయింట్లు పతనమైంది. ద్రవ్యోల్బణం పెరుగుదల అవకాశాలపై ఆర్‌బిఐ హెచ్చరికల వల్ల మధ్యకాలికంగా కూడా రేట్ల తగ్గింపు అవకాశంలేదన్న భావనతో ఇన్వెస్టర్లు నిరుత్సాహానికి గురయ్యారు. ఎన్ఎస్ఇ నిఫ్టీ 74 పాయింట్లు నష్టపోయింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 32565 పాయింట్ల కనిష్ఠ స్థాయిని తాకింది. ఆఖరులో కోలుకొని 205 పాయింట్ల నికర నష్టంతో 32597 పాయింట్ల వద్ద క్లోజైంది. నిఫ్టీ ట్రేడింగ్ ప్రారంభంలో 10104 పాయింట్ల గరిష్ఠ స్థాయిని తాకి ఇంట్రాడేలో 10033 పాయింట్ల కనిష్ఠ స్థాయికి పడిపోయింది. చివరలో 10044 వద్ద ముగిసింది. ఆర్‌బిఐ పాలసీ ప్రభావం బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సంస్థల షేర్లను తీవ్రంగా ప్రభావితం చేసింది. ఎస్‌బిఐ, ఐసిఐసిఐ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యస్ బ్యాంక్ 3 శాతం వరకు పడిపోయాయి. విత్తలోటు మళ్లీ కట్టుతప్పే ప్రమాదం ఉందన్న ఆర్‌బిఐ హెచ్చరికలు, ముడిచమురు ధరల్లో పెరుగుదల కూడా మార్కెట్ మూడ్‌ను దెబ్బతీశాయి. ఫారెక్స్ మార్కెట్లో డాలర్ మారకంలో రూపాయి విలువ కూడా తగ్గుముఖం పట్టింది. మార్కెట్ మరికొంత కాలం పాటు బలహీనంగానే ఉంటుందని నిపుణులు అంచనావేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌ను ఉత్తేజితంచేసే అంశాలేవీ కనిపించడంలేదని అంటున్నారు.

- సెన్సెక్స్ షేర్లలో సన్‌ఫార్మా గరిష్ఠంగా 2.34 శాతం నష్టపోయింది. బజాజ్ ఆటో, ఒఎన్‌జిసి, ఎల్ అండ్ టి, టాటా మోటార్స్, ఎం అండ్ ఎం, టాటా స్టీల్, ఐటిసి, ఎన్‌టిపిసి నష్టాలతో ముగిశాయి.
- సెక్టోరియల్ సూచీల్లో మెటల్ సూచీ 2.03 శాతం టెలికామ్ సూచీ 1.38 శాతం నష్టపోయాయి.

పన్నులు తగ్గించండి మహాప్రభో..!

- పన్ను చెల్లింపుదారులకు మరింత ఊరటనివ్వండి
- కార్పొరేట్ టాక్స్‌ను 25 శాతానికి కుదించండి
- పెట్టుబడులకు మరిన్ని ప్రోత్సాహకాలు కల్పించండి
- ఆర్థిక శాఖకు పరిశ్రమ వర్గాల బడ్జెట్ కోర్కెల చిట్టా



ఇండస్ట్రీ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆర్థికమంత్రి జైట్లీ

న్యూఢిల్లీ: వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో పన్ను భారం నుంచి భారీ ఊరట కల్పించాలని పారిశ్రామిక వర్గాలు కేంద్రాన్ని కోరాయి. వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని మరింత పెంచాలని, కార్పొరేట్ పన్ను భారాన్ని తగ్గించాలని, పెట్టుబడులకు మరిన్ని ప్రోత్సాహకాలు కల్పించాలని పరిశ్రమవర్గాలు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీని కోరాయి. జిఎస్‌టి రిఫండ్లలో వేగం పెంచాలని ఎగుమతిదారులు కోరారు. 2019లో లోక్‌సభ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్‌డిఎ ప్రభుత్వం తన చివరి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు సిద్ధమౌతున్నది. బడ్జెట్ కసరత్తులో భాగంగా అందరి డిమాండ్లను తెలుసుకునేందుకు ఆర్థిక శాఖ సంబంధి తవర్గాలందరితోనూ వరుస సమావేశాలు నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా ఆర్థికమంత్రి జైట్లీ పారిశ్రామిక ప్రతినిధులు, ఎగుమతిదారులతో బుధవారం భేటీ అయ్యారు. ప్రస్తుతం 30 శాతంగా ఉన్న కార్పొరేట్ టాక్స్‌ను వచ్చేసారి 18-25 శాతానికి తగ్గించాలని మంత్రిని వాణిజ్య మండళ్లు కోరాయి. ఏ నెలకానెల జిఎస్‌టి చెల్లింపుల కారణంగా నిర్వహణ మూలధనం కొరతతో సతమతమవుతున్న ఎగుమతుల రంగ పరిశ్రమ ప్రతినిధులు కూడా తమ కోర్కెల చిట్టాను ఆర్థిక శాఖ మందుంచారు. ఎగుమతి ఆదాయంపై పన్ను మినహాయింపునివ్వాలని లేదా విదేశీ మారక ఆదాయంపై పన్నులను తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే జిఎస్‌టి రిఫండ్ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.

కార్పొరేట్ టాక్స్‌ను తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరామని, ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు కార్పొరేట్ పన్నును తగ్గిస్తున్నాయని, ఈ పన్ను భారత్‌లోనే అధికమని సిఐఐ ప్రెసిడెంట్ శోభనా కామినేని అన్నారు. కార్పొరేట్ పన్నును 25 శాతానికి తగ్గిస్తామని ఆర్థిక మంత్రి చాలా కాలం క్రితమే హామీ ఇచ్చారని, ఈ బడ్జెట్‌లో ఆయన తన వాగ్దానాన్ని నెరవేరుస్తారని భావిస్తున్నట్లు ఫిక్కీ ప్రెసిడెంట్ పంకజ్ పటేల్ తెలిపారు. వ్యక్తిగత ఆదాయ పన్ను చెల్లింపుదారులకు సైతం మరింత ఊరట కల్పించాలని ఫిక్కీ కేంద్రాన్ని కోరింది. కార్పొరేట్ ట్యాక్స్‌ను 25 శాతానికి తగ్గించాలని ఆర్థిక మంత్రిని తమ అసోసియేషన్ కోరిందని, తద్వారా పెట్టుబడులకు మద్దతు లభిస్తుందని, ఫలితంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అసోచామ్ ప్రెసిడెంట్ సందీప్ జజోడియా అన్నారు. ప్రస్తుతం 20 శాతంగా ఉన్న డివిడెండ్ డిస్ట్రిబ్యూషన్ టాక్స్‌ను సైతం తగ్గించాలని కోరామన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఇ), స్టార్టప్‌లలో పెట్టుబడులను ప్రోత్సహించడం ద్వారా సరికొత్త ఆవిష్కరణలకు, ఉపాధి కల్పనకు మద్దతివ్వాలని ఇండస్ట్రీ వర్గాలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరాయి. కొత్త పెట్టుబడులకు ప్రత్యేక పోత్సాహకాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. తయారీ వసతులతో కూడిన ఎగుమతి జోన్‌లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, కాకపోతే వాటిపై పన్నులు, నిబంధనల భారం ఉండకూడదని వారు పేర్కొన్నారు. జిఎస్‌టి అమలు, రిఫండ్ చెల్లింపుల్లో జాప్యాలు ఎగుమతిరంగానికి ఆందోళనకరంగా మారాయని, ఆ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఐజిఎస్‌టిని రిఫండ్ చేయాలని మంత్రిని కోరడం జరిగిందని ఇఇపిసి ఇండియా వర్కింగ్ కమిటీ సభ్యులు పికె షా తెలిపారు. అమెరికా తరహాలో ఎగుమతి ఆదాయానికి భిన్న పన్నురేట్లను వర్తింపజేయాలని కూడా కోరామన్నారు. జూలైలో జిఎస్‌టి అమలులోకి వచ్చినప్పటి నుంచి రూ.60,000-70,000 కోట్ల మేర రిఫండ్స్ నిలిచిపోయాయని షా తెలిపారు.

హువావే నుంచి హానర్ 7ఎక్స్



న్యూఢిల్లీ: చైనాకు చెందిన హువావే.. దేశీయ మార్కెట్లోకి హానర్ 7ఎక్స్ మొబైల్‌ను విడుదల చేసింది. 32 జిబి ఇంటర్నల్ మెమరీ కలిగిన వేరియంట్ ధర 12,999 రూపాయలు, 64 జిబి వేరియంట్ ధర 15,999 రూపాయలుగా ఉంది. మైక్రో ఎస్‌డి కార్డుతో మెమరీని 256 జిబి వరకు పెంచుకోవచ్చు. 5.93 అంగుళాల ఫుల్ హెచ్‌డి డిస్‌ప్లే, 16ఎంపి+2 ఎంపి వెనుక కెమెరా, 8ఎంపి ముందు కెమెరా, 4జిబి రామ్, ఆక్టాకోర్ కిరిన్ 659 ప్రాసెసర్, 3,340 ఎంఎహెచ్ బ్యాటరీ, ఆండ్రాయిడ్ నౌగాట్ ఒఎస్‌వంటి ఫీచర్లు ఈ ఫోన్‌లో ఉన్నాయి. అమెజాన్‌లో ఈ ఫోన్ అందుబాటులో ఉంటుందని కంపెనీ తెలిపింది.

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	29,920	30,000	29,950	29,980	29,070
క్రితం ముగింపు	30,070	30,130	30,070	30,150	29,180
22 క్యారెట్లు	27,700	27,900	27,550	27,750	27,690
క్రితం ముగింపు	28,840	28,000	27,660	27,900	27,790
వెండి (కిలో)	38,300	39,200	38,100	38,300	40,200
క్రితం ముగింపు	38,800	39,200	38,700	38,900	40,500

లిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.70 — **నెక్ (100 గుడ్లు)**

హైదరాబాద్	410.00	చిత్తూరు	428.00
వరంగల్	410.00	చెన్నై	435.00
విజయవాడ	390.00	నమక్కల్	425.00
గోదావరి	390.00	బెంగళూరు	435.00
విశాఖపట్నం	390.00	ముంబై	455.00

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. — **వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్**

హైదరాబాద్	78.00	విజయవాడ	78.00
కరీంనగర్	79.00	గుంటూరు	79.00
వరంగల్	78.00	ఒంగోలు	80.00
మహబూబ్‌నగర్	78.00	చిత్తూరు	74.00
కర్నూలు	78.00	నెల్లూరు	82.00
విశాఖపట్నం	76.00	అనంతపురం	81.00
గోదావరి	77.00		

ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు) (రూపాయల్లో..)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	58.63	67.98
పౌండ్	78.73	91.31
యూరో	69.35	80.43
ఆస్ట్రేలియా డాలర్	44.44	51.42
బహ్రెయిన్ దినార్	158.78	181.96
కువైట్ దినార్	176.36	219.62
ఒమని రియాల్	155.61	177.89
సౌదీ రియాల్	15.59	18.48
సింగపూర్ డాలర్	43.51	51.54
యుఎఇ దిరమ్	15.96	18.65

కొనసాగిన కరెక్షన్

టెక్ వ్యూ

బుధవారంనాటి ప్రారంభ ట్రేడింగ్‌లోనే నిఫ్టీ బలహీనతను ప్రదర్శించింది. తర్వాత 10080 మద్దతు స్థాయి వద్ద మైనర్ రికవరీని చవిచూసింది. కానీ ఈ స్థాయి వద్ద నిలదొక్కుకోవడంలో విఫలమై మరింత డౌన్‌ట్రెండ్‌లోకి వెళ్లి చివరకు 74 పాయింట్ల నష్టంతో డే కనిష్ఠ స్థాయికి చేరువలో ముగిసింది. పాజిటివ్ ట్రెండ్ కోసం నిఫ్టీ పుంజుకోవాల్సి ఉంటుంది. గత కొన్ని ట్రేడింగ్ రోజుల్లో నిఫ్టీ దాదాపు 400 పాయింట్లు కోల్పోయింది. బ్యాంక్ నిఫ్టీ 25000 వద్ద మద్దతు తీసుకోవడంలో విఫలమైంది. దిగువన తదుపరి మద్దతు 24800.

నిరోధం: 10100 మద్దతు: 10000

- నిఫ్టీ గురువారం రికవరీ సాధిస్తే 10100 వద్ద ప్రధాన నిరోధం ఎదురుకానుంది. మరింత అప్‌ట్రెండ్‌కు ఈ స్థాయి ఎగువన నిలదొక్కుకోవాలి.
- ఎగువన ప్రధాన నిరోధం 10200.
- ఏదైనా కరెక్షన్ ఏర్పడి జారితే దిగువ 10000 వద్ద మైనర్ మద్దతు ఉంటుంది.
- దిగువన ప్రధాన మద్దతు, టార్గెట్ 9950.
- పాజిటివ్ ట్రెండ్ కోసం మార్కెట్ ఈ స్థాయి వద్ద కచ్చితంగా రికవరీ కావాలి.

■ వి.సుందర్ రాజా

ద్వితీయార్ధం నిస్తేజం

ఆస్ట్రో వ్యూ

తిథి: మార్గశిర కృష్ణ పంచమి **నక్షత్రం:** పుష్యమి

భరణి, పుబ్బ, పూర్వాషాడ నక్షత్ర జాతకులు, సింహ, ధనుస్సు రాశుల వారు అప్రమత్తంగా ఉండాలి

ట్రెండ్ మార్పు వేళలు: మధ్యాహ్నం 2.19 గంటలు

ధోరణి: గ్రహగతులను బట్టి మార్కెట్ నిస్తేజంగా ప్రారంభమై ఉదయం 11 గంటల వరకు అదే ధోరణితో ట్రేడవుతూ ఆ తర్వాత 12.40 గంటల వరకు మెరుగవుతుంది. ఈ తర్వాత డే చివరి వరకు నిలకడ/నిస్తేజంగా సాగే ఆస్కారం ఉంది.

ట్రేడింగ్ వ్యూహం: నిఫ్టీ ఫ్యూచర్స్ 9.30 గంటలకు ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి)కన్నా దిగువ ట్రేడయితే తగు స్టాప్‌లాస్‌తో షార్ట్‌పొజిషన్లు తీసుకుని 11 గంటల వరకు క్లోజ్ చేసుకోవాలి. 11.15 వరకు నిఫ్టీ ఎటిపికన్నా ఎగువన ట్రేడవుతూ ఉంటే లాంగ్‌పొజిషన్లు తీసుకుని 12.30 గంటల వరకు క్లోజ్ చేసుకోవాలి. నిఫ్టీ ఫ్యూచర్స్ 1 గంట వరకు ఎటిపికన్నా దిగువన ట్రేడయితే షార్ట్‌పొజిషన్లు తీసుకుని మార్కెట్ ముగింపు సమయానికి క్లోజ్ చేసుకోవాలి.

నిరోధ స్థాయిలు: 10085, 10120

మద్దతు స్థాయిలు: 10005, 9970

గమనిక: ఇది పూర్తిగా ఆస్ట్రో టెక్నికల్ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి

www.thefinanciala strologer.blogspot.in

బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు

ACI INFOCOM 8.08(8.05)1977223
ADITYA SPIN. 8.21(8.51)1040
AGRO TECH FO 588.3(590.15)5420
AISHWARYA TE 6.05(5.84)7435
ALPHAGEO (I) 901(928.85)9740
ALU FLUORIDE 127.8(130.45)12171
AMAR RAJA BA 763.95(776.3)22227
ANDHRA BANK 60.5(61.85)206770
ANDHRA CEMEN 11.22(11.54)71750
ANDHRA PETRO 52.5(53.05)39593
ANJANI PORTL 231.2(235.05)1019
ASTRA MICRO 112.8(111.9)92672
AUROB.PHARMA 653.55(669.7)130788
AVANTEL LTD 362.7(364.4)8187
AVANTI FEEDS 2617.35(2578.15)12695
B.N.RATHI SE 41.1(41.35)6011
BALAJI AMINE 616.45(642.75)23746
BAMBINO AGRO 230(227)1749
BARTRONICSIN 14.47(14.82)20453
BHAGIRA.CHEM 288(300)217
BHAGYA INL 50.05(55.6)105335
BHARATFIN 983.8(994.75)325321
BNR UDYOG 25.2(25.4)491
CAMBRIDGE 72.65(73.05)2869
CAT TECHN. .7(67)1750
CCHHL 14.47(15.14)69938
CCL PRODUCTS 311.7(312.45)1494
CELESTIAL 20.15(20.25)7974
CIL SECURITS 31.85(31.8)982
COROM INTER 502.15(504.2)7014
CUBEX TUBING 31.25(29.8)38797
CYBERMATE 3.94(4)35469
CYIENT 583.55(580.8)7707
DANLAW TECH. 78.15(82.6)10286
DECAN CEMENT 556.95(561)294
DHAN ROTO SP 26.35(26.4)733
DIAMONPOWER 17(17.35)13930
DIVI'S LAB. 1019.5(1023.95)24059
DIVYA.GRANIT 99.9(95.15)1361
DQ ENT 19.65(20)35830
DR.REDDY'S 2194.95(2210.35)22000
EMPEE SUGARS 3.91(4)2631
EVEREST ORG. 131.65(135.1)1345
FACOR ALLOYS 3.43(3.61)387765
FIRSTOBJ 15.15(15.5)2075
GATI LTD. 131(131.45)320080
GAYATRI PROJ 214.4(217.5)25338
GENNEX LAB 4.34(4.38)121174
GMR INFRASTR 16.85(17.2)2133818
GODAVARI DRU 35.25(35.3)1068
GOLDST INFRA 187.7(190.85)22486
GOLDSTONE EN 9.49(9.35)3966
GRANULES (I) 123.5(125.2)217342
GVK POWERINF 14.8(14.9)344347
HBL P SYS 61.45(62)150571
HERITGFOOD 760.4(763.9)3653
HIND.FLUROCA 9.55(9.1)500
I.C.S.A. IND 2.55(2.5)871
INCAP LTD. 82(82)1613
IPAPPM 290.6(288.05)4078
IVRCL LTD 4.25(4.26)73108
KAKATIYA CEM 389.8(390.85)18601
KALLAM SPG. 23.3(22.55)15068
KAVERI SEED 517.95(522.8)18902
KCP LTD 120.35(121.55)47246
KERNEX MICRO 45.9(45.85)3746
KNR CONST 277.45(275.45)9786
KREBS BIOCHM 108.55(111.85)1265
LANCO INFRA .89(.89)2294315
LOKESH MACH 68.8(69.1)9336
MADHUCON PRJ 32.7(33.9)19346
MOLD-TEK TEC 74.95(70.15)32155
MOSCHIP SEMI 36.25(37.05)59441
MSR INDIA 37.4(37.7)26591
N C L IND. 238.3(239.5)9051
NACLIND 43.3(43.65)14956
NATCO PHARM 935.85(945.5)10961
NCC 120.1(118.35)554969
NEHA INTER. 7.33(7.32)6720
NETTLINX LTD 69.6(66.95)12260
NEULAND LAB. 893.5(882.1)14764
NIHAR INFO 13.25(13.78)40
NILE LTD. 860.35(859.2)2769
NTL 4.59(4.41)2460
OIL COUNTRY 46.55(47.05)10872
PADMALAYA TE 6.18(6.14)38940
PALRED 92.95(98.45)376
PANYAM CEMEN 63.35(64.35)16077
PENNAR STEEL 62.7(63.8)51623
PFL INFOTECH 6.18(6.5)2848
PHYTOCHEM I. 52.85(53)3957
PITTI LAMIN. 87.85(84.8)140959
POKARNA LTD 224.85(223.65)3182
PRAJAY ENGS. 10.27(10.27)19125
PREMIER EXPL 392.55(382.7)2812
PRISM CEMENT 112.8(112.45)13563
RAIN 351(348.65)419087
RAJ PACKAGIN 38.35(40.5)16166
RESTILE CER. 6.84(7.09)17023
SAGAR CEM. 817.7(819.8)1736
SAMKRG PIST. 335.7(337.05)6148
SAMPRE NUTRI 49.4(48.5)12620
SANGHI IND. 115.05(111.65)39869
SATVAH.ISPAT 34.2(34.7)6228
SAVEN TECHNO 22.35(22.2)7100
SMPL 1.49(1.47)44807
SMS PHARMACE 110.05(109.3)20390
SREE RAYALA 235.95(227.5)2858
STEEL EXCH 57.85(60.85)5535
SUJANA INDUS .91(.92)72962
SURANATP 5.84(5.84)10773
SURYACHAKRA .86(.85)1473
SURYAMBA SP 68.25(67.5)4325
SURYAVA SPIN 7.84(8.25)3
SURYLAK.COTT 88.85(89.2)766
SUVEN LIFE S 195.8(190.55)55345
TAJ GVK HOTL 166.35(167.8)2190
TANLA 32.65(32.85)85737
TRANSCORP IN 36.1(36.9)10211
TRANSGENE BI 2.09(2.11)6740
TRANSPORT CO 292.65(295.35)2248
USHER AGRO 7.79(7.93)10220
VICEROY HOTE 16.85(16.8)56630
VIJAY TEXTIL 43.4(43.7)600
VIMTA LABS 161.25(161.8)43704
VIRAT CRANE 44.65(46)2696
VIRINCHI 115.3(121.3)361453
VISAKA IND. 609.55(611.75)11170
VISTA PHARMA 43.95(44.45)13551
VIVIMED LABS 111.4(113.9)45537
VST INDUS. 3165(3150)23
WATERBASE 186.95(169.65)1038570
XLENERGY 2.7(2.62)2203
YBRANTDIGI 5.16(5.35)2763195
ZEN TECH 100.6(104)50439
ZENOTECH 46.4(48.45)22399

ఎన్ఎస్ఇ-500 పేర్లు ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా

AARTIDRUGS 545.2(558)10504
AARTIIND 880.15(883.1)20763
ABAN 190.65(194)475853
ABB 1346.7(1367.7)27921
ABFRL 165.1(163.05)271469
ABGSHIP 13.55(14.1)57848
ACC 1690.1(1698.2)386630
ADANIENT 142.25(145.75)3852721
ADANIPORTS 385.75(388.85)4212760
ADANIPOWER 32.75(33.5)6719426
ADANITRANS 194.75(191.55)1348007
AEGISCHEM 254(245.8)1324915
AHLUCONT 362.25(376.3)10275
AIAENG 1501.15(1491.25)83691
AJANTPHARM 1277.65(1338.2)208293
AKZOINDIA 1775.7(1781.1)2412
ALBK 73.95(74.85)2411525
ALLCARGO 176.35(176.95)431639
ALOKTEXT 3.25(3.35)1885029
AMARAJABAT 762.2(775.9)437517
AMBUJACEM 261.7(260.45)3182304
AMTEKAUTO 26.1(26.85)528360
ANANTRAJ 58.35(59.45)1625949
ANDHRABANK 60.65(61.55)1950152
APARINDS 767.4(760.65)25270
APLLTD 514.4(515.35)15583
APOLLOHOSP 1154.5(1166.1)699351
APOLLOTYRE 238.25(239.6)3637090
ARVIND 429.5(424.2)1742245
ASHIANA 170.15(172.2)66929
ASHOKA 241.95(248.4)124428
ASHOKLEY 114.45(114.05)9390524
ASIANPAINT 1104.35(1115)723473
ASTRAL 826.15(834.2)12790
ASTRAZEN 1113.35(1112.2)3579
ATUL 2509.05(2535.6)7539
AUROPHARMA 653.15(668.95)2058789
AVANTIFEED 2619.7(2578.75)98995
AXISBANK 530.5(533.15)4234770
BAJAJ-AUTO 3109.55(3163.9)212605
BAJAJCORP 458.35(467.9)37074
BAJAJELEC 474.1(448.05)1116449
BAJAJFINSV 4964.65(5003.65)208715
BAJAJHIND 15(15.15)6803238
BAJAJHLDNG 2900.15(2896.6)6983
BALKRISIND 2184.15(2186.55)622372
BALLARPUR 13.2(13.4)869574
BALMLAWRIE 260.55(262.85)82787
BALRAMCHIN 153.3(157.7)4072704
BANKBARODA 165.95(170)7672622
BANKINDIA 182.3(184)2400095
BASF 1969.2(1993.85)8017
BATAINDIA 733.2(723.65)824856
BBTC 1480.9(1489.4)105266
BEML 1512(1564.55)467071
BERGEPAINT 247.3(251)807521
BFUTILITIE 466.9(469.05)669708
BGRENERGY 128.6(130.7)73410
BHARATFIN 985.55(993.15)1326444
BHARATFORG 696.6(696.8)1522562
BHARTIARTL 483.45(490.65)7508821
BHEL 90.3(90.15)7338188
BHUSANSTL 66.15(67.05)982362
BIOCON 519(512.85)5483949
BIRLACORPN 1130.15(1127)72684
BLISSGVS 189.1(191.15)143848
BLUEDART 4098.85(4137.85)14846
BLUESTARCO 764.55(750.75)40168
BOMDYEING 204.4(202.2)1662230
BOSCHLTD 19149.95(19894.2)28391
BPCL 490.95(500.9)2928030
BRFL 188.8(177.75)1340168
BRIGADE 296.8(297.35)175905
BRITANNIA 4760.45(4761.85)78353
CADILAHC 418.6(424.55)644539
CANBK 364.05(373.85)1612738
CAPF 682.1(695.55)442771
CARERATING 1368.15(1365.5)7375
CASTEXTECH 5.2(5.3)414482
CASTROLIND 392.55(393.25)944118
CCL 311.95(313.25)39333
CEATLTD 1705.3(1720.05)317520
CENTRALBK 77.6(77.8)186688
CENTURYPLY 307.45(305.55)189025
CENTURYTEX 1265.6(1293.25)370319
CERA 3675.05(3716.8)6071
CESC 977.45(989.75)465683
CHAMBLFERT 145(143.4)331524
CHENNPETRO 404.3(412.85)431069
CHOLAFIN 1280.05(1305.55)244348
CIPLA 596.45(596.45)919271
CLNINDIA 559.45(568.45)14554
COALINDIA 265.1(265.25)1779062
COLPAL 1040.1(1032.65)482943
CONCOR 1299.7(1290.05)307307
COROMANDEL 501.85(505.7)108249
CORPBANK 41.95(42.2)113910
COX&KINGS 249.7(250.8)446323
CRISIL 1767.55(1803.65)43376
CUB 178.85(179.8)564336
CUMMINSIND 859.4(869.85)296453
CYIENT 585.5(581.45)105283
DABUR 342.55(344.05)1088413
DALMIABHA 3034.75(3057.9)66305
DBCORP 355.85(352.35)37614
DBREALTY 36(36)178579
DCBBANK 183.2(185.1)786408
DCMSHRIRAM 565.15(564.7)132853
DEEPAKFERT 379.05(380.55)111207
DELTACORP 244.7(244.1)1813724
DEN 105.95(105.35)3185351
DENABANK 24.35(24.4)939558
DHANUKA 693(690.15)11327
DHFL 586(596.65)1626874
DISHTV 81.8(80.55)14183286
DIVISLAB 1020(1023.65)376314
DLF 231.35(230.3)8849217
DREDGECORP 626.65(637.65)156046
DRREDDY 2200.2(2209.35)260730
DYNAMATECH 2017(2027.3)208
ECLERX 1379.2(1366.2)12698
EDELWEISS 281.1(281.55)2372054
EICHERMOT 28157.8(28928.8)48820
EIDPARRY 354.55(355.55)208940
EIHOTEL 145.4(145.5)70305
ELECTCAST 31.9(33)333887
ELGIEQUIP 261.6(262.45)34407
EMAMILTD 1271.7(1283.15)23792
ENGINERSIN 181.2(183.85)1176468
EROSMEDIA 205.2(206.6)378747
ESCORTS 648.1(662.35)1170625
ESSDEE 54(51.45)90190
ESSELPACK 278.95(278.5)17843
EVEREADY 433.1(435.35)151839
EXIDEIND 202.45(202.55)1591663
FCONSUMER 58.35(57.8)3333938
FDC 213.55(211.8)41311
FEDERALBNK 107.95(108.05)7374578
FINCABLES 660.25(668.6)51927
FINPIPE 633.5(636.75)15935
FLFL 337.3(341.55)29959
FORTIS 144.75(150)4817211
FSL 39.5(40.45)2896898
GAIL 456.05(462.15)2193233
GATI 130.9(131.6)1147784
GDL 242.1(245.6)104268
GEPIL 687.5(687.15)17545
GESHIP 391.85(397.85)209525
GET&D 405.55(408.2)39465
GILLETTE 6629.9(6696.8)4076
GLAXO 2448.4(2483.55)12776
GLENMARK 535.9(544.75)514895
GLOBOFFS 34.6(34.6)19689
GMDCLTD 158.6(161)147806
GMRINFRA 16.8(17



నేను చనిపోయేలోపు దేశానికి ఏం చేయగలను, ఎంత చేయగలను, అసలు ఏమైనా చేయగలనా? ఏదైనా చేయగలిగితేనే సంతృప్తి. అది నేను ఒక్కడిని చేయగలనా? నాకు నేను పరీక్ష పెట్టుకున్నాను. అనుకున్న భావజాలానికి కట్టుబడి ఉండగలనా అని పదేళ్లు పరీక్షించుకున్నాను. నేనూ అందరిలాగానే పుట్టాను. అది నాకూ తెలుసు. అది అర్థమైన తర్వాత... నా గొప్పతనమేదీ లేదని అర్థమైంది. నిజంగా రాజకీయ వ్యవస్థ బాగుండి ఉంటే సినిమాలు వదిలి వచ్చేవాడిని కాదు. ఎదగడం, నీడనివ్వడం, పండు ఇవ్వడం, రాలిపోవడం... చెట్టు ధర్మం ఇదే. దానికంటే నేను ఏం గొప్ప? నాలో అహంకారం లేకుండా చూసుకున్నాను. 'నేను' అనే పదం తీసేశాను. సమస్యలు వచ్చినప్పుడే వాటిని ఎదుర్కొనే తెగింపుకోసం 'నేను' అనే పదం వాడతాను.

నాలో నేను...


వైసీపీ అంటే భయం!



ఉత్తరాంధ్ర జిల్లాల జనసేన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పవన్ కల్యాణ్

- అప్పుడు టీడీపీ, బీజేపీయే కనిపించాయి
- జనసేన లక్ష్యం అధికారం కాదు... మార్పు
- విశాఖ సమావేశంలో పవన్ ఉద్ఘాటన
- ఉత్తరాంధ్ర కార్యకర్తలతో భేటీ

విశాఖపట్నం, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): "సంపదను దోచుకునే వ్యక్తి... లంచాలు తీసుకునే వ్యక్తి ముఖ్యమంత్రి అయితే... మొత్తం సమాజం అలా మారే ప్రమాదముంది. నాకు అదే భయం వేసింది. అందుకే... నాడు వైసీపీని సమర్థించలేదు" అని జనసేన అధిపతి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. బుధవారం విశాఖపట్నంలో ఉత్తరాంధ్రకు చెందిన జనసేన కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. 2014 ఎన్నికల్లో బీజేపీ, టీడీపీలకు ఎందుకు మద్దతు పలికానో వివరించారు. "వైసీపీ నాయకులు కనిపించినప్పుడు నన్ను అడుగుతుంటారు. నా వల్లే వైసీపీ ఓడిపోయిందని చెబుతుంటారు. చంద్రబాబుకు ఎందుకు సపోర్ట్ చేశారు, ఆయన గురించి మీకు తెలియదా అంటుంటారు. నా తండ్రి సీఎం అయితే, నేనూ సీఎం అవుతానంటే నాకు అసహ్యం. అది ఎలా కుదురుతుంది? ఇదేమైనా రాజరికమా? రాజకీయ నాయకుల పిల్లలూ పదవులు చేపట్టవచ్చు. కానీ... వారి సామర్థ్యం ఏమిటో నిరూపించుకోవాలి. అంతే కానీ... ఇలా తండ్రి చనిపోగానే అలా నేను సీఎం అవుతానంటే బాధ కలుగుతుంది. ఇది తప్పు" అని తెలిపాను.



నామీద నాకు కోపం!

నేను చిన్నతనంలో ఉండగా కొంత మంది మా అక్కను ఏడిపిస్తుంటే ఏమీ చేయలేకపోయాను. నేను చిన్న పిల్లవాడిని. మరి... మిగిలిన వారు ఎందుకు స్పందించలేదు? అనే సందేహం వచ్చింది. భగత్ సింగ్ పుట్టిన సమాజాన్ని రాజకీయ వ్యవస్థ మార్చేసింది. భయంతో వెన్నెముక వంగిపోయిన వారిని సృష్టించింది. మరి... నాకు ధైర్యం ఉందా అని ప్రశ్నించుకున్నాను. అప్పుడు మార్షల్ ఆర్ట్స్‌కు వెళ్లాను. మార్పు అనేది ఒక్కసారిగా రాదు. విప్లవం రాత్రికి రాత్రి రాదు. ముందు, ఒక భావజాలాన్ని తీసుకురావాలి. మార్పు దిశగా అడుగు వేయాలి. పీఆర్పీలాగా జనసేన కాకూడదనే ఇంత టైమ్ తీసుకున్నాను. ఎన్ని వేల కోట్లు ఉంటే తృప్తి కలుగుతుందని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. "ఐదు పదివేల రూపాయలతో బతికే వాళ్లున్నారు. వేల కోట్లు ఏం చేసుకుంటారు? ఎందుకీ దురాశ? నాయకుడికి కేరెక్టర్ చాలా ముఖ్యం. అది సమాజంపై ప్రభావం చూపుతుంది. సంపదను దోచుకున్న వ్యక్తి, లంచాలు తీసుకునే వ్యక్తి సీఎం అయితే మొత్తం సమాజం అలాగే తయారయ్యే ప్రమాదముంది. అందుకే, వైసీపీని సమర్థించలేదు. జగన్‌పై నాకు ప్రత్యేకంగా ఎలాంటి వ్యతిరేకత లేదు" అని పవన్ వివరించారు. జనసేన కార్యక్రమాల గురించి వివరిస్తుండగా... 'పాదయాత్ర' చేయాలని కార్యకర్తలు గట్టిగా అరిచారు. దీంతో... "పాదయాత్రలు చేస్తే సీఎం అవుతారా? నాకు ముఖ్యమంత్రి కావాలని లేదు" అని అన్నారు. జగన్ ఎన్ని పాదయాత్రలైనా చేయవచ్చునని... కానీ, ఓట్లకోసమే కాకుండా జనం కోసం పని చేయాలని సూచించారు. సీఎం అయితేనే సమస్యలు పరిష్కరిస్తాననడం సరైన విధానం కాదన్నారు.

ఎవ్వరినీ తక్కువ చేయను...

అన్ని పార్టీలను, అన్ని పార్టీల అనుభవాన్నీ గౌరవిస్తానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. "వైఎస్ మంచి పనులు చేశారు. ఐఏఎస్ అధికారులు కేసుల్లో ఇరుక్కుని అనుభవిస్తున్న కష్టాలూ ఉన్నాయి" అని తెలిపారు. "చంద్రబాబు వాడుకుని వదిలేస్తారని అందరూ చెబుతారు. ఏం... నాకు తెలియదా? ఆయన నన్ను దెబ్బకొడతారట.. నాకు తెలియదా! ఇవన్నీ తెలియకుండానే రాజకీయాల్లోకి వస్తామా. పీఆర్పీ వ్యవస్థాపక సభ్యుడిని నేను. ఆ పార్టీ వాళ్లే దెబ్బకొట్టారు. సొంత మనుషులనుకున్న వారే దెబ్బకొడితే బయటి వారు ఎందుకు కొట్టరు! ఇది యుద్ధం" అని వ్యాఖ్యానించారు. అయినా... టీడీపీ, బీజేపీలతోనే ఎలా జతకడతారని ప్రశ్నించవచ్చునంటూ, దానికి సమాధానం ఇచ్చారు. "ముందు మనం పెరగాలి, బయటికి రావాలి, మొక్కగా ఉంటే పీకేస్తారు. కాలితో నలిపేస్తారు. ఉన్న పార్టీలు టీడీపీ, బీజేపీలే. ఒక స్థాయి, పరిణతి లేకుండా ఈ స్థాయి పనులు చేయలేరు. రాష్ట్ర విభజన సమయంలో బీజేపీ కూడా తప్పు చేసింది. కానీ... ఒకేసారి ఎంతమందితో శత్రుత్వం పెట్టుకుంటాం. నేను ఒక్కడిని. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు తలుపులు మూసేసి రాష్ట్రాన్ని విభజించింది. మీరు చేసేది మంచి పని అయినప్పుడు తలుపులు మూయడం ఎందుకు? గుప్పిటి మూసి ప్రజాస్వామ్యం అనడం ఏమిటి?" అని ప్రశ్నించారు. చిన్న సినిమా తీయడానికి, కుటుంబం నడపడానికి అనుభవం ఉండాలని... ఆ అనుభవం కోసమే పీఆర్పీలో ఎలాంటి పదవులు తీసుకోలేదని పవన్ పేర్కొన్నారు. ఈసారి ఏమీ ఆశించకుండా ప్రచారం చేస్తే ఏమొస్తుందనే టీడీపీ, బీజేపీలకు మద్దతు పలికానని తెలిపారు. చంద్రబాబును ఉద్దేశించి మాట్లాడుతూ... 'ఆయన తప్పులు ఆయనకు ఉన్నాయి. కానీ, ఆ సమయానికి ఆయన రాష్ట్రానికి అవసరమైన వ్యక్తి. అందుకే టీడీపీకి మద్దతు పలికాను. మోదీ ప్రధాని అయితే సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళితే అర్థమవుతుందనే అండగా ఉన్నాను" అని పవన్ వివరించారు. కోట్లమందిని ప్రభావితం చేయగలగాలంటే శక్తి, సామర్థ్యం ఉండాలన్నారు. అప్పుడున్న పరిస్థితుల్లో తనకు వారే (మోదీ, చంద్రబాబు) కనిపించారన్నారు. వ్యవస్థలో మార్పు కోసం, జవాబుదారీ తనం ఉన్న రాజకీయం కోసం జనసేన కృషి చేస్తుందన్నారు. "నాయకుడిగా నేను నిలబడగలనా, నేను అనుకుంటున్న విలువలను పాటించగలనా అని మూడున్నరేళ్లు నన్ను నేను పరీక్షించుకున్నాను. నన్ను గుడ్డిగా నమ్మొద్దు. నేను చెప్పే మాటలను విశ్లేషించండి. తప్పు చేస్తే నిలదీయండి. నేను తప్పు చేసినా వదిలిపెట్టవద్దు" అని జనసేన కార్యకర్తలకు సూచించారు.

లక్ష్యం అధికారం కాదు!

పరిపక్వత ఉన్నవాళ్లు రాజకీయాల్లోకి రావాలని నేను కసరత్తు చేశాను. మీరందరూ వచ్చారు. మన లక్ష్యం అధికారం కాదు. రాజకీయ వ్యవస్థలో సమూల మార్పు సాధించడమే. అందుకే టైమ్ తీసుకున్నాను. వందమందిని ఇస్తే సమాజాన్ని మార్చివేస్తానని స్వామీ వివేకానంద అన్నారు. మీరు... 15వేల మంది వచ్చారు.

లోకేశ్ సామర్థ్యం...



జగన్ గురించి పవన్ కల్యాణ్ మాట్లాడుతుండగా... కార్యకర్తలు లోకేశ్‌కు మంత్రి పదవి ఇవ్వడంపై స్పందించాలని కోరారు. "లోకేశ్‌కు అది వాళ్ల నాన్న ఇచ్చిన స్టేటస్. సీఎం తలచుకుంటే పదవులకు కొదవా అని... వాళ్ల అబ్బాయికి మంత్రి పదవి ఇచ్చుకున్నారు. బహుశా... లోకేశ్‌లో ఉన్న సామర్థ్యం చంద్రబాబు చూశారేమో... నాకైతే తెలియదు" అని వ్యాఖ్యానించారు.

మనస్సాక్షికి బదులిచ్చేందుకే...

నిజమైన రాజకీయాలు రావాలని 2003లో మా అమ్మకు, నాన్నకు చెప్పాను. ఈ విషయం అన్నయ్య చిరంజీవికి కూడా తెలియదు. అన్నయ్యకు అప్పటికి రాజకీయాలంటే తెలియదు. నీకెందుకురా ఇవన్నీ అని అమ్మానాన్న అన్నారు. నాలోపల చెప్పలేని బాధ, ఆవేదన. సినిమాలు హిట్ అవుతున్నా లోపల ఆనందం లేదు. రాజకీయాల్లోకి వచ్చింది ఏదో సాధించడానికి కాదు. ఎవరో వచ్చి, మెచ్చి మేకతోలు కప్పుతారనో, లండన్‌కు పిలిచి మెమెంటో ఇస్తారని నేను రాలేదు. నా మనఃస్సాక్షికి సమాధానం చెప్పుకునేందుకు వచ్చాను.

మరో పార్టీ ఎందుకు?


భారతదేశమనే దేహానికి ఒక రక్తనాళం సరిపోదు. ఒక దేశానికి ఒక నది సరిపోదని మహాకవి శేషేంద్ర అన్నారు. ఈ దేశానికి ఒకటి లేదా రెండు రాజకీయ పార్టీలు సరిపోవు. ఎంతో వైవిధ్యం, భాషలు, తెగలు, ప్రాంతాలు, ఆలోచనా విధానాలను అర్థం చేసుకోవాలి. అర్థం చేసుకోవడానికి సమయం పడుతుంది. నేను క్లాస్ పుస్తకాలు చదవలేదు. నా ప్రశ్నలకు పాఠ్య పుస్తకాల్లో, టీచర్ల వద్ద జవాబుల్లేవు. ప్రశ్నించే మన స్తత్వం ఉండాలి. పక్షిలాగా మనం ఎందుకు ఎగరలేమని ప్రశ్నించుకుని.. రెక్కలు కట్టుకుని, కొండపై నుంచి దూకి కిందపడి చనిపోయిన మహానుభావులున్నారు. నాడు వాళ్లే ఆ ప్రశ్న వేయకపోతే... ఇప్పుడు ఇన్ని టన్నుల బరువున్న విమానం గాలిలో ఎగిరేది కాదు.

మార్పు కోసం మోకరిల్లుతాను!

నేను భిక్షగాడిని. ఆకలేస్తుందని అడుగుతాను. గుడి మెట్ల ముందు కూర్చున్నా... తల్లీ నాకు మార్పు కావాలని అడుగుతాను. ఆ దేవ దేవుడు మీ అందరి రూపంలో ఇలాంటి శక్తి ఇచ్చాడు. మార్పు సాధ్యమే. సంకల్ప బలం కావాలి అంతే. మీరే నా సంకల్పం బలం. నాకు కావాల్సింది సినిమాలు చూసి జైకొట్టే వాళ్లు కాదు. ఆలోచనా శక్తి ఉన్న బలమైన సైనికులు కావాలి. అవసరమైతే... చొక్కా మడిచి యుద్ధ క్షేత్రంలో దిగగలిగే సత్తా ఉండాలి.

పీఆర్పీ నేర్పిన పాఠం!

పార్టీకోసం నిలబడే వారిలో చిత్తశుద్ధి చాలా ముఖ్యం! ప్రజారాజ్యం పార్టీతో ఆ విషయం నాకు అర్థమైంది. చిరంజీవిలాంటి పెద్ద వ్యక్తిని కూడా... కొందరు హ్రస్వదృష్టితో, చిన్నపాటి లబ్ధి కోసం బలిపెట్టారు. పీఆర్పీ ఓటమి నాకు చాలా బాధ కలిగించింది. సీట్లు, అధికారం రాలేదనే బాధ కాదు! సరికొత్త రాజకీయం సృష్టించలేకపోయామనే బాధ. పీఆర్పీని దెబ్బ తీసిన వాళ్లందరూ... ప్రతి ఒక్కడూ నాకు తెలుసు. ఎవ్వరినీ మరిచిపోలేదు. గుండెల్లో, కడుపులో పెట్టుకుని ఉన్నాను. వాళ్లను కొడితే సరిపోదు. తిడితే సరిపోదు. చేసి చూపిస్తే అర్థమవుతుంది! చెప్పుతో కొట్టినట్లు అర్థమవుతుంది వాళ్లకు! చిరంజీవికి ద్రోహం చేసిన వారందరికీ జనసేన చెప్పుతో కొట్టినట్లు చెబుతుంది. ఒక మంచి చేయాలనుకున్న మెగాస్టార్‌ను కూడా చిన్న చిన్న కీటకాలు ఎలా తినేస్తాయో... అలా చేశారు. వాళ్లు చిరంజీవికి చేసిన ద్రోహం కంటే, కొత్త మార్పు రాకుండా చేసిన ద్రోహాన్ని ఎప్పటికీ క్షమించను.



నాది ప్రజాపక్షం!

వారి కోసం ప్రాణాలైనా ఇస్తా



వెంకటేష్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పవన్

మోదీ, చంద్రబాబు..ఎవ్వరికీ మద్దతు ఇవ్వడం లేదు

హరిబాబు, గంగరాజు, అవంతి శ్రీనివాసరావు అశోక్ గజపతికి జనం సమస్యలు పట్టడం లేదు

వారికి జనం సత్తా ఏమిటో చూపిస్తా

విశాఖపట్నం, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): 'నాది ప్రజాపక్షం. జనం కోసం అవసరమైతే జైలుకు వెళతా. లారీ దెబ్బలు తింటా. చివరకు ప్రాణాలైనా అర్పిస్తా' అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆవేశంగా ప్రకటించారు. సొంత కుటుంబాన్నే వదిలేసి వచ్చానని, తనది ప్రజా కుటుంబమని, ప్రజలే తన కుటుంబ సభ్యులని.. స్నేహితులని స్పష్టం చేశారు. డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డీసీఐ) ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఆ సంస్థ ఉద్యోగులు, కార్మిక సంఘాలు విశాఖ నగరంలో బుధవారం చేపట్టిన నిరవధిక సమ్మెలో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాసమస్యలను పట్టించుకోని నాయకులకు ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు. నియోజకవర్గాలను గాలికి వదిలేసి బుగ్గ కార్లలో తిరుగుతున్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలను 2019 ఎన్నికల వరకు గుర్తుంచుకుంటామన్నారు. గత ఎన్నికల్లో ఇదే విశాఖకు ఎన్నికల ప్రచారానికి వచ్చి మోదీ, చంద్రబాబు, హరిబాబు, అవంతి శ్రీనివాస్‌కు ఓట్లు వేయాలని కోరానని గుర్తు చేశారు. దేశానికి బలమైన నాయకత్వం అవసరమని భావించి, ఆ రోజున వారికి మద్దతు పలికానని తెలిపారు. ఇప్పుడు వారంతా బాధ్యతల నుంచి తప్పించుకుని తిరుగుతున్నారని, అది భావ్యం కాదన్నారు. చంద్రబాబు, మోదీ.. ఎవ్వరికీ తాను మద్దతు పలకడం లేదన్నారు. తనది ప్రజాపార్టీ అని, కులమతాలకు అతీతంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. ప్రజలకు అండగా ఉండేదే నిజమైన పార్టీ అని, ఏ పార్టీకీ తాను మద్దతు ఇవ్వనని స్పష్టం చేశారు. ఏ సమస్య అయినా చెప్పుకుంటే అది తమ చేతుల్లో లేదని, హైకమాండ్ చూసుకుంటుందని, పార్టీ అధ్యక్షులు నిర్ణయం తీసుకుంటారని కొందరు నేతలు చెబుతుండడంపై పవన్ మండిపడ్డారు. ప్రజల తరపున మాట్లాడలేని అలాంటి నాయకులకు ఓట్లు ఎందుకు వేయాలని ప్రశ్నించారు. తాను ఏ రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వడం లేదని స్పష్టం చేశారు. తనను ప్రమోట్ చేయమని ఏనాడూ ఎవరినీ అడగలేదని, అలా చేస్తే నైతికబలం కోల్పోతామనేది తన భావన అన్నారు. 'ఇంతకంటే నిజాయితీగా బతకడం నాకు చేతకాదు. కోడిగుడ్డుపై ఈకలు పీకాలనుకుంటే నాకు అభ్యంతరం లేదు. నాకు భయం లేదు. ధైర్యం మాత్రమే ఉంది' అని పవన్ స్పష్టం చేశారు.

నేడు పోలవరానికి పవన్

జనసేన అధినేత పవన్‌కల్యాణ్ గురువారం ఉదయం పోలవరం ప్రాజెక్టును సందర్శించనున్నారు. ప్రాజెక్టు పనులపై ఇప్పటికే రాజకీయ పక్షాలు తలోమాట మాట్లాడుతున్న నేపథ్యంలో... పవన్ ప్రాజెక్టు పనులను సందర్శించేందుకు రానుండడంతో ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. ఆయన రెండు గంటలపాటు ప్రాజెక్టు వద్ద ఉండనున్నారు.

పోటీ చేయగల సత్తా ఆనాడే ఉంది

తనకు 2014లోనే విశాఖ ఎంపీగానో, అనకాపల్లి ఎంపీగానో పోటీ చేసే సత్తా ఉన్నా ఆ పని చేయలేదని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఎంతో మంది పెద్దలు రాష్ట్రం కోసం పనిచేస్తున్నారని, ఫలితం వస్తుందని ఆశించానన్నారు. అధికారం అంటే బాధ్యత అని, ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేయాలంటే.. జ్ఞానం, అనుభవం చాలా అవసరమన్నారు. "మీరంతా 'సీఎం' అని సంబోధిస్తున్నారు. అది మీకు సరదాగా ఉన్నా ఆ మాటలకు నాలో ఎటువంటి భావాలు కలగడం లేదు." అని అభిమానులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

ఆ ఎంపీలు ఎలా తిరుగుతున్నారు?

రాష్ట్రంలో ఎంపీలు గోకరాజు గంగరాజు, హరిబాబు, అవంతి శ్రీనివాస్, అశోక్‌గజపతిరాజుకు ప్రజల సమస్యలు పట్టడం లేదని ఆరోపించారు. వారికి తాను పిడికెడు మట్టితో సమానమని, ఆ మట్టి ఏమి చేయగలదో చూపిస్తానని శపథం చేశారు. జనం సత్తా ఏమిటో త్వరలోనే చూపిస్తామని ప్రకటించారు. కొందరు మంత్రులు, ఎంపీలు వేల కోట్ల రూపాయలు బ్యాంకులకు ఎగవేసి నిస్సిగ్గుగా.. దర్జాగా తిరుగుతున్నారని, వారిని వదిలేసి పంట రుణం తీసుకొని కట్టడం లేదని పేద రైతులను వేధించడం ఏ విధంగా సమంజసమని పవన్ ప్రశ్నించారు. నేటి నేతల చర్మం ఏనుగు చర్మంలా తయారైందని, అలాంటి వారికి ప్రజలు అంకుశమనే ఓటుతోనే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఎవరినీ వెనకేసుకొచ్చే అవసరం తనకు లేదని, రక్త సంబంధీకులైనా బయటి వారైనా ఒకలాగే వ్యవహరిస్తానన్నారు. 2019లో ఎన్నికలు వస్తున్నాయని, నేతలంతా ఓట్ల కోసం అంతా రోడ్లపైకి వస్తారని, తప్పకుండా వారిని నిలదీస్తామని ప్రకటించారు. రాజకీయ జవాబుదారీతనం కోసమే 'చలోరే...చలోరే చల్' కార్యక్రమం చేపట్టామన్నారు. భారతదేశానికి బలమైన నాయకులు కావాలన్న ఉద్దేశంతోనే తాను మోదీని ఇప్పటి వరకు ప్రశ్నించలేదని, ఆయన తీసుకున్న నిర్ణయాల్లో జీఎస్టీ, పెద్దనోట్ల రద్దు తనకు బాధ కలిగించాయన్నారు. ఆయన అంటే వ్యక్తిగతంగా తనకు ఎంతో అభిమానం ఉందన్నారు.

మరో పాట్టీ ఎందుకు?

భారతదేశమనే దేహానికి ఒక రక్తనాళం సరిపోదు. ఒక దేశానికి ఒక నది సరిపోదని మహాకవి శేషేంద్ర అన్నారు. ఈ దేశానికి ఒకటి లేదా రెండు రాజకీయ పార్టీలు సరిపోవు. ఎంతో వైవిధ్యం, భాషలు, తెగలు, ప్రాంతాలు, ఆలోచనా విధానాలను అర్థం చేసుకోవాలి. అర్థం చేసుకోవడానికి సమయం పడుతుంది. నేను క్లాస్ పుస్తకాలు చదవలేదు. నా ప్రశ్నలకు పాఠ్య పుస్తకాల్లో, టీచర్ల వద్ద జవాబుల్లేవు. ప్రశ్నించే మన స్తత్వం ఉండాలి. పక్షిలాగా మనం ఎందుకు ఎగరలేమని ప్రశ్నించుకుని.. రెక్కలు కట్టుకుని, కొండపై నుంచి దూకి కిందపడి చనిపోయిన మహానుభావులున్నారు. నాడు వాళ్లే ఆ ప్రశ్న వేయకపోతే... ఇప్పుడు ఇన్ని టన్నుల బరువున్న విమానం గాలిలో ఎగిరేది కాదు.

మార్పు కోసం మోకరిల్లుతాను!

నేను భిక్షగాడిని. ఆకలేస్తుందని అడుగుతాను. గుడి మెట్ల ముందు కూర్చున్నా... తల్లీ నాకు మార్పు కావాలని అడుగుతాను. ఆ దేవ దేవుడు మీ అందరి రూపంలో ఇలాంటి శక్తి ఇచ్చాడు. మార్పు సాధ్యమే. సంకల్ప బలం కావాలి అంతే. మీరే నా సంకల్పం బలం. నాకు కావాల్సింది సినిమాలు చూసి జైకొట్టే వాళ్లు కాదు. ఆలోచనా శక్తి ఉన్న బలమైన సైనికులు కావాలి. అవసరమైతే... చొక్కా మడిచి యుద్ధ క్షేత్రంలో దిగగలిగే సత్తా ఉండాలి.

పీఆర్పీ నేర్పిన పాఠం!

పార్టీకోసం నిలబడే వారిలో చిత్తశుద్ధి చాలా ముఖ్యం! ప్రజారాజ్యం పార్టీతో ఆ విషయం నాకు అర్థమైంది. చిరంజీవిలాంటి పెద్ద వ్యక్తిని కూడా... కొందరు హ్రస్వదృష్టితో, చిన్నపాటి లబ్ధి కోసం బలిపెట్టారు. పీఆర్పీ ఓటమి నాకు చాలా బాధ కలిగించింది. సీట్లు, అధికారం రాలేదనే బాధ కాదు! సరికొత్త రాజకీయం సృష్టించలేకపోయామనే బాధ. పీఆర్పీని దెబ్బ తీసిన వాళ్లందరూ... ప్రతి ఒక్కడూ నాకు తెలుసు. ఎవ్వరినీ మరిచిపోలేదు. గుండెల్లో, కడుపులో పెట్టుకుని ఉన్నాను. వాళ్లను కొడితే సరిపోదు. తిడితే సరిపోదు. చేసి చూపిస్తే అర్థమవుతుంది! చెప్పుతో కొట్టినట్లు అర్థమవుతుంది వాళ్లకు! చిరంజీవికి ద్రోహం చేసిన వారందరికీ జనసేన చెప్పుతో కొట్టినట్లు చెబుతుంది. ఒక మంచి చేయాలనుకున్న మెగాస్టార్‌ను కూడా చిన్న చిన్న కీటకాలు ఎలా తినేస్తాయో... అలా చేశారు. వాళ్లు చిరంజీవికి చేసిన ద్రోహం కంటే, కొత్త మార్పు రాకుండా చేసిన ద్రోహాన్ని ఎప్పటికీ క్షమించను.

దోచుకున్న వారికే...

పోలవరంలో అవినీతి జరిగిందని తెలుసు. ఆంధ్రావాళ్లు దోచుకున్నారని చెప్పి... ఇప్పుడు అదే ఆంధ్రా కాంట్రాక్టర్లకు తెలంగాణలో పనులు ఇస్తున్నారు.

ఇది ఊహించగలమా?

1969-70లో తెలంగాణ కోసం పోరాడారు. 1972లో ప్రత్యేకాంధ్ర కోసం పోరాటం జరిగింది. కానీ... అంతా కలిసి ఉండాలని నాడు పెద్దలు కోరుకున్నారు. ఇప్పుడు... బాసర ఐఐఐటీలో చదివే ఆంధ్రా విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు ఇవ్వకుండా ఆపేశారు. ఇలా ఊహించగలమా?

జాతీయ దృక్పథం ఏదీ?

ఇప్పుడు ఒక్కో పార్టీ ఒక కులానికి ప్రతీక అయిపోయింది. బీజేపీ హిందూ పార్టీ అయిపోయింది. ఇలా కాకుండా... ఒక జాతీయ దృక్పథం ఉన్న పార్టీలు ఎందుకు ఉండవు?

డీసీఐ ప్రైవేటీకరణ ఆపాల్సిందే!

- ప్రధాని మోదీకి లేఖ పంపుతున్నా
- లేఖపై స్పందిస్తే సరే.. లేకుంటే

విశాఖ నుంచే బీజేపీ ఓటమి ప్రారంభం : పవన్ కల్యాణ్

విశాఖపట్నం, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ సంస్థ డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(డీసీఐ) ప్రైవేటీకరణను ఆపాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు. డీసీఐ ప్రైవేటీకరణపై కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యోగులు, కార్మిక సంఘాలు విశాఖ నగరంలోని సీహార్స్ జంక్షన్ వద్ద బుధవారం చేపట్టిన నిరవధిక సమ్మెలో పవన్ కల్యాణ్ పాల్గొని, మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'ఇప్పటివరకు ప్రధాని నరేంద్ర మోదీని నేను ఏమీ అడగలేదు. తొలిసారిగా ఆయనకు లేఖ రాస్తున్నా. డీసీఐని ప్రైవేటీకరించవద్దని కోరుతున్నా. ప్రధాని స్పందించి ప్రైవేటీకరణ ఆపితే సరే. లేదంటే.. విశాఖపట్నం నుంచే బీజేపీ ఓటమి ప్రారంభమవుతుంది.' అని పవన్ వ్యాఖ్యానించారు. డీసీఐ ఏర్పాటైనప్పటి నుంచి లాభాల్లో నడుస్తోందని, దానిని ప్రైవేటీకరణ చేయాల్సిన అవసరం ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. డీసీఐని చంపేసి ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇతర సంస్థల నుంచి రూ.800 కోట్ల బకాయిలు రాబట్టలేకపోయారనే వంకతో డీసీఐని ప్రైవేటీకరించేందుకు ప్రయత్నించడం అన్యాయమని అన్నారు. డీసీఐకి ఉద్యోగుల వల్ల ఎటువంటి నష్టం రాలేదని, ఏదైనా ఉంటే అది ప్రభుత్వ నిర్ణయాల వల్లేనని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా త్వరగా అభివృద్ధి సాధ్యమవుతుందనే భావనతో స్టీల్‌ప్లాంటు, డీసీఐ, బీహెచ్‌పీవీ వంటి సంస్థలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కాలక్రమేణా ప్రభుత్వ ధోరణి మారిందని, నష్టాలు వస్తున్నాయని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నాయని పేర్కొంటూ కొన్ని సంస్థలను మూసివేస్తున్నారని ఆరోపించారు. డీసీఐపై వైసీపీ అధినేత జగన్ స్పందిస్తే ఆయనతో కలిసి పనిచేయడానికి ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. డీసీఐ ఉద్యోగులకు సాటి మనిషిగా నైతిక మద్దతు ఇవ్వడానికే వచ్చానన్నారు. బాధ్యతను పంచుకోవడం తన ధర్మమని తెలిపారు.

నాయకులు స్పందించకపోవడం దారుణం

తొమ్మిది రోజులుగా డీసీఐ ఉద్యోగులు ఆందోళన చేస్తుంటే స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎవరూ ఇంతవరకు పట్టించుకోకపోవడం దారుణమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వెంకటేష్ అనే ఉద్యోగి ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఆత్మహత్య చేసుకున్నాడని, కనీసం ఆయన కుటుంబాన్ని పరామర్శించే తీరిక నాయకులకు లేకుండా పోయిందా? అని ఆవేదన వ్యక్తం చేశారు. 'నేను ఇప్పటివరకు ఏ నాయకుడిని ఏమీ అడగలేదు. ఒక్క ఫొటో దిగలేదు. ఒక్క పరిశ్రమకు అనుమతి కోరలేదు. బదిలీలు చేయాలని అడగలేదు. ఇప్పుడు వారిని ఒక్కటే ఒక్కటి అడుగుతున్నా. డీసీఐ ప్రైవేటీకరణ ఆపాలని వారిని కోరుతున్నా.' అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. డీసీఐ ప్రైవేటీకరణ ఆపకపోతే రేపు స్టీల్‌ప్లాంటును కూడా అమ్మేస్తారని పవన్ ఆరోపించారు.



వెంకటేష్ కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న పవన్‌కల్యాణ్



ఫ్రాన్స్, జర్మనీ, ఆస్ట్రియా, ఫిన్‌లాండ్, ఇటలీ, బెల్జియం, నార్వే దేశాలు తక్కువ ఫీజులతోఉన్నతవిద్యను అందిస్తున్నాయి. మరోవైపు అమెరికాలో ఇటీవలి కాలంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఐరోపా దేశాల్లో ఉన్నతవిద్యకు డిమాండ్‌నుయరి తంపె చుత్మన్నాం్మ. మంచి అకడమిక్ రికార్డు ఉన్న విద్యార్థులు, లక్షల్లో ట్యూషన్ ఫీజులు చెల్లించలేనివారు ఐరోపా దేశాల్లో చదవడానికి ప్రాధాన్యం ఇవ్వొచ్చు.

స్టడీ అబ్రాడ్

విదేశీ విద్యకు చలో ఐరోపా

విదేశాల్లో చదవడం చాలా మంది విద్యార్థుల కల. లక్షలతో కూడిన వ్యవహారం కావడంతో చాలామంది విద్యార్థులు ప్రయత్నం దశలోనే వెనుకంజ వేస్తున్నారు. కానీ ఎలాంటి ఫీజులు లేకుండా లేదా నామమాత్ర ఫీజులతో ఐరోపాలోని అనేక యూనివర్సిటీలు నాణ్యమైన ఉన్నత విద్యను అందిస్తున్నాయి. ఐరోపాలో అధిక శాతం యూనివర్సిటీలు ప్రభుత్వం ఆధర్వ్యంలో కొనసాగుతుంటాయి. వాటికి నిధులు కూడా పుష్కలంగా ఉంటాయి. ఐరోపాలోని ముఖ్యమైన దేశాల్లో విద్యావిధానం ప్రత్యేకతలు, ప్రవేశ వివరాలు తెలుసుకుందాం.



అగ్రశ్రేణి యూనివర్సిటీల్లో కోర్సు ప్రారంభానికి చాలా ముందుగా దరఖాస్తు ప్రక్రియ ముగుస్తుంది. టెక్నికల్, సైన్స్ స్ట్రీమ్‌ల విద్యార్థులు త్వరగా దరఖాస్తు చేసుకుంటే అడ్మిషన్ లభించే అవకాశాలు మెరుగ్గా ఉంటాయి. డిసెంబరులోగా దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేయడం మంచిది.

చారిత్రకంగా ఐరోపా దేశాలు ప్రపంచానికి ఎంతో మంది మేధావులను అందించాయి. ఐన్‌స్టీన్, అరిస్టాటిల్, మేడమ్ క్యూరీ, న్యూటన్, రుడాల్ఫ్ డీజెల్, కార్ల్ బెంజమిన్ లాంటి మేధావులు, శాస్త్రవేత్తలు ఐరోపా దేశాలకు చెందినవారే. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, ప్యారిస్, ఫ్రీబర్గ్, ఒస్లో, తదితర యూనివర్సిటీలు ఐరోపా దేశాలకు చెందినవే. పరిశోధనలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చే విద్యాసంస్థలు ఐరోపాలో చాలా ఉన్నాయి. అంతర్జాతీయ ర్యాంకింగ్‌లలో అనేక యూనివర్సిటీలు ఉన్నత స్థానాల్లో ఉం టుంటాయి. అందుకే అక్కడి పరిశోధకులు, శాస్త్రవేత్తలకు తరచుగా నోబెల్ బహుమతులు వస్తుంటాయి.

స్కోర్లు తప్పనిసరి కాదు

జర్మనీని మినహాయిస్తే ఫ్రాన్స్, ఇటలీ, బెల్జియం తదితర దేశాల్లో చదవడానికి ఐఈఎల్‌టిఎస్, టోఫెల్, జీఆర్ఈ స్కోర్లు తప్పనిసరేమీ కాదు. చాలా బిజినెస్ స్కూళ్లలో ప్రవేశానికి జీమ్యాట్ స్కోరు కూడా అవసరం లేదు. కానీ ఈ స్కోర్లు ఉంటే ప్రవేశాల్లో ప్రాధాన్యం లభిస్తుంది.

వైవిధ్యంతో కూడిన అనేక రకాల కోర్సులు ఐరోపా యూనివర్సిటీల్లో అందుబాటులో ఉన్నాయి. జర్మనీలో మెకానికల్, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఆటోమొబైల్ కోర్సులు, ఫ్రాన్స్‌లో న్యూక్లియర్ ఎనర్జీ, మేనేజ్‌మెంట్, మేథమేటిక్స్, ఫిజిక్స్, ఏరోనాటిక్స్, తదితర కోర్సులకు ప్రాధాన్యం ఉంటుంది.

ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్‌తోపాటు ఆర్ట్స్, హ్యూమానిటీస్, ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చేయవచ్చు. స్పోర్ట్స్, ఆధ్యాత్మికం, ఫిజికల్ ఎడ్యుకేషన్, మీడియా, ఫిల్మ్ టెక్నాలజీ, యానిమేషన్ సంబంధిత కోర్సులకు కూడా ప్రాచుర్యం పెరుగుతోంది.

ఇంగ్లిష్‌లోనే బోధన

చాలామంది విద్యార్థులకు ఐరోపా యూనివర్సిటీల్లో బోధన గురించి అపోహలు ఉంటాయి. ఎక్కువ శాతం యూనివర్సిటీల్లో బోధన ఇంగ్లిష్‌లోనే ఉంటుంది. స్థానిక భాషల్లో కూడా కోర్సులు ఉంటాయి. అయితే విద్యార్థులు దరఖాస్తు చేసుకునే సమయంలో దీనికి సంబంధించిన జాగ్రత్తలు తీసుకోవాలి. పూర్తిగా ఇంగ్లిష్‌లోనే బోధించే కోర్సులను ఎంచుకోవాలి. వీటికి స్థానిక భాష నేర్చుకోవాల్సిన అవసరం ఉండదు. కానీ నేర్చుకుంటే పార్ట్‌టైమ్ ఉద్యోగాలు సాధించడం తేలికవుతుంది. ఇంటర్న్‌షిప్ చేసేటప్పుడు కూడా బాగా ఉపయోగపడుతుంది.

- చదువు పూర్తయ్యాక పరిస్థితి ఏమిటనేది మరో ముఖ్య అంశం. ఇంటర్న్‌షిప్ ద్వారా విద్యార్థులు మంచి అనుభవం సాధించాలి. తద్వారా ఉద్యోగం సాధించడం తేలికవుతుంది. ఇంటర్న్‌షిప్ సమయంలో నెలకు 800 నుంచి 1600 యూరోల వరకు వేతనం లభిస్తుంది. చదువు పూర్తయ్యాక ఆర్నెల్ల నుంచి ఏడాది వరకు వీసాను పొడిగించుకోవచ్చు. కొన్ని దేశాల్లో రెండేళ్లవరకు పొడిగించుకొనే సౌలభ్యం ఉంది. ఐరోపాలోని 27 దేశాల్లో ఎక్కడైనా ఉద్యోగం చేయడానికి ఒకే వీసా ఉపయోగపడుతుంది.

ప్రవేశం పొందాలంటే...

- మంచి అకడమిక్ రికార్డు ఉండాలి. చాలావరకు ఐరోపా యూనివర్సిటీలలు అడ్మిషన్ ప్రక్రియను వేగంగా ముగించేస్తాయి. 2018 ఆగస్టులో ప్రారంభమయ్యే ప్రవేశాలకు దరఖాస్తు ప్రక్రియ నవంబరు, డిసెంబరులో ఉంటుంది. జనవరి 15, 2018 నాటికి దరఖాస్తు ప్రక్రియ పూర్తవ్వాలి. జర్మనీ, ఫ్రాన్స్, స్వీడన్, ఫిన్‌లాండ్, నార్వే దేశాలతో సహా 50 శాతం యూనివర్సిటీలు ఈ షెడ్యూల్‌ను పాటిస్తాయి. ఇతర దేశాల్లోని సంస్థలకు మార్చి - ఏప్రిల్ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ముందుగా దరఖాస్తు చేసుకున్నవారికి కొన్ని సంస్థలు ప్రవేశాల్లో ప్రాధాన్యం ఇస్తాయి. ఇంజనీరింగ్ చివరి సంవత్సరం కోర్సు చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- జర్మనీ, ఫ్రాన్స్, ఆస్ట్రియా, బెల్జియం, ఫిన్‌లాండ్, నార్వే, ఇటలీలోని చాలా యూనివర్సిటీలు ఉచితంగా ఉన్నత విద్యను అందిస్తున్నాయి. పోలెండ్, చెక్ రిపబ్లిక్, హంగేరీ, లిథివేనియాలోని విద్యాసంస్థలు మాత్రం కొద్ది పాటి ఫీజులను వసూలు చేస్తున్నాయి.
- విద్యార్థులు 15 లేదా 16 ఏళ్లు చదివుండాలి. విద్యార్థులకు స్కూల్ లీవింగ్ సర్టిఫికెట్, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్, యూనివర్సిటీ ట్రాన్స్‌స్క్రిప్ట్‌లు, ప్రొవిజనల్, సీఎంఎం, అందుబాటులో ఉంటే ఒరిజినల్ డిగ్రీ, లెటర్ ఆఫ్ రికమండేషన్, టోఫెల్ / ఐఈఎల్‌టీఎస్ / జీఆర్ఈ, లెటర్ ఆఫ్ మోటివేషన్, సీవీ, స్థానిక భాషలో సామర్థ్యం తెలిపే డాక్యుమెంట్లు అవసరం. దరఖాస్తు చేసే యూనివర్సిటీని బట్టి ప్రవేశ నిబంధనల్లో మార్పులు ఉండొచ్చు.



కిరణ్ గల్లా
P2P Overseas

బోలెడన్ని స్కాలర్‌షిప్‌లు

ఐరోపా యూనివర్సిటీల్లో ఇంటర్న్‌షిప్ చేయడం తప్పనిసరి. ఇది విద్యార్థులకు ఉద్యోగాల పరంగా కలిసొచ్చే అంశం. మంచి కంపెనీలో ఇంటర్న్‌షిప్ సాధిస్తే అక్కడే ఉద్యోగం లేదా పీహెచ్‌డీ చేసే అవకాశం లభిస్తుంది. వివిధ రకాల స్కాలర్‌షిప్ ఎలు ఐరోపా దేశాల్లో అందుబాటులో ఉన్నాయి. జర్మనీ (డాడ్ స్కాలర్‌షిప్‌లు, ఇండోజర్మన్ స్కాలర్‌షిప్‌లు), ఫ్రాన్స్ (క్యాంపస్ ఫ్రెంచ్, ఇంటర్నేషనల్ స్కాలర్‌షిప్‌లు), స్వీడన్, ఫిన్‌లాండ్‌లలో ప్రతిభావంతులైన విదేశీ విద్యార్థులకు వివిధ రకాల ఇంటర్నేషనల్ స్కాలర్‌షిప్‌లు లభిస్తాయి. నార్వేలో ఆసియా కోటా కింద స్కాలర్‌షిప్‌లు ఉంటాయి. యూరోపియన్ కమిషన్, వివిధ దేశాల ప్రభుత్వాలు, సొసైటీలు, పరిశ్రమలు, పరిశోధన సంస్థలు విరివిగా స్కాలర్‌షిప్‌లను అందిస్తున్నాయి. అందువల్ల రోజువారీ ఖర్చులకు కూడా ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదు.

ఏ దేశానికైనా ఒకే వీసా

ఐరోపా యూనివర్సిటీల్లో సీటు సాధించిన విద్యార్థులకు షెంజెన్ వీసా లభిస్తుంది. దాదాపు ఐరోపా దేశాలన్నింటికీ ఇది సరిపోతుంది. ఈ వీసా పొందడం కూడా తేలిక. కనీస ఫైనాన్షియల్ డాక్యుమెంటేషన్ ఉంటే సరిపోతుంది. యూనివర్సిటీలను బట్టి వీసా నిబంధనల్లో కొద్ది పాటి మార్పులు ఉండొచ్చు. అడ్మిషన్ సమయంలోనే వీటిని పొందుపరుస్తారు. ఐరోపా వీసా పొందడం కంటే అక్కడి యూనివర్సిటీల్లో ప్రవేశం సాధించడం కష్టతరం. ప్రభుత్వ యూనివర్సిటీల్లో గరిష్ఠంగా 30 వరకు మాత్రమే సీట్లు ఉంటాయి. వీటిలో సాధారణంగా 50 శాతం, అంటే 15 సీట్లు విదేశీ విద్యార్థులకు కేటాయిస్తారు. ఏదైనా స్కాలర్‌షిప్ లేదా ఫెలోషిప్ సాధిస్తే ఫైనాన్షియల్ సెక్యూరిటీ చూపించాల్సిన అవసరం లేదు. లేకపోతే సంబంధిత దేశంలో జీవించడానికి అవసరమైన మొత్తాన్ని డాక్యుమెంటేషన్‌లో చూపించాలి. దీన్ని బ్యాంకుల విద్యారుణం, సేవింగ్స్ అకౌంట్ లేదా స్పాన్సర్‌షిప్ రూపంలో చూపించవచ్చు.

ఇంటర్న్‌షిప్‌లకు అవకాశం

కోర్సులో భాగంగా పరిశ్రమలతో కలిసి పనిచేయడానికి ఐరోపా యూనివర్సిటీలు అధిక ప్రాధాన్యం ఇస్తాయి. విద్యార్థులు తమ సబ్జెక్టుకు సంబంధించిన పరిశ్రమల్లో ఇంటర్న్‌షిప్ చేయడానికి యూనివర్సిటీలు అవకాశం కల్పిస్తాయి. లైవ్ రిసెర్చ్ ప్రాజెక్టుల్లో పని చేసే సౌలభ్యం ఉంటుంది. పాఠ్య ప్రణాళికను అప్‌డేట్ చేస్తుంటాయి. మరో ముఖ్యమైన అంశం... సాంస్కృతిక పరంగా భిన్నత్వం, ప్రోత్సాహకరమైన వాతావరణం ఐరోపా దేశాల్లో ఉంటుంది. కాస్త చొరవతో కొత్త భాషలు నేర్చుకుంటే మంచి ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు. చదువుకుంటూ పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేయడానికి కూడా అనుమతిస్తారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఐరోపా దేశాలకు డిమాండ్ పెంచుతున్న మరో అంశం... అనేక ఇతర దేశాలతో పోల్చుకుంటే ఐరోపా దేశాల్లో నేరశాతం చాలా తక్కువగా ఉండటం.

జాబ్ కార్నర్

ఒఎన్‌జిసి పెట్రో అడిషన్స్

ఒఎన్‌జిసి పెట్రో అడిషన్స్ లిమిటెడ్ (ఒపిఎఎల్)- ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ కేడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 62
- పోస్టులు: బ్యూటేన్- 1 ఆపరేషన్స్ 1, క్రాకర్ ఆపరేషన్స్ 10, ఫైర్ 3, హెచ్‌డిపిఇ ఆపరేషన్స్ 5, హెచ్‌ఎస్‌ఇ 1, మెయింటెనెన్స్ 2, పిఇ ఆపరేషన్స్ 7, పిపి ఆపరేషన్స్ 3, యు& ఒ ఆపరేషన్స్ 6, కార్పొరేట్ కమ్యూనికేషన్స్ 1, హార్టికల్చర్ 1, హ్యూమన్ రిసోర్స్ 4, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ 6, లీగల్ 1, మార్కెటింగ్ (వేర్‌హౌస్) 1, ఆక్యుపేషనల్ హెల్త్ 1, ఎస్ఎపి 5, సెక్యూరిటీ 3
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: డిసెంబరు 25
- వెబ్‌సైట్: www.opalindia.in

రాయలసీమ యూనివర్సిటీ

కర్నూలులోని రాయలసీమ యూనివర్సిటీ- అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 39
- విభాగాలవారీ ఖాళీలు: బిజినెస్ మేనేజ్‌మెంట్ 4, ఎకనామిక్స్ 1, ఎడ్యుకేషన్ 4, ఇంగ్లీష్ 4, తెలుగు 2, బోటనీ 4, కెమిస్ట్రీ 3, కంప్యూటర్ సైన్స్ 4, మేథమెటిక్స్ 4, ఒఆర్ & ఎస్ క్యుసి 2, ఫిజిక్స్ 3, జువాలజీ 4
- అర్హత: 50 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో పీజీ ఉత్తీర్ణతతోపాటు నెట్/ స్లెట్/ సెట్ అర్హత పొంది ఉండాలి.
- ఎంపిక: స్క్రీనింగ్ టెస్ట్, ఓరల్ ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: డిసెంబరు 26
- వెబ్‌సైట్: www.ruk.ac.in

45 కాయ్ ఎఎస్‌సి

మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ ఆధ్వర్యంలోని 45 కాయ్ ఎఎస్‌సి (సూపరింటెండెంట్) టైప్ బి - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 19
- పోస్టులు: ఫైర్‌మన్ 17, ఫైర్ ఫిట్టర్ 1, టిన్ స్మిత్ 1
- అర్హత: పదోతరగతి ఉత్తీర్ణత తోపాటు నిర్దేశించిన మేర అర్హతలు ఉండాలి
- వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
- ప్రొబెషన్: రెండేళ్లు
- ఎంపిక: రిటెన్ టెస్ట్, ఫిజికల్ ఎండ్యూరెన్స్ టెస్ట్, ప్రొఫిషియెన్సీ టెస్ట్ ద్వారా
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: డిసెంబరు 23
- చిరునామా: Officer Commanand, 45 Coy asc(sup) type B, Agra Cantt(UP)- 282001

ఇఎస్ఐ కార్పొరేషన్

న్యూఢిల్లీ ఓక్లా లోని ఎంప్లాయీస్ స్టేట్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ హాస్పిటల్ (ఇఎస్ఐహెచ్) - కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

- ఖాళీలు: 15
- పోస్టులు: సీనియర్ రెసిడెంట్స్ 13, ఫుల్/ పార్ట్‌టైం స్పెషలిస్ట్‌లు 2
- విభాగాలు: అనెస్థీషియా 1, క్యాజువాలిటీ 1, పీడియాట్రిక్స్ 2, ఆర్థోపెడిక్స్ 3, రేడియాలజీ 2, సర్జరీ 2, గైనకాలజిస్ట్ 1, చెస్ట్ 1
- అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత విభాగంలో పీజీ డిగ్రీ/ డిప్లొమా ఉండాలి.
- వయసు: ఇంటర్వ్యూనాటికి 35 ఏళ్ల మించకూడదు.
- దరఖాస్తు ఫీజు: రూ.300
- ఇంటర్వ్యూ: డిసెంబరు 12న
- వెబ్‌సైట్: www.esichospitals.gov.in

ఐఐటీ మద్రాస్ ప్లేస్‌మెంట్స్ రికార్డ్


ఐఐటీ - మద్రాస్ క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లలో ఈ ఏడాది పీజీ విద్యార్థులకు రికార్డ్ స్థాయిలో అవకాశాలు లభించాయి. ఈ ఏడాది డిసెంబరు 1 నుంచి 10 వరకు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌ను నిర్వహిస్తున్నారు. అయితే డిసెంబర్ 5వ తేదీ నాటికే రికార్డు స్థాయిలో 144 కంపెనీల నుంచి 540 ఆఫర్స్ రావడం గమనార్హం. గతేడాది 122 కంపెనీల నుంచి 493 ఆఫర్స్ మాత్రమే లభించాయి. అయితే ఈ సారి ప్లేస్‌మెంట్ సీజన్ ముగియడానికి ఇంకా నాలుగు రోజుల సమయం మిగిలిన ఉన్న నేపథ్యంలో మరిన్ని ఆఫర్స్ వచ్చే అవకాశం ఉంది. నాణ్యమైన విద్యార్థులను నియమించుకునే క్రమంలో కంపెనీలు ఐఐటి మద్రాస్‌కు ప్రాధాన్యం ఇస్తున్నాయని, దీని ఫలితంగానే ప్లేస్‌మెంట్స్ గణనీయంగా పెరిగాయని ఆ సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ భాస్కర్ రామ్మూర్తి పేర్కొన్నారు.

తెలుగులో గజల్ ప్రక్రియకు ఆద్యుడు

టిఆర్‌టి ఎస్‌జిటి ప్రిపరేషన్‌లో భాగంగా తెలుగులో దృష్టిసారించాల్సిన ప్రధాన అంశాల్లో ఒకటి కవులు - రచనలు - అవార్డులు. ఇందులోంచి కొన్ని ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది. కాబట్టి పాఠ్యపుస్తకాలతో పాటు ఆయా కవుల గురించి సమగ్ర సమాచారాన్ని అందించే ఇతర గ్రంథాలను చదవడం కూడా ప్రయోజనం. ప్రస్తుతం వాచకాల ఆధారంగా ముఖ్యమైన ఆధునిక కవుల గురించి తెలుసుకుందాం..

టార్గెట్ టిఆర్‌టి

దాశరథి కృష్ణమాచార్యులు



'నా తెలంగాణ, కోటి రతనాల వీణ' అని గర్జించిన 'అభ్యుదయ కవి' దాశరథి కృష్ణమాచార్యులు. ఆనాటి పాలకులకు ప్రతిరేకంగా జరిగిన ప్రజా పోరాటాల్లో ప్రజలను చైతన్యవంతం చేసిన ఉద్యమ కవి. ఈయన వరంగల్ జిల్లా చిన గూడూరు (ప్రస్తుత మహబూబాబాద్)కు చెందిన వారు. 1925 జూలై 22న జన్మించారు. 1987 నవంబరు 5న మరణించారు. దాశరథికి 'అభ్యుదయ కవి చక్రవర్తి', 'కవి సింహ' అనే బిరుదులు ఉన్నాయి. ఈయన తెలుగులో గజల్ ప్రక్రియకు ఆద్యుడు. దాశరథి కృష్ణమాచార్యులు 1952లో తెలంగాణ రచయితల సంఘాన్ని స్థాపించారు. ఇందులో వట్టికోట ఆళ్వారు స్వామి, బిరుదు రాజ రామరాజు, సింగిరెడ్డి నారాయణ రెడ్డి సభ్యులుగా ఉన్నారు. తన అగ్నిధార రచనను తనతోపాటు జైలు జీవితం అనుభవించిన వట్టికోట ఆళ్వారు స్వామికి అంకితమిచ్చారు. 1977 నుంచి కొంతకాలం పాటు ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవిగా పని చేశారు.


రచనలు

- అగ్నిధార
- రుద్రవీణ
- పునర్నవం
- కవితా పుష్పకం
- తిమిరంతో సమరం
- గాలిబ్ గీతాలు
- అమృతాభిషేకం
- మహాంధ్రోదయం
- ఆలోచనాలోచనలు
- యాత్రాస్మృతి (స్వీయ చరిత్ర)

అవార్డులు

- కవితా పుష్పకానికి 1967లో రాష్ట్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.
- తిమిరంతో సమరానికి 1974లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.
- ఈయనను ఆంధ్ర విశ్వవిద్యాలయం కళా ప్రపూర్ణ బిరుదుతో సత్కరించింది.

దాశరథి రంగాచార్యులు



దాశరథి కృష్ణమాచార్యుల సోదరుడే దాశరథి రంగాచార్యులు. ఈయన రామాయణ, భారత, భాగవతాలను సరళ వచనంలోకి అనువదించి అభినవ వ్యాసుడనే బిరుదు పొందారు. దాశరథి రంగాచార్యులు 1928 ఆగస్టు 24న జన్మించారు. 2015 జూన్ 8న మరణించారు.


రచనలు

- చిల్లర దేవుళ్లు
- మోదుగుపూలు
- జనపదం
- మాయా జలతారు
- రానున్నది ఏది నిజం?
- అమృతంగమయ
- శరతల్పం
- జీవనయానం (ఆత్మకథ)

ఇతర విశేషాలు

- దాశరథి రచనలన్నీ తెలంగాణ జన జీవనం, రైతాంగ పోరాటం వంటి అంశాల నేపథ్యంలో ఉంటాయి.
- ఈయన రాసిన చిల్లర దేవుళ్లు నవల తొలి తెలంగాణ మాండలిక నవలగా ప్రసిద్ధి పొందింది. ఈ నవలకు రాష్ట్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.

సింగిరెడ్డి నారాయణ రెడ్డి



సినారెగా ఈయన ప్రసిద్ధి. నారాయణ రెడ్డి రచించిన విశ్వంభరకు 1988లో జ్ఞానపీఠ్ అవార్డును లభించింది. ఈయన 1931 జూలై 29న జన్మించారు. 2017 జూన్ 12న మరణించారు. తెలుగులో గజల్ ప్రక్రియకు ఆద్యుడు దాశరథి అయితే ఈ ప్రక్రియకు ప్రతినిధి సి. నారాయణ రెడ్డి. ఈ ప్రక్రియలో పల్లవిని మత్లా, అని చివరి చరణాన్ని మక్తా అని, కవి నామ ముద్రను తఖల్లస్ అని అంటారు.

రచనలు

- నాగార్జున సాగరం
- కర్పూర వసంతరాయలు
- మధ్య తరగతి మందహాసం
- ప్రపంచ పదులు
- మట్టి - మనిషి - ఆకాశం

నాటికలు: ■ నవ్వని పువ్వు ■ అజంతా సుందరి


ఖండ కావ్యాలు: ■ జలపాతం ■ దివ్వెల మువ్వలు

సమగ్ర వచన కావ్యం: విశ్వంభర

పరిశోధనా గ్రంథం:

- ఆధునికాంధ్ర కవిత్వం
- సంప్రదాయాలు
- ప్రయోగాలు

కాళోజీ నారాయణరావు



ప్రజాకవిగా పేరు పొందిన కాళోజీ అసలు పేరు రఘువీర్. ఈయన వరంగల్ జిల్లా మడికొండలో 1914 సెప్టెంబరు 9న జన్మించారు. 2002 నవంబరు 13న మరణించారు. 'అక్షర రూపం దాల్చిన ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక', 'అన్ని భాషలు నేర్చి ఆంధ్రుడు రాదంటు సకలించు ఆంధ్రుడా చావవెందుకురా' అంటూ ప్రజల అభిమానాన్ని పొందారు. కాళోజీ జయంతి రోజైన సెప్టెంబరు 9ని తెలంగాణ మాండలిక భాషా దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించింది.

రచనలు

- నా గొడవ (కవితా సంపుటి)
- ఇది నా గొడవ (ఆత్మ కథ)
- అణా కథలు
- కాళోజీ కథలు
- తెలంగాణ ఉద్యమ కవితలు

సామల సదాశివ

బహుభాషా పండితుడైన సామల సదాశివ ఉర్దూ, పార్శి, హిందీ, మరాఠీ భాషల నుంచి అనేక రచనలను తెలుగులోకి అనువదించారు. సామల సదాశివ రచించిన స్వరలయలు అనే రచనకు 2011లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.

రచనలు

- ఉర్దూ సాహిత్య చరిత్ర
- అమ్జద్ రుబాయీలు
- మలయ మారుతాలు
- సంగీత శిఖరాలు
- స్వర లయలు
- యాది (ఆత్మకథ)

సారిపల్లి గౌరీ శంకర్



ఆంధ్రజ్యోతి

అనేక

15

విజయవాడ • గురువారం 7 డిసెంబరు 2017



ఆమె 'గోల్' మారింది

రాళ్ళు విసిరిన చేతులే బంతి పట్టాయి.. కశ్మీరీ యువతి ఫుట్‌బాల్ టీం కెప్టెన్ అయింది

ఒకనాడామె కశ్మీరీ మహిళాగ్రహానికి ప్రతిరూపం..భద్రతా దళాలపై రాళ్ళు విసిరి తన కోపాన్ని తెలియజెప్పిన వనిత. ఇప్పుడు.. అదే కశ్మీరంలో ఆమె రాష్ట్ర ఫుట్ బాల్ జట్టుకు సారథి. ఒక నాడు రాళ్ళు విసిరిన చేతులే నేడు ప్రత్యర్థి గోల్ చేయకుండా బాల్‌ను అడ్డుకుంటున్నాయి. తన జట్టుకు ఆమే గోల్‌కీపర్ మరి! ఆమె పేరు అఫ్సాన్ ఆషిక్. వయసు 21 ఏళ్ళు.



నాడు రాళ్లు విసురుతూ అలా..



కశ్మీర్‌లో భద్రతాదళాలకు, స్థానికులకు మధ్య ఘర్షణ సాగుతూనే ఉంటుంది. లోయలో కాస్త ఎక్కువ.. తమ వ్యవహారాల్లోకి ఇతరుల జోక్యాన్ని కశ్మీరీలు అస్సలు సహించరు. భద్రతా బలగాల గస్తీని కూడా వారు ఒప్పుకోరు. ఈ ఏడాది ఏప్రిల్ 24న శ్రీనగర్‌లోని లాల్ చౌక్ సమీపాన అల్లర్లు సాగుతున్నాయి. ఆ సమయంలో అటుగా వెళుతోంది ఆషిక్. పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. ఒక గోళం ఆమెను తాకుతూ వెళ్ళింది. ఏ సంబంధంలేని తనపై బాష్పవాయువు ప్రయోగిస్తారా... అని ఆ యువ హృదయం ఆగ్రహంతో ఊగిపోయింది. ఆందోళనకారులతో కలిసి తాను కూడా పోలీసులపైకి రాళ్ళు రువ్వింది. భద్రతాదళాలపై మనసులో ఎప్పటినుంచో ఉన్న కోపం కట్టలు తెంచుకోవడం వల్ల ఆమె మరింతగా రెచ్చిపోయింది. ఎందుకంటే- ఓసారి పోలీసులు ఓ టెర్రరిస్టు కోసం సోదాలు జరపడానికి ఆషికి ఉంటున్న ఇంటికి వచ్చి నానా రభసా చేశారు. చాలా కరుకుగా ప్రవర్తించడం ఆమెకు నచ్చలేదు.

ఆమె ఫొటోలు జాతీయ, అంతర్జాతీయ దినపత్రికల్లో, ఇతర మీడియాలో ప్రముఖంగా వచ్చాయి. కశ్మీర్‌లో మహిళలు కూడా భద్రతాదళాల అకృత్యాలను సహించలేకపోతున్నారని పాకిస్థాన్ ప్రచారం చేసి, ఆమె ఫొటో కూడా వేసింది. రాళ్ళు రువ్వినందుకు పోలీసులు ఆమెను తీసికెళ్ళి ప్రశ్నించారు తప్పితే ఆమెను అరెస్ట్ చేయలేదు. తానెందుకు ఆగ్రహావేశాలతో అలా ప్రవర్తించిందో ఆమె వివరించింది. పోలీసులు ఆమెకు కౌన్సెలింగ్ ఇస్తూనే ఆమె ఇష్టాయిష్టాలను తెలుసుకున్నారు. ఆషిక్ మంచి క్రీడానైపుణ్యం ఉన్నది. ఫుట్‌బాల్‌లో మేటి. కాలేజీ రోజుల నుంచి ఆమె ఆడుతోంది. దాంతో పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం ఆమెను ప్రోత్సహించారు. ఓ అద్భుత క్రీడాకారిణిగా తయారుచేశారు. ఫలితంగా ఆమె రాష్ట్ర ఫుట్‌బాల్ జట్టుకు చాలా పిన్నవయసులోనే కెప్టెన్ కాగలిగింది. తన జట్టుసభ్యులతో కలిసి కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసింది ఆషిక్. కశ్మీర్‌లో క్రీడలకు మౌలిక సౌకర్యాలు లేవని ధైర్యంగా ఆయనకు చెప్పడంతో ఆయన వెంటనే ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీకి ఫోన్ చేసి ఈ అంశంపై దృష్టి పెట్టాలని కోరారు. అన్నట్లు... ఆషికి స్టోరీ ప్రముఖంగా వస్తూండడంతో ఓ బాలీవుడ్ నిర్మాత అపుడే ఆమె బయోపిక్ తీయడానికి సన్నాహాలు కూడా మొదలెట్టేశాడు.

నేడు బంతితో ఇలా..



"గతంలో నేను వేరు.. ఇప్పుడు వేరు.. నా జీవితం పూర్తిగా మారిపోయింది. దేశం కోసం ఏమైనా చేయాలనిపిస్తోంది. మరిక వెనక్కి చూసేది లేదు.. నేను ఏదో ఒకటి సాధించాలి, దేశం గర్వపడే స్థాయికి ఎదగాలి.. అదీ నా గోల్"
-అఫ్సాన్



కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్‌తో అఫ్సాన్

అందం వెనుక అరణ్యరోదన

మేకప్ ఫౌండేషన్ చాటున కన్నీటి వేదన.. మైకా తవ్వకాల్లో బాల్యం సమాధి

నెలకు 10మంది పిల్లలను మింగుతున్న అక్రమ గనులు.. జార్ఖండ్, బీహార్‌లలో 20వేలమంది బాలకార్మికులు

మేకప్ ఫౌండేషన్ గురించి చాలామందికి తెలుసు! కానీ ఆ మెరుపులకు పునాది ఏమిటో మీకు తెలుసా?

ఐ షాడో అందాలు చూసి అంతా మురిసిపోతారు. కానీ ఆ వెలుగుల వెనుక పసిపిల్లల అరణ్యరోదన ఎంతమందికి తెలుసు?

కాస్మెటిక్ జిలుగుల వెనుక కన్నీటి చారికలు ఎంతమంది చూశారు? సౌందర్య సాధనాల్లో వాడే మైకా కోసం బాల్యం సమాధి అవుతున్న వైనం కలచివేస్తోంది..



మేకప్ ఫౌండేషన్‌లో మైకా వాడతారు. ప్రకృతిలో సహజసిద్ధంగా లభించే మైకా.. కృత్రిమ సౌందర్య సాధనాల్లో చాలా కీలకమైనది. ఆ అభ్రకం మెరుపుల కోసం కాస్మెటిక్ కంపెనీలు ఆరాటపడుతూ ఉంటాయి. ప్రపంచంలో 60శాతం మైకా నిల్వలు భారత్‌లోనే ఉన్నాయి. బిహార్, జార్ఖండ్, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్‌లలో మైకా గనులున్నాయి. ఈ గనుల్లో వేలాదిమంది బాల కార్మికులు పనిచేస్తున్నారు. ఐదేళ్లు నిండకుండానే అక్రమ తవ్వకాలకు బలవుతున్నారు. కడుపు నింపుకోవడానికి గనుల్లో వెట్టి చాకిరీ చేస్తున్నారు. చివరకు ఎంతోమంది పిల్లలు గనులు కూలి మరణిస్తున్నారు.

డబ్బు మైకానికి బాల్యం చిద్రం

ఈ ఏడాది ఒక్క జూన్‌లోనే ఇరవైమంది పిల్లలు మైకా తవ్వకాల్లో ప్రాణాలు విడిచారని నోబెల్ పురస్కార విజేత కైలాస్ సత్యార్థి నేతృత్వంలో నడుస్తున్న 'సేవ్ ద చైల్డ్‌హుడ్ మూవ్‌మెంట్' రికార్డులు చెబుతున్నాయి. జార్ఖండ్‌లో పరిస్థితి దారుణంగా ఉంది. నెలకు కనీసం పదిమంది పిల్లలు మైకా అక్రమ గనుల్లో సమాధి అవుతున్నారని నివేదికలు వెల్లడిస్తున్నాయి. డబ్బు మైకం పట్టిన మైనింగ్ కంపెనీలు చిన్నారుల జీవితాలను పణంగా పెడుతున్నాయని అంతర్జాతీయ సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఒక్క జార్ఖండ్, బిహార్‌లలోనే 20వేలమంది బాలకార్మికులు మైకా గనుల్లో మగ్గిపోతున్నారని 'సోమో' అనే డచ్ స్వచ్ఛంద సంస్థ గణాంకాలు



చెబుతున్నాయి. రాజస్థాన్‌లోని భిల్వారా ప్రాంతంలో పెద్ద సంఖ్యలో బాలికలు ప్రమాదకర గనుల్లో పనిచేస్తున్నారని వెల్లడించాయి. దేశంలో జరుగుతున్న మైకా మైనింగ్‌లో 70శాతం అక్రమమే అని స్పష్టం చేస్తున్నాయి. పిల్లలే కాదు పెద్దలు కూడా అక్రమ గనుల్లో మరణిస్తున్నారు. పేదరికంతో మగ్గుతున్న కార్మికులు రోజుకు 150 రూపాయల కోసం.. చీకటి గనుల్లో ప్రాణాలను పణంగా పెడుతున్నారు.

మైకా మాఫియా

కార్మికులు పనిచేసే గనుల నుంచి మైకా సేకరించబోమని బడా కంపెనీలు చెబుతున్నా.. అవి ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. అక్రమ మైకా మైనింగ్‌కు చట్టబద్ధత కల్పించే ప్రక్రియను కూడా ప్రభుత్వాలు ఇటీవల మొదలుపెట్టాయి. మైకా అక్రమ గనుల్లో చిన్నారులు సజీవ సమాధి అవుతున్న వాస్తవాన్ని తొక్కిపెట్టే ప్రయత్నం చేస్తూనే ఉన్నాయి. కానీ మేకప్‌తో ముఖాన్ని కవరప్ చేయవచ్చు. కానీ నిజాన్ని కప్పిపుచ్చడం సాధ్యమా

కాస్మెటిక్స్, ఆటోమొబైల్స్, కన్‌స్ట్రక్షన్ రంగాల్లో మైకా వాడకం చాలా ఎక్కువ! ప్రపంచంలోని బడా కంపెనీలు కూడా జార్ఖండ్, బీహార్‌లలోని అక్రమ మైనింగ్‌పై ఆధారపడి సౌందర్య సాధనాలను తయారుచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలను మైకా మాఫియా శాసించే స్థాయికి ఎదిగింది. బాల



భోపాల్లో ట్రింగ్ ట్రింగ్

విజయవంతమైన సైకిల్ షేరింగ్

అభివృద్ధి చెందిన ఎన్నో దేశాలు, నగరాలు ఇప్పుడు సైకిలే కింగ్ అంటున్నాయి. కాలుష్య నియంత్రణ చర్యల్లో భాగంగా భోపాల్లో మొదలైన సైకిల్ షేరింగ్ కార్యక్రమం విజయవంతమైంది. ట్రాఫిక్ రద్దీని తగ్గించడంలో దేశంలో ఇతర నగరాలకు స్ఫూర్తినిచ్చింది. ప్రైవేటు వాహనాలకు ప్రత్యామ్నాయంగా భోపాల్లో చాలాకాలం తర్వాత సైకిళ్లు వీధుల్లోకి వచ్చాయి. కేంద్ర ప్రభుత్వ స్మార్ట్ సిటీ మిషన్‌లో భాగంగా.. ఐదువందల స్వయంచాలక సైకిళ్లను ప్రజలకు అందుబాటులో ఉంచారు. నగరంలో 50 చోట్ల సైకిల్ ట్రాక్స్ ఏర్పాటు చేశారు. ఫోన్ యాప్ ద్వారానే సైకిల్‌ను అద్దెకు తీసుకునే అవకాశం కల్పించారు. జూన్‌లో మొదలైన ఈ సైకిల్ షేరింగ్ కార్యక్రమంలో దాదాపు 25వేల మంది భోపాల్ వాసులు భాగస్థులయ్యారు. ఇక్కడ సైకిల్ షేరింగ్ విజయవంతం కావడంతో..దేశంలోని మరిన్ని నగరాల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు.



జన్యుపరంగా ప్రోగ్రాం చేసిన జీవ కణాలతో సిరాను తయారుచేసి దాంతో 3డీ ప్రింటెడ్ లివింగ్ టాటూను అభివృద్ధి చేశారు మసాచుసెట్స్ వర్సిటీ శాస్త్రవేత్తలు. వివిధ రకాలుగా ఉత్తేజితం చెంది కాంతినిచ్చేలా జీవ కణాలను తయారు చేసి, హైడ్రోజెల్, పలు పోషకాలతో కణాలను లేయర్లుగా ప్రింట్ చేసి 3డీ రూపంలోకి మార్చారు. దానితో తయారైన సిరాను ఉపయోగించి చెట్టు ఆకారంలో టాటూను ప్రింట్ చేశారు. చెట్టుకు ఉన్న ఒక్కో కొమ్మ వేర్వేరు రసాయనానికి వేర్వేరుగా స్పందిస్తుందని పరిశోధకులు తెలిపారు.



3డీ ప్రింటెడ్ లివింగ్ టాటూ

శాంటాక్లాజ్ నిజమే?

క్రిస్మస్ పండుగ అంటే ముందుగా గుర్తొచ్చేది శాంటాక్లాజ్. క్రిస్మస్‌కు పలువురు శాంటాక్లాజ్ వేషం వేసుకుని బహుమతులు ఇస్తుంటారు. అయితే.. నిజంగానే శాంటాతాత ఉండేవాడా? లేదా? అనేది చాలారోజులుగా ఉన్న సందేహం. శాంటాక్లాజ్ నిజంగానే ఉండేవాడని అంటున్నారు ఆక్స్‌ఫర్డ్ వర్సిటీ శాస్త్రవేత్తలు. వాళ్లో శతాబ్దానికి చెందిన సెయింట్ నికోలస్.. శాంటాక్లాజ్ అయ్యుంటాడని భావిస్తున్న పరిశోధకులు.. వివిధ దేశాల్లో దొరికిన సెయింట్ నికోలస్ ఎముకలే అందుకు నిదర్శనమని అంటున్నారు. తొలిసారిగా క్రీ.శ.1087లో ఇటలీలోని బసిలిక డి సాన్ నికోలా చర్చిలో సెయింట్ నికోలస్ ఎముకలు దొరికాయి. అప్పటినుంచీ చాలా సందర్భాల్లో వివిధ దేశాల్లో దొరికిన ఎముకలను పరిశీలించగా.. అవన్నీ ఒకరివే అని తేలాయి. ఇన్ని దేశాల్లో ఒకే వ్యక్తివి దొరకడంతో అతనే శాంటాక్లాజ్ అయ్యుంటాడని భావిస్తున్నారు.



మగాళ్ల ఉత్సాహంపై సుప్రీం నీళ్లు

సెక్షన్ 498-ఎ కేసుల్లో భర్తలు, వారి బంధుగణాన్ని అరెస్టులు చేసే పోలీసు అధికారాలకు సుప్రీంకోర్టు ఈ ఏడాది జూలైలో అంటకత్తెర వేసింది. నవంబరులో త్రిసభ్య ధర్మాసనం ఇందుకు సంబంధించిన పిల్‌ను విచారిస్తూ, సుప్రీం కోర్టు శాసనకర్త పాత్ర పోషించలేదంటూ మగవారి ఉత్సాహంపై నీళ్లు చల్లింది. జనవరిలో తుది తీర్పు ఎలా వుండబోతున్నదనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

సెక్షన్ 498-ఎకు మళ్లీ కోరలు?

నిబంధనను నీరుగార్చిన తీర్పును వెనక్కి తీసుకొనే యోచనలో సుప్రీం

అనేక పోరాటాల పుణ్యమా అని మహిళల స్వేచ్ఛా భావ స్వాతంత్ర్యాలకు పెద్దపీట వేస్తూ కొన్ని చట్టాలు రూపొందాయి. ఇండియన్ పీనల్ కోడ్‌లోని 304-బి, 498-ఎ సెక్షన్లూ, నాలుగ్గోడల నడుమ నారీమణులపై జరిగే హింసాకృత్యాలను అరికట్టే గృహ హింస నుంచి మహిళల రక్షణ చట్టాలు ఆ కోవకు చెందుతాయి. ఈ చట్టాలు మగవారిపై స్త్రీలు ఎక్కుపెట్టే పాశుపతాలనీ, మగజాతి హక్కులకు భంగం కలిగిస్తాయనే వాదనలు వినవచ్చినా ఈ సెక్షన్లూ, చట్టాలూ రాజ్యాంగబద్ధమేనని కోర్టులు వక్కాణించాయి. గడిచిన ఇరవయ్యేళ్ల కాలంలో ఈ చట్టాలు అమలులో పక్కదోవపడుతూ పురుషులపై ఇల్లాళ్లు చేసే ఏకపక్ష దాడికి ఉపయోగపడుతున్నాయనే అపప్రథ మూటగట్టుకున్నాయి. కొన్ని కోర్టుల తీర్పులూ, లా కమిషన్ సైతం



ఇలాంటి దురభిప్రాయాలకు వత్తాసునివ్వడం విచారకరం. ప్రీతి గుప్తా కేసులో (2010) సుప్రీంకోర్టు వెల్లడించిన తీర్పులో సెక్షను 498-ఎ ప్రయోగంతో గృహిణులు భర్తలనూ, ఆయనగారి బంధుగణాన్నీ ఇక్కట్లపాలు చేస్తూ 'చట్టబద్ధ ఉగ్రవాదానికి' పాల్పడుతున్నారనీ, అంచేత ఈ చట్టాలను సవరించాల్సి ఉందనీ అభిప్రాయపడింది. దీనికి తగ్గట్టుగానే 2010-2011 కాలంలో దేశం మొత్తంలో 3,40,555 కేసులు కోర్టులో దాఖలై, 9,38,809 మంది వ్యక్తులు ముద్దాయిలుగా బోనులో నిలబడ్డారు. 2006-2015 మధ్యకాలంలో ఈ తరహా కేసులు ఏటా పది శాతం చొప్పున పెరిగాయి. 2012 నుంచి నేటిదాకా సెక్షన్ 498-ఎ కేసుల్లో శిక్షలు పడ్డ కేసుల కన్నా రాజీగా ఫిర్యాదులు వాపసు తీసుకున్న కేసులే ఎక్కువ కావడం, దాఖలైన కేసుల్లో అధిక శాతం అసత్య ఆరోపణలనేందుకు నిదర్శనం. లా కమిషను సెక్షన్ 498-ఎ కింద ప్రథమ సమాచార నమోదు, ముద్దాయిల అరెస్టు ప్రక్రియలపై చట్ట సవరణలను సూచించింది. అసలు ఈ సెక్షనుకే మంగళం పాడాలనే దిశలో భార్యాబాధిత సంఘాలు ఆందోళనలూ చేశాయి. ప్రభుత్వం సంయమనం పాటించింది. పైన చెప్పిన సెక్షన్ల నీడలో జరిగే ఎడా పెడా అరెస్టు ప్రహసనాలను దుయ్యబడుతూ ఈ ఏడాది జూలైలో సుప్రీంకోర్టు ఇద్దరు జడ్జీల బెంచ్(రాజేష్ శర్మ కేసు) కొన్ని ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పు రీత్యా సెక్షన్ 498-ఎ వంటి నేరారోపణల కేసుల్లో అరెస్టులు చేసే పోలీసు అధికారాలకు అంటకత్తెర పడింది. ఈ తరహా కేసులను పోలీసులు లేదా మేజిస్ట్రేటు ప్రాంతీయ కుటుంబ సంక్షేమ కమిటీకి నివేదించాలి. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పడే త్రిసభ్య కమిటీలు ఫిర్యాదీని, ముద్దాయిలను విచారించి ఒక నెలలోగా తన నివేదికను పోలీసు అధికారి/మేజిస్ట్రేటుకు పంపాలి. కేసును రాజీగా ఎత్తివేయడమో, లేదా అరెస్టుకు చర్యలు చేపట్టడమో ఆ తర్వాత చేస్తారు. దేశమంతటా ఈ తీర్పుతో కమిటీలు ఏర్పడుతూ అక్రమ అరెస్టులు, అనవసర కేసు దందాలపై నియంత్రణ సాధించాయి. ఈ తీర్పును పురుష సమాజం ఆహ్వానించి సంబరాలు చేసుకుంది. నవంబరులో ఆ ఉత్సాహంపై సుప్రీంకోర్టు నీళ్లు చల్లింది. ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా సారథ్యంలోని త్రిసభ్య ధర్మాసనం 'న్యాయాధార్' దాఖలు చేసిన ప్రజోపయోగ వ్యాజ్యం విచారణలో రాజీవ్ శర్మ కేసును ప్రస్తావిస్తూ, సెక్షన్ 498-ఎ పరిధిని దాటి ఆదేశాలూ, మార్గదర్శకాలూ జారీచేయటం సరికాదనీ, సుప్రీంకోర్టు శాసనకర్త పాత్ర పోషించలేదనీ అభిప్రాయపడి, ఈ అంశంపై వచ్చే జనవరిలో వాదనలు వినేందుకు సిద్ధమైంది. దీంతో కంచికి చేరిందనుకున్న సెక్షన్ 498-ఎ కథ మళ్లీ మొదటికి వస్తుందనే ఆందోళన నెలకొంది.



-వేదాంతం సీతారామావధాని, సుప్రీంకోర్టు మాజీ సెక్రటరీ జనరల్, సెల్: 70421 40099



చర్చివద్ద టీటీడీ బోర్డు ఉన్న కారు.. చర్చిలోకి వెళ్తున్న డిప్యూటీ ఈవో

టీటీడీలో అన్యమత వివాదం

- డిప్యూటీ ఈవోపై హిందూ సంస్థల భగ్గు
- చర్చికి వెళ్తున్నారని ఫొటోల ప్రదర్శన
- విజిలెన్స్ దర్యాప్తునకు టీటీడీ ఆదేశం



స్నేహలత

తిరుపతి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): డిప్యూటీ ఈవో స్థాయి అధికారి తీరుతో టీటీడీలో అన్యమత వివాదం మరోసారి భగ్గుమంది. సంక్షేమ విభాగంలో పనిచేస్తున్న స్నేహలత టీటీడీ వాహనంలో చర్చికి వెళ్తున్నారంటూ హిందూ పరిరక్షణ సంఘాలు ఆందోళనలు చేస్తుండటంతో వివాదం ముదురుతోంది. ఈ సంఘటనపై టీటీడీ విజిలెన్స్ విభాగం విచారణ ప్రారంభించింది. స్నేహలత ప్రతి ఆదివారం చర్చికి వెళ్తున్నారని, హిందూధార్మిక సంస్థలో పని చేస్తూ క్రైస్తవ మత విశ్వాసాలు కలిగి ఉన్నారని వారి ఆరోపణ. ఇందుకు ఏకంగా టీటీడీ వాహనాన్నే ఆమె వినియోగిస్తున్నారంటూ ఫోటోలను కూడా హిందూ సంస్థలు బహిరంగపరిచాయి. అయితే కావాలనే నిందలు వేస్తున్నారని టీటీడీ ఉద్యోగుల ఐక్య పోరాట కమిటీ సభ్యులు ఖండిస్తున్నారు. సమీప బంధువును కలవడానికి ఒక అధికారి చర్చికి వెళ్తే దానిని భూతద్దంలో చూపి బురద చల్లుతున్నారని వాదిస్తున్నారు. ఒకటి రెండు రోజుల్లో టీటీడీ విజిలెన్స్ విభాగం నుంచి నివేదిక అందుతుందని, అభియోగాలు నిజమని తేలితే సీసీఏ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకుంటామని జేఈవో పోలా భాస్కర్ స్పష్టం చేశారు.

టీటీడీలో ఇతర మతస్థులకు చోటు లేదా?

2010 తర్వాత మాత్రమే టీటీడీలో ఉద్యోగాలకు హిందువులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలనే నిబంధన అమలులోకి వచ్చింది. వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నకాలంలో తిరుమలలో అన్యమత ప్రచారం పెరిగిందని పెద్ద ఉద్యమమే నడిచింది. ఈ క్రమంలోనే అప్పటి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో టీటీడీలో కొత్త నిబంధనలు అమలులోకి వచ్చాయి. 2010లో జీవో విడుదలయ్యాక...ఉద్యోగ, ఉపాధి కల్పనల కోసం చేసే ప్రకటనలో హిందువులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలనే నిబంధనను టీటీడీ స్పష్టంగా పేర్కొంటోంది. 2010కి ముందు టీటీడీలో అన్ని మతాల వారూ ఉద్యోగులుగా ఉన్నారు. వారిని ఉద్యోగాల నుంచి తొలగించడం సాధ్యం కాదని భావించి, వారిని తిరుమలతోపాటు టీటీడీ అనుబంధ ఆలయాల విధులకు దూరంగా పోస్టింగ్స్ వేస్తూ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయితే రికార్డులపరంగా హిందువులుగా ఉంటూ, విశ్వాసాల విషయంలో అన్యమతాలను అనుసరిస్తున్న వారిని గుర్తించడం కష్టమవుతోంది. తాజా సంఘటన కూడా ఇటువంటిదే అని తెలుస్తోంది. టీటీడీలో శాశ్వత, కాంట్రాక్టు పద్ధతిపై ఉద్యోగాల్లో చేరిన కొందరు ఆ తరువాత ఇతర మతాలను అనుసరిస్తున్న సంఘటనలూ ఉన్నాయి. ఆ మధ్య ఉద్యోగులతో సమావేశం నిర్వహించిన టీటీడీ... అన్య మత విశ్వాసాలను అనుసరించడం, ప్రచారం చేయడం మంచిది కాదని హెచ్చరించింది. ఉద్యోగులతో ప్రమాణాలు కూడా చేయించింది. అయినా కూడా ఇటువంటి సంఘటన జరగడంపట్ల హిందూ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అందుకే విజిలెన్స్ నివేదిక తర్వాత కఠినంగా వ్యవహరించాలని టీటీడీ అధికారులు భావిస్తున్నారు.

మీ బ్యాంకు భద్రమేనా?



దివాలా తీస్తే 'సేవింగ్స్' సొమ్ములు ఖల్లాస్

- ఫిక్స్‌డ్ డిపాజిట్లూ సమయానికి అందవు!
- భయపెడుతున్న ఎఫ్ఆర్‌డీఐ బిల్లు
- గతంలో ఖాతాదారుల ప్రయోజనాలకే పెద్ద పీట
- దివాలా బ్యాంకులకు వరంగా కొత్త బిల్లు
- చట్ట రూపం దాలిస్తే డిపాజిటర్ల కొంప కొల్లేరే

న్యూఢిల్లీ, డిసెంబరు 6: పిల్ల పెళ్ళి కోసమో, కొడుకు చదువు కోసమో, రిటైరయ్యాక శేష జీవితాన్ని చీకూ చింతా లేకుండా, ఒంటి మీదకి పెద్ద (వైద్య) ఖర్చొచ్చినా తట్టుకోవడం కోసమో మనం బ్యాంకుల్లో డబ్బు దాచుకుంటాం. వాళ్ళిచ్చే వడ్డీ ఆవగింజంతైనప్పటికీ, భద్రత దృష్ట్యా బ్యాంకుల్లో ఫిక్సెడ్ డిపాజిట్ల రూపేణా దాచుకుంటాం. కానీ బ్యాంకులు నష్టానబారిన పడి బోర్డు తిప్పేస్తే ఏంటి పరిస్థితి? మన డబ్బు భద్రమేనా? ఇన్నాళ్లూ అయితే సేఫ్‌గానే ఉండేది. ఇక మీదట అలా కుదరదు. నరేంద్ర మోదీ ప్రభుత్వం తెచ్చిన ఓ బిల్లు చట్టరూపం దాలిస్తే మన కొంప కొల్లేరే. అదే.. ఫైనాన్షియల్ రిజల్యూషన్ అండ్ డిపాజిట్ ఇన్సూరెన్స్ (ఎఫ్ ఆర్ డి ఐ) బిల్లు. ప్రస్తుతం ఇది పార్లమెంటరీ కమిటీ పరిశీలనలో ఉంది. దాని ఆమోద ముద్ర పొందితే- వెంటనే కేబినెట్ క్లియర్ చేయాలి.. ఆ తరువాత వచ్చే సమావేశాల్లోనే చట్టరూపం దాలుస్తుంది.

గతానికి.. ఇప్పటికీ తేడా..

గతంలో అయితే.. ఏదైనా బ్యాంకు దివాలా తీస్తే ప్రభుత్వం కొంత పెట్టుబడిని సాయంగా అందించి ఆ బ్యాంకు తన రుణ సమస్యలనుంచి విముక్తి అవడానికి సహాయం అందేది. దీన్ని "బెయిల్-అవుట్" ప్యాకేజీ అనేవారు. దీని ద్వారా డిపాజిటర్ల సొమ్ముకు భద్రత ఉండేది. కానీ కొత్త బిల్లులో కేంద్రం "బెయిల్-ఇన్" అనే క్లాజు చేర్చింది. బెయిల్ అవుట్ క్లాజ్‌కు ఈ బెయిల్-ఇన్ అనేది పూర్తిగా విరుద్ధమైనది. రిజల్యూషన్ కార్పొరేషన్ అనే వ్యవస్థ ఏర్పాటుకు ఈ బిల్లులో వీలు కల్పించారు. బ్యాంకులు దివాలా తీసే పరిస్థితి ఏర్పడితే వెంటనే ఈ కార్పొరేషన్ రంగంలోకి దిగి దాన్ని టేకోవర్ చేస్తుంది. ఏడాది కాలంలోగా సమస్యను పరిష్కరించడానికి ఓ రోడ్ మ్యాప్‌ను తయారు చేస్తుంది. అయితే అంతిమంగా ఆ సంస్థ సాయం చేసేది డిపాజిటర్లకు మాత్రం కాదు. బ్యాంకులకే. ఈ నేపథ్యంలోనే.. 'దివాలా తీసే బ్యాంకులకు సాయపడడమేలా' అన్నదే ఈ వ్యవస్థ ఏర్పాటు ఉద్దేశంలా కనిపిస్తోందంటూ దీనిపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ బిల్లులో నిబంధనల ప్రకారం..

- దివాలా తీసే బ్యాంకులు తమ వద్ద ఉన్న డిపాజిటర్ల డబ్బునే పెట్టుబడిగా పెట్టి అప్పులను తీర్చుకోవచ్చు.
- రిజల్యూషన్ కార్పొరేషన్ అనుమతి ద్వారా మన డబ్బును సదరు బ్యాంకువారు వాడుకోవచ్చు.
- బిల్లులో ఈ కార్పొరేషన్‌కు ఎంతగా తిరుగులేని అధికారాలు కట్టబెట్టారంటే.. దివాలా తీసిన బ్యాంకు అప్పులన్నింటినీ ఈ కార్పొరేషన్ రద్దు చేసేయవచ్చు. దీని అర్థం.. మనం కష్టపడి సంపాదించి దాచుకున్న డబ్బును కూడా బ్యాంకులు తిరిగి ఇవ్వక్కర్లేదు.
- మనం పిల్ల పెళ్లికో లేక చదువుకో ఓ పది లక్షల రూపాయలను ఐదేళ్లకు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశామనుకుందాం. బ్యాంకువారు దాని లాక్-ఇన్ పీరియడ్‌ను 20 ఏళ్లకు మార్చేయవచ్చు. అంటే ఏ అవసరం కోసం మీరు దాన్ని దాచుకున్నారో అవసరాన్ని తీర్చుకోవడానికి ఆ డబ్బు లభించదన్నమాట. ఈ

ఏంటీ బెయిల్-ఇన్ ?

దివాళా తీసే పరిస్థితిలో ఉన్న బ్యాంకుకు కొంత ఊరట కల్పించడానికి సెక్షన్ 52(1) కింద ఈ నిబంధనను చేర్చారు. దీని ప్రకారం- నష్టాలు కొంతవరకూ పూడ్చుకొని ఓ నిర్దిష్ట కాలావధి వరకూ లావాదేవీలు కొనసాగించడానికి, మార్కెట్‌లో విశ్వాసం తిరిగి సాధించడానికి కొంత పెట్టుబడిని సమకూరుస్తారు. అది కూడా ఓ స్కీం ద్వారా. ఈ స్కీంలో కూడా కొన్ని వివాదాస్పదమైన అంశాలున్నాయి. వీటి ప్రకారం: ఆ బ్యాంకుకున్న అన్ని రుణాలూ రద్దు చేసేయవచ్చు... లేక రుణాల కేటగిరీలో మార్పులు చేర్పులు చేయవచ్చు. ఖాతాదారుల సొమ్మును ఎలాగైనా మార్పు చేయవచ్చు.. డిపాజిట్ల కాలావధి మార్చేయొచ్చు.

రిజల్యూషన్ కార్పొరేషన్ ఏర్పాటు బిల్లులో ప్రధాన అంశం. దివాళా తీసే బ్యాంకు అప్పులు, ఆస్తులు అన్నింటినీ ఓ గట్టి ఆర్థికసంస్థ లేదా బ్యాంకుకు బదలాయిస్తారు..బ్యాంకును అందులో విలీనం చేసేస్తారు. జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్ ద్వారా లిక్విడేషన్ జరుపుతారు

డిపాజిటర్ల డబ్బుకు మాదీ భద్రత: జైట్లీ



డిపాజిటర్లు దాచుకున్న సొమ్ము ఎక్కడికీ పోదని, వారి హక్కులను పరిరక్షిస్తామని కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ హామీ ఇచ్చారు. బిల్లు స్టాండింగ్ కమిటీ పరిశీలనలో ఉందని, అటు బ్యాంకులు, ఆర్థిక రంగ సంస్థల ప్రయోజనాలనూ, ఇటు ఖాతాదారుల ప్రయోజనాలను కూడా కాపాడతామని ఆయన బుధవారం రాత్రి ట్విటర్‌లో పేర్కొన్నారు. ప్రజల గుండెల్లో దడ పుట్టించేలా ఉన్న ఈ ఎఫ్ఆర్‌డీఐ బిల్లు సారాంశం సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా వైరల్ కావడంతో ఆయన ఈ వివరణ ఇవ్వకతప్పలేదు. ఆర్థిక శాఖ కార్యదర్శి ఎస్ సి గార్గ్ కూడా ఓ వివరణ ఇచ్చారు. ఖాతాదారుల సొమ్ము పూర్తిగా భద్రమని, నిజానికి ఇపుడున్న రక్షణ చర్యలకంటే మరింత కట్టుదిట్టమైనవి చేరుస్తున్నామని, అటు పబ్లిక్ రంగ బ్యాంకులకు కూడా కొంత ఊరటనిచ్చే చర్యలున్నాయని వివరించారు.

నిర్ణయాన్ని కూడా బ్యాంకు సొంతంగా తీసేసుకుంటుంది. దీనికి మీ అనుమతి అక్కర్లేదన్నది బిల్లు సారాంశం.

- విధిలేని పరిస్థితుల్లో బ్యాంకు తన డిపాజిటర్లకిచ్చిన హామీలను నెరవేర్చనక్కరలేదన్నది మరో నిబంధన. దీని అర్థం.. మీరు దాచుకున్న డబ్బు పూర్తిగా నష్ట పోయే ప్రమాదం ఉన్నట్టే.
- మనం 15 లక్షలు సేవింగ్స్ బ్యాంకు అకౌంట్‌లో దాచుకుంటే దానిని లక్ష రూపాయలకు మార్చేయవచ్చు. లేదా ఆ 15 లక్షల మొత్తాన్ని తమకు నచ్చినట్లు ఐదేళ్లకో లేక పదేళ్లకో ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా మార్చేయవచ్చు. దేనికీ మీ అనుమతి తీసుకోరు.

నెహ్రూ హయాంలో లక్ష ఊరట

1961లో రెండు బ్యాంకులు దివాలా తీశాయి. దీంతో అప్పటి నెహ్రూ ప్రభుత్వం "డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్" అనే దానిని నెలకొల్పి.. ఏదైనా బ్యాంకు దివాలా తీస్తే డిపాజిటర్లకు రూ.లక్ష దాకా వారి పైకం తిరిగి చెల్లించే నిబంధనను చేర్చింది. ఇన్నాళ్లూ ఇదే నిబంధన అమల్లో ఉండేది. అప్పుడు లక్ష రూపాయల విలువ ఇప్పటి ద్రవ్యోల్బణంలో రూ.13 లక్షలయింది. కొత్త బిల్లు నాటి కార్పొరేషన్‌ను రద్దు చేసి కొత్త కార్పొరేషన్ ఏర్పాటుకు వీలుకల్పిస్తోంది. అంటే బ్యాంకు గనక దివాలా తీస్తే ఈ లక్ష రూపాయల నిబంధన సైతం వర్తించదు. కేంద్రం చెబుతోందే మంటే ఆ లక్ష రూపాయల తిరిగి చెల్లింపు నిబంధనే డిపాజిటర్ల డబ్బుకు భద్రతనిచ్చే మరో నిబంధనను చేరుస్తామని! అయితే ఎంత మొత్తానికి ఎంత మొత్తం తిరిగి ఇస్తారు.... అన్నది బిల్లులో లేదు. ఇది డిపాజిటర్లకు, ఆఖరికి ఆర్థికరంగ నిపుణులకు కూడా అనుమానాలు కలిగిస్తోంది. పార్లమెంటరీ కమిటీకి పంపిన బిల్లులో సైతం ఓ కీలక నిబంధనను చేర్చక పోతే ఎలా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎఫ్ఆర్‌డీఐ బిల్లులో చాలా మార్పులు జరగాల్సి ఉందని ఆగస్టులో ఆర్థికమంత్రి పేర్కొన్నారు. ఇది బ్యాంకులను నిలబెట్టడానికి ఉద్దేశించినదని, డిపాజిటర్ల డబ్బు విషయంలో అనుమానాలు అక్కర్లేదని సెలవిచ్చారు.



ఇజ్రాయెల్ రాజధాని.. జెరూసలెం!

- టెల్‌అవీవ్ నుంచి అక్కడకు..ఎంబసీ
- నేడు ప్రకటించనున్న డొనాల్డ్ ట్రంప్
- ట్రంప్‌పై రగులుతున్న అరబ్ దేశాలు
- మూడురోజుల నిరసనలకు పిలుపు

వాషింగ్టన్, డిసెంబరు 6 : ఇజ్రాయెల్ రాజధానిగా జెరూసలెంను అమెరికా గుర్తించనుంది. ప్రస్తుత రాజధాని టెల్ అవీవ్ నుంచి తమ రాయబార కార్యాలయాన్ని జెరూసలెంకు మార్చాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయించారు. ఈ విషయాన్నే స్వయంగా ఆయన బుధవారం అర్ధరాత్రి దాటిన తరువాత ప్రకటిస్తారని వైట్‌హౌస్ వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం జెరూసలెం ఇటు ఇజ్రాయెల్‌కు, అటు పాలస్తీనాకు పవిత్ర నగరంగా కొనసాగుతోంది. భవిష్యత్తులో ఏర్పడే తమ దేశానికి తూర్పు జెరూసలెంను రాజధానిగా చేసుకోవాలన్న ఆలోచనలో పాలస్తీనా పాలకులు ఉన్నారు. ఇలాంటి తరుణంలో అమెరికా తీసుకొన్న నిర్ణయం పశ్చిమాసియా వ్యవహారాల్లో పెను మార్పులను తీసుకురానుంది. ఈ పరిణామం సహజంగానే అరబ్ దేశాలను ఆగ్రహానికి గురి చేస్తోంది. మూడు రోజుల నిరసనలకు అవి పిలుపునిచ్చాయి. ట్రంప్ ప్రకటన చేయనున్న దృష్ట్యా.. అరబ్ దేశాల్లోని అమెరికా రాయబార కార్యాలయాల వద్ద భద్రతను పెంచారు. జెరూసలెం పాతనగరం, వెస్ట్ బ్యాంక్‌లను వదిలి రావాల్సిందిగా తమ ఉద్యోగులను అమెరికా అప్రమత్తం చేసింది. టెల్ అవీవ్‌లోని అమెరికా రాయబార కార్యాలయాన్ని జెరూసలెంకు మార్చాలని తన ప్రసంగంలో ట్రంప్ కోరనున్నారు. అయితే, ఈ ప్రక్రియ పూర్తి కావడానికి ఎంతలేదన్నా మూడేళ్ల పడుతుందని వైట్‌హౌస్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

బ్రిటన్ ప్రధాని హత్యకు కుట్ర

లండన్, డిసెంబరు 6: బ్రిటన్ ప్రధాని థెరెస్సా మేను హతమార్చేందుకు పన్నిన కుట్రను భద్రతా అధికారులు భగ్నం చేశారు. ఇందుకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని న్యాయస్థానంలో హాజరుపరిచారు. నవంబరు 28న అదుపులోకి తీసుకున్న ఇద్దరు వ్యక్తులను విచారించగా ఈ కుట్ర విషయం బయటపడిందని పోలీసులు తెలిపారు. వీరిద్దరినీ లండన్‌కు చెందిన జకారియా రహమాన్(20), బర్మింగ్‌హామ్‌కు చెందిన మొహమ్మద్ అఖిబ్ ఇమ్రాన్(21)లుగా గుర్తించారు. డౌనింగ్ స్ట్రీట్ గేట్లకు బాంబులు అమర్చి వాటిని పేల్చాలని దాంతో ఏర్పడే గందరగోళంలో ప్రధానిని కత్తులతో హతమార్చాలని రహమాన్ కుట్ర పన్నాడని పోలీసులు న్యాయస్థానానికి తెలిపారు.

2019 తర్వాతే ఎందుకు?

- 'అయోధ్య'ను ఎన్నికలతో ముడిపెడతారా?: మోదీ

న్యూఢిల్లీ, డిసెంబరు 6: రాజకీయంగా 'అయోధ్య' మళ్లీ రాజుకుంది. 2019 తర్వాత అయోధ్య విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టును కోరిన సీనియర్ న్యాయవాది, కాంగ్రెస్ నేత కపిల్ సిబల్ ఇరకాటంలో పడ్డారు. కాంగ్రెస్ కూడా ఈ విషయంలో ఎలా స్పందించాలో తెలియక తర్జన పడుతున్న సమయంలో సున్నీ వక్ఫ్‌బోర్డు మరో సంచలన ప్రకటన చేసింది. విచారణను 2019కు వాయిదా కోరాలని తాము సిబల్‌కు సూచించలేదని స్పష్టం చేసింది. పైగా ఈ సమస్యను త్వరగా కొలిక్కి తేవాలని ఆశిస్తున్నట్లు కుండబద్దలు కొట్టింది. అసలు ఆయన మా లాయరే కాదని చెప్పింది. అటు- కపిల్ సిబల్ చేసిన వాదనలను ప్రధాని మోదీ తప్పుపట్టారు. అనేక ఏళ్లుగా నలుగుతున్న సమస్యను ఎన్నికలతో ముడిపెడతారా అంటూ ప్రశ్నించారు. గుజరాత్‌లో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడిన ఆయన... దేశానికి మంచి జరిగే అంశాలను రాజకీయ ప్రయోజనాలతో ముడిపెట్టడం భావ్యం కాదన్నారు. కాగా, సిబల్ వాదనలతో ఏకీభవించడం లేదని సున్నీ వక్ఫ్‌బోర్డు చెప్పడం ద్వారా ఆయన కాంగ్రెస్ పార్టీ నేతగానే, పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు సుప్రీంలో వాదించినట్లు ఉందని బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా విమర్శించారు.

నేను మోదీని కాను.. మనిషిని: రాహుల్

న్యూఢిల్లీ, డిసెంబరు 6: కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ నిత్యావసరాల ధరల పెరుగుదలపై శాతాలను తప్పుగా ప్రస్తావిస్తూ చేసిన ట్వీట్లపై బీజేపీ నేతలు జోకులు పేలుస్తున్నారు. దీనిపై తనదైన శైలిలో స్పందించిన రాహుల్.. నేరుగా ప్రధాని మోదీని ఉద్దేశిస్తూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'నేను నరేంద్రబాయ్‌లా కాదు, మనిషిని. మనం తప్పులు చేస్తుంటాం, అందుకే జీవితం ఆసక్తిగా మారుతుంది' అంటూ రాహుల్‌గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'తప్పులు పట్టినందుకు థ్యాంక్స్, ఇదే విధానం కొనసాగించండి. నేను ఇంకా పరిణితి చెందడానికి ఉపయోగపడుతుంది. లవ్ యూ ఆల్' అంటూ ట్వీట్ చేశారు. గుజరాత్ అభివృద్ధిపైనా ట్విటర్‌లో ప్రధాని మోదీకి 8 ప్రశ్నలు సంధించారు రాహుల్. 'రాష్ట్రంలో 39శాతం మంది పిల్లలు పోషకాహారం లేక బాధపడుతున్నారు. భుజ్‌లోని ఒక ప్రభుత్వ ఆస్పత్రిని 'స్నేహితుడి'కి 99 ఏళ్లకు ఇచ్చేశారు. ఇది చాలు బీజేపీ ఏలుబడిలోని గుజరాత్‌లో ప్రజారోగ్య పర్యవేక్షణ ఎలా ఉందో తెలుసుకోవడానికి' అంటూ నిప్పులు చెరిగారు. కాగా, గుజరాత్ ఎన్నికలు రాహుల్‌ను నాయకుడిగా తయారు చేశాయని తన అధికారిక పత్రిక 'సామ్నా' సంపాదకీయంలో శివసేన పేర్కొంది. 'రాహుల్ ఇకపై ఎంత మాత్రం 'పప్పు' కాదు. ఈ విషయాన్ని బీజేపీ అంగీకరించాలి' అని పేర్కొంది.

నామినేషన్ తిరస్కారం

అన్యాయం: విశాల్

చెన్నై : ఆర్‌కే నగర్ నియోజకవర్గ నామినేషన్ల వ్యవహారంలో ఎన్నికల అధికారులు తనకు అన్యాయం చేశారని, ఇది ప్రజాస్వామ్యానికి దుర్దినమని సినీ నటుడు విశాల్ అన్నారు. ఈ విషయమై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి రాజేశ్ లఖానీకి బుధవారం ఫిర్యాదు చేశారు. త్వరలో రాష్ట్ర గవర్నర్ భన్వారీ లాల్ పురోహిత్‌కు కూడా ఫిర్యాదు చేస్తానని, ఆధారాలతో కోర్టులోనూ సవాలు చేస్తానని విశాల్ ప్రకటించారు.

నివురు గప్పిన నిప్పు

- బీజేపీపై గుజరాత్ ప్రజల్లో అసంతృప్తి
- వాగ్దానాలు నెరవేర్చలేదని ఆగ్రహం
- ముప్పును పసిగట్టిన కాషాయదళం
- రకరకాల కార్డులతో గట్టెక్కే వ్యూహం
- మోదీ ప్రతిష్ఠను ముడిపెట్టే యత్నం

(గుజరాత్ నుంచి ఆంధ్రజ్యోతి ప్రతినిధి ఎ. కృష్ణారావు)

గుజరాత్‌లో రెండు దశాబ్దాలుగా రాజ్యమేలుతున్న బీజేపీ పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. దాంతో ఎట్టి పరిస్థితుల్లో నెగ్గేందుకు ఆ పార్టీ రకరకాల ఆయుధాలను ప్రయోగిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ సొంత రాష్ట్రంలో బీజేపీ గెలవడం ముఖ్యమని, ఆయన దేశ దీర్ఘకాలిక ప్రయోజనాల కోసమే నిర్ణయం తీసుకున్నందువల్ల తాత్కాలిక కష్టాలు వచ్చాయని ఆ పార్టీ చెబుతోంది. ఇది గుజరాత్ ఆత్మగౌరవానికి సంబంధించిన సమస్యని, గుజరాతీలందరూ ఏకం కావాలనే ప్రచారం కూడా ఉధృతంగా సాగుతోంది. గుజరాత్‌లో కాంగ్రెస్ గెలిస్తే మళ్లీ మత కల్లోలాలు జరుగుతాయని, హిందువులు మైనారిటీలో పడిపోతారని చాపకింద నీరు లాగా ప్రచారం సాగుతోంది. ప్రజలు ఈ ప్రచారానికి ఎంత మాత్రం స్పందిస్తారన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇవన్నీ వాడేసిన కార్డులేనని, ఈసారి ప్రజలు నిశ్చితంగా తమ మనోభిప్రాయాలను ప్రతిస్పందింప చేస్తారని పరిశీలకులు చెబుతున్నారు. చాలాచోట్ల చేసిన వాగ్దానాలను నెరవేర్చలేదనే ఆగ్రహంతో నేతల్ని ప్రచారానికి రావద్దని కోరుతూ బ్యానర్లు పెట్టడం కనిపిస్తోంది. విద్యుత్ చార్జీలు తగ్గాలని, తాగునీరు కావాలని, పక్కా రోడ్లు వేయాలని ప్రజలు అధికంగా డిమాండ్ చేస్తున్నారు.

మోదీ భగీరథ సౌరాష్ట్రకేదీ?

సౌరాష్ట్ర ప్రాంతంలోని రాజ్‌కోట్, సురేంద్రనగర్, జామ్‌నగర్, భావనగర్, జునాగఢ్‌లో మంచి నీరు పెద్ద సమస్యగా మారింది. నెలకు మంచినీరు కొనుక్కోవాడానికే రు.1200 ఖర్చవుతుందని స్థానికులు అంటున్నారు. బీజేపీ ప్రభుత్వం వచ్చి 22 సంవత్సరాలైనా తాగునీరు తమకు రాలేదంటున్నారు. మోదీ కూడా మిషన్ భగీరథలాగా సౌనీ అనే పథకం చేపట్టారు. సౌరాష్ట్ర నర్మదా అవతరణ్ ఇరిగేషన్(సౌనీ) పేరిట చేపట్టిన ఈ పథకం ప్రకారం సర్దార్ సరోవర్ డామ్ నుంచి నీరు లిఫ్ట్ చేసి 115 ఆనకట్టలు, పైపులైన్ల ద్వారా 486 గ్రామాలకు నీరు సరఫరా చేయాలి. ఈ పథకం పూర్తి కాలేదు. దళితులు కోపంతో ఉండడం, సెరామిక్ టైల్స్ వ్యాపారులు జీఎస్టీతో దెబ్బతినడం సౌరాష్ట్రలో బీజేపీకి వ్యతిరేకంగా పరిగణిస్తోంది. సౌరాష్ట్ర, కచ్‌లలో 54 సీట్లు. గత ఎన్నికల్లో బీజేపీకి 42 సీట్లు కాంగ్రెస్‌కు 12 దక్కాయి. గత ఎన్నికల్లో కాంగ్రెస్ 26 సీట్లలో పదివేల కన్నా తక్కువ ఓట్లతో ఓడిపోయింది.

మూపూరికి రావొద్దు

సౌరాష్ట్రలో 19 గ్రామాల్లో ఇలాంటి బ్యానర్లు కనిపించాయి. మంచిరోడ్లు, స్వచ్ఛమైన నీరు కావాలని ప్రజలు కోరుతున్నారు. గిర్ అడవుల్లోని గడకియా అనే గ్రామంలో 200 కుటుంబాలు నీరు, పక్కారోడ్ల కోసం నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. మోర్బీ నియోజకవర్గంలోని గజడే గ్రామంలో నీరు, ఆసుపత్రి కోసం ధర్నాలు జరుగుతున్నాయి. అహ్మదాబాద్‌లోని పాల్డీ ప్రాంతంలో, భోక్రా, హటకేశ్వర్‌లో కూడా ప్రచారానికి రావద్దని బ్యానర్లు కనపడ్డాయి. ఇక సూరత్‌లో పటీదార్లు నివసించే కొన్ని సొసైటీల్లో బీజేపీ నేతలు ప్రవేశించే ధైర్యం చేయడం లేదు.

సచివాలయంలోనే వ్యతిరేకత

గాంధీనగర్‌లో ఒకప్పుడు ముఖ్యమంత్రిగా మోదీ 13 సంవత్సరాలు ఏలారు. ఇప్పుడు సచివాలయంలోనే ఉద్యోగులు పూర్తిగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా కనిపిస్తున్నారు. ఉద్యోగులపై తీవ్రనిఘా ఉంటుందని, సమాచారం పొక్కితే కఠిన చర్యలుంటాయని అధికారులు చెబుతున్నారు. గుజరాత్‌లో వివిధ రంగాల గురించి నివేదికలు బయటకు రావడం కష్టమని వారు చెబుతున్నారు. ఇతర సచివాలయాలతో పోలిస్తే గుజరాత్ సచివాలయంలో అవినీతి తక్కువే. కాంట్రాక్టుల కేటాయింపుల విషయంలో ఎవరికి ముట్టాల్సింది వారు ముట్టాల్సిందేనని అధికార వర్గాలు తెలిపాయి. చిన్నచిన్న పనుల్లో అవినీతి కనపడదని తెలుస్తోంది. ఉదాహరణకు ఒక ఉద్యోగి మార్చిలో పదవీ విరమణ చేస్తే ఏప్రిల్‌లో పింఛను ఇవ్వాల్సిందేనని, లేకపోతే కారకులైన వారిపై చర్య ఉంటుందని తెలుస్తోంది. ఏవైనా కాగితాలు లేక, ఇతర అంశాల కారణంగా ఫైలు క్లియర్ కాకపోతే తాత్కాలికంగా అడ్‌హాక్ పింఛను చెల్లిస్తారని ఒక ఉద్యోగి చెప్పారు.



మంత్రి లోకేష్‌ను సాయివర్షిణి కుటుంబ సభ్యులు

సాయివర్షిణికి ఉద్యోగం

అమరావతి, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): ఆత్మవిశ్వాసంతో ఇంజనీరింగ్ చదివింది. ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది. కంప్యూటర్ సైన్స్ చేసి, మంచి ఉద్యోగం సాధించాలనుకుంది. కానీ ఆమెకు మూగ, చెవుడు అవరోధంగా మారాయి. అలాంటి అమ్మాయి విషయం తెలిసి మంత్రి లోకేశ్ చలించిపోయారు. ఉద్యోగావశం కల్పిస్తానని భరోసా ఇచ్చారు. కృష్ణాజిల్లా చల్లపల్లి మండలం రామానగరం నివాసి దోనేపూడి సాయి వర్షిణి గురించి తెలుసుకున్న మంత్రి లోకేశ్ ఆమెకు ఉద్యోగ అవకాశం కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. వెలగపూడి సచివాలయంలోని ఆయన చాంబర్‌లో మంత్రి లోకేష్‌ను సాయివర్షిణి కుటుంబ సభ్యులు బుధవారం కలిశారు. ఏపీటీఎస్ ద్వారా మూడు నెలలు నైపుణ్య శిక్షణ ఇప్పించి, ఏపీ ఫైబర్ నెట్‌లో ఉద్యోగం కల్పిస్తున్నట్లు కుటుంబ సభ్యులకు లోకేశ్ భరోసా ఇచ్చారు.

విజయశాంతిపై మోసం కేసు కొట్టివేత



చెన్నై, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): ప్రముఖ సినీనటి విజయశాంతిపై నమోదైన మోసం కేసును కొట్టివేస్తూ మద్రాస్ హైకోర్టు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. చెన్నైలో రూ.5.21 కోట్ల విలువైన ఆస్తిని తనకు విక్రయిస్తానని నమ్మించి, మరొకరికి ఇచ్చారని ఆరోపిస్తూ విజయశాంతిపై ఇందర్‌చంద్ జైన్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను జార్జిటౌన్ కోర్టు తిరస్కరించింది. దీనిని వ్యతిరేకిస్తూ ఇందర్‌చంద్‌జైన్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు పెండింగ్‌లో ఉండగానే ఇందర్ చంద్ జైన్... చెన్నై ఎగ్మూర్ క్రైం కోర్టులో మరో పిటిషన్ వేశారు. దీంతో ఈ వ్యవహారంపై విచారణ జరపాలని ఎగ్మూరు కోర్టు కేంద్ర ఆర్థిక నేరవిభాగానికి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ విజయశాంతి మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌తో పాటు గతంలో విజయశాంతికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లు బుధవారం విచారణకు రాగా



9 నాటౌట్

ఆస్ట్రేలియా తర్వాత వరుసగా తొమ్మిది టెస్టు సిరీస్‌లు గెలిచిన జట్టుగా భారత్ రికార్డు సాధించింది. 2015 ఆగస్టులో శ్రీలంకపైనే సిరీస్ గెలిచి జైత్రయాత్రను మొదలుపెట్టిన భారత్ ఇప్పుడు అదే జట్టుపై రికార్డును పట్టేయడం విశేషం. ఆసీస్ 2005 అక్టోబర్ - 2008 జూన్ మధ్యలో వరుసగా 9 సిరీస్‌లు గెలిచింది.

వాళ్లది మనది ద్రానందం నవ చరితం..

తొలి ఇన్నింగ్స్‌లో శతక్కొట్టిన సీనియర్ ప్లేయర్ మాథ్యూస్ ఒక్క పరుగుకే పెవిలియన్ చేరాడు..! పాగ మంచు, కాలుష్యంతో ఎలాంటి ఇబ్బందీ కలుగలేదు..! ఇన్ని అనుకూలతల మధ్య ఫిరోజ్ షా కోట్లాలో ఆఖరి రోజును ఆరంభించిన కోహ్లీసేన విజయానికి అవసరమైన వికెట్లు తీయలేక చివరి టెస్టులో డ్రాతో సరిపెట్టుకుంది..!

ఇక.. అసాధారణంగా పోరాడితే తప్ప గట్టెక్కలేరనుకున్న లంకేయులు నిజంగా అద్భుతమే చేశారు..! 35/4తో ఓటమి అంచుల్లో నిలిచిన ఆ జట్టును యువ ఆటగాళ్లు ధనంజయ డిసిల్వ, రోషన్ సిల్వ వీరోచితంగా పోరాడి కాపాడారు..! శతకంతో చెలరేగిన డిసిల్వ.. అజేయ హాఫ్ సెంచరీతో కడదాకా నిలిచిన రోషన్.. ఆతిథ్య జట్టుకు విజయం అందకుండా చేశారు..!

అయితే.. ఢిల్లీలో గెలుపు దూరమైనా.. నాగ్‌పూర్ విజయంతో భారత్ 1-0తో సిరీస్‌ను గెలుచుకుంది..! తద్వారా దేశ క్రికెట్ చరిత్రలో తొలిసారి వరుసగా తొమ్మిది సిరీస్‌లు నెగ్గి కోహ్లీసేన కొత్త చరిత్రను లిఖించింది..! ఈ ఘనత సాధించిన ఆస్ట్రేలియాతో సరిసమానంగా సగర్వంగా నిలిచింది..!

మొత్తంగా.. కాలుష్యంతో తీవ్రంగా ఇబ్బంది పడిన పర్యాటక జట్టుకు ఈ మ్యాచ్ ఫలితం ఎంతో ఊరటనిస్తే.. తొలి ఇన్నింగ్స్‌లో అంత పెద్ద స్కోరు చేసి.. భారీ ఆధిక్యం దక్కించుకున్నా... రోజంతా బౌలింగ్ చేసి రెండే వికెట్లు తీసిన బౌలర్ల వైఫల్యం దక్షిణాఫ్రికా పర్యటనకు ముందు టీమిండియాకు ఓ హెచ్చరికే..!

ద్రాగా ముగిసిన ఆఖరి టెస్టు • పోరాడిన ధనంజయ, రోషన్
1-0తో సిరీస్ నెగ్గిన కోహ్లీసేన • 9 వరుస సిరీస్‌లతో రికార్డు

న్యూఢిల్లీ: భారత్-శ్రీలంక టెస్టు సిరీస్‌కు అనూహ్యమైన ముగింపు. గెలుపు ఖాయమనుకున్న కోహ్లీసేనను విజయం వెక్కిరిస్తే.. ఓటమి ముంగిట నిలిచిన శ్రీలంక అద్భుతంగా పోరాడి ద్రాతో గట్టెక్కింది. ధనంజయ డిసిల్వ (219 బంతుల్లో 15 ఫోర్లు, సిక్సర్‌తో 119), రోషన్ సిల్వ (154 బంతుల్లో 11 ఫోర్లతో 74 నాటౌట్) రాణించడంతో మూడో, ఆఖరి టెస్టును లంక ద్రాగా ముగించింది. 410 పరుగుల లక్ష్యంతో బుధవారం ఛేదన కొనసాగించిన పర్యాటక జట్టు 103 ఓవర్ల పాటు పోరాడి ఆట చివరకు 299/5 స్కోరుతో నిలిచి ఓటమి తప్పించుకుంది. డిసిల్వ, రోషన్‌తో పాటు డిక్‌వెలా (44 నాటౌట్), కెప్టెన్ చాందిమల్ (36) భారత బౌలర్లకు ఎదురొడ్డి నిలిచారు. ఐదోరోజు భారత బౌలర్లు రెండు వికెట్లు మాత్రమే తీయగలిగారు. కాగా, కెప్టెన్ కోహ్లీ 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్', 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'లు గెలుచుకున్నాడు. ఇరు జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ 10న ధర్మశాలలో మొదలవుతుంది.


ధనంజయ(119)

కుర్రాళ్ల పోరాటం.. బౌలర్ల వైఫల్యం

ఈ మ్యాచ్‌లో శ్రీలంక ఓటమి తప్పించుకుందంటే అది ధనంజయ డిసిల్వ అద్భుత శతక ఫలితమే. అతనికి అరంగేట్రం ప్లేయర్ రోషన్ సిల్వ అందించిన సహకారం.. ఆఖరి సెషన్‌లో డిక్‌వెలా పోరాటాన్ని కూడా తక్కువ చేయలేం. వాస్తవానికి ఆఖరి రోజును భారత్ సానుకూలంగానే ఆరంభించింది. ప్రమాదకర మాథ్యూస్ (1)ను ఆరో ఓవర్లోనే జడేజా పెవిలియన్‌కు చేర్చాడు. దాంతో ఆదిలోనే 35/4తో నిలవడంతో లంక ఓటమికి ఎంతో సమయం పట్టదనిపించింది. కానీ, కెప్టెన్ చాందిమల్‌తో కలిసి డిసిల్వ పోరాడాడు. ఈ క్రమంలో 98 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్‌లో నిలదొక్కుకున్న చాందిమల్‌ను లంచ్‌కు నాలుగు ఓవర్ల ముందు జడేజా క్లీన్ బౌల్డ్ చేసినా.. అది నోబాల్ కావడంతో లంక సారథి బతికిపోయాడు. అయితే, రెండో సెషన్ ఆరంభంలోనే చాందిమల్‌ను అవుట్ చేసిన అశ్విన్ 105 పరుగుల ఐదో వికెట్ భాగస్వామ్యానికి తెరదించాడు. ఈ ఆనందం ఎంతోసేపు నిలవలేదు. డిసిల్వకు రోషన్ తోడవడంతో పరిస్థితి తారుమారైంది. సమయం గడుస్తున్నకొద్దీ భారత బౌలింగ్ తీసికట్టుగా మారింది. ముఖ్యంగా అశ్విన్ తీవ్రంగా నిరాశ పరిచాడు. అయితే జడేజా మాత్రం షార్ప్ స్పిన్‌తో ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌ను పరీక్షించాడు. కానీ.. డిసిల్వ క్రీజు లోపలే ఉంటూ రవీంద్రను సులభంగా ఎదుర్కొన్నాడు. కొత్త కుర్రాడు రోషన్ కూడా ధనంజయతో పోటీ పడి షాట్లు ఆడాడు. 188 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్న డిసిల్వ కాసేపటికే కండరాలు పట్టేయడంతో రిటైర్డ్ హర్ట్‌గా పెవిలియన్‌కు చేరాడు. లంక 226/5తో పటిష్ఠ స్థితిలో టీ బ్రేక్‌కు వెళ్లగా.. చివరి సెషన్‌లో భారత బౌలర్ల నుంచి అభిమానులు అద్భుతాన్ని ఆశించారు. రెండో కొత్త బంతిని అందుకున్న పేసర్లు షమి, ఇషాంత్ వికెట్ తీయలేక పోయారు. ఆ తర్వాత బంతి మళ్లీ స్పిన్నర్ల చేతికి వచ్చినా ఫలితం లేకపోయింది. రోషన్‌తో పాటు డిక్‌వెలా వారిని సమర్థంగా ఎదుర్కొన్నారు. ఆఖర్లో జడేజా ఓవర్లో డిక్‌వెలా క్రీజు వదిలి వచ్చినా.. సాహా స్టంపౌట్ చేయలేక పోయాడు. చివరి సెషన్‌లో భారత్ ఒక్క వికెట్ కూడా తీయలేక ద్రాతో సరిపెట్టుకుంది.

భారత్ తొలి ఇన్నింగ్స్: 536/7డిక్లేర్డ్;
శ్రీలంక తొలి ఇన్నింగ్స్: 373;
భారత్ రెండో ఇన్నింగ్స్: 246/5డిక్లేర్డ్;
శ్రీలంక రెండో ఇన్నింగ్స్ (లక్ష్యం 410): కరుణరత్నె (సి) సాహా (బి) జడేజా 13, సమరవిక్రమ (సి) రహానె (బి) షమి 5, డిసిల్వ (రిటైర్డ్ హర్ట్) 119, లక్మల్ (బి) జడేజా 0, మాథ్యూస్ (సి) రహానె (బి) జడేజా 1, చాందిమల్ (బి) అశ్విన్ 36, రోషన్ (నాటౌట్) 74, డిక్‌వెలా (నాటౌట్) 44; **ఎక్స్‌ట్రాలు: 7;**
మొత్తం: 103 ఓవర్లలో 299/5; వికెట్ల పతనం: 1-14, 2-31, 3-31, 4-35, 5-147; **బౌలింగ్:** ఇషాంత్ 13-2-32-0, షమి 15-6-50-1, అశ్విన్ 35-3-126-1, జడేజా 38-13-81-3, విజయ్ 1-0-3-0, కోహ్లీ 1-0-1-0.



వావ్.. ఇండియా

హాకీ లీగ్ సెమీస్‌కు భారత్ • సడన్ డెత్‌లో బెల్జియం అవుట్

భువనేశ్వర్: పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు.. వారి ప్రోత్సాహంతో రెచ్చిపోయిన భారత జట్టు.. ఒలింపిక్ రజత పతక విజేత బెల్జియంపై అన్ని విభాగాల్లో పట్టు సాధించింది. ఫలితంగా బుధవారం జరిగిన వరల్డ్ హాకీ లీగ్ క్వార్టర్ ఫైనల్లో భారత్ పెనాల్టీ షూటౌట్‌లో 3-2తో నెగ్గి సెమీస్‌లో ప్రవేశించింది. నిర్ణీత సమయానికి ఇరు జట్లు 3-3 స్కోరుతో సమవుజ్జీలుగా నిలిచాయి. అనంతరం షూటౌట్‌లోనూ 2-2తో సమమవడంతో సడన్‌డెత్ అనివార్యమైంది. అందులో కీపర్ ఆకాష్ చిక్టే అద్భుత ప్రతిభతో గోల్‌కాకుండా ప్రత్యర్థిని అడ్డుకోగా.. హర్మన్‌ప్రీత్ తన గోల్‌తో భారత్‌కు విజయాన్ని ఖాయం చేశాడు. అంతకుముందు గుర్జాంత్‌సింగ్ (31వ నిమిషం), హర్మన్‌ప్రీత్ సింగ్ (35), రూపిందర్‌పాల్ సింగ్ (46) భారత్‌కు గోల్స్ అందించారు. బెల్జియం తరపున లూపెర్ట్ (38, 46), క్యూస్టెర్స్ (53) గోల్స్ సాధించారు. మ్యాచ్‌లో సింహ భాగం బెంచ్‌కే పరిమితమై 47వ నిమిషంలో బరిలో దిగిన కీపర్ ఆకాష్ చిక్టే షూటౌట్‌లో అద్భుత ప్రతిభతో ప్రత్యర్థి నాలుగు గోల్స్ అవకాశాలను అడ్డుకోవడంతో మ్యాచ్ సడన్‌డెత్‌కు మళ్లడం.. అందులో భారత్ ఘన విజయం సాధించడం విశేషం. మరో క్వార్టర్‌ఫైనల్లో ఆస్ట్రేలియా 4-1తో స్పెయిన్‌ను చిత్తుచేసింది. గురువారం జరిగే క్వార్టర్స్‌లో ఇంగ్లండ్- అర్జెంటీనా (సా.5:15), జర్మనీ-నెదర్లాండ్స్ (రా.7:30) తలపడ నున్నాయి. ఇంగ్లండ్-అర్జెంటీనా మ్యాచ్ విజేతతో భారత్ సెమీస్‌లో పోటీపడనుంది.

ఐపీఎల్ రిటెన్షన్, వేలం విధానాలు ఖరారు



చెన్నైకే ధోనీ

న్యూఢిల్లీ: రిటెన్షన్ (అట్టిపెట్టుకొనే) పాలసీ. ఐపీఎల్‌కు సంబంధించి ఈసారి తరచుగా వినపడుతున్న కొత్త పదం. వచ్చే సీజన్ నుంచి అమలులోకి రానున్న ఈ రిటెన్షన్ పాలసీ విధివిధానాలను బుధవారం ఢిల్లీలో సమావేశమైన ఐపీఎల్ పాలకమండలి ఖరారు చేసింది. క్రికెట్ పాలక మండలి (సీవోఏ) సభ్యులు కూడా భేటీకి హాజరయ్యారు. రిటెన్షన్ పాలసీ ప్రకారం ధోనీ మళ్లీ చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే)కే ప్రాతినిధ్యం వహించనున్నాడు.

రిటెన్షన్ పాలసీ ఇలా..

☛ 2018 ఐపీఎల్‌లో పాల్గొనే ఎనిమిది జట్లు.. రిటెన్షన్ విధానంలో గరిష్ఠంగా ఐదుగురు క్రికెటర్లను ఉంచుకోవచ్చు.

☛ రెండు పద్ధతుల్లో ఈ ఐదుగురు రిటెన్షన్ క్రికెటర్లను నిర్ధారిస్తారు. 1. నేరుగా అట్టిపెట్టుకోవడం 2. రైట్ టు మ్యాచ్ ద్వారా.

రైట్ టు మ్యాచ్ (ఆర్‌టీఎం) అంటే..

కొత్తగా జరిగే వేలంలో అమ్ముడైన క్రికెటర్ కోసం అంతే మొత్తం బిడ్డింగ్ వేసి ఓ జట్టు అతడిని దక్కించుకోవడాన్ని రైట్ టు మ్యాచ్ అంటారు. ఉదాహరణకు..ఉమేష్ యాదవ్‌ను కనుక కేకేఆర్ అట్టిపెట్టు కోకూడదని భావిస్తే అతడిని వేలంలో ఉంచుతారు. ఢిల్లీ డేర్‌డేవిల్స్ కనుక ఉమేష్‌ను రూ.రెండు కోట్లకు వేలంలో దక్కించు కుందనుకుంటే కేకేఆర్ రైట్ టు మ్యాచ్‌ను ఉపయోగించుకొని వేలంలో ఉమేష్ పలికిన ధర రెండు కోట్లకు అతడిని రిటైన్ చేసుకోవచ్చు. దాంతో అంత పెద్ద మొత్తంతో ఉమేష్‌ను ఢిల్లీ వేలంలో కొనుక్కున్నా అతడు ఆ టీమ్‌లో ఉండబోడన్నమాట.

☛ అయితే ఒక్కో జట్టు గరిష్ఠంగా ముగ్గురు ఆటగాళ్లను కూడా రిటైన్ చేసుకోవచ్చు. మిగిలిన ఇద్దరిని రైట్ టు మ్యాచ్ కార్డ్ ద్వారా అందుబాటులో ఉంచొచ్చు. అలాగే ఇద్దరు క్రికెటర్లను రిటైన్ చేసుకొని మరో ముగ్గురిని ఆర్‌టీఎంకు అందుబాటులో ఉంచవచ్చు. ఈ రెండు పద్ధతుల్లో మినహా మరే ఆప్షన్ ద్వారా ఏ జట్టు కూడా గరిష్ఠంగా ముగ్గురు ప్లేయర్లను రిటైన్ చేసుకోవడానికి అనుమతించరు. అంటే.. ఓ జట్టు ఏ ఆటగాడినీ రిటైన్ చేసుకోవద్దనుకున్నా లేదా ఒక్కరినే రిటైన్ చేసుకోవాలనుకున్నా ఆ జట్టుకు గరిష్ఠంగా మూడు ఆర్‌టీఎం కార్డులే అందుబాటులో ఉంటాయి.

రిటెన్షన్ ఎంతమందిని అంటే..

☛ భారత జట్టుకు ఆడిన క్రికెటర్లు గరిష్ఠంగా ముగ్గురిని
☛ గరిష్ఠంగా ఇద్దరు విదేశీ ఆటగాళ్లను
☛ గరిష్ఠంగా.. టీమిండియాకు ఆడని (అన్‌క్యాప్డ్) ఇద్దరు ఆటగాళ్లను

రిటెన్షన్ మొత్తం:

ఈసారి జట్లకు రూ. 80 కోట్ల చొప్పున అందుబాటులో ఉంటాయి. 2019కి అది 82 కోట్లకు 2020కి 85 కోట్లకు పెరుగుతుంది. ఈసారి ఓ జట్టు ముగ్గురు ప్లేయర్లను రిటైన్ చేసుకోదలిస్తే.. ఆ టీమ్ రూ. 33కోట్లు వెచ్చించాల్సి ఉంటుంది. మొదటి రిటైన్ క్రికెటర్‌కు 15 కోట్లు, రెండో రిటైన్ ఆటగాడికి 11 కోట్లు, మూడో రిటైన్ ప్లేయర్‌కు ఏడు కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ ఏదైనా జట్టు ఇద్దరు ఆటగాళ్లనే రిటైన్ చేసుకో దలిస్తే..రూ. 21కోట్లు వెచ్చించాలి. అందులో 12.5 కోట్లు మొదటి ప్లేయర్‌కు, 8.5 కోట్లు రెండో క్రికెటర్‌కు చెల్లించాలి. ఒకవేళ ఏదైనా జట్టు కేవలం ఒక ఆటగాడినే రిటైన్ చేసుకోదలిస్తే.. ఆ టీమ్ రూ. 12.50 కోట్లు చెల్లించాలి. ఓ టీమ్ అన్ క్యాప్డ్ క్రికెటర్‌ను రిటైన్ చేసుకుంటే.. ఆ జట్టు మొత్తం సొమ్ము నుంచి 3 కోట్లు మినహాయిస్తారు. 8 జట్లు ఒక్కోటి గరిష్ఠంగా 25 మందిని తీసుకోవచ్చు. కనీసం 18 మంది కచ్చితంగా ఉండాలి.


సీఎస్‌కే, ఆర్‌ఆర్‌కు రిటెన్షన్ ఇలా..

ఈసారి ఐపీఎల్ వేలంలో ఓ ట్విస్ట్ ఉంది. చెన్నై, రాజస్థాన్ జట్లు ఈ సీజన్ ఐపీఎల్‌లో పునఃప్రవేశం చేస్తున్నాయి. ఈ రెండు జట్లు ఐదుగురు క్రికెటర్లను ఇలా రిటైన్ చేసుకోచ్చు.

1. 2015లో సీఎస్‌కే, ఆర్‌ఆర్ జట్లలో ఉన్న క్రికెటర్లు

2. 2017లో రైజింగ్ పుణె సూపర్ జెయింట్స్, గుజరాత్ లయన్స్ జట్లలో ఉన్న ఆటగాళ్లు

దీనిప్రకారం.. 2015లో చెన్నై, రాజస్థాన్ జట్టులోలేని క్రికెటర్లు ఈసారి నేరుగా వేలంలోకి వెళతారన్నమాట. ఫలితంగా బెన్ స్టోక్స్, అలెక్స్ హేల్స్ ఈసారి వేలంలో ఉండాల్సి ఉంటుంది. ఇక 2015లో చెన్నైలో, 2017లో పుణె జట్టులో ఉన్న ధోనీ సీఎస్‌కేకు రిటెన్షన్‌కు అందుబాటులో ఉంటాడు.



ఒక్కటి కానున్న విరుష్క!

11న మిలాన్‌లో కోహ్లీ, అనుష్కల వివాహం?

న్యూఢిల్లీ: బోల్డ్ అండ్ బ్యూటిఫుల్ లవర్స్ విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ ఇక తమ ప్రేమ ప్రయాణానికి ఫుల్‌స్టాప్ పెట్టనున్నారు. వచ్చే వారంలో ఈ స్టార్ జోడీ వివాహబంధంతో ఒక్కటి కావాలని అనుకుంటున్నట్టు సమాచారం. ప్రస్తుతం శ్రీలంకతో చివరి టెస్టు ఆడేసిన కోహ్లీ తర్వాత ఇదే జట్టుతో జరిగే వన్డే, టీ20 సిరీస్‌లకు దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. అటు అనుష్క కూడా ఫిబ్రవరి వరకు షూటింగులకు విరామం ప్రకటించింది. దీంతో వీరిద్దరి ఈ బ్రేక్ వివాహం కోసమేనని తెలుస్తోంది. అయితే మీడియా హడావిడి లేకుండా ప్రశాంతంగా ఈ తంతు జరిగేందుకు ఈ జోడీ డెస్టినేషన్ వెడ్డింగ్‌ను ఎంచుకున్నట్టు సమాచారం. దీంతో వీరి పెళ్లి కూడా భారత్‌లో కాకుండా ఇటలీలోని మిలాన్ నగరంలో ఈనెల 11న జరగనుందట. 9 నుంచే వివాహ వేడుకలు ఉంటాయని వినికిడి. వీరిద్దరు దీన్ని పూర్తి వ్యక్తిగత వ్యవహారంగా భావిస్తుండడంతో క్రికెటర్లకు కూడా ఆహ్వానం అందడం లేదని సమాచారం. 21న ముంబైలో జరిగే రిసెప్షన్ కూడా సన్నిహితుల మధ్యే జరగనుందట. అయితే వివాహ వార్తను అనుష్క ప్రతినిధి ఖండించారు.

కాలుష్యంపై ఐసీసీకి లంక ఫిర్యాదు

కొలంబో: ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్నా తమ క్రికెటర్లను ఆడాలని ఒత్తిడి చేశారని శ్రీలంక క్రికెట్ బోర్డు.. ఐసీసీకి ఫిర్యాదు చేసింది. 'నలుగురు ప్లేయర్లు వాంతులు చేసుకున్నారు. ఇలాంటి వాతావరణంలో మేము ఆడలేమ'ని లంక క్రీడా మంత్రి దయాసిరి జయశేఖర చెప్పారు. తమ ఫిర్యాదుపై తగిన చర్యలు తీసుకుంటామని ఐసీసీ తెలిపిందన్నారు. కానీ కచ్చితంగా ఏవిధమైన చర్యలను ఐసీసీ తీసుకోనుందో సమాచారం లేదని చెప్పారు. కాగా, నాలుగో రోజు చివర్లో వెలుతురు సరిగా లేకపోయినా అంపైర్లు ఆటను కొనసాగించాలనే నిర్ణయం తీసుకోవడాన్ని లంక మేనేజ్‌మెంట్ ప్రశ్నిస్తోంది.

విష్ణు-ప్రణవ్ జోడీకి టైటిల్

తెనాలి అర్బన్: జాతీయ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో జాతీయ కోచ్ పుల్లెల గోపీచంద్ తనయుడు సాయివిష్ణు టైటిల్‌తో మెరిశాడు. గుంటూరు జిల్లా తెనాలిలో జరిగిన ఈ టోర్నీలో గోపీచంద్ అకాడమీకి చెందిన సాయివిష్ణు బాలుర డబుల్స్‌లో ప్రణవ్ రావుతో కలిసి టైటిల్ సాధించాడు. కాగా.. సింగిల్స్‌లో తెలంగాణకు చెందిన ప్రణవ్ రావు, అభిలాష టైటిళ్ల సొంతం చేసుకున్నారు.



బుధవారం జరిగిన అండర్-15 బాలుర డబుల్స్ ఫైనల్లో టాప్‌సీడ్, తెలంగాణ జోడీ సాయివిష్ణు-ప్రణవ్ రావు 21-14, 21-23, 21-12తో నాలుగో సీడ్ జయంత్ రాణా-అర్షద్ షేక్ ద్వయంపై మూడు గేమ్‌లపాటు పోరాడి గెలిచింది. ఇక అండర్-15 బాలుర సింగిల్స్ ఫైనల్లో రెండోసీడ్ ప్రణవ్ రావు (తెలంగాణ) 15-21, 23-21, 21-4తో మూడోసీడ్ జయంత్ రాణా(హరియాణా)పై గెలుపొందాడు. అండర్-15 బాలికల విభాగంలో తెలంగాణకు చెందిన అభిలాష 21-6, 21-12తో తస్నీమ్ మీర్ (గుజరాత్)పై విజయంతో టైటిల్ అందుకుంది.




ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు సై!

మెల్‌బోర్న్: అమెరికా టెన్నిస్ స్టార్ సెరెనా విలియమ్స్ మళ్లీ రాకెట్ పట్టేందుకు సిద్ధమైంది. వచ్చేనెలలో జరిగే ఆస్ట్రేలియన్ ఓపెన్‌తో పునరాగమనాన్ని ఘనంగా చాటాలని ఆరాట పడుతున్నట్లు ఈ టోర్నీ నిర్వాహకులు వెల్లడించారు. మూడునెలల గర్భవతిగా ఉన్న సమయంలోనే ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్ గెలిచిన 36 ఏళ్ల సెరెనా.. సెప్టెంబర్‌లో ఓ పాపకు జన్మనిచ్చింది. ఇప్పుడు మళ్లీ పూర్వ వైభవాన్ని చాటుకోవాలని ఉవ్విళ్లూరుతున్నది.

అడిలైడ్ టెస్టూ ఆసీస్‌దే

హడలెత్తించిన స్టార్క్, హాజెల్‌వుడ్ • ఇంగ్లండ్‌కు రెండో ఓటమి

అడిలైడ్: నాలుగో రోజు వరకూ ఇరువురికీ సమాన అవకాశాలున్న మ్యాచ్ ఆఖరి రోజు.. మిచెల్ స్టార్క్ (5/88), జోష్ హాజెల్‌వుడ్ (2/49) ధాటికి ఏకపక్షమైపోయింది. యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో ఇక్కడి అడిలైడ్ ఓవల్‌లో బుధవారం ముగిసిన రెండో టెస్టు (డే/నైట్) లోనూ ఆతిథ్య ఆస్ట్రేలియా అద్భుత విజయం సాధించింది. రూట్‌సేనను 120 పరుగుల తేడాతో చిత్తుచేసి సిరీస్‌లో 2-0తో ఆధిక్యంలో నిలిచింది. 354 పరుగుల లక్ష్య ఛేదనలో ఓవర్‌నైట్ స్కోరు 176/4తో ఐదోరోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్ మరో 57 పరుగులు మాత్రమే జోడించి 233 రన్స్ వద్ద ఆలౌటైంది. ఆరంభంలోనే క్రిస్ వోక్స్ (5)ను పెవిలియన్‌కు చేర్చిన హాజెల్‌వుడ్ పర్యాటక జట్టును దెబ్బకొట్టాడు. కెప్టెన్ జో రూట్(67) ఓవర్‌నైట్ స్కోరుకు ఒక్క పరుగైనా జోడించకుండా హాజెల్‌వుడ్ బౌలింగ్‌లోనే అవుటయ్యాడు. ఆ వెంటనే మొయిన్ అలీ(2) కూడా నిరాశపరిచాడు. ఈ దశలో బెయిర్‌స్టో (36) కొద్దిసేపు పోరాడే ప్రయత్నం చేశాడు. కానీ.. అతనితోపాటు ఓవర్టన్ (7), బ్రాడ్ (8)లను అవుట్ చేసిన స్టార్క్ ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌కు తెరదించాడు. కాగా.. మూడో టెస్టు ఈనెల 14న మొదలవుతుంది.





భారత్ నుంచి వందమంది బోల్ట్‌లు వస్తారు

న్యూఢిల్లీ: భారత క్రీడాసంస్కృతిలో ఇప్పుడిప్పుడే మార్పు కనిపిస్తున్నదని కేంద్ర క్రీడాశాఖ మంత్రి రాజ్యవర్ధన్‌సింగ్ రాథోడ్ అన్నారు. ఇదే తరహాలో క్రీడా అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషిచేస్తే.. భవిష్యత్‌లో మన దగ్గర నుంచి వందమంది ఉసేన్ బోల్ట్‌లు అవతరిస్తారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చేఏడాది మే-జూన్ మధ్యలో నిర్వహించే పాఠశాలస్థాయి, జాతీయ స్థాయి టాలెంట్ హంట్ గురించి బుధవారం ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాథోడ్ మాట్లాడారు. 'చిరుప్రాయం నుంచే ఆటల పట్ల ఆసక్తి పెంచుకుంటే అనతి కాలం లోనే అంతర్జాతీయస్థాయిలో అద్భుతాలు సృష్టించేందుకు అవకాశముంది. ఇందుకు ప్రభుత్వంతో పాటు అన్నివర్గాల నుంచి తోడ్పాటు లభిస్తే భారత్ నుంచి అనేకమంది ఉసేన్ బోల్ట్‌లు తయారవుతారని' పేర్కొన్నారు.





సెల్ఫీ తీసుకున్న కోతిగా వార్తల్లోకి ఎక్కిన నరుతోను 'పర్సన్ ఆఫ్ ది ఇయర్'గా పెటా ప్రకటించింది. ఇండోనేసియా దీవి సులవేసిలో 2011లో బ్రిటన్ ఫొటోగ్రాఫర్ డేవిడ్ స్లేటర్ కెమెరాను సిద్ధం చేస్తే 'క్లిక్' అనిపించి ఎంచక్కా సెల్ఫీ దిగింది. అప్పుడు ఆరేళ్ల వయసున్న నరుతోకే ఈ ఫొటోపై హక్కులు చెందాలంటూ పెటా కోర్టుకెక్కింది. ఇలా ఓ వానరానికి సంబంధించి వ్యాజ్యం వేయడం అదే తొలిసారి. ఈ ఫొటో ద్వారా లభించే ఆదాయంలో నాలుగో వంతు విరాళంగా ఇస్తానంటూ స్లేటర్.. కోర్టు తీర్పు వెలువడకముందే అంగీకరించడంతో వివాదానికి ఫుల్‌స్టాప్ పడింది. అంతరించిపోతున్న ఈ రకం జాతి కోతుల సంరక్షణకు ఈ మొత్తాన్ని వెచ్చిస్తారు.

మనకు దగ్గరలో మరో భూమి

గ్రహాంతరవాసులుండే అవకాశం

111కాంతి సంవత్సరాల దూరంలో సూపర్ ఎర్త్!

టొరంటో, డిసెంబరు 6: విశ్వంలో మనం ఒంటరేనా? లేదా మనలాగే వేరే ఏదో ఒక గ్రహంపై గ్రహాంతరవాసులు జీవిస్తున్నారా? ఏళ్లుగా ఖగోళ శాస్త్రవేత్తలను వేధిస్తున్న ప్రశ్న. ఒకవేళ ఉండి ఉంటే ఎక్కడున్నారు? ఈ విశ్వంలో ఏ మూలలో ఉన్నారు? మన పక్క పాలపుంతలోనే ఉన్నారా? అని తెలుసుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా, మన భూమికి 111 కాంతి సంవత్సరాల దూరంలో భూమిని పోలిన ఒక గ్రహం ఉందని, దానిపై జీవ మనుగడకు అవకాశం ఉందని కెనడాలోని యూనివర్సిటీ ఆఫ్ టొరంటో ఖగోళ శాస్త్రవేత్తలు తెలిపారు. ఆ గ్రహానికి 'కే2-18బీ' అని పేరు పెట్టినట్లు వెల్లడించారు. యూరోపియన్ సౌతర్న్ అబ్జర్వేటరీ ద్వారా సమాచారం సేకరించినట్లు పేర్కొన్నారు. లియో నక్షత్ర కూటమిలో ఎర్రని మరుగుజ్జు నక్షత్రం చుట్టూ ఆ గ్రహం తిరుగుతోందని వివరించారు. 2015లో ఈ గ్రహాన్ని కనుగొన్నపుడు నివాసయోగ్యమైన జోన్‌లో తిరుగుతున్నట్లు గుర్తించామని, దానిపై పూర్తి పరిశోధనలు చేశాక గ్రహంగా తేల్చినట్లు తెలిపారు. రాళ్లతో నిండిన ఆ గ్రహంపై మన భూమిలాగే వాయు వాతావరణం ఉందని, మంచు పొరలతో నిండి ఉందని పేర్కొన్నారు.





ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన బాలమల్లు అలియాస్ పుష్ప (రెడ్ మార్క్‌లో)

ఏడుగురు నక్సల్స్ మృతి

మహారాష్ట్రలో భారీ ఎన్‌కౌంటర్.. మృతుల్లో బెల్లంపల్లి మహిళ

మంచిర్యాల, భూపాలపల్లి/మహదేవపూర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్రలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గడ్చిరోలి జిల్లాలో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఈనెల 2 నుంచి ప్రజావిముక్తి గెరిల్లా సైనిక వారోత్సవాలు నిర్వహిస్తున్న మావోయిస్టులకు ఈ ఘటనతో గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లయింది. జింగనూరు అటవీ ప్రాంతంలో మంగళవారం రాత్రి పీఎల్‌జీఏ వారోత్సవాలు నిర్వహించారు. 80మందికిపైగా మావోయిస్టులు పాల్గొని అమరులైన మావోయిస్టులకు నివాళులర్పించారు. జింగనూరు అడవుల్లో కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా దళాలకు బుధవారం తెల్లవారుజామున మావోయిస్టులు ఎదురుపడడంతో పరస్పరం కాల్పులు జరుపుకొన్నారు. కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో ఐదుగురు మహిళలు ఉన్నట్లు గడ్చిరోలి డీఐజీ శరత్‌కుమార్ తెలిపారు. మిగిలినవారు జింగనూరు, పల్లెడు అటవీ ప్రాంతంలోకి పారిపోయారని వెల్లడించారు. మృతుల్లో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన ఆవుల బాలమల్లు అలియాస్ పుష్ప(42) కూడా ఉంది.

టీటీడీ ఆలయాల్లో ఎస్సీ, ఎస్టీ అర్చకులు

మొదటి బ్యాచ్‌కు పూర్తయిన శిక్షణ

న్యూఢిల్లీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): దేవాలయాల్లో తరతరాలుగా వస్తున్న కట్టుబాట్లకు చెల్లుచీటీ ఇచ్చిన కేరళ ప్రభుత్వం కోవలోనే.. తిరుమల తిరుపతి దేవస్థానం కూడా నడిచేందుకు సిద్ధమయింది. ఆరుగురు దళిత యువకులను అర్చకులుగా నియమించిన ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు తరహాలో పలువురు ఎస్సీ, ఎస్టీ యువకులను అర్చకులుగా నియమించేందుకు రంగం సిద్ధం చేసింది. టీటీడీ ఆధ్వర్యంలో వారికి శిక్షణ ఇస్తున్నామని.. ఇప్పటికే మొదటి బ్యాచ్ పూర్తయిందని, త్వరలో మరో బ్యాచ్‌ను ప్రారంభిస్తామని టీటీడీ ఈవో అనిల్ సింఘాల్ తెలిపారు. బుధవారం ఆయన ఢిల్లీలో విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో టీటీడీ ఆధ్వర్యంలో ధ్యానమందిరాలను, దేవాలయాలను నిర్మించామని.. అక్కడ ఆధ్యాత్మిక కార్యక్రమాలు బాగా జరుగుతున్నాయని వివరించారు. మరిన్ని దేవాలయాలను నిర్మించడానికి 4 ఐటీడీఏ ప్రాంతాల్లోని 500 గ్రామాలను ఎంపిక చేశామని, అవన్నీ గిరిజన ప్రాంతాలేనని వెల్లడించారు.

తొక్కే కదా.. అని తీసిపారేయొద్దు!



నారింజ తొక్కలతో థర్మోకోల్ కాలుష్యానికి చెక్

ఐఐటీ హైదరాబాద్ విద్యార్థుల ఆవిష్కరణ.. చైనాలో బంగారు పతకం

తొక్కే కదా అని తీసిపారేయడానికి వీల్లేదిక.. ఎందుకంటే నారింజ తొక్కలతో థర్మోకోల్ కాలుష్యానికి చెక్ పెట్టే కొత్త పద్ధతిని కనుగొన్నారు హైదరాబాద్ ఐఐటీ విద్యార్థులు. పర్యావరణానికి తీవ్రంగా హాని చేసే పదార్థాల్లో థర్మోకోల్ ఒకటి. ఇది భూమిలో కలవాలంటే కొన్ని వేల సంవత్సరాలు పడుతుంది. కానీ, దాన్ని రోజూ మనకు ఉపయోగపడే వస్తువుగా తయారు చేస్తే..? ఈ ఆలోచనే ఐఐటీ హైదరాబాద్ విద్యార్థులకు వచ్చింది. ఫలితంగా వారు కనుగొన్న నూతన విధానం ఇటీవల చైనాలో జరిగిన 'ఇన్వెన్షన్ అండ్ ఇన్నోవేషన్ ఫోరమ్'లో బంగారు పతకాన్ని తెచ్చిపెట్టింది.

ఇదీ విషయం..



నారింజ తొక్కలు, పోలిస్టిరిన్‌తో తయారు చేసిన బట్టలు

రోజూ మనం థర్మోకోల్‌ను ఏదో ఒక రూపంలో వాడుతుంటాం. దీన్ని పోలిస్టిరిన్ అనే పదార్థంతో తయారుచేస్తారు. ఈ పోలిస్టిరిన్‌ను రీసైకిల్ చేయాలంటే బాగా ఖర్చుతో కూడుకున్న పని. అందుకే పరిశ్రమలు దీన్ని రీసైకిల్ చేయడానికి ఇష్టపడవు. ప్రపంచవ్యాప్తంగా తయారయ్యే పోలిస్టిరిన్‌లో కేవలం 12 శాతమే రీసైక్లింగ్ అవుతోంది. మిగిలిందంతా వివిధ రూపాల్లో భూమిలోకి, సముద్రాల్లోకి చేరి పర్యావరణాన్ని కలుషితం చేస్తోంది. ఈ నేపథ్యంలో పోలిస్టిరిన్‌ను నారింజ తొక్కలతో రీసైక్లింగ్ చేసే విధానాన్ని ఐఐటీ హైదరాబాద్ విద్యార్థులు కనుగొన్నారు. కెమికల్ ఇంజినీరింగ్ విభాగం ప్రొఫెసర్ చంద్రశేఖర శర్మ నేతృత్వంలోని విద్యార్థుల బృందం దీన్ని కనుగొంది. "నారింజ తొక్కల్లో లెమోనిన్ అనే పదార్థం ఉంటుంది. పోలిస్టిరిన్‌ను ఈ లెమోనిన్ ద్రావకంలో నానబెట్టి దాంతో దారాన్ని తయారుచేస్తాం. ఆ దారంతో ఒక చదరపు అడుగు ఉండే బట్టను తయారు చేస్తాం. దానికి నూనెను పీల్చుకొనే గుణం ఉంటుంది" అని చంద్రశేఖరశర్మ వివరించారు. లెమోనిన్‌లో పోలిస్టిరిన్‌ను నానపెట్టడం నుంచి దారం తీసే దాకా ప్రక్రియ సులభతరమవడానికి ఒక యంత్రాన్ని కూడా తయారుచేశారు. ఈ మొత్తం ప్రయోగానికి శాస్త్ర, సాంకేతిక విభాగం రూ.37 లక్షల సాయం చేసింది. 'పర్యావరణానికి పాలిమర్స్ చాలా హాని చేస్తాయి. వాటిని చిన్నభాగాలుగా విడగొట్టి పర్యావరణానికి హాని లేకుండా చేయాలంటే చాలా ఖర్చవుతుంది. అంత ఖర్చు లేకుండా ఉన్న పదార్థాన్నే మళ్లీమళ్లీ వాడుకొంటే ఉపయోగముంటుంది. మా పద్ధతిలో పోలిస్టిరిన్ అణు నిర్మాణంలో మార్పురాదు. కానీ, దాన్ని మనకు సులభంగా దొరికే పదార్థంతో కలిపి ఉపయోగించుకోవడం వల్ల పర్యావరణానికి హాని కలగని పదార్థం తయారవుతుంది" అని చంద్రశేఖర శర్మ చెప్పారు. ప్రస్తుతం ఈ బృందం తాము కనుగొన్న నూతన విధానాన్ని వాణిజ్యస్థాయికి తీసుకెళ్లాలనే ఆలోచనలో ఉన్నారు. "మన వంటిళ్లలో రోజూ నూనె బిందువులు అటూ ఇటూ పడతుంటాయి. వాటిని ఎలాంటి బట్ట పెట్టి తుడిచినా పోవు. మేం తయారుచేసిన బట్ట ఆ నూనెను సులభంగా శుభ్రం చేస్తుంది. కొన్నిసార్లు సముద్రాలు, నదుల్లోనూ నూనె తెట్టులు ఏర్పడతాయి. వాటిని శుభ్రం చేయడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది" అని శర్మ చెబుతున్నారు. వీరి ఆవిష్కరణ ప్రపంచ దృష్టిని ఆకర్షించి.. పర్యావరణానికి మేలు చేయాలని ఆశిద్దాం.

నారింజ పంట దిగుబడి ప్రపంచంలో ఏటా 3.1 కోట్ల టన్నులు. నారింజ కాయలో తొక్క బరువే దాదాపు 50 శాతం ఉంటుందని నిపుణుల అంచనా. ఈ తొక్క నుంచి నూనెను తీస్తారు. దాన్ని రకరకాల సౌందర్య సాధనాల్లో ఉపయోగిస్తారు. ఈ తొక్కలను వ్యవసాయంలోనూ వినియోగిస్తారు.

- స్పెషల్ డెస్క్

రంగంలోకి చైనా తొలి 'స్మార్ట్' నౌక

బీజింగ్, డిసెంబరు 6: స్వదేశీ పరిజ్ఞానంతో చైనా తయారుచేసిన తొలి 'స్మార్ట్' నౌక షాంఘైలో విధులు ప్రారంభించింది. 179 మీటర్ల పొడవు, 32 మీటర్ల వెడల్పు, 15 మీటర్ల ఎత్తు, 38,800 టన్నుల సామర్థ్యం కలిగిన ఆ నౌక అత్యాధునిక నావిగేషన్ వ్యవస్థను కలిగి ఉందని ఆ దేశ అధికారులు తెలిపారు. రియల్ టైమ్ నావిగేషన్, వాతావరణ సమాచారాన్ని విశ్లేషించగలిగే వ్యవస్థలను ఇందులో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రమాదాలను ముందుగానే గుర్తించి హెచ్చరించేలా, జలాల్లో అనుకూల మార్గాలను చూపించేలా దీన్ని రూపొందించారట. ఈ నౌకను చైనా స్టేట్ షిప్‌బిల్డింగ్ కార్పొరేషన్ తయారుచేసింది.







'అనర్హత' నిర్ణయం సరైందే

కమిషనర్లూ ఇలా సత్వరమే నిర్ణయాలు తీసుకోండి

సీఐసీ వార్షిక సమావేశంలో ఉపరాష్ట్రపతి వెంకయ్య



న్యూఢిల్లీ, డిసెంబరు 6: జేడీయూ రాజ్యసభ సభ్యులు శరద్ యాదవ్, అలీ అన్వర్‌లపై అనర్హత వేటు వేయడాన్ని రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు సమర్థించుకున్నారు. సరైన నిర్ణయమే తీసుకున్నానని, ఇలాంటి విషయాల్లో జాప్యం చేయకూడదని అన్నారు. బుధవారమిక్కడ జరిగిన కేంద్ర సమాచార కమిషన్ 12వ వార్షిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమాచార కమిషనర్లు కూడా ఇలాగే పనిచేయాలని, సత్వరమే నిర్ణయాలు తీసుకొంటే పెండింగ్ కేసులు ఉండవని చెప్పారు. "ఇద్దరు ఎంపీలపై అనర్హత వేటు వేస్తూ ఆదేశాలు జారీ చేశా. తద్వారా ఇలాంటి పిటిషన్లపై మూన్నెల్లలోపే నిర్ణయం తీసుకోవాలన్న స్పష్టమైన అభిప్రాయాన్ని తెలియజేశా" అని వెంకయ్య చెప్పారు. మరోవైపు శరద్ యాదవ్, అలీ అన్వర్‌లకు ఏ మాత్రం నైతిక విలువలున్నా వెంటనే రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయాలని జేడీయూ పేర్కొంది.

పిల్లాడికి స్కూలు సీటు రాలేదని...

టెకీ ఆత్మహత్య!

సీటు కోసం 6లక్షలకు బేరం.. అడ్వాన్సుగా 2.5లక్షలు

డబ్బులు తిరిగివ్వని దళారి .. పెట్రోలు పోసుకొని నిప్పు

బెంగళూరు, డిసెంబరు 6: కొడుకును టాప్ స్కూల్‌లో చదివించాలనుకున్నాడు. అందుకోసం ఓ దళారికి రూ.2.5లక్షలు చెల్లించాడు. చివరకు ఆ స్కూల్లో సీటు రాకపోవడంతో మనస్తాపం చెందిన ఓ తండ్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బెంగళూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రితేష్‌కుమార్(35) తన ఏడేళ్ల కుమారుడికి ఓ ప్రముఖ స్కూల్లో సీటు కోసం ఓ ట్యుటోరియల్ సంస్థ యజమాని ఆదిత్య బజాజ్ సాయం కోరాడు. దీనికోసం అతడు రూ.6లక్షలు డిమాండ్ చేయడంతో అడ్వాన్సు కింద రూ.2.5లక్షలు ముట్టజెప్పాడు. అయితే ఆ బాలుడికి సీటు రాకపోవడంతో డబ్బు తిరిగిచ్చేయాలని అడిగాడు. రూ.1.25లక్షలు చెల్లించిన ఆదిత్య, మిగిలిన మొత్తానికి గడువు కావాలని కోరాడు. ఎన్ని సార్లు తిరిగినా డబ్బు ఇవ్వకపోగా, వచ్చే విద్యా సంవత్సరంలో సీటు ఇప్పిస్తానని చెప్పాడు. నమ్మకం లేని రితేష్.. గత బుధవారం ఆదిత్య నడుపుతున్న సంస్థ వద్దకు వెళ్లి సీసాలో వెంటతెచ్చుకున్న పెట్రోలును శరీరంపై పోసుకున్నాడు. తనకు ఇవ్వాల్సిన మొత్తం ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడానికి అగ్గిపుల్ల వెలిగించగానే ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. తీవ్రంగా గాయపడిన రితేష్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గత గురువారం మృతిచెందాడు. అతడిని కాపాడే ప్రయత్నంలో ఆదిత్యకూ స్వల్ప గాయాలయ్యాయి.



Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107
Editor : K. Srinivas, RNI No:3470/1960, Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.



మనం

జనం కోసం.. అక్షర యజ్ఞం..



AMARAVATHI | TIRUPATI | KURNOOL | TADEPALLIGUDEM | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

అమరావతి • సంపుటి: 2 • సంచిక: 7 • పేజీలు: 8+8 • వెల: రూ.5 • గురువారం • 7-12-2017 • www.manamnews.com • /manamnews

ఇంటర్ ఫస్టియర్‌లో
గ్రేడింగ్
మార్కులకు బదులుగా
కొత్త విధానం అమలు..
విద్యార్థుల్లో ఒత్తిడిని
తగ్గించేందుకే నిర్ణయం
ఈ ఏడాది నుంచే ఇంటర్‌లో
జంబ్లింగ్ విధానం
జనవరిలో టెట్: మంత్రి గంటా

విపరాలు 2లో..



బాబులాంటి నేత మనకు అవసరమా?
గ్రామస్థాయి నుంచి అవినీతే!
ఎలాంటి నాయకుడు కావాలో
మీరే ఆలోచించండి
పాదయాత్రలో వైసీపీ
అధినేత జగన్ పిలుపు

టీచర్ పోస్టులు 12370

మరో వారంలో డీఎస్సీ నోటిఫికేషన్.. మార్చిలో మూడురోజులు రాతపరీక్ష

జూన్‌లోగా నియామక ప్రక్రియ పూర్తి
1998 డీఎస్సీ అభ్యర్థులకూ న్యాయం
5వేల కోట్లతో స్కూళ్లలో వసతులు
మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడి



అమరావతి, డిసెంబరు 6 (మనం ప్రతినిధి):

రాష్ట్రంలోని లక్షలాది నిరుద్యోగులకు శుభ వార్త. ఎప్పటికప్పుడు వాయిదాలు పడుతూ వస్తున్న డీఎస్సీ-2018 ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ప్రకటనను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నెల 15న అన్ని సబ్జెక్టుల వారీగా డీఎస్సీ సిలబస్, నోటిఫికేషన్‌ను విడుదల చేస్తామని బుధవారం సచివాలయంలో రాష్ట్ర మానవవనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. మొత్తం 12,370 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. వచ్చే ఏడాది జూన్ 12 నాటికి నియామక ప్రక్రియ మొత్తం పూర్తిచేసి ఉపాధ్యాయులకు పోస్టింగ్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. ఇందుకోసం ఈ నెల 26 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 2 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగానే తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. మార్చి 23, 24, 26 తేదీల్లో జరిగే ఈ పరీక్షలకు అభ్యర్థులు సన్నద్ధం కావాలని సూచించారు. రాత పరీక్షలకు సంబంధించిన హాల్‌టిక్కెట్లను వచ్చే ఏడాది మార్చి 9 నుంచి అభ్యర్థులు వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. స్కూల్ అసిస్టెంట్ , ఎస్జీటీ, లాంగ్వేజ్ పండిట్ ఉద్యోగాలు 10,313తోపాటు తొలి దశలో మోడల్ పాఠశాలల్లో 1197 ఉద్యోగాలు, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం మరో 860 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నట్లు మంత్రి గంటా వెల్లడించారు. కాగా 1998, 2008, 2012 డీఎస్సీ అభ్యర్థుల సమస్యల పరిష్కరించడానికి ఎమ్మెల్సీ, అధికారులతో కమిటీ నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు. కమిటీ నివేదిక రాగానే అభ్యర్థులకు న్యాయం చేస్తామని చెప్పారు. రూ. 5వేల కోట్లతో ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించనున్నట్లు మంత్రి గంటా వెల్లడించారు.

షెడ్యూల్ వివరాలు ఇలా..
డీఎస్సీ నోటిఫికేషన్: డిసెంబర్ 15
దరఖాస్తుల స్వీకరణ: డిసెంబర్ 26 నుంచి ఫిబ్రవరి 8 (ఆన్‌లైన్‌లో)
హాల్‌టికెట్ల డౌన్‌లోడ్: మార్చి 9నుంచి ప్రారంభం
రాత పరీక్షలు: మార్చి 23, 24, 26
రాత పరీక్ష తొలి 'కీ' విడుదల: ఏప్రిల్ 9,2018
ఆన్‌లైన్ ద్వారా 'కీ' అభ్యంతరాల స్వీకరణ: ఏప్రిల్ 10 నుంచి 16 వరకు
తుది కీ విడుదల తేదీ: ఏప్రిల్ 30
మెరిట్ లిస్ట్ ప్రకటన: మే 5
ప్రొవిజనల్ సెలక్షన్, అభ్యర్థులకు సమాచారం: మే 11
సర్టిఫికెట్ల పరిశీలన (జిల్లాల వారీగా): మే 14 నుంచి 19 వరకు
అభ్యర్థుల మెడికల్ సర్టిఫికెట్‌ల స్వీకరణ: మే 31
జిల్లాల వారీ తుది జాబితా: జూన్ 1 నుంచి జూన్ 6
ఎంపికైన అభ్యర్థులకు పోస్టింగ్ ఆర్డర్లు, కౌన్సెలింగ్: జూన్ 8 నుంచి 11 వరకు

నా తిక్కకూ లెక్కుంది!
5 లో..

ఓటు రాజకీయం చేస్తే.. ఖబడ్దార్

- ఏ పార్టీకీ తొత్తును కాను... కాబోను
- అధికారం వచ్చాక సమస్యలు వదిలేశారు
- బాధ్యతలు విస్మరిస్తే ఎవరినైనా నిలదీస్తాం
- డీసీఐ ప్రైవేటీకరణను వ్యతిరేకించి తీరుతాం
- 'జనసేనా'ధిపతి పవన్ కల్యాణ్ స్పష్టీకరణ
- ఆందోళన చేస్తున్న సిబ్బందికి సంఘీభావం





మా గమ్యం.. మీ రాష్ట్రం!

భారత్‌లో పెట్టుబడులకు అదే సరైన స్థానం
కియా ప్రెసిడెంట్ హూన్ వూ పార్క్ వెల్లడి
సౌరవిద్యుత్ రంగంలో ఓసీఐ సహకారం
యూనిట్ల స్థాపనకు ఎల్‌జీ సానుకూలం
బాబు పర్యటనకు సానుకూల స్పందన

సియోల్, డిసెంబరు 6:

కియా పెట్టుబడుల విస్తరణకు ఆంధ్రప్రదేశ్‌ను సరైన స్థానంగా గుర్తించినట్లు ఆ సంస్థ ప్రెసిడెంట్ హూన్ వూ పార్క్ తెలిపారు. దక్షిణ కొరియా పర్యటనలో మూడో రోజు బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం పాల్గొన్న కియా మోటార్స్, కొరియాలోని ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన సంయుక్త బిజినెస్ సెమినార్‌లో హూ పార్క్ ప్రసంగించారు. ఏపీలో తమ పరిశ్రమకు అనుమతుల ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేశారని, ఏడాది పడుతుందనుకుంటే మూడు నెలల్లోనే తమకు కేటాయించిన మిగతా 5లో..

కోస్తాకు వాయుగండం

నేటినుంచి భారీ వర్షాలు

తీరప్రాంత జిలాల్లో
12 వరకు వర్షప్రభావం
అధికారులు అప్రమత్తం



విశాఖపట్నం, డిసెంబరు 6 (మనం న్యూస్):

కోస్తాంధ్ర ప్రాంతానికి మరోసారి భారీ వర్షాల ముప్పు పొంచి ఉంది. బంగాళాఖాతంలో బలపడిన అల్పపీడనం.. గురువారంలోగా తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఇది ఆగ్నేయ బంగాళాఖాతం నుంచి దక్షిణ కోస్తాంధ్ర, ఉత్తర తమిళనాడు దిశగా కదులుతుందని వెల్లడించింది. ఈ నెల 9వ తేదీకి వాయుగుండంగా బలహీనపడి అదేరోజు యానాం, కాకినాడ మధ్య తీరం దాటే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. అయితే మిగతా 5లో..

వాతావరణం



ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాత్రిపూట చలి సాధారణంగా ఉంటుంది. తీరప్రాంతంలో గాలుల తీవ్రత అధికంగా ఉంటుంది.

గరిష్ఠ ఉష్ణోగ్రత: 32 డిగ్రీలు
కనిష్ఠ ఉష్ణోగ్రత: 18 డిగ్రీలు
గాలిలో తేమ: 59 శాతం

ముహూర్తం

శ్రీహేవిళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, మార్గశిరమాసం, బహుళపక్షం, తిథి:చవితి ఉ.7.16, పంచమి తె.4.45; నక్షత్రం: పుష్యమి సా.7.54 తదుపరి ఆశ్లేష; శేషవర్జ్యం: 6.44 వరకు; దుర్ముహూర్తం: ఉ.10.03-10.48, మ.2.30-3.14; రాహుకాలం: మ.1.18-2.41; అమృతఘడియలు: మ.2.03-3.31.

సూర్యోదయం: 6.37
సూర్యాస్తమయం: 5.38

కాలుష్యం కాటు!



పిల్లల మెదడుకు శాశ్వత చేటు

దక్షిణాసియాలో పరిస్థితి తీవ్రం
4 పాయింట్లు పడిపోయే ఐక్యూ
ఊపిరితిత్తులకూ తీవ్రంగా ముప్పు.. గర్భస్థ శిశువులకూ ప్రమాదమే
నెలల పిల్లల్లో మరింత జాగ్రత్త అవశ్యం.. యూనిసెఫ్ నివేదిక వెల్లడి

5 లో..

సహకారం.. శూన్యం!

చక్కెర కర్మాగారాలకు శరగోపం

బకాయిలపై చేతులెత్తేసిన ప్రభుత్వం
త్రిశంకు స్వర్గంలో యాజమాన్యాలు
రోడ్డున పడ్డ వేలాది కార్మికులు

విశాఖ రూరల్, డిసెంబరు 6 (మనం న్యూస్):

సహకార కర్మాగారాల నెత్తిన రాష్ట్ర ప్రభుత్వం శరగోపం పెట్టింది. రాష్ట్రంలోని సహకార కర్మాగారాలను ఆదుకోలేమంటూ ప్రభుత్వం చేతులెత్తేయడంతో వేలాది కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయి. కర్మాగారాలు తమ బకాయిలు తామే చెల్లించుకోవాలని, ఇందులో ప్రభుత్వం చేసే సాయం ఏమీ లేదంటూ సుగర్ కేన్ కమిషనర్ ఇటీవలే ఉత్తర్వులు జారీచేశారు. దీంతో యాజమాన్యాల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. రాష్ట్రంలో ఏడు సహకార చక్కెర కర్మాగారాలు ఆర్థికభారంతో మూతపడ్డాయి. ఇందులో పనిచేసే కార్మికులకు కోట్లాది రూపాయలు చెల్లించాల్సి ఉంది. కార్మికుల బకాయిల మిగతా 5లో..



పోలవరం పూర్తి కావాల్సిందే..

- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ
- 22న పోలవరం సందర్శిస్తానని వెల్లడి
- గంటన్నరపాటు ఏపీ మంత్రి దేవినేని భేటీ



ఢిల్లీ, డిసెంబరు 6(మనంన్యూస్): డిసెంబర్ 22న పోలవరం ప్రాజెక్టును పరిశీలిస్తామని కేంద్ర జలవనరుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. పోలవరం ప్రాజెక్టుపై కేంద్రమంత్రి గడ్కరీ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఏపీ జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ప్రధాన గుత్తేదారు ట్రాన్స్ట్రాయ్ కంపెనీ ప్రతినిధి, పలువురు కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులు సమీక్షకు హాజరయ్యారు. 2019 నాటికి ఎట్టి పరిస్థితుల్లో పోలవరం ప్రాజెక్టు పూర్తికావాల్సిందేనని గడ్కరీ తేల్చిచెప్పారు. తాను ఆశించిన లక్ష్యంతో పనులు పూర్తి చేయకపోతే ఊరుకోనని స్పష్టం చేశారు. ప్రధాన గుత్తేదారు అనుకున్న లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాల్సిందేనన్నారు. ఉప గుత్తేదారులు కూడా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని, ప్రధాన గుత్తేదారు డబ్బులు ఇవ్వకపోతే తానే ఇస్తానని వెల్లడించారు. రూ.7లక్షల కోట్లతో పని చేయించా.. ఇదొక లెక్క కాదని, డబ్బుల విషయంలో ఎటువంటి ఇబ్బంది రాదని గడ్కరీ భరోసా ఇచ్చారు.

జనవరి 16 నుంచి మిలటరీ శిక్షణ

అమరావతి, డిసెంబరు 6(మనం ప్రతినిధి) :భారత మిలటరీ శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా గుంటూరు జిల్లా బాపట్ల మండలంలోని సూర్యలంక వద్ద సాయుధ దళానికి శిక్షణ ఇవ్వనున్నారు. జనవరి 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకూ 15 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలకు ఏపీ ప్రభుత్వం అనుమతిచ్చిందని రాష్ట్ర పొలిటికల్ కార్యదర్శి నాగులాపల్లి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణలో భాగంగా కాల్పుల శిక్షణ అనివార్యమైనందున సూర్యలంక చుట్టు పక్కల 100 కిలోమీటర్ల వరకూ అపాయకరమని... ఈ విషయంపై సూర్యలంక చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలను హెచ్చరించాలని గుంటూరు, ప్రకాశం జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు.


విజయవాడలో ఎగ్జిబిషన్ సందడి

- గాంధీ శిల్పబజార్‌కు విశేష స్పందన
- 6 రోజుల్లో 60వేల మంది సందర్శన
- 10వ తేదీవరకు స్టాళ్లు

విజయవాడ, డిసెంబరు 6(మనంన్యూస్): దేశంలో మన ప్రాచీన కళా రూపాలకు నిలయమైన వివిధ రాష్ట్రాలకు చెందిన హస్తకళా రూపాలు నగర ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్నట్లు విజయవాడ లేపాక్షి హ్యాండిక్రాఫ్ట్ మేనేజర్ వెంకటరమణప్ప ఒక ప్రకటనలో తెలియజేశారు. బుధవారం స్థానిక సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన గాంధీ శిల్ప బజార్-2017 దేశంలోని వివిధరాష్ట్రాలకు చెందిన 140స్టాళ్లను ఏర్పాటు చేశామన్నారు. అంతరిస్తున్న హస్తకళారూపాలను కాపాడటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకోవడంలో భాగంగా తయారీదారుడే అమ్ముకునే విధంగా ఈ స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం వల్ల తక్కువ ధరకే మన్నికగల వస్తువులు అమరావతి నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఈ ఆరు రోజులలో అరవైవేల మంది ప్రజలు స్టాల్స్‌ను సందర్శించినట్లు తెలిపారు. పదోతేదీ ఆదివారం వరకు ప్రతిరోజు ఉదయం 11గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుందన్నారు.

ఉన్మాది అల్లుడి కిరాతకం

- అత్తమామలపై గొడ్డలితో దాడి
- చికిత్స పొందుతూ మామ మృతి
- ఇల్లరికం రావడంతో చులకనైనట్లు భావన
- కడప జిల్లాలో దారుణ ఘటన



చిట్వేలి, డిసెంబరు 6: కడప జిల్లాలో దారుణం జరిగింది. నమ్మి పిల్లనిచ్చిన అత్త మామల పాలిట అల్లుడు ఉన్మాదిగా మారాడు. వారిపై గొడ్డలితో విచక్షణారహితంగా దాడి చేశాడు. ఈ ఘటనలో మామ ప్రాణాలు కోల్పోయాడు. అత్త ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఇల్లరికం ఉంటున్న తనను అత్తమామలు అవమానిస్తున్నారనే కారణంతో అల్లుడు ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు. పూర్తి వివరాల్లోకి వెళితే... కడప జిల్లా చిట్వేలి మండలంలోని సి.కందువారిపల్లెకు చెందిన కాకర్ల రామకృష్ణయ్య(60), నారాయణమ్మ(50) దంపతులు తమ మూడవ కుమార్తె లలితను శంకరయ్యకు ఇచ్చి పదేళ్ల క్రితం వివాహం జరిపించారు. పెళ్లయినప్పటి నుంచి శంకరయ్య అత్తమామల ఇంట్లోనే ఉంటున్నాడు. వారికి ఇద్దరు పిల్లలు. శంకరయ్య నాలుగేళ్ల క్రితం చిట్వేలిలో పైనాన్స్ వ్యాపారం చేశాడు. అయితే కొన్నాళ్లకు ఫైనాన్స్ వ్యాపారంలో నష్టాలొచ్చాయి. దీంతో ఆ వ్యాపారం మానేశాడు. అయినా వ్యాపార ప్రయత్నాలు పూర్తిగా మానుకోలేదు. మరో వ్యాపారాన్ని ప్రారంభించాడు. చిట్వేలిలోనే బియ్యం దుకాణాన్ని పెట్టుకున్నాడు. ఈ వ్యాపారంలో కూడా పోటీ పెరిగింది. తన దుకాణానికి ఎదురుగా ఉన్న వ్యక్తితో గొడవలు జరిగి.. శంకరయ్య బియ్యం వ్యాపారానికి కూడా స్వస్తి పలికాడు. అప్పటి నుంచి శంకరయ్య మానసిక ఒత్తిడికి లోనయ్యాడు. అందరిపైనా కోపంతో రగిలిపోయేవాడు. మంచిగా పలకరించినా ఆవేశంతో మాట్లాడేవాడు. శంకరయ్య తోడల్లుడు రవితో కలిసి అత్తమామలు సోమవారం ఉదయం మాట్లాడే ప్రయత్నం చేశారు. వ్యవహార శైలి మార్చుకోమని చెప్పారు.అత్తమామల సూచనతో మనస్తాపం చెందిన శంకరయ్య ఆగ్రహంతో ఊగిపోయాడు. బయట మాట్లాడుకుంటుండగా ఇంట్లోకి వెళ్లి తలుపులేసుకున్నాడు. దీంతో ఆందోళన చెందిన అత్తమామలు, ఇరుగుపొరుగు వారు బయటకు రావాల్సిందిగా కేకలు వేశారు. అయినా ఫలితం లేదు. భోజనానికి పిలిచినా రాలేదు. రాత్రి 10గంటలకు ఇంటి నుంచి బయటకు వచ్చిన శంకరయ్య భోజనం చేస్తున్న మామపై గొడ్డలితో దాడి చేశాడు. అడ్డుకోబోయిన అత్తపై కూడా దాడి చేశాడు. ఈ ఘటనలో మామకు తీవ్ర గాయాలు కాగా, అత్తకు భుజంపై గాయమైంది. భార్యా, అత్త కేకలు వేయడంతో అక్కడ నుంచి పారిపోయాడు. గాయపడిన అత్తమామలను చిట్వేలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయాకు తరలించారు. మామ రామకృష్ణయ్య మంగళవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. అల్లుడిపై అత్త పోలీసులకు ఫిర్యాదు చేసింది. రైల్వేకోడూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైసీపీ నేత దారుణ హత్య

- అనంతపురం జిల్లా ధర్మవరంలో ఉద్రిక్తత

అనంతపురం, డిసెంబరు 6: అనంతపురం జిల్లాలో పాత పగలు భగ్గుమన్నాయి. జిల్లాలోని ధర్మవరం మండలం బడన్నపల్లి గ్రామంలో వైసీపీ నేత చెన్నారెడ్డి(45) దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తుతెలియని వ్యక్తులు దారి కాసి చెన్నారెడ్డిపై దాడి చేశారు. వేటకొడవళ్లతో విచక్షణారహితంగా నరికి చంపారు. తన పొలంలో వరి పంటకు ద్విచక్ర వాహనంపై ఎరువును తరలిస్తుండగా చెన్నారెడ్డిని హతమార్చారు. ధర్మవరం రూరల్ సీఐ శివరాముడు, ఎస్ఐ యతీంద్ర ఘటనా స్థలిని పరిశీలించారు. పాతికేళ్ల క్రితం చెన్నారెడ్డి వర్గానికి, ప్రత్యర్థి వర్గానికి మధ్య గొడవలుండేవని గ్రామస్తులు చెప్పారు. చెన్నారెడ్డి కుటుంబాన్ని వైఎస్సార్ సీపీ నేత కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పరామర్శించారు. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో ఒక్కసారిగా హింసాత్మక ఘటన జరగడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు చెప్పారు.

ఉలిక్కిపడిన బెజవాడ



- పట్టపగలు మాజీ రౌడీషీటర్ దారుణ హత్య
- టీడీపీ నేతే చంపించాడని భార్య ఆరోపణ

విజయవాడ, డిసెంబరు 6: బెజవాడ నగరం మాజీ రౌడీషీటర్ హత్యతో ఉలిక్కిపడింది. నగరంలోని మాచవరం డౌన్ సమీపంలో మాజీ రౌడీ షీటర్ వేమూరి సుబ్రమణ్యం అలియాస్ సుబ్బు(35)ను దుండగులు పట్టపగలు నడిరోడ్డుపై దారుణంగా హత్య చేశారు. పాతకక్షలే హత్యకు కారణంగా తెలుస్తోంది. రోడ్డుపై ఉన్న సుబ్బును రెండు ద్విచక్రవాహనాలపై వచ్చిన ఆరుగురు వ్యక్తులు హత్య చేశారు. స్థానికులు వారిని సమీపించడంతో బైక్‌లపై పరారయ్యారు. ఊహించని ఈ ఘటనతో స్థానికులు కలవరపాటుకు గురయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలిని పరిశీలించారు. నగరంలో విస్తృత తనిఖీలు చేపట్టారు. హత్యకు గురైన సుబ్బు గతంలో కోర్టు దగ్గర వంగవీటి శంతన్‌కుమార్‌పై జరిగిన హత్యాయత్నం కేసులో నిందితుడిగా ఉన్నాడు. తెనాలికి చెందిన శాఖమూరి సురేంద్ర హత్యకు సుబ్బు గన్ కొనుగోలు చేసేందుకు ప్రయత్నించాడు. ఈ కేసులో విజయవాడ పోలీసులు సుబ్బును అరెస్టు చేశారు. అనంతరం హైదరాబాద్ పోలీసులకు అప్పగించారు. జైలు నుంచి బయటకు వచ్చిన ప్రత్యర్థులే సుబ్రమణ్యం హతమార్చి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే సుబ్బు కుటుంబ సభ్యుల వాదన అందుకు భిన్నంగా ఉంది. స్థానిక టీడీపీ నేత కాట్రగడ్డ శీను తన భర్తను చంపించాడని సుబ్బు భార్య ఆరోపించింది. గత నెలలో తన భర్త చేత గన్ కూడా అతనే తెప్పించాడని ఆమె వాపోయింది. పోలీసులకు ఈ విషయం తెలియడంతో తన భర్త ఈ కేసును తనపై వేసుకున్నాడనీ దుర్గ చెప్పింది. తను చెప్పిన హత్యలు చేయకపోవడం వల్లే తన భర్తను శీను చంపించాడని ఆమె ఆరోపించింది. ఈ కేసుపై డీసీపీ మాట్లాడుతూ రెండు వర్గాల మధ్య జరిగిన గొడవలో సుబ్బు చనిపోయాడని చెప్పారు. సుబ్బుపై గతంలో కూడా పలు కేసులు నమోదైనట్లు ఆయన తెలిపారు. హత్యకు తుపాకి ఉపయోగించలేదని, కత్తితో నరికి చంపారని డీసీపీ వెల్లడించారు. నిందితులు ఎవరైనా ఉపేక్షించేది లేదని, అయితే సుబ్బు హత్య వెనుక రాజకీయ శక్తుల ప్రమేయం ఉందో.. లేదో త్వరలో తేలుస్తామని డీసీపీ గజరాజ గోపాల్ చెప్పారు.

ఇంటర్ ఫస్టియర్‌లో గ్రేడింగ్

మార్కులకు బదులుగా గ్రేడింగ్ విధానం అమలు.. విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించేందుకే నిర్ణయం

- ఈ ఏడాది నుంచే ఇంటర్‌లో జంబ్లింగ్ విధానం
- జనవరిలో టెట్: మంత్రి గంటా



అమరావతి, డిసెంబరు 6(మనం ప్రతినిధి): ఏపీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు సంబంధించి విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. తొలిసారిగా ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షా ఫలితాల్లో మార్కులకు బదులుగా గ్రేడింగ్ విధానాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రకటించారు. అంతేకాదు, ఈ ఏడాది నుంచి ఇంటర్‌లో జంబ్లింగ్ విధానం ప్రవేశపెడుతున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందించాలనేది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి గంటా తెలిపారు. బుధవారం డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటన చేసిన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ ఏడాది డిసెంబర్‌లో, లేదా వచ్చే ఏడాది జనవరిలో టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్(టెట్) నిర్వహించనున్నామని మంత్రి వెల్లడించారు. విద్యార్థులపై చదువు పేరుతో ఒత్తిడి తెస్తే సహించేది లేదని ఆయన పైవేట్ విద్యాసంస్థలను హెచ్చరించారు. ఇప్పటికే రాష్ట్రంలో అన్ని పైవేటు, కార్పొరేట్ యాజమాన్యాలకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశామన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ప్రభుత్వం జీతాలు చెల్లించడం లేదంటూ ప్రతిపక్ష నేత జగన్ ఆరోపణలు చేయడాన్ని మంత్రి తప్పుబట్టారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు మోడల్ స్కూల్ టీచర్లకు రూ.82 కోట్లు కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని గుర్తు చేశారు. కాగా చిత్తూరు జిల్లాలో నవవధువుపై దాడికి పాల్పడిన ఉపాధ్యాయుడు రాజేష్‌ను విధుల నుంచి తొలగించినట్లు మంత్రి గంటా వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్, ఇంటర్ విద్యా కమిషనర్ ఉదయలక్ష్మి, ఉన్నత విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

పవన్ చెప్పినవి పరిష్కరిస్తాం : గంటా

జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాష్ట్రానికి సంబంధించి ఎలాంటి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి గంటా శ్రీనివాసరావు చెప్పారు. విశాఖలో అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ డీసీఐ పైవేటీకరణ చేయాలన్న డిమాండ్‌ను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళతామని చెప్పారు.ప్రజల సమస్యలను పవన్ మాత్రమే కాదు... ఏ రాజకీయ పార్టీ తమ దృష్టికి తీసుకొచ్చినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల పర్యటనకు సంబంధించి పవన్ ఒకరోజు ముందే వివరాలను విడుదల చేశారు. అందులో ఉన్న అంశాలపై మంత్రి గంటా ఈ విధంగా స్పందించారు.



ఉపాధి కూలీల వేతనం పెంచండి!

- వేతనదారులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి
- 'ఉపాధి' టార్గెట్‌లు త్వరగా పూర్తి చేయాలి
- అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం

అమరావతి, డిసెంబరు 6(మనం ప్రతినిధి): ఉపాధి హామీ కూలీలకు ఇస్తున్న సగటు వేతనాన్ని పెంచే యోచనలో ఉన్నట్లు ఏపీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ప్రస్తుతం ఇచ్చే సగటు వేతనం రూ.141 నుంచి త్వరలోనే రూ.165 పెంచేందుకు చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన సచివాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. 1839 గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద 10 లక్షల కన్నా తక్కువ ఖర్చుతో పనులు జరిగాయని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. గత ఆరు నెలల్లో తక్కువ పనులు జరిగిన గ్రామాలను సగానికి పైగా తగ్గించగలిగామని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అయితే ఉపాధి హామీ పథకం అమలు కాని గ్రామాల విషయంలో మంత్రి అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. 13 పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం కింద ఒక్క పని కూడా ఎందుకు జరగలేదని అధికారులను ప్రశ్నించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు లేని చోట వెంటనే నియామకాలు జరగాలని, పెండింగ్‌లో ఉన్న 890 మంది ఫీల్డ్ అసిస్టెంట్‌లను వెంటనే నియమించాలని మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు. అయితే 2 లక్షల 91 వేల కుటుంబాలకు 100 రోజుల పనిదినాలు కల్పించామని మంత్రి చెప్పారు. 7 లక్షల కుటుంబాలకు 100 రోజుల పనిదినాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నామని అధికారులు లోకేష్‌కు వివరించారు. పంచాయతీలకు సంబంధించిన ఇతర సమస్యలపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. డంపింగ్ యార్డుల నిర్మాణం, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు, మరుగుదొడ్ల నిర్మాణం, ఆట స్థలాలు, శ్మశాన వాటికలు, పంట కుంటల నిర్మాణంపై జిల్లాల వారీగా అధికారులతో మంత్రి చర్చించారు. ఎన్టీఆర్ జలసిరి-2 కార్యక్రమంలో భాగంగా 35 వేల బోర్‌వెల్స్ తవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని.. ఇప్పటివరకూ 17,749 బోర్‌వెల్స్ తవ్వించామని అధికారులు మంత్రికి వివరించారు. ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు అవసరమయ్యే మూడో వైర్ ఏర్పాటుకు విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకోవాలని మంత్రి లోకేష్ అధికారులకు సూచించారు.

బాబులాంటి నేత మనకు అవసరమా?

- ధర్మం లేని బాబు పాలన..
- గ్రామస్థాయి నుంచి అంతటా అవినీతే !
- సంక్షేమ పథకాలకూ లంచం ఇవ్వాల్సిందే..!
- ఎలాంటి నాయకుడు కావాలో మీరే ఆలోచించండి
- పాదయాత్రలో వైసీపీ అధినేత జగన్



అనంతపురం, డిసెంబర్ 6(మనం న్యూస్): చంద్రబాబు లాంటి నాయకుడు మనకు అవసరమా అని ఏపీ ప్రతిపక్ష నేత, వైసీపీ అధినేత జగన్ ప్రజలను ప్రశ్నించారు. అనంతపురం జిల్లాలో పాదయాత్రలో భాగంగా తరిమెల గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. తరిమెల గ్రామం రాజకీయంగా చైతన్యవంతమైందని, ఈ గ్రామం నుంచి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఈ మట్టి నుంచి పెద్ద పెద్ద నాయకులు వచ్చారని, తరిమెల నాగిరెడ్డిని ఇప్పటికీ మర్చిపోలేరని జగన్ కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనను తరిమెల నాగిరెడ్డి చూసి ఉంటే ఏం చేసేవారోనని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పెన్నా నది మీదుగా తరిమెల గ్రామానికి వంతెన కావాలని అడుగుతున్నా.. చంద్రబాబు పట్టించుకోవడం లేదని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగేళ్లుగా చంద్రబాబు పాలన అబద్ధాలు, మోసాలతో నిండిపోయిందని విమర్శించారు. రాజధాని దగ్గర నుంచి గుడి భూముల వరకు, ఇసుక నుంచి మట్టి వరకు, చంద్రబాబు దగ్గర నుంచి గ్రామస్థాయి జన్మభూమి కమిటీల వరకు అంతటా అవినీతి కూరుకుపోయిందని విమర్శించారు. గ్రామాల్లో పింఛన్‌కు, బియ్యానికి, మరుగుదొడ్లకు లంచం ఇవ్వాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. 2014 ఎన్నికల సమయంలో చంద్రబాబు ఏమి మాటలు చెప్పారో ఒకసారి నాలుగేళ్లు వెనక్కు వెళ్లి మనం ప్రశ్నించుకోవాలన్నారు. ఇలాంటి వ్యక్తిని చూశాక మనకు ఎలాంటి నాయకుడు కావాలో ఆలోచించుకోవాలని జగన్ ప్రజలనుద్దేశించి వ్యాఖ్యానించారు.

గల్ఫ్‌లో తెలు'గోడు'



ఉపాధి కోసం వలసలు

- ఎడారి దేశాల్లో నరకయాతన
- మాఫియాగా నకిలీ ఏజెంట్లు
- అందమైన జీవితాన్ని చూపి వల
- కష్టాల సుడిగుండంలో అభాగ్యులు
- విడిపించే దిక్కులేక మగ్గిపోతున్న బాధితులు
- రాయలసీమ జిల్లా వారే అధికం!

కడప, డిసెంబరు 6 (మనం బ్యూరో న్యూస్): సొంత గడ్డలో కరువు రక్కసి కోరలు.. పెద్దలకు వ్యవసాయ పనుల లేమి.. యువతకు నిరుద్యోగ సమస్య.. వెరసి ఎక్కడో సుదూర తీరాన ఏదో అందమైన ఆశ. పని దొరికితే పొట్ట నింపుకోవచ్చు.. కుటుంబానికి అండగా నిలవొచ్చు అనే కోరికతో ఎడారి దేశానికి వలస వెళ్తున్నారు. ఇరు తెలుగు రాష్ట్రాలోనూ ఏటా గల్ఫ్ దేశాలకు వందల సంఖ్యలో వలస వెళ్తున్నారు. కానీ అక్కడికి వెళ్లేందుకు సరైన మార్గం తెలియక ఏజెంట్ల మాయలో చిక్కి మోసపోతున్నారు. లక్షల్లో జీతమని చెప్పి అందినకాడికి దోచుకుని విమానం ఎక్కించి దళారులు చేతులు దులిపేసుకుంటున్నారు. దేశం కాని దేశంలో అడుగుపెట్టినప్పటి నుంచి అభ్యాగులకు నరకయాతన తప్పడం లేదు. అప్పులు చేసి మరీ ఎడారి దేశాల్లో అడుగుపెట్టిన బడుగు జీవులు.. అక్కడ వారు పెట్టే చిత్రహింసలు అనుభవిస్తూ తిరిగి రాలేక.. అక్కడ ఉండలేక నానా అగచాట్లు పడుతున్నారు. అక్కడి షేక్‌ల చేతులో చిత్ర హింసలు అనుభవిస్తూ బతుకీడుస్తున్న వారు కొందరైతే... వారి బారినుంచి తప్పించుకునే ప్రయత్నం చేసి షేక్‌ల అక్రమ కేసుల వేధింపులతో అక్కడి జైళ్లలో మగ్గుతున్నారు. ఇలా ఏటికేడు బాధితులు పెరుగుతున్నా.. పాలకులు దృష్టి పెట్టలేకపోవడంతో ఎందరో అభాగ్యులు ముప్పతిప్పలు పడుతున్నారు. ఏపీలో ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో బాధితుల సంఖ్య ఎక్కువగా ఉంటోంది. ఇటీవల కడప జిల్లాకు చెందిన ఓ మహిళ అరబ్‌లో చిక్కుకుని స్వస్థలంలో భర్త మరణించినా తిరిగి పంపేందుకు షేక్ ఒప్పుకోలేదు. లక్షల రూపాయలు పెట్టి కొనుకున్నానని, డబ్బు చెల్లిస్తే కానీ పంపనంటూ చిత్రహింసలు పెట్టసాగాడు.

అవగాహన లేమి

ఇలాంటి కేసులు అనేకం ఉంటున్నాయి. జిల్లాలోని రాజంపేట, రైల్వేకోడూరు, రాయచోటి, ప్రొద్దుటూరు, కడప, ఒంటిమిట్ట, నందలూరు ప్రాంతాలకు చెందిన వారు ఎక్కువగా గల్ఫ్ బాట పడుతున్నారు. ఎక్కువ మంది కువైట్, సౌదీఅరేబియా, దుబాయ్, ఖతార్ దేశాలకు వెళ్తున్నారు. అక్కడ పరిస్థితులు సరిగా లేక కొందరు నరయాతన అనుభవిస్తూ చివరకు తనువు చాలిస్తున్నారు. వారిని ఇటీవల జరుగుతున్న గల్ఫ్ మోసాలను దృష్టిలో పెట్టుకొని పోలీసులు, ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా గల్ఫ్ దేశాలకు ఎక్కువగా వెళ్తున్న ప్రాంతాల్లో ప్రత్యేక సెల్ వంటివి ఏర్పాటు చేయాలని బాధిత కుటుంబాలు కోరుతున్నాయి. ఇక భవిష్యత్తులో తమలా ఎవరూ మోసపోకుండా చూడాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఇటీవల కడప జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బాబూజీ అట్టాడ సరికొత్త పథకాన్ని అందుబాటులోకి తెచ్చారు. గల్ఫ్ దేశాలకు వెళ్లేవారు తమ సమాచారాన్ని ఇచ్చి వెళితే వారి బాగోగులను ఎప్పటికపుడు తెలుసుకుంటూ కష్టాల బారిన పడుతుంటే వారిని తిరిగి స్వదేశానికి తీసుకొచ్చేందుకు వీలుగా చర్యలు చేపట్టారు.

గల్లీకో గల్ఫ్ ఏజెంట్!

గల్ఫ్‌కు పంపుతాం.. మంచి జీతంలో పని చూపిస్తామంటూ గల్లీకో గల్ఫ్ ఏజెంట్ తయారవుతున్నాడు. వాస్తవానికి కడప జిల్లానే తీసుకుంటే అధికారికంగా ఉన్న గల్ఫ్ ఏజెంట్లు ముగ్గురు మాత్రమే కానీ అనధికారికంగా 700 మంది వరకు చలామణీ అవుతున్నారు. వీరికి పై స్థాయిలో కూడా పెద్ద ఏజెంట్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఓ వ్యక్తి గల్ఫ్‌కు వెళ్లాలంటే ముగ్గురు ఏజెంట్లు చేతులు మారి వెళ్తున్నారు. అసలు ఏజెంటు ఎవరనేది తెలియడం లేదు. నమ్ముకున్న కుటుంబసభ్యులు వీధిన పడుతున్నారు.

ఉపాధి కోసం

గల్ఫ్ దేశాల్లో అడుగు పెడుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజల్లో చాలా మంది తీరా అక్కడికి వెళ్లాక కానీ తాము మోసపోయినట్లు తెలుసుకోలేకపోతున్నారు. ఎలాగోలా కొంత మంది తీసుకెళ్లిన డబ్బును ఖర్చు చేసి స్వస్థలాలకు చేరుకుంటున్నారు. కానీ మరికొంత మంది అక్కడి షేక్ నివాసాల్లో బానిసల్లా బతుకీడుస్తున్నారు. ఇది భరించలేక తప్పించుకునే ప్రయత్నం చేసిన వారిపై షేక్‌లు తప్పుడు కేసులు మోపి జైళ్లలో పెట్టిస్తున్నారు. దీంతో అక్కడి జైళ్లలో ఏళ్ల తరబడి

జైళ్లల్లో మగ్గుతున్న బాధితులు



మగ్గుతున్నారు. ఎవరో కొద్ది మంది మాత్రం ప్రవాస సంఘాల సాయంతో తిరిగి సొంత ప్రాంతాలకు చేరుకోగలుగుతున్నారు. ఏ అండ లేక మరికొందరు ప్రాణాల కోల్పోయి సుదీర్ఘ కాలం తర్వాత మృతదేహాలు స్వస్థలానికి చేరుతున్నాయి.

అక్కడికి వెళ్లాక ఏదైనా ఇబ్బంది కలిగితే ముగ్గురు ఏజెంట్లలో ఎవరిని సంప్రదించాల్సో తెలియక బాధిత కుటుంబ సభ్యులు నానా అగచాట్లు పడుతున్నారు. గల్ఫ్‌లో ఉన్న షేక్‌ల నుంచి డబ్బు దండుకుని ఉపాధి కోసం నమ్మి వచ్చిన వారిని ఏజెంట్లు తాకట్టు పెట్టేస్తున్నారు. వీరి నుంచి కూడా డబ్బులు వసూలు చేసి అక్రమ మార్గంలో వీసాలు ఏర్పాటు చేసి ఎడారి దేశంలో వదిలేస్తున్నారు. ఇలా రెండు వైపుల నుంచి లక్షలు వసూలు చేసుకుంటూ కొంద మంది ఏజెంట్ల మాఫియాగా అధికారులను సైతం లెక్క చేయడం లేదు. ఉన్నత స్థాయి అధికారులు కానీ ప్రభుత్వ పెద్దలు కానీ ఈ గల్ఫ్ బాధితులను పెద్దగా పట్టించుకోకపోవడంతో ఏజెంట్ల ఆగడాలను అడ్డుకునేవారు లేక పోయారు.

ఇక జీవితమంతా అయిపోయిందనుకునే సమయంలో, ఆమె సరికొత్త జన్మనెత్తింది. అంతే సెలబ్రిటీ అయి కూర్చుంది. 55 ఏళ్ల వయసు పైబడ్డ ఈమెతో ఆటోగ్రాఫులు, ఫోటోగ్రాఫులు, ఎండార్స్‌మెంట్లు, యాడ్స్, ఇంటర్వ్యూలు.. అంటూ ఆమె చుట్టూ నానా హంగామా మొదలైంది.



అందాల కిరీటం@ 55 ఏళ్ళు

సీనియర్ సిటిజెన్స్‌కు తారక మంత్రం

సూజీ డెంట్, ఈ పేరు సీనియర్ సిటిజెన్స్‌కు నయా తారక మంత్రమంటే అతిశయోక్తి కాదు. మలి వయసులో ఎంత ఉత్సాహంగా, ఉల్లాసంగా శేష జీవితాన్ని గడపాలో చేసి చూపిస్తున్నారు సూజీ. 'మిస్సెస్ ఎర్త్' అందాల కిరీటం దక్కించుకునేందుకు పోటీ పడి, మాజీ మిస్ వరల్డ్‌లను కూడా సూజీ ఓటమిపాలు చేయడం విశేషం. అంతేకాదు, ఈ పోటీలో మూడవ స్థానం దక్కించుకుని అందరికీ షాక్ ఇచ్చారు. ఈమె అందాన్ని, ఆత్మవిశ్వాసాన్ని చూసిన జడ్జిలు 'బ్రెత్ ఆఫ్ ఫ్రెష్ ఎయిర్' అనే టైటిల్ కూడా ఇచ్చారు. ఇప్పటివరకూ సీనియర్ సిటిజెన్స్ ఎవ్వరూ ఇలాంటి పోటీల్లో పాల్గొనకపోవడంతో సూజీ సరికొత్త రికార్డు సృష్టించారు. తన మైండ్ సెట్ మాత్రమే తనకు విజయం తెచ్చి పెట్టిందని కాన్ఫిడెంట్‌గా చెప్పే సూజీ, ఈ పోటీలో పాల్గొనేందుకు ఎలాంటి కాస్మెటిక్ సర్జరీలు చేయించుకోకపోగా, బోటాక్స్ ఇంజెక్షన్‌ల జోలికి ఏమాత్రం పోకుండా, జీరో సైజ్ లేనని ఆవేదన చెందకుండా, కేవలం తానుగానే పోటీల్లో పాల్గొన్నట్టు చెబుతారు. స్విమ్ సూట్ కేటెగిరీలో బాండ్ గర్ల్‌లా సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచారు.

తీరిక దొరికేది ఈ వయసులోనే

ఉరుకుల పరుగుల జీవితం నుంచి కాసింత తీరిక దొరికేది ఈ వయసులోనే. అందుకే మీకున్న ప్యాషన్లు, కోరికలు, సరదాలు, జీవిత లక్ష్యాలు ఏమున్నా అవన్నీ సాకారం చేసుకునేందుకు సమయం దొరికేది 50 ఏళ్ల తర్వాతనే. అందుకే మీ వ్యాపకాలను మనస్ఫూర్తిగా ఆస్వాదించే ఈ గడువులో ఆకాశమే హద్దుగా మీరు ఎన్నైనా సాహసాలు చేయవచ్చు. మీకు తీరని కోరికలన్నింటికీ రెక్కలు జోడిస్తే ఏమో గుర్రం ఎగరావచ్చు అనుకుంటే చాలు, ఫలితం గొప్పగా ఉంటుంది. నిశ్చింతగా, ఏ దిగులూ లేకుండా హుషారుగా రోజులు గడిపే అవకాశం దక్కేది మలివయసులోనే. 'బాధ్యతలన్నీ తీరే సమయంలో మొట్టమొదటిసారి మీకోసం మీరు మీ జీవితాన్ని, మీరనుకున్నట్టు గడపడం తప్పుకాదుగా' అనే సూజీ డెంట్ మాటల్లో ఎంత లోతుందో కదూ. మీరు మీరుగా బ్రతికే క్రమంలో సరికొత్త ఊహాలోకాన్ని సృష్టించుకునేందుకు 50 ఏళ్ల తర్వాతే ఛాన్స్ దొరుకుతుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే మీపై మీకు ఏ కంప్లైంట్లు లేకుండా బిందాస్‌గా బ్రతికినట్టే లెక్క అన్నది సూజీ సిద్ధాంతం.

ఏజ్ ఈజ్ జస్ట్ నంబర్

55 ఏళ్ల తల్లి అయిన సూజీ అందగత్తెల పోటీలో పాల్గొని కిరీటం సాధించి, 'ఏజ్ అంటే కేవలం ఓ నంబర్ మాత్రమే' అనే నానుడిని మరోమారు రుజువు చేశారు. మేకప్ ఆర్టిస్ట్‌గా, వార్డ్‌రోబ్ స్టైలిస్ట్‌గా ఏళ్ల తరబడి పనిచేసిన సూజీ, తన భర్త సపోర్టుతోనే అందాల కిరీటం చేజిక్కించుకునే యోచన చేసినట్టు గర్వంగా చెబుతారు. ఈ వయసులో ఏదేదో సాధించేయాలన్న తపనతో కాకుండా, ఆధునిక మహిళలతో పోటీపడుతూ, తనలోని పోటీతత్వానికి మెరుగులు మాత్రమే దిద్దుకున్నట్టు వివరిస్తున్నారు. 55 ఏళ్ల వయసులో తనలో దాగున్న అమ్మాయిని బయట ప్రపంచానికి పరిచయం మాత్రమే చేసినట్టు సూజీ చెప్పడం అందరినీ ఆలోచింపచేస్తోంది. అంతేకాదు ఇప్పుడు తన వృత్తిని మార్చుకునే యోచనలో ఉన్న సుజీ, 'మోటివేషనల్ స్పీకర్'గా ఎదగాలనుకోవడం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. అన్ని వయసుల వారిలో నూతనోత్తేజం నింపడమే తన లక్ష్యమని ఆమె చెబుతున్నారు. పాజిటివ్ మైండ్ సెట్‌తో ప్రపంచాన్ని జయించవచ్చని, మన ఆలోచనా తీరే మన గమ్యస్థానాలకు చేర్చుతుందని బలంగా విశ్వసించే సూజీ, లేటు వయసులో సెలబ్రిటీగా ఎదిగారు. వయసు దేనికీ అడ్డురాదు, వయసుతో కాదు ఏది సాధించాలన్నా మనసుతోనే సాధ్యమని, మలి వయసులోనే అసలు జీవితాన్ని మనసారా జీవించాలని, అదే నిండు జీవితమవుతుందని వల్లె వేసే సూజీ, మీపై మీకు విశ్వాసం ఉంటే, మీరు కోరుకున్నది సాకారం చేసుకునే ప్రయత్నం చేస్తే చాలని సెలవిస్తారు.


-భార్గవి కరణం



ఒత్తిడిని జయించడంలో 1 మహిళలే నంబర్

మల్టీ టాస్కింగ్‌లోనూ టాప్

రోజువారీ జీవితంలో మల్టీ టాస్కింగ్‌తో ఇంటా బయటా పనులన్నీ ఒంటిచేత్తో చక్కబెడుతున్న మహిళలకు ఒత్తిడినుంచి బయటపడటం ఎలాగో బాగా తెలుసని ఇప్పటికే పలు సర్వేలు ఘోషించాయి. భార్యగా, తల్లిగా, కోడలిగా.. ఇంకా ఇంట్లో పలు పాత్రలు పోషించడంలో ఎదురయ్యే ఒత్తిళ్లతోపాటు, ఉద్యోగినిగా కూడా వృత్తిపరంగా ఉన్న ఒత్తిడితోపాటు, శారీరక ఒత్తిళ్లను కూడా జయించే క్రమంలో రాటుతేలిన ఆధునిక స్త్రీలు మానసికంగా ఎంతో దృఢపడ్డారు. డెడ్‌లైన్ల మధ్య విధులు నిర్వహించే భారాన్ని మోస్తూ కూడా తన కుటుంబంకోసం బాధ్యతలు సక్రమంగా నిర్వహించే ఉన్నతోద్యోగులు, సెలబ్రిటీ మహిళలు చాలా మంది ఇందుకు నిలువెత్తు ఉదాహరణ. టెన్షన్‌లు నిత్య జీవితంలో భాగమని ముందుగానే పసిగట్టి, వాటిని అధిగమించే మార్గాలను ఎంచుకోవడంలోనూ పురుషులకంటే మహిళలే ముందున్నారు. మానసికంగా క్రుంగిపోకుండా తనను తాను మానసికంగా సిద్ధం చేసుకునే స్త్రీలు అన్నింటా ముందుంటూ ఈ విషయంలో పురుషులకు పలుమార్లు అసూయను కలిగిస్తుండడం విశేషం.



ఒత్తిడిని జయించడంలో మహిళలే అత్యంత సమర్థులని తాజా అధ్యయనం తేల్చింది. మహిళా, పురుష టెన్నిస్ ఆటగాళ్లపై సాగిన అధ్యయనంలో మ్యాచ్ ఆడే సమయంలో కలిగే ఒత్తిడిని పురుష ఆటగాళ్లు తట్టుకోలేకపోయారు. ఇజ్రాయెల్, స్విట్జర్లాండ్ యూనివర్సిటీలకు చెందిన పరిశోధకులు 8000 మందికి పైగా టెన్నిస్ ఆటగాళ్ల ప్రవర్తనలను శోధించగా ఇలాంటి ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఒత్తిడిని తట్టుకోలేని పురుష ఆటగాళ్లు కీలకమైన తప్పులు చేయగా, టెన్నిస్ ఆడే అమ్మాయిలు మాత్రం ఒత్తిడిని 50 శాతం వరకూ సమర్థంగా ఎదుర్కొని, ధీటుగా పోటీనిస్తున్నట్టు తేలింది. క్రీడారంగంలోని ఒత్తిడికి సంబంధించి మాత్రమే ఈ అధ్యయనం సాగింది. మ్యాచ్ క్లిష్టమైన పరిస్థితుల్లో ఒత్తిడి తట్టుకోలేక పురుష ఆటగాళ్ల ప్రదర్శన క్షీణించినట్టు 2010 ఫ్రెంచ్, యూఎస్, ఆస్ట్రేలియన్ ఓపెన్, వింబుల్డన్ ను పరిశీలించాక వెల్లడైందని అధ్యయనం తేటతెల్లం చేసింది. కేవలం టెన్నిస్ ఆటపరంగానే కాకుండా సాధారణ జీవితంలో కూడా ఈ పరిశోధన ఫలితాన్ని పరిగణలోకి తీసుకోవచ్చని, ఒత్తిడిని కలిగించే కార్టిసోల్ అనే హార్మోన్ స్థాయిలు పురుషుల్లో అత్యంత వేగంగా పెరగడమే ఇందుకు కారణమని పరిశోధకులు చెబుతున్నారు. శారీరక దృఢత్వంలో పురుషులే అత్యంత బలమైనవారైనప్పటికీ, ఒత్తిడిని తట్టుకోవడంలో మాత్రం మహిళలే అగ్రస్థానంలో ఉన్నారని అధ్యయనం చెబుతోంది.

మనం

జనం కోసం.. అక్షర యజ్ఞం..

గురువారం, డిసెంబరు 7

ఉరే సరి?

అత్యాచారం అమానుషం. మానవునిలోని మృగ ప్రవృత్తికి నిదర్శనం. నైచ్యానికి పరాకాష్ఠ. అది ఖండనీయమే. అందులోనూ అభంశుభం ఎరుగని చిన్నారులపై అత్యాచారానికి పాల్పడడంకన్నా నీచత్వం ఉండదు ఉండబోదు. అంతటి అమానుషత్వానికి పాల్పడిన వ్యక్తి ఉన్నా ఒకటే, పోయినా ఒకటే అని భావించిన మధ్యప్రదేశ్ శాసనసభ్యులు 12 ఏళ్ల లోపు బాలికలపై అత్యాచారానికి పాల్పడే వారికి ఉరిశిక్ష విధించాలని తీర్మానించారు. ఇటీవలి కాలంలో బాలికలపై రకరకాల దాడులు పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్‌లోని అన్ని రాజకీయ పక్షాలు ఈ తీర్మానానికి ఏకగ్రీవ మద్దతు తెలిపాయి. అసెంబ్లీ ఈ మేరకు చట్టం చేయడంలో భాగంగా బిల్లు రూపొందించింది. బిల్లును రాష్ట్రపతికి పంపిస్తారు. ఆయన ఆమోదంతో చట్ట రూపం దాలుస్తుంది. ఇలాంటి బిల్లును ఆమోదించిన తొలి రాష్ట్రంగా మధ్యప్రదేశ్ గుర్తింపు పొందింది.

అక్టోబర్ 31న ఆ రాష్ట్ర రాజధాని భోపాల్‌లో ఐఏఎస్ కోచింగ్‌కు వెళ్లొస్తున్న 19 ఏళ్ల యువతిపై ఒక గ్యాంగ్ అత్యాచారానికి పాల్పడింది. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర నిరసనలు వెల్లువెత్తాయి. ఆందోళనలు జరిగాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాల ప్రకారం 2015లో దేశవ్యాప్తంగా నమోదైన అత్యాచార ఘటనల్లో అత్యధికంగా 4,391 వరకూ మధ్యప్రదేశ్ రాష్ట్రంలోనే జరిగాయి. 2016లో అంతకన్నా పెరిగాయి. ప్రతి 32 గంటల్లో 12 అత్యాచార ఘటనలు చోటుచేసుకుంటున్నట్లు వెల్లడైంది. క్రమేణా పెరుగుతున్న వీటిని అరికట్టాలనే ఉద్దేశంతో ఎంపీ ముఖ్యమంత్రి దోషులకు ఉరిశిక్ష విధించే చట్టం తేవాలని ప్రతిపాదించారు. దాన్ని ఆమోదించిన అసెంబ్లీ బిల్లుకు రూపమిచ్చింది. దోషులకు కనీసంగా 20 ఏళ్లు, గరిష్ఠంగా ఉరి విధించడం వరకూ శిక్ష వేయాలని దానిలో ప్రతిపాదించారు. 'దండవిధి (మధ్యప్రదేశ్ సంశోధన్) విధేయక్ 2017' పేరుతో ఉన్న ఈ బిల్లుకు చట్ట రూపమొస్తే దీని ప్రకారం ఐపీసీ సెక్షన్ 376లో ఈ మేరకు సవరణ తేవాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఇటువంటి నేరాలకు ఏడేళ్ల కఠిన కారాగారం నుంచి మొదలుకుని జీవిత ఖైదు వరకూ శిక్ష విధిస్తున్నారు.

'కఠిన శిక్షలుంటేనే నేరాలు చేయడానికి భయపడతారు. ఇలాంటి అకృత్యాలకు పాల్పడే వారు మనుషుల కాదు దయ్యాలు. అలాంటి వారికి జీవించే హక్కు లేదు. దీనిపై మానవహక్కుల సంఘాలు వ్యతిరేకత కనబరచవని భావిస్తున్నాను' అన్న ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ మాటలు కొంతవరకు నిజమే కావచ్చు. మన భారతీయ శిక్షాస్మృతిలో దాదాపు ప్రతి నేరానికీ శిక్షలున్నాయి. అయినా దేశంలో రోజురోజుకూ నేరాలు, ఘోరాలు పెరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వ గణాంకాలే చెబుతున్న విషయాలివి. అందుకని శిక్షకు భయపడి నేరస్థులు అకృత్యాలకు పాల్పడకుండా ఉంటారని పూర్తిగా విశ్వసించలేం. అవి వారిలో మానసిక పరివర్తనలు తేవడానికి ఉపకరిస్తాయి తప్ప పూర్తిగా తగ్గుతాయని చెప్పలేం. అసెంబ్లీలో ఈ బిల్లు ఆమోదం పొందిన కొన్ని గంటల్లోపలే ఇండోర్‌లో ఎనిమిదేళ్ల బాలికపై అత్యాచారం జరిగిందంటే సమాజంలో శిక్షలంటే భయమెంత ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఈ సందర్భంగా ఘటనలు జరిగినప్పుడు పోలీసుల స్పందన, కేసుల విచారణల్లో జాప్యం, ఉరిశిక్ష వంటివాటిని గురించి కూడా చెప్పుకోవాలి. ప్రస్తుత బిల్లుకు దారితీసిన 19 ఏళ్ల యువతిపై అకృత్యం జరిగిన వెంటనే తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. స్పందన లేకపోవడంతో వారు రెండుమూడు పోలీసు స్టేషన్‌లకు తిరిగారు. కేసు నమోదు చేసుకోవడానికి తిరస్కరించడమే కాదు, కట్టుకథలు చెబుతున్నావంటూ బాధితురాలిని అవమానించారు. పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగి మహిళా కమిషన్ జోక్యం దాకా వెళ్లింది. చట్టం ఉంటే సరిపోదు వాటిని అమలు పరిచే యంత్రాంగం ప్రవర్తన కూడా మారాలి. అదే విధంగా ఇలాంటి ఘటనలపై జరిగే విచారణ తీరుపై, జాప్యంపై ఎన్నో విమర్శలున్నాయి. వీటిపై ఏళ్లకేళ్లు జాప్యం జరక్కుండా, దోషులకు వెంటనే శిక్షపడే విధంగా చూడాల్సిన బాధ్యత కూడా సర్కారు తీసుకోవాలి.

మరో అంశం ఉరి శిక్ష. మరణ దండన విధింపుపై శివరాజ్‌సింగ్ చౌహాన్ వంటి అనుకూల వాదనలతో పాటు ప్రతికూల వాదనలు కూడా ఉన్నాయి. ఉరిశిక్ష విధించాలా? వద్దా? అనే దానిపై చర్చోపచర్చలు జరుగుతున్నాయి. మరోవంక దేశంలో ఉరిశిక్షలు అమలు చేస్తూనే ఉన్నారు. వీటి వల్ల నేరాలు తగ్గేటట్లయితే 2012 ఢిల్లీ నిర్భయ ఘటనలో దోషుల్లో మేజర్లకు మరణదండన అమలు చేయడంతో ఇవి ఆగిపోవాలి. కానీ అలాంటి దాఖలాలు లేవు. పైగా 'నిర్భయ' చట్టం వచ్చినాక కూడా ఆందోళనకరంగా పెరుగుతూ ఉన్నాయి. అందుకని కేవలం శిక్షలపై ఆధారపడకుండా, ఇటువంటి అకృత్యాలపై సమాజంలో అవగాహన కల్పించడంతో పాటు, పరివర్తనల కోసం తగు చర్యలు తీసుకోవాలి. మనుషుల ఆలోచనల్లో వీటిపట్ల వ్యతిరేక భావం కలిగించే చర్యలు తీసుకోవాలి. స్వభావంలో మార్పులు తెచ్చే ప్రయత్నాలు చేయాలి. బాధితులకు వెంటనే సాంత్వన కలిగించాలి. వారి భవిష్యత్తుకు ప్రభుత్వాలు చేయూతనివ్వాలి. సమాజమూ, సర్కార్లూ ఇలా పలువిధాలుగా యత్నిస్తేనే అకృత్యాలు ఆగుతాయి. గాంధీ మహాత్ముడన్నట్లు మహిళ 'అర్ధరాత్రే...'కాదు పగటి పూటనైనా భద్రంగా తిరుగగలుగుతుంది. మహిళలపై దాడులకు పాల్పడే వారికి కూడా ఉరి శిక్ష విధించే చట్టం తేవాలని అభిలషించడం మహిళల భావోద్వేగాలకు, వారి వేదనకు అద్దంపడుతుంది. ●


చైతన్య మోహం




మిత్రమా!
నువ్వు కలల ముక్కల్ని ఏరుకొంటూ
జీవించడం మొదలుపెట్టాక
ఆశ శిరస్సు మీద
కాంతి మేకులు దింపుతోంది!
నీ కంఠ స్వరం
ఎప్పుడూ లేనంత తియ్యగా
రాగాలే అరణ్యాల సెగగా
జీవితాన్ని భయపెడుతూ
చైతన్య మోహాలతో
మిరుమిట్లు గొలుపుతుంది.
ఎవరో కవాతు చేస్తున్న దృశ్యం
నా చెవుల్లోంచి, కళ్ళలోంచి
కదిలిపోతుంటుంది.
పులిపంజా నీడలో పాడిన పాట
దేశమంతా వ్యాపిస్తోంది.
ఇప్పుడు నీకు ప్రతి చౌరస్తా కొత్తదే!
వెతుకులాట కూడా కొత్తదే!

- ఏటూరి నాగేంద్రరావు, నెల్లూరు
7416665323

ఎడిట్ పేజీకి వ్యాసాలు, లేఖలు పంపేవారు పీడీఎఫ్, ఓపెన్ ఫైల్ రెండు ఫార్మాట్‌లలో పంపవలసిందిగా సూచన.
e-mail: manamlekhalu@gmail.com
చిరునామా : Manam Telugu Daily,
D.No. 5-3- 864/4/B, SBN Acrade 4th & 5th floor,
Green lands, opp. Green park Hotel,
Hyderabad, 500016, Telangana.



మంచిమాట



మీరు చేసే పని అద్భుతంగా ఉండాలనుకుంటే దానిని ప్రేమించడం నేర్చుకోండి.

- ఆల్బర్ట్ ఐన్‌స్టీన్

'అసంతృప్తి' భయంలో బీజేపీ

ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను నాలుగేళ్ల నిరీక్షణ అనంతరం రాహుల్ గాంధీ స్వీకరిస్తున్న సమయంలో అధికార పార్టీ నేతగా, ప్రధానిగా ఉన్న నరేంద్ర మోదీ 'ఔరంగజేబుల రాజ్యం'అని వ్యాఖ్యానించడం ఆయనలో పెరుగుతున్న అసహనాన్ని వెల్లడి చేస్తున్నది. తన రాజకీయ ప్రస్థానానికి భూమిక అయిన గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల తేదీ దగ్గర పడుతున్న కొద్దీ ఆయన అసహనానికి గురవుతున్నట్లు కనిపిస్తున్నది.

ఇప్పటి వరకు దాదాపుగా అన్ని సర్వేలు బీజేపీ తిరిగి అధికారంలోకి రాగలదనే సూచిస్తున్నాయి. కాంగ్రెస్ అధికారం చేపట్టగలదని దేశంలో చెప్పుకోదగిన ఏ సర్వే కూడా ఊహించడం లేదు. అయితే గత నాలుగు నెలలుగా బీజేపీ-కాంగ్రెస్‌ల మధ్య గల ఓట్ల శాతం తగ్గిపోతూ ఉండటం బీజేపీ నాయకత్వానికి ఆందోళన కలిగిస్తున్నది. బీజేపీ తిరిగి అధికారంలోకి వచ్చినా అమిత్ షా చెప్పిన్నట్లు 150 సీట్లు వచ్చే అవకాశాలు లేనే లేవు. 100 సీట్లకు చేరుకొంటే గొప్ప అన్నట్లు పరిస్థితులు ఉన్నాయి. నిన్నటి వరకు మోదీని 'హిందూ హృదయ్ సామ్రాట్', 'వికాస్ పురుష్' అంటూ పొగడ్తలతో ముంచెత్తిన వర్గాలే నేడు తమ గ్రామాలకు బీజేపీ వారెవ్వరూ రావద్దని బోర్డులు పెడుతుండటం బీజేపీ అంచనాలు తలకిందులు కావడానికి దారితీస్తున్నది.

తనను ప్రధానిగా చేస్తే గుజరాత్ తరహాలో మొత్తం దేశాన్ని అభివృద్ధి చేస్తానని నమ్మించి 2014లో మోదీ ప్రధాని పదవి చేపట్టగలిగారు. ఇప్పుడు 'గుజరాత్ మోడల్'పై నిర్మించుకున్న సౌధాలే కూలిపోతూ ఉండటం ముఖ్యంగా బీజేపీ నాయకత్వాన్ని కలవరానికి గురిచేస్తున్నది. ప్రస్తుతం 35 నుండి 40 ఏళ్ళ వరకు వయస్సులో ఉన్న వారందరికీ కాంగ్రెస్ పాలన అంటే ఏమిటో తెలియదు. వారికి తెలిసింది బీజేపీ పాలన మాత్రమే. అందుకనే 'కాంగ్రెస్ ముక్త భారత్' నినాదానికి ఇప్పుడు గుజరాత్‌లో విలువ లేకుండా పోయింది. బీజేపీ పాలన జీవితాలపై ఏ విధంగా ప్రభావం చూపిందో అని మాత్రమే ఓట్లు వేస్తారు. తాము బీజేపీ పాలన పట్ల అసంతృప్తిగా ఉంటే ఆ పార్టీ అభ్యర్థులను ఎవరు ఓడిస్తారో వారికి ఓట్లు వేస్తారు. యాధృచ్ఛికంగా కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉండడంతో ఆ పార్టీ బీజేపీ-వ్యతిరేకతతో లబ్ధిపొందే ప్రయత్నం చేయవచ్చు. గత వారం ఢిల్లీలో ఒక సదస్సులో మాట్లాడుతూ నోట్ల రద్దు, జీఎస్టీ వంటి సంస్కరణలు తీసుకు వచ్చినందుకు తాను తగు 'మూల్యం' చెల్లించు కోవడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రధాని చెప్పడం గమనార్హం. అంటే గుజరాత్ ఎన్నికల ఫలితాలు ఒకవేళ ప్రతికూలంగా ఉంటే సమర్ధించుకోవడానికి ఇప్పుడే తగు రంగం సిద్ధం చేసుకొంటున్నారా?

ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయడానికి ప్రధాన కారణం అంతకు ముందు రోజే వెలువడిన ఉత్తర ప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు ఏర్పర్చిన కలత అని తెలుస్తున్నది. 16 మేయర్ పదవులలో 14 పదవులను కైవసం చేసుకోవడంతో బీజేపీ నాయకులు దేశం అంతా సంబరాలు చేసుకున్నారు. అయితే వాస్తవానికి యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం పట్ల తమ అసమ్మతిని, నిరాశను స్పష్టంగా ప్రజలు వెల్లడి చేశారు. మొత్తానికి 36 జిల్లాల్లో, అంటే సగానికి పైగా జిల్లాల్లో బీజేపీ ఒక్క సీట్ కూడా గెలుపొందలేక పోయింది. పలు చోట్ల ఆ పార్టీ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. స్వతంత్ర అభ్యర్థులు అత్యధికంగా గెలుపొందారు. పైగా సమాజ్‌వాదీ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు గెలుపొందిన మొత్తం స్థానాలతో పోల్చుకొంటే బీజేపీకి తక్కువ స్థానాలు వచ్చాయి. అంటే బీహార్ తరహాలో బీజేపీకి వ్యతిరేకంగా ఈ మూడు పార్టీలు 'మహాకూటమి'ని



గత వారం ఢిల్లీలో ఒక సదస్సులో మాట్లాడుతూ నోట్ల రద్దు, జీఎస్టీ వంటి సంస్కరణలు తీసుకువచ్చినందుకు తాను తగు 'మూల్యం' చెల్లించుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రధాని చెప్పడం గమనార్హం. అంటే గుజరాత్ ఎన్నికల ఫలితాలు ఒకవేళ ప్రతికూలంగా ఉంటే సమర్ధించు కోవడానికి ఇప్పుడే రంగం సిద్ధం చేసుకొంటున్నారా?

ఏర్పాటు చేయగలిగితే ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ గల్లంతు కావడం తథ్యమని ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.

రాష్ట్ర ఎన్నికల కమిషన్ అందించిన సమాచారం 1299 మునిసిపల్ కార్పొరేటర్లలో బీజేపీ 596 చోట్ల గెలుపొందింది. ఎస్పీ 202, బీఎస్పీ 147, కాంగ్రెస్ 110 చొప్పున గెలుపొందాయి. అంటే నగర ప్రాంతాలలో బీజేపీ చెప్పుకోదగిన విజయాలే సాధించింది. కానీ గ్రామీణ ప్రాంతాలలో తీవ్రమైన ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నదని చెప్పవచ్చు. 438 నగర పాలక పరిషత్ చైర్మన్ పదవులలో బీజేపీకి 100 గెలుపొందగా, ఎస్పీ 83, బీఎస్పీ 45, కాంగ్రెస్ 17, అంటే ముగ్గురు కలిపి 145 గెలుపొందాయి. స్వతంత్రులు మరో 193 చోట్ల గెలుపొందారు. 198 మునిసిపల్ చైర్మన్ పదవులలో బీజేపీ 70 మాత్రమే గెలుపొందగా, ఎస్పీ 45, బీఎస్పీ 29, కాంగ్రెస్ 9 గెలుపొందాయి. అంటే ముగ్గురు 85 చోట్ల గెలుపొందగా, స్వతంత్రులు మరో 55 చోట్ల గెలుపొందారు. 1300 మునిసిపల్ కౌన్సిళ్లలో బిజెపి 596 మాత్రమే గెలుపొందగా, ఎస్పీ 202, బీఎస్పీ 147, కాంగ్రెస్ 100, అంటే ముగ్గురు కలిపి 459 గెలుపొందారు. స్వతంత్రులు 245 చోట్ల గెలిచారు. 5261 మంది నగర పాలిక పరిషత్ సభ్యులలో బీజేపీ కేవలం 922 మంది అంటే 17.55 శాతం గెలుపొందింది.

మేయర్, మునిసిపల్ కౌన్సిలర్ పదవులకు ఈవీయంల ద్వారా ఎన్నికలు జరిగితే, మిగిలిన వాటికి బ్యాలట్ బాక్స్‌లను ఉపయోగించారు. ఈవీయంల ద్వారా జరిగిన మేయర్ ఎన్నికల్లో 87 శాతం విజయాలు సాధించగా, మిగిలిన చోట్ల ఫలితాలు భిన్నంగా ఉన్నాయి. నగర పాలక సంస్థలలో 35 శాతంకు పైగా ఓట్లు రాగా, మునిసిపల్ ప్రాంతాలలో 18 శాతంకన్నా తక్కువగా రావడంపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కొద్దిమంది గతంలో గుజరాత్‌లో పనిచేసిన ఉద్యోగ విరమణ చేసిన అధికారులు తమ ప్రభుత్వాన్ని నడుపుతున్నారు ఆ పార్టీవారే అంటున్నారు.

కాంగ్రెస్‌వి వారసత్వ రాజకీయాలంటూ దయ్యం బడుతున్న బీజేపీ నేతలు తమ పార్టీ అందుకు వ్యతిరేకమని చెప్పగలరా? బీజేపీ అగ్రనేత విజయ రాజే సింధియా కుమార్తెలుగానే రాజస్థాన్ సియం వసుంధర రాజే, ఎంపిలో మంత్రిగా ఉన్న ఆమె సోదరి యశోధర సింధియా పదవులు చేపట్టడం లేదా? ప్రస్తుతం రాజనాథ్ సింగ్ కుమారుడు పంకజ్ సింగ్, గోపినాథ్ ముండే కుమార్తె పంకజముండే, ప్రమోద్ మహాజన్ కుమార్తె పూనమ్ మహాజన్, యశ్వంత్ సిన్హా కుమారుడు జయంత్ సిన్హా, మాజీ హిమాచల్ సీఎం ప్రేమ్‌కుమార్ ధూమల్ కుమారుడు అనురాగ్ ఠాకూర్ వీళ్లంతా రాజకీయ వారసత్వం పొందినవారే గదా! ఉత్తరప్రదేశ్‌లో కళ్యాణ్ సింగ్ కుమారుడు, మనవడు పదవులలో లేరా!

కొద్దీ గొప్పో వామపక్షాలలో మినహా నేడు ఏ రాజకీయ పార్టీకి కూడా అంతర్గత ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత లేదని చెప్పవచ్చు. ప్రాంతీయ పార్టీలు దాదాపుగా కుటుంబం సంపదలుగా మారిపోయాయి. బీజేపీ పార్టీలో సైతం కొద్దిమంది తమ నిర్ణయాన్ని మిగిలిన వారిపై రుద్దుతున్నారు. ఈ పరిణామం మొత్తం భారతీయ ప్రజాస్వామ్య వ్యవస్థనే ప్రశ్నార్థకరం చేస్తున్నది.

◆ చలసాని నరేంద్ర
9849569050

ఆదివాసీల ఆత్మబంధువు



నేడు బి.డి. శర్మ వర్ధంతి

ఆదివాసీ హక్కుల కోసం నిరంతరం తపన పడ్డ బ్రహ్మదేవ్ శర్మ మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ పట్టణంలో 1930 సంవత్సరంలో జన్మించారు. గణితశాస్త్రంలో డాక్టరేట్ పొంది 1952-53 సంవత్సరంలో సివిల్ సర్వీసులో చేరారు. ఉన్నత కుటుంబంలో జన్మించి కూడా హజ్రత్ నిజామొద్దిన్ రైల్వే స్టేషన్ దగ్గర ఒక మురికివాడలో చిన్న గదిలో ఉండేవారు. సంపన్నుడెనప్పటికీ అలాంటి జీవితం గడిపారంటే ఎంతటి మహాను భావుడో అర్థమవుతున్నది.

భారత రాజ్యాంగాన్ని 26 నవంబర్ 1949న భారత ప్రజలకు రాజ్యాంగ పర హక్కులు లభిస్తే, ఆరోజే ఈ దేశంలోని ఆదివాసులు తమ స్వేచ్ఛను, తమ సహజమైన హక్కులను కోల్పోయారని కరాఖండిగా అన్ని వేదికల మీద గొంతెత్తిన పోరాట యోధుడు. దేశ వ్యాప్తంగా 5వ, 6వ షెడ్యూల్ ప్రాంతాలలో నివసిస్తున్న ఆదివాసులకు మా ఉళ్ళో మా రాజ్యం నినాదం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందించిన అమూల్యమైన, విలువైన, శక్తిమంతమైన రక్షక కవచాల లాంటి 1917, 1919, 1935 భారత ఆదివాసీ చట్టాలను అవగాహన పరిచి 1/70 చట్టం, పిసా 1996, ఎల్‌టీఆర్ 1959, ఎస్సీ, ఎస్టీ నిరోధక చట్టం 1998 ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, ఐటీడీఏల ఏర్పాటు ప్రక్రియలో ఒక రూపకర్తగా, ఒక ప్రముఖుడిగా ఉన్నాడంటే ఆదివాసీలతో ఆయనకు ఉన్న సంబంధం ఏపాటిదో అర్థమౌతుంది. చివరికి ఆదివాసీలపై ప్రభుత్వ వ్యతిరేకతకు నిరసనగా తన ఐఎఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసిన గొప్ప త్యాగధనుడు. ఆదివాసీ ప్రాంతాలలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న విధ్వంసాన్ని ఒక ఉన్నత అధికారిగా ఉంటూ వ్యతిరేకించిన ధైర్యశాలి. డాక్టర్ బీడీ శర్మ డిసెంబర్ 7, 2015 సంవత్సరంలో మరణించారు. జీవితం ఒక తరం పాటే ఉంటుంది. మంచి పేరు చిరకాలం ఉంటుంది అన్నట్లుగా ఆదివాసీలు అతన్ని చిరకాలం గుర్తుంచుకోగలుగుతారు. ఆదివాసీ హక్కులు, చట్టాలు ఏ రోజైతే అమలుగావించ బడతాయో అదే ఆయనకు గణమైన నివాళి!

◆ పెనుక ప్రభాకర్
ఆదివాసీ రచయితల సంఘం, తెలంగాణ
9494283038

తెలుగుజాతికి పండుగ వేళ...

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఈనెల 15 నుంచి 19వ తేదీ వరకు జరగనున్న ప్రపంచ తెలుగు మహాసభలు తెలుగు భాషాభిమానులకు ఎంతో ఆనందదాయకం. 1972-73 సంవత్సరంలో ఉధృతంగా సాగిన 'జై ఆంధ్ర' ఉద్యమం చల్లారిన తర్వాత నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు తొలి ప్రపంచ తెలుగు మహాసభలకు శ్రీకారం చుట్టారు. రెండు, మూడు ప్రపంచ తెలుగు మహాసభలు (1981, 1990) తెలంగాణకు చెందిన నాటి ముఖ్యమంత్రులు టి.అంజయ్య, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో జయప్రదంగా జరిగాయి. అదీ విదేశీ గడ్డలైన మలేషియా, మారిషస్‌లలో ఇబ్బందులు లేకుండా నిర్వహించడం విశేషం. 1981 నాటి అంజయ్య ప్రభుత్వంలో సాంస్కృతిక వ్యవహారాల శాఖమంత్రిగా వ్యవహరించిన రచయిత, పాత్రికేయులు సీమాంధ్రకు చెందిన భాట్టం శ్రీరామమూర్తి కార్యదీక్షను, ఆనాటి సభలలో పాల్గొన్న భాషాభిమానులు ఈనాటికీ గుర్తుంచుకుంటారు. కానీ, 2012లో (ఒకవైపు ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు, మరోవైపు సమైక్యాంధ్ర ఉద్యమాల వేళ) నాలుగవ ప్రపంచ తెలుగు మహాసభలు ఎంత పేలవంగా జరిగాయో చెప్పనక్కరలేదు. నాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి, తన సొంత జిల్లా ప్రధాన కేంద్రం తిరుపతిలో ఆ సభలను జయప్రదం చేయలేకపోయారు. అసలు ఆ సందర్భమే వివాదాస్పదమైంది.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రపంచ తెలుగు మహాసభలు, ఆ రాష్ట్ర చరిత్రలో తొలివి. వరుస క్రమంలోనైతే అయిదోది. నవ తెలంగాణ భౌగోళిక, సామాజిక, పారిశ్రామికాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి ఎంతో శ్రద్ధ వహిస్తున్నందుకు తెలుగు జాతి యావత్తూ అభినందించవలసిందే. ప్రాంతీయ అస్థిత్వ కాంక్షతో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి, తెలుగు ప్రజల భాషా, సంస్కృతుల ప్రేమికులుగా, విశ్వాసులుగా సీమాంధ్రకు చెందిన పాత్రికేయులు, కవులు, రచయితలు కొందరు తమ కలాలు, గోళాలు వినియోగించిన అంశం ఈ సందర్భంగా గుర్తించడం ఎంతో ఆవశ్యం. రాష్ట్రాలుగా విడిపోయినా, తెలుగువారిగా కలిసివుండవచ్చునని, కొన్ని సమస్యలున్నా, రాష్ట్ర విభజన వలన తెలుగుజాతిగా పెద్దగా నష్టపోయేది ఏమీ ఉండదని తెలంగాణ ఉద్యమకాలంలో సీమాంధ్రులను ఆలోచింపజేయడానికి వారుపడ్డ తపన మరువలేనిది. తెలుగు భాషా, సంస్కృతుల సంరక్షణకు వారు చేసిన కృషిని గౌరవించడం ద్వారా, భావోద్వేగాలకు అతీతంగా వారు పడిన శ్రమను చరిత్రలో నిక్షిప్తం చేసినట్లవుతుంది. ఈ అంశంలో తగిన విధంగా స్పందించడంలో ముఖ్యమంత్రిని ఒప్పించడంలో తెలుగు సాహిత్య అకాడమి అధ్యక్షులు నందిని సిధారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక సలహాదారు పరిపాలనాధ్యక్షులు కె.వి.రమణాచారి, ప్రభుత్వ ఉన్నతాధికారి బుర్రా వెంకటేశం, రచయిత దేశపతి శ్రీనివాస వంటి వారు శ్రద్ధ చూపించాలి. ప్రవాసాంధ్రులు, ప్రవాస భారతీయులైన తెలుగు వారు కూడా ఎంతో ఆనందించే పరిణామం ఇది. ఈ మహాసభల స్ఫూర్తితో ప్రపంచ వ్యాప్తంగా తెలుగు భాషా సంస్కృతులు ఫరిడవిల్లాలని ఆకాంక్షిద్దాం.

◆ బి.వి. అప్పారావు
93470 39294

ఆపరేషన్ బీసీతో టీడీపీ పరేషాన్

నాయకులందరినీ ఒక్కొక్కరుగా తమ పార్టీలో చేర్చుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్... రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఉనికి లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారు. టీడీపీకి ఉన్న ఓటు బ్యాంకును కూడా కొళ్లగొట్టి వచ్చే ఎన్నికల్లో తమకు ఎదురులేదని నిరూపించుకునే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయ పునరేకీకరణ పేరుతో టీడీపీ, కాంగ్రెస్, వైఎస్సార్ సీపీ, సీపీఐ, బీఎస్పీ ఇలా అన్ని పార్టీల నుంచి వందలాది మంది నాయకులకు, 25 మంది ఎమ్మెల్యేలకు, నలుగురు ఎంపీలకు, 18మంది ఎమ్మెల్సీలకు టీఆర్ఎస్ పార్టీ కండువా కప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్... తమ వ్యూహాలకు మరింత పదును పెట్టారు. వచ్చే ఎన్నికల్లో తాము ఎదురు లేని శక్తిగా ఎదగాలన్న ఉద్దేశంతో సరికొత్త విధానాలతో ముందుకు వెళ్తున్నారు. కుల వృత్తులకు ప్రోత్సాహం కోసం యాదవులకు గొర్రెల పంపిణీ, క్షురకులకు అత్యాధునిక సెలూన్లు, గీత కార్మికులకు చెట్లు ఎక్కేందుకు అధునాతన యంత్రాలు, పద్మశాలీయులకు, విశ్వ బ్రాహ్మణులకు, రజకులకు అవసరమైన పనిముట్లు సమకూర్చారు. వీటితో పాటు వృద్ధాప్య పింఛన్లు, వితంతు పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్లు తదితర కార్యక్రమాల అన్నింటిలోనూ అత్యధికంగా లబ్ధి పొందు తుంది బీసీలే. జనాభాలో యాభై శాతానికి పైగా ఉన్న బీసీ లకు మేలు చేయాలన్న ఉద్దేశంతో బీసీ ప్రజా ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేశారు.

టీఆర్ఎస్ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను టీడీపీ ఎమ్మెల్యే ఆర్, కృష్ణయ్య, కాంగ్రెస్ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్ సహా నాయకులంతా హర్షం వ్యక్తం చేశారు. అంటే కేసీఆర్ విధానాలకు బీసీ ప్రజా ప్రతినిధులు ఫిదా అయ్యారనే లెక్క. బీసీ ప్రజా ప్రతినిధుల కమిటీ దఫాలు సమావేశమై బీసీ సబ్‌ప్లాన్, బీసీ ఇంటర్నల్ పాలసీ తదితర ప్రతిపాదనలు తెరమీదకు తెచ్చారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో బీసీలకు ప్రాధాన్యం కల్పించాలని ప్రతిపాదించారు. 10 లక్షల నుంచి పది కోట్ల వరకు పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించాలని కమిటీ నిర్ణయించింది. సివిల్స్, గ్రూప్-1, ఇతర ఉద్యోగాలకు ప్రయత్నించే బీసీ అభ్యర్థులకు ప్రైవేటు ఇన్‌స్టిట్యూషన్లకు ధీటుగా శిక్షణ కేంద్రాలను కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇలా బీసీల కోసం కమిటీ సిఫార్సులను ప్రభుత్వం ముందుంచనుంది.

ఒక్క సారిగా కేసీఆర్ బీసీల జపం ఎందుకు చేస్తున్నారు? తెలంగాణ రాష్ట్ర జనాభాలో దాదాపు 52 శాతం ఉన్న బీసీ వర్గాలను పూర్తిగా తమ వైపు తిప్పుకోవడమే అసలు కారణం. బీసీల ఓటు బ్యాంకు బలంగా ఉన్న తెలుగుదేశం పార్టీని పూర్తిగా బలహీనపరచడం.

ఒక్క సారిగా కేసీఆర్ బీసీల జపం ఎందుకు చేస్తున్నారు? జనాభాలో దాదాపు 52 శాతం ఉన్న బీసీ వర్గాలను పూర్తిగా తమ వైపు తిప్పుకోవడమే అసలు కారణం. బీసీల ఓటు బ్యాంకు బలంగా ఉన్న తెలుగుదేశం పార్టీని పూర్తిగా బలహీనపరచడం. 1983లో స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ పెట్టిన సందర్భంలో బీసీ కులాలు ఎన్టీఆర్ వెంట నడిచాయి. తెలంగాణ ప్రాంతంలో ఆ పార్టీకి కొండంత అండగా నిలిచాయి.

అయితే, తాజాగా కాపులకు ఆంధ్ర ప్రదేశ్ సర్కారు బీసీ-ఎఫ్ కింద ఐదు శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభ తీర్మాణం చేసింది. ఏపీ సర్కారు తాజా నిర్ణయం బీసీ వర్గాలకు మింగుడు పడటం లేదు. తమకు అన్యాయం జరుగుతుందనే భావన నాయకుల్లో వ్యక్తమవుతోంది.

‘గీతం’లో విద్యార్థి ఆత్మహత్య

శశికుమార్ హైదరాబాద్ వాసి

ఆత్మహత్యకు కారణాలు తెలపని పోలీసులు



విశాఖ, డిసెంబరు 6(మనంన్యూస్) గీతం యూనివర్సిటీలో ఓ విద్యార్థి బుధ వారం సాయంత్రం ఆత్మహత్య చేసుకున్నాడు. యూని వర్సిటీ భవనంలోని 13వ అంత స్తుపై నుంచి దూకి విద్యార్థి శశి కుమార్ బలవన్మరణానికి పాల్పడ్డారు. కాగా శశికుమార్ ఫార్మసీ మొదటి సంవ త్సరం చదువుతున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. శశికుమార్ హైద రాబాద్‌కు చెందినవాడుగా సమాచారం. అయితే ఆత్మహత్య ఘటనపై పోలీసులు వివరాలు చెప్పడం లేదని విద్యార్థులు అంటున్నారు.

సహకారం.. శూన్యం!

(మొదటి పేజీ తరువాయి)


కోసం ప్రభుత్వానికి ఆయా కర్మాగారాల యాజమాన్యాలు నివేదికలు పంపాయి. ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం తప్పక వస్తుందని ఇంతవరకూ యాజమాన్యాలు కార్మికులకు సర్దిచెబుతూ వచ్చాయి. గంపెడాశతో ఎదురుచూస్తున్న కార్మికులకు సుగర్ కేన్ కమిషనర్ తాజా ఉత్తర్వులతో ఆశలు అడియాసలయ్యాయి. దీనిపై కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక సాయం ఉండదని ముందే చెబితే ప్రత్యామ్నాయం చూసుకునేవాళ్లమని, ఇంతకాలం మభ్యపెట్టి ఇపుడు చేతులెత్తేయడం సమంజసం కాదని కార్మికులు అంటున్నారు. ఎన్నికలకు ముందు సహకార కర్మాగారాలను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చి.. ఇపుడు కర్మాగారాలు 1964 చట్టంలో ఉన్నాయి కనుక ప్రభుత్వం నుంచి సాయం చేయలేమని చెప్పడం సరికాదని అంటున్నారు. సహకార కర్మాగారాలను అసలు ఆదుకోలేమని ప్రభుత్వం చేతులెత్తేయడం పట్ల ఇటు కార్మికులతో పాటు రైతులు, ప్రజల నుంచి కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ఒకవైపు ఆర్థికసాయం చేయకపోగా.. మరో వైపు ఫ్యాక్టరీకి గల ఆస్తులను అమ్మి బకాయిలు తీర్చడానికి అనుమతులు ఇవ్వకుండా కొర్రీలు వేస్తోందని.. దీనివలన వేలాది కార్మిక కుటుంబాలు వీధిన పడతాయనే ముందుచూపు లేకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందని అంటున్నారు.

కోస్తాకు వాయుగండం

(మొదటి పేజీ తరువాయి)

ఈ విషయంలో వాతావరణశాఖ మరింత స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ఈ తీవ్రవాయుగుండం ప్రభావంతో గురువారం నుంచే కోస్తాంధ్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. 7, 8 తేదీల్లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, ఉభయ గోదావరి జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలకు అవకాశం ఉందని చెబుతున్నారు. 8, 9 తేదీల్లో కోస్తాంధ్రలోని అన్ని జిల్లాల్లోనూ ఉరుములతో కూడిన తేలికపాటి, ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. కోస్తాలో ఈ నెల 12 వరకు వర్ష ప్రభావం ఉండొచ్చని పలు వాతావరణ వెబ్‌సైట్‌లు వివరిస్తున్నాయి. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి కార్యాలయ అదనపు కార్యదర్శి రాజమౌళి, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖల ముఖ్య కార్యదర్శులు రాజశేఖర్, జవహర్‌రెడ్డి సూచించారు. నీరు-ప్రగతి, వ్యవసాయాభివృద్ధిపై నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో వారు పలు సూచనలు చేశారు. ఇప్పటికే 70 శాతం పంట నూర్పిళ్లు పూర్తయ్యాయన్నారు. పశ్చిమగోదావరి జిల్లాకు అదనంగా 15వేల టార్పాలిన్లు మంజూరు చేస్తున్నామన్నారు.

కాలుష్యం కాటు



న్యూఢిల్లీ, డిసెంబరు 6:

వాయు కాలుష్యం వల్ల శ్వాసకోశ వ్యాధులు వస్తాయని, గుండెపోటు.. బీపీ లాంటివి కూడా రావొచ్చని మనం ఇన్నాళ్లూ విన్నాం. కానీ ఐక్యరాజ్యసమితి బాలల నిధి (యూనిసెఫ్) చెబుతున్న విషయం వింటే మాత్రం గుండెలు గుభేలుమంటాయి. వాయు కాలుష్యం వల్ల పిల్లల మెద డుకు శాశ్వతంగా చేటు కలుగుతుందని యూనిసెఫ్ తెలి పింది. దేశ రాజధాని న్యూఢిల్లీ నగరంతో పాటు దాదాపు దేశ వ్యాప్తంగా అన్నిచోట్లా కాలుష్యభూతం కోరలు చాస్తున్న ప్రస్తుత తరుణంలో ఈ విషయం తెలియడంతో అంతా తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఢిల్లీలో గత నెలలో కా లుష్య తీవ్రత మరీ ఎక్కువ కావడంతో ఏకంగా కొన్ని రోజు ల పాటు స్కూళ్లకు సెలవులు కూడా ఇవ్వాల్సి వచ్చింది.

ఉండాల్సిన దానికంటే ఆరు రెట్లు

అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం క్యూబిక్ మీటరుకు 10 మైక్రో గ్రాముల కలుషి త పదార్థాలు మాత్రమే ఉండాలి గానీ, దక్షిణాసియాలో చాలావరకు పిల్లలు దీనికంటే ఆరు రెట్లు ఎక్కువ కాలుష్యం ఉన్న నగరాల్లోనే నివసిస్తున్నట్లు యూనిసెఫ్ నివేదిక పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా ఏడాది లోపల వయసున్న వారిలో 1.7 కోట్ల మంది పిల్లలు ఇలా కాలుష్యం ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో నివసిస్తున్నారని, వారిలో 1.22 కోట్ల మంది దక్షిణాసియాలోనే ఉన్నారని తెలి పింది. తూర్పు ఆసియా మరియు పసిఫిక్ ప్రాంతాల్లో 43 లక్షల మంది పిల్లలు విషపూరిత మైన గాలిని పీలుస్తున్నారు. మెదడుకు చేటు పలు రకాల కారణాల వల్ల జరగొచ్చని ‘‘గాలిలో ప్రమా దం’’ అనే శీర్షికతో వెలువడిన యూనిసెఫ్ నివేదికలో తెలిపారు.

పడిపోనున్న ఐక్యూ స్థాయి

విషపూరితమైన కలుషిత పదార్థాలను పీలు స్తున్న పిల్లల ఐక్యూ స్థాయి నాలుగు పాయింట్ల చొ ప్పున పడిపోతుందని కూడా ఈ పరిశోధనలో తేలిం ది. కలుషిత పదార్థాలు (పర్టిక్యులేట్ మేటర్) వల్ల నాడులలో వాపు వస్తుందని, దానివల్ల మెదడుకు ముఖ్యం. అలాంటి తెల్ల పదార్థమే దెబ్బతింటుందట! కాలు ష్యం పిల్లల్లో అప్పుడప్పుడే వృద్ధి చెందే ఊపిరితిత్తులను దెబ్బతీయడమే కాక.. వాళ్ల మెదడును కూడా శాశ్వతంగా దెబ్బతీస్తుందని తద్వారా వాళ్ల భవిష్యత్తు అంధకారం అవు తుందని యూనిసెఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆంథోనీ లేక్ చెప్పారు.

గర్భిణులు పీల్చినా..

గర్భిణులు ఈ కలుషిత పదార్థాలను పీల్చినా లోప లున్న శిశువులకు కూడా ప్రమాదకరమని ఈ నివేదిక పేర్కొంది. కలుషిత పదార్థాలు మాయను సైతం దాటుకుని వెళ్లి గర్భస్థశిశువు మెదడుపై ప్రభావం చూపిస్తాయట. నెలల పిల్లలు తీవ్రస్థాయి కాలుష్యానికి గురైతే.. మూడేళ్ల వయసులో వాళ్ల ఎదుగుదల మీద స్పష్టమైన ప్రభావం కని పిస్తుంది. అందువల్ల వీలైనంత వరకు పిల్లలతో బయటకు వెళ్లాలంటే కాలుష్యం కాస్త తక్కువ స్థాయిలో ఉండే సమ యం చూసుకుని వెళ్లాలని, లేదా అసలు వాళ్లు కాలుష్యా నికి గురికాకుండా ఉండేలా మాస్కులు ధరింపజేయడం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలని యూనిసెఫ్ హెచ్చ రించింది.

మా గమ్యం.. మీ రాష్ట్రం!




రించే ప్రతిపాదనను తమ బోర్డుతో చర్చిస్తామని సూన్ తెలి పారు.

డార్క్స్ డైరెక్టర్ బెన్నీ కాంగ్‌తో భేటీ

తర్వాత దక్షిణ కొరియాలోని అతి పెద్ద లాజిస్టిక్ సంస్థ డార్క్స్ డైరెక్టర్ బెన్నీ కాంగ్‌తో సీఎం చంద్రబాబు సమావేశమ య్యారు. ఏపీలో ఏర్పాటు చేస్తున్న లాజిస్టిక్ యూనివర్సి టీలో భాగస్వామి కావాలని ఆయనను కోరారు. లాజిస్టిక్ యూనివర్సిటీలో భాగస్వాములు కావడానికి తమకు ఆసక్తి ఉందని బెన్నీ ముఖ్యమంత్రికి తెలిపారు. ముఖ్యమంత్రి బృందంలో ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు, వాణి జ్య, పరిశ్రమల, ఆహారభద్ధి శాఖల మంత్రి అమరనాథ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్, సీఎంవో ముఖ్యకార్యదర్శి జి. సాయిప్రసాద్, పరిశ్రమల శాఖ కార్యదర్శి సాల్మన్ ఆరోకియా రాజ్, ఈడీబీ సీఈవో జాస్తి కృష్ణకిశోర్, ఏపీఐఐసీ ఎండీ అహ్మద్ బాబు ఉన్నారు.

నా తిక్కకూ లెక్కుంది!

ఓటు రాజకీయం చేశారో... ఖబడ్దార్.. ఏ పార్టీకీ తొత్తును కాను... కాబోను



అధికారం వచ్చాక సమస్యలు వదిలేశారు
బాధ్యతలు విస్మరిస్తే ఎవరినైనా నిలదీస్తాం
డీసీఐ ప్రైవేటీకరణను వ్యతిరేకించి తీరుతాం
‘జనసేనా’ధిపతి పవన్ కల్యాణ్ స్పష్టీకరణ
ఆందోళనలో ఉన్న సిబ్బందికి సంఘీభావం

విశాఖపట్నం, డిసెంబరు 6 (మనం ప్రతినిధి):

జన సేనాధిపతి పవన్ కల్యాణ్ ప్రజా ప్రతినిధులపై నిప్పులు చెరిగారు. వివిధ అంశాలపై తన మనసులో మాటను నిర్మొహమాటంగా, నిష్కర్షగా వెల్లడించారు. బాధ్యతలు విస్మరిస్తే ఎవరినైనా నిలదీస్తానని స్పష్టం చేశారు. ఏ పార్టీకీ తొత్తును కానని, ఎన్నటికీ కాబోనని కుండబద్దలు కొట్టారు. అధికారం అందిన తర్వాత ప్రజా సమస్యలను పక్కనబెట్టినవారిని ఉపేక్షించేది లేదన్నారు. తప్పులు చేసినా వత్తాసు పలకడం తన నైజం కాదని, తన తిక్కకు తప్పనిసరిగా ఓ లెక్క ఉందని ప్రకటించారు. విశాఖపట్నంలో పది రోజులుగా ఆందోళన చేస్తున్న డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డీసీఐ) సిబ్బందికి సంఘీభావం ప్రకటించడం కోసం బుధవారం ఆయన ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ- డీసీఐని ప్రైవేట్ పరం చేస్తే ‘జనసేన’ చూస్తూ ఊరుకోబోదని హెచ్చరించారు. ముఖ్యంగా బీజేపీ, టీడీపీలకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలపై నిశిత విమర్శలు చేశారు. ఆ రెండు పార్టీల నాయకులు హరిబాబు, అవంతి శ్రీనివాసరావు, గంగరాజు, అశోక్ గజపతిరాజులతోపాటు పలువురు ఎమ్మెల్యేల కోసం గత ఎన్నికల్లో కలసి పనిచేశానని గుర్తుచేశారు. అయితే, అధికారం చేతికందాక ప్రజా సమస్యలను పక్కన పెడుతున్నారని దుయ్యబట్టారు. ఇలాంటి తప్పులు చేసేవారికి వత్తాసు పలకబోనని స్పష్టం చేశారు. డీసీఐ ప్రైవేటీకరణను అడ్డుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును డిమాండ్ చేశారు. ఈ అంశంపై ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. ‘ఓటు రాజకీయాలతో జనం ఇబ్బందులను పట్టించుకోకపోతే ఖబడ్దార్’ అని హెచ్చరించారు. అలాంటివారికి రాబోయే ఎన్నికలలో పుట్టగతులుండవని గ్రహించాలన్నారు. తనకు అధికార దాహం లేదని, ప్రజల కోసం అవసరమైతే దెబ్బలు తినడానికి, జైలుకెళ్లటానికి కూడా సిద్ధమేనని ప్రకటించారు. డీసీఐ ఉద్యోగుల బకాయిలను తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. కోడిగుడ్డుపై ఈకలు పీకేవారికి ఏం పీకాలో తనకు తెలుసునని ఘాటుగా హెచ్చరించారు.

భవిష్యత్‌లో జనసేన తప్పుచేసినా ప్రజలకు నిలదీసే అధికారం ఉందని చెప్పారు. డీసీఐ ఉద్యోగి వెంకటేష్ ప్రాణత్యాగం తనను కలచి వేసిందని, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పోరాటానికి జనసేన సదా సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆత్మహత్య చేసుకున్న వెంకటేష్ ఇంటికి వెళ్లి ఆ కార్మికుడి కుటుంబాన్ని పరామర్శించారు. తన సొంత పనులకోసం నేటివరకూ ఎవరివద్ద పలుకుబడి ప్రయోగించలేదని, తొలిసారిగా జనసేన తరఫున డీసీఐ సమస్యపై ప్రధాని మోదీకి లేఖ రాశానని తెలిపారు. డీసీఐని ఎందుకు ప్రైవేటీకరించరాదో అందులో వివరించానని చెప్పారు. దీనిపై తుది నిర్ణయం వారిదే అయినా, అది ప్రతికూలమైన పక్షంలో బీజేపీ ఓటమికి విశాఖ నగరమే నాంది పలుకుతుందని హెచ్చరించారు. ఉద్యోగులకు సంఘీభావం కార్యక్రమంలో సీపీఎం నేత సిహెచ్.నర్సింగరావు, డీసీఐ నాయకుడు వెంకటరావు, ఉద్యోగులు, వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబుసహా భారీ సంఖ్యలో జనసేన కార్యకర్తలు, పవన్ అభిమానులు పాల్గొన్నారు.

విశాఖలో ప్రజల మధ్య పవన్

విశాఖపట్నం, డిసెంబరు 6 (మనం ప్రతినిధి): జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ బుధవారం విశాఖపట్నంలో నిరవధిక సమ్మె చేస్తున్న డీసీఐ ఉద్యోగులకు మద్దతు తెలిపారు. అనంతరం తనదైన ఉద్వేగపూరిత శైలిలో ప్రసంగిస్తూ కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు, ప్రకటనలు చేశారు. తొలుత పవన్ రాకతో పోర్టు కార్యాలయ ఆవరణలో కిక్కిరిసిన అభిమానులు, జనసేన కార్యకర్తలు ‘‘పవన్ సీఎం.. సీఎం’’ అంటూ నినాదాలతో హోరెత్తించారు. దీనిపై స్పందిస్తూ- ‘‘మీరు సీఎం.. సీఎం.. అంటున్నా నాకేమీ అనిపించదు. మీకిది సరదా కావచ్చుగానీ నాకు మాత్రం బాధ్యత. అందరూ చేసే తప్పు మీరు చేయకండి. అధికారానికి జ్ఞానం కావాలి. అనుభవం కావాలి. ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి కావాలన్నా, సీఎం కావాలన్నా అనుభవం ముఖ్యం. పదేళ్లుగా రాజకీయాలతోగల అనుభవంతో చెప్తున్నా...

పదవులపై ఎలాంటి ఆశలేదు

నాకు ఏ పదవులపైనా ఆశలేదు.. ఉన్నదల్లా ఆశయాలు మాత్రమే... సీఎం అయితేనే సమస్యలు పరిష్కరించగలమనే భావన మారాలి. దయచేసి దాన్ని వదిలేయండి. నేను పార్టీ పెట్టింది ప్రజల కోసం పోరాడేందుకే. ఇందులో ప్రజలు తప్ప పార్టీకి ప్రాధాన్యం లేదు. ప్రజా పార్టీలో కులాలు, మతాలు ఉండవు. కేంద్ర, రాష్ట్రాలు ఇకనైనా తమ బాధ్యతల్ని సవ్యంగా నిర్వర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నా. జనసేనగానీ, నేనుగానీ ఏదైనా తప్పుచేస్తే ప్రజలు కచ్చితంగా నిలదీయవచ్చు. అందుకెవరూ అతీతం కారు. ఈ దేశ సమస్యలు పరిష్కరిం చాలంటే ఒక పార్టీ సరిపోదు. ఒక నాయకుడు సరిపోడు. అనేక పార్టీలు కావాలి. అనేకమంది నాయకులు కావాలి.

దయచేసి డీసీఐ ప్రైవేటీకరణ ఆపండి

డీసీఐ ప్రైవేటీకరణను దయచేసి ఆపేయం డని కేంద్రాన్ని కోరుతున్నా. రేపు వైజాగ్ స్టీల్ ప్లాంట్ కూడా ఇలాగే ఇచ్చేస్తారా? అసలు లాభాల బాటలో ఉన్న డీసీఐని ప్రైవేటురంగానికి అప్పగించడంలో కేంద్రం ఆంతర్యమేమిటి? ప్రధానిగారూ! దీనిపై మీకు లేఖ రాస్తున్నా... ఈ సంస్థ ఎదుగుదల వెనుక వెయ్యిమంది ఉద్యోగులున్నారని మరువకండి.

కాఫీ తాగి.. కబుర్లు చెప్పి వెళ్లిపోను

కాంగ్రెస్ నేతల్లాగా కాఫీ, టీలు తాగి కబుర్లు చెప్పి వెళ్లే వాడిని కాను. ప్రజా సమస్యలను పరిష్కరించని నేతలకు వచ్చే ఎన్నికల్లో ఓట్లడిగే హక్కు లేదు. ఇంతవరకూ ప్రధాని మోదీని ఏమీ అడిగింది లేదు. డీసీఐ ప్రైవేటీకరణ ఆపాలని మాత్రమే కోరు తున్నా... ఆశించిన ఫలితం రాకపోతే తప్పకుండా ఉద్యోగులతో కలసి పోరాటం చేస్తా. వైఎస్సార్ కాంగ్రెస్ అధినాయకుడు జగన్ మోహన్‌రెడ్డినీ ఇదే అడుగుతున్నా. మీరు కూడా ఈ ఉద్యోగులకు అండగా నిలబడండి. ఇది అన్ని పార్టీల సమష్టి బాధ్యత. మీరు తిరగండి.. ఓట్లు సంపాదించుకోండి.. మీరు ముఖ్యమంత్రి కండి... ఓటు బ్యాంకు రాజకీయాలు కాకుండా నిర్మాణాత్మకంగా పనిచేస్తే పవన్ కల్యాణ్ మీకు అండగా నిలుస్తాడు.



అవసరమైతే జైలుకెళతా..

జనం కోసం లాఠీ దెబ్బలకు జడవను... జైలుకెళ్లడానికైనా సిద్ధమే... ప్రజా సమస్యల్ని పరిష్కరించలేని పక్షంలో నేను మద్దతిచ్చిన పార్టీలను, వాటి తరఫున ఎన్నికైనవారిని నిలదీయడానికి వెనుకాడను. నేను సమస్యల గురించి మాట్లాడితే నాకూ ఇబ్బందులు వస్తాయంటున్నారు. నాకు భయాల్లేవు. ధైర్యమే ఉంది. ఒక ప్రాణం. పోతే మీ కోసం పోగొట్టుకుంటాను కానీ.. ఎవరెవరి కోసమో పోగొట్టుకోను. సమస్యలను భరిస్తానే తప్ప వాటినుంచి పారిపోను.

ఏపీకి ఇచ్చిన హామీలన్నీ అమలుచేయాలి

రాష్ట్ర విభజన జరిగి నాలుగేళ్లయినా ఇంతవరకూ అనేక సమస్యలు పరిష్కారం కాలేదు. అందుకే ప్రజలకు అన్నివిధాలా అండగా ఉంటాను. సమస్యలపై కలిసి పోరాటం చేస్తాను. ఎన్నికల ప్రణాళికల్లో పెట్టిన అంశాలను ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు అమలుచేసి తీరాలి. నరేంద్రమోదీ, చంద్రబాబు నాకు బంధువుల్లో, అన్నదమ్ములో కాదు... సొంత కుటుంబాన్ని వదిలి రాజకీయాల్లోకి వచ్చా... నాకున్నది ప్రజా కుటుంబమే.

మీరు తప్పించుకున్నా... నేను తప్పించుకోలేను

ఓట్లేయమని ఒకనాడు అడిగిన ప్రజలనుంచి ఎంపీలు హరిబాబు, అవంతి శ్రీనివాస్ తప్పించుకోవచ్చేమో? కానీ, నేను 2014 ఎన్నికల్లో బీజేపీ-టీడీపీ మిత్రపక్షానికి ఓట్లేయండని మిమ్మల్నందర్నీ అడిగా.. కాబట్టి నేను మాత్రం వారిలా తప్పించుకోలేను. మీ సమస్యల గురించి కచ్చితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తా. ఇన్నేళ్లలో సీఎంను, కేంద్రమంత్రిని కలిసినా నాకేదో మేలు చేయమని ఎన్నడూ అడగలేదు. కారణం నా నైతిక బలం కోల్పోకూడదనే... నా ‘సర్దార్ గబ్బర్ సింగ్’ సినిమాకు ఒక సర్టిఫికెట్ అవసరమైనప్పుడు కూడా ఏ ఒక్క కేంద్ర మంత్రినీ అడగలేదు.

మీకు ఓట్లడిగే హక్కు ఎక్కడిది?

ఓట్లకోసం మాత్రం ప్రజలు కావాలి.. ఆ తర్వాత మీకు వాళ్లు అక్కర్లేదా? ప్రజా సమస్యల గురించి అడిగితే మీకు పట్టదా? సమస్య గురించి మాట్లాడిన ప్రతిసారి మా పార్టీ పెద్దలను అడిగి చెబుతాం.. పార్టీ ప్రెసిడెంట్ నిర్ణయం తీసుకుంటారు... అని కబుర్లు చెబుతున్నారు.. మరి మీకు ఓట్లడిగే హక్కు ఎక్కడిది? మీలాంటి నేతలకు ఓట్ల అడిగే హక్కు లేనేలేదు.

ఇప్పుడు నేతలకు ఒళ్ల మందంగా మారింది

లాల్ బహదూర్ శాస్త్రి రైలు ప్రమాదం జరిగితే అది తప్పుగా భావించి రిజైన్ చేసి వెళ్లిపోయారు. అలాంటి గొప్ప నేతలు నడిపించిన దేశమిది. ఇప్పుడు ఎన్ని తప్పులు జరిగినా ఒళ్లు మందమెక్కేసి, ఏనుగు చర్మమైపోయింది. కానీ ఏనుగులను లొంగదీయడానికి అంకుశం ఉంటుందని గుర్తు పెట్టుకోండి. ప్రజలంతా అంకుశంలా మారి మాడుపై గుచ్చుతుంటేనే వాళ్లు పనిచేస్తారు.

మనం సినిమా
గురువారం, 7 డిసెంబరు 2017
www.manamnews.com



చిరంజీవి

సైరా నరసింహా రెడ్డి చిత్రీకరణ ప్రారంభం

చిరంజీవి 151వ చిత్రం రెగ్యులర్ షూటింగ్ బుధవారం హైదరాబాద్ అల్యూమినియం ఫ్యాక్టరీలో ప్రారంభమైంది. డిసెంబర్ 22 వరకు ఓ ప్రత్యేకమైన సెట్‌లో షూటింగ్ చేయబోతున్నారు. సురేందర్ రెడ్డి దర్శకుడు. రత్నవేలు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. హాలీవుడ్ స్టంట్ మాస్టర్ లీ విట్టేకర్ నేతృత్వంలో యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తారు. కొణిదెల ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రామ్‌చరణ్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సినిమా రూపొందనుంది. బాలీవుడ్ బిగ్ బి అమితాబ్ సినిమాలో కీలక పాత్రలో నటిస్తుండగా నయనతార హీరోయిన్‌గా నటిస్తుంది. ఇంకా ఈ చిత్రంలో జగపతి బాబు, సుదీప్, విజయ్ సేతుపతి తదితరులు నటిస్తుండటం విశేషం.



సురేందర్ రెడ్డి, లీవిట్టేకర్, రత్నవేలు, రామ్‌చరణ్

చిన్ననాటి కల

– కశిష్ వోరా



నాకు కెమెరా ఫేస్ చేయడమేమీ కొత్త కాదంటుంది కశిష్ వోరా. ఢిల్లీలో పుట్టి పెరిగిన ఈ అమ్మడు సినిమాల్లో రాకమునుపు మోడలింగ్ చేసేది. అయితే నటన పరంగా తొలిసారి కెమెరాను ఫేస్ చేస్తున్నప్పుడు చిన్నపాటి టెన్షన్ వచ్చిందట. అయితే ఆ టెన్షన్‌ను దాటి నటించడం గొప్ప అనుభవమని తెలియజేసింది. తొలి చిత్రం 'సప్తగిరి ఎల్.ఎల్.బి'లో అవకాశం రావడంతో హైదరాబాద్ చేరుకుంది. తెలుగు భాష కష్టమైనా..యూనిట్ సహకారంతో చిత్రీకరణను పూర్తి చేసేసింది. కానీ తెలుగుపై పట్టు సాధించే పనిలో ఉన్నట్లు కూడా చెప్పిన ఈ సొగసరి రీసెంట్‌గా హైదరాబాద్ ప్రదేశాలను చుట్టి వచ్చిందట. హైదరాబాద్ బిర్యానీ కూడా తాను రుచి చూశానని.. అద్భుతంగా ఉందని చెప్పుకొచ్చింది. ఓ మంచి చిత్రం ద్వారా తెలుగులోకి ఎంట్రీ ఇస్తున్న తనకు చిన్నప్పట్నుంచే నటించాలనే కోరిక ఉండటంతో చదువు పూర్తి కాగానే ముంబై చేరుకుంది. పలు కమర్షియల్ యాడ్స్‌లో కూడా నటించింది. భాషతో సంబంధం లేకుండా ప్రేక్షకులకు గుర్తుండిపోయే పాత్రలే చేయాలనుకుంటుంది కశిష్ వోరా.



ఎమోషనల్ థ్రిల్లర్‌గా నరేంద్ర

జయంత్ సి.పరాన్జీ దర్శకత్వంలో ఇషాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ 'నరేంద్ర'. ఈ చిత్రంలో నరేంద్ర అనే పవర్‌ఫుల్ క్యారెక్టర్ ద్వారా నిలేష్ అనే హీరోను తెలుగు తెరకు పరిచయం చేస్తున్నారు డైరెక్టర్ జయంత్. ఇందులో ల్యాక్మే ఫేమ్ ఇజబెల్లా హీరోయిన్‌గా పరిచయం అవుతుంది. జనవరి నెలలో హైదరాబాద్, గుజరాత్‌లలో నాన్ స్టాప్ షెడ్యూల్ ప్లాన్ చేస్తున్నారు. పాకిస్తాన్ నేపథ్యంలో ఈ చిత్రం రూపొందుతుంది. బాలీవుడ్‌లో 'రాయిస్' చిత్రానికి సంగీతం అందించిన రామ్ సంపత్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. రాజ్ కె.నల్లి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అలాగే సీనియర్ టెక్నిషియన్ మార్తాండ్ కె.వెంకటేశ్వరరావు ఈ చిత్రానికి ఎడిటింగ్ చేస్తుండగా, వెంకట్ ఫైట్స్ కంపోజ్ చేస్తున్నారు. త్వరలోనే చిత్రంలో నటించే ఇతర నటీనటులు, టెక్నిషియన్స్ వివరాలను తెలియజేస్తారు.



నిలేష్

అదే పెద్ద కాంప్లిమెంట్

– కారుణ్య

తెలుగు టీవీ సమర్పణలో శరత్ శ్రీరంగం, కారుణ్య జంటగా నటించిన చిత్రం 'సీత..రాముని కోసం'. అనిల్ గోపిరెడ్డి దర్శకత్వం వహించడమే కాక సంగీతాన్ని కూడా అందించారు. ఈ చిత్రం డిసెంబర్ 15న విడుదలవుతుంది. ఈ సందర్భంగా కారుణ్య మాట్లాడుతూ ''ఇంతకు ముందు నేను కొన్ని చిత్రాల్లో నటించినా..ప్రేక్షకులకు పెద్దగా రీచ్ కాలేకపోయాను. కానీ ఇపుడు నేను టైటిల్ రోల్‌లో నటించిన 'సీత..రాముని కోసం' సినిమా నాకు మంచి గుర్తింపు తెస్తుందని భావిస్తున్నాను. అందుకనే ఈ సినిమాను నా డెబ్యూ మూవీగా భావిస్తున్నాను. దర్శకుడు అనిల్‌గారు ఎంతో ఇష్టపడి ఈ సీత క్యారెక్టర్‌ను డిజైన్ చేసుకున్నారు. అలాంటి పాత్రను నాకు ఇచ్చినందుకు ఆయనకు స్పెషల్ థాంక్స్. ఇది ఫ్యామిలీ ఎమోషనల్ థ్రిల్లర్. ఈ సినిమాలో నా నటనను చూసి సౌందర్యలా చేశావని యూనిట్ సభ్యులందరూ అన్నారు. నిజంగా అదో పెద్ద కాంప్లిమెంట్. కానీ సౌందర్యగారు గొప్ప నటి. ఆమెలో ఒక శాతం నేను నటనను నేను చేసినా! గొప్పగానే భావిస్తాను. సినిమాలో స్క్రీన్‌ప్లే కొత్తగా ఉంటుంది. అలాగే సినిమాకు రీరికార్డింగ్ పెద్ద ప్లస్ అవుతుంది. హీరో శరత్‌గారు చక్కగా నటించారు. అలాగే బేబి శాన్వి కూడా పాత్రలో ఒదిగిపోయింది. రాముడి కోసం సీత ఏం చేసిందనేదే సినిమా. సాధారణంగా బాపుగారి సినిమాల్లో హీరోయిన్ అంటే ఎవరికైనా కనెక్ట్ అయిపోతుంది కదా!..అలాంటి లుక్‌ను డైరెక్టర్‌గారు సీత పాత్ర కోసం డిజైన్ చేశారు. టీజర్, ట్రైలర్ చూసిన వారందరూ బావుందని అప్రిసియేట్ చేస్తున్నారు. అలాగే పాటలు బావున్నాయని అన్నారు. ఈ సినిమాతో నన్ను అందరూ సీతగానే గుర్తు పెట్టుకుంటారు'' అన్నారు.



'పడిపోయా నీ మాయలో' పాటలు

శ్రీరాజన్న మూవీస్, మహేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై రూపొందుతోన్న లవ్ ఎంటర్‌టైనర్ 'పడిపోయా నీ మాయలో'. అరుణ్ గుప్తా, సావేరి, జయవర్ధన్ తారాగణంగా నటించారు. ఆర్.కె.కాంపల్లి దర్శకుడు. మహేష్ పైడ, భరత్ అంకతి నిర్మాతలు. జయవర్ధన్ సంగీతం అందించిన ఈ సినిమా ఆడియో విడుదల కార్యక్రమం మంగళవారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఆర్థిక శాఖా మంత్రి ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై ఆడియో సీడీలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ''తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత సినిమా పరిశ్రమ హైదరాబాద్‌లో అంతరించి పోతుందని చాలా మంది అన్నారు. కానీ అవాస్తవమని తెలంగాణ ప్రభుత్వం నిరూపించింది. సినీ పరిశ్రమకు చేయూతనిచ్చింది. ఇప్పుడు చాలా రకాల సినిమాలకు హైదరాబాద్ కేంద్రంగా మారింది. కరీంనగర్ జిల్లాకు చెందిన వారంతా కలిసి 'పడిపోయా నీ మాయలో' అనే సినిమా తీయడం అభినందనీయం. ఈ సినిమా పెద్ద విజయాన్ని సాధించి అందరికీ మంచి పేరుని తెచ్చిపెట్టాలి'' అన్నారు. ఎన్.శకంర్ మాట్లాడుతూ ''లఘు చిత్రాలు తీసిన దర్శకుడు కాంపల్లి ఓ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా పడిపోయా నీ మాయలో సినిమా చేయడం అభినందనీయం. ఈ సినిమా పెద్ద సక్సెస్‌ను సాధించి యూనిట్‌కు మంచి పేరు తేవాలి'' అన్నారు. దర్శకుడు ఆర్.కె.కాంపల్లి మాట్లాడుతూ ''ముందుగా ఈ సినిమాకు మేం అనుకున్న టైటిల్ వేరు. కానీ కథానుగుణంగా ఈ టైటిల్ అయితే యాప్ట్ అవుతుందని భావించి 'పడిపోయా నీ మాయలో' అనే టైటిల్‌ను నిర్ణయించాం. నిర్మాతలు ఎంతో సపోర్ట్ చేశారు. ఇదే బ్యానర్‌లో నా రెండో సినిమా కూడా చేస్తాను'' అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ ''ఈ సినిమాను వరంగల్, ఖమ్మం, విశాఖపట్నం తదితర ప్రాంతాల్లో సినిమాను చిత్రీకరించాం. అరుణ్, సావేరి చక్కగా నటించారు. త్వరలోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తాం'' అన్నారు. సంగీత దర్శకుడు జయవర్ధన్ మాట్లాడుతూ ''నన్ను నమ్మి నాకు మ్యూజిక్ చేసే అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్'' అన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మారెడ్డి భరద్వాజ, ప్రతాని రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హలో... ఓ బ్యూటిఫుల్ రొమాంటిక్ యాక్షన్ మూవీ

– నాగార్జున



అఖిల్ అక్కినేని హీరోగా నటిస్తున్న చిత్రం 'హలో'. అన్నపూర్ణ స్టూడియోస్, మనం ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణలో అక్కినేని నాగార్జున ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. విక్రమ్ కె.కుమార్ దర్శకుడు. ఈ సినిమా డిసెంబర్ 22న సినిమా విడుదలవుతుంది. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో..అక్కినేని నాగార్జున మాట్లాడుతూ ''డిసెంబర్ 10న వైజాగ్ ఎం.జి.ఎం గ్రౌండ్స్‌లో ఆడియో వేడుకను భారీ స్థాయిలో నిర్వహించబోతున్నాం. అఖిల్ లైవ్‌లో ఓ పాట పాడటమే కాకుండా, ఓ పాటకు లైవ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వబోతున్నాడు. 'మనం' వంటి కాంప్లికేటెడ్ కథను విక్రమ్ ఎంతో సింపుల్‌గా తీసి చూపించాడు. తనో ఫెంటాస్టిక్ డైరెక్టర్. విక్రమ్ స్క్రీన్‌ప్లే చాలా సింపుల్‌గా అందరికీ అర్థమయ్యేలా ఉంటుంది. తను 'హలో' సినిమాను కూడా అద్భుతంగా తీశాడు. సినిమాను నేను చూశాను. చాలా కన్విడెంట్‌గా ఉన్నాను. ఇక నిర్మాతగా ఈ సినిమాను ఓ బాధ్యతగా నిర్మించాను. 'హలో' ఓ బ్యూటిఫుల్ రొమాంటిక్ యాక్షన్ మూవీ. మనుషులను ఎలా విడిపోతారు.. అలాగే ఎలా కలుస్తారనే ఓ మ్యాజిక్ ఈ సినిమాలో కూడా కనపడుతుంది. ఇక అఖిల్ కూడా రెండేళ్లుగా మంచి సినిమా కావాలని వెయిట్ చేసి చేసిన సినిమా 'హలో'. ఈ సినిమా చూస్తే అఖిల్ ఎంత కష్టపడ్డాడో అర్థమవుతుంది. చిన్న వయసులో తప్పిపోయిన సోల్‌మేట్ కోసం వెతికే యువకుడిగా అఖిల్ కనపడతాడు. నాతో, అమలతో 'నిర్ణయం' సినిమా తీసిన డైరెక్టర్ ప్రియదర్శన్‌గారి అమ్మాయి కల్యాణి ప్రియదర్శన్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించింది. ఇక్కడొక విషయం చెప్పాలి.. కల్యాణి మదర్ లిజిగారిని నాతో హీరోయిన్‌గా పరిచయం చేయాలనుకున్నారు కానీ అప్పట్లో కుదరలేదు. ఇప్పుడు ఆమె కూతురు కల్యాణిని అఖిల్‌తో హీరోయిన్‌గా పరిచయం చేస్తున్నాం. ఆ విషయాన్ని నాకు లిజియే చెప్పింది. కల్యాణి చాలా బాగా యాక్ట్ చేసింది. అఖిల్ తల్లిదండ్రులుగా జగపతిబాబు, రమ్యకృష్ణలు నటించారు. ఇందులో యాక్షన్ కొత్తగా ఉండాలని బాబ్ బ్రౌన్ అనే స్టంట్ డైరెక్టర్‌ని హాలీవుడ్ తీసుకొచ్చాం. ముప్పై రోజుల పాటు యాక్షన్ పార్ట్‌ను చిత్రీకరించాం. సినిమా చూస్తే థ్రిల్లింగ్‌గా ఉంటుంది. తెలుగు స్క్రీన్‌పై ఇలాంటి యాక్షన్‌ను చూసి ఉండరు. ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పుడు ఒక్క నిమిషం సాంగ్‌ను రిలీజ్ చేశాం. ఆడియో విడుదల రోజున నాలుగు ఒక్క నిమిషం సాంగ్స్‌ను విడుదల చేస్తున్నాం. అలాగే మూవీ ప్రమోషన్స్ కోసం అఖిల్ ఈ నెల 15, 16, 17 తేదీల్లో అమెరికా వెళ్లి అక్కడి ఫ్యాన్స్‌ను కలవబోతున్నాడు. తను 18న ఇక్కడికి రాగానే ప్రీ రిలీజ్ వేడుక చేయాలని ప్లాన్ చేస్తున్నాం. సినిమాను డిసెంబర్ 22న విడుదల చేస్తామని సెప్టెంబర్‌లోనే అనౌన్స్ చేశాను. అందుకు తగినట్లు ఓ ప్లాన్ ప్రకారం వెళుతున్నాం. ఇక ఈ సినిమాలో నేను నటించలేదు.. వాయిస్ ఓవర్ మాత్రమే ఇచ్చాను. వర్మ దర్శకత్వంలో నేను నటిస్తున్న సినిమా చాలా బాగా వస్తోంది. జనవరిలో నెక్స్ట్ షెడ్యూల్ అనుకుంటున్నాం. ఆ సినిమాను ఏప్రిల్‌లో విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమా తర్వాత విక్రమ్ మరొకరితో వేరే సినిమా చేసి వచ్చి.. మళ్లీ మా బ్యానర్‌లో చైతన్యతో సినిమా చేస్తాడు. నేను కూడా కొన్ని రోజులు ప్రొడక్షన్ ఆపేసి నటనపైనే దృష్టి పెట్టాలనుకుంటున్నాను. అలాగే ఎవరైనా మంచి కథతో వస్తే నేను, చైతన్య, అఖిల్ కలిసి సినిమా చేయడానికి సిద్ధమే'' అన్నారు.

ఈ సినిమా లాయర్స్‌కి అంకితం

– సప్తగిరి



భారతదేశంలో పుట్టిన ధనికులకైనా, పేదలకైనా.. ఎవరికైనా కావచ్చు..ప్రతి పౌరుడుకి న్యాయం దక్కాలనేది మన రాజ్యాంగం చెబుతుం ది. అలాంటి న్యాయం ప్రతి ఒక్కరికీ దక్కడం కోసం పోరాడే ఓ చిన్న లాయర్ కథే 'సప్తగిరి ఎల్.ఎల్.బి' వంద శాతం కథ అందరికీ నచ్చుతుందని అంటున్నారు సప్తగిరి. ఈయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'సప్తగిరి ఎల్.ఎల్.బి' సాయి సెల్యులాయిడ్ సినిమా టిక్ క్రియేషన్స్ పై.లి. పతాకంపై డా.రవికిరణ్ ఈ సినిమాను నిర్మించారు. చరణ్ లక్కాకుల దర్శకుడు. ఈ సినిమా డిసెంబర్ 7న విడుదలవుతుంది. ఈ సందర్భంగా సప్తగిరి సినిమా గురించిన విశేషాలను తెలియజేస్తూ '''సప్తగిరి ఎక్స్‌ప్రెస్' సినిమా హీరోగా నాకు మంచి పేరుని, మా నిర్మాత డా.రవికిరణ్‌గారికి మంచి లాభాలను తెచ్చి పెట్టింది. ఆ సినిమాలో పోలీసు కానిస్టేబుల్స్‌లో ఎంత నిజాయితీ పరులుంటారో, ఎంత హార్డ్‌వర్క్ చేస్తారో అనే విషయాన్ని చూపించాం. అలాగే పోలీస్ కానిస్టేబుళ్లకు ఆ సినిమాను అంకితం చేశాం. ఇప్పుడు సప్తగిరి ఎల్.ఎల్.బి చిత్రంలో ఓ సామాన్య పౌరుడిని రెప్రెజెంట్ చేశాం. బాలీవుడ్‌లో విడుదలైన 'జాలీ ఎల్.ఎల్.బి' సినిమాను తీసుకుని, తెలుగు నెటివిటీకి తగినట్లు మార్చి, ముఖ్య కథాంశాన్ని మిస్ చేయకుండా 'సప్తగిరి ఎల్.ఎల్.బి' సినిమా చేశాం. నేను, రవికిరణ్‌గారు కలిసే మళ్లీ రీమేక్ సినిమా చేయాలే నిర్ణయం తీసుకున్నాం. నిర్మాత రవికిరణ్‌గారు తొలిసినిమాతో నిర్మాతగా సక్సెస్ అయ్యారు. సినిమాల్లో ఏదో సంపాదించుకోవాలనే ఉద్దేశంతో కాకుండా.. నా సినిమా అంటే కొన్ని వాల్యూస్ ఉండాలి అంటూ ఈ సినిమా మేకింగ్‌లో కూడా ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. ఇక కథ విషయానికి వస్తే సినిమా ఎమోషన్స్‌తో నడుస్తుంది. అలాగే నా కామెడీ కూడా ఆడియెన్స్‌ను నవ్విస్తుంది. చివరి 45 నిమిషాలు ప్రేక్షకులను కట్టిపడేసే సన్నివేశాలుంటాయి. ఓ భావోద్వేగానికి, ఉత్కంఠతకు ప్రేక్షకులు లోనవుతారు. చరణ్ లక్కాకులగారు సీనియర్ కో డైరెక్టర్. నేను అనుకున్న టైమ్‌లో సినిమా పూర్తి కావాలనే ఉద్దేశంతో చరణ్‌గారిని డైరెక్టర్‌గా తీసుకుని సినిమా చేశాను. ఆయన అనుకున్న సమయంలో సినిమాను పూర్తి చేశారు. అలాగే మ్యూజిక్ డైరెక్టర్ బుల్గానిన్ అందించిన పాటలు కావచ్చు, రీరికార్డింగ్ కావచ్చు సూపర్బ్‌గా కుదిరాయి. సినిమాతో పాటు ప్రేక్షకుడిని ట్రావెల్ అయ్యేలా చేస్తాయి. హిందీలో బొమన్ ఇరానీగారు చేసిన పాత్రలో సాయికుమార్‌గారు చేశారు. సౌరవ్‌శుక్లాగారు చేసిన క్యారెక్టర్‌ను తెలుగులో పార్లమెంట్ మెంబర్ శివప్రసాద్‌గారు చేశారు. ఈ సినిమాలో నేను, శివప్రసాద్‌గారు, సాయికుమార్‌గారు ముగ్గురు హీరోల్లా చేశాం' అన్నారు..





న్యాయ పోరాటం చేస్తాం

- హైకోర్టులో పిటిషన్ వేస్తా
- నా నామినేషన్ తిరస్కరణ
- ప్రజాస్వామ్యానికి అపహాస్యం
- ఈసీ తీరు షాక్ కలిగించింది: విశాల్

చెన్నై, డిసెంబరు 6: తమిళనాడు ఆర్కే నగర్ ఉప ఎన్నికకు సంబంధించిన తన నామినేషన్‌ను ఎన్నికల సంఘం తిరస్కరించడంపై సినీ నటుడు విశాల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసీ నిర్ణయం న్యాయ పోరాటం చేస్తానని, హైకోర్టులో పిటిషన్ వేస్తానని వెల్లడించారు. నామినేషన్ తిరస్కరణపై బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈసీ నిర్ణయం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని అన్నారు. '' ప్రజాస్వామ్యానికి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. నా నామినేషన్‌ను మాత్రమే ఎందుకు ప్రత్యేకంగా పరిశీలించి తిరస్కరించారు? నాపట్ల ఈసీ వ్యవహరించిన తీరును చూసి షాక్ తిన్నాను'' అని విశాల్ పేర్కొన్నారు. అదే సమయంలో '' ప్రజాస్వామ్యానికి నా నివాళి'' అని విశాల్ ట్వీట్ చేశాడు. కాగా, ఇదే విషయమై ప్రధాని నరేంద్రమోదీకి కూడా విశాల్ ఓ లేఖ రాశారు. వివరాలు అసంపూర్తిగా ఉన్నాయన్న కారణంగా మొదట నామినేషన్‌ను తిరస్కరించినట్లు ప్రకటించిన ఈసీ.. విశాల్ వివరణతో సంతప్తి చెంది మళ్లీ నామినేషన్‌ను ఆమోదిస్తున్నట్లు పేర్కొంది. గంట కూడా గడవక ముందే అతని నామినేషన్ చెల్లదని మరోమారు ఈసీ ప్రకటించింది. నామినేషన్‌లో అభ్యర్థిని ప్రతిపాదిస్తూ ఆ నియోజకవర్గానికి చెందిన పది మంది ఓటర్లు సంతకాలు చేయాల్సి ఉంటుంది. విశాల్‌కు సంబంధించిన ఆ పదిమందిలో సుమతి, దీపన్ అనే ఇద్దరు ఓటర్లు ఉన్నారు. వారు తమ సంతకాలు ఫోర్జరీ చేసినట్లు చెప్పడంతో తొలుత ఈసీ నామినేషన్‌ను తిరస్కరించింది. అయితే సుమతి సమీప బంధువైన వేలు అనే వ్యక్తికి విశాల్ ఫోన్ చేసి ఆరా తీయగా.. అన్నాడీఎంకే అభ్యర్థి మధుసూదన్, ఆయన అనుయాయుడు రాజేశ్ తమ ఇంట్లో మహిళల్ని బెదిరించారని, కొంత డబ్బు ఇచ్చేందుకు కూడా ప్రయత్నించారని, అందుకే తమ కుటుంబీకులు రిటర్నింగ్ అధికారికి అలా లేఖ ఇవ్వాల్సి వచ్చిందంటూ వేలు పేర్కొన్నారు. ఈ ఆడియో టేపును విశాల్ మీడియాకు విడుదల చేశారు. అయితే ఆడియో క్లిప్‌ను విశాల్ రిటర్నింగ్ అధికారికి అందించారు. దాంతో రాత్రి 8.30 గంటలప్పుడు నామినేషన్ ఓకే చేశారు. అయితే.. ఆ ఆడియో చెల్లదంటూ మళ్లీ రాత్రి 11.20 గంటలప్పుడు నామినేషన్‌ను అధికారులు తిరస్కరించారు.



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం పార్లమెంట్ ఆవరణలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ప్రధాని నరేంద్ర మోదీ తదితరులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల అభివృద్ధికి అంబేడ్కర్ ఎనలేని కృషి చేశారని కొనియాడారు.



'తలాఖ్' ముసాయిదాకు యూపీ ఓకే

- సీఎం యోగి అధ్యక్షతన కేబినెట్ భేటీలో తీర్మానం
- ఈ నెల 10లోగా అభిప్రాయం చెప్పాలన్న కేంద్రం
- గడువు ముగుస్తున్నా స్పందించని ఇతర రాష్ట్రాలు

లఖ్‌నవ్, డిసెంబరు 6: 'ముమ్మారు తలాఖ్'ద్వారా తక్షణ విడాకుల ప్రక్రియను శిక్షార్హ, బెయిలుకు వీల్లేని నేరంగా పరిగణిస్తూ కేంద్రం రూపొందించిన ముసాయిదా చట్టానికి ఉత్తరప్రదేశ్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు మంగళవారం రాత్రి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అధ్యక్షతన సమావేశమైన రాష్ట్ర మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. 'ముస్లిం మహిళల వివాహానంతర హక్కుల రక్షణ బిల్లు' పేరిట కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని అంతర మంత్రిత్వ బృందం దీన్ని తయారుచేసింది. ముమ్మారు తలాఖ్‌ద్వారా భార్యకు వెంటనే విడాకులిచ్చే ముస్లిం పురుషులకు మూడేళ్ల జైలుశిక్ష, జరిమానా విధించాలని ఇది ప్రతిపాదిస్తోంది. మాటలద్వారా, లిఖితపూర్వకంగా లేదా ఈ-మెయిల్, ఎస్సెమ్మెస్, వాట్సాప్ తదితర ఎలక్ట్రానిక్ మార్గాల్లో ఇలా విడాకులిచ్చినా నేరమే అవుతుంది. అంతేకాకుండా భార్యకు వెంటనే భరణం చెల్లించాల్సి ఉంటుందని, పిల్లలు మైనర్లయితే వారు తల్లివద్దనే ఉండాలని పేర్కొంటోంది. ఈ బిల్లుపై డిసెంబరు 10వ తేదీలోగా తమ అభిప్రాయాలు తెలపాలని కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలనూ కోరిన సంగతి తెలిసిందే. అన్ని రాష్ట్రాల అభిప్రాయాలు స్వీకరించిన తర్వాత ప్రభుత్వం దీన్ని పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనుంది. ఈ గడువు మరో నాలుగు రోజుల్లో ముగియనుండగా ఒక్క ఉత్తరప్రదేశ్ మాత్రమే ఇప్పటివరకూ తన నిర్ణయం ప్రకటించిందని రాష్ట్ర మంత్రి, ప్రభుత్వ అధికార ప్రతినిధి సిద్ధార్థనాథ్ సింగ్ తెలిపారు. తలాఖ్ తరహా విడాకులు చెల్లవంటూ ఆగస్టు 22న సుప్రీం కోర్టు తీర్పు రావడానికి ముందే దేశవ్యాప్తంగా 177, తీర్పు వచ్చాక 66 వంతున ఇలాంటి ఉదంతాలు చోటు చేసుకున్నాయని చెప్పారు. వీటిలోనూ యూపీ అగ్రస్థానంలో ఉందని ఆయన వివరించారు.

కేసు ఫలితాన్నిబట్టి ఫీజు సరికాదు

- న్యాయవాదులకు సుప్రీం కోర్టు హితవు
- ప్రభుత్వం చట్టం తెస్తుందని ఆశాభావం



న్యూఢిల్లీ, డిసెంబరు 6: న్యాయవాద వృత్తిలో నైతిక విలువల ఉల్లంఘనను అడ్డుకునే నియంత్రణ యంత్రాంగం ఏర్పాటు దిశగా కేంద్ర ప్రభుత్వం చట్టంలో తగిన మార్పులు చేయగలదని సుప్రీం కోర్టు ఆశాభావం వ్యక్తం చేసింది. కేసు ఫలితాన్నిబట్టి ఫీజు వసూలు చేయడం వృత్తిపరమైన అనుచిత ప్రవర్తన, ప్రజావ్యతిరేక విధానం కిందకు వస్తుందని స్పష్టం చేసింది. కక్షిదారు నిస్సహాయ తనువాడుకోవడం, వారితో అనుచితంగా వ్యవహరించడం తగదని ఓ కేసు విచారణ సందర్భంగా కుండ బద్దలు కొట్టింది. అలాగే న్యాయవాద వర్గాల్లో కొందరు అటు కక్షిదారులను, ఇటు కోర్టులను కూడా తప్పుదోవ పట్టిస్తున్నట్లు విచారం వ్యక్తం చేసింది. ఇటువంటి వాటన్నిటినీ నిరోధించాలని సూచించింది. కక్షిదారు తనకు చెల్లని చెక్కు ఇచ్చారంటూ ఓ న్యాయవాది దాఖలు చేసిన కేసు విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. దీంతోపాటు ఇది న్యాయ ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనంటూ సదరు ఫిర్యాదును కొట్టివేసింది. వృత్తిపరమైన అనుచిత ప్రవర్తనపై తగిన వేదిక విచారణ చేపట్టాల ని ఆదేశించింది. ఇంతకూ కేసు ఏమిటంటే... ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మహిళ ఒకరు ఓ రోడ్డు ప్రమాదంలో భర్తను కోల్పోయారు. దీనిపై 1998లో న్యాయవాది ద్వారా మోటారువాహన ప్రమాద పరిహార ధర్మాసనంలో కేసు దాఖలు చేశారు. ఈ కేసులో సదరు న్యాయవాది దఫాలవారీగా ఆమె నుంచి రూ.10 లక్షలు పుచ్చుకున్నారు. అయితే, మరో రూ.3 లక్షలకు చెక్కు ఇవ్వాలని కోరారు. తన ఖాతాలో సొమ్ము లేదని ఆమె చెప్పినా వినకుండా చెక్కు రాయించుకుని బ్యాంకులో సమర్పించారు. దీంతో అది వెనక్కు రాగా చెల్లని చెక్కు ఇచ్చారంటూ ఆమెపై కేసు వేశారు. దీనిపై రాష్ట్ర హైకోర్టు ఆయనకు అనుకూల తీర్పునివ్వగా ఆమె సుప్రీం కోర్టును ఆశ్రయించారు. సర్వోన్నత న్యాయస్థానం చీవాట్లు పెట్టడంతో కేసు ఉపసంహరణకు అనుమతి కోరారు. కానీ, ధర్మాసనం అందుకు అంగీకరించకుండా, అనుచిత ప్రవర్తనతో న్యాయవ్యవస్థను దుర్వినియోగం చేసినందుకు ఫలితాన్ని తప్పక అనుభవించాల్సిందేనని స్పష్టం చేసింది.

ఇజ్రాయెల్ రాజధాని జెరూసలెం!


అధికారికంగా గుర్తించిన అమెరికా

- ప్రకటన జారీ చేసిన డొనాల్డ్ ట్రంప్
- తేనెతుట్టెను కదిపినట్లేనా?

వాషింగ్టన్, డిసెంబరు 6: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో వివాదాస్పద నిర్ణయం తీసుకున్నారు.ఇకపై ఇజ్రాయిల్ రాజధానిగా జెరూసలెంనను గుర్తించనున్నదని ప్రకటించారు. భారత కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 11.30 గంటలకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారిక ప్రకటన చేశారు. ప్రస్తుత రాజధాని టెల్‌అవీవ్‌లోని అమెరికా రాయబార కార్యాలయాన్ని కూడా జెరూసలెంకు తరలించనున్నామని వెల్లడించారు. ఈమేరకు అవసరమైన స్థల సేకరణ జరపాలని కూడా అధికారులకు సూచించారు. తాను తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఇప్పటికే పాలస్తీనా నేషనల్ సెక్యూరిటీ, సౌదీ అరేబియా, జోర్డాన్, ఈజిప్టు తదితర దేశాల అధినేతలకు ఫోన్ ద్వారా తెలిపారు. కాగా, ట్రంప్ ప్రకటనపై వైట్‌హౌజ్ అధికారులు స్పందిస్తూ.. ఎన్నికల ప్రచారంలో ట్రంప్ ఇచ్చిన ముఖ్యమైన హామీ నెరవేరబోతున్నదని పేర్కొన్నారు. ఇది ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య ఉన్న ప్రస్తుత పరిస్థితులు, సరిహద్దులపై ఎలాంటి ప్రభావం చూపబోదని వాళ్లు స్పష్టంచేశారు. కాగా, ట్రంప్ నిర్ణయంపై పాలస్తీనాలో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. జెరూసలెం తమదని, ట్రంప్ నిర్ణయానికి వ్యతిరేకంగా మూడు రోజుల పాటు ఆందోళనలు నిర్వహించనున్నట్లు పాలస్తీనా నేతలు ప్రకటించారు. ఇప్పటికే పాలస్తీనియన్ అథారిటీ అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ తమ నిరసనను ఫోన్‌లోనే ట్రంప్‌కు తెలియజేశారు. ఎట్టిపరిస్థితుల్లోనూ దీనిని అంగీకరించబోమని ఆయన తేల్చి చెప్పారు. జోర్డాన్ రాజు అబ్దుల్లా, సౌదీ అరేబియా రాజు సల్మాన్ కూడా ట్రంప్ నిర్ణయం చాలా ప్రమాదకరమైనదని అన్నారుఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమాన్యుయెల్ మాక్రాన్ కూడా తన ఆందోళనను ట్రంప్‌కు వ్యక్తంచేశారు. అమెరికా నిర్ణయం పెద్ద తప్పదని, ఇప్పటికే అంతంతమాత్రంగా ఉన్న పరిస్థితులు మరింత సంక్లిష్టంగా మారి ఈ ప్రాంతంలో శాంతి నెలకొల్పడం కష్టమవుతుందని వివిధ దేశాధినేతలు ట్రంప్‌కు సూచించారు.

మూడు మతాలకు పవిత్ర స్థలం..

మూడు మతాలకు ఇదో పవిత్ర స్థలం. క్రైస్తవులు, యూదులు, ముస్లింలు ఈ నగరాన్ని పవిత్రంగా భావిస్తారు. ప్రపంచదేశాల్లో ఉన్న ఆ మూడు మతాలకు చెందిన వారు జెరుసలెం తీర్థయాత్ర కూడా చేస్తారు. కేవలం ఇజ్రాయిల్, పాలస్తీనా మధ్య గొడవలకే కాదు. ఇజ్రాయిల్ - అరబ్ దేశాలకు ఈ నగరం ఓ కీలక ప్రాంతంగా మారింది. బైబిల్ ఆనవాళ్లకు తార్కాణంగా కూడా ఈ నగరం నిలుస్తున్నది. వివాదాలు ఎన్ని ఉన్నా.. మూడు మతాలకు చెందిన వారు మాత్రం ఆ నగరాన్ని పవిత్రంగానే భావిస్తూ అక్కడకు వెళ్తుంటారు. జెరూసలెంలో ఉన్న పాత నగరం నాలుగు మతాలకు ఓ కీలక ప్రాంతంగా నిలిచింది.





అల్ అక్సా మసీదు..

ముస్లింలు ఉండే ప్రాంతంలో అల్ అక్సా మసీదు ఉన్నది. దీన్ని డోమ్ ఆఫ్ రాక్‌గా కూడా పిలుస్తారు. హరామ్ అల్ షరీఫ్ అని కూడా ముస్లింలు ఈ మసీదును గుర్తిస్తారు. ఇస్లాం మతం ప్రకారం ఇక్కడ ఉన్న మసీదు ,మూడవ పవిత్ర స్థలం. మక్కా నుంచి ఓ రాత్రి మొహమ్మద్ ప్రవక్త ఇక్కడకు వచ్చి అందరి ప్రవక్తల తరపున పూజలు చేసినట్లు ముస్లింలు భావిస్తారు.

ద వెస్టర్న్ వాల్..

ఇది యూదులకు పవిత్ర స్థలం. యూదులు ఉండే ప్రాంతంలో ఈ సున్నపురాయి గోడ ఉన్నది. వెయిలింగ్ వాల్ అని కూడా దీన్ని పిలుస్తారు. ఈ భూగోళం ఇక్కడ నుంచే పుట్టిందని యూదులు భావిస్తారు. అబ్రహాం కూడా తన కుమారుడు ఐజాక్‌ను త్యాగం చేయాలని చూసింది ఇక్కడేనని విశ్వసిస్తారు. డోమ్ ఆఫ్ ద రాక్‌ను కూడా యూదులు పవిత్ర స్థలంగా భావిస్తారు. రబ్బిలుగా పిలువబడే యూదులు వెస్టర్న్ వాల్ నిర్వహణను చూసుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న యూదులు దీనిని పెద్ద సంఖ్యలో సందర్శిస్తారు. తమ ప్రాచీన సంప్రదాయాలకు, మత విశ్వాసాలకు ఈ స్థలం కేంద్రమని భావిస్తారు.

హోలీ సిపల్చర్ చర్చి..

క్రైస్తువులు నివసించే ప్రాంతంలో హోలీ సిల్పల్చర్ చర్చి ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తువులు ఈ చర్చిను పవిత్రంగా భావిస్తారు. ఈ చర్చికి జీసస్‌తో సంబంధం ఉన్నట్లుగా ఆధారాలు ఉన్నాయి. ఇక్కడే క్రీస్తుకు శిలువ వేశారన్న ఓ నమ్మకం ఉంది. ఇక్కడ ఉన్న గోల్‌గోతా లేదా హిల్ ఆఫ్ కల్వరీపై యేసు క్రీస్తుకు శిలువ వేసినట్లు క్రైస్తవ సంప్రదాయాలు చెబుతున్నాయి. గ్రీక్ ఆర్థోడక్స్ పాట్రియార్కేట్, రోమన్ క్యాథలిక్ చర్చి, ఆర్మేనియన్, ఇథోపియన్, కాప్టిక్, సిరియా ఆర్థడక్స్ చర్చిలు సంయుక్తంగా సిపల్చర్ చర్చిని నిర్వహిస్తున్నాయి. ఈ చర్చిలో ఉన్న జీసస్ సమాధిని సందర్శించేందుకు లక్షలాది మంది క్రిస్టియన్లు ప్రతి ఏడాది ఇక్కడకు వస్తుంటారు.

రాజకీయమే వారికి ముద్దు


- దేశ ప్రయోజనాలు ఏ మాత్రం పట్టవు
- కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ ధ్వజం
- అయోధ్య కేసులో సిబల్ వాదన తప్ప
- సుప్రీంకోర్టులో ఆయన తీరుపై నిప్పులు



ధంధుక (గుజరాత్), డిసెంబరు 6: గుజరాత్ శాసనసభ ఎన్నికల తొలిదశకు మరో మూడు రోజుల్లో పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కాంగ్రెస్‌పై దాడిని ముమ్మరం చేశారు. ఈ మేరకు బుధవారం రాష్ట్రంలోని ధంధుకలో నిర్వహించిన ప్రచార సభలో ప్రసంగిస్తూ- దేశంకన్నా రాజకీయ లబ్ధే కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమని విమర్శించారు. ''కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు రామమందిరం అంశాన్ని ఎన్నికలతో ముడిపెడుతోంది. దేశం గురించి వారికి కించిత్ బాధ్యత కూడా లేదని దీన్నిబట్టి స్పష్టమవుతోంది. దీన్ని రాజకీయ లాభనష్టాలతో ముడిపెట్టడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది'' అని వ్యాఖ్యానించారు. ''రామజన్మభూమి-బాబ్రీ మసీదు వివాదం కేసులో నిన్న కాంగ్రెస్ సీనియర్ నేత, న్యాయవాది కపిల్ సిబల్ ముస్లిం వర్గాల తరఫున వాదించారు. వాయిదా కోరే హక్కు తనకుందన్న ఆయన వాదనతో మాకేం సమస్య లేదు. బాబ్రీ మసీదును రక్షించడానికి మీరు అన్ని వాస్తవాలను, చట్టాలను భేషుగ్గా ఉటంకించవచ్చు. కానీ, 2019 ఎన్నికలదాకా వాయిదా వేయాలని కోరడమేమిటి? ఎన్నికల పేరిట విచారణను అడ్డుకోవడం తగునా?' అని ప్రశ్నించారు. దేశంలో సమస్యలను నానబెట్టడంలో కాంగ్రెస్ ఆంతర్యం రాజకీయ ప్రయోజనం కోసమేనని తనకిప్పుడు అర్థమైనట్లు వ్యాఖ్యానించారు. ''అసలు ఆయన కక్షిదారైన వక్ఫ్‌బోర్డు ఎన్నికలలో పోటీ చేస్తుందా? ఎన్నికలలో పోటీచేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే. అంటే.. మీ పార్టీ ప్రయోజనాల కోసం మోకాలికీ, బోడిగుండుకూ ముడిపెడతారా?'' అని నిలదీశారు. దేశంలో ఏదో ఒక మూల ఆరు నెలలకోసారి ఏదో ఒక ఎన్నిక జరుగుతూనే ఉంటుందని గుర్తుచేశారు. అలాంటప్పుడు ప్రతిదాన్ని రాజకీయ లాభనష్టాలతో బేరీజు వేసుకునే దృక్పథమే దేశాన్ని అగాధాల్లోకి నెట్టేస్తోందని వ్యాఖ్యానించారు. ఇలాంటి పరిస్థితులు రాకూడదన్న ఉద్దేశంతోనే లోకసభ, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలను తాను ప్రతిపాదిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనివల్ల ఎన్నికల నిర్వహణకోసం వెచ్చించే అమూల్యమైన ప్రజాధనం ఆదా అవుతుందని చెప్పారు. ఇక ఉత్తరప్రదేశ్ ఎన్నికల సమయంలో 'ముమ్మారు తలాఖ్'పై సుప్రీం కోర్టులో విచారణ సందర్భంగా రాజకీయంగా బీజేపీకి నష్టం వాటిల్లే అవకాశం ఉందని అందరూ వారించినా ఆ సంప్రదాయాన్ని వ్యతిరేకించేందుకు ప్రభుత్వం సిద్ధపడిందని గుర్తుచేశారు. ఈ సంప్రదాయం కారణంగా మన తల్లులు, సోదరీమణుల వంటివారు ఎందరో బాధితులవుతున్నారని పేర్కొన్నారు. వారి బాధలకు స్వస్తి పలికే దిశగా 'ముమ్మారు తలాఖ్'ను నిషేధిస్తూ పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చట్టం తెస్తున్నట్లు వెల్లడించారు. నిర్ణయాలన్నవి దేశం మొత్తం కోసం ఉపయోగపడేలా ఉండాలా... లేక రాజకీయ లబ్ధికోసం వాటిని వాడుకోవాలా? అన్నది తేల్చుకోవడం ప్రధానమని వ్యాఖ్యానించారు. కాగా, సిబల్ వాదనలతో తమకు సంబంధంలేదని, వక్ఫ్‌బోర్డు తరఫు న్యాయవాదిగా మాత్రమే వ్యక్తంచేసిన అభిప్రాయాలుగా వాటిని పరిగణించాలని కాంగ్రెస్ వివరణ ఇచ్చింది. అయోధ్య వివాదంపై పిటిషనర్లలో ఒకరైన సున్నీ వక్ఫ్‌బోర్డు తరఫున వాదిస్తున్న సిబల్- మంగళవారంనాటి విచారణ సందర్భంగా చేసిన విజ్ఞప్తిని ధర్మాసనం తోసిపుచ్చింది. చట్టపరమైన మార్గంలోనే 2019 నాటికి రామ మందిరం నిర్మిస్తామని బీజేపీ చెబుతోందని, దీన్ని ఎన్నికల ప్రణాళికలో భాగం చేయనుందని సిబల్ తన వాదనలో వివరించారు. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీ దీన్ని ప్రధాన ప్రతిపక్షంపై ఓ ఆయుధంలా సంధించారు. పండిట్ నెహ్రూ ఆధిపత్యం కాంగ్రెస్‌లో బలంగా ఉన్న రోజుల్లో రాజ్యాంగ అసెంబ్లీలో అంబేద్కర్‌కు చోటు కష్టమయ్యేలా చేసిందని, అంబేద్కర్‌కు 'భారతరత్న' ఇవ్వాలన్న ఆలోచన కూడా కాంగ్రెస్ పార్టీ చేయలేదని మోదీ దుయ్యబట్టారు.

నేను మనిషిని.. మోదీని కాదు

- మనుషులన్నాక తప్పిదాలు సహజం.. ఒప్పుకుంటాను
- మోదీలా వ్యవహరించను: రాహుల్‌గాంధీ



న్యూఢిల్లీ, డిసెంబరు 6: నీకు కనీసం లెక్కలు కూడా రావా అంటూ బీజేపీతోపాటు నెటిజన్ల హేళనకు గురైన కాంగ్రెస్ కాబోయే అధ్యక్షుడు రాహుల్ గాంధీ.. బుధవారం దీటుగా స్పందించారు. అన్ని విమర్శలకు ఒక్క ట్వీట్‌తో సమాధానం చెప్పేశారు. పనిలోపనిగా ప్రధాని మోదీకి, బీజేపీ నేతలకు సున్నితంగా చురకలంటించారు. ''నేను ఓ సాధారణ మనిషిని.. నరేంద్ర మోదీని కాదు.. మనిషులన్నాక ఇలాంటి తప్పులు చేయడం సహజం.. నా తప్పులు గుర్తించేలా చేసినందుకు థ్యాంక్స్ అని'' రాహుల్ ట్వీట్ చేశారు. మోదీ ప్రభుత్వం వచ్చాక వేటి ధరలు ఎంతలా పెరిగాయో చెబుతూ రాహుల్ మంగళవారం ఓ ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. అయితే ధరల పెరుగుదల శాతాల్లో పలు తప్పిదాలు చేశారు. దీంతో నీకు కనీసం లెక్కలు కూడా రావా అంటూ నెటిజన్లు ఆయనతో ఆడుకున్నారు. తప్పును గుర్తించిన ఆయన.. ఆ ట్వీట్‌ను డిలిట్ చేసి మరో ట్వీట్ వేశారు. ఈ నేపథ్యంలో తాజాగా మరో ట్వీట్ చేశారు.

బాబర్‌కు భక్తుడు.. ఖిల్జీకి ఆప్తుడు


- రాహుల్‌పై బీజేపీ వ్యంగ్యాస్త్రాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 6: అయోధ్యలో రామమందిరం నిర్మించకుండా అడ్డుకునేందుకు కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ రహస్య ఒప్పందం కుదుర్చుకున్నారని బీజేపీ సీనియర్ నేత జీవీఎల్ నరసింహారావు ఆరోపించారు. బాబ్రీ మసీదు యాక్షన్ కమిటీ కన్వీనర్ జాఫర్‌యాబ్ జిలానీ, ఎంఐఎ చీఫ్ అసదుద్దీన్ ఒవైసీతో రాహుల్ రహస్యంగా మంతనాలు జరుపుతున్నారన్నారు. రాహుల్ గాంధీ.. ''బాబర్ భక్తుడు, ఖిల్జీకి ఆప్తుడు'' అని ఎద్దేశా చేశారు. ఆరోపించారు. ముస్లిం ఆక్రమణదారులైన బాబర్, ఖిల్జీ ఇద్దరినీ నెహ్రూ వంశం వెనకేసుకొస్తోందన్నారు. ఈ వంశానిది ఎప్పుడూ నయవంచనేనని ధ్వజమెత్తారు. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికల అనంతరమే 'బాబ్రీ-రామాలయం' కేసులో తుది తీర్పు వెల్లడించాలని, లేదంటే ఆ తీర్పు ప్రభావం ఎన్నికలపై పడే అవకాశముందని సుప్రీంకోర్టులో కపిల్ సిబల్ వాదించిన విషయం తెలిసిందే.

గడ్చిరోలిలో భారీ ఎన్‌కౌంటర్

- ఏడుగురు మావోయిస్టులు మృతి
- పోలీసు కాల్పుల్లో మరో ఇద్దరికి గాయాలు
- సరిహద్దుల్లో కొనసాగుతున్న కూంబింగ్

భూపాలపల్లి, డిసెంబరు 6(మనం ప్రతినిధి) : మహారాష్ట్రలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయి స్టులు మరణించారు. ఇందులో ఐదుగురు మహిళా మావోయిస్టులు ఉన్నారు. గడ్చిరోలి జిల్లా కల్లేడ్ గ్రామ సమీపంలో పెట్రో లింగ్ విధులు నిర్వహిస్తున్న యాంటీ నక్సల్స్ స్క్వాడ్‌కు మావోయి స్టులు ఎదురుపడ్డారు. దీంతో పోలీసులపైకి వారు కాల్పులు జరుపుతూ పారిపోయేందుకు ప్రయ త్నించారు. ఈ క్రమంలో పెట్రోలింగ్ స్క్వాడ్ జరిపిన కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మర ణించగా.. కనీసం మరో ఇద్దరు గాయపడ్డారు. అయితే, గాయాలైనా మావోయిస్టులు అడవిలో తప్పించుకున్నారు. జంగనూరు పీఎస్ పరిధిలో బు ధవారం ఉదయం 7 ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. సంఘటనా స్థలంలో పోలీసులు పెద్ద సంఖ్యలో ఆయుధాలను, కిట్లను స్వాధీనం చేసుకున్నారు. కాగా, తప్పించుకుని అడవిలోకి పారిపోయిన మావోయిస్టుల కోసం భద్రతా బలగాలు గాలిస్తున్నాయి. కాల్పుల నేపథ్యంలో పోలీసులు కూంబింగ్‌ను ముమ్మరం చేశారు. మావోయిస్టుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించినట్లు పోలీస్ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. ఈ కాల్పుల ఘటనలో చనిపోయిన మావోయిస్టులు ఎవరనే విషయం సందిగ్ధత నెలకొంది. మృతదేహాలను గుర్తించాల్సి ఉంది. సంఘటనా స్థలం నుంచి రెండు ఎస్ఎల్ఆర్ రైఫిల్స్, రెండు 303 రైఫిల్స్, మూడు మజిల్ లోడింగ్ గన్స్ తదితర ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వివరించారు. మావోయిస్టు అమర వీరుల వారోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో యాంటీ నక్సల్స్‌స్క్వాడ్ అప్రమత్తమైంది. మావోయిస్టుల కదలికలపై నిఘా వేసింది. సంఘటన జరిగిన ప్రాంతానికి సమీపంలో కొన్నిరోజులుగా క్యాంపు నిర్వహిస్తోంది. తాజాగా మావోయిస్టుల కదలికలకు సంబంధించి పక్కాసమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులపై మావోయిస్టులు కాల్పులు జరిపారు.



మనం స్పోర్ట్స్
గురువారం, 7 డిసెంబరు, 2017
www.manamnews.com



100 మంది బోల్ట్‌లను తయారు చేయగలం

క్రీడల మంత్రి రాథోడ్

న్యూఢిల్లీ: కేంద్ర క్రీడల మంత్రి రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ స్వీయ సానుకూల దృక్పథంతో ఉన్నారు. అందరం కలిసి క్రీడా సంస్కృతిని మార్చగలిగితే 100 మంది ఉసేన్ బోల్ట్‌లను తయారు చేసే సామర్థ్యం భారత్‌కు ఉందని రాథోడ్ అన్నారు. స్కూల్ స్థాయిలో సెలెక్షన్ ప్రాసెస్‌ను అభివృద్ధి చేయడంలో తమ ప్రభుత్వం వివిధ రకాలుగా చేస్తున్న కృషిని ఆయన తెలియజేశారు. వచ్చే ఏడాది మే, జూన్‌లలో నేషనల్ లెవెల్ టాలెంట్ హంట్‌ను నిర్వహించనున్నట్టు తెలిపారు. 'భారత్‌లో ప్రతిభతో కూడిన సెలెక్టర్స్ ఉన్నాయి. అందుకే ఇతర దేశాలు మనలను వెనక్కి నెట్టేస్తున్నాయి. ఆ విధానాన్ని మార్చాలి. ఎవరైతే 12 ఏళ్ల వయసులో 5 అడుగుల 11 అంగుళాల ఎత్తు ఉంటారో వారిని వాలీబాల్ లేదా బాస్కెట్‌బాల్‌కు ఎంపిక చేయాలి. మరికొంత మంది కంటికి-చేతికి సమన్వం లేకుండా అద్భుతంగా పరుగెడుతుంటారు. అటువంటి వాళ్లను 100 మీటర్ల రన్నింగ్‌కు ఎంపిక చేయాలి. 1.25 మిలియన్ల జనాభా ఉన్న భారత్ దేశానికి 100 మంది ఉసేన్ బోల్ట్‌లను తయారు చేసే సత్తా ఉందని నేను నమ్ముతున్నాను' అని రాథోడ్ అన్నారు.

భువీ రిసెప్షన్‌లో టీమిండియా



న్యూఢిల్లీ: టీమిండియా ఫాస్ట్ బౌలర్ భువనేశ్వర్ కుమార్, నూపుర్ నాగర్ దంపతుల వెడ్డింగ్ రిసెప్షన్‌లో కెప్టెన్ విరాట్ కోహ్లీ, ఎంఎస్ ధోనీతో పాటు జట్టు సభ్యులందరూ పాల్గొన్నారు. ఇండియా, శ్రీలంక మధ్య ఈడెన్ గార్డెన్‌లో జరిగిన తొలి టెస్టు తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు బ్రేక్ ఇచ్చిన భువనేశ్వర్ నవంబర్ 23న నూపుర్ మెడలో తాళికట్టాడు. దీంతో నాగపూర్‌లో, ఢిల్లీలో జరిగిన రెండు, మూడు టెస్టులకు భువీ దూరమయ్యాడు. అక్టోబర్ 4వ తేదీన భువీ, నూపుర్‌లకు ఎంగేజ్‌మెంట్ అయింది. ఈ నెలాఖరులో సౌతాఫ్రికా పర్యటనకు వెళ్లనున్న టీమిండియాలో భువీ త్వరలో చేరనున్నాడు.

బ్యాడ్మింటన్ టాలెంట్ హంట్ షురూ



ముంబై: ఐడీబీఐ ఫెడరల్ లైఫ్ ఇన్‌ష్యూరెన్స్‌తో ఏడాది అనుబంధం పూర్తి చేసుకున్న నేపథ్యంలో పుల్లెల గోపీచంద్ అకాడమీ సరికొత్త టాలెంట్ హంట్‌ను నిర్వహిస్తోంది. 10 ఏళ్ల లోపు చిన్నారులను 10 నుంచి 15 మందిని ఎంపిక చేసి హైదరాబాద్‌లోని అకాడమీలో శిక్షణ ఇవ్వనుంది. ఈ టాలెంట్ హంట్‌కు 'యంగ్ చాంపియన్స్ కాంపెయిన్' అనే పేరు పెట్టారు. ఈ సందర్భంగా ఇన్‌ష్యూరెన్స్ కంపెనీ సీఈఓ, ముంబై మాజీ పేస్ బౌలర్ విఘ్నేష్ సహానె మాట్లాడుతూ.. 'క్రీడలపై ఉన్న ప్రేమతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాం.. డబ్బు కోసం కాదు. వరల్డ్ చాంపియన్స్‌ను తయారు చేసేందుకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తాం' అని ఆయన అన్నారు. గురువారం నుంచి ఈ నెల 28వ తేదీ వరకు అండర్-10 చిన్నారులు తమ బ్యాడ్మింటన్ ప్రతిభను రెండు నిమిషాల నిడివి వీడియో తీసి ఫేస్ బుక్, ట్విట్టర్‌లలో అప్‌లోడ్ చేయాలి. ఈ పోటీలో విజేతలకు సెలెక్షన్ ప్రాసెస్ తర్వాత గోపీచంద్ అకాడమీలో శిక్షణ ఇస్తారు. 'ఈ వీడియోలో ఆ చిన్నారుల ఫుట్‌వర్క్, స్పీడ్, రిస్ట్ వర్క్, హ్యాండ్-ఐ కో-ఆర్డినేషన్‌ను, స్ట్రోక్స్ స్టైల్‌ను గమనిస్తాను. 10 నుంచి 15 మంది కోసం మేము ఎదురు చూస్తున్నాం. అయితే ఎంట్రీల సంఖ్య మీద ఆధారపడివుంటుంది. ఈ మధ్య కాలంలో కింది స్థాయి నుంచి బ్యాడ్మింటన్ అద్భుతంగా అభివృద్ధి చెందింది. కానీ గత కొన్నినేళ్లుగా నాకిష్టమైన చిన్నారులతో సమయం గడపలేకపోతున్నాను. అయితే కొంత మంది ప్లేయర్స్ ఇచ్చిన ఆలోచనే ఈ టాలెంట్ హంట్. ప్లేయర్స్ అన్ని ప్రాంతాల వారు వచ్చే అవకాశముంది. ఎంతటి పేద వారైనా, ఎంతటి సుదూర ప్రాంతం వారైనా ఈ పోటీలో పాల్గొనవచ్చు' అని గోపీచంద్ అన్నారు.





9 కొట్టారు రికార్డు పట్టారు

చివరి టెస్టు డ్రా

1-0తో టీమిండియా సిరీస్ కైవసం

విజయాన్ని అడ్డుకున్న ధనంజయ, రోషెన్ • ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, సిరీస్ విరాట్ కోహ్లీ

న్యూఢిల్లీ: టీమిండియా వరుసగా తొమ్మిదో టెస్టు సిరీస్‌ను గెలిచి పాంటింగ్ సేన రికార్డును సమం చేసింది. ఇక్కడ జరిగిన మూడో టెస్టు మ్యాచ్ డ్రాగా ముగియడంతో శ్రీలంకతో మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను టీమిండియా 1-0తో కైవసం చేసుకుంది. 2005 నుంచి 2008 వరకు రికీ పాంటింగ్ నేతృత్వంలోని ఆస్ట్రేలియా జట్టు వరుసగా తొమ్మిది టెస్టు సిరీస్‌ల్లో గెలిచి రికార్డు సృష్టించింది. కోల్‌కతాలో జరిగిన తొలి టెస్టు డ్రా కాగా నాగపూర్‌లో జరిగిన రెండో టెస్టు మ్యాచ్‌ను టీమిండియా గెలిచిన సంగతి తెలిసిందే. అయితే శ్రీలంక ఆటగాళ్లు ధనంజయ డి సిల్వా సెంచరీతో, అరంగేట్ర క్రికెటర్ రోషెన్ సిల్వా అర్ధ సెంచరీతో కోహ్లీ సేన విజయాన్ని అడ్డుకున్నారు. చివరి రోజు ఆట ముగిసే సమయానికి శ్రీలంక 5 వికెట్ల నష్టానికి 299 పరుగులు చేసింది. రోషెన్ 74 పరుగులతో, డిక్‌వెల్లా 44 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, సిరీస్ అవార్డులను టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ గెలుచుకున్నాడు.

3 వికెట్ల నష్టానికి 31 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బుధవారం రెండో ఇన్నింగ్స్‌ను కొనసాగించిన శ్రీలంక ఆరో ఓవర్లో ఏంజెలో మాథ్యూస్ వికెట్ కోల్పోయింది. తర్వాత దినేష్ చండీమల్, ధనంజయ డి సిల్వా ఇన్నింగ్స్‌ను చక్కదిద్దడంతో భోజన విరామ సమయానికి శ్రీలంక 4 వికెట్ల నష్టానికి 119 పరుగులు చేసింది. శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 111 పరుగులతో కీలక పాత్ర పోషించిన మాథ్యూస్.. జడేజా బౌలింగ్‌లో స్లిప్‌లో ఉన్న అజింక్య రహానేకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. తర్వాత డి సిల్వా, చండీమల్ కలిసి భారత బౌలర్లను ఒత్తిడికి గురి చేశారు. వీరిద్దరూ ఐదో వికెట్‌కు 112 పరుగుల భాగస్వామ్యాన్ని అందించారు. అయితే అశ్విన్ బౌలింగ్‌లో చండీమల్ అవుటయ్యాడు. అశ్విన్ వేసిన బంతిని భారీ షాట్ కొట్టబోయిన చండీమల్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. తర్వాత డి సిల్వా వికెట్లకు అడ్డం పడుతూ కెరీర్ మూడవ టెస్టు సెంచరీని 188 బంతుల్లో పూర్తి చేశాడు. తర్వాత రోషెన్‌లో కలిసి ఆరో వికెట్‌కు 58 పరుగుల భాగస్వామ్యాన్ని అందించాడు. అయితే టీ విరామ సమయానికి ముందు ధనంజయ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. దీంతో నిరోషన్ డిక్‌వెల్లా బ్యాటింగ్‌కు వచ్చాడు. తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయిన రోషెన్ రెండో ఇన్నింగ్స్‌లో పరిణితి ప్రదర్శించి 105 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. మరో ఎండ్‌లో ఉన్న డిక్‌వెల్లా సహజ సిద్ధమైన దూకుడును ప్రదర్శించాడు.

ఇదిలావుంటే చివరి రోజు టీమిండియాను దురదృష్టం వెంటాడింది. ధనంజయ ఇచ్చిన క్యాచ్‌ను సొంత బౌలింగ్‌లో అశ్విన్ మిస్ చేశాడు. అంతేకాకుండా జడేజా బౌలింగ్‌లో డిక్‌వెల్లాను స్టంపింగ్ చేయడాన్ని వికెట్ కీపర్ వృద్ధిమాన్ సాహ చేజార్చాడు. టీమిండియాలో జడేజా ఒక్కడే 3 వికెట్లు తీసుకున్నాడు. అశ్విన్ షమీలకు చెరో వికెట్ లభించింది. ఈ సిరీస్‌లో కెప్టెన్ కోహ్లీ 615 పరుగులు చేసి అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. ఇందులో మూడు సెంచరీలు, రెండు డబుల్ సెంచరీలున్నాయి. తొలి ఇన్నింగ్స్‌లో కోహ్లీ 243 పరుగులు చేయడంతో టీమిండియా 7 వికెట్ల నష్టానికి 536 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. ఇక వన్డే సిరీస్ కోసం ఇండియా, శ్రీలంక జట్లు ధర్మశాల వెళ్లనున్నాయి. తొలి వన్డే 10వ తేదీన జరుగుతుంది.

స్కోరుబోర్డు

ఇండియా తొలి ఇన్నింగ్స్: 536/7 డిక్లేర్డ్

శ్రీలంక తొలి ఇన్నింగ్స్: 373

ఇండియా రెండో ఇన్నింగ్స్: 246/5 డిక్లేర్డ్

శ్రీలంక రెండో ఇన్నింగ్స్ (ఓవర్‌నైట్ స్కోరు 31/3): ధనంజయ డి సిల్వా రిటైర్డ్ హర్ట్ 119, మాథ్యూస్ (సి) రహానే (బి) జడేజా 1, చండీమల్ (బి) అశ్విన్ 36, రోషెన్ సిల్వా నాటౌట్ 74, డిక్‌వెల్లా నాటౌట్ 44; ఎక్స్‌ట్రాలు: 7; మొత్తం 103 ఓవర్లలో 299/5; వికెట్ల పతనంప్ర 4-35, 5-147; బౌలింగ్: ఇషాంత్: 13-2-32-0, షమీ: 15-6-50-1, అశ్విన్: 35-3-126-1, జడేజా: 38-13-81-3, మురళీ విజయ్: 1-0-3-0, విరాట్ కోహ్లీ: 1-0-1-0.



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, సిరీస్ ట్రోఫీలతో విరాట్ కోహ్లీ

ఆసీస్‌కు రెండో విజయం

నిప్పులు చెరిగిన మిచెల్ స్టార్క్

యాషెస్ టెస్టు సిరీస్



సంక్షిప్త స్కోరు
ఆస్ట్రేలియా: 442/8 డిక్లేర్డ్, 138
ఇంగ్లండ్: 227, 233

అడిలైడ్: పేస్ బౌలర్లు మిచెల్ స్టార్క్, జోష్ హాజిల్‌వుడ్ నిప్పులు చెరిగే బౌలింగ్ వేయడంతో ఇక్కడ జరిగిన రెండో టెస్టులో ఆస్ట్రేలియా 120 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించింది. దీంతో ఐదు మ్యాచ్‌ల యాసెస్ టెస్టు సిరీస్‌లో ఆస్ట్రేలియా 2-0 ఆధిక్యంతో నిలిచింది. స్టార్క్ కీలకమైన రెండు వికెట్లు తీయడంతో పాటు ఇంగ్లండ్ టెయిలెండర్లను కూడా తక్కువ పరుగులకే పెవిలియన్ పంపాడు. ఇక ఇంగ్లండ్ సిరీస్‌ను నిర్ణయించే మూడో టెస్టు మ్యాచ్‌ను వచ్చే వారంలో పెర్త్‌లో ఆడుతుంది. పెర్త్‌లో ఇంగ్లండ్ 1978 నుంచి ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా గెలవకపోవడం గమనార్హం. మాకు ఎల్లప్పుడూ జట్టుపై పూర్తి నమ్మకముందని ఆసీస్ కెప్టెన్ స్టీవ్ స్మిత్ అన్నాడు. కాగా రూట్ అడిలైడ్ ఓవల్‌లో 345 పరుగుల రికార్డు లక్ష్యాన్ని ఛేదిస్తామన్న నమ్మకాన్ని ఇంగ్లండ్ జట్టులో నింపాడు. కానీ హాజిల్‌వుడ్ ఆ ఆశలను భగ్నం చేశాడు. 67 పరుగుల ఓవర్‌నైట్ పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బుధవారం బ్యాటింగ్‌కు దిగిన రూట్ ఒక్క పరుగు కూడా జోడించకుండానే వెనుదిరగడంతో ఇంగ్లండ్ ఓటమి దాదాపు ఖరారైంది. నైట్ వాచ్‌మన్ క్రిస్ వోక్స్ బుధవారం రెండో బంతికి అవుటయ్యాడు. వోక్స్ రివ్యూ కోరాడు. హాట్‌స్పాట్ ద్వారా ఏమీ చెప్పలేని పరిస్థితి. కానీ స్నికోలో బంతి వోక్స్ బ్యాట్ అంచును తాకిన శబ్దం వినబడటంతో ఫీల్డ్ అంపైర్ నిర్ణయమే నిజమైంది. తర్వాత ఇంగ్లండ్ ఆఫ్ స్పిన్నర్ మొయిన్ అలీని నాథన్ లియాన్ నాలుగోసారి అవుట్ చేశాడు. దీంతో ఇంగ్లండ్ 188 పరుగులకు 7 వికెట్లు కోల్పోయింది. క్రెగ్ ఓవర్టన్ 39 నిమిషాలు క్రీజులో ఉండి స్టార్క్ వేసిన ఇన్‌స్వింగర్‌కు ఎల్‌బిడబ్ల్యూగా వెనుదిరిగాడు. తర్వాత స్టువర్ట్ బ్రాడ్, బెయిర్‌స్టో వికెట్లను కూడా స్టార్క్ తీసుకోవడంతో ఇంగ్లండ్ ఓటమి పరిపూర్ణమైంది.



సెమీఫైనల్లో ఇండియా

క్వార్టర్ ఫైనల్లో బెల్జియంపై గెలుపు • వరల్డ్ హాకీ లీగ్ ఫైనల్

భువనేశ్వర్: వరల్డ్ హాకీ లీగ్ ఫైనల్లో భారత జట్టు సెమీఫైనల్‌కు చేరుకుంది. బుధవామిక్కడ ఆద్యంతం ఉత్కంఠ భరితంగా జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ షూటౌట్‌లో 3-2తో బెల్జియంను ఓడించింది. నిర్ణీత సమయంలో ఇరు జట్లూ 3-3తో సమానంగా నిలవడంతో పెనాల్టీ షూటౌట్‌కు దారి తీసింది. పెనాల్టీ షూటౌట్‌లోనూ తొలుత ఇరు జట్లూ 2-2తో సమంగా నిలిచాయి. తర్వాత మరో షూటౌట్‌లో భారత్ గోల్ చేయగా.. బెల్జియం గోల్ చేయలేకపోయింది. ఆరంభంలోనే భారత జట్టు బెల్జియం గోల్ బార్స్‌పై దాడి చేసింది. తొలి నిమిషంలోనే గోల్ చేసే అవకాశాన్ని ఎస్‌వీ సునీల్ చేజార్చాడు. తర్వాత ఎంతో శ్రమించగా ఐదో నిమిషంలో భారత్‌కు పెనాల్టీ కార్నర్ లభించింది. కానీ హర్మన్‌ప్రీత్ గోల్‌గా మలచలేకపోయాడు. లేదంటే ఈపాటికి భారత్ 2-0తో నిలిచేది. అయితే 11వ నిమిషంలో బెల్జియం జట్టు బంతిని భారత గోల్ బార్స్‌లోకి కొట్టింది. రెఫరీ కూడా గోల్‌గా ప్రకటించారు. కానీ భారత ఆటగాళ్లు రెఫరల్ కోరారు. భారత ఆటగాళ్ల స్టిక్‌ను తగలకుండానే బంతి గోల్ బార్స్‌లోకి వెళ్లినట్టు రీ ప్లేలో తేలడంతో గోల్‌ను తరస్కరించి ఇండియాకు ఫ్రీ కిక్ ఇచ్చారు. ఒక్క గోల్ కూడా నమోదు కాకుండానే తొలి క్వార్టర్ ముగిసింది. రెండో క్వార్టర్ ఆరంభలోనూ గోల్ చేసే అద్భుత అవకాశాన్ని సునీల్ చేజార్చాడు. భారత ఆటగాళ్లు అనేకసార్లు బంతిని బెల్జియం గోల్ బార్స్ దగ్గరకు తీసుకెళ్లారు కానీ గోల్ చేయడంలో విఫలమయ్యారు. చివరి నిమిషంలో మన్‌దీప్ సింగ్‌ను బెల్జియం ఆటగాడు అడ్డుకోవడంతో రెఫరీ పెనాల్టీ కార్నర్ ఇచ్చారు. భారత్‌కు ఇది రెండో పెనాల్టీ కార్నర్. దీన్ని కూడా భారత ఆటగాళ్లు గోల్‌గా మలచలేకపోయారు. దీంతో రెండో క్వార్టర్‌లోనూ గోల్ నమోదు కాలేదు. మూడో క్వార్టర్ ఆరంభంతో గుర్జంత్ సింగ్ గోల్ చేయడంతో భారత్‌కు 1-0 ఆధిక్యం లభించింది. తర్వాత లభించిన పెనాల్టీ కార్నర్ మరోసారి వృధా అయింది. అయితే అదే నిమిషంలో హర్మన్‌ప్రీత్ గోల్ చేయడంతో భారత్ 2-0తో నిలిచింది. కానీ 39వ నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను లొయిక్ ల్యూపెయెర్ట్ గోల్‌గా మలచడంతో భారత్ ఆధిక్యం 2-1కి తగ్గింది. దీంతో మూడో క్వార్టర్ ముగిసింది. ఇక కీలకమైన చివరి క్వార్టర్ ఆరంభంలోనే బెల్జియంకు పెనాల్టీ కార్నర్ లభించింది. లోయిక్ మరోసారి గోల్ చేయడంతో స్కోరు 2-2తో సమమైంది. అదే నిమిషంలో భారత్‌కు కూడా పెనాల్టీ కార్నర్ లభించింది. రూపిందర్ పాల్ సింగ్ గోల్‌గా మలచడంతో భారత్ 3-2 ఆధిక్యంతో నిలిచింది. కానీ బెల్జియం ఆటగాళ్లు రెఫరల్ కోరారు. థర్డ్ అంపైర్ కూడా ఫీల్డ్ రెఫరీతో ఏకీభవించారు. అయితే 7వ నిమిషంలో భారత్ సెల్ఫ్ చేసింది. బెల్జియం ఆటగాడి పాస్‌కు బంతి హర్మన్‌ప్రీత్ స్టిక్‌ను తగిలి గోల్ బార్స్‌లోకి వెళ్లింది.

దీంతో బెల్జియంకు మూడో గోల్ లభించింది. 3-3తో స్కోరు సమం కావడంతో చివరి నిమిషాల్లో ఉత్కంఠ పెరిగింది. 11వ నిమిషంలో రెఫరీ బెల్జియంకు పెనాల్టీ కార్నర్ ఇచ్చారు. దీంతో భారత ఆటగాళ్లు రెఫరల్ కోరారు. కానీ థర్డ్ అంపైర్ కూడా పెనాల్టీ కార్నర్ ఇచ్చారు. కానీ దాన్ని భారత ఆటగాళ్లు క్లియర్ చేశారు. మరు నిమిషంలోనే బెల్జియం మరో పెనాల్టీ కార్నర్ సంపాదించింది. దీన్ని కూడా భారత ఆటగాళ్లు సమర్థవంతంగా తిప్పికొట్టారు. చివరికి మ్యాచ్ డ్రా కావడంతో షూటౌట్‌కు దారి తీసింది.

పెనాల్టీ షూటౌట్	ఇండియా	బెల్జియం
1	X	X
2	✓	X
3	✓	X
4	X	✓
5	X	✓
6	✓	X

హాకీ ప్లేయర్ అనుమానాస్పద మృతి

కాల్చి చంపిన దుండగులు

న్యూఢిల్లీ: జాతీయ స్థాయి హాకీ ప్లేయర్ అనుమానాస్పద రీతిలో చనిపోయి ఉండడాన్ని దక్షిణ ఢిల్లీ పోలీసులు గుర్తించారు. రిజ్వాన్ ఖాన్‌గా గుర్తించిన పోలీసులు తన వెస్ట్ ఢిల్లీలోని స్నేహితురాలి ఇంటి దగ్గర్లో తన కారులోనే చనిపోయి ఉన్నాడు. అతని కుడివైపు కణతిలో నుంచి మంగళవారం బుల్లెట్ దూసుకెళ్లిన ఆనవాళ్లు ఉన్నాయి. 22 ఏళ్ల రిజ్వాన్ జామియా మిలియా ఇస్లామి యాలో బీఏ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. రిజ్వాన్ సొంత కారులో చనిపోయినట్టు మంగళవారం ఉదయం 10.30 గంటలకు సరోజిని నగర్ పోలీసులు గుర్తించారు. మోటార్‌సైకిల్ కొనేందుకు సోమవారం మధ్యాహ్నం రూ. 2 లక్షలు తీసుకెళ్లాడని.. పొద్దు పోయాక కూడా ఇంటికి రాలేదని రిజ్వాన్ కుటుంబ సభ్యులు తెలిపారు. అతని మొబైల్ ఫోన్ స్విచాఫ్ చేసివుందని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రోమిల్ బనియా చెప్పారు. రిజ్వాన్ సోమవారం మధ్యాహ్నం తమ ఇంటికి వచ్చిన మొబైల్ ఫోన్, రూ. 2 లక్షలు ఉన్న బ్యాగ్‌ను ఇచ్చి కారులో వెళ్లాడని హాకీ ప్లేయర్ స్నేహితుడి సోదరి, ఆమె తండ్రి రిజ్వాన్ తండ్రి షరీఫ్ ఖాన్‌కు ఫోన్ చేసి చెప్పారు. దీంతో వాళ్లు చెప్పిన ఆనవాళ్ల ప్రకారం రిజ్వాన్ తండ్రి, కుటుంబ సభ్యులు సరోజిని నగర్‌కు వెళ్లగా కారులో హాకీ ప్లేయర్ మృతి చెంది ఉన్నాడు. విగత జీవిగా డ్రైవింగ్ సీట్లో పడివున్న రిజ్వాన్ చేతిలో దేశీయ పిస్టల్ ఉంది. 'పరిస్థితిని చూస్తే ఆత్మహత్య చేసుకున్నట్టు తెలుస్తోంది. ఫొరెన్సిక్ నిపుణులు సాంపిల్స్ తీసుకెళ్లారు' అని పోలీస్ అధికారి ఒకరు చెప్పారు. అయితే అక్కడ సుసైడ్ నోట్ ఏమీ లభించలేదు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at M/s JAGATI PUBLICATIONS LIMITED, Sakshi Press D.no.5-625, Atamkur village, Mangalagiri Mandal, Guntur District, Andhra Pradesh and Published at H.No. 23-03-46, 1st Floor, Katamaraju vari veedhi, Amaravathi road, Naidupet, Guntur-522002, Andhra Pradesh, Editor : VUPPARI RAMESH KUMAR, RNI Title Code No. APTEL/2016/73939, Phone No. 040-46519999, 9900 - 9999 e-mail Address manamtelugudaily1@gmail.com, Web Edition www.manamnews.com

గురువారం
7•12•2017

హైదరాబాద్

• వెల.5 రూ.

• సంపుటి 7 • సంచిక 180

• పేజీలు : 16 + (24/16)

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE

PUBLISHED FROM HYDERABAD I KARIMNAGAR I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD



జలస్వప్న వీక్షణ

నేడు, రేపు కాళేశ్వరం పనులను పరిశీలించనున్న సీఎం కేసీఆర్



- గోదారికి కొత్త నడక నేర్పిన అపర భగీరథుడు
- 2016 మే 2న కాళేశ్వరం ప్రాజెక్టుకు శంకుస్థాపన
- 19 నెలల తర్వాత మేడిగడ్డకు కేసీఆర్
- ఇచ్చిన మాట ప్రకారం రెండేండ్లలోపే తరలనున్న జలాలు

తెలంగాణ ఏర్పడేవరకు ఈ గడ్డమీద ఒడిసిపట్టే గోదావరి జలాలు.. పట్టుమని వంద టీఎంసీలు కూడా ఉండవు! అదీ.. గోదారి మహారాష్ట్ర చెర వీడి దిగువకు పరవళ్లు తొక్కితేనే! భవిష్యత్తుపై ఇంకో ఆశ కూడా లేదు. కానీ ఇప్పుడు?! గోదావరి నాడి పట్టి.. ఎక్కడ నీటి లభ్యత ఉందో అక్కడ జలాలను నిలువరించి బీడు భూములకు మళ్లిస్తున్న అపర భగీరథుడు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు మహా ప్రయత్నం సాకారమవుతున్న సంబురం! రాజకీయ కుట్రలను చీల్చిచెండాడుతూ.. రీడిజైనింగ్ అస్త్రంతో తెలంగాణ సాగునీటి చరిత్రలో మొదలవుతున్న కొత్త అధ్యాయం! తాను డిజైన్‌చేసిన ప్రాజెక్టు పనులను.. తన స్వప్నం సాకారం అవుతున్న తీరును కండ్లారా చూసేందుకు ముఖ్యమంత్రి మరికొద్ది గంటల్లోనే క్షేత్రస్థాయి పర్యటనకు బయల్దేరుతున్నారు! ప్రాణహితను కాళేశ్వరం రూపంలో.. ఇంద్రావతిని తుపాకులగూడెం రూపంలో ఒడిసిపట్టి తెలంగాణను కోటి ఎకరాల మాగాణం చేసేందుకు రేయింబవళ్లు జరుగుతున్న ప్రాజెక్టుల పనులను రెండ్రోజులపాటు పరిశీలించనున్నారు. ఈ నేపథ్యంలో కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ప్రస్థానంపై..

నమస్తే తెలంగాణ ప్రత్యేక కథనం!!



కాళేశ్వరం ముఖచిత్రం

కొత్త ఆయకట్టు:
18,25,700 ఎకరాలు

స్థిరీకరించే ఆయకట్టు:
18,82,970 ఎకరాలు

మొత్తంగా సాగునీరు అందేది:
37,08,670 ఎకరాలు

కొనసాగుతున్న అన్నారం బరాజ్ పనులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

'ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ప్రాజెక్టుల నిర్మాణం జరిగి తీరుతుంది. వచ్చే రెండున్నర ఏండ్లలోనే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేస్తాం. దీంతో ఉత్తర తెలంగాణలో ఉన్న సకల దరిద్రాలు దూరమవుతాయి..!!' దాదాపు 19 నెలల కిందట.. మే 2, 2016న కరీంనగర్ జిల్లా మహదేవ్‌పూర్ మండలం మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా సీఎం కేసీఆర్ అన్న మాటలివి! ఆ మాటలు.. ఇప్పుడు వాస్తవరూపం దాల్చుతున్నాయి. అంతర్రాష్ట్ర ఒప్పందాలతో ముడిపడి ఉన్న మేడిగడ్డ బరాజ్‌కి మహారాష్ట్ర ఒప్పందంతో మార్గం సుగమం చేయడంతోపాటు.. అటు ప్రతిపక్షాలు, మరికొందరు వివిధ రూపాల్లో ప్రాజెక్టును అడ్డుకునేందుకు చేసిన కుట్రలన్నింటినీ

మిగతా 2వ పేజీలో

కరీంనగర్ చేరుకున్న సీఎం

టీఆర్ఎస్ నాయకుల ఘనస్వాగతం

2

రైతు కష్టం.. రాజులపాలు

మౌర్యులు, గుప్తులు, మొఘలుల కాలం నుంచి శిస్తు వసూళ్ల పేరుతో దోచుకున్న పాలకులు

స్వాతంత్ర్యానంతరమూ మారని దుస్థితి

అధికార బలంతో భూస్వాముల దోపిడీ

సమూలంగా మార్చే ప్రయత్నంలో రాష్ట్ర సర్కారు



భూమి పత్రాల కొత్త చరిత్ర

2

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

రాజుల సొమ్ము రాళ్లపాలు అనేది సామెత! కానీ.. ఇది రాజులపాలైన రైతు కష్టం కథ! అసలేటి వానల్లో ముసలెద్లు కట్టుకుని మోకాటి బురదల్లో మడిగట్లు దున్నితే.. నిండిన గరిసెలు మాత్రం రాజువో.. భూస్వామివో! తరతరాలుగా.. రాజులకాలం నుంచి నేటివరకు పాలకులు భూమిని ఆదాయ వనరుగానే చూశారు. పాలకులు ఎవరైనా భూమి శిస్తు వసూలుచేసి ప్రభుత్వాలను నడిపారు. భూమిపై పండిన పంట.. ఎన్నడూ రైతుకు భుక్తంకాని బంగారమే! పంట మాత్రమే కాదు.. పంట పండిన భూమికూడా ఏనాడూ రైతు సొంతమన్న ముచ్చటే లేదు. ఆ పరిస్థితిని పూర్వం.. రాజుల కాలం నుంచి చూడవచ్చు. అప్పట్లో భూములన్నీ రాజువే. ప్రస్తుత భాషలో చెప్పుకోవాలంటే ప్రభుత్వానివే. రికార్డులు ఉన్నా.. అవి రాజ్యంలో భూమి శిస్తు వసూలు చేయడానికే తప్ప.. ఫలానా రైతుదే ఈ భూమి అని నిర్ధారించేందుకు కాదు. సాగు చేసి శిస్తు చెల్లించే పద్ధతిపై నాటి రాజ్యపాలకులు రైతులకు భూములు కేటాయించినట్టు చరిత్ర పుటల్లో ఉంది. మౌర్యులు, గుప్తులకాలంలో కూడా భూమి శిస్తును ప్రభుత్వం (రాజు) నియమించిన ఉద్యోగులు వసూలు చేసినట్టు చరిత్రకారులు పేర్కొంటున్నారు. రెవెన్యూ వ్యవస్థను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడం అనేది 1540-45 కాలంలో నాటి ఢిల్లీ పాలకుడు షేర్‌షాసూరి హయాంలో మొదలైందని చరిత్ర పరిశోధకులు చెప్తున్నారు. ఒక విధంగా రెవెన్యూ పాలనకు అదే మొదలు. అయితే అంతకుముందు 1296 నుంచి 1316 వరకు ఢిల్లీని పాలించిన అల్లా ఉద్దీన్ ఖిల్జీ.. తన రాజ్యంలోని భూములను కొలిచి, వాటిని సారం ప్రకారం విభజించాడంటారు. ఈ మేరకు భూమిలో పండించిన ప్రతి పంటకు తానే స్వయంగా ధర నిర్ణయించేవాడని చెప్తారు. ఇందుకోసం తన రాజ్యంలో నాలుగు మార్కెట్లు ఏర్పాటు చేశాడని, ఉత్పత్తికి తగినవిధంగా శిస్తు వసూలుచేసేవాడన్నది చరిత్రకారుల అభిప్రాయం. ఆయన స్వయంగా నాణేలను కూడా ముద్రించాడు. 1556 నుంచి 1605 కాలంలో ఢిల్లీని పాలించిన మొఘల్ చక్రవర్తి అక్బర్ తన రాజ్యంలో మంత్రి అయిన రాజాతోడర్ మల్లు ఆధ్వర్యంలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతంచేశాడు. శాస్త్రీయ

మిగతా 11వ పేజీలో

తెలుగు సభల సంరంభం

రాజధానిలో ఆత్మీయ స్వాగతానికి 90 తోరణాలు



- వైతాళికులు, సాహితీవేత్తల పేరిట ద్వారాలు
- 13వ తేదీకి సిద్ధం చేస్తామంటున్న హెచ్ఎండీఏ
- 300 మంది కవులతో పద్యకవితా సమ్మేళనం
- 600 మంది కవులతో వచన కవితా సమ్మేళనం
- చివరి రెండ్రోజులు ప్రత్యేక ఆకర్షణగా లేజర్‌షో
- తాజాగా మరికొన్ని కమిటీల ఏర్పాటు

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 15 నుంచి ఘనంగా నిర్వహించనున్న ప్రపంచ తెలుగు మహాసభలకు ముమ్మరంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. తెలుగు మాగాణంలో అడుగుపెట్టే దేశ, విదేశీ ప్రతినిధులకు స్వాగతం పలికేందుకు హైదరాబాద్‌ను సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. తెలంగాణ శిల్పకళావైభవాన్ని చాటేలా స్వాగతద్వారాలను నెలకొల్పనున్నారు. మహాసభల విజయవంతానికి మరో ఆరు కమిటీలు ఏర్పాటుచేశారు. సదస్సు చివరి రెండ్రోజులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, ఆహార్యం తలపించేలా ప్రత్యేకంగా లేజర్‌షోను నిర్వహించనున్నారు. తెలుగు మహాసభల్లో పాల్గొనే తెలుగు ఉపాధ్యాయులకు టీఏ, డీఏలు ఇవ్వాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఇదిలావుంటే.. ప్రపంచ తెలుగు మహాసభల్లో భాగంగా దాదాపు 300మంది పద్యకవులతో కవి సమ్మేళనం, 600 మంది కవులతో వచనకవితా సమ్మేళనం నిర్వహించనున్నారు.

మహనీయుల పేరిట స్వాగత తోరణాలు

తెలుగు సాహిత్యంపై వెలుగురేఖలు ప్రసరింపజేసిన మహనీయుల పేరుతో స్వాగత తోరణాలను ఏర్పాటుచేస్తున్నారు. ఇందుకోసం నగరంలోని 90 ప్రాంతాలను గుర్తించారు. ప్రతి స్వాగత తోరణంపైనా ఒక్కో సాహితీవేత్త లేదా కవి పేరు, ఆయన ఫొటో ఉంటాయి. స్వాగత తోరణాలను రూపొందించేందుకు హెచ్ఎండీఏ అధికారులు ఏజెన్సీలను ఎంపికచేశారు. ఈ నెల 13వ తేదీ నాటికి ఎంపికచేసిన ప్రాంతాలలో స్వాగత తోరణాలు కొలువుదీరనున్నాయి. హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఎస్ఈ పరంజ్యోతి

మిగతా 11వ పేజీలో

ఇంటింటికీ ఇంటర్నెట్

వచ్చే ఏడాది డిసెంబర్‌నాటికి అందించాలి: మంత్రి కేటీఆర్

- విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు
- జనవరిలో నాలుగు గ్రామాల్లో పైలట్ ప్రాజెక్ట్ పూర్తి
- ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్‌కు విజయాబ్యాంక్ రుణం
- పరిశ్రమలు, ఐటీ శాఖలపై మంత్రి కేటీఆర్ సమీక్ష
- టీహబ్2, ఇమేజ్ టవర్స్, టీ వర్క్స్ పనుల పురోగతిపై ఆరా



హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

మిషన్ భగీరథ ప్రాజెక్టు నిర్దిష్ట గడువులోగా పూర్తవుతున్న నేపథ్యంలో ఇంటింటికీ ఇంటర్నెట్ లక్ష్యాన్ని మరింత వేగంగా చేరుకోవాలని అధికారులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కే తారకరామారావు ఆదేశించారు. వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి ఇంటింటికీ ఇంటర్నెట్ సౌకర్యాన్ని అందించే లక్ష్యంతో పనిచేయాలని బేగంపేటలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం పరిశ్రమలు, టీఎస్ఐఐసీ, ఐటీ శాఖల అధికారులతో పలు ప్రాజెక్టులపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి కేటీఆర్ సూచించారు. ఈ కార్యక్రమానికి అవసరమైన నిధుల విషయంలో కేంద్రప్రభుత్వం భారత్ నెట్ కింద అందిస్తున్న ఆర్థిక సహాయంతోపాటు, రాష్ట్రప్రభుత్వం తరపున కావాల్సిన ఆర్థిక సహకారాన్ని అధికారులు మంత్రికి తెలియజేశారు. ఈ సందర్భంగా

మిగతా 12వ పేజీలో

భారీ ఎన్‌కౌంటర్



మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో బుధవారం ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టుల మృతదేహాలు

- మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లాలో ఏడుగురు మావోయిస్టులు హతం
- మృతుల్లో ఐదుగురు మహిళలు
- మేడిగడ్డకు 20 కిలోమీటర్ల దూరంలోనే ఎదురుకాల్పులు
- అప్రమత్తమైన రాష్ట్ర పోలీస్ యంత్రాంగం

గడ్చిరోలి/కాళేశ్వరం, డిసెంబర్ 6:

మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో బుధవారం తెల్లవారుజామున 5.30 గంటలకు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ఐదుగురు మహిళలు ఉన్నారు. మరో ఇద్దరు గాయపడ్డట్టు అధికారులు తెలిపారు. గడ్చిరోలి జిల్లా సిరొంచ తాలూకా జింగనూర్ ఔట్‌పోస్ట్ నుంచి 15 కిలోమీటర్ల దూరంలోని కల్లెడ్ గ్రామ అటవీప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. కల్లెడ్ అడవుల్లో గత కొద్దిరోజులుగా మావోయిస్టుల ఆగడాలు శ్రుతిమించుతుండటంతో మహారాష్ట్రకు చెందిన యాంటీ మావోయిస్ట్ స్పెషల్ టీం.. ఆపరేషన్‌ను ప్రారంభించింది. మంగళవారం అర్ధరాత్రి సీ-60 దళానికి చెందిన అరవై మంది ప్రత్యేక కమెండోలు

మిగతా 5వ పేజీలో



కీలక వడ్డీ రేట్లు యథాతథం

6.7% వద్దే వృద్ధిరేటు అంచనా

వెంటాడిన ద్రవ్యోల్బణం భయాలు 13

నిరాశపరిచిన ఆర్బీఐ ద్రవ్యసమీక్ష

నవశకం

వరుసగా తొమ్మిది సిరీస్‌లు గెలిచిన భారత్

ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ రికార్డు సమం

ఢిల్లీ టెస్ట్ డ్రా

వివరాలు ఖేల్‌లో





రాష్ట్రంలో 1.44 లక్షల గొర్రెల యూనిట్ల పంపిణీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో గొల్ల, కురుమల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న గొర్రెల పంపిణీ పథకం కింద 1, 44, 694 గొర్రెలు యూనిట్లు పంపిణీ చేశారు. రెండేండ్లలో 4 లక్షల యూనిట్లను పంపిణీ చేయాలని ప్రారంభించిన ఈ పథకానికి ప్రభుత్వం రూ.ఐదు వేల కోట్లు ఖర్చు చేయనున్నది. బుధవారం నాటికి రాష్ట్రంలోని 31 జిల్లాల్లో రూ.1795 కోట్ల వ్యయంతో 30,38,574 గొర్రెలను పంపిణీ చేసినట్టు అధికారులు తెలిపారు. నల్లగొండ జిల్లాల్లో అత్యధికంగా 9,327 యూనిట్లు, జగిత్యాలలో 8, 910 యూనిట్ల గొర్రెలను పంపిణీ చేశారు. గొర్రెల అత్యవసర వైద్యసేవల కోసం 100 మొబైల్ క్లినిక్‌లను ఏర్పాటుచేశారు. రోజువారీగా వచ్చే కాల్స్‌ను రిసీవ్ చేసుకునేందుకు సిబ్బంది సరిపోకపోవడంతో బుధవారం నుంచి కాల్‌సెంటర్‌లో సిబ్బందిని పెంచుతున్నట్టు పశుసంవర్ధకశాఖ ఏడీ డాక్టర్ సుధాకర్ తెలిపారు.

ఇంటర్ 'ప్రైవేటు' ఫీజు చెల్లింపులకు 30 వరకు గడువు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో కాలేజీకి వెళ్లకుండా ప్రైవేటుగా ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరు కావాలనుకొనే విద్యార్థులు పరీక్ష ఫీజును రూ.1,000 అలస్య రుసుంతో ఈ నెల 30 వరకు చెల్లించవచ్చని ఇంటర్ బోర్డు సెక్రటరీ ఏ అశోక్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

హెచ్‌ఎంఐటీఎస్‌కు న్యాక్ ఏ గ్రేడ్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: హైదరాబాద్‌లోని హోలీ మేరీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (హెచ్‌ఎంఐటీఎస్) కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్ గుర్తింపు వచ్చినట్టు ఆ సంస్థ అధినేత వరప్రసాద్ రెడ్డి తెలిపారు. ఇటీవల తమ ఇంజినీరింగ్ కాలేజీలోని ఈసీఈ, సీఎస్ఈ, సివిల్, మెకానికల్, ఈఈఈతోపాటు ఎంబీఏ విభాగాలను పరిశీలించిన న్యాక్ ప్రతినిధులు ఏ గ్రేడ్ గుర్తింపు ఇచ్చారని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆన్‌లైన్ అడ్మిషన్లపై చర్చ
ఎన్‌ఐసీ అధికారులతో సమావేశమైన ఉన్నత విద్యామండలి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో వచ్చే ఏడాది ఎంసెట్, ఐసెట్, ఎడ్‌సెట్ వంటి ప్రవేశ పరీక్షల అభ్యర్థులకు నిర్వహించబోయే ఆన్‌లైన్ అడ్మిషన్ల అంశంపై చర్చించడానికి బుధవారం హైదరాబాద్‌లో జాతీయ సమాచార కేంద్రం (ఎన్‌ఐసీ) అధికారులతో రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధికారులు సమావేశమయ్యారు. ఆన్‌లైన్ అడ్మిషన్లు చేపట్టే క్రమంలో ఎన్‌ఐసీ ధరలు, ఏయే సమయంలో అడ్మిషన్లు చేపట్టాలనే అంశాలపై సమీక్షించారు. మే మొదటివారంలో వెలువడే ఎంసెట్-2018 ఫలితాల అనంతరం ఆన్‌లైన్ అడ్మిషన్ల ప్రక్రియ ముగించడానికి కావాల్సిన షెడ్యూల్‌పై చర్చించామని రాష్ట్ర ఉన్నత విద్యామండలి సెక్రటరీ ఎన్ శ్రీనివాసరావు తెలిపారు.

ముహూర్తం



సూర్యోదయం: 6.37 గంటలకు



సూర్యాస్తమయం: 5.38 గంటలకు

హేవళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, మార్గశిరమాసం, కృష్ణపక్షం, చతుర్థి ఉదయం 7.17 వరకు, తదుపరి పంచమి, నక్షత్రం: పుష్యమి రాత్రి 7.55 వరకు, తదుపరి ఆశ్లేష, అమృతఘడియలు: మధ్యాహ్నం 2.04 నుంచి 3.40 వరకు, రాహుకాలం: మధ్యాహ్నం 1.30 నుంచి 2.53 వరకు, దుర్ముహూర్తం: మధ్యాహ్నం 2.42 నుంచి సాయంత్రం 4.10 వరకు, వర్జ్యం: తె. 5.17 నుంచి ఉదయం 6.53 వరకు.

లోకం పోకడ



ఒకట్రెండు రోజుల్లో టీఆర్టీ నోటిఫికేషన్!

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: పదిజిల్లాల ప్రాతిపదికన టీఆర్టీ నోటిఫికేషన్ విడుదలకు టీఎస్‌పీఎస్సీ చేసిన కసరత్తు కొలిక్కి వచ్చినట్టు సమాచారం. ఒకట్రెండు రోజుల్లో పాతజిల్లాల రోస్టర్ ప్రకారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్టు తెలిసింది. 8,792 ఉపాధ్యాయ కొలువుల భర్తీ కోసం అక్టోబర్ 21 నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. పాత పదిజిల్లాల ప్రకారమే టీఆర్టీ నిర్వహించాలని కొందరు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించగా, న్యాయస్థానం పదిజిల్లాల మేరకే టీఆర్టీ నిర్వహించేలా మళ్లీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆదేశించింది.

మరోసారి పీజీటీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన

తెలంగాణ గురుకులాల్లోని పీజీటీలో పలు క్యాటగిరీల్లో అర్హులైన అభ్యర్థులు లేనందున మరోమారు 1:2 నిష్పత్తిలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు ఆహ్వానిస్తున్నట్టు టీఎస్‌పీఎస్సీ తెలిపింది. అక్టోబర్‌లో పోస్టుగ్రాడ్యుయేట్ టీచర్స్ (పీజీటీ) ఇంగ్లిష్, హిందీ, గణితం, బయోలాజికల్ సైన్సెస్ విభాగాల అభ్యర్థులకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించినా అర్హులు లేనందున మరోమారు ఆ ప్రక్రియ చేపట్టనున్నట్టు కమిషన్ కార్యదర్శి తెలిపారు. పూర్తి వివరాలకు అభ్యర్థులు వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు.

టీ వర్క్స్‌తో బాహుబలి-3 సాధ్యమే
నిర్మాత శోభు యార్లగడ్డకు మంత్రి కేటీఆర్ సూచన

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ప్రపంచవ్యాప్తంగా అనేక రికార్డులు కొల్లగొట్టిన బాహుబలి-1, 2కు కొనసాగింపుగా బాహుబలి-3 వచ్చే అవకాశం ఉన్నదా?.. ఇప్పటికైతే నిర్మాత యార్లగడ్డ శోభు, దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి మాత్రం ఎలాంటి ప్రకటనలు చేయలేదు. కానీ రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ సూచనతో ఆ దిశగా నిర్మాత, దర్శకుడు ఆలోచించే అవకాశం ఉన్నది. 'ప్రపంచంలోనే రెండో అతిపెద్దది. దేశంలోనే ప్రప్రథమ డిజైన్ సెంటర్ టీ వర్క్స్‌ను వచ్చే ఏడాది డిసెంబర్‌లోపు హైదరాబాద్‌లో ప్రారంభిస్తాం' అని మంత్రి కేటీఆర్ మంగళవారం వెల్లడించిన విషయం తెలిసిందే. ఇదే విషయాన్ని ఆయన ట్వీట్‌చేశారు. దీనిపై బాహుబలి నిర్మాత శోభు యార్లగడ్డ స్పందించారు. 'ఇదో బృహత్‌కార్యం. మీ ఆలోచనలను మరింతగా పదును పెట్టేందుకు సహకరిస్తుంది' అని రీట్వీట్ చేశారు. 'థ్యాంక్స్ శోభు.. టీ వర్క్స్‌ను ఉపయోగించి బాహుబలి-3ని మీరు సాధ్యం చేయగలరని భావిస్తున్నాను' అని మంత్రి కేటీఆర్ రిప్లై ఇచ్చారు.

మొదలైన యాసంగి సాగు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో యాసంగి పంటల సాగు మొదలైంది. ఈ సీజన్‌లో 31.43 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగుకానున్నాయని వ్యవసాయశాఖ అంచనా వేసింది. ఇప్పటివరకు 24 శాతం సాగు నమోదైంది. పప్పుదినుసులు 3.11 లక్షల ఎకరాల్లో సాగవుతాయని అంచనా వేయగా.. 2.10 లక్షల ఎకరాల్లో సాగయ్యాయి. ఆహారధాన్యాలు 23.42 లక్షల ఎకరాల్లో సాగవుతాయని అంచనావేయగా 3.78 లక్షల ఎకరాల్లో రైతులు సాగుచేశారు. వరి 39,536 ఎకరాల్లో, జొన్నలు 29,652 ఎకరాల్లో, మక్కజొన్న 98,842 ఎకరాల్లో, శనగ 1.90 లక్షల ఎకరాల్లో, వేరుశనగ 2.84 లక్షల ఎకరాల్లో సాగయ్యింది. మరో 15 రోజుల్లో వరినాట్లు ఊపందుకోనున్నాయి.

సీఐఎస్ఎఫ్ సిబ్బందికి నల్సార్ డిప్లొమా ధ్రువపత్రాలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సీఐఎస్ఎఫ్ (సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్) కోర్సును విజయవంతంగా శిక్షణ పూర్తిచేసుకున్న సిబ్బందికి నల్సార్ యూనివర్సిటీ పీజీ డిప్లొమా ధ్రువపత్రాలను జారీచేయనున్నది. ఈ మేరకు బుధవారం సీఐఎస్ఎఫ్, నల్సార్ లా యూనివర్సిటీ మధ్య ఎంవోయూ కుదిరింది. బుధవారం ఢిల్లీలోని సీఐఎస్ఎఫ్ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నల్సార్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఫైజన్ ముస్తాఫా, సీఐఎస్ఎఫ్ ఐజీ (ట్రైనింగ్ సెక్టార్, డైరెక్టర్ ఎన్ఐఎస్ఏ) జగ్‌దీప్‌సింగ్ ఎంవోయూపై సంతకాలు చేశారు. కేంద్ర హోంశాఖ అనుమతితో నల్సార్ యూనివర్సిటీ, సీఐఎస్ఎఫ్ మధ్య ఒప్పందం కుదిరింది.



బుధవారం కరీంనగర్ మండలం తీగలగుట్టపల్లిలోని ఉత్తర తెలంగాణభవన్‌కు చేరుకున్న సీఎం కేసీఆర్. స్వాగతం పలికిన ఆర్థిక మంత్రి ఈటల, చీఫ్‌విప్ కొప్పుల, జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, దాసరి మనోహర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు నారదాసు, భాను ప్రసాద్‌రావు, ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, మేయర్ రవీందర్‌సింగ్ తదితరులు



ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుకు నుదుట తిలకం దిద్దుతున్న మహిళలు

నేటి నుంచి సీఎం ప్రాజెక్టు పనుల పరిశీలన

- కరీంనగర్ చేరుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు టీఆర్ఎస్ నాయకుల ఘన స్వాగతం
- భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసిన పోలీసులు
- రెండ్రోజులు ప్రాజెక్టు ప్రాంతాల్లో పర్యటన

కరీంనగర్, నమస్తే తెలంగాణ ప్రధాన ప్రతినిధి:

కాళేశ్వరం ఎత్తిపోతల పథకం పనుల పరిశీలన నిమిత్తం ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు బుధవారం సాయంత్రం 5.20 గంటలకు హెలికాప్టర్‌లో కరీంనగర్‌కు చేరుకున్నారు. కరీంనగర్ మండలం తీగలగుట్టపల్లిలోని ఉత్తర తెలంగాణభవన్‌లో ముఖ్యమంత్రికి ఉమ్మడి జిల్లా నాయకులు ఘనస్వాగతం పలికారు. సీఎం వెంట భారీ నీటిపారుదలశాఖ మంత్రి టీ హరీశ్‌రావు, ఎంపీలు బీ వినోద్‌కుమార్, బాల్క సుమన్, సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్, టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోగినపల్లి సంతోష్ తదితరులు వచ్చారు. హెలికాప్టర్ దిగగానే అర్థికమంత్రి ఈటల రాజేందర్, ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్, రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు, జెడ్పీ అధ్యక్షురాలు తుల ఉమ, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, ఒడితెల సతీశ్‌కుమార్, దాసరి మనోహర్‌రెడ్డి, రసమయి బాలకిషన్, ఎమ్మెల్సీలు నారదాసు లక్ష్మణ్‌రావు, భాను ప్రసాద్‌రావు, ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, నాయకులు ఘనస్వాగతం పలికారు. రెండ్రోజుల కరీంనగర్ ఉమ్మడి జిల్లా పర్యటనను పురస్కరించుకొని పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. ఐజీ నాగిరెడ్డి, ఇంటెలిజెన్స్ ఐజీ నవీన్‌చంద్ బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పోలీసులు ప్రత్యేకనిఘా పెట్టారు. కరీంనగర్, రామగుండం కమిషనర్లతోపాటు భూపాలపల్లి, జగిత్యాల జిల్లాల ఎస్పీలు ఎక్కడికక్కడ బందోబస్తు పర్యవేక్షణ చేస్తున్నారు. రెండ్రోజుల పర్యటనలో భాగంగా గురువారం ఉదయం తొమ్మిది గంటలకు ముఖ్యమంత్రి పర్యటన ప్రారంభంకానుంది. తొలిరోజు తుపాకులపల్లి, మేడిగడ్డ కన్నెపల్లి పంప్‌హౌస్, అన్నారం బరాజ్, శ్రీపురం పంపుహౌస్, సుందిళ్ల బరాజ్, గోలివాడ పంపుహౌజ్‌లను పరిశీలిస్తారు. రాత్రి రామగుండంలోని ఎన్టీపీసీ అతిథిగృహంలో బసచేస్తారు. శుక్రవారం మేడారం ప్యాకేజీ-6 పంపుహౌస్, రామడుగు మండలం వద్ద ప్యాకేజీ-8 పంపుహౌస్ పనులు, సర్జ్‌పూల్, మల్యాల మండలం రాంపూర్ వద్ద పంపుహౌస్, మధ్య మానేరును పరిశీలిస్తారు. 4.30 గంటలకు హైదరాబాద్ బయలుదేరి వెళ్తారు.



కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన గోలివాడ పంప్‌హౌస్ వద్ద నిర్మాణంలో ఉన్న పనులు



కొనసాగుతున్న కన్నెపల్లి పంప్‌హౌస్ పనులు

జలస్వప్న వీక్షణ

మొదటిపేజీ తరువాయి...

విచ్చిన్నం చేశారు. సీఎం కేసీఆర్ మాటల్లోనే చెప్పాలంటే.. 'మనసుంటే మార్గముంటదన్నట్లు..' తెలంగాణ దరిద్రాలను తీర్చాలనే దృఢసంకల్పం ఉండబట్టే శంకుస్థాపన సమయంలో అన్న మాటలను ఆచరణలో చూపించగలిగారు. ప్రస్తుతం ఉన్న పనుల పురోగతి దరిమిలా వచ్చే వానకాలం సీజన్‌నాటికి.. అంటే శంకుస్థాపన జరిగిన రెండు సంవత్సరాల్లోనే గోదావరిజలాలను మేడిగడ్డనుంచి మళ్లించే అపురూప ఘట్టాన్ని ఆయన తెలంగాణ సమాజానికి చూపించనున్నారు. ఇందులో భాగంగానే డిసెంబర్‌లోగా ఎల్లంపల్లి నుంచి మిడ్‌మానేరుకు జలాల తరలింపునకు అవసరమయ్యే పనులు దాదాపుగా పూర్తికావొచ్చాయి. అందుకే అధికారులు రామడుగు పంపుహౌస్‌లో 139 మెగావాట్ల సామర్థ్యం ఉన్న మోటర్ డ్రైరన్‌ను ఈ నెల 15న చేపట్టేందుకు రంగం సిద్ధంచేస్తున్నారు.

ఇంజినీర్‌లా మారిన సీఎం..

తెలంగాణ భౌగోళిక స్వరూపాన్ని ఆమూలాగ్రం ఔపోసన పట్టిన సీఎం కేసీఆర్.. ఒక ఇంజినీర్‌లా సాగునీటి ప్రాజెక్టుల రీడిజైనింగ్‌ను భుజానికెత్తుకున్నారు. దాదాపు ఏడెనిమిది నెలలపాటు వందల గంటలు ప్రత్యక్షంగా అధికారులతో సమీక్ష నిర్వహించినా.. వేల గంటలు ఆయన మథనం చేశారు. ప్రధాన గోదావరి నుంచి తెలంగాణ బీడు భూములకు మోక్షం లభించదనే సత్యాన్ని సుమారు 50 ఏండ్ల లెక్కలను మథించి, గుర్తించారు. అనంతరం కేవలం ప్రాణహిత, ఇంద్రావతి జలాలను ఇప్పటికిప్పుడు అందిపుచ్చుకుంటేనే కోటి ఎకరాల స్వప్నం సాకారం అవుతుందని కాళేశ్వరం పథకాన్ని రూపొందించారు.

జిల్లాలవారీగా ఆయకట్టు వివరాలు..


జిల్లా	ఆయకట్టు (ఎకరాల్లో)
కరీంనగర్	800
రాజన్న సిరిసిల్ల	1,41,205
సిద్దిపేట	3,80,399
మెదక్	2,59,808
యాదాద్రి భువనగిరి	2,32,993
నల్లగొండ	29,169
నిజామాబాద్	1,80,026
జగిత్యాల	19,500
కామారెడ్డి	2,34,000
సంగారెడ్డి	1,67,800
నిర్మల్	1,00,000
మేడ్చల్	50,000
పెద్దపల్లి	30,000
మొత్తం	18,25,700
స్థిరీకరణ	18,82,970
ఆయకట్టు+స్థిరీకరణ	37,08,670

సాగునీటి చరిత్రలోనే వినూత్నం

రీడిజైనింగ్‌తో రూపొందించిన కాళేశ్వరం ప్రాజెక్టు.. ఇప్పటివరకు సాగునీటిరంగ చరిత్రలో రూపొందించిన ప్రాజెక్టుల డిజైన్‌కు పూర్తి భిన్నమైనది. వినూత్నమైనది. నదీగర్భాన్ని రిజర్వాయర్లుగా మలుచడం, నదీ మార్గాన్ని అలైన్‌మెంట్‌గా మార్చడం దీని ప్రత్యేకత. ప్రాణహిత గోదావరిలోకి కలిసిన తర్వాత మేడిగడ్డ వద్ద జలాల గమనాన్ని మార్చి.. అటు నుంచి ప్రధాన గోదావరి మార్గంలోనే అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల ద్వారా ఎల్లంపల్లికి తరలించడమనేది కాళేశ్వరం ప్రాజెక్టుకు జీవనాడిలాంటిది. ఆపై ఎల్లంపల్లి నుంచి జలాలను ఎస్సారెస్పీ వరదకాల్వను వినియోగించుకొని ఒకవైపు శ్రీరాంసాగర్‌కు, మరోవైపు మిడ్ మానేరుకు తరలించి.. ఆపై వివిధ రిజర్వాయర్ల ద్వారా పొలాలకు పారిస్తారు. రీడిజైనింగ్ తర్వాత సీఎం కేసీఆర్ మేడిగడ్డ వద్ద గత ఏడాది మే రెండో తేదీన శంకుస్థాపన చేశారు. అప్పటినుంచి సీసీ కెమెరాలద్వారా ప్రగతిభవన్ నుంచే పనుల పురోగతిని పరిశీలిస్తున్నా.. తొలిసారిగా గురువారం ఆ పనులను ప్రత్యక్షంగా తిలకించనుండటం విశేషం. సీఎం పర్యటనలో భాగంగా మూడు కీలకమైన బరాజ్‌లు, పంపుహౌజ్‌ల నిర్మాణ పనులను పరిశీలించేలా షెడ్యూల్ రూపొందించారు.

కుట్రలను తిప్పికొట్టేలా..

సమైక్యపాలకులు తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులను ఏయే చిక్కుముళ్లతో అటకెక్కించారనే వాస్తవాన్ని సీఎం కేసీఆర్ ఆది నుంచి ఆర్థంచేసుకున్నారు. అందుకే రీడిజైనింగ్‌లో కంతానపల్లికి బదులు తుపాకులగూడెంవద్ద బరాజ్ చేపడుతున్నారు. ఎస్సారెస్పీ రెండు దశల్లోని 7.50 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, దేవాదుల ప్రాజెక్టుకు 170 రోజుల పంపింగ్‌కు వీలుగా జలాశయాన్ని సృష్టించడం కంతానపల్లి బరాజ్ ఉద్దేశం. అయితే కంతానపల్లి బరాజ్‌ను 85 మీటర్ల ఎఫ్ఆర్ఎల్‌తో నిర్మించడంవల్ల 11వేల ఎకరాల ఆదివాసీ భూములు, కొన్ని గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి. ఈ అంశాన్ని పరిష్కరించడమంటే చాలా కాలయాపనతో కూడుకున్నది. అదే తుపాకులగూడెం వద్ద 80 మీటర్ల ఎఫ్ఆర్ఎల్‌తో బరాజ్ నిర్మిస్తే 637 ఎకరాలే ముంపునకు గురవుతాయి. సుమారు ఏడు టీఎంసీల నీటి నిల్వతో దేవాదుల ప్రాజెక్టు ఇన్‌టేక్ పాయింట్‌కు ఏడాదిపాటు నీటి లభ్యత ఉంటుంది. కాకతీయ కాల్వ ఆధునీకరణతోపాటు పునర్జీవ పథకంద్వారా ఎస్సారెస్పీకి జీవం పోస్తున్నందున ఎస్సారెస్పీ రెండు దశల్లోని 7.50 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కూడా మరో మార్గంలో సాధ్యమవుతుంది. ఇలా అత్యంత చాకచక్యంగా రూపొందించిన తుపాకుల గూడెం బరాజ్ పనులను కూడా సీఎం పరిశీలించనున్నారు.



తెలంగాణ సర్కారు చిత్తశుద్ధికి ఇదీ నిదర్శనం

ఇచ్చంపల్లి.. ఈ పదం తెలంగాణకు సుపరిచితమైనది. కేవలం గోదావరిపై 95 మీటర్ల ఎత్తులో బరాజ్ నిర్మాణంతో ముడిపడి ఉన్న ఇచ్చంపల్లి చరిత్ర శతాబ్దంన్నర. 1858-59 ప్రాంతంలో ఈ ప్రాజెక్టు ప్రతిపాదన తొలిసారి తెరపైకి వచ్చింది. సర్ ఆర్థర్ కాటన్ ఈ ప్రాజెక్టును ప్రతిపాదించారు. కారణాలేమైనా పనులు మాత్రం మొదలుకాలేదు. ఫ్రెంచివారు ప్రాజెక్టు పనులను మొదలుపెట్టినప్పుడు ఆదిలోనే క్యాంపు ప్రాంగణంలో పెద్దఎత్తున కలరా సోకడంతో కూలీలు అక్కడ పనిచేసేందుకు భయపడ్డారు. ఫలితంగా పనులు అర్థంతరంగా నిలిచిపోయాయి. అయినప్పటికీ 1867లో అప్పటి హైదరాబాద్ సంస్థానాన్ని పాలిస్తున్న నిజాం ప్రభువు ఈ ప్రాజెక్టు ఇన్వెస్టిగేషన్‌కు ఆదేశించారు. దట్టమైన అటవీప్రాంతం కావడం, ఇతర కారణాలతో అదికూడా పట్టాలెక్కలేదు. 1945-46లో మరోసారి హైదరాబాద్ స్టేట్ సర్కారు ఇన్వెస్టిగేషన్‌కు ఆదేశించింది. ఇచ్చంపల్లి వద్ద బరాజ్ నిర్మాణంతోపాటు 200-500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి కూడా ప్రతిపాదించింది. అదీ ముందుకుసాగలేదు. 1958 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 4.50 లక్షల ఎకరాలకు సాగునీటి కల్పనతోపాటు కరెంటు ఉత్పత్తి కోసం ఈ హైడ్రో ప్రాజెక్టును మరోసారి తెరపైకి తెచ్చింది. ఆ సమయంలో పూర్తిస్థాయి రిజర్వాయర్ సామర్థ్యం (ఎఫ్ఆర్ఎల్) 118.87 మీటర్లు (390 అడుగులు)గా నిర్ధారించారు. ఈ స్థాయిలో ఏకంగా 550 టీఎంసీల నీటి నిల్వ ఉంటుంది. ఆ తర్వాత 1975లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు (ఏపీఎస్ఈబీ) మరోసారి అధ్యయనంచేసింది. ఆ సమయంలో ఎఫ్ఆర్ఎల్‌ను 117.04 మీటర్లు (384 అడుగులు)గా నిర్ధారించారు. ఈ స్థాయిలో 529 టీఎంసీల నీటి నిల్వ ఉండనుంది. ఇదే ఏడాది జూలైలో ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపట్టాలని సూత్రప్రాయంగా నిర్ణయించినా.. మూడేండ్లపాటు ఎలాంటి అడుగు పడలేదు. ఇచ్చంపల్లి ప్రాజెక్టుపై ఆ తర్వాత 1978 ఆగస్టు ఏడున ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఒప్పందం సైతం చేసుకున్నాయి. 1980లో ఈ ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేసిన ఏపీ సర్కారు.. నివేదికను మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ప్రభుత్వాలకు కూడా సమర్పించింది. 1981లో హైదరాబాద్‌లో మూడురాష్ట్రాల కార్యదర్శులు ప్రాజెక్టుపై చర్చించారు. తదుపరి అనేక సంప్రదింపులు, సమావేశాల అనంతరం చివరకు 1988లో ఈ ప్రాజెక్టుపై ఉమ్మడి ఏపీ ప్రభుత్వం రూ.1110 కోట్లతో కేంద్ర జల సంఘానికి, సంబంధిత రాష్ట్రాలకు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సమర్పించింది. అయినా ప్రాజెక్టు ముందుకు సాగలేదు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరోసారి ఈ ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి రూ.5.85 కోట్లను విడుదల చేస్తున్నట్టు 13.10.1999న జీవో జారీచేసింది. ఆ తర్వాత ఎట్టకేలకు 6.7.2000న హైలెవల్ కమిటీ ఏర్పాటై, అదే ఏడాది ఆగస్టు 11న ఢిల్లీలో మొదటి సమావేశం జరిగింది. ఇందులో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుచేసి.. ఇచ్చంపల్లి వద్ద 112.77 మీటర్ల డ్యాం ఎత్తుతో ఒక ప్రతిపాదన, 95 మీటర్ల ఎత్తుతో మరో ప్రతిపాదనపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని నిర్ణయించారు. 22.12.2000లో నాగపూర్‌లో రెండో సమావేశం జరిగినప్పుడు ఛత్తీస్‌గఢ్ నుంచి అభ్యంతరం వచ్చింది. తమది కొత్తగా ఏర్పడిన రాష్ట్రమని, ఈ ప్రాజెక్టు విషయాన్ని తమ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సి ఉందని ఆ రాష్ట్ర సీఈ చెప్పారు. కానీ.. ఆంధ్రప్రదేశ్ పాలకులు ఛత్తీస్‌గఢ్‌తో ఈ విషయమై సంప్రదింపులు జరిపిన దాఖలాలు లేవు. అయితే హైలెవల్ కమిటీలు, సంప్రదింపులతో 2007 సంవత్సరంలో ఏపీ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలకు సంబంధించి జాయింట్ కంట్రోల్ బోర్డు ఏర్పాటు చేయడం వరకు పురోగతి ఉంది. ఆ తర్వాత ఆ ఫైల్ అటకెక్కింది. అనంతరకాలంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇచ్చంపల్లి ఊసే ఎత్తలేదు. అంతెందుకు.. ఒప్పందాల్లో పోలవరం ఎఫ్ఆర్ఎల్‌ను 150గా పొందుపరుచడంతోపాటు క్లాజ్-4, 5ల్లో 150 మీటర్ల ఎఫ్ఆర్ఎల్‌కు అనుగుణంగా ఒడిశాకు జరిగే నష్టాన్ని పూడ్చేందుకు చర్యలు తీసుకుంటామని ఒప్పించే ప్రయత్నం చేశారు. కానీ ఇచ్చంపల్లి విషయంలో మాత్రం ఎక్కడా ఎఫ్ఆర్ఎల్‌ను నిర్ధారించలేదు. శతాబ్దంన్నరపాటు ఒక ప్రాజెక్టు విషయంలో అడుగులు ముందుకు కదులని స్థితిలో.. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ బరాజ్ కేవలం తొమ్మిది నెలల కాలంలోనే డిజైన్ రూపుదాల్చి.. మహారాష్ట్రతో ఏకంగా వంద మీటర్ల ఎత్తు (ఎఫ్ఆర్ఎల్) కోసం ఒప్పందాన్ని కూడా పూర్తి చేసుకుందంటే కచ్చితంగా ముఖ్యమంత్రి కేచంద్రశేఖర్‌రావు కృషి, చాతుర్యమే దీనికి కారణం.

కొత్త చెరువుల శోభ

- ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎనిమిదింటికి అనుమతులు
- మిషన్ కాకతీయ నాలుగోదశ కింద చెరువుల నిర్మాణం
- భూసేకరణకు రూ.13 కోట్ల నిధులు మంజూరు
- ఇప్పటికే ఆదిలాబాద్‌లో 26 చెరువులకు శ్రీకారం
- వేగంగా భూసేకరణకు కలెక్టర్లను ఆదేశించిన మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: మిషన్ కాకతీయ నాలుగో దశకింద కొత్త చెరువుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన తెలంగాణ ప్రభుత్వం తాజాగా మెదక్ జిల్లాలో ఎనిమిది కొత్త చెరువుల తవ్వకానికి పాలనాపరమైన అనుమతులను మంజూరు చేసింది. ఇప్పటివరకు మిషన్ కాకతీయ మూడు దశల్లో పాత చెరువులను పునరుద్ధరించిన ప్రభుత్వం ఇప్పుడు కొత్త చెరువుల నిర్మాణాన్ని కూడా మొదలుపెట్టినట్లు రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి టీ హరీశ్‌రావు తెలిపారు. ఇప్పటికే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 26 కొత్త చెరువుల నిర్మాణానికి అవసరమయ్యే భూమి సేకరణకు స్టేజ్-1 కింద రూ.92 కోట్ల నిధులు మంజూరు చేశామన్న మంత్రి హరీశ్‌రావు.. ఉమ్మడి మెదక్ జిల్లాలోనూ ఎనిమిది చెరువుల నిర్మాణానికిగాను భూసేకరణ కోసం స్టేజ్-1 కింద రూ.13 కోట్లను మంజూరు చేసినట్లు బుధవారం ఒక ప్రకటనలో వివరించారు. కొత్త చెరువుల నిర్మాణ పనుల్ని మిషన్ కాకతీయ నాలుగో దశ కింద చేపడుతున్నామని.. భూసేకరణ, తదితర పనులు పూర్తయ్యాక ఆయా చెరువుల నిర్మాణానికి సంబంధించిన అంచనాలు, ప్రతిపాదనలు పంపాలని చిన్న నీటిపారుదలశాఖ చీఫ్ ఇంజినీర్‌ను ఆదేశించినట్లు హరీశ్‌రావు వెల్లడించారు. కొత్త చెరువుల నిర్మాణానికి అవసరమయ్యే భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని స్థానిక శాసనసభ్యులు, ఉమ్మడి మెదక్‌లోని మూడు జిల్లాల కలెక్టర్లు, ఇంజినీర్లను మంత్రి హరీశ్‌రావు ఆదేశించారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో చేపడుతున్న కొత్త చెరువుల నిర్మాణాలు...

మండలం	గ్రామం	మంజూరైన నిధులు	సేకరించనున్న భూమి (ఎకరాల్లో)
కంగ్టి	సుకల్ తీర్థ్	రూ. 1.47 కోట్లు	144
మనూర్	ఇర్కపల్లి ఈస్ట్	రూ. 2.11 కోట్లు	210
మనూర్	ఇర్కపల్లి	రూ. 97.95 లక్షలు	96
	కేశ్వార్	రూ. 1.02 కోట్లు	100
	ఊటపల్లి	రూ. 2.87 కోట్లు	285
	ఎస్గి	రూ. 3.61 కోట్లు	360
	మోర్గి	రూ. 73.08 లక్షలు	72
నారాయణఖేడ్	జగన్నాథపూర్	రూ. 18.73 లక్షలు	

మైనర్లకు మద్యం అమ్మితే కఠిన చర్యలు

- పబ్‌పై కేసు నమోదు.. రూ.లక్ష జరిమానా

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: నగరంలోని పబ్‌లు, క్లబ్‌లపై నిఘా పెంచామని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ చంద్రవదన్ తెలిపారు. రెండురోజులుగా నిర్వహిస్తున్న దాడుల్లో నిబంధనలు అతిక్రమించిన పబ్‌లపై మూడు కేసులు నమోదు చేశామని బుధవారం 'నమస్తే తెలంగాణ'కు తెలిపారు. మైనర్లకు మద్యం అమ్మితే కఠినంగా వ్యవహరిస్తామని, సంబంధిత పబ్‌లు, బార్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మంగళవారం రాత్రి జూబ్లీహిల్స్, అమీర్‌పేట ఎక్సైజ్ పీఎస్‌ల పరిధిలోని ఎయిర్ రెస్టారెంట్‌లో మైనర్లకు మద్యం విక్రయించినందుకు కేసు నమోదు చేసి రూ.లక్ష జరిమానా విధించినట్లు చెప్పారు. డాక్-45, హాట్ కప్ మై క్రోవేవ్ పబ్‌లలో రోజువారీ రిజిస్టర్లను నిర్వహించని కారణంగా రూ.8 వేల చొప్పున జరిమానా విధించి, కేసు నమోదు చేసినట్లు చెప్పారు. సీసీ కెమెరాలు తప్పనిసరిగా పెట్టాలని, అవి నిరంతరం పనిచేసేలా చూడాలని యాజమాన్యాలను ఆదేశించినట్లు చెప్పారు.

కపిల్ చిట్స్‌తో బంధం ఆనందాల అనుబంధం
KAPIL GROUP
36
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం
sricharanamedia.com

తెలంగాణ ప్రభుత్వం
నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్
పంజాగుట్ట ::హైదరాబాద్
Rc.No. AC2/112/2017/MPT ప్రకటన తేది: 04-12-2017
2017-మాస్టర్ ఆఫ్ ఫిజియోథెరపీ కోర్సులో ఖాళీ సీట్లు భర్తీ చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడినవి. దరఖాస్తు దాఖలుకు చివరి తేది: 14-12-2017. ఖాళీ సీట్లు, అర్హతా ప్రమాణాలు, దరఖాస్తు ఫారము మరియు ప్రాస్పెక్టస్ కొరకు అభ్యర్థులు www.nims.edu.in వెబ్‌సైటు చూడవలసిందిగా కోరబడియున్నారు.
DIPR R.O.No.2293/CL/Advt/1/1/2017-18, Dt:06-12-2017
సం/- I/C DEAN



బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అసెంబ్లీ ఆవరణలోని ఆయన విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మండలి చైర్మన్ స్వామిగౌడ్, అసెంబ్లీ స్పీకర్ మధుసూదనాచారి, అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచారి తదితరులు

అసెంబ్లీ ప్రాంగణంలో అంబేద్కర్‌కు నివాళి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ 61వ వర్ధంతిని అసెంబ్లీ ఆవరణలో బుధవారం ఘనంగా నిర్వహించారు. శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి, శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్, అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచారి అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. బడుగుల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలను వారు కొనియాడారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లే అన్నివర్గాలకు ప్రాధాన్యం దక్కుతున్నదని, ఆయన ఆశయ సాధనకు అందరూ కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు.

నవాబుపేట వ్యవసాయ కమిటీ నియామకం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎం రవీందర్‌రెడ్డి, వైస్‌చైర్మన్‌గా ఎండీ మొయినొద్దీన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ కార్యదర్శి సీ పార్థసారథి బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. కమిటీలో సభ్యులుగా మరో 12 మందిని నియమించారు. సభ్యులుగా కే ఆశన్న, కెతావత్ శంకర్‌నాయక్, కే సంజీవరెడ్డి, జే రమేశ్‌గౌడ్, జీ చెన్నయ్య, రాఘవేంద్రగుప్త, జీ సిద్ధరామిరెడ్డితోపాటు పీఏసీఎస్ చైర్మన్, డీఎంవో, జిల్లా వ్యవసాయ శాఖాధికారి, నవాబుపేట సర్పంచ్ ఉన్నారు.

ఆదర్శ పాఠశాలలకు ఆదరణ

- ఫలితాలు, విద్యార్థుల నమోదులో పురోగతి
- అన్ని స్కూళ్లకు పక్కా భవనాలు, సకల సౌకర్యాలు
- కేంద్రం రద్దుచేసినా కొనసాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



సంగారెడ్డి జిల్లా వెలిమెలలోని మోడల్ స్కూల్ (ఫైల్)

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినప్పటికీ.. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత విద్యార్థుల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న మోడల్ స్కూళ్లకు (ఆదర్శ పాఠశాలలు) మంచి ఆదరణ లభిస్తున్నది. ఎడ్యుకేషనల్లీ బ్యాక్‌వర్డ్ బ్లాక్ (ఈబీబీ) మండలాల్లో అక్షరాస్యత పెంచాలన్న ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఆదర్శ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చూపిన చొరవ నేపథ్యంలో ప్రవేశాల సంఖ్య పెరుగుతున్నది. ఆదర్శ పాఠశాలల్లో 6వ తరగతి నుంచి ప్రవేశాలను నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆంగ్ల మాధ్యమం అందుబాటులో ఉండటంతో వీటిలో చేరేందుకు విద్యార్థులు పోటీ పడుతున్నారు. వీటి నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వమే 100 శాతం నిధులను వెచ్చిస్తున్నది. క్వాలిఫైడ్ టీచర్లు, పక్కా భవనాలు, బాలికలకు హాస్టల్, ఫర్నిచర్, ప్రహరీ వంటి సకల సౌకర్యాలను కల్పించిన నేపథ్యంలో ఆ మేరకు ఎస్సెస్సీ, ఇంటర్‌లో ఉత్తీర్ణతా శాతం కూడా పెరుగుతున్నది. భవిష్యత్తులో 100 శాతం ఫలితాలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు మోడల్ స్కూల్ సొసైటీ డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 194 ఆదర్శ పాఠశాలలు కొనసాగుతున్నాయి.

అన్ని స్కూళ్లకు పక్కా భవనాలు..

ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న 194 ఆదర్శ పాఠశాలలన్నింటికీ పక్కా భవనాలు ఉన్నాయి. అందుకోసం రూ.589.49 కోట్లు మంజూరు చేశారు. అదనపు వసతి సదుపాయాల కోసం మరో 3,123 మంది ఉపాధ్యాయులను రెగ్యులర్ పద్ధతిలో, 697 మంది ఉపాధ్యాయులను అవర్లీ బేస్డ్ పద్ధతిలో నియమించారు. రెగ్యులర్ ఉపాధ్యాయులకు కొత్త పింఛను విధానాన్ని అమలుచేయడంతోపాటు సకాలంతో జీతాలు అందించడం కోసం రూ.192 కోట్లు కేటాయించారు.

ఒకేషనల్ విద్య..

జేఈఈ, ఎంసెట్ కోచింగ్

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 177 ఆదర్శ పాఠశాలల్లో రోజువారీ తరగతులతోపాటు ఒకేషనల్ విద్యను కూడా అదనంగా అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇందులో 10 రకాల ట్రేడ్లతో ఒకేషనల్ కోర్సులు ప్రవేశపెట్టారు. అన్ని మోడల్ స్కూళ్లలో ఇంటర్ చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఐఐటీ-జేఈఈ, ఎంసెట్, నీట్ వంటి ప్రవేశపరీక్షలకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు.

విద్యార్థుల నమోదు వివరాలు..

సంవత్సరం	ఆదర్శ పాఠశాలలు	6-10 ప్రవేశాలు	ఇంటర్ ప్రవేశాలు	మొత్తంసంఖ్య	ప్రవేశాల లక్ష్యం
2015-16	182	72,283	13,897	86,180	99,120
2016-17	192	86,827	21,049	1,07,876	1,27,160
2017-18	194	91,919	33,711	1,25,630	1,43,440

ఎస్సెస్సీ, ఇంటర్‌లో ఫలితాలు..

సంవత్సరం	ఎస్సెస్సీ	ఇంటర్ ఫస్టియర్	ఇంటర్ సెకండియర్	100 శాతం ఉత్తీర్ణత స్కూళ్లు
2015-16	94 శాతం	47.77 శాతం	62.38 శాతం	61
2016-17	94 శాతం	55.66 శాతం	70.58 శాతం	47

TELANGANA STATE STUDY CIRCLE : HYDERABAD
Road No.14, Opp. KBR Park, Banjara Hills. Hyd-34 Ph. 040-23540552
(Sponsored by Dept.of Scheduled Castes Development, Govt. of Telangana)
Rc.No.TSSC/380/DSC-2017/2017. Dated: 07-12-2017
NOTIFICATION
FREE COACHING FOR SECONDARY GRADE TEACHERS (DSC - 2017)
The SCD Dept. is arranging free coaching in (11) centres (i.e.) (10)T.S. Study Circle district branches functioning at Nalgonda, Warangal, Karimnagar, Mahaboobnagar, Nizamabad, Adilabad, Khammam, Ranga Reddy, Suryapet and Siddipet districts and Hyderabad district through T.S. Study Circle, Hyderabad, to SC, ST, BC and Minority candidates, of Telangana State, for Secondary Grade Teachers (SGT) to be held by the TSPSC in the second week of February,2018.
Eligibility:1.Those who appear for TSPSC SGT-2017 examintion. 2. Income limit for SCs & STs - Rs. 2.00 Lakhs per annum, for BCs & Minorties - Rs.1.00 Lakh per annum.
Online applications will be available in the website "tsstudycircle.in" from 08-12-2017 and the detailed notification is uploaded in the website.
Sd/-
D. Hanmanthu Naik, Director, T.S. Study Circle, Hyderabad.

THAMARAI INTERNATIONAL SCHOOL
Thamarai Nagar, Karunthattankudi (Po),
THANJAVUR ☎:04362-253360/62/64
www.thamaraischools.org ; careers@thamaraischools.org
WALK IN INTERVIEW
IIT / NEET Faculty
Salary : ₹ 12,00,000 - ₹ 18,00,000 P.A (CTC) (However salary is not a constraint for candidates with a proven track record)
M.Sc / B.Tech from reputed institutes like IIT/NIT/IISC etc.,
Good track record and expertise in training students for IIT- JEE Main & Advanced and NEET for a minimum period of 5 years.
Also required: PGTs for Physics, Chemistry, Biology, Maths & MAT
(Qualifications as per CBSE norms with 3 years of experience)
Perks like free accommodation, food and education will be provided.
Date : 9th & 10th December 2017 - Between 9:00 am and 4:00 pm
Venue : TAJ MAHAL HOTEL
3-6-784/227, Main Road, Beside Narayanaguda Flyover, Narayanaguda, Hyderabad, Telangana - 500029
☎ - 040 2763 7835 / 36 / 37 / 38

నాటుసారా నుంచి నయా జీవనంవైపు

- గుడుంబా తయారీ కుటుంబాలకు ప్రభుత్వం పునరావాసం
- 5,776 కుటుంబాలకు ఆర్థిక సాయం
- రూ.115.50 కోట్లు పంపిణీ
- ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో భాగస్వామ్యం



గుడుంబా తయారీ కేంద్రం (ఫైల్)

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

నిన్నటిదాకా నాటుసారా తయారీ వారి జీవితంలో ఓ భాగం.. అదే వారి జీవనం.. సమాజంలో చిన్నచూపు.. చుట్టుపక్కల వారితో ఛీత్కారాలు.. ఎప్పుడు పోలీసులు వస్తారో, తమను ఎప్పుడు అరెస్టు చేస్తారోననే భయం.. కానీ, నేడు వారి జీవితాల్లో పూర్తి మార్పువచ్చింది. ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహంతో స్వయం ఉపాధి పొందుతూ మేముసైతం సమాజహితానికి దోహదపడుతున్నామన్న సంతృప్తితో ధైర్యంగా జీవనం సాగిస్తున్నారు. వీరి ప్రవర్తనలో ఇంతమార్పు రావడానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాటుచేసిన పునరావాస కార్యక్రమాలే కారణమని చెప్పవచ్చు.

గుడుంబా తయారీని అరికట్టేందుకు ఎక్సైజ్‌శాఖ ముందుగా దానిని తయారుచేస్తున్న కుటుంబాలను గుర్తించింది. వారికి ప్రత్యామ్నాయ ఉపాధిని కల్పించడం ద్వారా నాటుసారాను అరికట్టవచ్చని అధికారులు ఆలోచన చేశారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని 31 జిల్లాల్లో గుడుంబానే వృత్తిగా చేసుకుని జీవనం సాగిస్తున్న 7,886 కుటుంబాలను ముందుగా గుర్తించారు. ఇందులో ఇప్పటికే 5,776 కుటుంబాలకు రూ. 115.50 కోట్లు పంపిణీ చేసి ఉపాధి కల్పించుకునేందుకు ప్రభుత్వం ఆర్థికంగా చేయూతనిచ్చింది. ఆయా కుటుంబాల నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని రూ.50వేల నుంచి రూ.3 లక్షల వరకు పునరావాసం కింద చెల్లించింది. సగటున ఒక్కో కుటుంబానికి రూ.2లక్షల చొప్పున ఆర్థికసాయం అందజేసింది.

కుటుంబాల స్థితిగతులను బట్టి పరిహారం

గుడుంబా తయారీనే వృత్తిగా ఉన్నవారి కుటుంబాల ఆర్థిక స్థితిగతులను బట్టి పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. ఇందులో ప్రధానంగా చిన్నమొత్తాలతో వ్యాపారాలు, చిన్నతరహా కంపెనీలు ప్రారంభించడం వంటివాటికి ప్రాధాన్యం ఇచ్చారు. కిరాణదుకాణాలు, గ్రామాలో గొర్రెల పెంపకం, పాడి, కోళ్ల పరిశ్రమలు, చిన్నచిన్న హోటల్స్ వంటి వాటిద్వారా ఉపాధి పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. యువతకు డ్రైవింగ్‌లో శిక్షణ ఇవ్వడం, వారికి క్యాబ్‌లు, ఆటోలు కొనుగోలు చేసుకోవడానికి ఆర్థికసాయం చేయడం వంటి పనులతో ముందుకు సాగుతున్నది.

గుడుంబా వ్యాపారం మానేసి ఉపాధి పొందిన కుటుంబాల వివరాలివీ..

ఎస్టీలు	2,256
ఎస్సీలు	1036
బీసీలు	2,386
ఓసీలు ఇతరులు	98
మొత్తం	5,776

2,110 కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి

గుడుంబా వ్యాపారం మానేసినవారికి ప్రభుత్వం వివిధ వర్గాల సంక్షేమంకోసం ప్రవేశపెట్టిన పథకాల్లో అవకాశం కల్పించింది. ప్రత్యేకంగా నిధులు విడుదల చేయడానికి కూడా సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో గుడుంబా వృత్తిని మానేసిన మిగిలిన 2,110 మంది కుటుంబాలకు కూడా సాయం అందించాలని నిర్ణయించింది. ప్రధానంగా హైదరాబాద్ జిల్లాలోని ధూల్‌పేట, మహబూబ్‌నగర్, మహబూబాబాద్, భూపాలపల్లి, కామారెడ్డి, ఖమ్మం, భద్రాచలం జిల్లాల్లో గుడుంబా తయారీ ప్రభావం ఎక్కువగా ఉంది. ఈ ప్రాంతాలలోని గిరిజనతండాల్లో ఉన్నవారు గుడుంబా తయారీని వృత్తిగా ఎంచుకుని జీవనం సాగిస్తున్న నేపథ్యంలో వారికి ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించింది. ప్రత్యామ్నాయంగా జీవనోపాధి కల్పించి వారిలో భరోసా కల్పించింది. దీంతో రాష్ట్రంలో ఒకప్పుడు ఏరులై పారిన గుడుంబాఛాయలు ఇప్పుడు ఎక్కడా కన్పించడం లేదు. రాష్ట్రాన్ని గుడుంబారహితంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకెళుతున్నది.

ఇప్పుడు కోల్గేట్ 100 గ్రా. ప్యాక్
₹52 ₹46/-*
Colgate Strong Teeth with Cavity Protection
Colgate
*ఎమ్.ఆర్.పి. పన్నులు అన్ని కలుపుకుని. జిఎస్‌టి కారణంగా ధర తగ్గింపు.

పిల్క్‌మార్క్: 'పెంట్రల్ పిల్క్ బోర్డ్, జౌళిమంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం' వారి పొజన్యంతో
LAST 3 DAYS ONLY
నేడే సందర్శించండి
సిల్క్ మార్క్ ఎక్స్‌పో
35 పిగారాల/100 కు పైగా ఎగ్జిబిషన్ | 20 లక్షలకు పైగా సందర్శకులు
100% నాణ్యమైన పట్టు వస్త్రాల ప్రదర్శన మరియు సేల్
SILK MARK EXPO 2017
HYDERABAD
2nd - 9th Dec. 2017
వేదిక: శ్రీ సత్యసాయి నిగమాగమం, శ్రీనగర్ కాలనీ
డిసెంబర్ 2 నుండి 9, 2017
సమయం:
ఉ. 11గం. - పా. 8 గం. వరకు
ప్రత్యేక ఆకర్షణ
Telangana Tourism
ఫోన్: 2355 3337 / 2355 4447 / 95735 53337 | ప్రవేశ రుసుము: ₹10 | ఫ్రీ కార్ పార్కింగ్ | www.silkmarkindia.com


విశాఖ గీతం వర్సిటీలో హైదరాబాద్ విద్యార్థి ఆత్మహత్య

విశాఖ: ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ గీతం విశ్వవిద్యాలయంలో హైదరాబాద్‌కు చెందిన బీ ఫార్మసీ విద్యార్థి బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. గీతం క్యాంపస్‌లో శశికుమార్ (19) అనే విద్యార్థి 13వ అంతస్తు నుంచి దూకి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉన్నది.

'ఉపాధి' బకాయిలు విడుదల

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం కింద సెప్టెంబర్ వరకు పెండింగ్‌లో ఉన్న కూలీల వేతనాల కోసం రూ.150 కోట్లు కేంద్ర ప్రభుత్వం విడుదలచేస్తూ ఉత్తర్వులిచ్చినట్టు అధికారులు తెలిపారు. తెలంగాణకు హరిత హారం కార్యక్రమ సామగ్రి కోసం మరో రూ.15 కోట్ల విడుదలకు కేంద్రం అంగీకరించినట్టు చెప్పారు.

అమెరికాలో హైదరాబాద్ విద్యార్థి దుర్మరణం



నాగ తులసీరామ్ (ఫైల్)

జీడిమెట్ల: ఉన్నత చదువుల కోసం అమెరికాకు వెళ్లిన హైదరాబాద్ విద్యార్థి అక్కడ మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ డివిజన్‌లోని సూరారం కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. సూరారంకాలనీ సుందర్‌నగర్‌లో నివసిస్తున్న బీ జాకబ్‌కు కుమారుడు నాగ తులసీరామ్, కూతురు స్ఫూర్తి ఉన్నారు. రెండేండ్ల క్రితం నాగ తులసీరామ్ (26)ను ఎమ్మెస్ చదివించేందుకు జాకబ్ అమెరికాకు పంపించారు బ్రిడ్జిపోర్ట్ యూనివర్సిటీలో తులసీరామ్ ఎమ్మెస్ చదువుతున్నాడు. మంగళవారం రాత్రి కనెక్టికట్ రాష్ట్రంలోని వాటర్‌బర్రీ ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తులసీరామ్ మృతిచెందినట్టు అతడి స్నేహితుడు శివ తండ్రి జాకబ్‌కు సమాచారం అందించాడు. దీంతో మృతుడి కుటుంబసభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరవుతున్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
బహిరంగ ప్రకటన
లోకల్ హెడ్ ఆఫీస్, హైదరాబాద్.
మేము మా ఖాతాదారులకు మరింత మెరుగైన సౌకర్యాలు మరియు బ్యాంకింగ్ సౌలభ్యం చేకూర్చుటకు మా ఈ క్రింది 'ఎ' పట్టికలో గల బ్రాంచీలను, వాటి ఎదురుగా 'బి' పట్టికలో గల బ్రాంచీలతో తేది. 9 డిసెంబర్ 2017న విలీనం చేయుచున్నామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.మరిన్ని వివరాలు లేదా సహాయం కొరకు 'సి' పట్టిక లో పొందుపరిచిన మొబైల్ మరియు ఈ-మెయిల్ ద్వారా సంబంధిత చీఫ్ మేనేజర్, కస్టమర్ సర్వీస్ & బ్యాంక్ సిబ్బందిని సంప్రదించగలరు.

క్ర.సం.	కలుపబడు / మూసివేయబడు బ్రాంచ్		కస్టమర్ ఖాతాలు బదిలీ చేయబడు బ్రాంచ్		చీఫ్ మేనేజర్ (CM &CS) సంప్రదింపు వివరాలు		
	బ్రాంచ్ పేరు	బ్రాంచ్ కోడ్	బ్రాంచ్ పేరు	బ్రాంచ్ కోడ్	పేరు	మొబైల్ నెం.	ఈ-మెయిల్
	ఎ		బి		సి		
1	మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, అబిడ్స్, హైదరాబాద్	50273	గన్‌ఫౌండ్రి , హైదరాబాద్	20066	కామేశ్వరకుమార్	9515119566	cmgb.aohyd@sbi.co.in
2	అసిఫాబాద్	14236	అంబేద్కర్ చౌక్ , అసిఫాబాద్	20126	కె.రమేష్	9912789444	cmcsr4.aoniz@sbi.co.in
3	స్టేషన్ మహబూబ్‌నగర్	12718	మహబూబ్‌నగర్	20154	యమ్.అమరనాథ్	8886669494	cmcsr4.aowar@sbi.co.in

డిప్యూటీ జనరల్ మేనేజర్ (చానల్ మేనేజ్‌మెంట్ & కస్టమర్ సర్వీస్)



దేశంలో యూనిఫామ్ సివిల్ కోడ్ అసాధ్యం. విభిన్న జాతుల ప్రత్యేక జీవన సంస్కృతి, హక్కులకు రాజ్యాంగ రక్షణ ఉన్నది. రాజ్యాంగ పరిధిని దాటి యూనిఫామ్ సివిల్ కోడ్ కావాలనటం అసంబద్ధం. కాకుంటే ఆయా మతాల కుటుంబ హక్కుల్లో కాలానుగుణంగా మార్పులు అవసరం. వాటి కోసం ప్రయత్నిస్తాం.

జస్టిస్ బల్బీర్ సింగ్ చౌహాన్, భారత లా కమిషన్ చైర్మన్

జేఎన్‌యూలో నేను ప్రసంగించాల్సిన సమావేశాన్ని రద్దు చేయటం బట్టి నా వాదనలకు వారు ఎంత భయపడుతున్నారో అర్థం అవుతున్నది. 'అయోధ్యలో రామ మందిరం ఎందుకు'? ఎందుకన్న అంశంపై నా వాదనలు వినటానికే వామపక్ష వాదులు బెదిరిపోతున్నారు. హిందువుల్లో అసహనం అన్న మాటకు తావేలేదు. చరిత్ర అంతా ఇదే చెబుతున్నది. అసహనమే ఉంటే దేశంలో పార్సీలు, యూదులు, ఇంకా ఇతర జాతులే నిదర్శనం.

సుబ్రమణ్యస్వామి, బీజేపీ సీనియర్ నేత



చరిత్రలో నేడు



1900

బ్లాక్ బాడీ రేడియేషన్ శక్తిని కనుగొన్న మాక్స్ ప్లాంక్.

1909

ప్లాస్టిక్‌ను తయారు చేసిన లియో బేక్‌లాండ్.





1988

ఇజ్రాయిల్ దేశాన్ని గుర్తించిన పాలస్తీనా విమోచన సంస్థ అధినేత యాసర్ అరాఫత్.

కొన్ని రోజుల్లో కేంద్రం ఆమోదంతో 15వ ఫైనాన్స్ కమిషన్ ఏర్పాటు కాబోతున్నది. ఈ కమిషన్ సంబంధిత అధికారులు,మేధావులు, రాజకీయ నేతలతో విస్తృత చర్చలు జరిపి విధి విధానాలు రూపొందించి 2019 అక్టోబర్ నాటికి కేంద్రానికి సమర్పించనున్నది. అలాగే కేంద్ర, రాష్ట్రాల మధ్య నిధుల పంపకం, కేంద్ర నిధుల్లో రాష్ట్రాల పన్నుల వాటాను ఈ కమిషన్ ఖరారు చేయనున్నది. 14వ ఫైనాన్స్ కమిషన్ పన్నుల్లో రాష్ట్ర వాటాను 32 నుంచి 42శాతానికి పెంచింది. ఇప్పుడు జీఎస్టీ నేపథ్యంలో ప్రస్తుత కమిషన్ రిపోర్టు ఎలా ఉండబోతుందన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది.

ది హిందూ

బాబ్రీ మసీద్ కూల్చివేతకు 25 ఏండ్లు నిండుతున్నవి. ఈ నేపథ్యంలో భారత అత్యున్నత న్యాయస్థానం బాబ్రీ కూల్చివేతకు సంబంధించి తుది విచారణ చేపట్టింది. ఈ క్రమంలో రాజ్యాంగం హామీ ఇచ్చిన విలువను పరిరక్షించుకోవాల్సిన అవసరమున్నది. ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు రాజ్యాంగం హామీ ఇచ్చింది. గత చరిత్రలోకి పోయి వర్తమాన సమాజ వర్తనను, గమనాన్ని నిర్దేశించే చర్యలకు పూనుకోవటం అహేతుకం. బాబ్రీ కూల్చివేత ముమ్మాటికీ తప్పు. ఆ స్థానంలోనే మరో నిర్మాణానికి అనుమతివ్వటం మరో తప్పుకు ఆస్కారటమే. కుల, మతాలకతీతంగా రాజ్యాంగ హామీలకు రక్షణకు పూచికగా నిలువటం నేటి కర్తవ్యం.

ది టైమ్స్ ఆఫ్ ఇండియా

ముళ్ళ కిరీటం!

ఎట్టకేలకు రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని స్వీకరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి రాహుల్ గాంధీ ఎన్నిక లాంఛనమేననేది తెలిసిందే. రాహుల్ తప్ప మరెవరూ నామినేషన్ దాఖలు చేయకపోవడంతో ఇక అధికారికంగా ప్రకటించడమే మిగిలింది. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ నాయకత్వ బాధ్యతలు చేపట్టడంలో ఆశ్చర్యమేమీ లేదు. అందుకు కష్టపడవలసింది కూడా ఏమీ లేదు. కానీ నాయకుడిగా రుజువు చేసుకోవడమే ఆయన ముందున్న అతిపెద్ద సవాలు. పైగా కాంగ్రెస్ పార్టీ జవజీవాలు కోల్పోయి ఉన్నది. నాయకత్వం చుట్టూ కోటరీ రాజకీయాలు నడుస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో పార్టీని పునర్నిర్మించి, పునరుజ్జీవింప చేయడం సాధారణ విషయం కాదు. కాంగ్రెస్ పార్టీలో నెహ్రూ కుటుంబానికి ఉన్న పట్టు మూలంగా రాహుల్ గాంధీ నాయకత్వ బాధ్యతలు ఎప్పుడో చేపట్టవలసింది. కానీ నాయకులకు సహజంగా ఉండే ఆసక్తి రాహుల్ గాంధీ ప్రదర్శించలేదు. ఆయనలో అంతటి పరిణతి ఉన్నట్టు కూడా కనిపించలేదు. ప్రధాన కార్యదర్శిగా, ఉపాధ్యక్షుడిగా రాహుల్ గాంధీ పెద్దరికాన్ని ప్రదర్శించడం మొదలు పెట్టినప్పటి నుంచి వరుసగా వైఫల్యాలు ఎదురయ్యాయి. సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదా కూడా పొందలేకపోయింది. ఉత్తరప్రదేశ్ ఎన్నికల వ్యూహాన్ని, ప్రచార బాధ్యతను తన నెత్తి మీద పెట్టుకున్నారు. యూపీలో ఘోర పరాజయం ఆయన ప్రతిష్ఠను మరింత దిగజార్చింది. పార్టీ శ్రేణులు ఆయనపై నమ్మకాన్ని కోల్పోయాయి. గుజరాత్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఆశ పెట్టుకున్నది. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ, రాష్ట్ర నాయకత్వ బలహీనత, పాటీదార్ల ఉద్యమం మొదలైన కారణాల వల్ల బీజేపీ నెగ్గరాలేదేమో అనే ఆశ తప్ప, కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని ఆ పార్టీ శ్రేణులే నమ్మడం లేదు. ఇటువంటి క్లిష్ట పరిస్థితిలో రాహుల్‌గాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపడుతున్నారు.

సోనియా గాంధీని కూడా లెక్కిస్తే కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని చేపట్టిన నెహ్రూ కుటుంబానికి చెందిన ఆరవ నేత రాహుల్. జవహర్ లాల్ నెహ్రూను మొదట్లో మోతీలాల్ కుమారుడిగా చెప్పుకునేవారు. అటువంటిది ఆయన తొలి ప్రధానిగా దేశానికి దిశానిర్దేశం చేసి తనకంటూ స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. ఇక ఇందిరాగాంధీ నెహ్రూ మరణించే నాటికి రాజకీయాల్లో స్థిర పడినా, ప్రధాని పదవిని చేపట్టడానికి ఎంతో చాకచక్యాన్ని ప్రదర్శించారు. ప్రధాని పదవిని చేపట్టిన తరువాత ఉక్కు మహిళగా ప్రపంచ వ్యాప్త గుర్తింపును పొందారు. కానీ రాహుల్‌లో అంతటి చతురత లోపించింది. విదేశీ వనితగా విమర్శలను ఎదుర్కొన్నప్పటికీ, కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేజిక్కించుకొని పార్టీని మళ్ళా అధికారంలోకి తేవడంలో సోనియా ఎంతో రాజనీతిని ప్రదర్శించారు. కానీ ఆ స్థాయిలో రాజనీతిజ్ఞతను రాహుల్ ప్రదర్శించలేకపోతున్నారు. రాహుల్ గాంధీ అధ్యక్ష పదవిని చేపడుతున్నప్పటికీ, దేశంలో అదొక ప్రాధాన్యమున్న వార్తగా మారలేదు. ఇది రాజకీయాలలో కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి ఉన్న స్థానాన్ని సూచిస్తున్నది. 2004లో అమేథీ లోక్‌సభ స్థానానికి పోటీ చేయడం ద్వారా క్రియాశీల రాజకీయాలలో ప్రవేశించినప్పటి నుంచి ఆయనను ప్రజలు గమనిస్తున్నారు. ఈ పదమూడేండ్ల కాలంలో ఆయన వ్యవహారసరళి మూలంగా ప్రజలకు ఆయన నాయకత్వం పట్ల ఆసక్తి పోయింది. కాంగ్రెస్ పార్టీ బలహీనపడి పోవడం కూడా ఈ అనాసక్తికి కారణం. ప్రాంతీయ రాజకీయపక్షాలు బలపడే క్రమంలో కాంగ్రెస్ రాజకీయాలు అప్రధానమైపోయాయి.

ప్రాంతీయ ఆకాంక్షలను తీర్చగలిగే నాయకులు ఇప్పుడు అవసరం. అటువంటి నాయకత్వాన్ని అందించడం జాతీయ పార్టీలకు సాధ్యమా అనే అనుమానం తలెత్తుతున్నది. భారతీయ సమాజాన్ని ఏకశిలా స్వరూపంగా భావించే బీజేపీ దేశవ్యాప్తంగా విస్తరించలేదు. కాంగ్రెస్ పార్టీ బలహీనపడిన కొన్ని రాష్ట్రాలలోనే నెగ్గుకు రాగలిగింది. గత సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీ వచ్చినప్పటికీ, దేశ వ్యాప్తంగా అంత బలమైన పునాది కలిగి లేదు. ఒక నాయకుడిగా మోదీ స్థానం కూడా బలహీనపడ్డది. కాంగ్రెస్ పార్టీ తన బలహీనతను అధిగమించే సూచనలు కనిపించడం లేదు.

విశాలమైన భారత దేశంలో అనేక సమాజాలున్నాయి. ప్రతి రాష్ట్రంలో భిన్న పరిస్థితులు ఉన్నాయి. ఎవరి ఆకాంక్షలు వారివి. ఎవరి అభివృద్ధి దశ వారిది. ప్రాంతీయ ఆకాంక్షలను తీర్చగలిగే నాయకులు ఇప్పుడు అవసరం. అటువంటి నాయకత్వాన్ని అందించడం జాతీయపార్టీలకు సాధ్యమా అనే అనుమానం తలెత్తుతున్నది. భారతీయ సమాజాన్ని ఏకశిలా స్వరూపంగా భావించే బీజేపీ దేశవ్యాప్తంగా విస్తరించలేదు. కాంగ్రెస్ పార్టీ బలహీనపడిన కొన్ని రాష్ట్రాలలోనే నెగ్గుకు రాగలిగింది. గత సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీ వచ్చినప్పటికీ, దేశవ్యాప్తంగా అంత బలమైన పునాది కలిగి లేదు. ఒక నాయకుడిగా మోదీ స్థానం కూడా బలహీనపడ్డది. కాంగ్రెస్ పార్టీ తన బలహీనతను అధిగమించే సూచనలు కనిపించడం లేదు. రాహుల్ నాయకత్వంపై పార్టీ శ్రేణులకు, ప్రజలకు పెద్దగా ఆశలు ఉన్నట్టు కనిపించడం లేదు. అయినప్పటికీ అందోళన పడవలసిందేమీ లేదు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి దేశ ప్రజలు ఎంతో పరిణతిని సాధించారు. జాతీయపార్టీల స్థానంలో తమ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రాంతీయ పార్టీలను ఎన్నుకుంటున్నారు. ప్రాంతీయ నాయకులు దేశ ప్రయోజనాల విషయం వచ్చే సరికి బాధ్యతగా జాతీయ కోణంలో ఆలోచిస్తున్నారు. ప్రాంతీయ పక్షాలు సమిష్టిగా చర్చించుకొని దేశాన్ని నడిపించే దశ వస్తున్నది. జాతీయ పార్టీలు ప్రాంతీయ పక్షాలకు స్థానం కల్పించే దశ ఇప్పటికే ఆరంభమైంది. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం చేపట్టడాన్ని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే చర్యగా కాకుండా, ప్రాంతీయ పార్టీలను మరింత బలోపేతం చేసే పరిణామంగా చూడవచ్చు.

ఆలోకన



టంకశాల అశోక్

చర్చస్థాయి పెంచని కమ్యూనిస్టులు

కమ్యూనిస్టు ప్రభుత్వాలకు, ఉద్యమాలకు నాయకత్వాల వైఫల్యం వల్ల ఎటువంటి దుస్థితి ఎదురైంది? ఆ సిద్ధాంతం వర్తమాన దశలో ఎదుర్కొంటున్న ప్రశ్నలు ఏమిటి అనే విస్తృతమైన ప్రశ్నలను అట్లుంచితే, మార్క్సిజం ఒక గొప్ప విశ్లేషణా శాస్త్రమని దాని ప్రత్యర్థులు సైతం అంగీకరిస్తారు. తెలంగాణ విషయానికి వస్తే, ఆయా అంశాలపై ఉభయ కమ్యూనిస్టుల నుంచి 'బూర్జువా' పార్టీల కన్నా పేలవమైన పడికట్టు విమర్శలు మినహా, విశ్లేషణలతో చర్చస్థాయిని పెంచటమన్నది ఒక్క విషయంలోనూ కన్పించదు.

కమ్యూనిస్టు సిద్ధాంతాలతో ఏకీభవిస్తారా, లేదా? కమ్యూనిస్టులకు ఎంత బలం ఉంది? అనే ప్రశ్నలతో నిమిత్తం లేకుండా గతంలో వారిని అందరూ గౌరవించేవారు. చట్ట సభలలో బయట కూడా వారి నాయకులు చేసే ప్రసంగాలు, రచనలు, వాటిలోని విషయ చర్చలు, విశ్లేషణలు అందరినీ కట్టిపడేసేవి. వాటిని విన్నవారికి ఆయా విషయాల పట్ల తమ అవగాహనా స్థాయి పెరిగినట్లు తోచేది. అది నిజం కూడా. ఆ చర్చల నుంచి ఎంతో నేర్చుకునే వారు. ఆ కమ్యూనిస్టు నేతల పట్ల ఎంతో అభిమానం ఉండేది. ఇపుడు పరిస్థితి ఏమిటి? బయటివారి మాట అటుంచి ఆ రెండు పార్టీల కార్యకర్తలకు సైతం ఆ నాయకులు తమ ప్రసంగాలు, విశ్లేషణలతో అవగాహనను పెంచలేకపోతున్నారు. తాము 'బూర్జువాలు' అని పిలిచే పార్టీ నాయకులు చేస్తున్న ప్రసంగాలు సైతం అనేక సందర్భాలలో, పలు విధాలుగా అంతకన్నా మెరుగుగా ఉంటున్నాయి. వాటిలో గణాంకాలు ఉంటాయి. వాస్తవ పరిస్థితులను వివరించే ప్రయత్నం ఉంటుంది. తమ పాలనానుభవాలు కనిపిస్తాయి. భవిష్యత్తు గురించిన ఆలోచనలు, సూచనలు ఉంటాయి. అవన్నీ సరైనవి కాకపోవచ్చుగాక, కనీసం అటువంటి దృష్టి, ప్రయత్నం ఉండటమన్నది గమనించవలసిన విషయం. తెలంగాణకు చెందిన ఉభయ కమ్యూనిస్టులలో అటువంటిదేమీ కన్పించదు. పైన అన్నట్లు పేలవమైన, పడికట్టు విమర్శలు తప్ప.ఇది, అది అని గాక అన్ని విషయాల్లోనూ అదే పరిస్థితి కావటాన్ని బట్టి వారిలో మార్క్సిస్టు విశ్లేషణాశక్తి శూన్యస్థితికి చేరిందా అనే అభిప్రాయం కలుగుతున్నది.

తెలంగాణ ఏర్పడిన 2014కు ముందటిస్థితిని, తర్వాతి స్థితిని ఒక సారి సమీక్షించి చూడండి. 2014కు ముందు సీపీఐ వైఖరి ప్రత్యేక రాష్ట్రం విషయంలో మారింది గనుక ఆ పార్టీని అట్లుంచితే, తన వ్యతిరేక వైఖరి గురించి సీపీఎం 2014కు ముందుగానీ, తర్వాత గానీ తెలంగాణ ప్రజలతో ఓపెన్‌గా చర్చించలేదు. వ్యతిరేకతను ఇప్పటికీ మార్చుకొనకపోగా, ఆ విషయమై ప్రజలను మభ్యపెట్టేందుకు రకరకాల ఉపాయాలకు పాల్పడుతున్నది. అందులో ప్రజల పట్ల చూపే మార్క్సిస్టు నిజాయితీ ఏమిటో మనకు బోధపడక, వారి పట్ల ఇప్పటికీ గౌరవం కలుగటం లేదు. మూడున్నరేండ్ల క్రితం రాష్ట్రం ఏర్పడే నాటికి వీరిద్దరి 'అకౌంట్' ఈ విధంగా మొదలైంది. ఆ తర్వాత నుంచి జరిగిందేమిటి అనేది అంతకన్నా ముఖ్యం అనుకుంటే, ఇరువురూ అదేవిధంగా గౌరవం కోల్పోతున్నారు. అందుకు యథాతథ కారణం వారు ప్రభుత్వాన్ని విమర్శించటం కాదు. పైన అనుకున్నట్లు, ఆ విమర్శలలో పేలవమైన పడికట్టుతనం మినహా, విన్నవారికి తగు అవగాహన కల్పించగల సమాచారాలు, విశ్లేషణలు ఉండవు. చర్చస్థాయిని పెంచటం ఉండదు. అయినా, చర్చ అన్నదే లేనప్పుడు దాని స్థాయిని పెంచటమన్నది ఎక్కడ! సాధారణంగా, కేవలం అధికార రాజకీయాన్ని నడుపటం, అందుకోసం అడ్డదిడ్డపు విమర్శలు చేయటం 'బూర్జువా' పార్టీల ధోరణి అనే భావన సమాజంలో ఉంది. అందుకు కమ్యూనిస్టులు భిన్నమని, వారికి అధికారం అవసరమైనా అంతకన్నా ఎక్కువగా సమాజాన్ని చైతన్యపరుచటం ముఖ్యమనుకుంటారన్నది అభిప్రాయం. కాని గత మూడున్నర సంవత్సరాలుగా ఉభయ కమ్యూనిస్టు పార్టీల తీరును గమనించిన మీదట, వారికి, 'బూర్జువా' పార్టీలకు తేడా ఏమైనా ఉందా అనే సందేహం కలుగుతున్నది. నిజానికి ఎంత శ్రమపడినా కమ్యూనిస్టులకు కొద్ది స్థానాలకు మించి అధికారానికి రాగల అవకాశం ఎంతమాత్రం లేదు. అటువంటపుడు అయినా వారు ప్రతం చెడకుండా సిద్ధాంత నిష్ఠతో వ్యవహరించాలి. విషయాలపై సమాజానికి అవగాహన పెంచాలి. విమర్శలు, చర్చలస్థాయిని తమ సిద్ధాంత శక్తితో పైకి తీసుకుపోవాలి. కానీ వారు అందుకు విరుద్ధంగా ప్రతం చెడినా సరే ఒకటి రెండు సీట్లు వస్తే చాలు, ఆ క్రమంలో తమ విమర్శలు, విశ్లేషణలు ఎంత నేలబారు స్థాయికి పతనమైనా ఫరవాలేదు, అందువల్ల తమ పట్ల సమాజానికి గౌరవం తగ్గినా చింతించనక్కరలేదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు.

ఇదంతా ఊహాగానం కాదు, కావాలని అనటం కాదు. గత మూడున్నరేండ్లుగా వివిధ విషయాలపై ఈ రెండు పార్టీల వారి ప్రకటనలు, ప్రసంగాలు, రచనలు, విమర్శలను గుర్తుచేసుకోండి. వాటిపై స్వయంగా వారు కూడా ఒకసారి తమ సిద్ధాంతమైన మార్క్సిస్టు స్ఫూర్తితో ఆత్మవిమర్శ చేసుకోవటం మంచిది. అన్నీ ఒకే విధమైన నిస్సారమైన మాటలు. అవే పునశ్చరణలు. ఏ రోజు, ఏ సభలో, ఎక్కడ ఏమన్నది చూసినా మన అవగాహనలు పెంచేది ఏమీ కన్పించదు. ఎన్నోసార్లు వాటి నుంచి పేర్లను తప్పించి చూస్తే 'బూర్జువా' పార్టీల వారు, ఒకానొక 'మతతత్వ' పార్టీ వారు, రకరకాల 'మేధావులు' అనేదానికి వీరి మాటలకు ఆవగింజంత తేడా అయినా ఉండదు.

గత మూడున్నరేండ్లుగా రాష్ట్రంలో జరుగుతున్నవి ఉన్నాయి, జరుగనివి ఉన్నాయి. మంచీ చెడూ ఉంది. అదంతా సహజం. వీటన్నింటిపై కమ్యూనిస్టులకు వీలైనంత అధికంగా సమాచార సేకరణ, అవసరమైన అంశాలపై క్షేత్రస్థాయి అధ్యయనం, వీటన్నింటిపై వాస్తవమైన విశ్లేషణ, ఆ తర్వాత తమ సైద్ధాంతిక దృక్పథం నుంచి మదింపు చేసి సారాంశాన్ని తేల్చటం అనేవి జరుగుతున్నాయా అనేది ప్రశ్న. కమ్యూనిస్టులు అయినవారు ఇదంతా చేస్తేనే అది మార్క్సిజం అనే గొప్ప విశ్లేషణాశాస్త్రానికి అనుగుణంగా పనిచేసినట్లవుతుంది. ఆ విశ్లేషణ ప్రతిఫలించే ప్రకటనలు, ప్రసంగాలు, రచనలు, విమర్శలు చర్చ స్థాయిని పెంచుతాయి. వాటి నుంచి తమ అవగాహనను పెంచుకునేందుకు ఇతరులకు ఎంతైనా ఉంటుంది. ఇతరులు వారికి ఓట్లు, సీట్లు, అధికారం ఇవ్వటం సరే. అంత కన్న ముందు, వారు 'బూర్జువా'లకన్నా భిన్నంగా మాట్లాడుతున్నారనే అభిప్రాయం కలుగాలి. వారిపై గౌరవం ఏర్పడాలి. ఈ రోజున అది సుతారమూ లేకుండా పోతున్నది. ఒకవేళ ఇదంతా నిజం కాదని, గత మూడున్నరేండ్లలో తాము ముఖ్యమైన విషయాలపై పైన అన్నట్లు సమాచార సేకరణలు, క్షేత్రస్థాయి అధ్యయనాలు, మార్క్సిస్టు విశ్లేషణలు చేశామని వారు చెప్పదలచుకుంటే, అవి సమాజానికి సంబంధించినవే తప్ప రహస్యం కానక్కరలేదు గనుక, వాటిని వెల్లడి చేయాలి. ఈ సందర్భంలో మరొక ఆలోచన కూడా కలుగుతున్నది. ప్రభుత్వాలను వారు తరచుగా 'శ్వేత పత్రాలు' కోరుతుంటారు. మంచిదే. అదే పద్ధతితో, ఇక్కడ ఇంతవరకు చర్చించిన విషయంపై వారు తమపై తాము ఒక శ్వేతపత్రం తయారుచేసి ప్రజల ముందుంచితే, తమ పట్ల గౌరవ విశ్వాసాలు పెరుగవచ్చు.

తెలంగాణ ఏర్పడిన కొత్తలో కొన్ని నిజమైన కమ్యూనిస్టు పార్టీలు (ఎంతో కొంత ఉన్నవని అర్థం), కొన్ని కాగితపు వామపక్షాలు కలిసి ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక ఒకటి ప్రకటించాయి. అది ముందుకు కదిలితే ఎట్లా ఉండేదో గాని, ఇంతకాలం తర్వాత వారు మాత్రం ఎక్కడి వారక్కడే ఉన్నారు. ఇప్పుడు ఆ 'కూటమి' అయినా ఉన్నదీ లేనిదీ తెలియకుండా ఉంది. చూస్తుండగానే ఎన్నికలు సమీపిస్తుండటంతో ఉభయ కమ్యూనిస్టులకు 'బూర్జువా' పార్టీలకు వలెనే ఓట్లు, సీట్లు, పొత్తుల ఆరాటం మొదలైంది. వారి విషయంలో ఇది మనం కొన్ని దశాబ్దాల నుంచి చూస్తున్న పరిస్థితే. 2019 కోసం చరిత్ర పునరావృతమవుతున్నది. చివరికి ఎవరెవరితో కలిసి ఎన్ని ఓట్లు, సీట్లు పెంచుకుంటారో లేక పోగొట్టుకుంటారో తెలియదు గానీ, తాము 65 సంవత్సరాల క్రితం చారిత్రక పాత్ర వహించిన ప్రాంతం ఒక స్వయంపాలిత రాష్ట్రంగా అవతరించిన స్థితిలో అక్కడ తమ విలువతో, తమ వ్యవహరణ ద్వారా తామే చెలగాటమాడుతున్నారు!

> తెలంగాణ ఏర్పడిన కొత్తలో కొన్ని నిజమైన కమ్యూనిస్టు పార్టీలు (ఎంతో కొంత ఉన్నవని అర్థం), కొన్ని కాగితపు వామపక్షాలు కలిసి ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక ఒకటి ప్రకటించాయి. అది ముందుకు కదిలితే ఎట్లా ఉండేదో గాని, ఇంతకాలం తర్వాత వారు మాత్రం ఎక్కడి వారక్కడే ఉన్నారు. ఇప్పుడు ఆ 'కూటమి' అయినా ఉన్నదీ లేనిదీ తెలియకుండా ఉంది. చూస్తుండగానే ఎన్నికలు సమీపిస్తుండటంతో ఉభయ కమ్యూనిస్టులకు 'బూర్జువా' పార్టీలకు వలెనే ఓట్లు, సీట్లు, పొత్తుల ఆరాటం మొదలైంది. వారి విషయంలో ఇది మనం కొన్ని దశాబ్దాల నుంచి చూస్తున్న పరిస్థితే

కళ్యాణి చాళుక్యులది తెలంగాణే

చరిత్ర



డాక్టర్ గంగాపురం హరిహరనాథ్

మన చరిత్రను నిర్మించుకుందాం- 2



బాదామి చాళుక్యులు (క్రీ.శ.535-755): బాదామి చాళుక్యులు కృష్ణానది ఉత్తరదక్షిణ తీరాలలో గల అవిభక్త మహబూబ్‌నగర్ జిల్లా, కర్నూలు జిల్లాల్లో వ్యాపించి ఉన్న చాళుక్య వంశానికి చెందినవారు. చాళుక్య వంశ ప్రసక్తి రెండవ పులకేశి సార్వభౌముడు వేయించిన తుంబేయలూరు శాసనంలో ఉన్నది. ఈ శాసనం కార్తీక పూర్ణిమ నాడు వచ్చిన చంద్రగ్రహణ సందర్భంగా, కృష్ణా, తుంగభద్రల సంగమ స్థానంలో గల సంగమేశ్వర స్వామి సన్నిధిలో తుంబేయలూరు గ్రామంలో వేదవేదాంగేతిహాస విదుడైన మావుగణస్వామికి 25 నివర్తనాల భూమిని దానంగా ఇచ్చిన సందర్భంగా వేయించబడినది. చాళుక్య విషయాంతర్గతాలైన కొల్లాపూరు, గద్వాల, కర్నూలు, అలంపూరులలో రెండవ పులకేశి, మొదటి విక్రమాదిత్యుడు, వినయాదిత్యుడు, విజయాదిత్యుడు, వారి రాణులు అనేక ధార్మిక కార్యాలు నిర్వహించి, దేవాలయాలు నిర్మించి అనేక శాసనాలు వేయించినారు. కర్నూలులో జిల్లాలోని నంది మండలంలో అనేక దేవాలయాలు, అలంపూరులో చాళుక్య శిల్పమండితాలైన నవబ్రహ్మల యాలు కూడా ఆ రాజ్యన్యులచే నిర్మింపబడినవే. దీనివల్ల చాళుక్య వంశం వారి జన్మస్థానమైన కారణంగా వారికి గల విశేషాభిమానం వ్యక్తమవుతున్నది.

చాళుక్యులు మొదట తమ మాతృభూమియైన చాళుక్య విషయంలో ఉండి, తర్వాత విష్ణుకుండినుల వద్ద చేరి తమ ధైర్యసాహసాలను ప్రదర్శించి, సైన్యాధికారులై, ఆపై సామంతులుగా స్థిరపడ్డారు. విష్ణుకుండినులు బలహీనపడటంతో సత్యాశ్రయ పులకేశి క్రీ.శ 535లో స్వాతంత్ర్యం ప్రకటించుకొని కర్ణాటకలోని ఐహోల్ నుంచి పరిపాలన సాగిస్తూ, అక్కడికి పది మైళ్ళ దూరంలో గల వాతాపికొండపై కోటను కట్టించి క్రీ.శ 543లో తన రాజధానిని అక్కడికి మార్చాడు. బాదామి నగరానికే పూర్వం వాతాపియని పేరుండేది. బాదామి రాజధాని నుంచి పాలన సాగించడం వల్ల ఆ వంశీయులకు బాదామి చాళుక్యులని ప్రసిద్ధి. వారు తమ రాజభాషయైన సంస్కృతంలోనే గాక తెలుగులో కూడా శాసనాలు ప్రకటించారు.

రెండవ పులకేశి దక్షిణాపథ సామ్రాజ్యం 99 వేల గ్రామాలతో ఒప్పి ఉన్నట్లు ఐహోల్ శాసనం తెలుపుతున్నది. సకలోత్తరాపథేశ్వరుడైన శ్రీహర్షవర్ధనుని నర్మదా తీరంలో ఓడించి, అతని గజ బలాన్ని లాగుకొని, అతని పరమేశ్వర బిరుదాన్ని స్వాయత్తం చేసుకొన్న పరాక్రమశాలి రెండవ పులకేశి. ఇతని ఈ విజయం దక్షిణాపథ చరిత్రలో గొప్ప మలుపు.

కళ్యాణి చాళుక్యులు (క్రీ.శ.976-1189): రాష్ట్ర కూట మూడవకృష్ణుడు రెండవ తైలపుని తద్దవాడికి పాలకునిగా నియమించినాడు. రాష్ట్రకూటులు బలహీనంగా ఉన్నది కనిపెట్టి మాన్యఖేటంపై దండెత్తి విజయాన్ని సాధించి, తైలపుడు దానిని రాజధానిగా చేసుకొని పరిపాలన ప్రారంభించాడు. తర్వాత దక్షిణాపథంపై దండయాత్ర సాగిస్తూ, పరాధీనమైన కొలనుపాకను స్వాధీనం చేసుకొని దానిని తాత్కాలిక రాజధానిగా చేసుకొన్నాడు.

జగదేకమల్ల జయసింహుని కుమారుడు త్రైలోక్యమల్ల సోమేశ్వరుడు రాజధానిని మాన్యఖేటం నుంచి క్రీ.శ. 1042 ప్రాంతంలో కళ్యాణి నగరానికి మార్చాడు. కళ్యాణి రాజధానిగా ఉండటం వల్ల ఈ వంశీయులకు కళ్యాణి చాళుక్యులని పేరు వచ్చింది.

వరంగల్లు జిల్లా ఖాజీపేటలో సత్యాశ్రయ భీమరసు (క్రీ.శ. 872) శాసనం దొరుకుతున్నది. ఇతడే చాళుక్య వంశాన్ని తెలిపే రూగి శాసనంలో అనుమకొండేయ భీముడుగా పేర్కొనబడినాడు. ఇతడు అనుమకొండకు చెందినవాడని, రాష్ట్ర కూట చక్రవర్తియైన మొదటి అమోఘవర్షుని సామంతుడిగా ఉండి, వరంగల్లు ప్రాంతాన్ని పాలించే వాడని దీనివల్ల ధ్రువపడుతున్నది. ఈ అనుమకొండేయ భీముడే కళ్యాణి చాళుక్యులకు మూలపురుషుడు. ఇతని పుత్రుడు అయ్యన. అయ్యన కుమారుడు 4వ విక్రమాదిత్యుడు. ఇతడే రెండవ తైలపుని తండ్రి. క్రీ.శ 1015 నాటి గూరి (బీజాపూర్ జిల్లా) శాసనం, ఖాజీపేట శాసనం ఆధారంగా కళ్యాణి చాళుక్యుల పూర్వులు తెలంగాణవారే అని తెలుస్తున్నది.

> వరంగల్లు జిల్లా ఖాజీపేటలో సత్యాశ్రయ భీమరసు (క్రీ.శ. 872) శాసనం దొరుకుతున్నది. ఇతడే చాళుక్య వంశాన్ని తెలిపే రూగి శాసనంలో అనుమకొండేయ భీముడుగా పేర్కొనబడినాడు. ఇతడు అనుమకొండకు చెందినవాడని, రాష్ట్ర కూట చక్రవర్తియైన మొదటి అమోఘవర్షుని సామంతుడిగా ఉండి, వరంగల్లు ప్రాంతాన్ని పాలించే వాడని దీనివల్ల ధ్రువపడుతున్నది. ఈ అనుమకొండేయ భీముడే కళ్యాణి చాళుక్యులకు మూలపురుషుడు. ఇతని పుత్రుడు అయ్యన. అయ్యన కుమారుడు 4వ విక్రమాదిత్యుడు. ఇతడే రెండవ తైలపుని తండ్రి. క్రీ.శ 1015 నాటి గూరి (బీజాపూర్ జిల్లా) శాసనం, ఖాజీపేట శాసనం ఆధారంగా కళ్యాణి చాళుక్యుల పూర్వులు తెలంగాణవారే అని తెలుస్తున్నది.

లసి వచ్చింది. ఆపై బలహీన పడ్డ రాష్ట్రకూటులను తొలిగించి రెండవ తైలపుడు (ఆహవమల్లుడు) కళ్యా ణి చాళుక్య సామ్రాజ్యానికి శ్రీ కారం చుట్టినాడు.

స్వతంత్రించిన కుమారతైలపుడు: కల్వకుర్తి సమీపంలోని రాచూరులో గల క్రీ.శ. 1136 నాటి శాస నం వల్ల కందూరునాడుకు చాళుక్య రాజ ప్రతినిధిగా ఉన్న కుమార తైలపుడు, తండ్రియైన త్రిభువన మల్ల చక్రవర్తి మరణానంతరం అన్నయైన భూలోకమల్ల సోమేశ్వరుడు చాళుక్య సింహాసనం అధిష్ఠించగా, అతనిని ధిక్కరించి గంగాపురంలో శ్రీమతైలపదేవుడుగా పట్టాభిషిక్తుడైనట్లు తెలుస్తుంది. ఆ శాసనంలో 'కుమార తైలపుడు'గా గాక చాళుక్య చక్రవర్తులకు గల ప్రశస్తియుతుడై 'సమస్త భువనాశ్రయ శ్రీపృథ్వీ వల్లభ, మహారాజాధి రాజ పరమేశ్వర, పరమ భట్టారక, సత్యాశ్రయకులతిలక, చాళుక్యాభరణ శ్రీరామత్తైలపదేవుడు'గా ప్రశంసింప బడినాడు. ఇందు గంగాపురం రాజధానిగా పేర్కొనబడినది. ఈ శాసనపు సమకాల శాసనాలలో భూలోకమల్ల వర్ష్లు పేర్కొనబడుతుండగా, తైలపుడు దీనిని అంగీకరించక, తండ్రియైన త్ర

ఉత్తర భారతంలో భూప్రకంపనలు

రుద్రప్రయాగ్‌లో భూకంప కేంద్రం.. రిక్టర్ స్కేల్‌పై 5.5 తీవ్రత నమోదు

న్యూఢిల్లీ: ఉత్తరాఖండ్‌లోని రుద్ర ప్రయాగ్, దేశ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్)తోపాటు ఉత్తర భారతంలో పలు చోట్ల బుధవారం భూమి కంపించింది. ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్ జిల్లాలో భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 5.5గా నమోదైంది. బుధవారం రాత్రి 8.49 గంటలకు భూమి కంపించిందని జాతీయ భూకంప పరిశోధనా కేంద్రం తెలిపింది. భూకంప కేంద్రం రుద్రప్రయాగ్ జిల్లాలో 30 కిలోమీటర్ల లోతున కేంద్రీకృతమై ఉన్నదని, ఎటువంటి ఆస్తి, ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. భూమి కంపించడంతో డెహ్రాడూన్‌లో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. హిమాలయ పర్వత శ్రేణుల పరిధిలో ఉన్న ఉత్తరాఖండ్‌లోని కొంత భాగంలో భూకంపాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.



ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్‌లో భూ ప్రకంపనల కారణంగా ఇండ్లలోంచి బయటకు వచ్చిన జనం

అన్యాయాలపై గళమెత్తిన మహిళలే 'పర్సన్ ఆఫ్ ది ఇయర్': టైమ్ మ్యాగజైన్



న్యూయార్క్: విభిన్న రంగాల్లో లైంగిక వేధింపులు, దాడులను ఎదుర్కొని, ఆ విషయాన్ని ధైర్యంగా వెల్లడించిన మహిళలే ఈ యేటీ 'పర్సన్ ఆఫ్ ది ఇయర్' అని టైమ్ మ్యాగజైన్ బుధవారం పేర్కొంది. అమెరికాతోపాటు ప్రపంచంలోని వివిధ దేశాల్లో లైంగిక వేధింపులను ఎదుర్కొన్న మహిళలు తమకు జరిగిన అన్యాయాలపై ఈ ఏడాది పెద్ద ఎత్తున ఉద్యమించారు. హాలీవుడ్ సినీ నిర్మాత హార్వే విన్‌స్టైన్‌పై లైంగికదాడి ఆరోపణలతో మొదలైన ఈ ఉద్యమం.. వివిధ దేశాలకూ విస్తరించింది. # 'mee too' (నేను కూడా) పేరిట తమపై జరిగిన అన్యాయాలపై మహిళలు గళమెత్తారు. వారందరినీ నిశ్శబ్దాన్ని ఛేదించినవారిగా గుర్తిస్తూ టైమ్ మ్యాగజైన్ 'పర్సన్ ఆఫ్ ది ఇయర్'గా ప్రకటించింది. ర్యాంకింగ్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రన్నరప్‌గా నిలిచారని, ఆ తర్వాతి స్థానంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఉన్నట్టు పేర్కొన్నది.

అంబేద్కర్‌కు ఘన నివాళి



న్యూఢిల్లీ: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 62వ వర్ధంతి సందర్భంగా బుధవారం పార్లమెంట్ హౌస్ ఆవరణలోని బాబాసాహెబ్ చిత్రపటానికి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఘనంగా నివాళులర్పించారు. దళితుల ఉన్నతికి అంబేద్కర్ ఎంతగానో కృషిచేశారని పలువురు నేతలు కొనియాడారు. కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ, వివిధ పార్టీల నేతలు కూడా పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళి అర్పించారు. కాగా, బీఆర్ అంబేద్కర్ పేరిట ఢిల్లీలో నెలకొల్పిన అంతర్జాతీయ కేంద్రాన్ని ప్రధాని మోదీ గురువారం ప్రారంభిస్తారు.



తన నామినేషన్ తిరస్కృతిపై చెన్నైలో మీడియాతో మాట్లాడుతున్న విశాల్

ఆర్కేనగర్‌లో ప్రజాస్వామ్యం అపహాస్యం

- న్యాయ పోరాటం చేస్తా: నటుడు విశాల్
- నామినేషన్ తిరస్కరణపై రాష్ట్రపతి, ప్రధానికి ట్వీట్లు
- నిబంధనలు పాటించనందు వల్లే తిరస్కృతి: రిటర్నింగ్ అధికారి

చెన్నై, డిసెంబర్6: తమిళనాడులోని ఆర్కేనగర్ ఉపఎన్నికల ప్రక్రియలో తన నామినేషన్ పత్రాలను తిరస్కరించడం ప్రజాస్వామ్యాన్ని పరిహసించడమేనని సినీనటుడు విశాల్‌కృష్ణ వ్యాఖ్యానించారు. దీనిపై న్యాయపోరాటం చేస్తానని ప్రకటించారు. ఈ అంశంపై రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని నరేంద్ర మోదీకి ట్వీట్లు చేశారు. 'నేను విశాల్‌ను. ఆర్కే నగర్ ఎన్నికల ప్రక్రియలో ఏం జరిగిందో మీకు తెలిసే ఉంటుందని భావిస్తున్నా. నా నామినేషన్‌ను తొలుత ఆమోదించారు.. ఆ తర్వాత తిరస్కరించారు. ఇది పూర్తిగా అన్యాయం. న్యాయం జరుగుతుందనే ఆశతో నేను ఈ విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను' అని విశాల్ ట్వీట్ చేశారు. 5 డిసెంబర్ 2016న అమ్మ (జయలలిత) చనిపోయింది.. 5 డిసెంబర్ 2017న ప్రజాస్వామ్యం చచ్చిపోయిందని ఆయన ట్విట్టర్‌లో పేర్కొన్నారు. విశాల్ నామినేషన్‌పై మంగళవారం అర్ధరాత్రి వరకు గందరగోళం కొనసాగుతూ వచ్చింది. రిటర్నింగ్ అధికారి వేలుస్వామి తొలుత నామినేషన్ తిరస్కరిస్తున్నట్లు ప్రకటించగానే విశాల్ ధర్నా చేశారు. దీంతో నామినేషన్‌ను ఆమోదిస్తున్నట్లు వార్తలు వెలువడ్డాయి. కానీ దాదాపు అర్ధరాత్రి సమయంలో అధికారికంగా విశాల్ నామినేషన్‌ను తిరస్కరించినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. విశాల్ నామినేషన్ పత్రాలపై ప్రతిపాదకులుగా 10మంది సంతకాలు చేయాల్సి ఉండగా 8మంది మాత్రమే సంతకం చేశారని, నామినేషన్ల పరిశీలన సమయంలో తమ ముందు హాజరైన సుమతి, దీపన్ ఇద్దరూ సదరు సంతకాలు తమవి కావని పేర్కొన్నారని రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. అయితే అన్నాడీఎంకే ఒత్తిడికి తలొగ్గి సుమతి అనే వ్యక్తి తన ప్రతిపాదనను ఉపసంహరించుకున్నట్లు ప్రకటించారని విశాల్ ఆడియో టేప్ విడుదల చేశారు. విశాల్ నామినేషన్‌తోపాటు జయలలిత మేనకోడలు దీపా జయకుమార్ నామినేషన్ పత్రాలనూ తిరస్కరిస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఇదంతా రాజకీయ కక్ష సాధింపేనని దీపా జయకుమార్ ఆరోపించారు. ఆర్కేనగర్ స్థానం నుంచి అధికార అన్నాడీఎంకే అభ్యర్థిగా ఈ మధుసూదనన్ పోటీ చేస్తున్నారు. డీఎంకే తరపున మరుదు గణేష్, అన్నాడీఎంకే తిరుగుబాటు నేత టీటీవీ దినకరన్ కూడా పోటీలో ఉన్నారు.

సైన్యాన్ని రాజకీయాలను కలుపొద్దు

సైన్యాధిపతి జనరల్ బిపిన్ రావత్

న్యూఢిల్లీ: సాయుధ దళాలకు రాజకీయాలను దూరంగా ఉంచాలని సైన్యాధిపతి జనరల్ బిపిన్ రావత్ అభిప్రాయపడ్డారు. ఢిల్లీలో బుధవారం యునైటెడ్ సర్వీస్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించిన జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మహిళలను, రాజకీయాలను సైనిక దళాలతో ముడిపెట్టి చర్చించరాదన్న నియమాన్ని వెనుకటి రోజుల్లో పాటించేవారని, కాలక్రమంలో ఆ నిబద్ధత తగ్గిపోతున్నదని తెలిపారు. 'ఇటీవల సైన్యానికి రాజకీయాలను అంటగట్టే ప్రయత్నం జరుగుతున్నది. ఏ విధంగానైనా సరే సైన్యానికి రాజకీయాలను దూరంగా ఉంచాలి. అలా వేరుగా వేరుగా ఉన్నప్పుడే మన రక్షణ దళాలు దేశానికి బాగా సేవలందించగలుగుతాయి' అని చెప్పారు.

పాత అస్త్రానికి బీజేపీ పదును

గుజరాత్ ఎన్నికల్లో 'అయోధ్య'ను తెరపైకి తెచ్చిన కమలం పార్టీ ■ కులాన్ని మతం కార్డుతో కొట్టేందుకు యత్నం

అహ్మదాబాద్, డిసెంబర్ 6:

చేతి దాకా వచ్చిన ముద్ద నోటికి అందకుండా పోయినట్టు తయారైంది కాంగ్రెస్ పరిస్థితి. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆశావాహ దృక్పథంతో.. ఉద్ధృతంగా సాగుతున్న ఆ పార్టీ ప్రచారానికి అయోధ్య రాముని రూపంలో పెద్ద సవాల్ ఎదురైంది. అయోధ్య విషయంలో సున్నీ వక్ఫ్‌బోర్డు తరపున సుప్రీంకోర్టు ఎదుట హాజరైన కాంగ్రెస్ సీనియర్ నేత కపిల్ సిబల్.. కేసును 2019 సాధారణ ఎన్నికలయ్యే వరకు వాయిదా వేయాలని కోరారు. ఇదే ఇప్పుడు బీజేపీకి అందివచ్చిన అస్త్రంగా దొరికింది. తద్వారా బాబ్రీ విధ్వంసం జరిగి 25 ఏండ్ల తర్వాత.. 'అయోధ్య' మరోసారి ఎన్నికల అంశంగా మారింది. కేసును వాయిదా వేయాలని సిబల్ కోరిన కొద్ది నిమిషాల్లోనే బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా.. కాంగ్రెస్, రాహుల్‌గాంధీపై దాడి మొదలుపెట్టారు. 'మీరు గుజరాత్‌లోని అన్ని దేవాలయాలను సందర్శిస్తున్నారు. అయోధ్య అంశంపై కూడా మీ అభిప్రాయాన్ని స్పష్టం చేయండి' అని అమిత్‌షా కోరారు. దీనికి సంబంధించి సామాజిక మాధ్యమాల్లో కాషాయ దళాలు అప్పుడే ఉద్ధృత ప్రచారం ప్రారంభించాయి. మొదటిదశ పోలింగ్‌కు కేవలం మూడురోజులు మిగిలిన నేపథ్యంలో 'అయోధ్య' ముఖ్యమైన ఎన్నికల అంశంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి.



బీజేపీకి ఇబ్బందిగా రాహుల్ ఆలయ సందర్శనలు..

22 ఏండ్లపాటు గుజరాత్‌లో అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్.. రాహుల్‌గాంధీ నేతృత్వంలో బీజేపీ హిందూత్వ ఏకస్వామ్యంపై పదునైన దాడి మొదలుపెట్టింది. ఇదేక్రమంలో ఎన్నికల ప్రచారం సందర్భంగా రాహుల్‌గాంధీ 15 రోజుల్లో 23 ఆలయాలను సందర్శించారు. ఇది బీజేపీకి ఇబ్బందికర పరిస్థితులను సృష్టించింది. ఢిల్లీలో తన ఇంటికి దగ్గరలో ఉన్న అక్షరధామ్‌ను ఎన్నడూ సందర్శించని రాహుల్.. గుజరాత్‌లో ఆలయాలను సందర్శించడం కేవలం రాజకీయాల కోసమేనని బీజేపీ విమర్శించింది.

కులపోరుకు 'హిందూ ఏకీకరణ'తో చెక్

గుజరాత్‌లో ఎన్నడూలేని విధంగా ఈసారి బీజేపీకి వ్యతిరేకత ఎదురవుతున్నది. దీనికితోడు కులనాయకులు హార్దిక్‌పటేల్ (పటేల్ సామాజికవర్గం), అల్పేశ్ ఠాకూర్ (ఓబీసీ), జిగ్నేశ్ మేవానీ (దళిత) కాషాయ పార్టీకి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏండ్ల తరబడి కొనసాగుతున్న తన హిందుత్వ ఓట్లను కాపాడుకునేందుకు బీజేపీ శతవిధాలా ప్రయత్నిస్తున్నది. అయోధ్య అంశాన్ని తెరపైకి తేవడంద్వారా కులాల పోరుకు అడ్డుకట్ట వేయాలని భావిస్తున్నది. 2002లో నరేంద్రమోదీ విజయానికి ఇదే కారణం కావడం గమనార్హం. ఇదే ఫార్ములాను బీజేపీ ఇతర రాష్ట్రాల్లో కూడా విజయవంతంగా ప్రయోగించింది. బీజేపీ వ్యూహంలో భాగంగానే ప్రధాని మోదీ.. తీవ్ర హిందూ వ్యతిరేకి అయిన మొఘల్ రాజు ఔరంగజేబుతో రాహుల్‌గాంధీని పోల్చారని విశ్లేషకులు పేర్కొంటున్నారు. కాగా ఎన్నికల్లో ఓడిపోతామనే బీజేపీ అయోధ్య అంశాన్ని లేవనెత్తుతున్నదని కాంగ్రెస్ ఆరోపిస్తున్నది.

ఎన్నికల చిత్రంలో లేని ముస్లింలు

వడోదర: 2002 గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు.. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలకు ఎక్కడా పొంతన లేకుండా పోయింది. అప్పుడు ముస్లింలకు వ్యతిరేకంగా జరిగిన అల్లర్లు ప్రధాన ఎన్నికల అంశంగా కాగా ప్రస్తుతం వారి ఊసే లేకుండా పోయింది. ప్రధాన పార్టీలు వారి మాట ఎత్తడం లేదు. లౌకికవాద పార్టీగా ముద్రపడిన కాంగ్రెస్ కూడా తన తీరును మార్చుకున్నది. రాహుల్‌గాంధీ హిందూ ఆలయాల సందర్శనే ఇందుకు తార్కాణం. 2002 తర్వాత ముస్లింలు పూర్తిగా అంతర్లీనంగా ఉంటూ విద్య, వ్యాపారాలపైనే దృష్టిపెడుతున్నారు.



మందిరాన్ని ఎన్నికలతో ముడిపెడతారా?

కాంగ్రెస్ నేత కపిల్ సిబల్‌పై విరుచుకుపడిన మోదీ ■ నేటితో ముగియనున్న గుజరాత్ తొలిదశ ఎన్నికల ప్రచారం

ధంధుకా (గుజరాత్), డిసెంబర్ 6: గుజరాత్ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ తన ప్రసంగాల్లో వేడిని, విమర్శల్లో వాడిని పెంచుతున్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. బాబ్రీమసీదు కేసులో సున్నీ వక్ఫ్ బోర్డ్ తరపున న్యాయవాది, కాంగ్రెస్ నేత కపిల్ సిబల్ సుప్రీంకోర్టులో చేసిన వాదనలను తన ప్రచారాంశాలుగా మార్చారు మోదీ. ఓటర్లను ప్రభావితం చేసే అవకాశమున్నందున 2019 లోక్‌సభ ఎన్నికల తర్వాతే అయోధ్య అంశంపై విచారణ చేపట్టాలని సిబల్ న్యాయస్థానాన్ని కోరడాన్ని మోదీ ప్రస్తావిస్తూ.. ఎన్నికలతో రామమందిరం అంశాన్ని ముడిపెట్టడం ఏమిటని కాంగ్రెస్‌ను నిలదీశారు. గుజరాత్‌లో డిసెంబర్ 9న తొలిదశ ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ప్రచారపర్వం గురువారం సాయంత్రంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో ధంధుకాలో బుధవారం జరిగిన ఎన్నికల సభలో మోదీ మాట్లాడుతూ.. 'నిన్న సుప్రీంకోర్టులో కాంగ్రెస్ ఎంపీ కపిల్ సిబల్ బాబ్రీమసీదుపై వాదనలు వినిపించారు. కేసును 2019కి వాయిదా వేయమని ఆయన చెప్పడం సరైనదేనా? రామమందిరాన్ని ఎన్నికలకు ఎందుకు ముడిపెడుతున్నారు? ఆ ఆలోచన సక్రమమేనా?' అని మోదీ ప్రశ్నించారు. 'ఆయన సున్నీ వక్ఫ్ బోర్డ్ తరపున వాదనలు చేశామంటున్నారు. కానీ వక్ఫ్‌బోర్డ్ ఎక్కడైనా ఎన్నికల్లో పోటీ చేస్తుందా? అలాంటప్పుడు ఎన్నికల గురించిన ఆయన ఆందోళన అంతా కాంగ్రెస్ కోసమే అయ్యుండాలి' అని మోదీ అన్నారు. రామమందిరం విషయంలో రాహుల్‌గాంధీ తన వైఖరిని స్పష్టంచేయాలని బీజేపీ చీఫ్ అమిత్‌షా డిమాండ్ చేశారు. కాగా, బాబ్రీ కేసు విచారణను ఎన్నికల వరకు వాయిదా వేయాలన్న అభిప్రాయమేదీ తమకు లేదని సున్నీ వక్ఫ్‌బోర్డ్ ప్రకటించింది.



ధంధుకాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో కార్యకర్తలు బహూకరించిన ఖడ్గాన్ని చూపుతున్న ప్రధాని మోదీ

మోదీ స్పందన ఎప్పుడూ చేదే : కాంగ్రెస్

గుజరాతీ ఆహారంలోనూ తియ్యదనం ఉంటుంది కానీ, మోదీ స్పందన మాత్రం ఎప్పుడూ చేదుగానే ఉంటుందని కాంగ్రెస్ సీనియర్ నేత ఆనంద్‌శర్మ తెలిపారు. పదే పదే గాంధీ ప్రస్తావన తీసుకువచ్చే మోదీ, సత్యనిష్ఠను మాటల్లోనైనా చూపించరని ఆయన విమర్శించారు.

'విద్యార్థినులకు ఉచితంగా శానిటరీ ప్యాడ్లు'

గుజరాత్‌లో కాంగ్రెస్ గెలిస్తే విద్యార్థినులకు ఉచితంగా శానిటరీ ప్యాడ్లు అందజేస్తామని అఖిలభారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుష్మితాదేవ్ ప్రకటించారు. శానిటరీ నాప్కిన్లపై నరేంద్రమోదీ ప్రభుత్వం 12శాతం జీఎస్టీని విధించడాన్ని ఆమె తీవ్రంగా తప్పుపట్టారు.

మోదీ లాంటి వ్యక్తిని కాను.. నేను మనిషిని: రాహుల్

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: తాను మనిషినని, పొరపాట్లు చేస్తానని, మోదీ లాంటి వ్యక్తిని కాదని త్వరలో కాంగ్రెస్ అధ్యక్షుడు కానున్న రాహుల్‌గాంధీ బీజేపీపై, ప్రధాన మంత్రిపై పంచ్‌లు విసిరారు. గుజరాత్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో మోదీ పాలనను విమర్శిస్తూ రాహుల్ కొన్ని రోజులుగా రోజుకొక ప్రశ్నవేస్తున్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా మోదీ హయాంలో నిత్యావసర సరుకుల ధరలు ఎంత శాతం పెరిగాయో తెలుపుతూ మంగళవారం ఒక ట్వీట్ చేశారు. అయితే అందులో కొన్ని అంకెల్లో పొరపాట్లు దొర్లాయి. ఈ విషయాన్ని బీజేపీ నాయకులు ఎత్తిచూపారు. ఇందుకు సమాధానంగా రాహుల్ బుధవారం మరో ట్వీట్ చేస్తూ వారికి థ్యాంక్స్ చెప్పారు. 'బీజేపీ మిత్రులారా.. నేను మనిషిని.. నరేంద్రభాయ్ లాంటి వ్యక్తిని కాను. మనం తప్పులు చేస్తాం. అదే జీవితాన్ని ఆసక్తికరంగా మారుస్తుంది. నా తప్పులేమైనా ఉంటే తెలియజేయండి. అది నా ఎదుగుదలకు తోడ్పడుతుంది' అని సమాధానం ఇచ్చారు.



రాహుల్‌ను నాయకుడిగా మార్చిన గుజరాత్ ఎన్నికలు : శివసేన

ముంబై: గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం రాహుల్‌గాంధీని నాయకుడిగా మార్చిందని బీజేపీ మిత్రపక్షమైన శివసేన బుధవారం పేర్కొన్నది. కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దేవాలయాలను సందర్శించడం హిందుత్వ విజయంగా భావించాలని, దీనిని బీజేపీ స్వాగతించాలని వ్యాఖ్యానించింది. 'గుజరాత్ ఎన్నికల్లో గెలువాలనే లక్ష్యంతో ప్రధాని నరేంద్రమోదీ విస్తృత ప్రచారం చేపట్టారు. ప్రధానికి దీటుగా రాహుల్‌గాంధీ కూడా ప్రచారం చేస్తున్నారు. ఇది ఆయనను నాయకుడిగా తీర్చిదిద్దింది' అని తన సామ్నా పత్రిక సంపాదకీయంలో శివసేన పేర్కొన్నది. రాహుల్‌గాంధీని 'ఔరంగజేబు'తో ప్రధాని మోదీ పోల్చడం ద్వారా తన సమర్థుడైన ప్రత్యర్థిగా అంగీకరించినట్టు అనిపిస్తున్నదని తెలిపింది.

ఇజ్రాయెల్ రాజధానిగా జెరూసలెం

- గుర్తించిన అమెరికా ప్రభుత్వం
- టెల్‌అవీవ్ నుంచి ఎంబసీ తరలింపు
- ఈ మేరకు ట్రంప్ ప్రకటన
- పాలస్తీనా, ముస్లిం దేశాల తీవ్ర వ్యతిరేకత
- మధ్యప్రాచ్యంలో మంటలే: రష్యా, ఈయూ

వాషింగ్టన్, డిసెంబర్ 6: అమెరికా చరిత్రలోనే అత్యంత వివాదాస్పద అధ్యక్షుడిగా పేరొందిన డొనాల్డ్‌ట్రంప్ మరో అత్యంత వివాదాస్పద నిర్ణయం తీసుకున్నారు. పాలస్తీనా-ఇజ్రాయెల్ మధ్య దశాబ్దాలుగా నెలకొన్న చిచ్చును మరింత రెచ్చగొట్టేలా.. జెరూసలెంను ఇజ్రాయెల్ రాజధానిగా గుర్తిస్తూ బుధవారం ప్రకటన వెలువరించారు. జెరూసలెంను ఇజ్రాయెల్ రాజధానిగా గుర్తించడమనేది దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అంశమని ట్రంప్ వ్యాఖ్యానించారు. జెరూసలెంను పాలస్తీనాతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు, ఇజ్రాయెల్‌లోని యూదులు, వివిధ దేశాల్లోని క్రైస్తవులు అత్యంత పవిత్ర ప్రదేశంగా భావిస్తుంటారు. ఈ విధంగా మూడు మతస్థులకు సంబంధించిన ఈ ప్రాంతాన్ని ఇప్పుడు ఏకపక్షంగా ఇజ్రాయెల్ రాజధానిగా గుర్తించటం అంటే.. మధ్యప్రాచ్యంలో మరో తేనె తుట్టను కదుపటమేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జెరూసలెంను ఇజ్రాయెల్ రాజధానిగా గుర్తించటమేగాక, ఇప్పటికే ఆ దేశ రాజధానిగా ఉన్న టెల్‌అవీవ్‌లోని తమ రాయబార కార్యాలయాన్ని జెరూసలెంకు తరలించటానికి కూడా ట్రంప్ ఆదేశాలు జారీ చేశారని వైట్‌హౌస్ తెలిపింది. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో చెప్పిన మేరకే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా పేర్కొంది. అమెరికా నిర్ణయంపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ నేరుగా స్పందించేందుకు నిరాకరించారు. అయితే, ఇజ్రాయెల్ ప్రభుత్వం మాత్రం ట్రంప్ నిర్ణయాన్ని స్వాగతించినట్లుగా వార్తలు వెలువడ్డాయి.



శాంతి ప్రక్రియకు తెర దించడమే: పాలస్తీనా

ట్రంప్ నిర్ణయంతో మధ్య ప్రాచ్యంలో శాంతి ప్రక్రియకు తెరదించినట్లవుతుందని పాలస్తీనా స్పష్టం చేసింది. పాలస్తీనా సంస్థలు మూడు రోజుల నిరసన ప్రదర్శనలకు పిలుపునిచ్చాయి. ట్రంప్ ఆలోచన ప్రమాదకరమని, ముస్లింల మనోభావాలను రెచ్చగొట్టినట్లవుతుందని సౌదీ రాజు సల్మాన్ హెచ్చరించారు. ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫతాహ్ సిసీ స్పందిస్తూ సమస్య మరింత సంక్లిష్టమవుతుందన్నారు. ట్రంప్ ప్రణాళిక చాలా ప్రమాదకరమని, పూర్తిగా రెచ్చగొట్టే పొరపాటు నిర్ణయమని ఇరాన్ అధ్యక్షుడు రౌసానీ అన్నారు. దీనిపై ఈ నెల 13న ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కో ఆపరేషన్ ప్రత్యేక సదస్సు నిర్వహించాలని ఇరాన్, టర్కీ నిర్ణయించాయి. పోప్ ఫ్రాన్సిస్ స్పందిస్తూ ఐరాస తీర్మానాలకు అనుగుణంగా వ్యవహరించాలన్నారు. ట్రంప్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు పాకిస్థాన్ ప్రధాని కార్యాలయం తెలిపింది.

మధ్యప్రాచ్యంలో ఇక మంటలే

రష్యా అధికార ప్రతినిధి స్పందిస్తూ.. మధ్యప్రాచ్యంలో పరిస్థితి మరింత దిగజారుతుందన్నారు. ఇటువంటి చర్యలు తీసుకోవద్దని ట్రంప్‌నకు ఈయూ విదేశీ వ్యవహారాల విభాగం అధిపతి ఫెడెరికా మోగేరిని సూచించారు. బ్రిటన్ విదేశాంగ శాఖ మంత్రి బోరిస్ జాన్సన్ మాట్లాడుతూ ట్రంప్ నిర్ణయం ఆందోళనకరమన్నారు.

'ట్రిపుల్ తలాక్' బిల్లుకు యూపీ ఆమోదం

ముసాయిదా బిల్లును ఆమోదించిన తొలి రాష్ట్రంగా రికార్డు

న్యూఢిల్లీ: ట్రిపుల్ తలాక్‌పై కేంద్రం రూపొందించిన ముసాయిదా బిల్లుకు ఆమోదం తెలిపిన తొలి రాష్ట్రంగా ఉత్తరప్రదేశ్ నిలిచింది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలో మంగళవారం రాత్రి భేటీ అయిన రాష్ట్ర మంత్రివర్గం కేంద్రం తెచ్చిన బిల్లుకు ఆమోదం తెలిపింది. ఈ డ్రాఫ్ట్ బిల్లు ప్రకారం మూడుసార్లు తలాక్ (తలాక్-ఏ-బిద్దత్) చెప్పి భార్యకు విడాకులిచ్చే వ్యక్తులకు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తారు. మూడేండ్ల జైలు శిక్షతోపాటు జరిమానా కూడా విధించవచ్చు. ట్రిపుల్ తలాక్ రాజ్యాంగ విరుద్ధమని ఆగస్టు 22న సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పునిచ్చింది. ట్రిపుల్ తలాక్‌ను నిషేధిస్తూ కేంద్రం చట్టం తీసుకురావాలని సూచించింది. ఆ మేరకు 'ముస్లిం మహిళల వివాహ హక్కుల పరిరక్షణ బిల్లు' పేరిట ముసాయిదా బిల్లును రూపొందించిన కేంద్రం... దీనిపై డిసెంబర్ 10వ తేదీలోగా తమ అభిప్రాయాలను తెలుపాల్సిందిగా ఆయా రాష్ట్రాలకు సూచించింది. వచ్చే శీతాకాల సమావేశాల్లో ఈ ముసాయిదా బిల్లు పార్లమెంటు ముందుకు రానున్నది.

గుజరాత్‌కు తప్పిన 'ఓఖీ' ముప్పు

అరేబియా సముద్రం మీదుగా తీరం దాటిన అల్పపీడనం

అహ్మదాబాద్, డిసెంబర్ 6: గుజరాతీ ప్రజలు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. 'ఓఖీ' తుఫాను అరేబియా సముద్రం మీదుగా తీరాన్ని దాటడంతో అందరికి ఉపశమనం లభించింది. మంగళవారం గుజరాత్‌లోని సూరత్ నుంచి మహారాష్ట్ర రాజధాని ముంబై మీదుగా తుఫాను తీరం దాటుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. కానీ మంగళవారం అర్ధరాత్రి 11.30 గంటలకు 'ఓఖీ' తుఫాను.. వాయుగుండంగా మారి మరింత బలహీన పడి అల్పపీడనంగా మారిందని బుధవారం ఉదయం వాతావరణ కేంద్రం డైరెక్టర్ జయంత సర్కార్ తెలిపారు. 'సూరత్‌ను తుఫాను తాకలేదు. సముద్రం మీదుగా తీరం దాటింది. దీంతో గుజరాత్‌లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురువనున్నాయి' అని పేర్కొన్నారు. వచ్చే 12 గంటల పాటు దక్షిణ గుజరాత్, ఉత్తర మహారాష్ట్ర కోస్తా వెంబడి సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని తెలిపారు. మత్స్యకారులు వచ్చే 12 గంటల వరకు సముద్రంలో చేపల వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు.

భారీ ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి...

మావోయిస్టుల కోసం కల్లెడ్ అడవుల్లో గాలింపు చర్యలు ప్రారంభించారు. చత్తీస్‌గఢ్ సరిహద్దు వద్ద ఇరుపక్షాల నుంచి కాల్పులు ప్రారంభమయ్యాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందగా.. ఇద్దరు గాయపడ్డారని, ఇతర మావోయిస్టులు పారిపోయారని అధికారులు తెలిపారు. ఘటనాస్థలం నుంచి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని, రెండు ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, రెండు 303 రైఫిళ్లు, రెండు 12 బోర్ గన్‌లు, ఒక నాటు తుపాకీని సీజ్ చేశామన్నారు. అటవీ ప్రాంతం నుంచి పోలీసులను, నక్సల్స్ మృతదేహాలను తీసుకురావడానికి ఒక హెలికాప్టర్‌ను పంపినట్టు స్పెషల్ ఐజీ (యాంటీ నక్సల్ ఆపరేషన్స్) శరద్ షెలార్ తెలిపారు. మృతదేహాలను పోస్ట్‌మార్టంకు పంపుతామని, మృతులను గుర్తించాల్సి ఉందని ఆయన చెప్పారు. ఈ నెల 2 నుంచి 8వ తేదీవరకు పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) వారోత్సవాలను నిర్వహిస్తున్నట్టు మావోయిస్టులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో వారి కార్యకలాపాలు జిల్లాలో ఎక్కువయ్యాయి. గత నెలరోజుల్లో ఐదుగురు పౌరులు, ఇద్దరు పోలీసులను మావోయిస్టులు హత్య చేశారు. మరో ఐదుగురిని గాయపరిచారు. దీంతో శరద్ షెలార్‌తోపాటు అదనపు డీజీ (స్పెషల్ ఆపరేషన్స్) డీ కనకరత్నం, గడ్చిరోలి రేంజ్ డీఐజీ అంకుశ్ షిండేతోపాటు పలువురు సీనియర్ అధికారులు గడ్చిరోలిలో మకాంవేసి పరిస్థితులను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు. మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు. ఆపరేషన్‌పై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌ను కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. ఇదిలాఉండగా ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మేడిగడ్డ ప్రాజెక్టుకు కేవలం 20 కి.మీ.ల దూరంలోనే ఉండటం, ఎన్‌క



నిందితులు రాజేందర్ రూడే, మాధవ్

వెండి అక్రమ రవాణాకు యత్నం

40 కిలోలు స్వాధీనం.. ఇద్దరి అరెస్ట్

కాచిగూడ: ఎలాంటి పత్రాలు లేకుండా 40 కిలోల వెండిని అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరిని బుధవారం రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ విజయ్‌లాల్ తెలిపిన వివరాల మేరకు.. మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన రాజేందర్ రూడే (50), మాధవ్ (30) వృత్తిరిత్యా ఆభరణాలు తయారుచేస్తుంటారు. వీరు బుధవారం సికింద్రాబాద్ మార్కెట్లో ఎటువంటి ధ్రువ పత్రాలు చూపెట్టకుండా 40 కిలోల బరువున్న 20 వెండి కడ్డీలను కొనుగోలు చేశారు. వీటిని అక్రమంగా నాందేడ్‌కు తరలించాలని నిర్ణయించారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు వెళ్తే రైల్వే పోలీసులు తనిఖీలు చేసి పట్టుకుంటారనే భయంతో.. ఎవరికీ అనుమానం రాకుండా సీతాఫల్ మండీ రైల్వేస్టేషన్‌లో రైలు ఎక్కి నాందేడ్‌కు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు సీతాఫల్‌మండీ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. వారి వ్యవహారశైలిపై ఆర్‌పీఎఫ్ పోలీసులకు అనుమానం వచ్చి తనిఖీలు నిర్వహించారు. 20 వెండి కడ్డీలను స్వాధీనం చేసుకోవడంతోపాటు రాజేందర్ రూడే, మాధవ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు నిందితులను కాచిగూడ రైల్వే పోలీసులకు అప్పగించారు.



హైదరాబాద్ మెట్రోరైలు పిల్లర్ విరిగిందంటూ సోషల్ మీడియాలో షేర్ అవుతున్న పాకిస్తాన్ పెషావర్‌లోనిదిగా భావిస్తున్న పిల్లర్

అది పాకిస్తాన్‌లోని పిల్లర్!

- హైదరాబాద్‌లోనిదని ప్రచారం చేయడం సరికాదు
- మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: హైదరాబాద్‌లోని ఐఎస్‌బీ- గచ్చిబౌలి మార్గంలోని మెట్రోరైలు పిల్లర్లలో పగులు ఏర్పడ్డాయంటూ కొన్ని రోజులుగా సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారంలో వాస్తవంలేదని, అసలు ఆ మార్గంలో మెట్రోరైలు లేదని, పిల్లర్లను వేయలేదన్న విషయాన్ని గుర్తించాలని మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో స్పష్టంచేశారు. సోషల్ మీడియాలో ప్రచారమవుతున్న మెట్రో పిల్లర్ ఫొటో పాకిస్తాన్ దేశంలోని పెషావర్‌లోనిదని తెలుస్తున్నదని, హైదరాబాద్‌తో ఏమాత్రం సంబంధంలేదన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు పిల్లర్లు వేల టన్నుల బరువును, భూకంపాలను కూడా తట్టుకునేలా అత్యంత నాణ్యతతో, ఆకర్షణీయంగా తీర్చిదిద్దామన్నారు. గతంలో కూడా ఇదే ఫొటో పెట్టి సోషల్ మీడియాలో హైదరాబాద్ మెట్రో పేరిట ప్రచారం జరిగిందని, దీనిపై ఆనాడే ఐటీ, పురపాలకశాఖల మంత్రి కే తారకరామారావు ట్విట్టర్ వేదికగా స్పష్టత ఇచ్చారని గుర్తుచేశారు. సోషల్ మీడియాలో మెట్రో పేరుతో వస్తున్న పుకార్లను నమ్మవద్దని సూచించారు.



హైదరాబాద్ మెట్రోరైలు పిల్లర్ల డిజైన్ ఇలా..



జూబ్లీహిల్స్‌లో మెట్రో పనులను పరిశీలిస్తున్న ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

జూన్‌కల్లా హైటెక్‌సిటీకి..

- సిద్ధమవుతున్న మెట్రో కారిడార్-1, 3
- పనులను పరిశీలించిన మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: మెట్రోరైలును వచ్చే ఏడాది జూన్‌నాటికి హైటెక్‌సిటీ వరకు నడుపడానికి అధికారులు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు పనులను వేగవంతం చేశారు. మొదటి దశలో భాగంగా ఇప్పటికే కారిడార్-1, కారిడార్-3లను కలుపుతూ నాగోల్ నుంచి మియాపూర్ వరకు 30 కిలోమీటర్ల మార్గాన్ని ప్రారంభించిన అధికారులు.. ఈ కారిడార్లను పూర్తి చేయాలని నిర్ణయించారు. ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు 2018 జూన్‌లోగా నాగోల్ నుంచి హైటెక్‌సిటీ వరకు, ఎల్బీనగర్ నుంచి మియాపూర్ వరకు మార్గాలను పూర్తి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం హైదరాబాద్ మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, అధికారులు, ఎల్ అండ్ టీ ఇంజినీర్లు జూబ్లీహిల్స్ నుంచి రాయదుర్గం వరకు కొనసాగుతున్న పనులను పరిశీలించారు. ఫుట్‌పాత్‌లు, స్టేషన్ల నిర్మాణం జరిగే ప్రాంతాలు, పిల్లర్లు, వయాడక్ట్‌ల నిర్మాణం, ట్రాక్‌ల నిర్మాణం వంటివి పరిశీలించారు. ఐటీ ఉద్యోగులను దృష్టిలో ఉంచుకొని హైటెక్‌సిటీ వరకు మెట్రోరైలును అందుబాటులోకి తేవడానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. కారిడార్-3కి సంబంధించి నాగోల్ నుంచి రాయదుర్గం వరకు 29.5 కి.మీల మార్గంలో ఇప్పటికే నాగోల్ నుంచి అమీర్‌పేట వరకు ఆపరేషన్స్ ప్రారంభమయ్యాయి. కారిడార్-1కు సంబంధించి ఎల్బీనగర్ నుంచి మియాపూర్ వరకు 29 కి.మీల మార్గంలో ఇప్పటికే మియాపూర్ నుంచి అమీర్‌పేట వరకు పూర్తికాగా మిగిలిన మార్గాన్ని జూన్‌లోగా పూర్తి చేయాలని నిర్ణయించారు. ఇవి పూర్తయితే కారిడార్-3లో 30 స్టేషన్లు, కారిడార్-1లో 27 స్టేషన్లు అందుబాటులోకి రానున్నాయి. కారిడార్-2కు సంబంధించి జేబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 15 కి.మీల మెట్రోమార్గంతో 16 స్టేషన్లు అందుబాటులోకి రానున్నాయి.

సర్కార్ బడుల్లో కంప్యూటర్‌విద్య పునరుద్ధరణ

- పాత కంప్యూటర్లకు మరమ్మతులు
- ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ.. విద్యాశాఖ చర్యలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో ఉన్నత పాఠశాలల్లో 'కంప్యూటర్ విద్య' ను పునరుద్ధరించేందుకు విద్యాశాఖ చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో అన్ని పాఠశాలలను డిజిటల్ పాఠశాలలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో 2015లో నిలిచిపోయిన 'కంప్యూటర్‌విద్య' పథకాన్ని తిరిగి అమలులోకి తీసుకురానున్నది. ప్రస్తుతం ఉన్నత పాఠశాలల్లో ఉన్న కంప్యూటర్లకు మరమ్మతులు చేసేందుకు ప్రభుత్వం ఒక ప్రైవేటు సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నది. ఉపాధ్యాయులకు కంప్యూటర్ విద్యపై ప్రత్యేకశిక్షణ ఇవ్వనున్నారు. ఇన్‌ఫర్మేషన్ అండ్ కంప్యూటర్ టెక్నాలజీ (ఐసీటీ)ని దేశవ్యాప్తంగా అన్ని ఉన్నత పాఠశాలల్లో అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కంప్యూటర్‌విద్యను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో ఉమ్మడి రాష్ట్రంలో రెండు దశలుగా కేంద్రం నిధులు విడుదల చేసింది. అందులో భాగంగా 2013లో మొదటి దశ, 2015లో రెండో దశ కంప్యూటర్ విద్య పథకం ముగిసింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఈ పథకం ముగిసి రెండేండ్లు పూరైంది. గతంలో పంపిణీ చేసిన కంప్యూటర్లు, ల్యాబులు, ఫర్నీచర్ వంటి సదుపాయాలు ప్రభుత్వపాఠశాలల్లో అందుబాటులో ఉన్నాయి. వాటిని ఉపయోగించుకుని విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. ఇంటర్నెట్ సదుపాయాన్ని కల్పించేందుకు ఒక ప్రైవేట్ నెట్‌వర్క్ సంస్థ కూడా ముందుకు వచ్చిందని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

ఫ్రెంచ్ మ్యూజిక్ ఫెస్ట్‌లో హైదరాబాదీ



హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: ఫ్రాన్స్‌లో జరుగుతున్న మ్యూజిక్ ఫెస్టివల్‌లో తెలుగు పాట మార్మోగనున్నది. తెలుగు రాక్ మ్యూజిక్‌ను ప్రపంచ వేదికపై వినిపించేందుకు సిద్ధమయ్యారు హైదరాబాద్‌కు చెందిన అల్లూరి. ఇప్పటికే లండన్‌లోని కేంబ్రిడ్జ్ ఫోక్ ఫెస్టివల్‌లో తెలుగు రాక్ మ్యూజిక్‌తో అలరించిన అల్లూరి సంగీతానికి ఎల్లలు లేవని నిరూపిస్తున్నారు. తెలుగు పాటలను ఖండాంతరాలకు వ్యాపింపజేస్తూ.. తెలుగు భాష ఔనత్యాన్ని చాటుతున్నారు. నగరంలో పుట్టిపెరిగిన అల్లూరి సంగీతంలో మాస్టర్స్ చదివారు. కొన్నేండ్లుగా యూకే, యూరప్‌లలో ప్రదర్శనలిస్తూ తనదైన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. బుధవారం నుంచి ఈ నెల 10వ తేదీ వరకు ఫ్రాన్స్‌లోని రెన్నెస్ నగరంలో జరుగుతున్న ఫ్రెంచ్ ఫెస్టివల్‌లో అల్లూరి తన సంగీతంతో అలరించనున్నారు.

మత ఘర్షణల ముచ్చటే లేదు

- ఎన్‌సీఆర్‌బీ రిపోర్ట్‌లో సేఫ్‌స్టేట్‌గా తెలంగాణ
- హర్యానాలో అత్యధికంగా 250 ఘటనలు

హైదరాబాద్, నమస్తేతెలంగాణ: మన రాష్ట్రాన్ని మత ఘర్షణలు లేని సేఫ్ స్టేట్‌గా నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) ప్రకటించింది. 2016లో జరిగిన నేరాలకు సంబంధించిన ఎన్‌సీఆర్‌బీ రిపోర్టులో తెలంగాణలో ఒక్క మత ఘర్షణ కూడా లేదని పేర్కొన్నది. ఈ నివేదిక ప్రకారం హర్యానా మొదటి స్థానంలో ఉన్నది. 2014కు ముందు రాష్ట్రంలో ఏటా 50కి పైగా మతఘర్షణలకు సంబంధించిన కేసులు నమోదయ్యాయి. పాలకులు, నాయకుల్లో కొందరు తమ స్వప్రయోజనాల కోసం పెంచిపోషించగా, మరి కొందరు ఉద్రిక్త పరిస్థితులు ఎదురైన ప్రతిసారి తమకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నించి పబ్బం గడుపుకొనేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. పోలీస్ శాఖలో సంస్కరణలు ఫలితాన్నిచ్చాయి. దీంతో గత ఏడాది రాష్ట్రంలో ఒక్క మతఘర్షణ కేసు కూడా నమోదు కాలేదు. విజిబుల్ పోలీసింగ్ పెరుగడంతోనే నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టిందని, మత ఘర్షణలకు తావులేకుండా పోయిందని సీనియర్ అధికారులు చెప్తున్నారు. సున్నిత ప్రాంతాలపై నిరంతర నిఘా.. వచ్చిన సమాచారానికి అనుగుణంగా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవడం ఫలితాలు ఇచ్చిందని పేర్కొంటున్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. శాంతి భద్రతలతోనే అభివృద్ధి సాధ్యమని గుర్తించి ఎక్కడా రాజీ పడకుండా నిధులు కేటాయించి పోలీస్ శాఖను ప్రోత్సహిస్తున్నది. దీంతో పోలీసులు కూడా ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నారు. నేరగాళ్లపై హిస్టరీ షీట్స్, పీడీ యాక్ట్ వంటి చట్టాలు ప్రయోగిస్తున్నారు.

మతఘర్షణల్లో టాప్-5 రాష్ట్రాలు

రాష్ట్రం	కేసులు
హర్యానా	250
జార్ఖండ్	176
బీహార్	139
కర్ణాటక	42
కేరళ	21

మెట్రో.. బంపర్ ఆఫర్

ప్రయాణికులకు స్మార్ట్‌కార్డుపై రాయితీ 10 శాతానికి పెంపు

పేటీఎంతో రీచార్జ్ చేస్తే రూ.100కు 20 క్యాష్‌బ్యాక్



హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: మెట్రోరైలు ప్రయాణికులకు మరింత చేరువ కావడానికి ఎల్‌అండ్‌టీ మరిన్ని ప్రయాణ రాయితీలను ప్రకటించింది. మెట్రో స్మార్ట్ కార్డు కొనుగోలు చేసేవారికి ప్రయాణ చార్జీల్లో 10శాతం రాయితీ ప్రకటించింది. మొదట్లో కార్డుపై 5 శాతం ఉండగా, దీనిని 10 శాతానికి పెంచింది. ఈ రాయితీ వచ్చే ఏడాది మార్చి 31 వరకు అన్ని ట్రిప్పుల్లో వర్తిస్తుందని ప్రకటించింది. అదేవిధంగా పేటీఎం ద్వారా మొట్టమొదటిసారిగా రూ.100 లేదా ఆపైన స్మార్ట్‌కార్డును రీచార్జ్ చేసుకుంటే రూ.20 నగదును తిరిగి చెల్లించే క్యాష్‌బ్యాక్ ఆఫర్ వర్తిస్తుంది. ఈ విషయాన్ని ఎల్‌అండ్‌టీ హెచ్‌ఎంఆర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. స్టేషన్లలో ఉన్న టికెటింగ్ కార్యాలయాల నుంచి స్మార్ట్‌కార్డులు కొనుగోలు చేయడంతోపాటుగా ప్రతి మెట్రోస్టేషన్లో వీటిని రీచార్జ్ చేసుకునే వీలు కల్పించారు. టీసవారీయాప్, పేటీఎం, హెచ్‌ఎంఆర్ ప్యాసింజర్ వెబ్‌సైట్, స్టేషన్ కాంకోర్స్ ఏరియాపై ఉన్న పేయిడ్ ఏరియాలోని యాడ్ వాల్యూమిషన్ ఉపయోగించి స్మార్ట్‌కార్డులను రీచార్జ్ చేసుకునే వీలుంటుంది. మెట్రోరైళ్లలో ప్రయాణించడానికి స్మార్ట్‌కార్డు లేదా టోకెన్‌ను ప్రయాణికులు ఉపయోగిస్తున్న నేపథ్యంలో డిజిటల్ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించేందుకు స్మార్ట్‌కార్డులను వినియోగించాల్సిందిగా సూచిస్తున్నట్టు ఎల్‌అండ్‌టీ వర్గాలు పేర్కొన్నారు. టోకెన్స్ విక్రయ సమయం రాత్రి 9.30 గంటల వరకే పరిమితం చేయడం వల్ల ఆ తర్వాత ప్రయా ణం చేసేవారికి స్మార్ట్‌కార్డు ఉపయోగపడుతుందన్నారు.

పార్కింగ్ సౌకర్యం

పార్కింగ్ విషయానికి వస్తే ప్రభుత్వం సూచించిన పార్కింగ్ ప్రదేశాలతోపాటు ఎల్‌అండ్‌టీ ఎంఆర్‌హెచ్‌ఎల్ నాగోల్, పరేడ్‌గ్రౌండ్స్, రసూల్‌పుర, బాలానగర్, కూకట్‌పల్లి, మియాపూర్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం పార్కింగ్ సదుపాయం కల్పించింది. ప్రయాణికుల కోసం వాటర్ డిస్పెన్సింగ్ కియోస్క్‌లను స్టేషన్ల వద్ద ఏర్పాటు చేశారు. ఫేక్‌టోకెన్స్ పేరుతో మెట్రోరైలు ప్రాజెక్టులో వినియోగిస్తున్న టికెట్స్ కేవలం ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్(ఏఎఫ్‌సీ) వ్యవస్థ పనితీరు పరీక్షించేందుకు ఎల్‌అండ్‌టీ ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బృందం వీటిని టెస్ట్ టోకెన్స్‌గా వినియోగిస్తున్నది. ఇవి ఒరిజినల్ టోకెన్స్‌తో కలిగి ఉంటాయని స్పష్టంచేశారు. నిత్యం ఉదయం 6 గంటలతోపాటు రాత్రి 10 గంటలకు నాగోల్, మియాపూర్, అమీర్‌పేట స్టేషన్ల నుంచి మొదటి, ఆఖరి రైళ్లు బయలుదేరుతాయని ఎల్‌అండ్‌టీ స్పష్టం చేసింది. ఇక ఫ్రీక్వెన్సీ విషయానికి వస్తే ప్రతి 8 నిమిషాలకు మియాపూర్-అమీర్‌పేట, ప్రతి 16 నిమిషాలకు నాగోల్ అమీర్‌పేట మధ్య రైళ్ల రాకపోకలు సాగిస్తున్నాయి. చట్టబద్ధమైన అవసరాలకు అనుగుణంగా ఈ సమయాన్ని తగ్గించే అవకాశాలను పరిశీలిస్తున్నట్టు అధికారులు చెప్పారు.

స్టేషన్లలో రెస్ట్‌రూమ్స్.. నో డస్ట్‌బిన్స్

మెట్రో స్టేషన్‌లోని కాంకోర్స్ వద్దనున్న అన్‌పేయిడ్ ఏరియాలో రెస్ట్‌రూమ్స్ అందుబాటులో ఉన్నాయి. స్టేషన్‌కు అవతలి పక్కనున్న రెస్ట్‌రూంను ఉపయోగించుకోవాలంటే స్టేషన్ సిబ్బందికి సమాచారం అందించి వారి సూచనలను పాటించాల్సి ఉంటుంది. ఇక భద్రతా కారణాల రీత్యా మెట్రో స్టేషన్లలో డస్ట్‌బిన్స్‌ను ఏర్పాటు చేయలేదు. అనౌన్స్‌మెట్లు ఆటోమెటిక్‌గా వస్తాయని, కేవలం ఎమర్జెన్సీ ప్రకటనలను మాత్రమే స్టేషన్ సిబ్బంది చేస్తారు.

మెట్రో రూట్‌లో తగ్గిన ట్రాఫిక్

హెచ్‌ఎంఆర్‌ఎల్ ప్రాథమిక అధ్యయనంలో వెల్లడి.. బుధవారం మెట్రో ప్రయాణికులు 1.01 లక్షలు



మెట్రోరైలు ప్రారంభంతో బేగంపేట పోలీస్‌లైన్ వద్ద తగ్గిన ట్రాఫిక్ రద్దీ

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: అంచనాలకు తగ్గట్టే మెట్రోరైలు ప్రారంభమైన మార్గంలో ట్రాఫిక్ తగ్గింది. కమర్షియల్ ఆపరేషన్స్ ప్రారంభమైన వారం రోజుల్లోనే నగరంలో రవాణాపై మెట్రోరైలు ప్రభావం చూపిస్తున్నది. మెట్రో అందుబాటులోకి వచ్చిన తర్వాత ట్రాఫిక్ కష్టాలు తగ్గుముఖం పడుతున్నట్టు హైదరాబాద్ మెట్రోరైల్ లిమిటెడ్ (హెచ్‌ఎంఆర్‌ఎల్) నిర్వహించిన ప్రాథమిక అధ్యయనంలో తేలింది. రోజుకు లక్ష నుంచి లక్షా యాభైవేల మంది వరకు మెట్రోను ఆశ్రయిస్తుండడంతో రోడ్లపై పడుతున్న భారం తగ్గుతున్నదని, రద్దీ తగ్గి వాహనాలు రయ్‌మంటూ దూసుకుపోతున్నాయని వెల్లడైంది. నవంబర్ 29 నుంచి నాగోల్ నుంచి మియాపూర్ వరకు 30 కిలోమీటర్ల మేర మెట్రోరైలు పరుగులు పెడుతున్న సంగతి తెలిసిందే. సాధారణ రోజుల్లో సగటున 1.5 లక్షల మంది దీనిని వినియోగించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో నగరంలోని వాహనాల కదలికలపై హెచ్‌ఎంఆర్‌ఎల్ అధ్యయనం చేపట్టింది. బేగంపేట, ఎస్సీరోడ్ రహదారిలో వాహనాల వేగం పెరిగిందని, పంజాగుట్ట, అమీర్‌పేట నుంచి హైటెక్‌సిటీ రోడ్ వరకు వాహనాల రాకపోకల్లో తేడాలున్నాయని ఈ అధ్యయనంలో తేలింది.

స్టీల్ రెయిలింగ్‌తో సత్ఫలితాలు

రైల్వే స్టేషన్ల ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద ఏర్పాటు చేసిన స్టీల్ రేయిలింగ్ సత్ఫలితాలిస్తున్నదని అధికారులు చెప్తున్నారు. మెట్రో ప్రయాణికులు స్టేషన్‌లో దిగి ప్రధాన రోడ్లపైకి వెళ్లకుండా నేరుగా ఇతర ప్రాంతాలకు చేరుకునేందుకు ఈ రెయిలింగ్ దోహదం చేస్తున్నదని చెప్తున్నారు. ఇలా ఏర్పాటు చేయడం మనదగ్గరే ప్రథమమని మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. మెట్రోస్టేషన్లను ఫుట్‌ఓవర్ బ్రిడ్జీలుగా వాడుకోవడం ద్వారా ప్రయాణికులతోపాటు, పాదచారులు నడకమార్గాలను వినియోగించుకుంటున్నారని వెల్లడించారు. రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన డివైడర్లు సైతం పాదచారులు ప్రధాన రోడ్డుమీదికి రాకుండా నివారిస్తున్నాయన్నారు. బుధవారం మెట్రోలో 1.01 లక్షల మంది ప్రయాణించినట్టు తెలిపారు.

అంబేద్కర్ ఆశయసాధనకు ప్రభుత్వం కృషి

- చిన్న రాష్ట్రాల స్ఫూర్తితోనే తెలంగాణ ఆవిర్భావం
- మండలి విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ రవి
- నెక్లెస్‌రోడ్‌లో రన్ ఫర్ అంబేద్కర్

ఖైరతాబాద్: సీఎం కే చంద్రశేఖర్‌రావు నేతృత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్నే అనుసరిస్తూ ఆయన ఆశయసాధనకు కృషి చేస్తున్నదని శాసన మండలి విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్‌ప్లాజాలో 'రన్ ఫర్ అంబేద్కర్' పేరుతో నిర్వహించిన 5కే రన్‌ను పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పిడమర్తి రవి, ఓయూ వీసీ ప్రొఫెసర్ రామచంద్రం, రిజిస్ట్రార్ గోపాల్‌రెడ్డి, ఓఎస్డీ కృష్ణారావు, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండారి వీరబాబు, తెలంగాణ మాదిగ జేఏసీ చైర్మన్ మంద సురేశ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం మనం అనుభవిస్తున్న రిజర్వేషన్లు ఆ మహానుభావుడి పుణ్యమేనని, అబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలో రచించిన చిన్న రాష్ట్రాల స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 125 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నదన్నారు. రిజర్వేషన్ల పెంపుకోసం తమిళనాడులో స్టాలిన్, తెలంగాణలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో సామాజిక ఉద్యమం చేపట్టనున్నామని తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు వడ్డె ఎల్లన్న, గద్దల అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.



పీపుల్స్‌ప్లాజాలో 5కే రన్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న మండలి విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి

సీబీఐటీలో విద్యార్థుల ఆందోళన

- అర్ధాంతరంగా ఫీజులు పెంచారని నిరసన
- ఓరియంటేషన్ డేలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చామంటున్న యాజమాన్యం
- ఈనెల 9న కాలేజీ బోర్డు అత్యవసర సమావేశం



గండిపేటలోని సీబీఐటీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులు

మణికొండ, నమస్తే తెలంగాణ: హైదరాబాద్ గండిపేటలోని చైతన్య భారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల(సీబీఐటీ)లో బుధవారం విద్యార్థులు నిరసనకు దిగారు. కళాశాల యాజమాన్యం అర్ధాంతరంగా ఫీజులు పెంచిందంటూ రోడ్డుపై బైఠాయించారు. దీంతో దాదాపు మూడున్నర గంటలపాటు కళాశాలలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. సీబీఐటీలో అడ్మిషన్ సమయంలో ఫీజు రూ.1,13,500. ఫీజులు పెంచుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ కళాశాల యజమాన్యం హైకోర్టును ఆశ్రయించగా.. అదనపు ఫీజు వసూలు చేసుకునేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు యాజమాన్యం ఫీజులను రూ.1.13 నుంచి రూ.2 లక్షలకు పెంచుతున్నట్టు సర్క్యులర్ జారీచేసింది. మొదటి, రెండో సంవత్సరం విద్యార్థులు మొత్తం ఫీజులను చెల్లించాలని ఆదేశించింది. దీంతో ముందస్తు సమాచారం లేకుండా అదనంగా రూ.86 వేలు ఎలా పెంచుతారంటూ విద్యార్థులు బుధవారం ఉదయం తరగతులు బహిష్కరించి కాలేజీ ఎదుట రోడ్డుపై బైఠాయించారు. విద్యాసంవత్సరం మధ్యలో ఫీజులను భారీగా పెంచడంతోపాటు చెల్లించకపోతే పరీక్షలకు హాజరుకావద్దంటూ సర్క్యులర్ జారీచేయడం ఏమిటని విద్యార్థులు మండిపడ్డారు. దీంతో గండిపేట చౌరస్తా నుంచి శంకర్‌పల్లి వెళ్లే రహదారిలో రాకపోకలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న నార్సింగి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విద్యార్థులను సముదాయించి వారిని కళాశాల ప్రాంగణంలోకి పంపించారు. అనంతరం ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించేది లేదంటూ విద్యార్థులు కళాశాల అడ్మిన్ట్రేషన్ భవనం ముందు బైఠాయించారు. పోలీసులు జోక్యం చేసుకొని యాజమాన్యం, పదిమంది విద్యార్థులతో కలిపి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ నెల 9న బోర్డు సమావేశాన్ని నిర్వహించి విద్యార్థులకు వెసులుబాటు కల్పించేలా చర్యలు తీసుకుంటామని కాలేజీ బోర్డు సభ్యుడు సుభాష్ తెలియజేయడంతో విద్యార్థులు శాంతించారు.

కోర్టు ఆదేశానుసారమే ఫీజులు పెంచాం



ఫీజు నియంత్రణ కమిటీ మా కళాశాలను పరిశీలించి అత్యుత్తమ విద్యావిధానంతోపాటు ల్యాబ్‌లను ఆధునీకరించినట్టు నిర్ధారించింది. ఈ నేపథ్యంలోనే ఫీజులు పెంచుకునేందుకు అనుమతి కోరుతూ కోర్టును ఆశ్రయించాం. న్యాయస్థానం అనుమతితోనే ఫీజులు పెంచాం. ఇదే విషయాన్ని ఇటీవల జరిగిన ఓరియంటేషన్ డేలో విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు వివరించాం. అప్పుడు చాలామంది విద్యార్థులు అంగీకరించి నిరభ్యంతర పత్రాలను కూడా ఇచ్చారు.

- పీ రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్

విద్యార్థి ట్వీట్‌కు స్పందించిన మంత్రి కేటీఆర్

సీబీఐటీలో ఫీజులను ఒక్కసారిగా రూ.2 లక్షలకు పెంచారని, ఈ విషయంపై వెంటనే స్పందించాలని సీబీఐటీ విద్యార్థి హేమంత్ రెడ్డి ట్విట్టర్‌లో ఐటీ, పురపాలకశాఖల మంత్రి కే తారక రామారావును కోరారు. వెంటనే స్పందించిన మంత్రి కేటీఆర్.. ఈ విషయాన్ని ఇప్పటికే డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లానని.. వీలైనంత త్వరగా విద్యాశాఖాధికారులు, జేఎన్టీయూ అధికారులతో సమావేశమై సమస్యపై చర్చిస్తామని హామీ ఇచ్చారని ట్వీట్ చేశారు.

ముసద్దీలాల్ కేసులో రంగంలోకి ఈడీ!

- ఇటీవలే చార్జిషీట్ దాఖలు చేసిన సీసీఎస్ పోలీసులు
- నివేదిక ఆధారంగా చర్యలకు సిద్ధమైన ఈడీ

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: పాత నోట్లను మార్చుకునేందుకు అడ్డదార్లు తొక్కి రూ.100 కోట్ల వరకు అక్రమాలకు పాల్పడి ఆదాయపన్ను, పోలీసుశాఖలకు అడ్డంగా దొరికిపోయిన ముసద్దీలాల్ జ్యువెలర్స్ యజమాన్యంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఉచ్చు బిగించే అవకాశాలున్నాయి. ఈ కేసులో పూర్తి ఆధారాలను సేకరించిన సీసీఎస్ పోలీసులు ఇటీవలే కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఇన్నాళ్లూ చార్జిషీట్ కోసం వేచి చూసిన ఈడీ ఇప్పుడు రంగంలోకి దిగి ముసద్దీలాల్ ఆస్తుల అటాచ్‌మెంట్‌ను ప్రారంభించే అవకాశాలున్నాయి. 2016 నవంబర్ 8వ తేదీ రాత్రి 8 గంటలకు ప్రధాని మోదీ నోట్లరద్దు ప్రకటన వెలువరించగానే ముసద్దీలాల్ జెమ్స్ అండ్ జ్యువెలర్స్ ప్రైవేట్ లిమిటెడ్, దాని అనుబంధ

జిందగీ పేజీ పై మీ అభిప్రాయాలు, సలహాలు తెలియజేయండి.
zindagi@ntdaily.news
www.ntzindagi.com
/nt.zindagi

హైదరాబాద్
గురువారం 7 డిసెంబర్ 2017
WWW.NTNEWS.COM



చల్లని కాలంలో.. వెచ్చని సూప్స్!

ఉదయం.. సాయంత్రం.. సమయం ఏదైనా.. ఎంతటి వారైనా.. ఈ చలికి గడగడలాడుతున్నారు. చలి పులిలా వణికిస్తున్నది. అలా వణుకుతూ చల్లని పాయసాలు తినలేం కదా! అందుకే వేడి వేడి సూప్స్ అందిస్తున్నాం.. చల్లని చలిలో వెచ్చగా గడిపేందుకే ఈ సూప్స్.

మింట్ మీట్ బాల్ సూప్



కావాల్సినవి :

మటన్ కీమా : 100 గ్రా., పుదీనా : ఒక కట్ట, వెల్లుల్లి ముక్కలు : ఒక టీస్పూన్, అల్లం : చిన్న ముక్క, కొత్తిమీర : ఒక కట్ట, వెన్న : ఒక టీస్పూన్, మిరియాల పొడి : అర టీస్పూన్, సోయా సాస్ : చిటికెడు, ఉప్పు : తగినంత

తయారీ :

అల్లాన్ని చిన్న ముక్కలుగా కట్ చేయాలి. ఒక గిన్నెలో కొద్దిగా వెన్న, అల్లం, వెల్లుల్లి, మిరియాల పొడి, ఉప్పు, మటన్ కీమా, సోయాసాస్ వేసి బాగా వేయించాలి. దీన్ని చిన్న చిన్న బాల్స్‌లా చేసి పక్కన పెట్టాలి. మరొక గిన్నెలో వెన్న వేసి వెల్లుల్లి, కొత్తిమీర, పుదీనా సరిపడినంత నీరు పోసి మరిగించాలి. మరుగుతన్న వాటిలో ముందుగా చేసుకున్న కీమా బాల్స్ వేసి దించేయాలి. దీన్ని వేడిగా లాగిస్తేనే బాగుంటుంది.

చికెన్ సిల్వర్ సూప్



కావాల్సినవి :

చికెన్ కీమా : 100 గ్రా., అల్లం ముక్కలు : ఒక టీస్పూన్, కీరా : చిన్న ముక్క, ఆలుగడ్డ : సగం, క్యారెట్ : 1, కార్న్‌ఫ్లోర్ : అర టీస్పూన్, పచ్చిమిర్చి : 2, నూనె : ఒక టీస్పూన్, గుడ్డు : 1, వెనిగర్ : ఒక టీస్పూన్, ఉప్పు : తగినంత

తయారీ : కీరా, ఆలుగడ్డ, క్యారెట్‌ని చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఒక గిన్నెలో నూనె పోసి తరిగిన అల్లం ముక్కలు, చికెన్, కీరా, క్యారెట్, ఆలుగడ్డ ముక్కలు, పచ్చిమర్చి వేసి వేయించాలి. కొద్దిగా వేగిన తర్వాత నీళ్లు పోసి కార్న్‌ఫ్లోర్, వెనిగర్ వేసి మరుగనివ్వాలి. ఈలోపు కోడిగుడ్డు తెల్లసొనని మాత్రం ఒక గిన్నెలో తీసుకొని గిలక్కొట్టాలి. దీన్ని ఆ మరుగుతున్న సూప్‌లో పోసి, ఉప్పు వేసి కలుపాలి. అంతే.. చికెన్ సిల్వర్ సూప్ తయారైనట్లే!





జి.యాదగిరి
ఎగ్జిక్యూటివ్ చెఫ్
వివాహభోజనంబు రెస్టారెంట్
జూబ్లీహిల్స్, హైదరాబాద్

మైసూర్ షోర్వా



కావాల్సినవి :

సోయా ఆకులు : ఒక కట్ట, పచ్చి కొబ్బరి తురుము : ఒక టీస్పూన్, కొత్తిమీర : ఒక కట్ట, చింతపండు రసం : ఒక కప్పు, మిరియాల పొడి : ఒక టీస్పూన్, వెల్లుల్లి రెబ్బలు : 4, కరివేపాకు : 2 రెమ్మలు, నూనె : 2 టీస్పూన్స్, ఉప్పు : తగినంత

తయారీ : ఒక గిన్నెలో పచ్చికొబ్బరి వేసి కొన్ని నీళ్లు పోసి ఉడికించుకోవాలి. ఇది పాల వలె చిక్కని ద్రవం తయారవుతుంది. దీన్ని వడకట్టి పక్కన పెట్టాలి. మరో గిన్నెలో కొద్దిగా నూనె పోసి వెల్లుల్లి, సోయా ఆకులు, కరివేపాకు, చింతపండు రసం వేసి కాసేపు మరుగనివ్వాలి. ఆ తర్వాత ఆ కొబ్బరి పాలను పోయాలి. ఇందులో మిరియాల పొడి, ఉప్పు వేసి సన్నని మంట మీద కాసేపు మరిగించాలి. చివరగా కొత్తిమీర వేసి దించేయాలి.

మటన్ యెక్కని షోర్వా



కావాల్సినవి :

మటన్ : పావు కేజీ (బోన్), దాల్చిన చెక్క : 5 గ్రా., ఇలాయిచీలు : 5 గ్రా., మిరియాలు : 5 గ్రా., పుదీనా : ఒక కట్ట, కొత్తిమీర : ఒక కట్ట, క్యారెట్ ముక్కలు : ఒక టేబుల్‌స్పూన్, పసుపు : చిటికెడు, వేయించిన ఉల్లిపాయలు : ఒక కప్పు, వెల్లుల్లి : 10 రెబ్బలు, నెయ్యి : ఒక టేబుల్ స్పూన్, ఉప్పు : తగినంత

తయారీ :

ఒక గిన్నెలో నెయ్యి వేసి ఉల్లిపాయ ముక్కలు వేసి బాగా వేగనివ్వాలి. ఇందులో మిరియాలు, పసుపు, వెల్లుల్లి రెబ్బలు, క్యారెట్, ఇలాయిచీలు వేసి వేయించాలి. ఆ తర్వాత మటన్ నీళ్లు పోసి బాగా ఉడికించాలి. సన్నని మంట మీద కాసేపు ఉంచాలి. ఇందులో కొత్తిమీర, పుదీనా వేసి కాసేపటి తర్వాత దించేయాలి. గరం గరం షోర్వా మీ నోరూరిస్తుంది.



ప్రేమ అను కొవ్వు!



అవును.. మీ ప్రేమ మీ వాళ్లలో కొవ్వును పెంచుతుంది! అదెలాగంటే..?

ఇద్దరి మధ్య ప్రేమ ఉంటే సుఖసంతోషాలతో ఉంటాం.. కానీ ఆ ప్రేమ ఎక్కువైతే కొంచెం కొవ్వు పెరుగుతుంది అంటున్నారు సౌథర్న్ మెథడిస్ట్ యూనివర్సిటీ నిపుణులు. ప్రేమికులు.. కొత్తగా పెండ్లయిన జంటలు.. అన్యోన్యంగా ఉండే దంపతులు.. ప్రేమగా ఉండే అత్తాకోడళ్ల మధ్య ఉన్న ప్రేమ క్రమంగా ఆహార ప్రేమగా మారుతుందట. తమ ప్రేమను తిండిలో చూపించడం వల్ల రోజురోజుకూ కొవ్వు పెరిగిపోతుందట. ఇష్టం లేకపోయినా.. 'ఒక్క ముద్ద.. ఒక్క ముద్ద' అని కొసిరి కొసిరి వడ్డించడం.. వాళ్ల ప్రేమను కాదనకుండా పెట్టింది పెట్టినట్లుగా లాగించడం వల్ల మామూలుగా తినేదాని కంటే ఎక్కువగా తినేస్తామని వాళ్లు చెప్తున్నారు. దీంతో ప్రొటీన్స్.. ఇతర పోషకాలు ఎక్కువస్థాయిలో జమ అయ్యి కొవ్వు క్రమంగా పెరిగి..ఊబకాయానికి దారితీస్తుంది. ఈ కారణం వల్లనే కొత్తగా పెండ్లయిన జంటలు ఆర్నెళ్లు తిరుగక ముందే లావెక్కుతారని గాస్లోకి చెందిన సౌథర్న్ మెథడిస్ట్ యూనివర్సిటీ పరిశోధకులు హెచ్చరిస్తున్నారు.

అరుదైన కళ తో..



ఒక కళ‌ను సమాజహితానికి ఉపయోగిస్తేనే దానికి సార్థకత ఉంటుంది. ఆ ప్రయత్నమే చేస్తున్నది ఈ అమ్మాయి.

భారతీయ భాషలకు గొప్ప చరిత్ర ఉన్నది. ఇప్పుడు వస్తున్న ఎన్నో రచనలు దేవ్ నాగరి, గుర్ముఖి, గుజరాతి, బెంగాళీ, ఒరియా, తెలుగు, తమిళ్, కన్నడ, మళయాళం, ఉర్దూ, సింధి నేపథ్యం కలిగినవే. ప్రతి భాషకూ అందమైన అక్షరమాల ఉన్నది. బెంగళూరుకు చెందిన యువ ఆర్టిస్టు స్నేహ.. తమిళ అక్షరాలను ఎంచుకొన్నది. అక్షరాల సమ్మిళితంగా అందమైన బొమ్మలను రూపొందించే ఇనైపు ఆర్ట్‌తో ఆకట్టుకొంటున్నది. ఒక ప్రైవేట్ డిజైన్ స్కూల్‌లో ఆర్ట్, డిజైన్ అండ్ టెక్నాలజీలో శిక్షణ పొందిన స్నేహ.. తమిళ సామెతలను, మంచిమాటలను కాన్వాస్‌పై చెక్కుతున్నది. అక్షరాలతోనే బొమ్మలను వేస్తూ, విషయం అందరికీ అవగతమయ్యేలా చేస్తున్నది. సాదృశ్య పద్ధతిలో రూపొందించిన అక్షర రూపంలో తమిళ సామెతల గొప్ప దనాన్ని ఊహాజనిత చిత్రాలతో తెలియపరుస్తున్నది. చిన్ననాటి నుంచి కుటుంబసభ్యుల ప్రోత్సాహంతో ఈ చిత్రకళపై పట్టు సాధించింది స్నేహ.



పాలు ఎప్పుడు మాన్పించాలి?

అడుగండి చెబుతా



నాకు నాలుగు నెలల పాప ఉంది. తనకు సరిపడే పాలు ఉత్పత్తి అవుతున్నాయి. నేనిప్పుడు మెటర్నిటీ లీవ్‌లో ఉన్నాను. త్వరలో ఉద్యోగానికి వెళ్లాల్సి ఉంటుంది. పాపకు అన్నప్రాసన తర్వాత పాలు మాన్పించేద్దామని అనుకుంటున్నాను. కానీ మా అత్తగారు అలా కాదు కనీసం సంవత్సరకాలమైనా తల్లిపాలు ఇవ్వడం పాపాయి ఆరోగ్యానికి మంచిదని అంటున్నారు. నాకు ఏం చెయ్యాలో తోచడం లేదు. పిల్లలకు తల్లి పాలు ఎప్పటి వరకు ఇవ్వాల్సి ఉంటుంది? పాపాయికి ఎలాంటి ఆహారం ఇస్తే తల్లి పాలు త్వరగా మాన్పించవచ్చు? పూర్తి వివరాలు తెలుపగలరు.

విజయ, నర్సంపేట

కారణం ఏదైనప్పటికీ ఈరోజుల్లో చాలామంది తల్లులు పిల్లలకు సరిపడినంత కాలం పాటు పాలు ఇవ్వడం లేదు. తల్లి పాలు పిల్లల్లో వ్యాధినిరోధక వ్యవస్థ బలోపేతం కావడానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. అన్ని రకాలుగా బిడ్డ ఆరోగ్యంగా ఎదిగేందుకు తోడ్పడుతాయి. చాలా మంది తల్లులు తమ పిల్లలకు తల్లి పాలు సరిపోవడం లేదని కూడా అనుకుంటారు. అయిదారు నెలల వరకు తల్లి పాలు పిల్లలకు సంపూర్ణ ఆహారం. ఆరో నెల నుంచి నెమ్మదిగా ఘనాహారం అలవాటు చెయ్యాల్సి ఉంటుంది. మార్కెట్‌లో అందుబాటులో ఉండే బేబి ఫుడ్ ఇవ్వవచ్చు. అరటి పండు, ఆపిల్ వంటి పండ్లు కూడా నెమ్మదిగా పాపాయికి రుచి చూపించవచ్చు. అన్నం కందిపప్పు మెత్తగా ఉడికించి ఇవ్వవచ్చు. తొమ్మిది నెలల వయసులో కొడిగుడ్డు, రాగి జావ వంటివి కూడా ఇవ్వవచ్చు. సంవత్సరం వయసు వరకు పచ్చళ్లు, చక్కెర, ఉప్పు పెట్టకపోవడమే మంచిది. అయితే వీలైనంత వరకు సంవత్సర కాలం తల్లిపాలతో పాటు అదనపు ఆహారం అందిస్తే మంచిది. కనీసం సంవత్సరం కాలం పాటు తల్లిపాలు కొనసాగించడం వల్ల పాపాయి ఆరోగ్యంగా పెరుగుతుంది. తప్పదనుకున్నపుడు కనీసం 9 నెలల వరకైనా తల్లిపాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది.



డాక్టర్ దుర్గాప్రసాద్
కన్సల్టెంట్ పీడియాట్రిషన్
అపోలో హాస్పిటల్స్
హైదరాబాద్



ఫ్లాష్ బ్యాక్

నాటుకోడి పలావ్ లాగించేస్తా!

కుమారి 21ఎఫ్‌తో కుర్రాళ్ల మనసులు కొల్లగొట్టింది. ఏంజెల్‌తో భువి నుంచి దివికి దిగివచ్చిన అప్సరసలా దర్శనమిచ్చిన హెబ్బపటేల్ ఏం తింటుందో, ఎక్కడ, ఎలాంటి వంటకాలు ఇష్టపడుతుందో తెలుసా?

నేను డైట్ అంటూ ప్రత్యేకంగా ఏం పాటించను. ఇది తినాలి, అది తినాలనే నియమాలు కూడా ఏమీ ఉండవు. నోటికి ఏది రుచిగా అనిపిస్తే అది తినేస్తా. దానికి తగ్గట్టుగా వర్కవుట్లు చేస్తా. మధ్యలో కాస్త లావయ్యాను కాబట్టి కాస్త తినడం తగ్గించేశా. కొద్దికొద్దిగా ఎక్కువసార్లు తినడం మొదలుపెట్టా. అంతేకానీ నా మెనూ ఏం మారలేదు. నాకు దోశ, హైదరాబాద్‌లో తినాల్సి వస్తే పెసరట్టు చాలా ఇష్టంగా తింటా. వెజిటేరియన్ కంటే నాన్‌వెజ్ వంటకాలైతే ఒక ముక్క వదులకుండా తినేస్తా. బటర్ చికెన్, రోటీ, స్పైసీగా ఉండే నాన్‌వెజ్ థాలీని కూడా ఆర్డర్ చేస్తుంటా. గుంటూరు ఇడ్లీ, కారం అయితే లొట్టలేసుకుంటూ తినేయొచ్చు. ఇంట్లో అయితే అమ్మ చేసిన అన్ని వంటలూ ఇష్టంగానే తింటాను. హైదరాబాద్‌లో అయితే ఉలవచారు రెస్టారెంట్ ఫుడ్ అంటే ఇష్టం. అక్కడ బిర్యానీ, నాటుకోడి పలావ్, బ్యాంబు చికెన్ ఆర్డర్ చేస్తుంటా. నేను ఎగ్ మసాలా బాగా చేస్తాను. మిగతావన్నీ ఏది చేసినా ప్రయోగమే అవుతుంది.

రెస్టారెంట్ రివ్యూ



జీవతి.. సేంద్రీయ ఆహారం అదుర్స్

మీరు సేంద్రీయ పంటల గురించి వినే ఉంటారు. మరి వంటల గురించి విన్నారా? తిన్నారా? ఇప్పుడు మనం తినే తిండిలో ఎన్నో రసాయనాలు. అందుకే ఇన్ని రకాల రోగాలు. అందుకే 'లెట్స్ గో టు ది రూట్స్ అండ్ బేసిక్స్' అంటూ నగరవాసులకు సరి కొత్త సేంద్రీయ ఆహారం రుచి చూపిస్తున్నది జీవతి.



ఈ మధ్య కొత్తగా మొదలవుతున్న ప్రతి రెస్టారెంట్ ఏదో ఒక థీమ్‌తో వస్తున్నది. కొత్తదనంతో, కొత్త రుచులతో ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ఇదే దారిలో వందశాతం ఆర్గానిక్ ఫుడ్ కాన్సెప్ట్‌తో వచ్చింది జీవతి రెస్టో. ఇది హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ గుడికి దగ్గరలో ఉన్నది.

రసాయన పంటలు మన ఆహారాన్ని, ఆరోగ్యాన్ని తీవ్రంగా మార్చేశాయి. మనం ఇప్పుడు తింటున్నవన్నీ అవే. తింటే ఆకలి తీరుతుందేమోగానీ ఆ తిండివల్ల సైడ్ ఎఫెక్ట్స్ అంతకన్నా ఎక్కువగా వస్తున్నాయి. వీటి నుంచి కొంతయినా ఉపశమనం కలిగించేందుకే జీవతి సేంద్రీయ ఆహారాన్ని పరిచయం చేస్తున్నది.

జీవతి.. నగరంలోని మొదటి సర్టిఫైడ్ ఆర్గానిక్ రెస్టారెంట్. 114 మంది కూర్చుని తినడానికి ఓపెన్ డైనింగ్ ఉన్నది. 16 మంది కూర్చోవడానికి ప్రైవేట్ డైనింగ్ ప్లేస్ కూడా ఉన్నది. ఇక్కడ రాగి గ్లాసులు, రాగి చెంబులు, రాగి గిన్నెలతో సంప్రదాయబద్ధమైన వాతావరణం కనిపిస్తుంటుంది. ఫ్యామిలీతో కలిసి వెళ్లి సరదాగా తినేందుకు అనువుగా ఉంది జీవతి రెస్టో. ఇది వందశాతం ఆర్గానిక్ రెస్టారెంట్. సేంద్రీయ వ్యవసాయం చేస్తున్న రైతుల దగ్గరి నుంచి కావాల్సిన వస్తువులను దిగుమతి చేసుకుంటున్నారు. దేశంలోని ఎనిమిది రాష్ట్రాల నుంచి ఈ ఆర్గానిక్ ఉత్పత్తులను తీసుకుంటున్నారు. దేశీ ఆవు పాలతో తయారు చేసే పాల పదార్థాలు ఇక్కడి ప్రత్యేకం. వంటల్లో దొడ్డు ఉప్పు (రాక్‌సాల్ట్) వాడుతున్నారు. మరో ప్రత్యేకత ఏంటంటే.. ఏ రెస్టారెంట్‌లోనైనా కిచెన్‌లో వెళ్లడానికి అందరికీ అనుమతి ఉండదు. కానీ జీవతిలో ఓపెన్ కిచెన్ ఉన్నది. కిచెన్‌లో వాడే వస్తువులు కానీ పరిశుభ్రత కానీ నేరుగా కస్టమర్ వెళ్లి చూడొచ్చు. నూనె కూడా ఫిల్టర్ చేసింది, కెమికల్స్ కలిపింది కాకుండా చక్కటి ఆయిల్ వాడుతారు. వేపుళ్లకు వాడిన నూనె ఒకేసారి వాడి తర్వాత పడేస్తారు. చేపల నుంచి మాంసం దాక, పప్పుల నుంచి కారం పొడి వరకు ప్రతిదీ సేంద్రీయంగా పండించినవే తీసుకొచ్చి వంటల్లో వాడుతున్నారు. ఆర్గానిక్ వెజ్, ఆర్గానిక్ నాన్‌వెజ్ థాలీలు ఇక్కడ మరో ప్రత్యేకత. ఆర్గానిక్ బఫె కూడా ఉన్నది. సేంద్రీయ ఆహారం ఆరోగ్యవంతమైనది, రుచికరంగానూ ఉంటుంది. బ్లాక్ చికెన్ గురించి విన్నారా? ఇక్కడ బ్లాక్ చికెన్ ప్రత్యేకం.ఈ మాంసాన్ని మధ్యప్రదేశ్ నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. బ్లాక్ చికెన్‌తో చేసిన రెసిపీలు ప్లేట్‌కి రూ. 1200 గా నిర్ణయించారు. దీంతో పాటు రోటీ, కానీ రైస్ కానీ కాంబోగా ఇస్తున్నారు.

జీవతి రెస్టారెంట్‌లో ఆర్గానిక్ స్టోర్ కూడా ఉన్నది. ఇందులో మీకు కావాల్సిన ఆర్గానిక్ ఉత్పత్తులు కొనుక్కుని వెళ్లొచ్చు.

వంట చిట్కా

చపాతీ పిండి కలిపేటప్పుడు కొంచెం పాలు పోస్తుంటారు. అలాకాకుండా ఈసారి పెరుగు వేసి చూడండి. చపాతీలు మృదువుగా వస్తాయి. పైగా రుచి కూడా అదిరిపోతుంది.



ఆలు తింటే లావెక్కుతారా?



ఆలు పైకి ఉంటే రెండు ముద్దలు ఎక్కువ తింటారు కొందరు. ఆలు వాతం అని చెప్తుంటారు ఇంకొందరు. ఆలు తింటే లావెక్కుతారని కూడా అంటారు. ఇవి ఎంత నిజం, ఏది అబద్ధం తెలుసుకోవాలని ఉందా?

ఆలుగడ్డ తింటే లావెక్కుతారు అనుకోవడం ఒక అపోహ మాత్రమే. కాకపోతే మధుమేహం, ఊబకాయంతో బాధపడుతున్నవాళ్లు తక్కువ తీసుకోవడం మంచిది. అంతేకాదు ఎదిగే పిల్లలకు ఆలుగడ్డ తినిపిస్తే చాలా మంచిది. ఇందులో కార్బోహైడ్రేట్స్ పుష్కలంగా ఉంటాయి. ఆలుగడ్డ తింటే ఎక్కువ కేలరీలు వస్తాయి కాబట్టి మోతాదుకు మించి తినడం మంచిది కాదు. పీచు పదార్థాలు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఆలుగడ్డ తొక్క తీయకుండా వండుకుని తింటే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. తొక్క వల్ల చాలా లాభాలున్నాయి. ఇందులో ఉన్న పీచు పదార్థాలు పొట్టను శుభ్రం చేస్తాయి. అజీర్ణ సమస్యలను దూరం చేస్తాయి. రక్తపోటును తగ్గిస్తాయి. ఆలూలో విటమిన్ సితో పాటు బి కాంప్లెక్స్, పొటాషియమ్, మెగ్నీషియమ్, ఫాస్పరస్, జింక్ కూడా ఉంటాయి. ఇవన్నీ చర్మ కాంతికి తోడ్పడుతాయి. విటమిన్ సి ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. ఆలు అనే కాదు.. ఏదైనా సరే మోతాదుకు మించి తినకూడదంటున్న వైద్య నిపుణులు.

జీలకర్రతో జీర్ణం మెరుగు!



సోపుల పెట్టె

పోపుల పెట్టెలో ఓ ప్రధాన దినుసు జీలకర్ర. వారం వారం ఒక్కో దినుసు.. దాని ఉపయోగాల గురించి తెలుసుకుందాం. ఈ వారం వంటకు చక్కని రుచి, వాసననిచ్చే జీలకర్ర ఉపయోగాలు మీకోసం.

- గ్లాసు నీటిలో జీలకర్ర వేసి మరిగించాలి. ఈ నీటిని పరగడుపునే తాగాలి. ఇలా చేస్తే జీర్ణాశయం శుభ్రమవుతుంది. మలబద్దకం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలు తగ్గుతాయి. ఆకలి సరిగా లేనివారు ఈ నీటిని తాగాలి.
- లోబీపీ ఉన్నవారు.. జీలకర్రని ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారు తీసుకోవడం వల్ల చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి.
- జీలకర్రలో ఇనుము అధికంగా ఉంటుంది. రక్తహీనతతో బాధపడేవారు రోజు పొద్దునే జీలకర్ర తినాలి.
- దీంట్లో యాంటీఆక్సిడెంట్లు అధికం. అవి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి.
- జీలకర్రలో యాంటీసెప్టిక్ కారకాలు అధికం. వీటితో జలుబూ, ఫ్లూ జ్వరాలు తగ్గుతాయి.
- మహిళలు నెలసరి సమయంలో జీలకర్రకు ఎక్కువ ప్రాధాన్యమివ్వాలి. రక్తస్రావం సక్రమంగా అవుతుంది. కడుపు నొప్పి కూడా తగ్గుతుంది.

చీజ్‌తో చింతలేదు!

పాల ఉత్పత్తులు మంచివే. కానీ మితిమీరి తింటేనే ప్రమాదం. తాజా పరిశోధనలో చీజ్ గురించి ఒక నిజం తెలిసింది.



గుండె వ్యాధులు ఉన్నవారికి, భవిష్యత్తులో గుండెపోటు వస్తుందని ఆందోళన చెందకండి. మీకోసమే ఈ సమాచారం. రోజూ చీజ్ తినడం వల్ల గుండె వ్యాధుల ముప్పు నుంచి తప్పించుకోవచ్చునట. ఈ విషయం మేం చెప్పింది కాదు, ఒక అధ్యయనంలో తేలింది. అగ్గిపెట్టె పరిమాణం అంటే.. దాదాపు 40 గ్రాముల చీజ్ తినడం వల్ల 14 శాతం వరకు గుండె వ్యాధుల ముప్పు తప్పుతుంది. చీజ్‌లో ఉండే విటమిన్లు, మినరల్స్, కాల్షియం గుండెకు మేలు చేస్తాయి. అలాగే చెడు కొవ్వును తగ్గించి, శరీరానికి మేలు చేసే మంచి కొవ్వులను చీజ్ పెంచుతుంది. అలాగే.. పాల ఉత్పత్తులు ఎక్కువగా తీసుకునే వారిలో గుండె సంబంధిత సమస్యలు తక్కువగా ఉన్నట్లు యూరోపియన్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్ ప్రచురించిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. ఇక నుంచి మరి వంటల్లో కూడా చీజ్ చేర్చేయండి.

యాక్నేని అడ్డుకునే ఆహారం!





సనా ఫాతిమా
చీఫ్ న్యూట్రీషనిస్ట్
రెవా క్లినిక్
బంజారాహిల్స్, హైదరాబాద్

యుక్త వయసు నుంచి పెద్దవాళ్ల వరకు వచ్చే సమస్య యాక్నే. దీన్ని తగ్గించాలంటే ఎన్ని రకాల ఫేస్ ప్యాక్‌లు వేసినా, ఏ ట్రీట్‌మెంట్ చేయించుకున్నా అప్పటి వరకే పనిచేస్తాయి. అలా కాకుండా మన ఆహారంలో కొన్ని మార్పులు చేయాలి. కొన్నిటిని మన ఆహారంలో చేర్చాలి, కొన్ని టినీ తీసేయాలి. అప్పుడే యాక్నే కంట్రోల్ అవుతుంది. ఏమేం మన డైట్‌లో ఉండాలో చూసి లైఫ్‌స్టైల్‌లో మార్పులు తెచ్చుకోండి.

ఇవి వద్దు!

చక్కెర ఉత్పత్తులు : డైట్‌లో చక్కెర శాతం ఎక్కువ లేకుండా ఉండాలి. దీనివల్ల గ్లైసమిక్ పెరిగి అది ఆక్నేకి దారి తీస్తుంది. అందుకే చాక్లెట్లు, ఇతర చక్కెర ఉత్పత్తులకు దూరంగా ఉండాలి.

తెల్లని ఫుడ్స్ : మీరు సీరియస్‌గా ఆక్నేకి అడ్డుకట్ట వేయాలనుకుంటున్నారా? అయితే తెల్లని ఆహారాలను అంటే.. వైట్ బ్రెడ్, తెల్ల పిండి, ఆలుగడ్డ, ఫ్రెంచ్ ఫ్రైస్‌లాంటివన్నమాట. ఇవి కూడా రక్తంలోని చక్కెర శాతాన్ని పెంచుతున్నాయి.

కెఫైన్ : బ్లాక్ టీ ఎక్కువ తాగడం కూడా శరీరానికే కాదు చర్మానికీ మంచిది కాదు. చాక్లెట్, సోడా, కాఫీ, ఎనర్జీ డ్రింక్స్, పెయిన్ కిల్లర్స్ కూడా మన లోని అడ్రినల్ ప్రేరేపితం చేసి ఒత్తిడి హార్మోన్‌లను విడుదల చేస్తాయి. అలాగే కెఫైన్ మన నిద్రను భంగం చేస్తుంది.

పాల ఉత్పత్తులు : కాస్త వెనక్కి వెళితే 1800 సంవత్సరంలోనే పాల ఉత్పత్తులకి, ఆక్నేకి సంబంధం ఉందని తేల్చడం జరిగింది. డైరీ ఉత్పత్తులు అధిక ఇన్సులిన్‌ని విడుదల చేస్తాయి. దాంతో ఒంట్లో హార్మోన్ల స్థాయిలు పెరిగి ఒత్తిడి కలిగి ఆక్నే సమస్య మరింత ఎక్కువవుతుంది.

ఇవి ఓకే..

గ్రీన్ టీ: ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్స్ ఎక్కువ ఉంటాయి. అవి ఒత్తిడిని తగ్గించేస్తాయి. కాబట్టి రోజుకో కప్పు గ్రీన్ టీ తాగండి.

నట్స్ : వీటిలో కూడా యాంటక్సిడెంట్స్ పుష్కలంగా లభిస్తాయి. వాటితో పాటు సెలీనీయం ఆక్నేని తగ్గించేందుకు తోడ్పడుతుంది. బాదం, బ్రెజిల్ నట్స్‌లో విటమిన్ ఈ, ఎ ఉంటాయి.

ఒమేగా 3 : మీరు స్కిన్ స్పెషలిస్ట్ దగ్గరికి వెళితే కచ్చితంగా ఒమేగా 3కి చెందిన క్యాప్సూల్స్ ఇస్తారు. కాబట్టి అవి ఎక్కువగా ఉండే ఆహారాలను మన డైట్‌లో చేర్చుకోవాలి. అంటే వారంలో ఒకసారైనా చేపలను కచ్చితంగా తినాలన్నమాట.

పచ్చ కూరగాయలు :
పసుపు పచ్చ, ఆకుపచ్చ రంగులున్న అన్నీ మనకు మేలే చేస్తాయి. అవి కాకుండా నారింజ, క్యారెట్, టమాటాలు కూడా మన ఆహారంలో తప్పకుండా ఉండాలి. ఆకుకూరలు, కోడిగుడ్లలో విటమిన్ ఈ ఎక్కువగా ఉంటుంది. ఇవి కాకుండా ఆలివ్ ఆయిల్‌ని వంటనూనెగా వాడితే మంచి ఫలితం ఉంటుంది.

గుడ్డు ఎప్పుడు తినాలి?

రోజుకో గుడ్డు తినాలని డాక్టర్లు చెబుతున్నారు. ఇందులో ఉండే ప్రొటీన్లు మనకు ఎంతో ఉపయోగపడుతాయి. ఇమ్యూనిటీని పెంచుతాయి. అందుకే వీటిని ఏ సమయంలో తినాలనేది కూడా చూసుకోండి..



వర్కవుట్ల తర్వాత : అవును వ్యాయామం చేసిన తర్వాత గుడ్డు తినడం మంచిదంటున్నారు ఆరోగ్య నిపుణులు. దీనివల్ల కండరాలు బలపడుతాయి. కండరాలకు బూస్ట్ అందించాలంటే మంచి ఫుడ్ గుడ్డే! ఇందులోని న్యూట్రియంట్స్, విటమిన్స్, మినరల్స్ సొంతంగా కండరాలు శక్తివంతంగా మారడానికి పనిచేస్తాయి.

బ్రేక్‌ఫాస్ట్ : గుడ్డు లేకుండా బ్రేక్‌ఫాస్ట్‌ని ఊహించకండి. కనీసం గుడ్డులో సగమైనా బ్రేక్‌ఫాస్ట్‌లో ఉండేవిధంగా చూసుకోవాలి. ఇందులో ఉండే ప్రొటీన్స్ శరీరానికి బలాన్ని చేకూరుస్తాయి.

డిన్నర్ : రాత్రి పూట తక్కువ తినాలంటారు. కాబట్టి ఒక గుడ్డు తింటే మీరు అన్నం తక్కువ తింటారు. ఇది ఆరుగడం కూడా చాలా మెల్లగా జరుగుతుంది. అది అందించే బలం రాత్రంతా మిమ్మల్ని హాయిగా నిద్ర పోయేలా చేస్తుంది.

రోజుకొకటి : ఉదయం, రాత్రి అనే కాదు.. రోజులో ఒక సారి ఒక్క గుడ్డు కచ్చితంగా తినాలట. ఇందులోని విటమిన్ బి-12, విటమిన్ బి-6, విటమిన్ ఎ, మెగ్నీషియం, ఐరన్, జింక్, కాపర్, మినరల్స్ రోజంతా యాక్టివ్‌గా ఉంచుతాయి.

కళ్లు.. మెదడు : యూవీ కిరణాల వల్ల మన కళ్లు పాడవుతాయని అందరికీ తెలుసు. గుడ్డులోని ల్యూటిన్, జియాక్సింతిన్ అనే యాంటీఆక్సిడెంట్స్ ఈ కిరణాల నుంచి రక్షణ కల్పిస్తాయి. ఎండలో ఎక్కువ తిరిగేవారు గుడ్డు తినాలి. గుడ్డు మెదడును చురుకుగా చేస్తుంది. కాబట్టి చదువుకునే పిల్లలందరూ రోజుకో గుడ్డు తప్పనిసరిగా తినాలి.

సుడోకు

డైలీ సుడోకు 64 సమాధానం

1	2	9	4	8	7	6	5	3
3	8	7	5	6	2	1	9	4
6	5	4	9	1	3	2	8	7
8	6	2	7	3	9	5	4	1
4	3	1	2	5	6	8	7	9
9	7	5	8	4	1	3	6	2
5	9	3	6	2	4	7	1	8
7	1	8	3	9	5	4	2	6
2	4	6	1	7	8	9	3	5

1. నిలువుగా, అడ్డంగా ప్రతివరుసలోనూ 1 నుంచి 9 వరకు అంకెలను నింపాలి.
2. ఒకసారి రాసిన అంకెను మరోసారి నింపకూడదు.
3. ప్రతి గడిలోనూ నింపిన అంకెను మళ్లీ నింపకూడదు.

సమాధానం రేపటి సంచికలో

డైలీ సుడోకు -65

	3			5	4		6	8
		8	1					
5			2		3		7	
	7		4					5
		9				7		
1					6		4	
	9		5		2			7
					8	3		
3	8		6	4			5	

వాట్సప్!



ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారాన్ని తీసుకోవాలి. మంచి ఆహారాన్ని తీసుకోండి.. ఆరోగ్యంగా ఉండండి. చిక్‌పీస్, స్వీట్ ఆలుగడ్డ కలిపి తీసుకుంటే బాగుంటుంది.

శిల్పాశెట్టి
@TheShilpaShetty



శిల్పాశెట్టిని ట్విట్టర్‌లో ఫాలో అవుతున్న వారి సంఖ్య

5,390,202

కామన్‌మ్యాన్ వాయిస్

నీ విషయంలో నీకు క్లారిటీ ఉండగా.. పక్కనోడు అడిగింది వెధవ ప్రశ్న అని తెలిసినా కూడా, నువ్వు వాడికి సమాధానం చెప్పాలనుకుంటావు చూడు. అక్కడే నీ పతనం మొదలైనట్టు.
-Aryan Krishna

ఎవరి పాలైందిరా.. నాటి జేఏసీ
దోపిడి దొంగలపాలయ్యిందిరా.. నేటి జేఏసీ
కేసీఆర్ పెట్టిన పుట్టరా.. నాటి జేఏసీ
విష పాములతో నిండిందిరా.. నేటి జేఏసీ
అన్ని వర్గాలదిరా.. నాటి జేఏసీ
కులగజ్జిగాల్ల పాలయ్యిందిరా.. నేటి జేఏసీ
-Balsetty Goud Madhagani

వైరల్ వీడియో



బిత్తిరి సత్తి పల్లీలు తిన్నాడు. పల్లీలు తింటే ఏమవుతుందో తెలుసా? ఏమో ఆయన మాటల్లోనే వినండి.

Bithiri Sathi Eating Peanuts To Gain Knowledge | Teenmaar News | V6 News
Total views : 116,729+
Published on Dec 5, 2017

సూక్ష్మధాతు పోషక లోపాలు-నివారణ

- యాసంగిలో చలితో వరి నారుమళ్లు, నాటిన తర్వాత జింకు లోపం కన్పిస్తుంది. నివారణకు లీటరు నీటికి రెండు గ్రాముల జింకు సల్ఫేట్ ద్రావణాన్ని పిచికారీ చేయాలి.
- వేరుశనగలో కూడా జింకు లోపం గమనిస్తే సవరించడానికి ఎకరాకు 400 గ్రాముల చొప్పున జింకు సల్ఫేట్‌ను 200 లీటర్ల నీటిలో కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి.
- నల్లరేగడి నేలల్లో ఇనుము ధాతులోపం నేలల్లో అధిక తేమ ఉన్నప్పుడు కన్పిస్తుంది. నివారణకు ఎకరానికి ఒక కిలో అన్నభేదిని 200 గ్రాముల సిట్రిక్ ఆమ్లంతో కలిపి 200 లీటర్ల నీటిలో కరిగించి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి.
- విత్తేటప్పుడు ఎకరానికి నాలుగు కిలోల బోరాక్స్ వేస్తే వేరుశనగ గింజల అభివృద్ధి బాగుంటుంది.
- నువ్వుల పంటలో యాసంగిలో భాస్వరం ఎరువును సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ రూపంలో వాడితే అదనంగా కాల్షియం, గంధకం లభించి దిగుబడి పెరుగుతుంది.
- పొద్దు తిరుగుడులో గింజలు ఎక్కువగా తయారు కావడానికి పైరు పూత దశలో అంటే ఆకర్షక పత్రాలు వికసించే దశలో లీటరు నీటికి రెండు గ్రాముల బోరాక్స్ కలిపి పిచికారీ చేయాలి.
- చెరుకులో మాంగనీసు లోపం ఏర్పడితే చారలు చారలుగా ఆకులు నిలువునా చీలినట్లు కనబడుతాయి. నివారణకు ఎకరాకు 2.5 కిలోల మాంగనీస్ సల్ఫేట్‌ను 450 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.
- టమాటాలో పూత దశలో లీటరు నీటికి 20 గ్రాముల యూరియాను కలిపి పిచికారీ చేస్తే 15-20 శాతం దిగుబడి పెరుగుతుంది. అలాగే నాటిన 30,45 రోజులకు లీటరు నీటికి 5 గ్రాముల జింకు సల్ఫేట్‌ను కలిపి పిచికారీ చేస్తే 20 శాతం దిగుబడి పెరుగుతుంది.



డాక్టర్ అమరపల్లి గీత
శాస్త్రవేత్త (క్రాప్ ఫిజియాలజి)
ప్రాంతీయ వ్యవసాయ
పరిశోధనా స్థానం, పాలెం

పాలకూర సాగులో మెళకువలు

మారుతున్న ఆహారపు అలవాట్ల నేపథ్యంలో ఖనిజ లవణాలు, విటమిన్లు అధికంగా ఉన్న ఆహారాలకు ప్రాధాన్యం పెరుగుతున్నది. వాటిలో ఆకుకూరలకు అధిక ప్రాధాన్యం ఉన్నది. దాదాపు అన్ని ఆకు కూరలలోకెల్లా అత్యధిక రక్షిత ఆహార విలువ కలిగినది 'పాలకూర'. పుష్కలమైన ఖనిజ లవణాలున్నాయి. అందుకే దీన్ని 'ఖనిజ లవణాల ఘని' అని కూడా అంటారు. ఇందులో ఏ, సీ విటమిన్లు అధికంగా ఉంటాయి. మెత్తని ఫైబర్ సైతం ఉండి, శరీరానికి కావాల్సిన మేర వీటిని అందిస్తుంది. అందుకే మార్కెట్‌లో పాలకూరకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. ఎక్కువ మొత్తంలో సాగవుతున్న ఆకు కూర ఇది. అత్యధిక చవకగా ఇనుము, విటమిన్లు ఈ పంట నుంచి అందుతాయి. రైతులు ఈ పంటను భేషుగ్గా సాగు చేసుకోవచ్చు. తక్కువ కాలంలోనే అందివస్తుంది. పెట్టుబడి వెంటనే తిరిగి వస్తుంది. అయితే విస్తీర్ణమంతా ఒకేసారి కాకుండా, దఫాలుగా నాటుకుంటే మేలు.

వాతావరణం:

పాలకూర ఉష్ణ ప్రాంతపు పంట. అయితే మధ్యస్థ చలి పరిస్థితుల్లో సైతం వస్తుంది. కొంతమేరకు మంచును తట్టుకుంటుంది. అయితే నీటి నిల్వ ఉండే భూములు, మురుగు నీరు పోయే సౌకర్యం లేని భూములు ఈ పంట సాగుకు పనికిరావు. మైదాన, కొండ ప్రాంతాల్లో కూడా సాగు చేసుకోవచ్చు.

నేలలు:

మురుగు నీరు పోయే సౌకర్యమున్న అన్ని నేలల్లో పాలకూర సాగు చేయవచ్చు. అయితే ఇసుక నేలలు, ఒండ్రు నేలలు సాగుకు అత్యంత అనుకూలం. ఆమ్ల నేలల్లో పెరుగుదల తక్కువ. ఆకుకూర బాగా ఎదిగేందుకు ఉదజని సూచిక 6-7 మధ్య ఉండాలి. నేలను 4-6 సార్లు మెత్తగా దున్ని, చదును చేసి, మడులుగా తయారు చేసుకుని నాటుకోవాలి.

రైతులు ఎక్కువగా సాగు చేస్తున్న రకాలు.

- **పూసా ఆల్‌గ్రీన్**
  ఈ రకం పచ్చని మెత్తని ఆకులను ఉత్పత్తి చేస్తుంది. విత్తే సమయాన్ని బట్టి ఆరు కోతల వరకు తీసుకోవచ్చు. దిగుబడి హెక్టారుకు సుమారు 125 క్వింటాళ్లు.

- **పూసాజ్యోతి**
  ఈ రకం వెడల్పైన పచ్చని, మందమైన, మెత్తని రుచిగా ఉంటే ఆకులను ఇస్తాయి. మొక్కలలో ఎదుగుదల చాలా ఎక్కువ. ప్రతి కోత వెంటనే త్వరగా పెరుగుతుంది. 6-8 కోతలు తీసుకోవచ్చు. హెక్టారుకు దాదాపు 200-400 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది.

- **జాబ్‌నగర్ గ్రీన్:**
  ఆకు పచ్చని, దళసరి, మెత్తని ఏకరీతి ఆకులను ఇస్తుంది. సువాసన వస్తుంది. 270 క్వింటాళ్లు హెక్టారుకు దిగుబడి. నేలలో ఉదజని సూచిక 10 పైన ఉన్నప్పటికీ విజయవంతంగా సాగు చేయవచ్చు.

- **పూసా హరిత్**
  చల్లని ప్రాంతాలలో సాగుకు అత్యంత అనువైన రకం. వెడల్పాటి ఆకులు, త్వరగా విత్తనం ఏర్పడదు. అధిక దిగుబడినిచ్చే రకం.

పంటకాలం

అక్టోబర్ నుంచే విత్తుకోవచ్చు. అయితే నవంబర్ నుంచి డిసెంబర్ మాసాల్లో నాటిన పంట మేలైన దిగుబడినిస్తుంది.

విత్తన మోతాదు:

హెక్టారుకు రకాన్ని బట్టి 28-35 కిలోలు.

విత్తే దూరం:

వరుసల మధ్య 20 సెం.మీ, వరుసలలోని మొక్కల మధ్య 10 సెం.మీ దూరం పాటించాలి.

విత్తే విధానం:

ప్రతి విత్తన బంతిలో 2-3 విత్తనాలుంటాయి. వాటిని విడదీసి ప్రతి కుదురుకు ఒకే విత్తనాన్ని విత్తాలి. అనుకూలమైన



పరిమాణంలో మడులు తయారు చేసి, 20 సెం.మీ దూరంలో గీతలు గీయాలి. ఆ సాళ్లలో గింజలు పైపైగా నాటి, వాటిపై పలుచగా మట్టిని చల్లాలి. 3-4 సెం.మీ మించి లోతులో నాటరాదు. నాటిన 8-10 రోజుల్లో మొలకెత్తుతాయి.

ఎరువులు:

చివరి దుక్కిలో హెక్టారుకు 25 టన్నుల బాగా చివికిన పశువుల ఎరు వు వేయాలి. ప్రతి ఆకు కోత తర్వాత హెక్టారుకు 60 కిలోల నత్రజనినిచ్చే ఎరువు పైపాటుగా వేయాలి. దుక్కి అప్పుడే హెక్టారుకు 60 కిలోల భాస్వరం, 40 కిలోల పొటాష్‌ల నిచ్చే ఎరువులను వేయాలి.

అంతరకృషి, నీటియాజమాన్యం:

విత్తిన 20 రోజుల నాటి నుంచి ప్రతి 15 రోజులకొకసారి కలుపు నివారణ, అంతరకృషి చేయాలి. విత్తిన వెంటనే తేలికపాటి నీటి తడినివ్వాలి. ఆ తర్వాత మూడవరోజు ప్రతి 7-10 రోజులకు ఒకసారి చొప్పున నీటి తడులివ్వాలి.

కోత, దిగుబడి

నాటిన 6-8 వారాల తర్వాత ఆకులు కోతకు సిద్ధంగా ఉంటాయి. 3-4 ఇంచుల పొడవున్న చివరి ఆకులను కోయాలి. మొత్తం ఆకులను కాకుండా ఇలా ఒక మొక్క నుంచి దఫాలుగా కోస్తే, ఆకుల దిగుబడి పెరుగుతుంది. సరాసరిన ఒక మొక్క 4-6 కోతలనిస్తుంది. హెక్టారుకు సరాసరిన 80-100 క్వింటాళ్ల దిగుబడి సుసాధ్యం. కోసిన వెంటనే ఆకులను కట్టలుగా కట్టి మార్కెట్‌కు తరలించాలి. గింజలు కట్టకముందే మొత్తం ఆకులను కోయాలి. లేదంటే ఉష్ణోగ్రతలు పెరిగితే పంట పూత కొచ్చి, విత్తనాలు ఇస్తుంది. ఆకుల ఉత్పత్తి తగ్గిపోతుంది.

సస్యరక్షణ

ప్రధానంగా పేను బంక, ఇతర ఆకుల నుంచి రసం పీల్చే పురుగుల తాకిడి ఎక్కు వ. దీంతో ఆకులు ముడుతలు పడి మొక్కలు చనిపోతాయి. వీటిని గుర్తించిన వెంటనే 2 గ్రాముల మలాథియాన్‌ను ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. అయితే పురుగు మందు పిచికారీ చేసిన ఏడు రోజుల తర్వాతే ఆకు కోత చేపట్టాలి.



డాక్టర్ పిడిగెం సైదయ్య
శాస్త్రవేత్త, రాష్ట్ర ఉద్యాన
విశ్వవిద్యాలయం
7780509322

విత్తనోత్పత్తి

పాలకూర సాగు సులభం. అయితే నాణ్యమైన విత్తనం కొరతగా ఉన్నది. రైతులు తమ స్థాయిలో విత్తనోత్పత్తి చేపట్టి తర్వాత సాగుకు వాడుకోవచ్చు. అయితే ఇందుకు కొన్ని మెళకువలు పాటించాలి. కనీసం 1000 మీటర్ల వేర్పాటు దూరం పాటించాలి. వరుసల మధ్య 60 సెం.మీ, మొక్కల మధ్య 30 సెం.మీ దూరం ఉండాలి. క్షేత్ర తనిఖీకి గాను ప్రతి ఐదు వరుసల తర్వాతొక వరుస ఖాళీగా ఉంచాలి. శాఖీయ దశలో, విత్తనం ఏర్పడే దశ, విత్తన సేకరణ సమయంలో మూడో సారి క్షేత్ర తనిఖీలు చేపట్టాలి. ఆకుల లక్షణాల ఆధారంగా, ముందుగా విత్తనాలు ఇచ్చే మొక్కలను కేళీలుగా గుర్తించి ఏరివేయాలి. విత్తనాలు మొక్క మీద ఉదా రంగులోకి మారినప్పుడు మొక్కలు సేకరించాలి. కోత తర్వాత క్షేత్రంలోనే క్యూరింగ్ కోసం ఉంచాలి. ఒకవారం పాటు ఆరబెట్టి ఆ తర్వాత విత్తనం తీయాలి.

విత్తన ఎగుమతికి ప్రోత్సాహం

ప్రపంచంలో విత్తనోత్పత్తికి కావలసిన అత్యంత అనువైన వాతావరణం తెలంగాణ రాష్ట్రం సొంతం. అందుకే తెలంగాణను 'దేశ విత్తన భాండాగారం' నుంచి ప్రపంచ విత్తన భాండాగారంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం. 2020 నాటికి అంతర్జాతీయ విత్తన వ్యాపారంలో భారత ఎగుమతులు ప్రస్తుతం ఉన్న ఒక శాతం నుంచి 10 శాతానికి పెంచే ప్రయత్నం ఉన్నది. గత ఏడాది 'అంతర్జాతీయ విత్తన ధృవీకరణ' (OECD) పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రం 17వేల క్వింటాళ్ల విత్తనం ఎగుమతి చేసింది. ముఖ్యమంత్రి ముందుచూపుతో రాష్ట్రంలో రైతుల ఆదాయం రెట్టింపు చేసేందుకు 'విత్తన పంటల సాగు'కు ధృవీకరణ ఊతమిస్తుంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా 231 పంట రకాలకు OECD జాబితాలో చోటు దక్కింది. వీటిని రైతులు, ప్రభుత్వ రంగ సంస్థల భాగస్వామ్యంతో అంతర్జాతీయ విత్తన మార్కెట్‌కు ఎగుమతి చేసుకోవాలి.

రెండవ జాతీయ టాస్క్‌ఫోర్స్ మీటింగ్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. OECD దేశాలలో గుర్తించిన అన్ని పంటల రకాలు పరీక్షలు నిర్వహించి, మేలైన వాటిలో విత్తన ధృవీకరణ చేపట్టాలి. ఐరోపా యూనియన్ తరహాలో పలు ఆసియా దేశాలతో విత్తన ఎగుమతి యూనియన్ ఏర్పాటు చేయాలి. విత్తన ఎగుమతి మండలాలు



సి. పార్థసారథి ఐఏఎస్
రాష్ట్ర వ్యవసాయ, సహకార కార్యదర్శి

గుర్తించడం, ఎగుమతి దేశాల నియమాలు, నిబంధనలు, విత్తన ప్రమాణాలను విస్తృతంగా ప్రచారంలోకి తీసుకురావాలి. దేశంలోని వివిధ ప్రయోగశాలలో ఫలితాలలో వైవిధ్యాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఏకీకృత నియమాలతో ఒకే తరహా విత్తన ప్రయోగశాలల ఏర్పాటుతోపాటు రాష్ట్ర విత్తన ప్రయోగశాలలను అంతర్జాతీయ విత్తన పరీక్ష సమాఖ్య (ISTA) ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలి. అన్ని రాష్ట్రాల రైతులకు అందుబాటులో ఉండేటట్లు ఉత్తర భారతంలో ఒకటి, దక్షిణ భారతంలో మరొక విత్తన పరిశోధన, శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

సుస్థిర వ్యవసాయ ఉత్పత్తిలో నాణ్యమైన అధిక దిగుబడినిచ్చే విత్తనాలకు ఎనలేని ప్రాధాన్యం ఉన్నది. వైవిధ్య వ్యవసాయ వాతావరణం ఉన్న భారతదేశంలో శీతల, ఉష్ణ,

శీతోష్ణ ప్రాంతాలలో ప్రపంచంలోని అన్ని పంటలు పండుతాయి. అందువల్ల దేశంలో అపార విత్తన సంపద ఉన్నది. రాష్ట్రాలు వైవిధ్య పంటల భాండాగారాలుగా వెలుగుతున్నాయి. అయితే 80వ దశకం నుంచి విత్తనోత్పత్తి విత్తన వాణిజ్యంలో ప్రైవేటు సంస్థల ప్రాతినిధ్యం పెరిగింది. పత్తి, మక్కజొన్న, సజ్జ, జొన్న, వరి, పొద్దుతిరుగుడు, కూరగాయలలో హైబ్రిడ్ రకాల విత్తనోత్పత్తి వీరి చేతుల్లోనే ఉన్నది. ప్రస్తుతం ప్రపంచంలో భారత విత్తన వ్యాపారం విలువ దాదాపు 19,500 కోట్లు. అమెరికా, చైనా, ఫ్రాన్స్, బ్రెజిల్ మొదటి స్థానాల్లో ఉన్నాయి. భారత్‌ది ఐదవ స్థానం.

భారత్‌లో విత్తన ఉత్పత్తి, ఎగుమతుల పరంగా తెలంగాణ రాష్ట్రానిది ఎప్పుడూ మొదటి స్థానమే. విత్తనోత్పత్తిని రైతులకు ఆదాయ వనరులుగా మార్చేందుకు రాష్ట్రం కృత నిశ్చయంతో ఉన్నది. బంగ్లాదేశ్, చైనా, శ్రీలంక, ఇండోనేషియా, ఆఫ్రికా దేశాలు, మధ్య, దక్షిణ అమెరికా దేశాలకు విత్తనాలను ఎగుమతి చేసుకునే అవకాశాలున్నాయి. విత్తనాలు ఎగుమతి చేసేందుకు సిద్ధంగా ఉన్న రైతులు, సంస్థలకు శిక్షణ, లేబిల్స్, ధృవీకరణ పత్రాలుకూడా రైతులకు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయి.

సాగు సూచనలు

పాల ఉత్పత్తికి పచ్చిమేతే మేలు

పాల ఉత్పత్తికి పచ్చిమేతే మేలంటున్నారు పశుసంవర్ధక శాఖ అధికారులు. పాడి రైతులు ప్రతి లీటరు పాల ఉత్పత్తికి 60 నుంచి 70 శాతం మేత, దాణా మీద ఖర్చు చేస్తుంటారు. కొన్ని మెళకువలు పాటిస్తే ఈ ఖర్చు తగ్గించుకునే వీలుంటుంది. పత్తి గింజల చెక్క, సోయా చిక్కుడు గింజలచెక్క, కొబ్బరి పిండి, పాడి పశువుల మేతలోవాడితే పాలలో వెన్నశాతం పెరుగుతుంది. పశువు బరువును బట్టి మేతను నిర్ణయించాలి. ధాన్యపు జాతి లేదా చిక్కుడు జాతి పచ్చిమేతను మేపడం వల్ల బర్రెలు / ఆవుల్లో రోజుకు 6 లీటర్ల పాల ఉత్పత్తి పెరుగుతుంది. దాణా మిశ్రమం పెట్టనవసరం లేదు. ఒక్కో బర్రెకు రోజువారీ రూ.35 నుంచి 40 రూపాయల లోపు వ్యయం చేస్తే సరిపోతుంది. పచ్చి మేత లేనప్పుడే దాణా మిశ్రమం అవసరమవుతుంది. వరిగడ్డి, దాణాతో ఒక్కో బర్రె మేతకు రూ.42 వరకు ఆదా చేసుకున్న వాళ్లు అవుతారు. పాడి పశువులకు రోజువారీ మేత కోసం దాణా కంటే పచ్చిమేతకు ప్రాధాన్యమివ్వడం వల్ల ఖర్చు తగ్గడమే కాకుండా పోషకాలు ఎక్కువగా అందుతాయి. దీనిలో కూడా ధాన్యపు పంటల పచ్చిమేత కన్నా చిక్కుడు జాతి పచ్చిమేతలు వేయడం మంచిది.

పశువుల్లో ఆమ్లా అజీర్తి

పశువులు పిండి పదార్థాలు కలిగిన దాణా లేదా మిగిలిపోయిన అన్నం వంటివి తిన్నప్పుడు ఆమ్లా అజీర్తి సంభవిస్తుంది. సాధారణ పశువుల పెద్ద పొట్టలో ఉండే సూక్ష్మజీవులు పిండి పదార్థాలు, పీచు పదార్థాలను విచ్ఛిన్నం చేసి, ఫాటి ఆసిడ్లను ఉత్పత్తి చేస్తాయి. ఇవే శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తాయి. కానీ పీచు పదార్థాలు తక్కువగా, పిండి పదార్థాలు ఎక్కువగా తీసుకున్నప్పుడు ఈ ప్రక్రియ విఫలమై నెమరువేయడం మందగిస్తుంది. ఈ క్రమంలో పేడలో గాలిబుడగల వంటివి గమనించవచ్చు. పశువు నీరసంగా ఉంటుంది. కొన్నిరోజులకు బరువు కోల్పోతుంది. ఈ లక్షణాలు గమనించిన వెంటనే స్థానిక పశువైద్యులను సంప్రదించి ఆక్సైడ్, సోడియం బైటోనైట్ లేదా సున్నం నీళ్లు పశువులకు తాగించడం వల్ల ఈ సమస్యను అధిగమించవచ్చు.

-నాగరాజు చంద్రగిరి, 80966 77377

గోశాల.. ప్రయోగశాల

గోశాల అనగానె ఆవుల పోషణ, సంరక్షణ మాత్రమే అనుకుంటాం. ఆవుల పెంపకం ద్వారా పాలు, పాల ఉత్పత్తులు పొందడమే అనుకుంటాం. కానీ గోశాలల నుంచి సేంద్రియ ఎరువులను తయారు చేయవచ్చని, తద్వారా రసాయన అవశేషాలులేని పంటలను అందించవచ్చనీ ఈ గో(ప్రయోగ)శాలల ద్వారా నిరూపిస్తున్నారు.

జగిత్యాల మండలం తాటిపెల్లి గ్రామంలో రెండెకరాల్లో జగిత్యాలకు చెందిన డాక్టర్ జనార్దన్, డాక్టర్ శంకర్, నలమాసు నారాయణ, గంప లక్ష్మీరాజంలు కలిసి 1997లో సురభి గోశాలను ప్రారంభించారు. పాడి సంపద అంతరించిపోతున్న నేపథ్యంలో దేశవాళీ ఆవులను పోషించటంతో పాటు సంరక్షించుకోవాలనే ఉద్దేశంతో సురభి గోశాలను ప్రారంభించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే మొదటి గోశాలగా సురభి గోశాల పేరుగాంచింది. మూడు ఆవులతో ప్రారంభమైన గోశాలలో ఇప్పుడు వంద ఆవుల వరకు ఉన్నాయి. గోశాలను ప్రారంభించినప్పటి నుంచి ఏటా నామమాత్రపు రుసుముతో రైతులకు ఆవులను అందజేస్తూ వారి జీవనోపాధికి తోడ్పాటు నందిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయంలో రైతులకు తోడుగా ఉంటున్న ఆవులను యంత్రాలు, రసాయన ఎరువులకు బదులుగా వాడుతున్నారు. రైతులు సేంద్రియ సాగు చేసేలా గోశాలలో అవగాహన కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నారు. రెండెకరాల స్థలంలో ప్రారంభమైన సురభి గోశాల ప్రస్తుతం 40ఎకరాలకు విస్తరించింది. ఇందులో 15ఎకరాల్లో సేంద్రియ పద్ధతిలో కంది, జొన్న పంటలను సాగు చేస్తున్నారు.



నాలుగు ప్రాజెక్టులు

సురభి గోశాలలో నాలుగు రకాల ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. సురభి గోశాల సమీపంలోని 40 ఎకరాల స్థలంలో నాలుగు ప్రాజెక్టుల ఏర్పాటుకు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా స్వచ్ఛమైన పాల సేకరణ, గోవు ఉత్పత్తులు, రైతు శిక్షణ కేంద్రం, ప్రకృతి వ్యవసాయ క్షేత్రం వంటి ప్రాజెక్టుల రూపకల్పన చేసేందుకు సిద్ధమవుతున్నారు.



ప్రకృతి సేద్యం

సురభి గోశాలలో ప్రకృతి సేద్యంలో కూరగాయల సాగు చేస్తున్నారు. కూరగాయల సాగులో భాగంగా టమాటా, వంకాయ, ఉల్లి, తదితర కూరగాయలను పండిస్తున్నారు.

వర్మీ కంపోస్టు, గోబర్ గ్యాస్

సురభి గోశాలలోని రెండు షెడ్లలో వర్మీ కంపోస్టును తయారు చేస్తున్నారు. ఇందులో వానపాములు, ఆవుపేడ, ఆకులతో వర్మీ కంపోస్టును తయారు చేసి పంటలకు ఎరువులుగా వాడుతున్నారు. అలాగే గ్రామంలోని రైతులకు వర్మీ కంపోస్టుపై అవగాహన కల్పించడంతో పాటు రైతులకు వర్మీ కంపోస్టును అందజేస్తున్నారు. సురభి గోశాలలో ఆవు పేడ ద్వారా గోబర్ గ్యాస్‌ను తయారు చేసి గోశాలలో వినియోగిస్తున్నారు.

రైతులకు అవగాహన

సురభి గోశాలలో ప్రతి సంవత్సరం రైతులకు ప్రకృతి సేద్యం, సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ రైతులతో సేంద్రీయ వ్యవసాయం చేయిస్తున్నారు.

స్వచ్ఛమైన పాల సేకరణ

25లక్షల వ్యయంతో స్వచ్ఛమైన ఆవు పాలు సేకరించి ప్రజలకు అందించడమే లక్ష్యంగా అధికంగా పాలిచ్చే దేశవాళీ ఆవులైన సింధు, గిర ఆవులను కొనుగోలు చేయనున్నారు. ప్రకృతి వ్యవసాయంలో సేంద్రియ పద్ధతిలో కూరగాయలు, పండ్ల తోటలు, పూలమొక్కలు, ఔషధ మొక్కల పెంపకానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు.


రైతులకు శిక్షణ కేంద్రం

పాలేకర్ పద్ధతిలో ప్రకృతి వ్యవసాయంపై జిల్లాలోని రైతులందరికి శిక్షణనిచ్చేందుకు 25లక్షల వ్యయంతో రైతు శిక్షణ కేంద్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ శిక్షణ కేంద్రం ద్వారా పెట్టుబడి లేని వ్యవసాయంపై రైతులకు శిక్షణనిస్తారు.ఈ శిక్షణలో భాగంగా వర్మీ కంపోస్టు, గోమూత్రం, గోపేడతో సేంద్రియ ఎరువుల తయారీ నేర్పుతారు. ప్రకృతి సేద్యం ద్వారా సాగు చేసిన పంటలపై క్షేత్ర సందర్శనలు నిర్వహిస్తారు. అలాగే పూలమొక్కలు, ఔషధ మొక్కలు, పండ్ల తోటలు, కూరగాయల సాగుపై రైతులకు అవగాహన పెంచుతారు.లాభదాయకమైన పంట విధానాలపై అవగాహన కల్పిస్తారు.

-బండ స్వామి, జగిత్యాల రూరల్
9052509229

ప్రతి సినిమా పరీక్షే

‘అందమైన ప్రేమకథా చిత్రమిది. చిన్నవయసులోనే దూరమైన ప్రియురాలి కోసం ఓ ప్రేమికుడు సాగించే అన్వేషణ నేపథ్యంలో సాగుతుంది. ఈ సినిమా చూడగానే ‘యాదోం కీ భారత్’ గుర్తుకొచ్చింది’ అని అన్నారు నాగార్జున. ఆయన నిర్మిస్తున్న చిత్రం ‘హలో’. అఖిల్, కళ్యాణి జంటగా నటిస్తున్నారు. విక్రమ్.కె. కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 22న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానున్నది. బుధవారం హైదరాబాద్‌లో నాగార్జున పాత్రికేయులతో ముచ్చటిస్తూ‘ విక్రమ్ సినిమాల్లో ఉండే మ్యాజిక్ ఈ చిత్రంలో కనిపిస్తుంది. ఆ మ్యాజిక్ మనుషుల్ని ఎలా విడదీస్తుంది, ఎలా కలుపుతుందన్నదే ఈ చిత్ర కథ. రొమాన్స్, యాక్షన్ అంశాల కలబోతగా ఉంటుంది. ఆద్యంతం థ్రిల్లింగ్‌గా సాగుతుంది. ఈ నెల 10న వైజాగ్‌లో ఆడియో వేడుకను జరుపనున్నాం. ఈ సినిమాకు నేను వాయిస్‌ఓవర్‌ను మాత్రమే అందించాను. ఇందులో నటించలేదు. నేను నిర్మించిన లేదా నటించిన సినిమా విడుదలవుతుందంటే నాకు పరీక్షలాగే ఉంటుంది. రాత్రుళ్లు నిద్ర పట్టదు. భవిష్యత్తులో మంచి కథలు వస్తే నేను, చైతన్య, అఖిల్ కలిసి నటించడానికి సిద్ధమే. కొన్నాళ్లు నిర్మాణ బాధ్యతల్ని పక్కనపెట్టి నటనపై మాత్రమే దృష్టిసారించాలనుకుంటున్నాను’ అని చెప్పారు.


నాగార్జున

‘పడిపోయా నీ మాయలో’ గీతాలు


‘పడిపోయా నీ మాయలో’ చిత్ర గీతాల్ని ఆవిష్కరిస్తున్న మంత్రి ఈటెల రాజేందర్

‘ప్రస్తుతం సినిమా వృత్తి కొన్ని కుటుంబాలకే పరిమితమైంది. కోట్ల రూపాయలతో రూపొందిన సినిమాలకే ఆదరణ లభిస్తున్నది. ఇలాంటి తరుణంలో తెలంగాణ యువత సినిమా తీయడానికి ముందుకు రావడం గొప్ప సాహసం’ అని అన్నారు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్. అరుణ్‌గుప్తా, సావేరి జంటగా నటించిన చిత్రం ‘పడిపోయా నీ మాయలో’. ఆర్.కె. కాంపల్లి దర్శకత్వం వహించారు. మహేష్ పైడా, భరత్ అంకతి నిర్మించారు. జయ వర్ధన్ స్వరాలను సమకూర్చిన ఈ చిత్ర గీతాలు మంగళవారం హైదరాబాద్‌లో విడుదలయ్యాయి. ఆడియో సీడీలను మంత్రి ఈటెల రాజేందర్ ఆవిష్కరించారు. తొలి ప్రతిని ప్రముఖ దర్శకుడు ఎన్.శంకర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ‘తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత హైదరాబాద్‌లో సినీ పరిశ్రమ అంతరించిపోతుందనే ప్రచారం జరిగింది.అదంతా అవాస్తవం. నేడు హైదరాబాద్ అనేక రకాల సినిమాలకు నిలయంగా మారింది. గతంలో ప్రతిభ, తపన ఉండి అవకాశాల లేమితో తెలంగాణ కళాకారులు రాణించలేకపోయారు. ఉద్యమాలకు సంబంధించిన సినిమాలు కాకుండా వాణిజ్య విలువలతో కూడిన సినిమాలు తీసి విజయాల్ని అందుకున్న సందర్భాలు అరుదు. కరీంనగర్ జిల్లాకు చెందిన వారంతా కలిసి సినిమా తీయడం ఆనందంగా ఉంది. సినిమా విజయవంతమై అందరికి మంచి పేరు తెచ్చిపెట్టాలి’ అని అన్నారు. ‘సామాజిక ఇతివృత్తాలతో పలు లఘు చిత్రాలను రూపొందించిన దర్శకుడు కాంపల్లి యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమాను తెరకెక్కించడం అభినందనీయం’ అని దర్శకుడు శంకర్ చెప్పారు. వినోదాత్మక ప్రేమకథా చిత్రమిదని, చిత్రీకరణ పూర్తయిందని, త్వరలో చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని నిర్మాతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తమ్మారెడ్డి భరద్వాజ, ప్రతాని రామకృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సైరా మొదలైంది


రామ్‌చరణ్ ,సురేందర్‌రెడ్డి

‘ఖైదీనంబర్ 150’ తర్వాత మళ్లీ సెట్స్‌లో అడుగుపెట్టారు చిరంజీవి.‘సైరా నరసింహారెడ్డి’ చిత్రాన్ని మొదలుపెట్టారు. తొలి తరం స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవితకథతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సురేందర్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. కొణిదెల ప్రొడక్షన్స్ పతాకంపై రామ్‌చరణ్ నిర్మిస్తున్నారు. బుధవారం ఈ సినిమా చిత్రీకరణ మొదలైంది. హైదరాబాద్‌లో వేసిన ప్రత్యేక సెట్‌లో ఫైట్‌మాస్టర్ లీ విట్టేకర్ సారథ్యంలో చిరంజీవిపై కీలక పోరాట ఘట్టాలను తెరకెక్కిస్తున్నారు. ఈ నెల 22న వరకు ఈ షెడ్యూల్ సాగుతుందని చిత్ర బృందం పేర్కొన్నారు. చారిత్రక కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్, విజయ్ సేతుపతి, సుదీప్ కీలక పాత్రలను పోషిస్తున్నారు. నయనతార కథానాయికగా నటిస్తున్నది. సినిమాకు మంచి టీమ్ కుదిరిందని, అందరి కెరీర్‌లో ఈ చిత్రం మైలురాయిగా నిలుస్తుందనే నమ్మకముందని రామ్‌చరణ్ ట్విట్టర్ ద్వారా తెలిపారు.


సప్తగిరి

హాస్యనటులు కథానాయకులుగా మారడం తెలుగు చిత్రసీమలో కొత్తేమీకాదు. అలీ, సునీల్‌తో పాటు పలువురు హాస్యనటులు హీరోలుగా అవతారమెత్తి విజయాల్ని అందుకున్నారు. వారి బాటలోనే అడుగులు వేశారు సప్తగిరి. హాస్యనటుడిగా అచిర కాలంలోనే తనకంటూ ఓ ప్రత్యేక తను సృష్టించుకున్న ఆయన ‘సప్తగిరి ఎక్స్‌ప్రెస్’తో హీరోగా తొలి ప్రయత్నంలోనే మంచి విజయాన్ని సొంతం చేసుకున్నారు. సామాజిక ఇతివృత్తాలు,వినోదం మిళితమైన కథలను ఎంచుకుంటూ కథానాయకుడిగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారాయన. సప్తగిరి హీరోగా నటించిన తాజా చిత్రం ‘సప్తగిరి ఎల్.ఎల్.బి’. సాయి సెల్యులాయిడ్ సినిమాటిక్ పతాకంపై డా॥రవికిరణ్ ఈ చిత్రాన్ని నిర్మించారు. చరణ్ లక్కాకుల దర్శకుడు. నేడు ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్నది. ఈ సందర్భంగా సప్తగిరి పాత్రికేయులతో పంచుకున్న సంగతులివి..

పోరాడటమంటే నాకిష్టం!

‘సప్తగిరి ఎల్‌ఎల్‌బీ’ ఎలాంటి న్యాయవాది?

• సామాన్యుడికి ప్రాతినిధ్యం వహించే ఓ న్యాయవాది కథ ఇది. తాను చేపట్టిన ప్రతి పనిలో ఓటమిని ఎదుర్కొనే అతడు ఓ ఉన్నతమైన లక్ష్యం కోసం ఎలాంటి పోరాటాన్ని సాగించాడనేది ఆసక్తిని పంచుతుంది.

సినిమాలో మీ పాత్ర ఎలా ఉండబోతుంది?

• ‘‘జాలీ ఎల్‌ఎల్‌బీ’ అనే హిందీ సినిమా ఆధారంగా రూపొందిన చిత్రమిది. మాతృకను ఉన్నది ఉన్నట్లుగా తెరకెక్కించడం కాకుండా తెలుగు ప్రేక్షకుల అభిరుచులకు తగినట్లుగా వాణిజ్య విలువలు మేళవించి రూపొందించాం. భారతదేశంలో పుట్టిన ప్రతి పౌరుడికి న్యాయపరంగా సమానమైన హక్కులు ఉండాలనే లక్ష్యంతో సామాన్యుల పక్షాన పోరాడే న్యాయవాదిగా నా పాత్ర వినూత్నంగా ఉంటుంది. గ్రామీణ ప్రాంతం నుంచి పట్టణంలో అడుగుపెట్టే లాయర్‌గా కనిపిస్తాను. నేను కనిపించే ప్రతి సన్నివేశం మనసును హత్తుకుంటుంది.

సప్తగిరి అంటే ప్రేక్షకులు వినోదాన్నే ఎక్కువగా ఆశిస్తారు..?

• భావోద్వేగాలతో పాటు నా శైలి వినోదం మిళితమైన కథ ఇది. నేను కనిపించే ప్రతి సన్నివేశం నవ్విస్తుంది. హిందీతో పోలిస్తే కమర్షియల్ హంగులు, హీరోయిజం తెలుగులో ఎక్కువగా కనిపిస్తాయి. పాటలు,పోరాట ఘట్టాలు, డ్యాన్సులు అన్ని కథానుగుణంగానే ఉంటాయి. సినిమాలో చివరి 45 నిమిషాల్లో వచ్చే సన్నివేశాలు ప్రేక్షకుల్ని కట్టిపడేస్తాయి. ఉత్కంఠతో పాటు భావోద్వేగానికి లోనుచేస్తాయి.

తొలి సినిమాతో పోలిస్తే ఈ సినిమా విషయంలో ఎక్కువ ఒత్తిడికిలోనవుతున్నట్లున్నారు?

• తొలి సినిమా కోసం ఎంత ఉత్కంఠతో ఎదురు చూశానో అదే టెన్షన్ ఈ సినిమాకు ఉంది. హాస్యనటుడినైనా నేను శక్తివంతమైన కథతో ప్రేక్షకుల్ని మెప్పించడానికి చాలా కసరత్తులు చేయాల్సివచ్చింది. ఎంతో శ్రమించాను.

హాస్యనటులు హీరోలుగా రాణించలేరనే విమర్శలు ఉన్నాయి. హీరోగా మారి తప్పుచేశాననే ఆలోచన మీకు ఎప్పుడైనా కలిగిందా?

• జీవితంలో పోరాడటమంటే నాకు చాలా ఇష్టం. హీరోగా ప్రయత్నం చేయడంలో తప్పులేదనిపించింది. సహాయదర్శకుడిగా కెరీర్‌ను మొదలుపెట్టిన నేను కాకతాళీయంగా హాస్యనటుడినయ్యాను. ‘సప్తగిరి ఎక్స్‌ప్రెస్’ సినిమాతో హీరోగా మారాను. హాస్యనటుడిగా చాలా సినిమాలు చేశాను. సక్సెస్, ఫెయిల్యూర్స్‌తో సంబంధంలేకుండా ప్రతి సినిమాతో ప్రేక్షకుల్ని నవ్వించడానికి ప్రయత్నించాను. అయితే పదే పదే అలాంటి పాత్రలు చేయడంలో కొత్తదనమేది లేదనిపించింది. వైవిధ్యంగా అడుగులు వేయాలనే కోరిక నాలో బలంగా మొదలైంది. నా ఆలోచనలకు అనుగుణంగా నిజాయితీతో కూడిన మంచి పాత్రలు చేయాలని నిర్ణయించుకున్నాను. ‘సప్తగిరి ఎక్స్‌ప్రెస్’తో తొలి అడుగులో సక్సెస్‌అయ్యాను. ఈ సినిమాతో అదే ఫలితం దక్కుతుందని అనుకుంటున్నాను.

నిర్మాత రవికిరణ్‌తో రెండో సినిమా చేశారు? ఆ అనుభవం ఎలా ఉంది.

• ‘డబ్బులు ఎలాగైనా సంపాదించుకోవచ్చు. కానీ నేను చేసే సినిమా ఉన్నత నిర్మాణ విలువలతో కూడినదై ఉండాలని’ నిర్మాత రవికిరణ్ చాలా ఖర్చు పెట్టి ఈ సినిమా చేశారు. లాభనష్టాల గురించి ఆలోచించకుండా కథకు న్యాయం చేయడానికి తపించారు. నటనపై ఉన్న మక్కువతో రవికిరణ్ ఈ సినిమాలో చిన్న పాత్రను పోషించారు

మీ పేరుతోనే వరుసగా సినిమాలు చేయడానికి కారణమేమిటి?

• ‘సప్తగిరి ఎక్స్‌ప్రెస్’ చిత్రానికి తొలుత ‘కాటమరాయుడు’ అనే పేరును ఖరారు చేశాం. సినిమా పూర్తవుతున్న తరుణంలో ఆ టైటిల్ కావాలని పవన్‌కల్యాణ్ అడగటంతో ఇచ్చేశాము. సెట్స్‌లో నేను చాలా వేగంగా పనిచేస్తుంటాను. నా బాడీలాంగ్వేజ్‌ను దృష్టిలో పెట్టుకొని ‘సప్తగిరి ఎక్స్‌ప్రెస్’ పేరు అయితే బాగుంటుందని అనిపించింది. ఆ పేరు కలిసివచ్చింది. ఆ సెంటిమెంట్‌ను కొనసాగిస్తూ ఈ చిత్రానికి ‘సప్తగిరి ఎల్‌ఎల్‌బీ’ అనే టైటిల్‌ను ఖరారుచేశాం.

భవిష్యత్తులో రీమేక్ కథల్లో నటించడానికి సిద్ధమేనా?

• మంచి కథలు అనిపిస్తే రీమేక్‌లలో నటించడానికి నాకు ఎలాంటి ఇబ్బందిలేదు. ప్రస్తుతం కొందరు దర్శకులు మంచి కథలతో నన్ను సంప్రదిస్తున్నారు.







తెలుగు పరిరక్షణకు సారస్వత పరిషత్ సేవలు ప్రశంసనీయం



సారస్వతపరిషత్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న అయాచితం శ్రీధర్

తెలుగు యూనివర్సిటీ: తెలంగాణలో తెలుగు భాషా పరిక్షణకు పాటుపడుతున్న సారస్వత పరిషత్ సేవలు ప్రశంసనీయమని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ అయాచితం శ్రీధర్ అన్నారు. బుధవారం సారస్వత పరిషత్‌లో అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన 'తెలంగాణ సాహిత్య సౌరభాలు' ఐదోరోజు ప్రసంగ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రపంచ తెలుగు మహాసభలు జరుపుకొంటున్న శుభతరుణంలో తెలంగాణ సాంస్కృతిక పునర్జీవానికి పాటుపడిన మహనీయులను స్మరించుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జే చెన్నయ్య , కోశాధికారి మంత్రి రామారావు, సమన్వయకర్త లలిత తదితరులు పాల్గొన్నారు.



బుధవారం వేములవాడ రాజన్నసన్నిధిలో జరిగిన అష్టావధానంలో మాట్లాడుతున్న రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్

తెలుగును రక్షించుకునే బాధ్యత మనదే

- సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ పిలుపు
- రాజన్న సన్నిధిలో అలరించిన అష్టావధానం

వేములవాడ కల్చరల్: తెలుగు భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ అన్నారు. ప్రపంచ తెలుగు మహాసభల సన్నాహక కార్యక్రమంలో భాగంగా బుధవారం ఇక్కడి రాజన్న దేవాలయ ఓపెన్ స్లాబ్‌పై నిర్వహించిన అష్టావధాన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుకు వన్నె తెచ్చే విధంగా ఈ వేదికపై ఇలాంటి సాహితీ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆలయ వేద పండితుల వేదస్వస్తితో కార్యక్రమం ప్రారంభమయింది.

ఆహూతులను అలరించిన అవధాన ప్రక్రియ: రాజన్న సన్నిధిలో నిర్వహించిన అష్టావధాన ప్రక్రియ ఆహూతులను అలరించింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎనిమిది మంది పృచ్ఛకుల సందేహాల నివృత్తిచేస్తూ, సమస్యాపూరణాన్ని అవధాని తిగుళ్ల శ్రీహరిశర్మ చందోబద్ధంగా చలోక్తిగా చెప్పడంతో శ్రోతలు ఆనంద పరవశులయ్యారు. బంగారు తెలంగాణకోసం కేసీఆర్ చేస్తున్న కృషిపై పృచ్ఛకులు అవధానం చేయమనగా అవధాని అద్భుత పద్యం చెప్పారు. పృచ్ఛకులుగా నిషిద్ధాక్షరితో మామిడిపెల్లి కోటేశ్వరశర్మ, దత్తపదితో ఆవుల మల్లారెడ్డి, సమస్య వెంగళ రామకృష్ణగౌడ్, న్యస్తాక్షరితో స్తంభంకాడి గంగాధర్, సద్యోవర్ణనతో చందప్రకాశ్, పురాణ పఠనంతో శివా భక్త్యార్, చందోభాషణము తిగుళ్ల శ్రీకాంత్‌శర్మ, అప్రస్తుత ప్రసంగంతో నక్క బాలరాజు, సమీక్షకులుగా బొలుగం నాగరాజు, కార్యక్రమ సంధానకర్తగా మామిడిపెల్లి శ్రీనివాస్ వ్యవహరించారు. అనంతరం అవధాని తిగుళ్ల శ్రీహరిశర్మను కలెక్టర్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో దూస రాజేశ్వర్, డీపీఆర్వో దశరథం, డీఎస్పీ అవధాని చంద్రశేఖర్, సంస్కృత కళాశాల ఎఫ్‌ఏసీ ప్రిన్సిపాల్ వంగళ గాయత్రిదేవి, సాహితీ ప్రియులు, సంస్కృత పండితులు పాల్గొన్నారు.



బుధవారం సచివాలయంలో కుతుబ్‌షాహి టూంబ్స్ అభివృద్ధిపై ఆగాఖాన్ ట్రస్ట్‌తో పురావస్తుశాఖ అవగాహనా ఒప్పందంలో భాగంగా పత్రాలు మార్చుకుంటున్న కార్యదర్శి బుర్ర వెంకటేశం తదితరులు

100 కోట్లతో కుతుబ్‌షాహీ టూంబ్స్ అభివృద్ధి

ఆగాఖాన్ ట్రస్ట్‌తో పురావస్తుశాఖ ఒప్పందం


హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కుతుబ్‌షాహి టూంబ్స్ అభివృద్ధిపై ఆగాఖాన్ ట్రస్ట్‌తో తెలంగాణ రాష్ట్ర పురావస్తుశాఖ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ ఒప్పందం ద్వారా ఆగాఖాన్ ట్రస్ట్ సొంతనిధులతో కుతుబ్‌షాహి టూంబ్స్‌ను పరిరక్షించడంతోపాటు రూ.100 కోట్లతో పునర్నిర్మాణ కార్యక్రమాలను చేపట్టేందుకు సంబంధించిన అవగాహన ఒప్పందాలపై ట్రస్ట్ ప్రతినిధులు, రాష్ట్ర పర్యాటక, పురావస్తుశాఖల కార్యదర్శి బుర్రా వెంకటేశం సంతకాలు చేశారు. ఈ సందర్భంగా బుర్రా వెంకటేశం మాట్లాడుతూ ఆగాఖాన్ ట్రస్ట్ చారిత్రక కుతుబ్‌షాహీ సమాధులను అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేవిధంగా తీర్చిదిద్దేందుకు ముందుకు వచ్చిందని చెప్పారు. కొన్నేండ్లలో కుతుబ్‌షాహీ టూంబ్స్ రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని, వాటిచుట్టూ సుందర ఉద్యానాలను పెంచనున్నామని తెలిపారు. ఆగాఖాన్ ట్రస్ట్‌కు ఈ రంగంలో చాలా అనుభవం ఉన్నదని ఢిల్లీలో ఉన్న హుమాయూన్ టూంబ్స్‌ను ఈ ట్రస్ట్ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిందని పేర్కొన్నారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో పురావస్తుశాఖ డైరెక్టర్ డాక్టర్ విశాలాక్షి, ఆగాఖాన్ ట్రస్ట్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు టూయిస్ మండ్రియల్, ఆశిష్‌మర్చెంట్, రితిష్‌నందా పాల్గొన్నారు.

ప్యారి ఇండికా, నీమిసోడ్ మందులపై నిషేధం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: మెసర్స్‌పారీ ఇండియా లిమిటెడ్ వారి 170807 బ్యాచ్ నంబర్ గల అజాదిరక్షన్ 0.15 శాతం ఈసీ (ప్యారీ ఇండికా) , మెసర్స్ సన్‌వర్ధిని ఆగ్రో ప్రైవేటు లిమిటెడ్ వారి 18 బ్యాచ్ నంబర్‌గల అజాదిరక్టిన్ 0.03 శాతం ఈసీ నీమిఫైడ్ క్రిమి సంహారక పురుగుమందులను రాజేంద్రనగర్‌లోని పురుగుమందుల పరీక్షాకేంద్రం నిషేధించింది. వీటిని నాసిరకం మందులుగా నిర్ధారించి నిల్వచేయడం, విక్రయించడాన్ని నిషేధిస్తున్నట్టు తెలిపింది. రైతులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని కోరింది.

నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కేసులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల తయారీ, విక్రయదారులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ కార్యదర్శి సీ పార్థసారథి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్లు, వ్యవసాయాధికారులకు లేఖలు రాశారు.



తెలంగాణ అస్తిత్వ రెపరెపలు

- మన భాష తీయదనం, విలక్షణతకు వేదికలు కానున్న ప్రపంచసభలు
- ఇక్కడి ప్రజల భాషకు వ్యాకరణ గ్రంథం కావాలి
- నమస్తే తెలంగాణ ఇంటర్వ్యూలో తెరసం అధ్యక్షుడు నాళేశ్వరం శంకరం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: హైదరాబాద్‌లో త్వరలో జరుగనున్న ప్రపంచ తెలుగు మహాసభలకు ఒక చారిత్రక ప్రత్యేకత ఉన్నదని తెలంగాణ రచయితల సంఘం (తెరసం) అధ్యక్షుడు నాళేశ్వరం శంకరం అన్నారు. తెలంగాణ భాష తీయదనం, విలక్షణత, సొగసు, సౌందర్యం, ధ్వని, ఉచ్చారణలకు ఈ మహాసభలు వేదికలవుతాయని, తెలంగాణ భాష, సాహిత్య అస్తిత్వ జెండాలు రెపరెపలాడుతాయని ఆయన తెలిపారు. తెలంగాణ భాషకు వ్యాకరణం తీర్చిదిద్దడంపై మహాసభలు దృష్టి నిలుపాలని పేర్కొన్నారు. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు నాళేశ్వరం శంకరం 'నమస్తే తెలంగాణ' ప్రతినిధికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలోని ముఖ్యాంశాలు..

ప్రపంచ తెలుగు మహాసభల విశిష్టత ఏమిటి?

భాష ఒక జీవనది. భాష సొగసు ప్రజల నాల్కల మీదనే ఉంటుంది. ఇందుకు ప్రత్యేక ఉదాహరణలు అవసరం లేదు. నన్నెచోడుడు, పాల్కురికి సోమన వాడిన పదబంధాలు ఇప్పటికీ తెలంగాణ ప్రజల మాటల్లో కనిపిస్తుంటాయి. అయితే భాష చాలా పరిణామం చెందింది. అనేక చారిత్రక కారణాలతో కొద్దిమంది మాట్లాడే భాష వ్యావహారిక భాషగా చలామణిలో ఉన్నది. తెలంగాణ ప్రజల వాడుక భాష, ఉచ్చారణ, ధ్వనికి సంబంధించిన ఒక వ్యాకరణ పుస్తకం రావాల్సిన అవసరం ఉన్నది. ప్రపంచ తెలుగు మహాసభలు ఈ లోటును గమనిస్తాయని నా విశ్వాసం. కావాల్సిన విధంగా పుస్తకాల రూపకల్పన జరుగుతుందని నా ఆకాంక్ష.

తెలంగాణ తెలుగు అణచివేతకు గురైందన్న వాదనలపై మీరేమంటారు?

ప్రస్తుతం మనం ఒక విశాల దృక్పథంతో ఆలోచించాల్సిన సందర్భంలో ఉన్నాం. మనఇల్లు అయిన తెలంగాణకు ప్రపంచ తెలుగు భాషాభిమానులందరినీ ఆహ్వానిస్తున్నాం. అయితే మనందరిలో తెలంగాణ ఉచ్చారణ అగౌరవం పాలైందనే భావన ఉన్నది. వివిధ ప్రాంతాలకు సంబంధించి వాడుకలో ఉన్న భాషకు యాస, మాండలికం, వ్యావహారికం అనే పర్యాయపదాలు ఉన్నాయి. అవి ఏవైనప్పటికీ, ప్రజలు సంరక్షించుకునే భాష జీవద్భాష. ఈమాట అన్ని ప్రాంతాలకూ వర్తిస్తుంది. తెలంగాణ ప్రజలు తెలంగాణ తెలుగు జీవద్భాషను పరిరక్షించారు. వారికి జేజేలు. రావిశాస్త్రి, చాసో, కాళీపట్నం వంటివారు అక్కడి మాండలికాలను రాసి, అక్కడి జీవభాషను బతికించారు. ఈ వరుసలో తెలంగాణ రచయితలు గొప్ప ప్రయోగాలు చేశారు. చాలా పేర్లు ఉదహరించగలను.

పూర్వ తెలంగాణ కవులలో తెలంగాణ భాషను పరిరక్షించినవారి గురించి చెప్పండి

మొదటివరుసలో నన్నెచోడుడు, పాల్కురికి సోమన వంటి మహనీయుల గురించి మనం తప్పకుండా చర్చించాలి. వారు తెచ్చింది భాషా విప్లవమే.

ఇంటర్మీడియట్ వరకు తెలుగు తప్పనిసరి చేయడంపై..

ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు తెలుగు తప్పనిసరి అనేది గొప్పనిర్ణయం. ఈ విషయంలో ప్రభుత్వాన్ని అభినందించాల్సిందే. మహాసభల సందర్భంగా ఈ నిర్ణయం తీసుకోవడంతో చర్చనీయాంశమైంది. అయితే తెలంగాణలో మాట్లాడుకునే భాషకు ఒకప్రామాణికమైన వ్యాకరణాన్ని రూపొందించుకోవాల్సిన అవసరం ఉన్నది. ఒకటో తరగతి నుంచి మనం మాట్లాడుకునే మాటలతోనే పాఠ్యాంశాలు ఉండేవిధంగా జాగ్రత్తలు తీసుకుంటే బాగుంటుంది. తద్వారా తెలుగు తప్పనిసరిగా తెలంగాణలో దేదీప్యమానమవుతుంది.

తెలుగు సభల సంరంభం

మొదటిపేజీ తరువాయి...

పర్యవేక్షణలో ఇంజినీర్లు బీ మోహన్, ఏఎం యూసుఫ్ హుస్సేన్, జీ దయాకర్‌రెడ్డి, ఎం చంద్రశేఖర్, జే కృష్ణారావు వీటి బాధ్యతలు చూస్తున్నారు.

స్వాగత తోరణాలు నెలకొల్పేది ఇక్కడే..

నగరాన్ని ఆనుకుని ఉన్న జాతీయ రహదారులతోపాటు గ్రేటర్ హైదరాబాద్‌వ్యాప్తంగా స్వాగత తోరణాలను ఏర్పాటుచేస్తున్నారు. ఇందుకోసం 90 ప్రాంతాలను ఎంపికచేశారు. సాగర్ రింగ్‌రోడ్, హయత్‌నగర్ బస్‌స్టాప్, ఎల్బీనగర్, ఆరాంఘర్ నుంచి బహదూర్‌పుర, శంషాబాద్ (కేఎల్‌సీసీ ఎదురుగా), వనస్థలిపురం, టీవీ టవర్, సైదాబాద్, ఒవైసీ దవాఖాన (చాంద్రాయణగుట్ట), ఎంజీబీఎస్ బస్‌స్టాప్, మీరాలం, సాగర్ సొసైటీ బంజారాహిల్స్ రోడ్ నం.2, జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు, అయ్యప్ప సొసైటీ, హైటెక్‌సిటీ (హైటెక్స్), కొండాపూర్ క్రాస్ రోడ్స్, ఆల్విన్ క్రాస్ రోడ్స్, మియాపూర్, కూకట్‌పల్లి మెట్రో, కుత్బుల్లాపూర్, చింతల్, జీడిమెట్ల క్రాస్‌రోడ్స్ (సుచిత్ర వద్ద), కొంపల్లి ఫ్లైఓవర్, మౌలాలి, మల్కాజిగిరి, ఉస్మానియా యూనివర్సిటీ ప్రవేశద్వారం, చిలుకలగూడ, తిరుమలగిరి, నేరేడ్‌మెట్ క్రాస్‌రోడ్స్, ఏఎస్‌రావు నగర్, ఎన్‌జీఆర్‌ఐ, రైల్ నిలయం, సికింద్రాబాద్ స్టేషన్, జూబ్లీ బస్‌స్టేషన్, లిబర్టీ అంబేద్కర్ విగ్రహం, బషీర్‌బాగ్ ఫ్లైఓవర్, శంకర్‌మఠ్, కాచిగూడ స్టేషన్, ఎల్బీ స్టేడియం ప్రవేశద్వారం, లలిత కళాతోరణం ప్రవేశద్వారం, పబ్లిక్‌గార్డెన్స్, కోఠి, హైదర్‌గూడ క్రాస్‌రోడ్స్, హిమాయత్‌నగర్ క్రాస్‌రోడ్స్, రాజ్‌భవన్ రోడ్, నెక్లెస్‌రోడ్ స్టేషన్, ఉప్పల్ చెరువుకుంట, ఉప్పల్ ఎంట్రీ పాయింట్, లాలాగూడ బ్రిడ్జి, తార్నాక, ఆర్పీ రోడ్, కట్టమైసమ్మ, తూంకుంట, శామీర్‌పేట ఓఆర్ఆర్ రోడ్, అల్వాల్ క్రాస్‌రోడ్స్, బోయిన్‌పల్లి కమాన్, కేబీఆర్ పార్కు, తెలంగాణ భవన్, లంగర్‌హౌజ్, పీవీ ఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే, ఎన్టీఆర్ మార్గ్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్-బేగంపేట, ఎంజే కాలేజీ-బంజారాహిల్స్, ప్యాట్నీ సెంటర్, నాంపల్లి రైల్వేస్టేషన్, సీఎం క్యాంపు కార్యాలయం వద్ద స్వాగత తోరణాలను ఏర్పాటు చేస్తున్నారు.

13వతేదీ నాటికి సర్వం సిద్ధం: టీ చిరంజీవులు, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు, హెచ్‌ఎండీఏ కమిషనర్

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు మహాసభలకు ఏర్పాట్లను ఈ నెల 13వ తేదీకల్లా పూర్తిచేస్తాం. ఎంపిక చేసిన 90 ప్రాంతాల్లో స్వాగత తోరణాలను ఏర్పాటు చేస్తాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫైర్‌వర్క్స్, లేజర్ షో నిర్వహిస్తాం.

300 మంది పద్యకవులతో కవిసమ్మేళనం

ప్రపంచ తెలుగు మహాసభలను ఘనంగా నిర్వహించడంలో భాగంగా దాదాపు 300మంది పద్యకవులతో కవిసమ్మేళనం నిర్వహించనున్నారు. బుధవారం నాటికి 300 పేర్లు నమోదు చేసుకున్నారు. 600 మంది కవులతో వచనకవితా సమ్మేళనం నిర్వహించనున్నారు. రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ ఏర్పరిచిన కమిటీలు బుధవారం వరుస సమావేశాలను నిర్వహించాయి. పద్యకవులు పెద్ద సంఖ్యలో తమ పేర్లు నమోదు చేసుకోవడంతో నిర్వాహకులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. పేర్లు నమోదు చేసుకున్న అందరికీ అవకాశం కల్పించాలని నిర్ణయించారు. పద్యం విశిష్టతను చాటి చెప్పేలా పద్యకవుల కవిసమ్మేళనం ఏర్పాటుచేస్తున్నారు. ఆన్‌డ్యూటీ సౌకర్యం కల్పించడంతో భాషా పండితులు తమ ప్రతిభను కనబరిచేందుకు ముందుకు వస్తున్నారు. కవుల సంఖ్యను పరిమితం చేయకుండా అందరినీ ఆదరించాలని, అవకాశాలు ఇవ్వాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి.

మహాసభలో పాల్గొనే తెలుగు టీచర్లకు టీఏ, డీఏ

ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరయ్యే తెలుగు ఉపాధ్యాయులకు టీఏ, డీఏ సదుపాయాన్ని విద్యాశాఖ కల్పించింది. ఈ మేరకు చర్యలను తీసుకోవాలని కోరుతూ జిల్లా విద్యాధికారులకు విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీచేశారు.

కార్టూన్ల ప్రదర్శన

ప్రపంచ తెలుగు మహాసభల్లో కార్టూన్ల ప్రదర్శన నిర్వహించనున్నట్టు సాహిత్య అకాడమీ అధ్యక్షులు నందిని సిధారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు భాష, తెలంగాణ భౌగోళికత, సాంస్కృతిక వైభవం, పండుగలు, సామెతల ఆధారంగా ఉండే కార్టూన్లను ప్రదర్శనకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న కార్టూనిస్టులు ఏ-3 సైజులో కార్టూన్లు వేసి పంపించాలి. వ్యాఖ్య తెలుగులోనే ఉండాలి. కార్టూన్‌తోపాటు కార్టూనిస్ట్ పేరు, చిరునామా, ఫోన్ నంబరు, కార్టూన్ తన స్వంతమనే హామీపత్రం జతచేయాలి. ఈ ప్రదర్శన నిర్వాహకులుగా కార్టూనిస్టులు మృత్యుంజయ్, శంకర్, నర్సిం వ్యవహరిస్తారు. కార్టూన్లను డిసెంబర్ 10లోగా wtmscartoon@gmail.comకు మెయిల్ చేయాలి. ప్రదర్శనలో పాల్గొన్నవారికి సర్టిఫికెట్, నగదు బహుమతి అందిస్తారు. ప్రదర్శించిన కార్టూన్లను పుస్తకం రూపంలో తీసుకువస్తారు.

మహాసభలకు మరికొన్ని కమిటీల ఏర్పాటు

ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా బుధవారం మరికొన్ని కమిటీలను ఏర్పాటుచేశారు. భాషా సదస్సుల కమిటీ, గేయతత్వ, అవధాన, మహిళా సాహిత్య, బాల సాహిత్య, చరిత్ర కమిటీలను ఏర్పాటుచేసినట్లు తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ నందిని సిధారెడ్డి తెలిపారు.

మహిళా సాహిత్య కమిటీ

పోల్కంపల్లి శాంతాదేవి, ఆచార్య సూర్య ధనుంజయ్, జూపాక సుభద్ర, అనిశెట్టి రజిత, ఆచార్య వేలూరి శ్రీదేవి, ఆచార్య కడిమిళ్ల లావణ్య, ఆచార్య త్రివేణి, షాజహానా, జ్వలిత, చక్రవర్తుల లక్ష్మీనర్సమ్మ, బండారు సుజాతాశేఖర్, నెల్లుట్ల రమాదేవి, కొండపల్లి నీహారిణి.

బాలసాహిత్య కమిటీ

ఎం చిత్తరంజన్, ఐతా చంద్రయ్య, వేదాంతం సూరి, వాసాల నర్సయ్య, పత్తిపాక మోహన్, వేదకుమార్, దాసరి వెంకటరమణ, వీఆర్ శర్మ.

భాషా సదస్సుల కమిటీ

ఆచార్య రవ్వా శ్రీహరి, కపిలవాయి లింగమూర్తి, కే రామచంద్రమూర్తి, అల్లం నారాయణ, కే శ్రీనివాస్, కట్టా శేఖర్‌రెడ్డి, వర్దెల్లి మురళి, డాక్టర్ నలిమెల భాస్కర్, డాక్టర్ మలయశ్రీ. డాక్టర్ వెలిచాల కొండల్‌రావు.

చరిత్ర కమిటీ

ఘంటా చక్రపాణి, డాక్టర్ డీ రాజిరెడ్డి, ద్యావనపల్లి సత్యనారాయణ, హరగోపాల్, కుర్రా జితేంద్రబాబు, కావూరి శ్రీనివాస్, మల్లేపల్లి లక్ష్మయ్య.

గేయతత్వ కీర్తనల కమిటీ

తిరుమల శ్రీనివాసాచార్య, పీ భాస్కరయోగి, గోరటి వెంకన్న, సుద్దాల అశోక్‌తేజ, చంద్రబోస్, కందికొండ యాదగిరి, చెన్నకేశవ రెడ్డి, వడ్డేపల్లి కృష్ణ, వారిజారాణి, శ్రేష్ఠ.

బీసీల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా చర్యలు

- బీసీ ప్రతినిధులతో సీఎం కేసీఆర్ జరిపే సంప్రదింపులు కనిపించడంలేదా?
- కాంగ్రెస్, టీడీపీలను నిలదీసిన టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కర్నె

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉన్నపుడు కాంగ్రెస్ పార్టీ బలహీనవర్గాల అభ్యున్నతికి తీసుకున్న చర్యలు శూన్యమని ఎమ్మెల్సీ కర్నెప్రభాకర్ దుయ్యబట్టారు. కాంగ్రెస్, టీడీపీలు బీసీలను కేవలం ఓటుబ్యాంకుగా మాత్రమే చూశాయన్నారు. బుధవారం టీఆర్ఎస్ శాసనసభా పక్ష కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణరాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రభుత్వం ప్రతి అంశంపై కూలంకషంగా అధ్యయనం చేస్తున్నదని, ఇప్పుడు బీసీల సమగ్రాభివృద్ధిపై స్వయంగా ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అన్నిపార్టీల్లోని బీసీ ప్రజాప్రతినిధులతో సమావేశమై, చర్చించి నివేదికను రూపొందిస్తున్నారని చెప్పారు. లోతైన అధ్యయనం, సునిశిత పరిశీలన లేకుండా, ఆర్భాటంగా, పటాటోపం కోసం సీఎం కేసీఆర్ పనులు చేయడన్న విషయం తెలంగాణ ప్రజలకు తెలుసునని చెప్పారు. గాంధీభవన్‌లోని ఏసీగదుల్లో కూర్చొని కొందరు కాంగ్రెస్ నాయకులు మొసలికన్నీళ్లు కారుస్తున్నారని మండిపడ్డారు. సీఎం సూచనలతో మంత్రులు ఈటల రాజేందర్, జోగు రామన్న, ఇతర ప్రజాప్రతినిధులు ఏడాదిపాటు బీసీల స్థితిగతులపై అధ్యయనం చేశారని, మూడురోజులపాటు శాసనసభ కమిటీహాలులో అన్ని పార్టీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశమైన సంగతి కాంగ్రెస్ నేతలకు కనిపించలేదా? అని ప్రశ్నించారు. బీసీల హక్కులు, అభ్యున్నతి కోసం పోరాటం చేస్తున్నవారి అభిప్రాయాలను, సూచనలను కూడా కేసీఆర్ తీసుకున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అసలు ఏనాడైనా ఎంబీసీల గురించి ఆలోచించిందా? అని కర్నె ప్రభాకర్ నిలదీశారు. తెలంగాణ ముఖ్యమంత్రి చొరవ తీసుకొని ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేశారని, రూ.వెయ్యికోట్లు కేటాయించారని గుర్తుచేశారు. రాష్ట్ర ఐటీమంత్రిపై కాంగ్రెస్ ఎమ్మెల్యే డీకే అరుణ విమర్శలు చేయడం సరికాదని, తెలంగాణ ఉద్యమంలో కేటీఆర్ పాల్గొన్న విషయం అరుణకు తెలియదా? అని నిలదీశారు. ఇప్పటికీ కేటీఆర్ ఉద్యమ కేసుల విచారణ కోసం కోర్టులకు వెళ్తున్న విషయాన్ని ఆమె తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. కొలువుల కొట్లాట సభ వేదికకు శ్రీకాంతాచారి పేరుపెట్టారని, అతడి మరణానికి కారణమైన కాంగ్రెస్, టీడీపీ నేతలు ఆ వేదికపై ఎలా కూర్చుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్



బుధవారం మాసబ్‌ట్యాంక్‌లో ఎస్సీ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవిని సన్మానిస్తున్న ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి

దళితుల సంక్షేమానికి అంకితభావంతో కృషి

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి మూడేండ్లయిన సందర్భంగా పిడమర్తి రవి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని దళితుల సంక్షేమానికి తెలంగాణ సర్కారు ప్రత్యేక ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి పేర్కొన్నారు. చైర్మన్ పదవి చేపట్టి మూడేండ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం సంక్షేమభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి తన పట్ల నమ్మకంతో అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వహిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో ఎస్సీలు అందరికీ అందేలా సంబంధిత విభాగాల ద్వారా కృషి చేస్తున్నామని, దళితులను అన్నిరంగాల్లో అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామని పిడమర్తి రవి చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దళితులకు మూడెకరాల వ్యవసాయ భూమిని పంపిణీని సర్కారు చేపట్టిందని పేర్కొన్నారు. 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి ఈ ఏడాది నవంబరు చివరినాటికి 11,878.12 ఎకరాల వ్యవసాయ భూమిని రూ.509.26 కోట్లకు కొనుగోలు చేసి 4559 కుటుంబాలకు పంపిణీ చేశామని రవి వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం 10 వేల ఎకరాల భూపంపిణీకి చర్యలు చేపట్టామని చెప్పారు. పంటల సాగుకోసం 2758 మంది లబ్ధిదారులకు రూ.11.24 కోట్ల ఆర్థిక సహకారం అందించినట్లు తెలిపారు. దళితుల ఆర్థిక ప్రగతిని దృష్టిలో ఉంచుకొని ఉపాధికల్పనకు 2014-15 నుంచి 2016-17 ఆర్థిక సంవత్సరం వరకు 69,783 మంది లబ్ధిదారులకు రూ.691.52 కోట్ల సబ్సిడీ రుణాలు అందజేశామన్నారు. దళిత కుటుంబాలు గుడుంబా బారిన పడకుండా ఉండేందుకు గాను పునరావాస పథకం కింద ఎక్సైజ్ శాఖ 1037 కుటుంబాలను గుర్తించిందని, అందులో ఈ ఏడాది 1012 కుటుంబాలకు రూ.20.16 కోట్లు ఉపాధికల్పనకు ఆర్థిక సహాయం అందించామన్నారు. విదేశీవిద్యను అభ్యసించే దళిత విద్యార్థులకు గతంలో రూ.10 లక్షలు ఆర్థిక సహకారం అందించేవారని సీఎం కేసీఆర్ ప్రత్యేకదృష్టితో ఆ మొత్తాన్ని రూ.20 లక్షలకు పెంచారని, హాస్టళ్లలోని డైట్ చార్జీలను సైతం పెంచినట్లు పిడమర్తి రవి పేర్కొన్నారు.

పిడమర్తి రవికి సత్కారం

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా మూడేండ్ల పదవీకాలం పూర్తయిన సందర్భంగా పిడమర్తి రవిని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి సన్మానించారు. ఎస్సీల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చేయూతతో కార్పొరేషన్ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని వారు ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఎండీ లచ్చిరామ్ బూక్యా, జీఎం ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే పట్టాదార్ పుస్తకాలు

- జనవరి 26 నుంచి పంపిణీకి అధికారుల ప్రయత్నం
- మరో పది రోజుల్లో పూర్తికానున్న భూరికార్డుల ప్రక్షాళన
- తుది ప్రొసీడింగ్స్ కోసం 15 నుంచి గ్రామాల్లో తహసీల్దార్ల పర్యటన

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ప్రభుత్వం ప్రత్యేక భద్రతా ప్రమాణాలతో పకడ్బందీగా రూపొందిస్తున్న పట్టాదార్ పాస్ పుస్తకాలు త్వరలోనే రైతుల చేతికి అందనున్నాయి. జనవరి 26వ తేదీ నుంచి పంపిణీ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు సమాచారం. భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమం మరో పది రోజుల్లో పూర్తి కానున్నది. ఇంకా ఏవైనా పనులు మిగిలిఉంటే ఈ నెలాఖరునాటికి పూర్తిచేయనున్నారు. పట్టాదార్ పాస్‌పుస్తకాల పంపిణీని త్వరగా ప్రారంభించాలన్న సీఎం కే చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు అధికారులు ముమ్మరంగ

మీ సహకారానికి అభినందనలు

- జీఈఎస్‌కు పకడ్బందీ భద్రత కల్పించారు
- డీజీపీ, ఏడీజీలకు నీతిఆయోగ్ సీఈవో అమితాబ్‌కాంత్ లేఖ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ప్రపంచ పారిశ్రామికవేత్తల సదస్సు (జీఈఎస్-2017)ను ప్రశాంతంగా, దిగ్విజయంగా పూర్తిచేసేందుకు పకడ్బందీ భద్రత కల్పించారని డీజీపీ మహేందర్‌రెడ్డి, అడిషనల్ డీజీ (లాఅండ్‌ఆర్డర్) అంజనీకుమార్‌ను నీతిఆయోగ్ సీఈవో అమితాబ్ కాంత్ ప్రశంసించారు. ఈ మేరకు అంజనీకుమార్‌కు అమితాబ్‌కాంత్ బుధవారం లేఖ రాశారు. 150 దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలంతా ఒక్కచోట చేరి, అనేక అంశాలపై ఫలవంతమైన చర్చలు జరిపేందుకు జీఈఎస్-2017 వేదికైందన్నారు. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఈ సదస్సును విజయవంతం చేయడంలో అనేక విభాగాల అధికారుల భాగస్వామ్యం ఉందని తెలిపారు. ప్రత్యేకించి పోలీసుశాఖ తరపున పూర్తి సహకారం అందించినందుకు మీకు, మీ బృందానికి భారత ప్రభుత్వం, నీతిఆయోగ్ తరపున అభినందనలు తెలియజేస్తున్నానని అమితాబ్‌కాంత్ పేర్కొన్నారు.



అమితాబ్‌కాంత్

ఉద్యోగాలు ఇచ్చేలా యువత ఎదుగాలి

- అంబేద్కర్ వల్లే తెలంగాణ సాధ్యమైంది: మంత్రి జగదీశ్‌రెడ్డి
- వృత్తినైపుణ్య శిక్షణకు న్యాక్‌తో ఎస్సీ కార్పొరేషన్ ఒప్పందం



బుధవారం న్యాక్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి తదితరులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఏదో ఒక ఉద్యోగం సంపాదించడం కాకుండా, మరొకరికి ఉద్యోగాలిచ్చే స్థాయికి యువత ఎదుగాలని విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖల మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం అంబేద్కర్ 61వ వర్ధంతిని పురస్కరించుకొని హైటెక్స్‌లోని న్యాక్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం దళిత విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ, న్యాక్ మధ్య బుధవారం న్యాక్ కార్యాలయంలో ఒప్పందం కుదిరింది. ఎస్సీ అభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌మిశ్రా, ఎస్సీ కార్పొరేషన్ వీసీ, ఎండీ లచ్చిరాం భూక్యా, జీఎం బీ ఆనంద్‌కుమార్, న్యాక్ డైరెక్టర్ జనరల్ భిక్షపతి అధికారికంగా ఒప్పంద పత్రాలను మార్చుకొన్నారు. ఈ సందర్భంగా శిక్షణకు ఎంపికైన విద్యార్థులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ.. సివిల్ ఇంజినీరింగ్ కోర్సు పూర్తిచేసి ఉద్యోగాల్లేక ఇబ్బందిపడుతున్న యువతలో వృత్తి నైపుణ్యాన్ని పెంచి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు శిక్షణ ఇస్తామన్నారు. మూడునెలల శిక్షణలో ఒక్కో విద్యార్థికి రూ.44వేలు ఖర్చు చేయనున్నట్టు తెలిపారు. శిక్షణ పూర్తయ్యాక ఉద్యోగావకాశాలు కల్పించే ఏర్పాట్లు చేస్తామన్నారు. భారతజాతికి అంబేద్కర్ అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన రూపొందించిన రాజ్యాంగం వల్లనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని తెలిపారు. దేశం గర్వించేలా హైదరాబాద్‌లో అంబేద్కర్ స్మారక మందిరంతో పాటు 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో డైరెక్టర్లు శాంతి, చిరంజీవి పాల్గొన్నారు.



తన నివాసంలో సింకోని ప్రతినిధిని శాలువాకప్పి సత్కరిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సింక్రోని ప్రతినిధులకు సన్మానం

సమాజ అభివృద్ధిలో కార్పొరేట్ వ్యవస్థ బాధ్యత కీలకమని మంత్రి జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తన నివాసంలో సింక్రోని సంస్థ సీవోవో కర్ట్ గ్రాస్ హీయం, ప్రతినిధులు టామ్ అర్కరీ, కతే వోగ్ట్, పైసల్ ఖాన్, సునీల బిజ్జూనీ, రమేశ్‌బాబు, వెంకట్‌ను సన్మానించారు. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న అమెరికాకు చెందిన సింక్రోని సంస్థ గతంలో సూర్యాపేట నియోజకవర్గంలోని ఆరు గ్రామాల్లో ప్రజల భాగస్వామ్యంతో నీటిశుద్ధి కేంద్రాలను ఏర్పాటుచేయడాన్ని మంత్రి అభినందించారు. భవిష్యత్‌లోనూ ఈ తరహా సేవలు అందించేందుకు ముందుకురావాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో కార్పొరేట్ సంస్థలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.



ఆస్ట్రేలియాలోని విక్టోరియా రాష్ట్రంలో హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న విక్టోరియా ఇన్‌స్టిట్యూట్ సీఈవో అర్జున్ నూరపనేని

ఆస్ట్రేలియా పర్యటనలో నాయిని బిజీబీజీ

- పారిశ్రామిక దిగ్గజాలు, ఎన్నారైలతో వరుస భేటీలు

హైదరాబాద్: ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి విక్టోరియా రాష్ట్రంలో బుధవారం బిజీగా గడిపారు. విక్టోరియాలోని పారిశ్రామిక దిగ్గజాలు, ప్రవాస భారతీయ ప్రముఖులు, ప్రఖ్యాత విక్టోరియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సీఈవో అర్జున్ సూరపనేని, హాన్‌క్రెఫ్ ఒందర్‌ర్యేయే ఎంపీ హాన్ అలాన్ గ్రిఫిన్, వీఐటీ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ రిచర్డ్ కార్టర్‌తో వరుసగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో ఐటీ, ఫార్మారంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఆస్ట్రేలియా పారిశ్రామికవేత్తలను నాయిని ఆహ్వానించారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకున్న అవకాశాలు, ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహాల గురించి వారికి వివరించారు. తెలంగాణ, ఆస్ట్రేలియాల మధ్య వాణిజ్య, వ్యాపార సంబంధాల పెంపు కోసం సహకరించాలని కోరారు. ప్రవాస భారతీయులు ఆస్ట్రేలియాకు చేస్తున్న సేవలను ఆ దేశ అధికార, అనధికార ప్రముఖులు ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వీ శ్రీనివాస్‌రెడ్డి, అహ్మద్ ఆజం అలీ, తెలంగాణ బిజినెస్ కౌన్సిల్ ఫోరం సభ్యుడు నల్లా ప్రవీణ్‌రెడ్డి, కపిల్ కాట్పల్లీ, వినయ్ కోల్కాప్పే, ఆనంద్ చుక్క, మిథున్ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతతో వేగంగా నేర పరిశోధన

- ఫింగర్ ప్రింట్స్ బ్యూరో సహకారంతో 600 కేసుల్లో పురోగతి
- 159 మంది నిందితుల అరెస్టు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: టెక్నాలజీ వినియోగంతో నేరాల పరిశోధన వేగవంతం కావడంతోపాటు నిందితులను గుర్తించడం మరింత సులువవుతున్నది. రాష్ట్ర పోలీసులు నూతన టెక్నాలజీని అందిపుచ్చుకుని కేసుల పరిష్కారంలో వేగంగా అడుగులు వేస్తున్నారు. ఫింగర్ ప్రింట్స్ బ్యూరో సహకారంతో ఈ ఏడాదిలో ఇప్పటివరకు మొత్తం 600 కేసులకు సంబంధించిన వేలిముద్రలను సరిపోల్చి నిందితులను గుర్తించారు. దీని ఆధారంగా 159 మంది నిందితులను అరెస్టు చేసినట్టు ఫింగర్ ప్రింట్స్ బ్యూరో ఉన్నతాధికారులు తెలిపారు. వీటిలో దోపిడీ కేసులకు సంబంధించిన నిందితుల సమాచారం కూడా ఉన్నదని, ఈ ఏడాదిలో ఇప్పటివరకు రూ.4.05 కోట్ల సొత్తు తిరిగి స్వాధీనం చేసుకున్నట్టు అధికారులు వివరించారు. అదేవిధంగా 20 గుర్తు తెలియని శవాల వివరాలను కనుక్కోగలిగినట్టు వెల్లడించారు. జర్మనీకి చెందిన పాపిలోన టెక్నాలజీతో ఏ రోజు వచ్చిన నమూనాలను అదేరోజు గుర్తించి రిపోర్టులు ఇస్తున్నట్టు పేర్కొన్నారు.



నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్, ఆర్ విద్యాసాగర్‌రావు చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న కేంద్ర జలసంఘం మాజీ చైర్మన్ ఝా తదితరులు

అంకితభావానికి చిరునామా విద్యాసాగర్‌రావు

- ఇంజినీర్ల సంస్మరణ సభలో సీడబ్ల్యూసీ మాజీ చైర్మన్ ఝా

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: నీటిపారుదలరంగ నిపుణుడు, తెలంగాణ ప్రభుత్వ ఇరిగేషన్ మాజీ సలహాదారు ఆర్ విద్యాసాగర్‌రావు.. నిబద్ధత, అంకితభావానికి చిరునామాగా నిలుస్తారని కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) మాజీ చైర్మన్ ఝా పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంత నీటి వాటాల విషయంపై ఆయనకు అపారమైన అవగాహన ఉన్నదన్నారు. నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ 68వ వర్ధంతి సందర్భంగా బుధవారం జలసౌధలో తెలంగాణ ఇంజినీర్ల సంస్మరణ దినాన్ని నిర్వహించారు. ఈ ఏడాది ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో పనిచేస్తూ మరణించిన ఇంజినీర్లను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఈలు, రిటైర్డ్ ఇంజినీర్ల సంఘం నేతలు రామిరెడ్డి, శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, వేణుగోపాల్‌రావు, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యకు సర్కారు కృషి

- విజన్-2024 కోసం విద్యాశాఖ, ఉన్నత విద్యామండలి ప్రణాళికలు
- డిమాండ్‌కు తగ్గట్టు సీట్లు ఉండేలా కసరత్తు
- ఇంజినీరింగ్‌తో సహా అన్ని కళాశాలల్లో భాళీగా మిగులుతున్న సీట్లపై దృష్టి
- పడిపోతున్న బోధనా సామర్థ్యాల పెంపునకు చర్యలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించింది. ఇంజినీరింగ్, ఎంబీఏ, ఎంసీఏతో పాటు డిగ్రీ, పీజీ కాలేజీల్లో నాణ్యమైన విద్యావిధానాన్ని అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకుసాగుతున్నది. ఇందుకోసం రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ, రాష్ట్ర ఉన్నత విద్యామండలి సంయుక్తంగా విజన్ -2024 కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. ఐదేండ్ల తర్వాత ఏ కోర్సుల్లోనూ సీట్లు మిగిలిపోకుండా డిమాండ్‌కు తగ్గట్టుగా అందుబాటులో ఉండేలా, ఉన్నత ప్రమాణాలతో విద్యనందించేలా ఏర్పాట్లుచేస్తున్నాయి. ఉద్యోగ, ఉపాధి కోర్సులను ఎలా అందించాలి? కోర్సులను పరిశ్రమలకు ఎలా అనుసంధానం చేయాలి? అన్న అంశాలపై ఉన్నత విద్యామండలి అధికారులు దృష్టిపెట్టారు. చుదువుకునే సమయంలోనే ఉద్యోగాలకు బాటలు వేసుకునేలా ఐటీశాఖ సహకారంతో ఉన్నత విద్యాశాఖ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఐదు యూనివర్సిటీల్లో ఇంక్యుబేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. విద్యార్థులు ఉపాధి పొందుతూ.. పదిమందికి ఉపాధి కల్పించేలా పకడ్బందీ ప్రణాళికలను రూపొందిస్తున్నట్టు ఉన్నత విద్యామండలి అధికారులు తెలిపారు.

ప్రైవేటులో సీట్ల ఖాళీలు.. అరకొరగా బోధన సామర్థ్యాలు

ప్రభుత్వ కళాశాలల్లో తొలివిడత కౌన్సెలింగ్‌లోనే సీట్లు నిండుతున్నా.. ప్రైవేటులో మాత్రం 50శాతం సీట్లు మిగులుతున్నాయి. సీట్లు, కోర్సులు, సెక్షన్ల వారీగా అనుమతులు తీసుకున్నా అవి నిండకపోవడంతో తిరిగి తగ్గించుకుంటున్న దాఖలాలు ఉన్నాయి. ప్రైవేటు కళాశాలల్లో ఫ్యాకల్టీ కొరత ఉంది. ప్రస్తుతం పాఠాలు చెప్తున్నవారిలోనూ సగంమందికి బోధన సామర్థ్యాలు ఉండడంలేదని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆదేశాల ప్రకారం యూనివర్సిటీల అధికారులు నిర్వహించిన తనిఖీల్లో బయటపడింది. 2017-18 విద్యాసంవత్సరంలో ఇంజినీరింగ్ కాలేజీల్లో 97,961 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 68,594 సీట్లు మాత్రమే నిండాయి. బీఫార్మసీ కాలేజీల్లో 10,283 సీట్లకు 8,158, ఎంబీఏలో 32,710 సీట్లకు 28,068 సీట్లు నిండాయి. దోస్త్-2017 ప్రవేశాల్లోనూ భారీగా సీట్లు మిగిలాయి. డిగ్రీ కాలేజీల్లో ఈ ఏడాదిలో 4,32,652 సీట్లు ఉండగా 2,28,654 సీట్లు మాత్రమే నిండాయని, 2,03,998 సీట్లు మిగిలాయని దోస్త్ అధికారులు ధ్రువీకరించారు. 2014-15లో మొత్తం సీట్లు 5,23,291 ఉండగా.. 3,06,230, 2015-16లో 5,43,668 సీట్లు ఉండగా 4,27,240 సీట్లు మాత్రమే నిండాయి. 2016-17లో 5,95,015 సీట్లు ఉండగా 2,23,535 సీట్లు మిగిలాయని ఉన్నత విద్యామండలి గణాంకాల విభాగం లెక్కలు పేర్కొంటున్నాయి. 2017-18లో 6,37,018 సీట్లు అందుబాటులో ఉండగా 3,58,178 సీట్లు మాత్రమే నిండాయి.

ఇంటింటికీ ఇంటర్నెట్

మొదటిపేజీ తరువాయి...

తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్‌కు విజయ బ్యాంక్ 561 కోట్ల రూపాయలు రుణాన్ని అందించే పత్రాలను బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ సత్యనారాయణ రాజు మంత్రికి అందించారు. వచ్చే డిసెంబర్ నాటికి రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ ఇంటర్నెట్ అందించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్య , వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఈ మార్పులను ప్రపంచానికి చూపేందుకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని నాలుగు గ్రామాల్లో చేపడుతున్న టెక్నాలజీ డెమాన్‌స్ట్రేషన్ నెట్‌వర్క్ జనవరి మొదటివారంలో పూర్తవుతుందని అధికారులు మంత్రికి తెలిపారు. రాష్ట్రంలో ఇంటింటికీ ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఒనగూరే ప్రయోజనాలను ఈ నెట్‌వర్క్ తెలియజేస్తుంది. ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టులో 10 ప్రముఖ కంపెనీలు పాలుపంచుకొంటున్నాయి. ఫైబర్‌గ్రిడ్‌తో పాటుగా హైదరాబాద్ ఫార్మాసిటీకి సంబంధించిన భూసేరణ, అనుమతుల ప్రక్రియపై కూడా మంత్రి కేటీఆర్ ఈ సమావేశంలో సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి త్వరలోనే పర్యావరణ అనుమతులు వస్తాయని అధికారులు వివరించారు. టీఎస్ఐఐసీ చేపట్టిన పలు ఇతర ప్రాజెక్టులు, పార్కుల నిర్మాణ పురోగతి వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. టీహబ్-2, ఇమేజ్ టవర్, టీవర్క్స్ ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. టీవర్క్స్ భవనం తాలుకు డిజైన్లను సిద్ధం చేయాలని, వచ్చే ఏడాది మే నెలాఖరుకు టీ వర్క్స్ పనులు పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమలశాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్‌రంజన్, పలువురు అధికారులు పాల్గొన్నారు.



బేగంపేట క్యాంపు కార్యాలయంలో పరిశ్రమలు, ఐటీశాఖల మంత్రి కే తారకరామారావుకు రూ.561 కోట్ల రుణ పత్రాలను అందజేస్తున్న విజయబ్యాంకు డిప్యూటీ జీఎం సత్యనారాయణ. చిత్రంలో ఐటీశాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్‌రంజన్ తదితరులు

వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ

- అన్న చిరుకు ద్రోహం చేసినవారిని దెబ్బకొడుతాం
- తండ్రి సీఎం అయితే కుమారుడు సీఎం కావాలా?
- వైఎస్ జగన్ లక్ష్యంగా పవన్ విమర్శలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఏపీలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, వైసీపీలకు మద్దతు ఇవ్వబోమని.. ఒంటరిగానే పోటీచేస్తామని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ స్పష్టంచేశారు. ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు తనకు బంధువులు కారని, ప్రజలే బంధువులని చెప్పారు. బుధవారం విశాఖపట్నంలోని డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డీసీఐ) ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ముమ్మిదిరోజులుగా చేపట్టిన దీక్షకు మద్దతు తెలిపారు. డీసీఐ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సోమవారం ఆత్మహత్య చేసుకున్న ఉద్యోగి వెంకటేశ్ కుటుంబసభ్యులను పరామర్శించారు. డీసీఐ ప్రైవేటీకరణ చేయవద్దని ప్రధానికి లేఖ రాసినట్టు ఆయన తెలిపారు. ప్రైవేటీకరణను ఆపకుంటే విశాఖ నుంచి బీజేపీకి ఓటమి మొదలవుతుందని హెచ్చరించారు. తండ్రి ముఖ్యమంత్రిగా పనిచేస్తే, కుమారుడు కూడా సీఎం అవుతానంటే ఎలా అని వైఎస్ జగన్‌ను లక్ష్యంగా చేసుకొని విమర్శించారు. 'రాజకీయాల్లో మంచిని ఆశించే పరిస్థితిలేదు. కొంతమంది వేల కోట్ల డబ్బు వెనుకేసుకున్నారు. అందుకే వైసీపీని వ్యతిరేకిస్తున్నా' అని చెప్పారు. అన్న చిరంజీవికి ద్రోహం చేసినవారిని గుర్తుపెట్టుకున్నాం.. ఆనాడు పీఆర్పీ ఓటమి బాధ కలిగిందన్నారు. ఓటమికి కారణమైన వారిని జనసేనతో దెబ్బకొడుతామన్నారు. చంద్రబాబు కూడా వాడుకొని వదిలేస్తారని కొందరు చెప్పారని, ఆ విషయం తనకు తెలుసని వ్యాఖ్యానించారు. తాను రాజకీయాల్లోకి వచ్చేందుకు దేశంకోసం పరితపించిన లాల్‌బహదూర్ శాస్త్రి, సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్, నెహ్రూ, అంబేద్కర్‌లే స్ఫూర్తినిచ్చారని తెలిపారు. సినిమా అన్నం పెట్టిందని, రాజకీయాల్లోకి రావాలని 2003లో అమ్మానాన్నలతో చెప్పానని గుర్తుచేసుకొన్నారు.



డీసీఐ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖపట్నంలో దీక్ష చేపట్టిన వారికి మద్దతు తెలిపి మాట్లాడుతున్న జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.
PUB1291
ప్రత్యేక పరిమిత టెండరు ప్రకటన నం. E.252/TRD/Tender/01/2017-18 తేది : 16-11-2017కు సవరణ

పని పేరు : ద.మ. రైల్వేలో సెక్షనింగ్ డయాగ్రామ్స్ మరియు 25kv ACలో SWS & ట్రాక్షన్ సబ్‌స్టేషన్స్ యొక్క లొకేషన్ ప్లాన్స్ మరియు వైరింగ్ డయాగ్రామ్స్, జనరల్ పవర్ సప్లై ఏర్పాట్లతో కలిపి OHE పెర్గింగ్ ప్లాన్స్ తయారీ మరియు సర్వే - సవరణ ప్రమరణ కొరకు ఆమోదం-Reg.
సబ్జెక్ట్ వర్క్ కొరకు రూ. 71,28,641/- విలువ గల NITతో టెండరు కోరబడినది. మూసివేయు తేది/సమయం 22/12/2017న 15.00 గం॥. పై టెండరు డాక్యుమెంట్‌లో దిగువ మార్పులు చేయబడినవి.
గమనిక :-
1) అర్హతా ప్రమాణాలలో మాడిఫికేషన్
2) అప్‌డేట్ చేసిన టెండరు డాక్యుమెంట్ : సవరణ డాక్యుమెంట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.
3) టెండరుదారు, అప్‌డేట్ చేసిన టెండరు డాక్యుమెంట్‌లో మాత్రమే అంకెలు మరియు పదాలలో పర్సంటేజి రేట్లను కోట్ చేయాలి.
అన్ని ఇతర నియమ నిబంధనలు యథాతథం.
చీఫ్ ఎలక్ట్రికల్ డిస్ట్రిబ్యూషన్ ఇంజినీర్, సికింద్రాబాద్

బహిరంగ టెండరు ప్రకటన నం. 03/B/M/DSL/Pest Control/2017 తేది : 05-12-2017 PUB1292
దిగువ పని కొరకు ప్రతిదానికి ఎదురుగా తెలిపిన తేదీలు & సమయం వరకు ఇ-టెండరులో పాల్గొనుటకు దిగువ సంతకందారు టెండరుదారులను కోరుచున్నారు.
టెండరు నం. : 03/B/M/ DSL/ Pest Control/ 2017, తేది : 05-12-2017.
పని పేరు: మూడు సంవత్సరాల కాలానికి డీజిల్ లోకోషెడ్, విజయవాడ వద్ద DEMU కోచ్‌ల డిస్‌ఇన్‌ఫెక్షన్ మరియు పెస్ట్ కంట్రోల్.
పని సుమారు విలువ : రూ. 3,39,282/-
పూర్తిచేయు కాలం : 03 సంవత్సరాలు
ట్రీటమెంట్ ఫ్రీక్వెన్సీ : నెలవారీ నెల
బయానా : రూ. 6,790/-
టెండరు మూసివేయు తేది, సమయం : 10-01-2018న 15.00 గం॥
సంప్రదింపు నం. : 0866-2577314, 0866-2767955 (DME's ఆఫీస్/డీజిల్ లోకోషెడ్/ద.మ.రైల్వే/ విజయవాడ లోని టెండరు సెక్షన్)
డివిజనల్ మెకానికల్ ఇంజినీర్ (డీజిల్), విజయవాడ

ఇ-టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా) PUB1250
భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (పనులు), దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో దిగువ పనుల కొరకు ఇ-టెండరు కోరుచున్నారు.
NIT No.: E (GS)/CN/ 23/2017-2018, తేది : 05-12-2017.
పని పేరు: టెండరు నం. 38-2017-18-E-GS-CN-BZA-విజయవాడ డివిజన్-విద్యుత్ నిర్వాణ యూనిట్లలో పనులు చేపట్టుట కొరకు సెక్షన్‌లో సిబ్బంది మరియు అధికారుల కదలికల వినియోగార్థం రెండు క్యాబ్‌లతో మహింద్రా 3200 లేదా ఇటీవలి మోడల్ వంటి 2 టన్నుల సామర్థ్యపు పికప్ ట్రక్ ఒకటి అద్దెకు తీసుకొనుట.
అంచనా వ్యయం : రూ. 3,78,000/-
బయానా : రూ. 7,560/-
డాక్యుమెంట్ ధర : రూ. 2000/-
పూర్తిచేయు కాలం : 12 (పన్నెండు) నెలలు
ముగింపు తేది : 09-01-2018న 15.00 గంటల వరకు
1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ **http://ireps.gov.in**కు లాగిన్ కండి.
2) బయానా మరియు టెండర్ డాక్యుమెంట్ ధర యొక్క చెల్లింపు IREPS నందు ఆన్‌లైన్‌పై ఏర్పాటు చెయ్యబడిన నెట్ బ్యాంకింగ్/పేమెంట్ గేట్‌వే ఫెసిలిటీల ద్వారా మాత్రమే జరుపవలెను.
3) టెండరు దాఖలు చేయు కాలవ్యవధిలో అనగా టెండరు ముగింపుకు ముందస్తుగా పదిహేను రోజుల్లోగా టెండరుదారులు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చెయ్యాలి.
4) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.
డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ /పనులు/ సికింద్రాబాద్

ఇ-టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా) PUB1234
భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (పనులు), దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో దిగువ పనుల కొరకు ఇ-టెండరు కోరుచున్నారు.
NIT No.: E (GS)/CN/ 24/2017-2018, తేది : 06-12-2017.
పని పేరు: టెండరు నం. 32-2017-18-E-GS-CN-BZA-విజయవాడ డివిజన్-నరసాపూర్ స్టేషన్ వద్ద స్టేబ్లింగ్ లైన్ ఓ-లేయింగ్ మరియు 16 కోచ్‌ల వసతికి 375 మీటర్ల పిట్ లైన్ నిర్మించుటకు సంబంధించి పిట్ లైటింగ్, క్యాట్‌వాక్ లైటింగ్, బ్యాటరీ చార్జింగ్ పాయింట్స్, ప్రి-కూలింగ్ పాయింట్స్ మరియు పోర్టల్ లైటింగ్ సౌకర్యాల యొక్క విద్యుదీకరణ-విద్యుత్ సౌకర్యాలు.
అంచనా వ్యయం : రూ. 1,35,43,239/-
బయానా : రూ. 2,17,720/-
డాక్యుమెంట్ ధర : రూ. 5,000/-
పూర్తిచేయు కాలం : 12 (పన్నెండు) నెలలు
ముగింపు తేది : 11-01-2018న 15.00 గంటల వరకు
1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ **http://ireps.gov.in**కు లాగిన్ కండి.
2) బయానా మరియు టెండర్ డాక్యుమెంట్ ధర యొక్క చెల్లింపు IREPS నందు ఆన్‌లైన్‌పై ఏర్పాటు చెయ్యబడిన నెట్ బ్యాంకింగ్/పేమెంట్ గేట్‌వే ఫెసిలిటీల ద్వారా మాత్రమే జరుపవలెను.
3) టెండరు దాఖలు చేయు కాలవ్యవధిలో అనగా టెండరు ముగింపుకు ముందస్తుగా పదిహేను రోజుల్లోగా టెండరుదారులు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చెయ్యాలి.
4) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.
డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ /పనులు/ సికింద్రాబాద్

బహిరంగ ఇ-టెండరు ప్రకటన నం. & తేది C/E.221/ELS/LGD/RC/283A/ 17-18/24, Dt.05.12.2017 PUB1295
క్రింది పనుల కొరకు దిగువ సంతకందారుచే అనుభవము కలిగిన కాంట్రాక్టర్ల నుండి ఇ-టెండర్లు కోరబడినవి.
Tender No. & Dt: C/E.221/ ELS/ LGD/ RC/283A, తేదీ: 05-12-2017
పని వివరణ: రెండు సంవత్సరాల కాలానికి లాలాగూడ, ఎలక్ట్రిక్ లోకో షెడ్డు సిబ్బంది క్యాంటిన్ వద్ద కుకింగ్, సర్వింగ్ & క్లీనింగ్.
టెండరు విలువ: రూ.29,04,782/-, **బయానా:** రూ.58,100/-,
టెండరు ఫారం ధర : రూ.3,000/-,
పూర్తిచేయుకాలం: రెండు సం॥లు.
ముగియు మరియు తెరుచు తేది & సమయం: 10.01.2018, 15.00 గం॥లు & 10.01.2018, 15.15 గం॥లు
ఆఫరు చెల్లుబాటు: టెండరు తెరుచు తేదీ నుండి 90 రోజులు
టెండరు డాక్యుమెంటు దాఖలు: IREPS వెబ్‌సైట్ "www.ireps.gov.in" ద్వారా
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ELS, లాలాగూడ, సికింద్రాబాద్.

Tender Notice No.Y/X/P. Hire Vehicle /01/HYB/2017 తేది: 05-12-2017 PUB1296
పనిపేరు: బహిరంగ టెండరు ద్వారా కార్యాలయ కొరకు రైల్వేలచే కొత్త వాహనము కేటాయింపు వరకు లేదా 02 సం॥ల కాలానికి RPF పోస్టు కాచిగూడ/హైదరాబాద్ డివిజన్ వాడుఉపయోగించుటకు పనికిరాక వదిలివేయబడిన TATA సుమో AP10K-1980 స్థానంలో ఒక నాన్-AC ఫోర్ వీలర్ మల్టీ యుటిలిటీ వాహనం అద్దెకి తీసుకొనుట.
పరిమాణం: 01 వాహనం
సుమారు విలువ: రూ.8,64,000/-,
బయానా: రూ.17,2

సెన్సెక్స్	నిఫ్టీ
32,597 ↘ 205	10,044 ↘ 74

ముడి చమురు (బ్రెంట్) 62.73 డాలర్లు

బంగారం ధరలు

ముంబై (రూ.లలో)

24 క్యారెట్లు	29,135
22 క్యారెట్లు	28,985
వెండి (కిలో)	37,305

విదేశీ మారకం

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
అమెరికా డాలర్	58.63	67.98
బహ్రెయిన్ దినార్	158.78	181.96
కువైట్ దినార్	176.36	219.62
సౌదీ రియాల్	15.59	18.48
యూఏఈ దిర్హామ్	15.96	18.65

చికెన్ ధరలు

	(రూ.లలో)
ఫారం ధర	78.00
రిటైల్ లైవ్	92.00
డ్రెస్డ్	129.00
స్కిన్‌లెస్	152.00

నెక్ (వంద గుడ్లకు)

	(రూ.లలో)
హైదరాబాద్	410-00
రంగారెడ్డి	410-00
మెదక్	410-00
కరీంనగర్	410-00
వరంగల్	410-00
రిటైల్ ప్రైస్	4-70

వెంటాడిన ద్రవ్యోల్బణం

నిరాశపరిచిన ఆర్బీఐ ద్రవ్యసమీక్ష ■ కీలక వడ్డీరేట్లు యథాతథం ■ 6.7 శాతం వద్దే వృద్ధిరేటు అంచనా

ముంబై, డిసెంబర్ 6:

ఊహించినట్లుగానే ద్రవ్యోల్బణం ఆందోళనలు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ద్రవ్యసమీక్షను ప్రభావితం చేశాయి. కీలక వడ్డీరేట్ల జోలికి వెళ్లకుండానే ఈసారి ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్షను ఆర్బీఐ ముగించింది. రెపో రేటు (వాణిజ్య బ్యాంకులకు ఇచ్చే రుణాలపై ఆర్బీఐ వసూలు చేసే వడ్డీరేటు)ను 6 శాతం వద్దే, రివర్స్ రెపో రేటు (ఆర్బీఐకి ఇచ్చిన రుణాలపై వాణిజ్య బ్యాంకులు పొందే వడ్డీ రేటు)ను 5.75 శాతం వద్దే ఉంచింది. ఆరుగురు సభ్యులున్న ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ)లో రవీంద్ర హెచ్ ధోలాకియా మాత్రమే పావు శాతం వడ్డీ రేట్ల కోతకు మద్దతు పలుకగా, మిగతా వారంతా కూడా దానికి విభేదించారు. ఫలితంగా గృహ, ఆటో రుణాలపై బ్యాంకులు వడ్డీరేట్లను తగ్గిస్తాయన్న ఆశలు ఆవిరయ్యాయి. మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ రేటును 6.5 శాతంగా ఉంచినట్లు ఆర్బీఐ ఈ సందర్భంగా తెలిపింది. ఇక ఈ ఆర్థిక సంవత్సరం (2017-18) ద్వితీయార్ధం (అక్టోబర్-మార్చి)లో ద్రవ్యోల్బణం అంచనాను 4.2-4.6 శాతం నుంచి 4.3-4.7 శాతానికి పెంచిన ఆర్బీఐ.. వృద్ధిరేటు అంచనాను మాత్రం యథాతథంగా 6.7 శాతంగానే ఉంచుతున్నట్లు ప్రకటించింది. ఈ జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో 6.3 శాతానికి జీడీపీ పుంజుకున్న విషయం తెలిసిందే. అయినప్పటికీ ఆర్బీఐ గవర్నర్ ఊర్జిత్ పటేల్ నేతృత్వంలో రెండు రోజులు సమావేశమైన ఎంపీసీ మాత్రం ఈసారి జీడీపీ అంచనాల్ని సవరించకపోవడం గమనార్హం. కాగా, ద్రవ్యోల్బణంపై కమిటీ మాట్లాడుతూ..'వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం మధ్యంతర లక్ష్యాన్ని సాధించడానికి కఠిన నిర్ణయాలు తప్పట్లేదు. ఆహార, ఇంధన ధరలు, ఇంటి అద్దెలు పెరుగుతున్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 7వ వేతన సంఘం చేసిన సిఫార్సుల్లో హౌసింగ్ రెంట్ అలవెన్స్ (హెచ్ఆర్ఏ)ను పెంచడం, వచ్చే ఏడాది వరకు ఉత్పత్తి పరిమితంగానే ఉండాలన్న ఒపెక్ దేశాల నిర్ణయం.. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల పెంపునకు దారి తీస్తుండటం వంటివి ద్రవ్యోల్బణం లక్ష్యాలను దెబ్బతీస్తున్నాయి' అన్నది. ఇక బ్యాంకులకు కేంద్రం ప్రకటించిన ఆర్థిక సాయంపై పటేల్ స్పందిస్తూ..ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో మరిన్ని సంస్కరణలకు ఇది దోహదపడనుందన్నారు. మరోవైపు ఏఏఏ- రేటింగ్ కార్పొరేట్ కంపెనీల ఫారెక్స్ లోన్ల రీఫైనాన్స్‌కు దేశీయ బ్యాంకుల విదేశీ శాఖలకు ఆర్బీఐ అనుమతినివ్వడం పట్ల ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం ప్రైవేట్ రంగ పెట్టుబడులకు ఊతమిస్తుందని, మొండి బకాయిల బెడదను తగ్గిస్తుందని ఎస్‌బీఐ చైర్మన్ రజ్నీశ్ కుమార్, ఐసీఐసీఐ బ్యాంక్ సీఈవో చందా కొచ్చర్ అభిప్రాయపడ్డారు.

డిజిటల్ లావాదేవీలకు ఊతం



నగదేతర (డిజిటల్) లావాదేవీలకు ఊతమిచ్చేలా డెబిట్ కార్డు లావాదేవీలపై చార్జీలను హేతుబద్ధీకరించింది ఆర్బీఐ. చిరు వ్యాపారులు సైతం నగదుకు బదులుగా కొనుగోలుదారుల నుంచి డెబిట్ కార్డు చెల్లింపులను స్వీకరించేలా వ్యాపారి రాయితీ రేటు (ఎండీఆర్)ను సవరించింది. రూ.20 లక్షల వరకు వార్షిక టర్నోవర్ కలిగిన చిన్న వ్యాపారులు ఆన్‌లైన్ లావాదేవీలు లేదా పాయింట్ ఆఫ్ సేల్స్ (పీవోఎస్) మెషీన్ల ద్వారా డెబిట్ కార్డులపై జరిపే ఒక్కో లావాదేవీకి రూ.200 పరిమితి వరకు 0.40 శాతంగా ఎండీఆర్ చార్జీని నిర్ణయించింది. రూ.20 లక్షలు మించి వార్షిక టర్నోవర్ ఉన్న వ్యాపారులకు రూ.1,000 వరకు ఎండీఆర్ చార్జీని 0.90 శాతంగా ప్రకటించింది. జనవరి 1 నుంచి ఈ కొత్త రేట్లు అమల్లోకి వస్తాయని ప్రకటించింది. పెద్ద నోట్ల రద్దు తొలినాళ్లలో నగదు కొరత కారణంగా పుంజుకున్న డిజిటల్ లావాదేవీలు.. తిరిగి కరెన్సీ చలామణి పెరుగడంతో నానాటికీ తగ్గిపోతున్న విషయం తెలిసిందే.

ఆర్థిక లక్ష్యాలపై జాగ్రత్త



కొన్ని రాష్ట్రాలు వ్యవసాయ రుణాలను రద్దు చేస్తుండటం, పెట్రోలియం ఉత్పత్తుల విషయంలో విలువ ఆధారిత పన్ను (వ్యాట్), ఎక్సైజ్ సుంకాన్ని తగ్గిస్తుండటం, వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)లో గరిష్ఠ స్థాయి శ్లాబులనుంచి వివిధ రకాల వస్తువులను దిగువ స్థాయి శ్లాబుల్లోకి చేర్చుతుండటం వంటివి ఆర్థిక లక్ష్యాలను దెబ్బతీస్తున్నాయని, ఇది ద్రవ్యోల్బణానికి ఆజ్యం పోసేలా ఉన్నాయని ఆర్బీఐ హెచ్చరించింది. ముఖ్యంగా జీఎస్టీ వసూళ్లు పడిపోతున్నాయని, ఈ క్రమంలో ప్రభుత్వ ఆదాయం తగ్గడం, వ్యయం పెరిగిపోవడంపట్ల ఆందోళన వ్యక్తం చేసింది. ద్రవ్యపరమైన లక్ష్యాల సాధనకు ఆర్థిక క్రమశిక్షణ అవసరమని కేంద్రానికి సూచించింది.



పరపతి సమీక్ష అనంతరం ఆర్బీఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్‌తో డిప్యూటీ గవర్నర్లు కనుంగో, ఎన్ఎస్ విశ్వనాథన్, విరాల్ ఆచార్య.

ముఖ్యాంశాలు

- రెపో రేటు **6** శాతమే
- రివర్స్ రెపో రేటు **5.75** శాతంగా కొనసాగింపు
- మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ రేటు, బ్యాంక్ రేటు **6.25%**
- క్యూ-3లో **4.3** శాతానికి, క్యూ-4లో **4.7** శాతానికి పెరిగిన ద్రవ్యోల్బణ అంచనా.
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో **6.7%** వృద్ధిరేటు అంచనా యథాతథం
- ఫిబ్రవరి 6,7న ద్రవ్య పరపతి తదుపరి సమావేశం

పారిశ్రామిక రంగం అసంతృప్తి

'కీలక వడ్డీరేట్లను యథాతథంగా ఉంచడం నిరాశ కలిగించింది. వృద్ధిరేటుకు దోహదపడేలా ఆర్బీఐ నిర్ణయాలుంటాయని ఆశించాం. వడ్డీరేట్లను తగ్గిస్తే వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలకు ఊతమిచ్చేలా ఉండేది'
- సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ

'ఆర్బీఐ ద్రవ్యసమీక్షను ద్రవ్యోల్బణం ప్రభావితం చేసింది. జీడీపీ మరింత పెరుగడానికి ఉన్న అవకాశాలు చేజారాయి. పెట్టుబడుల వ్యయం తగ్గాల్సిన అవసరం ఎంతైనా ఉంది'
- అసోచామ్ అధ్యక్షుడు సందీప్ జజోడియా

'ఎగుమతిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాల్లో ఆర్బీఐ మమేకం కావాల్సి ఉంది. వడ్డీరేట్లను తగ్గిస్తే మరింత ద్రవ్యలభ్యత ఉండేది'
- ఈఈపీసీ ఇండియా చైర్మన్ టీఎస్ భాసిన్

'వడ్డీరేట్లు తగ్గితే నిర్మాణ రంగంలో కొనుగోళ్లకు అవకాశాలు పెరిగేవి. గృహ రుణాలపై నెలసరి వాయిదా చెల్లింపుల (ఈఎంఐ) భారం తగ్గేది'
- క్రెడాయ్ ఉపాధ్యక్షుడు మనోజ్ గౌర్

నాలుగేండ్లలో ఖనిజ ఉత్పత్తి రెట్టింపు

6.7 కోట్ల టన్నులకు చేరుకోనున్న ఎన్ఎండీసీ ప్రొడక్షన్

హైదరాబాద్, డిసెంబర్ 6:

జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ (ఎన్ఎండీసీ) ఉత్పతి వేగాన్ని పెంచింది. 2022 నాటికి 6.7 కోట్ల టన్నుల ఖనిజాన్ని ఉత్పత్తి చేయాలనుకుంటున్నట్లు కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బైజేంద్ర కుమార్ తెలిపారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో నమోదైన 3.4 కోట్ల టన్నులతో పోలిస్తే రెండింతలు పెరుగనున్నదన్న మాట. ఇందుకోసం పలు రాష్ట్రాల్లో ఉన్న గనులపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, ఇప్పటికే సంస్థ ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్‌లలో గనులను ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. సంస్థను ప్రారంభించి 60 ఏండ్లు పూర్తైన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అంతర్జాతీయ వ్యాపారాన్ని మరింత బలోపేతం చేయడానికి పలు కీలక చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.3,196 కోట్ల మేర పెట్టుబడి పెట్టిన సంస్థ.. ఈ ఏడాది రూ.3,500 కోట్ల నిధులను ఖర్చు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రస్తుతం సంస్థ వద్ద రూ.6 వేల కోట్ల నగదు నిల్వలు ఉన్నాయి.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎన్ఎండీసీ సీఎండీ ఎన్ బైజేంద్రకుమార్, డైరెక్టర్లు డీఎస్ అహ్లావాలియా, ఎన్‌కే నంద

పసిడి, డైమండ్, టంగ్‌స్టన్ గనులపై ప్రత్యేక దృష్టి

నవరత్న హోదా కలిగిన ఎన్ఎండీసీ..భారత్‌తోపాటు ఇతర దేశాల్లో ఉన్న బంగారం, డైమండ్, టంగ్‌స్టన్ గనులపై ప్రత్యేక దృష్టి సారించింది. మధ్యప్రదేశ్‌లో ఉన్న పన్నా బంగారు గనులను మరింత విస్తరించాలనుకుంటున్నట్లు ప్రకటించిన ఆయన..ఆస్ట్రేలియాలో ఉన్న లెగసీ మైనింగ్‌లో అత్యధిక వాటాను కొనుగోలు చేసినట్లు చెప్పారు. వియత్నాంలో ఉన్న టంగ్‌స్టన్ గనుల్లో వాటాను కొనుగోలు చేయడానికి అక్కడి మసానా రిసోర్స్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవాలనుకుంటున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం మసాన్ 6 వేల టన్నుల అమోనియంను ఉత్పత్తి చేస్తున్నది.

8న ప్రత్యేక ఉత్సవాలు

సంస్థను ప్రారంభించి 60 ఏండ్లు పూర్తైన సందర్భంగా ఈ నెల 8న హైదరాబాద్‌లో ప్రత్యేక ఉత్సవాలను నిర్వహిస్తున్నది. ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రారంభించనున్న ఈ ఉత్సవాలకు కేంద్ర మంత్రులు చౌదరీ బిరేందర్ సింగ్, విష్ణు డియో, వైఎస్ చౌదరీ లతోపాటు ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి రమన్ సింగ్‌లు ఇతర ఉన్నతాధికారులు కూడా హాజరవనున్నారు.

మార్కెట్లకు ఆర్బీఐ దెబ్బ

అమ్మకాల ఒత్తిడిలో బ్యాంకింగ్ షేర్లు

సెన్సెక్స్ 205, నిఫ్టీ 74 పాయింట్లు పతనం

ముంబై, డిసెంబర్ 6:



దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీగా నష్టపోయాయి. ద్రవ్యసమీక్షలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక వడ్డీరేట్లను యథాతథంగానే ఉంచుతూ నిర్ణయం తీసుకోవడం మదుపరులను తీవ్ర నిరాశకు గురిచేసింది. ప్రధానంగా బ్యాంకింగ్ రంగ షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 205.26 పాయింట్లు క్షీణించి 32,597.18 వద్ద ముగియగా, నిఫ్టీ 74.15 పాయింట్లు పడిపోయి 10,044.10 వద్ద నిలిచింది. ద్రవ్యోల్బణం పెరుగుతుందన్న భయాల నడుమ మార్కెట్‌కు జోష్‌నిచ్చే ఎలాంటి కీలక నిర్ణయాలనూ ఆర్బీఐ తీసుకోలేకపోయింది. పైగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2017-18)లో వృద్ధిరేటు అంచనాను 6.7 శాతం వద్దే ఉంచింది. ఈ జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో 6.3 శాతానికి పెరిగినప్పటికీ దాన్ని పరిశీలనలోకి తీసుకోకపోవడంతోనే మార్కెట్ సెంటిమెంట్ దెబ్బతిన్నదని నిపుణులు ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. ఇక బీఎస్ఈ బ్యాంకింగ్ సూచీ 1.23 శాతం దిగజారగా, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యెస్ బ్యాంక్ షేర్లు 2.27 శాతం మేర విలువను కోల్పోయాయి. ఆయా రంగాలవారీగా చూస్తే మెటల్, టెలికం, పీఎస్‌యూ, మౌలిక, క్యాపిటల్ గూడ్స్, హెల్త్‌కేర్, విద్యుత్, ఆటో షేర్లు 2.03 శాతం నుంచి 0.73 శాతం వరకు పతనమయ్యాయి. మిడ్-క్యాప్ సూచీ 0.89 శాతం, స్మాల్-క్యాప్ సూచీ 0.66 శాతం మేర నష్టపోయాయి. మరో వైపు డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ కూడా నిరాశాజనకంగా కదలాడటం మదుపరుల పెట్టుబడుల ఉత్సాహాన్ని మరింత కుంగదీసింది. ఆసియా, ఐరోపా దేశాల్లోని ప్రధాన మార్కెట్లూ నష్టాల్లోనే ముగిశాయి.

దేశవ్యాప్తంగా తగ్గిన జీఎస్టీ రాబడి

9న ఢిల్లీలో సమావేశం.. 14న జీఎస్టీ సాధికార కమిటీ భేటీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: జీఎస్టీ రాబడి పదివేల కోట్లు తగ్గడంపై కేంద్రప్రభుత్వం దృష్టిసారించింది. దీనిపై ఈ నెల 9న ఢిల్లీలో కేంద్ర రెవెన్యూశాఖ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేయనున్నది. ఈ సమావేశానికి రాష్ట్రం నుంచి ఆబ్కారీ, వాణిజ్యపన్నుల శాఖ ముఖ్యకార్యదర్శి సోమేశ్‌కుమార్, వాణిజ్యపన్నుల కమిషనర్ వీ అనిల్‌కుమార్ హాజరుకానున్నారు. సెప్టెంబర్‌లో రూ.92,150 వేల కోట్లుగా ఉంటే.. అక్టోబర్‌లో రూ.83,346 వేల కోట్లకు తగ్గింది. దీంతో కేంద్రం.. రాష్ట్ర ప్రభుత్వాలకు భారీగా నష్టపరిహారం చెల్లించాల్సి వచ్చింది. రాష్ట్రానికి సైతం వంద కోట్ల నష్టపరిహారాన్ని ఇచ్చింది. మరోవైపు పశ్చిమబెంగాల్ ఆర్థికమంత్రి అమిత్‌మిత్రా అధ్యక్షతన జీఎస్టీ సాధికార కమిటీ ఈ నెల 14న సమావేశమవబోతున్నది. ఈ సమావేశానికి రాష్ట్రం నుంచి ఆర్థికమంత్రి ఈటల రాజేందర్ పాల్గొననున్నారు. రాష్ట్రాల పరిధిలో ఉన్న మద్యం, పెట్రోల్, డీజిల్, స్టాంప్ డ్యూటీని జీఎస్టీ పరిధిలోకి తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నాలపై ప్రధానంగా చర్చించనున్నట్లు తెలుస్తున్నది.



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీలు చేస్తున్న దృశ్యం

ఉన్నత ప్రమాణాలతో రైల్వే సేవలు

రైల్వేబోర్డు చైర్మన్ అశ్వనీ లోహానీ

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ సిబ్బందికి రూ.లక్ష నగదు అవార్డు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: దక్షిణ మధ్య రైల్వే ఉన్నతమైన ప్రమాణాలతో సేవలందిస్తూ ప్రయాణికుల మన్ననలు పొందుతున్నదని రైల్వే బోర్డు చైర్మన్ అశ్వనీ లోహానీ అన్నారు. బుధవారం ఆయన దక్షిణమధ్య రైల్వేను సందర్శించారు. అనంతరం రైల్ నిలయంలో ఉన్న తాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోహానీ మాట్లాడుతూ.. ఉత్తర, దక్షిణ భారతదేశ కార్యాచరణ పద్ధతులను సమన్వయం చేసుకుంటూ దక్షిణమధ్య రైల్వే ప్రత్యేక గుర్తింపును నిలుపుకొంటున్నదని పేర్కొన్నారు. ప్రయాణికుల భద్రత, సమయపాలన, రవాణాకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, పనిచేసేచోట మహిళా ఉద్యోగులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన సూచించారు. అనంతరం దక్షిణమధ్య రైల్వే పనితీరు, సాధించిన ప్రగతిపై జీఎం వినోద్‌కుమార్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. లోహానీ సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ప్లాట్‌ఫారాల నిర్వహణ, వెయిటింగ్ హాళ్లు, టాయిలెట్లు, మంచినీటి సరఫరా వ్యవస్థ, సీసీ టీవీ కెమెరాలు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అన్నింటి నిర్వహణ అద్భుతంగా ఉండటంతో అధికారులను అభినందించి, సిబ్బందికి రూ.లక్ష నగదు అవార్డును ప్రకటించారు. అనంతరం లోహానీ లాలాగూడలోని వర్క్‌షాప్‌ను సందర్శించారు.

10 పాత ఖాతాలూ ఒక్కటవుతాయ్

ఈపీఎఫ్‌వో ఖాతాదారులకు సరికొత్త సౌకర్యం

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: ఉద్యోగ భవిష్య నిధి సంస్థ ఈపీఎఫ్‌వో తమ ఖాతాదారులకు ఓ సరికొత్త సదుపాయాన్ని తీసుకొచ్చింది. ఇందులో భాగంగా తమ పాత ఖాతాలను కొత్త యూఏఎన్‌లో కలిపేసుకోవచ్చు. 'ఒక ఉద్యోగికి-ఒకే ఈపీఎఫ్ ఖాతా' అన్న లక్ష్యంలో భాగంగా ఈ సౌకర్యాన్ని ముందుకు తెచ్చింది. గరిష్ఠంగా 10 పాత ఖాతాల వరకు ప్రస్తుత యూనివర్సల్ పోర్టబుల్ అకౌంట్ నంబర్ (యూఏఎన్)లో విలీనం చేసుకునే వెసులుబాటును ఈపీఎఫ్‌వో కల్పించడం గమనార్హం. ఉద్యోగంలో భాగంగా సంస్థలు మారడం సర్వసాధారణమే. అలా మారినప్పుడు పాత ఖాతాలు, అందులోని మొత్తాలు అలాగే ఉండిపోతుండగా, ఇప్పుడు కొత్త ఖాతాలోకి మళ్లించుకోవచ్చు.

పాతిక వేలు పెరుగనున్న హోండా కార్లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: ఒకవైపు పలు కార్ల సంస్థలు రాయితీలు ఇస్తుంటే మరోవైపు కొన్ని కంపెనీలు కొనుగోలుదారులపై మరింత భారం మోపడానికి



గ్రేటర్ ఫ్రెంచ్ జెనీవాలోని ఆర్కమస్ వద్ద బుధవారం జరిగిన మాంట్-బ్లాంక్ మీటింగ్ ఫోరంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ (టీఎస్ క్యాబ్) అధ్యక్షుడు కొండూరు రవీందర్ రావు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుంచి ఆహ్వానితులు ఈ సమావేశానికి హాజరవగా, తమ అనుభవాలు, విధానాలు, నిర్ణయాలను ఈ వేదికపై పంచుకున్నారు.

పాతిక వేలు పెరుగనున్న హోండా కార్ల ధరలు

స్కోడా, ఇసుజులు ధరలను పెంచుతున్నట్లు ప్రకటించగా, ఇదే జాబితాలోకి తాజాగా హోండా చేరింది. జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా కార్ల ధరలను రూ.25 వేల వరకు పెంచుతున్నట్లు హోండా ప్రకటించింది. ముడి సరుకుల ధరలు పెరగడం వల్లనే వాహన ధరలను 1-2 శాతం వరకు సవరించాల్సి రానున్నట్లు కంపెనీ ప్రతినిధి ఒకరు తెలిపారు. ప్రస్తుతం సంస్థ రూ.4.66 లక్షల (హ్యాచ్‌బ్యాక్ బ్రియో) నుంచి రూ.43.21 లక్షల (అకార్డ్ హైబ్రిడ్ మోడల్) లోపు ధర కలిగిన పలు మోడళ్లను విక్రయిస్తున్నది.

హైదరాబాద్-భువనేశ్వర్ మధ్య ఎయిర్ ఏషియా సర్వీసు

హైదరాబాద్, డిసెంబర్ 6: చౌక విమానయాన సంస్థ ఎయిర్ ఏషియా..హైదరాబాద్-భువనేశ్వర్ మధ్య విమాన సేవలను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. జనవరి 1 నుంచి అందుబాటులోకి రానున్న ఈ విమానం భువనేశ్వర్‌లో ఉదయం 9.15గంటలకు బయలుదేరి హైదరాబాద్‌కు 10.55 గంటలకు చేరుకోనున్నది. తిరుగు ప్రయాణంలో హైదరాబాద్‌లో 11.25 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 1 గంటలకు భువనేశ్వర్‌కు చేరుకోనున్నదని కంపెనీ వెల్లడించింది. ప్రారంభ ఆఫర్ కింద విమాన టిక్కెట్టు ధరను రూ.1,999గా నిర్ణయించింది. దీంతోపాటు సంస్థ బెంగళూరు-భువనేశ్వర్, బెంగళూరు-జైపూర్‌ల మధ్య కూడా విమాన సర్వీసులను నడుపనున్నట్లు కంపెనీ ఎండీ, సీఈవో అమర్ అబ్రోల్ తెలిపారు.



ప్రీమియం సెగ్మెంట్‌లోకి టీవీఎస్

చెన్నై, డిసెంబర్ 6: చెన్నైకు చెందిన ప్రముఖ ద్వి, త్రిచక్ర వాహన తయారీ సంస్థ టీవీఎస్ మోటార్..తాజాగా సూపర్-ప్రీమియం బైకుల సెగ్మెంట్‌లోకి అడుగుపెట్టింది. 310 సీసీ ఇంజిన్‌తో రూపొందించిన అపాచీ ఆర్ఆర్310ని దేశీయ మార్కెట్లోకి బుధవారం విడుదల చేసింది. 500 సీసీ కంటే తక్కువ సామర్థ్యం కలిగిన బైకులను రూపొందించడానికి 2013లో సంస్థ బీఎండబ్ల్యూ మోటోరాడ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ సందర్భంగా టీవీఎస్ ప్రెసిడెంట్, సీఈవో కేఎన్ రాధాకృష్ణన్ మాట్లాడుతూ..ఇరు సంస్థలు కలిసి సాధారణ వేదికగా ఈ సరికొత్త మోటార్‌సైకిల్‌ను విడుదల చేసినట్లు చెప్పారు. ఇందుకోసం ఇరు సంస్థలు రూ.400 కోట్ల మేర పెట్టుబడి పెట్టినట్లు ఆయన చెప్పారు. రూ.2.05 లక్షల ధర కలిగిన ఈ బైకు ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రంలో ధరల్లో తేడాలు ఉండనున్నాయని ఆయన పేర్కొన్నారు.



టాటా నుంచి తొలి ఎలక్ట్రిక్ కారు

ముంబై, డిసెంబర్ 6: దేశీయ ఆటోమొబైల్ సంస్థ టాటా మోటార్స్..తొలిసారిగా ఎలక్ట్రిక్ కారును విడుదల చేసింది. గుజరాత్‌లోని సనంద ప్లాంట్లో తయారైన కాంపాక్ట్ సెడాన్ టిగోర్‌ను టాటా గ్రూపు చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్, గౌరవ వైర్మన్ రతన్ టాటాలు బుధవారం ఆవిష్కరించారు. ప్రభుత్వరంగ సంస్థ ఎనర్జీ ఎఫిసెన్సీ సర్వీసెస్(ఈఈఎస్ఎల్) నుంచి 10 వేల ఎలక్ట్రిక్ కార్ల ఆర్డర్‌ను దక్కించుకున్న సంస్థ..మొదటి విడుతలో భాగంగా 350 కార్లను అందచేయాలని ఒప్పందం కుదుర్చుకుంది. దీంట్లోభాగంగా బుధవారం 250 టిగోర్ కార్లను అందచేసిన సంస్థ..మిగతా 100 వాహనాలను త్వరలో అందచేయనున్నది. భవిష్యత్తు ఎలక్ట్రిక్ వాహనాలదేనన్న అంచనాతో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిపై కంపెనీ వినియోగదారులు గట్టి నమ్మకాన్ని వ్యక్తంచేశారని చంద్రశేఖరన్ ఈ సందర్భంగా తెలిపారు.

‘క్లినికల్ ట్రయల్స్’ బాధితులకు సర్కారు అండ

- లోటస్ డ్రగ్స్ కంపెనీపై ఎఫ్ఐఆర్
- యువత అప్రమత్తంగా ఉండాలి
- మంత్రి ఈటల రాజేందర్

కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ: ఔషధ ప్రయోగ బాధితులను సర్కారు అన్ని విధాలా ఆదుకుంటుందని ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. యువకులు పైసల కోసం ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. బుధవారం కరీంనగర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. బెంగళూరుకు చెందిన లోటస్ కంపెనీపై ఎఫ్ఐఆర్ బుక్ చేసినట్టు చెప్పారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణకు ఆదేశించామన్నారు. జూన్ 2న జమ్మికుంట మండలం నాగంపేటకు చెందిన నాగరాజు అనే వ్యక్తి ఈ కారణంతోనే మరణించినట్టు ఫిర్యాదు రావడంతో మృతదేహానికి రీపోస్టు మార్టం చేయించామన్నారు. అలాగే అశోక్, శ్రీనివాస్, ప్రసాద్ అనే వ్యక్తులపైనా క్లినికల్ ట్రయల్స్ జరిగినట్టు తెలిసిందన్నారు.



విలేకరులతోమాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్, చిత్రంలో ఎమ్మెల్సీ నారదాసు, ఎమ్మెల్యే గంగుల, జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, మేయర్ రవీందర్‌సింగ్ తదితరులు

డ్రగ్స్ కంపెనీలన్నీ డ్రగ్స్ కంట్రోల్ జనరల్ ఆఫ్ ఇండియా పర్యవేక్షణలో ఉంటాయని పేర్కొన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ కోసం జస్టిస్ గోపాల్‌రెడ్డి నేతృత్వంలో ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని సైతం నియమించామని అన్నారు. ఈ కమిటీ కొన్ని సిఫారసులు చేసిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా క్లినికల్ ట్రయల్స్ నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు. సమావేశంలో జెడ్పీ అధ్యక్షురాలు తుల ఉమ, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ ఉన్నారు..

జర్మనీ అమ్మాయి.. తెలంగాణ అబ్బాయి..

కొత్తగూడెం ప్రతినిధి, నమస్తే తెలంగాణ: కొత్తగూడెం జిల్లా కేంద్రానికి చెందిన అబ్బాయి, జర్మనీకి చెందిన అమ్మాయి పెద్దల సాక్షిగా ఒక్కటయ్యారు. బుధవారం త్రీఇంక్లైన్ బంగ్లోస్ ఏరియాలో వీరి వివాహం జరిగింది. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని కూలీలైన్‌కు చెందిన టీఆర్ఎస్ నేత బాలిశెట్టి సుందర్‌రాజ్ -కౌన్సిలర్ సత్యభామ దంపతుల కుమారుడైన డాక్టర్ కరుణ్‌రాజ్ జర్మనీలో వైద్యుడిగా పనిచేస్తున్నాడు. జర్మనీలోని స్లోవేనియాకు చెందిన ఉరుస్కా పెటోవర్ స్వెల్‌ఫర్‌తో డాక్టర్ కరుణ్‌రాజ్ ప్రేమలో పడ్డారు. వీరు కుటుంబ సభ్యులను ఒప్పించి బుధవారం కొత్తగూడెంలో హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకొన్నారు.



కొత్తగూడెంలో పెద్దల సమక్షంలో ఒక్కటైన కరుణ్‌రాజ్, ఉరుస్కా పెటోవర్ స్వెల్‌ఫర్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి

వైజ్ఞానిక ప్రదర్శనలతో నూతనోత్తేజం

కామారెడ్డి / నమస్తే తెలంగాణ: విద్యార్థుల్లో నూతనోత్తేజాన్ని కలిగించే విధంగా విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలు ఉండాలని వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. కామారెడ్డిలోని జీపదాన్ ఉన్నత పాఠశాలలో జవహర్‌లాల్ నెహ్రూ జిల్లా స్థాయి 45వ విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను బుధవారం మంత్రి ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ ప్రదర్శనలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఇవి మొక్కుబడిగా కాకుడా మేధోశక్తిని పెంపొందించేవిగా ఉండాలన్నారు. జిల్లా విద్యార్థులు జాతీయస్థాయిలో రాణించే విధంగా ప్రదర్శనల ఎంపిక ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్, శాసన మండలి చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే, జెడ్పీ చైర్మన్ దఫేదార్ రాజు, కలెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మరికల్‌లో మాట్లాడుతున్న మంత్రి లక్ష్మారెడ్డి, చిత్రంలో ఎంపీ, ఎమ్మెల్యేలు

పాలమూరుతో ప్రతి ఎకరాకు సాగునీరు

మరికల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించి తీరుతామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా మరికల్ తహసీల్దార్ కార్యాలయం ముందు బుధవారం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఎంపీ జితేందర్‌రెడ్డి, నారాయణపేట, అచ్చంపేట ఎమ్మెల్యేలు రాజేందర్‌రెడ్డి, గువ్వల బాలరాజుతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి.. అంబేద్కర్ స్ఫూర్తితో బంగారు తెలంగాణను సాధించేందుకు ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. అదే బాటలో ముఖ్యమంత్రి కేసీఆర్ బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. వలస వెళ్లిన వారు తిరిగి సొంత గ్రామాలకు ఇప్పటికే చేరుకుంటున్నారని, త్వరలోనే పూర్తి స్థాయిలో తిరిగొస్తారన్నారు. అనంతరం ఎంపీ జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి పంపించారని, ఈ అంశంపై పార్లమెంట్‌లో చర్చిస్తామని చెప్పారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ వీరారెడ్డి, మాజీ మంత్రి పి.రాములు, జడ్పీటీసీ కవిత, ఎంపీపీ శశికళ, టీఆర్ఎస్ సీనియర్ నేత దేవరి మల్లప్పతోపాటు పలువురు పాల్గొన్నారు.



యాదాద్రిభువనగిరి జిల్లా గోకారం గ్రామంలో భూ రికార్డులప్రక్షాళన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీసింగ్

నెలాఖరుకు 92 శాతం భూరికార్డుల ప్రక్షాళన

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీసింగ్

వలిగొండ: రాష్ట్రంలో 72 శాతం భూ రికార్డుల ప్రక్షాళన పూర్తయిందని ఈ నెల చివరినాటికి 92 శాతం ప్రక్షాళన పూర్తిచేస్తామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీసింగ్ అన్నారు. బుధవారం యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండలం గోకారం గ్రామంలో జరుగుతున్న భూ రికార్డులప్రక్షాళన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎస్పీసింగ్ పాల్గొని మాట్లాడారు. మిగిలిన 8 శాతం మాత్రం కోర్టు వివాదాలు, మరికొన్ని సమస్యలతో ప్రక్షాళన జరుగడం లేదని పార్ట్ బీ లో అలాంటి వాటిని పూర్తి చేస్తామన్నారు. రైతులకు త్వరలో పాస్ పోర్ట్ తరహాలో నూతన పద్ధతులతో ట్యాంపరింగ్‌కు అవకాశం లేకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామని చెప్పారు. పట్టాదారు పాస్ బుక్కులు బ్యాంకులో ఉన్నాయని రైతులకు అందోళన అవసరంలేదని ఇక నుంచి పాస్ పుస్తకాలు తనఖా పెట్టాల్సిన అవసరం ఉండదన్నారు. నూతన పాస్ బుక్కులను బ్యాంకులకు అనుసంధానం చేస్తామన్నారు. జిల్లాలో జరుగుతున్న రికార్డుల ప్రక్షాళన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట జిల్లా కలెక్టర్ అని తారామచంద్రన్, నల్లగొండ జిల్లా కలెక్టర్ గౌరవ ఉప్పల్, భూ రికార్డుల ప్రక్షాళన ప్రాజెక్ట్ డైరెక్టర్ వాకాటి కరుణ, జేసీ రవినాయక్ తదితరులున్నారు.



మోటకొండూర్ లో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్(టీఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్

‘అంబేద్కర్’ మార్గమే శరణ్యం

మోటకొండూర్: దేశం అభివృద్ధిలో ముందుకు పరుగెత్తాలంటే అంబేద్కర్ మహానుభావుడు చూపిన మార్గమే శరణ్యమని ఎమ్మార్పీఎస్(టీఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్ మాదిగ పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని బుధవారం ఇక్కడ ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగం పై ప్రమాణం చేసి అధికారాన్ని చేపడుతున్న పాలకులు ఆయన ఆశయాలను నెరవేర్చడంలో విఫలమయ్యారన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఓటు చైతన్యంతో మెదలాలని పిలుపునిచ్చారు.

వర్సిటీల్లో పోస్టులన్నీ భర్తీ చేస్తాం

- అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా.. తెలంగాణలో విద్యావ్యవస్థ అమలు
- ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి
- ఉమ్మడి పాలమూరులోని మహబూబ్‌నగర్, వనపర్తి, జోగుళాంబ గద్వాల జిల్లాల్లో పలు ప్రారంభోత్సవాలు.. శంకుస్థాపనలు



మహబూబ్‌నగర్ బాలికల కళాశాలలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డిప్యూటీ సీఎం కడియం. చిత్రంలో మంత్రి జూపల్లి, ఎంపీ జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్



వనపర్తి జిల్లా పెబ్బేరులో పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, చిత్రంలో మంత్రి జూపల్లి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే చిన్నారెడ్డి, జెడ్పీ చైర్మన్ భాస్కర్

వనపర్తి ప్రధాన ప్రతినిధి/ మహబూబ్‌నగర్, జోగుళాంబ గద్వాల ప్రతినిధులు, నమస్తే తెలంగాణ : బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా తెలంగాణలో విద్యావ్యవస్థ అమలు జరుగుతున్నదని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మొదలు విశ్వవిద్యాలయాల వరకు అన్నింటా రూ.2 వేల కోట్లతో మౌలిక వసతులను కల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ రెండువిడతల్లో భర్తీచేస్తామని కడియం చెప్పారు. 11 యూనివర్సిటీల్లో 1560 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, తొలివిడతలో 1060 పోస్టులను అతి త్వరలో భర్తీచేస్తామని, రెండోవిడతలో 500 పోస్టులను భర్తీ చేస్తామని తెలిపారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా పాలిటెక్నిక్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించారు. బుధవారం ఉమ్మడి పాలమూరు జిల్లాలోని మహబూబ్‌నగర్, జోగుళాంబ గద్వాల, వనపర్తిలో కడియం పర్యటించారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, లక్ష్మారెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, ఎంపీ జితేందర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, ఎమ్మెల్యేలతో కలిసి పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ముందుగా అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మంత్రులు నివాళులర్పించారు. ఆయాచోట్ల ఏర్పాటుచేసిన సమావేశాల్లో కడియం మాట్లాడుతూ.. ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తిగా అంబేద్కర్ నిలిచారన్నారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహస్థాపనకు సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని, ఆ దిశగా పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. వచ్చే ఏడాది నాటికి రాష్ట్రంలో మరో 35 గురుకులాలను ప్రారంభిస్తామని, వీటితోపాటు ప్రస్తుతం ఉన్న 32 గురుకుల పాఠశాలలను అప్‌గ్రేడ్ చేసి, 12వ తరగతివరకు అందుబాటులోకి తీసుకొస్తామని వివరించారు. లోకల్, నాన్‌లోకల్ విషయంలో రాష్ట్రానికి సరిహద్దుల్లో ఉన్నవారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆ పరిష్కారం కోసం న్యూ ప్రెసిడెన్షియల్ కమిటీ వేసి నిర్ణయం తీసుకుంటామని కడియం చెప్పారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణలో ఏర్పాటుచేస్తున్న నూతన విద్యాలయాలు విశ్వవిద్యాలయాల స్థాయిలో ఏర్పాటు కానున్నాయన్నారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వంలో పాలమూరు యూనివర్సిటీకి నిధుల కేటాయింపులో అన్యాయం జరిగిందని, కానీ టీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.42 కోట్లను కేటాయించిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ఆయా కార్యక్రమాల్లో జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లాల కలెక్టర్లు రజత్ కుమార్ సైని, శ్వేతామహంతి, ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌గౌడ్, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, చిన్నారెడ్డి, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిధుల కేటాయింపులో పీయూకు ప్రాధాన్యం

నిధుల కేటాయింపులో పీయూకు ప్రాధాన్యం ఇస్తామని కడియం శ్రీహరి అన్నారు. జోగుళాంబ గద్వాల జిల్లాలోని బీచుపల్లి గురుకుల పాఠశాలలో రూ.2.95 కోట్లతో నిర్మించిన అదనపు తరగతి గదులను, వనపర్తి జిల్లా పెబ్బేరులో రూ.7.60 కోట్లతో ఏర్పాటుచేసిన బాలికల పాలిటెక్నిక్ కళాశాల నూతన భవనం, మహబూబ్‌నగర్‌లో ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో అదనపు తరగతుల భవనం, ఎన్టీఆర్ బాలికల జూనియర్ కళాశాలలో అదనపు తరగతులను ప్రారంభించారు. పాలమూరు యూనివర్సిటీలో రూ.22 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులు చేపట్టారు.

కడియం ప్రశ్నకు సమాధానం..రూ.10వేల బహుమానం

డిప్యూటీ సీఎం కడియం మూసాపేట మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను సందర్శించి, బ్లైటర్ మైండ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. పేపరుపై ఏంరాసినా.. విద్యార్థులు కండ్లు మూసుకుని పేపరుపై ఏముందో చెప్పగలరని కలెక్టర్ మంత్రికి వివరించారు. అడ్డాకులకు చెందిన విద్యార్థిని శివానిని పిలిచి స్వయంగా పరీక్షించిన కడియం.. ఆమె సరైన సమాధానం చెప్పడంతో వెంటనే రూ.10వేల నగదు బహుమతి అందజేశారు.



వరంగల్ రూరల్ జిల్లా మాదన్నపేటలో టీఆర్ఎస్‌లో చేరిన వారితో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది



టీఆర్ఎస్‌లో చేరిన వారితో మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



యాదాద్రి జిల్లాభూదాన్ పోచంపల్లిలో టీఆర్ఎస్‌లో చేరిన వారితో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

టీఆర్ఎస్‌లోకి పెరుగుతున్న వలసలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: అభివృద్ధికి ఆకర్షితులవుతున్న వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు భారీగా టీఆర్ఎస్‌లోకి చేరుతున్నారు. వనపర్తి జిల్లా పెబ్బేరు మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభోత్సవానికి వచ్చిన కడియం శ్రీహరి సమక్షంలో, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో వనపర్తికి చెందిన పలువురు మైనార్టీలు టీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ మాజీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు ఏకే కమర్ రహమాన్, షేక్ జహంగీర్, గులాం ఖాధర్, హర్షద్, బాబు, పాషా, జులేకా బేగం, అమీనా, పర్వీన్, నసీమా, షమీమ్, మధుకృష్ణ, నయూమ్, ఎక్బాల్ తోపాటు 150 మంది టీఆర్ఎస్‌లో చేరారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో భూత్పూరు మండలం అమిస్తాపూర్ పరిధిలోని నల్లగుట్టతండాకు చెందిన కాంగ్రెస్, టీడీపీ నేతలు, తండావాసులు వందమంది బుధవారం గులాబీ పార్టీలో చేరారు. వరంగల్‌రూరల్ జిల్లా నర్సంపేటలో సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో సీపీఎం నేతలు టీఆర్ఎస్‌లో చేరారు. మాదన్నపేటలో 100మంది టీడీపీ నేతలు పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరగా, కామారెడ్డి జిల్లా రామారెడ్డికి చెందిన 170 పద్మశాలీ కుటుంబాలు టీఆర్ఎస్ పార్టీలో చేరాయి. హైదరాబాద్‌లోని మంత్రి ఈటల రాజేందర్ నివాసంలో వారు పార్టీలో చేరారు. మంత్రి వెంట ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలం మక్తాపూర్‌కు చెందిన శ్రీకృష్ణ గొర్రెల పెంపకందారుల సంఘంలోని వివిధ పార్టీలకు చెందిన 60 మంది నాయకులు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో టీఆర్ఎస్‌లో చేశారు.



వనపర్తి జిల్లా పెబ్బేరులో డిప్యూటీ సీఎం కడియం సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరుతున్న మైనార్టీలు



పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న మంత్రి ఈటల, చిత్రంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి

అమ్మకానికి ఆడశిశువు

వరంగల్ చౌరస్తా: ఆడ శిశువును అమ్మకానికి పెట్టిందో తల్లి. ఈ ఘటన వరంగల్‌లో వెలుగు చూసింది. స్థానికుల కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లా రిక్కా బజార్, దళిత వాడకు చెందిన పీ స్వాతి చిన్న తనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి బంధువుల వద్ద పెరిగింది. రోజువారి కూలీ పని నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్లిన స్వాతికి మంచిర్యాలకు చెందిన కార్తీక్‌తో పరిచయం ఏర్పడింది ఈ క్రమంలో వారు శారీరకంగా ఒక్కటయ్యారు. కొద్దిరోజులకు ఆరోగ్యం సరిగా ఉండకపోవడంతో స్వాతి వైద్య పరీక్షలు చేయించుకుంది. పరీక్షించిన డాక్టర్లు గర్భం వచ్చిందని తెలపడంతో స్వాతి తిరిగి ఖమ్మం చేరుకొని విషయాన్ని బంధువులకు చెప్పారు. నవంబర్10న ఆడశిశువుకు జన్మనిచ్చింది. అప్పటి నుంచి బంధువులు సూటిపోటి మాటలతో వేధిస్తుండడంతో పాపను అమ్మేసి తిరిగి ఖమ్మం వెళ్లాలని స్వాతి బుధవారం వరంగల్‌కు వచ్చింది. ఈ మేరకు ఓ హోటల్ నిర్వాహకుడిని కలిసి విషయం తెలుపడంతో అతడు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. వారు స్వాతిని అదుపులోకి తీసుకొని పాపను చైల్డ్‌లైన్‌కు తీసుకెళ్లారు.



మహిళను, పాపను చైల్డ్‌లైన్ అధికారులకు అప్పగిస్తున్న పోలీసులు

ఆదిలాబాద్‌లో ప్రేమజంట ఆత్మహత్య

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ: కులాలు వేరుకావడంతో పెండ్లికి పెద్దలు నిరాకరించారని ఆదిలాబాద్ జిల్లాలో ఓ ప్రేమజంట రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడింది. ఆదిలాబాద్ మండలం దుబ్బగూడకు చెందిన శివంగి ముఖేశ్ (25), టైలర్స్ కాలనీకి చెందిన ఇందూరి కల్యాణి (21) కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ముఖేశ్ ప్రైవేట్ జీపు డ్రైవర్‌గా పనిచేస్తుండగా.. కల్యాణి ఆదిలాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్నది. కులాలు వేరుకావడంతో పెద్దలు పెండ్లికి ఒప్పుకోలేదని, మనస్తాపం చెంది మంగళవారం రాత్రి ఇండ్లలో నుంచి వెళ్లిపోయారు. బుధవారం ఉదయం ట్రైలర్స్ కాలనీ శివారు నుంచి వెళ్లే రైల్వే పట్టాలపై కల్యాణి, ముఖేశ్ మృతదేహాలు కనిపించాయి. ఈ మేరకుపోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అప్పు తీర్చాలని నిర్బంధం.. రైతు ఆత్మహత్య

ఇల్లెందు రూరల్: అప్పు తీర్చాలని వ్యాపారి నిర్బంధించడంతో.. అవమానంగా భావించిన అన్నదాత అక్కడే పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం చల్లసముద్రం గ్రామ పంచాయతీ ధనియాలపాడుకు చెందిన దరెల్లి ఏసు (41) అదే గ్రామానికి చెందిన వ్యాపారి కావేటి లక్ష్మీనారాయణ వద్ద పత్తి పంట పెట్టుబడి కోసం రూ.15 వేలు అప్పు తీసుకున్నాడు. పంట చేతికి రాగానే క్వింటా పత్తి వ్యాపారికి అప్పగించాడు. మిగతా పంట రాగానే మొత్తం అప్పు తీరుస్తానని హామీ ఇచ్చాడు. రెండురోజుల క్రితం ఏసుకు డబ్బు అత్యవసరమై పండిన పంటలో కొంత మరొక వ్యాపారికి విక్రయించాడు. తనకు కాకుండా మరో వ్యాపారికి ఎలా అమ్ముతావంటూ సోమవారం రాత్రి ఏసును లక్ష్మీనారాయణ నిలదీశాడు. ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో వ్యాపారి.. అప్పు తీర్చాకే ఇక్కడ నుంచి వెళ్లాలంటూ ఏసును కిరాణా దుకాణంలో బంధించాడు. దీన్ని అవమానంగా భావించిన ఏసు అదే దుకాణంలో ఉన్న పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే దవాఖానకు తరలించగా.. చికిత్స పొందుతూ మృతిచెందాడు. వ్యాపారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసినట్టు పోలీసులు తెలిపారు.

పాతకక్షలే ప్రాణం తీశాయి

- బాలికపై లైంగిక దాడి, హత్యకేసులో నిందితుడి అరెస్టు

రేగొండ: కుటుంబంపై పాతకక్షలతో ఏడేండ్ల బాలికను కిడ్నాప్ చేసి.. లైంగికదాడి జరిపి, ఆపై హతమార్చిన నిందితుడిని పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం గోరికొత్తపల్లికి చెందిన ఈర్ల రాజు, ప్రవళిక దంపతులకు కుమార్తె రేష్మ (7) ఉంది. వీరి కుటుంబంపై పాతకక్షతో అదే గ్రామానికి చెందిన కనుకం శివ ఈ నెల 3న రేష్మను కిడ్నాప్ చేశాడు. నోటిలో గుడ్డలు కుక్కి బాలికపై లైంగికదాడికి పాల్పడి హత్యచేశాడు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో శివను విచారించగా, నేరం చేశానని అంగీకరించినట్టు భూపాలపల్లి డీఎస్పీ కేఎం కిరణ్‌కుమార్ బుధవారం మీడియాకు తెలిపారు. నిందితుడిపై నిర్భయ చట్టం కింద కేసు నమోదు చేశామని చెప్పారు.



కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద పోలీసులు

సీఎం పర్యటనకు భారీ భద్రత

జయశంకర్ జిల్లా ప్రతినిధి-నమస్తే తెలంగాణ: సీఎం కేసీఆర్ పర్యటన నేపథ్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఆయన పర్యటన జరిగే మూడు రాష్ట్రాల సరిహద్దులో పోలీసు బలగాలను మోహరించారు. మహారాష్ట్రలో ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలంలో గోదావరి నదిపై మేడిగడ్డ వద్ద నిర్మిస్తున్న బరాజ్‌కు సుమారు 25కిలోమీటర్ల దూరంలో ఉండటంతో పోలీసులు బందోబస్తును మరింత కట్టుదిట్టం చేశారు. గోదావరి పరీవాహక ప్రాంతంలో కూంబింగ్ విస్తృతం చేశారు. సీఎం కేసీఆర్ సందర్శించనున్న కాళేశ్వరం, జె.చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టుల బరాజ్‌లు, పంప్‌హౌస్‌ల పరిసరాలను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. సీఎం పర్యటించే జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల్లో హైఅలర్ట్ ప్రకటించారు. సీఎం కేసీఆర్ సందర్శించే ఆయా బరాజ్, పంప్‌హౌస్‌ల వద్ద పోలీసు భద్రత పర్యవేక్షణ బాధ్యతను ఎస్పీలకు అప్పగించారు. అన్నారం బరాజ్ వద్ద సిరిసిల్ల రాజన్న ఎస్పీ విశ్వజిత్‌కంపాటి, కన్నెపల్లి పంప్‌హౌజ్ వద్ద ఆసిఫాబాద్, మహబూబాబాద్ జిల్లాల ఎస్పీలు సన్‌ప్రీత్ సింగ్, కోటిరెడ్డి, తుపాకులగూడెం బరాజ్ వద్ద జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ ఆర్ భాస్కరన్, మేడిగడ్డ బరాజ్ వద్ద అదనపు ఎస్పీ రాజ మహేంద్రనాయక్ భద్రతా ఇంచార్జీలుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

కొత్త పంథాలో పీడీఎస్ బియ్యం దందా

- ధాన్యంలో రేషన్‌బియ్యం మిక్సింగ్.. 507 బస్తాల ధాన్యం, లారీ సీజ్

ఖానాపురం: వరంగల్‌రూరల్ జిల్లా ఖానాపురం మండలం కొత్తూరుకు చెందిన ఓ రైతు తాను పండించిన ధాన్యంలో పీడీఎస్ బియ్యాన్ని మిక్సింగ్ చేసి విక్రయిస్తూ పట్టుబడ్డాడు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తూరులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో కొత్తూరుకు చెందిన జాటోత్ నర్సింహ మంగళవారం 507 బస్తాల (202.80) క్వింటాళ్ల ధాన్యం విక్రయించాడు. సివిల్ సప్లై అధికారులు లారీని పంపించగా పీఏసీఎస్ అధికారులు లోడ్ చేసి బుధరావుపేటలోని లక్ష్మీశ్రీనివాస్ రైస్‌మిల్లుకు తరలించారు. బుధవారం ఉదయం మహదేవ రైస్‌మిల్లులో తూకం వేయించిన తర్వాత లారీ మిల్లులోకి చేరుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు, సివిల్ సప్లైస్ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ధాన్యంలో పీడీఎస్ బియ్యాన్ని కలిపింది వాస్తవమేనని రైతు జాటోత్ నర్సింహ తెలిపాడు. దీంతో అతనిపై 6(ఎ) కింద కేసు నమోదు చేసి లారీ, బియ్యాన్ని సీజ్ చేశారు.



వరంగల్ రూరల్ జిల్లా ఖానాపుర

చెన్నైకే ధోనీ



- రిటేన్ పాలసీకి ఐపీఎల్ జీసీ ఓకే
- ఐదుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకోవచ్చు

న్యూఢిల్లీ: స్పాట్ ఫిక్సింగ్ కారణంగా రెండేండ్ల నిషేధానికి గురైన చెన్నై సూపర్‌కింగ్స్, రాజస్థాన్ రాయల్స్‌కు మళ్లీ ఐపీఎల్‌లో ఆడేందుకు అనుమతి లభించింది. ఈ మేరకు బుధవారం జరిగిన ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ (జీసీ) ఇందుకు ఆమోదం తెలిపింది. బీసీసీఐ పరిపాలన కమిటీ (సీవోఏ) కూడా పాల్గొన్న ఈ సమావేశంలో ఐపీఎల్-2018కు సంబంధించిన పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆటగాళ్ల రిటేన్, ఫ్రాంచైజీల బడ్జెట్, నిబంధనల వంటి అంశాలపై చర్చించారు.

- 2015లో ఆడిన జట్టులో నుంచి ఐదుగురు ఆటగాళ్లను తమ వద్దే అట్టిపెట్టుకునేందుకు చెన్నై, రాజస్థాన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇందులో ముగ్గుర్ని రిటేన్ చేసుకుని, 'రైట్ టు మ్యాచ్ (ఆర్‌టీఎమ్)' కార్డు ద్వారా ఇద్దర్ని తీసుకోవచ్చు. లేదంటే ఇద్దర్ని రిటేన్ చేసుకుని, ముగ్గుర్ని ఆర్‌టీఎమ్ ద్వారా అట్టిపెట్టుకోవచ్చు. అన్ని ఫ్రాంచైజీలకు ఇది వర్తిస్తుంది.
- ఆర్‌టీఎమ్ ముఖ్య ఉద్దేశం ఏమిటంటే.. వేలంలో తమ ఫ్రాంచైజీకి చెందిన ఆటగాడిని రెండో ఫ్రాంచైజీ కొనుగోలు చేసినప్పుడు ఆర్‌టీఎమ్ ద్వారా అతన్ని తీసుకోవచ్చు. అయితే వేలంలో రెండో ఫ్రాంచైజీ అతనికి ఎంత డబ్బు ఇస్తుందో ఆ మొత్తాన్ని మొదటి ఫ్రాంచైజీ చెల్లించాలి.
- అట్టిపెట్టుకునే ఐదుగురు ఆటగాళ్లలో ముగ్గురు భారత్, ఇద్దరు విదేశీ క్రికెటర్లు ఉండాలి. ఒకవేళ ఫ్రాంచైజీలు ఎవర్ని అట్టిపెట్టుకోకుంటే.. 2018 వేలంలో వాళ్లకు మూడు 'రైట్ టు మ్యాచ్ కార్డు' అవకాశాలు లభిస్తాయి.
- ఎనిమిది మంది విదేశీ ఆటగాళ్లను కలుపుకుని ప్రతి జట్టులో గరిష్టంగా 25, కనిష్టంగా 18 మంది ప్లేయర్లకు ఉండొచ్చు.
- ఫ్రాంచైజీ జీతాల బడ్జెట్‌ను రూ. 66 కోట్ల నుంచి రూ. 85 కోట్లకు పెంచారు. 2018లో రూ. 80 కోట్లు, 2019లో 82 కోట్లు, 2020లో రూ. 85 కోట్లు ఖర్చు చేయాలి. ప్రతి సీజన్‌లో కనీసం 75 శాతం బడ్జెట్‌ను వినియోగించాలి. క్యాప్‌డ్ ప్లేయర్లకు కనీస మద్దతు ధర రూ. 75 లక్షలు, అన్‌క్యాప్‌డ్ ప్లేయర్లకు రూ. 40లక్షలు చెల్లించాలి.
- ముగ్గురు ఆటగాళ్లను రిటేన్ చేసుకుంటే ఫ్రాంచైజీ బడ్జెట్‌లో రూ. 33 కోట్లు కోత పడుతుంది. మిగతా రూ. 47 కోట్లను వేలానికి వినియోగించుకోవచ్చు. మొదటి రిటేన్ ప్లేయర్‌కు రూ. 15 కోట్లు, రెండో ప్లేయర్‌కు రూ. 11 కోట్లు, మూడో ప్లేయర్‌కు రూ. 7 కోట్లు చెల్లించాలి.

'నవ'శకానికి నాంది



భారత టెస్టు చరిత్రలో టీమ్‌ఇండియా సరికొత్త ఆధ్యాయాన్ని లిఖించింది. ఎంతో మంది దిగ్గజ కెప్టెన్లు, ఆటగాళ్లకు సాధ్యంకాని ఓ అరుదైన రికార్డును విరాట్‌సేన ఒడిసిపట్టుకుంది. ఒకటి, రెండు సిరీస్‌లు గెలువడమే కష్టమైపోతున్న ఈ రోజుల్లో ఏకంగా వరుసగా తొమ్మిది సిరీస్‌లను గెలిచి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. తద్వారా ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌ల సరసన భారత్ చోటు సంపాదించింది. 2015లో శ్రీలంకతో మొదలైన జైత్రయాత్రకు... మళ్లీ లంక వరకు కొనసాగించి 'నవ' సిరీస్ రికార్డుల ఘనతను సగర్వంగా అందుకుంది. ఢిల్లీ టెస్టును డ్రా చేసుకోవడం ద్వారా లంకతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌నూ 1-0తో కైవసం చేసుకుని ఐదు రోజుల ఫార్మాట్‌లో రారాజులం మేమే అని చాటి చెప్పింది..!


- వరుసగా 9 సిరీస్‌లు నెగ్గిన భారత్
- ఆసీస్, ఇంగ్లండ్‌ల రికార్డు సమం
- లంకతో మూడో టెస్టు డ్రా
- 1-0తో సిరీస్ నెగ్గిన విరాట్‌సేన

న్యూఢిల్లీ: తొలి నాలుగు రోజులు బౌలర్లకు ఊహించని రీతిలో సహకారం అందించిన ఫిరోజ్ షా కోట్ల పిచ్.. ఆఖరి రోజు మాత్రం భారత్‌కు చేయిచ్చింది. విజయానికి ఏడు వికెట్లు మాత్రమే కావాల్సిన దశలో టీమ్‌ఇండియా బౌలర్లు ఎంత శ్రమించినా.. లంకేయులను పడగొట్టలేకపోయారు. దీంతో బుధవారం భారత్, శ్రీలంక మధ్య ముగిసిన మూడో టెస్టు డ్రా అయ్యింది. ఫలితంగా మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను విరాట్‌సేన 1-0తో కైవసం చేసుకుంది. 410 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో చండిమల్‌సేన రెండో ఇన్నింగ్స్‌లో 103 ఓవర్లలో 5 వికెట్లకు 299 పరుగులు చేసింది. ధనంజయ డిసిల్వా (219 బంతుల్లో 119; 15 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీతో ఒంటరిపోరాటం చేయగా, రోషన్ సిల్వ (74 నాటౌట్), డిక్వెల్లా (44 నాటౌట్).. భారత్ విజయాన్ని అడ్డుకున్నారు. మూడు టెస్టుల్లో కలిపి 610 పరుగులు చేసిన భారత కెప్టెన్ విరాట్ కోహ్లీకి... 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'; మ్యాన్ ఆఫ్ ద సిరీస్' అవార్డులు లభించాయి. ఈనెల 10 నుంచి ఇరుజట్ల మధ్య వన్డే సిరీస్ ప్రారంభంకానుంది.

కుర్రాళ్లు అదుర్స్

31/3 ఓవర్‌నైట్ స్కోరుతో ఆఖరి రోజు ఆట కొనసాగించిన లంకేయులు ఏమాత్రం ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ఆడారు. సీనియర్ మాథ్యూస్ (1)ను 22వ ఓవర్‌లో జడేజా బోల్తా కొట్టించాడు. అయితే రీప్లేలో నోబాల్‌గా తేలడంతో అతను ఊపిరి పీల్చుకున్నాడు. అయినప్పటికీ ఎక్కువసేపు ఆట కొనసాగించలేకపోయాడు. 55వ ఓవర్‌లో అశ్విన్ క్లీన్‌బౌల్డ్ల్‌గా తేలినా.. అప్పటికే లంక బ్యాట్స్‌మన్ పెవిలియన్ దాటి వెళ్లిపోయాడు. ఇక ఇక్కడి నుంచి ధనంజయ డిసిల్వా, చండిమల్ (36) భారత బౌలర్ల సహనానికి పరీక్ష పెట్టారు. అందుబాటులో ఉన్న నలుగురు బౌలర్లను అటు ఇటు మార్చి కోహ్లీ ప్రయోగాలు చేసినా లాభం లేకపోయింది. చండిమల్, ధనంజయ ఐదో వికెట్‌కు 112 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. తొలి సెషన్‌లో ఒకే ఒక్క వికెట్ చేజార్చుకున్న లంకేయులు కచ్చితంగా డ్రావైపు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో కనిపించారు. లంచ్ తర్వాత జడేజా వేసిన బంతికి చండిమల్ క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. కానీ రీప్లేలో అది నోబాల్‌గా తేలడంతో అతను ఊపిరి పీల్చుకున్నాడు. అయినప్పటికీ ఎక్కువసేపు ఆట కొనసాగించలేకపోయాడు. 55వ ఓవర్‌లో అశ్విన్ క్లీన్‌బౌల్డ్ చేశాడు. ఈ దశలో క్రీజ్‌లోకి వచ్చిన రోషన్ సిల్వా ధనంజయకు మంచి సహకారం అందించాడు. దీన్ని ఆసరాగా చేసుకున్న ధనంజయ కెరీర్‌లో మూడో శతకాన్ని పూర్తి చేశాడు. క్రీజులో పాతుకుపోయిన ఈ ఇద్దర్ని విడదీసేందుకు కోహ్లీ, విజయ్ కూడా బౌలింగ్ చేసినా ప్రయోజనం లేకపోయింది. చివరకు కండరాలు పట్టేయడంతో ధనంజయ రిటైర్డ్‌హర్ట్‌గా డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లిపోయాడు. తర్వాత వచ్చిన డిక్వెల్లా వికెట్ ఇవ్వకుండా పోరాడాడు. జడేజా బౌలింగ్‌లో డిక్వెల్లాను స్టంప్ ఔట్ చేసే అవకాశాన్ని సాహా వృథా చేశాడు. సిల్వా, డిక్వెల్లా ఏడో వికెట్‌కు 94 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పడం, పిచ్ నుంచి సహకారం లేకపోవడంతో ఇరుజట్ల కెప్టెన్లు డ్రాకు అంగీకరించారు. మొత్తమ్మీద భారత గడ్డపై ఓ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో అత్యధిక స్కోరు చేసిన జట్టుగా లంక రికార్డుల్లోకెక్కింది.

ఆసీస్, ఇంగ్లండ్‌తో సమానంగా..



గతంలో 9 సిరీస్‌లు గెలిచిన ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ రికార్డును విరాట్‌సేన సమం చేసి చరిత్ర పుటల్లోకి ఎక్కింది. 2005-2008 మధ్యకాలంలో పాంటింగ్ నేతృత్వంలోని ఆసీస్ 26 టెస్టులు ఆడితే.. 22 మ్యాచ్‌ల్లో గెలిచి, ఒకదాంట్లో ఓడింది. మూడు మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. 2015-2017 మధ్యకాలంలో భారత్ 30 టెస్టులు ఆడగా, 21 విజయాలు, 2 ఓటములు, 7 డ్రాలను నమోదు చేసింది. అంటే ఆసీస్‌తో పోలిస్తే ఒక్క విజయం మాత్రమే తక్కువగా ఉంది. ఇక 1884-1892 మధ్యకాలంలో ఇంగ్లండ్ కూడా వరుసగా తొమ్మిది సిరీస్‌లో నెగ్గింది.

సెమీస్‌లో భారత్

పెనాల్టీ షూటౌట్‌లో బెల్జియంపై ఉత్కంఠ గెలుపు

వరల్డ్ హాకీ లీగ్ ఫైనల్ టోర్నీ



భువనేశ్వర్: నరాలు తెగే ఉత్కంఠ.. ఒకవైపు బలమైన ప్రత్యర్థి..మరోవైపు సొంతగడ్డపై ఎక్కడ అపకీర్తి మూటగట్టుకుంటామో అన్న ఆందోళన...చివరి క్షణం వరకు చేతులు మారిన ఆధిపత్యం...ఒత్తిడిలోనూ అనుభవాన్ని రంగరించి ఒడ్డుకు చేర్చిన వైనం..ఫలితంగా భారత హాకీ జట్టు ప్రపంచ హాకీ లీగ్ ఫైనల్ టోర్నీలో సెమీస్‌కు దూసుకెళ్లింది. లీగ్ దశలో ఓటమే ఎరుగని బెల్జియంకు.. లీగ్ దశలో గెలుపే లేని భారత్ షాక్ ఇచ్చింది. బుధవారం జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో బెల్జియం ఆటగాళ్ల దూకుడుకు భారత డిఫెండర్లు అడ్డుకట్ట వేస్తూ...కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సహా యువ ఆటగాళ్లు చురుకైన కదలికలతో గోల్స్ చేస్తూ ఆద్యంతం ఆకట్టుకున్నారు. నిర్ణీత సమయంలో ఇరు జట్లు 3-3తో సమంగా నిలిచాయి. భారత్‌కు గుర్జంత్‌సింగ్ (31 ని) మొదటి గోల్ అందించగా, అదే జోష్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ (35 ని) మరో గోల్ చేసి భారత్‌ను ఆధిక్యంలో నిలిపాడు. అయితే వెంటనే తేరుకున్న బెల్జియంకు లాయిక్ లుయాపరెట్ (39, 46 ని) రెండు గోల్స్ అందించాడు. క్షణం కూడా ఆలస్యం కాకుండా భారత్ రూపిందర్‌పాల్ (46 ని) రూపంలో మూడో గోల్ సాధించి మళ్లీ ఆధిక్యంలోకి వెళ్లింది. ఈ దశలో బెల్జియంను గోల్ చేయకుండా భారత్ అడ్డుకుంది. అయితే అమోరీ క్యూస్టర్స్ (53 ని) బెల్జియంకు గోల్ అందించడంతో మ్యాచ్ 3-3తో సమమైంది. ఆ తర్వాత ఇరుజట్లు మరో గోల్ సాధించలేకపోవడంతో షూటౌట్‌కు దారితీసింది.

షూటౌట్ సాగిందిలా

భారత్	(3-2)	బెల్జియం	
హర్మన్‌ప్రీత్‌సింగ్	X	విక్టర్	X
లలిత్ ఉపాధ్యాయ్	✓	ఫ్లోరెంట్	✓
రూపిందర్‌పాల్	✓	బోకార్డ్	X
సుమిత్	X	ఎమాన్యుల్	X
అకాశ్‌దీప్‌సింగ్	X	అర్థర్	✓
హర్మన్‌ప్రీత్‌సింగ్	✓	అర్థర్	X

లిఫ్టర్ గురుదీప్ రికార్డుల మోత

న్యూఢిల్లీ: భారత వెయిట్ లిఫ్టర్ గురుదీప్ సింగ్ జాతీయ సీనియర్ విభాగంలో మూడు సరికొత్త రికార్డులు నెలకొల్పాడు. యూఎస్‌ఏలోని అనాహియమ్‌లో జరుగుతున్న ప్రపంచ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో ఇతడు 105 కిలోలకు మించిన విభాగంలో రికార్డులు సాధించాడు. చాంపియన్‌షిప్‌లో ఓవరాల్‌గా 13వ స్థానంలో నిలిచిన గురుదీప్.. స్నాచ్, క్లీన్ అండ్ జర్క్, టోటల్ లిఫ్ట్ విభాగాల్లో పలు రికార్డులను బ్రేక్ చేశాడు. స్నాచ్ విభాగంలో తనపేరిటే ఉన్న 171కిలోల రికార్డును అధిగమించి... క్లీన్ అండ్ జర్క్ విభాగంలో సరబ్‌జీత్ సింగ్ పేరిట ఉన్న (215కేజీల) రికార్డును (216కేజీలతో) బ్రేక్ చేశాడు. టోటల్ లిఫ్ట్‌లోనూ సరబ్‌జీత్ పేరిటే ఉన్న (384కేజీల) రికార్డును బ్రేక్ చేసి...సరికొత్త రికార్డు(384కేజీలు) నెలకొల్పాడు.

100 మంది బోల్ట్‌లను తయారు చేస్తాం

న్యూఢిల్లీ: భారత క్రీడారంగంలో అవసరమైన మార్పులు చేసుకుంటే 100 మంది ఉసేన్ బోల్ట్‌లను తయారు చేసే సత్తా ఉందని కేంద్ర క్రీడాశాఖ మంత్రి రాజ్యవర్ధన్‌సింగ్ రాథోడ్ చెప్పారు. సెలక్షన్ ప్రక్రియలో మార్పులు, క్రీడాకారులను గుర్తించడంలో మెలకువలు పాటిస్తే అద్భుతమైన ఫలితాలు అందుకుంటామన్నారు. 'పాఠశాల స్థాయిలోనే ఎంపిక ప్రక్రియలో లోపాలు సరిదిద్దడంతోపాటు జాతీయస్థాయిలో వచ్చే ఏడాది మే-జూన్ మాసాంతంలో టాలెంట్ హంట్స్ నిర్వహిస్తామన్నారు. 'సామర్థ్యాలను బట్టి అథ్లెట్లను ఎంపిక చేయడంలో మనదేశంతో పోల్చుకుంటే విదేశాలు మనల్ని మించి పోయాయి. మేం ఈ విషయాన్ని మార్చాలనుకుంటున్నాం. ఎవరైన 5 అడుగుల 11 అంగుళాల ఎత్తు ఉంటే సహజంగా వాలీబాల్, బాస్కెట్‌బాల్‌కు ఎంపిక చేస్తాం. అతను వేగంగా 100 మీటర్ల పరుగును పూర్తి చేసే సామర్థ్యం ఉంటే ఆ పరుగులో పోటీపడేలా శిక్షణ అందిస్తాం' అని రాథోడ్ తెలిపారు.

స్కోర్‌బోర్డు

భారత్ తొలి ఇన్నింగ్స్: 536/7 డిక్లేర్డ్, **శ్రీలంక తొలి ఇన్నింగ్స్:** 373 ఆలౌట్, **భారత్ రెండో ఇన్నింగ్స్:** 246/5 డిక్లేర్డ్, **శ్రీలంక రెండో ఇన్నింగ్స్:** కరుణరత్నే (సి) సాహా (బి) జడేజా 13, సమరవిక్రమ (సి) రహానే (బి) షమీ 5, డిసిల్వా (రిటైర్డ్ హర్ట్) 119, లక్మల్ (బి) జడేజా 0, మాథ్యూస్ (సి) రహానే (బి) జడేజా 1, చండిమల్ (బి) అశ్విన్ 36, రోషన్ సిల్వా 74 నాటౌట్, డిక్వెల్లా 44 నాటౌట్; **ఎక్స్‌ట్రాలు:** 7; **మొత్తం:** 103 ఓవర్లలో 299/5; **వికెట్ల పతనం:** 1-14, 2-31, 3-31, 4-35, 5-147, 5-205 (డిసిల్వా); **బౌలింగ్:** ఇషాంత్ 13-2-32-0, షమీ 15-6, 50-1, అశ్విన్ 35-3-126-1, జడేజా 38-13-81-3, విజయ్ 1-0-3-0, కోహ్లీ 1-0-1-0.

ఆసీస్‌దే రెండో టెస్టు

- 120 పరుగుల తేడాతో ఓడిన ఇంగ్లండ్
- నిప్పులు చెరిగిన స్టార్క్, హాజెల్‌వుడ్



అడిలైడ్: బ్యాట్స్‌మెన్ నిలకడ.. బౌలర్ల సమయోచిత పోరాటంతో యాషెస్ రెండో టెస్టు (డే నైట్)లో ఆస్ట్రేలియా 120 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై గెలిచింది. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో కంగారూలు 2-0 ఆధిక్యంలో నిలిచారు. 354 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో.. 176/4 ఓవర్‌నైట్ స్కోరుతో బుధవారం ఐదో రోజు ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 84.2 ఓవర్లలో 233 పరుగులకు ఆలౌటైంది. సెషన్ ప్రారంభమైన రెండో బంతికే వోక్స్ (5)ను... తర్వాతి ఓవర్‌లో రూట్ (67)ను హాజెల్‌వుడ్ (2/49) పెవిలియన్‌కు చేర్చడంతో వికెట్లపతనం మొదలైంది. వీరిద్దరు వ్యక్తిగత ఓవర్‌నైట్ స్కోరు వద్దే ఔటయ్యారు. కొద్దిసేపటికే మొయిన్ అలీ (2).. లియోన్ చేతికి చిక్కగా, స్టార్క్ (5/88) టెయిలెండర్ల భరతం పట్టాడు. బెయిర్‌స్టో (36) కాసేపు పోరాడినా.. రెండో ఎండ్‌లో సహచరులు ఒక్కరు కూడా సహకారం అందించలేదు. ఇంగ్లండ్ తమ ఓవర్‌నైట్ స్కోరుకు 57 పరుగులు జోడించి చివరి 6 వికెట్లను చేజార్చుకుంది. షాన్ మార్ష్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు దక్కింది. ఈనెల 14 నుంచి ఇరుజట్ల మధ్య మూడో టెస్ట్ పెర్త్‌లో జరుగుతుంది.

సుశీల్ రాజీనామా

- జాతీయ క్రీడా పరిశీలకుడి పదవికి..



న్యూఢిల్లీ: జాతీయ రెజ్లింగ్ క్రీడా పరిశీలకుడి పదవికి.. డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ సుశీల్ కుమార్ బుధవారం రాజీనామా చేశాడు. రెజ్లర్‌గా ఉంటూ అధికార పదవిలో కొనసాగడం 'పరస్పర విరుద్ధ ప్రయోజనాల' కిందకు వస్తుండటంతో అతను ఈ పదవి నుంచి వైదొలిగాడు. వారం రోజుల కింద స్టార్ బాక్సర్ ఎంసీ మేరీకోమ్ కూడా బాక్సింగ్ పరిశీలకురాలి పదవికి గుడ్‌బై చెప్పిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం క్రీడల్లో పాల్గొంటున్న ఎవరైనా క్రీడా పరిశీలకుల పదవిలో కొనసాగకూడదనే నిబంధన ఉందని క్రీడా మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే ఈ ఇద్దరు రాజీనామాలు సమర్పించారు. వాటిని క్రీడా శాఖ అనుమతించింది కూడా. పదవికి రాజీనామా చేసినందుకు క్రీడల మంత్రి రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్.. సుశీల్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఇటలీలో విరాట్-అనుష్క పెండ్లి..!

ముంబై: భారత కెప్టెన్ విరాట్ కోహ్లీ.. బాలీవుడ్ నటి అనుష్కను ఈనెల 11-13 మధ్య ఇటలీలోని మిలాన్‌లో పెండ్లి చేసుకోబోతున్నాడు..! ఇందుకోసమే కోహ్లీ.. లంకతో వన్డే సిరీస్‌కు విశ్రాంతి కోరాడు. పెండ్లి వేడుక అత్యంత వైభవంగా జరుగుతుందని, చాలా కొద్ది మంది మాత్రమే దీనికి హాజరుకానున్నారని సామాజిక మధ్యమాల్లో వైరల్‌గా మారిన వార్త ఇది. జాతీయ మీడియా కూడా తమదైన శైలిలో కథనాలు వడ్డించాయి. అయితే ఈ వార్తల్లో ఎటువంటి నిజం లేదని అనుష్క ప్రతినిధి ఖండించారు. ఇందులో ఎలాంటి నిజం లేదని చెప్పారు. గతంలో కూడా ఈ జంట పెండ్లిపై అనేకసార్లు రూమర్లు రాగా ఎవరో ఒకరు తోసిపుచ్చినా.. అవి మాత్రం ఆగడం లేదు.



గోపీచంద్ అకాడమీ కొత్త టాలెంట్ హంట్

ముంబై: 'యంగ్ చాంప్స్ క్యాంపైన్' పేరుతో ఐడీబీఐ ఫెడరల్ ఇన్యూరెన్స్ కంపెనీతో కలిసి గోపీచంద్ అకాడమీ కొత్త టాలెంట్ హంట్ కార్యక్రమం చేపట్టనుంది. అండర్-10 విభాగంలో సుమారు 10 నుంచి 15 మంది పిల్లలను గుర్తించి వారికి హైదరాబాద్ నగరంలోని గోపీచంద్ అకాడమీలో శిక్షణ కల్పిస్తామని బుధవారం ముంబైలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ మాజీ ముంబై పేసర్, జీవిత బీమా కంపెనీ సీఈవో విగ్నేశ్ సహన్నే తెలిపాడు. 'మేం ఈ టాలెంట్‌హంట్‌ను వ్యాపారదృష్టితో చూడడం లేదు. కేవలం బ్యాడ్మింటన్‌పై మక్కువతోనే ఈ కార్యక్రమం చేపట్టాం. నేటి నుంచి అండర్ -10 విభాగంలోని పిల్లలు వారి బ్యాడ్మింటన్ సామర్థ్యాలను అకాడమీకి సంబంధించిన ఫేస్‌బుక్, ట్విట్టర్ ఖాతాలలో రెండునిమిషాల వీడియోలను అప్‌లోడ్ చేస్తారు. ఈ ప్రక్రియ ఈ నెల 28 వరకు కొనసాగుతుంది. ఈ పోటీలో విజయం సాధించిన విజేతలకు సెలక్షన్ ప్రాతిపదికన గోపీచంద్ అకాడమీకి పంపుతాం' అని అన్నాడు.

బహిష్కరణకు పుతిన్ నిరాకరణ

తటస్థ పతాకం కింద పోటీచేస్తామని ప్రకటన



మాస్కో: వచ్చే ఏడాది జరిగే వింటర్ ఒలింపిక్స్‌లో రష్యా అథ్లెట్ల ప్రాతినిధ్యంపై సందిగ్ధతకు తెరపడింది. డోపింగ్‌లో అథ్లెట్లు పట్టుబడిన కారణంగా రష్యాపై అంతర్జాతీయ ఒలింపిక్ సమాఖ్య(ఐవోసీ) నిషేధం విధించిన సంగతి తెలిసిందే. డోపింగ్‌లో పాలుపంచుకోని అథ్లెట్లు మాత్రం తటస్థ పతాకం కింద ఆడొచ్చని ఐవోసీ చీఫ్ థామస్ బాచ్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఒలింపిక్స్‌లో రష్యా ఆడుతుందా లేదా అన్నదానిపై ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ బుధవారం ప్రకటన జారీ చేశారు. 'బహిష్కరణపై మేము ఎలాంటి ప్రకటన చేయలేదు. మా దేశ అథ్లెట్లను ఒలింపిక్స్‌లో పాల్గొనకుండా అడ్డుకోవాలనుకోవడం లేదు. వ్యక్తిగతంగా పోటీపడేందుకు సిద్ధమైనా మాకు ఎలాంటి అభ్యంతరం లేదు' అని ఆటోమొబైల్ ప్లాంట్‌లో మాట్లాడిన పుతిన్ అన్నాడు.

జాతీయ టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నీ ప్రారంభం



జగిత్యాల: జగిత్యాల జిల్లా కేంద్రంలో బుధవారం 63వ జాతీయస్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నీ ప్రారంభమైంది. పోటీలను ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన జగిత్యాల జిల్లాలో జాతీయస్థాయి పోటీలు జరుగుతుండటం ఈ ప్రాంతానికి గర్వకారణమన్నారు. పాఠశాల, కాలేజీ స్థాయిలోనే విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తున్నదని పేర్కొన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కేసీఆర్ అనేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. టోర్నీలో తెలంగాణ, జమ్ముకశ్మీర్, గుజరాత్, ఢిల్లీ, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, పంజాబ్, సీబీఎస్‌ఈ బాలబాలికల జట్లు పోటీపడుతున్నాయి. ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, నియోజకవర్గ టీఆర్ఎస్ ఇన్‌చార్జీ సంజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

DSC-HINDI FEE ONLY ₹10000 TET, DSC, J.L, DL, NET, SET HOSTEL A.P, T.S వేరు - వేరుగా ప్రత్యేక బ్యాచులు కూడా నడుపబడును TOP COACHING, EXPERT FACULTY, PRINTED METERIAL, DAILY TEST, TOP-10 MODEL PAPERS RANKERS HINDI ACADEMY OPP. KONARK THEATRE, DILSUKHNAGAR, HYD. 040-65524999, 9701081123

TRT(DSC) TM EM SGT, SA (All Sub.), TPT, PET Daily Test Weekly Grand Test FREE DEMO: 10-12-17 @ 10.08 AM RAMAIAH Competitive Coaching Centre Dilsukhnagar, HYDERABAD Cell:8885555202 9246208422, 040-66778422

TRT(DSC) EM TM SGT, SA (All) TPT, PET కొత్త బ్యాచ్‌లకు అడ్మిషన్లు జరుగుచున్నవి GK & CA: PIE: బాసర IIIT HYD 7674883003 8686634155

ప్రొ॥ జయశంకర్ IAS స్టడీ సర్కిల్ ₹10000/- TSPSC గ్రూప్-II FREE DEMO Sunday 10-12-2017 2 pm - 5.00 pm Venue : City Central Library, Ashoknagar, Hyd 9676286129/8897131321

నోటిఫికేషన్స్

రాయ్‌పూర్ ఐఐఎంలో

రాయ్‌పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)లో అఖస్టేంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.

- **పోస్టులు:** ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్
- **విభాగాలు:** బిజినెస్ పాలసీ & స్ట్రాటజిక్ మేనేజ్‌మెంట్, ఎకనామిక్స్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్, హెచ్‌ఆర్‌ఎం అండ్ ఓబీ, ఐటీ అండ్ సిస్టమ్స్, ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్, మార్కెటింగ్ మేనేజ్‌మెంట్, క్వాంటిటేటివ్ మెథడ్స్.
- **అర్హతలు:** మంచి అకడమిక్ రికార్డుతోపాటు సంబంధిత బ్రాంచీ/సబ్జెక్టులో ప్రథమశ్రేణిలో పీహెచ్‌డీ ఉత్తీర్ణత.
- **ప్రొఫెసర్:** బోధనా రంగంలో పదేండ్ల అనుభవం లేదా రిసెర్చ్/ఇండస్ట్రియల్‌లో పదేండ్ల అనుభవం ఉండి, కనీసం నాలుగేండ్లు అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేసి ఉండాలి.
- **అసోసియేట్ ప్రొఫెసర్:** కనీసం 6 ఏండ్ల పాటు బోధన/రిసెర్చ్ లేదా ఇండస్ట్రియల్ రంగంలో అనుభవం ఉండాలి. కనీసం 3 ఏండ్లు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేసిన అనుభవం ఉండాలి.
- **అసిస్టెంట్ ప్రొఫెసర్:** కనీసం మూడేండ్లు బోధన/రిసెర్చ్‌లో అనుభవం ఉండాలి. ఫ్రెష్‌గా పీహెచ్‌డీ చేసినవారిని కాంట్రాక్టు ప్రాతిపదికన తీసుకొంటారు.
- **పే స్కేల్స్:** ప్రారంభవేతనం (కనీస వేతనం) ప్రొఫెసర్స్-రూ.48,000/-, అసోసియేట్ ప్రొఫెసర్స్ - రూ. 42,800/-, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ - రూ. 30,000/-
- **దరఖాస్తు:** వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి.
- **చివరితేదీ:** 2018, జనవరి 8
- పూర్తిచేసిన దరఖాస్తులను కింది చిరునామాకు పంపాలి.
- డైరెక్టర్, ఐఐఎం రాయ్‌పూర్, జీఈసీ క్యాంపస్, సేజ్‌బహార్, రాయ్‌పూర్, ఛత్తీస్‌గఢ్ - 492015 ■ **వెబ్‌సైట్:** http://www.opalindia.in

అగ్రి బిజినెస్ ప్రోగ్రామ్

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ (మేనేజ్), బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ (ఐఐపీఎం) సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రొఫెషనల్ సర్టిఫికెట్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదలైంది.

- **వివరాలు:** ఈ ప్రోగ్రామ్‌ను మేనేజ్, ఐఐపీఎం, సింగపూర్‌లోని ఎస్ ఐఎం సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.
- **ప్రోగ్రామ్:** స్ట్రాటజిక్ అగ్రిబిజినెస్ ఆపరేషన్స్ అండ్ మేనేజ్‌మెంట్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో ■ **చివరితేదీ:** 2017, డిసెంబర్ 31
- **వెబ్‌సైట్:** www.manage.gov.in

మెరైన్ ఫోర్‌మెన్

విశాఖపట్నంలోని పోర్ట్‌ట్రస్ట్‌లో మెరైన్ ఫోర్‌మెన్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.

వివరాలు:

విశాఖపట్నం పోర్ట్‌ట్రస్ట్‌లోని మెరైన్ డిపార్ట్‌మెంట్‌లో ప్రస్తుత ఖాళీలు ఉన్నాయి.

- **పోస్టు:** అసిస్టెంట్ మెరైన్ ఫోర్‌మెన్
- ఖాళీల సంఖ్య - 2. వీటిలో ఎస్సీ - 1, ఓబీసీ - 1 ఖాళీ ఉన్నాయి.
- **పేస్కేల్:** రూ. 21,000 - 53,500 ■ **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** 2018, జనవరి 10 ■ **వెబ్‌సైట్:** www.vizagport.com

ఓపెల్‌లో 62 ఖాళీలు

ఓఎన్‌జీసీ పెట్రో అడిషన్ లిమిటెడ్ (ఓపెల్) ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు టెక్నికల్, సపోర్ట్ ఫంక్షన్ విభాగాల్లో భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.

- **వివరాలు:** ఓపెల్‌ను ఓఎన్‌జీసీ, గెయిల్, జీఎస్‌పీసీల సహకారంతో ప్రారంభించారు. దీన్ని 2006లో ఏర్పాటుచేశారు. పాలీమర్ పరిశ్రమలో ఓపెల్ పాత్ర కీలకం.



టెక్నికల్ విభాగంలో ఖాళీలు:

- బ్యూటేన్ - 1 ఆపరేషన్స్ - 2
- క్రాకర్ ఆపరేషన్స్ - 10
- ఫైర్ - 3
- హెచ్‌డీపీఈ ఆపరేషన్స్ - 5
- హెచ్‌ఎస్ఈ - 1
- మెయింటెనెన్స్ - 2
- పీఈ ఆపరేషన్స్ - 7
- పీపీ ఆపరేషన్స్ - 3
- యూ అండ్ ఓ ఆపరేషన్స్ - 6
- సపోర్ట్ ఫంక్షన్స్ విభాగంలో:
- కార్పొరేట్ కమ్యూనికేషన్స్ - 1
- హార్టికల్చర్ - 1
- హ్యూమన్ రిసోర్సెస్ - 4
- ఇన్స్ట్రుమెంటేషన్ టెక్నాలజీ - 6
- లీగల్ - 1
- మార్కెటింగ్ (వేర్‌హౌస్) - 1
- ఆక్యుపేషనల్ హెల్త్ - 1
- ఎస్ఏపీ - 5
- సెక్యూరిటీ - 3
- అర్హతలు, వయస్సు, ఎంపిక విధానం కోసం వెబ్‌సైట్‌లో చూడవచ్చు.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో డిసెంబర్ 8 నుంచి ప్రారంభం
- **చివరితేదీ:** డిసెంబర్ 25
- **వెబ్‌సైట్:** http://www.opalindia.in

ఎన్‌టీపీసీలో

నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌టీపీసీ)లో సీనియర్ ప్రొఫెషనల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.

- **వివరాలు:** ఎన్‌టీపీసీ భారత ప్రభుత్వరంగ సంస్థ. దేశ విద్యుత్ అవసరాల్లో 1/4 వంతు ఈ సంస్థ అందిస్తుంది.
- **పోస్టులు:** సీనియర్ ప్రొఫెషనల్స్
- **విభాగాలు:** హెడ్ ఆఫ్ మైనింగ్, హెడ్ ఆఫ్ లా, హెడ్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (మూడేండ్ల కాలపరిమితికి భర్తీ చేయనున్నారు.)
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 21
- **వెబ్‌సైట్:** www.ntpccareers.net

సీమెట్

త్రిసూర్‌లోని సెంటర్ ఫర్ మెటీరియల్స్ ఫర్ ఎలక్ట్రానిక్స్ టెక్నాలజీ (సీమెట్)లో క్లర్క్ పోస్టు భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.

- **పోస్టు:** ఆఫీస్ క్లర్క్ (నరల్ కేటగిరీ)
- **పేస్కేల్:** రూ. 19,900 - 63,200
- **అర్హత:** ఏదైనా డిగ్రీతోపాటు ఇంగ్లిష్‌లో నిమిషానికి 35 పదాలు టైపింగ్ చేసే సామర్థ్యం ఉండాలి.
- **వయస్సు:** 27 ఏండ్లు మించరాదు
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** 2018, జనవరి 31
- **వెబ్‌సైట్:** www.cmet.gov.in

టీటీడీలో

తిరుపతిలోని తిరుమల తిరుపతి దేవస్థానాలు కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాయి.

వివరాలు:

టీటీడీ పరిధిలోని ఎస్వీ ఫౌండేషన్ ఫర్ ఇండిజీనియస్ క్యాటిల్‌లో పనిచేయడానికి ఈ పోస్టులను భర్తీ చేస్తున్నారు. ఈ ఫౌండేషన్ చిత్తూరు జిల్లాలోని పలమనేరులో ఉంది.

- **పోస్టులు:** ప్రాజెక్ట్ ఇన్ చార్జి, టెక్నికల్ మేనేజర్ (వెటర్నరీ) ■ ఈ పోస్టులను కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేస్తారు.
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ■ **ఇంటర్వ్యూతేదీ:** డిసెంబర్ 16 ■ ఇంటర్వ్యూలను తిరుపతిలోని శ్వేత బిల్డింగ్, ఎస్వీ యూనివర్సిటీకి ఎదురుగా నిర్వహిస్తారు.
- పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్: www.tirupati.org

వీవర్స్ సర్వీస్ సెంటర్‌లో

ఢిల్లీలోని వీవర్స్ సర్వీస్ సెంటర్ ఐటీఐ ఉత్తీర్ణుల నుంచి కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.

వివరాలు:

వీవర్స్ సర్వీస్ సెంటర్ అనేది టెక్స్‌టైల్ మంత్రిత్వశాఖ పరిధిలో పనిచేస్తుంది. ప్రస్తుత పోస్టులు గ్రూప్ సీ నాన్ గెజిటెడ్ పోస్టులు. దేశవ్యాప్తంగా ఉన్న కార్యాలయాల్లో ఎక్కడైనా పనిచేయాల్సి ఉంటుంది.

- జూనియర్ ప్రింటర్ - 2 ఖాళీలు
- **వయస్సు:** 30 ఏండ్లు మించరాదు
- **అర్హతలు:** పదోతరగతితోపాటు టెక్స్‌టైల్ ప్రింటింగ్ లేదా స్క్రీన్ ప్రింటింగ్/ఫ్యాబ్రిక్ ప్రింటింగ్ లేదా బ్లాక్ ప్రింటింగ్ ట్రేడ్‌లో ఐటీఐ/డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి. ■ **పేస్కేల్:** రూ. 5,200 - 20,200 + గ్రేడ్ పే రూ. 2,400/-
- కార్పెంటర్ - 3 పోస్టులు ■ **అర్హతలు:** పదోతరగతితోపాటు ఐటీఐ/డిప్లొమాలో కార్పెంటర్ ట్రేడ్‌లో ఉత్తీర్ణత. కార్పెంటరీ/లూమ్ సెట్టింగ్‌లో కనీసం మూడేండ్ల అనుభవం ఉండాలి.
- **వయస్సు:** 30 ఏండ్లు మించరాదు.
- **పేస్కేల్:** రూ. 5,200 - 20,200 + గ్రేడ్ పే రూ. 1,900/-
- అటెండెంట్ - 3 ఖాళీలు
- **వయస్సు:** 30 ఏండ్లు మించరాదు.
- **అర్హతలు:** పదోతరగతితోపాటు ఐటీఐలో టెక్స్‌టైల్ డైయింగ్/ ప్రింటింగ్ లేదా ఫ్యాబ్రిక్ ప్రింటింగ్ లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణత. ■ **పేస్కేల్:** రూ. 5,200 - 20,200 + గ్రేడ్ పే రూ. 1,800/- ■ **దరఖాస్తు:** నిర్ణీత నమూనాలో ■ **చివరితేదీ:** ఎంప్లాయ్‌మెంట్ న్యూస్‌లో ప్రకటన విడుదలైన 45 రోజుల్లో పంపాలి. ■ దరఖాస్తులు పంపాల్సిన చిరునామా: డైరెక్టర్, వీవర్స్ సర్వీస్ సెంటర్, ■ బీ-2, వీవర్స్ కాలనీ, భారత్‌నగర్, ఢిల్లీ - 110052
- **వెబ్‌సైట్:** www.handlooms.nic.in

క్రిభ్‌కోలో

క్రిషక్ భారతీ కో-ఆపరేటివ్ లిమిటెడ్ (క్రిభ్‌కో)లో జూనియర్ అసిస్టెంట్స్, హెచ్‌ఆర్, మేనేజర్లు తదితర పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.

వివరాలు:

క్రిభ్‌కో సంస్థ మల్టీ స్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ. ఇది భారత ప్రభుత్వ పరిధిలోని ఫర్టిలైజర్స్ విభాగం కింద పనిచేస్తుంది.

- **పోస్టులు:** గ్రేడ్ - 1 జూనియర్ అకౌంట్స్ అసిస్టెంట్, హెచ్‌ఆర్ ట్రెయినీ, సీనియర్ స్టేట్ మేనేజర్/ చీఫ్ స్టేట్ మేనేజర్, సీనియర్ మేనేజర్ (మార్కెటింగ్)/చీఫ్ మేనేజర్ (మార్కెటింగ్), సీనియర్ మేనేజర్ (సిస్టం)
- **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో ■ **చివరి తేదీ:** 2018, జనవరి 4 ■ **ఎగ్జామ్ తేదీ:** ఫిబ్రవరి 4
- **వెబ్‌సైట్:** http://www.opalindia.in





అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

బుధవారం 6-12-2017

సంపుటి : 3 సంచిక : 338 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar, Mahaboobnagar, Warangal | W O W | 12+16 పేజీలు వెల: 5.00



ఎవడబ్బసొమ్ము



బ్యాంకులకు రుణాల ఎగవేతలో ఆరితేరిన కార్పొరేట్లు

జనం పైసా..పైసా కూడబెట్టుకుని బ్యాంకుల్లో జమ చేస్తుంటే.. ఆ డబ్బును కార్పొరేట్లకు ఇవ్వటానికి బ్యాంకులు తెగబడుతున్నాయి. కాగితాల మీదనే కంపెనీలు పుడుతుంటే..కోట్లాది రూపాయలు రుణంగా స్వీకరించటానికి బడా పారిశ్రామికవేత్తలు పోటీపడుతున్నారు. అంతిమంగా బ్యాంకులకు పంగనామాలు పెడితే..బీజేపీ ప్రభుత్వం నజరానాలను ప్రకటిస్తోంది. స్వయంప్రతిపత్తిగల సంస్థ అయిన ఆర్బీఐ కూడా వంతపాడే పరిస్థితికి చేరుకున్నది. ప్రజాధనం దుర్వినియోగమైపోతుందని ఆర్థిక నిపుణులు నెత్తీనోరు బాదుకుంటుంటే.. బ్యాంకులు ఎవడబ్బ సొమ్మని బడా బాబులకు కట్టబెడుతున్నా యంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

న్యూఢిల్లీ: ఈ ఏడాది ఆరు నెలల్లోనే ప్రభుత్వరంగ బ్యాంకులు రైట్ ఆఫ్ చేసిన రుణాలు రూ.55,356 కోట్లకు చేరుకున్నట్టు క్రెడిట్ రేటింగ్ ఏజేన్సీ ఆఫ్ ఇండియా(ఇక్రా) తెలిపింది. 2017-18 ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి ఇవి రూ.లక్ష కోట్లకు చేరుకోనున్నట్టు అంచనా. ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో రూ.25,573 కోట్లు, జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో రూ.29,783 కోట్లు రైట్ ఆఫ్ అయ్యాయి. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో రైట్ ఆఫ్ అయిన రుణాల విలువ రూ.35,985 కోట్లు. అంటే గతేడాది ఆరు నెలలతో పోలిస్తే ఇది 54 శాతం అధికం. రుణాలను రైట్ ఆఫ్ చేయడమంటే బ్యాంకులు తమ బ్యాలెన్స్ షీట్ల నుంచి వాటిని తొలగించడం. మొండి బకాయిలు లేదా నిరర్థక ఆస్తులు(ఎన్పీఏ)గా పేరుకుపోయిన రుణాల నుంచి ఇక తిరిగి రాబట్టుకోవడం వీలు కాదని భావించినవాటిని బ్యాంకులు రైట్ ఆఫ్ చేస్తాయి. కార్పొరేట్ సంస్థలు రుణాలను ఎగవేయడం అధికం కావడంతో ఏటేటా మొండి బకాయిల జాబితా నుంచి బ్యాంకులు వాటిని తొలగించుకుంటూ వస్తున్నాయి. బ్యాలెన్స్ షీట్లను ఎప్పటికపుడు క్లీన్ చేయడంలో భాగంగా బ్యాంకులు ఈ విధానాన్ని అనుసరిస్తున్నాయి. 2007 నుంచి ఇప్పటివరకూ రైట్ ఆఫ్ చేసిన ...9లో

- ఏటేటా పెరుగుతున్న మొండి బకాయిలు
- బ్యాలెన్స్ షీట్ల నుంచి తొలగిస్తున్న బ్యాంకర్లు
- ఈ ఏడాది ఆరు నెలల్లోనే రూ.55 వేల కోట్ల రైటాఫ్
- పదేండ్లలో రూ.3.60 లక్షల కోట్ల తొలగింపు

రైట్ ఆఫ్ రుణాలు(రూ.కోట్లలో)

సంవత్సరం	మొత్తం
2007-08	8,019
2008-09	7,461
2009-10	11,185
2010-11	17,794
2011-12	15,551
2012-13	27,231
2013-14	34,409
2014-15	49,018
2015-16	57,585
2016-17	77,123
2017-18	55,356
మొత్తం	3,60,912

నోట్: 2017-18 (ఆరు నెలలకే)

సబ్‌ప్లాన్ లేనట్టే!

బీసీ సమావేశంలో చర్చకు విముఖత


- ముగిసిన బీసీ ప్రజా ప్రతినిధుల సమావేశం
- నేడు సీఎం ముందుకు రిపోర్టు
- విద్యా, ఉద్యోగం, ఉపాధి, రాజకీయ రంగాలకు ప్రాధాన్యత
- సంచార జాతులకు ప్రత్యేక కార్పొరేషన్ : మంత్రి ఈటల


మాట్లాడుతున్న ఈటల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎన్నో ఏండ్లుగా బీసీలు ఎదురు చూస్తున్న బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటు ఒక కలగానే మిగిలిపోనుంది. మూడు రోజుల పాటు బీసీల అభివృద్ధి.. సంక్షేమంపై నిర్వహించిన సమావేశంలో బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటుపై చర్చకు వచ్చినా.. ఆ అంశాన్ని పక్కన పెట్టాలని సర్కారు సూచించినట్టు తెలిసింది. ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిన బీసీ ...9లో

గిరిజన సలహామండలి సమావేశం రసాభాస 9లో





రవీంద్రభారతిలో పుస్తకావిష్కరణ చేస్తున్న కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి.చిత్రంలో జీవీ రాఘవులు, కాకి మాధవరావు, కెఎస్ చలం, మల్లెపల్లి లక్ష్మయ్య, రామచంద్రమూర్తి, చెన్న బసవయ్య, రాజశేఖర్ వుండ్రు, వైబి. సత్యనారాయణ

ప్రమాదంలో ప్రజాస్వామ్యం

అంబేద్కర్, గాంధీ, పటేల్ ద మేకింగ్ ఆఫ్ ఇండియాస్ ఎలక్టోరల్ సిస్టం పుస్తకావిష్కరణలో వక్తలు 9లో

పంతుళ్లు బళ్లకు పోరు... వైద్యులూ పోనంటున్నారు

విద్యా, వైద్యరంగాలు ఎలా బాగుపడుతాయ్?

ఖాళీలన్నీ భర్తీచేసినా నిరుద్యోగ సమస్య తీరదు

స్వయం ఉపాధిపై యువత దృష్టిసారించాలి : కేటీఆర్



నవతెలంగాణ - కల్చరల్ రిపోర్టర్

'ప్రభుత్వ ఉపాధ్యాయులు పాఠశాలలకు సరిగా పోకుండా ఎగనామం పెడుతున్నారు. గ్రామాల్లో సేవలు అందించేందుకు వైద్యులు అనాసక్తి చూపుతున్నారు. ఇక విద్యా వైద్య రంగాలు ఏవిధంగా బాగుపడతాయి' అంటూ ప్రభుత్వ ఉపాధ్యాయులపై, వైద్యులపై మంత్రి కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వంలోని ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేసినా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీరదన్నారు. స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని యువతకు సలహానిచ్చారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో మీసేవ కేంద్రాల ద్వారా రూ.10 కోట్ల లావాదేవీలు నిర్వహిం చినందుకు మీసేవ ఆపరేటర్లకు మంగళవారం అభినందన సభ నిర్వహించారు. ఈ సభలో కేటీఆర్ మాట్లాడుతూ..కార్పొరేట్ విద్యాసంస్థల్లో బోధనపై ...9లో

పంటల బీమాపై కేంద్రం
వైఖరి సరికాదు

- గ్రామాన్ని కాదు.. రైతును యూనిట్‌గా తీసుకోవాలి: ఎంపీ కవిత



వివరాలు 9లో

నిరసన హక్కుకు
హామీ ఇవ్వాలి

- పౌరులకు అసౌకర్యం కలిగించొద్దు
- మార్గదర్శకాలు రూపొందించాలి: కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీస్

వివరాలు 2లో

పునరాలోచించాలి

- శరద్‌యాదవ్ అనర్హతపై..
- ఈ అంశాన్ని ప్రివిలైజ్ కమిటీకి ప్రతిపాదించాల్సింది: సీతారాం ఏచూరి



నవతెలంగాణ-న్యూఢిల్లీబ్యూరో

రాజ్యసభ సీనియర్ సభ్యులు శరద్‌యాదవ్, అలీ అన్వర్‌ల సభ్యత్వంపై అనర్హత వేటు వేస్తూ రాజ్యసభ చైర్మెన్ వెంకయ్యనాయుడు తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచించాలని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కోరారు. శరద్ యాదవ్ సీనియార్టీని దృష్టిలో పెట్టుకుని ఆయన విజ్ఞాపనలపై అధ్యయనం చేయాలని ...9లో



తెలుగు పుష్పం..
తెలంగాణ గుబాళింపు

- ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణలో గ్రంథాలయాల కీలకపాత్ర: గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఆయాచితం శ్రీధర్



10లో

ఎందుకీ మాటలు..?

- మూడు వేలకు మించి ఉద్యోగాలివ్వలేదు
- ఎంపీ వినోద్‌కుమార్‌ను నిలదీసిన నిరుద్యోగి
- దాడి చేసేందుకు టీఆర్ఎస్ కార్యకర్తల యత్నం..
- వ్యవసాయం చేసుకోండని ఎంపీ సలహా



3లో



మనది ధనిక రాష్ట్రం.. ఫుల్ పైసలున్నాయి.. పనులుగాక ఎక్కడికి పోవు... మీరేం.. ఫికర్ జెయ్యకుండ్రి...!!

భారత్ మోస్ట్ డేంజర్

మానవ హక్కుల కార్యకర్తల ప్రాణాలకు ముప్పు...

మోడీ సర్కారు అధికారంలోకి వచ్చాక..నేరాలు..ఘోరాలు పెరిగాయని నేషనల్ క్రైం బ్యూరో(ఎన్సీఆర్బీ) రిపోర్టులు ధ్రువీకరిస్తుంటే.. తాజాగా ఆమ్నెస్టీ ఇంటర్నేషన్ సంస్థ కూడా మానవహక్కుల కార్యకర్తలకు భారత్ అత్యంత ప్రమాదకరమైన దేశమంటూ హెచ్చరిక చేసింది. తాము చెప్పిందే వేదం..హద్దుదాటితే ప్రాణాలుండవు జాగ్రత్త అనేలా కేంద్రంలోని బీజేపీ పాలన కొనసాగుతోంద నటానికి ఈ నివేదికలు అద్దంపడుతున్నాయి.

- నిన్న ఎన్సీఆర్బీ, నేడు ఆమ్నెస్టీ
- మోడీ పాలనలో పెరుగుతున్న నేరాలు

AMNESTY INTERNATIONAL

వివరాలు 2లో



గౌరీ లంకేశ్ హత్య కేసును వేగవంతం చేయాలని బెంగళూరులో నిరసన ప్రదర్శన

తృణమూల్, బీజేపీలకు వ్యతిరేకంగా పోరాడే రాజకీయ శక్తులకు మద్దతు

- పశ్చిమ బెంగాల్ స్థానిక ఎన్నికలపై సూర్యకాంత్ మిశ్రా

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో రానున్న స్థానిక ఎన్నికల్లో తృణమూల్, బీజేపీలు అనుసరిస్తున్న అధికార, బెదిరింపు రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడే రాజకీయ శక్తులకు సీపీఐ(ఎం) మద్దతిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సూర్యకాంత్ మిశ్రా చెప్పారు. సీపీఐ(ఎం) పశ్చిమ బెంగాల్‌రాష్ట్ర కమిటీ సమావేశాలు రెండురోజుల పాటు ఇక్కడ జరిగాయి. ఈ సమావేశాలు ముగిసిన తరువాత సూర్యకాంత్ మిశ్రా విలేకరుల తో మాట్లాడారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర కమిటీ సమావేశం ప్రధానంగా చర్చించిందని చెప్పారు. తృణమూల్, బీజేపీ వ్యతిరేకఓట్లలో విభజన రాకుండా చూడాలని నిర్ణయించు కున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో అధికార పార్టీ కొనసాగిస్తున్న దౌర్జన్యాల పట్ల ప్రజలలో తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. దీనిని తగిన రీతిలో మలుచు కోగలిగితే సానుకూల ప్రతిస్పందన వస్తుందని పార్టీ అభిప్రాయ పడుతు న్నట్లు చెప్పారు.

గుజరాత్ వద్ద నేడు తీరం దాటనున్న ఓఖి తుపాను

- మహారాష్ట్ర, గుజరాత్‌ల్లో భారీ వర్షాలు

అహ్మదాబాద్ : బుధవారం ఉదయం నాటికి ఓఖి తుపాను గుజరాత్ వద్ద తీరం దాటే అవకాశం వుందని వాతావరణ అధికారులు ప్రకటించిన నేపథ్యంలో గుజరాత్ తీర ప్రాంత జిల్లాలను అప్రమత్తం చేశారు. తమిళనాడు, కేరళలో ప్రభావాన్ని చూపించిన ఓఖి తుపాను మంగళవారం మహారాష్ట్రను తాకింది. దీని ప్రభావంతో ఉత్తర, సెంట్రల్ మహారాష్ట్రలో, ఉత్తర కొంకణ్ ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశ ముందని వాతావరణ విభాగం హెచ్చరించింది. అత్యంత తీవ్రమైన కేటగిరీకి చెందినదిగా ఓఖి తుపానును భారత వాతావరణ శాఖ ప్రకటించింది. అయితే గుజరాత్ తీరాన్ని తాకేటప్పటికీ తుపాను బలహీనపడే అవకాశాలు వున్నాయి. గుజరాత్, మహారాష్ట్ర తీర ప్రాంతాల్లో బలమైన గాలులు వీస్తాయని, సముద్రం అల్లకల్లోలంగా వుంటుందని, జాలర్లు ఎవరూ సముద్రంలోకి వెళ్ళవద్దని అధికారులు సూచించారు.

రైతు వ్యతిరేక బీజేపీని ఓడించండి

- గుజరాత్ ప్రజలకు బీఏఏ పిలుపు

న్యూఢిల్లీ : రైతు వ్యతిరేక విధానాలు ఆవలంభిస్తున్న బీజేపీని ఓడించాలని ప్రజలకు, ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న గుజరాత్ ప్రజలకు భూమి అధికార్ ఆందోళన్ (బీఏఏ) పిలుపు ఇచ్చింది. రైతు వ్యతిరేక విధానాలు, నయా ఉదారవాద విధానాలు అమలు చేస్తున్న బీజేపీకి గుణపాఠం చెప్పాలని రైతులతో పాటు ఆదివాసీలు, దళితులు, మైనార్టీలు, మృత్సకారులు, గిరిజనులకు తెలిపింది. బీజేపీ మూడున్నరేండ్ల పాలనలో రైతుల పరిస్థితి మరింత దిగజారిందని విమర్శించింది. రైతుల ఆత్మహత్యలు, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగాయని విమర్శించింది.

'అయోధ్య'పై తుది వాదనలు ప్రారంభం

- తదుపరి విచారణ ఫిబ్రవరి 8కి వాయిదా

న్యూఢిల్లీ: అయోధ్యలో రామజన్మభూమి-బాబ్రీ మసీదు వివాదంపై భారత సర్వోన్నత న్యాయస్థానంలో మంగళవారం తుది వాదనలు ప్రారంభమయ్యాయి. అయోధ్యలోని 2.77 ఎకరాల వివాదాస్పద స్థలాన్ని మూడు భాగాలుగా విడగొడుతూ 2010లో అలహాబాద్ హైకోర్టు నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. రామ్‌లాలా, సున్నీ వక్ఫ్ బోర్డు, నిర్మోహి అఖారాకు ఒక్కో భాగాన్ని కేటాయిస్తూ తీర్పు వెలువరించింది. అయితే ఈ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో 13 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈపిటిషన్లపై చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా, న్యాయమూర్తులు అశోక్ భూషణ్, అబ్దుల్ నజీర్‌లతో కూడిన ధర్మాసనం తుది విచారణను చేపట్టింది. కాగా.. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తరపున అడిషనల్ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సున్నీ వక్ఫ్ బోర్డు తరపున కపిల్ సిబల్, రాజీవ్ ధావన్, దుశ్యాంత్ దవే, షియా వక్ఫ్ బోర్డు తరపున ఎం డింగ్రా, రామజన్మభూమి న్యాస్ తరపున హరీశ్ సాల్వే వాదనలు వినిపించారు. కేసులో మరిన్ని వాదనలు వినాలని నిర్ణయించిన ధర్మాసనం తదుపరి విచారణను వచ్చే యేడాది ఫిబ్రవరి 8కి వాయిదా వేసింది.

2019 ఎన్నికల తర్వాతే విచారణ చేపట్టాలి: కపిల్ సిబల్

సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్.. సున్నీ వక్ఫ్ బోర్డు తరపున కీలక వాదనలు వినిపించారు. అయోధ్యలో రామమందిరం నిర్మిస్తామంటూ బీజేపీ.. 2014 లోక్‌సభ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నదని, కోర్టు ఈ ఉచ్చులో పడొద్దని ఆయన అభ్యర్థించారు. కేసుకు సంబంధించిన డాక్యుమెంట్లు తనకు, ఇతర పిటిషనర్లకు పంపిణీ చేయలేదని కోర్టుకు తెలిపారు. అలహాబాద్ హైకోర్టుకు డిఫెండెంట్లు సమర్పించిన డాక్యుమెంట్ల లోని అంశాలను ధర్మాసనానికి విన్నవించారు. అడిషనల్ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. ఇంత తక్కువ సమయంలో 19 వేలకు పైగా పేజీల డాక్యుమెంట్లను ఎలా ఫైల్ చేశారో అర్థం కావడం లేదన్నారు. 2019లో జరిగే లోక్‌సభ ఎన్నికలు పూర్తయిన తర్వాతే కేసు విచారణ చేపట్టాలని అభ్యర్థించారు. లేదంటే ఈ తీర్పు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. దీంతోపాటు ఐదుగురు లేదా ఏడుగురు సభ్యులతో కూడిన విస్తృత రాజ్యాంగ ధర్మాసనం కేసు విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్యస్వామికి కేసులో ఎలాంటి ప్రమేయం లేనందున ఆయన పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోరాదని సిబల్ కోరారు. కేసు విచారణను విస్తృత రాజ్యాంగ ధర్మాసనం చేపట్టాలన్న వాదనను రామజన్మభూమి న్యాస్ తరపు న్యాయవాది హరీశ్ సాల్వే వ్యతిరేకించారు. ఇదిలా ఉంటే 2019 ఎన్నికల తర్వాతే కేసు విచారణ చేపట్టాలన్న కపిల్ సిబల్ వాదనను సుప్రీంకోర్టు ధర్మాసనం తోసి పుచ్చింది. అయోధ్యలో బాబ్రీ మసీదు కూల్చివేసి నేటికి(బుధవారం) 25 ఏండ్లు పూర్తయ్యింది. మసీదు కూల్చి వేసిన తర్వాత దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున మత ఘర్షణలు చెలరేగాయి.

రైతుల డిమాండ్ నెరవేరేవరకూ...

దీక్ష కొనసాగిస్తా : యశ్వంత్ సిన్హా

ముంబయి : మహారాష్ట్ర ప్రభుత్వం రైతులకు సంబంధించిన తన అన్ని డిమాండ్లను నెరవేర్చేవరకూ దీక్ష కొనసాగిస్తానని బీజేపీ సీనియర్ నేత, ఆర్థిక శాఖ మాజీ మంత్రి యశ్వంత్ సిన్హా స్పష్టంచేశారు. రైతుల డిమాండ్లను పరిష్కరించాలంటూ యశ్వంత్ సిన్హా అకోలాలోని ఓ రోడ్డుపై సోమవారం దీక్ష చేపట్టారు. విదర్భలో పురుగుల మందుల కారణంగా నష్టపోయిన పంటకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆయన ఈ ఆందోళనకు దిగారు. కాగా, జిల్లా యంత్రాంగం ఆచితూచి వ్యవహరిస్తోంది. ఆయన ఏడు డిమాండ్లలో ఆరింటిని పరిష్కరించేందు అంగీకరించామని, ఆందోళన విరమించాల్సిందిగా ఆయనకు విజ్ఞప్తి చేశామని జిల్లా కలెక్టర్ అస్తిక్ పాండేయ చెప్పారు. ఏడవ డిమాండ్‌పైనా ఆయన పట్టుబడితే, మొదటి ఆరు డిమాండ్లను కూడా ఆలోచించాల్సి ఉంది' అని ఆయన అన్నారు. పురుగుల మందుల కారణంగా నష్టపోయిన పత్తి, సోయాబీన్ రైతులకు కూడా పరిహారం ఇవ్వాలని, బోగస్ బీటీ విత్తనాలను తయారుచేస్తున్న కంపెనీలపై చర్యలు తీసుకోవాలన్నవి ఆయన డిమాండ్లు కాగా, నాఫెడ్ ద్వారా వ్యవసాయ ఉత్పత్తులన్నింటినీ కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నది ఆయన ఏడో డిమాండ్. 'అన్ని డిమాండ్లు నెరవేరేవరకూ నేను దీక్ష కొనసాగించాల ని నిర్ణయించుకున్నాను. మధ్యప్రదేశ్, గుజరాత్ వంటి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వ సేకరణ వ్యవస్థల ద్వారా రైతుల ఉత్పత్తిని కొనుగోలు చేస్తున్నాయనీ, మహారాష్ట్ర ప్రభుత్వానికి అది ఎందుకు సాధ్యం కాదని?' ఆయన ప్రశ్నించారు.

యాత్రికుల బస్సుపై దాడి చేసిన ముగ్గురు లష్కరే ఉగ్రవాదులు హతం

శ్రీనగర్: జమ్మూకాశ్మీర్‌లో జరిగిన ఎదురుకాల్పుల్లో లష్కరేతోయిబాకు చెందిన ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. జులైలో అమర్‌నాథ్ యాత్రికుల బస్సుపై జరిగిన ఉగ్రదాడిలో వీరి ప్రమేయం ఉన్నదని పోలీసులు వెల్లడించారు. ఎన్‌కౌంటర్ ఘటనకు ముందు పోలీ సుల కాన్వాయ్‌పై ఉగ్రవాదులు దాడి చేశారు. సోమవారం శ్రీనగర్ కు వెళ్తున్న ఆర్మీ కాన్వాయ్‌పై క్వాజిగండ్ ప్రాంతంలో ఉగ్రవాదులు కాల్పు లు జరిపి పరారయ్యారు. ఈ ఘటనలో ఒక జవాను ప్రాణాలు కోల్పోగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. అయితే.. తప్పించుకున్న ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు సెర్చింగ్ ఆపరేషన్ చేపట్టి ముగ్గురిని మట్టుబెట్టాయి.

'గేమ్ ఆఫ్ అయోధ్య' డైరెక్టర్ ఇంటిపై..

హిందూత్వ మూకల దాడి

చంపేస్తామంటూ బెదిరింపులు



న్యూఢిల్లీ : గేమ్ ఆఫ్ అయోధ్య' సినిమా డైరెక్టర్ నివాసంపై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ), హిందూ జాగరణ్ మంచ్ (హెచ్‌జేఎం) కార్యకర్తలు దాడికి తెగబడ్డారు. ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్‌లో ఈయన ఇంటి గోడపై బురదచల్లడమే కాదు, అక్కడ ఉద్రిక్త వాతావరణం సృష్టించారు. నిర్మాత సునీల్ సింగ్‌ను చంపేస్తామంటూ బెదిరింపు లకు పాల్పడ్డారు. ఈనెల 8న సినిమా విడుదల కావాల్సి ఉంది. సినిమా విడుదలకు నిరసనగా డైరెక్టర్ సునీల్ సింగ్ ఇంటికి తాళం కూడా వేశారు. రామ జన్మభూమి కోసం జరిగిన ఆందోళన, బాబ్రీమసీదు కూల్చివేత నేపథ్యంలో ఈ సినిమాను చిత్రీకరించారు. అయోధ్యలో 'మోసపూరితంగా' రాముడి విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్టు ఈ సినిమాలో చూపించారని హిందూత్వ మూకలు ఆరోపిస్తున్నాయి. దాడి నేపథ్యంలో సినీ నిర్మాత నివాసంపై పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. సునీల్ సింగ్ చేతులు విరగ్గొడితే రూ.లక్ష బహుమానం ఇస్తానంటూ ఏబీవీపీ కార్యకర్త అమిత్ గోస్వామి ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. సినిమా విడుదల చేస్తే థియేటర్లను కూడా తగులబెడతామని హిందూత్వ కార్యకర్తలు గతంలో హెచ్చరికలు కూడా చేశారు. 'ఆందోళనలు, దాడుల చేస్తున్నది మతం పేరుతో మధ్యవర్తులుగా రంగంలోకి వచ్చినవారే. వారు ఇలాంటి దాడులకు తెగబడకుండా పోలీసులు వారిని అడ్డుకోవాలి. సెన్సార్ బోర్డు సినిమాకు ఆమోదం తెలిపితే అడ్డుకోవడానికి వారెవరు? నన్ను చంపేస్తామంటున్నారు. ఇంటిని తగులబెడతామంటున్నారు. పోలీసులు మౌనంగా ఉండటంలో అర్థమేమిటి?' అని సినీ నిర్మాత సునీల్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

'సినిమా ప్రదర్శనను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించం'

గేమ్ ఆఫ్ అయోధ్య సినిమా ప్రదర్శనను ఎట్టి పరిస్థితుల్లోనూ తాము అనుమతించబోమని ఏబీవీపీ, హెచ్‌జేఎం కార్యకర్తలు మీడియా సమావేశం పెట్టిమరీ ప్రకటించారు. పరిపాలనా యంత్రాంగం సినిమా విడుదలకు అనుమతిస్తే, తరువాత జరిగే పరిణామాలకు వారే బాధ్యతవహించాలంటూ హెచ్చరించారు. అలిగఢ్‌లో హెచ్‌జేఎం అధ్యక్షులు మీడియాతో మాట్లాడుతూ సింగ్ ఇంటి గోడపై ఈ రోజు బురద చల్లాము. వెనక్కు తగ్గకపోతే.. ఆయన్ని చంపేస్తాం' అంటూ హెచ్చరికలు జారీచేశాడు.



సోషల్ మీడియా

భారత్ మోస్ట్ డేంజర్

మానవ హక్కుల కార్యకర్తల పాణాలకు ముప్పు...

- నిన్న ఎన్సీఆర్బీ, నేడు ఆమ్నెస్టీ
- మోడీ పాలనలో పెరుగుతున్న క్రైం రేటు



న్యూఢిల్లీ: బీజేపీ అధికారంలోకి వస్తే.. దారుణ.. మారణకాండలనేవి అస్సలు ఉండవని ప్రధాని అభ్యర్థి మోడీ ఎన్నికల్లో హామీ ఇచ్చారు. కానీ ఏం జరిగింది..? ఏం జరుగుతోంది..? దేశ చరిత్రలో ఎన్నడూలేని విధంగా హిందూత్వ శక్తులు హంతక చరిత్ర రాస్తున్నాయి. ఆమ్నెస్టీ నివేదిక కూడా ఇది కరెక్టె అంటోంది. జాతి హక్కులు, మైనార్టీల హక్కుల కోసం పోరాడుతున్న జర్నలిస్టులు, భూ హక్కుల కార్యకర్తలు, న్యాయవాదులకు భారతదేశం అత్యంత ప్రమాదకరమైనదిగా ఆమ్నెస్టీ ఇంటర్నేషన్ పేర్కొంది. ఈ నివేదికను రెండు పార్శాలుగా చేసింది. అందులో మొదట ప్రపంచవ్యాప్తంగా మాన వ హక్కుల కార్యకర్తలు దాడులు, వేధింపులు, బెదిరింపులకు గురవు తుండగా, రెండో పార్శంగా.. భూ హక్కులు, పర్యావ రణానికి సంబంధించిన హక్కుల కోసం పోరాడుతు న్న వారి ప్రాణాలకు ముప్పు ఉన్న దేశాల్లో భారత్ ఒకటని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తాజా నివేదిక పేర్కొంది. 'ప్రాణాంతకమే.. కానీ, నివారించవచ్చు' అనే అంశంపై ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ నిర్వహించిన అధ్యయనంలో పై అంశాలు వెలుగులోకి వచ్చాయి. భారత్, అర్జెంటీనా, బ్రెజిల్, కంబోడియా, డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, హోండూరస్, ఇండోనేషియా, కెన్యా, మెక్సికో, రష్యా, దక్షిణాఫ్రికా, దక్షిణసుడాన్, సిరియా తదితర దేశాల్లో మానవహక్కుల కార్యకర్త లు, చనిపోయిన వారి బంధువులు, సహచరుల నుంచి సేకరించిన సాక్ష్యాల ఆధారంగా ఈఅధ్యయ నాన్ని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ నిర్వహించింది. వివిధ దేశాల వారు చెప్పిన విషయాల్లో భద్రత కోసం బాధి తులు పదేపదే చేస్తున్న అభ్యర్థనను అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారనీ, అలానే చట్టం నుంచి నిందితులు తప్పించుకుంటున్నారన్న అంశం కామన్‌గా ఉన్నది. పాత్రికేయులు, భూ హక్కుల కార్యకర్తలు, దళితులు, ఆదివాసీలు, మైనార్టీల హక్కుల కోసం పోరాడుతున్న వారు భారతదేశంలో అత్యధికంగా ప్రాణహానిని ఎదుర్కొంటున్నారు.

ఈ ఏడాది సెప్టెంబరులో బెంగళూరులో జర్నలిస్టు గౌరీ లంకేశ్ హత్య, ఛత్తీస్‌గఢ్‌లో భూ సేకరణకు వ్యతిరేకంగా పోరాడిన ఆదివాసీ నాయకుడు జైల్లాల్ రథియా హత్యతో సహా గత ఐదేండ్లలో దేశంలో జరిగిన అనేక హత్యలను ఈ నివేదికలో ఉదహరించింది. మహారాష్ట్రలో 2013లో దళిత మానవ హక్కుల నేత చంద్రకాంత్ గైక్వాడ్‌ను కాల్చి చంపిన ఘటనను కూడా ఈ నివేదిక ప్రస్తావించింది. 'పలు కేసుల్లో ముందు నుంచి బెదిరింపులు ఎదు ర్కొంటున్న వారు దారుణహత్యలకు గురయ్యారు. వారికి వస్తున్న బెదిరింపుల పై అధికారులు చూసీచూ డనట్టు వ్యవహరించారు' అని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఇండియా ప్రోగ్రామ్స్ డైరెక్టర్ అస్మితా బసు తెలిపారు. మానవహక్కులకోసం పోరాడుతున్న వారు బెదిరింపులు ఎదుర్కొంటున్నప్పుడు ప్రభుత్వాలు తగిన విధంగా గట్టి చర్యలు తీసుకుని ఉంటే, వారి ప్రాణాలను కాపాడి ఉండేవారు' అని అభిప్రాయపడ్డారు. 'నిందితులను గుర్తించడం, బాధితులను రక్షించడానికి బదులు, 'నేరస్తులు', 'విదేశీ ప్రతి నిధులు', 'జాతి వ్యతిరేకులు', 'తీవ్రవాదులు' అభి వృద్ధి, సంప్రదాయ విలువలకు ముప్పుగా వారిని చిత్రీకరించారు' అని ఆయన చెప్పారు.

ప్రపంచవ్యాప్తంగా చూస్తే, మానవ హక్కుల కార్యకర్తలకు అమెరికా కూడా ప్రాణాంతక ప్రాంతంగా గుర్తించబడినట్టు అమ్నెస్టీ నివేదిక పేర్కొంది. కొలంబియాలో 2017 మొదటి అర్ధభాగంలో 51 మంది మానవ హక్కుల కార్యకర్తలు హత్యకు గురయ్యారు. బ్రెజిల్‌లో 2016లో 66 మంది మరణించినట్టు తెలిపింది. 2016లో ప్రపంచవ్యాప్తంగా 281 మంది మానవ హక్కుల కార్మికులు హత్యకు గురయ్యారు. 2015లో 156, 2014లో 136 మంది హత్యకు చేయబడినట్టు తెలిపింది. 2016లో ప్రపంచవ్యాప్తంగా 48 మంది జర్నలిస్టులు హత్యకు గురైనట్టు ఆమ్నెస్టీ నివేదిక పేర్కొంది. కాగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మానవ హక్కులకోసం పోరాడే కార్యకర్తలను అంతమొందిస్తున్న ఘటనలు పెరుగుతుంటే..ఆ వివరాలను వెల్లడించకుండా అక్కడి పాలకులు నొక్కిపెడుతున్నారని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

కంపెనీని కాపాడే యత్నాలకు మోకాలడ్డు

- మూతపడబోయే పీఎస్‌యూను నడిపించే బాధ్యతను తీసుకున్న కేరళ ప్రభుత్వం
- అడ్డంకులు సృష్టిస్తున్న ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ

తిరువనంతపురం: మూతపడే ప్రమాదంలో ఉన్న పబ్లిక్ సెక్టార్ యూనిట్(పీఎస్‌యూ)ను కాపాడే గొప్ప బాధ్యతను కేరళ ప్రభుత్వం తీసుకున్నది. కానీ, ప్రభుత్వం చర్యలకు ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ భారతీయ మజ్దూర్ సంఘ్(బీఎంఎస్) ఆటంకం కల్పిస్తోంది.

బీఎంఎస్ అనుసరిస్తున్న మోసపూరిత విధానాలను ఎండగట్టేందుకు ఇప్పుడు పలు కార్మిక సంఘాలు నడుం బిగించాయి. ఈ క్రమంలోనే వ్యవహారాన్ని కోర్టులో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నాయి. కేరళలోని పాలక్కడ్‌లో 'ఇన్‌స్ట్రుమెంటేషన్ లిమిటెడ్' యూనిట్ 1974లో ప్రారంభమయ్యింది. కంపెనీ ప్రారంభం నుంచి లాభాల్లోనే నడుస్తున్నది. గడిచిన 20ఏండ్లలో కంపెనీ రూ.163కోట్ల లాభాలను ఆర్జించింది. ఇలాంటి పబ్లిక్ సెక్టార్ యూనిట్‌ను మూసివేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. రాజస్థాన్‌లోని కోటాలో ఉన్న ఇన్‌స్ట్రుమెంటేషన్ లిమిటెడ్ మాతృ కంపెనీ నష్టాల్లో ఉన్నదన్న సాకు చూపిస్తూ పాలక్కడ్ యూనిట్‌ను మూసేయాలని యోచించింది.

కేంద్రం వెల్లడించిన నిర్ణయంతో పాలక్కడ్ కంపెనీలో పని చేస్తున్న కార్మికులు దిక్కు తోచని స్థితిలో పడిపోయారు. ఈ క్రమంలో కంపెనీని నడిపే బాధ్యతను స్వీకరించి, కార్మికులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) నేతృత్వంలోని లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వం చొరవ చూపింది. చేసుకున్న ఒప్పందంలో భాగంగా కంపెనీని మార్కెట్ ధరకు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది. కాగా.. దీన్ని వ్యతిరేకిస్తూ బీఎంఎస్ కోర్టుకెళ్లింది. కార్మికుల బకాయిలు మొత్తం చెల్లించిన తర్వాతే ప్రభుత్వం.. కంపెనీని నిర్వహించే బాధ్యతను చేపట్టాలంటూ మెలిక పెట్టింది. దీంతో కంపెనీ స్వాధీనంపై కోర్టు స్టే విధించింది.

బకాయిలను చెల్లించేందుకు కేంద్రం విముఖత

కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించేందుకు అటు కేంద్రం, ఇటు కంపెనీ యాజమాన్యం వ్యతిరేకత చూపుతున్నాయని సీపీఐ(ఎం) ఎంపీ ఎంబి రాజేశ్ అన్నారు. కోటాలో మాతృ కంపెనీ మూతబడిన సందర్భంగా కార్మికులకు రూ.742కోట్ల బకాయిలు కేంద్రం చెల్లించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కానీ, పాలక్కడ్ యూనిట్‌లో కార్మికులకు రూ.40కోట్ల బకాయిలు చెల్లించకపోవడం దారుణమని తెలిపారు. అంతేకాక కంపెనీ విషయంలో కార్మిక సంఘాలతో ఎలాంటి చర్చలూ జరపొద్దన్న వైఖరితో కేంద్రం ఉన్నదని విమర్శిం చారు. కార్మికుల సంక్షేమానికి వ్యతిరేకంగా, కంపెనీని ప్రయివేటు పరం చేయాలన్న దురుద్దేశంతో బీఎంస్.. కోర్టుకెళ్లిందని రాజేశ్ ఆరోపించారు. మరోవైపు.. బీఎంఎస్ కుట్రలకు వ్యతిరేకంగా సంయుక్త ఆందోళనలు నిర్వహించాలని పలు కార్మిక సంఘాలు నిర్ణయం తీసుకున్నాయి. ఈనేపథ్యంలోనే కంపెనీ స్వాధీనంపై విధించిన స్టే ఎత్తివేత కోసం కోర్టును ఆశ్రయించాలని సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ యోచిస్తున్నాయి.

కార్మిక సంఘాల డిమాండ్లపై చర్చలు కొనసాగాలి

- ప్రీ బడ్జెట్ సమావేశంలో సీఐటీయూ అధ్యక్షులు హేమలత
- బడ్జెట్‌లో చేర్చాల్సిన అంశాలపై ఆర్థిక మంత్రికి వినతి పత్రం

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక సంఘాలు లేవనెత్తిన డిమాండ్లపై చర్చలను కొనసాగించి, వాటిని పరిష్కరించాలని ఆర్థిక మంత్రి అధ్యక్షతన 2015లో ఏర్పడిన మంత్రుల బృందానికి సీఐటీయూ అధ్యక్షులు హేమలత మంగళవారం విజ్ఞప్తి చేశారు. దేశంలోని కార్మిక సంఘాల ప్రతినిధులతో మంగళవారం ఆర్థిక మంత్రి ప్రీ బడ్జెట్-2018 చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల ప్రతినిధులు రానున్న 2018-19 బడ్జెట్ రూపకల్పనలో దృష్టి పెట్టాల్సిన అంశాలతో పాటు తమ అభిప్రాయాలను ఉమ్మడిగా ఆర్థిక మంత్రికి లిఖిత పూర్వకంగా సమర్పించారు. కార్పొరేట్ల ప్రయోజనం కోసం 'సులువైన వాణిజ్యం' అనే భావనను మెరుగుపరచడంపై దృష్టి పెట్టడానికి బదులు 'అంతర్జాతీయ ఆకలి సూచి'లో భారత్ స్థానాన్ని మెరుగుపరిచేందుకు కృషిచేయాలని, లింగ సమానత్వాన్ని పెంపొందించాలని కార్మిక సంఘాల ప్రతినిధులు కోరారు. బడ్జెట్‌లో సామాజిక రంగానికి జరిపే కేటాయింపులను పెంచడం ద్వారా ఇది సాధ్యమవుతుందన్నారు.

సామాజిక రంగంలో పేదలకు, ప్రత్యేకించి మహిళలకు, పిల్లలకు సేవలందించే ఆరోగ్యం, విద్య, ఐసీడీఎస్, జాతీయ ఆరోగ్య మిషన్, మధ్యాహ్న భోజన పథకం తదితర పథకాలకు కేటాయింపులు పెంచాలని కోరారు. స్కీంవర్కర్లను, వర్కర్లుగా గుర్తించడం, వారికి కనీస వేతనాలు చెల్లించడం వంటి అంశాలపై అంతర్జాతీయ న్యాయ కమిషన్ (ఐఎల్‌సీ) సిఫార్సులను అమలు చేయాలన్నారు. పన్నులు ఎగ్గొట్టే కార్పొరేట్లు, బడా వ్యాపారస్తులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. రైల్వేలతో సహా వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను తాజాగా నియామకాలు జరిపి భర్తీ చేయాలన్నారు. 2015 ఆగస్టులో దేశంలోని కార్మికులు సమర్పించిన 12డిమాండ్లతో కూడిన వినతి పత్రంపై పూర్తి కాకుండా ఆగిపోయిన చర్చలను కొనసాగించేందుకు మంత్రుల బృందంతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కార్మిక సంఘాల ప్రతినిధులు కోరారు. కార్మిక సంఘాలు ఎన్ని మార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ మంత్రుల బృందం చర్చలు పునరుద్ధరించలేదని పేర్కొన్నారు. కార్మిక శాఖమంత్రి ఈ ఏడాది నవంబరు 7న కార్మిక సంఘాలతో నిర్వహించిన చర్చలు ఎటువంటి ఫలితాన్ని ఇవ్వలేదని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఇప్పుడైనా తమ అభిప్రాయాలను సానుకూలంగా పరిశీలించి 2018-19 బడ్జెట్‌లో ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేశారు.

జునైడ్ ఖాన్ హత్య కేసు

కింది కోర్టు విచారణపై హైకోర్టు స్టే

చండీగఢ్ : హర్యానాలో గత జూన్‌లో రైలులో ప్రయాణిస్తున్న 17ఏండ్ల జునైద్ ఖాన్ హత్య కేసుపై ఫరీదాబాద్ స్థానిక కోర్టు చేపట్టిన విచారణను నిలిపివేస్తూ పంజాబ్, హర్యానా ఉమ్మడి హైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది. రైలులో ప్రయాణిస్తున్న జునైద్‌ను దుండగులు కత్తితో పొడవడమే కాక కిందికి తోసివేయటంతో ఆతడు మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తు కోరుతూ జునైద్ కుటుంబం హైకోర్టును ఆశ్రయించింది. ఈ అభ్యర్థన పరిశీలనలో రాష్ట్ర ప్రభుత్వానికి, సీబీఐకి నోటీసులు జారీచేసింది. ఈ విషయాన్ని జునైద్ కుటుంబం తరపున వాదిస్తున్న అర్షదీప్ సింగ్ చీమా తెలిపారు. ఇంతకుముందు జునైద్ తండ్రి ఇదే విషయంపై దిగువ కోర్టును ఆశ్రయించారు. అయితే ఆయన కోరిన విధంగా సీబీఐ దర్యాప్తు ఆదేశించేందుకు ఆ కోర్టు నిరాకరించడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. జునైద్ హత్య ఘటనలో దుండగులు కుట్రపూరితంగా వ్యవహరించారనడానికి ఆధారాలు లేవని కింది కోర్టు అభిప్రాయపడింది.

జునైద్ కుటుంబానికి ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చండి
హర్యానా సీఎంకు బృందాకరత్ లేఖ

కదులుతున్న రైలులో జూన్ 22న క్రూర హత్యకు గురైన హర్యానావాసి జునైద్ ఖాన్ కుటుంబానికి ఇచ్చిన హామీని నెరవేర్చాలని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకరత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు హర్యానా ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు మంగళవారం ఆమె లేఖ రాశారు. ఫరీదాబాద్‌లోని కటౌలి గ్రామవాసి జలాలుద్దీన్ కుమారుడు జునైద్‌ను కదులుతున్న రైలులో హత్యకు గురైన విషయం తెలిసిందే.

ఈ ఘటనలో జునైద్ సోదరులు ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. దాడిని తీవ్రంగా ఖండించిన మనోహర్‌లాల్ బా

ఆదివాసీలు వద్దు... కాంట్రాక్టర్లే ముద్దు

ఇసుక తవ్వకాల్లో సర్కారు వింత పోకడ

- రూ. 1,000 కోట్ల ఆదాయం కోసం అడ్డదారులు
- మేడిగడ్డ అన్నారం వద్ద భారీగా తవ్వకాలు
- వరదల తర్వాత భారీ దందా
- జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలు బేఖాతర్

కొండూరి రమేశ్‌బాబు


(ఫైల్)

గోదావరి నదిపై కోట్లాది రూపాయల ఇసుక తవ్వకాలను కాంట్రాక్టర్లకు అప్పగించిన ప్రభుత్వం ఆదివాసీ సహకార సంఘాలను పూర్తిగా పక్కన పెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇసుక తవ్వకాల ద్వారా రూ. 1,000 కోట్లు ఆర్జించటమే ధ్యేయంగా సర్కారు ముందుకు పోతున్నది. మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల నిర్మాణ ప్రాంతంలోని 13 ప్రదేశాల్లో తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ భారీగా ఇసుక తవ్వకాలకు ఇటీవల తెరలేపింది. గోదావరి నదికి వరదలు వచ్చి తగ్గిన తర్వాత గత నెల రోజులగా భారీగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో కేవలం నాలుగు జిల్లాల్లో 18 ప్రదేశాల్లో ఇసుక తవ్వకాలు జరుగుతుండగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో ఉన్న మేడిగడ్డ, అన్నారం వద్ద 14 ఇసుక రీచ్‌లు కొనసాగుతున్నాయి. ఈ రీచ్‌లను గత సంవత్సరం టెండర్ల ద్వారా కాంట్రాక్టర్లకు అప్పగించారు. ఈ రీచ్‌ల నుంచి రోజుకు 1,400 లారీల ఇసుక నేరుగా హైదరాబాద్‌కు వస్తున్నాయి. యంత్రపరికరాలతో ఇసుక తవ్వకాలు చేపట్టవద్దని జాతీయ హరిత ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం బేఖాతర్ చేసింది. మేడిగడ్డ, అన్నారం వద్ద తాము వాణిజ్య అవసరాల కోసం ఇసుక తవ్వటం లేదని కేవలం ఆ ప్రదేశాల్లో నీటి నిల్వ పెంచటానికి పూడిక తీస్తున్నామని ఎన్జీటీని నమ్మబలికింది. మరోవైపు 5.70 కోట్ల క్యూబిక్ మీటర్ల ఇసుకను తవ్వటానికి టెండర్ల ప్రక్రియ పూర్తి చేసింది. మేడిగడ్డ, అన్నారం వద్ద తీసిన ఇసుకను ఆన్‌లైన్ ద్వారా వినియోగదారులకు విక్రయించటం ద్వారా గత సంవత్సరం రూ. 600 కోట్లు ఆదయం పెరిగింది. బ్యారేజీల వద్ద జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలపై జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ) కేంద్ర ప్రభుత్వ కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో ఒక కమిటీని నియమించింది. ఇటీవల ఈ కమిటీ ఇసుక తవ్వకాలు జరుగుతున్న ప్రదేశాల్లో పర్యటించిన కమిటీ ఎన్జీటీకి నివేదిక అందచేసింది. మేడిగడ్డ, అన్నారం వద్ద జరుగుతున్న ఇసుక తవ్వకాలు పూడిక కింద పరిగణించలేమని, కేవలం వాణిజ్యపరమైన అవసరాల కోసమే ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని ఆ నివేదికలో పేర్కొన్నది. పర్యావరణ అనుమతులు తీసుకోకుండా చేస్తున్న ఈ అక్రమ తవ్వకాలను కమిటీ తప్పుపట్టింది. ఎన్జీటీ ఆదేశాలకు విరుద్ధంగా భారీ యంత్రపరికరాలతో ఇసుక తవ్వకాలను కొనసాగిస్తున్నది. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలపై జనవరి 27న పూర్తిస్థాయి విచారణ జరపటానికి ఎన్జీటీ నిర్ణయించింది. ఈ లోగానే మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల వద్ద ఇసుక తవ్వకాలను పూర్తి చేయాలని నిర్ణయించిన టీఎస్ఎండీసీ రాత్రింబవళ్లు ఇసుక తవ్వకాలను కొనసాగిస్తున్నది.

ఆదివాసీ సొసైటీలకు మొండి చెయ్యి...

గోదావరి నదిపై ఇసుక తవ్వకాలను ఆదివాసీ సహకార సంఘాలకు అప్పగించామని, తొమ్మిది వేల కుటుంబాలు ఇసుక తవ్వకాల ద్వారా లబ్ధి పొందుతున్నాయని ప్రభుత్వం ప్రచారం చేసింది. కానీ అమల్లో పరిస్థితి దీనికి భిన్నంగా ఉన్నది. మేడిగడ్డ, అన్నారంతో పాటూ సిరిసిల్ల ప్రాంతంలో ఇసుక తవ్వకాలు చేస్తున్న కాంట్రాక్టర్లు అధికార పార్టీ నేతలకు సన్నిహితులు కావటంతో వారికి లబ్ధి చేకూర్చటం కోసం ఆదివాసీ సహకార సంఘాలను పక్కన పెట్టింది. భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో 27 ఆదివాసీ ఇసుక సొసైటీలుండగా వీటిలో ప్రస్తుతం మూడు సహకార సంఘాలు మాత్రమే పనిచేస్తున్నాయి. వీటిలోవారం రోజుల క్రితం వరకూ ఒక సహకార సంఘానికి మాత్రమే అనుమతులు ఇవ్వగా ఇటీవల మరో రెండు సంఘాలకు అనుమతులనిచ్చారు. వీటిలో కూడా బినామీ కాంట్రాక్టర్లే ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 12 ఆదివాసీ సహకార సంఘాలుండగా వీటిలో చర్ల మండలంలోని పెద్దిపల్లి సహకార సంఘం మాత్రమే పనిచేస్తున్నది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 15 సహకార సంఘాలుండగా ఏటూరునాగారం, మంగపేట మండలంలోని అన్ని సహకార సంఘాలను సాంకేతిక సాకులతో ప్రభుత్వం మూసివేసింది. వాజేడు మండలంలో ఆరు ఇసుక రీచ్‌ల కోసం ఆదివాసీ సహకార సంఘాలను ఏర్పాటు చేయగా వీటిలో ఒక్కటి కూడా పనిచేయటం లేదు.వెంకటాపురం మండలంలోని రెండు సహకార సంఘాలు మాత్రమే పనిచేస్తున్నాయి.

పర్యావరణ అనుమతులు లేకున్నా

ఆదివాసీ సహకార సంఘాలు నిర్వహిస్తున్న ఇసుక రీచ్‌లకు సకాలంలో అనుమతులు ఇప్పించటంలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ విఫలమైందని ఆదివాసీలు ఆరోపిస్తున్నారు. సహకార సంఘాల ఆధ్వర్యంలో నడిచే కొన్ని ఇసుకరీచ్‌ల కోసం 2015లో పర్యావరణ అనుమతులు తీసుకోగా ఒక సంవత్సర కాలం మాత్రమే వీటి కాలపరిమితి పూర్తయింది. తర్వాత మళ్లీ అనుమతులు తీసుకోవాలని నిబంధనలు చెప్తున్నా అధికారులు పట్టించుకోలేదు. ప్రతి సంవత్సరం పర్యావరణ అనుమతులు తీసుకోవాలని రాష్ట్ర పర్యావరణ సాధికార సంస్థ (ఎస్ఈఐఏ) ఇటీవల జరిగిన సమావేశంలో నిర్ణయించటంతో అధికారులు ఖంగుతిన్నారు. తాజా ఉత్తర్వులతో అనుమతుల కాలపరిమితి ముగిసిన పది ఇసుక రీచ్‌ల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. పర్యావరణ అనుమతుల కాలపరిమితి ముగిసిన వెంకటాపురం మండలంలోని మొర్రవానిగూడెం, కొండాపురం ఇసుక రీచ్‌లకు జిల్లా కలెక్టర్లు అనుమతి ఇవ్వటం కూడా వివాదాస్పదమైంది. వీటిని మూసివేయాలని పర్యావరణ పర్యావరణ సంస్థల సభ్యులంటున్నారు.

అధికార పార్టీ నేతల చేతివాటం



జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఆదివాసీల ఇసుక సొసైటీలపై అధికార పార్టీ నేతల పెత్తనం పెరిగిపోవటంతో ఆదివాసీలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వెంకటాపురం మండలంలోని ఆలుబాక ఇసుక సొసైటీకి ఎన్నికలు నిర్వహించకుండా అధికార పార్టీ నేతలు అడ్డుపడు తున్నారు. ఈ ఇసుకరీచ్ ఇప్పిస్తామంటూ ఒక కాంట్రాక్టర్ వద్ద కొందరు నాయకులు రూ. 17 లక్షలు తీసుకోవటం పట్ల ఆదివాసీలు అభ్యంతరం తెలిపారు. ఈ విష యంపై ఆ కాంట్రాక్టర్ ఒక మంత్రి వద్ద ఇటీవల మొర పెట్టుకున్నాడు. మొర్రవానిగూడెం ఇసుక రీచ్ కోసం కాంట్రాక్టర్ల వద్ద కొందరు దళారులు భారీగా ముడుపులు తీసుకోవటం కూడా వివాదాస్ప దమైంది. 2012లో ఈ రీచ్‌లో ఇసుక తవ్వకాలు జరిగినప్పుడు కోటి రూపా యల కుంభకోణం జరిగింది. ఈ మొత్తాన్ని సహకారం సంఘం కార్యవర్గం నుంచి వసూలు చేయాలని ఆడిట్ నివేదికలో పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో కాంట్రాక్టర్ తప్పించుకోగా సహకారం సంఘం డబ్బు కట్టాల్సి ఉన్నది.


మాట్లాడుతున్న నవతెలంగాణ ఎడిటర్ ఎస్.వీరయ్య, చిత్రంలో చంద్రమోహన్,తదితరులు

అక్షరాయుధంతోనే సామాజిక మార్పు

'నవతెలంగాణ' ఎడిటర్ ఎస్.వీరయ్య

నవతెలంగాణ, కరీంనగర్ టౌన్

అక్షరాయుధంతోనే సామాజిక మార్పు సాధ్యమని 'నవతెలంగాణ' దినపత్రిక ఎడిటర్ ఎస్.వీరయ్య అభిప్రాయపడ్డారు. కరీంనగర్ జిల్లా కేంద్రం లోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో హైదరాబాద్ బుక్‌ఫెయిర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పుస్తక ప్రదర్శనను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలు పుస్తకాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..భాష, లిపి ఏర్పడ్డాక రచన, అక్షరాయుధం లేకుండా విశ్వంలో ఏ ఉద్యమమూ విజయం సాధించలేదని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటం, తదితర ఉద్యమాల వెనుక అక్షరం గొప్పదనం దాగి ఉందని వివ రించారు. ఆధునిక సమాజంలో సామాజిక, మహిళా వివక్ష, దాడులు, ధరల వ్యత్యాసాలు..ఇలా అనేక సమస్యలపై గొంతెత్తి పోరా డేందుకు కదిలించేది అక్షరమేనన్నారు. చైత న్యం కలిగించే పుస్తకాభిమానులు ఈ ప్రదర్శనలో విలువైన పుస్తకాలను కొనుగోలు చేయాలని సూచించారు. ఆయన వెంట హైదరాబాద్ బుక్‌ఫెయిర్ కార్యదర్శి చంద్రమోహన్, ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్‌చార్జి జయంత్, 'నవతెలంగాణ' సిబ్బంది, టీమాస్ ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్. సంపత్, బుక్‌ఫెయిర్ సమన్వయకర్త సతీష్ పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్
సైనిక్‌పురి బ్రాంచ్, సికింద్రాబాద్

స్వాధీనతా ప్రకటన

ఎవరైనే, క్రింది సంతకంచారు కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తం **రూ.55,22,572/-** (రూపాయలు యాభైఐదు లక్షల ఇరవై రెండు వేల ఐదువందల డెబ్భై రెండు మాత్రమే) ప్లస్ లెక్కింపరని వడ్డీ & చార్జీలను తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలు **శ్రీమతి ఎం.రమాదేవిను** కోరుతూ **12.09.2017**తేదినాటి డిమాండ్ నోటీసు జారీచేశారు.

రుణగ్రహీత మొత్తంను తిరిగిచెల్లించులలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకంచారు సదరు రూల్స్ యొక్క రూల్ 8 & 9తో చదువగల సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికిఅమలు సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తులను **04-12-2017**న స్వాధీనంలోకి తీసుకున్నారు.

ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవిని లావాదేవీలు జరుపరాదని వారు **కెనరా బ్యాంక్, సైనిక్‌పురి బ్రాంచ్** వారికి **రూ.55,22,572/-** (రూపాయలు యాభైఐదులక్షల ఇరవై రెండు వేల ఐదువందల డెబ్భై రెండు మాత్రమే) మరియు దానిపై వడ్డీని చెల్లించవలసి ఉంటుంది.

స్థిరాస్తుల వివరణ:

1. శ్రీ ఎం.రామారావు తండ్రి ఎం.బసివాపూ చేరుగుల ఎస్.ఆర్.ఓ. ఘట్కేసర్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, ఘట్కేసర్ మండలం, చెంగిచెర్ల గ్రామం & గ్రామపంచాయతీ, శ్రీ మహేంద్ర కాలనీ వద్దగల 976చ.గ.ల లేదా 816చ.మీ.ల విస్తీర్ణపు సర్వే నం.27ఎఎ లోని ఖాళీ స్థలం యొక్కసమస్తరూప భాగం మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.1, 2ఎ & 4, దక్షిణం: ఖాళీస్థలం యొక్క దక్షిణ భాగం, తూర్పు:పొరుగువారి స్థలం, పడమర: 30' వెడల్పు రోడ్డు.
2. ఎస్.ఆర్.ఓ. ఘట్కేసర్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, ఘట్కేసర్ మండలం, చెంగిచెర్ల గ్రామం & గ్రామపంచాయతీ, శ్రీ మహేంద్ర కాలనీ వద్దగల 165చ.గ.ల లేదా 137.94చ.మీ.ల విస్తీర్ణపు సర్వే నం.27ఎఎ లోని ప్లాట్‌నం.45 యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్‌నం.44, దక్షిణం: ప్లాట్ నం.46, తూర్పు:30' వెడల్పురోడ్డు, పడమర: ప్లాట్ నం.54.
3. ఎస్.ఆర్.ఓ. ఘట్కేసర్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, ఘట్కేసర్ మండలం, చెంగిచెర్ల గ్రామం & గ్రామ పంచాయతీ వద్దగల (ఉమ్మడి దారిసొమేత) 106.60చ.గ.ల లేదా 89.11చ.మీ.ల విస్తీర్ణపు సర్వే నం.10/పార్ట్ మరియు సర్వే నం.11/పార్ట్‌లోని ప్లాటునం.264ఎ యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.264 బి, తూర్పు: ప్లాట్ నం.259, పడమర: ఆటవీ స్థలం.

తేదీ: 04-12-2017, సం/- అధీకృత అధికారి
ప్రదేశం: సైనిక్‌పురి, సికింద్రాబాద్ కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్
సైనిక్‌పురి బ్రాంచ్, సికింద్రాబాద్

స్వాధీనతా ప్రకటన

ఎవరైనే, క్రింది సంతకంచారు కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తం **రూ. 79,68,724.62/-** (రూపాయలు డెబ్భై తొమ్మిది లక్షల అరవై ఎనిమిది వేల ఏడు వందల ఇరవై నాలుగు మరియు అరవై రెండు పైసలు మాత్రమే) ప్లస్ లెక్కింపరని వడ్డీ & చార్జీలను తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలు శ్రీ మదార రామారావును కోరుతూ **12.09.2017**తేదినాటి డిమాండ్ నోటీసు జారీచేశారు.

రుణగ్రహీత మొత్తంను తిరిగిచెల్లించులలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకంచారు సదరు రూల్స్ యొక్క రూల్ 8 & 9తో చదువగల సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికిఅమలు సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తులను **04-12-2017**న స్వాధీనంలోకి తీసుకున్నారు.

ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవిని లావాదేవీలు జరుపరాదని వారు **కెనరా బ్యాంక్, సైనిక్‌పురి బ్రాంచ్** వారికి **రూ. 79,68,724.62/-** (రూపాయలు డెబ్భై తొమ్మిది లక్షల అరవై ఎనిమిది వేల ఏడు వందల అరవై నాలుగు మరియు అరవై రెండు పైసలు మాత్రమే) మరియు దానిపై వడ్డీని చెల్లించవలసి ఉంటుంది.

స్థిరాస్తుల వివరణ:

1. శ్రీ ఎం.రామారావు తండ్రి ఎం.బసివాపూ చేరుగుల ఎస్.ఆర్.ఓ. ఘట్కేసర్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, ఘట్కేసర్ మండలం, చెంగిచెర్ల గ్రామం & గ్రామపంచాయతీ వద్దగల 275.5చ.గ.ల లేదా 230.31చ.మీ.ల విస్తీర్ణపు సర్వే నం.10/పార్ట్‌లోని ప్లాట్ నం.ఆ 265బి మరియు 266బి యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.264ఎ, దక్షిణం: ప్లాట్ నం.265ఎ & 266ఎ, తూర్పు: ప్లాట్ నం.256, పడమర: ఆటవీ స్థలం.
2. ఎస్.ఆర్.ఓ. ఘట్కేసర్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, ఘట్కేసర్ మండలం, చెంగిచెర్ల గ్రామం & గ్రామ పంచాయతీ వద్దగల (ఉమ్మడి దారిసొమేత) 217.7చ.గ.ల లేదా 181.99చ.మీ.ల విస్తీర్ణపు సర్వే నం.10/పార్ట్‌లోని ప్లాటునం.264ఎ మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.264బి, దక్షిణం: ప్లాట్ నం.265బి & 266బి, తూర్పు: ప్లాట్ నం.257, పడమర: ఆటవీస్థలం.
3. ఎస్.ఆర్.ఓ. ఘట్కేసర్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, ఘట్కేసర్ మండలం, చెంగిచెర్ల గ్రామం & గ్రామ పంచాయతీ వద్దగల 222చ.గ.ల లేదా 185.99చ.మీ.ల విస్తీర్ణపు సర్వే నం.10/పార్ట్‌లోని ప్లాటునం.260 మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.261, దక్షిణం: 40' వెడల్పురోడ్డు, తూర్పు: 40' వెడల్పు రోడ్డు, పడమర: ఆటవీస్థలం.
4. నల్లగొండ జిల్లా, దేవీనగర్ మండలం, ఘ్రహ్మణపల్లి గ్రామం & గ్రామపంచాయతీ వద్దగల సర్వే నం.90 వద్ద 0.12గుంటలలో కొత్త బాయిలర్ షెడ్/ నిర్మాణాలతోపాటుగా స్థలం మరియు సరిహద్దులు: ఉత్తరం: బోడ ఆనత యొక్క వ్యవసాయ భూమి, దక్షిణం: ఎ..మనెమ్మ యొక్క వ్యవసాయ భూమి, తూర్పు: ఆర్సుల పీర్య యొక్క వ్యవసాయభూమి, పడమర: ఎ.మనెమ్మ యొక్క వ్యవసాయ భూమి.
5. నల్లగొండ జిల్లా, దేవీనగర్ మండలం, ఘ్రహ్మణపల్లి గ్రామం & గ్రామపంచాయతీ వద్దగల సర్వే నం.90 వద్ద 0.24గుంటలలో కొత్త బాయిలర్ షెడ్/ నిర్మాణాలతోపాటుగా స్థలం మరియు సరిహద్దులు: ఉత్తరం: వెంకీస్ వ్యవసాయ భూమి మరియు బోడ ఆనత యొక్క వ్యవసాయ భూమి, దక్షిణం: బొజ్జాపురి చంద్రశేఖర్ గుప్త యొక్క వ్యవసాయ భూమి, తూర్పు: పీర సత్తయ్య & పీర నర్సింహా యొక్క వ్యవసాయ భూమి, పడమర: సూరకంటి నర్సింహా రెడ్డి యొక్క వ్యవసాయ భూమి.

తేదీ: 04-12-2017, సం/- అధీకృత అధికారి
ప్రదేశం: సైనిక్‌పురి, సికింద్రాబాద్ కెనరా బ్యాంక్



బయ్యారంపై యంత్రాంగంలో కదలిక

కేంద్రమంత్రితో టీఆర్ఎస్ ఎంపీ పొంగులేటి భేటీ

- 'స్టీల్‌ప్లాంట్ ఉత్తిదే' అంటూ ఇటీవల 'నవతెలంగాణ' కథనం

నవతెలంగాణ-న్యూఢిల్లీబ్యూరో


బయ్యారం స్టీల్‌ప్లాంట్‌పై ప్రభుత్వ శ్రేణుల్లో కదలిక మొదలయ్యింది. ఖమ్మం జిల్లాలోని బయ్యారంలో ఇంటిగ్రేటెడ్ స్టీల్‌ప్లాంట్ బదులు హైదరాబాద్ పరిసరాల్లో ఉక్కు ఆధారిత యూనిట్‌ను కేంద్రం ప్రకటించనున్నట్టు ఇటీవల నవతెలంగాణ ఓ కథనం ప్రచురించింది. ఈ నేపథ్యంలో ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం కేంద్ర ఉక్కు, కర్మాగార శాఖ మంత్రి చౌదరీ బీరేందర్‌సింగ్‌ను ఢిల్లీలో కలిశారు. బయ్యారంలోనే స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఖమ్మం జిల్లా పాల్వంచలోని ఎన్ఎండీసీకి సంబంధించి 450 ఎకరాల స్థలం అందుబాటులో ఉందని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్తు, నీరు తదితర మౌలిక వసతులతో ఈ స్థలం ఇంటిగ్రేటెడ్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు ఉపయోగపడుతుందని వివరించారు. కేంద్రమంత్రితో సమావేశనంతరం పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. గతంలో జరిగిన సమావేశంలో బయ్యారం స్టీల్‌ప్లాంట్‌పై స్పష్టత రాలేదని, అయితే తాజా భేటీలో ఫలవంతమైన చర్చలు జరిగాయని చెప్పారు. ఈ నెల 8న కేంద్రమంత్రి తెలంగాణ పర్యటనకు రానున్నారని, ఆ సమయంలో ఎన్ఎండీసీ స్థలాన్ని పరిశీలించి తక్షణమే నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి చౌదరి బీరేందర్‌సింగ్ హామీనిచ్చినట్టు పొంగులేటి చెప్పారు. ఎంపీతో కొత్తగూడెం ఎమ్మెల్యే జలగం వెంకటరావు ఉన్నారు.

గొర్రె కాపర్ల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు : ఉడుత రవీందర్

నవతెలంగాణ-ఖమ్మం

రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల, మేకల పెంపకందారుల సమస్యలను పరిష్కరించకుంటే భవిష్యత్‌లో ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలంగాణ గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం(జీఎంపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ హెచ్చరించారు. ఖమ్మంలోని పెవిలియన్ మైదానంలో జీఎంపీఎస్ రాష్ట్ర మహాసభల సందర్భంగా జరిగిన ముగింపు సభలో ఆయన మాట్లాడారు. గొర్రెల పంపిణీ పథకం పెంపకందారుల కంటే దళారులకే ఎక్కువ లాభం చేకూరుతోందని విమర్శించారు. ప్రకృతి సిద్ధ వనరులున్నప్పటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా జీవాలకు మేత, నీరు అందుబాటులో లేకుండా పోతోందన్నారు. అధికారులు అటవీ భూముల్లోకి గొర్రెలను రానివ్వకుండా ఆంక్షలు విధిస్తున్నట్టు వాపోయారు. ఇప్పటికైనా అటవీ, పశు సంవర్ధకశాఖ, పంచాయతీ రాజ్, రెవెన్యూ, ఉద్యానవన శాఖ అధికారులతో కో-ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. 559, 1016 జీవోలను పటిష్టంగా అమలు చేయాలని, జీవాలకు మేత వనరులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గొర్రెలు అమ్ముకోవడానికి మార్కెట్ సౌకర్యం కల్పించాలని, గొర్రెల కాపర్లకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియా రూ.6లక్షలకు పెంచాలన్నారు. డీడీలు తీసిన వారికి వెంటనే గొర్రెల పంపిణీ చేపట్టాలని, చనిపోతున్న గొర్రెలకు బీమా పరిహారం వెంటనే అందజేయాలని కోరారు. ఖాళీగా ఉన్న వెటర్నరీ డాక్టర్ పోస్టులు భర్తీ చేయాలని తెలిపారు. 50ఏండ్లు నిండిన గొర్రెల కాపరులకు నెలకు రూ.3వేలు పింఛన్, ఉచిత గుర్తింపు కార్డులు ఇచ్చి సొసైటీ ఎన్నికలు నిర్వహించాలన్నారు. సభలు, సమావేశాలకు కంచ ఐలయ్య వెళ్లొచ్చని కోర్టు అనుమతిచ్చినా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి బహిరంగ సభకు రాకుండా అడ్డుకుని, అరెస్ట్ చేశారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు.

జీఎంపీఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కె.నాగరాజు, ఉడుత రవీందర్


కె.నాగరాజు రవీందర్

జీఎంపీఎస్ అధ్యక్షులుగా కొంటి గొర్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా ఉడుత రవీందర్, ఉపాధ్యక్షులుగా దయ్యాల నరసింహ, సాదం రమేష్, లింగయ్య, రావుల జంగయ్య, మేకల నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా బొల్లం అశోక్, బి.శ్రీనివాస్, మోతూరి కార్తీక్, వీరబోయిన రవి, బండారు వెంకటేశ్వర్లుతో పాటు 39మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా గోపాల్ కొనసాగుతారు.

ఎందుకీ మాటలు..?

- మూడు వేలకు మించి ఉద్యోగాలివ్వలేదు : ఎంపీ వినోద్‌కుమార్‌ను నిలదీసిన నిరుద్యోగి
- దాడి చేసేందుకు టీఆర్ఎస్ కార్యకర్తల యత్నం..

నవతెలంగాణ- కరీంనగర్ టౌన్

'ఎందుకీ మాటలు సార్.. మూడేండ్లలో ఇచ్చినవి మూడువేలకు మించి లేవు. అవి కూడా ఇంజినీరింగ్, వ్యవసాయ శాఖలో మాత్రమే. గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4లో భర్తీ చేస్తే వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయి. ఉద్యోగాల కోసం కండ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నం' అని యోగి అనే నిరుద్యోగి మంగళవారం కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్‌ను ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీ ప్రసంగించారు. కోదండరామ్ మతిభ్రమించి 'కొలువుల కొట్లాట' కార్యక్రమం చేపట్టి అభాసుపాలవుతున్నారన్నారు. దానికి అక్కడే ఉన్న నిరుద్యోగి యోగి ఒక్కసారిగా లేచి నిలదీశాడు. ఎవరెవరికి, ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశాడు. గ్యాడ్యుయేట్స్ జీవితాలతో ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశాడు. కంగుతిన్న ఎంపీ దాటవేసే ధోరణిలో.. 'ప్రతి నిరుద్యోగికీ ఉద్యోగాలివ్వలేం. వ్యవసాయం చేసుకుని బతకాలి' అని ఉచిత సలహా ఇచ్చారు. దాంతో సదరు నిరుద్యోగి మరింత ఆవేదనకు గురయ్యాడు. ఆరుగాలం కష్టపడిన రైతుల పంటలకు గిట్టుబాటు ధర కాదు కదా.. కనీసం మద్దతు ధర కూడా ఇవ్వడం లేదని, ఎందుకీ పనికిరాని మాటలు చెబుతున్నారని ఎదురు ప్రశ్నించాడు. దీంతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి నిరుద్యోగిని బెదిరిస్తూ హెచ్చరికలు జారీ చేశారు. టీఆర్ఎస్ కార్యకర్తలు నిరుద్యోగిపై దాడి చేసేందుకు యత్నించారు. పరస్పర వాగ్వివాదం మధ్య ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. చివరకు మీడియా ఉందని భావించిన ఎంపీ, గ్రంథాలయ చైర్మన్ కొంత వెనక్కి తగ్గారు.

ఎంపీగారూ న్యాయం చేయలేదు..!

కవిత ఎదుటే గల్ఫ్ బాధితుడి ఆత్మహత్యాయత్నం

- నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఘటన
- న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన ఎంపీ

నవతెలంగాణ-కంఠేశ్వర్



ఉపాధి కోసం ఏజెంట్‌ను ఆశ్రయిస్తే డబ్బులు తీసుకుని మోసం చేశాడని, డబ్బులు ఇవ్వకుండా వేధిస్తున్నాడని నిజామాబాద్ ఎంపీ కవితకు విన్నవించినా న్యాయం జరగడం లేదని గల్ఫ్ బాధితుడు ఆమె ఎదుటే ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ ఘటన మంగళవార

కొలువుల బలిదానం

తెలంగాణలో డిసెంబర్ 4వ తేదీ ఓ ప్రాముఖ్యతా.. ఓ ప్రత్యేకత సంతరించుకుంది. భగత్‌సింగ్ బలిదానం యువకులను ఉత్తేజపరిచింది. అందరినీ ఆకర్షించింది. ఆదర్శమైంది. భగత్‌సింగ్ బాట పట్టిన యువకులు నిజాం రాజు నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని భావించారు. అందుకు 1947 డిసెంబర్ నాలుగును ఎంచుకున్నారు. కింగ్‌కోఠిలో నిజాం కూర్చున్న కారుపై బాంబేసారు. వారే నారాయణరావు పవార్, జగదీష్ ఆర్య్యా, గుండయ్య. ఒకవేళ తాము ఉరికంబం ఎక్కితే, వీరమరణం పొందితే, లోకానికి తెలియాలని ముందురోజే ఆ ముగ్గురు మిత్రులూ ఫొటో తీయించుకున్నారు. పత్రికా కార్యాలయాలకు పంపారు. అదో చారిత్రక ఘట్టం. ఇప్పుడు నూతన రాష్ట్రమొచ్చింది. పాలనా తీరు మాత్రం మారలేదు. ప్రజాస్వామ్యం అపహాస్యమౌతున్నది. గొర్రెల మేకల సంఘం మహాసభలో మాట్లాడటానికి వెళ్లిన ప్రొఫెసర్ కంచ ఐలయ్యను ఖమ్మంలో ఖాకీలు కట్టడి చేశారు. కొలువుల కొట్లాటకు రాకుండా రహదారుల్ని ముట్టడిచేశారు. అడ్డుకున్నారు. నిరుద్యోగులను అరెస్టులు చేశారు. యాధృచ్ఛికంగానో కోర్టు కోరికవల్లనో పాలకుల పన్నాగం వల్లనో డిసెంబర్ 4న ఆంక్షలూ ఆకాంక్షల నడుమ కొలువుల కొట్లాట సభ సాగింది. నిరంతరం మండే నిరుద్యోగ కొలిమిని ఎవరు ఆర్పగలరు..?

బరిగీసి నిలబడి పాలకుల పంతం పట్టాలి. ఉపాధి కోసం ఉద్యమించాలి. నిరుద్యోగుల జీవితాలకు బంగారు బాట వేసినా, వారి భవిష్యత్‌కు సమాధి కట్టినా దాని బాధ్యత పాలకులదే. ప్రభుత్వమే తేల్చుకోవాలి తన పయనం ఎటువైపో ఆలోచించుకోవాలి.

కొలువుల కొట్లాటకు ప్రజాస్వామ్య పద్ధతిన అనుమతి కోరితే తిరస్కరించారు. చివరకు కోర్టు మెట్లెక్కిన తర్వాతే కొలువుల కొట్లాట సభకు అనుమతి వచ్చింది. సభ సజావుగా సాగకుండా చూడటం సాధ్యం కాలేదు. పాలకొచ్చి పిల్లి కూత మార్చినట్టు.. సభకు స్పందన లేదని ప్రతిస్పందించారు. సభ విజయం సాధించిందా లేదా అనేది ఎలా నిర్ణయించాలి? సభికులు ఎంతమంది వచ్చారు అనే దాననిబట్టి జయాపజయాలు నిర్ణయించలేము. టీఆర్ఎస్ ఫ్లీనరీ సందర్భంగా వరంగల్ బహిరంగ సభకు అనుకున్నంత మంది జనం రాలేదు. అన్నిరకాల ఏర్పాట్లు చేసినా ఎందుకు రాలేదు? ఏలికలకు తెలియంది కాదు. ప్రభుత్వం పట్ల ప్రజల విశ్వాసం పలచబడింది. కానీ కొలువుల కొట్లాట విజయం సాధించింది. సభకు అనుమతి రావటం తొలి విజయం. నిరుద్యోగ సమస్యల పట్ల పాలక పార్టీ పెద్దలు స్పందించటం మలి విజయం. ఉద్యోగ నియామకాల పట్ల సంజాయిషీ ఇచ్చుకోవల్సి రావడమంటేనే సమస్య తీవ్రత గుర్తించడమని అర్థం. పట్టింపులకు పోకుండా ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలి. నిరుద్యోగ సమస్యకు నీళ్లొదిలితే పాలకుల మనుగడ ప్రశ్నార్థకమే.



నీళ్లూ నిధులూ నియామకాల నినాదాలతో తెలంగాణ తెచ్చుకున్నాం. రాష్ట్ర సాధనలో నిరుద్యోగులూ విద్యార్థులూ విజృంభించారు. విశ్వవిద్యాలయాలు పోరాట కేంద్రాలుగా మారాయి. రాష్ట్రమొచ్చింది. ఉద్యమపార్టీకి ఊపిరిపోసి ఓట్లేసి అధికారం అప్పగించారు. కొలువులు రాక నిరుద్యోగులు నిరాశా నిస్పృహలకు లోనవుతున్నారు. ఒకప్పుడు రాష్ట్రం కోసం ప్రాణాలు బలిదానం చేసిన యువత, నేడు కొలువుల కోసం ఆత్మహత్య చేసుకుంటున్నారు. కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ సర్వే రిపోర్టు ప్రకారం రాష్ట్రంలో 15-29 ఏండ్ల వయస్సుగల ప్రతి వెయ్యిమందిలో 659 మంది పనికోసం సిద్ధపడుతున్నారు. అందరికీ ఉపాధి అందడం లేదు. నిరుద్యోగ సైన్యం పెరుగుతోంది. తెలంగాణలో 8.44శాతం నిరుద్యోగం ఉండగా, పట్టణ ప్రాంతాల్లో 18.4శాతం ఉంది. ఉద్యోగుల విభజన కాగానే పోస్టుల భర్తీ చేస్తామన్నారు. 1.08 లక్షలు ఖాళీలున్నట్టుగా ప్రకటించారు. నియామకాలు ఎలా జరపాలి అనేదానికి కమిటీ వేసి కాలయాపన చేశారు. చివరకు టీఎస్‌పీఎస్‌సీ ఏర్పాటు చేశారు. ఆర్థికశాఖ అన్నిటికీ అనుమతినివ్వలేదు. కొన్నిటికి మాత్రమే అనుమతినిచ్చారు. వీటిలో కొన్నిటికి నోటిఫికేషన్స్ ఇచ్చారు. ఆదిలోనే హంసపాదులా ముందు న్యాయనిపుణుల సలహాలు తీసుకోకపోవడం వలన వివాదాస్పదం అయ్యాయా? లేక సర్కారే వివాదాస్పదం చేసిందా అనేది ఏలికలకే తెలియాలి. ప్రభుత్వ ఉద్యోగాలు రెండు లక్షలకు పైగా ఉన్నట్టు తెలుస్తున్నది. ఈకాలంలో కొన్ని ఖాళీలు పెరిగాయని ఏలికలు చెబుతున్నారు. సర్కార్ సందుగలో ఎన్ని కొలువులున్నాయో శ్వేతపత్రం ప్రకటిస్తేనే అసలు సంగతి అర్థమవుతుంది.

ప్రభుత్వం ప్రాజెక్టులకు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ లాంటి పథకాలకు కాలవ్యవధి లక్ష్యంగా నిర్ణయించింది. ఉద్యోగుల నియామకాల్లో కాలవ్యవధి నిర్దేశించుకొని నియామకాలు చేపట్టాలనడంలో ఎవరికీ అభ్యంతరం అవసరం లేదు. లేకుంటే పాలకులకు ఖాళీలను భర్తీ చేయాలనే చిత్తశుద్ధి కొరవడినట్టు భావించాల్సి వస్తుంది. నిరుద్యోగులలో అపార్థాలూ అనర్థాలూ పెరుగుతాయి. అలజడులూ ఆందోళనలూ మొదలవుతాయి. ఈ పరిస్థితికి పాలకులదే బాధ్యతన్నది మరువరాదు. వెంటనే ఖాళీలను భర్తీచేయాలి. ప్రభుత్వ ప్రయివేటు రంగంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే విధానాలను చేపట్టాలి. అది సాధ్యం కాకపోతే ప్రత్యామ్నాయంగా నిరుద్యోగభృతి కల్పించి ఆదుకోవాలి.

ప్రభుత్వం పని కల్పించే బాధ్యత నుండి తప్పుకుంటే నిరుద్యోగులు తెగబడి కలబడాలి. అంతేకానీ నిండు నూరేండ్ల జీవితాన్ని బలిపెట్టుకోవద్దు. నిరుద్యోగ రాచపుండుకు కారణమైన వ్యవస్థను భూస్థాపితం చేయాలి. బరిగీసి నిలబడి పాలకుల పంతం పట్టాలి. ఉపాధి కోసం ఉద్యమించాలి. నిరుద్యోగుల జీవితాలకు బంగారు బాట వేసినా, వారి భవిష్యత్‌కు సమాధి కట్టినా దాని బాధ్యత పాలకులదే. ప్రభుత్వమే తేల్చుకోవాలి తన పయనం ఎటువైపో ఆలోచించుకోవాలి.

సంపాదకీయం

ఉద్యోగ కల్పన వద్దు, అబద్ధాలూ ఎదురుప్రశ్నలూ ముద్దు



ఎన్ వేణుగోపాల్

యుద్ధంలో మొదట మరణించేది సత్యం అని ఒక నానుడి ఉంది. అంటే యుద్ధంలోని ఇరుపక్షాల చర్యల వల్ల సత్యం సహజంగా మరణిస్తుందని కాదు. ఒక పక్షం చేతిలో మితిమీరిన అధికారమూ అహంకారమూ ఉన్నప్పుడు అది సత్యాన్ని సహజంగా మరణించనివ్వదు, బలప్రయోగంతో హత్య చేయడానికి ప్రయత్నిస్తుంది. సత్యాన్ని హత్య చేసి అసత్యాన్నే సత్యంగా ఊరేగిస్తుంది. ఊరేగుతున్నది సత్యం కాదని వాస్తవం చెప్పబోయినవాళ్ల మీద ద్రోహులు, అబద్ధాలకోర్లు, స్వప్రయోజనపరులు అని బురద జల్లుతుంది. ప్రపంచ చరిత్రలో ఎన్నోసార్లు కనబడిన ఈ దృశ్యం ఇవాళ తెలంగాణలో నిరుద్యోగ సమస్య మీద మరొకసారి ఆవిష్కృతమవుతున్నది.

అన్ని ప్రచార సాధనాలనూ గుప్పిట్లో పట్టుకుని గుత్తాధికారం నెరపుతున్న తెలంగాణ ప్రభుత్వమూ, దాని తరపున వందిమాగధులూ, భజన బృందాలూ అసలు సమస్యను పక్కనపెట్టి, దాన్ని తక్కువచేసి చూపుతూ, అసలు సమస్యే లేదన్నట్టు నటిస్తూ సమస్య లేవనెత్తేవారిమీద విరుచుకుపడుతున్నారు. ఈ క్రమంలో వాళ్లు చేస్తున్న ప్రచారాలన్నిటినీ వాదన కోసం అంగీకరిద్దాం. కొలువుల కొట్లాట సభ పెట్టినవాళ్లు తమ కొలువుల కోసమే పెట్టారనుకుందాం. వాళ్లందరూ రాజకీయ నిరుద్యోగులే అందాం. ఆ సభ ఫ్లాప్ షో అయిందని కూడ ఒప్పుకుందాం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి వ్యతిరేకంగా, ఆ ఉద్యమ నాయకత్వానికి వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ పాలకులు కూడ సరిగ్గా ఇటువంటి వాదనలే చేస్తుండేవారని అవసరం కొద్దీ మరచిపోదాం. కాని అసలు తెలంగాణలో నిరుద్యోగ సమస్య ఉందా లేదా? ఉంటే ఎంత ఉంది? ఈ మూడున్నరేండ్లలో ఎంత పరిష్కారమయింది? పాలకులు వాగ్దానం చేసినంత పరిష్కారమయిందా లేదా? వాగ్దానం చేసినంత పరిష్కారం కాకపోతే కారణమేమిటి? అసలు జవాబు చెప్పవలసిన ప్రశ్నలివి. కాని పాలకులు ఈ అసలు ప్రశ్నల్ని ముందుకు రానివ్వదలచుకోలేదు. వచ్చిన ప్రశ్నను అణచివేసి ప్రశ్నే లేదని అనదలచుకున్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం రాష్ట్రంలో జటిలంగా ఉన్న నిరుద్యోగ సమస్యను గుర్తించి ప్రభుత్వోద్యోగాల ఖాళీలు నింపడం, ప్రయివేట్ రంగంతో చర్చలలో ఉద్యోగకల్పనను ప్రధానాంశం చేయడం, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి బహుముఖ పరిష్కారాలను చేపడితే తప్ప ఈ సమస్య తగ్గదు. అది తగ్గనంతవరకూ కొలువుల కోసం కొట్లాటలూ తప్పవు. అబద్ధాలూ ఎదురుసవాళ్లూ నిర్భంధాలూ నిందలూ సమస్యను మూసిపెట్టజాలవు.

అసలు ప్రశ్నలకు జవాబులు చెప్పకుండా దాటవేయడం, ప్రశ్నించినవారి మీద దాడి చేయడం ఒక ఎత్తుగడ అయితే, తెలంగాణలో ప్రభుత్వ పక్షం మరొక కొత్త ఎత్తుగడ కూడ నేర్చుకున్నది. దాన్ని ఒక కళగా అభివృద్ధి చేస్తున్నది. అది నిరంతర అబద్ధ రచన, ఎదురుప్రశ్నల కల్పన. జవాబు చెపుతున్నట్టే కనిపిస్తూ అబద్ధాలు చెప్పడం, అనవసర, అసంబద్ధ విషయాలు చెప్పడం, ఒక ప్రశ్న అడిగితే మరొక జవాబు చెప్పడం. ప్రశ్న అడిగినవారినే ఎదురు ప్రశ్న అడగడం. ప్రశ్న అడిగినవారి వ్యక్తిత్వ హననానికి పూనుకుని, బట్టకాల్చి మీద వేయడం, బురదజల్లడం. ఆ రణగొణ ధ్వనిలో అసలు ప్రశ్నలు వినబడకుండా చేశానని ఆత్మసంతృప్తి చెందడం.

ప్రభుత్వోద్యోగాలలో ఖాళీలు ఎందుకు నింపడం లేదు అనే న్యాయమైన ప్రశ్న ఒకటి గత మూడున్నరేండ్లుగా పదేపదే వస్తున్నది. అది ఊరికే ప్రశ్నకోసం ప్రశ్నగా కూడ కాదు, ఉద్యమ కాలంలో తెలంగాణ వాసులకు రావలసిన ఉద్యోగాల గురించి తెలంగాణ రాష్ట్ర సమితితో సహా ఉద్యమ నాయకులందరూ చెప్పిన అంకెను ఉటంకిస్తున్నది. ఒకవేళ ఆ అంకె ఉద్యమ కాలపు అతిశయోక్తి అనుకుంటే, తెలంగాణ ఏర్పడిన తర్వాత, 2014 నవంబర్ 24న శాసనసభా వేదిక మీద ముఖ్యమంత్రి చేసిన వాగ్దానం ఉంది గదా అని ఆ ప్రశ్న గుర్తు చేస్తున్నది. "రానున్న రెండు సంవత్సరాలలో 1,07,744 ప్రభుత్వోద్యోగాల ఖాళీలు నింపుతాము" అని ముఖ్యమంత్రి ఆరోజు అన్నారు. ఆ మాట అని మూడు సంవత్సరాలు గడిచాయి. స్వయంగా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారిక ప్రకటన ప్రకారమే కమిషన్ ద్వారా జరిగిన నియామకాలు 5,932. ఇవి కాక స్వతంత్రంగా వివిధ కార్పొరేషన్లలో జరిగిన నియామకాలు 19,633 (విద్యుత్ 2,681, పోలీసు 10,499, సింగరేణి 6,453). అలాగే సర్వీస్ కమిషన్ ద్వారా మరొక 23,701 ఉద్యోగాలు, కార్పొరేషన్ల ద్వారా మరొక 25,000 ఉద్యోగాలు నింపే అవకాశం ఉంది. కాని అవి ఎప్పటికి నింపుతారో తెలియదు. నింపబోయే ఉద్యోగాల గురించి మాట్లాడడమంటే బర్రెను చెరువులో నిలబెట్టి దాని కొమ్ములు చూపి ఎన్ని పాలిస్తుందో అంచనాలు వేసి అమ్మజూపడమే అవుతుంది. చెరువులో మునిగి ఉన్నప్పుడు అది అసలు బర్రెనేనా మరొకటా కూడ చెప్పడానికి వీలు లేదు. కనుక నికరంగా వచ్చిన ఉద్యోగాల సంగతే మాట్లాడుకోవాలి. వాగ్దానంలో ఇచ్చిన గడువు దాటిన ఏడాది తర్వాత, వాగ్దానం చేసిన ఒక లక్షా ఏడు వేల ఉద్యోగాలకు గాను కల్పించినవి ఇరవై నాలుగు వేల ఉద్యోగాలు మాత్రమే. అంటే వాగ్దానంలో పావు వంతు కూడ నెరవేర లేదు. అసలు ఈ ప్రభుత్వ ప్రకటనల్లోని అంకెలను ఎంత నమ్మవచ్చునో కూడ అనుమానాస్పదమే.

ఒకవైపు లక్షలాది విద్యాధిక నిరుద్యోగులు, గ్రామీణ నిరుద్యోగులు, ప్రచ్ఛన్న నిరుద్యోగులు ఉండగా, కనీసం విద్యాధిక నిరుద్యోగుల్లో అతి చిన్న భాగానికి ఉపశమనం కలిగించగల ప్రభుత్వోద్యోగాలను నింపడానికి, తామే ఇదివరకు చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవడానికి పాలకులు కనీస ప్రయత్నాలు చేయడం లేదనేది కఠోర వాస్తవం. ఈ కఠోర వాస్తవాన్ని అంగీకరించి, పరిష్కరించడానికి ఏ ప్రయత్నాలు చేస్తున్నామో, పరిష్కరించాలనే తమ చిత్తశుద్ధి తమ పనుల్లో ఎంతవరకు ప్రతిఫలిస్తున్నదో ప్రభుత్వం చెప్పుకోవలసి ఉంటుంది. కాని, ప్రభుత్వ పెద్దలు ఆ వాస్తవ సమాచారం మీద కేంద్రీకరించే బదులు ఎదురు ప్రశ్నలు వేయడం మీద, అబద్ధాలు సృష్టించడం మీద ఎక్కువ పని చేస్తున్నారు. తానె తందానా అనే భజనపరులు అంతకన్న ఎక్కువగా ఆ ఎదురు ప్రశ్నలనూ అబద్ధాలనూ పునరుక్తం చేస్తున్నారు. అందరూ ప్రభుత్వోద్యోగాలు కోరుకుంటే ఎలా అని ఎదురు ప్రశ్నిస్తున్నారు. అందరూ ప్రభుత్వోద్యోగాలేమీ కోరుకోవడం లేదు. ఉన్న ప్రభుత్వోద్యోగాల ఖాళీలను, ప్రభుత్వమే అంగీకరించిన ఖాళీలను నింపమని కోరుతున్నారు. ఇప్పటికే ఉన్న ఖాళీలను ఎందుకు నింపడం లేదని ప్రశ్నిస్తుంటే, ఏడాదికి పది వేల ప్రభుత్వోద్యోగాలే ఖాళీ అవుతాయనీ, వాటిని ఎందరికి సర్దుతామనీ ఎదురుప్రశ్న వేస్తున్నారు. నిజానికిక్కడ సమస్య పదవీ విరమణ వల్ల ఖాళీ అవుతున్న ప్రభుత్వోద్యోగాల సంఖ్య మాత్రమే కాదు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు దక్కవలసి, ఇతర ప్రాంతీయులు కొల్లగొట్టారని చెప్పుకున్న ఉద్యోగాలలో ఎన్ని రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు వచ్చాయి? కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వంటి తప్పుడు పద్ధతులను రద్దు చేస్తామని చేసిన వాగ్దానాన్ని అమలు చేస్తే ఎన్ని ఉద్యోగాలు వస్తాయి? రాష్ట్ర పునర్నిర్మాణ ప్రయత్నాల వల్ల, కొత్త పథకాల వల్ల, జిల్లాల విభజన వల్ల ఎన్ని ఉద్యోగాలు వస్తాయి? ఉమ్మడి రాష్ట్రంలో నిరాదరణకు గురైన, ఉద్యోగ కల్పన మీద నిషేధం విధించిన రంగాల మీద శ్రద్ధ పెడితే ఎన్ని ఉద్యోగాలు వస్తాయి? ఉమ్మడి రాష్ట్ర పాలకులు ఉద్దేశపూర్వకంగా మూసివేశారని, తెలంగాణ ఇతర రాష్ట్రాలలో నిరుద్యోగం ఎక్కువగా ఉంది, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలకుల ఉద్యోగకల్పన చాల తక్కువగా ఉంది అని వాదన కోసం అంగీకరిద్దాం. కాని వారు తొడ కోసుకున్నారని, తెలంగాణ మెడ కోసుకోవలసిందేనా? అసలు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలలో కీలకమైనదే నియామకాల సమస్య అయినప్పుడు, స్వరాష్ట్రం ఏర్పడితే తమ కొలువులు తమకు దక్కుతాయనే విశ్వాసం తోనే లక్షలాది నిరుద్యోగ యువకులు, విద్యార్థులు ఉద్యమంలో పాల్గొన్నప్పుడు, ఆ ఉద్యమ కెరటాల నురుగు మీద అధికారానికి వచ్చిన ప్రభుత్వం పాత ప్రభుత్వాలతో, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలతో పోల్చి చూపి తన ఘనత చెప్పుకోవడం హాస్యాస్పదం.

ప్రభుత్వమూ వందిమాగధులూ ఈ విషయంలో కల్పిస్తున్న అబద్ధాలలో మరొక ముఖ్యమైనది ఎన్నో లక్షల ప్రయివేట్ ఉద్యోగాలు వచ్చాయనే కాకి లెక్క. ఉద్యోగ కల్పన పునాదిగా ప్రయివేట్ పారిశ్రామిక, వ్యాపార రంగాలను ఆకర్షించడం, తద్వారా తాను కల్పించగలిగిన ఉద్యోగాల కన్న ఎక్కువ ఉద్యోగావకాశాలను కల్పించడం కచ్చితంగా ప్రభుత్వ బాధ్యతే. అది జరిగి ఉంటే ఆ కీర్తి పొందే అర్హత ప్రభుత్వానికే ఉంటుంది. కాని అది జరిగిందా అనేది అసలు ప్రశ్న. ఎప్పుడైనా ప్రయివేట్ పరిశ్రమలను, వ్యాపారాలను ఆహ్వానించేటప్పుడు ప్రభుత్వాలకు ఉద్యోగ కల్పన, పన్ను ఆదాయం, ఆర్థిక కార్యకలాపాల విస్తరణ ద్వారా ఆర్థిక వ్యవస్థకు పుష్టి చేకూరడం, మౌలిక సౌకర్యాలు పెరిగి ఇతర పరిశ్రమలూ వ్యాపారాలూ రావడానికి అవకాశం ఏర్పడడం అనే కోణాలు ఉంటాయి. తమకు చౌక వనరులు దొరకడం, చౌక శ్రమశక్తి దొరకడం, లాభాల రేటు పెరగడం, అవసరమైన వనరులు సమకూరడం వంటి కోణాలను ఆ పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులు చూస్తారు. ఈ మూడున్నర సంవత్సరాలలో పచ్చాయని చెప్పుకుంటున్న పరిశ్రమలూ వ్యాపారాలూ అన్నీ కూడ పారిశ్రామిక, వ్యాపారవేత్తల కోణాలకే ప్రాధాన్యతనిచ్చాయి. ప్రభుత్వం తన కోణాల మీద పట్టు పట్టినట్టు ఎక్కడా కనబడలేదు. ఉద్యోగ కల్పన ప్రాధాన్యతాంశమే కాలేదు. పన్ను మినహాయింపుల ద్వారా ప్రభుత్వమే తన ఆదాయాన్ని వదులుకోవడానికి సిద్ధపడింది. అంటే జరిగిన పారిశ్రామికీకరణ, వ్యాపారాభివృద్ధి ఏమన్నా ఉన్నా కూడ అవి స్థానిక నిరుద్యోగ సమస్యను తీర్చడం మీద దృష్టి పెట్టలేదు. పైగా అదే సమయంలో కనీసం అరడజను పెద్ద, మధ్యతరహా పరిశ్రమలు, వందలాది చిన్న పరిశ్రమలు మూతపడి కొత్త నిరుద్యోగులు తయారయ్యారు. అయినా, ఇన్ని లక్షల ఉద్యోగాలు. అన్ని లక్షల ఉద్యోగాలు అని ప్రభుత్వం ధైర్యంగా అబద్ధాలు చెపుతున్నది. తప్పిజారి ఆ అబద్ధాలలో కొంత నిజం ఉన్నప్పటికీ, ప్రయివేట్ ఉద్యోగం అనేది భద్రత ఉన్న ఉద్యోగం కాదు, ఎప్పుడు ఊడిపోతుందో తెలియనిది గనుక నిత్య నిరుద్యోగం వంటిదే. ఆ ప్రయివేట్ ఉద్యోగాలు కూడ వచ్చిన రంగాలను బట్టి చూస్తే అవి తెలంగాణలోని నిరుద్యోగులకన్న తెలంగాణేతరులకే ఎక్కువగా వచ్చి ఉండడానికి అవకాశం ఉంది.

ఇప్పటికైనా ప్రభుత్వం రాష్ట్రంలో జటిలంగా ఉన్న నిరుద్యోగ సమస్యను గుర్తించి ప్రభుత్వోద్యోగాల ఖాళీలు నింపడం, ప్రయివేట్ రంగంతో చర్చలలో ఉద్యోగకల్పనను ప్రధానాంశం చేయడం, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి బహుముఖ పరిష్కారాలను చేపడితే తప్ప ఈ సమస్య తగ్గదు. అది తగ్గనంతవరకూ కొలువుల కోసం కొట్లాటలూ తప్పవు. అబద్ధాలూ ఎదురుసవాళ్లూ నిర్భంధాలూ నిందలూ సమస్యను మూసిపెట్టజాలవు.

సెల్: 9848577028



ఎం. విప్లవకుమార్


ఓయూపై ఎందుకీ ఉక్కుపాదం?

తెలంగాణ వస్తే వస్తయనుకున్న కొలువుల నోటిఫికేషన్లు రాక.. కోచింగ్‌ల భారం భరించలేక.. పేదరికం, ఆర్థిక ఇబ్బందులు, మానసిక ఒత్తిళ్లు తాళలేక... డీఎస్సీ కోసం ఎదురు చూస్తూ ఓయూలో పీజీ చేస్తున్న మురళి నిరాశతో తాను ఉంటున్న మానేరు హాస్టల్ గదిలోనే ఆత్మహత్య చేసుకున్నాడు. ఉరితాడుకు వేలాడుతున్న మురళిని చూసిన ఓయూ విద్యార్థులు ఆగ్రహంతో ఆందోళనకు దిగారు. న్యాయం చేసేంత వరకూ మృతదేహాన్ని కదలనివ్వబోమని కూర్చున్నారు. అంతే తెల్లారేలోపే ఉద్యమగడ్డ నెత్తురోడింది.

రాష్ట్రం కొత్తది. యూనివర్సిటీ మాత్రం పాతదే. పోలీసు యంత్రాంగం కొత్తది. పోకడ మాత్రం పాతదే. తెలంగాణ ఉద్యమ సందర్భంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంత కర్కశంగా ప్రవర్తించిందో అంతకన్నా ఘోరంగా తెలంగాణ సర్కారు ఓయూని హింసిస్తున్నది. నిరంకుశంగా వ్యవహరించడంలో గత ప్రభుత్వాల కంటే తెలంగాణ ప్రభుత్వం రెండు ఆకులు ఎక్కువే చదివిందని తేటతెల్లమవుతున్నది. హంతకముఠాలకు ఆశ్రయమిచ్చి అభ్యర్థులుగా టికెట్లు ఇచ్చి అందలాలు ఎక్కించి వారితో రాజకీయ రక్షణ పొందుతున్నవాళ్లు అగ్గిరవ్వల్లాంటి ఉస్మానియా విద్యార్థి ఉద్యమకారుల మీద ఉక్కుపాదం మోపుతున్నారు ఎందుకు? తమ నెత్తుటి దారులమీద తెలంగాణ ఉద్యమాన్ని నడిపించిన ఓయూపై నేడు పోలీసు ఇనుపడెక్కల సప్పుడెందుకు? తెలంగాణలో ఈ మూడున్నరేండ్ల కాలంలో దొరల అరాచకత్వం, అహంభావం మళ్లీ రెక్కలు విచ్చుకున్నది. నియంతృత్వపోకడలు నిత్యకృత్య మయ్యాయి. ఉమ్మడిరాష్ట్రంలో తెలంగాణ వస్తే కొలువులొస్తాయని ఆత్మహత్య చేసుకుంటే, స్వరాష్ట్రంలో మాత్రం ఉద్యోగాలు రావటం లేదు మొర్రో అని జరుగుతున్న ఈ ఆత్మహత్యల పరంపర చూస్తే భావి తెలంగాణ గురించి భయం కలుగుతున్నది. ఉస్మానియా యూనివర్సిటీలో ఫ్యూడలిజం పురులువిప్పి బుసలుగొడుతున్న తీరును చూస్తే ఒళ్లు గగుర్పొడుస్తున్నది. వందేండ్ల చరిత్ర కలిగిన ఓయూ విద్యార్థుల పట్ల ఏలికలు ఎంతో ప్రేమగా ఉండాలి. వారి త్యాగ చరిత్రకు విలువనిచ్చి మేధస్సును గౌరవించి మసులుకోవాలి. ఏడాది నార్దానికి ఒక్కనాడైనా విశ్వవిద్యాలయ విద్యార్థులను పిలిపిచ్చుకుని నూతన ఆకాంక్షలు, అభిప్రాయాలు, భిన్న దృక్పథాలు తీరుతెన్నుల గురించి మాట్లాడితే తప్పేముంది. గద్దెమీద కూర్చున్నవారి కంటే మలిదశ ఉద్యమకాలమంతా ఇంటర్ నుంచి యూనివర్సిటీ వరకు ఏండ్లతరబడి పోరాడినవారు ఎక్కువ కేసులు, జైళ్లు అనుభవించి ఏ స్వార్థం లేని నిఖార్సయిన ఉద్యమవీరులు ఓయూలో ఉన్నారన్న విషయాన్ని మర్చిపోరాదు.

రాష్ట్ర సాధన తర్వాత ఉద్యమపార్టీ ఉద్యమ ద్రోహులకు అడ్డాగా ఏవిధంగా మారిందో తెలంగాణ సమాజానికి విప్పిచెప్పే ప్రయత్నంచేసింది ఓయూ. 'తెలంగాణ అంటే హైదరాబాద్ నుంచి తన్ని తరిమేస్తాం. తెలంగాణ లేదు గిలంగాణ లేదు' అంటూ వందలాది మంది ప్రాణాలు కోల్పోవటానికి కారణమైన వారిని, విద్యార్థులను రాళ్లతో కొట్టించిన వారిని తమతో చేర్చుకుని మంత్రిపదవులు కట్టబెట్టడాన్ని ఓయూ ప్రశ్నించింది. ఈ క్రమంలోనే ఓయూ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్రపతి హాజరైన సభలో ముఖ్యమంత్రి మాట్లాడితే ఖబడ్దార్ అనే పరిస్థితిని విద్యార్థులు సృష్టించారు. సీఎం డౌన్ డౌన్' అంటూ నినదించారు. ప్రభావశీలమైన నేతగా ప్రచారంగావింపబడ్డ సీఎం కేసీఆర్ మాట్లాడకుండానే వెనుదిరగటాన్ని విద్యార్థుల విజయంగా తెలంగాణ గడ్డ చర్చించుకుంది. జాతీయ మీడియా సైతం ప్రధానంగా ప్రస్తావించింది. ఇలాంటి ఘటనల పరంపర మూలంగానే తెలంగాణ దొర గడి ఓయూపై కక్షగట్టింది. ఫ్యూడల్ పాలకులకు ప్రశ్నిస్తే సహించలేని తనం, ఎదిరింపును భరించలేని గుణం ఉంటుంది. తమను ఎదిరించినవారిని అనుమానించి, అవమానించి, అణచివేసి, తిట్టి, కొట్టి, చంపడం ఫ్యూడలిజం సహజ లక్షణం. తమను కాదన్నవారిపై పగ సాధించే ప్రక్రియే పనిగా పెట్టుకుంటున్నది. అప్రజాస్వామికంగా వ్యవహ రించడమే కాకుండా ఆ లక్షణాలను తమ వందిమాగధుల్లో సైతం పెంపొందిస్తున్నది. ప్రజలు ఓపిక పడుతున్నకొద్దీ దాని విశ్వరూపం ప్రదర్శి స్తున్నది. పాలకుల మోసాలను పసిగడుతూ.. దురాగతాలను ఎండ గడుతూ... ప్రశ్నలకు పదునుపెడుతూ... ఎప్పటిలాగే ప్రజలను చైతన్య పరుస్తూ తిరుగుబాటుబావుటా ఎగురవేస్తున్నందుకే ఉస్మానియా యూనివర్సిటీపై తెలంగాణ దొర పగబట్టిండు. ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ మానవ హక్కులను ఉల్లంఘిస్తూ యూనివర్సిటీని యుద్ధక్షేత్రంగా మలిచి విద్యార్థులపై విరుచుకుపడిన తీరు విద్యావ్యవస్థకే కాదు యావత్ తెలంగాణ సమాజానికే ప్రమాదం. **సెల్: 9030546896**

నిరుద్యోగంతో సామాజిక అలజడి



డాక్టర్ చుక్కా రామయ్య

నేడు తెలంగాణను కుదిపేస్తోన్న సమస్య నిరుద్యోగం. ఉన్నత విద్య పూర్తి చేసుకొని డిగ్రీ పట్టాలతో బయటకు వస్తున్న విద్యార్థులకు ఉపాధి కరువైంది. దీంతో యువత దిక్కుతోచని పరిస్థితుల్లో పడింది. ఇది హఠాత్తుగా వచ్చిన సమస్యేమీ కాదు. అయితే నీళ్ళు, నిధులు, ఉద్యోగాల సాధనే ఏకైక లక్ష్యంగా తెలంగాణ ప్రజలు కదన రంగంలోకి దూకి కేంద్రంతో కొట్లాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నారు. చదువుకున్న ప్రతీ యువకుడూ తనకు ఏదో ఒక కొలువు దొరుకుతుందని, తమ కుటుంబం సంతోషంగా ఉంటుందని కలలు గన్నాడు. ప్రభుత్వం ఆనాడు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఇచ్చిన హామీని ఎవ్వరూ మరిచిపోలేదు. ఇప్పటికీ సామాజిక విప్లవాత్మకమైన మార్పుల కోసమే తెలంగాణ యువతరమంతా ఉత్కంఠతో ఎదురుచూస్తోంది. ఇప్పటికే మూడేండ్లు గడిచిపోయాయి. సగం ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేకపోవడంతో యువతలో అలజడి మొదలైంది. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని పాలకులు రోజుకో ప్రకటన చేస్తున్నప్పటికీ యువతరం ముఖాల్లో మాత్రం వెలుగు కరవవుతోంది. ఈ నిరుద్యోగ సమస్య కేవలం యువతరాన్నే కాదు.. పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న చిన్నారుల భవిష్యత్తును తీవ్ర ప్రశ్నార్థకం చేస్తోంది. తద్వారా ఇదో పౌర సమాజ సమస్యగా తీవ్ర రూపం దాలుస్తోంది. నైపుణ్యం కల్గిన యువతకు ఉపాధి లేనప్పుడు వారి నైపుణ్యం ఆర్థిక పురోభివృద్ధికి ఉపయోగపడకపోవడమే కాకుండా సామాజిక అలజడికి కారణమవుతుంది. ఫలితంగా సామాజిక

హాస్యం... మనసును ఉత్తేజ పరిచేది. ఒత్తిడిని మరిపించి మనిషిని కాస్త కుదుట పరిచేది. కానీ నేడు హాస్యం అనే పదానికే అర్థం మార్చేస్తున్నారు. వెగటుపుట్టిస్తున్నారు. హాస్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. కామెడీ పేరుతో కుళ్ళు జోకులు, వెకిలి మాటలు. స్త్రీ శరీరం, రంగుపై జుగుప్సాకరమైన డైలాగులు. పిల్లలు, అనాథలు, ట్రాన్స్‌జెండర్స్ వారి స్కిట్‌లకు బలి పశువులు. కొన్ని ఛానల్స్, జడ్జ్‌లు, యాంకర్లు, ఆర్టిస్టులు అందరూ కలిసి హాస్యం పేరిట చెత్త కార్యక్రమాన్ని జనంలోకి వదులుతున్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని కించపరుస్తున్నారు. మానవ సంబంధాల్ని అవహేళన చేస్తున్నారు. ఇటీవల ఓ కామెడీ షోలో అనాథపిల్లల్ని అవహేళన చేస్తూ డైలాగులు ఉన్నాయి. దాంతో తమను, తమ తల్లిదండ్రులను అవమానించారని కొందరు అనాథ పిల్లలు కేసుపెట్టారు. ఈ నేపథ్యంలో మహిళల, పిల్లల మనోభావాలను దెబ్బతీస్తున్న అలాంటి కామెడీ షోల అసలు రంగు గురించి ...



హాస్యం కాదు అపహాస్యం



పూర్తిగా నిషేధించాలి

ఇలాంటి షోలను పూర్తిగా నిషేధించాలి. ఒక్క కామెడీ షోలే కాదు కొన్ని ప్రోగ్రామ్స్ ద్వారా పిల్లల హక్కులను కాలరాస్తున్నారు. 'టాలెంట్‌ను బయటకు తీసుకొస్తున్నాం' అని చెప్పుకుంటూ వారి వయసుకు మించి భావాలను వ్యక్తపరచాల్సిందిగా పిల్లల్ని ఇబ్బంది పెడుతున్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు పోతున్న నేటి తరుణంలో స్త్రీని ఈ విధంగా కించపరచడం వల్ల ఈ సమాజానికి కార్పొరేట్ మీడియా ఏం చెప్పదలుచుకుంది. సెన్సార్ సినిమాలకే కాదు, టీవీకి కూడా ఏర్పాటు చేయాలి. సమాజానికి ఉపయోగపడే ప్రోగ్రామ్స్ మాత్రమే టీవీల్లో వచ్చే విధంగా చూడాలి.

- మల్లు లక్ష్మి, విద్యా రాష్ట్ర కార్యదర్శి



బంధాలను భ్రష్టు పట్టిస్తున్నారు

కచ్చితంగా చెప్పాలంటే పురుషాధిక్యతను పెంచిపోషిస్తున్న షోలు ఇవి. లైంగిక హింసను ప్రోత్సహిస్తున్నాయి. పురుషులకు స్త్రీ వేషధారణ వేసి అపహాస్యం చేస్తున్నారు. లైంగిక సంబంధాల గురించి అసభ్యంగా, వెకిలిగా మాట్లాడుతున్నారు. వ్యక్తిగత బంధాలను, వాటిలోని మాధుర్యాన్ని భ్రష్టుపట్టిస్తున్నారు. మొత్తం మీద చెప్పాలంటే ఈ షోలు స్త్రీల హక్కుల మీద దాడి చేస్తున్నాయి. సమానత్వం కోసం, హక్కుల కోసం స్త్రీలు చేస్తున్న పోరాటాలను వెక్కిరిస్తున్నారు. గృహహింసను నేరుగా ప్రోత్సహిస్తున్నారు. చట్టాలను ఉల్లంఘిస్తున్నారు.

సభ్య సమాజంలో, నాగరిక సమాజంలో ఏ ధోరణులైతే ఉండకూడదో వాటిని ఈ షోల ద్వారా ప్రోత్సహిస్తున్నారు. వాటిని మనం వ్యతిరేకించాలి.

- దేవి, సామాజిక కార్యకర్త



హాస్యాన్ని వికృతం చేస్తున్నారు

ఈ ప్రోగ్రామ్స్‌లో జెండర్ సెన్సిటివిటీ లేకుండా చూపిస్తున్నారు. అందరికీ వినోదం కావాలి. కానీ వినోదం పేరుతో వికృతమైన హాస్యాన్ని చూపిస్తున్నారు. మనుషులను కించపరుస్తున్నారు. పిల్లల్ని, మహిళల్ని, దళితుల్ని, ట్రాన్స్‌జెండర్స్... ఇలా అణగారిన వర్గాలను సరుకుగా వినియోగించుకుంటున్నారు. లాభాలే వారికి కావాలి. లాభం రావాలంటే రేటింగ్ కావాలి. ప్రస్తుతం ప్రజలకు వినోదం కోసం మరో ప్రత్యామ్నాయం లేదు. దాంతో అనివార్యంగా ఇలాంటి షోలకు అలవాటు పడుతున్నారు. వీటికి వ్యతిరేకంగా ఇప్పుడే పోరాటం మొదలయింది. ఇలాంటి షోలను వెంటనే ఆపేయాలి. లేదంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకునే వరకు పోరాటం చేస్తాం.

- కొండవీటి సత్యవతి, భూమిక ఎడిటర్



"ఉప్పుకప్పురమ్ము.. వొక్కలు చూర చూర నుండు... చూడగాచూడగా కడుపంతా తిప్పుతా ఉండూ... స్త్రీల యందు ఈ స్త్రీ వేరయా.. విశ్వదాభి రామ ఇది అమ్మాయో కాదో అని డౌటురా మామా",

"అబ్బాయిలు అమ్మాయిల కోసం కొవ్వొత్తిలా కరిగిపోతుంటే.. అమ్మాయిలు ఆ వెలుగులో మరొకరిని వెదుక్కుంటూ పోతారు" ఇవి ఓ కామెడీ షోలోని డైలాగులు.

స్త్రీలంటే వీరికి ఎంతటి చిన్న చూపు..? ప్రతి షోలో మహిళలను కించ పరిచే పదజాలమే. ఇప్పటికే సమాజంలో బలంగా నాటుకుపోయిన పురుషాధిక్యతను మరింతగా పెంచి పోషిస్తున్నారు. భార్యను కొట్టడం, ఆమె శరీరాకృతిని కించపరచడం, హింసించడం తప్పుకాదంటూ ముద్ర వేస్తున్నారు.

సెక్సువాలిటీని అపహాస్యం చేస్తున్నారు

ఇలాంటి కామెడీ షోల్లో మనకు కనిపించే కామన్ పాయింట్... మగవాళ్ళు ఆడవాళ్ళ వేషధారణలో కనిపించడం. ఎందుకలా? ఒకానొక దశలో మహిళలను స్టేజ్‌మీదకు రానిచ్చే వారు కాదు. అందుకే మగవాళ్ళే ఆడవాళ్ళలా నటించేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. అయినా మగవాళ్ళే ఇలా ఎందుకు నటిస్తున్నారు? దీని ద్వారా ఏం చెప్పదలుచుకున్నారు? మగ శరీరానికి చీర కట్టి స్త్రీ శరీరాన్ని కించపరుస్తున్నారు. మహిళల సెక్సువాలిటీని అపహాస్యం చేస్తున్నారు. ఈ స్కిట్‌లలో భార్యను భర్త కొడతాడు, నోటికొచ్చినట్టు తిడతాడు. ఒక పక్క స్త్రీల పట్ల వివక్ష, హింస చూపిస్తూనే 'నేను కొట్టేది, ఎక్కిరించేది, అశ్లీలంగా చూపించేది మగవాడినే ఆడదాన్ని కాదు' అంటూ తమని తాము కాపాడుకోడానికే వీరి ప్రయత్నం. కానీ చూసే ప్రేక్షకులకు ఎలా అర్థమవుతుంది. భార్యను కొట్టినా, ఎగతాళి చేసినా, తప్పులేదనే అనుకుంటారు. ఇలాంటి వెకిలి కామెడీని చూస్తూ ఎంజాయ్ చేసే హీన స్థితికి ప్రేక్షకులను దిగజార్చుస్తున్నారు.

బజార్లో పెట్టారు

నేటి ఒత్తిడి యుగంలో హాస్యం, ఆహ్లాదం మనిషికి చాలా అవసరం. అయితే హాస్యం అనే ఎర వేసి ప్రేక్షకులను మెల్లమెల్లగా మత్తులోకి దింపుతున్నారు. హాస్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. బూతు స్కిట్‌లు చూపించి ప్రేక్షకుల అభిరుచిని దిగజార్చి ఇదే సరైనదని మన మెదడుకి ఎక్కిస్తున్నారు. ముఖ్యంగా వివాహేతర సంబంధాలను నిరంతరం చర్చకు తెస్తున్నారు. సున్నితమైన లైంగిక సంబంధాలను బజార్లో పెడుతున్నారు. మగవాడు ఎంత మందితోనైనా సంబంధాలు పెట్టుకోవచ్చు. అది మగవాడి హక్కు అనే రీతిలో కార్యక్రమాల్ని రూపొందించటం హేయం.

ఎదురుదాడి చేస్తున్నారు

ఇటీవల "అతిగా ఆవేశపడే ఆడది, అతిగా ఆశపడే మగవాడు కలిస్తే పుట్టిన వాళ్ళే అనాథలు" అంటూ అనాథ పిల్లల గురించి హైపర్ ఆది ఎంత ఘోరంగా మాట్లాడాడు. ఈ డైలాగులకు యాంకర్లు, జడ్జ్‌లు పగలబడి నవ్వుకున్నారు. ఒక్కరంటే ఒక్కరు కూడా వ్యతిరేకించలేదు. అనాథ పిల్లల్నే కాదు వారి తల్లిదండ్రులను కూడా కించపరుస్తూ మాట్లాడాడు. పైగా ఓ టీవీ ఛానల్ ద్వారా ఈ వ్యాఖ్యలపై స్పందించిన సామాజిక కార్యకర్త దేవిపై ఆది రివర్స్ దాడి చేసే ప్రయత్నం చేశాడు. తెలుగు ఆర్టిస్టుల క్రియేటివిటీని కించపరుస్తున్నారంటూ చర్చను పక్కదోవ పట్టించాలని చూశాడు. సృజనాత్మకత అంటే ఆడవాళ్ళని అవమానించడమా? స్త్రీ పురుష సంబంధాల్ని వెకిలితనంతో అవహేళన చేయడమా? ఇదే క్రియేటివిటీ అంటే తెలుగు ప్రేక్షకులు సహించరు. అందుకే కించపరుస్తూ మాట్లాడిన వారిపై కేసు పెట్టారు. మహిళా సంఘాలు, సామాజిక కార్యకర్తలు ఈ చెత్త షోలకు వ్యతిరేకంగా గళమెత్తారు. ఆది అన్న మాటలు యూట్యూబ్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. కానీ కేసు పెట్టి పన్నెండు రోజులు గడిచినా ఇంకా ఎంక్వైరీ పేరుతో సాగదీస్తున్నారు.

రేటింగ్‌ల కోసం ఏమైనా చేస్తారా?

ఆర్టిస్టులు పేరు, డబ్బు, జీవనోపాధి కోసం నటిస్తుంటారు. అయితే ఏం చెబుతున్నాం, ఏం మాట్లాడుతున్నాం అనే సంగతి మర్చిపోతే ఎలా? ఆర్టిస్టులంటే పొట్ట కోసం నటిస్తున్నారు. కానీ జడ్జీల స్థానంలో ఉన్న వారికి అవసరం లేదు. అలాంటప్పుడు దిక్కుమాలిన, దిగజారిన ఇలాంటి ఎక్కిరింతలను ఎందుకు సపోర్ట్ చేస్తున్నారు. డబ్బు కోసం అంత దిగజారాల్సిన అవసరం వారికేముంది. ఇదంతా కేవలం కార్పొరేట్ మీడియా రేటింగ్ కోసమే.

సీరియల్స్ పరిస్థితి ఏమిటి?

ఇక సీరియల్స్ పరిస్థితి మరీ ఘోరం. ఆడవాళ్ళకు ఆడవాళ్ళే శత్రువులనే విష ప్రచారం చేస్తున్నారు. తమకు నచ్చని వారిపై కక్షలు పెంచుకోవడం, వారిని అడ్డుతొలగించుకోడానికి ఎంత దూరమైనా వెళ్ళడం. చివరకు కుట్రలు పన్ని మనిషి ప్రాణం తీయించడం. ఎంత ఘోరంగా మానవ విలువలను దిగజారుస్తున్నారు? ఒక్క మగాడి కోసం ఇద్దరు, ముగ్గురు స్త్రీలు కొట్టుకోవడం. ఇంతేనా.. ఇంటిపని చేసేవారిని, ట్రాన్స్ జెండర్లను హీనంగా చూపిస్తున్నారు. ఇలాంటి నీచమైన కార్యక్రమాల ద్వారా హింస, అశ్లీలత, మహిళల పట్ల వివక్షను ప్రేక్షకులతో అంగీకరింపజేసే ప్రయత్నం చేస్తున్నారు.

స్పందించాలి, ప్రశ్నించాలి?

ప్రస్తుతం ఛానల్స్ నిండా లెక్కకు మించిన ప్రోగ్రామ్స్... మహిళల మనోభావాలను దెబ్బతీయడంలో ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయి.ఇప్పటికైనా వీటిపై నియంత్రణ లేకపోతే మహిళల మనుగడే కష్టమవుతుంది. ఎన్నో ఏండ్ల పోరాడి సాధించుకున్న హక్కులు కాలగర్భంలో కలిసిపోతాయి. అందుకే మహిళలు, మహిళా సంఘాలు, సామాజిక కార్యకర్తలు, మొత్తం సమాజమే స్పందించాలి. ఏది హాస్యమో, ఏది అపహాస్యమో కండ్లు మూసుకుపోయిన ఈ కార్పొరేట్ మీడియాకు అర్థం చేయించాలి.

✍ సలీమ

దోస్తులు ఉంటే...

హైస్కూల్, కాలేజీ వయసులో ఉన్నవారు ఇంట్లో వాళ్లతో కంటే స్నేహితులతోనే ఎక్కువ సమయం గడిపేందుకు ఇష్టపడతారు. ఈ స్నేహాల వల్ల మా వాళ్ళు చెడిపోతున్నాడని ఒక్కోసారి అమ్మానాన్న బాధ పడుతుంటారు. కానీ చెడిపోవడం సంగతి అటుంచి టీనేజీలో ఎంత ఎక్కుమంది దోస్తులు ఉంటే అంత మంచిదని ఓ పరిశోధనలో వెల్లడైంది. యవ్వనంలో ఎంత బలమైన స్నేహం ఉంటే ఫ్రెండ్స్‌తో అనుబంధం ఎంత ఎక్కువగా ఉండి మానసికంగా అంత ఆరోగ్యంగా ఉంటారు.

స్నేహితులతో సమయం గడపటం వల్ల ప్రతి చిన్న విషయానికి ఆందోళన చెందడం లాంటి సమస్యలు ఉండవు. మనపై మనకు నమ్మకం పెరుగుతుంది. డిప్రెషన్‌కు లోనవడం అనే సమస్యే ఉండదు. చక్కటి ఫ్రెండ్‌షిప్ ఉన్నవారికి దీర్ఘకాలంలో మానసిక ఆరోగ్యం బాగుంటున్నట్టు, భావో ద్వేగాల పరంగా బ్యాలెన్స్‌డ్‌గా ఉంటున్నట్టు పరిశోధనలో తేలింది.

హైస్కూల్ దశలో చక్కటి స్నేహితులను పొందిన వారు, వివిధ అంశాల్లో మెరుగ్గా ఉంటున్నారు. తోటివారితో గడపడం వల్ల టీనేజర్లలో ఆందోళన ప్రభావం తక్కువగా ఉంటోంది. స్నేహితుల తో చక్కటి అనుబంధం ఉన్న టీనేజర్లు రోజువారీ జీవితంలో ఎదురవుతున్న సమస్యలను చక్కగా ఎదుర్కొంటున్నారని ఈ పరిశోధనలో తేలింది. ❄

సినీపరిశ్రమలో అత్యున్నత స్థానం ఆమెది.నటనలో ఆమెకు నాడునేడు పోటీయే లేరు.ఆమె జీవితం సినీకళాకారులకు ఒక గ్రంథం. ఆమె ఉంటే చాలు సినిమా హాలు నిండిపోయేది. ఆమే..మహానటిగా ప్రేక్షకుల చేత నీరాజనాలందుకున్న సావిత్రి. ముఖకవళికలతోనే మంత్రముగ్ధులను చేసే అభినేత్రి.



వెండితెర సామ్రాజ్ఞి



ఎన్నో వైవిధ్యమైన పాత్రలను తనకే సాధ్యమైన రీతిలో పోషించి తెలుగు, తమిళ సినీరంగంలో తిరుగులేని అభినేత్రిగా విరాజిల్లారు. తమిళంలో మహానటి (నడిగెయర్ తిలగం) బిరుదు పొందారు.

నటిగానే కాకుండా నిర్మాత, దర్శకత్వ బాధ్యతలను తీసుకున్నారు. 1968లో 'చిన్నారి పాపలు' సినిమాకు దర్శకత్వం వహించారు. ఈ సినిమాకు దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా దాదాపు పూర్తిగా మహిళలచే నిర్మింపబడిన చిత్రం. ఆ తర్వాత చిరంజీవి, మాతృ దేవత, వింత సంసారం తదితర సినిమాలకు దర్శకత్వం వహించారు. అందరినీ అభిమానించే సావిత్రికి మల్లెపూలులన్నా.. వర్షం అన్న చాలా ఇష్టం. నవ్వుతూ, నవిస్తూ ఉండే ఆమె క్రికెట్, చదరంగం ఆటలను బాగా ఇష్టపడేవారు. ఆమెది ఎడమ చేతివాటం. దానధర్మాల విషయంలో ఆమెది ఎముకలేని చెయ్యి. 1956లో తమిళ నటుడు జెమినీ గణేశ్‌తో పెండ్లి ఆమె జీవితాన్ని అధోగతి పాలు చేసింది. అగ్రస్థానంలో ఉన్న ఆమె ఆస్తిపాస్తులు కోల్పోయి ఆర్థిక ఇబ్బందులకు, అనారోగ్యానికి గురై మరణించారు. ఆమె జీవితకథతో త్వరలో సినిమా రానుంది. ❄

ఆరెంజ్‌తో ఆరోగ్యం

చూడగానే తినేయాలని... జ్యూస్ తాగేయాలని అనిపించే పండు కమలాపండు. ఇవి చలికాలంలో ఎక్కువగా దొరుకుతాయి. ఆరోగ్యాన్ని, అందాన్ని పెంచే సుగుణాలను తనలో నింపుకున్న ఈ పండు శరీరానికి బలం, ఉత్తేజం ఇస్తుంది.

నారింజలో సోడియం, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, కాపర్ వంటి సూక్ష్మపోషకాలున్నాయి. జ్వరం బారిన పడి జీర్ణశక్తి తగ్గినప్పుడు నారింజ తింటే అజీర్తి సమస్యల నుండి బయటపడవచ్చు. ఇందులోని బెటా కెరోటిన్ యాంటీ ఆక్సిడెంట్ శరీరంలోని కణజాలాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. నారింజలో అధికంగా లభించే కాల్షియం.. ఎముకలు, దంతాల దృఢత్వానికి ఎంతగానో సహకరిస్తుంది. రక్తాన్ని శుద్ధి చేయటంలోనూ, రక్త ప్రసరణ సక్రమంగా జరగడంలోనూ సహాయపడుతుంది. దీనివల్ల గుండె పనితీరు మెరుగుపడుతుంది.

విటమిన్ సి శాతం ఎక్కువగా ఉన్న నారింజను రోజు ఒకటి తీసుకుంటే.. చర్మం మంచి నిగారింపును సంతరించుకుంటుంది. జలుబు, దగ్గు లాంటి ఆరోగ్య సమస్యలు కూడా దరి చేరవు. రోజూ పరగడుపున ఒక గ్లాస్ నారింజ జ్యూస్ తాగితే, మార్నింగ్ సిక్‌నెస్‌నుండి సులభంగా బయటపడవచ్చు. గర్భతులు రోజూ ఒక గ్లాస్ నారింజ జ్యూస్ తాగినట్లయితే.. ఫోలిక్‌యాసిడ్ సంప్లిమెంట్ తీసుకోవాల్సిన అవసరం ఉండదు.

ముఖంపై ఏర్పడే మొటిమలను తగ్గించి చర్మాన్ని కాంతివంతంగా తయారు చేయడంలో కమలా రసం బాగా ఉపయోగపడుతుంది. తరచూ జలుబు తో బాధపడేవారిలో ఇది రోగనిరోధక శక్తి పెంచుతుంది.

100 గ్రాముల నారింజలో ఉండే పోషకాలు...

శక్తి: 48 క్యాలరీల శక్తి, 12 గ్రాముల పిండి పదార్థాలు, 0.9 గ్రాముల ప్రొటీన్లు, 53,2 మిల్లీగ్రాముల విటమిన్ సి, 2.4 గ్రాముల ఫైబర్, 40మిల్లీ గ్రాముల కాల్షియం, 0.12మిల్లీ గ్రాముల ఐరన్, 4.5 మిల్లీగ్రాముల సోడియం, 181 మిల్లీగ్రాముల పొటాషియం, 10మిల్లీగ్రాముల మెగ్నీషియం ఉంటాయి.

నారింజ పండులోనే కాదు తొక్కతోనూ ఎన్నో ప్రయోజనాలున్నాయి.

నారింజ తొక్కను ఎండబెట్టి, పొడి చేసి స్నానానికి ముందు ఒంటికి రాసుకుని రబ్ చేస్తే చర్మంపై ఉండే మ తకణాలన్నీ సులభంగా తొలగిపోతాయి. చర్మం మృదువుగా అవటమే కాకుండా, కొత్త మెరుపును సంతరించుకుంటుంది. ❄



కూర్చున్న చోటే తింటున్నారా?

చాలామంది ఉద్యోగినులు ఇంట్లో చకచకా పనులు చేసి ఆఫీస్‌లకు వెళ్తారు. ఆరేడు గంటలు కదలకుండానే కూర్చుంటారు. మధ్యాహ్నం భోజనం కూడా కూర్చున్నచోటే తినేస్తూ, పనిచేసేస్తుంటారు. దానివల్ల శారీరక, మానసిక విశ్రాంతి ఉండదు. ఒత్తిడితో పాటూ అలసటా తప్పదు. ఆ ప్రభావం పనిపైనా పడుతుంది. మరేలా అంటారా?

- రోజు ప్రారంభించే ముందే ఓ ప్రణాళిక తయారు చేసుకోవడం మంచిది. అందులో మీ భోజనానికీ కొంత సమయం కేటాయించుకోవడం మరవకండి.
- మీ కుర్చీలోనే కూర్చోని తినకుండా.. క్యాంటీన్‌కి వెళ్లి సహోద్యోగులతో కలిసి సరదాగా భోజనం చేయడం అలవాటు చేసుకోఈడి. దానివల్ల సహోద్యోగుల మధ్య సత్సంబంధాలు పెరగడంతో పాటు పని ప్రభావం నుంచి బయట పడగలుగుతారు.
- ఎంత పని ఉన్నా సరే.. ప్రతి గంటకోసారి లేచి కనీసం రెండు మూడు నిమిషాలు నడవడం మంచిది. దానివల్ల శరీరానికి కాస్త వ్యాయామం అందినట్టు అవుతుంది.
- కూర్చీలో కూర్చున్నా సరే.. పాదాల్ని గుండ్రంగా సవ్య, అపసవ్య దిశలో తిప్పాలి. దానివల్ల కాళ్ల కండరాలు పట్టేసే సమస్య ఎదురుకాదు. అదేవిధంగా చేతుల్ని పైకెత్తడం, మెడను కుడి, ఎడమలవైపునకు తిప్పడం మంచిది.
- కూర్చున్నా, నిల్చున్నా వెన్ను నిటారుగా ఉండేలా చూసుకోవాలి. ❄

ఇట్లు చేద్దాం

చపాతీ పిండి మిగిలిపోతే.. దానికి నూనేనూ పట్టించాలి. తర్వాత మూత బిగ్గరగా ఉన్న ఒక డబ్బాలో పెట్టి ఫ్రిజ్‌లో పెట్టేయండి. పిండి గట్టిపడకుండా మృదువుగా ఉంటుంది.

ఆంధ్రప్రదేశ్

కదంతొక్కిన కరెంటోళ్లు



విజయవాడలో..

అమరావతి: విద్యుత్ శాఖలో కాంట్రాక్ట కార్మికులు కదం తొక్కారు. ట్రాన్స్‌కో, డిస్కమ్‌లలో పనిచేస్తున్న 24 వేలమంది కార్మికులు తమను సంస్థలో విలీనం చేయాలని నినదించారు. ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న తమ పట్ల చిన్న చూపు చూడటం సరికాదని పేర్కొంటూ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుండి కార్మికులు పెద్దఎత్తున విజయవాడకు చేరుకున్నారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న పది కార్మిక సంఘాల ఆధ్వర్యాన జరిగిన కరెంటోళ్ల సమరభేరిలో భాగంగా రైల్వేస్టేషన్, బస్టాండుకు చేరుకున్న వేలమంది కార్మికులు వేర్వేరు ప్రదర్శనలుగా తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్దకు వచ్చారు. అక్కడ నుండి ఏకమై జింఖానా గ్రౌండు వరకూ భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సభజరిగింది.

ప్రజల్లోకి పవన్

హైదరాబాద్ : తెలుగురాష్ట్రాల్లో మూడు విడతలుగా ప్రజాసమస్యలే ఎజెండాగా పర్యటించనున్నట్లు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు.విజయనగరంలోనిడీసీఐ ఉద్యోగి వెంకటేష్, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి మురళిల ఆత్మహత్యలు ఎంతో బాధించా యన్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో ఎంపిక చేసిన ఉత్తమ జర్నలిస్టులకు అవార్డుల ప్రదానం



అల్లం నారాయణ, నవీన్‌మిట్టల్ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న రమేశ్‌బాబు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

ఉమ్మడి రాష్ట్రంలో వివిధ విభాగాల కింద ఎంపిక చేసిన ఉత్తమ జర్నలిస్టులకు సమాచార పౌర సంబంధాల శాఖ మంగళవారం అవార్డులు అందచేసింది. మీడియా అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ అవార్డులకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు, చెక్కులు అందచేశారు. 2008, 2009, 2010 సంవత్సరాలకు అవార్డులకు ఎంపికైన జర్నలిస్టుల్లో రాష్ట్ర విభజన చట్టం నిష్పత్తితో పాటూ స్థానికత ఆధారంగా రెండు రాష్ట్రాలకు ఇటీవల కేటాయించారు. నవంబర్ నెలలో ఏపీలో అవార్డుల ప్రదానం పూర్తయింది. తెలంగాణలో మూడు సంవత్సరాలకు వివిధ విభాగాలకు 15 మంది జర్నలిస్టులు ఎంపికయ్యారు. 2010 సంవత్సరానికి బి, నాగేశ్వరరావు ఉత్తమ జర్నలిస్టు అవార్డుకు ఎంపికైన ప్రస్తుత నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి, అప్పటి వార్త ప్రత్యేక ప్రతినిధి కొండూరి రమేశ్‌బాబుకు రూ. 2 లక్షల నగదు బహుమతి, ధ్రువీకరణ పత్రం అందచేశారు. 2010 సంవత్సరానికి ఉత్తమ మహిళా జర్నలిస్టుగా రత్న చోత్రాణి (సియాసత్), చిన్న పత్రికల విభాగంలో ప్రజాపోరాటం ఎడిటర్ జగన్మోహన్‌రావు, ఉత్తమ ఉర్దూ జర్నలిస్టుగా ఎంఏ రహీమ్ (రాష్ట్రీయ సహారా), ఉత్తమ ఎలక్ట్రానిక్ జర్నలిస్టుగా దొంతు రమేశ్ (టీవీ 9), ఉత్తమ వీడియో గ్రాఫర్‌గా సీహెచ్ రంగా (టీవీ 9) అవార్డులు అందుకున్నారు. 2009 సంవత్సరానికి బి. నాగేశ్వరరావు ఉత్తమ జర్నలిస్టుగా సీఆర్ గౌరీశంకర్ (డెక్కన్ క్రానికల్), ఉత్తమ గ్రామీణ జర్నలిస్టుగా బి. శ్రీనివాస్ (సాక్షి), ఉత్తమ మహిళా జర్నలిస్టుగా ఎ. బాను (రాష్ట్రీయ సహారా), ఉత్తమ ఉర్దూ జర్నలిస్టుగా రసియా నయీం హష్మి (సియాసత్ ఆన్‌లైన్ ఎడిటర్) ఉత్తమ ఎలక్ట్రానిక్ జర్నలిస్టుగా ఎన్ కవిత అవార్డులను అందుకున్నారు. 2008 సంవత్సరానికి ఉత్తమ గ్రామీణ జర్నలిస్టుగా వనం వెంకటేశ్వర్లు (సూర్య), పి. నరేందర్ (డెక్కన్ క్రానికల్), ఉత్తమ ఉర్దూ జర్నలిస్టుగా బాసిత్ మోహియుద్దీన్ ఆలీ (ఇత్తేమాద్), ఉత్తమ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుగా రెహానా బేగం (ఎన్టీవీ) అవార్డులను అందుకున్నారు. జర్నలిస్టు యూనియన్ నాయకులు బసవపున్నయ్య, పల్లె రవి, విరాహత్ అలీ, సమాచార శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీతారామ ప్రాజెక్టుకు1,531 ఎకరాల అటవీ భూమి

- కేంద్ర అటవీ పర్యావరణ శాఖకు ప్రతిపాదనలు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గోదావరి నదిపై నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు కోసం జిల్లాలోని 1,531 ఎకరాల అటవీ భూమిని తీసుకోవటానికి నీటిపారుదల శాఖ ప్రతిపాదనలు పంపింది. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లోని దాదాపు 6 లక్షల ఎకరాలకు సాగునీరందించే ఈ ప్రాజెక్టు పనులు అటవీ భూముల్లో చేపట్టాల్సి ఉన్నది. దీనికోసం తొలిదశ అటవీ అనుమతులు అవసరం. కేంద్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు అధికారులు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే ఖర్చు, దాని వల్ల సమకూరే ప్రయోజనాల నివేదిక (కాస్ట్ బెనిఫిట్ రేషియో) ఆధారంగా అంచనాలు తయారు చేసి ప్రతిపాదనలు పంపించిన తొలి ప్రాజెక్టుగా సీతారామ ఎత్తిపోతల పథకాన్ని ఇంజినీర్లు అభివర్ణించారు. ప్రాజెక్టు పనుల కోసం సేకరిస్తున్న భూమికి ప్రత్యామ్నాయంగా 1,640 హెక్టార్ల భూమిని గుర్తించి ఆ భూమిని అటవీ శాఖకు బదలాయించేందుకు జిల్లా కలెక్టర్ అంగీకార పత్రం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ అటవీ శాఖాధికారులు భూమిని పరిశీలించారు. అటవీ భూమిలో 2.6 లక్షల మొక్కలు, క్షీణించిన అటవీ భూముల్లో 12.89 లక్షల మొక్కలు పెంచటానికి అటవీ శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. 94 కిలోమీటర్ల కాల్వల వెంట కూడా మొక్కలు పెంచేందుకు కూడా నీటిపారుదల అధికారులు ప్రణాళిక తయారు చేశారు. సీతారామ ప్రాజెక్టు కాల్వల ప్రాంతంలో వన్య ప్రాణుల సంచారానికి ఎటువంటి అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వానికి తెలిపారు. కాల్వల కింద నుంచి జంతువులు ప్రయా ణం చేసేలా 91 ప్రదేశాల్లో క్రాసింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తమ నివేదికలో పేర్కొన్నారు. 20 మీటర్ల వెడల్పుతో నాలుగు ప్రదేశాల్లో ఎకో బ్రిడ్జిలను నిర్మించటానికి ప్రతిపాదించారు. అటవీ ప్రాంతంలో ఉన్న దాదాపు పదివేల వృక్షాలను మరో చోట నాటడానికి (ట్రాన్స్‌లొకేట్) ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సాగునీటి శాఖ నుంచి ప్రతిపాదనలు వచ్చిన 20 రోజుల్లోనే నివేదికలు తయారు చేసి అటవీ అధికారులు కేంద్రానికి నివేదిక పంపారు. ఈ నివేదిక ఆధారంగా ఈ ప్రాజెక్టుకు తొలిదశ అటవీ అనుమతులు ఇవ్వాల్సిందిగా రాష్ట్ర అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి రజిత్ కుమార్ సోమవారం కేంద్రానికి లేఖ రాశారు.

నేడు సీఎం కరీంనగర్ పర్యటన

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ముఖ్యమంత్రి కేసీఆర్ బుధవారం సాయంత్రం కరీంనగర్ పర్యటనకు బయల్దేరి వెళ్లనున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సీఎం పర్యటన మూడురోజుల పాటు కొనసాగనున్నట్లు సమాచారం. పర్యటన సందర్భంగా జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను సీఎం పరిశీలించనున్నారు. కాంట్రాక్టర్లు, అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు.

వికలాంగుల సంరక్షణకు చర్యలు : తుమ్మల

మానసిక వికలాంగుల సంరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఇందుకోసం గ్రామ కమిటీలను ఏర్పాటు చేసినట్లు సష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో ఓ పత్రిక ఆవిష్కరణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా జిల్లాల్లోని మానసిక వికలాంగులకు వసతి సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. వికలాంగుల కోసం ఐటీ పార్క్ రానున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

ప్రపంచం తన బాధ్యత మరిచిందా ?

గత 33 నెలలుగా సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ బలగాల దాడులతో యెమెన్ ప్రజల బతుకు చిన్నాభిన్నమైంది. ఒకప్పుడు దేశంలో రాజకీయ అస్థిరత మాత్రమే ఉండేది. ఎప్పుడైతే సౌదీ అరేబియా సైనిక జోక్యం మొదలైందో...అప్పట్నుంచీ మొత్తం దేశం యావత్తు సంక్షోభంలో కూరుకుపోయింది. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ ఆయుధ బలం, ఇంటెలిజెన్స్ సహకారంతో యెమెన్‌లో సౌదీ సంకీర్ణ బలగాలు విచక్షణారహితంగా దాడులకు తెగబడుతున్నాయి. మూడు సంవత్సరాలు గడుస్తున్నా సమస్య పరిష్కారం కాలేదు. సరికదా, ఆకలితో అలమటిస్తూ యెమెన్ ప్రజలు నేల రాలిపోతున్నారని స్వయంగా ఐక్యరాజ్యసమితే ఆందోళన వ్యక్తం చేస్తోంది. దీనికి అంతమెప్పుడో తెలియదుగానీ, ఆరంభం ఎలా జరిగిందో తెలియజేసే కథనమిది..



యెమెన్ అంతర్యుద్ధాన్ని పట్టించుకోని అంతర్జాతీయ సమాజం

- సౌదీ వైమానిక దాడులతో ఛిద్రమైన యెమెన్ ప్రజా జీవితం
- ప్రజావైద్యం, పాలన దెబ్బతినటతో ప్రబలిన కలరా, ఆహార కొరత
- ఆందోళనకరంగా రెండు కోట్లమంది పరిస్థితి

అంతర్యుద్ధంతో ఓ దేశం ఎంతగా దెబ్బతింటుందో చెప్పడానికి ఉదాహరణ యెమెన్. ఆ దేశాన్ని 33 సంవత్సరాలపాటు పాలించిన 'అలీ అబ్దుల్లా సలేహ్'(75) రెండు రోజుల క్రితమే 'హుతీ' తిరుగుబాటు దళాల చేతిలో మరణించాడన్న వార్తలు వెలువడ్డాయి. ఈ దేశంలో అనేక గిరిజన తెగలు, వేరు వేరు జాతులు ఉన్నాయి. ఇలాంటి దేశంలో పాలన అంటే..అది పాముల తలలపై నృత్యాలు చేయడం లాంటిదని బతికున్న రోజుల్లో సలేహ్ చెప్పేవాడు. సలేహ్ వివిధ రాజకీయ గిమ్మిక్కులతో 33 ఏండ్లు దేశాన్ని పాలించాడు. 'అరబ్ విప్లవం' తీసుకొచ్చిన నిరసనల హోరుతో 2012లో దేశాధ్యక్ష పదవికి సలేహ్ రాజీనామా చేయాల్సి వచ్చింది. ఇక్కడ్నుంచే అసలు కథ మొదలైంది.

అంతర్యుద్ధం ఎలా మొదలైంది ?

గల్ఫ్ సహకార కూటమి (జీసీసీ) మధ్యవర్తిత్వంతో కుదిరిన ఒప్పందం మేరకు యెమన్ అధ్యక్ష పదవికి సలేహ్ 2012లో రాజీనామా చేశారు. సౌదీ అరేబియా మద్దతుతో 'అబెద్ రబ్బూ మన్సూర్ హడీ' అధికారాన్ని చేపట్టాడు. కానీ దేశంలో రాజకీయ అస్థిరత అలాగే ఉండిపోయింది. దీనికితోడు దేశంలో పెద్ద ఎత్తున ఆకలికేకలు, నిరుద్యోగం పెచ్చుమీరాయి. దక్షిణ యెమన్ ప్రాంతంలో కొన్ని గ్రూపులు వేర్పాటు ఉద్యమాన్ని లేవనెత్తారు. హుతీ తిరుగుబాటుదారులు, వేర్పాటు ఉద్యమ గ్రూపులు, సలేహ్ నాయకత్వంలోని మద్దతుదారులు వీరంతా కలిసిపోయి, మన్సూర్ హడీకి వ్యతిరేకంగా పోరాడటం మొదలుపెట్టాయి. 2015లో



తిరుగుబాటుదారుల కూటమి రాజధాని సనాతో సహా అనేక నగరాల్ని స్వాధీనం చేసుకోగా, అధ్యక్షుడు హడీ దేశం విడిచి సౌదీకి పారిపోయాడు. తమ అండదండలతో గద్దెనెక్కిన నేతను (హడీ) వెళ్లగొడతారా ? హుతీ తిరుగుబాటు, సలేహ్ గ్రూప్‌కు ఇరాన్ మద్దతు ఇస్తోందని అంటూ సౌదీ అరేబియా ఆరోపించింది. సౌదీ నేతృత్వంలో 10 అరబ్ దేశాలన్నీ ఒక్కటై యెమన్‌లో యుద్ధానికి దిగాయి. హుతీ, ఇతర తిరుగుబాటు గ్రూపులపై విచక్షారహితంగా వైమానిక దాడులకు తెగబడింది. సౌదీ సంకీర్ణ బలగాలకు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ ఆయుధాల్ని అందజేసింది. అలాగే అమెరికా ఇంటెలిజెన్స్ సీఐఏ సహకారమూ అందుతోంది.

అంతర్యుద్ధంతో అంతా వినాశనమే...

గత 33 నెలలుగా యెమెన్‌లో (2015 ప్రారంభం నుంచి 2017 వరకు) సౌదీ సంకీర్ణ బలగాలు హుతీ తిరుగుబాటుదారుల్ని, ఇతర గ్రూపుల్ని లక్ష్యంగా చేసుకొని దాడులు జరుపుతున్నాయి. దేశంలో హింస పెచ్చుమీరటం, అస్థిరత అల్‌ఖైదా, ఇస్లామిక్ స్టేట్ (ఐఎస్) తీవ్రవాద గ్రూపులు చెలరేగడానికి అవకాశం కల్పించింది. గిరిజన ప్రాంతాల్ని, చిన్న పట్టణాల్ని తీవ్రవాద గ్రూపులు తమ ఆధీనంలోకి తెచ్చుకున్నాయి. దీంతో అంతర్యుద్ధం మరింత సంక్లిష్టంగా మారింది.

సౌదీ, ఒమన్ దేశ సరిహద్దుల్లో 2.7 కోట్ల జనాభా ఉన్న చిన్న దేశం యెమెన్. పేద దేశం కూడా. యుద్ధం పేరుతో యెమెన్‌కు ఉన్న సరుకు రవాణా మార్గాలన్నింటినీ సౌదీ మూసేయించింది.దీంతో దేశంలో తీవ్రమైన ఆహార కొరత ఏర్పడింది. కోటి 41 లక్షల మందికి ఆహార భద్రత కరువైంది. ప్రభుత్వ పాలనా వ్యవస్థ దెబ్బతినటం వల్ల తాగునీరు, పారిశుద్ధ్యం, ప్రజావైద్యం కుప్పకూలిపోయాయి. 2 కోట్లమందికి తాగునీరు దొరకటం లేదు. వివిధ నగరాల్లో కలరా ప్రబలి 2196 మంది చనిపోయారు. 9 లక్షల మందిలో కలరా బారిన పడ్డారని తేలింది.

పాశ్చాత్య దేశాలకు ప్రయోజనమేంటి ?

యెమెన్‌లో షియా ఆధిపత్యం గల ప్రభుత్వం ఏర్పడితే, మధ్యప్రాచ్యంలో ఇరాన్ ప్రాబల్యం పెరిగిపోతుందని అమెరికా, దాని మిత్రదేశాలు, సౌదీ భయపడుతున్నాయి. కాబట్టి ఆయుధ, అర్థ బలంతో యెమెన్‌లో సున్నీ వర్గాన్ని పాలక ప్రభుత్వంగా ఏర్పాటుచేయాలన్నదే సౌదీ లక్ష్యం. ఇరాన్ ప్రాబల్యాన్ని దెబ్బతీయటం కోసం అమెరికా దాని మిత్రదేశాలు సౌదీకి మద్దతు ఇస్తున్నాయి. భౌగోళికంగా యెమెన్‌కు ఇటు ఎర్రసముద్రం, దక్షిణంలో గల్ఫ్ ఆఫ్ ఎడెన్...రెండు సముద్ర జలాలపై నుండే యూరప్‌కు పెద్ద ఎత్తున చమురు నౌకలు వెళతాయి. పాశ్చాత్య దేశాలకు చమురు వ్యాపార ప్రయోజనాలు ఈ ప్రాంతంతో ముడిపడి ఉన్నాయి. అందుకే అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌లు సౌదీ సంకీర్ణ బలగాలకు అన్ని రకాల అండదండలు అందిస్తున్నాయి.

హుతీ తిరుగుబాటుదారులు, సలేహ్ గ్రూపులకు వ్యతిరేకంగా యెమెన్‌లో సున్నీ తెగలతో సౌదీ కొన్ని గ్రూపుల్ని తయారుచేసింది. ఈ గ్రూపులకు ఆయుధాల్ని, ఆర్థిక బలాన్ని అందజేస్తున్నది. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ ఇంటెలిజెన్స్ ఇస్తున్న సమాచారంతో హుతీ గ్రూపు స్థావరాలపై సౌదీ వైమానిక దాడులకు దిగుతున్నది. 33 నెలలు అవుతున్నా యెమెన్ రాజధాని సనా ఇంకా హుతీ గ్రూప్ ఆధీనంలోనే ఉంది. ఇంత తీవ్రమైన యుద్ధంతో సౌదీ అరేబియా సాధిస్తున్నది ఏమీ లేదు. ఒకదేశం యావత్తూ ఇలా యుద్ధ మంటల్లో చిక్కుకుంటే, అంతర్జాతీయ సమాజం పట్టించుకోవటం లేదు. ఇక్కడి అన్ని పక్షాలపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత అంతర్జాతీయ సమాజంపై ఉంది. సౌదీతో కాల్పుల విరమణ ప్రకటించి, చర్చల జరిగేట్టు అంతర్జాతీయ సమాజం కృషి చేయాలి.

'నాలుగవ దశ 'మిషన్' లో 5,703 చెరువులు

- జనవరి మొదటి వారంలో పనులు ప్రారంభం : మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

మిషన్ కాకతీయ నాలుగవ దశలో రాష్ట్రంలో 5,703 చెరువులు పునరుద్ధరించనున్నట్లు నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. చెరువుల పూడిక పనుల్లో ప్రజల భాగస్వామ్యం పెంచాలని ఆయన అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయం నుంచి మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ కారణాల వల్ల ఒకసారి తిరస్కరించిన పనుల ప్రతిపాదనలను మళ్లీ పంపించే అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నాలుగవ దశలో చేపట్టిన చెరువుల పునరుద్ధరణ పనులకు ఈ నెలాఖరులోగా పాలనాపరమైన అనుమతులు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఇప్పటి వరకూ 2,308 పనుల ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందాయని చెప్పారు. నాలుగవ దశ మిషన్ పనులను ప్రారంభించేందుకు ప్రజాప్రతినిధులకు ముందుగానే సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఇకపై ప్రతి పది రోజులకొకసారి మిషన్ పనులపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తానని తెలిపారు. చెరువుల పునరుద్ధరణలో భాగంగా పాత ఆయకట్టు స్థిరీకరణతో పాటూ కొత్త ఆయకట్టుకు కూడా ప్రాధాన్యతనివ్వాలని మంత్రి సూచించారు. ఎస్ఈ, ఈఈ స్థాయి అధికారులు నిరంతరం క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లి పనులు పరిశీలించాలన్నారు. చెరువుల జాబితాను ముందుగానే వ్యవసాయాధికారులకు



అందచేస్తున్నందువల్ల పూడిక మట్టిని రైతులు వాడుకునే ముందు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించాలని ఆదేశించారు. తెలంగాణలో గతంలో కేవలం 9 భూసార పరీక్షా కేంద్రాలు మాత్రమే ఉండేవని, ప్రస్తుతం ప్రతి మూడు గ్రామసంచాయితీలకు ఒక కేంద్రం ఉన్నదని తెలిపారు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తం 2,500 ప్రయోగశాలలు ఉన్నట్లు చెప్పారు. పూడిక మట్టిలో ఉండే పోషకాల గురించి రైతులకు అవగాహన కల్పించాలని, ప్రతి గ్రామపంచాయితీ వద్ద పోస్టర్లు అంటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న మిషన్ కాకతీయ అమలు కోసం అధికారులు మరింత సమర్థవంతంగా పనిచేయాలన్నారు.

నాన్ కెడ్డుల్ గ్రామాల లిస్టును కేంద్రానికి పంపాలి : సున్నం రాజయ్య



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఏజెన్సీ, నాన్ ఏజెన్సీ ప్రాంతాల పరిధిలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ (ఎం) శాసనసభాపక్ష నేత సున్నం రాజయ్య ప్రభుత్వాన్ని కోరారు. నాన్ షెడ్యూల్ ఏరియాలోని గిరిజన గ్రామాల లిస్టును వెంటనే కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గిరిజన సలహా మండలి (టీఏసీ) చైర్మెన్‌కు మంగళవారం లేఖ రాశారు. రాష్ట్రంలోని పాత ఐటీడీఏలకు రెగ్యులర్ ప్రాజెక్టు అధికారులు లేరని, కొత్త వాటికి అధికారులను నియమించలేదని తెలిపారు. ఆయా ప్రాజెక్టులకు సివిల్ సర్వీస్ అధికారులను వెంటనే పీవోలుగా నియమించాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన ప్రాంతాల్లో అన్ని ప్రభుత్వ శాఖల్లోని వివిధ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఎలాంటి జాప్యం లేకుండా వాటన్నింటినీ భర్తీ చేయాలని కోరారు. నియామకాల్లో స్థానిక గిరిజన యువతకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. యూపీఏ సర్కారులో కేసీఆర్ భాగస్వామిగా ఉన్న సమయం (2006)లోనే.. అటవీ హక్కుల గుర్తింపు చట్టం వచ్చిందని తెలిపారు. ఆ చట్టం ప్రకారం తెలంగాణాలో గిరిజనుల సాగులో ఉన్న భూములన్నింటికీ హక్కు పత్రాలు జారీ చేయాలని కోరారు. 2016, 2017కు సంబంధించిన తునికాకు బోనస్‌ను వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు. ఎకరాకు రూ.4 వేల చొప్పున ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సహాయాన్ని హక్కు పత్రాలున్న భూములకు, పొజిషన్‌లో ఉన్న వాస్తవ సాగుదార్లందరికీ అందజేయాలని కోరారు. ఎస్టీ జాబితాలో కొత్తగా ఎవరినీ చేర్చకుండా ఇప్పుడున్న వారికి 10 శాతం రిజర్వేషన్లను పెంచి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రయివేటు రంగంలోనూ రిజర్వేషన్లను అమలు చేయాలని కోరారు. ఏజెన్సీలో ప్రత్యేక డిఎస్సీని వేసి, విద్యాసంస్థల్లో ఉన్న ఖాళీలన్నింటినీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ప్రతిపాదనలన్నింటినీ టీఏసీలో ఆమోదించి, తీర్మానించాలని చైర్మెన్‌కు విజ్ఞప్తి చేశారు. తద్వారా వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని రాజయ్య కోరారు.

మేడ్చల్‌లో భారీ అగ్నిప్రమాదం

సుమారు రూ.3 కోట్ల ఆస్తినష్టం ..విద్యుద్ఘాతంతోనే ఘటన

నవతెలంగాణ - మేడ్చల్

మేడ్చల్ పారిశ్రామికవాడలోని పేపర్ కంపెనీలో మంగళవారం భారీ అగ్నిప్రమాదం ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో సుమారు రూ.3 కోట్ల ఆస్తినష్టం వాటిల్లింది. పోలీసుల వివరాల ప్రకారం...మేడ్చల్‌లోని పారిశ్రామికవాడలో ప్రాంప్ట్ పల్ప్, ఫైబర్స్ ప్రయివేట్ లిమిటెడ్ పేరుతో పేపర్ కంపెనీ నడుస్తోంది. రోజులాగే పని అయిపోయిన తర్వాత కంపెనీని మూసేసి సిబ్బంది ఇంటికెళ్లారు. కంపెనీలోనుంచి మంగళవారం తెల్లవారుజామున ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇది చూసిన స్థానికులు భయాందోళనకు గురై యాజమాన్యానికి, పోలీసులకు, ఫైర్ సిబ్బందికి సమాచారమందించారు. రంగంలోకి దిగిన ఫైర్ సిబ్బంది మంటలను అదుపుచేశారు. అప్పటికే తీవ్ర నష్టం జరిగింది. పేపర్ కంపెనీ కావడంతో తక్కువ సమయంలో మంటలు పూర్తిగా వ్యాపించాయని, ఈ ఘటనలో సుమారు రూ.3 కోట్ల ఆస్తినష్టం వాటిల్లిందని యాజమాన్యం తెలిపింది. విద్యుద్ఘాతంతోనే ప్రమాదం జరిగిందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

36 నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా సవరణ : సీఈవో అనూప్‌సింగ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

జీహెచ్ఎంసీ పరిధిలోని 24 అసెంబ్లీ నియోజకవర్గాలు సహా తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 36 నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా సవరణ చేపడుతున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి అనూప్‌సింగ్ వెల్లడించారు. ఇప్పటికే ముసాయిదా జాబితా ప్రకటించామని, జాబితాపై అభ్యంతరాలు, వినతుల నమోదుకు ఈ నెలాఖరు వరకు గడువున్నట్లు చెప్పారు. మంగళవారం ఆయన సచివాలయంలో విలేకరులతో మాట్లాడారు. జనవరి 1తో 18 ఏండ్లు నిండేవారు ఓటు హక్కుకు దరఖాస్తు చేయవచ్చన్నారు. ఓటర్ కార్డుల జారీకి సంబంధించి సాంకేతిక సమస్యలున్నాయని.. మీ-సేవ అధికారులు ఇబ్బందులను పరిష్కరిస్తారని వెల్లడించారు.

జూన్‌నాటికి మెట్రో పనుల పూర్తవ్వాలి : కేటీఆర్

నవతెలంగాణ - సిటీబ్యూరో

జూన్ ఒకటో తేదీకి ఐటీ కారిడార్‌లో మెట్రో పనులు పూర్తిచేయాలని, అమీర్‌పేట నుంచి హైటెక్ సిటీ మార్గంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మంత్రి కేటీఆర్ మెట్రో అధికారులకు సూచించారు. హైదరాబాద్‌లోని బేగంపేట క్యాంపు కార్యాలయంలో హైదరాబాద్ మెట్రో రైలుపై అధికారులతో మంత్రి సమీక్షించి పలు ఆదేశాలిచ్చారు. పార్కింగ్ సౌకర్యాలపై, ప్రయాణికుల నుంచి వస్తున్న ఫీడ్ బ్యాక్‌పై, మెట్రో కారిడార్లలో చేపట్టిన ఫుట్‌పాత్ పనులపై మంత్రి ప్రధానంగా చర్చించారు. మెట్రోరైలుకు వస్తున్న భారీస్పందన నేపథ్యంలో రైళ్ల సంఖ్యను పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. కాగా చేనేత నిపుణుడు చింతకింది మల్లేశానికి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల ఆర్థికసాయం చేసింది. ఇందుకు సంబంధించిన పరిపాలనా ఉత్తర్వులను చేనేత, జౌళిశాఖ మంత్రి కేటీఆర్ మంగళవారం మల్లేశానికి అందజేశారు.

మురళి, భూమేష్‌లవి

ప్రభుత్వ హత్యలే : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కొలువులివ్వలేదనే కారణంతోనే ఓయూలో మురళి, నిర్మల్‌లో భూమేష్ ఆత్మహత్యలకు పాల్పడ్డారని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షుడు ఎం విష్ణువకుమార్, కార్యదర్శి ఎ విజయ్‌కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వారిద్దరివీ ప్రభుత్వ హత్యలేనని పేర్కొన్నారు. వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల భర్తీకి క్యాలెండర్ విడుదల చేయాలని కోరారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జీని ఖండించారు. నిరసనగా బుధవారం రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడుతున్నట్లు తెలిపారు.

ఓయూలో పోలీసుల కర్కశత్వం : కేవీపీఎస్

ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ)లో విద్యార్థులపై పోలీసులు కర్కశత్వంగా లాఠీచార్జీ చేశారని, అక్రమంగా అరెస్టు చేయడాన్ని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కె భాస్కర్, కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగం రాదనే ఆవేదనతో ఆత్మహత్యకు పాల్పడిన మురళి మృతిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రశ్నిస్తే అరెస్టు చేస్తున్నారని తెలిపారు. అద్దంకి దయాకర్‌ను విడుదల చేయాలని కోరారు.

ఇది సర్కారీ హత్యే: ఎస్ఎఫ్ఐ

ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి మురళిది ఆత్మహత్య కాదనీ, ఇది సర్కారీ హత్య అని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ తెలిపింది. ఈమేరకు మంగళవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎం నాగేశ్వర్‌రావు, కోట రమేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ఉద్యోగాల కోసం లక్షలాది మంది నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారనీ, కానీ ప్రభుత్వం నోటిఫికేషన్ల

ట్రంప్ ట్రావెల్ బ్యాన్‌కు ఓకే....

ఆరు దేశాల ప్రయాణాలపై ఆంక్షలను సమర్థించిన సుప్రీంకోర్టు



వాషింగ్టన్: ముస్లింల జనాభా అధికంగా ఉండే ఆరు దేశాల ప్రయాణికులపై ట్రంప్ సర్కార్ విధించిన ప్రయాణ ఆంక్షలను యూఎస్ సుప్రీంకోర్టు సమర్థించింది. చాద్, ఇరాన్, లిబియా, సోమాలియా, సిరియా, యెమెన్ దేశాల ప్రజలపై ట్రావెల్ బ్యాన్ అమలు చేయాలని ఆదేశించింది. ముస్లింల జనాభా అధికంగా ఉన్న ఏడు దేశాల ప్రజలను అమెరికాలో నిషేధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జనవరి27న కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. శరణార్థుల అక్రమ ప్రవేశాలను అరికట్టేందుకే తామీ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. మార్చి15న ట్రావెల్ బ్యాన్ నుంచి ఇరాక్‌ను తొలగించారు. సెప్టెంబర్24న ఉత్తరకొరియా, వెనిజులా దేశాలనూ జాబితాలో చేర్చారు. ఈ ఉత్తర్వులను అమెరికన్ల సహా ఇతర దేశాలకు చెందిన ప్రజలు వ్యతిరేకించి యూఎస్ కోర్టుల్లో సవాల్ చేసి స్టే ఉత్తర్వులు పొందారు. శాన్‌ఫ్రాన్సిస్కోలోని తొమ్మిదో యూఎస్ సర్క్యూట్ కోర్టు, వర్జీనియాలోని నాలుగో సర్క్యూట్ కోర్టు ఇచ్చిన స్టే ఉత్తర్వులపై అమెరికా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ వ్యాజ్యాలను తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన స్పెషల్ బెంచ్ విచారించింది. ఏడుగురు జడ్జీలు ట్రంప్ ట్రావెల్ బ్యాన్‌ను సమర్థించగా, ఇద్దరు న్యాయమూర్తులు తప్పుపట్టారు. ఈ కేసులను విచారించిన యూఎస్ సుప్రీంకోర్టు పై ఆదేశాలు జారీ చేసింది. ఆరు ముస్లిం దేశాలతో పాటు ఉత్తరకొరియా, వెనిజులా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై పూర్తి స్థాయిలో ప్రయాణ ఆంక్షలు అమలు చేయాలని ట్రంప్ సర్కార్‌ని సుప్రీంకోర్టు ఆదేశించింది.

ట్రావెల్ బ్యాన్‌పై దిగువ కోర్టుల్లో స్టే ఉత్తర్వులు :

ట్రంప్ విధించిన ట్రావెల్ బ్యాన్‌పై గతంలో కింది కోర్టు పాక్షికంగా సవరణలు చేసింది. ప్రధానంగా అమెరికాలో స్థిరపడ్డ పౌరులతో రక్తసంబంధమున్నవారిని ఇందుకు మిన హాయింపులు ఇచ్చింది.

అయితే ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ మాత్రం ట్రావెల్ బ్యాన్ అనేది దేశ భద్రకు సంబంధించిన విషయమంటూ కోర్టులో వాదించింది. ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ వాదనతో సుప్రీంకోర్టు పూర్తిగా ఏకీభవించింది. అందులో భాగంగా కిందికోర్టు ఇచ్చిన మినహాయింపులను సుప్రీం కోర్టు రద్దు చేసింది. ట్రావెల్‌బ్యాన్ పూర్తి స్థాయిలో అమలు చేయాలంటూనే..

న్యాయపరమైన అంశాలను పరిగణ లోకి తీసుకోవాలని ప్రభుత్వానికి సు ప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

తీర్పుపై మిశ్రమ స్పందన..

సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు యూఎస్ అటార్నీ జనరల్ జెఫ్ సెషన్స్ తెలిపారు. ఈకేసులో సుప్రీంకోర్టులో తాము కచ్చితంగా గెలు పొందుతామని ముందే ఊహించామని అన్నారు. ప్రజల ప్రయోజనాలు, భద్రతా ప్రమాణాల దృష్ట్యా ట్రంప్ ట్రావెల్ బ్యాన్ ఆదేశాలను జారీ చేసినట్లు వైట్‌హౌస్ అధికార ప్రతినిధి హోగన్ గిడ్లీ పేర్కొన్నారు. కాగా, యూఎస్ సుప్రీంకోర్టు తీర్పుపై అమెరికన్ సివిల్ లిబర్టీస్ యూనియన్ సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ముస్లిం దేశాలకు చెందిన ప్రజలను అమెరికాలో నిషేధించడం అన్యాయమని పేర్కొన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత యాంటీ ముస్లిం భావాలు పెరిగిపోయాయని విమర్శించారు. ఒక వర్గానికి చెందిన ప్రజలను లక్ష్యంగా చేసుకుని ప్రయాణ ఆంక్షలు విధించడం అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాలను ఉల్లంఘించడమేనని అన్నారు.

దేశాభివృద్ధి కోసం శాంతి వజ్రం సేల్

- రూ. 40 కోట్లకు అమ్మిన ఆఫ్రికా



లండన్: వివిధ అభి వృద్ధి పథకాల అమలు కోసం తమ దేశంలో లభించిన మొదటి వజ్రాన్ని ఆఫ్రికా దేశమైన సియెర్రా లియోన్ అమ్మేసింది. దీన్ని అమ్మడం ద్వారా 6.5 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 40 కోట్లు) రాబట్టింది. ప్రపంచం లోని అతిపెద్ద వజ్రాల్లో ఒకటైన పీస్ డైమండ్ (శాంతి వజ్రం)ని బ్రిటన్‌కి చెందిన ధనవంతుడు లారెన్స్ గ్రాఫ్ సొంతం చేసుకున్నారు.709 క్యారెట్ల ఈ వజ్రాన్ని ప్రముఖ ఇంటర్నేషనల్ డైమండ్ ట్రేడింగ్ నెట్‌వర్క్ రాపపోర్ట్ గ్రూప్ న్యూయార్క్‌లో వేలం వేసింది. అధికారికంగా ఓ వజ్రాన్ని వేలం వేయడం సియెర్రా లియోన్ చరిత్రలో ఇదే మొదటిసారి. ఇలా చేయడం ద్వారా అక్రమంగా జరిగే వజ్రాల ట్రేడింగ్‌ని అరికట్టవచ్చని సియెర్రా లియోన్ ప్రభుత్వం అభిప్రాయపడింది.

SOUTHERN ONLINE BIO TECHNOLOGIES LIMITED
Regd.Office: Flat No. A3, 3rd Floor, Office Block, Samrat Complex, Saifabad, Hyderabad – 500 004.
CIN: L72900TG1998PLC030463

NOTICE

Pursuant to Regulations 29(1)(a) and 47(1)(a) of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations 2015, Notice is hereby given that meeting of the Board of Directors of the Company is scheduled to be held on **Thursday, the 14th day of December, 2017**, inter alia to consider and approve the Un-audited Financial Results for the quarter ended 30th September, 2017.

This notice is also available on the website of the Company www.sol.net.in, and also on the website of stock exchange www.bseindia.com.

By order of the Board
for Southern Online Bio Technologies Limited
Sd/-
K Radha Krishna
Director & CFO

Place: Hyderabad
Date : 05.12.2017

Anjani Foods Limited
(Formerly known as Raasi Enterprises Limited)
CIN: L65910AP1983PLC004005
రిజిస్టర్డ ఆఫీస్: విష్ణుపూర్‌డుర్గాపూర్, గనగావ్రు రోడ్, భీమవరం, ఆంధ్రప్రదేశ్-534 202

పోస్టల్ బ్యాలెట్ & ఇ-ఓటింగ్ యొక్క ప్రకటన

(సెక్యూరిటీస్ & ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా(సెబీ) (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్& డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ("సెబీ ఎల్ఓడిఆర్ రెగ్యులేషన్స్") మరియు సెబీ సర్యులర్ నం.సిఐఆర్/సిఎఫ్‌డి/సిఎండి/16/2015 తేది.30 నవంబర్, 2015 ("సెబీ సర్యులర్స్") యొక్క రెగ్యులేషన్ 44తో తదుపరి చదువగల సమయానుసారం సవరించినట్లుగా కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014తో చదువబడు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 110 మరియు కంపెనీల చట్టం యొక్క ఇతర వర్తించు నియమాలను అనుసరించి (ప్రకటన)

ప్రత్యేక వ్యాపారం

ఐటం నం.1: ప్రత్యేక తీర్మానంగా దిగువ తీర్మానంను ఒకవేళ ఆలోచన సరిపోతే, మార్పు చేర్పులతో లేదా లేకుండానే పరిగణించుటకు.

స్థలము అనగా., ఫేయిర్ వ్యాల్యూ వద్ద మోదవలస గ్రామం, దెంకడ మండలం, విజయనగరం వద్దగల సర్వే నం.127 & 128 యొక్క భాగం అమ్మటకు కంపెనీ యొక్క మెమొరండం & ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్‌లో ప్రొవిజన్స్ చేపట్టుటకు, సభ్యుల ఆమోదం మరియు అనుమతి మరియు బోర్డు ఆఫ్ డైరెక్టర్ల మంజూరు ఇందుమూలంగా కోరబడుచున్నది మరియు సమయానుసారం (ఏదేని చట్టబద్ద ఆధునీకరణ లేదా సమయానుసారం రిఇన్‌స్టిమెంట్‌లోసహా) కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 180(1)(ఎ) మరియు ఏవేని ఇతర వర్తించు ప్రొవిజన్స్ అనుసరించి **రిసొల్వ్‌డ్ చేయబడినది.**

"రిసొల్వ్‌డ్ తదుపరిగా "శ్రీ రవించంద్రన్ రాజ్‌గోపాల్, పూర్తికాలపు డైరెక్టరు, శ్రీ వి. రాజశేఖర్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్, మిస్ అర్.కె.పూజా, కంపెనీ సెక్రటరీను ఈ తీర్మానానికి ప్రభావం ఇవ్వడానికి అట్టి చర్యలు, డీడ్స్, విషయాలు, అవసరమైనట్లు, కావలిసినట్లు, పరిగణించుటకు, " **కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 102(1) అనుసరించి ఎక్స్‌ప్లెనెటరీ స్టేట్‌మెంట్ ఐటం నం.1**

కంపెనీ యొక్క సభ్యులను తదుపరి కోరునది ఏమనగా, కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 180(1)(ఎ) ప్రత్యేక తీర్మానం రూపంలో సభ్యుల ఆమోదంతో మాత్రమే కంపెనీ ఏదేని అమ్మకం, లీజు లేదా ఇతర రూపాలలోని పూర్తి లేదా సబ్‌స్టాన్షియల్లి డిస్పోస్ అధికారాల చేపట్టుట కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లకు తప్పనిసరి. కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 180(1)(ఎ)నకు ఎక్స్‌ప్లెనేషన్(1) గత ఆర్థిక సంవత్సరం కాలవ్యవధిలో కంపెనీ యొక్క పూర్తి ఆదాయంలో ఇరువై శాతం ఉత్పత్తి ఏదైతే చేపట్టబడును లేదా గత ఆర్థిక సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్‌షీట్ ప్రకారం నికర విలువలో ఇరువై శాతం మించి కంపెనీ వెచ్చించినది ఏదేని ఈ సెక్షన్ అవసరార్థం "చేపట్టబడినది." ఎక్స్‌ప్లెనేషన్ (2) కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 180(1) (ఎ)కు తెలియజేయునది "సబ్‌స్టాన్షియల్లీ" అర్థం గత ఆర్థిక సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్‌షీట్ ప్రకారం చేపట్టబడు విలువలో ఇరువై శాతం లేదా మించిన ఈ సెక్షన్ నిమిత్తం మొత్తం చేపట్టబడినది.

ఆ విధంగా, కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 180(1)(ఎ) యొక్క నియమాలనుసరించి, కంపెనీ యొక్క సభ్యులు తదుపరి కోరునది ఏమనగా, ఫేయిర్ వ్యాల్యూతో మోదవలస గ్రామం, దెంకాడ మండలం, విజయనగరం వద్దగల సర్వే నం.127 & 128 వద్ద స్థలము అమ్మకంనకు ప్రత్యేక తీర్మానం రూపంలో బోర్డునకు వారి అనుమతి చూపిందని గమనించగలరు".

డైరెక్టర్లలో ఎవరు కూడాను, కంపెనీ యొక్క ప్రధాన మేనేజిరియల్ వ్యక్తులు లేదా వారి బంధువులు తీర్మానంలో అనుమతి లేదా ఆసక్తి రూపంలో ఏదేని కలిగిలేరు.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఆదేశాలతో
సం/-
ఆర్.కె.పూజా
కంపెనీ సెక్రటరీ

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 30.11.2017

NETTLINX LIMITED
5-9-22, ఫ్లాట్ నం.303, 3వ అంతస్తు, పై హెచ్‌పీ పెట్రోల్ పంప్, సెక్రటేరియట్ రోడ్, సైఫాబాద్, హైదరాబాద్-500 063, తెలంగాణ, ఇండియా.
Tel: +91-40-23232200, Fax: +91-40-23231610
E-mail: secretarial@nettlinx.com | URL : www.nettlinx.com |
CIN Number : L67120TG1994PLC016930

ప్రకటన

సెక్యూరిటీస్& ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్& డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47తో చదువగల రెగ్యులేషన్ 29 అనుసరించి, ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 30 సెప్టెంబర్, 2017 తో ముగిసిన రెండవ త్రైమాసికం మరియు అర్ధవార్షికానికి కంపెనీ యొక్క ఆడిటేచేయని ఆర్థిక ఫలితాలు పరిగణించుట, ఆమోదించుటకు 13 డిసెంబర్, 2017 బుధవారం రోజున సా.04.00గం.లకు కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును. ఈ సమాచారం www.nettlinx.com వద్ద కంపెనీ యొక్క వెబ్‌సైట్ పై మరియు స్టాక్ ఎక్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్ పై, www.bseindia.com వద్ద బిఎస్‌ఇ లిమిటెడ్, www.msei.in వద్ద ఎంఎస్ఇ లిమిటెడ్ వెబ్‌సైట్‌లం పై కూడా అందుబాటులో ఉంటాయి.

For NETTLINX LIMITED
సం/-
సాయిరామ్ గంటిపోల
కంపెనీ సెక్రటరీ & కంప్లైన్స్ ఆఫీసర్

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 05.12.2017

SPRING FIELDS INFRAVENTURES LIMITED
1-4-879/62, గాంధీనగర్, బ్యాంక్ కాలనీ, హైదరాబాద్- 500020, తెలంగాణ

ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47 (1)(ఎ) అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 30.09.2017తో ముగిసిన త్రైమాసికానికి ఆడిటేచేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుటకు కంపెనీ యొక్క రిజిస్టర్డ ఆఫీస వద్ద 13.12.2017 బుధవారం రోజున మ.2.30గం.లకు మెనర్స్ ట్రైడెంట్ హీట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును.

సదరు నోటీసు www.springfieldsinfra.com వద్ద కంపెనీ యొక్క వెబ్‌సైట్ పై మరియు www.bseindia.com వద్ద బిఎస్‌ఇ వెబ్‌సైట్ పై కూడా అక్సెస్ చేయబడును.

సం/-
డి. తిరుప్
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 01999844

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 06.12.2017

ABHISHEK INFRAVENTURES LIMITED
అర్జానికి ఆఫీస్: ఇ.నం.3-6-672/ఎ, ఫ్లాట్ నం.10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029
Email: abhiinfraventures@gmail.com, Website: www.abhishekinfra.co.in, (CIN) L45204DL1984PLC018802

ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47తో చదువగల రెగ్యులేషన్ 29 అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 30.09.2017తో ముగిసిన త్రైమాసికానికి ఆడిటేచేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుటకు& ఆమోదించుటకు కంపెనీ యొక్క రిజిస్టర్డ ఆఫీస వద్ద 13 డిసెంబర్, 2017 బుధవారం రోజున మ.2.00గం.లకు కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును.

సదరు ప్రకటన కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.abhishekinfra.co.in వద్ద మరియు బిఎస్ఇ వెబ్‌సైట్ www.bseindia.com పై కూడా అక్సెస్‌చేయబడును.

అభిషేక్ ఇన్‌ఫ్రావెంచర్స్ లిమిటెడ్ తరపున
Sd/-
సం/- కె. ఓంప్రకాష్
పూర్తికాలపు డైరెక్టరు
DIN: 03125398

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 05.12.2017

SoftSol India Limited
(Corporate Identity Number: L72200TG1990PLC011771)
రిజిస్టర్డ ఆఫీస్: ఫ్లాట్ నం.4, సాఫ్ట్‌పేర్ యూనిట్స్ లేఔట్, సైబరాబాద్, హైదరాబాద్-500081
Ph. No. : 040-42568500, Fax : 040-42568600

ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47ను అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా సెబీ సర్యులర్ నం.సిఐఆర్/సిఎఫ్‌డి/ఎఫ్‌ఎసి/62/2016 తేది.5 జులై 2016ను అనుగుణంగా మొదటి సారిగా కంపెనీ యొక్క ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్స్‌కు ఐఎన్‌డి-ఏఎస్ యొక్క అమలు కొరకు 30 సెప్టెంబర్, 2017తో ముగిసిన రెండవ త్రైమాసికం మరియు అర్ధవార్షికానికి కంపెనీ యొక్క ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాలను ప్రధానంగా పరిగణించుటకు మరియు ఆమోదించుటకు మరియు ఇతర చట్టబద్ద సమస్యలు& ఫిర్యాదులు పరిగణించుటకు సంబంధించి కూడా కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీస్ వద్ద గురువారం, 14 డిసెంబర్, 2017న మ .11.00గం.లకు కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును.

For SoftSol India Limited
సం/-
భాస్కర్ రావు మూలా
పూర్తికాలపు డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 04-12-2017

STEEL EXCHANGE INDIA LTD
CIN: L74100AP1999PLC031191
రిజిస్టర్డ ఆఫీస్: 303, పై ఫ్లోర్, లక్ష్మీ నివాస్, గ్రీన్‌ల్యాండ్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500 016

ప్రకటన

సెబీ (ఎల్ఓడిఆర్), 2015 యొక్క రెగ్యులేషన్ 29ను అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 30 సెప్టెంబర్, 2017తో ముగిసిన త్రైమాసికం కొరకు కంపెనీ యొక్క ఆడిటేచేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుట, ఆమోదించుటకు మరియు రికార్డుపై తీసుకోవలసిన మరియు మరియు బోర్డు పరిగణలోకి తీసుకోలసిన ఇతర విషయాలకు సంబంధించి **14 డిసెంబర్, 2017** గురువారం రోజున కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును.

బోర్డు ఆదేశానుసారం
For **Steel Exchange India Limited**
సం/-
బి. నరేష్ కుమార్
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: సికింద్రాబాద్
తేదీ: 04.12.2017

Priyadarsini Limited
CIN: L18100TG1981PLC003031
రిజిస్టర్డ ఆఫీస్: సర్వే నం.726& 744, సదాశివపేట్, సదాశివపేట్ మండలం, సంగారెడ్డి- 502291.

ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47తో చదవబడు రెగ్యులేషన్ 29ను అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 30 సెప్టెంబర్, 2017తో ముగిసిన 2వ త్రైమాసికం మరియు అర్ధ వార్షికానికి కంపెనీ యొక్క ఆడిటేచేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుటకు, రికార్డుపై చేర్చుటకు మరియు ఆమోదించుటకు సంబంధించి కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం ఇ.నం.12-13-422, స్ట్రీట్ నం.1 (బ్యాంక్ ఆఫ్ బరోడా లేన్ ఎదురుగా) తార్నాక, సికింద్రాబాద్-502291 వద్ద 14 డిసెంబర్, 2017 గురువారంరోజున మ.2.30 గం.లకు నిర్వహించబడును.

For Priyadarsini Limited
సం/-
వెరుకూరి కొమలేంద్ర రావు
ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్
DIN: 00018525

తేదీ: 04.12.2017
ప్రదేశం: హైదరాబాద్

B N R UDYOG LIMITED
BNR UDYOG LIMITED
రిజిస్టర్డ్ ఆఫీస్: 6-3-650, 218, 2వ అంతస్తు, మహేశ్వరి చాంబర్స్, సోమాజిగూడ, హైదరాబాద్-500 082
CIN : L67120AP1994PLC018841 Website : bnrul.com
30 సెప్టెంబర్, 2017తో ముగిసిన త్రైమాసికానికి అడిటేచేయని ఆర్థిక ఫలితాల సారాంశం
(రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికానికి			ముగిసిన అర్ధసంవత్సరానికి	
	30.09.2017	30.06.2017	30.09.2016	30.09.2017	30.09.2016
	అడిటేచేయనివి				
1. ఆపరేషన్స నుండి పూర్తి ఆదాయం & ఇతర ఆదాయం	31.99	76.03	46.46	108.01	117.38
2. కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	8.43	9.74	4.45	18.17	20.51
3. పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుల మరియులేదా అసాధారణ ఐటంల తరువాత)	8.43	9.74	4.45	18.17	20.51
4. పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుల మరియులేదా అసాధారణ ఐటంల తరువాత)	8.43	9.74	4.45	18.17	20.51
5. కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కలిగివున్న లాభంనష్టం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	6.35	13.16	(0.20)	19.50	22.23
6. ఈక్విటీ వాటా మూలధనం	300.00	300.00	300.00	300.00	300.00
7. రిజర్వులు (గత సంవత్సరపు యొక్క ఆడిటేయిన బ్యాలెన్స్ షీటులో చూపినట్లు రివల్యూవేషన్ రిజర్వు మినహా)	–	–	–	–	–
8. వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (ఇంటిన్యూడ్ మరియు డిలుటెడ్‌వ్యూ ఆపరేషన్స్ కొరకు)					
1. బేసిక్:	0.28	0.32	0.15	0.61	0.68
2. డిల్యూటెడ్:	0.28	0.32	0.15	0.61	0.68

గమనిక:
1. SEBI (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బిఎస్ఇ లిమిటెడ్ తో రాళువు చేయబడిన ఆడిటేచేయని ఆర్థిక ఫలితాల యొక్క స్టాండలోన్‌లో యొక్క వివరణాత్మక సమాచారం పై పేర్కొన్నది సారంశం. వివరణాత్మక ఆర్థిక ఫలితాలు మరియు వాటి సారాంశం ఆడిట్ కమిటీ చాలా సమీక్షించబడినవి మరియు 5 డిసెంబర్ 2017న నిర్వహించబడిన సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల చే ఆమోదించబడినవి. ఆడిటేచేయని ఆర్థిక ఫలితాల స్టాండలోన్ వివరణ యొక్క పూర్తి ఫార్మెట్ కంపెనీ యొక్క వెబ్‌సైట్(www.bnrul.com) మరియు బిఎస్ఇ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (www.bseindia.com) పై లభించును.
2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్& డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33తో సంబంధించిన ఏదైతే పై ఫలితాలు ప్రదర్శించబడినవి. ఇండియన్ ఆకౌంటింగ్ స్టాండర్డ్స్(ఇండ్ ఎఎస్)తో సంబంధించి కంపెనీస(ఇండియన్ ఆకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స, 2015 & కంపెనీస (ఇండియన్ ఆకౌంటింగ్ స్టాండర్డ్స్) సవరణ రూల్స్, 2016 మరియు కంపెనీస (ఇండియన్ ఆకౌంటింగ్ స్టాండర్డ్స్) సవరణ రూల్స్, 2017 యొక్క రూల్‌తో చదువగల కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 133 క్రింద సిఫారసుచేసిన ఇండ్ ఎఎస్ 34, ఇంటెర్మ్ ఆర్థిక ఫలితాల రిపోర్టింగ్‌లో ఇచ్చిన గుర్తింపిన మరియు ప్రమాణాల అంశాలతో సంబంధించి తయారుచేయబడినవి. పోల్చబడు గత కాలవ్యవధి కొరకు ఆర్థిక ఫలితాలు ఇండ్ ఎఎస్ 34లో ఇచ్చిన గుర్తింపు& ప్రమాణాల అంశాలతో సంబంధించి కూడా సిఫారసుచేయబడినవి.
3) సదరు ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు ఆ తరువాత 04 డిసెంబర్, 2017న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
4) సెబీ (లిస్టింగ్& అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద అవసరమైనట్లు పరిమిత సమీక్షను బిఎస్ఇ లిమిటెడ్‌తో రాళువుచేసిన 30 సెప్టెంబర్, 2017తో ముగిసిన త్రైమాసికానికి వివరణాత్మక ఆర్థిక ఫలితాలు పూర్తిచేయబడినవి. ఈ రిపోర్టు 30 సెప్టెంబర్, 2017తో ముగిసిన త్రైమాసిక ఫలితాలకు సూచనలపై ఏవేని ప్రభావంచూపదు.
5) గత కాలవ్యవధి యొక్క అంకెలు అవసరమైనచోట రిగ్రూప్‌సిస్టెమైజ్ చేయబడినవి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున
BNR UDYOG LIMITED
సం/- కమల్ నారాయణ్ రథి
మేనేజింగ్ డైరెక్టర్
(DIN:00011549)

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 05.12.2017

ALPHA GEO (INDIA) LIMITED
Regd Office: 802, Babukhan Estate, Basheerbagh, Hyderabad – 500 001. (CIN: L74210TG1987PLC007580)
Corporate Office: Plot No. 1, Sagar Society, Road No. 2, Banjara Hills, Hyderabad - 500034. Tel: 040-23550502/ 503, Fax: 040-23550238, Email: info@alphageoindia.comWebsite: www.alphageoindia.com

EXTRACT OF THE CONSOLIDATED UN-AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND SIX MONTHS ENDED 30th SEPTEMBER 2017

(Rs. In Lakhs)

Sl No.	Particulars	For the Quarter ended 30.09.2017	For the Six Months ended 30.09.2017	For the Quarter ended 30.09.2016
1.	Total Income from Operations	2130.04	13624.52	614.50
2.	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	(456.79)	1865.53	(490.75)
3.	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	(456.79)	1865.53	(490.75)
4.	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	(337.15)	1209.91	(357.65)
5.	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	(295.03)	1247.86	(430.09)
6.	Equity Share Capital (Paid Up)	636.48	636.48	565.98
7.	Reserves (excluding Revaluation Reserve)	16462.90 (As on 31.03.2017)	16462.90 (As on 31.03.2017)	9075.20 (As on 31.03.2016)
8.	Earnings Per Share of Rs. 10/- each (for continuing and discontinued operations)			
	Basic:	(5.32)	19.11	(6.33)
	Diluted:	(5.32)	19.11	(6.33)

NOTE: (1) The above is an extract of the detailed Statement of Consolidated Unaudited Financial Results for the Quarter and Six Months ended 30th September 2017 filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 and the above said detailed format of the Consolidated Unaudited Financial Results for the quarter and six months ended 30th Septemebr, 2017 is available on the Stock Exchange Websites- www.nseindia.com; www.bseindia.com and also at Company's website: www.alphageoindia.com

(2) The abstract of the Standalone Unaudited Financial Resutls for the Quarter and Six Months ended 30th September, 2017 is as given below:

(Rs. In Lakhs)

PARTICULARS	For the Quarter ended 30.09.2017	For the Six Months ended 30.09.2017	For the Quarter ended 30.09.2016
Total income from operations	2109.10	13527.94	519.96
Profit/(Loss) from ordinary activities before tax	(463.49)	1747.64	(351.64)
Profit/(Loss) from ordinary activities after tax	(334.95)	1111.99	(217.28)

The detailed Statement of Standalone Unaudited Financial Results for the quarter and six months ended 30th September, 2017 is available on the Stock Exchange Websites: www.nseindia.com; www.bseindia.com and also at the Company's website: www.alphageoindia.com

Place: HYDERABAD
Date: 04.12.2017

For ALPHAGEO (INDIA) LIMITED
DINESH ALLA
Managing Director

VIRINCHI LIMITED
CIN: L72200TG1990PLC011104
రిజిస్టర్డ ఆఫీస్: 8-2-672/5&6, 4వ అంతస్తు, ఇల్యాస్ మహ్మద్ ఖాన్ ఎస్టేట్, రోడ్ నం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ,
040-48199999. Email: investors@virinchi.com, www.virinchi.com

**30 సెప్టెంబర్, 2017తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధవార్షికానికి ఆడిటేచ

నవచిత్రం

వైభవంగా మళ్ళీరావా ప్రీ రిలీజ్ వేడుక



సుమంత్, ఆకాంక్ష సింగ్, అఖిల్, మంచు లక్ష్మి, రకుల్ ప్రీత్ సింగ్

సుమంత్, ఆకాంక్ష సింగ్ జంటగా గౌతమ్ తిననూరి దర్శకత్వంలో స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రాహుల్ యాదవ్ నక్క నిర్మిస్తున్న చిత్రం 'మళ్ళీరావా'. ఈ నెల 8న ఈ చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో ఆదివారం హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ వేడుక జరిగింది. అతిథిగా విచ్చేసిన హీరో అఖిల్ మాట్లాడుతూ, 'చిన్నప్పుడు నన్ను సమంత్ అన్న చాలా పాంపర్ చేసేవారు. ఆన్ స్క్రీన్‌లో పెయిన్‌తో ఆయన చాలా బాగున్నారు. సినిమా ఆయనకు పెద్ద హిట్ కావాలి. శ్రావణ్ సంగీతం చాలా బాగుంది. చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్' అని అన్నారు.

'శ్రావణ్ అందించిన పాటలు అఖిల్‌కి బాగా నచ్చాయి. దర్శకుడు గౌతమ్ నాకు ఈ మెయిల్ చేస్తూనే ఉండేవాడు. మూడు, నాలుగు నెలలు అయ్యాక నేను రమ్మని పిలిస్తే కథ చెప్పాడు. సినిమాలో కిడ్స్ ఎపిసోడ్ చాలా బాగుంటుంది. ఇప్పటి వరకు 22 సినిమాలు చేశాను. వాటిలో 'గోదావరి', 'గోల్కొండ హైస్కూల్' సినిమాలకు ఇది దగ్గరగా ఉంటుంది. సినిమాను 30 రోజుల్లో చేశాం. కానీ చుట్టేయలేదు. నిర్మాత రాహుల్ క్వాలిటీగా నిర్మించాడు. ఆకాంక్ష చాలా బాగా నటించింది. ట్రైలర్‌కి మంచి స్పందన వస్తోంది. సినిమాలో కామెడీ బాగుంటుంది. అవి ట్రైలర్‌లో పెట్టలేదు. అయినప్పటికీ ట్రైలర్ అన్ని వర్గాలకు బాగా రీచ్ అవుతోంది. 'గోదావరి' తర్వాత నేను చేసిన నిజాయితీ ఉన్న సినిమా ఇది' అని సుమంత్ తెలిపారు.

రకుల్ ప్రీత్ సింగ్ చెబుతూ, 'నాకు రొమాంటిక్, లవ్ సినిమాలంటే ఇష్టం. ఎప్పుడోగానీ అలాంటి మనసుకు నచ్చే సినిమాలు రావు. ఇది అలాంటి చిత్రమవుతుందనే నమ్మకం ఉంది' అని చెప్పింది. 'ఈ కథను రెండేండ్ల క్రితం రాసుకున్నా. చాలా మంది నిర్మాతలకు కథ చెప్పా. అందరికీ నచ్చింది, కానీ నేను కొత్త కావడంతో నమ్మి చేసేందుకు ముందుకు రాలేకపోయారు. రాహుల్ యాదవ్ సినిమా చేయడంతో ఇక్కడి వరకు వచ్చా. ఇది సహజమైన ప్రేమ కథ. ఇందులో సన్నివేశాలు, డైలాగులు, పాత్రలు అన్నింటినీ చాలా సహజంగా తీయడానికి ప్రయత్నించా. సతీష్ ముత్యాల కెమెరా పనితనం గురించి అందరూ గొప్పగా చెప్పుకుంటారు. ఆయన వల్లనే ఈ సినిమాను 30 రోజుల్లో తీయగలిగాం. సంగీతం బాగా కుదిరింది. కథను ముందుకు తీసుకెళ్లేలా పాటలను పెట్టాం. సీన్‌లో డైలాగ్స్ ఎంత కీలకమో, పాటలో సాహిత్యం అంతే ముఖ్యం. సుమంత్ ఇచ్చిన నమ్మకంతోనే సినిమాను ఇంత బాగా తీయగలిగాను. సపోర్ట్ చేసిన టీమ్‌కు ధన్యవాదాలు' అని దర్శకుడు గౌతమ్ తెలిపారు. 'మంచి కథ ఇది. చదవగానే నచ్చేసింది. సిన్సియర్‌గా, నిజాయితీగా టీమ్ అంతా కష్టపడి, ఇష్టపడి చేశాం. పది నెలలు ప్రీ ప్రొడక్షన్ చేశాం. అందుకే రిజల్ట్ బాగా వచ్చింది. ఈ శుక్రవారం విడుదల కానున్న సినిమాను హిట్ చేస్తారని ఆశిస్తున్నాను' అని నిర్మాత రాహుల్ యాదవ్ తెలిపారు.

ప్రేక్షకుల్ని మెప్పించే నవ్య కథ..



నవీన్‌చంద్ర, నివేదా థామస్

నవీన్ చంద్ర, నివేదా థామస్ హీరోహీరోయిన్లుగా అజయ్ వోదిరాల దర్శకత్వంలో అనురాగ్ ప్రొడక్షన్స్ పతాకంపై రఘుబాబు చౌదరి, కే.బి.చౌదరిలు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్'. సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమవుతున్న ఈ చిత్రం గురించి యూనిట్ మాట్లాడుతూ, 'సుకుమార్ వద్ద పలు సినిమాలకు అసోసియేట్‌గా పనిచేసిన దర్శకుడు అజయ్ వోదిరాల ఈ చిత్రాన్ని నవ్యమైన కథాంశంతో తెరకెక్కిస్తున్నారు. వరుస హిట్లతో మంచి ఫామ్‌లో ఉన్న నివేదా థామస్ నటన, తన క్రేజ్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, టీజర్‌లు సినిమాపై అంచనాలను పెంచాయి. అలాగే మ్యూజికల్‌గా కూడా ఆకట్టుకుంటోంది. మలయాళ సంగీత దర్శకుడు రతీష్ వేగ వినసొంపైన బాణీలను అందించారు. భారీ తారాగణంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ చిత్రాన్ని ఈ నెల 15న గ్రాండ్‌గా విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాం' అని తెలిపింది. అలీ, అభిమాన్యు సింగ్, తాగుబోతు రమేష్, జీవా, సుప్రీత్, గిరి, దేవన్, శ్రావణ్, రోహిణి తదితరులు ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

సరికొత్త సరిహద్దు ప్రేమకథ..



శంకర ప్రసాద్, నాగశౌర్య, వెంకీ కుడుముల తదితరులు

'అమ్మ, నాన్న చిన్నప్పట్నుంచి నాకు అడక్కుండానే అన్ని ఇచ్చారు. సినిమా తీయమని నేను అడగలేదు. అడక్కుండానే సినిమా నిర్మిస్తుండటం చాలా హ్యాపీగా ఉంది' అని అంటున్నారు హీరో నాగశౌర్య. వెంకీ కుడుముల దర్శకత్వంలో నాగశౌర్య హీరోగా నటిస్తున్న చిత్రం 'ఛలో'. రష్మిక మండన్న కథానాయిక. శంకర ప్రసాద్ ముల్పూరి సమర్పణలో ఐరా క్రియేషన్స్ పతాకంపై ఉషా ముల్పూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సోమవారం హైదరాబాద్‌లో మహతి స్వర సాగర్ సంగీతం అందించిన ఈ చిత్రంలోని 'చూసి చూడంగానే' అనే పాటను విడుదల చేశారు.

ఈ సందర్భంగా హీరో నాగశౌర్య మాట్లాడుతూ, 'నన్ను ఇంతగా ఆదరిస్తున్న మీడియా మిత్రులకు ధన్యవాదాలు. ఇటీవల విడుదల చేసిన టీజర్‌కు మంచి స్పందన లభించింది. సినిమాకు బ్యాక్ బోన్ కెమెరామెన్ సాయి శ్రీరామ్. ఆయన లేకుంటే సినిమా చేయకూడదు అనుకున్నాం. మేం అంతగా ఆయన్ని నమ్మాం. మమ్మల్ని కూడా అంతే బాగా చూపించారు. హీరోయిన్ రష్మిక మండన్న చాలా బాగా నటించింది. 'చూసి చూడంగానే..' పాట మణిశర్మ తనయుడు మహతి స్వర సాగర్ అద్భుతంగా కంపోజ్ చేశారు. మణిశర్మకి మ్యూజిక్ బ్రహ్మ అనే పేరుంది. నేను మాత్రం మహతిని మ్యూజిక్ ప్రిన్స్‌గా పిలుస్తున్నాను. ఈ చిత్రాన్ని మా మమ్మీ, డాడీ నిర్మించడం చాలా సంతోషంగా ఉంది. అందుకు వారికి థ్యాంక్ చెప్పుకుంటున్నా. నేను నమ్మిన స్క్రిప్ట్‌నే వాళ్ళు కూడా నమ్మారు. మా దర్శకుడు సినిమాను చాలా బాగా తీర్చిదిద్దారు. కచ్చితంగా అందరినీ అలరిస్తుంది' అని అన్నారు.

'ఐరా క్రియేషన్స్ సంస్థను ఇంతగా ఆదరిస్తున్నారంటే దానికి కారణం మీడియానే. వారికి థ్యాంక్స్. సినిమాను ఆదరించాలని ప్రేక్షకులను కోరుకుంటున్నా' అని సమర్పకులు శంకర ప్రసాద్ తెలిపారు. దర్శకుడు వెంకీ కుడుముల చెబుతూ, 'చూసి చూడంగానే ' పాటను మహతి అత్యద్భుతంగా కంపోజ్ చేశారు. దీనికి రఘు మాస్టర్ కొరియోగ్రఫీ, భాస్కరభట్ల సాహిత్యం ప్లస్ అవుతాయి. నాగశౌర్య, రష్మిక మండన్న ఈ పాటలో చాలా అందంగా కనిపిస్తున్నారు. పాటకు మంచి ప్రశంసలు దక్కుతున్నాయి. యూట్యూబ్‌లో రిలీజ్ చేసిన కొద్ది గంటల్లోనే పాజిటివ్ కామెంట్స్ రావడం చాలా హ్యాపీగా ఉంది. గుంటూరు ఏసీ కాలేజ్‌లో ఈ సాంగ్‌ను షూట్ చేశాం. సినిమా బాగా వచ్చింది. డీ మానిటైజేషన్ టైమ్‌లో ఇండస్ట్రీలో అసలు సినిమాలే తీయరని చాలా భయపెట్టారు. డిప్రెషన్‌లోకి వెళ్ళాను. కానీ అదే టైమ్‌లో ఈ కథ ఈ నిర్మాతలకు చెప్పాను. నా కథ నచ్చి ఎన్ని సమస్యలున్నా ఈ సినిమా చేస్తామని హామీ ఇచ్చారు. హామీని నిలబెట్టుకున్న నిర్మాతలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. అడిగిన దానికంటే ఎక్కువే ఇచ్చారు. అందుకు చాలా సంతోషంగా ఉంది. ఆంధ్రా, తమిళనాడు బార్డర్‌లో జరిగే ప్రేమ కథ చిత్రమిది, కొత్తగా ఉంటూ అందరినీ ఆకట్టుకుంటుంది' అని చెప్పారు.

ప్రియాంక చోప్రా



వాట్.. ఏ కూల్ ఐడియా..!

'ఫిల్మ్ మేకర్స్ చూపించే నవ్యత, సినిమా కథల విషయంలో వారి కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు చూస్తుంటే చాలా ముచ్చటేస్తుంది' అని చెబుతోంది ప్రియాంక చోప్రా. నవాజుద్దీన్ సిద్ధిఖీ, తనిష్టా ఛటర్జీ, నీరజ్ కబీ ప్రధాన పాత్రధారులుగా అమిత్ కుమార్ దర్శకత్వంలో థ్రిల్లర్‌గా రూపొందుతున్న 'మాన్‌సూన్ షూటౌట్' చిత్ర ట్రైలర్‌ను ప్రియాంక సోమవారం ట్విట్టర్ ద్వారా విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆమె స్పందిస్తూ, 'ఈ ట్రైలర్‌లో నెక్ట్స్ ఏం జరుగుతుందనేది మీరే నిర్ణయించుకోవాలి. వాట్ ఏ కూల్ ఐడియా ఇది. ఫిల్మ్ మేకర్స్‌లోని నవ్యత, బౌండరీలను దాటుకుని సినిమాలు చేసే విధానం చూస్తుంటే నాకు ఆనందంగా ఉంది. సినిమాలో గొప్ప కంటెంట్ ఉంది' అని తెలిపింది. జీవితానికి సంబంధించి ఆల్టర్‌నేటివ్ ఛాయిస్(ప్రత్యామ్నాయ అవకాశం) నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రం చాలా బాగుందని దర్శక,నిర్మాతలను ప్రియాంక ప్రశంసించారు. వినోద రంగంలో అత్యంత ప్రభావవంతమైన నటిగా నిలిచిన ప్రియాంక ప్రస్తుతం హాలీవుడ్‌లో 'ఏ కిడ్ లైక్ జేక్', 'ఈజ్ నాట్ ఇట్ రొమాంటిక్?' చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

ఆ విషయంలో స్వేచ్ఛ దొరికింది

'ఒకప్పుడు నా దగ్గరికొచ్చిన సినిమాలన్నీ చేశాను. ఇప్పుడు నచ్చిన సినిమాలు సెలక్టీవ్‌గా చేస్తున్నాను' అని అన్నారు హీరో శ్రీవిష్ణు. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో శ్రీవిష్ణు, నివేతా పేతురాజ్ జంటగా నటించిన 'మెంటల్ మదిలో' చిత్రం ఇటీవల విడుదలై విజయవంతంగా రన్ అవుతున్న నేపథ్యంలో మంగళవారం శ్రీవిష్ణు మీడియాతో ముచ్చటించారు.



శ్రీవిష్ణు

శ్రీ విష్ణు మాట్లాడుతూ, 'కెరీర్‌లో కమర్షియల్‌గా మంచి విజయం సాధించిన చిత్రమిది. ఈ సక్సెస్ చాలా ఆనందాన్నిచ్చింది. ఇండస్ట్రీ వర్గాల నుంచి, ఆడియెన్స్ నుంచి మంచి స్పందన లభిస్తోంది. చిన్న సినిమాకు థియేటర్లే దొరకడం కష్టమవుతున్న సమయంలో మా సినిమాకు మంచి కలెక్షన్లు రావడం, అలాగే చేసిన వర్క్‌కు ప్రశంసలు దక్కడం చాలా సంతోషంగా ఉంది. 'అప్పట్లో ఒకడుండేవాడు' విడుదల టైమ్‌లో నెక్ట్స్ ఏ సినిమా చేయాలనుకుంటున్నప్పుడు రాజ్ కందుకూరి దర్శకుడు వివేక్‌ను నా దగ్గరకు పంపించారు. కథ నెరేట్ చేసేటప్పుడు కొత్త పదాలు వినిపించాయి. రాసుకున్న తీరు కూడా భిన్నంగా, కొత్తగా ఉంది. ఇదేదో బాగా ఆడే సినిమాలా అనిపించింది. విన్న పది నిమిషాలకే ఓకే చెప్పా. ఇందులో నాది కన్ఫ్యూజన్ ఉన్న కుర్రాడి పాత్ర. కన్ఫ్యూజన్‌లో నుంచి కామెడీ పుడుతుందని నమ్మాం. దీనికి తోడు దర్శకుడు వివేక్ ఆత్రేయ చాలా క్లారిటీగా ఉన్నాడు. దీంతో వెంటనే సినిమా పట్టాలెక్కించాం. నిర్మాత రాజ్‌కందుకూరి ఎలాంటి ఇబ్బంది లేకుండా టీమ్ అందరికీ బాగా సపోర్ట్ చేస్తూ సినిమాను రూపొందించారు. కథాపరంగా ఇది సింపుల్‌గానే ఉన్నప్పటికీ కొత్తగా ఉంటుందని ముందు నుంచీ నమ్మాం. ప్రేక్షకులు కూడా అదే ఫీలయ్యారు. సినిమాను విజయపథాన నడిపించారు. అయితే కన్ఫ్యూజన్ అనేది ప్రతి మనిషిలోనూ ఉంటుంది. మనం నిద్ర లేచినప్పట్నుంచి ఏ డ్రెస్ వేసుకోవాలి?, ఏ రూట్‌లో వెళ్ళాలని ప్రతి విషయంలోనూ కన్ఫ్యూజన్‌కి గురవుతాం. అది ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే అంశం. కన్ఫ్యూజన్ అనేది జబ్బు కాదు. సమస్య చిన్నదే, దాన్ని ఎలా డీల్ చేశామనేది ముఖ్యం. సినిమాకు నారా రోహిత్ సపోర్ట్ మరువలేనిది. ప్రస్తుతం నేను నటించిన 'నీది నాది ఒకే కథ' చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. అలాగే విజయ్ దర్శకత్వంలో 'తిప్పరమీసం', నారా రోహిత్‌తో కలిసి 'వీరభోగ వసంత రాయలు' చిత్రంలో నటిస్తున్నా. ఇందులో సమాజంలో చెడు చేసే వ్యక్తులను ఏరివేసే పాత్రలో కనిపిస్తా. పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. ఇటీవల రామ్‌తో కలిసి నటించిన 'ఉన్నది ఒకటే జిందగీ' ఆశించిన ఫలితాన్నివ్వలేదు. ముందు అందరూ సినిమా బాగుందని చెప్పారు. మేం కూడా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. కానీ ఫలితం తారుమారైంది. అయితే ఆ చిత్రం విడుదలైన తక్కువ టైమ్‌లోనే 'మెంటల్ మదిలో' రిలీజ్ కావడం, విజయం సాధించడంతో దాన్ని మర్చిపోయాం. అదొక మెమరీలాగా ఉంది. కెరీర్ పరంగా సంతృప్తిగా ఉన్నా. ఒకప్పటితో పోల్చితే కథల ఎంపికలో చాలా మార్పు వచ్చింది. వచ్చిన కొత్తలో వచ్చిన ఏ సినిమానైనా చేసే వాడిని, ఇప్పుడు కథల ఎంపికలో ఆప్షన్ దొరుకుతుంది. నచ్చిన సినిమాలు, నచ్చిన పాత్రలు చేస్తున్నా. ఒక్క మాటలో చెప్పాలంటే స్వేచ్ఛ దొరికింది' అని అన్నారు.

అమ్మోరును తలపించే మాతంగి



నందినిరెడ్డి, రుత్విక్, రమ్యకృష్ణ, వినయకృష్ణన్

రమ్యకృష్ణ, జయరాం, సంపత్, కళాభవన్ మణి ప్రధాన పాత్రధారులుగా, కన్నన్ తామరక్కుళం దర్శకత్వంలో మలయాళంలో రూపొంది ఘన విజయం సాధించిన చిత్రాన్ని 'మాతంగి' పేరుతో శ్రీనివాస విజువల్స్ ప్రై.లి పతాకంపై రమ్యకృష్ణ సోదరి వినయ కృష్ణన్ తెలుగులో అందిస్తున్నారు. ఎస్.వేణుగోపాల్, సజ్జు విడుదల చేస్తున్నారు. ఈ చిత్ర ట్రైలర్ విడుదల కార్యక్రమం సోమవారం హైదరాబాద్‌లో జరిగింది. అతిథిగా విచ్చేసిన రమ్యకృష్ణ మాట్లాడుతూ, 'శ్రీనివాస విజువల్స్ బ్యానర్‌లో కొన్ని సీరియల్స్ చేశాం. మొదటి సారి ఓ చిన్న ప్రయత్నంగా సినిమా చేస్తున్నాం. హార్రర్, కామెడీ ఎమోషన్స్ ఇలా అన్ని అంశాల మేళవింపుగా ఉంటుంది. ఈ చిత్రంలో రెండు డిఫరెంట్ షేడ్స్‌లో నటించాను. ముఖ్యంగా 'అమ్మోరు' షేడ్స్ ఉన్న క్యారెక్టర్ చాలా ఆసక్తికరంగా ఉంటుంది. తెలుగు ప్రేక్షకులందరికీ ఈ సినిమా తప్పకుండా నచ్చుతుంది. మా ప్రయత్నాన్ని ఆదరించాలని కోరుకుంటున్నా. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఈ నెల 15న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నాం. అన్ని ఏరియాల నుంచి సినిమాకు మంచి బిజినెస్ అవుతుంది. విడుదల విషయంలో సపోర్ట్ చేస్తున్న వేణుగోపాల్, సజ్జుకి కృతజ్ఞతలు' అని అన్నారు. 'వినయ పెద్ద విమర్శకురాలు. ఆమెకి ఏ కథలు చెప్పినా త్వరగా నచ్చవు. అలాంటిది ఈ సినిమా కథ నచ్చి తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. రమ్యకృష్ణ ఏ పాత్ర చేసినా తను తప్ప ఇంకెవరూ చేయలేరనేంతగా ఆ పాత్రలో ఇన్‌వాల్వ్ అయి నటిస్తారు. ఈ సినిమా పెద్ద హిట్ అయి నిర్మాతగా వినయ సక్సెస్ కావాలి' నందిని రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో వినయ కృష్ణన్, రమ్యకృష్ణ తనయుడు రుత్విక్ పాల్గొన్నారు.

'గ్లామర్ పాత్రలకు నేను వ్యతిరేకంగా కాదు. అలాగని హద్దులు మీరని విధంగా, ప్రాధాన్యత కలిగిన గ్లామర్ రోల్స్ పోషించేందుకు సిద్ధమే' అని అంటోంది మేఘనా లోకేష్. యాంకర్ రవి, మేఘనా లోకేష్ జంటగా అయోధ్య కార్తీక్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఇది మా ప్రేమ కథ'. ఈ నెల 8న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ మేఘనా లోకేష్ మంగళవారం మీడియాలో ముచ్చటించింది.ఆ విశేషాలు ఆమె మాటల్లోనే..



మేఘనా లోకేష్

- మైసూర్‌లో పుట్టి, పెరిగిన నేను ఎనిమిదవ ఏటనే నాటకాల్లోకి అడుగుపెట్టాను. కల్చరల్ సమ్మర్ క్యాంప్‌లో భాగంగా మైసూర్ ప్రాంతంలో నాటకాలు వేసేవాళ్ళం. అలా నటనపై ఆసక్తి పెరిగడంతోపాటు ఇష్టం పెరిగింది. దాదాపు 270 స్టేజ్ షోస్ వేశాం. మా ఇంట్లో వాళ్ళంతా ఇంజనీర్లు, డాక్టర్లే. కానీ నాకు చదువు పెద్దగా అబ్బలేదు. దీంతో బి.ఏలో డిగ్రీ చేసి నటనపై దృష్టి పెట్టాను. కన్నడలో పలు సీరియల్స్‌లో నటించాను. ఆ సీరియల్స్ చూసి అన్నపూర్ణ స్టూడియోకు చెందిన క్రియేటివ్ హెడ్ ఒకరు తెలుగులో 'శశిరేఖా పరిణయం' సీరియల్ కోసం సంప్రదించారు. తెలుగు భాష రాకపోవడంతో మొదట ఆసక్తి చూపలేదు. వాళ్ళు బాగా ఒత్తిడి తేవడంతో ఒప్పుకున్నా. ప్రస్తుతం 'కళ్యాణ వైభోగమే' సీరియల్‌లో నటిస్తున్నాను. సీరియల్స్ నాకు మంచి గుర్తింపు తెచ్చాయి.

నటనలో సౌందర్య స్ఫూర్తి..

- సీరియల్స్‌లో నన్ను చూసి ఈ చిత్ర దర్శకుడు అయోధ్య కార్తీక్ 'ఇది మా ప్రేమ కథ' సినిమా కోసం అడిగారు. పాత్ర బాగా నచ్చడంతో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాను. అంతకు ముందు రవితో నాకు పరిచయం లేదు. కానీ సెట్‌లో మంచి ఫ్రెండ్స్ అయ్యాం. దర్శకుడు అయోధ్య సినిమాను చాలా బాగా తెరకెక్కించారు. ప్రతి ప్రేమలో గొడవలుంటాయి. ఇగో కారణంగా వచ్చే గొడవలతో ప్రేమ జంట విడిపోతుంది. మళ్ళీ కలిసేందుకు ఆ ప్రేమికులు ఏం చేశారనేది ఈ సినిమాలో ఆసక్తికరం. ప్రేమ కథలో కొత్తగా ఉండే చిత్రమిది. ఎమోషనల్‌గా ఉంటుంది. చాలా సహజసిద్ధమైన ప్రేమ కథ. ఇందులో నేను సంధ్య అనే ఇంజనీరింగ్ చదివే అమ్మాయి పాత్రలో నటించాను. పక్కింటి అమ్మాయిలా కనిపిస్తాను. నటిగా నాకిది తొలి చిత్రం. బేసిక్‌గా నాకు లవ్ స్టోరీస్, యాక్షన్ సినిమాలంటే ఇష్టం.
- మా నాటక సంస్థకు చెందిన మాండ్య రమేష్ నటన పరంగా నాకు ఆదర్శం. కథానాయికల్లో సౌందర్య అంటే ఇన్స్‌పిరేషన్. అన్నపూర్ణ స్టూడియోలో పనిచేయడంతో నాగార్జున సినిమాలు బాగా చూశాను. దీంతో ఆయన నాకిష్టమైన హీరో అయిపోయారు. సీరియల్స్ నాకు లైఫ్ ఇచ్చాయి. వాటిని వదులుకోలేను. సీరియల్స్ చేస్తూనే మంచి పాత్రలు వస్తే సినిమాలు చేస్తాను.

హాస్యభరితంగా సోగ్గాడే శోభన్‌కృష్ణ



కవిత, ఆర్.కె.గౌడ్, శోభన్ కృష్ణ, ఝాన్సీ తదితరులు

శోభన్ కృష్ణ, ఝాన్సీ హీరో,హీరోయిన్లుగా జింక.హరిబాబు దర్శకత్వంలో శ్రీ శ్రీ నాగలక్ష్మి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రాగిర్ ఉమాపతి గౌడ్ నిర్మిస్తున్న చిత్రం 'సోగ్గాడే.. శోభన్‌కృష్ణ'. విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా గురించి తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మెన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, 'మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రమిది. హాస్య ప్రధానంగా సాగే ఈ చిత్రం అన్ని వర్గాల వారిని అలరించేలా ఉంటుంది. శోభన్ కృష్ణ ఈ చిత్రం ద్వారా హీరోగా పరిచయమవుతున్నారు. తన పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. సినిమా విజయం సాధించి శోభన్‌కు మంచి పేరుతోపాటు అవకాశాలను తెచ్చిపెట్టాలని కోరుకుంటున్నాను. ప్రస్తుతం పరిశ్రమలో చిన్న చిత్రాలు బాగా ఆడాల్సిన అవసరం ఉంది. చిన్న సినిమాలు మరిన్ని రావడానికి, వచ్చిన సినిమాలకు మరిన్ని థియేటర్లు అందుబాటులో ఉండేలా అనుక్షణం చర్యలు తీసుకుంటున్నాం' అని అన్నారు. 'దర్శకుడిగా అవకాశం ఇచ్చిన నిర్మాతకు రుణ పడి ఉంటాను. ఇటీవల సినిమా సెన్సార్ పూర్తి చేసుకుని సింగిల్ కట్ లేకుండా 'యు/ఎ' సర్టిఫికెట్ పొందింది. లహరి మ్యూజిక్ ద్వారా ఆడియో రిలీజ్ అయ్యింది. ఆడియోకి మంచి స్పందన లభించింది. ఫ్యామిలీ ఆడియెన్స్‌కు బాగా కనెక్ట్ అవుతుంది. దర్శకుడిగా ఈ సినిమా నాకు మంచి పేరుతోపాటు మరిన్ని మంచి అవకాశాలు తీసుకొస్తుందని ఆశిస్తున్నాను. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని అతి త్వరలోనే సినిమా విడుదల తేదీని ప్రకటిస్తాం' అని దర్శకుడు జింక.హరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో నటి కవిత, మోహన్‌గౌడ్ తదితరులు పాల్గొని సినిమా విజయాన్ని ఆకాంక్షించారు.

ప్రమాదంలో ప్రజాస్వామ్యం

70 ఏండ్ల భారతంలో ఎప్పుడూ ఈస్థాయిలో లేదు

- అధికారంలో గాంధీ, అంబేద్కర్‌ల వ్యతిరేకులు
- మతం రంగుతో వస్తున్న పెట్టుబడిదారులు
- రాజకీయ ప్రాతినిధ్యంతోపాటు ఆర్థిక సమానత్వం కావాలి
- సోషలిస్టు వ్యవస్థ కోసం పనిచేయాలి: కేంద్ర మాజీ మంత్రి ఎస్ జైపాల్‌రెడ్డి
- ప్రత్యేక ప్రాతినిధ్యంపై వ్యతిరేకత లేదు : బివి రాఘవులు
- అంబేద్కర్,గాంధీ,పటేల్ ద మేకింగ్ ఆఫ్ ఇండియాస్ ఎలక్టోరల్ సిస్టం పుస్తకావిష్కరణ



మాట్లాడుతున్న బివి రాఘవులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'భారత ప్రజాస్వామ్యం 70 ఏండ్ల చరిత్రలో ఇంత ప్రమాదాన్ని ఎప్పుడూ ఎదుర్కోలేదు. అంబేద్కర్, గాంధీ వ్యతిరేకులు నేడు అధికారంలో ఉన్నారు. గాంధేయవాదులు, అంబేద్కర్‌వాదులు, నెహ్రూవాదులు, ద్రవిడవాదులు దీన్ని ఎదుర్కోవాలి. హిందూమతం విచ్ఛిన్నం కాకూడదని ప్రత్యేక ఎన్నికలొద్దని గాంధీ చెప్తే, అగ్రకులాలను రక్షించడం కోసం అంబేద్కర్ పూణే ఒడంబడిక మీద సంతకం చేశారు. హిందూమతానికి చెందిన అగ్రకులాలే గాంధీ ప్రాణాలు తీశాయి. ఎన్నికల వ్యవస్థపై పెట్టుబడిదారులు ఎక్కువ ప్రభావం చూపుతున్నారు. మతం రంగు పులుముకొని పెట్టుబడిదారులు వస్తున్నారు. బీదవారిని మోసం చేస్తున్నారు. పెట్టుబడిదారులనూ ఎదుర్కోవాలి.'అని కేంద్ర మాజీ మంత్రి ఎస్ జైపాల్‌రెడ్డి చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రాజశేఖర్ వుండ్రు రచించిన 'అంబేద్కర్, గాంధీ, పటేల్ ద మేకింగ్ ఆఫ్ ఇండియాస్ ఎలక్టోరల్ సిస్టం'అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌతమ బుద్ధుని వీరాభిమానినని చెప్పారు. తాను ఎంత నెహ్రూ వాదినో... అంతే అంబేద్కర్‌వాదినని అన్నారు. ఆదర్శాలు, అంతిమ లక్ష్యాల విషయంలో గాంధీ, నెహ్రూ, పటేల్‌కు బేధాభిప్రాయం లేదన్నారు. స్వాతంత్ర్య సాధించడమే ప్రథమ ప్రాధాన్యమని వివరించారు. కానీ అంబేద్కర్‌కు కుల సమస్య పరిష్కారం కావడమే ముఖ్యమన్నారు. గాంధీ, నెహ్రూ కంటే అంబేద్కర్ ఏ విషయంలోనూ తక్కువ కాదని చెప్పారు. ఆలోచనలు ఒకటే ఎత్తుగడలే వేరని అన్నారు. అన్ని వర్గాలనూ గాంధీ ప్రభావితం చేస్తే, గాంధీని అంబేద్కర్ ప్రభావితం చేశారని చెప్పారు. చారిత్రక దృక్కోణంలో చూడాలని, నాటి పరిస్థితులను మాత్రమే పరిశీలించొద్దని కోరారు. మూడు వేల ఏండ్ల నుంచి వేళ్లూనుకుని ఉన్న కులవ్యవస్థ అంత తొందరగా పోతుందా?అని ప్రశ్నించారు. అంబేద్కర్ సోషలిస్టుగా ఎంత ప్రచారం కావాలో, అది కానందుకు కోపమొస్తుందన్నారు. వ్యక్తి స్వేచ్ఛ, సమాన అవకాశాలు అన్నింటికంటే ముఖ్యమని భావించారని చెప్పారు. ఎస్సీ ఎమ్మెల్యేలు, ఎంపీలు సరైన ప్రాతినిధ్యం వహించడం లేదన్నారు. అగ్రవర్ణాల ఎంపీలూ వారి పాత్ర సరిగ్గా నిర్వహించడం లేదని అన్నారు. రైతుల గురించి మాట్లాడ్డం లేదని, పారిశ్రామికవేత్తల గురించి మాట్లాడుతున్నారని చెప్పారు. ధనవంతులే ఎన్నికలను ప్రభావితం చేస్తున్నారని చెప్పారు. కులంతోపాటు డబ్బు ప్రభావం చూపుతోందని అన్నారు. రాజకీయ ప్రాతినిధ్యంతోపాటు ఆర్థిక సమానత్వం, సామాజిక న్యాయం కావాలన్నారు. దామాషా పద్ధతికి వ్యతిరేకమని చెప్పారు. స్థిరమైన ప్రభుత్వం ఏర్పడబోదని అన్నారు. ఎవరికీ సరైన మెజార్టీ రాదని చెప్పారు.

ప్రత్యేక ఎన్నికలతో సామాజిక తరగతులకు న్యాయం : రాఘవులు

సామాజిక తరగతులకు న్యాయం జరగాలంటే ప్రత్యేక ఎన్నికలు సహాయపడతాయని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. ఉమ్మడి ఎన్నికలు అమల్లోకి వచ్చాయన్నారు. దళితులకు జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలు కేటాయిస్తున్నారని చెప్పారు. కానీ ఆ సమూహానికి ప్రాతినిధ్యం వహించడం లేదన్నారు. ప్రత్యేక ఎన్నికల ద్వారా ఆ సమూహానికి కొంత మేలు జరిగే అవకాశముందని చెప్పారు. పూర్తిగా దాంతోనే కాదన్నారు. గిరిజన ప్రాంతాల్లో 80 శాతం వారే ఉంటారని, అయినా ఆ ప్రజాప్రతినిధులు వారికి ప్రాతినిధ్యం వహించడం లేదన్నారు. డబ్బు, కార్పొరేట్, అగ్రకులాల ప్రభావం తీవ్రంగా ఉందని చెప్పారు. కులవ్యవస్థ నాశనం కావాలని అంబేద్కర్, ఉండాలని గాంధీ భావించారని అన్నారు. దామాషా ప్రాతిపదికన ఎన్నిక విధానం ఉండాలన్నారు. పార్టీకి ఎన్ని ఓట్లు వచ్చాయో దాన్ని బట్టి ప్రాతినిధ్యం ఉంటాయని చెప్పారు. ఉమ్మడి ఏపీ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు మాట్లాడుతూ ప్రత్యేక ఎన్నికల అవసరమని అంబేద్కర్ చెప్పినా గాంధీ, హిందూమహాసభ అంగీకరించలేదని అన్నారు. యూపీఎస్సీ మాజీ సభ్యుడు కెఎస్ చలం మాట్లాడుతూ ఆర్టికల్ 15,16 ప్రకారం రాజకీయ పార్టీల్లోనూ రిజర్వేషన్లు ఉండాలని సూచించారు. రామ్‌మనోహర్ లోహియా సోషలిస్టు పార్టీలో రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు. ఐసీఎస్-ఎస్ఆర్ దక్షిణాది ప్రాంతీయ సంచాలకులు ఎం చెన్నబసవయ్య మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల వ్యవస్థ నిజమైన ప్రాతినిధ్యాన్ని చట్టసభలకు పంపడం లేదన్నారు. తెలంగాణలో 7 శాతం ఉన్న ఓ అగ్రకులానికి 35 శాతం ప్రాతినిధ్యం ఉందని చెప్పారు. 80 శాతం ఉన్న సామాజిక తరగతులకు, 50 శాతం ఉన్న మహిళలకు సరైన ప్రాతినిధ్యం లేదని ఉదహరించారు. సీనియర్ జర్నలిస్టు కె రామచంద్రమూర్తి మాట్లాడుతూ ఎన్నికల పద్ధతిలో లోపాలున్నాయని, వాటిని సవరించాలని సూచించారు. రిజర్వేషన్లు లేకపోతే దళితులకు ఇన్ని సీట్లు ఉండేవి కాదన్నారు. సీడీఎస్ చైర్మెన్ మల్లేపల్లి లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రచయిత రాజశేఖర్ వుండ్రు, సీడీఎస్ డైరెక్టర్ వైబి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కోర్టుకు తీసుకెళ్లకుండా జైలుకెలా తరలిస్తారు?

సర్కారుకు ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రశ్న

- మానవ హక్కుల ఉల్లంఘనపై కోర్టుకు పోతాం
- జైల్లో నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సాధారణంగా పోలీసులు అరెస్టు చేసిన వారిని కోర్టులో హాజరు పరిచి, న్యాయమూర్తి తీర్పు ప్రకారం జైలుకు తరలిస్తారని, టీఆర్ఎస్ పాలనలో అరెస్టు చేసి పోలీసుస్టేషన్ నుండి నేరుగా జైలుకు తరలిస్తున్నారని టీపీసీసీ అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. ఓయూ విద్యార్థి మురళి ముదిరాజ్ ఆత్మహత్య కుపాల్పడితే నివాళులర్పించేందుకు ఓయూకు వెళ్లిన నాయకులను పోలీసులు కొట్టి అక్రమంగా అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారని చెప్పారు. అరెస్టు చేసిన వారిని కోర్టుకు తీసుకెళ్లకుండా జైలు తీసుకపోవడం మానవ హక్కుల ఉల్లంఘన అని, దీనిపై కోర్టుకు పోతామని చెప్పారు. మంగళవారం చంచల్‌గూడ జైల్లో ఉన్న కాంగ్రెస్ నేతలు అద్దంకి దయాకర్, మానవతారాయ్, టీడీపీ నేత ఒంటేరు ప్రతాపరెడ్డితోపాటు 25 మంది విద్యార్థి నాయకులను పరామర్శించారు. ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, గీతారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీలు ఆకుల లలిత, సంతోషకుమార్, న్యాయవాదులు సునీతారావు, దామోదర్‌రెడ్డి, విద్యార్థి నేత బాల లక్ష్మి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్ తదితరులు ములాఖత్‌లో వారిని పరామర్శించారు. అనంతరం ఉత్తమ్ విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు భరోసా కల్పించకపోవడంతో వారు నిరాశకు గురౌతున్నారని చెప్పారు. ఉద్యోగం వస్తుందో రాదోననే అభద్రతాభావంతో విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారని చెప్పారు. ఆత్మహత్యకు పాల్పడిన మురళికి నివాళ లర్పించేందుకు పోయిన నాయకుల పట్ల పోలీసులు క్రూరంగా ప్రవర్తించారని చెప్పారు. చివరకు మురళి సూసైడ్ నోట్‌ను కూడా తారుమారు దుస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. పోలీసులు కూడా తగిన మూల్యం చెల్లించకతప్పదని ఆయన హెచ్చరించారు. ఉద్యోగాలు ఇవ్వలేని కేసీఆర్, కేటీఆర్ సిగ్గుతో తలవంచుకోవాలన్నారు.

పంటల బీమాపై కేంద్రం వైఖరి సరికాదు

- గ్రామాన్ని కాదు..రైతును యూనిట్‌గా తీసుకోవాలి: నిజామాబాద్ ఎంపీ కవిత

నవతెలంగాణ-నిజామాబాద్

పంటల బీమాపై కేంద్ర ప్రభుత్వ వైఖరి సరిగా లేదని నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. నిజామాబాద్ జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ సమావేశం మంగళవారం కలెక్టరేట్ ప్రగతిభవన్‌లో జరిగింది. కేంద్రం నిధులతో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఎంపీ కవిత సమీక్షించారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ.. పంటల బీమాకు గ్రామాన్ని యూనిట్‌గా కాకుండా రైతును యూనిట్‌గా తీసుకుని నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని చెప్పారు. ఓ పక్క మహిళా సాధికారత అంటూనే కేజీబీవీలను ఎత్తివేసిందని విమర్శించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల్లో కోత పెట్టారని, ఫలితంగా కూలీలు నష్టపోయారని అన్నారు. కేంద్రం విడుదల చేయాల్సిన నిధులను విడుదల చేయడం లేదన్నారు. సమావేశంలో జడ్పీచైర్మన్ దఫేదార్ రాజు, మేయర్ ఆకుల సుజాత, ఎమ్మెల్సీ భూపతిరెడ్డి, ఎమ్మెల్యేలు ఆశన్నగారి జీవన్‌రెడ్డి, షకీల్ అమీర్, బిగాల గణేష్ గుప్తా, జడ్పీవైస్ చైర్మన్ సుమనారెడ్డి, డీసీసీబీ చైర్మన్ గంగాధర్ పట్వారీ, ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

గిరిజన సలహామండలి సమావేశం రసాభాస

- జీఓ నెంబర్ 3 పున:పరిశీలించాలి: సీపీఐ(ఎం) ఎమ్మెల్యే సున్నం రాజయ్య
- సమావేశం వాయిదా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గిరిజన సలహామండలి సమావేశం రసాభాస ముగిసింది. జీవో నెంబర్ 3 ను పున:పరిశీలించేందుకు సలహామండలి నిర్ణయం తీసుకుంది. దీనిపై సీపీఐ (ఎం) ఎమ్మెల్యే సున్నం రాజయ్య తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న వారికే ఉద్యోగాలు కల్పించేందుకు 1950లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి జీవో నెంబర్ 3ను తీసుకువచ్చిందని, ఆ జీవోను పున:పరిశీలించాలనుకోవడం సముచితం కాదని, ఇప్పటికే గిరిజనుల మధ్య ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. జీవో నెంబర్ 3ను రద్దు చేస్తే గిరిజనుల మధ్య మరింత ఘర్షణ వాతావరణం నెలకొంటుందని తెలిపారు. సున్నం రాజయ్య అభిప్రాయాన్ని అధికార పార్టీ ఎమ్మెల్యేలు విభేదించారు. జీఓ నెంబర్ 3ను రద్దు చేస్తే సహించబోమని సున్నం రాజయ్య హెచ్చరించారు. దీంతో సమావేశాన్ని జనవరి 24కు వాయిదా వేస్తున్నట్టు సలహామండలి చైర్మెన్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి చందులాల్ ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గిరిజనాభివృద్ధి శాఖ కార్యాలయంలో గిరిజన సలహామండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మినిట్స్‌లో పొందుపర్చకుండానే జీవోనెంబర్ 3ని పున:పరిశీలిస్తామంటూ చైర్మెన్ ప్రకటించారు. దీన్ని సీపీఐ(ఎం) పూర్తిగా వ్యతిరేకించింది.

ఏజెన్సీ ప్రాంతాల్లో పోస్టుల భర్తీ

ఏజెన్సీ ప్రాంతంలోని మెడికల్, పారా మెడికల్ పోస్టులన్నిటినీ భర్తీ చేయబోతున్నట్టు చైర్మెన్ వివరించారు. భద్రాచలం, ఉట్నూరు, ఏటూరు, నాగారం, మన్ననూరు ఐటీడీఏల్లో గిరిజన బాల బాలికలకు ప్రత్యేక నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. పసి పిల్లల విక్రయాలు, మహిళల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు నిఘా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

ఎవడబ్బసొమ్ము

(మొదటిపేజీ తరువాయి)

రుణాల విలువ రూ.3 లక్షల 60 వేల కోట్లు. ఇక్రాతోపాటు ఆర్‌బీఐ నుంచి ఇండియన్ ఎక్స్‌ప్రెస్ తీసుకున్న సమాచారం మేరకు ప్రభుత్వరంగ బ్యాంకులు రైట్ ఆఫ్ చేసిన(బ్యాలెన్స్ షీట్ల నుంచి తొలగించిన) రుణాలు ఈ విధంగా ఉన్నాయి..ప్రభుత్వరంగ బ్యాంకులకు రీ క్యాపిటలైజేషన్‌లో భాగంగా రూ.2.11 లక్షల కోట్ల మూల ధనాన్ని సమకూర్చనున్నట్టు కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది అక్టోబర్‌లో ప్రకటించిన విషయం తెలిసిందే. తిరిగి కొత్త రుణాలు మంజూరు చేయడానికి పీఎస్‌బీలకు వీలు కల్పించేందుకే పునర్‌ధనీకరణకు సంకల్పించినట్టు కేంద్రం తెలిపింది. అయితే, ఉద్దేశపూర్వకంగానే రుణాల ఎగవేతకు పాల్పడుతున్న కార్పొరేట్ సంస్థలకు ముకుతాడు వేయకుండా కేంద్రం సాచివేత ధోరణి అవలంభించడాన్ని ఆర్థిక నిపుణులు జీర్ణించుకోలేకపోతున్నారు. మరోసారి కార్పొరేట్ కంపెనీలకు పెద్ద మొత్తాల్లో రుణాలు మంజూరు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఈ ఉద్దీపనను ఉద్దేశించిందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఏడాది జూన్‌లో 12 బడా ఎగవేత కంపెనీలను ఆర్‌బీఐ గుర్తించింది. వాటిలో ఎస్సార్ స్టీల్, మాన్నెట్ ఇస్పాట్,భూషణ్ స్టీల్, భూషణ్ స్టీల్ అండ్ పవర్ ఉన్నాయి, వీటిపై పీఎస్‌బీలు నేషనల్ లా ట్రిబ్యునల్‌లో కేసులు వేయడంతో విచారణ జరుగుతోంది. ఎగవేత కంపెనీల యజమానులపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టాలకు పదును పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. రైటాఫ్స్ విషయంలో పారదర్శకత లోపించిందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతున్నాయని వారంటున్నారు. త్రైమాసికానికీ, ఏడాదికోసారి రైటాఫ్ చేయడం సరైంది కాదని వారు తెలిపారు. గత 20 ఏండ్లుగా ఐదు లేదా పదేండ్లకోసారి రైటాఫ్ జరిగేదని ఆర్‌బీఐ మాజీ అధికారి ఒకరు తెలిపారు. రాబట్టడం కష్టమైన రుణాలనే రైటాఫ్ చేయాలి. సాంకేతికంగా రైటాఫ్ పారదర్శకమైనది కాదని ఆయన అన్నారు. పరపతి విధాన నిర్వహణను దెబ్బతీస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైటాఫ్‌నకు తాను వ్యతిరేకం కాదని, అయితే..అది అరుదుగా జరగాలని ఆయన స్పష్టం చేశారు. 2017,మార్చి 31 వరకూ రూ.7,65,000 కోట్లుగా ఉన్న నిరర్థక ఆస్తులు(ఎన్‌పీఏ) 2018 మార్చి 31 వరకల్లా రూ.8,80,000 నుంచి రూ.9 లక్షల కోట్ల వరకూ చేరుకోనున్నట్టు ఇక్రా చీఫ్ కార్తీక్ శ్రీనివాసన్ అంచనా వేశారు.



సీఎంది వన్‌మే షో

- విపక్షాలకు విలువనివ్వని కేసీఆర్..
- ఆయన కుటుంబం డెమోక్రసీని ఖూనీ చేస్తోంది
- ధర్నాచౌక్ ఉద్యమాన్ని తిరిగి కొనసాగిస్తాం : సీపీఐ మహాసభల ఆహ్వానసంఘం సన్నాహక సమావేశంలో వక్తలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి కేసీఆర్ విపక్షాలకు కొంచెం కూడా విలువనివ్వటం లేదని సీపీఐ నేతలు విమర్శించారు. ప్రతి విషయంలోనూ ఆయన వన్ మేన్ షో చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సీఎం, ఆయన కుటుంబ సభ్యులు కలిసి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో డెమోక్రసీని బతికించుకునేందుకోసం ఉధృత ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర ద్వితీయ మహాసభలు ఏప్రిల్ ఒకటి నుంచి నాలుగు వరకు హైదరాబాద్‌లో జరగనున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ రాజ్యసభ మాజీ సభ్యులు అజీజ్‌పాషా మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయంలోను, ఆ తర్వాత ఎన్నికలప్పుడు కేసీఆర్.. ప్రజలకు అనేక వాగ్దానాలిచ్చారని గుర్తుచేశారు. వీటిలో కనీసం ఐదు శాతం కూడా అమలు కాలేదని విమర్శించారు. కేవలం హైదరాబాద్‌లోని ఐదీహెచ్ కాలనీలో కొన్ని డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించటం ద్వారా జీహెచ్ఎంసీలో ఓట్లు దండుకున్నారని తెలిపారు. ఇప్పుడు అదే తరహాలో మరోసారి ప్రజలను భ్రమలకు గురి చేయటం ద్వారా రానున్న సాధారణ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు చాలా చైతన్యవంతులని.. అందువల్ల కేసీఆర్ ఆటలు ఇంకెన్నాళ్లో సాగవని హెచ్చరించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ... రెండ్నెల్లపాటు నిర్వహించిన పోరుబాట యాత్ర ద్వారా అనేక ప్రజా సమస్యలను ప్రభుత్వం ముందు ఉంచామని తెలిపారు. వీటిలో ఏ ఒక్క దానిక్కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ సమాధానం చెప్పలేదని అన్నారు. పోరుబాట నేపథ్యంలో ధర్నాచౌక్ ఉద్యమానికి కొంత గ్యాప్ వచ్చిందని తెలిపారు. దాన్ని మళ్లీ కొనసాగిస్తామని వివరించారు. మహాసభల నేపథ్యంలో రాష్ట్రస్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు సమస్యలను గుర్తించి.. ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నేత పువ్వాడ నాగేశ్వరరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గుండ మల్లేశ్, కూనంనేని సాంబశివరావులు పాల్గొన్నారు.

పునరాలోచించాలి

(మొదటిపేజీ తరువాయి)

కోరారు. శరద్ యాదవ్ దేశంలోనే సీనియర్ రాజకీయ నాయకులని, ఉభయసభలకు మొత్తం 11 సార్లు ఎన్నికయ్యారని గుర్తు చేశారు. పార్టీ ఫిరాయింపుల కింద శరద్‌యాదవ్, అలీ అన్వర్‌పై అనర్హత వేటు వేయాలని జేడీ(యూ) సెప్టెంబర్ 2న రాజ్యసభ చైర్మెన్ వెంకయ్యనాయుడుకి ఓ ఫిర్యాదు చేసింది. ఆ ఫిర్యాదుకనుగుణంగా సోమవారం రాత్రి ఇరువురిపై అనర్హత వేటు వేస్తూ చైర్మెన్ నిర్ణయం తీసుకున్నారు. అయితే పార్టీ ఫిరాయింపుల కింద లోక్‌సభ స్పీకర్ వద్ద పలు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, కానీ ఈ అంశంలోనే హడావుడిగా చర్యలు చేపట్టడంలో ఆంతర్యమేంటని ఏచూరి మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ప్రశ్నించారు. రాజ్యసభ నుంచి శరద్‌యాదవ్‌ను, అలీ అన్వర్‌ను తొలగించడం దురదృష్టకరంగా పేర్కొన్నారు. సభ నిర్వహణపై చెర్మెన్ విశేష అధికారాలపై ఎలాంటి సందేహాలు లేవనెత్తకుండా నిబంధనలను పొందుపరిచారని పేర్కొన్న ఏచూరి... అనర్హత ప్రక్రియ గురించి రాజ్యసభ నిర్వహణ నిబంధనల్లోని క్లాజ్-7లో వివరించారని తెలిపారు. క్లాజ్-7 సబ్‌క్లాజ్-4 ప్రకారం ఫిరాయింపు పిటిషన్‌పై ప్రాథమిక విచారణ కోసం చైర్మెన్ ప్రివిలైజ్ కమిటీకి ప్రతిపాదించి నివేదిక కోరవచ్చని తెలిపారు. శరద్‌యాదవ్ కేసు పరిణామాలను పరిశీలిస్తే ఈ వ్యవహారాన్ని ప్రివిలైజ్ కమిటీకి ప్రతిపాదించాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. ప్రివిలైజ్ కమిటీలో దశాబ్దం కాలం పాటు సభ్యునిగా వ్యవహరించానని గుర్తు చేసిన ఏచూరి... శరద్‌యాదవ్ లాంటి వివాదాస్పద వ్యవహారాలను తప్పకుండా కమిటీకి నివేదించాల్సిన అవసరముందని నొక్కి చెప్పారు. కమిటీ నివేదిక అనంతరం చైర్మెన్ తన అధికారాలతో నిర్ణయం తీసుకోవచ్చని వివరించారు.

అప్రజాస్వామిక పాలన

పోలీస్‌రాజ్యం నడిపిస్తున్న సీఎం కేసీఆర్

- దళితులపై పెరుగుతున్న దాడులు
- ఓయూలో పోలీసుల ఓవర్‌యాక్షన్
- ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేయాలి
- జనవరి నుంచి రాష్ట్రవ్యాప్త ఆందోళనలు: టీమాస్



మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన నడుస్తోందని తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక (టీమాస్ ఫోరం) విమర్శించింది. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పోలీస్‌రాజ్యాన్ని నడిపిస్తూ, ప్రజల్ని భయాందోళనలకు గురిచేస్తున్నారన్నారు. మంగళవారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో టీమాస్ ఫోరం కన్వీనర్ జాన్‌వెస్లీ, స్టీరింగ్ కమిటీ సభ్యులు గద్దర్, రాష్ట్ర నాయకులు కె చంద్రన్న, ఆర్ శ్రీరాంనాయక్, పి ఆశయ్య, ఎమ్ శోభన్‌నాయక్, మేధావుల ఫోరం కన్వీనర్ ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వరరావు మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజాసమస్యలపై శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్న ప్రజాసంఘాలు, నాయకులపై దాడులు చేస్తూ, కేసులు పెడుతున్నారని చెప్పారు. ప్రజాందోళనలకు అనుమతులు ఇచ్చి కూడా కేసులు పెడుతున్నారని 'కొలువుల కొట్లాట' బహిరంగసభ ఉదంతాన్ని ప్రస్తావించారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి మురళి ఆత్మహత్యపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వట్లేదనే ఆందోళనతో నిర్మల్ జిల్లాకు చెందిన మరో నిరుద్యోగ బి భూమేష్ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఓయూలో విద్యార్థులు, విద్యార్థిసంఘ నాయకులు టీమాస్ ఫోరం స్టీరింగ్ కమిటీ సభ్యులు అద్దంకి దయాకర్‌తో పాటు జర్నలిస్టులపై పోలీసులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఉద్యోగాలు భర్తీ చేస్తామని టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొందని, అదే విషయాన్ని సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించారని తెలిపారు. 1.07 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని పేర్కొని, మూడున్నరేండ్లలో కనీసం వేలల్లో కూడా ఉద్యోగాలు భర్తీ చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ఉద్యోగ క్యాలెండర్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టీమాస్ ఆధ్వర్యంలో జనవరిలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని చెప్పారు.

మంత్రి లక్ష్మారెడ్డిని బర్తరఫ్ చేయాలి

మహబూబ్‌నగర్ జిల్లాలో దళితవాడకు చెందిన తిరుపతి, రాములుపై దాడి చేసిన రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డిని బర్తరఫ్ చేయాలని టీమాస్ ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. తమ ఊరిలో వారం రోజులుగా మంచినీళ్లు రావట్లేదని అడిగినందుకు బహిరంగంగా మంత్రి వారి చెంప పగుల గొట్టారని తెలిపారు. ఎస్సీఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద మంత్రిపై కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెత్తందారీ పోకడలు పెరిగిపోయి, దళితులపై దాడులు విస్తృతమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు.

అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయండి

సామాజికోద్యమనేత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఈనెల 6వతేదీ రాష్ట్రవ్యాప్తంగా 'సామాజిక న్యాయం-పాలకుల విధానాలు-మన కర్తవ్యం' అనే అంశాలపై సదస్సులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని చెప్పారు. దానిలో భాగంగా బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

సబ్‌ప్లాన్ లేనట్టే

(మొదటిపేజీ తరువాయి)

ప్రజా ప్రతినిధుల సమావేశంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగం, ఉపాధి, పారిశ్రామిక రంగాల్లో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపైనే చర్చ జరిగింది. బీసీలకు సబ్‌ప్లాన్ ఉండాలని ప్రజా ప్రతినిధులు నుంచి వచ్చిన సూచనకు సర్కారు విముఖత చూపింది. సబ్‌ప్లాన్ మినహా మిగతా అంశాలపైనే ప్రజా ప్రతినిధుల కమిటీ ప్రతిపాదనలను రూపొందించింది. ఈ ప్రతిపాదనలను కూడా ఆర్థిక పరిస్థితులకు లోబడే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని బీసీ ప్రజా ప్రతినిధుల సమావేశం అనంతరం ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ తెలిపారు. ఒక్క రోజులో బీసీల సమస్యలకు పరిష్కారం లభించదు. వారి అభివృద్ధికి ఏం చేస్తే బాగుంటుందో మూడు, నాలుగు రోజుల పాటు బీసీ ప్రజా ప్రతినిధులంతా లోతుగా అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తే వెంటనే జీఓలు విడుదల చేసి సిఫార్సులను అమలు చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం నిర్వహించిన బీసీ సమావేశంలో వెల్లడించిన విషయం తెలిసిందే. ద

సెన్సెక్స్ ▼67	నిఫ్టీ ▼10	డాలరుకు రూపాయి విలువ	బంగారం(10.గ్రా)	ఎండ్రి (కేజీ)
32,802	10,118	64.38	రూ. 29,679	రూ. 40,500

కోడిగుడ్లు

హైదరాబాద్	410	విజయవాడ	412
ఒక్కగుడ్డుకు	4.70	చెన్నై	460
వరంగల్	410	ముంబయి	455

ఎగుమతిదారులకు ఊరట..!

కొత్తగా రూ.8,000 కోట్ల ప్రోత్సాహకాలు

- 2015-20పై మధ్యంతర సమీక్ష
- వస్తు రంగానికి 4,567 కోట్లు
- రెడీమేడ్ వస్త్ర విభాగానికి 1,140 కోట్లు



న్యూఢిల్లీ: అంతర్జాతీయ మార్కెట్లో వరుసగా పడిపోతున్న భారత ఎగుమతులకు మద్దతునివ్వడానికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహక చర్యలు ప్రకటించింది. విదేశీ వాణిజ్య విధానం (ఎఫ్‌టీపీ) 2015-20 పాలసీపై మంగళవారం కేంద్ర ప్రభుత్వం మధ్యంతర సమీక్ష చేపట్టింది. ఇందులో పలు నిర్ణయాలు తీసుకున్నారు. వస్తు, సేవల రంగం ఎగుమతులకు ప్రోత్సాహకాలు ఇవ్వనున్నట్లు తెలిపింది. అదే విధంగా ఈ రంగంలో ఉపాధి కల్పన పెంచి, దేశానికి అదనపు విలువ సమకూర్చాలని నిర్ణయించింది. వాస్తవానికి ఈ విధానాన్ని జులై ఒక్కటో తేదినే ప్రకటించాలి. కానీ వస్తు సేవల పన్ను (జీఎస్టీ) అమలు నేపథ్యంలో ఎఫ్‌టీపీ సమీక్షను వాయిదా వేశారు. మధ్యంతర సమీక్ష నిర్ణయాలను ఫారిన్ ట్రేడ్ డైరెక్టర్ జనరల్ అలోక్ చతుర్వేది వెల్లడించారు. అందులోని ముఖ్యాంశాలు..

తాజా సమీక్షలో భాగంగా ఎగుమతిదారులకు కొత్తగా రూ.8,000 కోట్ల ప్రోత్సాహకాలు ఇవ్వనున్నారు. ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై ఎఫ్‌టీపీ దృష్టి పెట్టింది. వీటిల్లో పనిచేసే కార్మికులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించారు. కాగా వస్తు ఎగుమతులకు రూ.4,567 కోట్ల ప్రోత్సాహకాలు అందించనున్నారు. సర్వీసు సెక్టార్‌కు రూ.1,140 కోట్లు అందించనున్నారు. రెడీమేడ్ వస్త్ర రంగానికి ఇంతక్రితం ప్రకటించిన ప్రోత్సాహకాలకు అదనంగా ఈ కేటాయింపులు జరిగాయి. వ్యక్తిగత సర్టిఫికెట్ పథకంలో భాగంగా దిగుమతులకు ఉచిత డ్యూటీ అందిస్తారు. ఎఫ్‌టీపీ ఒక డైనమిక్ డాక్యూమెంట్, ఇందులో రెగ్యూలర్‌గా మార్పులు జరుగుతాయి. దేశానికి కొత్త విలువ జోడించడానికి కృషి చేస్తుంది. మరింత ఉపాధి కల్పన కల్పించడంతో పాటు ఎగుమతులకు ప్రోత్సాహం ఇవ్వనుంది. ఇండియా స్కీమ్ అండ్ సర్వీసు ఎక్స్‌పోర్టు పథకంలో భాగంగా మర్చండైజ్ ఎగుమతిదారులకు 2 శాతం అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వనున్నారు.

మొత్తం భారత జీడీపీలో ట్రేడ్ వాటా 45 శాతంగా ఉంది. ప్రస్తుత ఎగుమతి వస్తువుల్లో ఉన్న 12000 ఉత్పాదనల్లో 8,000 ఉత్పాదనలకు నూతన విధానంలో ప్రోత్సాహకాలు లభించనున్నాయి. తాజాగా ప్రకటించిన ప్రోత్సాహకాల్లో తోలు, పాదరక్షల రంగానికి రూ.749 కోట్లు, వ్యవసాయ, వ్యవసాయ ఆధారిత రంగానికి రూ.1,354 కోట్లు, సముద్ర ఉత్పత్తుల ఎగుమతులకు రూ.759 కోట్లు, టెలికం, ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల రంగానికి రూ.369 కోట్లు, చేతి వృత్తుల కార్పేట్లకు రూ.921 కోట్లు, మెడికల్, సర్జికల్ పరికరాలకు రూ.193 కోట్లు, రెడీమేడ్ టెక్స్‌టైల్ రంగానికి రూ.1,140 కోట్ల చొప్పున ప్రోత్సాహకాలు అందించనున్నారు.

ప్రస్తుత ఏడాది అక్టోబర్‌లో దేశ స్థూల ఎగుమతులు 1.12 శాతం తగ్గి 23 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని కేంద్ర గణంకాల శాఖ గత రెండు వారాల క్రితం వెల్లడించింది. ఇదే సమయంలో దిగుమతులు 7.6 శాతం పెరిగి 37.11 బిలియన్ డాలర్లకు చేరాయి. ఎగుమతులు తగ్గడం, దిగుమతులు పెరగడంతో గత అక్టోబర్‌లో వాణిజ్య లోటు 14 బిలియన్ డాలర్లకు ఎగిసింది. దీంతో లోటు మూడేండ్ల గరిష్ట స్థాయికి చేరినట్టయ్యింది. జీఎస్టీ వల్ల ఎగుమతిదార్లకు ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి రూ.50వేల కోట్ల బకాయిలు (రిఫండ్స్) రావాల్సి ఉంది. దీంతో ఎగుమతిదార్ల వద్ద నగదు లభ్యత తగ్గడంతో ఉత్పత్తి, ఎగుమతులపై ప్రభావం పడుతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

ప్రీ బడ్జెట్ సమావేశం..

న్యూఢిల్లీ: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ ముందస్తు బడ్జెట్ మీటింగ్ కసరత్తులో భాగంగా మంగళవారం వ్యవసాయ రంగ స్టేక్ హోల్డర్స్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ముఖ్య ఆర్థిక సలహాదారు అరవింద్ సబ్రమణ్యన్‌తో పాటు ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల మార్కెట్లోకి వివో7



నవతెలంగాణ, బిజినెస్ డెస్క్: ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ కంపెనీ వివో తెలుగు రాష్ట్రాల మార్కెట్లోకి వీ7 స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసింది. మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ, ఏపీ సీవోవో జేరుసెన్ 'వివో7'ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేరుసెన్ మాట్లాడుతు తెలుగు రాష్ట్రాల మార్కెట్లు తమకు అత్యంత కీలకమైనవని తెలిపారు. వీ7 ధర రూ.18,990గా నిర్ణయించామన్నారు. 5.7 అంగుళాల డిస్‌ప్లే కలిగిన ఈ ఫోన్ ముందు వైపు 24 మెగాఫిక్సల్ కెమేరా, వెనుక వైపు 16 మెగాఫిక్సల్ కెమెరా, 4జీబీ ర్యామ్, 32జీబీ రోమ్, 3000 ఎంఏహెచ్ బ్యాటరీ సామర్థ్యం తదితర ప్రత్యేక ఫీచర్లు కలిగి ఉందన్నారు. యాక్సెస్‌తో మొబైల్ అన్‌లాక్ చేసే సౌకర్యం కూడా ఉందని కంపెనీ పేర్కొంది.

యూకే సంస్థతో హలో కర్రీ జట్టు



నవతెలంగాణ, బిజినెస్ డెస్క్: ఇండియన్ ఫాస్ట్‌ఫుడ్ గొలుసుకట్టు సంస్థ హలో కర్రీ, బ్రిటన్‌కు చెందిన ఫుడ్ అడ్వైజర్‌తో ఒక వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఈవో రాజు భూపతి, ఫుడ్ అడ్వైజర్ సీఈవో కెయిర్న్ లీస్‌తో కలిసి మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా భారతీయ ఆహార పరిశ్రమను ఆధునీకత వైపు తీసుకెళ్లనున్నామన్నారు. ఈ రెండు సంస్థలు తమ ఉమ్మడి పెట్టుబడి ద్వారా కార్యకలాపాలను విస్తరించనున్నాయన్నారు. ఫుడ్ అడ్వైజర్ అనేది వినియోగదారులు ఉపయోగించుకునే యాప్ అన్నారు. ఈ యాప్ ద్వారా ప్రజలకు ఇష్టమైన, సరిపోయే ఆహారాన్ని అందించనున్నామన్నారు. హలో కర్రీ కస్టమర్ల యొక్క ఫుడ్ అలెర్జీకి అనుగుణంగా వారికి తగినంత వైవిధ్యం కలిగిన ఆహారాన్ని అందించేందుకై ఫుడ్ అడ్వైజర్‌తో భాగస్వామ్యం కుదురుకున్నామన్నారు.

కోటిపైగా చేరిన గూగుల్ 'తేజ్' యూజర్లు!

న్యూఢిల్లీ: ప్రముఖ టెక్నాలజీ దిగ్గజం గూగుల్ ఇటీవల తీసుకొచ్చిన మొబైల్ వ్యాలెట్ యాప్ 'గూగుల్ తేజ్'లో 1.2 కోట్ల యాక్టివ్ యూజర్లను కలిగిఉన్నట్టు మంగళవారం ప్రకటించింది. ఇది కూడా కేవలం పదివారాల్లోనే నమోదైనట్టుగా వెల్లడించింది. కాగా ఆన్‌లైన్‌లో బ్యాంక్ ఖాతా నుంచి సొమ్మును సులభంగా బదిలీ చేసేందుకు వీలుగా ఈ ఏడాది సెప్టెంబర్‌లో గూగుల్ 'తేజ్' యాప్‌ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ప్రస్తుత్తం దీంట్లో కీలక మార్పులు చేసే యోచనలో గూగుల్ ఉంది. ఇప్పటి వరకు కేవలం ఇతరులకు డబ్బు పంపించేందుకు మాత్రమే ఉపయోగపడుతున్న ఈ యాప్‌లో ఇకనుంచి రీచార్జులు, బిల్‌పేమెంట్స్ కూడా చేసుకునే సౌలభ్యం తీసుకురానుంది. రానున్న కొన్ని వారాల్లో ఈ సదుపాయం అందరికీ దశలవారీగా అందుబాటులోకి తేనుంది.

మార్కెట్లకు 'ఆర్‌బీఐ' భయాలు



ముంబయి : రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష నేపథ్యంలో మంగళవారం భారత మార్కెట్లు స్వల్ప ఒత్తిడికి గురి అయ్యాయి. ఈ సమీక్షలో ఆర్‌బీఐ పడ్డీ రేట్లను తగ్గించకపోవచ్చన్న అంచనాలు మదుపర్ల విశ్వాసాన్ని దెబ్బతీశాయి. దీంతో బీఎస్‌ఈ సెన్సెక్స్ 67.28 పాయింట్లు తగ్గి 32,802.44కు పడిపోయింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 9.5 పాయింట్లు తగ్గి 10,118 వద్ద ముగిసింది. బీఎస్ఈలో రంగాల వారీగా విద్యుత్ సూచీ 1.06 శాతం, లోహ 0.85 శాతం, క్యాపిటల్ గూడ్స్ 0.62 శాతం, కన్సూమర్ డ్యూరెబుల్స్ 0.61 శాతం చొప్పున పడిపోయి మార్కెట్లను ఒత్తిడికి గురి చేశాయి. బ్యాంకింగ్ సూచీ 0.38శాతం, ఆయిల్ అండ్ గ్యాస్ 0.16 శాతం, వైద్య సూచీ 0.09 శాతం చొప్పున పెరిగాయి. సెన్సెక్స్‌లో ఎస్‌బీఐ 1.92శాతం, భారతీ ఎయిర్‌టెల్ 1.18శాతం, రిలయన్స్ 1.11శాతం, సన్‌ఫార్మా 0.52శాతం, ఐసీఐసీఐ బ్యాంకు 0.38శాతం చొప్పున అత్యధిక లాభాలు అర్జించిన వాటిలో నిలిచాయి. మరోవైపు హీరో మోటోకార్ప్ 2.31శాతం, ఎన్‌టీపీసీ1.7శాతం, డాక్టర్ రెడ్డీస్ 1.61శాతం చొప్పున అధిక నష్టాలు చవి చూసిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి.

ప్యాకేజ్డ్ ఫుడ్ విభాగంలోకి స్వీట్ మ్యాజిక్

- 'రస్క్' వ్యాపారంలోనూ రాణిస్తాం: ఎండీ వరప్రసాద్



నవతెలంగాణ, బిజినెస్ డెస్క్: స్వీట్ మ్యాజిక్ వీట్ రస్క్ ఆవిష్కరణతో ప్యాకేజ్డ్ ఫుడ్ విభాగంలోకి ప్రవేశిస్తున్నట్టు స్వీట్ మ్యాజిక్ ఫుడ్స్ సంస్థ ప్రకటించింది. ముందుగా వీట్ రస్క్ వ్యాపారాన్ని ప్రారంభిస్తున్నామని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఏవీఎస్ వరప్రసాద్ వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లెమన్ సేల్స్ అండ్ డిస్ట్రిబ్యూషన్ ఎండీ వివి రంగారావుతో కలిసి వర ప్రసాద్ మాట్లాడుతూ తమకు ఇప్పటికే తెలంగాణ, ఏపీలో మూడు హోటళ్లతో పాటు స్వీట్ హౌజ్, బేకరీలు ఉన్నాయని తెలిపారు. తమకు ఈ రంగంలో 25 ఏండ్ల అనుభవం ఉందన్నారు. ప్రస్తుతం తమ గ్రూపు రూ.30 కోట్ల టర్నోవర్ కలిగి ఉందన్నారు. తాజాగా దక్షిణాది రాష్ట్రాలను లక్ష్యంగా చేసుకుని వీట్ రస్క్ వ్యాపారంలోకి ప్రవేశించామన్నారు. సెప్టెంబర్ 9 నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి రస్క్ వ్యాపారం ప్రారంభిస్తున్నామన్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో 35వేల అవుట్‌లెట్లలో తమ ఉత్పత్తులు లభించనున్నాయన్నారు.కేవలం రస్క్ వ్యాపారంలోనే 2019 మార్చి కల్లా రూ.100 కోట్ల టర్నోవర్ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

సోలార్ పవర్‌లోకి బాబా రామ్‌దేవ్

న్యూఢిల్లీ : ఇప్పటి వరకు ఆయుర్వేద ఉత్పత్తులను విక్రయించిన యోగా గురు రామ్‌దేవ్ బాబా తన వ్యాపారాన్ని ఇతర రంగాల వైపు విస్తరించే యోచనలో ఉన్నారు. పతాంజలి ఆయుర్వేద లిమిటెడ్ అధిపతి బాబా రామ్‌దేవ్ తాజాగా సోలార్ విద్యుత్ పరికరాల వ్యాపారంలోకి వస్తున్నారని పతాంజలి గ్రూపు సీఈవో ఆచార్య బాలకృష్ణ తెలిపారు. 2006లో పతాంజలిని ప్రారంభించిన రామ్‌దేవ్ ప్రస్తుతం రూ.10,561 కోట్ల టర్నోవర్‌కు చేరారు. 2018 మార్చి నాటికి రూ.20,000-25,000 కోట్ల రెవెన్యూను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ముగిసిన ప్రపంచ తెలుగు మహాసభల రిజిస్ట్రేషన్

- పేర్లు నమోదు చేసుకున్న 6,904 మంది



నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరయ్యేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన గడువు ముగిసింది. మంగళవారం సాయంత్రం ఐదుగంటల వరకు అందిన సమాచారం మేరకు మొత్తం 6,904 మంది పేర్లు నమోదు చేసుకున్నారు. ఆన్‌లైన్ ద్వారా 4,293 మంది, ఆఫ్‌లైన్ ద్వారా 2,611 మంది తెలుగు భాషాభిమానులు పేర్లు నమోదు చేసుకున్నారు. రాత్రి వరకు కూడా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగడంతో ప్రతినిధుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతినిధులకు ప్రత్యేక గుర్తింపు కార్డులను జారీ చేస్తారు. వారికి ప్రపంచ మహాసభలను వీక్షించేందుకు ప్రాంగణాల వద్ద ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేస్తారు. మధ్యాహ్నా భోజనం, రవాణా సౌకర్యం ఉచితంగా అందిస్తారు. బస చేసేందుకు కోరిన వారికి తక్కువ ధరల్లో హోటల్ గదులు అందుబాటులో ఉంటాయి. ప్రతినిధులందరికీ తగిన సౌకర్యాల కల్పన కోసం ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ నందినీ సిధారెడ్డి తెలిపారు. తెలుగు భాషాభిమానులందరికీ ప్రపంచ మహాసభల కోసం ఆహ్వానం పలుకుతున్నామని, ప్రతి ఒక్కరూ సాహిత్య కార్యక్రమాలను వీక్షించవచ్చని అన్నారు.

స్వాగత తోరణాలకు 62 పేర్లు ఖరారు..

ప్రపంచ మహాసభల సందర్భంగా హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేసే స్వాగత తోరణాలకు 62 మంది సుప్రసిద్ధ కవులు, రచయితల పేర్లను తెలంగాణ సాహిత్య అకాడమీ ఖరారు చేసింది. వారి పేర్లను మంగళవారం ప్రకటించింది. హాలచక్రవర్తి, పంప మహాకవి, మల్లియ రేచన, విద్యానాథుడు, ప్రతాపరుద్రుడు, పాల్కూరికి సోమన, బమ్మెర పోతన, గోన బుద్ధారెడ్డి, కుప్పాంబిక, గౌరన, మారన, మాడికి సింగన, గోరివి గోపరాజు, కామినేని మల్లారెడ్డి, భక్తకవి రామదాసు, వట్టికోట ఆళ్వారుస్వామి, కాళోజి, సురవరం ప్రతాపరెడ్డి, పెద్దన, వేమన, మహాకవి శ్రీశ్రీ, సి నారాయణరెడ్డి, భాగ్యరెడ్డివర్మ, గూడ అంజన్న తదితర పేర్లతో తోరణాలను ఏర్పాటు చేయనున్నారు.

నిర్వహణ కోసం ఐదు కమిటీలు

ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఐదు కమిటీలను ఏర్పాటు చేసినట్టు తెలంగాణ సాహితీ అకాడమీ చైర్మెన్ నందినీ సిధారెడ్డి తెలిపారు. పద్య కవితా కమిటీ పది మందితో, వచన కమిటీ పది మందితో, కథా సాహిత్య కమిటీ పదిమందితో, నవలా సాహిత్య కమిటీ 8మందితో, సాహిత్య విమర్శ కమిటీ పది మందితో ప్రకటించారు.


తెలంగాణ ఔన్నత్యాన్ని చాటేలా తెలుగు మహాసభలు : కడియం

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

తెలంగాణ ఔన్నత్యాన్ని చాటేవిధంగా ప్రపంచ తెలుగు మహాసభలు ఉంటాయని డిప్యూటీసీఎం కడియం శ్రీహరి అన్నారు. తెలంగాణ జీవన సౌందర్యాన్ని ప్రపంచానికి తెలియజేసేలా రెండున్నర కోట్ల రూపాయలతో డాక్యుమెంటరీని రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ తెలుగు మహాసభల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి అధ్యక్షతన ఏర్పాటైన సబ్ కమిటీ మంగళవారం ఎల్‌బీస్టేడియంలో సమీక్ష నిర్వహించింది. ఈ సమీక్షలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, సాహిత్య అకాడమీ చైర్మెన్ నందినీ సిధారెడ్డి, ప్రభుత్వ సలహాదారు రమణాచారి, ప్రభుత్వ గ్రంథాలయ సంస్థల చైర్మెన్ శ్రీధర్, తెలంగాణ రాష్ట్ర అధికార భాషా సంఘం చైర్మెన్ ప్రభాకర్‌రావు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

తెలుగు పుష్పం.. తెలంగాణ గుబాళింపు

- ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణలో గ్రంథాలయాల కీలకపాత్ర
- మహాసభల సన్నాహక కేంద్రాలుగా గ్రంథాలయాలు
- కొత్త పుస్తకాల కొనుగోలుకు నోటిఫికేషన్
- రచయితలు వారి రచనలను నమోదు చేసుకోవాలి
- 'నవతెలంగాణ'తో తెలంగాణ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఆయాచితం శ్రీధర్



తెలుగు భాషా పరిరక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగా ఈనెల 15నుంచి 19వరకు హైదరాబాద్‌లో జరిగే ప్రపంచ తెలుగు మహాసభలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలచింది. ఈ మహాసభల నిర్వహణలో గ్రంథాలయాలు కీలక భూమిక పోషిస్తున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచే నిరాధరణకు గురవుతున్న గ్రంథాలయాలు, ఈ మధ్యకాలంలోనే కాస్త గాడిన పడుతున్నాయి. ప్రపంచ తెలుగు మహాసభల నేపథ్యంలో ప్రభుత్వం వాటిపై ప్రత్యేకదృష్టి సారించింది. మహాసభల నిర్వహణలో తెలుగుపుష్పం..తెలంగాణ గుబాలింపు నినాదంతో ముందుకుపోతున్నామంటున్న తెలంగాణ గ్రంథాలయ సంస్థల చైర్మెన్ ఆయాచితం శ్రీధర్‌తో 'నవతెలంగాణ' ప్రతినిధి గంద్ర నవీన్ మాటామంతి మీ కోసం..

మహాసభల నిర్వహణలో గ్రంథాలయాల పాత్ర.?

రాష్ట్రంలో ఉన్న గ్రంథాలయాలు ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణకు సన్నాహక కేంద్రాలుగా మారిపోయాయి. నవంబర్ 14నుంచి గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ప్రపంచ మహాసభల నేపథ్యంలో వాటిని మాసోత్సవాలుగా మార్చి, ఈనెల 14 వరకు నిర్వహిస్తున్నాం. ప్రస్తుతం గ్రంథాలయాలు తెలుగు మహాసభల కార్యక్షేత్రాలుగా మార్చాం. ప్రపంచ మహాసభల విజయవంతం కోసం ప్రభుత్వం జిల్లాకు రూ.70వేల చొప్పున, జిల్లా కలెక్టర్లకు రూ.5లక్షల చొప్పున నిధులు విడుదల చేసింది. తెలంగాణ సాహితీ అకాడమీ చైర్మెన్ నందినీ సిధారెడ్డి నేతృత్వంలో మహాసభల విజయవంతానికి అందరం కృషి చేస్తున్నాం. ఢిల్లీ, ముంబాయి, బెంగళూర్, చెన్నై, విజయవాడలో కోర్ కమిటీ సభ్యులం తెలుగు వారున్న ప్రాంతాల్లో పర్యటించి, తెలుగు మహాసభల్లో పాల్గొనాలని ఆహ్వానించాం.

సభలకు తెలుగువారు కాక ఇంకెవరెవరిని ఆహ్వానిస్తున్నారు..?

ప్రపంచ తెలుగు మహాసభలైనా..భారతీయ భాషల్లోని గొప్పవారందరినీ ఆహ్వానిస్తున్నాం. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, జ్ఞానపీఠ అవార్డు, కాలిదాస్, కబీర్ సమ్మాల్ పురస్కారాలు పొందిన వారందరినీ పిలుస్తున్నాం. లలిత కళల్లో సుప్రసిద్ధులైన వారందరినీ



ఆహ్వానించాం. హైదరాబాద్ నగరంలో ఐదు రోజుల పాటు జరిగే ఈ ప్రపంచ తెలుగు మహాసభలను పండుగగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం ఇప్పటికే రూ.50కోట్లు విడుదల చేసింది.

గ్రంథాలయాల్లో సిబ్బంది లేదు.. కార్యక్రమాల నిర్వహణ ఎలా..?

నాగర్‌కర్నూల్, నిజామాబాద్ మినహా మిగిలిన 29 జిల్లాల్లో గ్రంథాలయాల అధ్యక్షులతో పాటు పాలకవర్గాలను రెండు నెలల క్రితమే ప్రభుత్వం ప్రకటించింది. ఆ రెండు జిల్లాల్లోనూ త్వరలోనే కమిటీలను ప్రభుత్వం నియమించనున్నది. గ్రంథాలయాల్లో సిబ్బంది కొరత వాస్తవమే. అయితే సిబ్బంది, అధికారులు సమన్వయంతో అదనపు బాధ్యతలు తీసుకుని మరీ తెలుగు మహాసభల విజయవంతానికి కృషి చేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో గ్రంథాలయాల్లోనే కలెక్టర్లు సమన్వయ సమావేశాలు నిర్వహించారు.

మూడేండ్లుగా గ్రంథాలయాల్లో పుస్తకాలను కొనుగోలు చేయలేనట్టుంది..?

వాస్తవమే..గత పాలకులు గ్రంథాలయాలను పూర్తిగా విస్మరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటయ్యాక విభజన సమస్యలు, నిధుల పంపిణీ, కేటాయింపు సమస్యలతో పుస్తకాలను కొనుగోలు చేయలేదు. ఈ మధ్యకాలంలో గ్రంథాలయాల అభివృద్ధికి మంచి కృషి జరుగుతున్నది. పుస్తకాల కొనుగోలు కోసం నవంబర్ 29న నోటిఫికేషన్ ఇచ్చాం. ఇక నుంచి రచయితల పుస్తకాలను సక్రమంగా కొనుగోలు చేస్తాం. తెలుగు మహాసభలకు వస్తున్న రచయితలు వారివారి రచనలను హైదరాబాద్‌లోని గ్రంథాలయాల సంస్థ రాష్ట్ర కార్యాలయంలో నమోదు చేయించుకోవాలి.

రాష్ట్ర చైర్మెన్‌గా మీరు నియమితులైనా, సభ్యుల నియామకం జరగలేదు. సంస్థ నిర్వహణ భారంగా లేదా..?

గ్రంథాలయ సంస్థ రాష్ట్ర పాలకమండలి సభ్యుల నియామకం ప్రభుత్వ పరిధిలోనిది. జిల్లాల్లో అయితే ప్రస్తుతం చైర్మెన్లతో పాటు పాలక మండలిని నియామకం జరిగింది. నిర్వహణలో కొంత భారమైనా, ఇష్టంతో పనిచేస్తుంటే అదిపెద్దగా కనిపించదు. సహచరులుంటే కొత్త భారం పంచుకుంటారు. అయితే గ్రంథాలయాలు 23 ఏండ్లనుంచి నిరాదరణకు గురయ్యాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో ఇప్పుడిప్పుడే అవి గాడిలో పడుతున్నాయి. ఏపీలో ఇంకా రాష్ట్ర, జిల్లా సంస్థల్లో చైర్మెన్లతో పాటు పాలకమండళ్లనూ నియమించలేదు.


సంస్థకు నిధులు, భవనాల కొరత ఉందికదా..?

కొత్త జిల్లా కేంద్రాల్లో గ్రంథాలయాల భవనాల నిర్మాణాలకు రూ.1.50కోట్ల చొప్పున మంజూరు చేస్తామని ఇటీవల డిప్యూటీసీఎం కడియం శ్రీహరి ప్రకటించారు. కొత్త జిల్లాలకు ట్రెజరీ అకౌంట్లు వచ్చాయి. దీంతో సెస్ నిధులు కూడా ఎప్పటికప్పుడు వచ్చే అవకాశముంది. హైదరాబాద్‌లోని గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం రూ.9కోట్లు విడుదల చేసింది. రూ.3కోట్లతో చిక్కడపల్లి కేంద్ర గ్రంథాలయాన్ని విస్తరిస్తున్నాం. సికింద్రాబాద్‌లోని ఆదయ్యనగర్‌లోని శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయం స్థానంలో రూ.3కోట్లతో అధునాతన భవనాన్ని నిర్మిస్తున్నాం. ఈవార్షిక సంపత్సరంలో రూ.62కోట్ల పనులకు పరిపాలన అనుమతులొచ్చాయి.

గ్రంథాలయాలకు యువతను రప్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?



ప్రస్తుతం యువత అభిరుచికి, అవసరాలకు అనుగుణంగా పుస్తకాలను ఏర్పాటు చేసేందుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నాం. పాత పది జిల్లా కేంద్రాల్లోని గ్రంథాలయాల్లో కంప్యూటర్లు, ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించాం. కంప్యూటర్ ఆపరేటింగ్‌పై సిబ్బంది శిక్షణ ఇస్తున్నాం. హైదరాబాద్‌లో 20 గ్రంథాలయాలతో పాటు జిల్లా కేంద్రాల్లోని గ్రంథాలయాల్లో ఉచిత వైఫై సౌకర్యం త్వరలో కల్పిస్తున్నాం. హైదరాబాద్‌లోని రాష్ట్ర సిటీ సెంట్రల్ లైబ్రరీల్లో రూ.ఐదు భోజన సౌకర్యం ఏర్పాటు చేశాం. పాత పది జిల్లాల్లో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న వారు టీసాట్ కార్యక్రమాలు చూసేందుకు టీవీలను ఏర్పాటు చేశాం. గ్రంథాలయాల్లో సౌకర్యాలపై దృష్టిసారించాం.


గోబి ఎడారి

గోబి... ఓ మరుపురాని అనుభవం

అన్ని రైలు ప్రయాణాలతో పోలిస్తే ఈ ప్రయాణం చాలా భిన్నంగా, మధురమైన జ్ఞాపకంగా ఉండిపోయింది మా జీవితంలో. నేను మావారు సైబీరియన్ ట్రెయిన్‌లో ఏడు రోజులు అంటే దాదాపుగా వారం పాటు సుదీర్ఘ ప్రయాణం చేసాం. సైబీరియన్ రైలు ఎక్కాలనే మా కోరిక ఇన్ని రోజులకు నెరవేరింది. ఎందుకంటే ప్రపంచంలో అతి పొడవైన రైలు మార్గం కూడా ఇదే. మేం ఆగస్టు 27.2017 న మంగోలియాకి సైబీరియన్ ట్రెయిన్‌లో బయలు దేరాం. ఈ రైలు రష్యాలోని మాస్కో నుండి బయలు దేరి బీజింగ్ వరకు వెళ్తుంది. అయితే మేం మంగోలియా క్యాపిటల్ సిటీ అయిన ఉలాన్‌బాటూర్ స్టేషన్‌లో దిగాం. అక్కడ అందరు మంగోలియా భాషలోనే మాట్లాడుతున్నారు. మంగోలియాలోని ముఖ్యమైన ప్రదేశాలను చూసినట్లైతే గోబి ఎడారి, మార్కోపాలో 17 సంవత్సరాలు కుబ్లైకాన్ దగ్గర నివసించిన స్థలం, ఎడారి గుడారంలో (గేర్) గడపడం, ఒంటెలపై ఎక్కి ఎడారి ప్రాంతాన్ని సందర్శించటం, ఎడారి జంతువులను చూడటం, డైనోసార్ మ్యూజియంలో వాటి అస్థిపంజరాలు, గుడ్లు చూడటం, గుర్రపు బండీలపై స్వారీ చేయడం వంటివి ఎప్పటికీ మరిచిపోలేని మధురమైన జ్ఞాపకాలు...


సైబీరియన్ ట్రైన్



ముగ్గు లేసినట్టుగా కనిపిస్తుంది. కొండపైన అందరూ జారుతూ కేరింతలు కొడుతూ ఆనందిస్తున్నారు. బైక్ రేస్‌లో పాల్గొనడానికి వివిధ దేశాల నుండి చాలా మంది వచ్చారు. కనువిందు చేసిన సూర్యాస్తమయం, బంగారు వర్ణంతో మెరుస్తున్న ఇసుక తిన్నెలు, బంగారు కొండల్లాగా మెరుస్తుండే ఆ అందమైన దృశ్యకావ్యం వర్ణనాతీతం.

ఎర్రటి మట్టి దిబ్బల మీద...

2, 846 మీటర్ల ఎత్తు ఉన్న ఇసుక దిన్నెల పై నుంచి ఓ చక్కటి అమ్మాయి వెంట్రుకలు గాలికి ఎగిరెగిరి పడుతున్నట్లు కనిపించే ఇసుక దిన్నెలను చూసి... 'ఏ దివిలో విరిసిన పారిజాతమో ఏ కవిలో విరిసిన ప్రేమ గీతమో' అని పాడుకుంటూ కిందకి దిగాం. మంగోలియాలో వున్న మూడు అందమైన పర్వతాలలో ఒకటి గోబి అట్లాయి శ్రేణి, డండ్ సికన్. ఇది అతి ఎత్తయిన, సుందరమైన ప్రాంతం.


డైనోసార్ మ్యూజియం

150 సంవత్సరాల కిందట డైనోసార్ అస్థిపంజరాలు దొరికాయి. ఈ అస్థిపంజరాల మీద 1990 లో జురాసిక్ పార్క్ సినిమా కూడా తీశారు. చైనా వారు మంగోలియా వాళ్ళను "బార్‌బరిక్ బ్స్" లేదా "డొంగు" అని పిలుస్తారు. ఇక్కడి గిరిజనులను "చైనీస్ జిజువేన్స్" అని పిలుస్తారు. మంగోలియా, హన్ను, టోబాఉమ్, ఉలిఘర్, ఛంఘీజ్ ఖాన్ సామ్రాజ్యాన్ని 66 సంవత్సరాలు 2,50,000 మంది సైనికులతో ఛంఘీజ్ ఖాన్ పరిపాలించారు. అలాగే రష్యా, చైనాలోని కొద్ది భాగం కాస్పియన్, కాస్ కసస్ యూరప్ మౌంటెన్స్ వరకు అన్నీ ప్రాంతాల్ని గెలిచి మంగోలియన్స్‌కి ఎన్నో సదుపాయాల్ని సమకూర్చారు. ఛంఘీజ్ అంటే పర్షియన్ భాషలో సముద్రం అని అర్థం. ఛంఘీజ్‌ఖాన్ మనుమడు కుబ్లాయిఖాన్ మార్కోపోలో లో 17 సంవత్సరాలు ఉన్నారు. చైనాలోని కొంత భాగాన్ని 34 సంవత్సరాలు పరిపాలించారు. 1294లో కుబ్లాయిఖాన్ చనిపోయారు. 1368లో చైనా వారు మింగ్ రాజు పరిపాలనలో తిరుగుబాటుతో మంగోలియా వారు తిరిగి వారి దేశానికి వెళ్ళిపోయారు.

మరువలేని అనుభూతి...

సాహస యాత్రికుడైన మార్కోపోలో వెనిస్ నగరంలో పుట్టారు. తాతగారితో కలిసి వ్యాపారం నిమిత్తం మంగోలియాకు వచ్చారు. అతను రాసిన రాతల్ని ఆ కాలంలో ఎవరు నమ్మలేదు. అతను చనిపోయిన తర్వాత ఆ రాతలన్నీ ఎన్నో అమూల్యమైనవిగా ప్రజలు గుర్తించారు. మార్కోపోలో 1254–1324 వరకు జీవించారు. యువాన్ డైనాస్టీలో ఎన్నో సంవత్సరాలు పనిచేశారు. మార్కోపోలో జీవించిన మంగోలియా, యువాన్ డైనాస్టీ అనే రెండు ప్రదేశాలకు వెళ్ళాం. మార్కోపో లో సంతకం, సిల్క్ క్లాత్ పై రాసిన ఒక లేఖ ఇప్పటికీ తైవాన్‌లో వుంది. మార్కోపోలో సిల్క్ రూట్ ప్రయాణం కూడా పూర్తి చేసినందుకు ఆనందంతో పరవశించిపోయాం. అంతా ఒక్కసారిగా కాళిదాసు కావ్యాలు వినిపిస్తుంటే నదీమ సరస్సులు నాలోన ఎగిసిపడుతున్నట్లు, ఓహో! నా భావాలను ఎన్ని విధాలుగా వ్యక్తపరిచినా తక్కువే అనిపిస్తుంది. మార్కోపోలో సంచరించిన సిల్క్‌రూట్‌లో ప్రయాణించటం మరువలేని అనుభూతి.

సింగింగ్ దిబ్బలు...

మంగోలియాలో లక్షల కొలది ఒంటెలు ఉన్నాయి. ఒమ్నోగోబిలో 80,000 ఒంటెలు వున్నాయి. ఇక్కడ ఒంటెలు రెండు మూపురాలను కలిగి ఉంటాయి. అక్కడ నుండి దలాన్ జాద్‌గాడ్ అనే ప్రదేశానికి హన్ను ఎయిరో ప్లేన్‌లో వెళ్ళాం. ప్లేన్‌లో ఒక కొరియన్ అమ్మాయి పరిచయమయింది. ఆమెతో పాటు ట్రావెల్ ఏజెంట్‌ను పరిచయం చేసుకున్నాం. ఆ తర్వాత జీపులో నాలుగు రోజులు ఒక ప్యాకేజీలాగ మాట్లాడుకొని ఒమ్నోగోబి, కంగారు దిబ్బలు, ప్లేమింగ్ క్లిఫ్, వాలీ ఆఫ్ యోల్ ప్రదేశాలను సందర్శించాం. కంగారు దిబ్బలు గురువాన్ సైకాన్ నేషనల్ పార్క్ లో ఉన్నాయి. ఇవి 180 మీటర్ల పొడవు, 27 కి.మీ వెడల్పుతో వున్నాయి. అక్కడి గాలి ఒక విధమైన శబ్దంతో పెద్దగా వస్తుంది. అందుకే వాటిని "సింగింగ్ దిబ్బలు" అంటారు. గోబి ఎడారి నుంచి సాయంత్రం ఐదు గంటలకు ఇసుక తిన్నెలు చూడడానికి వెళ్ళాం. అక్కడ 620 మొక్కల జాతులు వున్నాయి. అక్కడి నుండి బయలుదేరే ముందు పెద్ద పెద్ద శబ్దాలు చేసుకుంటూ గాలి గింగుర్లు తిరుగుతూ ఒక పది మీటర్ల ఎత్తువరకు లేచిన ఇసుకను చూసి ఆశ్చర్యానికి లోనయ్యాం. ఇసుక తిన్నెల మీద నడుస్తూ ఉంటే పాదాలు దాంట్లో కూరుకుపోతూ ఉన్నాయి. అక్కడి నుంచి ఒక కొండపైకి ఎక్కాం. కొండపై నుంచి చూస్తే ఎడారి ఒయాసిస్, కనుచూపుమేర వరకు కనిపించే ఇసుక మీద గాలితో ఎవరో గీతలు గీసినట్లుగా,


వ్యాసకర్త


డైనోసార్ గుడ్లు

మొత్తంగా మంగోలియన్స్‌తో పాటలు పాడాం. గుడారంలో రెండు గంటలు వారితో మాట్లాడి రాత్రి 10.30 కి మా గుడారం (గేర్) కు వెళ్లాం. అక్కడి నుండి ఫ్లేమింగ్ క్లిఫ్‌కి బయలు దేరాం. ఆ ప్రాంతానికి మధ్యాహ్నం రెండు గంటలకు చేరుకున్నాం. ఆ దారి పొడవునా గుంతలు, గుట్టలు ఎక్కువగా ఉంటాయి. మార్గమధ్యంలో ఒక గుడారాల యజమాని (అమ్మాయి) దగ్గరకు వెళ్ళాం. ఆ గుడారాల అమ్మాయి వయసు 32 సంవత్సరాలు. ఆమె 40 గుడారాలకు, 30 ఒంటెలకు యాజమాని. ఆ ఒంటెలను చూసుకుంటూ, గుడారాలను అద్దెకిస్తూ ఆ ఎడారిలో జీవిస్తుంది. ఆ అమ్మాయి ధైర్యానికి ఆశ్చర్యపోయాం. బి.బి.సి న్యూస్‌లో కూడా స్టోరీ ఇచ్చారట. ఆ ప్రదేశంలోనే పర్వతాల్లాగా చాలా ఎత్తుగా ఉన్న ఎర్రటి మట్టి దిబ్బల మీద మూడు గంటలు ట్రెక్కింగ్ చేసి ఫొటోలు దిగాం. అక్కడి నుండి గేర్ గుడారానికి వెళ్ళాం. అక్కడే డైనోసార్ అస్థిపంజరాలను చూసాం.

అతి పెద్ద ఎడారి...

మంగోలియన్ గోబి అంటే నీళ్ళు లేనిదని అర్థం. మొత్తం ఏసియాలోనే అతి పెద్ద ఎడారి. అక్కడ స్నో లియోపార్డ్ గొర్రెలు, ఒంటెలు, ఇతర జంతువులు వారం వరకు నీళ్ళు, ఆహారం లేకుండా బతుకుతాయి. ఒంటె మీద మూపురము బలంగా వుంటే ఆరోగ్యం బాగున్నట్లు, కొద్దిగా వంగివుంటే దానికి నీరు, ఆహారం అవసరం అని అర్థం. ఒక్కొక్క ఒంటె 250 కేజీల వరకు బరువు మోయగలవు. ఇక్కడి నుండి మేం వాలీ ఆఫ్ యోల్ కి బయలు దేరాం. పచ్చటి కొండలు కార్పెట్ పరిచినట్లుగా రెండు వైపులా ఎంతో అందమైన అడవి పూలతో రంగవల్లికలులాగ ఎంతో అందంగా వుంది. అలా లోపలికి వెళ్ళిన తర్వాత నేషనల్ పార్క్ బోర్డు వుంది. అక్కడ టిక్కెట్స్ తీసుకొని వ్యాలీలో నడక ప్రారంభించాం. అక్కడికి ట్రెక్కింగ్ చేయడానికి గుర్రాలు వున్నాయి. చుట్టూ ఎత్తైన గ్రానైట్ పర్వతాలు. అక్కడ దారి పొడవునా సెలయేర్లు, ఎటుచూసినా కొండలు పక్షుల కిల కిలరావాలు, నీలాకాశం, జడల బర్రెలు, మేకలు, గుర్రాలు అన్నింటి మధ్య నడిచాం. అయితే జడల బర్రెల్ని చూడగానే భయమేసింది. మొత్తం 50 వరకు వున్నాయి. అవి ఎక్కడ పొడుస్తాయోనని బిక్కు బిక్కుమంటూ నడిచాం.

డైనోసార్ మ్యూజియం...

ఆ కొండల మధ్య ఒక ఆయన చెక్కతో, రాళ్ళతో చేసిన బొమ్మలు అమ్ముతున్నాడు. మూడు బొమ్మలు కొని ఒక ఫొటో దిగి ముందుకు నడిచాం. చివరగా ఒక వాటర్ ఫాల్ చూసి వెనుదిరిగాం. అక్కడి నుండి డైనోసార్ మ్యూజియం కు వెళ్ళాం. అక్కడ డైనోసార్ గుడ్లు చూసి ఆశ్చర్యపోయాను. ఆ గుడ్లన్నీ మీడియం సైజ్ బాల్ లాగా వున్నాయి. మ్యూజియంలో జెడ్ పిల్లనగ్రోవి, అప్పట్లో వాడిన బాణాలు అన్నీ వున్నాయి. అవన్నీ చూసి దలాన్ జాద్‌గాడ్ అనే ప్లేస్‌కి తిరుగు ప్రయాణం సాగించాం. గోబి ఎడారి, రష్యా, సైబీరియా, గోబి ఎడారి, చైనాలోని క్సియాన్ హువాన్‌ష్యాంగ్, మార్కోపోలో నివసించిన స్థలాలు, మంగోలియా ఆహారం, ఎడారిలో గేర్ గుడారంలో నివాసం, జడల బర్రెల మధ్య నడక మరిచిపోలేని జ్ఞాపకాలు. ఇక సైబీరియన్ ట్రెయిన్ పర్యటనతో మా ప్రయాణం ముగించుకున్నాం.

- నర్మదరెడ్డి
✆ 9849018510



ఎన్నో మజిలీలను దాటుకుంటూ...

చాలా రోజుల నుంచి కుటుంబంతో సహా టూర్‌కు వెళ్లాలని ప్లాన్ చేసుకున్నాం. ఆ కోరిక అక్టోబర్ 27.2017 న నెరవేరింది. మా టూర్ లో భాగంగా మహారాష్ట్రలోని షిరిడి, శనిసింగనాపూర్, నాసిక్, అజంతా లను ఎంచుకున్నాం. అక్కడికి చాలామంది దైవ దర్శనానికి వెళ్తారు. అలా మా కుటుంబంలో పెద్దవారు దైవ దర్శనం చేస్తే నేను, అమ్మనాన్న మాత్రం కాస్త భిన్నంగా అక్కడి ఆచారవ్యవహారాలు, సంస్కృతీ, ప్రజల జీవన విధానం గమనించుకుంటూ విదేశీ పర్యాటకులతో కలిసి తిరిగాం. అక్కడ భక్తుల కంటే ఎక్కువ పర్యాటకులే ఉంటారని అక్కడికి వెళ్లాక తెలిసింది. 27 సాయంత్రం సికింద్రాబాద్ నుంచి సాయంత్రం 6:10 గంటలకు అజంతా ఎక్స్‌ప్రెస్ కదిలింది. మా పర్యటనకు 15 రోజుల ముందే రిజర్వేషన్ చేయించుకున్నాం కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంది. మాతో పాటు ఉన్న ప్రయాణికులు చాలా చక్కగా పాటలు పాడుతూ... జోక్స్ వేసుకుంటూ ఆనందిస్తున్నారు. చలికి వేడి వేడి చాయ్.. సమోసాలు.. చిప్స్ ఇలా చాలా తినుబండరాలు వస్తూ ఉన్నాయి. మా బోగిలో అందరం మాట్లాడుకుంటూ టీ తాగాం. కొన్ని గంటలు క్షణాల్లా గడిచిపోయాయి. ఇక ఉదయం 6:30 గంటలకు నాగ్‌సోల్ రైల్వే స్టేషన్‌లో దిగాం. అదే స్టేషన్‌లో మాతో పాటు ఎక్కిన పర్యాటకులు కూడా దిగారు.





నాగ్‌సోల్ నుంచి ప్రయివేట్ వాహనం ద్వారా షిరిడి వెళ్లాం. షిరిడి వెళ్లడానికి గంటన్నర సమయం పట్టింది. షిరిడికి వెళ్లే దారిలో చుట్టూ ఎన్నో గ్రామాలు.. ఆ గ్రామాల్లో కనిపించే వాతావరణం, పంట పొలాలు చూడ ముచ్చటగా ఉన్నాయి. యాంత్రిక జీవితానికి అలవాటు పడ్డ నేను ఇలా పచ్చటి పొలాల మధ్య ప్రయాణం చేయడం కొత్త అనుభూతిని అందించింది. మాతో పాటు వాహనంలో ఒక విదేశీ పర్యాటకుడు, కాలేజీ పిల్లలు ఎక్కారు. కాలేజీ పిల్లలు ఒకరిమీద మరొకరు హిందీలో జోక్స్ వేసుకొని నవ్వుకుంటున్నారు. విదేశీ పర్యాటకుడు వారిని ఇంగ్లీష్ లో కొన్ని ప్రశ్నలు అడిగితే సమాధానం ఇవ్వలేకపోయారు. వారికి అంతగా ఇంగ్లీష్ రాదని అర్థం అయింది. ఆ తర్వాత అతనితో పాటు మేం అక్కడికే వెళ్తున్నామని చెప్పి మాట్లాడుకుంటూ షిరిడికి వెళ్లాం. ఇక అక్కడి ప్రజల వేషధారణ, సంస్కృతి, ఆచారాలు మనకన్నా చాలా భిన్నంగా ఉన్నాయి. ఆహారం విషయానికొస్తే చెరకు రసం ఫేమస్. మిషన్స్ ద్వారా తీసిన చెరకు రసం కన్నా ఎడ్ల మిషన్ ద్వారా తీసిన చెరకు రసం చాలా తిపిగా, టేస్టీగా అనిపించింది.

షిరిడి నుంచి శనిసింగనాపూర్‌కు ప్రయివేట్ వాహనాల ద్వారా వెళ్లాడానికి అవకాశం ఉంటుంది. చాలా తక్కువ ఖర్చుతో కూడిన ప్రయాణం. శనిసింగనాపూర్‌లో ఇండ్లకు తలుపు ఉండవని విన్నాను. ఇప్పుడు కండ్లార చూస్తున్నాం. ఎటువంటి దొంగతనాలు, ఆరాచకాలకు చోటు లేనిది శనిసింగనాపూర్. కాబట్టి అక్కడి ప్రజలు కూడా భయాందోళనలు లేకుండా ధైర్యంగా, ప్రశాంతంగా జీవిస్తున్నారని తెలిసింది. అలాగే శనిసింగనాపూర్‌లో ప్రజల కట్టుబొట్టు బాగుంటుంది. అబ్బాయిలు పంచకట్టుతో టోపి పెట్టుకుంటే, అమ్మాయిలు కుడికొంగు వేసుకొని గోచి కట్టుకుంటారు. పాత సినిమాల్లో చూడటం తప్ప ఇలాంటి ఆచారవ్యవహారాలను ఇప్పుడే ప్రత్యేక్షంగా చూసాం. వాళ్ళ డ్రస్సింగ్‌ను చూసి మా అమ్మ "స్వాతంత్యం రాకముందు దేశంలో వాతావరణం, ఆచారం ఇలాగే ఉంది" అని చెప్పింది. మొత్తంగా శనిసింగనాపూర్ పచ్చటి పంట పొలాలతో కళకళలాడుతూ, ప్రశాంతంగా ఉంది. కొంతమంది భక్తులు శనీశ్వరుడిని దర్శించుకోవడానికి పర్యాటక ప్రియులు మాత్రం అక్కడి ఇండ్లను, సంస్కృతిని తెలుసుకోవడానికి వస్తారు.

శనిసింగనపూర్ నుంచి సాయంత్రం షిరిడికి బయలు దేరాం. షిరిడిలో బస చేసి రాత్రి హోటల్‌లో విశ్రాంతి తీసుకొని మర్నాడు ఉదయం నాసిక్ బయలు దేరాం. నాసిక్ వెళ్లే దారి పొడవునా ఆహ్లాదరకమైన వాతావరణం. కాలుష్యం అనేదే ఏ మాత్రం అక్కడ కనిపించదు. నాసిక్ చేరుకొనే సరికి గంటన్నర సమయం పట్టింది. నాసిక్ నుంచి త్రయంబకేశ్వరం బయలు దేరాం. అక్కడ గంగ జన్మస్థానం ఉంటుంది. అది చూడానికి వచ్చే భక్తులు, విదేశీ పర్యాటకులతో నిరంతరం కిటకిటలాడు ఉంది. అదే రోజు రాత్రి విశ్రాంతి తీసుకొని హైదరాబాద్‌కు బయలు దేరాం. ఇది మాకు చాలా ఆనందాన్నికలిగించిన ప్రయాణం. ఈ ప్రయాణంలో మేం ఎన్నో మజిలీలను దాటుకుంటూ ముందుకెళ్లాం. ప్రతి మజిలీ (ప్రదేశం) మాకు భిన్న సంస్కృతులను పరిచయం చేసింది.

- యస్. వివేక్, హైదరాబాద్



పర్యాటక కార్యక్రమాలు యాంత్రికంగా ఉండకూడదు. రోజువారీ జీవితంలో కన్నా కాస్త వైవిధ్యాన్ని చూపించేవిగా ఉండాలి
- మాసన్ కూలే
సామాజిక విశ్లేషకులు

సహ్యాద్రి పర్వత శ్రేణుల మధ్య విడిది

ప్రకృతికి దగ్గరగా, ఎత్తయిన హిల్ స్టేషన్స్ మధ్య, లోయలు, జలపాతాలతో సహ్యాద్రి పర్వత శ్రేణుల మధ్య విడిది చేయడం ఎంత మధురమైన అనుభూతి. అలాంటి అద్భుతమైన ప్రదేశాలు మీ కోసం...

మాల్‌షేజ్ ఘాట్: సహ్యాద్రి పర్వతశ్రేణిలో ఉన్న ఈ హిల్ స్టేషన్ ఆకుపచ్చని లోయలు, ఎత్తయిన జలపాతాలతో పర్యాటకులను ఆకర్షిస్తుంటాయి. ఇక్కడి పర్వత ప్రాంత అందాలు మనోహరంగా ఉంటాయి. మాల్‌షేజ్ ఘాట్ పూనె నుంచి 130 కిలోమీటర్ల దూరంలో థానే, అహ్మద్ నగర్ సరిహద్దులో ఉంటుంది. ఇక్కడ రిసార్టులు కూడా ఉన్నాయి.



లోనావాలా, ఖాండ్లా: ఇది ముంబైకి చాలా దగ్గరగా ఉంటుంది. ఇక్కడ నేల, నీరు అద్భుత సమన్వయం కనిపిస్తుంది. మాన్‌సూన్‌లో ఈ ప్రదేశం ప్రకృతి సౌందర్యంతో మెరిసిపోతుంది. ఇక్కడ విమానా శ్రయం లేదు. అందుకే ముంబై లేదా పుణె నుంచి రోడ్డు లేదా రైలు ద్వారా వెళ్లాలి. ముంబై నుంచి 83 కిలోమీటర్లు ప్రయాణం కోసం రైలు లేదా లగ్జరీ బస్సు సౌకర్యాలు ఉన్నాయి. భూసీ డ్యామ్, రాజ్‌మాచి వ్యూ పాయింట్, సెలబ్రిటీ వ్యాక్స్ మ్యూజియం మొదలైనవి. ఖాండ్లాలో దర్శ నీయ స్థలాలు. ఇక్కడ విడిది కోసం మహారాష్ట్ర టూరిజం శాఖ హోటళ్లతో పాటు ఇతర హాలిడే రిసార్టులు, ప్రైయివేట్ హోటళ్లు కూడా ఉన్నాయి.

ముల్షీ డ్యామ్: మూలా నదిపై కట్టిన ఈ డ్యామ్ వరకు ముంబై నుంచి కేవలం మూడు గంటల ప్రయాణంతో చేరుకోవచ్చు. ఈ డ్యామ్ మహారాష్ట్ర అంతటికీ విద్యుత్ ఉత్పత్తికి ప్రముఖ వనరుగా నిలుస్తోంది. వర్షాకాలంలో నీరు వేగంగా ప్రవహించడం వల్ల ఎగిసిపడే నీటి తుంపర్ల పర్యాటకులకు మేఘాల్లో తేలుతున్న అనుభూతి కలిగిస్తాయి. ఇది కొత్త పర్యాటక స్థలం. దీనికి సమీపంలో విడిది కోసం అనేక సదుపాయాలు ఉన్నాయి.

కల్‌సుబాయి పీక్: సహ్యాద్రి పర్వతశ్రేణిలోని అత్యంత ఎత్తయిన కల్ సుబాయి పర్వతాన్ని మహారాష్ట్ర ఎవరెస్ట్ అంటారు. ఇక్కడున్న కల్‌సుబాయి హరిశ్చంద్ర గఢ్ వైల్డ్ లైఫ్ శాంక్చురీ చాలా ప్రసిద్ధి చెందినది. ఏడాదంతా ఇక్కడికి ట్రెక్కర్స్ వస్తుంటారు. కానీ మాన్‌సూన్‌లో దీని అందం రెట్టింపు అవుతుంది. ముంబై కి ఇది 152.8 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇక్కడ నివాసం కోసం హోటల్స్, రిసార్టులు ఉన్నాయి. వీటిలో హోటల్ పరిచయ్, హోటల్ రాజ్ ప్యాలెస్ యశ్ రిసార్ట్, ఆదిత్య లాంజ్ అండ్ విస్టా రూమ్స్ మొదలైనవి ముఖ్యమైనవి.

అడ్డంకులు ఉండవు

- పీబీఎల్ నిర్వహణపై ఫ్రాంచైజీలకు బాయ్ లేఖ

న్యూఢిల్లీ : పీబీఎల్ (ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్) నిర్వహణకు ఎలాంటి అడ్డంకులు ఉండబోవని బాయ్ అధ్యక్షుడు హిమంత బిస్వా శర్మ తెలిపారు. ఈ మేరకు ఫ్రాంచైజీ యజమానులకు ఆయన లేఖ రాశారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బాయ్) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న పీబీఎల్ నాల్గో సీజన్ ఈ నెల 23 నుంచి ఆరంభం కానున్నది. 2013లో ఇండియన్ బ్యాడ్మింటన్ లీగ్ పేరుతో నిర్వహించిన టోర్నీకి స్పోర్ట్టీ సొల్యూషన్స్‌తో ఉన్న కాంట్రాక్టును అప్పటి బాయ్ అధ్యక్షుడు అఖిలేశ్ దాస్ గుప్తా రద్దు చేశారు. మూడేండ్ల తర్వాత స్పోర్ట్స్ లైవ్‌తో ఒప్పందం కుదర్చుకుని పీబీఎల్‌ను ఆరంభించింది బాయ్. దీంతో కాంట్రాక్టు నియమాల ఉల్లంఘన కింద పరిహారం కోరుతూ స్పోర్ట్టీ సొల్యూషన్స్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. రూ 2.5 కోట్ల నష్ట పరిహారం ఇవ్వాల్సిందిగా కోర్టు బాయ్‌ను ఆదేశించినా తృప్తి చెందని స్పోర్ట్టీ.. పీబీఎల్ నిర్వహణపై స్టే విధించాలని న్యాయ స్థానాన్ని కోరింది. తదుపరి విచారణ ఈ నెల 11న జరుగనుండగా..పీబీఎల్ నిర్వహణపై బెంగళూర్ బ్లాస్టర్స్ బాయ్‌కు లేఖ రాసింది. ఎటువంటి ఆటంకాలు ఉండబోవని బాయ్ వివరణ ఇచ్చింది.

శ్రీలంక బాధ నిజమే!

న్యూఢిల్లీ : ఢిల్లీలో వాయు కాలుష్యంతో శ్రీలంక రెండో రోజు మైదానంలో మాస్క్‌లు ధరించింది. ఆటగాళ్ల అసౌకర్యంతో మ్యాచ్‌కు పలు మార్లు అంతరాయం కల్గింది. ఫీల్డింగ్‌లో మాస్క్‌లు ధరించిన లంకేయులు, బ్యాటింగ్ చేస్తున్నప్పుడు సాధారణంగానే కనిపించారు. దీనిపై ఇప్పటికే పలు విమర్శలు వినిపిస్తున్నాయి. బీసీసీఐ సైతం శ్రీలంక క్రికెట్ బోర్డును ఈ విషయంపై ఆరా తీసినట్టు సమాచారం!. అయితే, నాల్గో రోజు ఆటలో భారత పేసర్ మహ్మద్ షమి వాంతి చేసుకున్నాడు. దీంతో లంకేయులు సైతం నిజంగానే కాలుష్యంతో ఇబ్బంది పడినట్టున్నారని శిఖర్ ధావన్ అభిప్రాయపడ్డాడు. ' శ్రీలంక ఇబ్బంది పడటం వాస్తవమే కావొచ్చు. ఢిల్లీలో కాలుష్యం లేదని కాదు, నిజానికి శ్రీలంకలో చాలా బీచ్‌లు ఉన్నాయి కాబట్టి సహజంగానే కాలుష్యం స్థాయి తక్కువగా ఉంటుంది. మహ్మద్ షమి ప్రస్తుతం బాగానే ఉన్నాడు. నేడు బౌలింగ్ చేస్తాడు' అని ధావన్ తెలిపాడు.



2818

ఏడాది విరాట్ కోహ్లి మూడు ఫార్మాట్లలో సాధించిన పరుగులు 2818 (11 సెంచరీలు). ఓ ఏడాది అత్యధిక పరుగులు చేసిన జాబితాలో కుమార సంగక్కర (2868), రికీ పాంటింగ్ (2833) కోహ్లి కంటే ముందున్నారు.

610

మూడు మ్యాచుల టెస్టు సిరీస్‌లో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు కోహ్లి. శ్రీలంకతో తాజా సిరీస్‌లో విరాట్ 152.50 సగటుతో 610 పరుగులు బాదాడు.



2-0 లాంఛనమే!

విజయానికి ఏడు వికెట్ల దూరంలో భారత్

అంపైర్ వెలుతురు స్థాయిని అంచనా వేస్తున్నాడు, బహుశా ఆటను నిలిపేసే అవకాశం!. అప్పటికీ 410 పరుగుల ఛేదనలో శ్రీలంక 31/1. ఆఖరి రోజు తొమ్మిది వికెట్లతో డ్రా చేసుకునే ఆశలు లంకలో కనిపిస్తున్నాయి. కానీ అంపైర్ మరో ఓవర్ ఆడేందుకు సిగ్నల్ ఇచ్చేశాడు. బంతి జడేజా చేతిలో.. తొలి బంతికే కరుణరత్నె (13)ను అద్భుతరీతిలో అవుట్ చేశాడు. నాల్గో బంతికి నైట్‌వాచ్‌మెన్ లక్మల్ (0)నూ సాగనంపాడు. 31/3తో లంక పతనం వేగవంతం కాగా, ఆఖర్లో మూడు వికెట్లు కూల్చిన కోహ్లిసేన గెలుపు లాంఛనం చేసుకున్నది. ధావన్, రోహిత్, కోహ్లి అర్ధ సెంచరీలు సహా పుజారా రాణించటంతో రెండో ఇన్నింగ్స్‌లో టీమ్ ఇండియా వేగంగా 246 పరుగులు చేసి డిక్లరేషన్ ప్రకటించింది. 163 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో కలుపుకుని శ్రీలంకకు 410 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. నేడు మరో ఏడు వికెట్లు కూల్చితే కోహ్లిసేన 2-0తో టెస్టు సిరీస్ సాధించనున్నది.

నవతెలంగాణ-న్యూఢిల్లీ

- ఆఖరి ఓవర్లో జడేజా డబుల్ మ్యాజిక్
- శ్రీలంక లక్ష్యం 410, ప్రస్తుతం 31/3
- రాణించిన రోహిత్, ధావన్, కోహ్లి

ఢిల్లీ టెస్టులో టీమ్ ఇండియా గెలుపు దిశగా దూసుకెళ్తోంది. శ్రీలంకు 410 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించిన కోహ్లిసేన.. అప్పుడే మూడు వికెట్లు కూలగొట్టింది. నాల్గో రోజు ఆఖరి సెషన్లో 16 ఓవర్ల పాటు ఆడిన లంకేయులు 31 పరుగులకు మూడు వికెట్లు కోల్పోయారు. లెఫ్టార్మ్ స్పిన్నర్ రవీంద్ర జడేజా (2/5) నాల్గో రోజు ఆట ఆఖరు ఓవర్లో రెండు వికెట్లతో శ్రీలంక మానసిక స్థైర్యాన్ని దారుణంగా దెబ్బకొట్టాడు. మహ్మద్ షమి చూడచక్కని బౌన్సర్‌తో ఓపెనర్ సమరవిక్రమ (5)ను కంగుతినిపించాడు. శ్రీలంక నెగ్గాలంటే ఇంకా 379 పరుగులు చేయాల్సి ఉండగా, కోహ్లిసేన ఏడు వికెట్లు కూల్చితే సరిపోతుంది. ఓపెనర్ శిఖర్ ధావన్ (67, 91 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), రోహిత్ శర్మ (50 నాటౌట్, 49 బంతుల్లో 5 ఫోర్లు), విరాట్ కోహ్లి (50, 58 బంతుల్లో 3 ఫోర్లు) అర్ధ సెంచరీలకు తోడు పుజారా (49, 66 బంతుల్లో 5 ఫోర్లు) రాణించగా రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 246/5 వద్ద డిక్లరేషన్ ఇచ్చింది. ఢిల్లీ టెస్టులో నేడు ఆఖరు రోజు.

జడేజా డబుల్ మ్యాజిక్ : రవీంద్ర జడేజా వరుస వికెట్ల మాయాజాలం శ్రీలంకను కష్టాల్లోకి నెట్టింది!. ఆఖరు రోజు ఆటలో తొమ్మిది వికెట్లతో బరిలోకి దిగాలనుకున్న లంకేయుల ఆశలపై జడేజా నీళ్ల చల్లాడు. వెలుతురు లేమితో ఆటను నిలిపివేయడానికి అనుమతించిన ఆరు బంతుల్లోనే రెండు వికెట్లు కూల్చాడు. కరుణరత్నె ఎల్బ్‌తో వికెట్ కీపర్‌కు దొరికిపోగా, నైట్ వాచ్‌మెన్ లక్మల్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. అంతకముందు మహ్మద్ షమి వేసిన మెరుపు బౌన్సర్‌ను తప్పించుకోజూసిన సమరవిక్రమ (5) అనూహ్యంగా బ్యాట్ ఎడ్జ్ తీసుకోవటంతో గల్లీలో రహానె చేతికి చిక్కాడు. నాల్గో రోజు ఆట ముగిసే సమయానికి ఎంజెలో మాథ్యూస్ (0), డిసిల్వ (13) అజేయంగా క్రీజులో కొనసాగుతున్నారు. నేడు మాథ్యూస్‌కు తోడు చండిమాల్, పెరీరా, రోషన్ సిల్వలను త్వరగా సాగనంపితే తొలి రెండు సెషన్లలోపే కోహ్లిసేన లాంఛనం ముగించే అవకాశం కనిపిస్తోంది!. అంతకముందు ఓవర్‌నైట్ స్కోరు 356/9తో వచ్చిన శ్రీలంక మరో 17 పరుగులు జోడించింది. కెప్టెన్ దినేశ్ చండిమాల్ (164, 361 బంతుల్లో 21 ఫోర్లు, 1 సిక్స్) కెరీర్ అత్యధిక స్కోరు సాధించాడు. మూడు బౌండరీలు బాదిన చండిమాల్.. వీలైనన్ని పరుగులు చేయాలని ఆడాడు. ఇషాంత్ శర్మ లంక సారథి సుదీర్ఘ ఇన్నింగ్స్‌కు ముగింపు పలికాడు. సందకన్ (4) మరో ఎండ్‌లో అజేయంగా నిలిచాడు. శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 373 పరుగులకు ఆలౌట్ కాగా కోహ్లిసేన 163 పరుగుల భారీ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సంపాదించింది.

అందరూ ఆడేశారు : వేగంగా పరుగులు చేసి, శ్రీలంకను భారీ ఛేదనకు పిలువటమే లక్ష్యంగా మరోసారి బ్యాట్ పట్టిన టీమ్ ఇండియా అదరగొట్టింది. మురళీ విజయ్ (9), అజింక్య రహానె (10) త్వరగా నిష్క్రమించినా పరుగుల వేగం ఆగలేదు. ఆరంభంలో నెమ్మదిగా ఆడినా కుదురుకున్నాక శిఖర్ ధావన్ (67) మెరిపించాడు. టెస్టు స్పెషలిస్ట్ పుజారా (49) విచిత్రంగా వచ్చీ రాగానే దూకుడుగా ఆడాడు. మరో ఎండ్‌లో ధావన్ ఇబ్బంది పడుతున్న వేళ.. పుజారా వరుస బౌండరీలతో హోరెత్తించాడు. ఐదు ఫోర్లతో మెరిసిన పుజారా అర్ధ సెంచరీకి ఒక్క పరుగు ముంగిట వికెట్ కోల్పోయాడు. ఓ సిక్సర్ సహా ఐదు ఫోర్లతో ధావన్ రెచ్చిపోయాడు. తర్వాత వచ్చిన కెప్టెన్ కోహ్లి (50) సైతం ఆరంభం నుంచీ పరుగుల వేటలో నిమగ్నమయ్యాడు. విరాట్‌కు రోహిత్ తోడయ్యాడు. దీంతో భారత్ వేగంగా పరుగులు రాబట్టింది. 58 బంతుల్లో 3 ఫోర్లు బాదిన కోహ్లి.. 50 మార్క్ అందుకున్నాక వెంటనే వికెట్ కోల్పోయాడు. రోహిత్ అర్ధ సెంచరీ సాధించగానే కోహ్లి ఇన్నింగ్స్ డిక్లరేషన్ ప్రకటించాడు. అప్పటికే భారత్ 4.70 రన్‌రేట్‌తో 246 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో కలిపి భారత్ 409 పరుగుల ముందంజలో నిలిచింది.



భారత్ తొలి ఇన్నింగ్స్ : 536/7 డిక్లేర్డ్
శ్రీలంక తొలి ఇన్నింగ్స్ : 373 ఆలౌట్

భారత్ రెండో ఇన్నింగ్స్ : విజయ్ (సి) డిక్‌వెల్లా (బి) లక్మల్ 9, ధావన్ (స్టంప్) డిక్‌వెల్లా (బి) సందకన్ 67, రహానె (సి) సందకన్ (బి) పెరీరా 10, పుజారా (సి) మాథ్యూస్ (బి) డిసిల్వ 49, కోహ్లి (సి) లక్మల్ (బి) గమగె 50, రోహిత్ నాటౌట్ 50, జడేజా నాటౌట్ 4, ఎక్స్‌ట్రాలు : 07, **మొత్తం : (52.2 ఓవర్లలో 5 వికెట్లకు) 246 డిక్లేర్డ్.**
వికెట్ల పతనం : 1-10, 2-29, 3-106, 4-144, 5-234. **బౌలింగ్ :** లక్మల్ 14-3-60-1, గమగె 12.2-1-48-1, పెరీరా 11-0-54-1, డిసిల్వ 5-0-31-1, సందకన్ 10-0-50-1.

శ్రీలంక రెండో ఇన్నింగ్స్ : కరుణరత్నె (సి) సాహ (బి) జడేజా 13, సమరవిక్రమ (సి) రహానె (బి) మహ్మద్ షమి 5, డిసిల్వ నాటౌట్ 13, లక్మల్ (బి) జడేజా 0, మాథ్యూస్ నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలు : 0, **మొత్తం : (16 ఓవర్లలో 3 వికెట్లకు) 31.**
వికెట్ల పతనం : 1-14, 2-31, 3-31.
బౌలింగ్ : ఇషాంత్ శర్మ 3-0-6-0, మహ్మద్ షమి 3-1-8-1, అశ్విన్ 5-2-12-0, జడేజా 5-2-5-2.



6 వికెట్లా? 178 పరుగులా?

- రసపట్టులో యాషెస్ గులాబీ టెస్టు

అడిలైడ్ : యాషెస్ రెండో టెస్టు రసకందాయంలో పడింది. తొలి రెండు రోజులు ఏకపక్షంగా సాగిపోయిన ఆడిలైడ్ టెస్టు.. ఇంగ్లాండ్ బౌలర్ల మెరుపులతో కీలక మలుపు తీసుకున్నది. నేడు ఆఖరి రోజు ఆటకు ముందు ఇంగ్లాండ్, ఆస్ట్రేలియాలు విజయానికి సమదూరంలో నిలిచాయి. 354 లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ నాల్గు వికెట్లు కోల్పోయి 176 పరుగులు చేసింది. కెప్టెన్ జోయ్ రూట్ (67 బ్యాటింగ్, 114 బంతుల్లో 9 ఫోర్లు) అజేయ అర్ధ సెంచరీతో ఆడుతున్నాడు. క్రిస్ వోక్స్ (5) కెప్టెన్‌కు అండగా క్రీజులో ఉన్నాడు. కుక్ (16), స్టోన్‌మన్ (36), విన్సె (15), మలన్ (29)లు వికెట్ చేజార్చుకున్నారు. విజయానికి ఇంగ్లాండ్ మరో 178 పరుగులు చేయాల్సి ఉండగా, ఆస్ట్రేలియా 6 వికెట్ల దూరంలో నిలిచింది. మోయిన్ అలీ, బెయిర్‌స్టోలు ఆడాల్సి ఉన్నది. కెప్టెన్ రూట్ క్రీజులో నిలిచి పరుగులు చేయటంపైనే ఇంగ్లాండ్ గెలుపు ఆశలు ఆధారపడి ఉన్నాయి. ఇక అండర్సన్ (5/43), వోక్స్ (4/36) చెలరేగటంతో ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో 138 పరుగులకే కుప్పకూలింది. కానీ తొలి ఇన్నింగ్స్‌లో 442 పరుగులు చేసిన ఆస్ట్రేలియా ఇంగ్లాండ్‌పై పైచేయి సాధించగల్గింది. ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 227 పరుగులకే పరిమితమైన విషయం తెలిసిందే. యాషెస్ చరిత్రలో తొలిసారి ఫ్లడ్‌లైట్ వెలుగుల నడుమ (డేనైట్), గులాబీ బంతితో ఆడుతున్న టెస్టు కావటంతో ఆడిలైడ్‌పై అమిత ఆసక్తి నెలకొన్నది. చాన్నాండ్ల తర్వాత యాషెస్‌లో ఇరు జట్లనూ విజయం ఊరిస్తోన్న వేళ.. నేటి ఆట కోసం అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

బెల్జియం జోరు

- అర్జెంటీనాపై 2-1తో స్పెయిన్ గెలుపు
- హాకీ వరల్డ్ లీగ్ ఫైనల్

3-0తో నెదర్లాండ్స్‌పై సునాయస విజయం

భువనేశ్వర్ : ఓటమన్నదే ఎరుగకుండా వరల్డ్ లీగ్ ఫైనల్‌లో బెల్జియం హాకీ జట్టు దూసుకుపోతున్నది. మంగళవారం జరిగిన ఫుల్ ఏ పోరులో నెదర్లాండ్స్‌ను 3-0తో ఓడించింది. తొలి క్వార్టర్‌లో గట్టి పోటీనిచ్చిన నెదర్లాండ్స్, ఆపై రక్షణాత్మకంగా ఆడటంలో విఫలమైంది. పెనాల్టీ కార్నర్‌ల ద్వారా ప్రత్యర్థికి గోల్స్ సమర్పించుకుని లీగ్‌లో రెండో ఓటమి మూట గట్టుకున్నది. మరో పక్క వచ్చిన అవకాశాలను చక్కగా వినియోగించుకున్నారు బెల్జియం ఆటగాళ్లు. డిఫెన్సివ్‌గా ఆడుతూనే మూడు పెనాల్టీ గోల్స్‌తో విజయం సాధించారు. లీగ్ దశ రెండో పోరులో స్పెయిన్‌ను 5-0తో ఓడించటంలో మూడు గోల్స్ కొట్టి ముఖ్య పాత్ర పోషించిన లూపేర్ట్ లోయిక్ నెదర్లాండ్స్‌పై రెండు గోల్స్‌తో చెలరేగాడు. 19వ నిమిషంలో లోయిక్ పెనాల్టీ గోల్‌తో బెల్జియం గోల్ ఖాతాను తెరిచాడు. విరామానంతరం మైదానంలో దిగగానే మరో పెనాల్టీ కార్నర్ అవకాశం లభించింది. దాన్ని ఒడుపుగా గోల్‌గా మార్చిన లోయిక్ బెల్జియం ఆధిక్యాన్ని రెండుకు పెంచాడు. రెండు నిమిషాల వ్యవధిలో లభించిన మరో పెనాల్టీ కార్నర్ అవకాశాన్ని గోల్‌గా మార్చటంలో బూన్ టామ్ సఫలమయ్యాడు. నెదర్లాండ్ గోల్ కీపర్ వాండర్ వేన్ శామ్ పేలవ ప్రదర్శనకు ఆటగాళ్లు మైదానంలో చురుకుగా కదలకపోవటంతో ఒక్క గోల్ కూడా చేయని నెదర్లాండ్ ఓడింది. మూడు విజయాలు సాధించిన బెల్జియం తొమ్మిది పాయింట్లతో పూల్ ఏ పట్టికలో అగ్ర స్థానంలో కొనసాగుతుండగా నెదర్లాండ్స్ ఒకే ఒక్క పాయింట్‌తో గ్రూప్ అడుగున నిలిచింది. నేడు క్వార్టర్స్‌లో భారత్‌తో బెల్జియం తలపడనున్నది. స్పెయిన్‌తో అర్జెంటీనా హాకీ పోరు రసవత్తరంగా జరిగింది. ప్రథమార్ధం సహా ద్వితీయార్ధం లో సింహ భాగం గోల్స్ చేయలేక చేష్టలుడిగి చూస్తుండి పోయిన స్పెయిన్, 0-1తో వెనుకంజలో ఉన్నది. అయితే మరో పది నిమిషాల్లో ఆట ముగుస్తుందనగా గోల్ చేసి పోటీలోకొచ్చింది. చివరి నిమిషంలో మరో గోల్ కొట్టి అద్భుత విజయాన్ని అందుకున్నది. అర్జెంటీనా తరఫున 21వ నిమిషంలో పారెడెస్ మేటియాస్ ఫీల్డ్ గోల్ చేయగా, స్పెయిన్ తరఫున క్యుమడ పావు (50వ నిమిషం), రోమేయు జోసెప్ (59వ నిమిషంలో) గోల్స్ కొట్టారు.



బెల్జియం గోల్ ప్రయత్నాన్ని అడ్డుకోడానికి నెదర్లాండ్ గోల్ కీపర్ వాండర్ వేన్ విఫల ప్రయత్నం

దురుసుతనానికి ఫలితం

- గుర్‌ప్రీత్‌పై రెండు మ్యాచుల సస్పెన్షన్



బెంగళూరు : బెంగళూరు ఎఫ్‌సీ గోల్‌కీపర్ గుర్‌ప్రీత్ సింగ్ సంధు సస్పెన్షన్‌కు గురయ్యాడు. గోవా ఎఫ్‌సీతో నవంబర్ 30న జరిగిన ఐఎస్ఎల్ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో గుర్‌ప్రీత్ దురుసు ప్రవర్తనపై రిఫరీ ఫిర్యాదు చేయటంతో.. ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (ఏఐఎఫ్ఎఫ్) డిసిప్లినరీ కమిటీ క్రమశిక్షణా చర్యలు చేపట్టింది. అతనిపై రెండు మ్యాచుల సస్పెన్షన్ సహా రూ. 3 లక్షల జరిమానా విధించింది. ఈ మొత్తాన్ని జరిమానా విధించిన పది రోజుల్లోగా ఏఐఎఫ్ఎఫ్‌కు కట్టాలని ఆదేశించింది. అప్పటిదాకా నిషేధం కొనసాగుతుందని స్పష్టం చేసింది. దీంతో నార్త్ ఈస్ట్ యునైటెడ్, పుణె ఎఫ్‌సీలతో జరుగనున్న మ్యాచులకు గుర్‌ప్రీత్ దూరం కానున్నాడు.

బాలికల హాకీ టీమ్ లొల్లి

వివాదంపై విచారణకు సాయ్ ఆదేశం

న్యూఢిల్లీ : భారత బాలికల హాకీ జట్టు వివాదంపై స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా విచారణకు ఆదేశించింది. భారత్ నుంచి పసిఫిక్ స్కూల్ గేమ్స్‌లో పాల్గొనేందుకు ఆస్ట్రేలియా వెళ్లిన (వివిధ పాఠశాలలకు చెందిన) బాలికల జట్టు, భారత ప్రభుత్వం నుంచి తమకు ఎటువంటి సహకారం అందలేదని ఆరోపిస్తున్నట్టుగా ఉన్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఆ జట్టు, కోచ్‌లు తమను సంప్రదించలేదనే విషయాన్ని సాయ్ ఇదివరకే ట్విటర్ వేదికగా తెలియ జేసింది. అయితే క్రీడా శాఖ మంత్రి రాథోర్ ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. విదేశంలో భారత్ పరువు తీసే చర్యగా పలువురు పేర్కొంటున్న ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు.



పాలనలో ఫెయిల్ అయితే పంచ్ పడుద్ది!

భోపాల్‌లోని బాక్సింగ్ అకాడమీలో కేంద్ర క్రీడాశాఖ మంత్రి, మాజీ ఒలింపియన్ రాజ్యవర్ధన్ సింగ్ రాథోర్‌తో ఔత్సాహిక యువ బాక్సర్ పంచ్ పవర్ (సరదాగా)

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State Editor : S.Veeraiah.Tel Tel/2014/59462.



అంబేడ్కర్ 62వ మహా పరి నిర్వాణ్ దివస్ సందర్భంగా బుధవారం పార్లమెంట్ భవన్‌లో నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి కోవింద్, ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ప్రధాని నరేంద్రమోడీ

Estd. 1938

ఆంధ్రప్రభ

www.prabhanews.com

Journalism first!



సంపుటి: 60 • సంచిక: 332 • గురువారం 7 డిసెంబర్ 2017 • విజయవాడ ❊ పేజీలు: 22 • వెల: 5.00 • Published from: Vijayawada | Kurnool | Hyderabad | Guntur | Rajahmundry | Visakhapatnam | Tirupati | Karimnagar | Suryapet | Anantapur | Nellore | Nizamabad

ముహూర్తం శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయణం, హేమంతఋతువు, మార్గశిర మాసం, తిథి: బహుళ చవితి మ. 12.58 వరకు, అనంతరం పంచమి; నక్షత్రం: పుష్యమి రా. 2.08 వరకు, అనంతరం ఆశ్లేష; అమృతకాలం: రా. 8.00 నుండి 9.30 వరకు; వర్జ్యం: మ. 11.07 నుండి 12.37 వరకు; దుర్ముహూర్తం: ఉ. 10.00 నుండి 10.14 వరకు, మ. 2.25 నుండి 3.09 వరకు; రాహుకాలం: మ. 1.30 నుండి 3.00 వరకు; యమగండం: ఉ. 6.00 నుండి 7.30 వరకు



మాది బెస్ట్ ఇండస్ట్రీ పాలసీ

కొరియా పారిశ్రామిక వేత్తలతో సీఎం

• పెట్టుబడులకు ఏపీ బెస్ట్ • కియో మోటార్స్ ప్రశంసలు • మూడు నెలల్లో భూములిచ్చారు • శరవేగంగా అభివృద్ధి చేసిచ్చారు • మరిన్ని పెట్టుబడులు పెడుతున్నాం • సోలార్ రంగంపై ఓసీఐ ఆసక్తి • పరిశ్రమల స్థాపనకు ఎల్‌జి సంసిద్ధత • అతిపెద్ద లాజిస్టిక్ సంస్థతో భేటీ • ముగిసిన బాబు కొరియా పర్యటన

అమరావతి, ఆంధ్రప్రభ : ప్రపంచంలోనే అత్యు త్తమ పారిశ్రామిక విధానాన్ని నవ్యాంధ్రలో తాము అమలు చేస్తున్నా మని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా ఆయన పలువురు పారి శ్రామిక వేత్తలతో సమావేశమయ్యారు. పెట్టుబడులతో వస్తే మిగిలిన అన్ని ఏర్పాట్లను సత్వరం ఏర్పాటు చేస్తామని, ఎటు వంటి ఇబ్బందులెదురైనా తాను స్వయంగా పట్టించు కుంటానని సీఎం అన్నారు, కాగా భారతదేశంలో పెట్టు బడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ బెస్ట్‌ప్లేస్ అని, ఈ విషయాన్ని గుర్తించి మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు

➪ 2వ పేజీలో...



మోగిన డీఎస్సీ గంట

12,370 టీచర్ పోస్టుల భర్తీ

• నిరుద్యోగులకు తీపి కబురు • 12,370 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ • వచ్చే జూన్ నాటికి పోస్టింగ్‌లు • 26 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు • మార్చి 23, 24, 26 తేదీల్లో రాతపరీక్ష

7

డ్రోన్లతో పిచికారి

ప్రజారోగ్యానికి పెనుముప్పు!

• శ్రమ, వ్యయం కలిసొచ్చినా దీర్ఘకాలిక ఇబ్బందులు • కేరళలో వికటించిన ప్రయోగం • జంతుజాలంపై తీవ్ర ప్రభావం • ప్రాణాంతక వ్యాధులతో ఇబ్బందులు • 'భోపాల్' ప్రమాదం ఇటువంటిదే • పర్యావరణ నిపుణులతో ముందుగా చర్చించాలని సూచనలు




(అమరావతి, ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి)

దేశవ్యాప్తంగా వాయు కాలుష్యం పెరుగు తోంది. రాజధాని ఢిల్లీ నుంచి దాదాపు అన్ని రాష్ట్రా ల్లోని ప్రధాన నగరాలు, పట్టణాలన్నీ వాయు కాలు ష్యంతో అలమటిస్తున్నాయి. అంతర్జాతీయ సగటుతో పోలిస్తే భారత్‌లో వాయు కాలుష్యం 87శాతం అధికంగా ఉంది. జాతీయ సగటుతో పోలిస్తే ఢిల్లీలో 314శాతం అధికంగా కాలుష్యముంది. అలాగే దక్షి ణాది రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తమిళనాడుల్లో కూడా వాయు కాలుష్యం జాతీయ సగటుకు మించిపో యింది. ముఖ్యంగా పరిశ్రమలు అధికంగా ఉన్న విశాఖపట్నం పరిసరాల్లో వాయు కాలుష్యం తీవ్రం గా ఉంది. విజయవాడ, గుంటూరు, ఏలూరు, నెల్లూ రు, రాజమహేంద్రవరంలలో కూడా కాలుష్యం అనూహ్యంగా పెరిగింది. ఇటీవల వాయు కాలుష్యం కారణంగా ఢిల్లీలో జనజీవనం స్తంభించింది. క్రికెట్ మ్యాచ్ కూడా జరపలేని పరిస్థితి నెలకొంది. వాయు కాలుష్యం కారణంగా విదేశీ యాత్రికుల రాకతగ్గింది. ఇందుకు పరిశ్రమలు, జలవ్యర్థాల్తో పాటు వ్యవ సాయంలో వినియోగిస్తున్న పురుగుల మందులు, కోతలనంతరం మిగులు గడ్డిని దగ్ధం చేయడం ద్వారా వెలువడుతున్న కార్బన్ డయాక్సైడ్, నైట్రో జన్ వంటి వాయువులే కారణం. గతంలో కోతలన్నీ చేతుల్తోనే జరిగేవి. దీంతో మొక్క కుదుళ్ళ వరకు పట్టి కోసేవారు. కానీ కూలీల వేతనాలు పెరగడంతో వ్యవ సాయ ఉత్పాదక వ్యయం తగ్గింపుతో పాటు వేగం పెంచేందుకువీలుగా కోతల యంత్రాలు బరిలో దిగాయి. యంత్రాల ద్వారా జరిపే కోతలనంతరం భూమ్లున్ంచి ఒక అడుగు పొడవున గడ్డి పిలకలు మిగిలిపోతాయి. వీటిని లాగించేందుకు కూలి అధి కంగా అవుతుంది. దీన్ని దృష్టిలోపెట్టుకుని గతకొన్నే ళ్ళుగా ఈ గడ్డి మొలకల్ని పొలాల్లోనే దగ్ధం చేస్తు న్నారు. దీన్నుంచి పెద్దమొత్తంలో కార్బన్ డయా క్సైడ్, నైట్రోజన్‌ల్తో పాటు ఆయా మొక్కలపై చల్లిన రసాయనాల తాలూకూ వాయువులు కూడా వెలు వడి వాతావరణంలో

➪ 3వ పేజీలో...

మేము పార్టీల పక్షం కాదు..

ప్రజా పక్షం!



• ప్రజా శ్రేయస్సు కోసమే టీడీపీ- బీజేపీకి మద్దతిచ్చా • రాష్ట్ర విభజనలో బీజేపీ తప్పూ ఉంది • పాలకుడు అవినీతిపరుడైతే ప్రజలపై ప్రభావం • జగన్‌ని సమర్థించేందుకు భయమేసింది • పాదయాత్రలు చేస్తేనే సీఎంలు కాలేరు • మార్పుకోసం చిరంజీవి ప్రయత్నించారు • ఆయనకు కొందరు తీవ్ర దోహం చేశారు • వాళ్లందరికీ గుణపాఠం నేర్పుతా • అనుభవం లేకుండా పదవులు కోరుకోరాదు • చంద్రబాబు గురించి నాకు తెలుసు... • ప్రజా సమస్యలపై పోరాటానికే జనసేన ఆవిర్భావం • ఉత్తరాంధ్ర సమన్వయకర్తల భేటీలో జనసేనాని • డీసీఐ కార్మికుల రిలేదీక్షలకు మద్దతు



విశాఖపట్టణం, కెఎన్ఎన్: తాను ఏ పార్టీ పక్షం కానని, ప్రజాపక్షమని జనసే అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తాను ప్రజాపక్షమని, తెలుగు రాష్ట్రాల ప్రజల పక్షమని, భారతదేశ ప్రజల పక్షమన్నారు. ఈ దేశానికి ఒకే నది సరిపోదని... పలు నదులు ఉన్నట్టే దేశంలోనూ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి పలు పార్టీలు అవసరమన్నారు. సమస్యల గురించి మాట్లాడితే తనకు అనేక ఇబ్బం దులు ఎదురవుతాయని చెబుతున్నారని, అయితే, బెదిరిస్తే భయపడే మనస్తత్వం తనది కాదని పవన్ అన్నారు. తాను భవిష్యత్తులో ఏమి చేయగలనో కూడా చేసి చూపిస్తానన్నారు. ప్రజల కోసం రక్తం కూడా ధారపోస్తానని, ప్రజల పార్టీకి కుల మతాలు ఉండవన్నారు. తనకు ముఖ్యమంత్రి చంద్రబాబు కాని, ప్రధాని మోడీ కాని బంధువులు కాదన్నారు. తాను సొంత కుటుంబాన్ని

➪ 3వ పేజీలో...

24 గంటల్లోగా తీవ్ర వాయుగుండం

• 8, 9 తేదీల్లో తెలుగు రాష్ట్రాలపై ప్రభావం

వివరాలు 7 లో...



సలహా సంఘాల జాడేదీ?



• ఏకపక్షంగా అధికార వ్యవస్థ • ప్రశ్నించినా మిగిలేది అవస్థలే • ప్రజా ప్రతినిధుల ఒత్తిడి శూన్యం • ఆస్పత్రుల నుంచి ప్రజా పంపిణీ... • రవాణా నుంచి విద్యుత్ రంగం వరకూ అదేతీరు • సలహా మండళ్ల పునరుద్ధరణతోనే పథకాల అమల్లో పారదర్శకత

(అమరావతి, ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి)

ప్రభుత్వ నిర్దేశిత కార్యక్రమాల్ని అమలు చేసే కార్యనిర్వహణా వ్యవస్థకు తగిన సలహాలు, సూచన లివ్వడంతో పాటు ఎప్పటికప్పుడు లోపాల్ని ఎంచి సరిచేసేందుకు వీలుగా గతంలో సలహా సంఘాలుం డేవి. వీటికి చట్టబద్ధత ఉండేది. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల్తో పాటు పేరెన్నికగన్న సామాజిక సేవాసంస్థలకు ఇందులో భాగస్వామ్యం కల్పించేవారు. అలాగే ఆయా రంగాల్లో నిష్ణాతుల్ని కూడా సభ్యులుగావేసేవారు. ఈ సలహా సంఘాలు నెలవారీ సమావేశాలు జరిపేవి. పథకాల అమలు, కార్యక్రమాల నిర్వహణలో తమ దృష్టికొచ్చిన సమస్యల్ని ఇందులో చర్చించే వారు. పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యల్ని సూచించేవారు. క్షేత్రస్థాయిలో నేరుగా ప్రజల్తో తమకున్న అనుబం ధాల దృష్ట్యా మరింత సమర్థవంతమైన సేవలకు తగిన సలహాలు అందించేవారు. ఈ సూచనలకు మీడియా కూడా విస్తృత ప్రచారం కల్పించేది. ప్రభుత్వం కూడా వీటిని పరిగణనలోకితీసుకుని పథకాల అమలు నియమనిబంధనల్లో జతచేసేది. రాష్ట్ర విభజనానంతరం ఆంధ్రప్రదేశ్‌లో ఈ సలహా సంఘాల జాడ లేకుండాపోయింది. ఈ సంఘాల ఏర్పాటును ప్రభుత్వం పక్కనపెట్టేసింది.

ఇటీవల కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో నవజాత శిశువు అపహరణకు గురైంది. గతంలో గుంటూరు ఆసుపత్రిలో ఎలుకలు ఓ పసికందును దారుణంగా గాయపర్చి మరణానికి గురిచేశాయి. మరికొన్ని ఆసు పత్రుల్లో పాములు

➪ 3వ పేజీలో...

అరబ్‌లో అగ్గి




మధ్యప్రాశ్చ్యంలో ట్రంప్ మరో చిచ్చు

• ఇజ్రాయెల్ రాజధానిగా జెరూసలేం • ఎన్నికల హామీకి కార్యరూపం • అమెరికన్ ఎంబసీ తరలింపు • అరబ్ దేశాల్లో ఆగ్రహావేశాలు • పాలస్తీనా తీవ్ర నిరసన • శాశ్వత పరిష్కారం కావాలి: పోప్

(న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి)

ఉత్తరకొరియా, అమెరికాల మధ్య పచ్చగడ్డివేయ కుండానే భగ్గుమంటోంది. ఎప్పుడు కిమ్, ట్రంప్ ప్రత్య క్ష పోరుకు దిగుతారోనని ప్రపంచం ఆందోళన చెందు తోంది. ఈ రెండు దేశాల మధ్య యుద్ధమంటూ వస్తే అది వాటికే పరిమితం కాదు. ప్రపంచ యుద్ధంగా మారే సంకేతాలు కనిపిస్తున్నాయి. గతంలోలా స్టెన్ గన్‌లు, మిస్సైళ్ళతోనే ఈ యుద్ధం పరిసమాప్తం కాదు. రసాయన, బయో ఆయుధాలతో పాటు అణ్వాయు ధాల ప్రయోగానికి కూడా రెండు దేశాలు వెనుకాడ కపోవచ్చని అంతర్జాతీయ సమాజం ఆందోళన చెందు తోంది. గత నెలరోజులుగా అటు ట్రంప్, ఇటు కిమ్ ఇద్దరి మధ్య మాటలు కోటలు దాటకపోవడంతో కాస్త ఊపిరి పీల్చుకుంటున్న

➪ 3వ పేజీలో...



బూసన్ - కృష్ణపట్నంల మధ్య జలరవాణా

● కేన్సర్ చికిత్సకు గ్రీన్‌క్రాస్ సెల్ సంస్థతో భేటీ ● ఏపీకి రండి... అన్నీ మేమే చూసుకుంటాం ● యంగ్ ఒన్ సంస్థ ప్రతినిధులకు సీఎం భరోసా

అమరావతి, ఆంధ్రప్రభ: దక్షిణ కొరియాలోని వాణిజ్య రాజధానిగా పేరుగాంచిన బూసన్ నగరం నుండి ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణపట్నం ఓడ రేవుకు జల రవాణా చేసేలా ప్రతిపాదనలు తయారు చేయనున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా బుధవారం ఆయన పలు సంస్థల ప్రతినిధులను కలిశారు. వారితో భేటీ అనంతరం జరిగిన ద్వైపాక్షిక సమావేశాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, దక్షిణ కొరియాలోని పలు కంపెనీల ప్రతినిదులతో భేటీ సందర్భంగా బూసన్ టు కృష్ణపట్నం రవాణాకు అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా కియో మోటార్స్ బిజినెస్ సెమినార్లో కృష్ణపట్నం ఓడరేవు గురించి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ పోర్టు అభివృద్ధి పనులపై సీఈవో అనిల్ ఎండూరితో ప్రజెంటేషన్ చేయించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బూసన్, కృష్ణపట్నం పోర్టుల అనుసంధానం చేయడం ద్వారా ఇరు ప్రాంతాల మధ్య వ్యాపార, వాణిజ్య పరమైన అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. బుసన్ నుంచి కృష్ణపట్నంకు ప్రయాణా సమయం లెక్కించాలని సూచించారు. అనంతరం శ్రీ సిటీ సెజ్‌పై సంస్థప్రతినిదులప్రజెంటేషన్ ఇచ్చారు. వీడియో ద్వారా శ్రీ సిటీ గురించి వివరించారు. కాకినాడలో ఏర్పాటు చేస్తున్న స్పెషల్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్‌పై జీఎంఆర్ సంస్థ ప్రజెంటేషన్ ఇచ్చింది. సెమినార్ అనంతరం ముఖ్యమంత్రి ద్వైపాక్షిక సమావేశాల్లో పాల్గొన్నారు. తొలుత గ్రీన్ క్రాస్ సెల్ సంస్థ ఎండీ లీ డక్ జూ తో ముఖ్యమంత్రి బేటీ అయ్యారు. కాన్సర్ వ్యాధి చికిత్సకు సంబంధిం చిన ఔషదాలపై పరిశోధన, ఉత్పత్తిలో గ్రీన్ క్రాస్‌సెల్ పేరుగాంచిన సంస్థగా గుర్తింపు పొందింది. దక్షిణ కొరియాలో వీరి ఔషదాలు విస్తృత ప్రాచుర్యంలో ఉన్నాయి. లివర్, ప్రాంక్రియాటిక్ క్యాన్సర్ చికిత్సకు గ్రీన్ క్రాస్ సెల్ మందులు ప్రసిద్ధిగాంచాయి. సింగపూర్‌లో తమ ఉత్పత్తులు ప్రవేశపెట్టామని, తూర్పు ఆసియా దేశాలలో వ్యాపారాభివృద్ధికి ఆసక్తిగా ఉన్నామని ఈ సందర్భంగా లీ డక్ జూ ముఖ్యమంత్రికి తెలిపారు.

అనంతరం యంగ్ ఒన్ సంస్థ చైర్మన్ సన్ కియాక్ అతని బృందంతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. సన్ కియక్ మాట్లాడుతూ, బాంగ్లాదేశ్ కేంద్రంగా గత 35 ఏళ్ళుగా పని చేస్తున్నామని తెలిపారు. గతంలో ఒక మారు తాము చెన్నై, కోయంబత్తూరులలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రయత్నించామని, అయితే, అక్కడ పరిస్థితులు అనుకూలించక విరమించుకున్నట్లు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా ఎటువంటి భయాందోళనలు అవసరం లేకుండా ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ముఖ్యమంత్రి వారిని కోరారు. ఏపీకి వస్తే తాము అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. టెక్స్‌టైల్స్, అపెరల్స్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార అవకాశాలున్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. మంచి మౌలిక సదుపాయాలున్న శ్రీ సిటీ వంటి పారిశ్రామిక నగరం తమ దగ్గర ఉందన్నారు. ఫాక్స్ కాన్ ఏపీకి రావడానికి తాము ఫెసిలియేట్ చేస్తామన్నారు. కియా ఇప్పటికే తమతో ఉందని గుర్తుచేవారు. ఏపీలోని అవకాశాలను విశాఖ భాగస్వామయ్య సదస్సుకు వచ్చి స్వయంగా పరిశీలించాలని ముఖ్యమంత్రి వారికి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు.

అంతర్జాతీయ కార్ల సంస్థ 'కామా' ప్రతినిధులతో...



కొరియాలో జాతీయ కార్ల తయారీ సంస్థ 'కామా' డిప్యూటీ డైరెక్టర్ జనరల్ కిమ్ యాంగ్ హ్యూస్‌తో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. కియా ఏపీలో అడుగుపెట్టిన తరువాత చాలా మంది కొరియన్ ఆటోమోబైల్ తయారీదారులు ఆంధ్రప్రదేశ్‌లో ఆసక్తి చూపుతున్నారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలిపిన కిమ్ తెలిపారు. ఇప్పటికే యూరోపియన్ మార్కెట్‌పై దృష్టి సారించిన కొరియన్ కంపెనీలు భారత్ రావడానికి ఆసక్తిగా ఉన్నాయని కిమ్ చెప్పారు. త్వరలోనే తమ ప్రతినిదులను ఆంధ్రప్రదేశ్ పంపుతామని ఈ సందర్భంగా కిమ్ ముఖ్యమంత్రికి తెలిపారు. తదనంతరం హుందాయ్ మార్చంట్ మెరైన్ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ సూ హో కిమ్, జనరల్ మేనేజర్ డేవిడ్ సియోన్‌లతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఏపీలో పోర్టుల విస్తరణ, కంటైనర్ బిజినెస్‌కు గల అవకాశాలను ముఖ్యమంత్రి వారికి ఈ సందర్భంగా వివరించారు. ఆంధ్రప్రదేశ్ పోర్టులు డీప్ పోర్టులని తెలిపారు. ఇవి ఇతర పోర్టులతో మంచి అనుసంధానం కలిగి ఉన్నాయని చెప్పారు. విశాఖ-చెన్నై కారిడార్, బెంగళూరు-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్లు తమకు అదనపు బలం కాగలవని వివరించారు. ఈ కారిడార్లు నుండి జరిపే ఎగుమతుల ద్వారా కొర్గో వ్యాపారానికి విస్తృత అవకాశాలున్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. ఎయిర్ పోర్టులు, రోడ్ నెట్‌వర్క్, అంతర్గత జల రవాణా, ఇండస్ట్రియల్ కారిడార్లు, స్పెషల్ ఎంప్లాయిమెంట్, ఎకనమిక్ జోన్లు, శ్రీ సిటీ మొదలైనవన్నీ ఏపీలో కార్గో బిజినెస్‌కు సానుకూలాంశాలని వారికి ముఖ్యమంత్రి వివరించారు. ఈ సందర్భంగా కృష్ణపట్టణం పోర్టును భారత్‌లో తమ ట్రాన్స్‌షిప్‌మెంట్ హబ్‌గా మార్చుకోవాలని భావిస్తున్నట్లు 'కామా' డిప్యూటీ డైరెక్టర్ జనరల్ కిమ్ తెలిపారు. గత రెండేళ్ళలో భారత్‌లో తమ వ్యాపారం 50 శాతం పెరిగిందని తెలిపారు. ఇతర మార్కెట్లతో పోలిస్తే ఇండియన్ మార్కెట్ శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ క్రమంలోనే ఏపీలో లాజిస్టిక్ యూనివర్సిటీ స్థాపిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు కిమ్ దృష్టికి తీసుకొచ్చారు. ఆధునిక రవాణా సాధనాలపై పరిశోధనా కోర్సులను ప్రవేశపెడతామని కిమ్‌కు సీఎం తెలిపారు.

మాది బెస్ట్ ఇండస్ట్రీ పాలసీ

(మొదటిపేజీ తరువాయి)



సన్నాహాలు చేస్తున్నామని కియా మోటార్స్ సంస్థ ప్రెసిడెంట్ హూన్‌వూ పార్క్ అన్నారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు గమ్యస్థానంగా ఉందన్నారు. దక్షిణ కొరియా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బృందం మూడో రోజు అయిన బుధవారం కియా మోటార్స్, కొరియాలోని ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సంయుక్తంగా నిర్వహించిన బిజినెస్ సెమినార్‌లో పాల్గొంది. ఈ సెమినార్‌లో కియా సంస్థ ప్రెసిడెంట్ హూన్‌వూ పార్క్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్‌లో తమ పరిశ్రమకు అనుమతులు చాలా స్వల్ప వ్యవధిలో మంజూరు చేశారని, ఏడాదిలోగా భూము లు కేటాయిస్తారని తాము భావిస్తే ఏపీ ప్రభుత్వం కేవలం మూడు నెలల్లోనే కేటాయించి ఆశ్చర్యంలో ముంచెత్తిందన్నారు. అంతే కాకుండా కేటాయించిన భూములల్లో అభివృద్ధి పనులను కూడా శరవేగంగా పూర్తి చేసిందని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల ఏర్పాటు తమకు మంచి అనుభవాన్ని ఇచ్చిందని హూన్‌వూ పార్క్ పేర్కొన్నారు. సదస్సులో స్వాగతోపన్యాసం చేసిన భారత రాయబారి విక్రమ్ దొరై స్వామి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అత్యంత శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయన్నారు. కొరియన్ పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సోలార్ రంగంపై ఓసీఐ ఆసక్తి

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బృందం తొలుత ఓసీఐ కంపెనీ సీఈవో వు హ్యామ్ లీతో సమావేశమైంది. ఈ సందర్భంగా ఆ కంపెనీ ప్రతినిధులు సౌర విద్యుత్ రంగంలో వివిధ దేశాల్లో తమ సంస్థ నిర్వహిస్తున్న కార్యకలాపాలు శక్తి సామర్థ్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భారత్‌లో కార్యకలాపాలను ప్రారంభించాలనే ఆలోచనలో ఉన్నట్లు ఓసీఐ సీఈవో ముఖ్యమంత్రికి వివరించారు. దక్షిణ కొరియా చిన్న దేశమని దీంతో తమ కార్యకలాపాలను వివిధ దేశాల్లో విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే అమెరికాలోని టెక్సాస్, న్యూజెర్సీ, జార్జీయా రాష్ట్రాలతోపాటు మలేషియాలో కూడా సోలార్ పవర్ రంగంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ఏడాది విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఓసీఐ తరుపున తాను కూడా హాజరయ్యానని సీఈవో హ్యామ్ లీ ముఖ్యమంత్రికు తెలిపారు. ఆనాటి నుంచి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని నిశితంగా పరిశీలిస్తున్నామని పునరుత్పాదక విద్యుత్తు రంగంలో రాష్ట్రం అనుసరిస్తున్న విధానాలు ఎంతో ఆకట్టుకున్నాయని ప్రశంసించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్‌లో సౌర విద్యుత్ రంగంలో పెట్టుబడులు పెట్టాలని ఓసీఐ సీఈవో హ్యామ్ లీకి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రానికి వచ్చేందుకు ఎల్‌జీ సంసిద్ధత

మాన్యూఫ్యాక్చరింగ్, ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్, ఓఎల్ఈడీ, ఎల్ఈడీ స్క్రీన్స్, డిస్ ప్లే సిస్టమ్స్ తయారీలో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఎల్‌జీ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల స్థాపనకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. కొరియా పర్యటనలో చివరి రోజు అయిన బుధవారం ఎల్‌జీ సంస్థ ప్రెసిడెంట్ సూన్ క్వోన్‌తో ముఖ్యమంత్రి బృందం సమావేశమైంది. ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాలని చంద్రబాబునాయుడు ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ సంస్థ ప్రతినిధులను కోరారు. దీనిపై ఎల్‌జీ ప్రెసిడెంట్ సూన్ క్వోన్ సానుకూలంగా స్పందించారు. ఇప్పటి వరకు తాము తయారీ రంగంలో కొరియా దాటి మరే దేశానికి వెళ్లలేదన్నారు.

అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనను తప్పని సరిగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. దేశంలో వ్యాపార అనుకూలత కలిగిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా ఉందని చంద్రబాబునాయుడు ఎల్‌జీ ప్రెసిడెంట్‌కు వివరించారు. కియో మోటర్స్, ఫ్యాక్స్ కాన్ లాంటి కంపెనీలు రాష్ట్రానికివచ్చిన విధానాన్నిసూన్ క్వోన్ తెలిపారు. దేశసగటు వృద్ధి రేటు కంటే ఆంధ్రప్రదేశ్ రెట్టింపు వృద్ధి రేటులో ఉందని వివరించారు. ఎల్‌జీ ప్రెసిడెంట్ సూన్ క్వోన్ మాట్లాడుతూ తమ బోర్డుతో చర్చించిన తరువాత ఒక నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. స్టోరేజ్ బ్యాటరీస్, ఎలక్ట్రానిక్స్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు తాము ఆసక్తిగా ఉన్నామని ఎల్‌జీ ఎండీ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పర్యటనకు ఒకసారి వచ్చి వ్యాపార అనుకూలతలను పరిశీలించాలని ముఖ్యమంత్రి ఎల్‌జీ ప్రతినిధులను కోరారు. ఒక ప్రభుత్వాధినేత ఇంత సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండడం ఆశ్చర్యకరమైన విషయమని ఎల్‌జీ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశంసించారు.

లాజిస్టిక్ వర్సిటీ ఏర్పాటు అభినందనీయం

దక్షిణ కొరియాలో అతిపెద్ద లాజిస్టిక్ సంస్థ అయిన డార్క్స్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఆ సంస్థ డైరెక్టర్ డెన్నిస్ కాంగ్‌తో చర్చలు జరిపిన చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టిక్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని, దీనిలో భాగస్వామి కావాలని కోరారు. దీనిపై స్పందించిన డార్క్స్ డైరెక్టర్ లాజిస్టిక్ వర్సిటీ ఏర్పాటు అభినందనీయమని, దీనిలో భాగస్వామ్యమయ్యే అంశాన్ని తప్పనిసరిగా పరిశీలిస్తామని ముఖ్యమంత్రి బృందానికి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు మంత్రులు యనమల రామకృష్ణుడు, అమరనాధరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి జి.సాయి ప్రసాద్, పరిశ్రమల శాఖ కార్యదర్శి సాల్మన్ ఆర్ోక్య రాజ్, ఈడీబీ సీఈవో జాస్తి కృష్ణ కిషోర్, ఏపీఐఐసీ ఎండీ బాబు.ఎ పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లను వెంటనే నియమించాలి

● డంపింగ్ యార్డుల నిర్మాణం త్వరగా పూర్తిచేయాలి ● సమస్యలు యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి ● పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష

అమరావతి, ఆంధ్రప్రభ: ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లు లేని చోట వెంటనే నియామకాలు జరపాలని, పెండింగ్‌లో ఉన్న 890మంది ఫీల్డ్ అసిస్టెంట్లను వెంటనే నియమించాలని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ అధికారులతో సమీక్షనిర్వహించిన మంత్రి ఇప్పటి వరకు తీసుకున్న కీలక నిర్ణయాలు, అమలు అవుతున్న తీరు తదితర అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ఉపాధి హామీ పనులు తక్కువగా జరిగిన గ్రామాలపై చర్చించారు. 1839 గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద 10లక్షల కంటే తక్కువ ఖర్చుతో పనులు జరిగాయని అధికారులు మంత్రికి వివరించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ 13పంచాయితీల్లో ఉపాధి హామీ పథకం కింద ఒక్క పని కూడా ఎందుకు జరగలేదని అధికారులను ప్రశ్నించారు. ఉపాధి హామీ పనులు బాగా జరుగుతున్న గ్రామాలు, పనితీరు బాగోలేని గ్రామాలు మధ్య కారణాలు బేరీజు వేసి నివేదిక అందించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో వేతన దారులకు ఈసంవత్సరం 24కోట్ల పనిదినాలు కల్పించాలని సీఎం చంద్రబాబు మార్గనిర్దేశం చేశారని, దీనిని లక్ష్యంగా పెట్టుకొని పనిచేయాలన్నారు.

ఉపాధిహామీ పథకంలో భాగంగా రోజుకి సగటు వేతనం రూ.141 అందిస్తున్నామని, త్వరలోనే రూ.165 సగతు వేతనం కల్పించేవిధంగా ప్రయత్నం చేస్తున్నామని అధికారులు మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. విజయనగరం, కర్నూలులో సగటు వేతనం తక్కువగా ఉందని, తక్కువ సగటు వేతనం ఉన్నజిల్లాలో వేతనం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, వేతనదారులకు కల్పించాల్సిన అవగాహనపై తక్షణమే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సగటు వేతనం తక్కువగా ఉన్న జిల్లాలలోని కొన్ని గ్రామాల్లో సగటు వేతనం ఎక్కువగా ఉందని, అక్కడ జరుగుతున్న మోడల్‌ని మిగిలిన గ్రామాల్లో కూడా అమలు చేయాలన్నారు. 2లక్షల 91వేల కుటుంబాలకు 100రోజుల పనిదినాలు కల్పించామని, 7లక్షల కుటుంబాలకు 100 రోజుల పనిదినాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని అధికారులు మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వేతన దారులకు పెండింగ్ వేతనాలు త్వరగతిన చెల్లింపులు చేయాలని మంత్రిలోకేష్ అధికారులకు సూచించారు.

కేంద్రాలు, మరుగుదొడ్ల నిర్మాణం, ఆట స్థలాలు, స్మశానవాటికలు, పంటకుంటల నిర్మాణంపై మంత్రి లోకేష్ జిల్లాలవారీగా చర్చించారు. 6300 డంపింగ్ యార్డుల నిర్మాణం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటివరకు 3534 కేంద్రాల ఏర్పాటు పూర్తయిందని, మిగిలిన కేంద్రాల ఏర్పాటు త్వరగతిన పూర్తిచేయాలన్నారు. అవసరం అయిన నిధులు వెంటనే కేటాయిస్తా మని, పనితీరు బాగోలేని జిల్లాలను గుర్తించి ప్రత్యేక దృష్టి పెట్టాలని అదికారులను మంత్రి ఆదేశించారు. అనంతరం సీసీ రోడ్లు, అంగన్ వాడీ భవనాలు, గ్రామ పంచాయితీ భవనాల నిర్మాణం, మండల భవనాల నిర్మాణం, భూగర్భ డ్రైనేజీ ఏర్పాటుపై చర్చించారు.

ఎన్టీఆర్ జలసిరి-2పై చర్చ

ఎన్టీఆర్ జలసిరి కార్యక్రమంలో భాగంగా 35వేల బోర్ వెల్స్ తవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటివరకు 17,749 బోర్ వెల్స్ తవ్వడం జరిగిందని, అందులో 3644 బోర్ వెల్స్‌కు సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేశామని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. నిర్దేశించిన లక్ష్యాలు పూర్తిచేయడానికి నిధులు కేటాయిస్తామని, బోర్ వెల్స్ ఏర్పాటు చేయడంతోపాటు సోలార్ పంపు సెట్లు కూడా వెంటనే ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.

ఎల్ఈడీ బల్బుల ఏర్పాటు అవసరం అయ్యే మూడో వైర్ ఏర్పాటుకు విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకోవాలని, ఇప్పటికే ఏర్పాటు చేసిన 3లక్షల20వేల ఎల్ఈడీ బల్బులను సిసిఎమ్ఎస్ విధానం ద్వారా అనుసంధానం చేయాలన్నారు. గ్రామల్లో 30లక్షలకు పైగా ఎల్ఈడీ బల్బులను ఏర్పాటు చేయాల్సి ఉందని, అవసరం అయిన మేర ప్రత్యేకసిబ్బందిని ఏర్పాటు చేసుకొని పనులు వేగవంతం చేయాలన్నారు. 4,759 గ్రామాలు బహిరంగ మల మూత్ర విసర్జన రహిత గ్రామాలుగా మారాయని, మిగిలిన గ్రామాల్లో కూడా వీలైనంత త్వరగా మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసి ఓడిఎఫ్‌గా ప్రకటించాలన్నారు.

'ఎన్టీఆర్ సుజల'ను ప్రతిరోజూ సమీక్షిస్తా



తాగునీటి కార్పొరేషన్ ద్వారా ప్రతి ఇంటికి కులాయి ద్వారా తాగునీటిని అందించేందుకు రూ.21,968 కోట్ల అంచనా వ్యయంతో వాటర్‌గ్రిడ్ ప్రాజెక్ట్, రూ.10వేలకోట్ల అంచనా వ్యయంతో మొదటి దశపనులు ప్రారంభించాలన్నారు. ఎన్టీఆర్ సుజల కార్యక్రమంలో 100క్లస్టర్లు ఏర్పాటు చేయాలని, జూన్-2018లోపు అన్ని క్లస్టర్ల ఏర్పాటు పూర్తి కావాలన్నారు. ఉద్దానం ప్రాంతంలో మిగిలిన ఇచ్చాపురం, మందస క్లస్టర్ల ఏర్పాటు కూడా త్వరగా పూర్తిచేయాలన్నారు. ఇక నుండి ఎన్టీఆర్ సుజల కార్యక్రమంపై ప్రతిరోజూ సమీక్ష చేస్తానని, ఓవర్ హెడ్ ట్యాంక్స్ మరమ్మతులకు నిధులు కేటాయించామని, వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. జలవాణి, సోషల్ మీడియా ద్వారా వస్తున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వస్తున్న ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తానని మంత్రి లోకేష్ స్పష్టంచేశారు. సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

అధికారులకు సూచించారు. డంపింగ్ యార్డుల నిర్మాణం, చెత్త నుండి తయారీ

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించను

● గృహ నిర్మాణంపై కలెక్టర్లు, పీడీలతో నెలవారీ వీడియో సమావేశం: సీఎస్



అధికారులతో సమీక్షిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో అమలుచేస్తున్న ఎన్టీఆర్ రూరల్, గ్రామీణ గృహ నిర్మాణ కార్యక్రమాల్లో నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయని అధికారులు, సిబ్బందిని ఎంతమాత్రం ఉపేక్షించేది లేదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. గ్రామీణ గృహ నిర్మాణ కార్యక్రమంపై బుధవారం అమరావతి సచివాలయంలో ఆ శాఖ ఇంజనీర్లు, అధికారులతో ఆయన సమీక్షించారు. సీఎస్ మాట్లాడుతూ ఎన్టీఆర్ రూరల్, గ్రామీణ, ప్రధానమంత్రి ఆవాస యోజన పథకాలకింద గృహ నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం వద్ద పెద్ద ఎత్తున నిధులు అందుబాటులో ఉన్నాయని వాటిని సక్రమంగా వినియోగించుకునేందుకు వీలుగా ఆయా పథకాల కింద మంజూరైన గృహాలను లక్ష్యాలకు అనుగుణంగా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖలో పనులు సక్రమంగా జరగకుంటే ఎంత మాత్రం ప్రేక్షకపాత్ర వహించవద్దని సరిగా పనిచేయని ఒకరిద్దరు అధికారులు, ఇంజనీర్లపై చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కాంతిలాల్ దండేకు సీఎస్ స్పష్టం చేశారు. స్వంత ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి ఇళ్ళు నిర్మించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందరికీ ఇళ్ళు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున అమలు చేస్తున్న నేపథ్యంలో వివిధ పథకాల కింద మంజూరైన ఇళ్ళనింటినీ నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గృహ నిర్మాణాలను మరింత వేగవంతంగా పూర్తి చేసేందుకు వీలుగా ప్రత్యేకంగా గృహ నిర్మాణ శాఖపై రానున్న మూడు మాసాలు నెలకొకసారి జిల్లా కలెక్టర్లు, ప్రాజెక్టు డైరెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షిస్తామని చెప్పారు. హుద్‌హుద్ తుఫాన్ గృహ నిర్మాణాలపై ఆయన సమీక్షిస్తూ శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల్లో 9,170 ఇళ్ళను మంజూరు చేసి మూడేళ్ళు దాటినా వాటిని ఇంకా పూర్తి చేయలేకపోవడమేమిటని వెంటనే పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని సీఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. వెంటనే సంబంధిత ఏజెన్సీలతో మాట్లాడి సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకానికి ముందు చేపట్టిన ఐఏవై గృహ నిర్మాణాలను వచ్చే ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ ఎస్ఇలు ఆర్.శ్రీరాములు, మల్లిఖార్జునరావు, వెంకటరెడ్డి, ఇఇలు పాల్గొన్నారు.

చంద్రబాబే ఓ దళారి

● రైతుకు వడ్డీలేని రుణం ● ప్రకృతి వైపరీత్యాల కోసం రూ.4 వేల కోట్లు ● ప్రతిపంటకూ గిట్టుబాటు ధర ● ఉత్పత్తి వ్యయం తగ్గింపే లక్ష్యం ● తరిమెల గ్రామంలో జగన్ హామీ

అనంతపురం, కెఎన్ఎన్ బ్యూరో: ''చంద్రబాబే ఓ దళారి. దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తూ రైతులను ముంచుతున్నాడు. తన సొంత హెరిటేజ్ సంస్థ ద్వారా చుట్టుపక్కల రాష్ట్రాల్లో రైతుల నుంచి తక్కువ ధరకు వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేయిస్తున్నారు. వాటిని ప్యాకింగ్ చేసి అధిక మొత్తానికి విక్రయిస్తున్నారు. దళారీ వ్యవస్థకు చంద్రబాబు రైతులను అమ్మేస్తున్నారని'' వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అనంతపురం జిల్లాలో 3వ రోజు ప్రజా సంకల్ప యాత్ర శింగనమల, తాడిపత్రి నియోజకవర్గాల్లో కొనసాగింది. శింగనమల మండల పరిధిలోని తరిమెల గ్రామంలో బుధవారం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.



తరిమెల గ్రామంలో ప్రజలనుద్దేశించి ప్రసంగిసున్న జగన్

తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతన్నలను ఆదుకోవడమే ధ్యేయంగా, ఉత్పత్తి వ్యయం తగ్గించడం ద్వారా రైతులకు చేయూతనిస్తామన్నారు. ఖరీఫ్ పంట పెట్టేముందు మే నెలలో ప్రతి రైతు కుటుంబానికి రూ. 12,500 పెట్టుబడి కింద ఇస్తామని, ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, ధరల స్థిరీకరణ కోసం రూ. 3 వేల కోట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. బహిరంగ మార్కెట్ లో ఆ ధర కంటే తక్కువకు అమ్ముకోవాల్సిన పరిస్థితుల్లో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయే రైతులకు 2 వేల కోట్లతో నిధి ఏర్పాటు చేస్తామన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం అదనంగా రూ. 2 వేల కోట్లు కేటాయిస్తుందని.. మొత్తం రూ. 4 వేల కోట్లతో ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయే రైతులను ఆదుకుంటామన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి, రైతన్నకు సాగునీటి పై భరోసా కల్పిస్తామన్నారు.తమ ప్రభుత్వం వస్తే ప్రతి రైతు కుటుంబానికి వడ్డీ లేని రుణాలు ఇస్తామన్నారు.

చంద్రబాబు పాలన అవినీతిమయంగా మారిందని దుయ్యబట్టారు. చౌకధాన్యపు డిపోల్లో నేడు బియ్యానికి కూడా వివిధ కారణాలతో కోతలు విధించడం అన్యాయమన్నారు. మరో ఏడాదిలో ఎన్నికలు జరగనున్నాయని, ముఖ్యమంత్రే తన పార్టీ వారిని అప్రమత్తం చేస్తున్నారన్నారు. ఇందులో కూడా ఇలాంటి వ్యక్తిని క్షమిస్తే.. రాజకీయ వ్యవస్థ మరింత దిగజారుతోందన్నారు. ఇలాంటి వారు రాజకీయాల నుంచి వెళ్లిపోవాలని అందుకు తానొ

సలహా సంఘాల జాడేదీ?

(మొదటిపేజీ తరువాయి)

యథేచ్ఛగా తిరుగుతున్నాయి. ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యసేవలు సక్రమంగా అందడంలేదన్న ఆరోపణలున్నాయి. ఇన్‌ఫెక్షంట్‌లకు తగినన్ని మంచాల్లేవు.. మంచాలున్నచోట వాటిపై పరుపులు, దుప్పట్లు లేవు. తగినన్ని మందులు అందుబాటులో లేవు. గతంలో కలెక్టర్ అధ్యక్షునిగా ఆయా ఆసుపత్రుల పరిధిలోని ఎమ్‌పిలు, ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల అధిపతులు, సామాజికసంస్థల ప్రతినిధులు సభ్యులుగా ఉన్న ఆసుపత్రి సలహాసంఘాలుండేవి. నెలకోమారు ఈ సంఘాలు సమావేశమయ్యేవి. నేరుగా కలెక్టరే ఈ సమావేశాలకు అధ్యక్షత వహించడం వల్ల సభ్యుల సూచనల మేరకు వెనువెంటనే చర్యలు తీసుకునే వీలుండేది. అవసరమైన మందుల కొనుగోలుకు కలెక్టర్ తనకున్న విచక్షణాధికారాల మేరకు వివిధ ఖాతాల్నుంచి నిధుల్ని మళ్ళించి అసుపత్రులకిచ్చిన సంఘటనలు అనేకమున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వాసుపత్రుల్లో పారుగుసేవల విధానంలో నియమించుకున్న పారిశుధ్య కార్మికులు, భద్రతా సిబ్బందికి నెలల తరబడి జీతాల్లేవు. దీన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చే వ్యవస్థ ఇప్పుడాసుపత్రుల్లో లేదు. ఆసుపత్రుల్లో సూపరింటెండెంట్లు, ఆర్‌ఎమ్‌ఓలు చేతులెత్తేయడం తప్ప ఈ సమస్యను కలెక్టర్ లేదా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళే సాహసం చేయడంలేదు. గతంలో సలహా మండళ్ళున్న సమయంలో ఇలాంటి సమస్యలపై ఎమ్మెల్యేలు, ఎమ్‌పిలు, మున్సిపల్ మేయర్లు, సామాజిక సంస్థల ప్రతినిధులు కూడా కలెక్టర్‌ను నిలదీసేవారు. దీంతో అప్పటికప్పుడు సమస్య పరిష్కారమయ్యేది. గతంలో ఓసారి పారిశుధ్య కార్మికులు జీతాల కోసం సమ్మె చేపట్టిన సందర్భంలో సలహా మండలి సభ్యుల ఒత్తిడి మేరకు కలెక్టర్ బ్యాంకుల్లో ప్రభుత్వసొమ్ములపైజమౌతున్నవడ్డీలన్నుంచి కొంత భాగాన్ని వీరి జీతాల కోసం కేటాయించడం జరిగింది. అలాగే ఓ దశలో రోగులు పెరిగి తగినన్ని మందులు లభ్యం కావడంలేదంటూ సలహా సంఘం కలెక్టర్ దృష్టికి తీసుకురాగా తన అధీనంలో ఉన్న పారిశ్రామిక సంస్థ సామాజిక బాధ్యత నిధుల ఖాతా నుంచి మందులకొనుగోలుకు అప్పటికప్పుడు సొమ్ములు విడుదల చేశారు. ఇప్పుడు ఏ ఆసుపత్రికి సలహా సంఘాల్లేవు. దీంతో పేరుకుపోతున్న సమస్యల గురించి అధికారులపై ఒత్తిడి తెచ్చే ప్రతినిధులు కొరవడ్డారు. సలహా సంఘాలు లేనందున ప్రజాప్రతినిధులు కేవలం అనుయాయులు, సహచరులు, బంధువులకు మెరుగైన వైద్యసేవలందేలా చూసేందుకు మాత్రమే ఆసుపత్రులను సందర్శిస్తున్నారు. కేవలం పరామర్శల వరకే పరిమితమౌతున్నారు. అంతకుమించి అధికారికంగా జిల్లా యంత్రాంగంపై ఆసుపత్రికి సంబంధించి ఒత్తిడి తెచ్చే వేదిక కొరవడింది. ఇది ఒక్క ఆసుపత్రులకే పరిమితం కాదు. వేల కోట్ల రూపాయల సబ్సిడీతో ప్రభుత్వం బియ్యం, పంచదార, వంటనూనె, గోధుములు వంటి నిత్యావసరాల్ని చౌక డిపోల ద్వారా ప్రజలకందిస్తోంది. ఈ పంపిణీ వ్యవస్థలో అనేక రకాల లోపాలున్నాయి. ఎప్పటికప్పుడు వీటిని అధికారుల దృష్టికి తెచ్చేందుకు వీలుగా వినియోగదార్ల సలహాసంఘాలుండేవి. గుర్తింపు పొందిన అన్ని పార్టీల ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎమ్‌పిలు, మేయర్లు ఇందులో సభ్యులుగా ఉండేవారు. పక్కదారి పడుతున్న నిత్యావసరాల పంపిణీపై ఎప్పటికప్పుడు ఇందులో చర్చించేవారు. దీనిక్కూడా కలెక్టరే అధ్యక్షునిగా ఉండేవారు. దీంతో తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకునే వెసులుబాటు లభించేది. వీటితో పాటు రాష్ట్రస్థాయి నుంచి మండల స్థాయి వరకు ఫుడ్‌కమిటీలుండేవి. ఇవి క్రమం తప్పకుండా నెలవారీ సమావేశాలు జరిపేవి. ఇందులో కూడా రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు సభ్యులుగా నియమితులయ్యేవారు. ఈ ఫుడ్ కమిటీలు తమ పరిధిలో నిత్యావసరాల్తో పాటు అన్నిరకాల వస్తువుల లభ్యత, మార్కెట్లో ధరల పెరుగుదల, బ్లాక్‌మార్కెటింగ్ వంటి అంశాలపై చర్చించేవారు. ట్రాఫిక్ అడ్వయిజరీ కమిటీలుండేవి. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఎస్‌పి లేదా పోలీస్ కమిషనర్‌కన్వీనర్‌గా ఈ సంఘాలు ఏర్పడేవి. ఇందులో కూడా అన్నిపార్టీల, ప్రజాప్రతినిధులు సభ్యత్వం ఉండేది. ట్రాఫిక్ నిబంధనల అమలు, మార్పుచేర్పులు, రహదార్ల పరిస్థితులపై వీటిలో నెలవారీ చర్చించేవారు. డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ కన్వీనర్‌గా, కలెక్టర్ వైర్మన్‌గా ప్రయాణికుల సలహా సంఘముండేది. ఇందులో బస్సుల రాకపోకలు, నిలుపుదల, బస్టాండ్లు, బస్సుల్లో పౌరసదుపాయాలపై ఎప్పటికప్పుడు చర్చలు జరిగేవి. బిసి, ఎస్‌సి, ఎస్‌టి ఇలా సామాజిక వ్యవస్థల ఆధారంగా పథకాల మంజూరుచేసే కార్పొరేషన్లపరిధిలోనూ కలెక్టర్ వైర్మన్‌గా ఆయా సంస్థల ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్లు కన్వీనర్లుగా సలహా సంఘాలుండేవి. ఇవి పథకాల అమల్లో లోపాల్ని ఎత్తిచూపేవి. పథకాల విస్తరణ అవసరాన్ని నొక్కిచెప్పేవి. విద్యుత్ వినియోగదార్ల సలహా మండలి కూడా ఉండేది. సరఫరాతో పాటు బిల్లుల చెల్లింపులో తామెదుర్కొంటున్న ఇబ్బందులు, తదితరాలపై ఈ సంఘం చర్చించేది. కాలుష్య నియంత్రణ సలహాసంఘముండేది. పరిశ్రమల వ్యర్థాల విడుదల కారణంగా పెరుగుతున్న కాలుష్య నివారణకు చర్యలపై ఈ సంఘం సూచనలిచ్చేది. అలాగే సాంస్కృతికసలహామండలికూడా ఉండేది. సాంస్కృతిక రంగస్థితిగతుల్తో పాటు పేద కళాకారులకు ప్రభుత్వం మంజూరు చేసే పింఛన్లనుండి వారి అవసరాలపై ఈ సంఘం సూచనలందేవి.

ఇప్పుడు ఇవేవీలేవు. దీంతో పథకాల అమల్లో అధికారుల తీరును ప్రశ్నించే వ్యవస్థ కరవైంది. పై అధికారుల పర్యవేక్షణ తప్ప ప్రజాబాహుళ్యం నుంచి క్షేత్రస్థాయి సమస్యలపై అవగాహనకలిగిన వ్యక్తులు వీటిని అధికారుల దృష్టికి తీసుకొచ్చే వెసులుబాటు కొరవడింది. దీంతో అధికార వ్యవస్థ ఏకపక్షంగా వ్యవహరిస్తోంది. ప్రభుత్వం అధికారుల వ్యవహారతీరును ఎప్పటికప్పుడు పరిశీలించి అవసరమైన మార్పు, చేర్పులకు తగిన సూచనలిచ్చేందుకు వీలుగా సలహామండళ్ళను పునరుద్దరించడం ద్వారా ప్రభుత్వ పథకాల అమల్లో మరింత పారదర్శకత చేకూరుతుంది. ప్రభుత్వ ఆకాంక్షలకనుగుణంగా క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదార్లకు ఇవందుతాయి. ప్రజలెదుర్కొంటున్న అసలు, సిసలు సమస్యలు నేరుగా ఉన్నతాధికారులదృష్టికొచ్చే వీలుంటుందని పరిశీలకులు సూచిస్తున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థల్లో ఇలాంటి సలహా మండళ్ళు అత్యవసరమని వీరు పేర్కొంటున్నారు.

డ్రోన్లతో పిచికారి ప్రజారోగ్యానికి పెనుముప్పు!

(మొదటిపేజీ తరువాయి)

మిళితమౌతున్నాయి. ఇది ప్రజారోగ్యానికి అత్యంత ప్రమాదకరంగా మారింది. వాయుకాలుష్యాన్ని వీలైనంతగా తగ్గించాలని జాతీయ స్థాయిలో ప్రయత్నాలు మొదలెట్టాయి. ఇందుకోసం ప్రధాని ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ పేరిట ఎప్పటికప్పుడు నగరాలు, ప్రాంతాల వారీగా వాయు కాలుష్యాన్ని గుర్తించే వ్యవస్థ ఏర్పాటు చేశారు. పరిస్థితిని బట్టి అప్పటికప్పుడు వాయుకాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలన్నది ఈ వ్యవస్థ ఏర్పాటు లక్ష్యం.

ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనగా చెబుతున్న ఓ అంశం పలు విమర్శలకు దారితీస్తోంది. డ్రోన్ల ద్వారా పురుగుల మందుల్ని పంటలపై గాలిమీదుగానే పిచికారి చేయాలన్నదే ప్రభుత్వ ఆలోచనగా చెబుతున్నారు. దీనివల్ల కూలీల వేతనం కలిసొస్తుంది. వేగంగా పని పూర్తవుతుంది. అన్నింటికీ మించి ప్రస్తుతం ఒక లీటర్ పురుగుల మందుకు 50లీటర్ల నీరును కలుపుతుంటే ఈ విధానంలో ఐదులీటర్ల మాత్రమే సరిపోతుంది. అలా నీటి వినియోగం తగ్గుతుంది. పంట విస్తీర్ణంలో ఒకేలా పురుగులమందు చల్లబడుతుంది. ప్రభుత్వం ఈ విధానానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని యోచిస్తోంది. వ్యవసాయంలో దీన్నొక విప్లవాత్మక ప్రయోగంగా భావిస్తోంది. వాస్తవానికి ఈ విధానం అమల్లోకొస్తే రైతుకు శ్రమ, వ్యయం కూడా కలిసొస్తాయి. అయితే దీనివల్ల రైతుకే కాదు.. ఆ గ్రామానికి, పరిసర ప్రాంతాలక్కూడా తీవ్ర ముప్పు ఎదురయ్యే ప్రమాదముందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన కొన్ని వివరాలు ఇటీవల వెలుగుచూశాయి. రెండువారాలక్రితమే ఇలాంటి వివాదానికి సంబంధించి న్యాయస్థానంలో ఓ తీర్పువచ్చింది. దీని పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. కేరళ రాష్ట్రంలోని కాసర్‌గోడ్ జిల్లా కేంద్రంలో ప్లాంటేషన్ కార్పొరేషన్ ఆఫ్ కేరళ అనే ప్రభుత్వ సంస్థ రబ్బరు తోటల్ని పెంచాలని నిర్దేశించుకుంది. 15గ్రామాల పరిధిలో 2వేల ఎకరాల్లో ఈ తోటల పెంపకానికి నడుంకట్టింది. ఈ తోటలపై పురుగులమందు చల్లాలి. ఇందుకు అప్పటి అధికారులు ఆధునిక మార్గం పేరిట హెలీకాప్టర్లు వినియోగించారు. పురుగుల మందును హెలీకాప్టర్ల ద్వారా తోటలపైకి పిచికారీ చేశారు. దీంతో ఆశించిన ఫలితం తాత్కాలికంగా నెరవేరింది. అయితే అత్యంత ప్రమాదకరమైన పురుగులమందుల్ని ఎంపికచేసిన మొక్కల కాండాల్లో కాకుండా నేరుగా గాల్లోనే పిచికారీ చేయడం వల్ల అందులోని అత్యంత ప్రమాదకరమైన రసాయనాలు గాలిద్వారా పరిసర గ్రామాలకు వ్యాపించాయి. ఈ ప్రభావంతో ఆ ప్రాంతంలోని పశువులు, చిన్న చిన్న జంతుజాలం మొత్తం చనిపోయింది. గర్భవతులపై ఈ గాలి ప్రభావం కారణంగా వందలాదిమంది వికలాంగ బాలలు జన్మించారు. పలువురికి మతిస్థిమితం కొరవడింది. సుమారు 5వేల మంది శారీరక మానసిక ఇబ్బందులకు లోనయ్యారు. కొందరు గర్భిణులు గర్భస్రావాలకు గురయ్యారు. మరికొందరికి ఊపిరితిత్తులు, రక్తనాళాల సమస్యలు ఏర్పడ్డాయి.

ఈ ప్రాంతంలో నెలకొన్న పరిస్థితులపై సామాజిక సేవా సంస్థలు స్పందించాయి. ఉద్యమాలు నిర్వహించాయి. దీనిపై పరిశోధనలు జరిగాయి. ఇందుక్కారణం గాల్లో పురుగులమందుల్ని పిచికారీ చేయడం ద్వారా విస్తరించిన హానికర రసాయనాలేనని తేలింది. ఇవి ప్రాణాంతకాలుగా గుర్తించారు. దీంతో బాధితుల తరపున కోర్టుల్లో కేసులు నమోదయ్యాయి. జిల్లా నుంచి సుప్రింకోర్టు వరకు వాజ్యాలు సాగాయి.చివరకు బాధితుల్ని ఆదుకోవాల్సిన బాధ్యత పురుగులమందు కంపెనీల దేనని సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీచేసింది. వైద్యచికిత్సల్తో పాటు నష్టపరిహారాన్ని చెల్లించాలంటూ సర్వోన్నత న్యాయస్థాన చీఫ్ జస్టిస్ కేరళ ప్రభుత్వాన్ని ఆదేశించారు.

అంతకుముందు బోపాల్‌లో జరిగిన ప్రమాదం కూడా ఇలాంటిదే. యూనియన్ కార్బైట్ కూడా పురుగుల మందుల తయారీ సంస్థే. ఉత్పాధక సమయంలోనే కొన్ని రసాయనాలు లీకయ్యాయి. అవి గాల్లో కలసిపోయాయి. ఈ ప్రభావంతో బోపాల్ పరిసర ప్రాంతాల్లోని లక్షలాదిమంది అవిటివారయ్యారు. మతిస్థిమితం కోల్పోయారు. ఐదువేలమందికి పైగా ఈ వాయువులు పీల్చి మృతిచెందారు. ఇది అంతర్జాతీయస్థాయి వివాదానికి దారితీసింది. ఇప్పటికీ బోపాల్ నగరంతో పాటు పరిసర గ్రామాల్లో యూనియన్ కార్బైడ్ ప్రభావిత బాధితులు వేలసంఖ్యలో ఉన్నారు. ఇలాంటి ఉదాహరణలు కళ్ళముందు కనిపిస్తుంటే ప్రభుత్వం డ్రోన్ల ద్వారా పురుగులమందుల్ని పొలాలపై పిచికారీ చేసే ఆలోచనలు చేయడం పలువుర్ని ఆందోళనకు గురిచేస్తోంది. ఈ విషయంలో పర్యావరణ నిపుణుల్తో చర్చించాల్సిన అవసరముందని విశ్లేషకులు సూచిస్తున్నారు.

అరబ్‌లో అగ్గి

(మొదటిపేజీ తరువాయి)


ప్రపంచంపై ట్రంప్ మరో బాంబు పేల్చారు. తన ఎన్నికల హామీనంటూ జెరూసలెం నగరాన్ని తాము ఇజ్రాయెల్ రాజధానిగా గుర్తిస్తున్నట్లు పేర్కొన్నారు. అమెరికా ఎంబసీని కూడా ప్రస్తుతమున్న టెల్‌అవీవ్ నుంచి జెరూసలేంకు తరలిస్తున్నట్లు ప్రకటించారు. పైగా ఆరుమాసాల్లోగా ఈ ప్రక్రియ పూర్తవుతుందని తేల్చిచెప్పేశారు. ఎన్నికలసమయంలో యూదుల ఓట్లను ఆకర్షించేందుకు ట్రంప్ జెరుసలేం వివాదాన్ని తెరపైకి తెచ్చారు. తాను అధ్యక్షుడైతే జెరూసలేంనే ఇజ్రాయెల్‌కు రాజధానిగా అమెరికా గుర్తిస్తుందని అప్పుడే హామీనిచ్చారు.

ట్రంప్ నిర్ణయం మరోసారి ప్రపంచాన్ని వణికిస్తోంది. ఇందుకు కారణం అరబ్ దేశాలన్నీ దీన్ని వ్యతిరేకిస్తున్నాయి. ఇప్పటికే జోర్డాన్ తన అసమ్మతిని ట్రంప్ ప్రభుత్వానికి వివరించింది. ట్రంప్ నిర్ణయం తమ ప్రాంతంలో శాంతి ప్రక్రియ పునరుద్ధరణకు విఘాతంగా మారిందని జోర్డాన్ రాజు అబ్దుల్లా తన నిరసన వ్యక్తంచేశారు. టర్కీ అధ్యక్షుడు ఎర్డోగన్ కూడా దీన్ని వ్యతిరేకించారు. అమెరికా ఇదే నిర్ణయానికి కట్టుబడితే ఇజ్రాయెల్‌తో తమ ప్రభుత్వం ద్వైపాక్షిక సంబంధాల్ని వదులుకుంటుందని స్పష్టం చేశారు. ఈ నిర్ణయం మధ్య ప్రాశ్యంలో సరికొత్త ఉద్రిక్తతలకు దారితీసే ప్రమాదముందని పైనా తన అభ్యంతరాన్ని వెల్లడించింది. సౌదీ అరేబియా రాజు సల్మాన్‌బిన్ అబ్దుల్ అజీజ్ అయితే ట్రంప్ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలను రెచ్చగొట్టేదిగా ఉందంటూ మండిపడ్డారు. హమాస్ నాయకుడు ఇస్మాయిల్ హనియా ట్రంప్ నిర్ణయానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చారు. ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దుల్ ఫతాఫ్ అల్ ట్రంప్‌కు ఓ లేఖ రాస్తూ తమ ప్రాంతంలో సమస్యను జఠిలం చేసే ప్రయత్నం చేయెద్దన్నారు. యూరోపియన్ యూనియన్ కూడా ట్రంప్ చర్యను సమర్థించలేక పోయింది. ఫ్రాన్స్ కూడా తాజా పరిణామాలపై ఆందోళన వ్యక్తంచేసింది. యునైటెడ్ కింగ్‌డమ్ విదేశీ వ్యవహారాల శాఖ దీనిపై స్పందించేందుకు నిరాకరించింది. అమెరికా నిర్ణయాన్ని ఇంకా పరిశీలిస్తున్నట్లు పేర్కొంది. పాలస్తీనా మాత్రం చాలా ఘాటుగా స్పందించింది. ట్రంప్ ప్రకటన ఇజ్రాయెల్, పాలస్తీనాల మధ్య శాంతిప్రక్రియను సమూలంగా తుడిచి పెట్టేయడమేనని పాలస్తీనా ప్రతినిధి మేన్యూయెల్ హస సైన్ పేర్కొన్నారు. ట్రంప్ నిర్ణయంతో మధ్యప్రాశ్చ్యంలో యుద్ధమొచ్చే ప్రమాదం ఏర్పడిందని చెప్పారు. పోప్ ఫ్రాన్సిస్ మాత్రం జెరూసలేంలోని ప్రజలందరి హక్కుల్ని సక్రమంగా గుర్తించడం ద్వారా మాత్రమే దీర్ఘకాలిక సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపిస్తుందంటూ పేర్కొన్నారు.

మూడు మతాలకు ప్రధాన కేంద్రం

జెరూసలేం నగరం అత్యంత ప్రాచీనమైంది. క్రీస్తుపూర్వం 19వ శతాబ్దంలోనే ఈ నగరం ఆవిర్భవించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. ఇక్కడ యూద్, ఇస్లాం, క్రైస్తవ మతాలకు చెందిన అత్యంత పవిత్ర ప్రదేశాలున్నాయి. ఈ నగరాన్ని తూర్పు, పశ్చిమ భాగాలుగా పరిగణిస్తారు. పశ్చిమభాగం ఇజ్రాయెల్ అధీనంలో ఉంటే తూర్పుభాగంలో పాలస్తీనీయులు అధికంగా ఉన్నారు. వీరిలో ఏ ఒక్కరూ ఈ నగరంపై ఆధిపత్యాన్ని పోగొట్టుకునేందుకు సిద్ధంగాలేరు. వాస్తవానికి ఈ నగరం 1967వరకు జోర్డాన్‌లో ఉండేది. మధ్యప్రాశ్చ్య యుద్ధం తర్వాత దీన్ని ఇజ్రాయెల్ తన అధీనంలోకి తెచ్చుకుంది. ఆ తర్వాత కాలంలో పాలస్తీనా సమస్య ఏర్పడింది. 1993లో ఇజ్రాయెల్ - పాలస్తీనాల మధ్య తొలి శాంతి ఒప్పందం జరిగింది. ఇందులో జెరూసలేంపై ఆధిపత్యానికి సంబంధించి రెండువర్గాలు ఓ నిర్ణయానికి రాలేకపోయాయి. దీంతో శాంతి చర్చల్ని కొనసాగించాలని మాత్రం నిర్ణయం తీసుకున్నాయి. అప్పటివరకు యధావిధి పరిస్థితిలోనే సాగాలని ఒప్పందం కుదుర్చుకున్నాయి. తదనంతర కాలంలో తూర్పు జెరూసలేంలో కూడా ఇజ్రాయెల్ తన శిబిరాల్ని నెలకొల్పి యూదుల్ని అటు పంపింది. ఇలా రెండు లక్షల మందికి పైగా తూర్పు జెరూసలెం పరిధిలో యూదులు తిష్టవేసుక్కూర్చున్నారు. ఇది శాంతి ఒప్పందానికి విఘాతంగా అంతర్జాతీయ సమాజం గతంలోనే హెచ్చరించినప్పటికీ ఇజ్రాయెల్ మాత్రం పట్టించుకోవడం లేదు. అంతకుపూర్వం నుంచి ఈ రెండు లక్షల మంది యూదులు తూర్పు జెరూసలేంలో ఉంటున్నారన్న వాదనను తెరపైకి తెచ్చింది. తద్వారా పూర్వంనుంచితూర్పుజెరూసలేంప్రాంతం యూదులనివాస స్థలం అంటూ ప్రపంచాన్ని నమ్మించే ప్రయత్నం చేపట్టింది. ఇజ్రాయెల్‌కున్న ఆర్థిక, సైనిక సంపద కారణంగా జెరూసలేంపై అనధికార ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. అయితే ఐక్యరాజ్య సమితి కాని, ప్రపంచదేశాలనిగాని ఈ ఆధిపత్యాన్ని ఇంతవరకు అంగీకరించలేదు. జెరూసలేం రెండు ప్రాంతాలకు చెందిన పవిత్ర నగరంగానే భావిస్తున్నాయి. ఈ దశలో ట్రంప్ ఈ వివాదాన్ని తిరిగి రాజేశారు. తన ఎన్నికల ప్రచారం కోసం దీన్నో తురుపుముక్కగా వాడుకున్నారు. ఎన్నికల్లో విజయం సాధించడంతో ఇప్పుడు జెరూసలేంపై దృష్టిపెట్టారు. పైగా తన చర్యను వాస్తవ పరిస్థితుల్ని గుర్తించడంగా ఆయన సమర్థించుకుంటున్నారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహూ మాత్రం ట్రంప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దీర్ఘకాలంగా జెరూసలేంపై కొన్నివర్గాలు సృష్టించిన వివాదానికి ఇది పరిష్కారమంటూ ఆయన ప్రకటించారు. 1980 నుంచి జెరూసలేంను తమ శాశ్వత రాజధానిగా చేసుకోవాలన్న ఇజ్రాయెల్ ప్రయత్నాలకు ట్రంప్ సహకారం తోడైంది. తమ మతానికి చెందిన అత్యంత పవిత్ర ప్రదేశంలో ఉన్న తూర్పు జెరూసలేం ప్రాంతాన్ని పాలస్తీనా అధికారిక ఏర్పాటు అనంతరం రాజధానిగా ప్రకటించుకోవాలన్న పాలస్తీనీయన్ల ఆశలు దీంతో వమ్మయ్యే ప్రమాదం నెలకొంది. అన్నింటికి మించి మధ్యప్రాశ్చ్యంలో మరో ఆజ్యం రాజుకుంది. ఇది ఎక్కడికి దారితీస్తుందోనన్న ఆందోళన అంతర్జాతీయ సమాజంలో నెలకొంది.

మేము పార్టీల పక్షం కాదు.. ప్రజా పక్షం!



(మొదటిపేజీ తరువాయి)

కూడా వదులుకుని జనం కోసం వచ్చానని, తనది ఒకటే కుటుంబమని, అది ప్రజా కుటుంబమన్నారు. తాను తన సొంత విషయాల్లో లబ్ధికోసం ఏనాడూ ఎవరినీ పాకులాడలేదన్నారు. విశాఖలో బుధవారం పవన్ కల్యాణ్ పర్యటించారు. తొలుత డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ధర్నా చేస్తున్న ఉద్యోగుల రిలే నిరాహారదీక్షా శిబిరాన్ని సందర్శించారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న డీసీఐ ఉద్యోగి వెంకటేష్ కుటుంబీకులను పరామర్శించారు. ప్రభుత్వం తరపున ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే, విశాఖ పోర్టు కళావాణి ప్రాంగణంలో జరిగిన జనసేన ఉత్తరాంధ్ర కార్యకర్తల సమావేశంలోనూ జనసేనాని ప్రసంగించారు.

పాలకుడు అవినీతి పరుడైతే ఆ ప్రభావం ప్రజలపై పడుతుందని పవన్ కల్యాణ్ అన్నారు. తండ్రిమృతిచెందినతర్వాతతానేముఖ్యమంత్రిని కావాలని కోరుకోవడం సరికాదని ఆయన వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌ను దృష్టిలో పెట్టుకుని అన్నారు. పాదయాత్రలతోనే ఎవరూ ముఖ్యమంత్రులు కాలేరని, ప్రజాసంక్షేమాన్ని కోరుకునేవారికే అది సాధ్యమవుతుందన్నారు.

రాజకీయాల్లో జవాబుదారీతనం పోయిందని అది సాధించేందుకే జనసేన పుట్టిందని చెప్పారు. సినిమా వల్ల వ్యవస్థ మారదన్నారు. సినిమా అన్నం పెట్టిందని, అయితే 2003లోనే రాజకీయాల్లోకి వెళతానని అమ్మానాన్నలకు చెబితే నీకెందుకన్నారని గుర్తు చేసుకున్నారు. మహాత్మగాంధి, లాల్ బహదూర్ శాస్త్రి, సర్దార్ వల్లభాయ్ పటేల్, వివేకానందుడు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, పూలె, పెరియార్ వంటి మహానుభావులు ఎందరో స్ఫూర్తిగా రాజకీయ వ్యవస్థను మార్చడమే తన లక్ష్యం అన్నారు. రాజకీయ వ్యవస్థ బాగోలేదనే తాను జనసేనతో వచ్చానని, అంతకు ముందు మెగాస్టార్ చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం నుంచి ఎంతో నేర్చుకున్నానని చెప్పారు. మంచి ఆలోచనతో మొదలు పెట్టిన పీఆర్‌పిని వంచించినదెవరో తనకు తెలుసని ఎవ్వరినీ నేను వదిలిపెట్టనని ఆవేశంగా ఆయన పదే పదే ప్రస్తావించి హెచ్చరి ంచారు. జనసేన ఇంత వరకూ స్వచ్ఛంద సంస్థగా ఉందని, ఈ వేదిక నుంచే ఇక్కడి నుంచే రాజకీయ పార్టీగా దిశా నిర్దేశంతో సాగాలని ఏం చెయ్యాలో ఏ చెయ్యకూడదో చెబుతూ లక్ష్యం నిర్దేశిస్తున్నానని పనవ్ కల్యాణ్ చెప్పారు. జనసేన ఊరికే ప్రారంభించలేదని దశాబ్దకాలం పాటు అంతర్గతంగా ఆవేశపడి, ఆవేదన పడి, కంట తడిపెట్టుకుని చివరకు రాజకీయ నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. చాలామంది చంద్రబాబునాయుడు వాడుకుని వదిలేస్తారని, ఎందుకు ఆయనతో ఉంటున్నావనిఅడుగుతున్నారని, ఆసంగతినాకు తెలీదా? అని ఎదురు ప్రశ్నించారు. భాజపాతో ఎందుకు దోస్తీ అన్నవారూ ఉన్నారని, ప్రస్తుతం జనసేన ఎదగాలని, అందుకు వీరిద్దరూ అవసరం అని పవన్ కళ్యాణ్ భావించారు. వైకాపాకు మద్దతివ్వనందునే ఆ పార్టీ ఓడిపోయిందని కొందరు అంటున్నారని, ఎలా ఇస్తానని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కొడుకు ముఖ్యమంత్రి ఎలా అయిపోతారని, తనను తాను నిరూపించుకుని సీఎం అవ్వాలని స్పష్టం చేశారు. ఒక వ్యక్తి వందల వేల కోట్ల రూపాయల అక్రమార్జనను తాను సమర్థించనని కూడా ఆయన స్పష్టం చేశారు. నోట్ల రద్దుతో ఆ నోట్లు పుచ్చిపోయాయని ఎద్దేవా చేశారు. కొందరు అంబేద్కర్‌కు పాలాభిషేకం చేస్తూనే అవినీతిలో కూరుకుపోతున్న వారివల్ల దేశం నష్టపోతుందన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి వల్ల ఎంతో కొంత ప్రయోజనం చేకూరినా, ఐఎఎస్‌ల అవినీతి అంతకంటే అధికమైందన్నారు. నారా లోకేష్ గురించి ఆయన మాట్లాడుతూ లోకేష్‌లోని సామర్థ్యం చంద్రబాబు నాయుడు గుర్తించి పదవి ఇచ్చి ఉంటారని అన్నారు. రాష్ట్ర విభజనలో కాంగ్రెస్‌ది ఎంత పాత్ర ఉందో భాజపాది అంతే తప్పు ఉందన్నారు. 15 వేల మంది కార్యకర్తలతో జనసేన ఇక సమస్యలతో ఫోకస్ చేస్తుందని, పార్టీ విధానాన్ని సేవాదళ్ రూపంలో ముందుకు తీసుకు వెళ్లే నిర్దేశంతో సాగుదామన్నారు. పార్టీలో ఉన్న వారికి పీఆర్‌పీలో వలె ఎం.ఎల్.ఎలు, ఎంపీ టికెట్‌లు ఇస్తానని ఆశించొద్దని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పాదయాత్ర, రోడ్ షో, బస్సు యాత్రలు నేనూ చేస్తానని చెబుతూ సీఎం పదవి కోసం మాత్రం కాదని ఆయన స్పష్టం చేసారు. తన సొంత విషయాల్లో లబ్ధి కోసం ఏనాడూ ఎవరినీ పాకులాడ లేదన్నారు. దాదాపు నాలుగు సంవత్సరాలు ఓపిక పట్టాం. ఏదో అద్భుతం జరుగుతుందని ఎదురు చూశామని , అయితే ఈ రోజుకి విభజన సమస్యలు అదే విధంగా పెండింగ్‌లో ఉన్నాయని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. ప్రత్యేక హోదా సంగతి క్రమేపీ పక్కన పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఇప్పుడు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణకు పూనుకుంటున్నారని ఇది ఎందుకోసం, ఎవరి కోసం అంటూ ప్రశ్నించారు. ఈ రోజు లాభాల బాటలో పయనిస్తున్న డ్రెడ్జింగ్ కార్పొరేషన్‌ను ప్రయివేటీకరణ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని భవిష్యత్తులో ఉక్కును కూడా విక్రయించబోరని గ్యారంటీ ఏముందని ఎద్దేవా చేశారు. విశాఖలో బుధవారం పవన్ కల్యాణ్ పర్యటించారు. తొలుత డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ధర్నా చేస్తున్న ఉద్యోగుల రిలే నిరాహారదీక్షా శిబిరాన్ని సందర్శించారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న డీసీఐ ఉద్యోగి వెంకటేష్ కుటుంబీకులను పరామర్శించారు. ప్రభుత్వం తరపున ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని పిలుపునిచ్చారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డిని కూడా తాను డీసీఐ ఉద్యోగులకు అండగా నిలబడాలని కోరుతున్నట్లు తెలిపారు. టీడీపీ, వైఎస్ఆర్‌సీపీ కాని, కాంగ్రెస్, కమ్యూనిస్టులు, లోక్‌సత్తా ఇలా ఎవరైనా పదవి కోసమే పార్టీలు నడపకూడదని ప్రజా సమస్యలపై పోరాటం చేయడం కోసం పార్టీలు అవసరం ఉండాలన్నారు. నేను ముఖ్యమంత్రి అయితేనే ఇది చేస్తాననే ఆలోచనలకు ఇక మీదట స్వస్తి చెప్పాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. సిఎం అంటే మీకు సరదా ఏమో కాని తనకు మాత్రం బాధ్యతతో కూడుకున్నదన్నారు. అందరూ చేసే తప్పులనే మీరూ చేయకండని అన్నారు. అధికారానికి జ్ఞానం, అనుభవం కావాలని , చివరకు ఎమ్మెల్యే, ఎంపి కావాలన్నా, మంత్రి, ము

సత్యం బ్రూయాత్, ప్రియం బ్రూయాత్
నబ్రూయాత్ సత్యమప్రియం, ప్రియంచ నానృతం బ్రూయాత్

ఆంధ్రప్రభ

గురువారం 7 డిసెంబర్ 2017

అయోధ్య.. రెండు పార్టీలదీ ఒకే తీరు!

ఎవరు అవునన్నా, కాదన్నా ప్రధాన రాజకీయ పార్టీలు అయోధ్యను ఎన్నికల అంశంగానే ఉపయోగించుకుంటున్నాయి.దశాబ్దాలుగా రాజకీయ లబ్ధి పొందుతున్నాయి. ఉత్తర ప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడానికి కూడా బీజేపీ ఈ అంశాన్ని ఉపయోగించుకుంది. కాంగ్రెస్ పార్టీ దేశమంతటా పరాజయాలను ఎదుర్కొంటూ గుజరాత్‌లో గెలిచేందుకు కులం కార్డుతో పాటు మతం కార్డును కూడా పైకి తీసింది. కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ గుజరాత్ ఎన్నికల ప్రచారం సందర్భంగా సోమనాథ ఆలయాన్ని సందర్శించినప్పుడు తాను హిందువును కానని స్పష్టంచేయడాన్ని గుజరాత్‌లోని చానల్స్ ప్రముఖంగా ప్రసారంచేశాయి. బీజేపీ దీనిని ఎన్నికల అస్త్రంగా వినియోగించుకుంటోంది. మరో వంక అయోధ్యలో బాబ్రి మసీదు నేలకూలి పాతికేళ్ళు పూర్తి అయిన సందర్భంలో ఈ కేసు విచారణకు రావడంతో దీన్ని ఎన్నికల అంశంగా ఉపయోగించుకోవడానికి ఇరు పార్టీలూ ప్రయత్నిస్తున్నాయి. రామాలయం నిర్మాణాన్ని 2019 ఎన్నికల తర్వాతే చేపట్టాలని సున్నీ వక్ఫ్‌బోర్డు తరపు న్యాయవాది కపిల్ సిబాల్ కోరగా,కోర్టు మాత్రమే కాకుండా, సున్నీ వక్ఫ్‌బోర్డు కూడా తిరస్కరించింది. వీలైనంత త్వరగా ఈ కేసు పరిష్కారం కావాలని తాము కోరుతున్నట్లు స్పష్టం చేసింది. ప్రధానమంత్రి సున్నీ బోర్డు ప్రకటనను స్వాగతించారు. అయోధ్యను ఎన్నికలతో ముడిపెడుతున్నదంటూ కాంగ్రెస్‌పై ఆయన ధ్వజమెత్తారు. కోర్టు తీర్పు ఏ తీరులో ఉన్నా అయోధ్యలో రామాలయాన్ని కట్టి తీరుతామంటూ సంత్ నృత్యగోపాల్ దాస్ ప్రకటించారు. అయోధ్య కేసు కోర్టు పరిష్కారం కాకుండా అడుగు ముందుకు వేస్తే ఊరుకోబోమని ముస్లిం సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ఇరువైపుల నాయకుల ప్రకటనలు ప్రజలకు ఆందోళన కలిగిస్తున్నాయి.అయోధ్యను ఎన్నికల అంశం చేయడం కోసమే ఇరు పార్టీల నాయకులూ ఈ మాదిరి ప్రకటనలు చేస్తున్నారని జనం నిర్ధారణకువచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఎన్నికల ప్రసంగాల్లో, ఆకాశవాణి మన్‌కీ బాత్ ప్రసంగాల్లో అభివృద్ధి అంశానికే ప్రాధాన్యం ఇస్తున్న మాట నిజమే కానీ, కమలనాథులూ, బీజేపీకి సైద్ధాంతిక మద్దతు ఇస్తున్న పరివార్ నాయకులు మాత్రం అయోధ్య వంటి వివాదాస్పద అంశాలను పదే పదే లేవనెత్తుతున్నారు. ఈ విషయంలో తామేమీ తక్కువకాదన్నట్లు కాంగ్రెస్ నాయకులు కూడా సమయాను కూలంగా కులం,మతం కార్డులను ప్రయోగిస్తున్నారు. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి పీఠంపై కాషాయాంబరధారి యోగి ఆదిత్యనాథ్‌ని కూర్చో బెట్టి అభివృద్ధిఅజెండాతో ముందుకె ళ్తున్నానని ప్రధానమంత్రి పేర్కొనడం వింతగానే ఉంది.యోగి చేసే ప్రకటనలన్నీ ఏక పక్షంగానే ఉంటున్నాయని వేరే చెప్పనవసరం లేదు. ఆయన ప్రకటనలను మోడీ ఏ ఒక్క సందర్భంలోనూ ఖండించలేదు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం పేరిట ఎవరికి తోచిన రీతిలో వారు మాట్లాడటం ఆ పార్టీ సంస్కృతిగా ముద్ర పడింది.పదేళ్ళు అధికారంలో ఉన్నప్పుడు తాము నిర్దిష్టంగా ప్రజల కోసం ఇవి చేశామని చెప్పుకోవడానికి ఏమీ లేకనే కుల,మతాల వారీగా ఓటర్లను ఆకర్షించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ఇదే విషయాన్ని బహిరంగ సభల్లో దుమ్మెత్తి పోస్తున్నమోడీ తాను అధికారంలో ఉన్నప్పుడు గుజరాత్ అభివృద్ధికి చేసిన కృషిని గురించి చెప్పుకోకుండా కాంగ్రెస్ బాటలోనే ప్రచారం చేస్తున్నారు. ఈ రెండు పార్టీల తీరుతెన్నులు జనానికి రోత పుట్టిస్తున్నాయి. ఎన్నికల్లో గెలుపొందడమే ప్రధాన లక్ష్యంగా ప్రధాన జాతీయ పార్టీలే సంకుచిత ధోరణిలో ప్రచారం సాగిస్తుంటే, ప్రాంతీయ పార్టీలు, ఉప ప్రాంతీయ పార్టీలు మరో మార్గాన పయనిస్తా యనుకోవడం వట్టి మాటే, ఉత్తరప్రదేశ్ స్థానిక ఎన్నికల్లో గెలుపు గుజరాత్‌లో బిజేపీకి టానిక్ అని కమలనాథులు ప్రచారం చేసుకుంటున్నారు. ఉత్తర ప్రదేశ్‌లో నగరపాలక, పంచాయితీల ఎన్నికల్లో పోటీ చేసిన 3,656 మంది అభ్యర్థుల్లోసగం మందిపైగా డిపాజిట్లు కోల్పోయినట్టు తాజా విశ్లేషణల్లో వెల్లడైంది. కాంగ్రెస్, సమాజ్‌వాదీ, బీఎస్పీ పార్టీలు బరిలో ఉండటంవల్ల ప్రతిపక్షాల ఓట్లు చీలి బీజేపీ విజయం సాధించి ఉండవచ్చు, దానిని ఘనవిజయంగా చెప్పుకుంటున్న కమలనాథులు సగంమందికి డిపాజిట్లు ఎందుకు దక్కలేదో చెబితే సమంజసంగా ఉంటుంది. అయోధ్య, కాశ్మీర్ వంటి సమస్యలను జటిలం చేసిన కాంగ్రెస్ ఎన్నికల సమయంలో వీటిని పదే పదే ప్రస్తావించి సమాజంలో విభజనరేఖలను సృష్టిస్తోంది. ఈ రెండు పార్టీలు కూడా ఓట్ల యావలో దేశానికి తీరని నష్టం చేస్తున్నాయన్నది కాదనలేని సత్యం.

దాశరథి రంగాచార్య



(1928-2015)

నాలుగు వేదాలను తెలుగులోకి అనువదించిన దాశరథి రంగాచార్య బహుముఖ ప్రజ్ఞాశాలి. ఆయన జీవితం ఉద్యమాల ఒరవడిలో సాగింది. ఆయన రాసిన చిల్లర దేవుళ్ళు నవలకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. రామాయణ,మహాభారత గ్రంథాలను ఆయన అనువదించారు. ఆయన తొలి రోజుల్లో నిజాం వ్యతిరేక పోరాటాల్లో చురుకుగా పాల్గొన్నారు. తెలంగాణలోని కవులందరికీ నిజాం వ్యతిరేక పోరాటాలతో సంబంధాలున్నాయి. ఉపాధ్యాయునిగా, అనువాదకునిగా, సికిందరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్‌గా వివిధ పదవులు అలంకరించారు. తన ఆత్మకథను జీవనయానం పేరుతో వెలువరించారు.చిల్లర దేవుళ్ళు నవలలో ఆయన నిజాం కాలంలో తెలంగాణ ప్రజల జీవన చిత్రాన్ని వివరించారు.చిల్లర దేవుళ్ళు నవల హిందీ,ఆంగ్ల, ప్రాంతీయ భాషల్లో అనువాదమైంది.ఆయన ప్రజల కవిగా పేరొందారు.ఆయన రచనల్లో తేనెలూరించే తెలుగు తొణికిస తొణికిస లాడుతుంది. ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవిగా వ్యవహరించిన దాశరథి కృష్ణమాచార్యకి ఈయన సోదరుడు.



పోలవరం 'పోలు' వరమా!

'కాదేదీ కవితకు అనర్హం' అన్నాడు శ్రీశ్రీ. కవిత్వం కాబట్టి ఎటు పోయినా దైనందిక జీవనానికి ఆట్టే ఇబ్బంది లేదు. ప్రజాప్రయోజనాలతో ముడిపడున్న అంశాలతో అలా కాదరదు. అటో ఇటో తేలిపోవాలి. రాజకీయ ఎత్తుగడలతో నానబెడితే సమాజానికి ఓరిమి నశిస్తుంది. చివరికి నష్టపోవడం పాలకుల వంతవుతుంది.

దురదృష్టం.. టెంకాయ కొట్టే నాటి కల.. గుమ్మడికాయ కొట్టే నాటికి ఏ రూపం తీసుకుంటుందో ఎవరూ చెప్పలేని పరిస్థితి ఈ దేశంలో! స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇదే తరహా ఒకే మూస ఎత్తుగడలు రాజకీయ పక్షా లవి! ఏ పార్టీ అధికారంలోకొచ్చినా ముందుగా రాజకీయాలు.. ఆతరువాతే ఎన్నుకున్న ప్రజల కష్ట సుఖాలు! పోలవరం ప్రాజెక్టు నుంచి పోలేరమ్మ జాతర వరకు.. కేంద్రం నుంచి పంచాయితీల దాకా ఒకే తరహా దృష్టి.సొంతానికి ఎంతప్లస్సు.. ఎదుటి పార్టీకి ఎంత మైనస్సు! పోలవరం ప్రాజెక్టు విషయంలోనూ ఇప్పుడు ఆ తంతే కొనసాగుతున్నది.

ఆ ప్రాజెక్టుకి జాతీయ హోదా ప్రాప్తించడంలోనే రాజకీయం కోణం దాగి ఉంది. ఉమ్మడిగా ఉన్న తెలుగు రాష్ట్రాన్ని విభజించే సందర్భంలో ఆంధ్రుల ఆవేశకావేశాలను అర్థం చేసుకొన్న అప్పటి కాంగ్రెస్ నాయకత్వం కంటి తుడుపు చర్యగా పోలవరానికి జాతీయ హోదా ప్రకటించింది. నవ్యాంధ్రప్రదేశ్‌లో అధికారంలో కొచ్చే అవకాశం లేదన్న అంచనాకు వచ్చిన తరువాతే కాంగ్రెస్ ఈ ఉదార వైఖరి ఎవరు అడగకుండానే తీసుకుంది. కొత్తరాష్ట్రంలో గద్దె ఎక్కే పార్టీ ఏదైనా సరే.. కేంద్రం గుప్పెట్లో నిత్యం నలగాలి. రాజకీయంగా ఆ పార్టీకి.. ఆర్థికంగా పార్టీ నేతలకు ఎలాంటి లాభమూ కలగరాదన్నదే ఈ ఔదార్య ప్రకటన వెనకున్న రాజకీయ వ్యూహం.

ఇహ ప్రస్తుతానికి వస్తే.. కేంద్ర జలవనరుల శాఖ కార్యదర్శి అమర్‌జిత్ సింగ్ పదవీ విరమణకు మూడు రోజుల ముందు పోలవరం పనులను వెంటనే నిలిపేయాలని ఆదేశించారు! కేంద్ర జనవరుల శాఖామాత్యులు నితిన్ గడ్కరీ దృష్టికి వచ్చిన తరువాతే జారీ కావడం బట్టి ఈ అధికారిక ఆదేశం వెనకున్న రాజకీయ కోణాన్ని అర్థం చేసుకోవచ్చు.

ఒక్క పోలవరానికే పరిమితం కాదు ఈ దుస్థితి. నిజానికి దేశంలో ఇప్పటివరకు ప్రకటించిన జాతీయ ప్రాజెక్టులన్నీ రాజకీయ కోణంలో ప్రకటించినవే. స్వేచ్ఛ, తగినన్ని అధికారాలు ఇచ్చి రాష్ట్రాలు తమ స్థాయిలోనే సత్వరం పూర్తి చేసుకోగలిగిన ప్రాజెక్టులనూ జాతీయ హోదా నెపంతో కేంద్ర ప్రభుత్వాలు తమ చేతుల్లోకి తీసుకోవడం వెనక ఉన్నది రాజకీయ కోణమే!

జాతీయ హోదా సాధించుకొన్న ఏ ఒక్క జల ప్రాజెక్టైనా ఒడుదుడుకులు లేకుండా చురుకుగా సాగుతున్న దృష్టాంతం కనిపించదు. 2009- 10లో జాతీయ హోదా దక్కించుకున్న పంజాబ్ షాపూర్‌కండి ప్రాజెక్టు ప్రారంభ అంచనా వ్యయం 2,285 కోట్లు. ఇప్పటి దాకా ఈ ప్రాజెక్టు కోసం వెచ్చించినఖర్చు కేవలం 26 కోట్లు. రాజకీయ లాభనష్టాల బేరీజుల మీదే ప్రాజెక్టు పనుల్లో కదలికలుంటాయనడానికి ఇలాంటి ఉదాహరణలు ఇంకెన్నైనా చూపించవచ్చు.

గత సాధారణ ఎన్నికల్లో అటు కేంద్రంలో భాజపా, ఇటు రాష్ట్రంలో తెలుగు దేశం అధికారంలోకి వచ్చాయి. రెండు పార్టీల మధ్య అప్పుడున్న సుహృద్భావ వాతావరణాన్ని బట్టి ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి సాధ్యమైనంత సహకారం లభిస్తుందని తెదేపా.. తెలుగు ప్రజలు సంబరపడ్డ మాట నిజం. ఉభయ పార్టీలకు అనుసంధానంగా అప్పటి కేంద్ర మంత్రి ఎమ్. వెంకయ్యనాయుడు కొంత చురుకైన పాత్ర పోషించారు. తెలంగాణనుంచి ఏడు ముంపు మండలాలు ఆంధ్ర ప్రదేశ్ కి బదిలీ కావడం, జాతీయ హోదా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్మాణం కొనసాగేందుకు ఒప్పందం కుదరడం, ప్రాజెక్టు మీద రాష్ట్రం గతంలో పెట్టిన ఖర్చును కేంద్రం తిరిగి ఇవ్వడం, కేంద్రం పూచీకత్తు మీద నాబార్డు ద్వారా రుణాల వెసులుబాటుకు దారి సుగమమవడం.. ఇత్యాదులన్నీ వెంకయ్య పూనిక వల్ల రాజకీయాలకు ఆట్టే తావు లేని ఫీల్ గుడ్ వాతావరణంలో సాధ్యమయాయి.

వచ్చే ఎన్నికలలోపు ఎన్ని కడగండ్లు ఎదురైనా సరే ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి.. తన పార్టీకి అధికారం, వ్యక్తిగతంగా తనకు కీర్తి సాధించుకోవాలన్నది చంద్రబాబు ఆకాంక్ష. రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం చేసే మంచి పనులకి చేయూత నివ్వడం ద్వారా కమలం పార్టీ మీద ప్రజాభిప్రాయం సానుకూల పర్చుకోవాలని వెంకయ్య నాయుడి ఎత్తుగడ! ఏదేమైనా ప్రాజెక్టు నిర్మాణం చురుకుగా సాగిన మాట వాస్తవమే. 2005-06లో 10,151 కోట్ల అంచనా వ్యయంతో మొదలైన పోలవరం ప్రాజెక్టు 2014- 15లో జాతీయ ప్రాజెక్టు హోదా సాధించుకుని ఇప్పటి వరకు కేంద్రం నిధులు 850 కోట్లు ఖర్చు చేసినట్లు కేంద్ర జలవనరుల శాఖ సహాయ మంత్రి సంజీవ్ కుమార్ ఆగస్టులో పార్లమెంట్‌లో చేసిన ప్రకటనను ఈ నేపథ్యంలోనే అర్థం చేసుకోవాలి.

జల ప్రాజెక్టులకు జాతీయ హోదా ప్రకటించడం కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలకు లాభం. కాబట్టి అందులో చూపించే ఉత్సాహం.. పరాయి పార్టీల ప్రతిష్టను పెంచే సందర్భంలో కనబరచడం లేదు. పోలవరం ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు పోషిస్తున్న చురుకైన పాత్ర



ప్రతిపక్షా ల గుండెల్లో సహజంగానే కలవరం పుట్టించింది. విచిత్రం ఏమిటంటే.. మిత్రపక్షంగా ఉన్న రాష్ట్రభాజపాలోని ఒక వర్గం కూడా ప్రజలకు ప్రయోజనాలు చేకూర్చే ప్రాజెక్టు సాకారమవుతుండటం ఆందోళన కలిగించడం!

భారీ జల ప్రాజెక్టులంటేనే సవాలక్ష సమస్యల చిక్కుముళ్ళు. నర్మదా నది మీది నిర్మాణమయే సర్దార్ సరోవర్ భారీ జల విద్యుత్ ప్రాజెక్టు సందర్భంగా మోదీకి తెలియని అనుభవాలేమీ కావివి. భూ సేకరణ నుంచి, నిర్వాసితుల సమస్య వరకు, కాంట్రాక్టర్ల పేచీల నుంచి, ప్రతి పక్షాల గిల్లికజ్జాల వరకు.. అధికార, న్యాయ, పర్యావరణ, ఆర్థిక సంస్థలకు సంబంధించిన ఎన్నో చిక్కులను ఎప్పటికప్పుడు సామరస్యంగా పరిష్కరించుకుంటూ ముందుకు సాగవలసిన పరిస్థితి అనివార్యం. వేలాది కోట్లు నిధుల విడుదలలు, జమా ఖర్చుల నిర్వహణ, అడుగడునా వివిధ స్థాయిల్లో సాగే రకరకాల పర్యవేక్షణలు వంటి పలు అడ్డంకులను అధిగమించుకుంటూ ముందుకు సాగితేకానీ పోలవరం వంటి భారీ ప్రాజెక్టుల నిర్మాణం సాకారమయే అవకాశం లేదు. నిర్మాణానికి దీర్ఘకాలం పడుతుంటుంది. నిర్మాణ కాలంలో ప్రభుత్వాలు మారడమే కాదు.. అవే ప్రభుత్వాలున్నా వాటి వాటి అప్పటి ప్రయోజనాల దృష్టికోణం మారకుండా సాగితే అదో పెద్ద అద్భుతమవుతుంది. ఇప్పుడు పోలవరం నిర్మాణమవుతున్న నాటి రాజకీయ వాతావరణానికి.. చంద్రబాబు ప్రాజెక్టు పనులు చేపట్టిన నాటి రాజకీయ వాతావరణానికి మధ్య చాలా వ్యత్యాసం వచ్చేసింది.

రాత్రిళ్లు సైట్ దగ్గరయినా పడుకొని అనుకున్న సమయానికి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలన్న చంద్రబాబు పంతం చూసి ప్రతి పక్షా లే కాదు.. పేరుకి మిత్రపక్షంలోనే ఉన్నా గిట్టని అందులోని ఒక వర్గమూ అనుక్షణం బెంబేలెత్తుతోంది!

కేంద్రంలో తమ పార్టీకి తిరుగు లేని మెజార్టీ సమకూరింది కాబట్టి రాష్ట్రాలు సైతం తమ అడుగులకు మడుగులు ఒత్తాలని ఆ పార్టీ పెద్దలు అభిప్రాయ పడుతున్నారు. ఆయా రాష్ట్రాలలో తమ పార్టీ బలపడేందుకు ప్రాంతీయ పార్టీలు సహకరించి తీరాలన్న ధోరణిలో భాజపా కార్యాచరణ ముందుకు సాగుతోంది.

ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించిన నేతలని అక్కున చేర్చుకోవడంలో చూపిస్తున్న శ్రద్ధ నవ్యాంధ్ర పునర్నిర్మాణం కోసం ప్రభుత్వం చేపట్టే చర్యలకు చేదోడు వాదోడుగా ఉండటంలో చూపించడం లేదు! ప్రజలు తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిర్వీర్యం చేయలేక ఎన్ని అవమానాలు, ఇబ్బందులు ఎదురవుతున్నా మౌనంగా సహిస్తున్నారు తెదేపా చంద్రబాబు. కేంద్ర జలవనరులు అధికారి ప్రాజెక్టు నిలుపుదల ఆదేశాలు వెలుగులోకి వచ్చిన తరువాత స్పందించక తప్పని పరిస్థితి తలెత్తినప్పుడు సైతం చట్టసభ లైట ప్రదర్శించిన అసహనం.. చట్టసభలో ప్రదర్శించకుండా నిగ్రహం ప్రదర్శించారు సి.యం.

ఆ తరహా రాజకీయ పరిణితి మాత్రమే ప్రజలలో పార్టీల పట్ల సానుభూతి పెంచేది. చంద్రబాబు పట్ల ఆంధ్ర ప్రదేశ్ ఓటర్ల విశ్వాసం ఇంకా ఎందుకు సడలటం లేదో భాజపా నేతలు అర్థం చేసుకోవడం లేదు. మబ్బుల్లో నీళ్లను చూసి ముంత ఒలక పోసుకోవడంలోనే రాజకీయం చాతుర్యం ప్రదర్శిస్తున్నారు!

కేంద్రంలో భాజపా అధికారంలోకి రావడానికి ప్రజల సానుకూల స్పందన ప్రధాన కారణం కాదు. యూ.పి. యే ప్రభుత్వ పాలనా విధానాల పట్ల ప్రజానీకానికి కలిగిన వ్యతిరేకత వల్ల విజయం సాధ్యమయింది. కమలనాథులు విస్మరించలేని చేదు వాస్తవం మరొకటి ఉంది. ప్రాంతీయ పార్టీల ప్రాభవం ప్రబలంగా ఉండే దక్షిణాది వరకు భాజపా ఇప్పటికీ కాంగ్రెసు లాంటి ఓ సంపూర్ణ జాతీయ స్థాయిగల పార్టీ కాదు. మతవాద సిద్ధాంతాలు డామినేట్‌గా ఉండే ఏ రాజకీయ పక్షమూ దక్షిణాది వారి మనసులను సంపూర్ణంగా గెలుచుకోలేదన్నది చరిత్ర చాలా పర్యాయాలే నిరూపించింది.

మళ్లీ పోలవరం విషయానికి వద్దాం. పోలవరం నిర్మాణ బాధ్యతలను కేంద్రమే తలకెత్తుకుంటే ప్రాజెక్టు కల ఎన్నటికీ సాకారం కాబోదన్న ఇంగితం ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు పుష్కలంగా ఉంది. చంద్రబాబు పట్టుదల వల్లే ప్రాజెక్టు పనులు చురుకుగా సాగుతున్నాయని ప్రజలంతా నమ్ముతున్న నేపథ్యంలో ఏమేమో సాంకేతిక కారణాలతో ప్రాజెక్టు పనులను కేంద్రం నిలుపుదల చేస్తున్నకొద్దీ భాజపాకి ఎక్కువ నష్టం కలుగనున్నది.

గతంలో వెచ్చించిన ఖర్చులకి రాష్ట్రం లెక్కలు చూపించవలసిందే! సాంకేతికంగా అది సబబయితే కావచ్చు. కంట్రాక్టర్లను అర్థాంతరంగా మారిస్తే పెరిగే ప్రాజెక్టు వ్యయం కేంద్రం భరించే స్థితిలో లేదని గడ్కరీ వాదన. గుజరాత్ ఎన్నికల సందర్భంగా కేంద్రం కుమ్మరిస్తామంటున్న పథకాలకు నిధులు ఎక్కడ నుంచి తేబోతున్నట్లు? భూసేకరణ వ్యయం భారీగా పెరగడంతో దాదాపు ముప్ఫై వేల కోట్ల రూపాయల వరకు దానికే అవసరం అవుతుందన్నది రాష్ట్ర ప్రభుత్వం వాదన. సాధ్యం కాని రీతిలో తక్కువ ధరకు కోట్ చేసిందని తెలిసుండీ ట్రాన్స్‌ట్రాయ్ కంపెనీకి కాంట్రాక్ట్ కట్టబెట్టింది కాంగ్రెసు హయాంలోని ప్రభుత్వాలే కదా! ఈ వాస్తవాలన్నీ ముందే తెలిసుండీ ప్రాజెక్టు నిర్మాణానికి పచ్చ జెండా ఊపింది కమల నాథుల ప్రభుత్వమే అయినప్పుడు.. ఇప్పుడు కొత్త కొత్త సాంకేతిక, ఆర్థిక కారణాలను తవ్వి తీసి ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యానికి కారణమయితే చివరికి నష్టపోయేది కమలనాథులే అవుతారు! భావోద్వేగాల మధ్య బందీ అయి ఉన్న ఆంధ్ర ప్రదేశ్ ప్రజానీకం భాజపాని విశ్వాసంలోకి తీసుకునే పరిస్థితిలో లేదు. చిత్తశుద్ధితో చంద్రబాబు ప్రాజెక్టు నిర్మాణం కోసం నిరంతరం కష్టపడుతున్నట్లు భాజపా నేతలే స్వయంగా ఒప్పుకుంటున్నారు. ఆ పార్టీవారు చేసుకొంటున్న ప్రత్యేక సర్వేలలో పలుసార్లు ఇదే సత్యం నిర్ధారణవుతోంది. నమ్మకమైన మిత్రుడిగా పరిణతితో వ్యవహరించే చంద్రబాబును అధిగమించి రాజకీయంగా ముందుకు పోవాలన్నదుగ్ధ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల వరకు భాజపాకు పేరాశగానే మిగులుతుంది.

కట్టుబాటు. క్రమశిక్షణలో తమ పార్టీని మించిన నిబద్ధత కల పార్టీ మరొకటి లేదని గొప్పలు చెప్పుకొనే అవకాశం గతంలో మాదిరి ఇప్పటి రూపంలో ఉన్న భాజపాకి లేదు కాడా. కాంగ్రెసుతో బద్ధ వైరం ప్రదర్శించే భాజపా.. కన్నా, కావూరి, పురంధేశ్వరి వంటి కాంగ్రెసు నేతలకు ఏ సిద్ధాంతాల ఆధారంగా కాషాయం కండుగా కప్పిందో జనాలకి నచ్చ చెప్పగలదా? భాజపా కూడా 'ఆ తానులో ముక్క'గానే మారిపోతున్నప్పుడు, ఏక వ్యక్తి పాలన అని అస్తమానం ఎత్తి చూపే కాంగ్రెస్ లక్షణాలను తానూ పుణికి పుచ్చుకుంటున్నప్పుడు.. ఏమి నూతన ఆదర్శాలను వల్లెవేసి కొత్త ఓటు బ్యాంకును ఏర్పాటు చేసుకోగలుగుతుందో భాజపాకి మాత్రమే తెలియాల్సి ఉంది!

ఆంధ్ర ప్రదేశ్‌కి పదేళ్ల ప్రత్యేక హోదా కోసం పట్టు పట్టిన పార్టీ భాజపా. అధికారంలోకి వచ్చిన వెంటనే విశాఖ రైల్వే జోన్, కేంద్ర సంస్థలు, నిధుల వాపసు, ప్రత్యేక ప్యాకేజీ, అదనపు నియోజక వర్గాల మంజూరంటూ వరాలతో ఓటర్లను మురిపించిన పార్టీ కూడా భాజపానే. అధికారంలోకి వచ్చిన పిదప ఆ తాయిలాలకు పట్టించిన గతే పోలవరం ప్రాజెక్టుకీ పట్టించనున్నదని ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు ఇప్పుడు అర్థమవుతోంది. చంద్రబాబు ప్రభుత్వానికి ఎప్పుడో అర్థమయినా రాజకీయ కారణాల వల్ల ప్రస్తుతానికి గుంభనంగా ఉంది. గుంభనం ఏదీ అవసరం లేదనుకుంటున్నట్లుంది భాజపా! అది నష్టం చేకూర్చనున్నది.

నిజానికి మన దేశంలో సాగునీటి ప్రాజెక్టులు ఏవీ సకాలంలో పూర్తి అయిన దాఖలాలు లేవు. మహారాష్ట్ర గోసిఖుర్ద్ సాగునీటి ప్రాజెక్టు పదేళ్ల కిందటే జాతీయ ప్రాజెక్టు హోదా దక్కి, ఏడువేల ఏడు వందల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రారంభమైనా కేంద్రం ఇప్పటి దాక విదిల్చింది కేవలం మూడు వేల కోట్లు! తాము ప్రభుత్వంలోకి వచ్చినా అదే గతి తప్పదన్న సంగతి అర్థమయినా ప్రధాన ప్రతి పక్షం... ప్రాజెక్టు నిర్మాణం కోసం వత్తిడి అంటూ ఢిల్లీకి పోకుండా పోలవరం యాత్రలతో నాటకం ఆడుతున్నది! అందరిదీ రాజకీయమే! అదే ప్రగతికి పెద్ద నిరోధమయి పోతోంది ప్రస్తుతం దేశంలో.. రాష్ట్రాల్లో! అందరి నాటకాల నడుమ చివరికి నలిగే అభాగ్యుడు మాత్రం.. ఎప్పటిలాగానే ఎన్నికల సమయంలో మాత్రమే రాజుగా పూజలందుకొనే ఓటరు మహాశయుడు! రాజకీయ పార్టీలు అన్ని సందర్భాలలోనూ రాజకీయ ప్రయోజనాల కోసమే పాకులాడడం తగదు. ఎన్నుకొన్న ప్రజల విశాల ప్రయోజనాల గురించీ కొన్ని సందర్భాలలో ఆలోచించాల్సి ఉంది. రాష్ట్ర విభజన సమయంలో ఇక్కడి ప్రజా నాయకులు ఇలాంటి సంకుచిత బుద్ధినే ప్రదర్శించారు. నష్టపోయారు. రాజకీయ కారణాలతో ప్రజలకు నిమిత్తం ఉండదు. ఇచ్చిన హామీలను విశ్వసించి ఓట్లేసే జనం నమ్మించి మోసం చేస్తే మాత్రం సహించలేరని చరిత్ర ఇప్పటికే పలుమార్లు పాఠాలు చెప్పింది. పాఠాలు వినం .. పోలవరమైనా.. పోలేరమ్మ జాతరైనా సరే 'పోలు' వరంగానే చూడడం మా రాజకీయ విధానం అంటూ మొండిగా ముందుకు పోతామనే పెద్దమనుషులని చిన్నమనుషులు ప్రస్తుతానికి చేసేందుకు ఏమీ ఉండక పోవచ్చు.. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రం పోలింగు కేంద్రాలలో కచ్చితంగా కలవరం కలిగిస్తారు.

❑ అభయ్, 8142283676

వికాసానికి సోపానం మాతృభాష

జనని జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరీయసీ అన్నారు మన పెద్దలు. తల్లి పుట్టిన దేశం స్వర్గంకంటే మిన్న అంతేకాకుండా భాగ్యాలను మించిన భాగ్యం తల్లిభాష అదే మన మాతృభాష తెలుగు. మాతృస్తన్యం మానవుని శారీరకాభివృద్ధికి దోహదమైనట్లే అతని మానసిక వికాసానికి తోడ్పడాలి. మాతృభాష లేదా తల్లి భాష ఆది శైశవం నుంచి వృద్ధాప్యం వరకు మానవుని జీవితమంతా ఆవరించి, అతని ఆలోచనలకు ఆధారంగా నిలిచి, మానవుని సర్వాంగ సంపూర్ణమూర్తిమత్వ వికాసానికి సముచిత వైఖరుల నిర్మాణానికి సహాయకారిగా ఉండి ఉత్తమ పౌరుడిగా, చైతన్యమూర్తిగా మలుస్తుంది.

ప్రపంచంలో అనేక భాషలున్నాయి. మన దేశంలోనే ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క భాష వాడుకలో ఉంది. భాషా ప్రయుక్త రాష్ట్రాలలో సైతం రెండు మూడు భాషలు మాట్లాడే వారుండడం కద్దు. మన తెలుగు రాష్ట్రాల (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ)ల్లో నివసించే అధిక ప్రజానీకం భాష తెలుగు. నిత్యం వారి ఆచార వ్యవహారాల్లో ఆనందానుభూతుల్లో, ఆలోచనాచరణాదుల్లో, సంస్కృతీ సభ్యతల్లో, నాగరికతా ధోరణుల్లో, ధార్మిక నైతిక, ఆధ్యాత్మకజీవన విధానంలో, సాహిత్య సమారాధనలలో, సారస్వత రంగంలో ప్రతిబింబిస్తూ, జాతి ఔన్నత్యాన్ని సాధిస్తూ, జిలుగు వెలుగులతో, తేట తెలుగు జీవద్భాషగా తన స్థానాన్ని నిలుపుకుంది. సాహితీవేత్తల కలాలనుంచి జాలువారి అమృతాన్ని వర్షించి సాహిత్య సారస్వత, నృత్య, నాట్య, గానకళాక్షేత్రాలను పునీతం చేసింది. దేశ భాషలందు తెలుగు లెస్సని శ్రీకృష్ణదేవరాయలచే పొగడ్తల నందింది. ద ఇటాలియన్ ఆఫ్ ది ఈస్టు అని ఆంగ్ల పండితులచేత అభివర్ణించబడింది. భారతీయ భాషల్లో తెలుగు మధురమైందని దీని భావం.

మొలక లేత దనము తలిరుల నవకంబు
మొగ్గ సోగు తనము పూవుతావి
తేనే తీయదనము - తెనుగునకే గాక
పరుష సంస్కృతాఖ్య భాషకేది?

అని ఒకకవి తెలుగు భాష తీయదనాన్ని ప్రస్తుతించారు. రస హృదయం బైన ఇంకొక కవి పూవు పూవుకు కొత్తతేనియ/ పొంగి పొంగి ప్రవించేదేనికి? తీవ తీవకు తెనుగుతీపిని/ దెచ్చి ముచ్చట పెంచటానికి అంటూ తెలుగు భాషను శ్లాఘించారు. ఇలా తెలుగు గొప్పదనాన్ని గూర్చి ఎంతచెప్పినా తక్కువే అనడం అతిశయోక్తి కాదు.

ఈనాడు తెలుగు రాష్ట్రాల్లో తెలుగు ప్రాంతీయ భాషగా ప్రథమ భాషగా మాతృభాషగా, మాధ్యమ భాషగా, ద్వితీయ భాషగా, తృతీయ భాషగా, అధికార భాషగా అమల్లో ఉంది. ప్రాచీన హోదాను కూడా సంతరించుకుంది. స్వాతంత్ర్య భానూదయంతో నూతన చైతన్యం రేకెత్తి భాషా ప్రపంచంలో సంస్కరణాభిలాష పొడసూపింది. భాషా తత్వవేత్తలు, విద్యావేత్తలు, పండిత ప్రకాండులు విద్యాపునర్నిర్మాణానికి అవిరళకృషి చేశారు. పాఠశాల విద్యా పాఠ్య ప్రణాళికలలో మాతృభాషకు ప్రముఖస్థానం ఇచ్చారు. పాశ్చాత్య విద్యావిధానం ద్వారా జరుగుతున్న హానిని గ్రహించి ప్రముఖ కవి పండితులు విశ్వనాథ దాన్ని నిరసించారు.

మందిరాన్ని ఎన్నికలతో ముడిపెడతారా?



- సిబల్ వ్యాఖ్యలపై ప్రధాని రుసరుస
- వక్ఫ్ బోర్డుపై మోడీ ప్రశంసలు
- గుజరాత్‌లో ట్యాంకర్ రాజ్‌ల ఆట కట్టించామని చురకలు

గాంధీనగర్: ఓ వైపు నుంచి ఓఖి తుపాన్ పెను గాలులతో గుజరాత్ ప్రజలను భయపెడు తుంటే...రాజకీయ పార్టీలు మాత్రం అదరక, బెదరక ఎన్నికల ప్రచారంలో మునిగి తేలుతున్నాయి. గుజరాత్ మొదటి విడత అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి గడువు సమీపిస్తున్నకొద్దీ రాజకీయ వేడితో దూకుడు ప్రదర్శిస్తున్నాయి. వాతావరణ శాఖ తుఫాన్ హెచ్చరికలు జారీ చేసినా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వాటిని లెక్కచేయకుండా బుధవారం ఒక్కరోజే మూడు ప్రాంతాల్లో ఎన్నికల ర్యాలీలకు శ్రీకారం చుట్టారు. ధన్ధూక, దాహోడ్,నేత్రంగ్ ప్రాంతాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రామ జన్మభూమి-బాబ్రీమసీదు వివాదంపై సుప్రీంకోర్టు లో వాదనల సందర్భంగా కపిల్ సిబల్ చేసిన వ్యాఖ్యలను ప్రధాని తీవ్రంగా తప్పుబట్టారు. రామ మందిరానికి ఎన్నికలకు సిబల్ ఎందుకు లింక్ పెట్టారు. అలాంటి విషయాలు సమంజసమేనా.. 2019 ఎన్నికలతర్వాతఅయోధ్యకేసు విచారణ జరపాలని సిబల్ కోరడం వెనకున్న పరమార్థమేంటి. ప్రస్తుతం కాంగ్రెస్ రామమందిరానికి -ఎన్నికలకు లింక్ పెట్టింది. వారు దేశం గురించి ఎప్పుడైనా బాధ పడ్డారా అని ప్రశ్నించారు. అయోధ్య వివాదంలో వక్ఫ్ బోర్డు నిర్ణయం నిజంగా అభినం దించదగినది. కపిల్ సిబల్ వ్యాఖ్యల నేపథ్యంలో వారు ధైర్యంగా తమ వాదనను వినిపించారు.కపిల్ సిబల్ తమ తరఫున్యాయవాది అయినప్పటికీ సుప్రీంకోర్టులో ఆయన మాట్లాడింది నిజంగా తప్పును అని వక్ఫ్ బోర్డు వ్యాఖ్యానించిందని ప్రధాని గుర్తు చేశారు. అయోధ్య వివాదానికి నిర్ణీత కాలంలనే పరిష్కారం జరగాలనికాంగ్రెస్ తప్ప ప్రతీ ఒక్కరూ కోరుకుంటున్నారని ఎన్నికల ప్రచారంలో మోడీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ గుజరాత్ ప్రజలు నుంచి బీజేపీకి వస్తున్న అపూర్వ ఆదరణకు ముగ్దుణ్యానన్నారు.

ట్రిపుల్ తలాక్‌కు ఎన్నికలకు లింకేంటి..?

ధంధూక ఎన్నికల ర్యాలీతో ప్రచారం ప్రారంభించిన మోడీ..తన వాక్బాణాలతో ప్రతిపక్ష పార్టీని ఎడాపెడా కడిగిపారేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ట్యాంకర్ రాజ్ ల ఆట కట్టించామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నేతలు, వారికుటుంబీకులు ట్యాంకర్ల బిజినెస్‌తో ప్ర జల సొమ్మును కొల్లగొట్టారని మండిపడ్డారు. ట్రిపుల్ తలాక్ విషయంలో కేంద్ర ప్రభుత్వంతీసు కుంటున్న చర్యలను సుప్రీంకోర్టుకు అఫిడవిట్ ద్వారా వివరించామని స్పష్టం చేశారు.ఉత్తర్ ప్రదేశ్ ఎన్నికల నేపథ్యంలో మోడీ మౌనంగా ఉన్నారని కొంతమంది విమర్శలు గుప్పించారని అయినప్పటికీ తమ ప్రభుత్వం విమర్శలను లెక్క చేయకుండా ముస్లింమహిళకు న్యాయం చేసేందుక ు కృషి చేస్తోందని చెప్పారు. ట్రిపుల్ తలాక్ విషయంలో నేను స్పష్టంగా ఉన్నా. నేను మౌనంగా ఉండను. ప్రతీది ఎన్నికలకు ముడిపెట్టొద్దు. ఈ అంశం మహిళల హక్కులకు సంబంధించినది. మానవత్వం ముందుంటుంది..ఎన్నికలు తర్వాత వస్తాయి. అని మోడీ వ్యాఖ్యానించారు.

నేత్రంగ్ నా నేత్రం

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి బీజేపీ ఎజెండా అని స్పష్టం చేశారు. అనంతరం నేత్రంగ్



ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ప్రధాని..ఆ ప్రాంతం తనకెంతో ప్రత్యేకమని చెప్పుకొచ్చారు. నేను గుజరాత్ ముఖ్యమంత్రినయ్యాక ఇక్కడి విద్యార్థుల్లో చాలామంది స్కూల్ మధ్యలోనే చదువుకు స్వస్తి చెబుతున్నారని ప్రజలు చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల కంటే నేత్రంగ్ లోని డ్రాప్‌అవుట్ ఎక్కువగా ఉందని వివరించారు. నేనప్పుడే నిర్ణయించుకున్నా.. ఏం చేస్తే ఇక్కడి విద్యార్థులు చదువులకు మధ్యలోనే ఫుల్ స్టాప్ పెట్టగల మని.ప్రణాళికా బద్ధంగా నా నిర్ణయాన్ని ఆచరణలో పెట్టా..ప్రస్తుతం ఇక్కడ అస్సలు డ్రాప్‌అవుట్ అనే మాటే లేదు.

మోడీజీ ఇప్పటికైనా రాహుల్‌ను ప్రత్యర్థిగా గుర్తించారు: శివసేన

గుజరాత్ ఎన్నికల సమరం తుదిదశకు చేరిన వేళ శివసేన బీజేపీపై ఘాటు వ్యాఖ్య చేసింది. ప్రధాని మోడీ ఇన్నాళ్లకు రాహుల్ గాంధీని ప్రత్యర్థిగా ఒప్పుకున్నారని శివసేన తన సామ్నా పత్రిక ద్వారా వ్యాఖ్యానించింది. మోడీ చివరకు రాహుల్‌ను తన తీవ్ర పోటీదారుగా గుర్తించారని పేర్కొంది. గత నాలుగేళ్లుగా రాహుల్‌పై పప్పు ముద్రవేశారని.. ప్రస్తుతం రాహుల్ సొంతంగా నేతగా ఎదిగారని.. బీజేపీ ఇప్పటికైనా ఆయనపై దృష్టి సారించారని స్పష్టం చేసింది. గుజరాత్ ఎన్నికల ఫలితాలు ఏవిధంగానైనా ఉండొచ్చు. ఉత్తర ప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి ఈవీఎంలే అతిపెద్ద బలం కావచ్చు అని వ్యాఖ్యానించింది. ఇప్పటికైనా రాహుల్ తాను పప్పును కాదని నిరూపించుకున్నారు. బీజేపీ తప్పకుండా ఈ విషయాన్ని అంగీకరించాల్సిందే. ఐడియాలజీలో విభేదాలు, పోరాటాలు ఉంటాయి ..అవన్నీ ఎన్నికలతోనే తేలిపోతాయి. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు చూస్తుంటే.. ఎవరూ మిమ్మల్ని వ్యతిరేకించలేదు. మీ రాజకీయాల ముందు నిలవలేరు అని మోడీపై విమర్శలు సంధించింది.

ఆ ముగ్గురి ఆస్తులు రూ. 100 కోట్ల పైనే

గుజరాత్ ఎన్నికల్లో బరిలో నిలిచిన అభ్యర్థుల ఆస్తులు చూస్తే కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. ముఖ్యంగా ముగ్గురు అభ్యర్థుల ఆస్తులు రూ.100 కోట్ల పైనే ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ రాజ్ కోట్ అభ్యర్థి ఇంద్రానిల్ రాజ్యగురు ఆస్తులు, బీజేపీ బోటడ్ అభ్యర్థి సురభ్ పటేల్ ఆస్తులు, వాధ్వాన్ నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన పారిశ్రామిక వేత్త భంజీభాయ్ పటేల్ ఆస్తులు రూ .100 కోట్ల పైనే ఉన్నాయి. ఈ ముగ్గురు ఎన్నికల కమిషన్ కు సమర్పించిన నామినేషన్లలో తమకు స్థిర,చర ఆస్తులు వందకోట్లకుపైనే ఉన్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ రాజ్ కోట్ (పశ్చిమ) అభ్యర్థి ఇంద్రనీల్ ఆస్తులు 141 కోట్లు ఉన్నట్లు పేర్కొనగా.. 2012-2017 మధ్య ఆయన ఆస్తులు 15 శాతం పెరిగినట్లు వెల్లడించారు. ఇకబీజేపీ అభ్యర్థి సురభ్ పటేల్ ఆస్తులు రూ.124 కోట్లుగా ఎన్నికల సంఘానికి నివేదించారు. 2012-2017 మధ్య ఆయన ఆస్తులు రెట్టింపు అయినట్లు నామినేషన్ పత్రంలో పేర్కొన్నారు. బీజేపీ మరోఅభ్యర్థి ధంజి భాయ్ పటేల్ ఆస్తులు రూ. 141 కోట్లుగా పేర్కొనగా.. తన ఆస్తుల విలువ కూడా 15శాతం పెరిగినట్లు నామినేషన్ పత్రంలో తెలిపారు.

కాంగ్రెస్ గిరిజనుల త్యాగాలు మరిచింది

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడిచినా కాంగ్రెస్ పార్టీ నేటికీ ఒకే కుటుంబానికి మాత్రమే స్వాతంత్ర్యం వచ్చిందని భావిస్తుంది. దేశ స్వాతంత్ర్య పోరాటంలో గిరిజనుల త్యాగాలను కాంగ్రెస్ నేతలు ఎప్పుడో మరిచిపోయారు. మా ప్రభుత్వాన్ని వాళ్లు ధనవంతుల సర్కారుగా అభివర్ణిస్తుంటారు. వారు విమర్శలే మాకు ఆశీర్వచనాలు.మాది ధనిక ప్రభుత్వమంటే.. పేదలను ధనికులను చేస్తున్నామనే అర్థం. పేదల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం. మా ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోంది. గిరిజనులకు విద్య, మెరుగైన వైద్య సదుపాయాలు కల్పిస్తోంది.

నరేంద్రభాయ్‌లా కాదు..

నేను మనిషిని

- మోడీపై రాహుల్ వ్యంగ్యాస్త్రం

గాంధీనగర్: కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ మరోసారి ప్రధాని నరేంద్రమోడీ వ్యం గ్యాస్త్రాలు సంధించారు. తప్పుచేయడం మాన వ సహజం అంటూనే తాను నరేంద్ర మోడీని కాదని వ్యాఖ్యానించారు. ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలపై మంగళవారం ట్విట్టర్ వేదికగా 2014 - 2017 మధ్య ధరల్లో ఉన్న తేడాను ఓ టేబుల్ ద్వారా వివరించారు.అయితేపప్పు ధరలపెరుగు దలపై ట్విట్టర్ ద్వారా పోస్ట్‌చేసిన చార్ట్ తప్పులతడకగా ఉందని నెటిజన్ల నుంచి విమర్శలు రావడంతో ఆ పోస్ట్‌ను తొలగిస్తూ..తనను క్షమించమని కోరారు. అంత టితో ఆగకుండా తాను నరేంద్ర భాయ్ లాగా కాదని.. మనిషిని అంటూ వ్యంగ్యాస్త్రం సంధించారు. తాను మనిషినని.. మనుషులు తప్పు చేయడం సాధారణమే అంటూ మోడీపై వ్యంగ్యాస్త్రాన్ని ప్రదర్శిం చారు.కాంగ్రెస్ అధ్యక్షపదవికి రాహుల్ గాంధీ నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా ప్రధాని మోడీ. ..రాహుల్ ను ఔరంగాజేబ్ తో పోల్చడంతో రాహుల్ ఈ వ్యం గ్యాస్త్రం సంధించినట్లు తెలుస్తోంది. గ్యాస్ సిలిండర్, పప్పు, టమోటో, ఉల్లిపాయ,పాలు, డీజెల్ ధరలు ఎన్డీఏ ప్రభుత్వంలో ఏ విధంగా పెరిగాయో ఓ పట్టిక ద్వారా పోల్చిన రాహు ల్ గాంధీ.. పప్పుధర పెరుగుదల పోల్చడంలో పప్పు లోకాలేశారు. పప్పుధర కిలోకు 45 రూపాయల నుంచి 80 కి చేరిందని పేర్కొంటూ.. 77 శాతం బదులు..177 శాతం పెరిగిందని టేబుల్ లో పొందుపరిచారు. ఈ విషయాన్ని పసిగట్టిన నెటిజన్లు కాబోయే కాంగ్రెస్ అధ్యక్షుడికి లెక్కలు కూడా రావా అంటూ రీట్వీట్లు చేశారు. దీంతో తన తప్పుకు రాహుల్ గాంధీ ట్విట్టర్ ద్వారా క్షమాపణలు కోరారు. తన తప్పున సవరిస్తూ మరో పోస్ట్ చేశారు.

గుజరాత్ కు జవాబు చెప్పాలి అంటూ రోజుకో ప్రశ్నను బీజేపీ, మోడీపై సంధిస్తున్న కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ.. తాజాగా గుజరాత్‌లో బీజేపీ అమలు చేస్తున్న ఆరోగ్యవిధానంపై గురిపెట్టారు.

కమల వికాసమే... ఓట్లు, సీట్లు తగ్గుతాయి

న్యూఢిల్లీ: గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సునాయాసంగా గెలుస్తుందని టైమ్స్ నౌ-వీఎంఆర్ నిర్వహించిన ఒపినియన్ సర్వే భవిష్యవాణి వినిపించింది. అయితే పార్టీ ఎంతగానో ఆకాంక్షిస్తున్న 150 సీట్ల మార్కును చేరుకోలేదని స్పష్టం చేసింది. 182 మంది సభ్యులతో కూడుకున్న అసెంబ్లీలో బీజేపీ 111 సీట్లు దక్కించుకుంటుంది. హార్దిక్ పటేల్ అండగా ఎన్నికల బరిలోకి దిగిన కాంగ్రెస్ 68 స్థానాలతో రెండవ స్థానంతో సరిపెట్టుకుందని సర్వే తెలిపింది. రాష్ట్ర అసెంబ్లీకి గత ఎన్నికలతో పోల్చుకుంటే కాంగ్రెస్ పార్టీ అదనంగా ఏడు సీట్లను తన ఖాతాలో వేసుకోనుంది. ఇతర పార్టీలు కేవలం మూడు సీట్లతో పట్టిక అట్టడుగున నిలిచిపోతాయని వెల్లడించింది. 2012 ఎన్నికల నుంచి చూసినప్పుడు బీజేపీ ఓట్ల శాతం 3 శాతంతగ్గిపోతుందని, ఓట్లలోకాంగ్రెస్ వాటా ఒక్కశాతం పెరుగుతుందని సర్వే ఫలితాలు సూచించాయి. పాలక బీజేపీ గుజరాత్‌లో అన్ని ప్రాంతాల్లో రాణిస్తుంది. కాషాయ పక్షం మధ్య, దక్షిణ గుజరాత్‌లలో బ్రహ్మాండమైన పనితీరు ప్రదర్శిస్తుంది. కానీ కాంగ్రెస్ చొరబడిన ఉత్తర గుజరాత్‌లో ఓట్లలో దాని వాటాలో ఐదు శాతాన్ని నష్టపోతుందని సర్వే ఫలితాలు సూచించాయి. కచ్-సౌరాష్ట్ర ప్రాంతంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య నువ్వా నేనా అన్న తీరుగా పోటీ ఉంటుందని సర్వే వేలెత్తి చూపింది.

దక్షిణ మధ్య రైల్వే

ముమ్మరి అనురించండి @SCRailwayIndia

ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల యొక్క వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ప్రత్యేక పరిమిత టెండరు ప్రకటన నెం.ఇ.252/టిఆర్‌డి/టెండరు/01/2017-18, తేది: 16.11.2017నకు సవరణ PUB/1291

పనిపేరు: 25 కెవి ఎసి లో ఎస్‌డబ్ల్యుఎస్ మరియు ద.మ.రైల్వే యొక్క సెక్షనింగ్ డయాగ్రమ్‌ను మరియు ట్రాక్షన్ సబ్ స్టేషన్స్ యొక్క జనరల్ విద్యుత్ సరఫరా ఏర్పాట్లు, వైరింగ్ డయాగ్రమ్స్ మరియు లోకేషన్ ప్లాన్స్‌తో సహా ఓహెచ్ఇ పెగ్గింగ్ ప్లాన్స్ యొక్క సర్వే మరియు తయారు చేయుట - సవరణకు సంబంధించి ప్రచురణ కొరకు ఆమోదం. మంగింపు తేది / సమయం: 22.12.2017న 15.00 గం.లతో ₹ 71,28,641/- యొక్క ఎన్‌జటి విలువతో ఆహ్వానించబడిన పని విషయం కొరకు టెండరు.

పై టెండరు డాక్యుమెంట్‌లో దిగువ తెలిపిన విధంగా మార్పులు చేయబడినవి.

గమనిక:

(1) అర్హతా ప్రమాణాలలో మార్పు

(2) అప్‌డేట్ చేయబడిన టెండరు డాక్యుమెంట్: సవరించిన డాక్యుమెంట్‌ను డౌన్‌లోడ్ చేసుకోగలరు.

(3) అప్‌డేట్ చేయబడిన డాక్యుమెంట్‌లో మాత్రమే సంఖ్యలు మరియు పదాలలో పర్సంటేజ్ రేట్లను టెండరుదారులు కోట్ చేయాలి.

అన్ని ఇతర నియమ నిబంధనలలో ఎటువంటి మార్పులేదు.

చీఫ్ ఎలక్ట్రికల్ డిస్ట్రిబ్యూషన్ ఇంజనీర్, సికింద్రాబాద్

బహిరంగ టెండరు ప్రకటన నెం.:03/బి/ఎం/డిఎస్ఎల్/పెస్ట్ కంట్రోల్/2017, తేది: 05-12-2017 PUB/1292

దిగువ సంతకందారు ప్రతి దానికి ఎదురుగా సూచించిన తేదీలు మరియు సమయం వరకు దిగువ పనికొరకు ఇ-టెండరులో పాల్గొనుటకు టెండర్లు కోరబడినవి.

టెండరు నెం: 03/బి/ఎం/డిఎస్ఎల్/పెస్ట్ కంట్రోల్ /2017, తేది: 5.12.2017 **పనిపేరు:** మూడు సంవత్సరాల కాల వ్యవధి కొరకు డీజల్ లోకోషెడ్, విజయవాడ వద్ద డిఇఎంయు బోగీల యొక్క పెస్ట్ కంట్రోల్ మరియు డిస్ ఇన్‌ఫెక్షన్. **పని సుమారు విలువ:** 3,39,282/- **కాంట్రాక్టు కాలం:** 03 సంవత్సరాలు. **ట్రీట్‌మెంట్‌యొక్క ఫ్రీక్వెన్సీ:** నెలవారీ. **ఇఎండి:** ₹ 6,790/- **టెండరు ముగింపు తేదీ &సమయం:** 10.01.18 15.00 గం.లకు.

సంప్రదించవలసిన నెం: 0866-2577314, 0866-2767955 (డిఎంఇ వారి కార్యాలయం / డీజల్ లోకో షెడ్ / ద.మ.రైల్వే / విజయవాడ వారి యొక్క టెండరు సెక్షన్).

డివిజనల్ మెకానికల్ ఇంజనీర్ (డీజల్), విజయవాడ

ఇ-టెండరు ఆహ్వానిస్తూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా) PUB/1293

భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (పనులు), దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు టెండరింగ్ యొక్క సింగిల్ ప్యాకెట్ విధానంలో దిగువ పనుల కొరకు ఇ-టెండరు ఆహ్వానిస్తున్నారు.

ఎన్.ఐటి నెం.: ఇ(జిఎస్)/సిఎన్/23/2017-18 తేది: 05.12.2017 **పనిపేరు:** టెండరు నెం.38-2017-18 -ఇ-జిఎస్-సిఎన్-బిజడ్ఎ - విజయవాడ డివిజన్ - విద్యుత్ నిర్మాణ యూనిట్లలో పనులు చేపట్టుట కొరకు సెక్షన్‌లో అధికారులు మరియు సిబ్బంది రాకపోకల ఉపయోగం కొరకు రెండు క్యాబ్‌లలో మహీంద్రా 3200 లేదా ఇటీవలి మోడల్ వంటి రెండు టన్నుల సామర్థ్యంగల పికప్‌ట్రక్కు 1 నెం. అద్దెకిచ్చుట. **అంచనా వ్యయం:** ₹ 3,78,000/- **ఇఎండి:** ₹ 7,560/- **డాక్యుమెంట్ ధర:** ₹ 2,000/- **పూర్తిచేయు కాలం:** 12 (పన్నెండు) నెలలు **ముగింపు తేది:** 09.01.2018న 15.00 గం.లు.

1. బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ http://ireps.gov.in నకు దయచేసి లాగిన్ కండి.
2. బయానాసొమ్ము ధరావతు మరియు టెండరు డాక్యుమెంట్ ధరను నెట్ బ్యాంకింగ్ / ఐఆర్ఇపిఎస్ లో ఆన్‌లైన్‌లో అందుబాటులోగల పేమెంట్ గేట్‌వే సదుపాయాల ద్వారా మాత్రమే చేయవలెను.
3. టెండరుదారులు వారి ఆఫర్లను టెండరు ముగింపు కాల వ్యవధి అయిన 15 రోజుల టెండరు సమర్పించు కాల వ్యవధి సమయంలో ఆన్‌లైన్‌లో సమర్పించవలెను.
4. టెండరు సమర్పించు కాల వ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడిన) కొరకు టెండరుదారు గమనించవలెను.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ పనులు/ సికింద్రాబాద్

ఇ-టెండరు ఆహ్వానిస్తూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా) PUB/1294

భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (పనులు), దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు టెండరింగ్ యొక్క సింగిల్ ప్యాకెట్ విధానంలో దిగువ పనుల కొరకు ఇ-టెండరు ఆహ్వానిస్తున్నారు.

ఎన్.ఐటి నెం.: ఇ(జిఎస్)/సిఎన్/24/2017-18 తేది: 06.12.2017 **పనిపేరు:** టెండరు నెం.32-2017-18 -ఇ-జిఎస్-సిఎన్-బిజడ్ఎ - విజయవాడ డివిజన్ - నర్సాపూర్ స్టేషన్ వద్ద 16 బోగీలు వసతి కొరకు మరియు స్టాబ్లింగ్ లైన్ తిరిగి వేయుటకు 375 మీటర్ల పిట్ లైన్ నిర్మాణానికి సంబంధించి పిట్ లైటింగ్, క్యాట్‌వాక్ లైటింగ్, బ్యాటరీ ఛార్జింగ్ పాయింట్లు, ట్రీ కూలింగ్ పాయింట్లు మరియు పోర్టల్ లైటింగ్ ఏర్పాట్ల యొక్క విద్యుదీకరణ - విద్యుత్ ఏర్పాట్లు. **అంచనా వ్యయం:** ₹ 1,35,43,239/- **ఇఎండి:** ₹ 2,17,720/- **డాక్యుమెంట్ ధర:** ₹ 5,000/- **పూర్తిచేయు కాలం:** 12 (పన్నెండు) నెలలు **ముగింపు తేది:** 11.01.2018న 15.00 గం.లు.

1. బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ http://ireps.gov.in నకు దయచేసి లాగిన్ కండి.
2. బయానాసొమ్ము ధరావతు మరియు టెండరు డాక్యుమెంట్ ధరను నెట్ బ్యాంకింగ్ / ఐఆర్ఇపిఎస్ లో ఆన్‌లైన్‌లో అందుబాటులోగల పేమెంట్ గేట్‌వే సదుపాయాల ద్వారా మాత్రమే చేయవలెను.
3. టెండరుదారులు వారి ఆఫర్లను టెండరు ముగింపు కాల వ్యవధి అయిన 15 రోజుల టెండరు సమర్పించు కాల వ్యవధి సమయంలో ఆన్‌లైన్‌లో సమర్పించవలెను.
4. టెండరు సమర్పించు కాల వ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడిన) కొరకు టెండరుదారు గమనించవలెను.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/పనులు/ సికింద్రాబాద్ A1808/17

తదుపరి టెండరు షరతులు/వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు దయచేసి వెబ్‌సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways. gov.in పద్ద దర్శించండి.

కులాంతర వివాహాలకు రూ.2.50 లక్షలు

- వార్షికాదాయ పరిమితి ఎత్తివేత
- రాష్ట్రాలకు కేంద్రం లేఖలు

న్యూఢిల్లీ: దళితులతో పెళ్లి విషయంలో కేంద్ర ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. అబ్బాయి దళితుడైనా.. అమ్మాయి దళితురాలైనా... ఆ జంటకు రూ.2.5 లక్షల సాయం అందించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. గతంలో వార్షిక ఆదాయం రూ.5లక్షల కంటే తక్కువ ఉంటే వారికి ఈ పథకం వర్తించేది. కానీ తాజా నిర్ణయంతో ఆదాయ పరిమితిని ఎత్తేసింది. వారి వార్షిక ఆదాయంతో సంబంధం లేకుండా ఈ పథకం వర్తింపజేయాలని కేంద్రం నిర్ణయించింది. కులాంతర వివాహాలను ప్రోత్సహించేలా 2013లో 'డాక్టర్ అంబేద్కర్' పథకానికి శ్రీకారం చుట్టారు. కులాంతర వివాహాలపై ఉన్న అపోహను తొలగించేలా ఈ పథకం రూపొందించడం జరిగింది. ప్రతీ సంవత్సరం 500 కులాంతర వివాహాలు జరిపించేలా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఆ దిశగా వారికి ఆర్థిక సాయం అందించేందుకు సర్కార్ పలు మార్పులకు శ్రీకారం చుట్టింది. కానీ ఆశించినంత మేర ఈ పథకానికి స్పందన రాకపోవడంతో సర్కార్ సమాలోచనలో పడింది. 2014-15 సంవత్సరంలో కేవలం 5 జంటలు మాత్రమే ఈ పథకానికి అర్హులుగా ప్రకటించి వారికి ఆర్థిక సాయం అందించడం జరిగింది. 2015-16లో ఈ సంఖ్య కాస్త 72కి చేరింది. వీరందరికీ ప్రభుత్వం పారితోషికం అందించింది. కఠినమైన నిబంధనలు ఉండటంతోనే ఈ పథకానికి ఆదరణ లభించడం లేదని పలువురు మేధావులు అభిప్రాయపడ్డారు. హిందూ చట్టం ప్రకారం పెళ్లి చేయాలనే నిబంధన ఇబ్బందికరంగా మారిందని పలువురు తెలిపారు.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేసిన రైల్వే బోర్డు చైర్మన్

హైదరాబాద్ : రైల్వే బోర్డు ఛైర్మన్ అశ్వినీ లోహానీ బుధవారం ఉదయం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, క్యారేజ్ వర్క్‌షాప్‌లను తనిఖీ చేశారు. దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులతో రైల్ నిలయంలో సమావేశమయ్యారు. రైల్వే స్టేషన్‌లు ఉన్నత ప్రమాణాలతో నిర్వహించబడుతున్న తీరును అభినందించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ రైల్వే సిబ్బందికి లక్ష రూపాయల ప్రోత్సాహక అవార్డును ప్రకటించారు. లాలాగూడ వర్క్‌షాప్‌లో జరుగుతున్న కార్యకలాపాలను, సాంకేతికాభివృద్ధి, పర్యావరణహిత ప్రణాళికలను లోహానీ ప్రశంసించారు. రైల్ నిలయంలో జరిగిన సమావేశంలో జనరల్ మేనేజర్ వినోద్ కుమార్ యాదవ్‌జోన్‌పరిధిలోని కార్యకలాపాలను వివరించారు. భద్రత, సమయపాలన, రవాణాకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని లోహానీ అధికారులకు సూచించారు.

రైల్ నిలయానికి గ్రీన్ బిల్డింగ్ : గోల్డు రేటింగ్ అవార్డు స్వీకరించిన రైల్వే బోర్డు ఛైర్మన్

సికింద్రాబాద్‌లోని దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయం రైల్ నిలయానికి కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ), ఇండియన్ గ్రీన్ బెల్డు కౌన్సిల్ (ఐజిబిసి)లు సంయుక్తంగా గ్రీన్ బిల్డింగ్ - గోల్డు రేటింగ్ అవార్డును ప్రకటించాయి.

నేడు ఎస్కేయూ 18వ స్నాతకోత్సవం

ఎస్కేయూ, కె ఎన్ ఎన్: శ్రీ కృష్ణదేవారయ విశ్వవిద్యాలయం 18వ స్నాతకోత్సవం గురువారం జరగనుంది. గత ఐదు రోజులుగా విశ్వవిద్యాలయంలోని పలు విభాగాలను భాగస్వాములను చేస్తూ.. దాదాపు 35 ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. వర్శిటీ ఉపకులపతి ఆచార్య కూడేరు రాజగోపాల్ సూచనల మేరకు రెక్టార్ ఆచార్య హెచ్. లజపతిరాయ్, రిజిస్ట్రార్ ఆచార్య కె. సుధాకర్ బాబు ఆధ్వర్యంల విద్యార్థులకు సెమినార్లు, క్విజ్, క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉన్నత విద్యా శాఖ మంత్రి గంటా శ్రీనివాస్ విచ్చేయనున్నారు. ఈసారి ఎస్కేయూ గౌరవ డాక్టరేట్‌ను సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (2013-15) ఫార్మర్ డైరెక్టర్, పద్మశ్రీ డా. వైఎస్ఎస్ ప్రసాద్‌కు అందించనున్నారు. అతిథుల చేతుల మీదుగా మొత్తం 109 మంది బంగారు పతకాలను అందుకోనున్నారు. ఈసారి ఎన్టీఆర్ బంగారు పతకాన్ని తొలిసారి అందించనుండడం విశేషం. అలాగే 14 వేల మంది పట్టాలు అందుకోనున్నారు. బుధవారం సాయంత్రం గజల్ శ్రీనివాస్ సంగీత కచేరితో స్నాతకోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి.

ఉగ్రవాదంలో చేరండి

- ముస్లిములకు ఆల్‌ఖైదా పిలుపు
- బాబ్రీ కూల్చివేతపై ఓ సందేశం పోస్టు
- కాశ్మీర్‌వాసి పనికాదన్న ఇంటలిజెన్స్
- దేశ వ్యాప్తంగా హైఅలర్ట్



న్యూఢిల్లీ: 1992, డిసెంబర్ 6 అంటేనే గుర్తుకొచ్చేది బాబ్రీ ఘటన. మసీదు కూల్చివేసి 2017 నాటికి 25 ఏళ్లు పూర్తయ్యాయి. దీంతో దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం హైఅలర్ట్‌ప్రకటించింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసు బలగాలను మోహరించడం జరిగింది. 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అల్లర్లకు ఆస్కారం ఉందనే కారణంగా కేంద్రం అన్ని రాష్ట్రాలకు బందోబస్తుపై ఆదేశాలు జారీ చేసింది. సమస్యాత్మక పట్టణాల్లో ఒకటైన హైదరాబాద్‌లో సైతం భారీ బందోబస్తు నిర్వహించారు. డిసెంబర్ 7 వరకు నగర వ్యాప్తంగా నిషేదాజ్ఞలు విధించారు. పోలీసులకు సమాచారం లేకుండా ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించొద్దని ఆదేశాలు జారీ చేశారు. సౌత్ జోన్ పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీసు ఫోర్స్ బృందాలతో పాటు ఆరు ప్లాటూన్‌ల తెలంగాణ పోలీసులు పాల్గొన్నారు.

1992లో వందలాది కర సేవకులు అయోధ్యలోని బాబ్రీ మసీదును కూల్చివేశారు. దీంతో దేశ వ్యాప్తంగా అల్లర్లు జరిగాయి. 200 మందికిపైగా మృతి చెందారు. సున్నీ మతస్తులు అయోధ్య వివాదాస్పద భూమి విషయంలో తెలియజేసిన నిర్ణయంపై ప్రధాని మోడీ హర్షం వ్యక్తం చేశారు. 2019 ఎన్నికల తరువాత ఈ సమస్యను పరిష్కరించాలని సుప్రీం కోర్టును కోరిన సిబల్‌పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబ్రీ మసీదు కూల్చివేయబడ

వెంటాడుతున్న ద్రవ్యోల్బణం ఆందోళనలు..



వడ్డీ రేట్లు యథాతథం

- రెపో రేటు 6 శాతం
- ద్రవ్య విధాన కమిటీ తాజా నిర్ణయం
- వృద్ధిరేటుపై ఆర్బీఐ ఆశాజనకం

న్యూఢిల్లీ: భారత రిజర్వ్ బ్యాంకు(ఆర్బీఐ)కు చెందిన ద్రవ్య విధాన కమిటీ(ఎంపీసీ) వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచడానికి ఓటు వేసింది. ఇందుకు ద్రవ్యోల్బణం మరియు మెరుగుపడిన ఆశలను దృష్టాంతంగా చూపింది. ద్రవ్యోల్బణం అక్టోబరులో ఊహించిన దాని కన్నా అధికంగా ఉండవచ్చని, అయితే స్థూల ఆర్థిక విలువ(జీవీఏ) ద్వారా ఎంచిన వృద్ధి రేటు మూడవ త్రైమాసికంలో 7 శాతం మరియు నాల్గవ త్రైమాసికంలో 7,8 శాతంతో ప్రస్తుత ఆర్థిక సంవత్స రంలో పెరగవచ్చని ఎంపీసీ ఒక ప్రకటనలో పేర్కొంది.

ఎంపీసీ తీసుకున్న నిర్ణయం ఫలితంగా పాలసీ రెపో రేటు (ఆర్బీఐ బ్యాంకులకు ఇచ్చే రుణాలపై రేటు) 6 శాతం వద్ద యథాతథంగా ఉంటుంది. రివర్స్ రెపో రేటు 5.75 శాతంగా ఉంటుంది. ఇటీవల ప్రాముఖ్యత సంతరిం చుకున్న పలు పరిణామాలు వృద్ధికి శుభసూచకంగా మారాయని తన ఐదవ ద్వైమాసిక పాలసీ ప్రకటనలో ఆర్బీఐ తెలిపింది. అయితే గతంలో రేటులో కోతలను అమలు చేయడం ద్వారా బ్యాంకులు దీనికి సాయపడాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఎంపీసీ ఈ నిర్ణయానికి చేరుకోవడంలో జీవన పరిస్థితులకు అయ్యే వ్యయం మరియు పెరుగుతున్న ఇన్‌పుట్ వ్యయాల స్థితులపై పెరుగుతున్న ఒత్తిడిని పరిగణనలోకి తీసుకుందని ఆర్బీఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ తెలిపారు. అవి చిల్లర ధరలకు ముప్పుగా పరిణమించాయనిచెప్పారు.

ఆర్బీఐ అంతర్గతంగా చేపట్టిన సర్వే ప్రకారం రేట్లను యథాతథంగా ఉంచేలా నిర్ణయం తీసుకోవడంలో నిలకడైన ద్రవ్యోల్బణ అంచనాలు ప్రభావం చూపినట్టు కనిపి స్తోంది. ఎంపీసీ సభ్యుల్లో చేతన్ ఘటే, పమి దువా, మైఖేల్ దేబబ్రత పాత్ర, విరాల్ వి. ఆచార్య, ఉర్జిత్ ఆర్.పటేల్ ద్రవ్య విధాన నిర్ణయానికి అనుకూలంగా ఓటు వేయగా 25 బేసిస్ పాయింట్ల విధాన రేటు తగ్గింపునకు డాక్టర్ రవీంద్ర హెచ్. ధోలాకియా ఓటు వేశారు. ఆర్బీఐ ప్రకారం 2018 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ద్రవ్యోల్బణంలో గమనించిన సంయ మనము మొత్తం మీద తిరగబడింది. ఎగబాకుతున్న ఈ విక్షేప గతిసమీప నిర్ణీతకాలంలో కొనసా గ ప్రమాదం ఉంది. ద్వితీయార్థంలో ధరలను పెంచే ఇతర అంశాలు ప్రభుత్వ ఉద్యోగుల ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ) లో పెరుగుదల మరియు ఉత్పాదక కోతలను విధిస్తూ చమురును ఉత్పత్తి చేస్తున్న దేశాలు తీసుకున్న నిర్ణయం తాలూకు ఆలస్యమైన ప్రభావంగా చెప్పాలి. మొత్తం మీద ఈ సంవత్సరంలో మూడవ, నాల్గవ త్రైమాసికాల్లో ద్రవ్యోల్బణం 4.3 - 4.7 శాతం పరిధిలో ఉంటుందని అంచనా వేయడమైనది. 35 బేసిస్ పాయింట్ల దాకా హెచ్ఆర్ఏ ప్రభావాన్ని కలుపుకొని ముప్పులను సమముగా సరితూచడం జరిగింది అని ఆర్బీఐ వివరించింది. వృద్ధిపై ఆర్బీఐ మాట్లాడుతూ అక్టోబర్ తీర్మానంలో చూపినదాని కన్నా ద్వితీయ త్రైమాసికంలో వృద్ధి తక్కువగా ఉందని తెలిపింది. కానీ 2018 ఆర్థిక సంవత్సరానికి తనదైన స్థూల విలువ జోడింపు(జీవీఏ) సూచనను 6.7 శాతం వద్ద ముప్పులను సమంగా సరితూచడం ద్వారా నిలుపుకుంటుంది. పంట దిగుబడి, చమురు ధరలపై ఊర్ధ్వగమనపు ఒత్తిడి పతనమవు తున్నప్పటికీ సానుకూలత వైపు చూసినప్పుడు రుణ వృద్ధిలో ఎదుగుదలచోటుచేసుకుంటున్నది.ప్రభుత్వరంగ బ్యాంకులు తిరిగి మూల ధనాన్ని ఆర్జించడంతో అది అదనపు బలాన్ని సంతరించుకుంటుందని ఆర్బీఐ తన ప్రకటనలో వివరించింది. ఈక్విటీ మార్కెట్ల నుంచి మూలధనం తిరిగి రావడం, మొండి రుణాలపై దృఢ నిశ్చయం, భారత్‌లో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో మెరుగుదలను సానుకూల పరిణామాల్లో ప్రధానమైన విగా ఆర్బీఐ ఎత్తిచూపింది.

బ్యాంకర్ల హర్షం

ఉన్నత రేటింగ్‌ను కలిగి ఉన్న దేశవాళీ కార్పొరేట్ కంపెనీలకు విదేశీ రుణాలపై తిరిగి ఆర్థిక సహాయం అందించేలా బ్యాంకులను అనుమతిస్తూ భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్బీఐ) లీడింగ్ బ్యాంకర్లు స్వాగతించారు. అది అనేక సంవత్సరాలుగా వెనుకబడి ఉన్న ప్రైవేట్ పెట్టుబడులకు ఊతమిస్తుందని, నిఖార్సైన రుణగ్రహీతలను పొందడంలో సాయపడుతుందని పేర్కొన్నారు.ఏఏఏ రేటింగ్ కలిగి ఉన్న కార్పొరేట్ కంపెనీలకు తిరిగి ఆర్థిక సహాయం చేసేలా విదేశాల్లోని దేశవాళీ బ్యాంకుల అనుబంధ బ్యాంకులను అనుమతిస్తూ తీసుకు న్న నిర్ణయం మంచి ఆస్తులను పొందడంలో బ్యాంకులకు ఒక పారదర్శకమైన అవకాశాన్ని అందిస్తుం దని ఎస్బీఐ ఛైర్మన్ రజనీష్ కుమార్ తెలిపారు.

ఈ నిర్ణయం ప్రైవేట్ పెట్టుబడులకు ఊతమిస్తుందని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఎండీ ఆర్.పి.మరాఠే అన్నారు.

పాలసీ వైఖరి ద్రవ్యోల్బణం విక్షేప గతి తాలూకు పెను ముప్పులను ఎత్తిచూపడంలో ఆర్బీఐ ఏమర పాటును ప్రదర్శిస్తోందని ఐసీఐసీఐ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ చందా కొచ్చార్ తెలిపారు.

మర్చంట్ డిస్కౌంట్ రేటు(ఎండీఆర్)ను హేతుబద్ధీ కరిం చడాన్ని బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ దీనబంధు మొహాపాత్ర స్వాగతించారు. ఎండీఆర్‌ను హేతుబద్ధీకరించడం నగదు రహిత ఆర్థిక వ్యవస్థకు మరీ ముఖ్యంగా డెబిట్ కార్డుల ద్వారా లావాదేవీలకు ఊతమి స్తుందని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఎండీ ఆర్.పి.మరాఠే చెప్పారు.

విధానంలో తటస్థ వైఖరి అంటే దానర్థం భావి డేటా రాకపోకలు ముందుకు సాగడంలో ఆర్బీఐ కార్యాచరణను నిర్ధారిస్తాయని బంధన్ బ్యాంకు ప్రతినిధి చంద్రశేఖర్ ఘోష్ తెలిపారు.

జీఎస్టీలో రేట్ల కోత.. రుణమాఫీతో నష్టమే

- ప్రభుత్వాలకు ఆర్బీఐ హెచ్చరిక

జీఎస్టీ రేట్లలో తగ్గింపు, పెట్రోలియమ్ ఉత్పత్తులపై పాక్షికంగా సుంకాల ఉపసంహరణకు తోడు కొన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్న రైతుల రుణ మాఫీ ఆర్థిక పతనానికి దారి తీస్తుందని, ద్రవ్యోల్బణానికి ఆజ్యం పోస్తుందని భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్బీఐ) బుధవారం హెచ్చరించింది. 2017-18 ఆర్థిక సంవత్సరానికి ఐదవ ద్వైమాసిక ద్రవ్య విధాన ప్రకటన విడుదల చేసిన సందర్భంగా ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థానికి 4.3 నుంచి 4.7 శాతానికి ద్రవ్యోల్బణాన్ని సూచించింది. అంతకు మునుపు చేసిన అంచనాలో అది 4.2 నుంచి 4.6 శాతంగా ఉంది.

కొన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్న రైతులకు రుణ మాఫీ, పెట్రోలియం ఉత్పత్తులకు సంబంధించి పాక్షికంగా ఎక్సైజ్ సుంకం మరియు వ్యాట్ ఉపసంహరణ, పలు సరకులు, సేవల కోసం జీఎస్టీ రేట్లలో తగ్గింపు దృష్ట్యా ఆదాయంలో తగ్గుదల ఆర్థిక పతనానికి దారి తీస్తుంది. ద్రవ్యోల్బణానికి ఆజ్యం పోస్తుంది అని ఆర్బీఐ హెచ్చరించింది. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) మండలి గత మాసంలో 178 వస్తువులపై పన్ను రేటును 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించింది. కేవలం 50 వస్తువులను మాత్రమే అత్యధిక పన్ను రేటు స్లాబులో ఉంచింది. అలాగే అక్టోబర్ మాసంలో కూడా 27 నిత్యావసర వస్తువులపై రేటు తగ్గించింది.



పారిశ్రామిక రంగం పెదవి విరుపు

రెపో రేటును యథాతథంగా ఉంచుతూ ఆర్బీఐ తీసుకున్న నిర్ణయంపై భారత పారిశ్రామిక రంగం నిరాశను వ్యక్తం చేసింది. దేశవాళీ డిమాండ్‌ను పునరుద్ధ రించాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొంది. వృద్ధి పడిపోకుండా ఉండేందుకు తక్కువ వ్యయంతో కూడుకున్న మూలధనం ద్వారా పెట్టుబడిని ప్రోత్సహిం చాలని సూచించింది. దేశవాళీ డిమాండ్‌ను పునరుద్ధరించేందుకు ఆర్బీఐ తన వైఖరిని తటస్థం నుంచి వడ్డీ రేట్లను తగించేలా మార్చుకుంటుందని మేం ఆశించాము. అది విస్తృతమైన పెట్టు బడి కార్యాచరణకు ఊతమిస్తుంది. అది ఇప్పటికీ భారీ స్థాయికి చేరుకోలేదు అని సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ అన్నారు.వడ్డీ రేట్లలో తగ్గింపు వృద్ధికి ఊతమిచ్చేలా ఆర్థిక మరియు ద్రవ్య విధానాలు కలసికట్టుగా పనిచేస్తున్నాయనే సంకేతాన్ని ఇస్తుందని ఆయన తెలిపారు. ఆర్బీఐ ద్రవ్య విధాన కమిటీ నిర్ణయంపై ద్రవ్యోల్బణం ప్రభావం ఉన్న పక్షంలో వృద్ధి పట్ల ఆందోళనలను ఏ విధంగాను తోసిరాజనలేము. ఎందుకంటే భారతదేశంలో మూలధన వ్యయం ఇప్పటికీ అధికంగా ఉంది అని అసోచామ్ ప్రెసిడెంట్ సందీప్ జజోదియా అన్నారు.

బిట్ కాయిన్ మోజులో పడొద్దు

- పెట్టుబడిదారులకు ఆర్బీఐ సూచన



బిట్ కాయిన్ మోజులో పడవద్దని పెట్టుబడిదారులను భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్బీఐ) హెచ్చరించింది. 12 వేల డాలర్లపై బిట్ కాయిన్ కన్ను వేసినప్పటికీ ఆర్బీఐ పెద్దగా పట్టించుకోవడం లేదు. ఆర్థిక, న్యాయపరమైన మరియు ఖాతాదారు రక్షణ సహా పలు భారీ వ్యయప్రయాసలను ఎదుర్కొంటారంటూ బిట్ కాయిన్, ఇతర క్రిప్టో కరెన్సీ పట్ల ఉత్సాహం చూపుతున్న వారిని ఆర్బీఐ అప్రమత్తం చేసింది. పథకాల నిర్వహణ లేదా బిట్ కాయిన్ లేదా ఏదైనీ క్రిప్టో కరెన్సీతో లావాదేవీలు జరపడంలో వ్యక్తులు లేదా సంస్థలకు ఎలాంటి లైసెన్సు లేదా అధికారం ఇవ్వలేదని ఆర్బీఐ ఒక ప్రకటనలో తెలిపింది. క్రిప్టో కరెన్సీని విపరీతంగా విలువ కట్టడానికి తోడు ముందస్తుగా నాణెలు ఇవ్వజూపడం(ఐసీవోలు) లో సత్వర వృద్ధి నేపథ్యంలో ఆర్బీఐ పై ప్రకటన జారీ చేసింది. బిట్ కాయిన్ల పట్ల ఒక్క భారత్ మాత్రమే హెచ్చరికలు జారీ చేయడంలేదు. రష్యా, చైనా, ఐల్యాండ్, బంగ్లాదేశ్, స్వీడెన్, థాయ్‌ల్యాండ్, వియత్నాం సహా పలుదేశాలు వాటిపై ఆంక్షలు విధిస్తున్నాయి. అమెరికా, బ్రిటన్ దేశాలు వాటి పట్ల మరింత సానుకూల దృక్పథాన్ని ప్రదర్శిస్తున్నాయి. పలు అతిపెద్ద అమెరికా కార్పొరేషన్లు బిట్ కాయిన్ల్లలో చెల్లింపులను ఆమోదిస్తున్నాయి.

సెన్సెక్స్ ధమాల్

ఆర్బీఐ రెపో రేటును 6 శాతం వద్ద ఉంచుతూ నిర్ణయం తీసుకోవడంతో గత వారం రోజులుగా కుదురైపోతున్న ఈక్విటీ మార్కెట్లు మరింత దెబ్బ తిన్నాయి. 30-షేర్ బీఎస్ఈ సెన్సెక్స్ 205.26 పాయింట్లు నష్టపోయి 32,597.18తో ముగిసింది. విస్తృతమైన 50-షేర్ ఎన్ఎస్ఈ నిఫ్టీ 74.15 పాయింట్లు నష్టపోయి10,044.10 వద్ద ముగిసింది. రెండు సూచీలు బుధవారం దాదాపు 0.60 శాతంపైగా నష్టపోయాయి.

8 నుంచి ఎన్ఎమ్‌డీసీ డైమాండ్ జూబ్లీ ఉత్సవాలు



హైదరాబాద్, ఆంధ్రప్రభ : జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ (ఎన్ఎమ్‌డీసీ) విజయవంతంగా 60వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా అత్యంత వైభవంగా డైమండ్ జూబ్లీ ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆ సంస్థ సీఎండీ ఎన్.బైజేంద్ర కుమార్ తెలిపారు. ఈ నెల 8న శిల్పకళా వేదికలో జరిగే కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. అలాగే కేంద్ర ఉక్కుశాఖ మంత్రి చౌధరి బీరేంద్ర సింగ్, ఛత్తీస్‌గడ్ ముఖ్యమంత్రి డాక్టర్ రమణ్ సింగ్, ఆ శాఖ సహాయమంత్రి విష్ణుదేవ్ సాయి, శాస్త్ర, సాంకేతికశాఖ మంత్రి వైఎస్ చౌదరి తదితర ముఖ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఎన్ఎమ్‌డీసీ సీఎండీ వివరాలను వెల్లడించారు. జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ 60 వసంతాల లోగోను, పోస్టల్ స్టాంపును ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు ఆవిష్కరిస్తారని చెప్పారు. ఈ సంస్థకు ప్రధాని ఇచ్చిన బెస్ట్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ త్రోఫీని బహూకరిస్తారని పేర్కొన్నారు. ఈ ఉత్సవాల ప్రారంభం సందర్భంగా టాటా, జేఎస్‌డబ్లు లాంటి ప్రముఖ కంపెనీల భాగస్వామ్యంతో స్టీల్ ఎగ్జిబిషన్‌ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. కర్ణాటక, చత్తీస్‌గడ్ రాష్ట్రాల్లో మూడు ఐరన్ వోర్ గనుల నుంచి ఇప్పటివరకు 34 మిలియన్ మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజాన్ని తీసినట్లు బైజేంద్ర కుమార్ వెల్లడించారు.

9న ఎయిర్ కార్గో సదస్సు



విశాఖపట్నం, కె.ఎన్.ఎన్ : విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయం ద్వారా జాతీయ అంతర్జాతీయ ఎగుమతి దిగుమతి వ్యాపార నేపథ్యంలో విశాఖపట్నంలో ఈనెల 9న ప్రత్యేక సదస్సుని నిర్వహిస్తున్నారు. ఎయిర్ ట్రావలెర్సు అసోసియేషన్ (ఇండియా) గుజరాత్ స్టేట్ ఎక్స్‌పోర్టు కార్పొరేషన్‌తో సంయుక్తంగా నిర్వహించే ఈ సదస్సును వైజాగ్ గ్లోబల్ కార్గో హబ్ పేరుతో నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎయిర్ ట్రావలెర్సు అసోసియేషన్ అధ్యక్షుడు డి. వరదా రెడ్డి వివరించారు. అంతర్జాతీయ ఎయిర్ కార్గో ఆపరేషన్స్ ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఈ సదస్సు సారాంశాన్ని ఆయన వివరించారు. 1943లో రెండో ప్రపంచ యుద్ధం కాలంలో పాత ఎయిర్‌పోర్టు ప్రారంభం కాగా, 1986లో 300 మంది ప్రయాణించేలా 2002లో కొత్త ఎయిర్ టెర్మినల్‌గానూ, 2009లో నాలుగు సెషన్సుతో పనిచేసేలా ఎయిర్ పోర్టు అభివృద్ధి చెందినట్లుగా ఆయన వివరించారు. ఎయిర్ కార్గో కు సంబంధించి సదస్సుని 9న జరుపుతున్నట్లుగా ఆయన వెల్లడించారు. నిర్వాహక సంస్థ ఉపాధ్యక్షుడు కెప్టెన్ జగన్మోహన్ మాట్లాడుతూ జరగబోయే సదస్సు స్టేక్ హోల్డర్లుకూ, ఎండ్ యూజర్లకూ వేదిక కాబోతుందన్నారు. ఎయిర్‌కార్గో హబ్‌గా విశాఖ ఎయిర్‌పోర్టు మారాలన్న లక్ష్యంతో ఈ సదస్సుకి శ్రీకారం చుట్టినట్లుగా చెప్పారు.

తక్కువ ఖర్చుతో వేగవంతమైన ఎగుమతి, దిగుమతి వ్యాపారాల కేంద్రంగా విశాఖ అంతర్జాతీయ ఎయిర్ కార్గో సేవలను వినియోగించుకునేలా చేయడమే తమ ప్రథమ కర్తవ్యంగా జగన్మోహన్ వెల్లడించారు. ఇదే వేదికపై నిర్వాహక సెక్రటరీ జనరల్ డి. రాజగోపాల్ రెడ్డి ఎయిర్ ట్రావలర్స్ అసోసియేషన్ చేసిన వివిధ సేవలను గుర్తు చేశారు.

కొత్త ఫైనాన్స్ కమిషన్‌కు కొత్త సవాళ్ళు!



- జీఎస్టీ అమలుతో కొత్త విధాన రూపకల్పన అనివార్యం
- రాష్ట్రాల రెవెన్యూలపై అయోమయంతో పరిస్థితి సంక్లిష్టం

న్యూఢిల్లీ: జులై ఒకటవ తేదీ నుంచి అమలులోకి వచ్చిన వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) ప్రభావం ఎంత ఉందో ఇంకా ఎటువంటి స్పష్టత ఏర్పడలేదు. జీఎస్‌టీ అమలులోకి వచ్చిన తర్వాత నెలవారీగా రాబడి వివరాలను కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడిస్తున్న మాట నిజమే అయినా, అవి ఊహాగానాలకు అతీతంగా లేదు. ఈ నేపథ్యంలో పదిహేనవ ఆర్థిక విచారణ సంఘం ఎన్.కె. సింగ్ నేతృత్వంలో ఈ వారంలో తొలి సమా వేశాన్ని నిర్వహించింది. ఈ సంఘం ముందున్న సవాళ్ళు ఇంతకుముందు ఎన్నడూ లేనివిధంగా ఉన్నాయి. జీఎస్‌టీ అమలులోకి వచ్చిన తర్వాత ఆర్థిక సమాఖ్య (ఫెడరల్) నిబంధనలను ఇంకా రూపొందించాల్సి ఉంది. అందువల్ల కొత్త పన్ను విధానం కింద ఈ ఆర్థిక విచారణ సంఘం ఎటువంటి సిఫార్సులు చేయబోతోందన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. కొత్త విధానం కింద పరోక్ష పన్ను ఆదాయాన్ని రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాల్సి ఉంది. ఉత్పత్తి దశ నుంచి వినియోగదారుని స్థాయివరకూ విధించే ఈ పరోక్ష పన్నులు ఏవిధంగా పంపిణీ చేయాలనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. తటస్థ జీఎస్‌టీ రేటు కింద వచ్చే ఆదాయంలో ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేయనుందో స్పష్టత లేదు. స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) నిష్పత్తికి పెరిగే భారతీయ పన్ను సవాల్ కావచ్చు.

ఇంతవరకూ ఆర్థిక విచారణ సంఘాలు కేంద్రం ఆదాయంలో రాష్ట్రాల వాటాను పెంచుతూ వచ్చాయి. పెరుగుతున్న ప్రత్యక్ష పన్నుల ప్రాముఖ్యం, స్థానిక ప్రజా పనుల కోసం రాష్ట్రాలు చేసే ఖర్చు పెరగడం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రాల వాటాను పెంచడం అనివార్యం అయింది. కేంద్రం పన్నుల రూపంలో సేకరించే ఆదాయంలో పది శాతాన్ని రాష్ట్రాలకు కేటాయించాలని కె.సి. త్యాగి నేతృత్వంలోని మొదటి ఆర్థిక విచారణ సంఘం సిఫార్సు చేసింది. ఆ వాటా క్రమంగా పెరుగుతూ వచ్చింది. వైవి రెడ్డి నేతృత్వంలోని 14వ ఆర్థిక విచారణ సంఘం రాష్ట్రాల వాటాను 42 శాతానికి పెంచింది. పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని కేంద్రమూ, రాష్ట్రాల మధ్య విభజించేందుకు కీలకమైన రంగాలకన్నా ఎక్కువగా పరిగణనలోకి తీసుకునేందుకు ఆర్థిక విచారణ సంఘాలకు రాజ్యాంగం అధికారమిచ్చింది. రాజ్యాంగ బద్ధమైన అధికారాల ప్రకారం ఆర్థిక విచారణ సంఘం రాజ్యాంగ నిర్మాతల దార్శనికతనూ, రాష్ట్రాల ఆర్థిక సౌష్ఠవనూ దృష్టిలో పెట్టుకుని సిఫార్సులు చేసేందుకు అధికారమిచ్చిందని నిపుణులు పేర్కొంటున్నారు.

ఆర్థిక క్రమశిక్షణను పాటించే రాష్ట్రాలకు ప్రోత్సాహ కాలను పదిహేనవ ఆర్థిక విచారణ సంఘం ఏవిధంగా నిర్ధారిస్తుందనేది కీలకమైన అంశం. ఆర్థిక విచారణ సంఘానికి ప్రభుత్వం ప్రతిపాదించిన పరిశీలనాంశాల్లో జీఎస్‌టీని అన్ని స్థాయిల్లో విస్తృతంగా అమలు జేయడం, విద్యుత్ రంగంలో నష్టాలను తొలగించడం, సులభతర వాణిజ్యాన్ని పెంపొం దించడం, నేరుగా నగదు బదిలీ పథకాన్ని అమలు జేయడం, స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పురోగతి మొదలైన అంశాలను ఆర్థిక విచారణ సంఘం పరిగణనలోకి తీసుకోవల్సి ఉంది. ఇవన్నీ కూడా నరేంద్రమోడీ ప్రభుత్వ విధానాల్లో ప్రాధా న్యాన్ని సంతరించుకున్నవే. ఒక ముఖ్యమైన మార్పు ఏమి టంటే, ఇది రాజకీయంగా క్లిష్టమైనదే. రాష్ట్రాలు వ్యయాన్ని మదింపు చేసేటప్పుడు 2011నాటి జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవల్సి ఉంది. పద్నాల్గవ ఆర్థిక విచారణ సంఘాన్ని 1971నాటి జనాభా లెక్కలను నిధుల బదిలీకి ప్రాతిపదికగా తీసుకోవాలని స్పష్టంగా కోరింది. వస్తు వినియోగాన్ని జనసంఖ్యతో అనుసంధానం చేసేటప్పుడు తాజా గణాంకాలను పరిగణ నలోకి తీసుకోవల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలా చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు మింగుడుపడని సమస్య అవుతుంది. ఎందుకంటే, దక్షిణాది రాష్ట్రాలు జనాభా పెరుగుదల రేటును తగ్గించడంలో విజయం సాధించాయి. పదిహేనవ ఆర్థిక విచా రణ సంఘం కేంద్రానికీ, రాష్ట్రాలకూ కొత్త ఆర్థిక లక్ష్యాలను నిర్దేశించే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ లక్ష్యాలు ఇటీవల ఢిల్లీలో జరిగిన ఆర్థిక సమీక్షా సమావేశంలో సూ చించినవే కావచ్చు, ఆ సమా వేశానికి కూడ పదిహేనవ ఆర్థిక విచారణ సంఘం ఛైర్మన్ ఎన్.కె. సింగ్ అధ్యక్షత వహించారు. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిపై క ూడా పదిహేనవ ఆర్థిక విచారణ సంఘం దృష్టిని కేంద్రీకరించాల్సి ఉంది. ముఖ్యంగా రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి దిగజారిన నేపథ్యంలో ఇది అత్య వసరం. అదే సందర్భంలో కేంద్ర ఆర్థిక పరిస్థితిని ఆర్థిక విచారణ సంఘం విస్మరించలేదు. పెరిగిన రక్షణ వ్యయం వంటి అంశాలను బట్టి కేంద్రం ఆర్థిక పరిస్థితి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవల్సి ఉంది. నెలకొన్న తాజా పరిస్థి తుల్లో కేంద్రం ఆర్థిక పరమైన ఇబ్బందులను ఎదుర్కోకుండా చూడాల్సిన అవసరం ఉంది. సమాఖ్య విధానం కేంద్రంలో పటిష్ఠమైన ప్రభుత్వం ఉంటేనే పరిఢవిల్లుతుంది. కేంద్రం తన సర్వసత్తాక ప్రతిపత్తిని కాపాడుకునేందుకు అవసరమైన శక్తిని పుంజుకున్నప్పుడే అది సాధ్యమవుతుంది.సహకార సమాఖ్య విధానాన్ని పటిష్ఠ పరచడం, లక్ష్యించిన మార్గాల్లో ప్రజల సొమ్ము ఖర్చుచేసే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలను నిర్ధారించడం, ఆర్థిక సుస్థిరతతో రాజీపడకుండా చూడటం పదిహేనవ ఆర్థిక విచారణ సంఘం ముందున్న సవాళ్ళు. ఇది కత్తుల వంతెనపై నడక వంటిదే.

పింఛన్ ఖాతాలకు ఆధార్ జోడించాలి

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : బ్యాంకుల్లో అకౌంట్లున్న పింఛన్ దారులు ఆధార్, పాన్ కార్డుల జిరాక్స్ కాపీలు వెంటనే అందజేయాలని డైరెక్టరేట్ ఆఫ్ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ శాఖ సర్క్యులర్ జారీ చేసింది. జాతీయ పింఛన్ విధానంలో సవరణల కారణంగా ఈ ఆధారాలు జత చేయాల్సిఉంటుందని సర్క్యులర్‌లో డైరెక్టర్ తెలియజేశారు.ఈ మేరకు జిల్లా, డిప్యూటి ట్రెజరీ అధికారులకు సర్క్యులర్ పంపారు.

ఫిబ్రవరిలో సియాంట్ హ్యాకథాన్

హైదరాబాద్, ఆంధ్రప్రభ : దేశంలోనే మొదటిసారిగా నిర్వహిస్తున్న యుఏవి హ్యాకథాన్ - హేకడ్రోన్ 2018ను రాష్ట్రప్రభుత్వం, మైక్రోసాఫ్ట్‌తో కలిసి సియాంట్ ఫిబ్రవరిలో నిర్వహించనుంది. హైదరా బాద్‌లో ఫిబ్రవరి 5 నుంచి 9వ తేదీవరకు నిర్వహించి తుది జాబితాను ప్రకటిస్తారు. హ్యాకథాన్‌లో పాల్గొనే ఇన్నోవేటివ్ ప్రాజెక్టులను ప్రోత్సహించి వారికి తగిన సహాయం అందించేందుకు దీన్ని నిర్వహిస్తున్నారు. హ్యాకథాన్‌లో అర్హత పొంది విజేతలైన వారికి నగదు పురస్కారం అందిస్తారు. డవలపర్స్, స్టార్టప్స్, టెక్నాలజీ విద్యార్థులు, ఇండిపెండెంట్ సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామర్స్‌కు హ్యాకథాన్‌లో పాల్గొనే అవకాశం కల్పిస్తారు. ఈ సదస్సులో పాల్గొనే వారినుంచి దరఖాస్తులు కోరుతున్నామని, జనవరి 25నాటికి ప్రతినిధులను ఎంపిక చేస్తామని సియాంట్ వైస్‌ప్రెసిడెంట్ డాక్టర్ జాన్ రాడ్‌కి తెలిపారు.

ఊబర్‌తో మెట్రోరైల్ ఒప్పందం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ప్రయాణికులకు మెట్రోరైల్ ప్రయాణంలో విశ్వసనీయతతో సేవలు అందించేందుకు ప్రపంచంలోనిఅతిపెద్దఆన్-డిమాండ్ రైడ్-షేరింగ్ కంపెనీతో హైదరాబాద్ మెట్రోరైల్ ఒక ఒప్పందం కుదుర్చుకుంది. మియాపూర్ స్టేషన్ వద్ద ఊబర్ తన మొదటి కియోస్క్‌ను ఏర్పాటు చేసింది. రానున్న రోజుల్లో నగరంలోని ఇతర స్టేషన్ల వద్ద కూడా దశల వారీగా కియోస్క్‌లను విస్తరించుకుని ప్రయాణికులకు మరిన్ని సేవలు అందించనుందని ఊబర్ ఏపీ, తెలంగాణ జనరల్ మేనేజర్ దీపక్‌రెడ్డి చెప్పారు. రైలు మొదటి స్టేషన్ నుంచి చివరి స్టేజీ వరకు రవాణా వ్యవస్థలను వినియోగించుకునే దిశలో ఊబర్ సేవలు అందిస్తుందని ఆయన చెప్పారు. నగరాలు, దాని రవాణా వ్యవస్థలతో భాగస్వామ్యం ద్వారా పార్కింగ్ ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమిస్తామని దీపక్‌రెడ్డి ధీమా వ్యక్తంచేశారు. అలాగే ప్రైవేట్ కార్ల వినియోగాన్ని తగ్గించేందుకు మెట్రోరైల్ స్టేషన్ల వద్ద పార్కింగ్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఊబర్ పూల్ వంటి సేవలతో రైడ్ షేరింగ్‌ను ప్రోత్సహిస్తూ ఊబర్ మోటర్ ద్వారా సమయాన్ని ఆదా చేస్తామని దీపక్‌రెడ్డి చెప్పారు. ఊబర్ మోటో సేవలను మియాపూర్, అమీర్‌పేట నుంచి విస్తరించిందని ప్రయాణ ఛార్జి రూ.20 నుంచి ప్రారంభమవుతుందని ఆయన చెప్పారు. ఇది నగరం లోని డ్రైవర్ భాగస్వా మ్యులకు కూడా ప్రయోజనం చేకూర్చే దిశలో రైడ్ షేరింగ్‌కు మెట్రో స్టేషన్ల నుంచి డిమాండ

మోగిన డీయస్సీ గంట

12,370 టీచర్ పోస్టుల భర్తీ

- నిరుద్యోగులకు తీపి కబురు
- వచ్చే జూన్ నాటికి పోస్టింగ్‌లు
- 26 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు
- మార్చి 23, 24, 26 తేదీల్లో రాతపరీక్ష



అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలోని నిరుద్యోగ ఉపాధ్యాయులు ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న డీఎస్సీకి రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు వస్తాయన్న నేపథ్యంలో నిరుద్యోగ యువతను ఆకర్షించేందుకు ప్రభుత్వం దృష్టి సారించింది. తొలుత రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతికల్పించాలని ఇటీవల జరిగిన శాసనసభా సమావేశాల్లో తీర్మానించారు. అలాగే నిరుద్యోగ ఉపా ధ్యాయులకు నూతన సంవత్సర కానుకగా డీఎస్సీ- 2018 షెడ్యూల్ విడుదల చేసింది. తద్వారా నిరుద్యోగ యువతను ఆకర్షించేందుకు డీఎస్సీ-2018 దోహదపడ నుంది. గత సార్వత్రిక ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు డీఎస్సీని ప్రకటించింది. రాష్ట్రంలోని 12,370 టీచర్ పోస్టుల భర్తీకి విద్యాశాఖామంత్రి గంటా శ్రీనివాసరావు బుధవారం సాయంత్రం షెడ్యూల్ విడుదల చేశారు. సచివాలయంలోని నాలుగో బ్లాక్‌లో మంత్రి గంటా 2018 డీఎస్సీకి సంబంధించిన షెడ్యూల్ వివరాలను మీడియాకు వివ రించారు. రాష్ట్రాన్ని నాలెడ్జ్ సెంటర్‌గా, ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందన్నారు. ఇందుకోసం రూ.23,209 వేల కోట్లకుపైగా వెచ్చిస్తోందన్నారు. కేవలం పాఠశాలలు, కళాశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనకు 5 వేల కోట్లు ప్రభుత్వం ఖర్చుచేస్తోందన్నారు.

డీఎస్సీ-2018 షెడ్యూల్ వివరాలు

వచ్చే ఏడాది మార్చి 23, 24, 26 తేదీల్లో జరిగే ఈ పరీక్షలకు నోటిఫికేషన్ ఈనెల 15న విడుదలవుతుందనీ, దరఖాస్తులు ఈనెల 26 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 8 వరకు ఆన్‌లైన్లో స్వీకరణ జరుగుతుందన్నారు. హాల్‌టిక్కెట్స్ మార్చి 9 నుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చున్నారు. అలాగే ప్రారంభ కీ ఏప్రిల్ 9న విడుదల ఉంటుందనీ, కీపై అభ్యంతరాల స్వీకరణ ఏప్రిల్ 10 నుంచి 16 వరకు ఉంటుందనీ, ఫైనల్ కీ ఏప్రిల్ 30న విడుదలవుతుందని తెలిపారు. అభ్యర్థులకు మే 11 నుంచి సమాచారం అందుతుందన్నారు. అనంతరం మే 14 నుంచి 19 వరకు ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుందన్నారు. మెడికల్ సర్టిఫికెట్లు మే 31న ఉంటుందన్నారు. అలాగే ఫైనల్ సెలక్షన్ జాబితా జూన్ ఒకటి నుంచి ఆరోతేదీ వరకు అవుతుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు జూన్ 8 నుంచి 11 వరకు పోస్టింగ్‌లు ఉంటాయని వివరించారు.

డీఎస్సీ-2018 ద్వారా 12,370 పోస్టుల భర్తీ

డీఎస్సీ-2018 ద్వారా 12,370 పోస్టులు భర్తీ చేయనున్నట్లు విద్యాశాఖామంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ పోస్టుల్లో స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ, లాంగ్వేజ్ పండిట్ పోస్టులు 10,313, మోడల్ పాఠశాలల్లో 1,197, స్పెషల్ ఎడ్యూకేటర్‌కు సంబంధించిన 860 పోస్టులు ఉన్నాయన్నారు. 10,313 పోస్టులకు ఆర్థికశాఖ అంగీకారం తెలిపిందనీ, మిగిలిన పోస్టుల క్లియరెన్స్ రావాల్సి ఉందన్నారు. డీఎస్సీ రాతపరీక్ష మాత్రం 12,370 పోస్టులకు సంబంధించే జరుగుతుందన్నారు.

డిసెంబర్, జనవరిలలో టెట్..

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్ల పోస్టులు భర్తీచేసి, నాణ్యమైన విద్య అందించాలనేది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి గంటా తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్, జనవరిలలో టీచర్ ఎలిజిబుల్ టెస్ (టెట్) నిర్వహించనున్నామన్నారు.

1998, 2008, 2012 డీఎస్సీ క్వాలిఫయర్లకు న్యాయం

డీఎస్సీ 1998, 2008, 2012 సంవత్సాల క్వాలిఫయర్లకు న్యాయం చేస్తామని మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. ఇటీవల ఎమ్మెల్సీలు తన దృష్టికి తీసు కొచ్చిన సమస్యలపై ఎమ్మెల్సీలు, ఇతర సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటుచేసి, వారికి ఏవిధంగా ప్రయోజనం కల్పించాలన్నదానిపై నివేదిక రాగానే నిర్ణయం తీసుకుంటామన్నారు. దీనికి సంబంధించి జీవో విడుదల చేసినట్లు మంత్రి స్పష్టం చేశారు.

కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తే గుర్తింపు రద్దు

కార్పొరేట్ విద్యాసంస్థలు చదువు పేరుతో విద్యార్థులపై ఒత్తిడి తెస్తే గుర్తింపు రద్దు చేస్తామని మంత్రి గంటా హెచ్చరించారు. అసెంబ్లీ, మండలిలలో ఈవిషయమై ఇటీవల చర్చ జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశం మేరకు అన్ని ప్రైవేటు విద్యాసంస్థలకు ఆదేశాలు జారీ చేశామన్నారు. తమ పరిశీలనలో ప్రైవేటు విద్యాసంస్థల్లషెడ్యూల్‌లో మార్పు కనిపించిందన్నారు. పలు సంస్థల్లో విద్యార్థుల మానసిక ఒత్తిడి తగ్గించేందుకు ఆయా యాజమాన్యాలు అనేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రానున్న వేసవిలో శిక్షణా తరగతుల పేరుతో పాఠశాలలు తెరిస్తే సంబంధిత పాఠశాల గుర్తింపు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఇంటర్మీడియెట్‌లో జంబ్లింగ్ విధానం కొనసాగుతుందన్నారు. నూతనంగా అమలు చేయనున్న గ్రేడింగ్ విధానం ఇంటర్ మొదటి సంవత్సరం చదివే విద్యార్థులకు 2018 నుంచి అమలవుతుందన్నారు.

ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయుల జీతాలకు 82 కోట్ల కేటాయింపు..

రాష్ట్రంలోని ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రభుత్వం 82 కోట్లు కేటాయించినట్లు మంత్రి గంటా పేర్కొన్నారు. ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయుల జీతాలపై విపక్షనేత జగన్ అవగాహన లేకుండా మాట్లాడటం సరికాదన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయుల జీతాల సమస్య ప్రభుత్వం దృష్టికి వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం మేరకు జీతాలకు నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. కేంద్ర ప్ర భుత్వం వదిలేసినా, ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయుల మాదిరిగా జీతాలు చెల్లిస్తామని మంత్రి స్పష్టం చేశారు. కడప జిల్లాలో నవ వధువుపై దాడికి పాల్పడిన ఉపాధ్యాయుడు రామకృష్ణారెడ్డి విధుల నుంచి తొలగించడం జరిగిందనీ, కేసు కూడా నమోదైనట్లు మంత్రి గంటా పేర్కొన్నారు. పూర్తి నివేదిక వచ్చిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్, ఇంటర్ విద్యాకమిషనర్ ఉదయలక్ష్మీ, ఉన్నత విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

పోలవరం నిర్మాణంపై
శ్వేతపత్రం విడుదల చేయాలి

వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి కె.పార్థసారథి



అమరావతి, ఆంధ్రప్రభ: పోలవరంపై వాస్తవాలు బయటకు రావాలంటే విభజన చట్టంలో పేర్కొన్న అంశాల నుండి అంచనా వ్యయం పెంపు, కాంట్రాక్టర్ మార్చాలని కోరటం, నిర్మాణాన్ని రాష్ట్రానికి అప్పగించడం తదితర అంశాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొలుసు పార్థసారథి డిమాండ్ చేశారు. విజయవాడలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పోలవరంపై వాస్తవాలు ప్రజలకు తెలియజేసేందుకు తమ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నేతలతో గురువారం ఉదయం పోలవరం ప్రాజెక్ట్‌కు బస్ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రాజెక్ట్ వద్ద జరుగుతున్న పనులను ప్రత్యక్షంగా పరిశీలించడం, అధికారులను అడిగి పనితీరును తెలుసుకోవడం ద్వారా ప్రజలకు అక్కడ ఏం జరుగుతుంది అనేది తెలియజెప్పడం తమ బస్ యాత్ర ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కేంద్రం చేపడుతుందని విభజన చట్టంలో ఉందన్నారు. కానీ, ప్రస్తుతం కేంద్రం తనకు తానుగా నిర్మాణ బాధ్యతలను రాష్ట్రానికి ఇచ్చిందా లేక రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబే అడిగి తీసుకున్నారా అనే విషయంపై ఇద్దరు ప్రజలకు జవాబు చెప్పాల్సిన్నారు. ఒకవేళ నిర్మాణ బాధ్యతలు రాష్ట్రానికి ఇస్తే పార్లమెంట్‌లో చర్చించకుండా ఎలా ఇచ్చారు అనేది కూడా స్పష్టం చేయాలన్నారు. అంచనా వ్యయం మూడు సార్లు పెంచి ప్రస్తుతం చెబుతున్న రూ.58 వేల కోట్లకు పెంచడాన్ని కేంద్రం అంగీకరించిందా ? కేంద్రానికి తెలిసే జరుగుతుందా అనే అంశాలను తేటతెల్లం చేయాల్సి ఉందన్నారు. నిన్న కేంద్రమంత్రి గడ్కరీ, కేంద్ర ఉన్నతస్థాయి అధికారులతో మంత్రి దేవినేని జరిపిన సమావేశంలో వివాదం పరిష్కారం అయిందా లేదా అన్న విషయాన్ని ప్రజలకు తెలియజెప్పాలన్నారు. కాంట్రాక్టర్‌ను మార్చాలన్న రాష్ట్రడిమాండ్‌కు కేంద్రం అంగీకరించిదా అంగీకరిస్తే నష్టపరిహారాన్ని ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు. ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్పి తీరాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్దేశ్యపూర్వకంగా పోలవరంను ఆదాయ వనరుగా మార్చుకుని పురుషోత్తపట్నం, పట్టిసీమ ప్రాజెక్ట్‌లను తెరపైకి తెచ్చారని ఆరోపించారు. అసెంబ్లీలో పోలవరంపై నీలినీడలు కమ్ముకునేలా పలు అంశాలు వెల్లడవడంతో అది తప్పించుకునేందుకు చంద్రబాబు కాపు రిజర్వేషన్ అంశాన్ని తెరపైకి తెచ్చారన్నారు. పవన్‌కల్యాణ్ ప్రజా సమస్యలపై స్పందించడం మంచిదేనని విలేకరుల అడిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రజలకు మేలైన పాలన అందించాలంటే అధికారంలోకి రావాలనేది ఏ రాజకీయ పార్టీ అయినా కోరుకుంటుందని తెలిపారు.

మౌలిక రంగంతోనే బలమైన భారత్

- పెట్టుబడులు పెట్టండి: జైట్లీ
- భూ బ్యాంక్ కార్పొరేషన్ ఏర్పాటు చేయండి
- 20 శాతానికి గరిష్ట ఆదాయపరిమితి
- జీఎస్టీ అమలుకు ఈ-వ్యాలెట్
- వ్యవసాయ సంస్కరణలకు సాధికారిక మంత్రుల బృందం
- బడ్జెట్ సన్నాహక సమావేశంలో ఇండస్ట్రీ ప్రతినిధుల సూచనలు



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : దేశాభివృద్ధిని వేగవంతం చేసేందుకు మౌలిక సదుపాయాల కల్పన రంగంలో ప్రైవేటు పెట్టుబడులు పెరగాలని కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ అన్నారు. ప్రభుత్వ, విదేశీ పెట్టుబడులకు ప్రైవేటు రంగం తోడైతే ఆర్థికవృద్ధి, ఉద్యోగాల కల్పన సాధ్యమవుతుందని తెలిపారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ బడ్జెట్ సన్నాహక సమాహేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వర్తక, వాణిజ్య రంగాలకు చెందిన ప్రముఖులు, ఫిక్కీ, అసోచాం, ఫెయిత్, సిక్కి సహా అనేకమంది హాజరయ్యారు. మౌలిక రంగం అభివృద్ధితోనే బలమైన భారత నిర్మాణం జరుగుతుందని ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ అన్నారు. ఇన్‌ఫ్రా రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో వాణిజ్య, పారిశ్రామిక ప్రతినిధులు పలు సూచనలు అందజేశారు. జాతీయ స్థాయిలో ల్యాండ్ బ్యాంక్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇందులో ఆర్మీ, రైల్వే, ప్రభుత్వ భూముల వివరాలను కూడా ఉంచాలన్నారు. బ్యాంకుల రీక్యాపిటలైజేషన్‌బాండ్స్ కొనేందుకు అనుమతించాలని కోరారు. జాతీయ స్థాయిలో నేషనల్ పవర్ జనరేషన్‌కార్పరేషన్ ఏర్పాటుచేయాలని, పదివేల కోట్లతో ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ ఏర్పాటు చేయాలని కోరారు. వీటితో పాటు వ్యవసాయ సంస్కరణలను అమలు చేసేందుకు మంత్రులతో సాధికారిక బృందాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. పెట్టుబడులను ప్రోత్సహించేందుకు వీలుగా అభివృద్ధి చెందిన దేశాలలో మాదిరిగా ఆదాయపు పన్ను గరిష్ట పరిమితిని 20 శాతానికి పరిమితం చేయాలని విజ్ఞప్తి చేశారు. డివిడెండ్ డిస్ట్రిబ్యూషన్ ట్యాక్స్‌ను తగ్గించాలని పారిశ్రామిక రంగ ప్రతినిధులు కోరారు. విదేశీ మారక ద్రవ్యాన్ని పొందేందుకు నియంత్రణలేని ఎగుమతుల జోన్ ఏర్పాటు చేయాలని, వందశాతం ఎగుమతులు చేసే యూనిట్లను ఈ జోన్‌లో అనుమతించాని విజ్ఞప్తి చేశారు. 15 ఏళ్ల పైబడిన కమర్షియల్ వెహికిల్స్‌ను తొలగించేందుకు స్క్రాప్ స్కీం తీసుకురావాలని కోరారు.

దీనివల్ల చాలా మంది ప్రైవేటు పెట్టుబడిదారులు ఈ రంగంలోకి వస్తారని పారిశ్రా మిక రంగ ప్రతినిధులు చెప్పారు. జిఎస్టీ అమలుకు సంబంధించి ఈ వ్యాలెట్ సిస్టం తీసుకురావాలని కోరారు. మహిళలను పారిశ్రామిక రంగంలో భాగ స్వాములను చేసేందుకు ఆయా పరిశ్రమలకు ప్రోత్స హాకాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పరిశ్రమలకు పలు రాయితీలు ఇవ్వాలని కోరారు. జిఎస్టీ చారిత్రాత్మక సంస్కరణ అని వ్యాపార, పారిశ్రామికరంగ ప్రతినిధులు అభివర్ణించారు. జిఎస్టీ అమలులో తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

24 గంటల్లోగా తీవ్ర వాయుగుండం

- 8, 9 తేదీల్లో తెలుగు రాష్ట్రాలపై ప్రభావం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారే అవకాశాలు ఉన్నట్లు భారత వాతావరణశాఖ తెలిపింది. రానున్న 48 గంటల్లోగా దీని ప్రభావం తెలుగు రాష్ట్రాలపై ఉంటుందని వెల్లడించింది. బుధవారం సాయంత్రానికి మచిలీపట్నానికి ఆగ్నేయ దిశగా 1160 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్న వాయుగుండం తీరం దాటేందుకు అవకాశాలు మెండుగా ఉన్నట్లు వాతావరణ శాస్త్రజ్ఞులు అంచనా వేస్తున్నారు. ఈనెల 8, 9 తేదీల్లో తెలుగు రాష్ట్రాలపై ఈ తుపాను ప్రభావం ఉంటుందని చెబుతున్నారు.

ఎస్సీ, ఎస్టీ కుటుంబాలపై
సెర్ప్ ప్రత్యేక శ్రద్ధ

- 'ఉన్నతి' పథకంతో ఎస్సీ, ఎస్టీ డ్వాక్రా సభ్యులకు చేయూత
- 2016-17 సంవత్సరంలో రూ. 353 కోట్లతో జీవనోపాధి

అమరావతి, ఆంధ్రప్రభ: గ్రామీణ ప్రాంతాలలోని ఎస్సీ, ఎస్టీ కుటుంబాల ఆదాయం పెంచేవిధంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. దీనిలో భాగంగానే వారి కుటుంబాల ఆదాయం పెంచేందుకు 'ఉన్నతి' కార్యక్రమంతో పలు రకాలుగా జీవనోపాధి కల్పించి, వివిధ రకాల నిధుల ద్వారా వారికి ఆర్థిక సాయం అందజేస్తుంది. ముఖ్యంగా ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రామీణ అభివృద్ధి పథకాలలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఈ పథకం ద్వారా అమలు చేస్తూ వారి అభ్యున్నతికి తోడ్పడుతుంది. ఈ పథకాల అమలులో గతంలో ఎదురైన ఇబ్బందులు దృష్టిలో ఉంచుకున్న ప్రభుత్వం పథకం అమలులో గ్రూపు సమష్టి బాధ్యత వహించేలా చర్యలు తీసుకుంది.

ఈ పథకంలో భాగంగా జిల్లాల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించి, మండలాల వారీగా ఎస్సీ,ఎస్టీ జనాభా, ఇప్పటివరకు వారికి ఇచ్చిన నిధులు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని మండలాలకు నిధులు కేటాయిస్తారు. ఆ విధంగా కేటాయించిన నిధులను మండలంలోని ఎస్సీ, ఎస్టీ స్వయం సహాయసంఘల సభ్యుల సంఖ్య, వాటి పనితీరు ఆధారంగా గ్రామసంఘాలకు నిధులు కేటాయిస్తారు. అవి తమకు కేటాయించిన నిధులు మేరకు లబ్ధిదారులను ఎంపిక చేసి, ఎంపిక కాబడిన కుటుంబాల ఆసక్తి మేరకు వెలుగు కమ్యూనిటీ కోఆర్డినేటర్ సహాయంతో 'గ్రామ సంఘ కుటుంబ జీవనోపాధి ప్రణాళిక' (హౌస్ హోల్డ్ లైవ్‌లీ హుడ్ ప్లాన్) తయారు చేస్తారు. దాని ప్రకారం లోను రిక్వెస్ట్‌ను 'స్త్రీనిధి' వెబ్ సైట్‌లో ట్యాబ్ ద్వారా అప్లోడ్ చేస్తారు. వివిధ స్థాయిలో పరిశీలించిన తరువాత అనుమతి పొంది స్త్రీనిధి ద్వారా గ్రామ సంఘాలకు నిధులు విడుదల చేస్తారు. అలా విడుదలైన నిధులతో గ్రామ సంఘ కొనుగోలు కమిటీ వారికి కావాల్సిన జీవనోపాధి (పాడి గేదెలు, కిరాణా దుకాణం సరకులు) వంటి పరికరాలు కొని ఇస్తారు.

వడ్డీలేని రుణంగా ఇచ్చే అప్పును సభ్యురాలు తిరిగి చెల్లించిన అనంతరం ఆసభ్యురాలికి మూడుసార్ల అప్పుగా ఇస్తారు. ఆతరువాత గ్రామ సంఘంలోని ఇతర సభ్యులకు అప్పుగా ఇస్తారు. ఈనిధులను గ్రామ సంఘానికి రివాల్వింగ్ గ్రాంట్‌గా పరిగణించి, ఈ అప్పుతోపాటు సభ్యురాలకి ఉచిత అప్పు బీమా, కొనుగోలు చేసిన పశువులకు ఉచిత పశు బీమా కల్పించడం జరుగుతుంది. అవసరాన్ని బట్టి అప్పు రూ.50వేల నుంచి లక్ష వరకు ఇస్తారు. కాంక్రీట్ మిక్సర్ కొనుగోలుకు రూ.1.5లక్షలు వరకు ఇవ్వటం జరుగుతుంది.

అప్పు అందించిన 90రోజుల తర్వాత అప్పు వాయిదాలు తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. వీటిలో రూ.25వేల వరకు ఉన్న అప్పులను 24వాయిదాలలో, రూ.50వేల అప్పులకు 36వాయిదాలలో ఆపైబడి అప్పులకు 60వాయిదాలలో తిరిగి చెల్లించాలి. ఇప్పటి వరకు జీవనోపాధులు అందించిన లబ్ధిదారులలో 70శాతం మంది పాడి పశువులను ఎంపిక చేసుకొన్నట్లు సెర్ప్ పేర్కొంది. వారందరికి పశుసంవర్ధక శాఖ వారి సహకారంతో పశు సంరక్షణ తీసుకోవల్సిన జాగ్రత్తలు, ఎక్కువ దిగుబడి రావటానికి కావల్సిన మెళకువలపై ఇప్పటివరకు 33,995మందికి శిక్షణ నిర్వహించినట్లు తెలిపింది.

2016-17 ఆర్థికసంవత్సరంలో ఎస్సీసబ్‌ప్లాన్ నుంచి రూ.196 కోట్లతో 60,550 మందికి, ట్రైబల్ సబ్ ప్లాన్ నుంచి రూ.99.22కోట్లతో 25,347మందికి ఇతర శాఖలనుంచి రూ.58.08కోట్లతో 19,230 మందికి జీవనోపాధి కల్పించామని సెర్ప్ తెలియజేసింది. మొత్తంమీద రూ.353.28 కోట్లతో 1,05,127 మందికి ఉన్నతి పథకం ద్వారా జీవనోపాధి కల్పించడం జరిగిందని సెర్ప్ స్పష్టం చేసింది.

ట్రెజరీ దులిపేసుకుంది..!

- రూ. 8 కోట్ల కుంభకోణం గాలికి
- బాధ్యుల బదిలీతో సమసిపోయింది?

విశాఖపట్నం, కెఎన్ఎన్ : చనిపోయిన వారి పేర ఫించన్లు చెల్లించడం బదిలీలలపై వేరే జిల్లాలకు వెళిపోయిన వారికీ, చెల్లింపులు చేయడం, చేసిన చెల్లింపులూ అధికంగా చేసేసి రూ.8 కోట్ల రూపాయల కుంభ కోణానికి పాల్పడిన వారి ని శిక్షించాల్సింది పోయి వారిని బదిలీ చేసి ప్రభుత్వం చేతులు దులిపేసుకోవడం విశాఖపట్నంలో పెద్ద దుమారం లేపింది. దీనికి సంబంధించి బుధవారం ప్రభుత్వం జీవోఆర్టి నెంబరు 2255ని విడుదల చేయడం పెద్ద చర్చగా మారింది. ప్రభుత్వం విడుదల చేసిన జీవోలో రూ.6 కోట్ల 89 లక్షల 25 వేల 289 ల అధిక చెల్లింపుగ జరిగినట్లు గుర్తించిన విషయం పేర్కొంటూ కుంభ కోణం జరిగిన సీతమ్మధార సబ్ ట్రెజరీ కార్యాలయం నుంచిసిబ్బందిని డీటీవో కార్యాలయంకు బది లీ చేసి, ఇక్కడి నుంచి కొందరిని సీతమ్మధార సబ్ ట్రెజరీ కార్యాలయంకు బదిలీ చేయడం పట్ల ప్రభుత్వ విధానం ఏంటో తెలుస్తుందని పెద్దచర్చగా మారింది. సీతమ్మధార సబ్ ట్రెజరీ కార్యాలయం నుంచి సీనియర్ అకౌంటెంట్‌లు ఎల్. మీనమ్మ,టి. సూర్యకుమారి, శ్రావ్యస్మృతి (జూనియర్ అకౌం టెంట్), డేటా ఎంట్రీ ఆపరేటర్ జి. పార్వతిని డీటీవో కార్యాలయంకు బదిలీ చేశారు. వీరిని డీటీవో కార్యాలయంకు అడ్మిని స్ట్రేటివ్ గ్రౌండ్‌లో బదిలీచేశారు.

అలాగే, డీటీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వీ శ్రీనివాసరావు, పి. జయవంతరావు, కె. ఆనందకుమార్, బీవీఎస్ఎం నాయుడు, కె. శ్రీనివాసరావు, భద్రావతి , బి. అశోక్ కుమార్, వై. శ్రీనివాసరావు, వై. శ్రీనివాసరావు (డేటా ఎంట్రీ ఆపరేటర్) లను సీతమ్మధార సబ్ ట్రెజరీ కార్యాలయాలకు బదిలీ చేశారు. వాస్తవానికి ఫండ మెంటల్ రూల్ 9 ప్రకారం బదిలీలు, సస్పెన్షన్‌లు ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించవు. కానీ ఈ ఉత్తర్వు వెలువరించిన నేపథ్యంలో రూ.8 కోట్ల కుంభకోణం పరిస్థితి ఇక దారి మళ్లేసినట్లుగానే భావిస్తున్నారు. 2016 డిసెంబరు 22న ఫైనాన్స్ అడ్మిన్ 1 , జీఓఆర్‌టి నెంబరు 2357 ద్వారా 300 ఓసీఎస్ (ఇతర కాంటాక్టు సర్వీసు) లో ఉద్యోగులకు అదనపు బడ్జెట్ రపించి చెల్లింపులుచేసిన నేపద్యంలో కుంభ కోణం విషయం ప్రభుత్వమే గుర్తించింది. ఈ జీవోతో ఖరారు చేసింది. మెడికల్, ట్రెజరీ విభాగాలు కుమ్మక్కై 2010 నుంచి 2015 మే వరకూ సుమారు నాలుగేళ్ల పాటు జరిగిన ఈ కుంభకోణం విషయంలో అప్పట్లో విశాఖపట్నం క్రైం డిఎస్పి 2012-13, 2013-14 కాలం రెండేళ్లకు విచారణ జరిపి 82 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కోర్టుకు ఛార్జి షీట్‌ను కూడా ఫైల్ చేశారు. ఆ స్కాంలో ప్రస్తుత బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హోదాలో నియమితురాలైన నాటి డీటీవో ఎం. గీతాదేవి కూడా ఒకరు. ఈ స్కాంలో ఎం. గీతాదేవిని 81వ ముద్దాయిగా డీస్పి పీవీ కృష్ణవర్మ చార్జిషీట్‌లో నమో దు చేశారు. 2015 ఆగస్టులో ఈ గీతాదేవిని విజయనగరం డెయిరీ డిప్యూటీడైరెక్టర్‌గా నియమించడం, చింతపల్లి స్కాంలో 81వ ముద్దాయిగా డీఎస్పి కృష్ణవర్మ అరెస్టుకు రంగం సద్దం చేయడంతో ఆమె సుమారు 50 రోజుల పాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.

దీంతో ట్రెజరీ శాఖాధిపతి కి ఎలాంటి సమాచారం లేనందున ప్రభుత్వం గీతాదేవిని జీఓ ఆర్‌టి నెంబరు 2395 ఫైనాన్సు అడ్మిన్ డిపార్టుమెంట్ 30.12.2016 ప్రకారం సస్పెండ్ కూడా చేశారు. ఇప్పటికీ డీస్పి కృష్ణవర్మ క్రై దర్యాప్తు ప్రకారం నమోదు చేసిన ఛార్జిషీట్ ప్రకారం గీతా దేవి అరెస్టునేటికీ జరగలేదు. తాజాగా కోట్లాది రూపాయల నిధులతో కూడిన బీసీ కార్పొరేషన్‌కు ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్ హోదాలోని యమితులయ్యారు. ఇప్పుడు సుమారు ఎనిమిది కోట్ల రూపాయల కుంభకోణం జరిగిన సీతమ్మధార సబ్ ట్రెజరీ కార్యాలయంలోని సిబ్బందిని అదే హెడ్ క్వార్టర్ అయిన డీటీవో కార్యాలయంకు బదిలీ చేయడం చూస్తే కుంభకోణం చేసి ప్రభుత్వం సొమ్ము తినేసిన వారికి ప్రభుత్వమే అండగా నిలుస్తుందా? అన్న అనుమానాలను అదే విభాగం అభిప్రాయపడుతుంది. అటు చింతపల్లి సబ్ ట్రెజరీ, ఇటు సీమ్మధార సబ్ ట్రెజరీల్లో గీతాదేవి మొత్తం 2011 మే నుంచి 2015 ఆగస్టు వరకూ సుమారు రూ.30కోట్ల స్కాంలో పాత్ర ఉన్నట్లుగా కేసు నమోదైనా మళ్లీ ఆమెను మ రో సంస్థలోకి స్కాం జరిగిన జిల్లాల్లోనే నియమించడం కూ డా అవినీతిని జిల్లాల్లో ఎంతగా పెంచి పోషిస్తున్నారో తేట తెల్లం అవుతుందని అంటున్నారు.

ఇదే విషయమై జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ సైతం తాను సెలవులో ఉన్నప్పుడు గీతా దేవి విధుల్లో చేరిపోయారని, కుంభకోణం ఆరోపణలు ఎదుర్కొనే గీతాదేవి పోస్టింగ్ పట్ల విముఖతను కూడా వ్యక్తం చేయడం జరిగింది. చింత పల్లి కుంభకోణం నేపద్యంలో ఏ ట్రెజరీ ఉద్యోగిని , మెడికల్ ఉద్యోగులనూ వదలకుండా అప్ప టి డీఎస్పి పీవీ కృష్ణవర్మ ఛార్జి షీట్ నమోదు చేసి అరెస్టు చేయగలిగారు కానీ, గీతాదేవిని మాత్రం ఎందుకు ఏమీ చేయలేకపోయారనే విషయంలో ఆమెకు ఉన్న పలుకుబడి, ప్రభుత్వంను ఒప్పటించుకోగలిగిన చాకచక్యమే కారణమని, పెద్ద ఎత్తున ఆమె డబ్బు కూడా ఖర్చు చేసినట్లుగా ట్రెజరీ కోడై కూస్తుంది. ఇప్పుడు సీతమ్మధార సబ్ ట్రెజరీలో సుమారు రూ.8 కోట్ల రూపాయల కుంభకోణం చోటు చేసుకుంటే తిరిగి వీరిని అదే జిల్లాహెడ్ క్వార్టర్ డీటీవో కార్యాలయంకు బదిలీ చేయడం ప్రభుత్వం తీరుని ప్రశ్నించేలా ఉందని అంటున్నా రు. శిక్షకు గురవ్వాల్సిన వారే విధుల్లో ప్రాముఖ్యతను పొంద డం విశేషం అంటున్నారు. ఇదిలా ఉండగా, మరో ఆరుగురు కు సస్పెన్సన్ ఉత్తర్వులు సిద్ధం అయినట్లుగా తెలిసింది.

పారిశ్రామికాభివృద్ధిలో
భారత్ కంటే ఏపీ ముందంజ

డిప్యూటీ సీఎం చినరాజప్ప



అమరావతి, ఆంధ్రప్రభ : పారిశ్రామిక రంగంలో

ఆంధ్రప్రభ

జెరూసలేం యాత్రకు

సర్కారు చేయూత

- రూ.87,309కే మూడు దేశాల సందర్శన
- రూ.40 వేల నుంచి 20 వేల వరకు రాయితీ

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలోని క్రైస్తవ సమాజ శ్రేయస్సు, వారి అభివృద్ధే లక్ష్యంగా చంద్రబాబు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. సమాజంలోని ఇతర వర్గాల వారితో సమానంగా అన్ని రంగాల్లో రాణించేందుకు చంద్రబాబు ప్రభుత్వం పలు రకాలుగా క్రైస్తవులకు ఆర్థిక తోడ్పాటును అందించడం జరుగుతోంది. పునర్విభజన తరువాత ఏర్పడిన నవ్యాంధ్రప్రదేశ్‌లో 6.83 లక్షల మంది జనాభా కలిగి ప్రపంచ వ్యాప్తంగా అతి పెద్ద మతస్థులుగా పరిగణించబడుతున్న క్రైస్తవులు హిందూ దేశమైన భారతదేశంలో మాత్రం మైనారిటీలుగా ఉన్నారు. ఈనేపథ్యంలో క్రైస్తవ సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం వారి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆంధ్ర ప్రదేశ్ క్రైస్తవ మైనారిటీ ఆర్థిక సంస్థకు రాజీలేని రీతిలో కోట్ల రూపాయల నిధులను కేటాయిస్తోంది. జీ.ఓ నెం.46 ప్రకారం 2008లో ఏర్పాటైన క్రిస్టియన్ కార్పొరేషన్ క్రైస్తవుల సమగ్రాభివృద్ధికి వినూత్నమైన పథకాలను అమలు చేస్తోంది. మతపరమైన విశ్వాసాలకు పెద్దపీట వేసే క్రైస్తవులు జీవితంలో ఒక్కసారైనా బైబిల్ ప్రకారం ఏసుప్రభువు జన్మించి, నడయాడిన పవిత్ర జెరూసలేం ప్రాంతాన్ని సందర్శించుకోవాలను కుంటారు. ప్రైవేటు ట్రావెల్ ఏజెన్సీల ద్వారా లక్ష నుంచి లక్షన్నర రూపాయల వరకు వ్యయంతో కూడిన జెరూసలేం యాత్ర నిరుపేద క్రైస్తవులకు కల లాంటిదే. అలాంటి కలను నెరవేర్చేందుకు శ్రీకారం చుట్టిన చంద్రబాబు సర్కార్ క్రిస్టియన్ కార్పొరేన్ ద్వారా కేవలం రూ.87,309కే అందుబాటులోకి తీసుకువచ్చింది.

8 రోజుల పాటు మూడు దేశాల పర్యటన..

క్రైస్తవుల పవిత్ర గ్రంథం బైబిల్ ప్రకారం వారి ఆరాధ్య దైవమైన ఏసు ప్రభువు ఈ లోకంలో జన్మించి శాంతి, అహింస, సమానత్వం తదితర బోధనలు చేయడంతోపాటు శిలువ వేయబడి తుది శ్వాస విడిచిన ప్రాంతాలు ఈజిప్ట్, ఇజ్రాయిల్, జెరూసలేం దేశాల్లో ఉన్నాయి. ఈ మూడు దేశాల్లో 8 రోజుల పాటు జరిగే ఆధ్యాత్మిక పర్యటనకు సకల సౌకర్యాలను క్రైస్తవ మైనారిటీ ఆర్థిక సంస్థ ఏర్పాటు చేస్తోంది. ఏడాది పొడవునా జరిగే ఈ యాత్రకు క్రైస్తవ మతసర్టిఫికేట్ గల ప్రతి క్రిస్టియన్ www.christianminorities.ap.nic.in అనే ప్రభుత్వ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో పేర్లను నమోదు చేసుకోవచ్చు.

10వ తేదీన 45 మంది యాత్రకు పయనం..

పవిత్ర జెరూసలేం యాత్ర కోసం చంద్రబాబు ప్రభుత్వం ప్రతి ఏటా రూ.5 కోట్లను ప్రత్యేకంగా కేటాయిస్తోంది. దీనితో గత రెండేళ్లలో 306 మంది పవిత్ర జెరూసలేం యాత్రకు విజయవంతంగా వెళ్లి తిరిగి రావడం జరిగింది. ఈ విధంగా యాత్రకు వెళ్లిన వారిని జిల్లాల వారీగా పరిశీలిస్తే విజయనగరం



యాత్రకు బయలుదేరుతున్న బృందం

నుంచి 3, విశాఖ 31, తూర్పు గోదావరి 15, పశ్చిమ గోదావరి 16, కృష్ణా జిల్లా నుంచి 110 మంది, గుంటూరు 42, ప్రకాశం 18, నెల్లూరు 60, చిత్తూరు 6, కడప 3, కర్నూలు నుంచి 2 మొత్తంగా 306 మంది యాత్రకు వెళ్లిరావడం జరిగింది. ఏడాదిలో జూన్ నుంచి సెప్టెంబరు వరకు జెరూసలేం యాత్రకు అనుకూలమైన రోజులు కావడంతో ఈ మాసాల్లో అత్యధికంగా ఈ యాత్రకు వెళ్లేందుకు క్రైస్తవులు ఆసక్తి చూపడం జరుగుతోంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నియమించిన టూర్స్ అండ్స్ ట్రావెల్స్ ఏజెన్సీలు కూడా అందుకు అనుగుణంగా యాత్రికులకు అవసరమైన అన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తారు. మైనారిటీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఛైర్మన్‌గా క్రిస్టియన్ కార్పొరేషన్ ఎండి కన్వీనర్‌గా ఐదు మంది సభ్యులతో ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టెండర్ సెలక్షన్ కమిటీ గత ఏడాది ఆన్‌లైన్ ద్వారా టెండర్లను పిలిచి స్కైవే టూర్స్ అండ్ ట్రావెల్స్ సంస్థకు రెండు సంవత్సరాల ఒప్పందంలో జెరూసలేం యాత్ర బాధ్యతను అప్పగించడం జరిగింది. ఈ యాత్రకు ఎంపికైన వారికి ప్రయాణం ప్రారంభించిన రోజు నుంచి తిరిగి వచ్చే రోజు వరకు రాకపోకల విమాన చార్జీలతోపాటు భోజనం, వసతి, జీసస్ సంచరించిన ప్రాంతాల సందర్శన తదితరాలన్నీ ఏజెన్సీలదే బాధ్యత. 2017-18 సంవత్సరానికి గాను 2,200 మందిని ఈ యాత్రకు పంపాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఇప్పటి వరకు 253 మంది యాత్రకు వెళ్లి రాగా, ఈనెల 10వ తేదీన మరో 45 మందిని జెరూసలేం యాత్రకు పంపేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.

రాజ్యాంగ ఫలాలు దిగువ స్థాయికి చేరాలంటే

సచివాలయ ఉద్యోగుల బాధ్యతలు కీలకం



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కారెం శివాజీ

అమరావతి, ఆంధ్రప్రభ :బాబా సాహెబ్ అంబేద్కర్ అహర్నిశలు శ్రమించి రూపొందించిన భారత రాజ్యాంగ ఫలాలు దిగువ స్థాయి వారికి చేరాలంటే సచివాలయ ఉద్యోగుల బాధ్యతలే కీలకమని ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ అన్నారు. సచివాలయం 3వ బ్లాక్ మొదటి అంతస్తు సమావేశ మందిరంలో బుధవారం మధ్యాహ్నం సచివాలయ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 62వ అంబేద్కర్ వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని పట్టిపీడిస్తున్న కుల వ్యవస్థ మూలాలను పెకళించేందుకు, సంస్కృతంలో ఉన్న మనుధర్మశాస్త్రాన్ని అధ్యయనం చేసి, అందులోని విషయాలను తెలుసుకున్నారన్నారు. ఆయన చదువునే ఆయుధంగా చేసుకుని మనువాదం, కుల వ్యవస్థ అంటరానితనంపై పోరాటం చేశారన్నారు. మనం దేశంలోని ప్రజలందరూ అన్నదమ్ముల్లా ఐకమత్యంతో ముందుకు వెళ్తున్నామంటే ఆయన రూపొందించిన రాజ్యాంగం వల్లనేనని, మన రాజ్యాంగంలోని అంశాలను చూసి ప్రపంచ దేశాలు హర్షిస్తున్నాయని చెప్పారు. ఎస్సీ, ఎస్టీల ప్రమోషన్ల విషయంలో పోరాటం చేయవల్సిరావడం బాధాకరంగా ఉందన్నారు. అంబేద్కర్ చెప్పిన విధంగా అందరూ కలిసి చర్చల ద్వారా ప్రమోషన్లసమస్యను పరిష్కరించుకోవాలని, ఎస్సీ, ఎస్టీ కమిషన్ అండగా ఉంటుందని శివాజీ తెలిపారు.

చట్టాలను అమలు చేస్తే చాలు ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

దేశంలో ఉన్న చట్టాలను సక్రమంగా అమలు చేస్తే కుల వివక్ష దానంతట అదే పోతుందని తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ అన్నారు. దేశంలో ఇంకా కుల వివక్ష కొనసాగడం బాధాకరమన్నారు. అందరి సంక్షేమాన్ని దృష్టిలోపెట్టుకుని రాజ్యాంగాన్ని తయారు చేసిన అంబేద్కర్ అందరివాడని, ఆయన చేసిన సేవలను వివరించి కొనియాడారు.

అంబేద్కర్ అందరివాడు : రవిచంద్ర

సమాజంలోని అన్ని వర్గాలలో వివక్షకు గురైనవారు, పీడిత, అణగారిన వర్గాలు, మహిళలకు న్యాయం జరగడం కోసం అంబేద్కర్ శ్రమించారని, ఆ విధంగా ఆయన అందరివాడని ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముద్దాడ రవిచంద్ర అన్నారు. ప్రపంచ మానవాళికి మానత్వం నేర్పిన మహామనిషి అంబేద్కర్ అని, ఆయన ఒక కులానికో, ఒక వర్గానికో చెందిన వ్యక్తి కాదని అన్నారు. సచివాలయ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు కత్తి రమేష్ మాట్లాడుతూ భారతదేశం అంటే అంబేద్కర్‌కు ముందు తర్వాత అని ఆలోచన చేసే రోజులు వస్తాయన్నారు. కుల వ్యవస్థ నిర్మూలనపై ఆయన రాసిన పుస్తకం అందరూ చదవాలన్నారు. సంఘం అధ్యక్షుడు కె. బొంజుబాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు దేవుడు అంబేద్కర్ అన్నారు. కుల వివక్ష పోరాట సమితీ అధ్యక్షుడు మాల్యాద్రి మాట్లాడుతూ ప్రమోషన్ల విషయంలో న్యాయం జరగడం కోసం అన్ని సంఘాల నాయకులతో ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేయమని ఆయన శివాజీని కోరారు. తొలుత కారెం శివాజీ, రవిచంద్రలు, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు కె. శ్యామ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఫైబర్ నెట్‌లో సాయివర్షిణికి ఉద్యోగం



- ఆత్మ విశ్వాసంతో మూగ, చెవుడుతో పోరాటం
- మీడియా ద్వారా తెలునుకుని ఉద్యోగానికి హామీ ఇచ్చిన మంత్రి లోకేష్

అమరావతి, ఆంధ్రప్రభ: ఆత్మవిశ్వాసంతో మూగ, చెవుడుతో పోరాటం చేసి ఇంజనీరింగ్‌లో ప్రథమ శ్రేణి సాధించి ఉద్యోగానికి తన వైకల్యం అవరోధంగా మారిందని నిరుత్సాహపడుతున్న సాయివర్షిణికి మంత్రి లోకేష్ ఉద్యోగ భరోసాని కల్పించారు. బుధవారం సచివాలయంలోని తన చాంబర్‌లో సాయి వర్షిణితో సహాఆమె కుటుంబ సభ్యులను మంత్రి లోకేష్ కలిశారు. ఈసందర్భంగా ఆమె విద్యార్హతలను కుటుంబసభ్యుల గురించి తెలుసుకున్న మంత్రి ఏపీటీఎస్ ద్వారా మూడు నెలలు నైపుణ్య శిక్షణ ఇప్పించి ఏపీ ఫైబర్ నెట్‌లో ఉద్యోగం కల్పిస్తున్నట్లు మంత్రి లోకేష్ ఆమె కుటుంబసభ్యులకు తెలిపారు. దీంతో సాయివర్షిణితోపాటు కుటుంబసభ్యులు ఆనందాన్ని వ్యక్తంచేశారు. కృష్ణాజిల్లా చల్లపల్లి మండలంలోని రామానగరం నివాసియైన దోనెపూడి సాయి వర్షిణి ఇంజనీరింగ్‌లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది. అనంతరం కంప్యూటర్ సైన్స్ చేసి మంచి ఉద్యోగం సాధించాలన్న సాయివర్షిణికి తన వైకల్యం అవరోధంగా మారటంతో నిరుత్సాహపడింది. ఈవిషయాన్ని మీడియా ద్వారా తెలుసుకున్న మంత్రి లోకేష్ ఆమెకు ఉద్యోగం కల్పించేలా నిర్ణయం తీసుకున్నారు.

అహోబిలం అభివృద్ధికి రూ.5 కోట్లు మంజూరు

అమరావతి, ఆంధ్రప్రభ: కర్నూలు జిల్లా అహోబిలం పుణ్యక్షేత్రంలోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం పరిసర ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు రూ.5 కోట్ల నిధుల విడుదలకు పాలనాపరమైన అనుమతులు మంజూరు చేస్తూ పర్యాటక కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీలక్ష్మీ నరసింహ దేవాలయం పరిసర ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు నిధులు మంజూరు చేయాలంటూ ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. పుణ్యక్షేత్ర సందర్శనకు వచ్చే సందర్శకులు వస్తువులను భద్రపరిచేందుకు క్లోక్ రూమ్, కనీస మౌళిక సదుపాయాలు, పలహార శాల, ఇక్కడ విద్యుత్ దీపాలతో పాటు పుణ్యక్షేత్రానికి చేరుకునే పర్యాటకులను ఆకర్షించే విధంగా లైటింగ్ ఏర్పాట్లకు అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి ఏపీటీడీసీ అధికారులు పంపారు. దీనిని పరిశీలించిన ప్రభుత్వం రూ.5 కోట్ల నిధుల మంజూరు చేసింది.

అంబేద్కర్ దళితులకే కాదు...

దేశ ప్రజలందరికీ మార్గదర్శకుడు

పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి

అమరావతి, ఆంధ్రప్రభ: భారత ప్రజాస్వామ్యం పటిష్టంగా కొనసాగుతోందంటే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కృషి ఫలితమేనని, అంబేద్కర్ దళితులకే కాదు.. దేశ ప్రజలందరికీ మార్గదర్శకుడని కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ఎన్. రఘువీరారెడ్డి పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 61వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈరోజు అంబేద్కర్‌ని అన్ని వర్గాలు గౌరవిస్తున్నాయని, అంబేద్కర్ దళితులకే కాదు.. ఈ దేశ ప్రజలందరికీ మార్గదర్శకుడని రఘువీరా అన్నారు. ఏ దేశంలోనైనా ప్రజాస్వామ్యం బలంగా ఉందనే దానికి కొలమానం ఏమిటంటే ఆ దేశంలోని మైనార్టీలు, బలహీన వర్గాలు భద్రతగా ఉండటమే అంబేద్కర్ దూరదృష్టి అని కొనియాడారు.

ఏసీబీ కోర్టులకు రిటైర్డు న్యాయమూర్తులు

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలోని నాలుగు ఏసీబీ కోర్టుల్లో పదవీ విరమణ చేసిన జిల్లా జడ్జీలను కాంట్రాక్టు పద్ధతిపై నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖపట్టణం, విజయవాడ, నెల్లూరు, కర్నూలు పట్టణాల్లోని ఏసీబీ ప్రత్యేక కోర్టుల్లో వీరు విధులు నిర్వహించనున్నారు. కర్నూలు ఏసీబీ న్యాయస్థానంలో బి.గిరిజా మనోహర్, విశాఖపట్టణం న్యాయస్థానంలో డి.లీలావతి, విజయవాడ న్యాయస్థానంలో ఆర్.నిరంజన్, నెల్లూరు న్యాయస్థానంలో పి.వెంకట రమణ రాయులు విధులు ఏడాది పాటు విధులు నిర్వహించనున్నట్లు ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.

78వ అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయ అథ్లెటిక్స్ మీట్

అమరావతి, ఆంధ్రప్రభ : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆవరణలో ఈ నెల 12 నుంచి 16 వరకు 5 రోజులపాటు 2017-18 సంవత్సరపు 78వ అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల అథ్లెటిక్స్ మీట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కార్యదర్శి పిపిఎస్.పాల్ కమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జాతీయ స్థాయిలో జరిగే ఈ మీట్‌లో ఇంతవరకు సుమారు 250 విశ్వవిద్యాలయాల తమ పేర్లను రిజిస్టర్ చేసుకున్నారన్నారు. అలాగే దాదాపు 2 వేల మంది పురుషులు, వేయి మంది మహిళా అథ్లెటిక్స్ ఈ మీట్‌లో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

గవర్నర్‌తో ఏపీపీఎస్సీ చైర్మన్ భేటీ



అమరావతి, ఆంధ్రప్రభ : ఏపీపీఎస్సీ ప్రధాన కార్యాలయాన్ని హైదరాబాద్ నుంచి విజయవాడకు తరలిస్తున్న విషయాన్ని ఏపీపీఎస్సీచైర్మన్ పి.ఉదయభాస్కర్ బుధవారం రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

సేద్యపు విభాగంలో

కృష్ణా జిల్లా మొదటి స్థానం



వైద్యులు చల్లగుండ్ల శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

గురజాల, కేఎన్ ఎన్: గురజాల పట్టణంలో శ్రీ పాతపాటేశ్వరీ అమ్మవారి 419వ తిరునాళ్ల సందర్భంగా నిర్వహిస్తున్న ఎడ్ల పందాలలో మూడవ రోజైన బుధవారం సేద్యపు విభాగంలో కృష్ణాజిల్లాకు మొదటి స్థానం దక్కింది. ఈ రోజు ఎద్దుల పోటీలను ఆర్డీవో ఈ మురళి, వైద్యులు చల్ల గుండ్ల శ్రీనివాస్, పులుకూరి కాంతారావు, మునగా నిమ్మయ్యలు ప్రారంభించారు. అనంతరం ఆర్డీవో మురళి, వైద్యులు చల్లగుండ్ల శ్రీనివాస్, నిమ్మయ్యలకు దుశ్శాలువాలు కప్పి సన్మానించారు. పందెం సమయం 20 నిమిషాలు కేటాయించిన సేద్యపు విభాగంలో కృష్ణజిల్లా, పెనమలూరు మండలం, కానూరు కు చెందిన టీవీఆర్ మెమోరియల్ దేవబత్తుని సుబ్బారావు ఎడ్ల జత 3800 అడుగులు దూరం బండను లాగి మొదటిస్థానం సాధించగా బహుమతి రూ.30వేలు, గుంటూరు జిల్లా, దాచేపల్లి మండలం కేశానుపల్లి గ్రామం నెల్లూరి రామకోటయ్య ఎడ్ల జత 3696.9 అడుగులు లాగి ద్వితీయ స్థానం సాధించగా బహుమతిరూ. 250వేలు, కృష్ణాజిల్లా, విజయవాడ ఘంటసాల పాలెంకు చెందిన మేక కృష్ణమోహన్ ఎడ్ల జత 3435.1 అడుగులు బండ లాగి మూడవ స్థానం సాధించగా బహుమతి రూ. 15వేలు, కృష్ణాజిల్లా, బోపిదేవి మండలం కొక్కిలిగడ్డకు చెందిన మలినేని బాలాజిరావుకు చెందిన ఎడ్ల జత 3405.4 అడుగులు లాగి నాల్గవబహుమతి సాధిచంగా బహుమతి రూ.10వేలు, ప్రకాశం జిల్లా మార్టూరు మండలం కొప్పూరి శ్రీనివాసరావు ఎడ్లజత 3300.9 అడుగులు లాగి ఐదవస్థానం సాధించగా బహుమతి రూ.8వేలు, ప్రకాశం జిల్లా, బల్లికురవ మండలం, ఉప్పు మావులూరు కనుబుద్ధి రవి శంకరరెడ్డి ఎడ్లజత 3081.11 అడుగులు బండ లాగి ఆరవ బహుమతి రూ.6వేలు, షీల్డులను గురజాల మండలంలోనికోల్డ్ స్టోరేజ్ ల వారు బహుకరించారు. తారకరామ కోల్డ్ స్టోరేజ్ , గురజాల, లక్ష్మీ హిమాలయ కోల్డ్ స్టోరేజ్ , గురజాల, లక్ష్మీ సరస్వతి కోల్డ్ స్టోరేజ్ ,గురజాల, ధాన్యలక్ష్మీ కోల్డ్ స్టోరేజ్ గురజాల, లక్ష్మీగణపతి , కేవిఆర్ కోల్డ్ స్టోరేజ్ ,కొత్త అంబాపురం, శివపార్వతి కోల్డ్ స్టోరేజ్ కొత్త అంబాపురం, పాతపాటేశ్వరీ అమ్మవారి కోల్డ్‌స్టోరేజ్, కొత్త అంబాపురంలు బహుమతి ప్రదానంచేశారు.

పౌష్టికాహార లోపానికి చెక్ పెట్టేందుకు

చిన్నారులకు ఫోర్టిఫైడ్ బియ్యం



ప్యాకెట్లలో నింపిన ఫోర్టిఫైడ్ రైస్

పులివెందుల , కెఎన్ఎన్ : బియ్యానికి పోషక విలువలను జోడించే (ఫోర్టిఫైడ్ రైస్) ప్రక్రియలో భాగంగా పౌష్టికాహార లోపం కారణంగా రక్తహీనతతో బాధపడుతున్న వారందరికీ ఆ బియ్యాన్ని సరఫరాచేసేందుకు ప్రభుత్వం ప్రైవేటు ఏజెన్సీ అయిన టాటా ట్రస్ట్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకునేందుకు నిర్ణయించింది. ఈ ప్రక్రియ ద్వారా ప్రజలకు విటమిన్ ఏ, డీ సమృద్ధిగా లభించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చింది. ఈ బియ్యాన్ని అంగన్‌వాడీల్లో చిన్నారులకు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సమకూర్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. పిల్లల్లో పౌష్టికాహార సమస్యల వల్ల రక్తహీనత వంటి సమస్యలు వస్తున్నందున మధ్యాహ్న భోజన పథకం, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ బియ్యాన్ని అందించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ కేంద్రాల్లో బియ్యం పంపిణీని ముందుగా పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేస్తారు. అలాగే పౌష్టికాహారలోపం ఎక్కువగా ఉన్న గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు ఫోర్టిఫైడ్ రైస్ అందిస్తారు. ఆ తర్వాత రేషన్ డిపోల ద్వారాకూడా దశలవారీగా పోషకాల జోడింపుతో కూడిన బియ్యాన్ని ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తారు. ఈ బియ్యం ద్వారా ప్రజల ఆరోగ్యం మెరుగయ్యే అవకాశం ఉందని, తద్వారా అనారోగ్యం భారిన పడే అవకాశాలు తగ్గుతాయని అధికారులు చెప్తున్నారు. బిడ్డ పుట్టిన నాటి నుంచి మొదటి 1000 రోజుల్లో అందించే పౌష్టికాహారాన్ని బట్టి పిల్లల మానసిన , శారీరక ఎదుగుదల ఉంటుందని, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రైస్‌ఫోర్టిఫికేషన్ చేసి ప్రజలకు అందించే అవకాశం ఉంటుందని ఒప్పందం కుదుర్చుకున్న టాటాట్రస్ట్ ప్రతినిధులు ప్రభుత్వానికి తెలిపారు. ఇదిలా వుండగా ప్రస్తుతం అంగన్‌వాడీలకు , పాఠశాలలకు సంబంధించి మధ్యాహ్న భోజన పథకానికి సరఫరా చేసే బియ్యం నాణ్యతగా ఉండటం లేదని, అన్నం వండితే ముద్దలాగ ఉండటం వల్ల అందులో పౌష్టికాహారం లేక పిల్లలు క్రమేనా పౌష్టికాహార లోపానికి గురై రోగాలకు గురి అవుతున్నారన్న నివేదికలు ప్రభుత్వానికి అందాయి. అలాగే రేషన్ దుకాణాల ద్వారా సరఫరా అయ్యే బియ్యాన్ని కూడా లబ్దిదారులు కొందరు ఆ బియ్యంతో ఆహారాన్ని తయారు చేసుకోకుండా వ్యాపారస్తులకు అమ్ముకుంటూ అందుకు బదులుగా వచ్చినన్ని నాణ్యతాపరమైన బియ్యాన్ని ఎక్కువ ధర పెట్టి కొనిఅయినా సరే వినియోగించుకుంటున్నారన్న నివేదికలు కూడా ప్రభుత్వానికి అందాయి. ఇలాంటిపరిస్థితుల్లో రేషన్ దుకాణాల ద్వారా చిరుధాన్యాలను సరఫరా చేయనున్నామని ఇటీవల రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ద్వారా ప్రభుత్వం ప్రకటించిన విషయం విధితమే. ఇలాంటి పరిస్థితుల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో బియ్యాన్ని ఫోర్టిఫికేషన్ ప్రక్రియతో పోషక విలువల జోడింపు బియ్యంగా మార్చి ఆ బియ్యాన్ని చిన్నారులకు అందివ్వాలన్న కృతనిశ్చయానికి ప్రభుత్వం విచ్చేసింది. ఏదిఏమైనా చిన్నారులకు పౌష్టికాహారాన్ని కల్పించడంలో భాగంగా రక్తహీనతను తగ్గించేందుకు ఉపయోగించే ఫోర్టిఫైడ్ రైస్ సరఫరాను పక్కా ప్రణాళికతో చేపట్టి సరఫరా చేస్తే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చు.

బోయల ఆత్మబంధువు చంద్రబాబు

వాల్మీకి, బోయ ఫెడరేషన్ చైర్మన్ బీటీ నాయుడు



అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో వాల్మీకి, బోయల స్థితిగతులను అర్థం చేసుకొని, వారిని ఎస్టీల జాబితాలో చేర్చాలని నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బోయలకు ఆత్మబంధవయ్యాడనీ, వారి పాలిట దేవుడని బోయ ఫెడరేషన్ ఛైర్మన్ బీటీ నాయుడు అన్నారు. సచివాలయం నాలుగోబ్లాక్ పబ్లిసిటీ సెల్‌లో బుధవారం బీటీ నాయుడు మాట్లాడుతూ రాజ్యాంగ, ప్రభుత్వ పరంగా అందవలసిన పథకాలు, అక్షరం, విద్య, ఉపాధి అవకాశాలు అందక అనేక బాధలు పడుతూ 61 ఏళ్లపాటు పోరాటం చేస్తున్న వాల్మీకి, బోయలకు సీఎం న్యాయం చేయదలచుకున్నారని, అందుకు తమకు సంతోషంగా ఉందన్నారు. అటువంటి నేత చంద్రబాబుకు వచ్చే ఏడాది మార్చిలో లక్షమంది బోయల సమక్షంలో సన్మానం చేస్తామన్నారు. వాల్మీకి, బోయలను ఎస్టీల జాబితాలో చేర్చాలని తీర్మానం చేయడంలో సహకరించిన మంత్రులు లోకేష్‌బాబు, కాల్వ శ్రీనివాసులు, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఈ సందర్భంగా బీటీ నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

గంజాయి విక్రేతలు అరెస్టు

4 కిలోల గంజాయి స్వాధీనం: డీఎస్పీ శ్రీలక్ష్మి

కదిరి, కెఎన్ఎన్: అనంతపురరంజిల్లా కదిరి పోలీస్ సబ్‌డివిజన్ తనకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని కోటూరు-యర్రగుంట్లపల్లి గ్రామాల మధ్య 42జాతీయ రహదారిపై బుధవారం ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుండి 4కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొన్నట్లు కదిరి డీఎస్పీ శ్రీలక్ష్మి తెలిపారు. బుధవారం పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వివరాలు వెల్లడించారు. రూరల్ సీఐ మన్సూరుద్దీన్, ఎస్ఐ శ్రీనివాసులు, ఏఎస్ఐ బాలరాజులు దాడులు చేసి తనకల్లు మండలం కొక్కంటి క్రాస్‌కు చెందిన మల్లెల రమేష్, క్రాస్ సమీపాన ఉన్న చంద్రబాబు నాయుడు కాలనీకి చెందిన మల్లెల శ్రీనివాసులును అరెస్టేచేసి, వారి వద్ద నుంచి నాలుగు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. నిందితులు గంజాయి ప్యాకెట్లను తూర్పు గోదావరి జిల్లా తుని నుండి తీసుకొచ్చి ఇక్కడ అధిక ధరకు అమ్మతున్నట్లు పేర్కొన్నారు. ఇదే కేసులో ఈనెల 1న మరో ముగ్గురు నిందితులను అరెస్టేచేసినట్లు వెల్లడించారు. కాగా



గంజాయి, నిందితులను చూపుతూ వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీలక్ష్మి తదితరులు

నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ,ఎస్ఐ, ఏఎస్ఐ, పోలీస్ సిబ్బంది గణేష్, సురేష్‌లను డీఎస్పీ అభినందించారు. సమావేశంలో పట్టణ సీఐ గోరంట్ల మాధవ్, తనకల్లు ఎస్ ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

టీచర్ నిర్వాకం

హోమ్ వర్క్ చేయలేదని...

చితక్కొట్టింది

దుత్తలూరు మోడల్ హైస్కూల్‌లో జరిగిన దారుణ సంఘటన



గాయాలతో అస్వస్థతకు గురైన విద్యార్థులు

నెల్లూరు, కెఎన్ఎన్ బ్యూరో: హోమ్‌వర్క్ చేయలేదని ఓ ఉపాధ్యాయురాలు 17 మంది విద్యార్థులను బెత్తంతో చితకబాదిన సంఘటన మండల కేంద్రమైన దుత్తలూరు మోడల్ హైస్కూల్‌లో ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాలు లోకి వెళ్తే .. ఆత్మకూరుకు చెందిన శృతి అనే ఉపాధ్యాయురాలు దుత్తలూరు మోడల్‌స్కూల్‌లోసైన్స్‌గెస్ట్ టీచర్‌గా పనిచేస్తోంది. అయితే మంగళవారం విద్యార్థులకు ముందురోజు ఇచ్చిన హోమ్‌వర్క్ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. అంతటితో ఆగకుండా చేతిలో ఉన్న బెత్తంతో 17 మంది విద్యార్థులను చితకబాదింది. అయితే ఒళ్లు వాతలు పేలేలా కొట్టినా .. విధి లేని పరిస్థితుల్లో విద్యార్థులు ఆమె దాష్టికానికి మౌనం వహించారు. అయితే సాయంత్రానికి హాస్టల్‌కు చేరుకున్న విద్యార్థుల్లో 7 మందికి ఒళ్లంతా వాతలు తేలి జ

అసమానతలు లేని సమాజ స్థాపనే అంబేద్కర్‌కు నిజమైన నివాళి

● జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

అమరావతి, ఆంధ్రప్రభ : అసమానతలు లేని సమాజ స్థాపనే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 61వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం జలవనరులశాఖ కార్యాలయంలో ఆయన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో ప్రతి ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీ వర్గాలకు రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న అనేక సంక్షేమ పథకాలను చేరువ చేసి, వారికి ఆర్థికపరిపుష్టిని కల్పించి సమాజంలో సమాన స్థాయిని కల్పించాలన్న లక్ష్యాన్ని సాధించినప్పుడే ఆయనకు నిజమైన నివాళులర్పించామని వారమవుతామన్నారు. ఈ దిశలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో తామందరం ఎంతో ముందు చూపుతో సంక్షేమ పథకాల అమలులో ఆయా వర్గాలకు అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్నో ఒడిదుడుకులలో ఉన్నప్పటికీ ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ ముందుకు తీసుకువెళుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ అంబేద్కర్ స్మృతులు రాబోయే తరాలకు అందించడానికి అమరావతి రాజధానిలో అంబేద్కర్ స్మృతివనం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడానికి ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని, అప్పుడే సమసమాజ స్థాపనకు వీలు ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

డ్రెడ్జింగ్ కార్పొరేషన్‌ను ప్రైవేటీకరించకండి

● ప్రధాని మోడీకి జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ లేఖ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ డ్రెడ్జింగ్ కార్పొరేషన్‌ను ప్రైవేటీకరించే నిర్ణయాన్ని ఉపసంహరించుకుని, దేశ, కార్మికుల ప్రయోజనాలను పరిరక్షించాలని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రధాని నరేంద్రమోడీకి విజ్ఞప్తి చేశారు. లాభాల్లో నడుస్తున్న ఈ కంపెనీని కొన్ని శక్తులు స్వార్థ ప్రయోజనాల కోసం ప్రభుత్వ వాటాను ఉపసంహరించుకుని ప్రైవేట్ సంస్థకు అప్పగించే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. ప్రైవేట్‌సంస్థకు దీనిని అప్పగిస్తే దేశ రక్షణకు ముప్పు కలిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేస్తూ ఈ మేరకు బుధవారం ప్రధానికి లేఖరాశారు. ప్రైవేట్ సంస్థకు బదలాయిస్తే సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులను బలవంతంగా స్వచ్ఛంద పదవీ విరమణ చేయిస్తారని పవన్ కళ్యాణ్ ఆందోళన వ్యక్తంచేశారు. కేంద్రం నుంచి సంస్థకు రావలసిన బకాయిలు చెల్లించనందునే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నదని, ఇతర సంస్థలతో పోల్చితే ఇది లాభాల్లో పోటీ పడుతోందని ఆ లేఖలో గుర్తుచేశారు. ఈ సంస్థకు కేంద్ర ప్రభుత్వం రూ.300 కోట్లు చెల్లించాల్సి ఉందని, 9 ఏళ్ళ బకాయి కింద వడ్డీతో కలిపితే రూ.500 కోట్లు అవుతుందని ఆయన వివరించారు. ఈ సంస్థకు కాంగ్లా, గోవా, కొచ్చిన్ పోర్టులు బకాయిలు పడ్డాయని, సేతు సముద్రం పనుల నుంచి కూడా మరో రూ.300 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసి ఉందని ఆయన తెలిపారు. బకాయిలు చెల్లించనందునే నిధుల లేమీతో ఈ కార్పొరేషన్ కొత్త తవ్వకాలు చేపట్టలేకపోతోందని ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రైవేటీకరణ జరిగితే తాను ఉద్యోగం కోల్పోవలసి వస్తుందన్న ఆందోళనతో ఒక యువ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని ప్రధాని దృష్టికి తీసుకువెళ్ళారు. భారతీయ పోర్టుల ఆధునీకరణ, సాగర్‌మాల కార్యక్రమాన్ని ఈ కార్పొరేషన్ అధికారులు పరిధిలోకి తీసుకోకుండా ఈ సంస్థను ప్రైవేటీకరించేందుకు సిద్ధమవుతున్నారని స్పష్టమవుతోందని పేర్కొన్నారు. గడిచిన ఈ ఏడాది సెప్టెంబర్ చివరితో ముగిసిన ద్వితీయార్థం నాటికి ఈ సంస్థ 23 కోట్ల నికర లాభం ఆర్జించిందని పవన్ కళ్యాణ్ గుర్తుచేశారు. ఈ కార్పొరేషన్ బంగ్లాదేశానికి చెందిన మాంగ్లా పోర్టు కాంట్రాక్టు కూడా చేపట్టిందని ఆ లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్టణానికి తలమానికంగా నిలిచిన ఈ సంస్థను ప్రైవేటీకరిస్తే 1700 మంది ఉద్యోగుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుందని, ఆ కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు.

ఏపీలో ఫైబర్‌నెట్ వర్క్‌కు రూ.411 కోట్లు

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఫైబర్ నెట్‌వర్క్ ద్వారా ఇంటర్నెట్ వినియోగానికి రూ.411 కోట్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2017-18 సంవత్సరానికి గానూ రూ. 102.78 కోట్లు, 2018-10కి గానూ రూ. 308.32 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు.ఈ ప్రాజెక్టు వలన కలిగే సాంకేతిక, సామాజిక, వ్యాపార, ఇతర ప్రయోజనాలను ఈ జీవోలో వివరించారు. కిలోమీటరుకు రూ.లక్షచొప్పున పన్నులతో సహా 20 కిలోమీటర్లకు రూ.25.60 లక్షలు ఖర్చుకాగలదని అంచనా వేశారు.

నేడు 'మోడల్' టీచర్లతో ప్రభుత్వం చర్చలు

అమరావతి, ఆంధ్రప్రభ: మోడల్ స్కూళ్లను రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో తీసుకోవడంతో పాటు ఉపాధ్యాయులకు 010పద్దు కింద వేతనాలు చెల్లించాలనే డిమాండ్‌తో మోడల్ టీచర్లు ఈ నెల 8న చలో సెక్రటేరియట్‌కు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో దీనిపై స్పందించిన ప్రభుత్వం మోడల్ టీచర్ల అసోసియేషన్ ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించింది. గురువారం విజయవాడలోని మెట్రోపాలిటన్ హోటల్‌లో మధ్యాహ్నం 3గంటలకు విద్యాశాఖ కమిషనర్ కె. సంధ్యారాణి, మోడల్ స్కూల్స్ టీచర్ల అసోసియేషన్ ప్రతినిధులతో చర్చించనున్నారు.

ఉపాధికి ఊతం

● పది లక్షల మంది మహిళలకు శిక్షణ ● సర్కారు కసరత్తు

అమరావతి, ఆంధ్రప్రభ : వచ్చే ఆర్థికసంవత్సరంలో మహిళల అభ్యున్నతిలో భాగంగా పది లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఇప్పటికే గత మూడు సంవత్సరాలలో డిజిటల్ లిటరసీ కార్యక్రమంలో భాగంగా 5 లక్షల మందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. దీనికి కొనసాగింపుగానే మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే ఇప్పటికే మహిళా సంఘాలకు అన్న సంజీవని జనరిక్ మందుల ద్వారా చౌకధరకు మందులను అందజేసి ఆ సంఘాలనిర్వహణకు శ్రీకారం చుట్టారు. గత సంవత్సరం జీవనోపాధిలో భాగంగా 10.34 లక్షల మందికి రుణ సౌకర్యంకల్పించిన ప్రభుత్వం బ్యాంకుల ద్వారా 13,500 కోట్ల రూపాయల రుణ మొత్తాన్ని మహిళాసంఘాలకు అందించడం జరిగింది 13 వేలమంది మహిళలకు గొర్రెల పెంపకానికి, 4.0లక్షలమందికి గేదెలు, ఆవుల కొనుగోలుకు రుణాలు ఇచ్చారు. జీవనోపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలలో డిజిటల్ లిటరసీతో పెద్ద ఎత్తున మహిళలకు సౌకర్యంగా వుంటుందని ప్రభుత్వం భావిస్తోంది. మహిళల సంఘాలకు శాశ్వతంగా పెద్ద ఎత్తున నిధులు కేటాయించడాన్ని ప్రభుత్వం ప్రాధాన్యతా ప్రాతిపదికగా ఎంచుకుంది. పదమూడు జిల్లాలలోని పట్టణ, గ్రామీణ , గిరిజన ప్రాంతాలలో 208జనరిక్ మందుల దుకాణాలను ఇప్పటికే ప్రారంభించగా, మంచి ఆదరణ లభిస్తుండటంతో మరికొన్ని చోట్ల ప్రారంభించాలని ప్రభుత్వం సంకల్పించింది. గ్రామీణ ప్రాంతాలలో కాంక్రీట్ మిక్చర్లు ఇప్పించి ప్రోత్సహించడం, అర్బన్ ప్రాంతాలలో మహిళా గ్రూపుల ద్వారా క్యాంటీన్ల నిర్వహణ ద్వారా ఫలితాలను రాబట్టడం జరిగింది. అదే విధంగా మెప్మా,సెర్ప్ ద్వారా 302 కుట్టు మిషన్లు నెలకొల్పి 24,752 మంది మహిళలకు శిక్షణ ఇచ్చారు. మరి కొద్ది మందికి శిక్షణ ఇచ్చేందుకు కసరత్తు ప్రారంభించారు. ప్రతి జిల్లాలో 3 నెలలకు ఒకసారి చొప్పున ఏడాదిలో 52 జాబ్‌మేళాలు నిర్వహించాలనిప్ర భుత్వం నిర్ణయించింది. ఇప్పటికే పది జాబ్ మేళాలు నిర్వహణను పూర్తి చేశారు. కాగా మహిళా సంఘాలలో నిరక్షరాస్యులుగా వున్న మహిళలకు అక్షరాస్యతతో పాటు మిగిలిన వారికి మరింత చదువుకోవడానికి అవకాశాలు కల్పించబడే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఫలితంగా డిజిటల్ లిటరసీ శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుంది. ప్రతిస్వయం సహాయకసభ్యురాలికుటుంబం నెలసరి ఆదాయం పది వేల రూపాయలు వుండేవిధంగా మహిళలు జీవనోపాధి చేపట్టడానికి అనువుగా రుణం, మార్కెటింగ్ సౌకర్యం, శిక్షణ ఇవ్వాలనేది ప్రభుత్వం ప్రధాన లక్ష్యంగా వుంది. ఈ క్రమంలోనే ఫ్యాషన్ టెక్నాలజీ ఆవులు, గేదెలు, గొర్రెల పెంపకం, వ్యవసాయంలో ఉత్పాదకత, జనరిక్ మందుల షాపుల నిర్వహణ, వ్యవసాయంలో ఉత్పాదకత పెంచడం, కిరాణ షాపుల నిర్వహణ తదితర వృత్తులకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. కాగా ప్రస్తుత సంవత్సరం దాదాపు 15 వేల కోట్ల బ్యాంకు రుణం అందజేయడానికి లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. దీనిపై వడ్డీ రాయితీలు యధావిధిగా వర్తిస్తాయి. ఈ మొత్తాలతో మహిళలు అధిక ఆదాయం వచ్చే కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించారు. వర్షాలు రావడానికి ముందే కావాల్సిన గుంతలు తవ్వి మొక్కలు నాటే కార్యక్రమాలను గ్రామమంతటా చేపట్టాలని నిర్ణయించారు. ఉపాధి హామీ పథకం కింద జిల్లాకు 15 వేల చొప్పున రెండు లక్షల వర్మి కంపోస్టు యూనిట్లను మహిళా సంఘాల ద్వారా నెలకొల్పనుండగా, దీంతోపాటు రోడ్లుకు ఇరుప్రక్కల చెట్లు నాటే కార్యక్రమంలో కూడా మహిళలను భాగస్వాములను చేయడం జరుగుతుంది. రాష్ట్రమహిళా సాధికారత సంస్థద్వారా వచ్చే సంవత్సరాలలో మహిళల ద్వారా కుటుంబ ఆదాయాలు పెరగడానికి కావాల్సిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధమైంది.

గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్‌లో బీజేపీదే విజయం

● ఆ స్ఫూర్తితో దక్షిణాదిలోనూ విజయపతాకం ఎగురవేస్తాం ● ఫలితాలు వెలువడిన తరువాత దేశ వ్యాప్తంగా ఇక ఎన్నికల వాతావరణమే ● టీడీపీతో పొత్తు కొనసాగుతున్నంత కాలం నోరు మెదపం ● బీసీ రిజర్వేషన్లపై సరైన సమయంలో కేంద్రం నిర్ణయం ● బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధరరావు



విశాఖపట్నం(డాబాగార్డెన్స్), కెఎన్ఎన్ బ్యూరో : గుజరాత్ , హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికల ఫలితాలు అనంతరం దేశవ్యాప్తంగా ఇక ఎన్నికల వాతావరణమే నెలకొంటున్నదని భారతీయ జనతాపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధరరావు అభిప్రాయపడ్డారు. విశాఖలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించి 2019 ఎన్నికలకు సమాయత్తం కానుందన్నారు. గుజరాత్‌లో ఓటమికి చేరువైన కాంగ్రెస్ బీజేపీకి కనీసం పోటీ ఇవ్వలేని పరిస్థితిలో ఉందన్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ రూపకర్తలు మహాత్మాగాంధీ, సర్దార్ పటేల్, మొరార్జీదేశాయ్ వంటి నాయకులు పుట్టిన రాష్ట్రంలో ఇప్పుడు ఆ పార్టీ ఔట్‌సోర్సింగ్ నాయకులతో ప్రచారం చేసుకుంటుందన్నారు. దేశ సుస్థిర అభివృద్ధికి ప్రధాని తీసుకున్న కఠోర నిర్ణయాలకు ప్రజలు మద్దతు తెలుపుతున్నారన్నారు. నోట్లు రద్దు, జీఎస్‌టీ అనంతరం ఆర్థిక వృద్ధిరేటు ఘననీయంగా పడిపోయిందంటూ కొందరు అసత్యప్రచారం చేశారని ప్రస్తుతం 6.7 వృద్ధిరేటు సాధించిన భారత్ భవిష్యత్‌లో 7 శాతం దిశగా ముందుకు సాగుతూ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి సాధిస్తోందన్నారు. వచ్చే ఎన్నికల నాటికి దక్షిణాదిలో విజయకేతనం ఎగురవేయడమే లక్ష్యంగా బీజేపీ ముందుకు సాగుతోందన్నారు. ఇక రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీతో పొత్తు కొనసాగుతున్నంత కాలం తాము మిత్రపక్షంగా విమర్శలకు దిగేది లేదని స్పష్టం చేశారు. తాజాగా టీడీపీ నాయకులు బీజేపీ పనితీరుపై చేస్తున్న విమర్శలపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన పై విధంగా సమాధాన మిచ్చారు. పోలవరం ప్రాజెక్టుతో సహా పలు కేంద్ర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తమ గొప్పతనంగా ప్రచారం చేసుకుంటుందంటూ తాజాగా బీజేపీ నేతల ప్రకటనలపై టీడీపీ నేతలు స్పందిస్తూ డూప్లికేట్ నాయకులుగా చిత్రీకరించడంపై బీజేపీ ఖైరి తెలియజేయాలని పాత్రికేయు లు ప్రశ్నించగా వారు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని, తాము కూడా వారిలాగా మాట్లాడితే ఇక మిత్రబంధం ఏముంటుందన్నారు. వచ్చే ఎన్నికల నాటికి ఎవరు ఎవరితో పొత్తులు పెట్టుకుంటారన్న అంశం ఇప్పుడు పూర్తిగా అప్రస్తుతమన్నారు. పోలవరం ప్రాజెక్టును నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు కేంద్రం పూర్తి కృతనిశ్చయంతో ఉందన్నారు. కొన్ని సాంకేతిక కారణాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయాలు కోరడం, లేఖలు రాయడం జరుగుతుందని, ఈ విషయంలో ఎటువంటి అపోహలకు తావులేదన్నారు. చిన్న చిన్న సమస్యలను రాజకీయ చిత్తశుద్ధితో పరిష్కరించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర హక్కుల పరిరక్షణలో బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. కాపులకు విద్య, ఉద్యోగాల్లో ఐదు శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ టీడీపీ అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించి కేంద్రానికి నివేదించడంపై ఆయన స్పందించారు. గుజరాత్‌లో పటేళ్లు, మహారాష్ట్రలో మరాఠాలు, రాజస్థాన్‌లో గూర్ఖాలు బిసి రిజర్వేషన్లు కోరుతూ ఆందోళన చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా పలు కులాలు బీసీల్లో చేర్చాలని కోరుతూ వస్తున్న విజ్ఞప్తుల మేరకు బీసీ రిజర్వేషన్లపై బీజేపీ ప్రభుత్వం సరైన సమయంలో సరైన దిశగా నిర్ణయం తీసుకుంటుందన్నారు. ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ అంశంపై స్పందిస్తూ వాటి సామర్థ్యాన్ని పెంచేందుకే కేంద్రం నిర్ణయాత్మకంగా ముందుకు సాగుతోందన్నారు. కార్మికులు ఆవేశాలు, భావోద్వేగాలకు గురికావద్దని విజ్ఞప్తి చేశారు. తొలుత ఆయా పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో పార్టీ కేడర్ బలోపేతం, ఇతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీ కంభంపాటి హరిబాబు, ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్, విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, నగర అధ్యక్షుడు ఎమ్.నాగేంద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనపరెడ్డి పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

పీడీ డ్వామాలుగా నియమించినందుకు

మంత్రి లోకేష్‌కు ఎంపీడీవోలు కృతజ్ఞతలు



అమరావతి, ఆంధ్రప్రభ : పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధిలోని వివిధ జిల్లా అధికారుల పోస్టుల్లో సీనియర్ ఎంపీడీ వోలను నియమించాలని మంత్రి లోకేష్‌ను ఎంపీడీవోల సంఘం కోరింది. బుధవారం సచివాలయంలో మంత్రి లోకేష్‌ని కలిసిన ఎంపీడీవోలు అనంతపురం, కడప జిల్లాలకు పిడిడ్వామాలుగా ఎంపీడీ వోలను నియమించినందుకు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. సుదీర్ఘ కాలంగా తమకు ఉన్న సమస్యలను పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలి పారు. తమపై మంత్రి ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామ ని, శాఖకు మంచి పేరు తీసుకొస్తామని తెలిపారు. ఈకార్యక్ర మంలో గౌరవ అధ్యక్షుల వరదేసి కుమార్, అధ్యక్షులు వర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బ్రహ్మయ్య, గుంటూరు జిల్లా జనరల్ సెక్రటరీ అర్జున్ రావుతోపాటు ఇతర నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి తనని కలవడానికి వచ్చిన ప్రజలను మంత్రి లోకేష్ సచివాలయంలోని తన చాంబర్‌లో కలిసి వారి నుంచి వినతులు స్వీకరించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని మంత్రి లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

సందిడి తగ్గిన సచివాలయం...

అమరావతి, ఆంధ్రప్రభ : ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలో ఉన్న నేపథ్యంలో వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో సందడి తగ్గింది. కనీసం మంత్రులు కూడా సచివాలయానికి రాకపోవడంతో సందర్శకులు తగ్గారు. ముఖ్యమంత్రి లేకపోవడంతో సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు దారులు కూడా తగ్గిపోయారు. మంత్రులు కూడా రాకపోవడంతో అధికార యంత్రాంగం కూడా క్రియాశీలకంగా వ్యవహరించలేదు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు కొరియా పర్యటనకు వెళ్ళారు. దీంతో మంత్రులందరూ తమ తమ జిల్లాల్లో , నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. బుధవారం మంత్రి నారా లోకేష్‌తో పాటు గంటా శ్రీనివాసరావు మాత్రమే సచివాలయంకు రావడం జరిగింది. మిగిలిన మంత్రులంతా వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముఖ్యంగా రెవెన్యూ, హోం, బిసి సంక్షేమం, రవాణా, దేవాదాయ, విద్యుత్ వంటి శాఖల్లో కూడా సందడి లేకపోయింది. ముఖ్యమంత్రి అమరావతికి చేరుకునే నాటికి తాము కూడా సచివాలయానికి వచ్చే విధంగా మంత్రులు సిద్ధమవ్వడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. కాగా స్వయంగా ముఖ్యమంత్రికి ఫిర్యాదులు సమర్పించేందుకు వచ్చిన వారు కూడా వెనుదిరగాల్సి వచ్చింది. మంత్రులు అందుబాటులో లేకపోవడంతో తమకు ఇబ్బంది కలిగిందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

అగ్రిటెక్ ఫలితాలు

క్షేత్ర స్థాయిలో అందించేందుకే రైతు సదస్సు

● మంత్రి కాల్వ శ్రీనివాసులు



రాయదుర్గం, కెఎన్ఎన్ : అంతర్జాతీయ స్థాయిలో ఇటీవల విశాఖపట్టణంలో మూడు రోజులపాటు జరిగిన అగ్రిటెక్ సదస్సు ఫలితాలను క్షేత్రస్థాయిలో రైతులకు అందించేందుకే అనంతపురం రాయదుర్గంలో రైతుసదస్సు ఏర్పాటు చేశామని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గ్రామీణ గృహ నిర్మాణ శాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు అన్నారు. బుధవారం రాయదుర్గంలో వ్యవసాయ మార్కెట్ యార్డు నందు మంత్రి కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాజరైన మంత్రి మాట్లాడుతూ వ్యవసాయంలో ఉత్పాదకత పెరిగి రైతుల జీవన ప్రమాణాలు పెరిగేందుకు ఇలాంటి సదస్సులు దోహదపడతాయన్నారు. వరుస కరవులతో జిల్లా యంత్రాంగం విలవిలలాడిపోయారని అయినా వ్యవసాయాన్ని వదలకుండా నేలతల్లిని నమ్ముకున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సబ్సిడీలు అందించి ఆదుకుంటుందన్నారు. భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా చంద్రబాబునాయుడు రైతులకు రుణమాఫీ చేశారన్నారు. వేలకోట్లు ఇన్‌పుట్ సబ్సిడీని అందించామన్నారు. ఇంకా జిల్లాలోని రైతులకు రూ. 56 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని వ్యవసాయశాఖమంత్రి సోమిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని కోరారు. ఇన్‌పుట్ సబ్సిడీని ఎలాంటి అవినీతి లేకుండా నేరుగా రైతుల ఖాతాలకే జమ చేస్తున్నామన్నారు. శాస్త్రజ్ఞుల సలహాలను రైతులు పాటించి సాగులో మంచిఫలితాలను సాధించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

రైతు రుణమాఫీ ఘనత సీఎం చంద్రబాబుదే: మంత్రి సోమిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

రాష్ట్ర విభజన అనంతరం రూ. 16వేలకోట్ల లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవడానికి రూ. 25వేల కోట్ల రుణ మాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాయదుర్గం పట్టణంలో నిర్వహించిన రైతుసదస్సుకు వ్యవసాయమంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వ్యవసాయ అనుబంధశాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన రైతుసదస్సులో మాట్లాడుతూ గతంలో ఇస్పర్మేషన్ టెక్నాలజీకి ఇచ్చినట్లు ప్రస్తుతం అగ్రికల్చర్ టెక్నాలజీకి ముఖ్యమంత్రి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ యేడాదిలోనే 54 లక్షల మంది రైతులకు భూసారపరీక్ష పత్రాలు ఇచ్చామన్నారు. డ్రిప్, తుంపరసేద్యానికి రూ. 1120 కోట్లు సబ్సిడీ ఇస్తున్నామన్నారు. ఒక్క రాయదుర్గం నియోజకవర్గానికే రైతురథం పథకం కింద రూ. 1.82 కోట్లు సబ్సిడీతో 91 మంది రైతులకు రైతురథాలు(ట్రాక్టర్లు) అందించినట్లు ఆయన తెలిపారు. అనంతరం రైతులకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్న రైతురథాలను లబ్ధిదారులకు పంపిణీ చేసి రథాన్ని ఎక్కినడిపారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున రైతులు, నాయకులు పాల్గొన్నారు.

స్వయం సహాయ సంఘాలపై కొరవడిన పర్యవేక్షణ

● పనితీరు మెరుగుపర్చేందుకు చర్యలు ● రేపటి నుంచి సెర్ప్ శిక్షణా శిబిరాలు ● సెర్ప్ సీఈవో పి. కృష్ణమోహన్

అమరావతి, ఆంధ్రప్రభ : రాష్ట్ర విభజనకు ముందు నెలకొన్న సందిగ్ధ పరిస్థితుల్లో స్వయం సహాయక సంఘాల పనితీరుపై పర్యవేక్షణ కొరవడిందని, దాని కారణంగా క్రియాశీలత కొంత మేర తగ్గిందని, ఇప్పుడు తిరిగి వీటి పనితీరు మెరుగుపరచడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని సెర్ప్ సంస్థ సీఈవో పి. కృష్ణమోహన్ అన్నారు. దీనిలో భాగంగానే రాష్ట్రం లోని స్వయం సహాయ బృందాలకు శుక్రవారం నుంచి విస్తృత స్థాయి లో శిక్షణా తరగతులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయిలో ఉన్న గ్రూపు సభ్యుల నుంచి గ్రామ సంఘ సభ్యులు, మండల సమాఖ్య సభ్యులు, జిల్లా సమాఖ్య సభ్యులు ఇలా అన్ని స్థాయిల్లో ఈ శిక్షణా తరగతులు 2018 మార్చి చివరి వరకు నిర్వహించడానికి సెర్ప్ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. ప్రస్తుతం 9,10,937 స్వయం సహాయ బృందాల్లో 92.19 లక్షల మంది సభ్యులు ఉన్నారని, వీరిలో 72లక్షల మంది గ్రామీణ ప్రాంతాల్లో 20 లక్షల మంది పట్టణప్రాం తాల్లో ఉన్నారని తెలిపారు. గ్రామీణ మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సభ్యులుగా నమోదు అయ్యే విధానంలో ఏర్పడే సంఘాలు కనుక, జీవోలు జారీ చేసే ప్రభుత్వ విధానంలో కాకుండా ఒక ఎన్‌జివో తరహా విధానంతో ఆరంభం నుంచి ఈ బృందాలు పనిచేస్తున్నాయన్నారు.

కాగా ఇప్పుడు రాష్ట్రం విడిపో యాక మారిన పరిస్థితుల్లో తిరిగి పాటవ నిర్మాణానికి మరో విడత శిక్షణ సెర్ప్ చేపట్టిం దని, ఈ బృందాలకు ఇచ్చే శిక్షణలో మొదటి నుంచి సంస్థాగత నిర్మాణం ప్రధానమైంద న్నారు. దీని ప్రాతిపదికనే ఈ సంఘాలు పనిచేస్తాయని, అయితే ఇవి పనిచేయడం మొదలై ఇరవై ఏళ్ళు అవుతున్న దశలో సభ్యత్వ నమోదు, గ్రూపుగా ఏర్పడ్డం వంటి ప్రాథమిక స్థాయి అంశాలు ఇప్పుడు కొత్తగా సభ్యులుగా వస్తున్న యువ తరానికి తెలిసిన విషయమే నన్నారు. కాగా ఇటీవల కాలంలో అన్ని చోట్ల పనితీరుకు గ్రేడింగ్ విధానం అమలులోకి రావడంతో ఈ గ్రూపుల పనితీరుకు కూడా కొంతకాలంగా సెర్ప్ గ్రేడింగ్ విధానాన్ని అవలంభిస్తుందని, దాంతో ఇప్పటి పరిస్థితులకు కావాల్సిన పాటవ నిర్మాణానికి అనువైన రీతిలో ఈ శిక్షణా తరగతులు రూపొందిస్తున్నారన్నారు. అంతేకాకుండా ఇటీవల కాలంలో ప్రభుత్వం వివిధ వర్గాలకు అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ పథకాలు గురించిన ప్రాథమిక సమాచారం కూడా ఈ తరగతుల్లో ఉంటుందన్నారు.

92లక్షల మందికి పైగా సభ్యత్వంతో విస్తృతమైన నెట్ వర్క్‌తో గ్రామీణ ప్రజలతో నేరుగా సంబంధం ఉండడంతో, రాష్ట్ర స్థాయిలో సెర్ప్ జిల్లాల్లో వెలుగు ప్రాజెక్ట్‌లకు ప్రభుత్వం సామాజికపెన్షన్లు, అసంఘటిత రంగ కార్మికుల ఇన్సూరెన్స్ క్లెయింలు చెల్లింపు అప్పగించిందన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలనలో పలు రాష్ట్రాల్లో విజయవంతంగా అమలైన ప్రయోగాలను టాటా ట్రస్ట్ మరికొన్ని కన్సల్టెన్సీలు ఇక్కడ ప్రయ

క్రీడాప్రభ

రిటెన్షన్‌లో ఐదుగురికే ఛాన్స్

- నిబంధనలపై ఐపీఎల్ పాలక మండలి స్పష్టత
- 2018 సీజన్ వేలానికి విధివిధానాలు ఖరారు

న్యూఢిల్లీ: వచ్చేయేడాది ఐపీఎల్ సీజన్‌కు సంబంధించి కార్యాచరణ, విధివిధానాలు ఖరారయ్యాయి. వేలం ప్రక్రియలో రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌పై స్పష్టత వచ్చింది. బుధవారం ఢిల్లీలో ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సెల్ సమావేశం జరిగింది. అడ్మినిస్ట్రేటర్స్ కమిటీ కూడా ఈ భేటీలో పాల్గొన్నది. ఆటగాళ్ల రిటెన్షన్ పాలసీ, వేలం ప్రక్రియ, ఫీజుల సీలింగ్, ఆటగాళ్లకు నిబంధనలు వంటి అంశాలను చర్చించారు. రిటెన్షన్ పాలసీలో కొన్ని కీలక మార్పులు తీసుకొచ్చారు. కొత్త రూల్స్ ప్రకారం ఒక్కో జట్టు రిటెన్షన్ కింద ఐదుగురు ఆటగాళ్లను కొనసాగించుకోవచ్చు. వేలానికి ముందు ముగ్గురు, వేలంలో రైట్ టు మ్యాచ్ కింద మరో ఇద్దరిని కొనసాగించుకొనే అవకాశం ప్రతి ఫ్రాంచైజీకి ఉంటుంది. అంటే ఈ లెక్కన ప్రతి టీమ్ తమ ముఖ్యమైన ప్లేయర్స్‌ను కొనసాగించుకోవచ్చు.

- ఐపీఎల్ 2018లో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొంటున్నాయి. చెన్నై సూపర్ కింగ్స్ కింగ్స్ ఎలెవన్ పంజాబ్, ఢిల్లీ డేర్‌డెవిల్స్, రాజస్థాన్ రాయల్స్, ముంబయి ఇండియన్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు వచ్చే సీజన్‌లో భాగస్వాములవుతున్నాయి. ఈ జట్లు రిటెన్షన్ విధానంలో ఐదుగురు ఆటగాళ్లను కొనసాగించుకునే వీలు కల్పించారు.
- రేటింగ్ డైరెక్ట్‌లీ, రైట్ టు మ్యాచ్ పేరుతో రిటెన్షన్‌కు రెండు పద్ధతులు నిర్ణయించారు. ఒకవేళ వేలానికి ముందు ముగ్గురు ప్లేయర్స్‌ను ఫ్రాంచైజీ ఎంచుకోకపోతే.. వేలంలో రైట్ టు మ్యాచ్ ప్రకారం ముగ్గురిని తీసుకోవచ్చు. రైట్ టు మ్యాచ్ ప్రకారం గరిష్ఠంగా కనీస ధర ఉన్న ముగ్గురు టాప్ ఇండియన్ ఆటగాళ్లు, ఇద్దరు విదేశీ ఆటగాళ్లు ఇద్దరు కనీస ధర లేని ఇండియన్ ఆటగాళ్ళను ఫ్రాంచైజీలు టీమ్‌లో కొనసాగించుకునే వీలుంటుంది.



- ఆటగాళ్ల కొనుగోలు కోసం ఒక్కో ఫ్రాంచైజీకి 2018లో రూ.80 కోట్లు, 2019లో రూ.82 కోట్లు, 2020లో రూ.85 కోట్లు కేటాయించారు. ప్రతి సీజన్‌లో కనీసం 75 శాతం ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. వేలం కంటే ముందే ముగ్గురు ప్లేయర్స్‌ను కొనసాగించాలని నిర్ణయిస్తే, దానిని బట్టి గరిష్ఠపరిమితిలో తగ్గింపు ఉంటుంది.
- ఒకవేళ ముగ్గురిని కొనసాగిస్తే, తొలి ప్లేయర్‌కు రూ.15 కోట్లు, రెండో ప్లేయర్‌కు రూ.11 కోట్లు, మూడో ప్లేయర్‌కు రూ.7 కోట్లు చెల్లించాలి. ఇద్దరినే కొనసాగించినట్లయితే, తొలి ప్లేయర్‌కు రూ.12.5 కోట్లు, రెండో ప్లేయర్‌కు రూ.8.5 కోట్లుగా లెక్కిస్తారు. ఒక్కరే ప్లేయర్‌ను కొనసాగిస్తే రూ.12.5 కోట్లుగా పరిగణిస్తారు. ఒకవేళ కనీస ధర లేని ప్లేయర్ అయితే రూ.3 కోట్లుగా లెక్కిస్తారు.
- ఫ్రాంచైజీలు రిటెన్షన్ పాలసీ ప్రకారం ఎంతమంది ఆటగాళ్లను కొనసాగించాలని నిర్ణయిస్తారో దానిని బట్టి వేలంలో వాళ్ల గరిష్ఠ పరిమితి నుంచి కోత విధిస్తారు. ఇక ఒక్కో టీమ్‌లో గరిష్ఠంగా 25 మంది, కనిష్ఠంగా 18 మంది ఆటగాళ్లు ఉండాలి.

ధోనీకి సీఎస్‌కే జెర్సీ..!

టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఐపీఎల్‌లో మళ్లీ చెన్నై సూపర్ కింగ్స్‌కే ఆడనున్నాడు. గత రెండు సీజన్లలో పుణె, గుజరాత్ టీమ్స్‌కు ఆడిన ప్లేయర్స్‌లో నుంచే కొందరిని తీసుకోవడానికి చెన్నై, రాజస్థాన్ జట్లకు అనుమతిలభించింది. దీంతో వచ్చే ఏడాది ఐపీఎల్ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ధోని ఆడటానికి మార్గం సుగమం అయింది. ఈ మేరకు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ బుధవారం ఆమోదం తెలిపింది.



సిరీస్ మనదే..

- భారత్- శ్రీలంక మూడో టెస్టు డ్రా
- లంకేయుల అసాధారణ పోరాటం
- ఐదో రోజు తేలిపోయిన టీమిండియా బౌలర్లు
- కోహ్లీసేనకు వరుసగా 9వ సిరీస్ విజయం

న్యూఢిల్లీ: లంకేయులను తక్కువగా అంచనా వేసిన కోహ్లీ సేనకు షాక్ తగిలింది. శ్రీలంక యువ బ్యాట్స్‌మన్లు ధనుంజయ డిసిల్వ, రోషన్ డిసిల్వ అసాధారణ పోరాటాన్ని ప్రదర్శించారు. లాంఛనమే అనుకున్న టీమిండియా విజయాన్ని అడ్డుకున్నారు. దీంతో కోట్లాలో జరిగిన చివరిదైన మూడో టెస్టు డ్రాగా ముగిసింది. కోహ్లీ సేనకు 1-0తో సిరీస్ విజయం దక్కింది. భారత్‌కు ఇది వరుసగా తొమ్మిదో సిరీస్ విజయం. గతంలో ఈ ఘనత సాధించిన ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ సరసన కోహ్లీసేన నిలిచింది. సిరీస్‌లో 610 పరుగులు చేసిన సారథి విరాట్ కోహ్లీకి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ దక్కింది. లంక కెప్టెన్ చండీమాల్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా, ఇండియన్ కెప్టెన్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచారు. ఇక ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ మళ్లీ చండీమాల్‌కే దక్కింది. 410



పరుగుల లక్ష్యఛేదనతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన లంక జట్టు 103 ఓవర్లను ఎదుర్కొని ఐదు వికెట్ల నష్టానికి 299 పరుగులు చేసింది. భారత గడ్డపై ఓ విదేశీ జట్టు నాలుగో ఇన్నింగ్స్‌లో చేసిన అత్యధిక పరుగులు ఇవే. తేలిపోతారు అనుకున్న లంకేయులు అసాధారణంగా పోరాడారు. తేల్చేస్తారులే అనుకున్న టీమిండియా ఆటగాళ్లు చేష్టలుడిగిపోయారు.

ఇద్దరు డిసిల్వలే అడ్డుకున్నారు..

శ్రీలంక కుర్రాళ్ల పోరాటం ముందు టీమిండియా వ్యూహాలు ఫలించలేదు. బుధవారం ఓవర్‌నైట్ స్కోరు 31/3తో, ఐదో రోజు, బ్యాటింగ్ ప్రారంభించిన పర్యాటక జట్టు భారత్‌కు విజయం లభించకుండా అడ్డుకుంది. విజయానికి ఏడు వికెట్ల దూరంలో ఉన్న కోహ్లీసేనకు, ధనంజయ డిసిల్వా (119 రిటైర్డ్‌హర్ట్, 219 బంతుల్లో), రోషన్ సిల్వా (74నాటౌట్ 154 బంతుల్లో) కొరకరాని కొయ్యగా మారారు. విరాట్ బౌలర్లను పదేపదే మార్చినా ఫలితం లభించలేదు. స్పిన్నర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ, వికెట్లు పడకుండా కాపుగాశారు. ఈజోడీకి నిరోషన్ డిక్వెలా (44 నాటౌట్ 72 బంతుల్లో), సారథి దినేశ్ చండిమాల్ (36- 90 బంతుల్లో) అండగా నిలిచారు.

ఆరోవికెట్‌కు రోషన్ సిల్వ, డిక్వెల్లా 94 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.

రోజంతా రెండే వికెట్లు..

చివరి రోజు సహజంగానే బౌలర్లకు అనుకూలంగా ఉంటుంది. ఇలాంటి వాతావరణంలో ఏడు వికెట్లు కూల్చడం టీమిండియా బౌలింగ్ దిగ్గజాలకు పెద్దకష్టం కానేకాదు. ఉదాసీనతో, నిర్లక్ష్యమో తెలీదు కానీ, మన బౌలర్లు తేలిపో యారు. రోజంతా బౌలింగ్ చేసి రెండే వికెట్లు తీయగలిగారు. జట్టు స్కోరు 35 వద్ద ఏంజెలో మాథ్యూస్ (1)ని జడేజా పెవిలియన్‌కు పంపించాడు. 147 వద్ద చండిమాల్‌ను అశ్విన్ బౌల్డ్ చేశాడు. ఇక్కడితో టీమిండియా చేష్టలుడిగాయి. మిగతా సెషన్లంతా లంకేయులదే.

ప్రారంభంలో ఆచితూచి ఆడిన ధనంజయ డిసిల్వా అర్ధశతకం ముందు బౌండరీలు బాదడం ప్రారంభించాడు. ఆ తర్వాత తొడ కండరాలు పట్టేయడంతో, రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. జడేజా, అశ్విన్ బౌలింగ్‌ను అతడు తేలిగ్గా ఎదుర్కొన్నాడు.

ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కొత్త కుర్రాడు రోషన్ సిల్వ అర్ధశతకంతో సత్తా చాటాడు. అతడికి నిరోషన్ డిక్వెలా తోడుగా నిలిచాడు. జడేజా బౌలింగ్‌లో డిక్వెల్లాను స్టంపింగ్ చేసే అవకాశాన్ని సాహా వృధాచేశాడు. దీంతో గెలుపుపై ఆశలు సన్నగిల్లాయి.

అశ్విన్ బౌలింగ్‌ను ఆడుకున్నారు..

రెండో ఇన్నింగ్స్‌లో అశ్విన్ తేలిపోయాడు. 35 ఓవర్లుబౌలింగ్ చేసి ఒక్క వికెట్ మాత్రమే పడగొట్టాడు. దూస్రాలు, క్యారం బాల్స్, స్పీడ్ డెలివరీలు ఇలా ఎంత వైవిధ్యం ప్రదర్శించినా లాభంలేక పోయింది. డిసిల్వ, రోషన్, డిక్వెల్లా త్రయం అశ్విన్ స్పిన్‌ను అలవోకగా ఆడేశారు. తేలికగా పరుగులు సాధించారు. చండీమాల్‌ను ఔట్ చేయడం మినహా పెద్దగా రాణించింది లేదు. మరోకవైపు జడేజా కాస్తంత ఫరవాలేదని పించాడు. త్వరత్వరగా ఓవర్లను పూర్తిచేశాడు. కట్టుదిట్టంగా బౌలింగ్ చేశాడు. కాగా, గత ఆరు టెస్టుల్లో కోహ్లీసేనను చివరి రోజు ఎదురొడ్డి నిలవడం లంకేయులకు ఇదే తొలిసారి. చివరి సెషన్‌లో ఒక్కటంటే ఒక్క వికెట్ కూడా పడకుండా బ్యాటింగ్ చేయడం వాళ్లకిదే ప్రథమం. ఈ అద్వితీయ పోరాటంతో బ్యాటింగ్ వైఫల్యం నిందల నుంచి లంక కుర్రాళ్లకు కాస్తంత ఉపశమనం లభించినట్లయింది.



స్కోరు వివరాలు

భారత్ తొలి ఇన్నింగ్స్: 536/7 డిక్లేర్
శ్రీలంక తొలి ఇన్నింగ్స్: 373
భారత్ రెండో ఇన్నింగ్స్: 246/5 డిక్లేర్
శ్రీలంక రెండో ఇన్నింగ్స్: 299/5 (103 ఓవర్లకు)



ఆసీస్ ఘనవిజయం

అడిలైడ్: యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టెస్ట్‌లో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. ఈ విజయంతో 5 టెస్టుల సిరీస్‌లో స్మిత్ సేన 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆద్యంతం ఉత్కంఠను రేకెత్తించి చివరికి విజయం ఆసీస్‌నే వరించింది. 442/8 స్కోరు వద్ద తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసిన ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో అనూహ్యంగా 138 పరుగులకే కుప్పకూలింది. ఇక ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 227 ఆలౌట్ కాగా, రెండో ఇన్నింగ్స్‌లో 233 పరుగులకు కుప్పకూలింది. దీంతో ఆసీస్ 120 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. అయితే ఆసీస్ రెండో ఇన్నింగ్స్ 138 పరుగులకే ఆలౌట్ కావడంతో ఇంగ్లండ్‌కు కేవలం 354 పరుగుల లక్ష్యమే ఏర్పడింది. కానీ మిచెల్ స్టార్క్ ఐదు వికెట్లతో చెలరేగడంతో ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్ విలవిలలాడారు. దీంతో ఆసీస్ విజయం సులువైంది.



కోహ్లీ కెప్టెన్సీ రికార్డు..

టీమిండియా కెప్టెన్‌గా విరాట్ కోహ్లీ మరో రికార్డు సాధించాడు. వరుసగా అత్యధిక టెస్టు సిరీస్‌ల గెలుపు విషయంలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ రికార్డును సమం చేశారు. కెప్టెన్‌గా కోహ్లీకి ఇది వరుసగా తొమ్మిదో టెస్టు సిరీస్ విజయం. 2005 నుంచి 2008 మధ్య కాలంలో పాంటింగ్ నేతృత్వంలోని ఆస్ట్రేలియా జట్టు వరుసగా తొమ్మిది సిరీస్‌లలో ప్రత్యర్థులను మట్టికరిపించింది. ఇంగ్లండ్ జట్టు కూడా 1884 నుంచి 1892 మధ్యకాలంలో తొమ్మిది టెస్టు సిరీస్‌లలో విజయాలు సాధించింది. 2015లో టెస్టు జట్టు పగ్గాలు చేపట్టిన విరాట్ కోహ్లీ తొలి టెస్టు సిరీస్‌ను శ్రీలంకపైనే గెలిచారు.

Vaccum Therapy లింగవర్ధక యంత్రం
లింగం చిన్నదని నిరాశ ఎందుకు?

అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ FDA వారి అభిప్రాయం ప్రకారం Vaccum Therapy లింగవర్ధక యంత్రం మరియు ఔషధాల ద్వారా పురుషుడు తన చిన్న లింగాన్ని 75 రోజులలో 7 నుండి 8 అంగుళాల పొడవు, లావు, గట్టిగా, శక్తివంతంగా మరియు దృఢంగా చేసుకొనవచ్చును. మరియు తన ఇష్టానుసారం శృంగార సమయాన్ని పొడిగించుకోవచ్చును. శీఘ్రస్కలనం, నపుంసకత్వం, లింగము వదులుగా ఉండుట, చిన్నగా ఉండుటను తొలగించుకోవడంకోసం 30 రోజుల ఔషధం.
ఇంటి దగ్గరకే ఔషధం తెప్పించుకోండి
08943212076

12న కోహ్లీ-అనుష్క పెళ్లంట!



న్యూఢిల్లీ: టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ, బాలీవుడ్ తార అనుష్క శర్మ ఒక్కటి కాబోతున్నారు. వీరిద్దరి మధ్య చాలా రోజులుగా సాగుతున్న ప్రేమాయణం ఎట్టకేలకు పరిణయంగా మారనుంది. వచ్చేవారం ఇటలీలో అంగరంగ వైభవంగా పెళ్లివేడుక నిర్వహించేందుకు ఏర్పాట్లు కూడా జరిగిపోయని ప్రచారం వినిపిస్తోంది. 9 నుంచి 12వ తేదీ దాకా నాలుగు రోజుల పాటు వివాహ వేడుకలు జరుగుతాయని, ఇందుకు ఇటలీలోని మిలాన్ నగరం వేదిక కాబోతోందని వినికిడి. పెళ్లివేడుక ఘనంగా జరుగుతుంది, మిత్రులు, సన్నిహితులను మాత్రమే ఈ కార్యక్రమానికి హాజరవుతారని ఇదివరకు వార్తలు వచ్చాయి. ఈ యేడాది ప్రారంభంలోనే డిసెంబర్ ముహూర్తాన్ని నిర్ణయించారన్న కథనాలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై అటు కోహ్లీ గానీ, ఇటు అనుష్క శర్మ వైపునుంచి గానీ అధికారిక ప్రకటన రాలేదు. ఇదిలావుండగా, అనుష్క తరఫు ప్రతినిధి పెళ్లి వార్తను కొట్టిపారేశారు. ఇందులో నిజం లేదని, ఒట్టి పుకార్లేనని తేల్చిచెప్పాడు. కాగా, వారం రోజుల కిందట జరిగిన జహీర్‌ఖాన్ పెళ్లి వేడుకలో వీళ్లిద్దరు డ్యాన్స్ చేసి అలరించారు. అంతేకాదు, ఆర్‌పీ-ఎస్‌జీ గ్రూప్ పేరుతో క్రీడాకారులకు పురస్కారాలు అందించే కార్యక్రమాన్ని కోహ్లీ ప్రారంభించగా, ఇందుకు అనుష్క పూర్తిమద్దతు తెలిపింది. 2013 నుంచి వీరిద్దరు డేటింగ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని విరాట్ కోహ్లీ బహిరంగంగానే ప్రకటించాడు కూడా. కోహ్లీ ఆటను చూసేందుకు అనుష్కశర్మ దేశ, విదేశాలకు వెళ్లిన సందర్భాలూ ఉన్నాయి.



Printed & Published by **MOOTHA GOUTAM** on behalf of Andhra Prabha Publications Ltd., and Printed at Andhra Prabha Publications Ltd., Part no 75, Opp: Time Hospital, Ashok Nagar, Vijayawada - 520010.
Editor: Mootha Goutam, Responsible for News selection under PRB ACT. RNI Regd No. 3464/59.

fb/prajasakti, www.prajasakti.com

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajamahendravaram, Srikakulam, ongole and Ananthapuramu

సంపుటి : 37 సంచిక : 338 | విజయవాడ, గురువారం 7 డిసెంబర్ 2017 | 12 + 12 పేజీలు వెల : 4.00



కోస్తాంధ్ర తీరానికి
వాయుగండం

8వ తేదీ సాయంత్రం తీరాన్ని తాకే అవకాశం

ఒకటో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ

ప్రజాశక్తి- విశాఖపట్నం ప్రతినిధి

8వ తేదీ సాయంత్రానికి ఆంధ్రప్రదేశ్ తీరాన్ని వాయుగుండం తాకుతుందని భారత వాతావరణ శాఖ పేర్కొంది. బుధవారం ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా మారి మిగతా 9లో



విజయవాడలో ప్రారంభమైన అమరావతి బాలోత్సవంలో చిన్నారి నృత్యం (2వ పేజీలో)

12,370 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ

డిఎస్సీ-2018 షెడ్యూల్‌ను ప్రకటించిన మంత్రి గంటా

ఈ ఏడాది నుంచి ఇంటర్‌లో జంబ్లింగ్



15న నోటిఫికేషన్

26నుంచి దరఖాస్తుల స్వీకరణ

మార్చి **23,24,26** తేదీల్లో రాత పరీక్షలు

మే **5**న మెరిట్ లిస్టు

జూన్ **8**న పోస్టింగులు

10,313 పోస్టులకే ఆర్థిక శాఖ ఆమోదం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ప్రభుత్వం శుభవార్త అందించింది. 12,370 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం జిల్లా సెలక్షన్ కమిటీ (డిఎస్సీ) 2018 నిర్వహణకు షెడ్యూల్‌ను విడుదల చేసింది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే పోస్టింగ్‌లిచ్చేలా షెడ్యూల్‌ను రూపొందించింది. సచివాలయం పబ్లిసిటీ సెల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర మానవ వనరులశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు డిఎస్సీ వివరాల్ని వెల్లడించారు. డిఎస్సీ 2018 ద్వారా 12,370 పోస్టుల్ని భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఈ పోస్టుల్లో స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జిటి, లాంగ్వేజ్ పండిట్ పోస్టులు 10,313, మోడల్ పాఠశాలల్లో 1197 పోస్టులు, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు సంబంధించి 860 పోస్టులు ఉన్నాయన్నారు. 10,313 పోస్టులకు ఆర్థికశాఖ ఆమోదం తెలిపిందన్నారు. మిగిలిన పోస్టులకు క్లియరెన్స్ మిగతా 9లో

కేంద్రం మళ్లీ ద్రోహం



ప్రత్యేక కథనాలు 3లో

పోలవరానికి మోకాలడ్డు

ప్రత్యేకహోదా, రాజధాని దారిలోనే ...

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రత్యేకహోదా, రాజధాని నిర్మాణంతో పాటు పునర్‌వ్యవస్థీకరణ చట్టంలోని వివిధ అంశాల అమలులో రాష్ట్రానికి మొండిచేయి చూపిన కేంద్ర ప్రభుత్వం తాజాగా పోలవరం ప్రాజెక్టు విషయంలోనూ అదే ధోరణి అవలింబిస్తోంది. పోలవరం ప్రాజెక్టు విషయంలో నరేంద్ర మోడీ సర్కారు అనుసరిస్తున్న తీరు ఇదే అనుమానాన్ని కలిగిస్తోందన్న అభిప్రాయాన్ని పరిశీలకులు, వివిధ పార్టీల నేతలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ స్వయం కృతాపరాధంతో పాటు, కేంద్రం మొదటి నుండి వ్యవహరించిన విధానం కూడా పోలవరం ప్రాజెక్టుకు శాపంగా మారిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తప్పులు చేస్తే వాటిని సరిదిద్దాల్సిన కేంద్రం దానికి భిన్నంగా వాటిని ప్రోత్సహించేలా వ్యవహరించిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. విభజన హామీ ప్రకారం పోలవరాన్ని కేంద్రం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది. పునర్‌వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 90లో ఈ అంశాన్ని పొందుపరిచింది. విభజన సమయంలో అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం 2014 మే 5న జరిగిన క్యాబినెట్లో పోలవరానికి ఎంత ఖర్చయితే అంత కేంద్రమే భరించాలని తీర్మానించింది. అయితే, నరేంద్రమోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పరిస్థితి మారింది. ప్రారంభంలో బాబు ఆడమన్నట్లా మిగతా 3లో



అనంతపురం జిల్లా బడన్నపల్లిలో హత్యకు గురయిన చెన్నారెడ్డి

రెండు హత్యలు..

ఒకరు వైసిపి కార్యకర్త, మరొకరు రౌడీషీటర్

పాత కక్షలే కారణం

ప్రజాశక్తి- మొగల్రాజపురం (విజయవాడ)/ధర్మవరం రూరల్ (అనంతపురం)

రాష్ట్రంలో బుధవారం రెండు హత్యలు జరిగాయి. వాటిలో ఒకటి అనంతపురం జిల్లాలోని వైసిపి కార్యకర్తదికాగా, మరొకటి విజయవాడలోని రౌడీషీటర్‌ది. హత్యలు ఆయా ప్రాంతాల్లో సంచలనం కలిగించాయి. పోలీసుల కథనం మేరకు.. అనంతపురం జిల్లా బుధవారం ధర్మవరం మండలం బడన్నపల్లి గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త చెన్నారెడ్డి పొలానికి వెళ్లాడు. అప్పటికే కాపుకాసిన గుర్తు తెలియని దుండగులు చెన్నారెడ్డిపై వేటకొడవళ్లతో దాడి మిగతా 9లో

అందరికి అండగా వామపక్షాలు

లౌకికవాదమే మా సంకల్పం

మసీద్‌ను ధ్వంసం చేసిన వారికి శిక్ష ఎందుకు పడలేదు?

"బ్లాక్ డే" ర్యాలీలో సిపిఎం ప్రధాన కార్యదర్శి ఏచూరి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో శాంతి స్థాపన కోసం అన్ని వర్గాల ప్రజలకు వామపక్షాలు అండగా నిలుస్తాయని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పేర్కొన్నారు. లౌకిక వాద నిర్మాణమే వామపక్షాల సంకల్పమని ఉద్ఘాటించారు. 25 ఏళ్ల క్రితం బాబ్రీ మసీద్ కూల్చివేత ఒక చీకటి రోజని అన్నారు. బాబ్రీ మసీద్ కూల్చివేత ఘటనకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా "బ్లాక్ డే" నిర్వహించాలని వామపక్షాలిచ్చిన పిలుపులో భాగంగా ఢిల్లీలో సిపిఎం, సిపిఐ, సిపిఐ(ఎంఎల్)లిబరేషన్, ఆరెస్పీ, ఫార్వర్డ్ బ్లాక్, ఎస్‌యుసిఐ(కమ్యూనిస్టు), సిజిపిఐ మిగతా 9లో



బాబ్రీ మసీద్ కూల్చివేత ఘటనకు నిరసనగా ఢిల్లీలో ర్యాలీ నిర్వహించిన ఆరు వామపక్షాలు

కార్గోకు విస్తృత అవకాశాలు : సిఎం



ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ అధ్యక్షుడు సూన్ క్వోన్‌తో చంద్రబాబు బృందం

సౌర విద్యుత్‌లో పనిచేసేందుకు ఓసిఐ ఆసక్తి

ఉత్పాదక యూనిట్ల స్థాపనకు ఎల్‌జి సంసిద్ధత

ముగిసిన చంద్రబాబు కొరియా పర్యటన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విశాఖ-చెన్నై, బెంగళూరు-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ల నుంచి జరిపే ఎగుమతుల ద్వారా ఎపిలో కార్గో వ్యాపారానికి విస్తృత అవకాశాలున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా మూడో రోజైన బుధవారం ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, కియా మోటర్స్ నిర్వహించిన బిజినెస్ సెమినార్‌లో చంద్రబాబు ప్రసంగించారు. ఎపిలో పోర్టుల విస్తరణ, కంటైనర్ బిజినెస్‌కు ఉన్న అవకాశాల్ని వివరించారు. ఎయిర్‌పోర్టులు, రోడ్ నెట్‌వర్క్‌లు, అంతర్గత జల రవాణా, ఇండస్ట్రియల్ కారిడార్లు, ఎకనమిక్ జోన్లు, శ్రీసిటీ మొదలైనవన్నీ ఎపిలో కార్గో బిజినెస్‌కు సానుకూలాంశాలని తెలిపారు. కియా పెట్టుబడుల విస్తరణకు ఎపిను సరైన గమ్యస్థానంగా గుర్తించినట్లు ఆ సంస్థ ప్రెసిడెంట్ హూన్ పూ పార్క్ స్పష్టం చేశారు. ఎపిలో తమ పరిశ్రమకు అనుమతులు త్వరితగతిన పూర్తి చేశారన్నారు. భారత రాయబారి విక్రమ్ దొరై స్వామి మాట్లాడుతూ ఎపిలో ఉన్న అపార అవకాశాల్ని కొరియన్ పారిశ్రామిక వేత్తలు అందిపుచ్చుకోవాలన్నారు. కృష్ణపట్నం ఓడరేవుపై సెమినార్‌లో ప్రస్తావించారు. పోర్టు అభివృద్ధి పనులపై సిఇఒ అనిల్ మిగతా 9లో

డిసిఐ ప్రయ'వేటు'తో బిజెపికి ఓటమే

- అదీ విశాఖ నుంచే ప్రారంభం
- జనసేన అధినేత పవన్ కళ్యాణ్



సభలో మాట్లాడుతున్న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్

ప్రజాశక్తి- విశాఖపట్నం ప్రతినిధి

డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డిసిఐ)ను ప్రయివేటుపరం చేస్తే బిజెపికి ఓటమి తప్పదని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. ఆ పార్టీకి తొలి ఓటమి విశాఖ నుంచే ప్రారంభమవుతుందని అన్నారు. డిసిఐ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ డిసిఐ ప్రాంగణంలో గత తొమ్మిది రోజులుగా ఉద్యోగులు రిలే దీక్షలు చేస్తున్నారు. ఆ కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగి వెంకటేష్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో ఉద్యోగుల చేస్తున్న రిలే దీక్షలకు మద్దతు తెలిపి, మృతుని కుటుంబానికి పవన్ కళ్యాణ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. దీక్షలనుద్దేశించి పవన్ మాట్లాడారు. డిసిఐ ఉద్యోగులకు తన మద్దతు ఉంటుందన్నారు. లాభాల్లో ఉన్న డిసిఐను ప్రయివేటువారికి ధారాదత్తం చేస్తే సహించ బోమని హెచ్చరించారు. ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే తానంటే ఏంటో చూపిస్తానని సవాల్ విసిరారు.


సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ.. డిసిఐ ప్రయివేటీకరణ చేస్తే తన కుటుంబం రోడ్డున పడుతుందన్న ఆవేదనతో ఈ నెల 4న డిసిఐ ఉద్యోగి ఎం.వెంకటేష్ ఆత్మహత్య చేసుకోవడం ఉద్యోగులను కలవరానికి గురిచేసిందని అన్నారు. 1976లో రూ.28 కోట్లు పెట్టుబడితో డిసిఐ స్థాపించారని, ప్రస్తుతం రూ.6వేల కోట్ల ఆస్తులకు ఆ సంస్థ చేరుకుందని, ఈ ఘనత ఉద్యోగులకే దక్కుతుందని అన్నారు. రూ.1,855 కోట్లు వర్క్ ఆర్డర్లు ఉన్నాయని, గత పదేళ్లలో రూ.2,013 కోట్లు పన్నులు, డివిడెండ్ల రూపంలో కేంద్రానికి ఆ సంస్థ చెల్లించిందని చెప్పారు. అనంతరం నర్సింగరావు డిసిఐ ఉద్యోగులు చేస్తున్న మిగతా9లో

మహారాష్ట్రలో భారీ ఎన్‌కౌంటర్

- ఏడుగురు మావోయిస్టుల మృతి
- మరో పది మందికి గాయాలు
- మృతుల్లో ఐదుగురు మహిళలు

గచ్చిరోలి: మహారాష్ట్రలోని జింగనూర్ అటవీ ప్రాంతంలో బుధవారం ఉదయం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మహిళలతో సహా ఏడుగురు మావోయిస్టులు చనిపోయారు. మరో పది మంది గాయపడ్డారు. అటవీ ప్రాంతంలో కూంబింగ్ జరుపుతున్న భద్రతాదళాలకు ఎదురుపడిన మావోయిస్టులు కాల్పులు ప్రారంభించటంతో పోలీసులు ఎదురు కాల్పులు జరిపారని, ఇందులో ఏడుగురు మరణించారని అధికారులు చెప్పారు. మావోయిస్టు పార్టీ ఈ నెల 2 నుండి 8వ తేదీ వరకూ ప్రజా విముక్తి గెరిల్లా సైనిక వారోత్సవాలను జరుపుకుంటున్న నేపథ్యంలో ఈ కాల్పులు చోటుచేసుకున్నాయి. ధనోరా, బామ్రాగఢ్ ప్రాంతాలలో హింసాత్మక కార్యకలాపాలు చెలరేగవచ్చున్న సమాచారంతో భద్రతా దళాలు కూంబింగ్‌ను ఉధృతం చేశాయి. వారోత్సవాల నేపథ్యంలో మావోయిస్టులు పోలీసు ఇన్ఫార్మర్ల పేరుతో పలు సందర్భాలలో కనీసం ఐదుగురిని హత్య చేశారని, ఇద్దరు భద్రతా సిబ్బందిని కూడా కాల్చి చంపారని అధికారులు చెప్పారు. ముందు జాగ్రత్త చర్యగా యాంటీ నక్సల్ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు, గచ్చిరోలి పోలీసులు, ఇతర భద్రతా దళాలు గత వారం రోజులుగా నక్సల్ ప్రభావిత ప్రాంతాలలో మకాం వేసి కూంబింగ్‌ను ఉధృతం చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.











8 నుంచి ఎస్‌హెచ్‌జిల సభ్యులకు శిక్షణ

అమరావతి బ్యూరో : రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జి) సభ్యులకు ఈ నెల 8నుంచి శిక్షణా తరగతుల్ని నిర్వహించనున్నట్లు సెర్ప్ సిఇఒ పి.కృష్ణమోహన్ తెలిపారు. గ్రామైఖ్య సంఘాలు, మండల, జిల్లా సమాఖ్యలు అన్ని స్థాయిలో 9,10,937 సంఘాలకు చెందిన 92.19 లక్షల మంది సభ్యులకు విడతల వారీగా శిక్షణ కొనసాగుతుందని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. సంస్థాగత నిర్మాణం, ఇతర అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు.



రైతు సదస్సు అనంతపురం జిల్లా రాయదుర్గం మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతున్న మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ప్రజాశక్తి- రాయదుర్గం రూరల్

శాస్త్ర సాంకేతికతను ఉపయోగించుకుని వినూత్న రీతిలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు టిడిపి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గం మార్కెట్‌యార్డు ఆవరణంలో బుధవారం మంత్రి కాలవ శ్రీనివాసులు అధ్యక్షతన రైతు సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయాన్ని లాభసాటి చేయడమే లక్ష్యంగా అగ్రిటెక్ కార్యక్రమం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సంపాదించేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ రూ.1,900 కోట్లు రాగా, అనంతపురం జిల్లాకే రూ.1,032 కోట్లు ఇచ్చి ఈ జిల్లాపై ప్రత్యేక అభిమానాన్ని చాటుకున్నామన్నారు. వృథాగా సముద్రంలో కలిసే గోదావరి జలాలను దూరదృష్టితో పట్టిసీమ ద్వారా కృష్ణకు గత ఏడాది 60 టిఎంసిలు తీసుకు రాగా, ఈ ఏడాది వంద టిఎంసిలు తెచ్చారని అన్నారు. రాయదుర్గం నియోజకవర్గానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రూ.1.82 కోట్ల ఖర్చుతో 91 ట్రాక్టర్లకు చెందిన మెగా చెక్‌ను మంత్రులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎజెసి ఖాజామొహిద్దీన్, డిఆర్‌డిఎ పిడి రామారావు, ఎపిఎంఐపి రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యప్రకాష్, వ్యవసాయ శాఖ జెడి శ్రీరాంమూర్తి పాల్గొన్నారు.

ప్రజ్ఞ

1. పన్నెండు ఏళ్ల లోపు బాలికలపై అత్యాచారానికి పాల్పడితే ఉరి శిక్ష విధించే బిల్లును ఆమోదించిన రాష్ట్రం?
2. అంతర్జాతీయ చిన్నారుల శాంతి బహుమతి 2017 విజేత?
3. గురు-శిష్య పథకాన్ని ప్రారంభించిన రాష్ట్రం?
4. దక్షిణాసియా బ్యాడ్మింటన్ టీమ్ చాంపియన్‌షిప్ విజేత?
5. భారత్ ఇటీవల విజయవంతంగా పరీక్షించిన క్షిపణి?

సమాధానాలు 7లో

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. 94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..
స్పందన, ప్రజాశక్తి దినపత్రిక, ఎంబి విజ్ఞానకేంద్రం, డోర్.నెం.27-30-4, గవర్నరుపేట, విజయవాడ-520002కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

మార్కుల కొలమానం సిగ్గుచేటు

ప్రజాశక్తి - సత్యనారాయణపురం (విజయవాడ)

పిల్లల ఆలోచనలకు అనుగుణమైన, సృజనాత్మకతను వెలికితీసే విద్యావిధానం కావాలి. పాఠాలు వల్లెవేయటం, మార్కులు కొలమానంగా విద్యా వ్యవస్థ ఉండటం సిగ్గుచేటు. బ్రిటీష్‌వారు ఏర్పాటు చేసిన మెకాలే విద్యావిధానం గుమస్తాలను తయారు చేసేలా ఉండేది. ఇప్పుడు మనం అమలుచేస్తున్న విధానం బంట్రోతులను కూడా తయారు చేయలేని స్థితిలో ఉంది. ప్రస్తుత విద్యావిధానాన్ని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది' అని శాసనసభ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ అభిప్రాయపడ్డారు. విజయవాడలో మూడు రోజులపాటు జరిగే 'అమరావతి బాలోత్సవం'ను బుధవారం ఆయన బెంజిసర్కిల్ సమీపంలోని చిగురుపాటి కృష్ణవేణి ట్యాలెంట్ స్కూల్‌లో ప్రారంభించారు. మండలి మాట్లాడుతూ.. జాతి ఔన్నత్యానికి అవసరమైన మనదైన విద్యావిధానాన్ని తీసుకురావాలని సూచించారు. ఆవేదన వ్యక్తం చేశారు. ఆకాశవాణి సిబ్బంది గతంలో 'బాలానంద సంఘం'ను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. దివిసీమ బాలల సంఘంలో తాను పాల్గొని బహుమతులు పొందానని గుర్తు చేసుకున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమీ ఉండేదన్నారు. ఇటువంటి బాలోత్సవాల్లో పాల్గొని ఉన్నత స్థితికి చేరుకున్న వారు చాలా మంది ఉన్నారని చెప్పారు. బాలోత్సవంలో పాల్గొంటే జీవితంలో మధుర జ్ఞాపకాలు మిగులుతాయని పేర్కొన్నారు. పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇటువంటి బాలోత్సవాలు దోహదం చేస్తాయన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. బాల్య దశలో ఉండే ఆలోచనలను సరైన మార్గంలో పయనింపజేస్తే మానవ జీవితం ఉన్నతంగా తీర్చిదిద్దబడుతుందన్నారు. సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాల్సిన చదువు చావులకు కారణం కాకూడదన్నారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ డి.విజయభాస్కర్ మాట్లాడుతూ.. శుద్ధమైన మనసు కలిగి ఉండే పిల్లలు ప్రకృతి, సమాజంతో కలిసి ఉంటారని చెప్పారు. సృజనాత్మకతను కలిగి ఉండేవారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో పిల్లలకు సరైన అవకాశాలు ఇవ్వటం లేదన్నారు. భవిష్యత్తులో ఎంటర్‌టైన్‌మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంశాలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న కృష్ణాజిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం మాట్లాడుతూ.. ప్రపంచంలో ఏ రంగంలో రాణించాలన్నా నైపుణ్యంతో కూడిన విద్య అవసరమన్నారు. విద్య, వైద్యం, వైజ్ఞానిక విషయాలను నలుగురితో పంచుకోవటం వల్ల అవి మరింత విజ్ఞానాన్ని అందిస్తాయన్నారు. భాష, కళలు, సంస్కృతి ద్వారా విజయం సాధ్యమవుతుందన్నారు. విద్యతో నైతిక విలువలు పెంపొందాలన్నారు. బాలలు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని స్పష్టమైన ప్రణాళికతో పనిచేస్తే విజయం తథ్యమన్నారు. కొత్తగూడెం బాలోత్సవం కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రమేష్‌బాబు మాట్లాడుతూ.. సమాజంలో వచ్చే మార్పులకు అనుగుణంగా బాలలను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. బాలల్లో వారిపై వారికి నమ్మకం కలిగించటానికి బాలోత్సవం దోహదం చేస్తుందన్నారు. అమరావతి బాలోత్సవం అధ్యక్షులు రామరాజు మాట్లాడుతూ.. మూఢనమ్మకాలను పక్కనపెట్టి శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవటం కోసం బాలోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రధాన కార్యదర్శి ఆర్.కొండలరావు కూడా మాట్లాడారు. సభకు అమరావతి బాలోత్సవం గౌరవాధ్యక్షులు చలువాది మల్లికార్జునరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ, జి.సుబ్బారెడ్డి, హెల్మెట్ ప్రచార బాలుడు జె.జయచంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి ఆర్.రాజేష్ బృందం స్వాగత గీతం ఆలపించింది. ముందుగా జాతీయ పతాకాన్ని మండలి బుద్ధప్రసాద్, బాలోత్సవం పతాకాన్ని చలువాది మల్లికార్జునరావు ఆవిష్కరించారు.

అమరావతి బాలోత్సవం ప్రారంభ సభలో ఉప సభాపతి బుద్ధప్రసాద్



అమరావతి బాలోత్సవం ప్రారంభసభలో మాట్లాడుతున్న శాసనసభ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్

నేడు పోలవరం సందర్శనకు వైసిపి బృందం

ఎంపి వైవీ సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో



పోలవరం ప్రాజెక్టుపై పథకం ప్రకారం కుట్రలు పన్నుతున్నారని వైఎస్సార్‌సిపి ఎంపి వైవీ సుబ్బారెడ్డి ఆరోపించారు. ప్రాజెక్టు పనులు ముందుకు సాగకపోవడానికి చంద్రబాబు వైఖరే కారణమన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజల ప్రయోజనాల కంటే ముడుపులపైనే ఎక్కువ ధ్యాస ఉందన్నారు. విదేశాల్లో ఉన్నా, కేంద్ర మంత్రికి ఫోన్ చేసి నిధుల్ని విడుదల చేయాలని కోరడం కమీషన్ల కోసమేనన్నారు. చంద్రబాబు దుర్మార్గ వైఖరిని ప్రజలకు తెలియజెప్పేందుకే గురువారం వైసిపి ప్రజాప్రతినిధుల బందం పోలవరాన్ని సందర్శిస్తోందన్నారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి వల్లే పోలవరానికి అనుమతులొచ్చాయన్నారు. పోలవరాన్ని కేంద్రమే నిర్మించాలని విభజన చట్టంలో స్పష్టంగా పేర్కొన్నారని, అయినా ప్రాజెక్టు నిర్మాణానికి ఇన్ని ఇబ్బందులు రావడానికి కారణమేంటని ప్రశ్నించారు. కేంద్రం కట్టాల్సిన ప్రాజెక్టును కమీషన్ల కోసమే నిర్మాణ బాధ్యతల్ని తీసుకున్నారన్నారు. కాంట్రాక్టర్ల నుంచి ముడుపులు దండుకుని ఏకంగా ప్రాజెక్టును వదిలేసే కుట్ర చేస్తున్నారన్నారు. కుట్రలో భాగంగానే పోలవరాన్ని కేంద్రమే తీసుకోవచ్చు అని చంద్రబాబు మాట్లాడుతున్నారన్నారు. వైఎస్‌ఆర్ మరణానంతరం తెలంగాణ ఏర్పాటుకు కేంద్రం సానుకూలంగా నిర్ణయం తీసుకోవడంతో పోలవరంను జాతీయ ప్రాజెక్టుగా గుర్తించారని గుర్తు చేశారు. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే 2019 నాటికి కూడా పోలవరం పూర్తయ్యేలా కనిపించడం లేదన్నారు. ఇప్పటికైనా కేంద్రమే పోలవరం ప్రాజెక్టును నిర్మించేలా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేయాలని సూచించారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రత్యేక హోదాను తాకట్టుపెట్టినట్లు, పోలవరాన్ని కూడా జాప్యం చేస్తే ప్రజా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు.

500 పశు వైద్యుల పోస్టుల నియామకానికి ప్రతిపాదనలు

మంత్రి ఆదినారాయణ రెడ్డి

ప్రజాశక్తి-అమరావతిబ్యూరో



పశుసంవర్ధక శాఖ కార్యక్రమాల్ని విస్తృతం చేయడానికి కొత్తగా 500 పశు వైద్యుల పోస్టుల మంజూరు కోసం ప్రతిపాదనలను సిద్ధం చేయాలని మంత్రి ఆదినారాయణ రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. విజయవాడ పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన 'మెగా పశు గ్రాస క్షేత్రాలు' రాష్ట్ర స్థాయి కార్యశాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఒక సంచార పశువైద్యశాలను ఏర్పాటు చేసి పశువైద్య సేవల్ని మరింత విస్తృతం చేస్తామన్నారు. తక్కువ ప్రీమియంతో పశు బీమా సదుపాయాన్ని కల్పిస్తామన్నారు. పశుసంవర్ధక శాఖ పథకాలు రైతులకు అందేవిధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ సంచాలకులు జి.సోమశేఖరం తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలోనూ రూ.20 లక్షల ఉపాధి

మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



వచ్చే ఏడాది మార్చి నాటికి ప్రతి గ్రామంలోనూ కనీసం రూ.20 లక్షల మేర ఉపాధి పనులు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. సచివాలయంలో ఉపాధి, స్వచ్ఛ ఆంధ్ర, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులతో బుధవారం విడివిడిగా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 గ్రామాల్లో ఉపాధి పనులు జరకపోవడానికి కారణమేంటన్నారు. రూ.10 లక్షల కంటే తక్కువ పని జరిగిన గ్రామాలు 1,839 ఉన్నాయన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. విజయనగరం, కర్నూలు జిల్లాల్లో వేతన సగటును పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్యం మేరకు వంద రోజుల పనిదినాలు కల్పించాలని, వేతనదారులకు బకాయిల్ని త్వరితగతిన చెల్లించాలన్నారు. ఎన్టీఆర్ సుజల ప్లాంట్ల ఏర్పాటులో జాప్యం జరుగుతోందన్నారు. ఈ పథకంలో చేపట్టిన వంద క్లస్టర్లను వచ్చే ఏడాది జూన్‌లోపు పూర్తి చేయాలన్నారు. పనితీరు మెరుగుపర్చుకోకపోతే చర్యలు తప్పవన్నారు. జలవాణి, సోషల్ మీడియాలో వస్తున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో 3,267 డంపింగ్ యార్డులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు జరుగుతున్న తీరు సక్రమంగా లేని జిల్లాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. సిమెంట్ రోడ్లు, అంగన్వాడీ, గ్రామ పంచాయతీ, మండల పరిషత్ భవనాల నిర్మాణం, భూగర్భ డ్రైనేజి పనుల్ని పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన 3.20 లక్షల ఎల్ఈడి వీధి దీపాల్ని సిసిఎమ్ఎస్‌కు అనుసంధానం చేయాలన్నారు. గ్రామాల్లో 30 లక్షలకుపైగా ఎల్ఈడి వీధి దీపాల ఏర్పాటుకు అవసరమైన సిబ్బందిని తీసుకోవాలన్నారు. గ్రామాల్లో నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసి, వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత(ఓడిఎఫ్) రాష్ట్రంగా మార్చాలన్నారు. డ్రింకింగ్ వాటర్ కార్పొరేషన్‌తో ప్రతి ఇంటికీ కుళాయి నీటిని అందించేందుకు మొదటి దశగా పనుల్ని ప్రారంభించాలన్నారు.

చంద్రబాబు వాడుకుంటున్నారని తెలుసు

ఉత్తరాంధ్ర కార్యకర్తల సమావేశంలో పవన్

ప్రజాశక్తి-విశాఖపట్నం ప్రతినిధి, సీతమ్మధార



'చంద్రబాబు వాడుకుని వదిలేస్తారని కొంతమంది వైసిపి నేతలు చాలా సార్లు నాతో అన్నారు. ఆ విషయం నాకు తెలియదా? నాకూ తెలుసు. రాజకీయాల్లో ఎదగాలంటే కొన్నిసార్లు మౌనం పాటించక తప్పదు. లేదంటే తొక్కేస్తారు. అవసరమైనప్పుడు ఎవరినైనా ఎదురిస్తాను' అని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. విశాఖలోని పోర్టు కళావాణి స్టేడియంలో ఉత్తరాంధ్ర కార్యకర్తల సమావేశానికి హాజరైన ఆయన ప్రసంగించారు. చంద్రబాబు, మోడీ తనకు బంధువులు కాదన్నారు. తాను మద్దతిచ్చిన పార్టీలు తప్పు చేస్తే నిలదీయడానికి వెనుకాడనన్నారు. ఇటీవల లండన్ పర్యటనకు వెళితే అక్కడ పారిశ్రామిక వేత్తలు చంద్రబాబు, జగన్‌లు చెరో లక్ష కోట్లు దోచుకున్నారం టూ పత్రికల్లో కథనాలు వస్తున్నాయని, అలాంటి రాష్ట్రంలో ఎలా పెట్టుబడులు పెడతామని ప్రశ్నించడంతో తలదించుకోవాల్సి వచ్చిందని అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంతోపాటు అవినీతి కూడా చేశారన్నారు. తండ్రి సిఎం అయితే కొడుకులూ ముఖ్యమంత్రులు కావాలనుకోవడం అవివేక మన్నారు. వారసత్వంగా రాజకీయాల్లోకి రావాలను కున్నవారు అనుభవం తెచ్చు కోవాలన్నారు. అనుభవం లేదనే వైఎస్ జగన్‌కు మద్దతివ్వలేదన్నారు. వైఎస్ జగన్ అంటే వ్యక్తిగతంగా ద్వేషం లేదన్నారు. దేశ రాజకీయాల్లో సమూల మార్పులు రావాల్సి ఉందన్నారు. రాజకీయాల్లోకి కొత్త రక్తం రావాలన్నారు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థ దోపిడీగా మారిందన్నారు. భవిష్యత్‌లో జనసేన మహావృక్షంగా మారుతుందన్నారు. రాజకీయాల్లో మార్పు తీసుకురావాలని చిరంజీవి ప్రజారాజ్యం పెట్టారని, అయితే కొంతమంది నేతలు స్వార్థం కోసం చిరంజీవిని మోసం చేశారని అన్నారు. వారెవరనేది తనకు పూర్తిగా తెలుసని, భవిష్యత్‌లో వారందరికీ బుద్ధి చెబుతామని అన్నారు. అలాంటి వారిని చెప్పుతో కొట్టాలన్నారు. ప్రజారాజ్యంలో స్వేచ్ఛ లేదని విమర్శించిన పరకాల ప్రభాకర్ ఆ పార్టీ కార్యాలయంలోనే స్వేచ్ఛగా అధ్యక్షులు చిరంజీవిని విమర్శించారని, భవిష్యత్‌లో ఆయనపై మాట్లాడతానని అన్నారు.

ఎయిడెడ్ ఉద్యోగులకు పిఆర్‌సి అమలు చేయాలి

అమరావతి జెఎసి చైర్మన్ బొప్పరాజు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



రాష్ట్రంలోని ఎయిడెడ్ జూనియర్, డిగ్రీ కళాశాలలు, గ్రంథాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు పిఆర్‌సిని అమలు చేయాలని అమరావతి జెఎసి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. సచివాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఉద్యోగ నియామకాలకు సంబంధించి 35 జివోను ప్రభుత్వం నిషేధించిందన్నారు. దీనివల్ల కారుణ్య నియామకాలు జరగడం లేదన్నారు. దీనిని వెంటనే సవరణ చేయాలని కోరారు. ఎయిడెడ్ ఉద్యోగులందరికీ ప్రత్యేక సర్వీసు రూల్స్ అమలు చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు మాదిరిగా బడ్జెట్‌తో సంబంధం లేకుండా వారికి కూడా ఒకటో తేదీన జీతాలు విడుదల చేయాలన్నారు బోధనేతర సిబ్బందికి పదోన్నతులు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా పలు ఎయిడెడ్ సెక్టార్ల సంఘ సభ్యులు ఎపి జెఎసి అమరావతిలో చేరారు.

ప్రత్యేకం

పడగవిప్పుతున్న హత్యా రాజకీయాలు..!

- నిన్న గుంటూరు... నేడు విజయవాడ..
- సెటిల్‌మెంట్లు, ఆధిపత్య పోరుతో అట్టుడుకుతున్న రాష్ట్రం
- అమరావతికీ పాకుతున్న ఫ్యాక్షన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో రౌడీలు రాజ్యమేలుతున్నారు. ఆర్థిక ప్రయోజనాల కోసం అయితేనేమీ, రాజకీయ ప్రయోజనాల కోసం అయితేనేమీ ఆధిపత్యం కోసం హత్యలకు తెగబడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో శాంతి భద్రతలు దిగజారుతున్నాయి. ఇది వరకు రాయలసీమకే పరిమితమైన ఫ్యాక్షన్ హత్యలు ఇప్పుడు రాజధాని అమరావతి ప్రాంతానికీ పాకడం ఆందోళన కలిగిస్తోంది. గత నెలరోజుల వ్యవధిలో గుంటూరు, విజయవాడల్లో ఇద్దరు రౌడీ షీటర్లు పట్టపగలే తమ ప్రత్యర్థుల చేతిలో దారుణహత్యకు గురయ్యారు. అందరూ చూస్తుండగానే రద్దీ ప్రాంతాల్లో అత్యంత పాశవికంగా వీరిని హతమార్చడం గమనార్హం. దీంతో గత కొంతకాలంగా ప్రశాంతంగా ఉంటున్న రాజధాని ప్రాంత ప్రజలు ఎప్పుడేం జరుగుతుందోనన్న భయాందోళనలకు గురవుతున్నారు. కొందరు రాజకీయ నేతలు తమ పబ్బం గడుపుకోవడానికి రౌడీ షీటర్లకు ఆశ్రయమిస్తున్నట్లు విమర్శలున్నాయి. కొన్ని ప్రాంతాల్లో పార్టీల వారీగా విభేదాలున్నా... మరికొన్ని ప్రాంతాల్లో సొంత పార్టీకి చెందిన రెండు వర్గాల మధ్య పోరు హత్యలకు దారి తీస్తోంది. మూడు దశాబ్దాల క్రితం రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన హత్యారాజకీయాలు మళ్లీ నేడు తెరపైకి రావడంతో ప్రజలు ఉలిక్కి పడుతున్నారు. వచ్చేది ఎన్నికల ఏడాది కావడంతో కొందరు రాజకీయ నేతలు తమకు ప్రతికూలంగా ఉన్నవారిని రౌడీ షీటర్లు, చోటా మోటా నేరస్తులతో అడ్డు తొలగించుకుంటున్నారనే విమర్శలున్నాయి. మిగిలిన రాజకీయ పార్టీల కంటే అధికార టిడిపి నేతలే ఇటువంటి ఘటనల్లో ముందు వరుసలో ఉన్నట్లు ఆరోపణలొస్తున్నాయి.

నిఘా వైఫల్యం...!

పోలీసుల నిఘా వైఫల్యం లోపించడం వల్లే రాష్ట్రంలో మళ్లీ హత్యా రాజకీయాలు పురివిప్పాయనే విమర్శలొస్తున్నాయి. జైళ్ల నుంచి వచ్చిన పాత నేరస్తులు, రౌడీషీటర్లపై సరైన నిఘా లేకపోవడంతో నేరాలు పెరుగుతున్నాయి. సిబ్బంది కొరతకు తోడు ఉన్న వారిలో ఎక్కువ మందిని బందోబస్తు విధులకు వినియోగించడం కూడా నేరాల తీవ్రత పెరగడానికి ప్రధాన కారణమన్న వాదనలున్నాయి. దీంతో పాటు కొన్ని జిల్లాల్లో అధికార నేతల ఒత్తిడికి తలొగ్గి విధులు నిర్వహించాల్సిన పరిస్థితులేర్పడడం వల్ల శాంతి భద్రతలు మరింత దిగజారడానికి కారణమని కొందరు పోలీసులే వ్యాఖ్యానిస్తున్నారు.

అత్యంత పాశవికంగా...

- డిసెంబర్ 6, తెనాలికి చెందిన రౌడీషీటర్ వేమూరి సుబ్రహ్మణ్యం (సుబ్బు) విజయవాడలో దారుణహత్యకు గురయ్యాడు. ఏలూరురోడ్డు మాచవరం సెంటర్లో ప్రత్యర్థులు అతన్ని నరికి చంపారు. గతంలో కాంగ్రెస్ నేత శంతన్‌కుమార్‌పై కాల్పులు జరిపిన కేసులో సుబ్బు నిందితుడు. బిహార్ నుంచి నాటు తుపాకీ కొనుగోలు చేయడానికి ప్రయత్నించినట్టు ఇతనిపై అభియోగాలున్నాయి. విజయవాడకు చెందిన అధికార టిడిపి నేతలే తన భర్తను హత్య చేయించినట్లు నిందితుని భార్య ఆరోపిస్తోంది.
- డిసెంబర్ 6, అనంతపురం జిల్లా ధర్మవరం మండలం, బడనపల్లి గ్రామానికి చెందిన వైసిపి నేత చిన్నారెడ్డిని అతని వ్యవసాయ క్షేత్రంలోనే ప్రత్యర్థులు హతమార్చారు. స్థానిక టిడిపి నేత గంగాధర్‌పై మృతుని కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.
- అక్టోబర్ 30, గుంటూరు పట్టణంలో బసవల వాసు అనే రౌడీ షీటర్‌ను హోటల్ నుంచి బయటకు వచ్చే సమయంలో అతి కిరాతకంగా హతమార్చారు. 30 సెకన్లలో 40 కత్తిపోట్లు పొడవడంతో వాసు అక్కడికక్కడే మృతి చెందాడు. రియల్ ఎస్టేట్ గొడవలు, ఆధిపత్యపోరే హత్యకు కారణాలని పోలీసుల దర్యాప్తులో తేలింది.
- అక్టోబర్ 1, విశాఖపట్నం కైలాసపురానికి చెందిన సంతోష్‌ను అతని ప్రత్యర్థులు శేఖర్, శ్రీను, బండరెడ్డి, అకోశ్, కనక దారుణంగా హతమార్చారు. ఆధిపత్యపోరులో భాగంగానే ఈ హత్య జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు.
- ఆగస్టు 19, విశాఖపట్నం అరిలోవ ప్రాంతానికి చెందిన రౌడీ షీటర్ వినయ్ సంపత్‌ను పాత కక్షతో అతని ప్రత్యర్థులు హత్య చేశారు. బెదిరింపులు, రియల్ ఎస్టేట్ సెటిల్‌మెంట్లు హత్యకు ప్రధాన కారణమని పోలీసులు చెప్తున్నారు.
- జులై 27, విజయవాడ సింగ్‌నగర్‌లో ఒక బార్ వద్ద రౌడీ షీటర్ కట్టా వేణుగోపాలరావు (ఖల్‌నాయక్) తన ఆధిపత్యానికి అడ్డొస్తున్నాడని గంధసిరి వెంకటేశ్వర రావును కత్తితో పొడిచి హత్య చేశాడు. నగర బహిష్కరణ ఎదుర్కొంటున్న ఖల్‌నాయక్‌పై ఇప్పటికే వివిధ నేరాలకు చెందిన 16 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.
- మే 19, ప్రకాశం జిల్లా బల్లికురవ మండలం వేమవరం గ్రామంలో టిడిపి నేత కరణం బలరాం వర్గానికి చెందిన గోరంట్ల పెద అంజయ్య, యేగినేని రామకోటేశ్వరరావులను ప్రత్యర్థులు వేట కొడవళ్లతో నరికి హత్య చేశారు. దీనికి అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే గొట్టిపాటి రవి వర్గీయులే కారణమని బాధితులు ఆరోపించారు.
- మే 21, కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి చెరుకులపాడు నారాయణరెడ్డి, అతని డ్రైవర్ సాంబశివుడిని దారుణంగా హత్య చేశారు. బంధువుల వివాహానికి హాజరై ఇంటికి వస్తున్న అతని వాహనాన్ని కృష్ణగిరి మండలం, రామకృష్ణాపురం వద్ద అటకాయించిన ప్రత్యర్థులు బాంబులు వేసి వేటకొడవళ్లతో నరికి హత్య చేశారు. అధికార టిడిపికి చెందిన నేతలే హత్య చేసినట్లు బాధిత కుటుంబీకులు ఆరోపిస్తున్నారు.

సంక్షిప్తం

ఎస్టీ జాబితాలో చేర్చడం హర్షణీయం
వాల్మీకి, బోయ ఫెడరేషన్

అమరావతిబ్యూరో : రాష్ట్రంలోని వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడం హర్షణీయమని ఆ ఫెడరేషన్ చైర్మన్ బిటి నాయుడు బుధవారం సచివాలయంలో తెలిపారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన పథకాలు, అవకాశాల కోసం 61 ఏళ్లుగా పోరాటం చేస్తున్న తమకు న్యాయం చేసిన టిడిపి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఏడాది మార్చిలో లక్ష మంది బోయల సమక్షంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు సన్మానం చేయనున్నామని ఆయన పేర్కొన్నారు.

పోలవరం జల విద్యుత్ నిర్మాణానికి ఎపి జెన్‌కోకు అనుమతి

అమరావతి బ్యూరో : పోలవరం జల విద్యుత్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ఎపి జెన్‌కోకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ మేరకు ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు అవసరమైన ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ ఏజెన్సీ, ఇంటర్నల్ మేనేజ్‌మెంట్ ఏజన్సీలను ఎంపిక చేయాల్సిందిగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఇబ్బందులుండవు : కళా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



'పోలవరం విషయంలో ఎటువంటి ఇబ్బందులూ ఉండవు. అనుకున్న సమయానికి ప్రాజెక్టు పూర్తవుతుంది. కేంద్రం కూడా నిధులిస్తుంది. అనుకున్న సమయానికి ప్రాజెక్టును పూర్తి చేస్తామనే నమ్మకం ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే దీనిపై గడ్కరీతో మాట్లాడారు. త్వరలోనే ప్రధాని వద్దకూ వెళ్లి ప్రాజెక్టు వాస్తవాల్ని వివరిస్తారు. ప్రాజెక్టు నిర్మాణం విషయంలో ఎటువంటి బేధాభిప్రాయాలకూ తావులేదు. సమస్య పరిష్కారమవుతుంది' అని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కళా వెంకట్రావు తెలిపారు.



నత్తనడకన

పోలవరం ప్రాజెక్టు పనులు నత్త నడకన సాగుతున్నాయి. స్పిల్ వే పనులు జరగుతున్న ప్రదేశంలో మంగళవారం కనిపించిన దృశ్యమిది.

నెల వ్యవధిలో రూ.2 వేల కోట్ల రుణం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి నిధులు సాధించడంలో విఫలమైన చంద్రబాబు సర్కారు ఏదో విధంగా బ్యాంకుల్లో అప్పులు చేసి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు సిద్ధమైంది. ప్రధాన కాంట్రాక్టర్ ట్రాన్స్‌స్ట్రాయ్‌కి, ఇతర సబ్‌కాంట్రాక్టర్లకు, ట్రాన్స్‌స్ట్రాయ్ నుంచి తప్పించి కొత్తగా టెండర్లు పిలిచిన కాంట్రాక్టర్లకు మొబలైజేషన్ అడ్వాన్స్‌లు, ఎస్క్రో అకౌంట్‌పై బిల్లులు చెల్లించేందుకు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుంటోంది. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులకు ఈ అప్పులు వినియోగిస్తామని చెబుతున్నప్పటికీ లోన్ల మొత్తాన్నీ పోలవరానికే మళ్లిస్తున్నట్లు సమాచారం. విజయ బ్యాంక్ నుంచి కేవలం నెల రోజుల్లో రూ.రెండు వేల కోట్లు అప్పు చేస్తున్నట్లు జలవనరుల శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే ఎఫ్ఆర్‌బిఎం పరిమితికి మించి ప్రభుత్వం అప్పులు చేసిన దరిమిలా పోలవరం సహా పలు ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు ఖజానా నిండుకుంది. దీంతో ఈ ఏడాది అక్టోబర్ 13న రాష్ట్ర జలవనరుల అభివృద్ధి సంస్థ (ఎపిడబ్ల్యుఆర్‌డిసి) బహిరంగ మార్కెట్‌లో రూ.మూడు వేల కోట్లు రుణం తీసుకునేందుకు వీలుగా జీవోఎంఎస్ నెం.64ను సర్కారు జారీ చేసింది. కార్పొరేషన్ తీసుకునే రుణాలకు, వడ్డీతో సహా రీపేమెంట్‌కూ ప్రభుత్వం గ్యారంటీ ఇస్తానంది. వార్షిక వడ్డీ 8 శాతం లోపు ఉండాలని నిర్దేశించింది. ఈ ఉత్తర్వులొచ్చిందే తడవు అదే నెల 30న విజయ బ్యాంకు నుంచి రూ.వెయ్యి కోట్లు దీర్ఘకాలిక రుణం తీసుకునేందుకు ఎపిడబ్ల్యుఆర్‌డిసికి అనుమతి మంజూరు చేస్తూ జీవోఆర్‌టి నెం.611ను ప్రభుత్వం వెలువరించింది. వార్షిక వడ్డీ 7.90 శాతం మాత్రమేనని పేర్కొంది. ఇదిలా ఉండగానే అదే విజయ బ్యాంక్ నుంచి మరో రూ.వెయ్యి కోట్ల దీర్ఘకాలిక రుణాన్ని తీసుకునేందుకు ఎపిడబ్ల్యుఆర్‌డిసికి బుధవారం అనుమతి మంజూరు చేస్తూ జీవోఆర్‌టి నెం.772ను సర్కారు విడుదల చేసింది. మొత్తంగా నెల రోజుల వ్యవధిలో విజయ బ్యాంక్ నుంచి ఎపిడబ్ల్యుఆర్‌డిసి రూ.వెయ్యి కోట్లు అప్పు తీసుకోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లుతున్నాయి. జాతీయ హోదా కలిగిన పోలవరానికి ఈ అప్పులు మళ్లించడం సబబు కాదని ఇరిగేషన్ నిపుణులు, ఆర్థిక వేత్తలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

కేంద్రం మళ్లీ ద్రోహం

(మొదటిపేజీ తరువాయి)

ఆడిన కేంద్రం ఇప్పుడు ఏ కారణాల చేతనో మోకాలడ్డుతోందన్న అనుమానాలను పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు జాతీయహోదా ప్రకటించిన ప్రాజెక్టు పనులను సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలా అప్పగిస్తారన్న ప్రశ్నలూ వస్తున్నాయి. ఆ సందర్భంగా 2014 ధరల ప్రకారమే నిధులు చెల్లిస్తామని, వాటితోనే ప్రాజెకుట పూర్తవుతుందని కేంద్రం చెప్పడం రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించడమైతే, అటువంటి షరతుకు చంద్రబాబు సర్కారు ఎలా ఒప్పుకుందో అర్థం కాని విషయం. ఇదే విషయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి. మధు ప్రస్తావించారు. '2014 ధరల ప్రకారం ఇస్తామన్న కేంద్రం ఒప్పందాన్ని చంద్రబాబు ఎందుకు అంగీకరించారో సమాధానం చెప్పాలి. రెండు పార్టీలూ భాగస్వాములుగా ఉన్నా, వివాదాన్ని ఎందుకు వచ్చిందో వివరించాలి' అని ఆయన అన్నారు. మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన తరువాత అసలు రాష్ట్రానికి ఎందుకు అప్పగించాల్సి వచ్చిందో కేంద్రం సమాధానం చెప్పాలి' అని ఆయన అన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన పునరావాసం, పునర్నిర్మాణం వ్యవహారంపై కూడా సందిగ్ధం నెలకోవడం, పోలవరం అథారిటీ సమావేశంలో కేంద్ర మంత్రి గడ్కరీ అంచనాలు అంతగా ఎలా పెరిగాయో తేల్చాల్సి ఉందనడంపై కూడా ఆయన స్పందించారు. 'జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించేనాటికే ఈ అంచనాల్ని పెంచారు. అప్పటి నుండి ఏమీ తెలియనట్లుగా ఉంటూ, రెండేళ్ల తరువాత అనుమానాలు వ్యక్తం చేయడం సరికాదు' అని ఆయన చెప్పారు. ఇదే అభిప్రాయాన్ని పలువురు సీనియర్ రాజకీయ నేతలు, నిపుణులు కూడా వ్యక్తం చేశారు. . పునర్నిర్మాణం, పునరావాసానికి 2013 భూసేకరణ చట్టం ప్రకారం పెరిగిన అంచనాలు కలిపితే సుమారు 34 వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. వీటన్నిటినీ భరించే స్థితి రాష్ట్ర ప్రభుత్వం వద్ద లేదు. ప్రాజెక్టు నిర్మిస్తామని చెప్పిన కేంద్రం ఆ నిధులివ్వకపోతే సుమారు 1.98



లక్షల మంది నిర్వాసితుల భవిష్యత్ ఏమవుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. వాస్తవంగా ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తామని ఒప్పందం చేసుకున్న తరువాత అక్కడ పనులు చేసే కంపెనీలన్నీ కేంద్రమే పెట్టాల్సి ఉంటుంది. 2013లోనే ట్రాన్స్‌ట్రాయ్‌కు కాంట్రాక్టు అప్పగించారనే ఒకేఒక్క కారణంతో గుత్తేదారుతోపాటు, ఇతర పనులన్నీ రాష్ట్రానికే అప్పగించింది. జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన తరువాత చేయాల్సిన ఏ ఒక్కపనీ చేయని కేంద్రం చిన్నచిన్న అంశాలను వివాదాసదం చేయడం సరికాదన్న అభిప్రాయమూ వ్యక్తమవుతోంది. 'విభజన సమయంలో పోలవరంను పూర్తి చేసి ఇస్తామని కేంద్రం చెప్పింది. చిన్న చిన్న సమస్యల సాకుతో పనులు నిలిపివేయడాన్ని ప్రజలు హర్షించరు' అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ అన్నారు. మిత్ర పక్షాలుగా ఉన్న టిడిపి, బిజెపీలు తమ అంతర్గత విభేదాలను ప్రజలపై రుద్దుతున్నారన్న విమర్శ కూడా వస్తోంది. 'రాష్ట్ర ప్రభుత్వం కోరినంత మాత్రాన పార్లమెంటులో చర్చించకుండా అ ఎ న్ టో ప్రకటించిన పనులు ఎలా అప్పగించారు. ఇప్పుడు రాష్ట్ర మంత్రి సమావేశమయి చర్చించినా సమస్యను ఎందుకు పరిష్కరించలేదు' అని వైసిపి నేత కొలుసు పార్థసారధి ప్రశ్నించారు.

అప్పటి హామీలు ... ఇప్పటి ఆచరణ

ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లును 2014 ఫిబ్రవరి 18న లోక్‌సభ ఆమోదించింది. ఫిబ్రవరి 20న రాజ్యసభ ఆమోదం తెలిపింది. ఆ సమయంలో అప్పటి ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్ ఉభయ సభలను ఉద్దేశించి హామీలిచ్చారు. వాటిలో ఐదేళ్లపాటు ప్రత్యేక హోదా, పారిశ్రామికాభివృద్ధికి ప్రోత్సాహకాలు, అభివృద్ధికి ప్యాకేజీ, పోలవరం ప్రాజెక్టును కేంద్రమే పూర్తి చేయడం వంటివి కీలకంగా ఉన్నాయి. పునర్విభజన చట్టంలోని సెక్షన్ 90లో ఈ అంశాల్ని స్పష్టంగా పేర్కొన్నారు. అందులో 'పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి కేంద్ర ప్రభుత్వమే దాని నిర్మాణ బాధ్యతను స్వీకరిస్తుంది' అని స్పష్టంగా పేర్కొన్నారు. వీటికి 2014 మార్చి 1న రాష్ట్రపతి కూడా ఆమోదించారు. కేంద్రంలో నరేంద్రమోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా ఇదే చట్టం అమలులో ఉంది. అయితే, అమలులో అనేక ఇబ్బందులు ఎదరవుతున్నాయి. అడిగిందన్న సాకుతో రాష్ట్ర ప్రభుత్వానికి పనులు అప్పగించిన కేంద్రం 2014 అంచనాల మేరకే అన్న మెలిక పెట్టింది. కేంద్రం ఈ మెలిక పెట్టేటప్పటికే ప్రాజెక్టు అంచనాలు పెరిగిఉన్నాయి. దానిని ఉద్దేశ్యపూర్వకంగానే విస్మరించింది. ఇక పునరావాసం విషయంలోనూ ఇదే స్థితి. 2013 నాటి భూసేకరణ చట్టం ప్రకారం పునరావాస ఖర్చు పెరుగుతోంది. ఇప్పుడు అది కూడా చెల్లించలేమని చెబుతోంది. కాంట్రాక్టర్లు. సబ్ కాంట్రాక్టర్ల విషయంలోనూ ఇదే ధోరణి. ముఖ్యమంత్రి స్వయంగా ప్రాజెక్టు పనులు పర్యవేక్షిస్తున్నా ప్రతి 15 రోజులకు తాను స్వయంగా పర్యవేక్షిస్తానని కేంద్ర మంత్రి చెప్పడం దేనికి సంకేతమన్న వ్యాఖ్యలూ వినిపిస్తున్నాయి. ఈ ప్రశ్నలకు బిజెపి, టిడిపి నేతలు స్పష్టంగా సమాధానం ఇవ్వడం లేదు. ప్రకటించిన సమయానికి ప్రాజెక్టును పూర్తి చేస్తామని మాత్రమే వారు చెబుతున్నారు.

ప్రజలకు వాస్తవాలు చెప్పండి

స్పష్టత ఇవ్వలేకపోతున్న టిడిపి, బిజెపి

వైసిపి నేత కొలుసు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



పోలవరం ప్రాజెక్ట్‌పై ఇకనైనా ప్రజలకు వాస్తవాలు చెప్పాలని వైఎస్సార్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి కొలుసు పార్థసారధి డిమాండ్ చేశారు. విజయవాడలో వైసిపి రాష్ట్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పోలవరంపై టిడిపి, బిజెపి రెండూ సరైన స్పష్టత ఇవ్వలేకపోతున్నాయని విమర్శించారు. విభజన చట్టంలో జాతీయ ప్రాజెక్ట్‌ను కేంద్రమే నిర్మించాలని ఉందన్నారు. ఎవరు అడిగితే ఎవరు ఇచ్చారు, రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా నిర్మిస్తుందో తెలియజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోరినా పార్లమెంట్‌లో చర్చించకుండా ఏ విధంగా అనుమతులిస్తారో కేంద్రం సమాధానం చెప్పాలని కొలుసు కోరారు. దీనికి సంబంధించి ఏవైనా ఒప్పందాలుంటే ప్రజలకు బహిర్గతపరచాలన్నారు. రెండు రోజుల క్రితం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో జలవనరుల మంత్రి దేవినేని ఉమ సమావేశమయ్యారని, ఆ తరువాత అయినా సమస్య పరిష్కారం అయ్యిందో లేదో చెప్పాలన్నారు. అదే విధంగా రూ.58,000 కోట్లు అంచనాల పెంపు కేంద్రానికి ఆమోదయోగ్యమో కాదో ప్రజలకు చెప్పాలన్నారు. కాంట్రాక్టరును మార్చితే చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని ఎవరు చెల్లిస్తారని ఆయన ప్రశ్నించారు. టిడిపి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే పోలవరం ప్రాజెక్టును జాప్యం చేసి పురుషోత్తపట్నం, పట్టిసీమను తెరపైకి తెచ్చినట్లు తెలుస్తోందన్నారు.

చంద్రబాబే సమాధానం చెప్పాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



పోలవరానికి జాతీయ హోదా ప్రకటించిన తరువాత ప్రాజెక్టును ఎందుకు నిర్మిస్తామన్నారో చంద్రబాబు సమాధానం చెప్పాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు అన్నారు. కేంద్రం నుండి నిర్మాణ బాధ్యతలు తీసుకునే సమయంలోనే 2014 ధరల ప్రకారం చెల్లింపులు చేస్తామన్నారని, ఇప్పుడు 2017 ధరల ప్రకారం టెండర్లు పిలవడం ఏమిటని ప్రశ్నించారు. ఒప్పందం సమయంలోనే 2014 ధరలకు అనుగుణంగా నిర్మిస్తామని చెప్పి ఇప్పుడిలా చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విభజన చట్టంలో తామే నిర్మించి ఇస్తామని చెప్పిన కేంద్రం కూడా నిర్మాణ బాధ్యతను రాష్ట్రానికి ఎందుకు ఇచ్చిందో సమాధానం చెప్పాలని ఆయన కోరారు. దీంతోపాటు ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించేనాటికే అంతకుముందున్న ఖర్చులు ఇవ్వబోమని కేంద్రం చెప్పిందని, అయినా చంద్రబాబు ఎందుకు అంగీకరించారో సమాధానం చెప్పాలన్నారు. ట్రాన్స్‌ట్రాయ్‌కు కూడా అంతకుముందున్న ధరల ప్రకారమే టెండర్లు కేటాయించారని, వాటిని కాదని కొత్త ధరల ప్రకారం వేరేవాళ్లకు టెండర్లు ఇవ్వడం కూడా చంద్రబాబు మోసంలో భాగమేనన్నారు. అలా ఎందుకు ఇవ్వాలనుకున్నారో సమాధానం చెప్పాలని మధు డిమాండ్ చేశారు. పునర్నిర్మాణం, పునరావాసం కూడా 2010 ధరల ప్రకారం ఇస్తామని కేంద్రం చెప్పిందని, దీనికి చంద్రబాబు ఎందుకు అంగీకరించారో చెప్పాలన్నారు. షెడ్యూల్ ఆఫ్ రేట్స్ ప్రకారం పునరావాసం, పునర్నిర్మాణం బాధ్యత కేంద్రానిదేనన్నారు. అదే విషయం కేంద్రం చెబుతోందని, ఈ మొత్తం వివాదంపై చంద్రబాబు సమాధానం చెప్పాలన్నారు. కేంద్రంలో బిజెపితో చంద్రబాబు అధికారాన్ని పంచుకుంటుంటే, రాష్ట్రంలో చంద్రబాబుతో బిజెపి అధికారాన్ని పంచుకుంటోందని, ఈ ప్రాజెక్టు విషయంలో ఈ రెండు పార్టీల మధ్య ఒప్పందం ఏమిటో బయటపెట్టాలన్నారు. చంద్రబాబు కోరిక మేరకే ప్రాజెక్టును రాష్ట్రానికి అప్పగిస్తున్నట్లు కేంద్రం పేర్కొందని, ఇప్పుడు ఎందుకు వివాదం వచ్చిందో కూడా చంద్రబాబే చెప్పాలన్నారు.

పోలవరాన్ని పూర్తిచేయడమే బిజెపి లక్ష్యం

శాసనసభా పక్షనేత విష్ణుకుమార్ రాజు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడమే బిజెపి లక్ష్యమని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని రకాలుగా కేంద్రం సహకరిస్తోందని శాసనసభా పక్షనేత విష్ణుకుమార్ రాజు తెలిపారు. సాంకేతికంగా కొన్ని సమస్యలు ఎదురయ్యాయని, వీటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నా మీడియా భూతద్దంలో చూపిస్తోందన్నారు. మరో ఆరు నెలల్లో గ్రావిటితో నీటిని విడుదల చేసే అంశంపై కేంద్రం దృష్టి సారించిందని, కేంద్ర జలవనరుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఇకపై ఈ ప్రాజెక్టు నిర్మాణంపై ప్రత్యేకంగా పర్యవేక్షిస్తారని తెలిపారు. దీంతో పనులు వేగవంతమవడంతో పాటు కేంద్రం నుంచి సహకారం మరింత పెరుగుతుందన్నారు. నిర్మాణ వ్యయానికయ్యే నిధుల్ని ఎప్పటికప్పుడు విడుదల చేస్తోందన్నారు. ప్రాజెక్టు వల్ల రాష్ట్రానికి కలిగే ప్రయోజనాల్ని బిజెపి ప్రభుత్వం గుర్తించినందునే ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు వెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాయన్నారు. గుత్తేదారు, టెండర్ల అంశాలపై త్వరలో నిర్ణయం తీసుకుంటారన్నారు.

కేంద్రమే పూర్తి చేయాలి : రఘువీరా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



రాష్ట్రంతో సంబంధం లేకుండా కేంద్ర ప్రభుత్వమే పోలవరాన్ని పూర్తి చేయాలని పిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డి డిమాండ్ చేశారు. గిరిజన చట్టంలోని సెక్షన్ 90 ప్రకారం నిర్వాసితులకు పునరావాసం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేకుండా కేంద్రమే మొత్తం నిధులన్నీ భరించాలని ఆయన కోరారు. 2018 కల్లా పోలవరాన్ని పూర్తి చేస్తామంటున్న రాష్ట్ర ప్రభుత్వం పురుషోత్తపట్నం మీద రూ.1800 కోట్లు ఎందుకు ఖర్చు పెడుతోందని ప్రశ్నించారు. గతంలో పట్టిసీమ పథకంపై రూ.1600 కోట్లు ఖర్చు పెట్టారని, పోలవరం పూర్తవదని ముందే తెలిసే ప్రభుత్వం వీటిని నిర్మించినట్లు తాజా పరిస్థితులను బట్టి తెలుస్తోందని రఘువీరా విశ్లేషించారు. దీంతో ప్రజలు గందరగోళంలో పడుతున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబించే విధానంతో పక్క రాష్ట్రాలకు కూడా మనం వ్యతిరేకమవుతున్నామన్నారు. ఇప్పటికి 51 శాతం పనులయ్యాయని చెబుతున్న ప్రభుత్వం దానిపై ఖర్చు పెట్టింది కేవలం రూ.12 వేల కోట్లు మాత్రమేనని ఆయన విమర్శించారు.

తొందరపడడం సరికాదు : వడ్డే

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



ప్రాజెక్టు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తొందరపడడం సరికాదని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. తొలుత రెండు ప్రభుత్వాలూ ఉమ్మడిగా నిర్ణయాలు తీసుకుని ఇప్పుడు తమకు సంబంధం లేదంటే తమకు సంబంధం లేదని చెప్పడం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. దీని వెనుక ఉన్న ఒప్పందాలేమిటో స్పష్టం చేయాలన్నారు. 2014 లెక్కల ప్రకారం నిధులిస్తామని కేంద్రం చెప్పినప్పుడు చంద్రబాబు ఎందుకు అంగీకరించారో వివరణివ్వాలన్నారు. భూసేకరణ చట్టం 2013 రాక ముందు ఉన్న 1984 చట్టం ప్రకారం పునరావాసం, పునర్నిర్మాణం కల్పిస్తామంటే ఎలా అని ఆయన ప్రశ్నించారు. ఈ రెండు ప్రభుత్వాల మధ్య జరిగిన ఒప్పందం ఏమిటో బయటకు రావాల్సిన అవసరం ఉందన్నారు.

ఒప్పందంలో ఏముంది?

- బయటపెట్టని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన తరువాత రాష్ట్రానికి అప్పగించే ముందు చేసుకున్న ఒప్పందం ఏమిటనే విషయం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. వాటిని బయటపెట్టకుండా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం ఏమిటని పలువురు సీనియర్ రాజకీయ వేత్తలు ప్రశ్నిస్తున్నారు. పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన అనంతరం వాస్తవంగా కేంద్రమే ప్రాజెక్టును చేపట్టాలి. అయితే రాష్ట్రం కోరిక మేరకు, నీతి అయోగ్ సిఫార్సుల మేరకు ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతల్ని రాష్ట్రానికి అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. అప్పగించే సమయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జరిగిన ఒప్పందం ఏమిటనేది కీలకంగా మారింది దీన్ని ఎవరూ బయట పెట్టడం లేదు. నిధులివ్వడం లేదని చంద్రబాబు, తామిస్తున్నా దుర్వినియోగం చేస్తున్నారని బిజెపి చెబుతున్న మాటల వెనుక వాస్తవాలు బయటకు రావాలంటే అసలు ఒప్పందం వ్యవహారం బయటకు రావాల్సి ఉంది. రాష్ట్రానికి అప్పగించే సమయంలో కేంద్ర క్యాబినెట్ చేసిన తీర్మానం ఏమిటి, అందులో ఏమున్నాయి, జలవనరుల మంత్రిత్వశాఖ ఇచ్చిన లేఖ ఏమిటి అనే అంశాల్ని బయటపెట్టాలని సీనియర్ రాజకీయవేత్త వడ్డే శోభనాద్రీశ్వరరావు ప్రశ్నించారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ విషయంలోనూ కేంద్రం, రాష్ట్రం రెండు విధాలుగా చెబుతున్నాయి. మొత్తం ప్రాజెక్టును మూడు విభాగాలుగా విభిజించారు. దీనిలో మెయిన్‌డ్యాం, ఆర్‌అండ్‌ఆర్, విద్యుత్ కేంద్రం అని రాష్ట్రానికి అప్పగించే సమయంలో కేంద్రం పేర్కొంది. దీనిలో మెయిన్‌డ్యాంకు అయ్యే ఖర్చుల్ని 2013కు ముందు టెండరు ఇచ్చే నాటికే ఉన్న లెక్కల ప్రకారం ఇస్తామని చెబుతోంది. విద్యుత్ ప్రాజెక్టును రాష్ట్రానికి అప్పగించింది. అయితే ఆర్‌అండ్‌ఆర్ విషయంలో రెండు ప్రభుత్వాల మధ్య జరిగిన ఒప్పందం ఏమిటనేది బయట పెట్టాల్సిన అవసరం ఉంది. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం వచ్చేనాటికే 2013 భూసేకరణ చట్టం అమల్లోకి వచ్చింది. దానికనుగుణంగా ప్యాకేజీ పెరుగుతుంది. ఒప్పంద సమయంలో ఈ విషయాల్ని ఎందుకు పట్టించుకోలేదని సీనియర్లు ప్రశ్నిస్తున్నారు. ప్యాకేజీ పెరుగుతుందని తెలిసినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాని ప్రస్తావన చేయకుండా ఎందుకు ప్రజల్ని మభ్యపెడుతున్నారో అర్థం కావడంలేదని వైసిపి నేత కొలుసు పార్థసారథి వ్యాఖ్యానించారు. అదే సమయంలో ఒప్పందం అయ్యే నాటికి మొత్తం ప్రాజెక్టు రూ.16010 కోట్లు అని అంచనావేయగా అప్పటికే సుమారుగా రూ.8000 కోట్లు ఖర్చయిందని, మిగిలింది మాత్రమే తామిస్తామని కేంద్రం సృష్టం చేసింది. దీనిపైనా చంద్రబాబు మాట్లాడకుండా నేరుగా ప్రాజెక్టును తీసుకున్నారు. రెండు పార్టీలూ కలిసి ఉద్దేశపూర్వకంగానే ప్రజల్ని గందరగోళంలోకి నెడుతున్నాయని పలువురు అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు.

వ్యూహమా, అవమానమా

- గడ్కరీ పర్యటనపై పలువురి అభిప్రాయం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తాను స్వయంగా పోలవరం పనులు పరిశీలిస్తానని కేంద్ర జలవనరులశాఖ మంత్రి గడ్కరీ చెప్పడం పెద్ద వ్యూహమేనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కేంద్రం తప్పుల్ని కప్పి పుచ్చుకోవడంతోపాటు, తెలుగుదేశం పార్టీని ఇరుకున పెట్టడమే ధ్యేయంగా ఈ పర్యటన సాగుతుందనే అభిప్రాయాన్నీ వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 22న తాను స్వయంగా పోలవరంలో పర్యటిస్తానని, సుమారు నాలుగు గంటలపాటు అక్కడే ఉంటానని గడ్కరీ అధికారులకు, ఇరిగేషన్ మంత్రికి తెలిపారు. నాలుగు గంటల పర్యటనలో రెండుగంటలు ప్రాజెక్టు పనులు చూస్తానని, రెండుగంటలు అధికారులతో మాట్లాడతాననీ ప్రకటించారు. దీనివెనుక రాష్ట్ర ప్రభుత్వంపై వ్యూహాత్మకంగా పట్టు సాధించాలనే ఆలోచన ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో బిజెపి నాయకులు ఇప్పటికే పోలవరం విషయంలో టిడిపిపై విరుచుకుపడుతున్నారు. ప్రాజెక్టు పనుల్లో పెద్దఎత్తున అవినీతి జరుగుతోందని ఆరోపిస్తున్నారు. దీనిపై టిడిపి నోరెత్తడం లేదు. ఈ నేపథ్యంలో గడ్కరీ తానే స్వయంగా వచ్చి పరిశీలిస్తానని చెప్పడం చంద్రబాబు లాంటి సీనియర్ నేతలకు అవమానమేనని అంటున్నారు. సిఎం చంద్రబాబు స్వయంగా 43 సార్లు ప్రాజెక్టు పనుల్ని వీడియో ద్వారా వీక్షించారు. 20 సార్లకుపైగా అక్కడికి వెళ్లొచ్చారు. అయినా తానొచ్చి నాలుగు గంటలు అక్కడే ఉంటానని గడ్కరీ చెప్పడంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పనులకు అడ్డం చెబుతూ, మరలా ఇలా చేయడమంటే టిడిపి ప్రభుత్వం ఏదో తప్పు చేస్తుందనే అభిప్రాయం ఏర్పడుతుందని పలువురు సీనియర్లు వ్యాఖ్యానిస్తున్నారు. అనుమానాలుంటే నివృత్తి చేసుకోవచ్చని, అధికారుల్ని పిలిపించి మాట్లాడుకోవచ్చని, కానీ తానే స్వయంగా పోలవరం ప్రాజెక్టు చూస్తానని చెప్పడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. రాజకీయ వ్యూహంలో భాగంగానే ఇలాంటి విమర్శలు చేస్తున్నారని చెబుతున్నారు. మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఇప్పటి వరకూ జాతీయ ప్రాజెక్టేనని చెప్పి ఇప్పుడు ఏమీ తెలియనట్లు పరిశీలిస్తానని చెప్పడం ప్రజల్ని మోసం చేయడమేనని అన్నారు.

రాజకీయ వ్యవహారంగా మారింది

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



పోలవరం విషయంలో ప్రభుత్వాల వైఖరి సరికాదని, ముఖ్యంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం రాజకీయ వ్యవహారంగా ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. ఉమ్మడిగా రాజకీయం చేస్తూ ప్రజల్ని తప్పుదారి పట్టించే విధంగా వ్యవహరించడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రం అడిగిన వివరాల్ని సమర్పించి ముందుకెళ్లాలని, కేంద్రం ప్రశ్నించిందని చెప్పి పనుల్ని నిలిపేస్తామనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పోలవరాన్ని పూర్తి చేస్తామని విభజన సమయంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం హామీనిచ్చిందని, దీని ప్రకారం పనులు వెంటనే పూర్తి చేయాలని కోరారు. చిన్న చిన్న సమస్యల పేరుతో పనులు నిలిపేయడం ఎంతవరకు శ్రేయస్కరమన్నారు. దీన్ని ప్రజలు కూడా హర్షించరని పేర్కొన్నారు. త్వరలోనే పోలవరం పర్యటనకు వెళ్తామని, వాస్తవాల్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

ఎదురు చూపులు

నిధుల విడుదలలో జాప్యం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోలవరం ప్రాజెక్టులో కేంద్రం ఆడుతున్న నాటకంలో నిధుల విడుదల విషయం మరోసారి బయటపడింది. ఇప్పటి వరకూ నిధులిస్తున్నామని చెబుతూనే మరోవైపు కొర్రీలు పెడుతోంది. ప్రాజెక్టు నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన నిధుల్ని ఇవ్వకుండా అంత ఖర్చు ఎందుకయ్యిందో చెప్పాలని నిలదీస్తోంది. 2015లో ప్రాజెక్టును రాష్ట్రానికి అప్పగించే సమయంలో అంత నమ్మకం ఉన్నట్లు ప్రకటించిన కేంద్రం, ఇప్పుడు పేచీలు పెట్టడం ఏమిటనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి 2010లో వేసిన అంచనాల ప్రకారం తాము నిధులిస్తామని చెబుతోంది. దీనిపైనే అనుమానాలు వ్

సంపాదకీయం

ప్రమాద ఘంటికలు

డెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(డిసిఐ)ను ప్రైవేటీకరిస్తారన్న ఆందోళనతో ఆత్మహత్య చేసుకుని ఒక ఉద్యోగి మరణించడం కలవరపరిచే పరిణామం. ఉద్యోగుల్లో నెలకొన్న భయాందోళనలకు ఈ సంఘటన అద్దం పడుతోంది. డిసిఐతో పాటు, వివిధ ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కొంతకాలంగా తీవ్ర స్థాయిలోనే నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రదర్శనలు, ధర్నాలు, నిరాహార దీక్షలతో పాటు సమ్మెలకూ దిగారు. లాభాల బాటలో ఉండి, దేశానికి ఎంతగానో సేవ చేస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించాలన్న ఆలోచనను మానుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. తాము పట్టిన కుందేలుకు మూడే కాళ్లన్న రీతిలో వ్యవహరిస్తున్న పాలకవర్గాలు ఏ మాత్రమూ వెనక్కి తగ్గడం లేదు. సరళీకరణ ఆర్థిక విధానాలలో భాగంగా కార్పొరేట్ల సేవలో తరించడానికే వారు కృతనిశ్చయులై ఉన్నట్టు కనిపిస్తోంది. ఉద్యోగి బలవన్మరణం పాలై రోజులు గడుస్తున్నా ఇంతవరకూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడం, సానుభూతిగా ఒక్క మాటా మాట్లాడకపోవడం దీనినే ధృవపరుస్తోంది. రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా రైతుల ఆత్మహత్యలు అతి సాధారణ సంఘటనలుగా మారిపోయాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 2013 నుండి ప్రతి ఏడాదీ 12 వేల మందికిపైగా రైతులు బలవన్మరణాల పాలవుతున్నారు. ఈ సంఖ్య ప్రతి ఏటా పెరుగుతూనే ఉంది. విద్య పైవేటీకరణ ఫలితంగా పెరిగిన ఒత్తిడితో ఎన్నో విద్యార్థులు అర్ధాంతరంగానే జీవితాలు ముగిస్తున్నాయి. కొద్దిరోజుల కిందట నిరుద్యోగుల ఆత్మహత్యలూ తెలుగు రాష్ట్రాల్లో చోటు చేసుకున్నాయి. ఇప్పడు ఏకంగా ప్రభుత్వరంగ సంస్థలోనే అటువంటి విషాద సంఘటన చోటు చేసుకుంది. గొలుసుకట్టుగా చోటు చేసుకుంటున్న ఈ పరిణామాల తీవ్రతను ప్రభుత్వాలు అర్థం చేసుకున్నట్టు కనిపించడం లేదు. వాస్తవానికి ఇవి ప్రమాద ఘంటికలను మోగిస్తున్నాయి.

డిసిఐనే ఉదాహరణగా తీసుకుంటే 1976లో 28 కోట్ల రూపాయల పెట్టుబడితో ప్రారంభమైన ఈ సంస్థ ప్రస్తుతం 6 వేల కోట్ల రూపాయల ఆస్తులను సంపాదించింది. సంస్థకు చెందిన వేలాది మంది ఉద్యోగులు సముద్రంపైనా, పోర్టుల వద్ద, డ్రెడ్జర్లలో విధులు నిర్వహిస్తున్నారు. వీరందరి సమిష్టి కృషి ఫలితంగా ఈ సంస్థ ఎప్పటికప్పుడు కొత్త వనరులను సమకూర్చుకుంటూ ఆర్థికంగా సమర్థవంతమైన పనితీరును కనబరుస్తోంది. పైవేటీకరణ మోజులో ఉన్న పాలకవర్గాలు లాభదాయకంగా ఉన్న ఈ సంస్థనూ కార్పొరేట్లకు తెగనమ్మాలనే నిర్ణయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 27 శాతం వాటాలను విక్రయించగా, మిగిలిన 73 శాతాన్ని ఒకేసారి పైవేటుకు కట్టబెట్టాలని నరేంద్రమోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆ సంస్థ ఉద్యోగులు కొద్దిరోజులుగా ఆందోళనలు చేస్తున్నా సర్కారుకు చీమకుట్టినట్టైనా లేదు. ఫలితంగా ఆ సంస్థ ఉద్యోగుల్లో తీవ్ర అభద్రత నెలకొంది. బ్యాంకులతో పాటు మిగిలిన ప్రభుత్వరంగ సంస్థలు, వాటిలోని ఉద్యోగుల పరిస్థితి ఇంతే! మరోవైపు యువత ఇదే రకమైన ఒత్తిడికి గురవుతోంది. ప్రభుత్వ ఉద్యోగాలు పూర్తిగా అవుట్‌సోర్సింగ్‌మయం అయిపోయాయి. శాశ్వత ఉద్యోగ నియామకాలు దాదాపుగా నిలిచిపోయాయి. రాష్ట్రానికి గుండెకాయగా చెప్పుకునే సచివాలయంలో సగానికి పైగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారంటేనే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఒక అంచనా ప్రకారం రాష్ట్రంలోని వివిధ శాఖల్లో దాదాపు 1.80 లక్షల మంది అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు ఉన్నారు. తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలంటూ వారు చేస్తున్న ఆందోళనలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పైవేటు రంగంలోనూ ఉపాధి అవకాశాలు అంతంతమాత్రంగానే ఉండటం, ఎప్పుడూ ఉద్యోగం ఊడుతుందో తెలియకపోవడం దీనికి కారణం. రాష్ట్రానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఒకరు పూణేలో ఆత్మహత్య చేసుకోవడాన్నీ మరచిపోలేం. సమాజంలో పెరుగుతున్న ఈ ఒత్తిడిని నివారించడానికి చర్యలు తీసుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దానికి భిన్నంగా వ్యవహరిస్తూ మరింత అస్థిరత్వంలోకి నెట్టివేస్తున్నాయి.

ఏ సమస్య పరిష్కారానికైనా ఆత్మహత్యలు మార్గం కావు. వ్యవసాయం గిట్టుబాటు కావాలన్నా, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడాలన్నా, పైవేటీకరణ మోజుతో ప్రభుత్వాలు అనుసరిస్తున్న దివాళాకోరు విధానాలను తిప్పికొట్టాలన్నా పోరాటాలే మార్గం. సంఘటితంగా జరిగే ఈ పోరాటాలే ప్రభుత్వాల దుందుడుకు విధానాలకు ముకుతాడు వేస్తాయి. మరెందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. అటువంటి పోరాటాల్లోకి అన్ని వర్గాల ప్రజలు కలిసి రావాలి. ప్రజాతంత్ర వాదులు, మేధావులు ఈ తరహా కార్యాచరణకు సహకరించాలి.

ఇదీ విషయం



ఓటుకొక్క నోటుతొడిగి
జనం నోళ్లు నొక్కుతుంటె
అంబేద్కర్ ఆత్మ నిండా
ఆవేదన నిండుతోంది!

నేతకొక్క రాజ్యాంగం
రాజ్యంలో నడుస్తోంది...
నిలదీసే వాడులేక
అరాచకం ప్రబలుతోంది!

- కొల్లూరు వెంకట్

చర్చ

'స్వచ్ఛందం' పేరిట నిర్బంధ భూసేకరణ

సమీక్ష

'స్వచ్ఛంద భూసేకరణ చట్టం' పేరుతో నవంబర్ 29న రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లు పార్లమెంటు ఆమోదించిన 2013 భూసేకరణ చట్టాన్ని సంపూర్ణంగా నిర్వీర్యం చేసి, రైతుల నుండి భూమిని బలవంతంగా గుంజుకోవడానికి చేసిన నిరంకుశ ప్రయత్నం. 2017 నవంబర్ 29న ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టి అది 2014 జనవరి 1 నుండి అమలులోకి వచ్చినట్లేనని పేర్కొనడం వెనక కూడా కుట్ర దాగి వుంది. పార్లమెంటు ఆమోదించిన 2013 చట్టం పీఠికలో 'పారిశ్రామికీకరణ, మౌలిక సదుపాయాల కల్పన, పట్టణీకరణ వంటి అవసరాల కోసం భూమి యజమానులకు, ఇతర బాధిత కుటుంబాలకు, కష్టం కనీస స్థాయిలో ఉండే రీతిలోను, రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన స్థానిక స్వపరిపాలన వ్యవస్థలు, మరియు గ్రామ సభలతో సంప్రదింపుల ద్వారా, మానవతా పూర్వక, భాగస్వామ్య పద్ధతిలో, పారదర్శకంగా వారి నుంచి భూమిని సేకరించడం.....' అని పేర్కొనబడింది. కేవలం భూ యజమాని మాత్రమే గాక భూ సేకరణవల్ల నష్టపోయే ప్రభావిత కుటుంబాలన్నిటికీ– అంటే ఆ భూమిపై ఆధారపడిన కౌలుదారులు, వ్యవసాయ కార్మికులు, చేతివృత్తిదారులు అందరికీ తగిన పరిహారం చెల్లించాలన్నది ఆ చట్టం స్ఫూర్తి. కాని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టం కేవలం భూ యజమానిని మాత్రమే కొంతమేరకు దృష్టిలో ఉంచుకున్నట్టు అనిపిస్తుంది.



బి తులసీదాస్

ఏదైనా భూమిని సేకరించాలంటే ప్రాథమికంగా గుర్తించడం మొదలు నోటిఫికేషన్ జారీ, గ్రామసభ నిర్వహణ, బాధిత కుటుంబాల రాతపూర్వక సమ్మతి వంటి అనేక అంశాలను 2013 భూసేకరణ చట్టం వివరంగా పేర్కొంది. ఆయా దశలకు మధ్య ఎంత వ్యవధి ఉండాలి, బాధితుల వినతులు, ఫిర్యాదుల సేకరణ, వాటిపై నిర్ణయాలు అనంతరమే అవార్డు వంటి అనేక విషయాలను నిర్దేశించింది. ఇలాంటి వాటన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం తుంగలో దొక్కి సర్వాధికారాలను జిల్లా కలెక్టర్లకు కట్టబెట్టింది. '..... తన సమక్షంలో హాజరైన వ్యక్తులందరూ విహితపరచిన రీతిలో వ్రాతపూర్వకముగా అంగీకరించినారని కలెక్టర్ సంతృప్తి చెందినట్టయితే ఎటువంటి తదుపరి విచారణ జరపకుండానే అవార్డు జారీ చేస్తారని....' సెక్షన్ 23 (ఎ)గా ఈ బిల్లులో చేర్చారు. కలెక్టర్ 'సంతృప్తి' చెందితే చాలు. ఎక్కడ, ఎంతైనా, ఎవరిదైనా భూమిని గుంజుకుంటారన్నమాట. ఇలా 'స్వచ్ఛంద' భూసేకరణ పేరు చెప్పి బలవంతపు భూసేకరణ చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వం శతాబ్దాల కిందటి రాజరికాన్ని గుర్తుకు తెస్తోంది కదా!

2013 చట్టం గుండెకు చిల్లు

సామాజిక ప్రభావ మదింపు నివేదిక, దాని ప్రాతిపదికగా గ్రామ సభ నిర్వహణ, అందులో ప్రయివేటు వారికిస్తే 80 శాతం, భూమి యాజమాన్యం ప్రభుత్వం పేరిట వుండే పిపిపి ప్రాజెక్టుకైతే 70 శాతం ప్రభావిత కుటుంబాలవారి రాతపూర్వక సమ్మతి పొందడం మున్నగునవి 2013 భూసేకరణ చట్టానికి గుండెకాయలాంటివి. భూసేకరణ మూలంగా జరిగే లాభనష్టాలను, భవిష్యత్తులో సంభవించే పరిణామాలను వివరించడంతోపాటు ప్రభావిత కుటుంబాలకు పునరావాస, పునర్నిర్మాణం ఎలా కల్పించేదీ సామాజిక ప్రభావ మదింపు నివేదికలో వివరిస్తారు. తద్వారా ప్రజలకు నిజానిజాలు అర్థం అవుతాయి. ప్రజలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించడానికి గ్రామ సభ కీలకంగా ఉపయోగపడుతుంది. అలాగే రాతపూర్వక సమ్మతి (వీడియో ఫిల్మ్ ద్వారా నిక్షిప్తం చేయడం) పొందాలనడం ప్రజాస్వామిక ప్రక్రియలో ఉన్నతమైన రూపం. రాష్ట్ర ప్రభుత్వం వీటన్నింటికీ చరమగీతం పాడడం పార్లమెంటు ఆమోదించిన చట్టాన్ని ఉల్లంఘించడమే గాక ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే!

ప్రభుత్వం నిర్దేశించిన విస్తీర్ణానికి పైబడి భూమిని ప్రయివేటు వ్యక్తులు కొనుగోలు చేసినప్పటికీ అందువలన ప్రభావితమయ్యే కుటుంబాల వారికి చట్ట ప్రకారం పునరావాస, పునర్నిర్మాణ సౌకర్యాలు కల్పించాలని 2013 చట్టంలోని 2 (2) (3) (ఎ), 46 సెక్షన్లు నిర్దేశిస్తున్నాయి. వాటిని అనుసరించి కేంద్ర ప్రభుత్వం గజిట్ నోటిఫికేషన్‌లో పట్టణ ప్రాంతాల్లో అయితే 20 హెక్టార్లు (సుమారు 50 ఎకరాలు), గ్రామీణ ప్రాంతంలో 40 హెక్టార్లు (సుమారు 100 ఎకరాలు) పరిమితిని విధించింది. అంటే ఎవరైనా ప్రయివేటు వ్యక్తులు పైన పేర్కొన్న పరిమితిని దాటి భూమిని సంబంధిత రైతుల నుండి నేరుగా కొనుగోలు చేస్తే ఆ యజమానికి డబ్బు చెల్లించడమేగాక ఆ భూమిపై ఆధారపడి జీవించే కౌలుదార్లు, వ్యవసాయ కార్మికులు, వృత్తిదార్లు, ఇతర పేదలకు పునరావాస, పునర్నిర్మాణ సౌకర్యాలను కూడా కల్పించాలి. 2013 చట్టం అంత స్పష్టంగానూ, విస్తృతంగానూ వర్తిస్తుందని పేర్కొంది. కానీ ప్రయివేటువారు సైతం అమలు చేయాలని నిర్దేశించిన సౌకర్యాలను సాక్షాత్తు రాష్ట్ర ప్రభుత్వమే తిరస్కరిస్తూ సవరణ తీసుకురావడం కేంద్ర చట్టాన్ని తోసి రాజనడమేగాక అమానుషం.

ఈ చట్టం 2014 జనవరి 1 నుండి అమలులోకి వస్తుందని పేర్కొనడం వెనుక కుట్ర దాగి వుందన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ తేదీ నిర్ణయానికి ప్రాతిపదిక ఏమిటో బోధపడడం లేదు. ఇప్పటి శాసనసభ ప్రాతినిధ్యం వహించే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2014 జూలై 2న ఏర్పడింది. పార్లమెంటు రూపొందించిన చట్టం 2013 సెప్టెంబర్ 27న గజిట్‌లో ప్రకటించబడింది. ఆ చట్టాన్ని అమలు చేయడానికి రూల్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం 2014 నవంబర్ 20న ప్రకటించింది. వీటన్నింటిలో ఏ తేదీని కాకుండా 2014 జనవరి 1 అని ఎలా నిర్ణయించారో మరి! అయితే భూసేకరణ చట్టాన్ని రాష్ట్రంలో



ఇలాంటి వాటన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం తుంగలో దొక్కి సర్వాధికారాలను జిల్లా కలెక్టర్లకు కట్టబెట్టింది. కలెక్టర్ 'సంతృప్తి' చెందితే చాలు. ఎక్కడ, ఎంతైనా, ఎవరిదైనా భూమిని గుంజుకుంటారన్నమాట. ఇలా 'స్వచ్ఛంద' భూసేకరణ పేరు చెప్పి బలవంతపు భూసేకరణ చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వం శతాబ్దాల కిందటి రాజరికాన్ని గుర్తుకు తెస్తోంది కదా!

సక్రమంగా అమలు చేయడం లేదనీ, దాని ప్రకారం బాధిత కుటుంబాలకు కల్పించవలసిన పునరావాస, పునర్నిర్మాణ సౌకర్యాలను ఏర్పాటు చేయడం లేదంటూ వివిధ కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయి. వాటిలో కొన్ని మధ్యంతర ఉత్తర్వులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కూడా వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆ కేసులను, మధ్యంతర ఉత్తర్వులను సైతం నిర్వీర్యం చేయాలనే ఈ వర్తింపు తేదీని నిర్ణయించినట్టు కనిపిస్తోంది.

పునరావాస, పునర్నిర్మాణాన్ని ఎగ్గొట్టడానికే!

భూసేకరణ సందర్భంలో సంబంధిత భూమి యజమానికి నష్టపరిహారం చెల్లించడం మాత్రమేగాక దానిపై ఆధారపడిన కుటుంబాలకు నష్టపరిహారం, పునరావాసం, పునర్నిర్మాణం కల్పించడం 2013 చట్టంలోని ప్రధానాంశం. పరిహారం నిర్ణయించడానికి ప్రాతిపదికలను, పునరావాస కల్పనకు ప్రామాణికాలను ఆ చట్టం స్పష్టంగా పేర్కొంది. అందుకు రెండు (5,6) అధ్యాయాలను, మూడు షెడ్యూళ్లను కేటాయించింది. పునరావాస, పునర్నిర్మాణ సౌకర్యాలు కల్పించడానికి బదులు ఏకమొత్తంగా కొంత డబ్బును చెల్లిస్తే సరిపోతుందని కొత్తగా 31ఎ సెక్షన్‌ను కొత్తగా చేర్చి రాష్ట్ర ప్రభుత్వం వాటన్నింటినీ ప్రభావ శూన్యం చేసింది. ఉదాహరణకు శ్రీకాకుళం జిల్లా వంశధార, కడప జిల్లా గండికోట ప్రాజెక్టుల బాధిత కుటుంబాలకు ఇంటి స్థలం, ఇంటి నిర్మాణంతో సహా పునరావాస, పునర్నిర్మాణం అన్నీ కలిపి కుటుంబానికి ఏకమొత్తంగా రూ.5 లక్షలు చెల్లించి ప్రభుత్వం చేతులు దులుపుకొంది. కొన్నిచోట్ల కేవలం ఇంటి స్థలానికే ఆ డబ్బంతా ఖర్చు పెట్టాల్సి వస్తోంది. చట్టం ప్రకారం నిర్వాసితులకు ఐదు సెంట్లు ఇంటి స్థలం, అందులో ఇల్లు నిర్మించి ఉచితంగా ఇవ్వడమేగాక ఆ కాలనీకి అన్ని మౌలిక వసతులు, సౌకర్యాలు ప్రభుత్వమే కల్పించాలి. వీటన్నింటికీ మంగళం పాడి నిర్వాసితుల మొహాన రూ.5 లక్షలు కొట్టేసి ప్రభుత్వం వారిని వీధిన పడేసింది. 2013 చట్టంలో అన్ని నిబంధనలు ఉండగానే ఇంత కర్కశంగా వ్యవహరించిన ప్రభుత్వం... కొత్తగా తీసుకొచ్చిన చట్టంలో 'ఏకమొత్తంగా కొంత డబ్బు' అని పేర్కొన్నందున నిర్వాసితులకు మొండి చెయ్యే మిగులుతుంది.

భూ యజమానికి ఏకమొత్తంలో పరిహారం ఇస్తామని కొత్త చట్టంలో ప్రభుత్వం పేర్కొంటున్నది. దాన్ని నమ్మి భూయజ మానులు మాకు ఫరవాలేదనుకుంటే పప్పులో కాలేసినట్టే! ఇప్పుడు బాధిత కుటుంబాలన్నీ కలిసి ప్రతిఘటించిన సందర్భాల్లోనే భూమి యజమానికి కొంత మెరుగైన పరిహారం లభిస్తోంది. డి పట్టా, అటవీ హక్కు పత్రాలతోసహా ఎలాంటి ఆధారాలున్నా పరిహారం లభిస్తోంది. అవి లేకున్నా సంబంధిత భూమి అనుభవంలో వున్న పేదలకూ ఎంతో కొంత పరిహారం దక్కుతోంది. పట్టా భూమిగల యజమానులు ఒంటరిపాట యితే ఆ ఉమ్మడి శక్తి కోల్పోతారు గనుక అప్పుడు ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించవచ్చు. కొందరికి నష్టపరిహారం దిగకోస్తుంది. ఇంకొందరికి ఎగ్గొట్టే ప్రమాదముంది. కలెక్టర్ 'సంతృప్తి' చెందితే చాలు... ఇక అంతే సంగతి. పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత ప్రజానీకాన్ని, ప్రధానంగా గిరిజనులనూ ఈ సవరణ పేరిట సర్కారు మోసగించే ప్రమాదముంది. ప్రజలారా బహుపరాక్!

తరతరాలుగా భూమిని నమ్ముకొని బతుకుతున్న రైతులు, కౌలుదార్లు, వ్యవసాయ కార్మికులకు, అక్కడి వృత్తిదార్లు, ఇతర పేదల పొట్ట కొట్టి, నేలతల్లిని సంపన్నులకు కట్టబెట్టే ప్రభుత్వ కుట్రను ప్రజలు అర్థం చేసుకోవాలి. భూ లూటికి వ్యతిరేకంగా సాగుతున్న ఆందోళనలు, ఉద్యమాలు మరింత విస్తరించాలి. భూసేకరణ బాధిత ప్రజానీకానికి అండగా ప్రజాస్వామిక వాదులు నిలవాలి. రాష్ట్ర ప్రజలకు హానికరంగానూ, కేంద్ర చట్టం స్ఫూర్తికి వ్యతిరేకంగానూ వున్న ఈ సవరణ బిల్లును రాజ్యాంగ కోవిదునిగా పేర్కొనబడుతున్న భారత రాష్ట్రపతి తిరస్కరిస్తారా? వేచి చూడాల్సిందే!

జన వాక్యం

పాదయాత్ర తీర్థయాత్ర కాదు



పాదయాత్రకు ఓ చరిత్ర ఉంది. ఇది ఈ రోజుది కాదు. క్రీస్తుకు పూర్వం గౌతమ బుద్ధుడు భార్యా బిడ్డలను వదిలి అష్టాంగ మార్గాన్ని అనుసరించాడు. ప్రజలకు ధర్మ మార్గాన్ని బోధించేందుకు పాదయాత్రను ఎంచుకొన్నాడు. అదే బాటలో మాజీ ప్రధాని చంద్రశేఖర్ 'యంగ్ టర్క్' పేరుతో కొంతమంది యువకులను సమీకరించి కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఆ తరువాత వినోభాబావె భూ సంస్కరణల కోసం పాదయాత్ర చేసి, విజయం సాధించారు. ఇక మన రాష్ట్రంలో మాజీ ముఖ్య మంత్రి రాజశేఖర్‌రెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాదయాత్రలు చేసి సఫలులైనవారే. ఇదే క్రమంలో మాదిగ హక్కుల దండోరా నాయకులు మంద కృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోరుతూ పాదయాత్ర చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం వామపక్ష నాయకులు అనేక సార్లు పాద యాత్రలు చేయడం మనకు తెలుసు. ప్రస్తుతం ప్రతిపక్ష నేత వై.ఎస్. జగన్ పాదయాత్ర ప్రారంభించారు. పై సందర్భాలన్నీ పరిశీలిస్తే ప్రజల కోసం కాకుండా చేసిన పాదయాత్రలు పదవులు తెచ్చి పెట్టాయి. అదే సందర్భంలో వారి సమస్యలు గాలికి వదలి వేయబడ్డాయి. పదవి కోసం పాదయాత్రలు చేస్తున్న నాయకులు ప్రజల ముందు ఏదైతే ప్రమాణం చేస్తున్నారో అదే ఆ పార్టీ మేనిఫెస్టో కావాలి. అప్పుడే విలువలతో కూడిన విద్య, ప్రజలందరికీ సమాన అవకాశాలు అందుతాయి. మైదాన ప్రాంతం లాగే, ఏజెన్సీలో కూడా సరైన వైద్యం అందించి ప్రజల ప్రాణాలు కాపాడితేనే, ఆ పాదయాత్రలు ప్రజల కోసం చేసినవి అవుతాయి.

దుగ్గినపల్లి ఎజ్రాశాస్త్రి, కవి, సాహిత్య విమర్శకులు, ఈ మెయిల్ ద్వారా.

కార్పొరేట్ల కనుసన్నల్లో ప్రభుత్వాలు

ప్రపంచ పారిశ్రామికవేత్తల 8వ వార్షికోత్సవ సదస్సు హైదరాబాద్‌లో మూడు రోజులపాటు ఆర్భాటంగా జరిగింది. అమెరికా – భారత ప్రభుత్వాలు ఉమ్మడిగా ఈ సదస్సును నిర్వహించాయి. పెట్టుబడి విస్తరణకు అవసరమైన నూతన వ్యాపార మార్గాలను అన్వేషించడం, పెట్టుబడిదారులకు ప్రస్తుతం ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి లాభాలు పెంచుకోవడం ప్రధాన లక్ష్యంగా ఈ సదస్సులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం, ప్రయివేటు పెట్టుబడిదారుల మధ్య కీలక సంబంధాలను ఏర్పాటు చేయడమే ముఖ్య ఉద్దేశం. ఈ సదస్సులో ఎంచుకున్న కీలక రంగాలు, మోడీ ప్రభుత్వ విధానాలు కలిపి చూస్తే మన దేశంలో కీలక రంగాల్లో విదేశీ పెట్టుబడులకు తలుపులు బార్లా తెరవబోతున్నారని అర్థం అవుతుంది. అభివృద్ధికి నాలుగు రంగాలు కీలకమని ఈ సదస్సు గుర్తించింది. 1. ఎనర్జీ– ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, 2. ఆరోగ్యం– లైఫ్ సైన్స్, 3. ఫైనాన్షియల్ టెక్నాలజీ–డిజిటల్ ఎకానమీ, 4. మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్. వీటిలో పెట్టుబడులు పెట్టడానికి, లాభాలు సంపాదించడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రపంచ పెట్టుబడిదారీ వర్గం నిర్ధారణకు వచ్చింది. రాబోయే కాలంలో ఈ రంగాల్లోకి బహుళజాతి కంపెనీలు ప్రవేశించబోతున్నాయన్నమాట.



మోడీ దత్త పుత్రికగా ప్రచారం చేస్తున్న 'స్టార్టప్ ఇండియా' ప్రాజెక్టులో ప్రతి 10 కంపెనీలలో 9 కంపెనీలు ఫెయిల్ అయ్యాయి. అయినా పాలకులకు జ్ఞానోదయం కావడం లేదు.

ఈ ప్రపంచ పారిశ్రామికవేత్తల సదస్సు వల్ల మన దేశంలో విరివిగా పరిశ్రమలు వచ్చి మన నిరుద్యోగ సమస్య ఏమైనా తీరుతుందా లేక మన దేశ అభివృద్ధికి ఇది తోడ్పడుతుందా అంటే అటువంటి దానికి ఆస్కారమే లేదు. నూతన టెక్నాలజీ, ఆటోమేషన్ ద్వారా రూ. వేల కోట్ల పెట్టుబడులు వచ్చినా ఉద్యోగాలు మాత్రం వేళ్ళ మీద లెక్కించాల్సిందే. ఇలాంటి సదస్సులు కార్పొరేట్ వ్యాపారుల సంపదను అనేక రెట్లు పెంచి వారిని కుబేరులుగా మారుస్తాయి తప్ప సాధారణ ప్రజల జీవితాలను కాదు. ఇలాంటి సదస్సులు నిర్వహించి కార్పొరేట్ కంపెనీల సంపద పెంచే సి.ఇ.ఓ. పాత్రలను మన ప్రభుత్వాలు పోషిస్తున్నాయి. ఒక్క శాతం ప్రజల ప్రయోజనాల కోసం 99 శాతం ప్రజల ప్రయోజనాలను పణంగా పెడుతున్నారు.

హైదరాబాద్ నగరంలో ప్రపంచ పారిశ్రామికవేత్తలు పర్యటించే ప్రాంతంలో రోడ్లు, ఫ్లైఓవర్లను అందంగా ముస్తాబు చేశారు. గుంతల రోడ్లు పోయి నాజూకు రోడ్లు వచ్చి, రోడ్డుకు ఇరువైపులా అందమైన పెయింటింగులతో చూడముచ్చటగా తయారు చేశారు. కాని మిగిలిన బస్తీలు, వాడల పరిస్థితి ఏంటి? అవి ఏం పాపం చేశాయి? హైదరాబాద్ అంటే ప్రపంచ పరిశ్రమాధిపతులు తిరిగే ప్రాంతం మాత్రమేనా? మరి మిగిలిన ప్రాంతం దానిలో భాగం కాదా? గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇలానే చేశారు. అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్‌క్లింటన్ హైదరాబాద్ పర్యటనకు వచ్చిన సందర్భంగా చంద్రబాబు ప్రభుత్వం కనీసం రోడ్ల మీద అడుక్కొనే వాళ్ళను కూడా కనిపించనీయలేదు. క్లింటన్ పర్యటన పూర్తయ్యే వరకు బిచ్చగాళ్ళందరిని బలవంతంగా శివారు ప్రాంతాలకు తరలించింది. ప్రధాని, ముఖ్యమంత్రి పర్యటనల్లోనూ ఇదే తంతు. ఒక గ్రామం పర్యటిస్తారంటే చాలు... అయ్యవార్లు వచ్చే రహదారులు గుంతలు లేకుండా ఆగమేఘాల మీద నున్నగా తయారవుతాయి. కానీ పక్కనున్న రోడ్ల గుంతల్లో చారెడు మట్టి కూడా పోయరు. తమకు ఓట్లు వేసి అధికారం అప్పగించిన కోట్లాది ప్రజానీకానికి కనీస సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వాలకు నిధుల కొరత వస్తుందిగానీ సంపన్నుల కోసం రూ. వేల కోట్ల ప్రజాధనాన్ని విచ్చలవిడిగా ఖర్చు చేయడానికి ఏలోటూ కనిపించడంలేదు పాలకులకు. మరో ముఖ్యమైన అంశం కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులు మాత్రమే ఉపన్యాసకులుగా ఉన్న ఈ సదస్సులో ఆర్.ఎస్.ఎస్. అనుబంధ శాఖ అయిన 'భారతీయ శిక్షణా మండల్' జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శి ముఖుల్ ఖనేత్కర్‌కు ఉపన్యాసకుడిగా అవకాశం కల్పించడం. ఇది దేశంలో బలపడుతున్న హిందూత్వ కార్పొరేట్ అనుబంధానికి నిదర్శనం. హిందూత్వ శక్తులు దేశభక్తి పేరుతో ప్రజలకు గంతలు కట్టి కార్పొరేట్ల ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తున్నారనడానికి ప్రత్యక్ష సాక్ష్యం.

విదేశీ పెట్టుబడుల వల్ల పరిశ్రమలు, ఉద్యోగావకాశాలు వస్తాయని ప్రభుత్వాలు చేస్తున్న ప్రచారం వాస్తవం కాదు. సిఐఐ వివరాల ప్రకారం 2012–16 మధ్య కాలంలో దేశంలో 61 వేల పరిశ్రమలు మూతపడ్డాయి. లక్షలాది మంది ఉపాధి కోల్పోయారు. ఆంధ్ర రాష్ట్రంలో జూట్ మిల్లులు, చక్కెర పరిశ్రమలతోపాటు 105 యూనిట్లు మూతబడ్డాయి. వేలాది మంది కార్మికులు రోడ్డున పడ్డారు. ఏటా భాగస్వామ్య సదస్సులు నిర్వహిస్తూ లక్షల ఉద్యోగాలు కల్పిస్తున్నామని చెబుతున్న చంద్రబాబు ప్రభుత్వ ప్రకటనలు అసత్యాలని తేలిపోయింది. ఒక వైపు ఉన్న పరిశ్రమలు మూత వేస్తూ కార్మికులను గెంటివేస్తున్నారు. మరోవైపు కొత్త పరిశ్రమలు పెట్టి ఉద్యోగాలు కల్పిస్తామంటున్న పాలకుల మాటలు ప్రజలను మభ్యపుచ్చడానికే. 'ఈజ్ ఆఫ్ డూయింగ్'లో మన దేశం 130వ స్థానం నుండి 100 స్థానానికి చేరిందని మోడీ గర్వంగా చెప్పుకొంటున్నారు. అంటే ఎఫ్.డి.ఐ.లకు అనువైన వాతావరణం కలిగించడానికి పోటీ పడుతున్నాం! ఇటీవల బిల్‌గేట్స్ రాష్ట్ర పర్యటన సందర్భంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అంటే దేశంలోని అన్ని రంగాలను బహుళజాతి కంపెనీలకు అప్పజెప్పి మన వనరులను దోచిపెట్టడానికి అన్ని రకాలుగా పూనుకుంటున్నారు. కార్పొరేట్లు ప్రయోజనాలకు అనుగుణంగా ప్రభుత్వాలు, హిందూత్వ శక్తులు, మీడియా తమ ఎజెండాను, లక్ష్యాలను నిర్దేశించుకుంటున్నాయి. బలమైన ప్రజాపోరాటాలే ఆ ఎజెండాలను మార్చగలవు.

(రచయిత సెల్: 9490098433)




జె ప్రభాకర్

బిజెపి రాజకీయం ఈ సారి పని చేస్తుందా?



అభివృద్ధికి ఒక నమూనాగా గుజరాత్ రాష్ట్రాన్ని చూపించి 2014లో మోడీ ప్రధానమంత్రి అయ్యారు. ఇప్పుడు గుజరాత్‌లోనే ఎన్నికలు జరుగుతున్నాయి. దేశమంతటా ఆనాడు పని చేసిన అభివృద్ధి మంత్రం ఇప్పుడు గుజరాత్‌లో పని చేయడంలేదు. దాంతో బిజెపి క

jeevanapageps@gmail.com



ఈ డాక్టర్ చేతిలో హృదయం పదిలం

సాధారణంగా ఎక్కడైనా చిన్న శస్త్రచికిత్స జరగాలన్నా.. ఆ ఆపరేషన్ చేసే డాక్టర్‌కు మరొక అనుభవమున్న సర్జన్ తోడుగా ఉండాలి. ఎంతటి అనుభవమున్నాగానీ ఒక్కరిగా ఏ డాక్టరూ శస్త్రచికిత్సలు చేయడానికి ఇష్టపడరు. దీనికి అతీతంగా ఆ వైద్యుడు ఇప్పటిదాకా శతాధిక ఆపరేషన్లను పూర్తిచేసి.. ఎందరి జీవితాల్లోనో వెలుగులు నింపారు. అదీ అరకొర పరికరాలు.. సిబ్బంది ఉన్న ఓ ప్రభుత్వ ఆసుపత్రిలో.. గుండె ఆపరేషన్లు చేయడం అంటే మాటలుకాదు. కానీ, ఆయన చేతిలో పడి ఎన్నో హృదయాలు పదిలమయ్యాయి. కొత్త ఉత్సాహాన్ని నింపుకుని నిండుగా జీవిస్తున్నాయి. ఆ వైద్యుడే కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ సి. ప్రభాకర్‌రెడ్డి. కర్నూలు సర్వజన వైద్యశాలలో ఇప్పటిదాకా చేసిన 145కు పైగా గుండె ఆపరేషన్లలో ఒక్కటి కూడా విఫలం కాకుండా విజయవంతంగా పూర్తిచేశారు ఆయన. ఒక ప్రభుత్వ ఆసుపత్రిలో ఇన్ని గుండె ఆపరేషన్లు చేయగలగడమా? అది ఎలా సాధ్యమైంది.. అంటారా? అది తెలుసుకోవాలంటే.. ఆయన అనుభవాన్ని ఒక్కొక్కటిగా వినాలి. పేదలపట్ల ఆయనకున్న హృదయపు తడిని, సవ్వడిని వినాలి.. చూడాలి.. పదండి!!

సొంతూరు అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం వెలమకూరు. నైతువారీ కుటుంబం. తల్లిదండ్రులు సి.నర్సిరెడ్డి, మల్లమ్మ. ఇంటర్మీడియట్ వరకూ తాడిపత్రిలో చదువుకున్నారు. 1988లో ఎంబిబిఎస్, 1992లో ఎంఎస్ కర్నూలు మెడికల్ కళాశాలలో పూర్తిచేశారు. ఎంసిఎస్ హైదరాబాద్ గాంధీలో పూర్తయ్యింది. వైద్య విద్య పూర్తయ్యాక కేరళలోని చిత్ర ఇనిస్టిట్యూట్ ఆఫ్ త్రివేండ్రంలో కొంతకాలం పని చేశారు. భార్య కూడా మెడిసిన్ చదివారు.

అలా.. ఆలోచన మొదలై

'విశాఖలో పనిచేస్తున్నప్పుడు 23 ఏళ్ల గిరిజన యువతికి ఓపెన్ హార్ట్ ఆపరేషన్ విజయవంతంగా పూర్తిచేశాను. గిరిజన ప్రాంతాల్లో ఉండేవాళ్లకు మన భాష అంతగా తెలియదు. కొన్నిరోజుల తర్వాత ఆమెను చూసేందుకు వెళ్లాను. ఎందుకో ఆమె నన్ను చూసి దూరంగా వెళ్లిపోయింది. నాకేం అర్థంకాలేదు. ఎందుకలా వెళ్తుందని అదే ప్రాంతంలో పనిచేసే ఓ నర్సును అడిగితే 'ప్రాణం పోశారు కదా.. మీరంటే వారికి దేవుడితో సమానం సార్! అందుకే ఆ అమ్మాయికి అంత గౌరవం' అని చెప్పారామె. వైద్య వృత్తిని నిబద్ధతతో చేస్తే సమాజం ఎంత గౌరవిస్తుందో ఆ నిమిషం తెలుసుకున్నాను. ఇంకేదో చెయ్యాలని అప్పుడే ఓ ఆలోచన వచ్చింది.

ఒక్కడివే కదా.. కష్టం కదా అన్నారు!

'వేరే ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తుండగా నా భార్య కోరిక మేరకు మెడిసిన్ చదివిన కర్నూలులోనే సేవ చేయాలని ఓ నిర్ణయానికి వచ్చాను. అలా తిరిగి 2014 డిసెంబర్‌లో కర్నూలు ప్రభుత్వాస్పత్రికి వచ్చాను. అయితే, సరైన సౌకర్యాలు లేక ఏడాదిన్నర పాటు ఎలాంటి ఆపరేషన్లూ చేయలేదు' అంటూ ఆ రోజులను గుర్తు చేసుకున్నారు డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి. అయితే, సంబంధిత అధికారుల సహకారంతో సూపర్ స్పెషాలిటీ బ్లాక్‌లోని యూరాలజీ విభాగాన్ని ఖాళీ చేయించారు. కార్డియోథొరాసిక్ ఆపరేషన్లు చేయడానికి కావల్సిన సౌకర్యాల కోసం పట్టుదలతో కృషి చేశారు. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో, నాయకుల చుట్టూ తిరిగి అక్కడి పరిస్థితిని వివరించారు. 'ఒక్కడివే ఉన్నావు. ఎక్కడ సాధ్యమవుతుంది?' అని అడిగిన వారికి సహకారం అందిస్తే సాధిస్తానని చెప్పారు ప్రభాకర్‌రెడ్డి.

ఆరోగ్యశ్రీ నుంచి సిబ్బందిని, ఎపిఎంఎస్ఐడిసి ద్వారా పరికరాలను, నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఎన్‌సిడిపి) నిధుల నుంచి కొన్ని



సౌకర్యాలను, డిఎంహెచ్‌ఒతో చర్చలు జరిపి ఒక్కొక్కటిగా నిధులు సమీకరించుకుని.. కార్పొరేట్ ఆస్పత్రిని తలదన్నే స్థాయిలో కార్డియోథొరాసిక్ విభాగాన్ని ఇక్కడ నిర్మించగలిగారు ప్రభాకర్‌రెడ్డి. ఇందుకోసం దాదాపు రూ.12 లక్షల వరకూ వ్యక్తిగతంగా ఖర్చు పెట్టారు. అపరేషన్లు చేయడానికి అనువుగా ఆధునికమైన మాడ్యులార్ ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేశారు. దీనికి బ్యాక్టీరియా చొరబడకుండా చేసే యాంటి బ్యాక్టీరియల్ కోటింగ్ లండన్ టెక్నాలజీతో చేయించారు. అలా ఒక్క ఏడాదిలో అంటే 2016 సెప్టెంబర్ నుంచి 2017 సెప్టెంబర్ వరకూ 145కు పైగా గుండె ఆపరేషన్లు చేశారు. ఇందులో పెద్దపెద్ద ఆసుపత్రులు సైతం భయపడి చేయలేమని తెగేసి చెప్పిన సీరియస్ కేసులూ ఉన్నాయి. అలాగే బైపాస్, డబుల్, ట్రిపుల్ వాల్వు ఆపరేషన్లూ ఉన్నాయి. ఇలా ఏడు నెలల వయసున్న చిన్నారి నుంచి 80 ఏళ్ల వృద్ధుల వరకూ ఈయన చేతి చలవ వల్ల కొత్త జీవితాన్ని పొందారు.. పొందుతున్నారు.

'ఈ క్రమంలో కొంత అధ్యయనం, పరిశీలన కోసం ఒకసారి బెంగళూరులోని అపోలో ఆస్పత్రికి యాజమాన్యం అనుమతితో వెళ్లాను. అయితే, అక్కడ ఆపరేషన్ థియేటర్‌లోకి నన్ను రానీయలేదు. అందుకే, పట్టుదలతో జర్మనీ వెళ్లాను. జర్మనీలో లిప్‌జిగ్‌లో ఫెడరిక్ మోర్ అనే వైద్యుడి సహకారంతో రెండు వారాల పాటు ఉండి 'మినిమల్లి ఇన్‌వెజిల్ కార్డియాక్ సర్జరీ (ఎంఐసిఎస్)' ఎలా చేయాలో నేర్చుకున్నాను. ఇది బాగా డబ్బున్న వాళ్లు మాత్రమే చేయించుకోగల సర్జరీ. ఆరు లక్షల నుంచి పది లక్షల రూపాయల వరకూ ఖర్చవుతుంది. అలాంటిది లక్ష్మీ అనే ఒక పేద గొర్రెల కాపరికి చేశాను. ఇది నాకెంతో సంతృప్తినిచ్చిన విషయం. ఎందుకంటే, ఎలాంటి ఖరీదైన వైద్యమైనా పేదవాడికి చేరాలి. ఇదే నా సంకల్పం' అంటారు డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి.

ఇన్‌పుట్స్: పాణుగంటి చంద్రయ్య, కర్నూలు

అందరికీ వైద్యం అందాలి!




వైద్యుడిగా బయట పనిచేస్తే లక్షల రూపాయలు సంపాదించవచ్చు. కానీ, నాకు డబ్బు సంపాదించాలనే ఆశ లేదు. ప్రభుత్వం ఇచ్చే జీతం సరిపోతుంది. ఎప్పుడూ కేసులు అధ్యయనం, ఆపరేషన్లు చేయడమే పనిగా పెట్టుకున్నాను. సొంత క్లినిక్ లేదు. బయట ఆస్పత్రుల్లో కన్సల్టెంటుగానూ వెళ్ళను. నా విన్నపం ఒక్కటే, ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌లో ప్రజావైద్యం కోసం నిధులు పెంచాలి. ప్రభుత్వ ఆస్పత్రులను వికేంద్రీకరణ చేసి, అవసరమయ్యే సిబ్బందిని నియమించాలి. ఆస్పత్రులను అటానమస్ చేయాలి. విదేశాల్లో మాదిరిగా నేషనల్ హెల్త్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. అలా చేస్తే పేదలకు మెరుగైన వైద్యం అందుతుంది.

డాక్టర్ సి.ప్రభాకర్‌రెడ్డి,
కర్నూలు సర్వజన వైద్యశాల.
ఫోన్: 9440293934

తల్లిలాంటి వెల్లుల్లి

పరగడుపునే వెల్లుల్లి తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని ఎప్పటికప్పుడు పరిశోధనలు రుజువు చేస్తూనే ఉన్నాయి. తల్లి తన బిడ్డలను ఏవిధంగా కాపాడుకుంటుందో వెల్లుల్లీ అలాగే అనేక రోగాల బారి నుంచి మనల్ని బయటపడేస్తుంది.

- ఇది సహజ యాంటీ బయాటిక్‌గా పనిచేస్తుంది. అల్పాహారం తినకముందే రెండు వెల్లుల్లిపాయల్ని తింటే కడుపులోని చెడు బ్యాక్టీరియా నశిస్తుంది.
- అధిక రక్తపోటు కలిగిన వాళ్లకు వెల్లుల్లి దివ్యౌషధం. రోజూ క్రమం తప్పకుండా తింటే హైబీపీ నియంత్రణలో ఉంటుంది.
- కాలేయం, పిత్తాశయం పనితీరును మెరుగుపరిచే రసాయనాలు వెల్లుల్లిలో ఉన్నాయి. కడుపులోని సమస్యల్ని తగ్గిస్తుంది. ముఖ్యంగా జీర్ణప్రక్రియల్ని చురుగ్గా ఉంచడంతో వ్యర్థాలను బయటికి పంపే ప్రక్రియకు దోహదపడుతుంది వెల్లుల్లి. ఆకలినీ పెంచుతుంది.
- మానసిక ఒత్తిళ్లు, డిప్రెషన్, గ్యాస్ట్రిక్ సమస్యలకు చక్కటి విరుగుడు. కొన్ని రకాల క్యాన్సర్ల నిరోధానికీ పనికొస్తుంది.
- న్యుమోనియా, ఆస్తమా, దగ్గు, బ్రాంకైటిస్, లంగ్ ఇన్‌ఫెక్షన్స్ వంటి వాటికి అడ్డుకట్ట వేస్తుంది. టీబీ బాధితులూ తప్పనిసరిగా వెల్లుల్లిని తింటే మంచిది.
- అయితే వెల్లుల్లితో ఇన్నేసి ఉపయోగాలు ఉన్నప్పటికీ, కొందరికి ఇది తింటే పడదు. చర్మం మీద అలర్జీ వస్తుంది. ఇంకొందరికి శరీరం ఉన్నట్టుండి వేడి చేస్తుంది. తలనొప్పి కూడా వస్తుంది. ఇటువంటి వాళ్లు వెల్లుల్లిని తినకూడదు. ★



నూడిల్స్ అమ్మిన షూటర్



ప్రపంచంలో అత్యంత ధనిక క్రీడాకారులు భారతదేశంలో ఉన్నారంటే ఆశ్చర్యపోనక్కరలేదు. ఇలాంటి పరిస్థితి ఉన్న భారతదేశంలో అత్యంత పేద క్రీడా ఛాంపియన్లూ లేకపోలేదు. అలాంటి క్రీడాకారిణే 21 సంవత్సరాల పుష్పా గుప్తా. షూటింగ్‌లో జాతీయస్థాయి మెడల్స్ సాధించిన గుజరాత్‌కు చెందిన ఈ మహిళా షూటింగ్ ఛాంపియన్. ప్రస్తుతం నూడిల్స్ బండి పెట్టుకుని బతుకుతుంది. గ్రౌండ్‌లో గన్ పట్టుకుని ప్రాక్టీస్ చేస్తూ ఉండాల్సిన తరుణంలో గరిటె పట్టుకొని రోడ్ పక్కన నూడిల్స్ అమ్ముతోంది.

ఇప్పటికి నాలుగేళ్ల క్రితం అంటే 2013లో ఆమె కాలేజ్‌లో చదువుకుంటున్నప్పుడు షూటింగ్‌పై ఉన్న ఇష్టంతో షూటర్‌గా ప్రయత్నించాలని అనుకుంది. దాని కోసం ఆమె నేషనల్ కేడిట్ కార్ప్స్‌లో చేరింది. దానివల్ల ఆమెకు షూటింగ్ చేసే అవకాశం వచ్చింది. ఆర్థికంగానూ అమె కొనలేని గన్స్ ఎన్‌సీసీ ద్వారా పొందింది. కొన్ని మెడల్స్‌ను సంపాదించింది. ఎన్‌సీసీ ఇచ్చే సహకారం పూర్తయిన తర్వాత తిరిగి పుష్ప పరిస్థితి మొదటికొచ్చింది. తన తండ్రి కూడా ఏమీ చేయలేకపోయాడు. చదువు మానేసి కుటుంబానికి సహాయంగా ఉండమని చెప్పాడు. అప్పటి నుంచే నూడిల్స్ అమ్మడం ప్రారంభించింది. ఆమె సాధించిన మెడల్స్ బతకడానికి ఆర్థికంగా ఆదుకోలేకపోయాయి. కనీసం తన అవసరాలూ తీర్చుకోలేనంత పేదరికంలో ఈ ఛాంపియన్ షూటర్ అతి సాధారణ జీవితాన్ని కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. షూటింగ్‌లో కొనసాగటానికి ఎంతో డబ్బు ఖర్చవుతుంది. ఈ క్రీడకు కావాల్సిన పరికరాలు కొనడానికి లక్షల్లో ఖర్చుచేయాలి. అయితే తనలో ఆత్మవిశ్వాసం మాత్రం తగ్గిపోలేదు. సమాజానికి తెలియజేయాలనో, ప్రతిభ ఉన్న వారి పరిస్థితిని గుర్తించమనో తెలియదుగానీ తాను సాధించిన మెడల్స్‌నే బండికి వేలాడదీసింది. అయితే వీటిని చూసే ఆమె నూడిల్స్ బండికి గిరాకీ పెరిగిపోయింది. అలా ఆమె నూడుల్స్ సెంటర్‌కు వెళ్లిన ఓ వ్యక్తి సోషల్ మీడియాలో పుష్ప గురించి పోస్ట్ చేశాడు. అది కాస్తా సోషల్ మీడియాలో పచార్లు కొట్టింది. అది ఎంత స్థాయికి వెళ్లిందంటే చివరకు అధికారులలో చలనం తీసుకొచ్చింది.

సోషల్ మీడియాలో వైరల్‌గా పాకిపోయిన ఈ వార్త తెలుసుకున్న గుజరాత్ రాష్ట్ర ఎరువుల కార్పొరేషన్ సంస్థ పుష్పకు ఉద్యోగం ఇస్తున్నట్లు ప్రకటించింది. మధ్యలోనే ఆపేసిన చదువును మళ్ళీ కొనసాగించాలని, షూటర్‌గా భవిష్యత్తులో ప్రాక్టీస్ చేసుకోవడానికి ప్రోత్సాహం ఇస్తామని ఆ సంస్థ ముందుకు వచ్చింది. గొప్ప ప్రతిభను, ఆమె కథను ప్రపంచానికి తెలియజేసేలా సోషల్ మీడియా ద్వారా ఇదంతా చేసిన ఆ వ్యక్తిని గుజరాత్ ప్రభుత్వం అభినందించింది. రోజూ ఎన్నో లైక్స్, పోస్ట్స్, షేర్స్‌తో సోషల్ మీడియాలో కాలం గడిపే వాళ్ల కోకొల్లలు. కానీ సోషల్ మీడియా ద్వారా ఇలాంటి ప్రతిభ ఉన్నవారిని ప్రోత్సహించే ఆలోచన చేసేవారు ఉంటే పుష్పలాంటి ఎందరో వెలుగులోకి వస్తారు. ★



మీ కోసం



రోజూ కప్పు ఉడకబెట్టిన శనగలు తింటే.. రక్త సరఫరా మెరుగుపడి బీపీ నియంత్రణలో ఉంటుంది.

శ్రీవారి సౌరభం

కోరిక కొన్నాళ్ళు బతికిస్తుంది.. ఆశ చచ్చేదాక బతికిస్తుంది.. కానీ ఆశయం మాత్రం చావే లేకుండా చేస్తుంది..!!

సెన్సెక్స్ ⬇ 205
32,597

నిఫ్టీ ⬇ 74
10,044

రూపాయి ⬇ 13 పై॥
అమెరికా డాలరుకు రూ.
64.51



। ఆపాచీ ఆర్‌ఆర్ 310..

టివిఎస్ మోటార్ కంపెనీ బుధవారం మార్కెట్లోకి టివిఎస్ అపాచీ ఆర్‌ఆర్ 310ను విడుదల చేసింది. దీని ధర రూ.2.05 లక్షలుగా నిర్ణయించింది. దీన్ని అభివృద్ధి చేయడానికి ఆ కంపెనీ రెండేళ్లు కాలం తీసుకుంది.

। సింక్రోనీ నీటి సౌకర్యం..

ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ సింక్రోనీ ఫైనాన్షియల్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లోని 32వేల మందికి పైగా ప్రజలకు తాగునీటి సౌకర్యం అందించేందుకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో ఒప్పందం కుదుర్చుకుంది. రెండు రాష్ట్రాల్లోని 16 గ్రామాల్లో నూతన నీటి శుద్ధి కర్మాగారాలను ఏర్పాటు చేయనున్నామని ఆ సంస్థ సిఒఒ కుర్ట్ గ్రాసేం, బిజినెస్ లీడర్ పైసల్ ఉద్దీన్ తెలిపారు.



బంగారం గనుల్లోకి ఎన్‌ఎండిసి

- వజ్రాలు, టంగ్‌స్టన్ మైన్స్‌పై దృష్టి
- సిఎండి బాయిజేంద్ర కుమార్ వెల్లడి



మీడియాతో మాట్లాడుతున్న బాయిజెంద్ర కుమార్, ఎన్‌ఎండిసి డైరెక్టర్లు

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

దేశంలోనే అతిపెద్ద ఇనుప ఖనిజ ఉత్పత్తిదారు ఎన్‌ఎండిసి కొత్తగా బంగారం, వజ్రాలు, టంగ్‌స్టన్ గనులపై దృష్టి పెట్టింది. డిసెంబర్ 8న హైదరాబాద్‌లో ఎన్‌ఎండిసి 60 ఏళ్ల వార్షికోత్సవం నిర్వహించనుంది. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బాయిజేంద్ర కుమార్ మాట్లాడుతూ దేశ, విదేశాల్లోని పసిడి, వజ్రాల గనులపై దృష్టి కేంద్రీకరించామన్నారు. అదే విధంగా టంగ్‌స్టెన్ గనులను కూడా సాధించాలని నిర్దేశించుకున్నామన్నారు. ఇందుకోసం వియత్నంలోని గనులు కొనుగోలు చేయాలని భావిస్తున్నామన్నారు. బంగారం ఉత్పత్తికి గాను మధ్యప్రదేశ్‌లోని పన్నా గనులను విస్తరిస్తున్నామన్నారు. అదే విధంగా దేశంలోని మరిన్ని గనుల అవకాశాలపై దృష్టి పెట్టామన్నారు. వివధ సంస్థల భాగస్వామ్యంతో భౌగోలికంగా ఆస్ట్రేలియా, మొజాంబిక్, టంజానియా దేశాల్లోని గనుల వ్యాపారం చేపట్టనున్నామన్నారు. 2022 నాటికి 67 మిలియన్ టన్నుల ఇనుప ఖనిజం ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. క్రితం ఆర్థిక సంవత్సరంలో 34 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.3,500 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు తెలిపారు. చత్తీస్‌ఘడ్‌లోని నాగర్నర్‌లో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కంపెనీ డైమాండ్ జూబ్లీ వేడుకలకు వైస్ ప్రెసిడెంట్ వెంకయ్య నాయుడు రానున్నట్లు తెలిపారు.

సోచ్ 'రెడ్ డాట్' ఆఫర్లు

హైదరాబాద్ : అన్ని రకాల వస్త్రాలను విక్రయించే సోచ్ సంస్థ రెడ్ డాట్ సేవల్ ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నట్లు ఆ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. చీరలు, సల్వార్ కమీజ్‌లు, కుర్తా సూట్స్, కుట్టడానికి సిద్ధంగా ఉన్న మేటిరియల్ వరకు విస్తృత శ్రేణిలో తమ దేశ వ్యాప్త స్టోర్లలో లభ్యమవుతాయని తెలిపింది. జనవరి 29 వరకు ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉంటాయని పేర్కొంది.

మార్చి వరకు ఆశలొద్దు..!

- వడ్డీ రేట్లు యథాతథం
- ద్రవ్యోల్బణ భయాలు
- 2017-18లో 6.7 శాతమే వృద్ధి..
- ఆర్‌బిఐ సమీక్ష నిర్ణయాలు వెల్లడి
- మార్కెట్ల పతనం



ప్రజాశక్తి - బిజినెస్ డెస్క్

వచ్చే ఏడాది మార్చి వరకు వడ్డీ రేట్ల తగ్గింపు ఉండబోదని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) సంకేతాలు ఇచ్చింది. ద్రవ్యోల్బణం పెరగనుందన్న భయాలతో వడ్డీ రేట్లను తగ్గించలేమని స్పష్టం చేసింది. రెండు రోజుల పాటు జరిగిన ఆర్‌బిఐ ఐదో ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను బుధవారం వెల్లడించింది. దేశంలో వరుసగా పెరుగుతున్న ధరల నేపథ్యంలో ఈ దఫా వడ్డీ రేట్లను యథాతథంగా నిర్ణయించామని తెలిపింది. క్రితం అక్టోబర్‌లో జరిగిన సమీక్షలోనూ వడ్డీ రేట్లను తగ్గించలేదు. అంతక్రితం ఆగస్టులో మాత్రం పావు శాతం తగ్గించింది. తాజాగా రెపోరేటును 6 శాతం వద్దే కొనసాగించాలని నిర్ణయించింది. రివర్స్ రెపో రేటును యథాతథంగా 5.75 శాతంగా ఉంచింది. ఐదుగురు సభ్యులు కలిగిన ఆర్‌బిఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపిసి)లో నలుగురు సభ్యులు వడ్డీ రేట్లను ఎప్పటిలాగే కొనసాగించడానికి ఓటు వేశారు. కాగా మరో సభ్యుడు మాత్రం 25 బేసిస్ పాయింట్లు తగ్గించాలని సూచించారు. తిరిగి 2018 ఫిబ్రవరి 6,7 తేదిల్లో తర్వాతి ద్వైపాక్షిక పరపతి విధాన సమీక్ష జరుగనుంది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి రేటు 6.7 శాతంగా ఉంటుందని ఆర్‌బిఐ అంచనా వేసింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో 6.3 శాతం వృద్ధి నమోదయ్యింది. ఇది వరకు ఆర్‌బిఐ అంచనాల కంటే ఇది తక్కువే. చమురు ధరల పెరుగుదల వృద్ధి రేటుపై ప్రభావం చూపుతుందని ఆర్‌బిఐ విశ్లేషించింది. ఆర్థిక వ్యవస్థలో ఇటీవల చోటు చేసుకుంటున్న సంస్కరణలతో వృద్ధి రేటు అంచనాలు చేరుకోవచ్చని ఆర్‌బిఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ పేర్కొన్నారు. 2017-18లో ద్రవ్యోల్బణ రేటు 4.3-4.7 శాతం మధ్య ఉండొచ్చని అంచనా వేసింది. క్రితం అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ ఏకంగా 3.8 శాతానికి ఎగిసింది. ఈ మాసంలో అహారోత్పత్తులు, చమురు ధరలు భారీగా పెరిగాయి. కాగా ఆర్‌బిఐ పెట్టుకున్న 4 శాతం లక్ష్యానికి ఇది తక్కువే అయినప్పటికీ రానున్న రోజుల్లో ద్రవ్యోల్బణం మరింత పెరగనుందన్న అంచనాలు వడ్డీ రేట్ల తగ్గింపునకు అడ్డంకిగా నిలిచి ఉంటాయని నిపుణులు పేర్కొంటున్నారు.

సెన్సెక్స్ 213 పాయింట్ల పతనం

రిజర్వు బ్యాంకు వడ్డీ రేట్ల తగ్గించకపోవడంతో బుధవారం మార్కెట్లు తీవ్ర ఒత్తిడికి గురి అయ్యాయి. ముఖ్యంగా ద్రవ్యోల్బణ భయాలు పొంచి ఉన్నాయని ఆర్‌బిఐ పేర్కొనడంతో మదుపర్లు అమ్మకాలకు మొగ్గు చూపారు. ఈ నేపథ్యంలోనే బిఎస్ఇ సెన్సెక్స్ 205.26 పాయింట్లు లేదా 0.63 శాతం కోల్పోయి 32,597.18కు పడిపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 74.15 పాయింట్లు నష్టపోయి 10,044 వద్ద ముగిసింది. బిఎస్ఇలో ఐటి, టెక్ సూచీలు మినహా అన్ని నష్టాలు చవి చూశాయి. లోహ సూచీ 2.03 శాతం, పిఎస్‌యు 1.32 శాతం, బ్యాంకింగ్ 1.23 శాతం, మౌలిక వసతులు 1.15 శాతం చొప్పున విలువ కోల్పోయి మార్కెట్లను ఒత్తిడికి గురి చేశాయి. కాగా ఐటి సూచీ 0.32 శాతం, టెక్ 0.03 శాతం చొప్పున పెరిగాయి. సెన్సెక్స్‌లో రిలయన్స్ 1.76 శాతం, మారుతి సుజుకి 1.42 శాతం, హెచ్‌యుఎల్ 1.05శాతం, ఇన్ఫోసిస్ 0.61 శాతం, కోల్ ఇండియా 0.26 శాతం చొప్పున అధిక లాభాలు సాధించిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. మరోవైపు సన్ ఫార్మా 2.31 శాతం, ఎస్‌బిఐ 2.21 శాతం, ఐసిఐసిఐ బ్యాంకు 1.96 శాతం, హెచ్‌డిఎఫ్‌సి 1.78 శాతం, బజాజ్ ఆటో 1.65 శాతం చొప్పున అధిక నష్టాలు చవి చూసిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. ఇంతక్రితం సెషన్‌లో విదేశీ సంస్థాగత మదుపర్లు రూ.1,470.56 ఈక్విటీలను విక్రయించారు. దేశీయ సంస్థాగత మదుపర్లు రూ.1,074.39 కోట్ల విలువ చేసే నికర ఈక్విటీలు కొనుగోలు చేశారు.

డెబిట్ కార్డు చార్జీలు తగ్గొచ్చు

ఈ మధ్య కాలంలో పాయింట్ ఆఫ్ సేల్ (పిఒఎస్) లావాదేవీల్లో పెరుగుదల నమోదయ్యిందని ఆర్‌బిఐ పేర్కొంది. ఈ లావాదేవీలపై వేసే ఛార్జీలను హేతుబద్ధీకరించనున్నామని వెల్లడించింది. వీటిపై ఛార్జీలకు పరిమితి విధించనున్నామని తెలిపింది.

రూ.1649కే ఎయిర్‌టెల్ 4జి ఫోన్

న్యూఢిల్లీ: దేశంలోనే అతిపెద్ద టెలికం కంపెనీ భారతీ ఎయిర్‌టెల్ ప్రముఖ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల సంస్థ ఇంటెక్స్ భాగస్వామ్యంతో చౌక ధరలో 4జి స్మార్ట్‌ఫోన్‌ను తెచ్చింది. జియోకి పోటిగా రూ.1649కే ఆక్వా లయన్స్ ఎన్1 పేరితో దీన్ని ఆవిష్కరించింది. దీంతో పాటు మరో రెండు స్మార్ట్‌ఫోన్‌లను కూడా తీసుకొచ్చింది. వీటిలో ఆక్వా ఎ4 మార్కెట్ ధర రూ.4999 కాగా రూ.1999లకే అందిస్తున్నట్లు తెలిపింది. ఆక్వా ఎస్3 మార్కెట్ ధర రూ.6,649 ఉండగా రూ.4,379కే విియ్రస్తున్నట్లు వెల్లడించింది. ఆక్వా లయన్స ఎన్1 కోసం డౌన్‌పేమెంట్ కింద ఈ ఫోన్‌కు రూ.3,149 చెల్లించాల్సి ఉంటుంది. క్యాష్ బ్యాక్ కింద రూ.1500 అందించనుంది. రీఫండ్ పొందాలంటే నెలకు రూ.169 రీఛార్జి చొప్పున 36నెలల పాటు చేయించాల్సి ఉంటుందని షరతు విధించింది.

హోండా కార్లు ప్రియం

న్యూఢిల్లీ : హోండా కార్స్ ఇండియా తన మోడల్స్‌పై ధరలను పెంచనున్నట్లు ప్రకటించింది. 2018 జనవరి 1 నుంచి ఆ కంపెనీ పలు మోడళ్లపై రూ.25వేల వరకు ధరలు పెంచుతున్నట్లు వెల్లడించింది. ఇన్‌పుట్ వ్యయాలు పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొంది. జనవరి నుంచి తమ అన్ని మోడల్స్‌పై 1 శాతం నుంచి 2 శాతం వరకు ధరలు పెంచే పనిలో ఉన్నామని ఆ కంపెనీ వెల్లడించింది. గత నెలలో స్కోడా ఆటో ఇండియా కూడా జనవరి 1 నుంచి తన వాహనాలపై 2 శాతం నుంచి 3 శాతం వరకు ధరలు పెంచుతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.

వర్తమానాంశాలు : అంతర్జాతీయ, జాతీయ, ప్రాంతీయ పోటీ పరీక్షల ప్రత్యేకం

జింబాబ్వే నూతన అధ్యక్షుడు?



ఎ. ఉమామహేశ్వరరావు
సబ్జెక్టు నిపుణులు, తెనాలి.
సెల్ : 9985288150

ప్రపంచంలోనే అతిపెద్ద బ్యాటరీ



దక్షిణ ఆస్ట్రేలియాలో విద్యుత్ కోతలకు చెక్ పెట్టేందుకు ఐదో కోట్ల డాలర్లతో ప్రపంచంలోనే అతిపెద్ద బ్యాటరీ నిర్మాణ ప్రాజెక్టును వ్యాపారవేత్త ఎలాన్ మస్క్ 100 రోజుల్లోగా పూర్తి చేసి, మాటను నిలబెట్టుకున్నారు. పూర్తిస్థాయిలో సిద్ధమైన ఈ లిథియం-అయాన్ బ్యాటరీపై డిసెంబర్-1 గడువులోగానే పరీక్షలు నిర్వహించనున్నట్లు టెస్లా సంస్థ పేర్కొంది. గడువులోగా బ్యాటరీని సాకారం చేయకుంటే.. దాన్ని ఉచితంగా నిర్మించి ఇస్తానని మస్క్ సవాల్ చేశారు.

భారత్‌కు బ్రహ్మోస్తమే !



భూమిపై నుంచి ఆర్మీ, నీటిలో నుంచి నౌకాదళం, ఆకాశం నుంచి వాయుసేన... ఇలా త్రివిధ దళాల్లో ఎవరైనా, ఎక్కడి నుంచైనా ప్రయోగించడానికి అనువుగా ఉండే సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణిగా బ్రహ్మోస్ అందుబాటులోకి వచ్చింది. మూడు చోట్ల నుంచి ప్రయోగానికి అనువుగా ఉండేలా హిందుస్థాన్ ఎరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) ఈ క్షిపణిలో మార్పులు చేసింది. రష్యాకు చెందిన పీ-700 ఒనిక్ సూపర్‌సోనిక్ క్షిపణి ఆధారంగా మన రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) -రష్యా ఎన్‌పీఓఎంలు సంయుక్తంగా బ్రహ్మోస్‌ను అభివృద్ధిచేశాయి. భారత్‌లోని బ్రహ్మపుత్ర, రష్యాలోని మాస్కో నదుల పేర్లను కలిపి ఈ క్షిపణికి బ్రహ్మోస్‌గా నామకరణం చేశారు.

ప్రత్యేకతలు...

✧ 290 కి.మీ దూరంలో ఉన్న లక్ష్యాలను ఇది ధ్వనివేగం కంటే మూడురెట్ల అధిక వేగంతో కచ్చితంగా ఛేదించగలదు.

✧ ఆర్మీ, నౌకాదళం ఉపయోగించే బ్రహ్మోస్ క్షిపణి బరువు మూడు టన్నులు కాగా, వాయుసేన ప్రయోగించే క్షిపణి మాత్రం 2.5 టన్నులే ఉంటుంది. అయినా సుఖోయ్-30 యుద్ధ విమానం మోసే అత్యధిక బరువున్న క్షిపణి ఇదే.

✧ సుఖోయ్ యుద్ధవిమానం ఒకసారికి ఒక క్షిపణినే తీసుకెళ్లగలదు.

✧ బ్రహ్మోస్‌ను అడ్డుకునేందుకు ప్రత్యర్థి యుద్ధనౌకలు క్షిపణులను ప్రయోగించేలోగానే బ్రహ్మోస్ ఆ నౌకలను ధ్వంసం చేస్తుంది.

✧ క్షిపణిని ప్రయోగించిన వెంటనే సుఖోయ్ విమానం తిరుగు ప్రయాణమవుతుంది.

✧ ప్రస్తుతం ప్రపంచంలోని ఏ యుద్ధనౌకలోనూ బ్రహ్మోస్ వేగాన్ని అధిగమించగల క్షిపణులు లేవు.

✧ ప్రస్తుతం 290 కిలోమీటర్లుగా ఉన్న లక్షిత దూరాన్ని 450 కిలోమీటర్లకు పెంచేందుకు బ్రహ్మోస్ క్షిపణుల రూపురేఖలు, సాంకేతికతలో మార్పులు చేసేందుకు చర్యలు మొదలుపెట్టారు.

✧ క్షిపణి సాంకేతికత నియంత్రణ వ్యవస్థ (ఎంటీసీఆర్)లోకి భారత్ ప్రవేశంతో ఈ క్షిపణుల పరిధిని పెంచడం సులువు కానుంది.

✧ మరో 40 సుఖోయ్-30 యుద్ధ విమానాలు బ్రహ్మోస్‌ను మోసుకెళ్లగలిగేలా వాటికి అవసరమైన మార్పులు చేయడంతోపాటు ఇంకో 272 విమానాలు సమకూర్చుకునేందుకు భారత్ సిద్ధమవుతోంది.

ప్రపంచంలోనే అతిచిన్న సమాచార నిల్వ సాధనంగా బ్యాక్టీరియా

ప్రపంచంలోనే అతిచిన్న సమాచార నిల్వ సాధనాన్ని అమెరికాలోని కొలంబియా విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు తాజాగా అభివృద్ధి చేశారు. బ్యాక్టీరియాల్లోని సహజసిద్ధ రోగనిరోధక వ్యవస్థను సమాచార నిల్వ సాధనంగా మార్పు చెందించారు. మానవుల పేగుల్లో కనిపించే సాధారణ బ్యాక్టీరియాల్లో ఈ-కోలి ఒకటి. అందులో సీఆర్ఐఎస్‌పీఆర్-కాస్' అనే రోగనిరోధక వ్యవస్థ ఉంటుంది. ఏదైనా వైరస్ తొలిసారి దాడి చేసినప్పుడు దాని డీఎన్ఏ సమాచారాన్ని ఈ వ్యవస్థ భద్రపర్చుకుంటుంది. అవే వైరస్‌లు మళ్లీ దాడి చేసినప్పుడు వాటిని సులభంగా పర్చుకుంటుంది. అవే వైరస్‌లు మళ్లీ దాడి చేసినప్పుడు వాటిని సులభంగా తుదముట్టించగలుగుతుంది. బ్యాక్టీరియాల్లో ఈ సామర్థ్యాన్ని గుర్తించిన శాస్త్రవేత్తలు దానికి మార్పులు చేశారు. మానవులు తనను (బ్యాక్టీరియాను) మింగినప్పుడు.. వారి జీర్ణవ్యవస్థలో చోటుచేసుకుంటున్న మార్పులన్నింటినీ సీఆర్ఐఎస్‌పీఆర్-కాస్'లో స్వయంగా నిల్వచేసుకునేలా మలిచారు. డీఎన్ఏల్లో పద్యాలు, చిత్రాల సమాచారాన్ని భద్రపర్చేలా శాస్త్రవేత్తలు సీఆర్ఐఎస్‌పీఆర్-కాస్'ను గతంలోనే ఉపయోగించారు. కణస్థాయిలో చర్యల వివరాలను నిల్వచేసేలా రూపొందించడం మాత్రం ఇదే తొలిసారి.

సోడియం ఆధారిత సరికొత్త బ్యాటరీలతో అధిక శక్తి నిల్వ!

ప్రస్తుతం అందుబాటులో ఉన్నవాటితో పోలిస్తే మరింత ఎక్కువ శక్తిని నిల్వ చేసుకోవడంతోపాటు సురక్షితంగా ఉండే సరికొత్త బ్యాటరీలను స్విట్జర్లాండ్ శాస్త్రవేత్తలు తాజాగా అభివృద్ధి చేశారు. ఈ నూతన బ్యాటరీలో ఆనోడ్‌గా సోడియం లోహాన్ని, క్యాథోడ్‌గా సోడియం క్రోమియం ఆక్సైడ్‌ను, విద్యుత్ విశ్లేష్య పదార్థం (ఎలక్ట్రోలైట్) గా క్లోసో బోరేన్‌ను ఉపయోగించారు. క్లోసో బోరేన్ అకర్బన వాహక పదార్థం. రీఛార్జింగ్ ప్రక్రియలో బ్యాటరీలో మంటలు చెలరేగకుండా అది నిరోధిస్తుంది. క్యాథోడ్-ఆనోడ్‌ల మధ్య సోడియం అయాన్లు స్వేచ్ఛగా సంచరించేందుకు దోహదపడుతుంది. ఇక క్లోసో బోరేన్ ఎలక్ట్రో-కెమికల్ స్థిరత్వం మూడు ఓల్ట్స్ విద్యుత్తును తట్టుకోగలదని శాస్త్రవేత్తలు వెల్లడించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఇతర ఘనరూప విద్యుత్ విశ్లేష్య పదార్థాలు అంతటి శక్తిని తట్టుకోలేక దెబ్బతింటున్న సంగతిని గుర్తుచేశారు. ఇతర బ్యాటరీలతో పోలిస్తే ఈ సోడియం ఆధారిత నూతన బ్యాటరీ ఎక్కువ శక్తిని నిల్వచేసుకోగలదని వివరించారు.

ఇద్దరు భారతీయులకు ఓజోన్ అవార్డు

కేంద్ర పర్యావరణశాఖ మాజీ మంత్రి అనిల్ దవే, సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సీఎస్ఈ) డిప్యూటీ డైరెక్టర్ చంద్ర భూషణ్‌లు ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమంలో భాగంగా అందించే ఓజోన్ అవార్డులు అందుకున్నారు. రువాండాలో గతేడాది కిగాలి ఒప్పందం కుదరడంలో దవే చొరవకు గుర్తింపుగా ఆయనకు మరణానంతరం 'రాజకీయ నాయకత్వ అవార్డు'ను ప్రకటించారు. దవే తరపున భారత పర్యావరణ, అటవీశాఖ కార్యదర్శి అవార్డు స్వీకరించారు. కిగాలి ఒప్పందంలో కీలకంగా వ్యవహరించినందుకు చంద్రభూషణ్‌కు భాగస్వామ్య అవార్డు లభించింది.



రామలింగస్వామికి లోక్‌నాయక్ పురస్కారం

లోక్‌నాయక్ ఫౌండేషన్ వార్షిక సాహిత్య పురస్కారానికి 2017 సంవత్సరానికిగానూ ప్రముఖ రచయిత, దర్శకుడు, నటుడు డాక్టర్ మీగడ రామలింగస్వామిని ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు, పద్మభూషణ్ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తెలిపారు. ఎన్.టి.రామారావు, హరివంశ రాయ్‌బచ్చన్‌ల వర్ధంతి సందర్భంగా ఈ పురస్కారం ప్రదానం చేస్తున్నట్లు వెల్లడించారు. వచ్చే ఏడాది జనవరి 20న మద్దిలపాలెం కళాభారతిలో నిర్వహించే కార్యక్రమంలో ఈ పురస్కారం కింద రూ.లక్షా 50 వేల నగదుతోపాటు జ్ఞాపికను అందజేస్తామని తెలిపారు. దీనికి సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జాస్తి చలమేశ్వర్, జస్టిస్ లావు నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు.

జింబాబ్వే కొత్త అధ్యక్షుడిగా మంగాగ్వా



జింబాబ్వేలో నెలకొన్న రాజకీయ సంక్షోభానికి తెర దించుతూ ఆ దేశ నూతన అధ్యక్షుడిగా ఎమ్మర్సన్ మాంగాగ్వా నవంబరు 24న ప్రమాణ స్వీకారం చేశారు. హరారేకు సమీపంలోని ఓ క్రీడా మైదానంలో వేలాది మంది మద్దతుదారులు, ఉన్నతాధికారులు, విదేశీ ప్రతినిధుల సమక్షంలో ఆయన ప్రమాణం చేశారు. ప్రమాణస్వీకార కార్యక్రమంలో మాంగాగ్వా మద్దతుదారులు పాటలుపాడుతూ.. నృత్యాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. చాలా రోజులుగా నియంత పాలనలో కొనసాగిన తమకు నూతన అధ్యక్షుడిపై చాలా నమ్మకం ఉందని తెలిపారు. 37 ఏళ్ల ముగాబే పాలనలోని అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టి ఆయనకు శిక్ష విధించాలని, ప్రజలు కోరుతున్నారు.

★

తెలుసుకోండి మీ నాలెడ్జ్

1. హాంకాంగ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017 మహిళల సింగిల్స్ విజేత ఎవరు ?
ఎ. నోజోమ్ ఒకుహర (జపాన్)
బి. పి.వి.సింధు (ఇండియా)
సి. తైజు సింగ్ (చైనీస్ తైపె)
డి. ఇంతియాక్ రచనోక్ (థాయ్‌లాండ్)

2. హాంకాంగ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ -2017 పురుషుల సింగిల్స్ విజేత ?
ఎ. తిన్‌డాన్ (చైనా) బి. లోచింగ్ లి (మలేషియా)
సి. చెన్ లాంగ్ (చైనా) డి. కిదాంబి శ్రీకాంత్ (ఇండియా)

3. 2017కి గానూ డేవిస్‌కప్ విజేత ఫ్రాన్స్ అయితే ఈ టోర్నీ ఏ క్రీడకు సంబంధించింది ?
ఎ. ఫుట్‌బాల్ బి. రగ్బి
సి. బ్యాడ్మింటన్ డి. టెన్నిస్

4. చైనాలో జరుగుతున్న ఆసియా మారథాన్ -2017లో స్వర్ణం పొందిన భారతీయుడు ?
ఎ. బహమాన్ గొల్వార్నెజాన్ (ఇరాన్)
బి. ఆండ్రే పెత్రివ్ (ఉజ్బెకిస్థాన్)
సి. గోపి థోనికల్ (ఇండియా)
డి. బౌంబలేవ్ (మంగోలియా)

5. పోలండ్‌లో నిర్వహించిన అండర్ 23 ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ 18 కిలోల విభాగంలో రజతం పొందిన ఫార్ములా వన్ డ్రైవర్ ?
ఎ. అపర్ణ పోగట్ బి. సాక్షి మాలిక్
సి. రితూ పోగట్ డి. వినితా పోగట్

6. 2017కి గానూ 'అబుదావి గ్రాండ్ ప్రీ' టైటిల్‌ను పొందిన ఫార్ములా వన్ డ్రైవర్ ?
ఎ. వాల్టెరి బాటస్ (మెర్సిడెస్)
బి. లూయిస్ హుల్టన (మెర్సిడెస్)
సి. సెబాస్టియన్ వెటెల్ (ఫెరారె)
డి. సెర్గియొ హొంజ్ (ఫోర్స్ ఇండియా)

7. ఇటీవల గువహటిలో నిర్వహించిన ప్రపంచ మహిళల యూత్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది ?
ఎ. ఖరాత్ బి. ఇండోనేషియా
సి. అర్జెంటీనా డి. భారత్

8. దోహాలో జరిగిన ప్రపంచ స్నూకర్ ఛాంపియన్‌షిప్ విజేత ?
ఎ. ఫ్లోరియన్ నుబిలీ (ఆస్ట్రియా)
బి. లువోహంగే వావో (చైనా)
సి. అమీర్ సరేఖోష్ (ఇరాన్)
డి. పంకజ్ అద్వాని (ఇండియా)

8. కెప్టెన్‌గా అత్యధికంగా ఐదు డబుల్ సెంచరీలు సాధించిన వ్యక్తి కోహ్లి. ఇదే ఘనత సాధించిన మరో ప్రపంచ దిగ్గజం ?
ఎ. బ్రియన్ లారా (వెస్టిండీస్)
బి. మైకేల్ క్లార్క్ (ఆస్ట్రేలియా)
సి. డివిల్లియర్స్ (దక్షిణాఫ్రికా)
డి. ఆండ్రూ ఫ్లింటాఫ్ (ఇంగ్లాండ్)

10. టెస్ట్ క్రికెట్‌లో అత్యంత వేగంగా (54 టెస్టుల్లో) 300 వికెట్లు సాధించి ప్రపంచ రికార్డు సృష్టించిన వారు ?
ఎ. డెన్నిస్ లిల్లి (ఆస్ట్రేలియా)
బి. ముత్తయ్య మురళీధరన్ (శ్రీలంక)
సి. రవి చంద్రన్ అశ్విన్ (ఇండియా)
డి. రిచర్డ్ హ్యాడ్లీ (న్యూజిలాండ్)

11. ఎవరిని ఓడించడం ద్వారా భారత్ పురుషుల జట్టు 'ఆసియా కబడ్డీ ఛాంపియన్‌షిప్ -2017' టైటిల్‌ను సాధించింది ?
ఎ. ఆఫ్ఘనిస్తాన్ బి. పాకిస్థాన్
సి. ఇరాన్ డి. నేపాల్

12. ఎవరిని ఓడించడం ద్వారా భారత్ మహిళల జట్టు 'ఆసియా కబడ్డీ ఛాంపియన్‌షిప్ -2017' టైటిల్ సాధించింది ?
ఎ. ఇరాన్ బి. దక్షిణ కొరియా
సి. జపాన్ డి. మలేషియా

13. చండీగఢ్ లిటరరీ సొసైటీ ఆధ్వర్యంలో నవంబర్ 25 జీవిత సాఫల్య పురస్కారానికి ఎంపికైన సాహితీవేత్త ?
ఎ. స్వాతి మలిపాల్ బి. సౌమ్య స్వామినాథన్
సి. శృతి నారాయణ్ డి. కిరణ్ బేడీ

14. పారా బ్యాడ్మింటన్ ప్రపంచ ఛాంపియన్‌షిప్-2017 పోటీలకు ఆతిథ్యం ఇచ్చిన వేదిక ?
ఎ. సోబి (రష్యా) బి. ఉల్సాన్ (దక్షిణ కొరియా)
సి. గ్లాస్గోవ్ (బ్రిటన్) డి. జియా మెన్ (చైనా)

15. టైమ్స్ సాహిత్య ఉత్సవం -2017లో జీవిత సాఫల్య పురస్కారానికి ఎంపికైన భారతీయ నవలా రచయిత్రి ?
ఎ. అరుంధతి రాయ్ బి. కాత్యాయని విద్మహే
సి. నయనతార సెహగల్ డి. కమల సురయ్య

16. మిస్ యూనివర్స్ -2017కి ఎంపికైనవారు ?
ఎ. డెమి లీగ్ నీల్ పీటర్స్ (దక్షిణాఫ్రికా)
బి. ఆర్మీ కుసేలా (ఫిన్లాండ్)
సి. ల్యూపిటా జోనిస్ (మెక్సికో)
డి. డయానా మెండ్ జౌ

17. గ్లోబల్ కాన్ఫరెన్స్ అనే సైబర్ స్పేస్ -2017కు ఆతిథ్యం ఇచ్చిన నగరం ?
ఎ. స్టాక్‌హోం (స్వీడన్) బి. బెర్లిన్ (జర్మనీ)
సి. వాషింగ్టన్ (యుఎస్ఎ) డి. న్యూఢిల్లీ (ఇండియా)

18. జింబాబ్వే నూతన అధ్యక్షుడు ?
ఎ. రాబర్ట్ ముగాబే బి. నికేసజానా లామిని జమా
సి. ఫాద్ మసూమ్ డి. ఎమ్మర్సనా మాంగాగ్వా

19. హైదరాబాద్ వేదికగా జరిగిన 8వ ప్రపంచ భాగస్వామ్య (ఎంటర్ ప్రెన్యూర్‌షిప్) సదస్సు 2017 థీమ్ ఏది ?
ఎ. ఉమెన్ ఫస్ట్, ప్రాస్పరిటీ ఫర్ ఆల్
బి. ఎ న్యూ వరల్డ్
సి. డైవర్సిటీ షైన్స్ హియర్
డి. వేపుల్, ప్లేస్, పాసియన్

20. రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఇటీవల అంతర్జాతీయ గీతా మహోత్సవాన్ని ఏ నగరంలో ప్రారంభించారు ?
ఎ. కురుక్షేత్ర (హర్యానా) బి. లుథియానా (పంజాబ్)
సి. డెహ్రాడూన్ (ఉత్తరాఖండ్) డి. వారణాసి (ఉత్తరప్రదేశ్)

సమాధానాలు : 1.సి, 2.బి, 3.డి, 4.సి, 5.సి, 6.ఎ, 7.డి, 8.డి, 9.ఎ, 10.సి, 11.బి, 12.బి, 13.ఎ, 14.బి, 15.సి, 16.ఎ, 17.డి, 18.డి, 19.ఎ, 20.ఎ.

గుంటూరులో చేనేత వస్త్ర ప్రదర్శన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులోని కెకెఆర్ ప్లజాలో చేనేత వస్త్ర ప్రదర్శనను బుధవారం మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి ప్రారంభించారు. ఈనెల 20వ తేదీ వరకూ ఈ ప్రదర్శన కొనసాగుతుంది. ప్రజలు చేనేత వస్త్రాలను విరివిగా ఉపయోగించాలని, చేనేత కార్మికులకు ప్రభుత్వం మరింత సహకారం అందించాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. ఈ ప్రదర్శన వల్ల రాష్ట్రంలోని 13 జిల్లాల పరిధిలో 2.79 లక్షల నూలు, పట్టుమగ్గాల మీద 10 లక్షల మంది చేనేత కార్మికులకు ఉపాధి లభిస్తుందని చేనేత శాఖ డిప్యూటీ డైరక్టర్ ఎం.నాగేశ్వరరావు తెలిపారు. అధునాతన డిజైన్లతో రూపొందించిన వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయాన్ని కల్పచేయనున్నట్లు పేర్కొన్నారు.



పరిశీలన గుంటూరులోని కెకెఆర్ ప్లాజాలో బుధవారం నిర్వహించిన చేనేత ప్రదర్శనలో చీరలను పరిశీలిస్తున్న రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, జడ్‌పి ఛైర్‌పర్సన్ జానీమూన్

గిరిజనుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

సిపిఎం రాష్ట్రకమిటీ సభ్యులు మంతెన సీతారాం

ప్రజాశక్తి-బుట్టాయగూడెం(పశ్చిమగోదావరి)

షెడ్యూల్డ్ ప్రాంతంలో ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా ఏజెన్సీ చట్టాలకు లోబడే నిర్మాణాలు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మంతెన సీతారాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా బుట్టాయగూడెం మండలం కోటరామచంద్రపురం ఐటిడిఎ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యాన భూముల సమస్యను పరిష్కరించాలని కోరుతూ జల్లేరు నిర్వాసితులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ ఏజెన్సీలో పీసా చట్టం ప్రకారం గ్రామసభల ఆధారంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులను అభివృద్ధి చేస్తామంటూనే వారి హక్కులను హరిస్తున్నాయని విమర్శించారు. గిరిజనులకు ఉన్న 1/70 ఎట్‌టిఆర్ చట్టంలోని భూములుసైతం అన్యాక్రాంతమయ్యాయన్నారు. వాటిని గిరిజనులకు అందించడంలో నిర్లక్ష్యం కొనసాగుతోందన్నారు. 2013 భూసేకరణ చట్టాన్ని రాష్ట్రప్రభుత్వం సవరించిందని, దీన్నివల్ల గిరిజనులు, పేదలు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణానికే నిధులు కేటాయిస్తామనీ, నిర్వాసితుల పరిహారం రాష్ట్రమే భరించాలనీ కేంద్రప్రభుత్వం ప్రకటించిందన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులు, పేదలు, 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులకు పూర్తిస్థాయి ప్యాకేజీ ఇవ్వాలని చట్టం స్పష్టం చేస్తోందన్నారు. ధర్నాలో సిపిఎం బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, పోలవరం, టి.నరసాపురం మండల కార్యదర్శులు తెల్లం రామకృష్ణ, తెల్లం దుర్గారావు, గుడెల్లి వెంకట్రావు, టి.సత్యనారాయణ, అధిక సంఖ్యలో నిర్వాసితులు పాల్గొన్నారు.

వామపక్షాల ఆధ్వర్యాన బ్లాక్ డే

- బాబ్రీ మసీదు కూల్చివేతకు 25 ఏళ్లు
- రాష్ట్ర వ్యాప్తంగా వెల్లువెత్తిన నిరసనలు
- మతోన్మాదుల చర్యను నిరసించిన వక్తలు

ప్రజాశక్తి- యంత్రాంగం

దేశ చారిత్రక కట్టడమైన బాబ్రీ మసీదును మతోన్మాదులు కూల్చి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా వామపక్షాలు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా బ్లాక్ డే పాటించాయి. ర్యాలీలు, రాస్తారోకోలు, వివిధ కార్యక్రమాల ద్వారా మతోన్మాదుల చర్యలను తీవ్రంగా నిరసించాయి. బాబ్రీ మసీదు కూల్చివేతకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని వక్తలు డిమాండ్ చేశారు.

తిరుపతిలోని ఎంబి భవన్‌లో వామపక్షాల ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్, ఎఐటియుసి రాష్ట్ర నాయకులు ఓబులేసు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భారతదేశంలో లౌకికవాదాన్ని పాలకులు కాపాడాలని, బాబ్రీ మసీదు స్థలం విషయంలో సుప్రీంకోర్టు తీర్పును పాలకులు పాటించాలని డిమాండ్ చేశారు. రచయిత రాఘవశర్మ, హేతువాద సంఘం నాయకులు రంగనాయకులు, సిపిఎం, సిపిఐ నాయకులు ప్రసంగించారు. గుంటూరులో సిపిఎం, సిపిఐ, ఎంసిపిఐ, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సంయుక్తంగా ప్రదర్శనలు నిర్వహించాయి. మతసామరస్యాన్ని కోరుతూ తాడేపల్లిలో నిర్వహించిన సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మధు మాట్లాడారు. పెచ్చరిల్లుతున్న ఆర్ఎస్ఎస్, బిజెపి మతోన్మాదాన్ని ప్రజలంతా ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. కృష్ణా జిల్లావ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు జరిగాయి. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శిపాశం రామారావు ప్రసంగించారు. సత్తెనపల్లిలో జరిగిన బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దె చలయమయ్య మాట్లాడారు. తూర్పుగోదావరి జిల్లాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మిడియం బాబూరావు పాల్గొని ప్రసంగించారు. పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.శ్రీకాకుళంలో, విజయ నగరంలో వామపక్షాల ఆధ్వర్యాన పలుచోట్ల ఆందోళనలు జరిగాయి. విశాఖలో నిరసన ర్యాలీ, గాంధీ విగ్రహం ఆవరణలో సభ నిర్వహించారు. అనంతపురంలో ప్రదర్శన నిర్వహించి మతోన్మాద దిష్టిబొమ్మను దహనం చేశారు. కర్నూలులో వామపక్షాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. కడపలో అంబేద్కర్ సర్కిల్ వద్ద నల్ల బ్యాడీలు ధరించి సిపిఎం, సిపిఐ నాయకులు నిరసన తెలిపారు. నెల్లూరు జిల్లాలో వామపక్షాలు, ప్రజాసంఘాలు ర్యాలీ నిర్వహించాయి.



కర్నూలులో ప్రదర్శన నిర్వహిస్తున్న వామపక్షాల నాయకులు (ఇన్‌సెట్) తిరుపతి సదస్సులో మాట్లాడుతున్న ఎం.ఎ.గఫూర్

హింసలేని సమాజం అందరి హక్కు

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం (విజయవాడ)

సమాజంలో మహిళలపై పెరుగుతున్న హింసను నివారించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి అన్నారు. బుధవారం కొండపల్లిలోని నాగార్జున జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు హింసలేని సమాజం మన హక్కు' అనే అంశంపై అవగాహనా సదస్సు కొండపల్లి ఐద్వా కమిటీ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సులో రమాదేవి మాట్లాడుతూ కుటుంబంలో లింగవివక్ష లేకుండా పిల్లలను పెంచాలన్నారు. సమాజంలో మహిళలపై హింస లేకుండా చేసేందుకు తొలుత అతివలు ముందడుగు వేయాలని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలన్నారు. భార్యభర్తల మధ్య ఎన్నో అంతరాలున్నాయని, వాటిని నియంత్రించడానికి ప్రభుత్వం నుంచి మార్పు రావాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు గురజాడ రచనలు చదవాలన్నారు. స్త్రీల హక్కుల పట్ల గురజాడ అనేక రచనలు చేశారని గుర్తు చేశారు. ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు లింగాల పార్వతి, కొండపల్లి ఐద్వా కమిటీ కార్యదర్శి మల్లెల పార్వతి, కె.బేబీ సరోజిని, అంజమ్మ, స్వరూపారాణి, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'ఉక్కు' జాతా

ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని జర్నలిస్టుల వినతి

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం/పోరుమామిళ్ల/కడప అర్బన్

కడప జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరుతూఉక్కు సాధన కమిటీ, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన జీపుజాతా బుధవారం తొమ్మిదో రోజు బ్రహ్మంగారిమఠం, పోరుమామిళ్లకు చేరుకుంది. ఆయా సభల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షులు అన్వేష్ మాట్లాడారు. ఉక్కు పరిశ్రమ ఏర్పడితే ఈ ప్రాంతయువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. 'ఉక్కు' ఏర్పాటకు ఇక్కడ అన్ని వసతులు ఉన్నప్పటికీ రాయలసీమలోని ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి తన పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో స్టీల్ ప్లాంట్ నిర్మిస్తామని మోసపూరిత హామీలు ఇస్తున్నారన్నారు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలన్నారు. కార్యక్రమంలో ఉక్కు సాధన కమిటీ జిల్లా నాయకులు శివకుమార్ పాల్గొన్నారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం యూనియన్లకు అతీతంగా జర్నలిస్టులు కలెక్టర్ బాబురావునాయుడుకు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని కలెక్టర్ హామీ ఇచ్చారు. వలసల నివారణకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఎరువుల షాపుపై రైతుల దాడి

ప్రజాశక్తి-గంపలగూడెం(కృష్ణా)

పంట నష్టపరిహారం చేతికి అందకపోవడంతో బుధవారం షాపు యజమానిని కలిసి నష్టపరిహారం వచ్చిన తర్వాత చెల్లిస్తామని చెప్పడానికి వెళ్లిన రైతులను హేళన చేస్తూ, రెచ్చగొట్టే విధంగా యజమాని మాట్లాడటంతో ఆగ్రహానికి గురైన రైతులు ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. ఈ ఘటన కృష్ణాజిల్లా గంపలగూడెం మండలం పెనుగొలనులో బుధవారం జరిగింది. అంతకుముందు ర్యాలీగా బయల్దేరి వెళ్ళి తునికపాడు రోడ్డులోని నాదెళ్ల మురళీకి చెందిన అభయాంజనేయ నర్సరీపై దాడిచేసి షేర్ నెట్‌ను ధ్వంసం చేశారు. సమాచారాన్ని తెలుసుకున్న తిరువూరు సిఐ ఎం.సత్యనారాయణ, తహశీల్దార్ షేక్ షాకిరున్నీసాబేగం తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని రైతులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతులపై రుణదాతల ఒత్తిడి లేకుండా ఆదేశాలు జారీ చేస్తామన్నారు. చర్చలు జరిపిన వారిలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం పశ్చిమకృష్ణ అధ్యక్ష, కార్యదర్శులు గువ్వల సీతారామిరెడ్డి, నిమ్మగడ్డ నరసింహా, మండల రైతుసంఘం అధ్యక్ష, కార్యదర్శులు చెరుకు వీరారెడ్డి, గుంటుపల్లి వీరభద్రం, జిల్లా రైతుసంఘం అధ్యక్షులు సానికొమ్ము నాగేశ్వరరెడ్డి, రైతుసంఘం నాయకులు, పెనుగొలనుకు చెందిన 50 మంది రైతులు ఉన్నారు.

ప్రయివేటీకరణతో విద్యా, ఉపాధి నిర్వీర్యం

యువజన యాత్రలో ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యా, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ గత నెల 24న రాజమండ్రిలో ప్రారంభమైన రాష్ట్ర యువజన యాత్ర గుంటూరు జిల్లాలో బుధవారం రెండోరోజు పర్యటించింది. జిల్లాలోని కృష్ణనగర్, క్రోసూరు, సత్తెనపల్లిలో సభలు నిర్వహించారు. గుంటూరులోని స్టేట్ లైబ్రరీలో నిర్వహించిన సభలో ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి సూర్యారావు ప్రసంగించారు. గురువారం గుంటూరులో ముగింపు సభ నిర్వహించనున్నారు. గుంటూరులో నిరుద్యోగుల్ని ఉద్దేశించి ఎమ్మెల్సీ నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు విస్మరించి నిరుద్యోగుల్ని తీవ్రంగా మోసం చేశాయన్నారు. ప్రయివేటీకరణ విధానాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీకి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవట్లేదని విమర్శించారు. రాష్ట్రంలో కొద్దిపాటి ఆశ ఉన్న పంచాయతీ సెక్రటరీ పోస్టులను సైతం ఔట్‌సోర్సింగ్ విధానంలో భర్తీ చేయటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవటం దారుణమన్నారు. రాష్ట్రంలో సుమారు 3లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. సూర్యారావు మాట్లాడుతూ బ్యాంకుల విలీనంతో అభ్యర్థుల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో రూ.7లక్షల ఖాళీలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ గుంటూరు, కృష్ణా జిల్లాల కార్యదర్శులు లక్ష్మణరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

'రాధాకృష్ణ కమిషన్' నివేదికను విస్మరించారు

సదస్సులో రాధాకృష్ణ ఆవేదన

ప్రజాశక్తి-గుంటూరు అర్బన్

వ్యవసాయంలోని పలు అంశాలు, రైతులకు మేలు చేకూర్చే విధానాలపై అధ్యయనం చేసిన తాము ప్రభుత్వానికి నివేదించి ఏడాదిన్నర దాటినా ఒక్క అంశాన్నయినా ప్రభుత్వం పరిగణలోకి తీసుకోకపోవడం బాధాకరంగా ఉందని రాధాకృష్ణ కమిషన్ ఛైర్మన్ ఆర్.రాధాకృష్ణ పేర్కొన్నారు. రైతు రక్షణ వేదిక ఆధ్వర్యంలో గుంటూరులో 'వ్యవసాయాన్ని రక్షించాలన్న రాధాకృష్ణ కమిషన్ అంశంపై బుధవారం సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కమిషన్ ఛైర్మన్ రాధాకృష్ణ మాట్లాడుతూ 2015లో రాష్ట్ర ప్రభుత్వం రాధాకృష్ణ కమిషన్ ఏర్పాటు చేయగా 2016లో నివేదిక అందించామని చెప్పారు.రైతుకు ప్రయోజనాలు చేకూర్చేలా నివేదిక రూపొందించామన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో వ్యవసాయ రంగంలోనూ సాంకేతికతను జోడించి రైతులకు పథకాలు అందించాలని చెప్పామని, రైతుకు ప్రభుత్వం భరోసాగా ఉండాలని పేర్కొన్నామని చెప్పారు. పలు రాష్ట్రాల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని మన రాష్ట్రంలో అవలంభించాల్సిన విధానాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్రంలో 90శాతం కౌలు రైతులే అయినా నష్టపోయిన సందర్భాల్లో యజమానులకే పరిహారం దక్కుతోందన్నారు. పార్టీలు ఏవైనా ఆయా కమిషన్లు ఇచ్చిన నివేదికలను పరిగణలోకి తీసుకోవడం లేదని, రైతుల సమస్యలను అసెంబ్లీలో చర్చించడం లేదని తెలిపారు. అనంతరం కమిషన్ సభ్యులు మాజీ ప్రొఫెసర్ హనుమంతరావు, పురుషోత్తం, పృథ్వీకర్‌రెడ్డి, సత్యనారాయణ మాట్లాడారు. ఈ సందర్భంగా తెలుగులోకి అనువదించిన కమిషన్ నివేదికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ వెంకటరెడ్డి, వ్యవసాయ విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్ ప్రసాద్‌రావు, రైతు పరిరక్షణ వేదిక నాయకులు రాధాకృష్ణ, ప్రొఫెసర్ వేణుగోపాలరావు పాల్గొన్నారు.

బిసి అర్హత కాపులకు లేదు

సంఘం రాష్ట్ర అధ్యక్షుల కేశన శంకరరావు

ప్రజాశక్తి - బాపట్ల

రిజర్వేషన్లను రాజకీయాలు అపహాస్యం చేస్తున్నాయని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు విమర్శించారు. గుంటూరు జిల్లా బాపట్లలో బుధవారం విలేకర్లతో మాట్లాడారు.బిసి జాబితాలో చేరే అర్హత కాపులకు లేదని, దీనివల్ల బిసిలకు ఎలా నష్టం ఉండదో శ్వేత పత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరినా సమాధానం లేదని చెప్పారు. కాపులను బిసిల్లో చేర్చాలని మంజునాథన్ కమిషన్ ఎక్కడా సిఫార్సు చేయలేదని, ప్రత్యేక కుల వృత్తులకు చెందిన వారిని, సంచార జీవుల్ని ఆర్థికంగా అట్టడుగున్న ఉన్న వర్గాలనే బిసిల్లో చేర్చేందుకు రాజ్యాంగంలో 340-15, 16లో పొందుపర్చారని గుర్తుచేశారు. రిజర్వేషన్లపై బిసి సామాజిక తరగతికి చెందిన ఎమ్మెల్యేలను సంప్రదించకుండానే సిఎం ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని, ఇది కాపులకు, బిసిలకు మధ్య విభేదాలు సృష్టించడానికేనని మండిపడ్డారు. ఈ అంశంపై బిసిల వైఖరిని తెలిపేందుకు విజయవాడలో విస్తృత సమావేశం నిర్వహించనున్నామని, బిసి సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య హాజరవుతారని వెల్లడించారు. కాపులను బిసి జాబితా నుంచి తొలగించే వరకు పోరాటం ఆగదన్న కేశన త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు.

బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్‌రావు అంబేద్కర్ 61వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆయన విగ్రహాలకు కెవిపిఎస్, ఇతర సంఘాలు, ఆయా రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. పలుచోట్ల ప్రదర్శనలు, సభలు, సమావేశాలు ఏర్పాటు చేశారు. సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన పోరాటాలను, ఆయన కృషిని కొనియాడారు.

కృష్ణాజిల్లా గన్నవరం ఆగిరిపల్లి రోడ్డులో కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. జిల్లా నాయకులు ఆర్.రఘు పాల్గొన్నారు. తూర్పు సిటీ బందెలదొడ్డి సెంటర్లో కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దడాల సుబ్బారావు, తూర్పు సిటీ కార్యదర్శి క్రాంతికుమార్ పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ జూనియర్ కళాశాల నుంచి మాచవరం డౌన్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జాతీయ మాజీ అధ్యక్షుడు వై.వెంకటేశ్వరరావు, కెవిపిఎస్ పశ్చిమ కృష్ణా కార్యదర్శి జి.నటరాజ్ పాల్గొన్నారు. కాకినాడ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన సభలో ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప పాల్గొన్నారు.

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. విశాఖపట్నంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో పలుచోట్ల సభలు, సమావేశాలు నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు పాతబస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం అప్‌ల్యాండ్ జిల్లా కార్యదర్శి చింతకాయల బాబూరావు, భీమవరంలో సిపిఎం ఆధ్వర్యాన విగ్రహానికి పూలమాల వేసి, ఆయన సేవలను కొనియాడారు. పాలకోడేరులో నిర్వహించిన సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మధు మాట్లాడారు. పెచ్చరిల్లుతున్న ఆర్ఎస్ఎస్, బిజెపి మతోన్మాదాన్ని ప్రజలంతా ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. కృష్ణా జిల్లావ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు జరిగాయి. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శిపాశం రామారావు ప్రసంగించారు. సత్తెనపల్లిలో జరిగిన బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దె చలయమయ్య మాట్లాడారు. తూర్పుగోదావరి జిల్లాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మిడియం బాబూరావు పాల్గొని ప్రసంగించారు. పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.శ్రీకాకుళంలో, విజయ నగరంలో వామపక్షాల ఆధ్వర్యాన పలుచోట్ల ఆందోళనలు జరిగాయి. విశాఖలో నిరసన ర్యాలీ, గాంధీ విగ్రహం ఆవరణలో సభ నిర్వహించారు. అనంతపురంలో ప్రదర్శన నిర్వహించి మతోన్మాద దిష్టిబొమ్మను దహనం చేశారు. కర్నూలులో వామపక్షాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. కడపలో అంబేద్కర్ సర్కిల్ వద్ద నల్ల బ్యాడీలు ధరించి సిపిఎం, సిపిఐ నాయకులు నిరసన తెలిపారు. నెల్లూరు జిల్లాలో వామపక్షాలు, ప్రజాసంఘాలు ర్యాలీ నిర్వహించాయి.



కర్నూలులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పిస్తున్న కెవిపిఎస్ నాయకులు

పివి.రావు మాలమహానాడు ఆధ్వర్యంలో, పోలవరంలో మాలమహానాడు జెఎసి ఆధ్వర్యంలో, వీరవాసరంలో వైసిపి నాయకులు అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. నెల్లూరు, కర్నూలు, అనంతపురంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లలర్పించారు.

'అంబేద్కర్ స్మృతివనం'పై అభిప్రాయ సేకరణ

మంత్రి నక్కా ఆనందబాబు

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర రాజధానిలో ప్రభుత్వం నిర్మించతలపెట్టిన అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం, స్మృతివనం నమూనాలపై ప్రజల నుండి నేరుగా అభిప్రాయాలు స్వీకరించనున్నట్లు రాష్ట్ర సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు వెల్లడించారు. పలురకాల నమూనాలపై దళిత సంఘాలు, ఉన్నతాధికారులతో ఇప్పటివరకూ రెండు సమావేశాలు నిర్వహించిన ప్రభుత్వం బుధవారం మూడో సమాలోచన సమావేశాన్ని గుంటూరులో నిర్వహించింది. ఈ సమవేశంలో రెండు నమూనాలు ఎంపిక చేయగా వాటిపై వెబ్‌సైట్ ద్వారా ప్రజల నుండి అభిప్రాయాలు తెలుసుకోబోతున్నట్లు మంత్రి చెప్పారు. ప్రజలు వారి అభిప్రాయాలను ఫఎఎవసఎఖుతీంఎ-తీబ్‌స్త్రఱఱుఖుఎ.ఱఱ వెబ్‌సైట్‌లోకి వెళ్లి సూచనలు ఇవ్వాలని కోరారు. అంబేద్కర్ గొప్పదనాన్ని ఇనుమడించేలా చేయటంలో ప్రజలందరి భాగస్వామ్యం ఉండాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ, సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ఎస్ రావత్, జిల్లా కలెక్టర్ కోన శశిధర్ పాల్గొన్నారు.

గుంటూరు నర్సింగ్ కాలేజీలో ర్యాగింగ్



నిరసన తెలుపుతున్న నర్సింగ్ విద్యార్థినులు

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నన్నపనేని రాజకుమారికి ఫిర్యాదు

ప్రజాశక్తి-కార్పొరేషన్ (గుంటూరు)

తమను సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేసి వేధిస్తున్నారని గుంటూరు ప్రభుత్వ వైద్యశాల ఆవరణలోని ప్రభుత్వ నర్సింగ్ విద్యార్థినులు వాపోతున్నారు. ఈ మేరకు రాష్ట్ర మహిళ కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారిని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం కొత్తపేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఒ వంశీచంద్‌కు ఫిర్యాదు పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు దొరబాబు, రాజేశ్వరి తమను వేధిస్తున్నారని తెలిపారు. దొరబాబు తమ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, ఓ విద్యార్థినికి శీతల పానియంలో మద్యం కలిసి బలవంతంగా తాగించాడని చెప్పారు. విద్యార్థినులతో చెప్పుకోలేని పదాలతో మాట్లాడుతూ శరీరాన్ని తాకుతుంటాడని ఆవేదనకు గురయ్యారు. రాజేశ్వరి అర్ధరాత్రి 12 గంటల వరకు తరగతి గదిలో నిలబెట్టి నోటికొచ్చినట్లు తిడుతుందని, ప్రిన్సిపల్‌కు తరచూ ఫిర్యాదు చేస్తుంటుందని చెప్పారు. ప్రిన్సిపల్ సైతం వారితో కలిసి తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. దీనిపై తాము ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేశామని, బెదిరింపులు ఎక్కువయ్యాయే గాని తగ్గలేదని వాపోయారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగవాన్‌దాస్ మాట్లాడుతూ ర్యాగింగ్‌కు పాల్పడిన దొరబాబు, రాజేశ్వరిపై ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపల్, సూపరింటెండెంట్‌లపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, లేకుంటే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

వైజాగ్ ఫెస్ట్

కళలు కాసుల కోసం కాదు.. ప్రజా చైతన్యం కోసం

సినీ నటుడు మాదాల రవి

ప్రజాశక్తి-మద్దిలపాలెం, విశాఖ

ఆంధ్ర యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న వైజాగ్ ఫెస్ట్-2017 నగరవాసులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఆరో రోజు ఉత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన వివిధ కార్యక్రమాలు వినోదాల పండగ చేశాయి. లెటర్, డే బై రాజేష్, నవరస శిరోమణి, ఉసురు, ఒక ఆలోచన వంటి చక్కటి తొమ్మిది షార్ట్ ఫిల్మ్‌లు ప్రదర్శించారు. సాహిత్య గోష్ఠిలో 'సాహిత్యం-స్త్రీలు' అనే అంశంపై రచయితలు ప్రసంగాలు చేశారు. ముఖ్యఅతిథిగా వచ్చిన సినీనటుడు మాదాల రవి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కళలు కాసుల కోసం కాదు ప్రజా చైతన్యం కోసమన్నారు. ప్రజలను చైతన్య పరిచే ఎన్నో కళలను, కళాకారులను ప్రజానాట్య మండలి తీర్చిదిద్దుతోందన్నారు. అలా తీర్చిదిద్దిన వారిలో అల్లూరి రామలింగయ్య, మాదాల రంగారావు, కృష్ణ, వందే మాతరం శ్రీనివాస్ వంటి వారిని ఎందరినో సినీరంగానికి పరిచయం చేస

నేను మోడీ కాదు.. మనిషిని : రాహుల్

న్యూఢిల్లీ : తప్పులు చేసి వాటిని సమర్థించుకోవటానికి తాను ప్రధాని నరేంద్ర మోడీ లాంటి వాడిని కానని కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ద్రవ్యోల్బణ పరిస్థితులపై తాను ట్విట్టర్‌లో చేసిన వ్యాఖ్యలను బిజెపి తప్పుపట్టటంపై ఆయన స్పందిస్తూ తన తప్పును గుర్తు చేసినందుకు కృతజ్ఞతలు తెలియచేశారు. తాను అందరిలాంటి మనిషినేనని, తప్పులు దొర్లి వుంటే వాటిని సరిదిద్దుకుంటానని ఆయన బుధవారం ట్వీట్ చేశారు. ఎదుటి వారి తప్పులు గుర్తు చేసే విధానాన్ని కొనసాగించాలని ఆయన వ్యంగ్యంగా బిజెపికి సూచించారు. అది తన పనితీరును మెరుగుపర్చుకోవటానికి ఉపకరిస్తుందన్నారు.



బ్లాక్ డే

బాబ్రీ మసీదు కూల్చివేతకు 25 సంవత్సరాలైన సందర్భంగా మతోన్మాదుల ఘాతుకాన్ని నిరసిస్తూ బుధవారం దేశవ్యాప్తంగా బ్లాక్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్‌కతాలో వామపక్షాల ఆధ్వర్యాన నిర్వహించిన భారీ ప్రదర్శన ఇది.

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పలువురి నివాళి

న్యూఢిల్లీ : భారత దేశపు రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 61వ వర్ధంతి సందర్భంగా పలువురు నివాళులు అర్పించారు. ప్రధాని నరేంద్రమోడీ, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రముఖ సినీనటుడు రితేష్‌దేశ్‌ముఖ్ తదితరులు ట్విట్టర్ల ద్వారా తమ నివాళులు ప్రకటించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, గవర్నర్ సి.విద్యాసాగరావు అంబేద్కర్ స్మారక చిహ్నం చైత్యభూమి వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫడ్నవిస్ మాట్లాడుతూ వచ్చే నెలలోగా ఇందుమిల్‌లో అంబేద్కర్ స్మారక చిహ్నం నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. అంబేద్కర్ పాఠశాల విద్యను ఆరంభించిన మొదటిరోజైన నవంబర్ ఏడును విద్యార్థుల దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించిందని అన్నారు.



రాజ్యాంగ కర్తకు జేజేలు

పార్లమెంట్ ఆవరణలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభృతులు

ఉత్తరాఖండ్‌లో భూకంపం

ఢిల్లీలోనూ ప్రకంపనలు

న్యూఢిల్లీ : హిమాలయ ప్రాంతంలోని ఉత్తరఖాండ్ రాష్ట్రంలో బుధవారం 5.5 తీవ్రతతో భూకంపం సంభవించింది. రాష్ట్రంలోని రుద్రప్రయాగ్ జిల్లాలోని డెహ్రాడూన్‌కు 121 కిమీలో దూరంలో భూకంపం కేంద్రం వుందని గుర్తించారు. 30 కిలోమీటర్ల లోతును భూకంప కేంద్రం వున్నట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. రాత్రి 8:49 గంటల సమయంలో భూకంపం సభంచింది. భూమి ఒక్కసారిగా భూమి కంపించడంతో జనం ఇళ్లలో నుంచి, కార్యాలయాల్లో నుంచి పరుగులు తీసారు. ఉత్తరాఖండ్‌తో పాటు హర్యానా, ఉత్తర(ప్రదేశ్, న్యూఢిల్లీల్లోనూ భూప్రకంపనలు సంభవించినట్లు వార్తలు వస్తున్నాయి.

రామ మందిరం నిర్మాణాన్ని ఎన్నికలతో ముడిపెట్టడం సరికాదు

కాంగ్రెస్‌పై మోడీ విమర్శలు

అహ్మదాబాద్ : వివాదాస్పద రామ మందిరం అంశాన్ని కాంగ్రెస్ ఎన్నికలతో ముడిపెడుతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బుధవారం ఆరోపించారు. రామ మందిరం నిర్మాణ కేసు విచారణను 2019 ఎన్నికల తరువాత చేపట్టాల ని, అప్పటి వరకు దానిని వాయిదా వేయాలని సీనియర్ కాంగ్రెస్ నేత కపిల్ సిబల్ చేసిన వాదనను మోడి విమర్శించారు. ఎన్నికల వరకు బాబ్రీ మసీదు-రామ మందిరం వివాదాన్ని పరిష్కరించ వద్దనే హక్కు ఆయనకు ఎక్కడుందని ప్రశ్నించారు. 2019 వరకు విచారణ వాయిదా వేయమని చెప్పే హక్కు కూడా లేదన్నారు.

చిన్నారిని మింగిన వైద్యుల నిర్లక్ష్యం

న్యూఢిల్లీ : వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మరో చిన్నారిని కూడా ఆ కుటుంబం కోల్పోయింది. నవంబర్ 29 ఢిల్లీలోని మాక్స్ ఆసుపత్రిలోని వైద్యులు కొన్ని గంటల ముందు పుట్టిన కవల పిల్లలు(పాప, బాబు) చనిపోయారని తప్పుడు సమాచారాన్ని తెలిపి వారి మృతదేహాలను ఒక ప్లాస్టిక్ సంచిలో ఉంచి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కర్మల నిమిత్తం వారిని తీసుకెళ్తుండగా బాబు బ్రతికే ఉన్నట్లు తాత ప్రవీణ్ గుర్తించడంతో పితంపురలోని అగర్వాల్ ఆసుపత్రిలో వెంటనే చేర్చారు. ఆసుపత్రిలో బాబు చికిత్సపొందుతూ బుధవారం చనిపోయాడని తల్లిదండ్రులు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 12.30 గంటలకు డాక్టర్లు పరిస్థితి విషమంగా ఉందన్నారని, బుధవారం చనిపోయాడని తెలిపారని పిల్లల దగ్గర బంధువు దీపక్ తెలిపారు. నవంబర్‌లో వర్షకు ఇద్దరు కవల పిల్లలు జన్మించారు. పుట్టగానే పాప చనిపోయింది. బాబు కూడా చనిపోయాడని ఆసుపత్రి సిబ్బంది చెప్పారు. పిల్లలు చనిపోయినట్లు ప్రకటించిన మాక్స్ ఆసుపత్రిపై తల్లిదండ్రులు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థకు కేరళ భరోసా

- ఇన్‌స్ట్రుమెంటేషన్ లిమిటెడ్‌కు రాష్ట్ర ప్రభుత్వ రక్ష
- అడ్డంకులు సృష్టిస్తున్న ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ



తిరువనంతపురం : మూతపడే ప్రమాదంలో ఉన్న పబ్లిక్ సెక్టార్ యూనిట్ (పిఎస్‌యు)ను కాపాడే గొప్ప బాధ్యతను కేరళ ప్రభుత్వం తీసుకున్నది. కానీ, ప్రభుత్వం చర్యలకు ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) ఆటంకం కల్పిస్తోంది. బిఎంఎస్ అనుసరిస్తున్న మోసపూరిత విధానాలను ఎండగట్టేందుకు ఇప్పుడు పలు కార్మిక సంఘాలు నడుం బిగించాయి. ఈ క్రమంలోనే వ్యవహారాన్ని కోర్టులో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నాయి. కేరళలోని పాలక్కడ్‌లో 'ఇన్‌స్ట్రుమెంటేషన్ లిమిటెడ్' యూనిట్ 1974లో ప్రారంభమయ్యింది. కంపెనీ ప్రారంభం నుంచి లాభాల్లోనే నడుస్తున్నది. గడిచిన 20 ఏళ్లలో కంపెనీ రూ.163 కోట్ల లాభాలను ఆర్జించింది. ఇలాంటి పబ్లిక్ సెక్టార్ యూనిట్‌ను మూసివేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. రాజస్థాన్‌లోని కోటాలో ఉన్న ఇన్‌స్ట్రుమెంటేషన్ లిమిటెడ్ మాతృ కంపెనీ నష్టాల్లో ఉన్నదన్న సాకు చూపిస్తూ పాలక్కడ్ యూనిట్‌ను మూసేయాలని యోచించింది. కేంద్రం వెల్లడించిన నిర్ణయంతో పాలక్కడ్ కంపెనీలో పని చేస్తున్న కార్మికులు దిక్కు తోచని స్థితిలో పడిపోయారు. ఈ క్రమంలో కంపెనీని నడిపే బాధ్యతను స్వీకరించి, కార్మికులను ఆదుకోవా లని సిపిఎం నేతృత్వంలోని లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వం చొరవ చూపింది. చేసుకున్న ఒప్పందంలో భాగంగా కంపెనీని మార్కెట్ ధరకు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది. దీన్ని వ్యతిరేకిస్తూ బిఎంఎస్ కోర్టు కెళ్ళింది. కార్మికుల బకాయిలు మొత్తం చెల్లించిన తర్వాతే ప్రభుత్వం.. కంపెనీని నిర్వహించే బాధ్యతను చేపట్టాలంటూ మెలిక పెట్టింది. దీంతో కంపెనీ స్వాధీనంపై కోర్టు స్టే విధించింది. వాస్తవానికి ఈ బకాయిలు చెల్లించాల్సింది కేంద్ర ప్రభుత్వమే.

బకాయిలను చెల్లించేందుకు కేంద్రం విముఖత

కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించేందుకు అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు కంపెనీ యాజమాన్యం వ్యతిరే కత చూపుతున్నాయని సిపిఎం ఎంపీ ఎంబి రాజేశ్ అన్నారు. కోటాలో మాతృ కంపెనీ మూతబడిన సందర్భంగా కార్మికులకు రూ.742 కోట్ల బకాయిలు కేంద్రం చెల్లించిందని, కానీ, పాలక్కడ్ యూనిట్‌లో కార్మికులకు రూ.40 కోట్ల బకాయిలు చెల్లించకపోవడం దారుణమని తెలిపారు. కార్మికుల సంక్షేమానికి వ్యతిరేకంగా, కంపెనీని ప్రయివేటుపరం చేయాలన్న దురుద్దేశంతో బిఎంఎస్..కోర్టుకెళ్లిందని రాజేశ్ ఆరోపించారు. మరోవైపు..బిఎంఎస్ కుట్రలకు వ్యతిరేకంగా సంయుక్త ఆందోళనలు నిర్వహించాలని, స్టే ఎత్తివేత కోసం కోర్టును ఆశ్రయించాలని సిఐటియు, ఐఎన్‌టియుసి తదితర కార్మిక సంఘాలు యోచిస్తున్నాయి.

ఓఖి తుపాను మృతులకు రూ.20 లక్షలు నష్టపరిహారం

కేరళ ముఖ్యమంత్రి విజయన్ వెల్లడి

ఓఖి తుపాను రాకపై తమకు కేంద్ర వాతావరణశాఖ నుండి ఎటువంటి ముందస్తు హెచ్చరికలూ అందలేదని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్పష్టం చేశారు. తుపాను సంబంధిత ఘటనల్లో చనిపోయినవారికి ఒక్కొక్కరికి రూ.20 లక్షల చొప్పున పరిహారం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. తుపాను బాధిత ప్రజలను అన్ని విధాల ఆదుకుంటామన్నారు. బుధవారం ఇక్కడ జరిగిన మంత్రివర్గ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తుపానుకు సంబంధించిన తొలి సమాచారం తమ ప్రభుత్వానికి గత నెల 30న మధ్యాహ్నం అందిందని, అయితే దీనిపై ముందస్తు హెచ్చరికలేమీ రాష్ట్రానికి అందలేదని తెలిపారు. నవంబర్ 30న ఉదయం 8.30 గంటల సమయంలో కన్యాకుమారి తీరంలో తీవ్ర అల్పపీడనం ఏర్పడిందని వాతావరణ శాఖ వెల్లడించిందని ఆయన చెప్పారు. అప్పుడు సైతం తమకు అందిన సమాచారంలో తుపాను ప్రస్తావన లేదన్నారు. అప్పటికే రాష్ట్రానికి చెందిన మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లిపోయారని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రానికి వచ్చిన కేంద్ర మంత్రులు సైతం సహాయ కార్యక్రమాల కొనసాగింపులో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం లేదని చెప్పారని, కేవలం గంట వ్యవధిలోనే రక్షణ సిబ్బంది సహాయక కార్యక్రమాలు చేపట్టారని ఆయన వివరించారు. దాదాపు 1,130 మంది మళయాళీలతో సహా మొత్తం 2,600 మంది మత్స్యకారులను రక్షించామని, ఇంకా 92 మంది జాడ తెలియటం లేదని ఆయన చెప్పారు. తుపానులో చనిపోయిన వారి కుటుంబాలకు వ్యక్తికి రు.20 లక్షల వంతున, వికలాంగులైన వారికి రు.5 లక్షల వంతున పరిహారం అందచేస్తామని ఆయన ప్రకటించారు. రానున్న వారానికి చేపల వేటకు వెళ్లే మత్స్యకారులకు రోజుకు రూ.60 వంతున, వారి పిల్లలకు రు.45 వంతున దినసరిభత్యం చెల్లిస్తామన్నారు. అదే విధంగా తీర ప్రాంత గ్రామ ప్రజలకు ఉచిత రేషన్‌ను కూడా అందచేస్తామని ఆయన చెప్పారు. చేపలవేటకు సంబందించిన పరికరాలు కోల్పోయిన వారికి పరిహారం అందచేస్తామని, మరణించిన వారి పిల్లలకు ఉచిత విద్య, ఉద్యోగ శిక్షణ కల్పిస్తామని వివరించారు.

భారత సైన్యంలో ఆఫ్ఘన్ మహిళలకు శిక్షణ

చెన్నై: ఇండియన్ ఆర్మీ మొదటిసారిగా ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన మహిళలకు సైనిక శిక్షణ ఇస్తోంది. చెన్నైలో ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో ఈ శిక్షణ కొనసాగుతోందని తెలిపారు. ఆఫ్ఘనిస్తాన్‌లో వేర్వేరు రాష్ట్రాలకు చెందిన 17 మంది మహిళలకు ఇక్కడ శిక్షణ ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు. వీరిలో ముగ్గురు ఎయిర్‌ఫోర్స్ విభాగంలో శిక్షణ తీసుకుంటుండగా మరికొందరు ప్రత్యేక విభాగాలైన నిఘా, వ్యూహాత్మక ప్రజావ్యవహారాలు, వైద్య, విద్య, న్యాయ, ఫైనాన్స్ విభాగాలలో శిక్షణ తీసుకుంటున్నట్లు తెలిపారు. వారిని అన్ని వ్యవహారాల్లో నిష్ణాతులను చేసేలా శారీరక శ్రమ, నాయకత్వం, వ్యూహాలు, సమాచార నైపుణ్యాలు అందించడమే శిక్షణ లక్ష్యమని ఆఫ్ఘనిస్తాన్ రాయబారి మన్‌ప్రీత్ వొహ్రా వెల్లడించారు. తాలిబాన్ పతనం అనంతరం పునర్ నిర్మాణానికి, అభివృద్ధికి, మౌలిక సదుపాయాలకు రెండు బిలియన్ల ఆర్థిక సహాయాన్ని అందించిందని, ఆఫ్ఘన్‌కు 4ఎంఐ-25 హెలికాప్టర్స్‌ను అందజేసిందని తెలిపారు. ఆఫ్ఘనిస్తాన్ అధ్యక్షుడు అష్రఫ్ గని భారత్ పర్యటనలో వున్నపుడు, ఆఫ్ఘనిస్తాన్‌కు మరింత భద్రతను అందించడానికి సాయం అందిస్తామని కేంద్రం ప్రకటించిందన్నారు. భారత్‌లో 4,000 మంది ఆఫ్ఘనిస్తాన్ పౌరులు మిలటరీ, పోలీస్ అభ్యర్థులుగా శిక్షణ పొందారని, మహిళా సిబ్బంది శిక్షణ తీసుకోవడం ఇదే మొదటిసారని అన్నారు. భద్రతా మండలి తీర్మానం 1325 సూత్రాల ప్రకారం భద్రతా, శాంతి స్థాపనకు పిలుపునివ్వడంతో, సైనికులుగా మహిళలు అధిక ప్రాధాన్యతను సాధించడం స్ఫూర్తిదాయకమని భారత రాయబారి పేర్కొన్నారు. ఆర్మీలో మహిళలను 10 శాతానికి పెంచడమే ఆఫ్ఘన్ ఆర్మీ లక్ష్యమని అన్నారు.

'త్రిపుల్ తలాక్' బిల్లును సమర్థించిన యుపి

లక్నో: ముస్లిం జంటలు తక్షణ విడాకుల కోసం అనుసరించే త్రిపుల్ తలాక్ పద్ధతికి వ్యతిరేకంగా కేంద్రం రూపొందించిన ముసాయిదా బిల్లును ఉత్తర(ప్రదేశ్ ప్రభుత్వం గట్టిగా సమర్థించింది. త్రిపుల్ తలాక్ ద్వారా విడాకుల కోసం ప్రయత్నించటాన్ని శిక్షార్హమైన, బెయిలుకు వీలుకాని నేరంగా ప్రతిపాదిస్తున్న ఈ బిల్లును సమర్థించిన తొలి రాష్ట్రం యుపి కావటం విశేషం.

జలియన్ వాలాబాగ్ ఊచకోతకు బ్రిటన్ క్షమాపణ చెప్పాలి

లండన్ మేయర్ సాదిక్ ఖాన్

అమృతసర్ : జలియన్ వాలా బాగ్ ఊచకోతకు బ్రిటీష్ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని లండన్ మేయర్ సాదిక్ ఖాన్ బుధవారం పేర్కొన్నారు. ఇక్కడ జలియన్ వాలా బాగ్ అమరవీరులకు ఖాన్ ఘనంగా నివాళి అర్పించారు. జలియన్ వాలా బాగ్ సముదాయాన్ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, పై వ్యాఖ్య చేశారు. శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ (ఎస్‌జిపిసి) ఖాన్‌కు సిరోపాను బహుకరించింది. స్వర్ణ దేవాలయాన్ని కూడా ఆయన సందర్శించారు. 1919 ఏప్రిల్ 13వ తేదీన బ్రిగేడియర్ జనరల్ రెగనాల్డ్ డయ్యర్ నాయకత్వంలోని బ్రిటీష్ సేనలు దాదాపు 400 మంది పైగా భారతీయులను కాల్చి చంపిన సంగతి తెలిసిందే.

అంగారక యాత్రలో ముందడుగు

న్యూయార్క్ : 2020 సంవత్సరం నాటికి అంగారక గ్రహంపైకి మానవుడిని తీసుకెళ్లేందుకు నాసా తీవ్రంగా కృషి చేస్తున్న విషయం తెలిసిందే. ఈ యాత్రలో మానవ రాకెట్‌ను సురక్షితంగా అంగారక గ్రహం ఉపరితలంపై దించడం ఓ కీలక ఘట్టం. దీనికి ఉపయోగపడే సూపర్‌సోనిక్ పారాషూట్‌ను నాసా అభివద్ధి చేయడమే కాకుండా దాన్ని విజయవంతంగా పరీక్షించి విజయం సాధించింది. అంగారక గ్రహంపై ఉండే వాతావరణాన్ని కృత్రిమంగా సృష్టించిన వర్జీనియాలోని 'వాలప్స్ ఫ్లైట్ ఫెసిలిటీ'లో ఇటీవల విజయవంతంగా పరీక్షించింది. ఈ పరీక్షను 'అడ్వాన్స్‌డ్ సూపర్ సోనిక్ పారాషూట్ ఇన్‌ఫ్లేషన్ రీసర్చ్ ఎక్స్‌పర్‌మెంట్ (ఏఎసీపీఐఆర్)గా వ్యవహరించింది. రెండు దశల్లో విడిపోయే ఛోదక శక్తి ద్వారా అంగారక గ్రహానికి ప్రయాణించే సామర్థ్యం కలిగిన రాకెట్‌తో నైలాన్, టెక్నోరా, కెవ్‌లర్ పదార్థాలతో తయారుచేసిన సూపర్ సోనిక్ పారాషూట్‌ను నాసా ప్రయోగించింది. ధ్వని వేగం కన్నా 1.8 రెట్ల వేగంతో, అంటే గంటకు 1300 మైళ్ల వేగంతో ప్రయాణించిన రాకెట్‌ను ఈ పారాషూట్ అతి జాగ్రత్తగా లక్ష్యిత ప్రాంతంలో దించింది. ఈ పారాషూట్ ల్యాండింగ్ సందర్భంగా 35 వేల పౌండ్ల లాగుడు శక్తిని ఉత్పత్తి చేసిందని శాస్త్రవేత్తలు గుర్తించారు. అంగారక గ్రహంపైకి మానవ యాత్ర మిషన్‌ను చేపట్టాలంటే ధ్వనికన్నా మూడింతలు వేగంగా ప్రయాణించే రాకెట్ కావాలి. అంతటి సామర్థ్యం కలిగిన రాకెట్లను నాసా ఇప్పటికే అభివద్ధి చేసింది. ఈ రాకెట్ అంగారక గ్రహం వాతావరణంలోకి వెళ్లాక రాకెట్‌ను వెనక్కి లాగి పట్టుకొని అతి జాగ్రత్తగా దాన్ని దించే సామర్థ్యం పారాషూట్‌కు ఉండాలి. ఎలాంటి సమస్యలు లేకుండా పారాషూట్ ప్రయోగం విజయవంతమైనందున 2020లో చేపట్టే మానవ యాత్ర మిషన్ కూడా విజయవంతం అవుతుందని నాసా శాస్త్రవేత్తలు ఆశాభావం వ్యక్తం చేశారు.

సైన్యంలో నిరసనలు

- అమర వీరుల పిల్లల విద్యా ఖర్చుల పరిమితిపై అసంతృప్తి
- ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని రక్షణ మంత్రికి ఆర్మీ ఛీఫ్ లేఖ
- పునరాలోచిస్తామన్న రక్షణ శాఖ

న్యూఢిల్లీ : అమర వీరుల పిల్లల విద్యపై చేస్తున్న ఖర్చుకు విధించిన పరిమితిపై పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. సైనికుల పిల్లల చదువుకయ్యే ఖర్చును నెలకు రూ.10 వేలకు కేంద్రం పరిమితం చేసిన సంగతి తెలిసిందే. పరిమితిని రద్దు చేసుకోవడానికి రక్షణ మంత్రిత్వ శాఖ తిరస్కరించినా, రద్దు చేయడాన్ని జాప్యం చేసినా సైన్యమే స్వయంగా నిధులు సమకూర్చుకుని అమర వీరుల పిల్లల విద్యకు చేదోడుగా నిలుస్తామని సైనిక వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ విషయంలో తాము చాలా స్పష్టంగా ఉన్నామని, అమర వీరుల పిల్లలను బాధ పెట్టబోమని సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. అమరవీరుల పిల్లల విద్యా ఖర్చుపై పరిమితి విధించాలన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్‌కు రక్షణ వర్గాలు ఒకటికి, రెండు సార్లు గతంలో లేఖ రాశాయి. ఆర్మీ ఛీఫ్, నావికా దళ అధిపతి అడ్మిరల్ సునీల్ లాంబా నవంబరు 24న లేఖ రాస్తూ "అమరులైన సైనికులు దేశం కోసం తమ జీవితాలను త్యాగం చేశారు. వారి పిల్లల చదువులకు మినహాయింపు నివ్వాలన్న నిబంధన



అమరుల నిబద్ధతకు ఇచ్చే చిన్న గుర్తింపు మాత్రమే. ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి" అని పేర్కొన్నారు. రాజ్య సభ ఎంపి రాజీవ్ చంద్ర శేఖర్ కూడా ఈ విషయమై నిర్మలా సీతారామన్‌కు గతంలో లేఖ రాశారు. ఈ వ్యవహారంపై సైన్యాధ్యక్షులు లాంబా మాట్లాడుతూ ఈ అంశాన్ని అక్టోబరు 10, 2017న రక్షణ మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్ళామన్నారు. ఏదేమైనా దీనికి సంబంధించి ఏదో వేతన కమిషన్‌లో పేర్కొన్న సిఫార్సులను మంత్రిత్వ శాఖ ఇంకా ఆమోదించాల్సి ఉందని చెప్పారు. వైమానిక, నౌక, సైనిక దళాల పక్షాన కూడా లాంబా మాట్లాడారు దేశం కోసం అమరులైన పిల్లలకు విద్యా ఖర్చును ప్రభుత్వమే భరించాలని 1971 డిసెంబరు 18న లోక్‌సభలో ప్రకటించారు. సైన్యంలోని అంగ వికలురు, అమరవీరుల పిల్లలకు విద్యా ఖర్చుపై విధించిన పరిమితికి సంబంధించిన వివాదాస్పద ఉత్తర్వులపై రక్షణ మంత్రిత్వ శాఖ పునరాలోచనలో పడింది. రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ విషయమై ఒక నిర్ణయం తీసుకోనున్నారని మంత్రిత్వ శాఖ వర్గాలు పేర్కొన్నాయి. ఈ మేరకు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపాయి. దీనిపై సీతారామన్ అహ్మదాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ 7వ వేతన కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా కేబినెట్ ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు.

ప్రత్యేకం

డిసెంబరు 6 తరువాత బాబ్రీ వుండకూడదని అద్వానీ ఆదేశం

- మసీదు కూల్చివేత సంఘటనలు గుర్తు చేసుకున్న కరసేవకులు
- కూల్చివేతకు సామాగ్రి అందించిన బిజెపి, విహెచ్‌పి నాయకులు



సంతోష్ దుబే, ప్రవీణ్ శర్మ, రామ్ జీ గుప్తా, విజయ్ తివారి

అయోధ్య : అది 1992 డిసెంబరు 6.... దేశ చరిత్రలో చీకటి రోజు.. అన్నదమ్ముల్లా మసలుతున్న రెండు మతాల మధ్య చిచ్చుపెట్టిన రోజు... 25 సంవత్సరాలు గడుస్తున్నా ఆ దుర్ఘటన నుంచి దేశం ఇంకా కోలుకోలేదు.. పాతికేళ్ల క్రితం ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్యలోని 16వ శతాబ్దానికి చెందిన బాబ్రీ మసీదును వేలాది మంది ఆర్ఎస్ఎస్ కరసేవకులు కూల్చివేశారు. సఖ్యతగా సాగుతున్న దేశ ప్రజల మధ్య విద్వేషానికి, అల్లర్లకు కారణమైన బాబ్రీ మసీదు కూల్చివేత సంఘటనపై కరసేవకులకు తమ అనుభవాలను గుర్తు చేసుకున్నారు. అద్వానీ, మురళీ మనోహర్ జోషి, ఉమా భారతి .. తదితర నేతల ప్రణాళికతోనే బాబ్రీ మసీదు కూల్చివేత జరిగిందని తెలిపారు.

బాబ్రీ మసీదు కూల్చివేత కేసులో సిబిఐ చార్జిషీటు నమోదు చేసివారిలో సంతోష్ దుబే అత్యంత పిన్న వయస్కుడు. అద్వానీ, మనోహర్ జోషి, ఉమా భారతిలతో పాటు విశ్వ హిందూ పరిషత్ (విహెచ్‌పి), ఆర్ఎస్ఎస్ నేతల ఆదేశాలతోనే బాబ్రీ మసీదును కూల్చివేశామని సంతోష్ దుబే తెలిపారు. 'బానిసత్వానికి గుర్తు'గా వున్న బాబ్రీ మసీదును కూల్చివేయాలని వారు చెప్పారని, మేం దాన్ని సాధించామని దుబే అన్నాడు.

దుబేతో పాటు అద్వానీ, జోషి, భారతి, సాధ్వి రితంభర, అశోక్ సింఘాల్, వినయ్ కతియర్, కళ్యాణ్ సింగ్, బాల్ ఠాకరే.. విహెచ్‌పి, ఆర్ఎస్ఎస్ సీనియర్ నేతలపైనా సిబిఐ చార్జిషీట్ దాఖలు చేసింది.

బాబ్రీ మసీదు కూల్చివేత ప్లాన్‌ను బిజెపి, విహెచ్‌పి, ఆర్ఎస్ఎస్ నేతలు రూపొందించారని దుబే చెప్పాడు.

1992 డిసెంబరు 3న అప్పటి ఉత్తర(ప్రదేశ్ ముఖ్యమంత్రి కళ్యాన్ సింగ్ ప్రభుత్వంలోని రెవిన్యూ మంత్రి బ్రహ్మదత్ ద్వివేది ఫిజియాబాద్‌లోని తన నివాసానికి వచ్చి అద్వాని తనను కలవాలని కోరుకుంటున్నారని చెప్పారని దుబే చెప్పాడు. అయోధ్యలోని హనుమాన్ బాగ్ ఆలయం వద్ద జరుగుతున్న బిజెపి, విహెచ్‌పి నేతల సమావేశంలోకి తనను తీసుకుని వెళ్లారని దుబే గుర్తు చేసుకున్నాడు.

'ఇతర కరసేవకులు ప్రవీణ్ శర్మ, విజయ్ తివారితో పాటు నేను అక్కడుకు వెళ్లాను. అద్వానిని పరిచయం చేసుకున్నాం' అని దుబే తెలిపాడు. 'రామమందిరం నిర్మాణానికి బాబ్రీ మసీదు ప్రధాన అడ్డంకిగా వుంది. రాముడి కోసం జీవితాలను సైతం త్యాగం చేయడానికి సిద్ధంగా వున్న 300కు పైగా యువకులు నాకు కావాలి. డిసెంబరు 6న ఈ బాబ్రీ మసీదు వుండటం నాకు ఇష్టం లేదు. మీరు మసీదును కూల్చివేడానికి కావాల్సినవన్నీ పొందుతారు. రాష్ట్రంలో మన ప్రభుత్వమే వుంది' అని అద్వాని చెప్పినట్లు దుబే తెలిపాడు.

అద్వానీ ఆదేశాలపై సుత్తులు, గునపాలు, పారలు, ఇనుప రాడ్లు, తాళ్లు, డ్రిల్లింగ్ మిషన్లు, పేలుడు పదార్థాలు.. తమకు అప్పగించారని దుబే చెప్పాడు.

'ప్రణాళిక ప్రకారం, అదాన్వీ ఇచ్చిన ఈ పరికరాలతో మసీదును ఐదు గంటల్లోపు మేము కూల్చివేయాలని ఆదేశించినట్లు' దుబే తెలిపాడు.

మరో కరసేవకుడు శర్మ కూడా అద్వానీ, జోషి, ఉమాభారతి తదితర నేతలు కరసేవకులను తప్పుదోవ పట్టించారని వెల్లడించాడు. బాబ్రీ మసీదు కూల్చివేత రోజున ఆ సమూహంలో శర్మ కూడా వున్నాడు. అప్పటికి అతని వయస్సు 20 ఏళ్ల మాతమే. 'రామ మందిరం నిర్మాణాన్ని భక్తి మార్గంలోనే సాధించడమే కరసేవకులు ఉద్దేశ్యమని బిజెపి, విహెచ్‌పి కార్యకర్తలు చెప్పారు. అయితే, అద్వానీ, భారతి.. ఇతర బిజెపి, విహెచ్‌పి సీనియర్ నాయకులు తమ నినాదాలు, ప్రసంగాలతో సమూహాన్ని తప్పుదోవ పట్టించారు' అని శర్మ తెలిపారు.

'ఆయుధాలతో మేము బాబ్రీ మసీదుకు సిద్ధమయ్యాం. సుత్తులు, గొడ్డళ్ళతో భద్రతా వలయాలను చేధించాం' అని శర్మ తెలిపారు. 'అయితే 25 సంవత్సరాలతో అయోధ్యలో ఆ రోజున జరిగినదానికి నేను బాధపడుతున్నాను. రామ మందిరం నిర్మాణానికి మాత్రమే మేం కరసేవలో పాల్గొన్నాం. బాబ్రీ మసీదు కూల్చివేతకు కాదు' అని శర్మ తెలిపారు.

బాబ్రీ మసీదు కూల్చివేతలో పాల్గొన్న రామ్ జీ గుప్త కూడా ఇదే విషయాన్ని వెల్లడించారు. అప్పుడు గుప్తా వయస్సు 40 ఏళ్లు. కూల్చి వేతలో పాల్గొన్న లక్ష్మణ్ సేనకు గుప్తా నాయకుడుగా వున్నారు. 'నేను విహెచ్‌పి నాయకుడ్ని. రామజన్మభూమి బాధ్యతలు చూస్తున్నాను. లక్ష్మణ్ సేనలో బిజెపి, విహెచ్‌పి సీనియర్ నేతలు కూడా భాగంగా వున్నారు. ప్రణాళిక ప్రకారం కూల్చివేతకు వివిధ రకాల పరికరాలను అందచేశాం. చిన్న చిన్న గ్రూపులుగా భద్రతా వలయాలను చేధించుకుని బాబ్రీ మసీదు ప్రాంగణంలోకి ప్రవేశించాం. సమూహం హింసాత్మకంగా మారింది. నిర్మాణం కూల్చివేత జరిగింది' అని గుప్తా తెలిపారు.

లక్నోలోని సిబిఐ ప్రత్యేక కోర్టులో సిబిఐ చార్జిషీటులో గుప్తా పేరు కూడా వుంది.

బాబ్రీ మసీదు కూల్చివేతపై విజయ్ తివారీ అనే కరసేవకుడు కూడా పశ్చాత్తాపం వ్యక్తం చేశాడు. కూల్చివేత సమయంలో తివారీ వయస్సు కేవలం 18 సంవత్సరాలు. 'బిజెపి, విహెచ్‌పి నేతలు అంతకు ముందు రోజు ఇచ్చిన ఆయుధాలతో మేమం

జర్మనీలో ఫాసిస్టు పార్టీ మహాసభ

బెర్లిన్ : వలసవాదులను తీవ్రంగా వ్యతిరేకించే ఫాసిస్టు ఆల్టర్నేటివ్ ఫర్ జర్మనీ (ఎఎఫ్‌డి) పార్టీ మహాసభ గత వారం జరిగింది. ఈ మహాసభను జర్మనీలో ఫాశిస్టు రాజకీయాలను చట్టబద్ధం చేసే దిశగా జరుగుతున్న ప్రయత్నం ఇదని భావిస్తున్నారు. హిట్లర్ నియంతృత్వం నశించిన ఏడు దశాబ్దాల తర్వాత ఫాసిస్ట్‌ల మహాసభను ప్రధానమైన, చట్టబద్ధమైన రాజకీయ సంఘటనగా జర్మనీ మీడియా అభివర్ణించింది. సంకీర్ణంపై చర్చలకు గానూ ఇద్దరు ఎఎఫ్‌డి నేతలను తన అధికార నివాసానికి రావాల్సిందిగా జర్మనీ అధ్యక్షుడు ఫ్రాంక్ వాల్టర్ ఆహ్వానించారు.

అగ్నిప్రమాదం

కాలిఫోర్నియాలోని వెంచురా వద్ద దావానలంలో దగ్ధమవుతున్న నివాస గృహాన్ని వీక్షిస్తున్న వ్యక్తి



కాలిఫోర్నియాలో మళ్ళీ దావానలం

● వందలాది ఇళ్ళు ధ్వంసం ● లక్షలాదిమంది ప్రజల తరలింపు

వెంటూరా(అమెరికా) : కాలిఫోర్నియాలో మళ్ళీ దావానలం పెచ్చరిల్లింది. రెండు నెలల్లో ఇక్కడ దావానలం బీభత్సం సృష్టించడం ఇది రెండవసారి. లాస్‌ఏంజెల్స్‌కు వాయవ్యంగా వెంటూరా కౌంటీలో చెలరేగిన అగ్నికీలల కారణంగా 150వరకు భవనాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. వందలాది ఇళ్ళు దగ్ధం కాగా, వేలాదిమంది ప్రజలు వేరే ప్రాంతాలకు తరలివెళ్లాల్సి వచ్చింది. మంటలు అదుపులోకి వచ్చేలోగా మరింత నష్టం సంభవించే అవకాశం వుందని అధికారులు పేర్కొంటున్నారు. వెంటూరాకు 72కిలోమీటర్ల దూరంలో శాన్ గాబ్రియెల్ పర్వత సానువుల్లో కొన్ని నివాసాలు దగ్ధమయ్యాయని అధికారులు చెప్పారు. పెను గాలుల కారణంగా ఈ మంటలు మరింత త్వరగా కొత్త ప్రాంతాలకు వ్యాపిస్తున్నాయని, ఈ వారమంతా కూడా ప్రమాదకరమైన ఈ పరిస్థితి కొనసాగవచ్చుని మేయర్ ఎరిక్ గార్సెటి తెలిపారు. ఆలస్యం చేయకుండా వెంటనే తమ ఇళ్ళను వీడి సురక్షిత ప్రాంతాలకు తరలాల్సిందిగా ఆయన ప్రజలను కోరారు. లక్షా 50వేల మంది ప్రజలు తప్పనిసరిగా ఈ ప్రాంతాన్ని వీడి వెళ్ళాల్సిన అవసరం వుందన్నారు. ఇప్పటివరకు కేవలం ఆస్తి నష్టం తప్ప ప్రాణ నష్టం జరగలేదని, అందువల్ల ఆలస్యం చేయకుండా కదలాలని మేయర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం సాయంత్రం చెలరేగిన మంటలు మంగళవారానికల్లా మూడు ప్రాంతాలను కమ్మేసాయని, దీంతో మంటలు పూర్తి స్థాయిలో వ్యాపించకుండా విమానాల ద్వారా నీళ్ళను జల్లుతునే వున్నారని చెప్పారు. మంటలు కారణంగా రెండు రహదారులను మూసివేశారు. లాస్‌ఏంజెల్స్ ప్రాంతమంతా పెద్ద ఎత్తున పొగ కమ్ముకుపోయింది.

థెరిస్సా మేపై హత్యాయత్నం కుట్ర భగ్నం



లండన్ : బ్రిటన్ ప్రధాని థెరెస్సా మేను హత్య చేసేందుకు కొందరు పన్నిన కుట్రను భగ్నం చేసినట్లు బ్రిటన్ నిఘా తెలిపింది. ప్రధాని నివసించే 10 డౌనింగ్ స్ట్రీట్ నివాస భవనంలో అత్యంత శక్తివంతమైన పేలుడు పదార్థాన్ని ప్రయోగించటం ద్వారా ఈ హత్యకు కుట్ర పన్నారని పోలీసులు భావిస్తున్నారు. గత కొద్ది వారాలుగా స్కాట్లండ్ యార్డ్, మిడ్‌లాండ్ పోలీసులతో కలిసి పని చేసిన ఎంఐ5 అధికారులు ఈ కుట్రను ఛేదించినట్లు సమాచారం. అంతకు ముందు ప్రధాని థెరెస్సా మే ప్రతినిధి మీడియాతో మాట్లాడుతూ గత ఏడాది కాలంలో బ్రిటన్‌కు వ్యతిరేకంగా 9 కుట్రలు జరిగాయని చెప్పారు.

శాంతి ప్రక్రియకు శరాఘాతం

● ట్రంప్ 'జెరూసలేం' నిర్ణయంపై వెల్లువెత్తిన నిరసనలు



వాషింగ్టన్: అందరూ ఊహించినట్లే జెరూసలేమ్‌ను ఇజ్రాయిల్ రాజధానిగా గుర్తిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బుధవారం తన నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుతం పాలస్తీనా, ఇజ్రాయిల్ మధ్య కొనసాగుతున్న శాంతి ప్రక్రియకు ఈ నిర్ణయం శరాఘాతం వంటిదని ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల నేతలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. జెరూసలేమ్‌ను ఇజ్రాయిల్ రాజధానిగా గుర్తించిన తొలి దేశం తమదేనంటూ ట్రంప్ చేసిన ప్రకటనపై పాలస్తీనా వాసులు తీవ్ర నిరసన తెలియచేశారు. అమెరికా నిర్ణయాన్ని అనుసరిస్తూ తమకు అధికారిక గుర్తింపునివ్వాలంటూ ఇజ్రాయిల్ మంత్రి ఒకరు ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేశారు. జెరూసలేంకు అధికారిక గుర్తింపుతో పాటు ప్రస్తుతం టెల్ అవీవ్‌లోవున్న తమ దౌత్య కార్యాలయాన్ని జెరూసలేం నగరానికి తరలించే ప్రతిపాదనకు కూడా ట్రంప్ ఆమోదముద్ర వేసినట్లు అమెరికా అధికారులు చెప్పారు. అయితే జెరూసలేం నగరంలో తగిన స్థలం, భద్రత, రవాణా పరమైన సమస్యలతో ఈ నిర్ణయం అమలులో కొంత జాప్యం అనివార్యమవుతుందన్నారు.

పలుపురి ఖండన

జెరూసలేం నగరాన్ని ఇజ్రాయిల్ రాజధానిగా గుర్తిస్తూ అమెరికా తీసుకున్న నిర్ణయం మధ్యప్రాచ్యంపై దౌత్యపరమైన యుద్ధం ప్రకటించటమేనని బ్రిటన్‌లో పాలస్తీనా ప్రతినిధి మాన్యుయెల్ హసాసియన్ విమర్శించారు. ఈ నిర్ణయంపై ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ఇంకా అధికారికంగా స్పందించలేదు. కానీ విద్యామంత్రి నఫ్తాలీ బెన్నెట్ మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో శాంతి స్థాపనకు ఇదో పెద్ద ముందడుగు అని అభివర్ణించారు. ఇతర దేశాలు కూడా త్వరలోనే తమ దౌత్య కార్యాలయాలను జెరూసలేంకు తరలిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ట్రంప్ నిర్ణయంపై స్పందించిన పోప్ ఫ్రాన్సిస్ మీడియాతో మాట్లాడుతూ జెరూసలేం నగర విషయంలో యథాతథ స్థితి కొనసాగించటమే మంచిదన్నారు. చర్చల ద్వారా మాత్రమే ఈ ప్రాంతంలోని ప్రజలందరి హక్కులకూ గుర్తింపు లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. జెరూసలేంపై అమెరికా నిర్ణయం పట్ల బ్రిటన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఫ్రాన్స్, ఐరోపా కూటమి సైతం ఇదే విధమైన స్పందనను వ్యక్తం చేశాయి.

ట్రంప్ పన్నుల కోత బిల్లుతో ప్రభుత్వ విద్యారంగం నాశనమే

వాషింగ్టన్ : ట్రంప్ ప్రభుత్వం తీసుకువస్తున్న పన్నుల కోత బిల్లులో ప్రభుత్వ విద్యా రంగం నాశనమయే నిబంధనలు వున్నాయి. ప్రతినిధుల సభ, సెనెట్ రెండూ వేర్వేరు రూపాల్లోని బిల్లులను ఆమోదించాయి. ప్రైవేటు, మతపరమైన స్కూళ్ళను పెంచి పోషించే ప్రతిపాదనలు వున్నాయి. రాష్ట్ర, స్థానిక ఆదాయపన్నుల్లో మినహాయింపులను గణనీయంగా తగ్గించాలని ప్రతినిధుల సభ ప్రతిపాదించిన బిల్లు సూచిస్తోంది. సెనెట్ ప్రతిపాదించిన బిల్లు మొత్తంగా ఆ మినహాయింపునే తొలగించాలని సూచిస్తోంది. రాష్ట్ర, స్థానిక ఆస్తి పన్నుల కోతపై 10వేల డాలర్ల పరిమితి వుండాలని రెండు రకాల బిల్లులు పేర్కొంటున్నాయి. ఈ రెండు రకాల పన్నుల వల్ల వచ్చే ఆదాయంతోనే ప్రభుత్వ విద్యా రంగానికి నిధులు సమకూరుతాయి. అయితే, ఫెడరల్ ప్రభుత్వం నుండి నిధులు అందకపోతే ప్రస్తుతమున్న రాష్ట్ర, స్థానిక పన్నులతో ప్రభుత్వ పాఠశాలలను నిర్వహించడం కష్టసాధ్యం కాగలదని స్కూలు యాజమాన్యాలు హెచ్చరిస్తున్నాయి. అమెరికాలోనే అత్యంత పెద్దదైన అమెరికన్ టీచర్స్ యూనియన్ అయిన నేషనల్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ అందచేసిన సమాచారం ప్రకారం, రాబోయే పదేళ్ళలో 250బిలియన్ల డాలర్లు మేరకు నిధుల కొరత ఏర్పడుతుందని ప్రతినిధుల సభ ప్రతిపాదించిన పన్నుల కోత బిల్లు పేర్కొంటోంది.

సెనెట్ బిల్లు 370 బిలియన్ల డాలర్లు మేరకు కోత వుంటుందని హెచ్చరిస్తోంది. ఈ నేపథ్యంలో, ఒక్కో ఉద్యోగికి వేతనాలు, ఆరోగ్య సంరక్షణ, పన్నులు, పెన్షన్ వాటాలు వీటన్నింటినీ లెక్కగడితే సగటున లక్ష డాలర్లు వరకు ఖర్చు అవుతుంది. అంటే 2,50,000 నుండి 3,70,000 వరకు పాఠశాల ఉద్యోగాలు ముప్పులో పడనున్నాయి. మరో మాటలో చెప్పాలంటే, 2008లో వాల్‌స్ట్రీట్ కుప్పకూలిపోయినపుడు జరిగినట్లుగా ట్రంప్ పన్ను కోత ప్రతిపాదనల వల్ల విద్యా రంగంలో ఎక్కువగా ప్రభావం పడే అవకాశాలు వున్నాయి. ఆనాడు తీవ్ర ఆర్థిక మాంద్యం వల్ల ఆర్థిక వ్యవస్థ కుప్పకూలడంతో రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు పెట్టే వ్యయంలో భారీగా కోత ఏర్పడింది. ఫలితంగా ఆరేళ్ళ తర్వాత 3,66,000 పాఠశాల ఉద్యోగాలు పోయాయి. ఒబామా ప్రభుత్వం ఉద్దీపన చర్యలు తీసుకువచ్చినా కూడా ఈ కోతలను ఏమాత్రమూ తగ్గించలేకపోయింది. ఇప్పుడూ అదే పరిస్థితి పునరావృతం అయే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్థానిక స్కూళ్ళకు నిధులు సమకూర్చడం, పన్ను రహిత అడ్వాన్స్ రిఫండ్ బాండ్లను కూడా ఈ ట్యాక్స్ బిల్లు నిషేధిస్తోంది. ఇక్కడ బాండ్లు కలిగినవారిలో ఎక్కువమంది సంపన్నులైన పెట్టుబడిదారులే. ప్రభుత్వ పాఠశాలలను పణంగా పెట్టి వీరికి నిధులు అందచేయడమే అవుతుంది. సెనెట్ బిల్లుకు చేసిన సవరణలో ప్రభుత్వ విద్యా రంగాన్ని అంతిమంగా ధ్వంసం చేయాలనే రాజకీయ లక్ష్యం స్పష్టంగా ప్రతిబింబిస్తోంది. ఈ సవరణలన్నీ కూడా అటు సంపన్నులకు ఒక వరంగా, ఇటు ప్రభుత్వ విద్యా రంగానికి పెద్ద ఎదురుదెబ్బగా పరిణమిస్తున్నాయి.

సౌదీ, ఎమిరేట్స్ వేరు కుంపటి

● ముగిసిన గల్ఫ్ సహకార మండలి భేటీ

కువైత్: గల్ఫ్ సహకార మండలి (జిసిసి) నుండి తాము వేరుపడుతున్నట్లు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియా ప్రకటించాయి. సౌదీ అరేబియాతో కలిసి తాము ప్రత్యేక మండలిని ఏర్పాటు చేస్తున్నట్లు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో ప్రకటించింది. కొద్ది నెలల క్రితం కతార్‌తో ఏర్పడిన వివాదంపై చర్చించేందుకు ఏర్పాటయిన జిసిసి భేటీ ప్రారంభం కావటానికి కొద్ది ముందు ఎమిరేట్స్ ఈ ప్రకటన వెలువరించింది. జిసిసి నుండి వేరుపడి మరో 'సంయుక్త సహకార మండలి'ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ ఖలీఫా బిన్ జాయేద్ అల్ నహ్యాన్ ఆమోదించినట్లు ఎమిరేట్స్ విదేశాంగ శాఖ తన ప్రకటనలో వివరించింది. అయితే ఎమిరేట్స్ ప్రతిపాదనపై సౌదీ అరేబియా వెంటనే స్పందించలేదు. కొత్త మండలిలో ఎమిరేట్స్, సౌదీ అరేబియా మధ్య సైనిక, రాజకీయ, ఆర్థిక, వాణిజ్య, సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించే అంశంపై మిత్రదేశాలతో సమన్వయపరచి సహకారాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమిరేట్స్ విదేశాంగశాఖ వివరించింది. అయితే ఈ కొత్త కూటమిలోకి ఇతర గల్ఫ్ దేశాలను ఆహ్వానించేదీ, లేనిదీ ఎమిరేట్స్ తన ప్రకటనలో ప్రస్తావించలేదు.

సహకారం..సమన్వయం..ఐక్యత

కతార్‌కు, ఇతర గల్ఫ్ దేశాలతో తలెత్తిన వివాదంపై చర్చించి పరిష్కారాన్ని కనుగొనటం లక్ష్యంగా ఏర్పాటయిన గల్ఫ్ సహకార మండలి 38వ వార్షిక సమావేశం దీనిపై ఎటువంటి నిర్ణయమూ తీసుకోకుండానే ముగిసింది. గల్ఫ్ దేశాల మధ్య అన్ని రంగాలలో సహకారం, సమన్వయం కొనసాగిస్తూ ఐక్యతను సాధించేందుకు ఈ సదస్సు తన నిబద్ధతను పునరుద్ఘాటించింది. సదస్సు ముగింపులో ప్రసంగించిన కువైట్ అమీర్ షేక్ సబా అల్ అహ్మద్ అల్ జబార్ అల్ సబా మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని దేశాలు ఎదుర్కొంటున్న సవాళ్లపై జిసిసి నేతలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారన్నారు.

అమెరికా, దక్షిణ కొరియా దూకుడు

సైనిక విన్యాసాల్లో బి-18 బాంబర్

సియోల్/ప్యాంగ్యాంగ్ : కొరియా ద్వీపకల్పంపై దక్షిణ కొరియాతో కలిసి సైనిక, వైమానిక విన్యాసాలలో అమెరికా దూకుడు పెంచింది. బుధవారం నాడు బి-18 బాంబర్ యుద్ధ విమానాన్ని జత చేసింది. దాదాపు 12 వేల మంది సైనికులు, 230కి పైగా యుద్ధ విమానాలు పాల్గొంటు న్నాయి. ఇందులో స్టెల్త్ ఎఫ్-22 తరహా నుండి అత్యాధునిక ఎఫ్-35 తరహా వరకూ అనేక యుద్ధ విమానాలున్నాయి. పసిఫిక్ మహాసము ద్రంలోని అమెరికా వైమానిక స్థావరం గువామ్ నుండి వచ్చిన ఈ బాంబర్ విమానం ఇప్పటికే విన్యాసాలలో పాల్గొంటున్న ఎఫ్-22, ఎఫ్35 తరహా స్టెల్త్ విమానాలతో కలిసి వైమానిక విన్యాసాలలో పాల్గొంటోంది. సైనిక విన్యాసాలతో అమెరికా, దక్షిణ కొరియా కవ్వింపు చర్యలకు దిగడాన్ని ఉత్తర కొరియా తీవ్రంగా ఖండించింది.

మొదటి పేజీ తరువాయి

డిసిఐ ప్రయి'వేటు'తో బిజెపికి ఓటమే

పోరాటాలు గురించి పవన్‌కు వివరించారు.

'ఉక్కు' అడ్మిన్ భవనం వద్ద నిరసన

డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డిసిఐ)ని 100 శాతం ప్రయివేటీకరించాలన్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యాన బుధవారం ఉక్కు అడ్మిన్ బిల్డింగ్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సిఐటియు నాయకులు ఎన్.రామారావు మాట్లాడుతూ.. ప్రపంచంలోనే మొదటి 10 డ్రెడ్జింగ్ కంపెనీల్లో మన డిసిఐ ఒకటని, అలాంటి సంస్థను ఎందుకు ప్రయివేటుపరం చేస్తున్నారో ప్రధానమంత్రి దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. రూ.1,822 కోట్ల వర్క్ ఆర్డర్ కలిగి ఉన్న డిసిఐని దేశ ప్రయోజనాల కోసం ఉపయోగించకుండా ప్రయివేటుపరం చేయడం దుర్మార్గమన్నారు. ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని టిడిపి ప్రభుత్వాలు దేశ ప్రయోజనాల కంటే ప్రయివేటు సంస్థల ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. డాక్‌యార్డు గేటు వద్ద డిసిఐ ప్రవేయిటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు కరపత్రాలు పంపిణీ చేశారు.

ప్రధాని మోడీకి పవన్ లేఖ

డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డిసిఐ)ని ప్రైవేటీకరించే చర్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ప్రధాని నరేంద్ర మోడికి బుధవారం లేఖ రాశారు.

రెండు హత్యలు..

చేశారు. విచక్షణా రహితంగా నరకడంతో తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రూరల్ సిఐ శివరాముడు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రత్యేక డాగ్ స్క్వాడ్ వెంటనే వచ్చి ఆ గ్రామ పొలాలను క్షుణ్ణంగా పరిశీలించారు. జాగిలాలు అదే గ్రామంలో ఉన్న ఒక ఇంటి వద్దకు వెళ్లి ఆగిపోయాయి. పాతకక్షలే ఈ హత్యకు దారి తీసి ఉంటాయని పోలీసులు అనుమానిస్తున్నారు. విషయం తెలుసుకున్న వైసిపి ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే విజయవాడ మాచవరం డౌన్ ప్రాంతంలో బుధవారం ఉదయం వేమూరి సుబ్రహ్మణ్యం (సుబ్బు) అనే రౌడీషీటర్ దారుణహత్యకు గురయ్యాడు. అజిత్‌సింగ్‌నగర్‌లో నివాసముంటున్న సుబ్బును గుర్తు తెలియని వ్యక్తులు విచక్షణా రహితంగా కత్తులతో నరికారు. ఉదయం 11 గంటల సమయంలో మాచవరం డౌన్ ప్రాంతంలో ఉన్న సమయంలో మూడు ద్విచక్ర వాహనాలపై ఆరుగురు వ్యక్తులు వచ్చి సుబ్బును హత్య చేసి పరారయ్యారు. డిసిపి గజపాల్, ఏసిపి సత్యనంద్ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి స్వస్థలం గుంటూరు జిల్లా తెనాలి. అతడు అక్కడ రెండు హత్య కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. అక్కడ నివసించే కాలంలో గ్రూపుల మధ్య గొడవల నేపథ్యంలో ప్రత్యర్థులు సుబ్రమణ్యం సోదరుడిని హత్య చేసినట్లు సమాచారం. గతంలో విజయవాడలో కోర్టు వద్ద వంగవీటి శంతన్‌పై జరిగిన హత్యాయత్నం కేసులోనూ నిందితుడు. తెనాలి నుండి బహిష్కరణకు గురవ్వడంతో విజయవాడలో నివాసం ఉంటున్నాడు.

కోస్తాంధ్ర తీరానికి వాయుగండం

వాయువ్య దిశగా ముందుకు కదులుతోందని తెలిపింది. బుధవారం రాత్రికి మచిలీపట్నానికి ఆగ్నేయంగా 1,120 కిలోమీటర్లు, ఒడిశాలోని గోపాలపురానికి దక్షిణ, ఆగ్నేయంగా 1200 కిలోమీటర్లు దూరంలో కేంద్రీకృతమై ఉందని వివరించింది. 48 గంటల్లో తీవ్ర వాయుగుండంగా బలపడి వాయువ్యంగా పయనించి ఈ నెల 8వ తేదీ సాయంత్రం ఆంధ్రప్రదేశ్ తీరాన్ని తాకే అవకాశముందని పేర్కొంది. తీరాన్ని తాకిన తర్వాత క్రమంగా బలహీన పడుతుందని తెలిపింది. దీని ప్రభావంతో 7, 8 తేదీల్లో దక్షిణ కోస్తాలో పలు చోట్ల, ఉత్తరాంధ్రలో అక్కడక్కడా ఉరుములతో కూడిన జల్లులు, ఒకటి రెండు చోట్ల 8న కోస్తాలో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ పేర్కొంది. 9న కోస్తాలో అక్కడక్కడా, విజయనగరం, శ్రీకాకుళం, విశాఖ, గోదావరి జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఈ సమయంలో కోస్తాలో ఈశాన్యం నుంచి గంటకు 45 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని, 9వ తేదీ వరకు మత్స్యకారులు సముద్రంపై వేటకు వెళ్ళొద్దని విశాఖ వాతావరణ శాఖ హెచ్చరించింది. విశాఖపట్నం పోర్టు, గంగవరం, మచిలీపట్నం, కృష్ణపట్నం, నిజాపట్నం పోర్టుల్లో ఒకటో నంబరు ప్రమాద హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపింది.

12,370 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ

(మొదటి పేజీ తరువాయి)

రావాల్సిఉందన్నారు. డిఎస్సీ రాతపరీక్ష మాత్రం 12,370 పోస్టులకు జరుగుతుందన్నారు. 2018 జూన్ 12 నాటికి ఉపాధ్యాయులకు పోస్టింగ్‌లివ్వాలని నిర్ణయించామన్నారు. దీనికోసం డిసెంబర్ 26 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 2 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. డిఎస్సీకి సంబంధించి ఈ నెల 15న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. మార్చి 23,24, 26 తేదీల్లో అభ్యర్థులకు రాత పరీక్ష జరుగుతుందన్నారు. హాల్ టిక్కెట్లను వచ్చే ఏడాది మార్చి 9 వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. ఈ ఏడాది డిసెంబర్, వచ్చే ఏడాది జనవరిలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) వారికి జీతాలు చెల్లిస్తామన్నారు. 1998, 2008, 2012 క్వాలిఫయర్లకు న్యాయం చేస్తామన్నారు. దీనిపై ఎమ్మెల్సీలు, ఇతర సభ్యులతో ఒక కమిటీని నియమిస్తామన్నారు. కడప జిల్లాలో నవ వధువుపై దాడికి పాల్పడిన ఉపాధ్యాయుడు నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు.

ఒత్తిడి తెచ్చే పాఠశాలల గుర్తింపు రద్దు

చదువుల పేరుతో విద్యార్థులపై ఒత్తిడి తచ్చే పాఠశాలల గుర్తింపును రద్దు చేస్తామని మంత్రి తెలిపారు. దీనిపై ప్రైవేటు, కార్పొరేట్ యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేశామన్నారు. రానున్న వేసవిలో శిక్షణా తరగతుల పేరుతో పాఠశాలలు తెరిస్తే సంబంధిత పాఠశాలల గుర్తింపును రద్దు చేస్తామన్నారు. ఈ ఏడాది నుంచి ఇంటర్‌లో జంబ్లింగ్ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు మంత్రి తెలిపారు.

ప్రస్తుతం మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు గ్రేడింగ్ విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. మోడల్ స్కూళ్ల టీచర్ల జీతాల నిమిత్తం రూ. 82 కోట్లు మంజూరు చేస్తూ జీఓ జారీ చేయనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల మాదిరిగా రామకృష్ణారెడ్డిని విధుల నుంచి తొలగించామన్నారు. ఈ కేసు విషయమై పూర్తి నివేదిక రావాల్సి ఉందన్నారు. సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్, ఇంటర్ విద్యా కమిషనర్ ఉదయలక్ష్మి, ఉన్నత విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి పాల్గొన్నారు.

డిఎస్సీ -2018 షెడ్యూల్ వివరాలు	
డిఎస్సీ నోటిఫికేషన్ జారీ	15-12-2017
దరఖాస్తుల స్వీకరణ	26-12-2017 నుంచి 8-2-2018 వరకు) 45 రోజుల పాటు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ)
హాల్ టిక్కెట్ల డౌన్‌లోడ్	9-3-2018 నుంచి
రాత పరీక్షలు జరిగే రోజు	మార్చి 23,24,26 (మూడు రోజులు)
ప్రారంభ కీ విడుదల	9-4-2018
కీపై అభ్యంతరాల స్వీకరణ	10-4-2018 నుంచి 16-4-2018 వరకు (ఆరు రోజుల పాటు)
తుది కీ విడుదల	30-4-2018
మెరిట్ లిస్టు ప్రకటన	5-5-2018
అభ్యర్థులకు సమాచారం	11-5-2018
ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన	14-5-2018 నుంచి 19-5-2018 వరకు
మెడికల్ సర్టిఫికెట్ల అందజేత	31-5-2018
ఫైనల్ సెలక్షన్ జాబితా	1-6-2018 నుంచి 6-6-2018
ఎంపికైన అభ్యర్థులకు పోస్టింగ్‌లు	8-6-2018 నుంచి 11-6-2018 వరకు

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలయ్యేలా చూడాలి

అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేయాలని ఏపీసీసీ ఉపాధ్యక్షులు మాదాసు గంగాధరం అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ 62వ వర్ధంతి కార్యక్రమంలో పార్టీ నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ బాల్యంలో అనేక కష్టాలు చవిచూశారని, స్వీయ ప్రతిభతో స్వతంత్ర భారతదేశంలో కేంద్ర మంత్రి పదవిని చేపట్టిన మహామనిషి అని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాతగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక నిబంధనలు రూపొందించారని గుర్తు చేశారు. రాజ్యాంగంలో పొందుపర్చిన విధంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని అన్నారు.

కార్గోకు విస్తృత అవకాశాలు : సిఎం

(మొదటి పేజీ తరువాయి)

ఎండూరి ప్రజెంటేషన్ ఇచ్చారు. బూసన్, కృష్ణపట్నం పోర్టుల అనుసంధానం గురించి వివరించారు. తొలుత ఒసిఐ కంపెనీ సిఇఒ వు హ్యూమ్ లీతో సిఎం భేటీ అయ్యారు. సౌర విద్యుత్తు రంగంలో వివిధ దేశాల్లో తమ సంస్థ జరుపుతున్న కార్యకలాపాల్ని హ్యూమ్‌లీ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భారత్‌లో కార్యకలాపాల్ని ప్రారంభించేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. గతేడాది విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సుకు తాము హాజరయ్యామని గుర్తు చేశారు. సౌర విద్యుత్ రంగంలో ఎపిలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి కోరారు. సమావేశంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కిమూ హియో, సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సుంగ్ జూన్ కిమ్, టీమ్ మేనేజర్ జే వూక్ బేక్ తదితరులు పాల్గొన్నారు.

ముందుగా ఎపిలోనే : ఎల్‌జి ప్రెసిడెంట్ క్వోన్

తయారీ రంగంలో కొరియా దాటి పూర్తి స్థాయిలో మరే దేశానికి వెళ్లలేదని, ముందుగా ఎపిలోనే పరిశ్రమ నెలకొల్పుతామని ఎల్‌జి ప్రెసిడెంట్ సూన్ క్వోన్ వెల్లడించారు. ఆయనతో సమావేశమైన ముఖ్యమంత్రి ఎపిలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాలని కోరారు. ఇండియాలో ఇతర రాష్ట్రాల కంటే ఎపిలో ఉన్న అనుకూల పరిస్థితుల్ని ఎల్‌జి ప్రెసిడెంట్ సిఎంను అడిగి తెలుసుకున్నారు. వ్యాపార అనుకూలత కలిగిన రాష్ట్రాల్లో నెంబర్ వన్‌గా ఉన్నామని సిఎం వివరించారు. కియా మోటర్స్ ఎపిలో స్థిరపడిన విధానం, ఫ్యాక్స్‌కాన్ తమిళనాడును వదిలి ఎపికి వచ్చి పనిచేస్తున్న వివరాల్ని సూన్ క్వోన్ దృష్టికి సిఎం తీసుకెళ్లారు. ఎపికి విస్తరించే ప్రతిపాదనను తమ బోర్డుతో చర్చిస్తామని, స్టోరేజ్ బ్యాటరీలు, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి ఉందని సూన్ తెలిపారు.

డార్ఫ్ డైరెక్టర్‌తో భేటీ

దక్షిణ కొరియా అతిపెద్ద లాజిస్టిక్స్ సంస్థ డార్ఫ్ డైరెక్టర్ బెన్నీ కాంగ్‌తో చంద్రబాబు సమావేశమయ్యారు. ఎపిలో ఏర్పాటు చేస్తున్న లాజి

మైండ్‌బ్లాక్ అయిపోయింది

నాగార్జున



'మనం' అనేది సెంటిమెంట్‌గా భావించి మనం ఎంటర్‌ప్రైజెస్ పెట్టాం. దానిలో నేను, నాగ చైతన్య, అఖిల్ ఉన్నాం. దానికితోడు అన్నపూర్ణ స్టూడియోస్‌తో కలిసి 'హలో' సినిమా తీశాం. నేను అఖిల్‌ను ఎలా చూడదలచుకున్నానో అలా ఈ సినిమాలో చూస్తున్నాను" అని నాగార్జున అన్నారు. విక్రమ్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ 'హలో' గురించి నాగార్జున బుధవారం మాట్లాడారు.

'హలో'లో దర్శకుడు ప్రియదర్శిని కుమార్తె కల్యాణి ప్రియదర్శిని నాయికగా నటించింది. లొకేషన్‌లో అందరూ తను బావుందని పేరు తెచ్చుకుంది. కల్యాణి అమ్మ లిజీని హీరోయిన్‌గా నాతో పరిచయం చేయాల్సింది. అప్పుడు కుదరలేదు. అలాంటిది ఆమె కుమార్తెను అఖిల్‌తో పరిచయం చేయడం థ్రిల్‌గా ఉందని తను చెప్పారు.

● ఈ సినిమా గురించి ఏం చెప్పాలో తెలియడం లేదు. ప్రశ్నలడిగితే సమాధానాలు చెబుతా. మైండ్‌బ్లాక్ అయిపోయింది. 'హలో' ఈనెల 21న విడుదలవుతుంది. టీజర్‌కి అనూహ్య స్పందన వచ్చింది. దాంతో మాకు జోష్ వచ్చింది. ట్రైలర్‌ది కూడా అదేతీరు. యూట్యూబ్, డిజిటల్‌లో కూడా మిలియన్‌కు టచ్ అయింది. ఆడియోను 10వ తేదీన వైజాగ్‌లోని ఎం.జి.ఎం. గ్రౌండ్‌లో చేయాలని నిర్ణయించాం. అలాగే అఖిల్‌తో గట్టిగా చెప్పాను. స్టూడియోలో పాటలు పాడడంకాదు. లైవ్‌లో పాట పాడాలని చెప్పాను. దానికి ప్రాక్టీస్ చేస్తున్నాడు. మరో పాటకు డాన్స్ కూడా చేయబోతున్నాడు. రెండు గంటల పాటు ఫంక్షన్ జరుగుతుంది.

● 'మనం' సినిమా తీసేముందు విక్రమ్ కుమార్ వచ్చాడు. అప్పుడు చెప్పినట్టే తను బాగా అద్భుతంగా తీశాడు. ఇప్పుడు అఖిల్‌తో బాధ్యతగా చేశాడు. 9 నెలలు స్క్రిప్ట్‌పై శ్రద్ధ పెట్టాం. బ్యూటిఫుల్ రొమాంటిక్ స్టోరీ. టీజర్ యాక్షన్‌తో ఉన్నా.. రొమాన్స్ కూడా ఉంది. విక్రమ్ సినిమాలో ఉన్న మ్యాజిక్ నడుస్తుంది. ఆ మ్యాజిక్కే ఎలా విడదీస్తుంది. ఎలా కలుపుతుందనేది కథ. అఖిల్ కూడా రెండు ఏళ్ళుగా మంచి సినిమా కోసం ఎదురుచూశాడు.

ఈ చిత్రంలో యాక్షన్ కూడా కొత్తగా ఉంటుంది.

విక్రమ్ చెప్పే కథలో పజిల్స్ ఉంటాయి. అవి కూడా అందరికీ అర్థమయ్యేట్టుగా సింపుల్‌గా ఉంటాయి. 'మనం' నాన్నగారి చివరి సినిమా. ప్రేమతో అందరం గుండెపెట్టి చేశాం. దానికి ప్రేక్షకులు ఇచ్చిన తీర్పు మర్చిపోలేనిది. వాళ్ళిచ్చిన అవార్డే పెద్దది. నంది ఇవ్వకపోయినా పర్వాలేదు.

హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్ పవర్ అనే అతన్ని తీసుకువచ్చి చేశాం. 30రోజుల పాటే చేశాం. ఒక యాక్షన్ ఎపిసోడ్ గాల్లోనే ఉంటుంది. ఫస్ట్ టైమ్ హైదరాబాద్ మెట్రోలో కూడా చేశాం. ఇది తెలుగు స్క్రీన్‌పై ఇప్పటివరకు చూడని విధంగా ఉంటుంది. చిన్న పిల్లలకు బాగా నచ్చుతుంది. ఒకరకంగా చెప్పాలంటే.. జాకీచాన్ యాక్షన్ ఎపిసోడ్స్ గుర్తుకొస్తాయి. రొమాన్స్, ఎమోషన్స్ విక్రమ్ తరహాలో నింపాడు. వినోద్ ఫొటోగ్రఫీ చిత్రానికి ప్రధాన ఆకర్షణ.

● అఖిల్ తన సోల్‌మేట్ కోసం 15ఏళ్లుగా వెతుకుతూనే ఉంటాడు. అది ఎలా రన్ అవుతుందనేది ఆసక్తిగా ఇందులో దర్శకుడు చూపించాడు. ఇప్పుడు ప్రేక్షకులు ఎందుకు థియేటర్‌కు రావాలని ముందుగానే నిర్ణయించుకుని వస్తున్నారు. టీజర్, ట్రైలర్ చూపించాక.. వారిలో ఒక ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తుంది. అలాగే రేపు ఒక సాంగ్‌ను విడుదల చేయబోతున్నాం. ఇక హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఫంక్షన్ చేస్తాం. యు.ఎస్. ప్రమోషన్‌కు అఖిల్ వెళతాడు. ఇక్కడ పోస్ట్‌ప్రొడక్షన్ పనులు నేను చూసుకుంటాను.

● నాకు ప్రతి సినిమా టెన్షన్‌గానే ఉంటుంది. సరిగ్గా నిద్రలు కూడా ఉండవు. ఈసారి సంక్రాంతికి ఐదు సినిమాలు విడుదలవుతున్నాయి. థియేటర్లు అందరికీ సరిపోతాయి. నేను ఈ సినిమాలో గెస్ట్‌రోల్ చేయలేదు. వాయిస్ ఓవర్ మాత్రమే ఇచ్చాను. అనూప్ రూబెన్స్‌తో ట్రైలర్ చేయించాం.

● రామ్‌గోపాల్ వర్మతో చేస్తున్న నా సినిమా బాగా వస్తుంది. ఏప్రిల్‌లో రిలీజ్ చేయబోతున్నాం. విక్రమ్ దర్శకత్వంలో చైతూతో ఓ సినిమా ప్లాన్ చేస్తున్నాం. దానికి కొంత వ్యవధి పడుతుంది. నేనూ కొద్దికాలం పాటు ప్రొడక్షన్ చూసుకోకుండా నటనపైనే దృష్టిపెడతా.

'సైరా నరసింహా రెడ్డి' ప్రారంభం



సురేందర్ రెడ్డి, రామ్ చరణ్

చిరంజీవి 151వ సినిమా 'సైరా నరసింహారెడ్డి' రెగ్యులర్ షూటింగ్ బుధవారం ప్రారంభమైంది. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా వేసిన సెట్‌లో చిత్రీకరణ మొదలుపెట్టారు. ఈనెల 22 వరకూ అక్కడే షూటింగ్ జరగనుంది. సురేందర్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. రత్నవేలు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఫైట్ మాస్టర్ లీ విట్టేకర్ సారథ్యంలో కీలక యాక్షన్ సన్నివేశాలు తెరకెక్కించనున్నారు. ఈ హిస్టారికల్ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో రామ్ చరణ్ నిర్మిస్తున్నారు. కొణిదెల ప్రొడక్షన్ బ్యానర్‌లో రూపొందుతోంది.



సురేందర్ రెడ్డి, లీ విట్టేకర్, రత్నవేలు



ప్రియదర్శినిలో 'మహానటి'



కీర్తి సురేశ్

సావిత్రి జీవితం ఆధారంగా 'మహానటి' సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. కీర్తి సురేశ్ టైటిల్ రోల్ పోషిస్తోంది. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్ర బృందం టైటిల్ లోగోను ప్రేక్షకులకు పరిచయం చేసే విషయంలో కాస్తా విభిన్నత ప్రదర్శించింది. సావిత్రికి ఎంతో ప్రత్యేకమైన చిత్రం 'మాయాబజార్'. ఆ చిత్రంలోని పేటిక ద్వారా 'మహానటి'లోగోను విడుదల చేసింది. బుధవారం సావిత్రి జయంతి సందర్భంగా టైటిల్ లోగో ఆవిష్కరణ కోసం ప్రత్యేక వీడియోను విడుదల చేశారు.

ఈ వీడియోలో 'మాయాబజార్'లోని పేటికను చూపించారు. దాన్ని ఓ మహిళ తెరిచింది. అందులోంచి 'మహనటి' అనే టైటిల్ బయటికి వచ్చింది. బ్యాగ్రౌండ్‌లో 'అది ప్రియదర్శిని వదినా.. ఆ పేటిక తెరిచి చూస్తే అందులో ఎవరి ప్రియ వస్తువు వారికి కనిపిస్తుంది... మీకు పెళ్లయిందా.. అయితే నన్ను చేసుకుంటారా?, అయ్యో రామా?... నమో కృష్ణ, అలిగిన వేళనే చూడాలి, నన్ను వదిలి నీవు పోలేవులే, ఈ నాటి ఈ బంధం ఏనాటిదో..' అంటూ సావిత్రి సినీ కెరీర్‌కు సంబంధించిన డైలాగ్స్, పాటలను వినిపించారు.

వైజయంతి మూవీస్ పతాకంపై తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మిక్కీ జే మేయర్ స్వరాలు సమకూరుస్తున్నారు. సమంత, విజయ్ దేవరకొండ, విక్రమ్ ప్రభు, షాలిని పాండే, ప్రకాశ్ రాజ్, మోహన్ బాబు 'మహానటి'లో ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. మార్చి 29న ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు రానుంది.



"కమెడియన్‌గా 75 సినిమాలు చేసిన నాకు వేరియేషన్ ఏముంది. ఆ సినిమాలన్నింటిలో ఒకేలా కనబడ్డా. అనుకోకుండా కమెడియన్‌గా మారాను. తర్వాత హీరోగా అయ్యాను. ఓ అసిస్టెంట్ డైరెక్టర్‌గా 7 ఏళ్లు కష్టపడ్డాను. దాని వల్ల నాకంటూ కొన్ని ఆలోచనలు ఏర్పడ్డాయి. ఇప్పుడు ఆ ఆలోచనలను ప్రెజెంట్ చేస్తూ నిజాయితీతో కూడా సినిమాలు చేయాలనేదే నా ప్రయత్నం" అని కథానాయకుడు సప్తగిరి చెప్పారు. చరణ్ లక్కాకుల దర్శకత్వంలో డా.రవికిరణ్ నిర్మించిన చిత్రమిది. ఈనెల ఏడో తేదీన విడుదలవుతోంది. ఈ సందర్భంగా బుధవారం సప్తగిరి చెప్పిన విశేషాలు.

నా ఆలోచనలను ప్రెజెంట్ చేయాలనుంది

హీరోగా నాకు మంచి పేరుని, మా నిర్మాత డా.రవికిరణ్‌కి మంచి లాభాలను తెచ్చి పెట్టిన సినిమా 'సప్తగిరి ఎక్స్‌ప్రెస్'. మళ్లీ అదే కాంబినేషన్‌లో సినిమా చేయాలనుకుని చేసిన చిత్రమే 'సప్తగిరి ఎల్ఎల్బీ'. పోలీసు కానిస్టేబుల్స్‌లో ఎంత నిజాయితీ పరులుంటారో, ఎంత హార్డ్‌వర్క్ చేస్తారో అనే విషయాన్ని 'సప్తగిరి ఎక్స్‌ప్రెస్' సినిమాలో చూపించడమే కాకుండా పోలీస్ కానిస్టేబుళ్లకు ఆ సినిమాను అంకితం చేశాం. బేసిక్‌గా నేను కమెడియన్‌ను అయినా ఆ మూవీలో నేను చేసిన సెంటిమెంట్, ఎమోషన్స్‌కు ఆడియెన్స్ కనెక్ట్ అయ్యారు. నాకు విజయాన్ని అందించారు. దాంతో మళ్లీ మరో మెసేజ్ ఓరియెంటెడ్ సినిమా చేయాలనుకున్నాం. అందుకనే ఓ కామెన్‌మేన్‌ను రిప్రెజెంటేషన్ చేస్తూ, బాలీవుడ్‌లో విడుదలైన 'జాలీ ఎల్ఎల్బీ'ని తెలుగు నెటివిటీకి తగినట్లు చేశాం.

వారికే అంకితం

రీమేక్ సినిమానే చేయాలనే నిర్ణయాన్ని నేను, నిర్మాత కలిసే తీసుకున్నాం. సప్తగిరి అనేవాడు 75 సినిమాల్లో కమెడియన్‌గా చేశాడు. మళ్లీ కమెడియన్‌గా చేస్తే బావుండదు. కొత్తగా చేయాలి. ఏదైనా నిజాయితీగా చేయాలని నిర్ణయంతోనే సినిమా చేశాను. ఇందులో నాది లాయర్ పాత్ర. ఇది లాయర్స్‌కు అంకితమిస్తున్నా.

ఎమోషన్స్‌తో నడుస్తుంది

ఈ సినిమా ఎమోషన్స్‌తో నడుస్తుంది. అలాగే నా కామెడీ కూడా ఆడియెన్స్‌ను నవ్విస్తుంది. హిందీ సినిమాలో ఎక్కువగా సాంగ్స్ ఉంటాయి. ఆ సాంగ్స్ స్థానంలో కమర్షియల్ ఎలిమెంట్స్‌ను చూపించాం. చివరి 45 నిమిషాలు ప్రేక్షకులను కట్టిపడేసే సన్నివేశాలుంటాయి. భావోద్వేగానికి, ఉత్కంఠతకు ప్రేక్షకులు లోనవుతారు. సప్తగిరి చాలా చిన్నవాడు, కమెడియన్. అలాంటివాడు ఇలాంటి సబ్జెక్ట్ చేస్తే ఎలా ఉంటుందో అలా మార్పులు చేసి సినిమా చేశాం.

దర్శకుడికి అవగాహన ఎక్కువ

చరణ్ లక్కాకుల సీనియర్ మోస్ట్ కో డైరెక్టర్. నేను అనుకున్న టైమ్‌లో సినిమా పూర్తి కావాలనే ఉద్దేశంతో డేస్‌పై, ఆర్టిస్టులపై అవగాహన ఉన్న వ్యక్తి కావాలనే చరణ్‌ని కలిశాను. పాతికేళ్ల అనుభవమున్న వ్యక్తి కాబట్టి సినిమాను అనుకున్న సమయంలో పూర్తి చేశారు.

ఆ కసి అయితే ఉంది

డ్యాన్సులు వేయాలనే కసి ఉంది. మ్యూజిక్ వినగానే నాలో ఒక ఊపు వస్తుంది. దాన్ని ఒక ఆర్డర్‌లో పెట్టుకుంటే మంచి అవుట్‌పుట్ తేగలనని అనిపించింది. దాంతో ఓ డ్యాన్స్ మాస్టర్‌ను పెట్టుకుని కష్టపడ్డాను. రేపు నేను ఎలా డ్యాన్సులు వేశాననే విషయాన్ని మీరే చెప్పాలి మరి. సినిమాలోని సన్నివేశాల్లో సెక్షన్స్ సరిగ్గా చెప్పాలనే ఉద్దేశంతో చాలా మంచి లాయర్స్‌ను కలిశాను. అలాగే టైటిల్ విషయంలో సెంటిమెంట్‌ను ఫాలో అయ్యాను.

ముగ్గురు హీరోల సినిమా

హిందీలో బొమన్ ఇరానీ చేసిన పాత్రలో సాయి కుమార్ చేశారు. సౌరవ్‌శుక్లా క్యారెక్టర్‌లో ఎంపీ శివప్రసాద్ కనబడతారు. ఈ సినిమాలో నేను, శివప్రసాద్, సాయికుమార్ ముగ్గురు హీరోల్లా చేశాం.



జియంత్ సి.పరాన్జీ దర్శకత్వంలో తాజాగా ఓ సినిమా రూపొందుతోంది. ఇషాన్ ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కుతోన్న ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్‌కు 'నరేంద్ర' అనే టైటిల్ ఖరారు చేశారు. నిలేష్ హీరోగా పరిచయమవుతున్నాడు. ల్యాక్మే ఫేమ్ ఇజబెల్లా ఈ చిత్రంలో హీరోయిన్‌గా పరిచయమవుతుంది. జనవరిలో హైదరాబాద్, గుజరాత్‌లలో నాన్ స్టాప్ షెడ్యూల్ ప్లాన్ చేస్తున్నారు. పాకిస్థాన్ నేపథ్యంలో ఈ చిత్రం రూపొందుతుంది. ఈ చిత్రానికి సంగీతం: రామ్ సంపత్, సినిమాటోగ్రఫీ : రాజ్ కె.నల్లి, ఫైట్స్ :వెంకటేశ్వరరావు.

పడిపోయా నీ మాయలో



అరుణ్ గుప్తా, సావేరి

శ్రీరాజన్న మూవీస్, మహేష్ ఎంటర్‌ట్రైన్‌మెంట్స్ పతాకాలపై రూపొందుతోన్న లవ్ ఎంటర్‌టైనర్ 'పడిపోయా నీ మాయలో'. అరుణ్ గుప్తా, సావేరి, జయవర్ధన్ తారాగణంగా నటించారు. ఆర్.కె.కాంపల్లి దర్శకుడు. మహేష్ పైడ, భరత్ అంకతి నిర్మాతలు. జయవర్ధన్ సంగీతం అందించిన ఈ సినిమా ఆడియోను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో విడుదల చేశారు. తెలంగాణ ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్ ఆడియో సీడీలను విడుదల చేశారు. తొలి సీడీని ఎన్.శంకర్ అందుకున్నారు.

ఎన్.శకంర్ మాట్లాడుతూ 'లఘు చిత్రాలు తీసిన దర్శకుడు కాంపల్లి ఓ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా 'పడిపోయా నీ మాయలో' సినిమా చేయడం అభినందనీయం' అని అన్నారు.

దర్శకుడు అర్.కె.కాంపల్లి మాట్లాడుతూ 'నేను చెప్పిన సింగిల్ లైన్ నచ్చిన నిర్మాత భరత్ ఈ సినిమా చేయమని అన్నారు. తర్వాత మహేష్ మాతో జత కలిశారు. అరుణ్, సావేరి చక్కగా నటించారు. ఇక విక్రమ్ తలశిల నాకు ఎంతగానో సపోర్ట్ చేశారు. నాకు పూరీగారంటే పిచ్చి. ఆయన్ను దృష్టిలో ఉంచుకునే ఈ సినిమాను డిజైన్ చేసుకున్నాను. ఆయనలా సినిమా తీయాలనేది నా కల. ఇదే బ్యానర్‌లో నా రెండో సినిమా కూడా చేస్తాను' అని తెలిపారు.

సౌందర్యలా చేశావంటున్నారు



కారుణ్య చౌదరి

"నేను ఇంతకు ముందు నాలుగు సినిమాలు చేశాను. కానీ వాటితో ప్రేక్షకులకి పెద్దగా రీచ్ కాలేకపోయాను. ఈ సినిమాతో మాత్రం కచ్చితంగా ప్రేక్షకులకి దగ్గరవుతాననే నమ్మకం నాకుంది. అందుకే ఇదే నా తొలి సినిమా అని చెప్పుకుంటాను. ఇదొక ఫ్యామిలీ ఎమోషనల్ థ్రిల్లర్" అని కథానాయిక కారుణ్య చౌదరి అన్నారు. ఆమె నటించిన తాజా చిత్రం 'సీత రాముని కోసం'. బుధవారమే సెన్సార్ పూర్తయింది. ఈనె 15న విడుదలవుతున్న సినిమా గురించి ఆమె బుధవారం మాట్లాడారు.

● ఇందులో నా పాత్ర పేరు సీత. ఆడిషన్ జరుగుతుందని తెలుసుకుని వెళ్ళాను. అక్కడే ఓ చిన్న సన్నివేశంలో నటించి చూపాను. వెంటనే ఎంపిక చేశారు. దర్శకుడు అనిల్ చాలా ఇష్టంగా క్రియేట్ చేసుకున్న పాత్ర అది. ప్రతి ఒక్కరికీ గుర్తుండిపోతుంది. బాపు సినిమాల్లో హీరోయిన్స్ ఎలా ఉంటారో అలానే ఉంటుంది.

● టీజర్, ట్రైలర్స్ చూసిన ప్రతి ఒక్కరూ నేరుగా కాల్ చేసి కంగ్రాట్స్ చెబుతున్నారు. ముఖ్యంగా లాలీ పాటకు రెస్పాన్స్ బాగా ఉంది. ఈ సినిమా తర్వాత నన్ను అందరూ సీత కారుణ్యగానే గుర్తుపెట్టుకుంటారు. సెట్స్‌లో కూడా అందరూ నన్ను సీత అనే పిలుస్తున్నారు. అంతా సౌందర్యలా చేశావని అంటున్నారు. ఆ కాంప్లిమెంట్స్ వింటే చాలా హ్యాపీగా అనిపించేది. అంత గొప్ప నటితో పోల్చడం ఆనందమైనా ఆమెలో పదిశాతం చేసినా కష్టం ఫలించినట్లే.

● ఇది హారర్ సినిమా కాదు. కుటుంబమంతా కలిసి చూడగలిగే ఎమోషనల్ థ్రిల్లర్. సినిమా అయిపోయాక అందరూ ఒక మంచి సినిమా చూశాం అనే భావనతో బయటికొస్తారు.

● దర్శకుడు అనిల్ చాలా కూల్. ఆయనకి ఏం కావాలో అడిగి మరీ చేయించుకున్నారు. మేము సరిగా చేయలేకపోతే ఓపిగ్గా అన్నీ వివరించి చెప్పేవారు. ' హీరో శరత్‌కిది ఫస్ట్ సినిమా. కానీ ఆయన మొదటి సినిమాలా కాకుండా చాలా బాగా చేశారు. ఈ సినిమా రిజల్ట్‌ను బట్టి తర్వాత సినిమాలు చేస్తాను. నాకైతే ఎక్కువగా ఫ్యామిలీ ఓరియెంటెడ్ రోల్స్ చేయాలనుంది.



ప్రజాశక్తి
www.prajasakti.com
facebook/prajasakti, twitter/prajasakti
విజయవాడ
గురువారం 7 డిసెంబరు 2017
11

సంస్కృతి, కళలపై రచనలకు ఆహ్వానం!

ఇది కళలు, సంస్కృతి, రంగస్థలం తదితర అంశాలపై ప్రత్యేక పేజీ. మీ ప్రాంత సంస్కృతి, జానపద కళలు, వాటి ప్రత్యేక విశేషాలు; నాటకం, చిత్రకళా ప్రదర్శనలపై మీరు కూడా వ్యాసాలూ, నివేదికలూ రాసి పంపవచ్చు. సాంస్కృతికరంగంలో వస్తున్న మార్పుల మంచిచెడ్డలపై విశ్లేషణాత్మక వ్యాసాలు రాయవచ్చు. మా చిరునామా : సంగమం, ప్రజాశక్తి, ఎంబి విజ్ఞానకేంద్రం, గవర్నరుపేట, విజయవాడ- 2.



ఉనికి కోల్పోతున్న నంది నాటకం

"మొన్నటిదాకా 'నంది' నాటకోత్సవాలనేవి.. కళాకారుల గౌరవాన్ని పెంచేవిగా ఉండేవి. కానీ తాజా పరిస్థితులు మాత్రం ఏదో చెయ్యాలి కాబట్టి.. మమ అనిపించేద్దాం అనేలాగానే ఉంది. దీనికి కొందరు దారిపోయే దానయ్యలు అధికారుల్ని గందరగోళానికి గురిచేసింది. జనాలు లేకుండానే కొన్ని నాటక ప్రదర్శనలు జరిగాయి. నిజంగా నాటకం కోసం కష్టపడ్డవాళ్ళు నష్టపోయారు. పాత నాటికల్నే పేరు మార్చేసి, అటు చేసి.. ఇటు చేసినవాళ్లే లాభపడ్డారు. పోటీలను పోటీలుగానే చూడాలి. జాతరలా నిర్వహించకూడదు. ఇదంతా నాటకేతరులు, అధికారాన్ని అడ్డుపెట్టుకుని.. నాటక రంగాన్ని తమ చెప్పుచేతల్లో పెట్టుకోవాలనే వ్యక్తుల వల్లే...' అంటూ నాటకరంగంతో దశాబ్దాల అనుబంధమున్న తెనాలికి చెందిన ఓ సీనియర్ కళాకారిణి ఆందోళన వ్యక్తంచేశారు.

ప్రేక్షకులు లేకుండా నాటకమేంటి?

"నాటకం అంటే ప్రేక్షకుడు.. ప్రేక్షకుడు ఉంటేనే నాటకం. ప్రేక్షకుల మధ్య నాటకం ఆడి.. బహుమతులు భాగస్వామ్యంతో నాటకం వినువీధుల్లో అజరామరం అవుతూనే ఉంది.

నంది సైతం

నిన్నటి మొన్నటిదాకా.. ప్రభుత్వ ఆధ్వర్యాన నిర్వహించే నంది నాటకోత్సవాలు.. నాటకరంగ కళాకులకు కొంత ఊరటనిచ్చేవి. తెలుగు రాష్ట్రాల్లో, రాష్ట్రేతర ప్రాంతాల్లో పరిషత్ నాటకపోటీలు, ఉత్సవాలు ఎన్ని ఉన్నాగానీ.. శంఖంలో పోస్తేనే తీర్థం అయినట్టుగా.. నందిలో నాటకం ఆడితే.. అదో తుత్తి.. అన్నట్టుగా కళాకారులు నంది వేడుకల్ని ఓ గౌరవమైన

తెలుగు రాష్ట్రాల్లో నాటకం అనే మాట వినపడగానే 'నంది' అనే మాట కచ్చితంగా గుర్తొస్తుంది. శతాధిక సంవత్సరాల ఘన చరిత్రగల తెలుగు నాటకరంగాన.. నంది నాటకోత్సవాల వయసు కేవలం రెండు దశాబ్దాలే కావొచ్చు. కానీ, నాటకరంగ కళాకారుల్లో, సమాజాల్లో నంది తెచ్చిన ఉత్సాహం ప్రత్యేకమైంది. ఈ ఇరవై ఏళ్ళలో నంది ఉత్సవాల ఆసరాగా ఎంతోమంది తెలుగు నాటకరంగ కళాకారులు జాతీయ, అంతర్జాయంగా ఎదిగినవారున్నారు. మరెన్నో కొత్త సమాజాల ఆవిర్భావానికి, మరికొన్ని సమాజాల మనుగడకు, ఉనికిని చాటేందుకు నంది నాటకోత్సవాలు ప్రత్యక్ష, పరోక్షంగా దోహదపడ్డాయి. కానీ, వర్తమానంలో నంది ఉత్సవాల తీరుతెన్నుల్లో అనూహ్యమైన మార్పులు తీసుకురావడంతో కళాకారుల్లో తీవ్రమైన అసంతృప్తి నెలకొంది. నాటకరంగానికి చెందిన వారితో ఏమాత్రం చర్చించకుండా, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రభుత్వం తీసుకున్న ఏకపక్ష నిర్ణయంతో నంది రూపురేఖలే మారిపోయి.. గతకాలపు వైభవమంతా కాలగర్భంలో కలిసిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయంటూ సర్వత్రా విమర్శలు వినపడుతున్నాయి.

మేలైన నాటకాలు వచ్చేవి. ఇప్పుడు 'నంది' నాటకాల కోసం దరఖాస్తు చేసుకున్న నాటకాల్నీ ప్రదర్శనకు తావివ్వడంవల్ల.. పలు నాటక ప్రదర్శనలు పలచబడి.. ప్రేక్షకుల నిరాదరణకు గురయ్యాయి. దీనికితోడు.. ఏ నాటకం ఎక్కడ ప్రదర్శిస్తున్నారో తెలియని పరిస్థితి. కనీసం కళాకారులకు భోజనం, వసతి కల్పించలేని పరిస్థితుల్లో.. అరకొర ప్రేక్షకుల మధ్యనే ఎలాగోలా నాటక ప్రదర్శనలు ఆడించేయడం ఓ తంతును తలపిస్తుంది. అలా ఆడిన ప్రదర్శనలు రికార్డ్ చేసి.. తర్వాత నాలుగు గదుల మధ్య వాటిని పరిశీలించి, ఫలితాలను ప్రకటించడం కళాకారులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇలా జరగడానికి ప్రధాన కారణం.. పరిషత్ నాటకాలపై చిన్నచూపుగల వ్యక్తులు, మంత్రివర్గపు అనుచరులైన కొంతమంది 'నంది' రూపురేఖల్ని కావాలనే తమ రాజకీయ పలుకుబడి, ఒత్తిడితో తమ ఇష్టానుసారం మార్చేశారనే బలమైన ప్రచారం జరుగుతోంది. పరిషత్తు నాటకాలన్నా, విశ్వవిద్యాలయేతర నాటక సమాజాలన్నా ఏమాత్రం సదాభిప్రాయం లేని ఓ మాజీ ప్రొఫెసర్ చెప్పుచేతల్లో నంది తన ఉనికిని కోల్పోతుందనే విమర్శలూ బాహటంగానే వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది జనవరిలో జరిగే నంది ఉత్సవాలైనా.. గతంలో మాదిరిగా నిర్వహించాలనేది కళాకారుల మాట.

వందేళ్ళకుపైగా చరిత్రగల తెలుగు నాటకం ఒడిదుడుకులు లేకుండా సాగాలంటే.. రాజకీయాలకు అతీతంగా ప్రోత్సహించాలి.. గుర్తించాలి.. గౌరవించాలి.. నంది నాటకోత్సవాల్లాంటి వేడుకల్ని కేవలం మొక్కుబడిగా కాకుండా.. తెలుగు కళాసంస్కృతిని చాటే వేడుకగా భావించాలి. కళాకారుల కడుపు నింపాలి. అప్పుడే తెలుగు నాటకం పది కాలాలపాటు వర్ధిల్లుతుంది.

– గంగాధర్ వీర్ల

తప్పదోవ పట్టించడం, తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకోవడం, తలదూర్చడమే కారణం.

అయ్యా.. ఏమిటిదీ?

ఎంతో హుందాగా, ఓ పండుగలా జరిగే నంది ఉత్సవాలు గత ఏడాది కళాకారుల మనసును నొప్పించిన మాట వాస్తవం. నాటకం నుంచి టీవి, సినిమాగా ఎదిగింది అని చెప్పుకునే వాళ్ళం.. ఇప్పుడు నాటకం మళ్ళీ సీడీల్లోకి మారి.. టీవీల్లో చూసి.. నాటకం మంచి చెడుల్ని నిర్ణయించే దుస్థితికి తీసుకురావడం చాలా విచారించదగ్గ విషయం' అంటూ గుంటూరుకు చెందిన ఓ సీనియర్ కళాకారుడు వాపోయారు.

అనాలోచిత నిర్ణయమేంటి?

సరైన నాటక ప్రదర్శనలు ఎంపిక చేసే విషయంలో గతంలో స్క్రూటినీ చేసేవారు. దానివల్ల నాటక రచన, ప్రదర్శనలో మంచీ చెడూ విశ్లేషించి, ఆయా నాటకాలను ఎంపిక చేసేవారు. ఇప్పుడు ఆ పద్ధతి కాకుండా.. 'నంది' కోసం దరఖాస్తు పెట్టుకున్నవారందరికీ మూకుమ్మడిగా ప్రదర్శనా అవకాశం కల్పించడంతో.. నాణ్యతా ప్రమాణాలను ఏమాత్రం పాటించని ప్రదర్శనలూ చూడాల్సి వస్తుంది. దీనికితోడు, వేదికపై ప్రదర్శించడానికీ, మాట్లాడ్డానికీ కూడా ఇబ్బందిపడే రచనలూ ఆడారు. దీనివల్ల నిజంగా నాటకం కోసం అహోరాత్రులు కష్టపడేవారికి ప్రోత్సాహం, ప్రయోజనం అందకుండా పోతోంది. నందిలో కొత్తగా తీసుకొచ్చిన ఈ పద్ధతుల వల్ల తెలుగు నాటకం శోభించడం కాదు. శోకిస్తుంది' ఇది వైజాగ్‌కు చెందిన ఓ ప్రసిద్ధ నాటక కళాకారుడు, దర్శక, రచయిత ఆవేదన.

నాటకమా.. జాతరనా?!

"గత ఏడాది 'నంది' నాటకోత్సవ పోటీల పేరుతో అన్నింటినీ ఒకేగాటన కట్టేసి, ప్రదర్శించడం గెలుచుకుంటేనే ఏ కళాకారుడికైనా ఆనందం. కానీ, చిన్నగదిలో సీడీల్లో నాటకం చూసి.. జడ్జిమెంట్ చేయడం తప్పు. ప్రేక్షకుల నుంచి వచ్చే స్పందనే కళాకారుడికి ముఖ్యం. ఇప్పటిదాకా నాటక కళాకారులకు అంతో ఇంతో ప్రోత్సాహకంగా ఉన్న 'నంది' ఉత్సవాల్ని తిరిగి గతంలో మాదిరిగా నిర్వహిస్తేనే మేలు' అంటారు మరో సీనియర్ పౌరాణిక రంగస్థల కళాకారుడు.

మునుపెన్నడూ లేని విధంగా నంది తాజా నిర్వహణపై ఇలా ఆవేదనతో కూడిన విమర్శలు చేస్తుండటానికీ కారణం ఉంది. అందుకే ఒక్కసారి గతకాలపు తెలుగునాటక ప్రస్థానంలోకి ఒకసారి తొంగిచూద్దాం.

చరిత్రలో తెలుగునాటకం

'ఏవుందయ్యా.. మన దగ్గర నాటకం.. లండన్ ఒపెరా థియేటర్‌లో ఆడినట్టు మనం ఇక్కడ నాటకాలు ఆడగలమా?! అంతెందుకు బెంగళూర్, కోలకతా, చెన్నయ్‌లో ఆడే స్థాయిలో మన నాటకాలు ఉంటాయా?!' అనే ఎగతాళి కళ్ళల్లోంచి పుట్టే విమర్శల్ని సైతం తట్టుకుని.. నిలదొక్కుకుని.. వందేళ్ళకుపైగా తెలుగు నాటకం.. ఇప్పటికీ శోభిల్లుతూనే ఉంది. తెలుగు రంగస్థలి వేదికపై అద్భుతాలు జరుగుతూనే ఉన్నాయి.

ఫర్ సపోజ్.. అద్భుతాలు జరిగి ఉండకపోతే.. కందుకూరి వీరేశలింగం పంతులు, గుర్రం జాషువా, గురజాడ అప్పారావు వంటి సంఘసంస్కర్తల నుంచి నాటక రచనలు పుట్టి ఉండేవి కాదు. బళ్ళారి రాఘవలాంటి, ఎన్టీఆర్, అక్కినేని, సురభి కమలాబాయి వంటి మేరునగ నటీనటులెందరో పుట్టేవారు కాదు. నాటక రంగాన తొలి అడుగులు వేసిన నటులెందరో దశాబ్దాలుగా లెక్కకుమించి సినీరంగాన రాణిస్తున్న వైనాలు మనకు తెలియందీ కాదు. తెలుగునాట నాటకం పుట్టుక నుంచి ఈరోజూ వరకూ.. కళాకారుల ముందడుగుతో, వారి







తెలుగు నాటకాలు

ఒక ఎత్తయితే.. మళ్లీ ఆ ఊరులో ఆచరించే ఆచారానికి ఆమె మరింత వణికిపోయింది. అందుకే ఆమె దాన్ని తిరస్కరించి, ఐద్వా సహకారం కోరింది.

మరో సంఘటనలో సంధ్య (పేరు మార్చాం) భర్త తాగుబోతు. ఇద్దరు ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయాలి. ఆమె పట్టుబట్టి, చదివించింది. పిల్లల్ని సామాజికంగా చైతన్యం కలవారు. అలా వారు అనేక సోషల్ యాక్టివిటీస్‌లో పాల్గొన్నారు. పెద్దమ్మాయికి ఎంగేజ్‌మెంట్ అయ్యాక సదరు అబ్బాయి అనుమానపు మాటలు వాళ్లని బాధించాయి. అసలు అతని గురించి ఎంక్వయిరీ చేస్తే ఉద్యోగం గురించి చెప్పినవి అసత్యమని తేలింది. దాంతో సంధ్య ఎంతో చైతన్యంగా ఆ సంబంధాన్ని లీగల్‌గానే రద్దు చేయించింది. అయితే భర్తకు పిల్లలతో నచ్చజెప్పించినా తాగుడు మాన్పించలేకపోయింది. ఫలితంగా అతని కాలేయం పాడైపోయింది. అకాల మరణం చెందాడు. ఇక అమ్మలక్కలు, బంధువులు భర్త చనిపోయిన భార్యగా ఆమెకు సంప్రదాయం పేరిట తంతు నిర్వహించేందుకు సిద్ధమైపోయారు. సామాజిక చైతన్యమున్న వాళ్ల సోదరి సూచన మేరకు ఆ పిల్లలు తల్లికి ఆ తంతు జరగకుండా అడ్డుకున్నారు. ఆమె కూడా ఆచార వ్యవహారాల్లో మునిగితేలేదే! అయినా.. ఈ తంతును ఎదుర్కోవడానికి మానసికంగా ఆమె సిద్ధంగా లేదు అన్నది వాస్తవం.

ప్రతి స్త్రీ కూడా ఇలాంటి తంతుల్ని స్వీకరించే స్థితిలో సహజంగానే ఉండదు. కానీ సమాజంలో సంప్రదాయాలు, కట్టుబాట్ల పేరుతో దురాచారాలు కొనసాగించేందుకు కొందరు సిద్ధమవుతున్నారు. సంప్రదాయమైనా, ఆచారమైనా, మరొకటైనా బాధలో ఉన్న వారికి ఓదార్పును ఇవ్వాలి. సమస్యల్లో ఉన్న వారికి పరిష్కారం చూపాలి. కానీ అది మరింత బాధగా, గుండెను మెలిపెట్టేలా, మానసికంగా కుంగిపోయేలా ఉండకూడదు. ఇప్పటికే ఆడవాళ్లు బయటకు వెళ్లకూడదనీ.. నెలసరి వచ్చినప్పుడు బయటే ఉండాలనీ.. ఇలాంటి మూఢాచారాల్ని కొన్నింటిని అధిగమించాం. ఇప్పుడు మహిళలు బయటకు వచ్చి అనేక రంగాల్లో ప్రధాన బాధ్యతల్లో పనిచేస్తున్నారు. అయితే. ఇంకా ఆపాల్సిన దురాచారాలు చాలానే ఉన్నాయి. అందుకే అలాంటి మార్పుకు అడుగు ముందుకేయాలి. ఆ అడుగు ఎక్కడో కాదు; మన దగ్గర నుంచే ప్రారంభం కావాలి.

– శాంతిశ్రీ



మార్పువైపు.. ఓ అడుగు

రెక్కలు అల్లార్చుకొని ఆకాశంలో రెండు పక్షులు ఎగురుతున్నాయి. బాధ్యతల బరువును సగం సగం పంచుకొని సాగుతున్నాయి. హఠాత్తుగా అనుకోకుండా మహా విషాదంగా జంటలోని ఒక పక్షి నేలకూలిపోతే ..!! ఎంత దుఃఖం! ఎంత నరకం! ఎంత ఒంటరితనం! సరే .. కోల్పోయింది వాస్తవం అయినప్పుడు జీవితం దానికి నెమ్మదిగా అలవాటు చేస్తుంది. కానీ, బాధ్యత? ఇద్దరు మోసిన బరువు ఒక్కరే మోయాలి! చెరో సగమై చేసిన పనులు ఒక్కరే చేయాలి. అందుకు దారి కావాలి. ధైర్యం కావాలి. దన్ను కావాలి. ఆచారాల పేరిట ఉన్న ధైర్యాన్ని తీసేయటం కాదు; నువ్వు ఇక సమాజంలో సంపూర్ణత లేని మనిషివి అని చంపేయడం కాదు. అండగా నిలవాలి. సమాజం, కుటుంబం భరోసా ఇవ్వాలి.

కంప్యూటర్ కాలంలోనూ ఆచారాల పేరుతో అతి దారుణంగా స్త్రీల పట్ల వ్యవహరిస్తున్న తీరు ఆక్షేపణీయం. ఆమె ఎంత పెద్ద ఆఫీసరు అయినా.. ఎంత ఉన్నత చదువులు చదివినా.. ఆచార వ్యవహారాల్లో అనాగరిక పద్ధతులే ఆచరించేలా సంప్రదాయ తంతు జరగడం విచారకరం. భర్త చనిపోయిన భార్యకు చేసే తంతు ప్రత్యక్ష నరకం. ఆచారాల పేరుతో జరిగే ఈ అకృత్యాలని ఆపాలి. ఇంకెన్నాళ్లీ దురాచారం అని ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలి.

నాడు వీరేశలింగం వంటి సంస్కర్తల వల్ల కొన్ని దురాచారాలు రూపుమాపేందుకు కొంత కృషి జరిగింది. ఫలితంగా కొన్ని దురాచారాలు రూపుమాసినా, ఇంకా కొన్ని ఇప్పటికీ కొనసాగటం విచారించాల్సిన విషయం. భర్త చనిపోయిన వారిపట్ల వ్యవహరించే తీరు నేటికీ ఆక్షేపణీయంగానే ఉంది. భర్త మరణించినందుకు బాధపడాలో.. ఆ సందర్భంగా ఆమె పట్ల అమానుషంగా వ్యవహరించే ఆచారాలకు వ్యథ చెందాలో అర్థంగాని దయనీయస్థితి!

భక్తి ప్రవాహం.. సంప్రదాయాల ప్రవచనం

నేడు ఎటు చూసినా భక్తి ప్రవాహం ఏరులై పారుతోంది. రాజకీయాలు మతంతో పెనవేసుకుపోయాయి. సంస్కృతి, సంప్రదాయ వ్యవహారాలు, ఆచారాల పేరుతో మూఢాచారాలు ముప్పిరిగొంటున్నాయి. రోజుకో తీరున ఉన్నవీ, లేనివీ ఆపాదించబడుతున్నాయి. కొడుకు ఉంటే కొబ్బరికాయలు కొట్టాలనే దగ్గర నుంచి.. పుణ్యస్త్రీగా ఉండాలంటే.. పచ్చగాజులు, ఎర్ర జాకెట్టు ముక్కలు పంచాలనేవన్నీ మూఢాచారాలే! సైన్సును వినియోగించుకొంటూ అధునాతన పద్ధతుల్లో ఆన్‌లైన్‌లో భక్తి ప్రవచనాలు కొనసాగుతున్నాయి. ఆచార వ్యవహారాలంటూ కొత్తగా మూఢాచారాల్ని నూరిపోస్తున్నారు. వాస్తవానికి భర్త చనిపోయిన మహిళలు ఇంటాబయటా గతంలోకన్నా ఎక్కువ బాధ్యతలు మోయాల్సి ఉంటుంది. దానికి మరింత ధైర్యం కావాలి. ఆత్మస్థైర్యం కావాలి. కానీ, ఆత్మబలాన్ని దెబ్బతీసే ఆచారాలు పాటించటంవల్ల ఆమెను 'కోల్పోయిన' వ్యక్తిగా, సమాజంలో సమాన స్థానం లేని వ్యక్తి ముద్ర వేయడం మూఢాచారం ఒకటే కాదు; అప్రజాస్వామికం కూడా!

అవమానకరం..

నేటికీ రాష్ట్ర రాజధాని ప్రాంతంలోనే భర్త చనిపోయిన స్త్రీని పెద్దకర్మ జరిగే వరకూ ప్రతిరోజూ మొహానికి పసుపు రాసి, పెద్ద కుంకుమబొట్టు పెట్టి, మట్టిగాజులు వేసి, పూలు తల నిండుగా పెట్టడం.. పెద్దకర్మ రోజు నడిరోడ్డుపై ఆమెను కూర్చోబెట్టి.. పసుపు రాసి, అద్దంలో మొహం చూపించడం.. అందరూ ఆమెను పట్టుకుని గుండెలు పగిలేలా రోదించడం.. అంతేకాదు అందరూ ఆమెకు ఎడమచేత్తో బొట్టులు పెట్టి, అవమానించడం. సోదరునితోనూ ఎడమచేత్తో బొట్టు పెట్టించడం.. ఏటి ఒడ్డుకు తీసికెళ్ళి, గాజులు పగలగొట్టి, తాళిబొట్టు తెంచేసి, బొట్టు చెరిపేసి అవమానకరంగా ప్రవర్తించడం... ఆమెకు తెల్లచీర కట్టి, ఎవరికీ కనపడకుండా తెరకట్టి ఉంచడం.. ఆమెను చూడటానికి వెళ్లినప్పుడు ఉప్పు, జీలకర్ర నోట్లో వేసుకోవడం.. ఇలా అవమానకరంగా ఈ మూఢాచారం కొనసాగుతోంది.

బాధను మించిన బాధ

ఇటీవల జరిగిన కొన్ని ఘటనలు పరిశీలిస్తే.. చుక్కమ్మ (పేరు మార్చాం) పెళ్లయిన దగ్గర నుంచి తన పోలీసు భర్తతో తన్నులు తింటూనే ఉంది. దాదాపుగా ఆయన చనిపోయే వరకూ ఆమెను హింసించేవాడు. కొడుకులూ ఆమెను ఇబ్బంది పెట్టినవారే గానీ, చూసినవాళ్లు కాదు. చివరి నిమిషంలో కొడుకులు ఆమెను చూడరనీ, ఆస్తి మారుద్దామనుకునే లోపే ఆయన చనిపోయాడు. ఇన్నేళ్లూ బాధపడటం ఆమెకు అలవాటు అయిపోయింది. ఆయన చనిపోయాడు. ఇన్నేళ్లూ బాధపడటం ఆమెకు అలవాటు అయిపోయింది. ఆయన చనిపోయాడు.



సమాజం

వైజాగ్ ఫెస్ట్ 2017 రచనల పోటీ ఫలితాలు

సమాచారం

వైజాగ్ ఫెస్ట్ 2017 సందర్భంగా రాష్ట్రస్థాయిలో నిర్వహించిన రచనల పోటీకి వచ్చి స్పందన వచ్చింది. అన్నిప్రాంతాల నుంచి సీనియర్ రచయితలూ, ఔత్సాహికులు 206 కథలూ, 372 కవితలూ పంపించారు. వర్తమాన సామాజిక అంశాలు, పర్యావరణ అంశాలు; మానవ అనుబంధాలకు, సంఘర్షణలకు సంబంధించిన అంశాలతో మంచి కథలు వచ్చాయి. పాల్గొన్న రచయితలందరికీ ధన్యవాదాలు. విజేతలకు డిసెంబర్ 10వ తేదీ సాయంత్రం 6 గంటలకు వైజాగ్ ఫెస్ట్ పుస్తక ప్రదర్శన ప్రాంగణంలోని గురజాడ సాహిత్యవేదికపై బహుమతుల ప్రదానం జరుగుతుంది.

కథల విభాగం :

మొదటి బహుమతి : **గత వర్తమానం మల్లిపురం జగదీశ్**

రెండో బహుమతి : **ఉసురు : ఇందూ రమణ**

మూడో బహుమతి : **లిప్‌స్టిక్ : ఎల్.శాంతి**

కవితల విభాగం :

మొదటి బహుమతి : **జనంలోంచి... సిరికి స్వామినాయుడు**

రెండో బహుమతి : **వనమాలి : డా॥ కె.సుదేరా**

మూడవ బహుమతి : **నేను గౌరీ లంకేశ్‌ను.. : రాపాక సన్ని విజయకృష్ణ**

ఉత్తరాంధ్ర కాలేజీ విద్యార్థినీ విద్యార్థుల విభాగానికి స్పందన తగినంతగా రాలేదు. అందువల్ల ఆ పోటీ ఫలితాలను ప్రకటించడం లేదు. పరిమితంగా వచ్చిన విద్యార్థుల రచనల్లో కొన్నిటిని ఎంపికచేసి వారికి ప్రోత్సాహక బహుమతులను ఇవ్వాలని కమిటీ నిర్ణయించింది.

– చీకటి దివాకర్
కన్వీనర్, గురజాడ సాహిత్యవేదిక
9441176882



వాస్తవ దర్పణం...'దుర్గుణ సంహారం'

ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ, కేంద్రప్రభుత్వ సంగీత నాటక అకాడెమీల సౌజన్యంతో విజయవాడలోని సిద్ధార్థ ఆడిటోరియంలో ఈనెల 2, 3 తేదీల్లో అమరావతి నృత్యోత్సవ్-2017 కనుల పండువుగా సాగింది. రెండోరోజు విశాఖపట్నానికి చెందిన నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ (ఎన్ఎండీఏ) కళాకారులు ప్రదర్శించిన దుర్గుణ సంహారం స్ఫూర్తిదాయకంగా సాగింది. కెవి లక్ష్మి నృత్య పరికల్పనలో సంస్థ విద్యార్థులు ప్రదర్శించిన 'దుర్గుణ సంహారం' కూచిపూడి నృత్య నాటిక ఉత్సవాలకే తలమానికంగా నిలిచింది. నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న అరాచకాలను తూర్పారబెట్టి, మహిళలు తేరుకొని దృఢ సంకల్పంతో నడుం బిగించి, 'మృగాళ్ల' పీచమణిస్తే ఎలా ఉంటుందో అద్భుతంగా చూపెట్టింది. ఆద్యంతం ఒళ్లు గగుర్పాటు కలిగించే అద్భుత కథనం, సన్నివేశాలకనుగుణంగా కళాకారుల హావభావాలతో మంచి రసపట్టులో ఈ ప్రదర్శన సాగింది. దీనికి సంగీతం, సాహిత్యం మూల స్తంభాల్లా నిలిచాయి. ఆడజాతి భద్రకాళిలా విజృంభిస్తే మృగాడు తోకముడిచి పారిపోతాడనే వాస్తవాన్ని చక్కగా చూపెట్టారు. రాక్షసుణ్ణి సంహరించిన సందర్భంలో ఆడిటోరియం చప్పట్లతో మార్మోగింది. డాక్టర్ ద్వారం త్యాగరాజు సంగీతం ప్రదర్శనకు ఆయువుపట్టుగా నిలిచింది.

– రాజహంస
9490263115

2018 ఐపిఎల్ నిబంధనలు ఖరారు

- ప్రతి ఫ్రాంచేజీకి ఉండే క్రీడాకారులు ముగ్గురు కాదు... ఐదుగురు...
- చెన్నైకే ధోనీ



ముంబాయి : ఐపిఎల్ 2018లో ఎంఎస్ ధోనీ చెన్నై జట్టు తరపున ఆడనున్నాడు. రెండేళ్ళ నిషేధం అనంతరం రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్‌కింగ్స్ 2018లో మళ్లీ ఎంట్రీ ఇవ్వనున్నాయి. బుధవారం ఇక్కడ బిసిసిఐ తాత్కాలిక సెక్రటరీ అమితాబ్ చౌదరి నేతృత్వంలో ఐపిఎల్ పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశం రెండేళ్ళ నిషేధానికి గురైన చెన్నై సూపర్‌కింగ్స్, రాజస్థాన్ రాయల్స్‌లను 2018లో జరిగే 11వ ఐపిఎల్ సీజన్‌లో ఆడేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే 10 ఐపిఎల్ టోర్నీ ముగిసిన కారణంగా అన్ని ఫ్రాంచేజీలు తమ జట్ల క్రీడాకారులందరినీ వేలంలో పెట్టనున్నాయి. కొన్ని జట్లు ముగ్గురిని, మరికొన్ని జట్లు ఐదుగురిని తమ ఫ్రాంచేజీలలో కొనసాగించుకొనేందుకు అనుమతి కోరాయి. దీంతో ఐపిఎల్ గవర్నింగ్ కమిటీ ప్రతి ఒక్క ఫ్రాంచేజీ ఐదుగురు క్రీడాకారులను తమ ఫ్రాంచేజీలలో ఉంచుకొనేందుకు అనుమతించింది. వీరిలో ముగ్గురు స్వదేశీ, ఇద్దరు విదేశీ క్రీడాకారులు ఉండేలా ఆయా ఫ్రాంచేజీలు చూసుకోవాల్సి ఉంటుంది. ప్రతి ఒక్క ఫ్రాంచేజీ స్వదేశీ క్రీడాకారులను ఇద్దరికి తగ్గకుండా ఎంచుకోవాల్సి ఉంటుంది. మొత్తం 8 జట్లు ఐపిఎల్ 11వ సీజన్‌లో తలపడనున్నాయి. ఐపిఎల్ 9, 10 సీజన్‌లలో పాల్గొన్న గుజరాత్ లయన్స్, రైజింగ్ పూనే జట్లు 11వ సీజన్‌నుండి నిష్క్రమించాయి.

ఐపిఎల్ 11వ సీజన్‌లో తలపడనున్న జట్లు: చెన్నై సూపర్‌కింగ్స్, కింగ్స్‌ఎలెవన్ పంజాబ్, ఢిల్లీ డేర్ డెవిల్స్, రాజస్థాన్ రాయల్స్, ముంబయి ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్.

2018 ఐపిఎల్ వేలంపాటలో పాల్గొనే ఫ్రాంచేజీల నిబంధనలు...

1) 2018 సీజన్‌లో ప్రతి ఒక్క ఫ్రాంచేజీ 80 కోట్లకు మించి క్రీడాకారులను కొనుగోలు చేయరాదు. 2019 సీజన్‌లో 82 కోట్లు, 2020 సీజన్‌లో 85 కోట్ల వరకు కొనుగోలు చేసుకోవచ్చు. 2) ఒకవేళ ఈ సీజన్‌లో స్వదేశీ క్రీడాకారులు ముగ్గుర్ని ఒక ఫ్రాంచేజీ ఉంచుకోవాల్సి వస్తే ముగ్గురు క్రీడాకారులకు 33 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. మొదటి క్రీడాకారుడికి 15 కోట్లు, రెండో క్రీడాకారునికి 11 కోట్లు, మూడో క్రీడాకారునికి 7 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది.3) ఒకవేళ ఇద్దరు స్వదేశీ క్రీడాకారులనే ఫ్రాంచేజీలో ఉంచుకోవాల్సి వస్తే మొదటి క్రీడాకారునికి 12.5 కోట్లు, రెండో క్రీడాకారునికి 8.5 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. 4) కేవలం ఒక్క స్వదేశీ క్రీడాకారుడినే ఫ్రాంచేజీ ఉంచుకోవాల్సి వస్తే ఆ క్రీడాకారునికి తప్పనిసరిగా 12.5 కోట్లు చెల్లించాల్సి వస్తుంది. 5) ఒక వేళ జట్టు ఒక అన్‌క్యాప్డ్ ఆటగాడిని వుంచుకోవాలనుకుంటే అందుకోసం ఆ యాజమాన్యం రూ. 3 కోట్లును చెల్లించాల్సి వస్తుంది. 6) 8 జట్ల ఫ్రాంచేజీలు మొత్తం 25 క్రీడాకారులను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. 8 మంది క్రీడాకారులకు మించకుండా విదేశీ క్రీడాకారులను ఎంపిక చేసుకోవాలి. 18 మంది స్వదేశీ క్రీడాకారులు తప్పనిసరిగా ఆ ఫ్రాంచేజీలో ఉండాలి.

2018 నుండి క్రీడాకారులకిచ్చే కనీస ధరలు...

1) అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన అనుభవంలేని క్రీడాకారులకు ఇప్పటివరకు కనీస ధర 10 లక్షలుగా వుంది. దీన్ని 20 లక్షలకు పెంచారు. 2) ఇంతకుముందు విదేశీ మ్యాచ్‌లు ఆడిన అనుభవమున్న క్రీడాకారులకు ఇచ్చే మొత్తం ఇంతకుముందు 1 కోటి, 1.5 కోట్లుగా ఉండేది. దానిని ఇప్పుడు 2 కోట్ల రూపాయలకు పెంచారు.

మూడో టెస్ట్ డ్రా

- టెస్ట్ సిరిస్ భారత్ కైవసం
- మ్యాన్ ఆఫ్ ది సిరిస్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ విరాట్ కోహ్లీ
- ధనుంజయ సెంచరీ, రోషన్ అర్ధసెంచరీలు


మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సిరిస్‌తో కోహ్లి

న్యూఢిల్లీ : శ్రీలంకతో ఫిరోజ్‌షాకోట్ల మైదానంలో జరుగుతున్న మూడో టెస్ట్ మ్యాచ్ 'డ్రా'గా ముగిసింది. భారత్‌కు విజయం ఖాయమనుకున్న టెస్ట్ 'డ్రా'గా ముగిసింది. ఫిరోజ్‌షాకోట్ల మైదానంలో చివరిరోజు భారత బౌలర్లు విజృంభిస్తారనుకుంటే... శ్రీలంక బ్యాట్స్‌మన్లు భారత విజయాన్ని అడ్డుకున్నారు. ఇద్దరు శ్రీలంక బ్యాట్స్‌మన్లు భారత్‌కు విజయం దక్కకుండా క్రీజ్‌లో నిలదొక్కుకొని 'డ్రా'గా ముగించారు. ఆ ఇద్దరు క్రీడాకారులే ధనుంజయ డిసిల్వా, రోషన్ డిసిల్వ... ఒకరు సెంచరీతో కదంతొక్కితే... మరొకరు అర్ధసెంచరీతో చివరికంటా పోరాడి నిలబడ్డారు. దీంతో భారత జట్టు మూడో టెస్ట్ మ్యాచ్‌ను 'డ్రా'గా ముగించింది. ఓవర్‌నైట్ స్కోర్ మూడు వికెట్ల నష్టానికి 31 పరుగులతో బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక జట్టు ఐదోరోజు ఆట ముగిసే సమయానికి 103 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 299 పరుగులు చేసింది. లంక జట్టు ఉదయం సెషన్‌లో ఓవర్‌నైట్ స్కోర్‌కు మరో 4 పరుగులు జోడించి మాథ్యూస్ రూపంలో నాల్గో వికెట్ కోల్పోయింది. రవీంద్ర జడేజా బౌలింగ్‌లో రహానేకు క్యాచ్ ఇచ్చి మాథ్యూస్ (1) అవుటయ్యాడు. మాథ్యూస్ అవుటయిన అనంతరం క్రీజ్‌లోకి వచ్చిన లంక కెప్టెన్ చండీమాల్ 36 (90 బంతుల్లో 2 ఫోర్ల సాయంతో) ధనుంజయ డిసిల్వాతో కలిసి ఐదో వికెట్‌కు అర్ధసెంచరీకి పైగా భాగస్వామ్యాన్ని నిర్మించారు. చివరకు చండీమాల్‌ను అశ్విన్ 54.6వ బంతికి బౌల్డ్ చేసి ఐదో వికెట్ సాధించాడు. చండీమాల్ నిష్క్రమణ అనంతరం క్రీజ్‌లోకి వచ్చిన రోషన్ డిసిల్వ మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడారు. లంచ్ అనంతరం ధనుంజయ డిసిల్వ, రోషన్ డిసిల్వలు భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటు టీ విరామ సమయం వరకు మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడి మ్యాచ్‌ను దాదాపు 'డ్రా' వరకు తీసుకెళ్ళారు. తొలుత ఆచితూచి ఆడిన ధనుంజయ డిసిల్వ, రోషన్ డిసిల్వలు సెంచరీ, అర్ధసెంచరీలతో కదంతొక్కారు. టీ విరామానికి ముందు ధనుంజయ డిసిల్వ (119) వ్యక్తిగత పరుగుల వద్ద తొడ కండరాలు పట్టేయడంతో రిటైర్డ్ హర్ట్‌గా వెనుతిరిగాడు. ధనుంజయ స్థానంలో క్రీజ్‌లోకి వచ్చిన డిక్‌వెల్ బ్యాటింగ్‌కు వచ్చి చివరి సెషన్‌లో వికెట్ పడకుండా రోషన్ డిసిల్వతో కలిసి జాగ్రత్తగా ఆడారు. చివరివరకూ క్రీజ్‌లో ఉన్న రోషన్ డిసిల్వా సైతం 154 బంతులనెదుర్కొని 11 ఫోర్ల సాయంతో 74 పరుగులు చేశాడు. టీ విరామ సమయానికి శ్రీలంక జట్టు ఐదు వికెట్ల నష్టానికి 226 పరుగులు చేసింది. అప్పటికే మైదానంలో నిలదొక్కుకొని క్రీజ్‌లో రోషన్ (38) పరుగులతో, డిక్‌వెలా (11) పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. టీ విరామ అనంతరం 25 ఓవర్ల మ్యాచ్ జరిగినా భారత బౌలర్లు చివరి సెషన్‌లో వికెట్లు తీయడంలో పూర్తిగా విఫలమయ్యారు. చివరి రోజు వికెట్లు తీయడంలో భారత బౌలర్లు పూర్తిగా విఫలమయ్యారు. భారత కెప్టెన్ కోహ్లీ బౌలర్లను మార్చినా వికెట్లు సాధించలేకపోయారు. రెండు కొత్త బంతులను తీసుకొని పేస్‌బౌలర్లు షమి, ఇషాంత్ శర్మలకు అప్పగించినా వికెట్లు లభించలేదు. దీంతో కోహ్లీ, మురళీ విజయ్‌లు సైతం తలా ఒక ఓవర్ వేశారు. ఐదోరోజు ఆట నిలిపివేసే సమయానికి శ్రీలంక జట్టు 103 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 299 పరుగులు చేసింది. చివరి సెషన్‌లో మరో 7 ఓవర్ల ఆట మిగిలి ఉండగానే ఇరుజట్ల కెప్టెన్లు 'డ్రా'కు అంగీకరించారు. దీంతో మూడో టెస్ట్ 'డ్రా'గా ముగిసింది

భారత్ మొదటి ఇన్నింగ్స్ 536/7 డిక్లేర్
శ్రీలంక మొదటి ఇన్నింగ్స్ : 373
భారత్ రెండో ఇన్నింగ్స్ 246/5 డిక్లేర్
శ్రీలంక రెండో ఇన్నింగ్స్ 299/5 (103 ఓవర్లలో)


ధనుంజయ సిల్వ 119



టెస్ట్ సిరిస్‌తో భారత్ జట్టు

గురుకుల రాష్ట్రస్థాయి క్రీడలు ప్రారంభం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

గుంటూరు జిల్లా సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో రాష్ట్రస్థాయి క్రీడాపోటీలను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఆనందబాబు బుధవారం ప్రారంభించారు. మూడ్రోజులపాటు నిర్వహించే పోటీల్లో భాగంగా తొలిరోజు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. సీనియర్ విభాగంలో 200 మీటర్ల రిలే పరుగులో జగ్గయ్యపేటకు చెందిన ఎం.స్వప్న, 400 మీటర్ల పరుగులో విపి గూడెంకు చెందిన సిహెచ్ తనూష, 800మీటర్ల పరుగులో చిత్తూరుకు చెందిన సి.షాలిని, 3 వేల మీటర్ల పరుగులో గురాజ్‌బిల్లికి చెందిన ఎ.సునీత, షార్ట్‌పుట్‌లో కడలూరుకు చెందిన ఎస్ స్వప్న, డిస్కస్‌త్రోలో కడలూరుకు చెందిన కె.బిందుప్రియ విజేతలుగా నిలిచారు.

పవర్ లిఫ్టింగ్‌లో మంగళగిరికి కాంస్యం

ప్రజాశక్తి-మంగళగిరి



కేరళలోని అల్లాపి పట్టణంలో 4వ తేదీ నుంచి ఏషియన్ క్లాసిక్ ఫవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీల్లో గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన పవర్‌లిఫ్టర్ షేక్ సాదియా హల్‌మార్ట్ మహిళల పవర్‌లిఫ్టర్ పాల్గొంది. పోటీల్లో బ్రాంజ్ మెడల్ సాధించింది. ఈమె జాతీయ పవర్‌లిఫ్టర్ షేక్ సందాని కుమార్తె కావడం విశేషం.

బెల్జియంపై భారత్ సంచలనం

ప్రపంచలీగ్ హాకీ ఫైనల్



భువనేశ్వర్ : ప్రపంచలీగ్ హాకీ ఫైనల్ టోర్నమెంట్ క్వార్టర్‌ఫైనల్లో బుధవారం భారత పురుషుల హాకీ జట్టు బెల్జియంను ఓడించింది. లీగ్ దశకు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయిన భారత జట్టు నాకౌట్ మ్యాచ్‌లో సమిష్టిగా రాణించింది. బుధవారంనాడికడ జరిగిన మ్యాచ్‌లో 3-2 గోల్స్ తేడాతో బెల్జియంను ఓడించి సంచలనం సృష్టించింది. నిర్ణీత సమయానికి ఇరుజట్లు 3-3తో సమంగా నిలిచాయి. దీంతో పెనాల్టీ షూటౌట్‌ను ఇరుజట్లకు కేటాయించారు. పెనాల్టీ షూటౌట్‌లో భారత జట్టు బెల్జియంను 3-2 గోల్స్ తేడాతో ఓడించి సెమిస్‌కు క్వాలిఫై అయ్యింది. మరో మ్యాచ్‌లో ఆస్ట్రేలియా జట్టు 4-1తో స్పెయిన్‌ను ఓడించింది.

ముగిసిన జాతీయ బ్యాడ్మింటన్ పోటీలు

ప్రజాశక్తి-తెనాలి

గుంటూరు జిల్లా తెనాలిలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ మెమోరియల్ 31వ జాతీయ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ పోటీలు బుధవారం ముగిశాయి బాలుర డబుల్స్ అండర్-15 విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన హర్షత్, జయంత్‌రాణ తెలంగాణాకు చెందిన పుల్లెల సాయివిష్ణు, ప్రణవ్‌రావ్‌లపై 14-21, 23-21, 121 పాయింట్లతో గెలుపొందారు. సింగిల్స్ విభాగంలో ప్రణవ్‌రావు (తెలంగాణ) 15-21, 23-21, 21-4 తేడాతో హర్యానకు చెందిన జయంత్‌రాణను ఓడించి విజేతగా నిలిచాడు. విజేతలకు రాష్ట్ర మంత్రి నక్కా ఆనందబాబు, ఎంపి గల్లా జయదేవ్, ఆలిండియా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి పున్నయ్యచౌదరి, రాష్ట్ర అసోసియేషన్ నాయకుల రాయపాటి రంగబాబు బహుమతులు ప్రదానం చేశారు.



ఘనంగా భువనేశ్వర్‌కుమార్-నుపూర్ నగర్‌ల రిసెప్షన్

న్యూఢిల్లీ: భారత సీమ్‌బౌలర్ భువనేశ్వర్‌కుమార్-నుపూర్ నగర్‌ల రిసెప్షన్ ఘనంగా జరిగింది. న్యూఢిల్లీలోనూ తాజ్‌మహల్ హోటల్‌లో ఏర్పాటు చేసిన రిసెప్షన్‌కు భారత జట్టు ఆటగాళ్ళు అందరూ హాజరయ్యారు. న్యూఢిల్లీలోనే శ్రీలంక-భారత్‌ల మధ్య మూడో టెస్ట్ జరుగుతున్నందున క్రీడాకారులందరూ హాజరయ్యారు. నాల్గోరోజు ఆట ముగిసిన అనంతరం క్రీడాకారులందరూ భువనేశ్వర్‌కుమార్-నుపూర్ నగర్‌ల రిసెప్షన్‌కు వెళ్ళి శుభాకాంక్షలు తెలిపారు. జహీర్‌ఖాన్-సాగరిక వివాహ విందు కార్యక్రమానికి తన ప్రేయసి అనుష్క శర్మతో కలిసి హాజరైన విరాట్ కోహ్లీ ఈసారి మాత్రం ఒక్కడే వచ్చాడు. ధావన్, ఉమేశ్ యాదవ్, ఇషాంత్ శర్మ, సురేశ్ రైనాలు తమ భార్యలతో కలిసి హాజరయ్యారు. ధోనీ, ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మాథ్యూ హెడెన్, టీమిండియా జట్టు మేనేజ్‌మెంట్ సభ్యులు రిసెప్షన్‌లో పాల్గొన్నారు.

ఒలింపిక్స్ నుండి రష్యా బహిష్కరణ

జెనీవా: 2018లో జరిగే శీతాకాల ఒలింపిక్ పోటీల నుంచి రష్యా జట్టును బహిష్కరిస్తూ అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐఓసీ) నిర్ణయం తీసుకుంది. తమ ఆటగాళ్లు డ్రగ్స్ ఇచ్చి అంతర్జాతీయ పోటీలకు రష్యా ప్రభుత్వమే స్వయంగా పంపుతుందని తేలిన నేపథ్యంలో ఐఓసీ ఈ నిర్ణయం తీసుకుంది. దక్షిణ కొరియాలో జరిగే ఈ పోటీలకు రష్యాకు చెందిన అధికారులను అనుమతించేది లేదని స్పష్టం చేసింది.

రెండో టెస్ట్‌లో ఆస్ట్రేలియా విజయం

అడిలైడ్ : యాషెస్ సిరిస్ రెండో టెస్ట్‌మ్యాచ్‌లో ఆస్ట్రేలియా జట్టు 120 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించింది. విజయానికి 353 పరుగుల సాధించాల్సిన ఇంగ్లండ్ జట్టు చివరిరోజు కేవలం 215 పరుగులకే ఆలౌట్ అయ్యింది. 176 పరుగుల ఓవర్‌నైట్ స్కోర్‌కు మరో 39 పరుగులు జోడించి ఇంగ్లండ్ బ్యాట్స్‌మన్లందరూ పెవిలియన్‌కు క్యూ కట్టారు. దీంతో ఐదు టెస్టుల టెస్ట్ సిరిస్‌లో ఆస్ట్రేలియా జట్టు 2-0 ఆధిక్యత సంపాదించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్ షాన్ మార్ష్‌కు లభించింది.

జనవరి 12న యూత్ పాలసీపై భారీ సభ

సచిన్, సింధు, శ్రీకాంత్‌లకు ఆహ్వానం: మంత్రి కొల్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జనవరి 12న యూత్ పాలసీపై భారీ సభను నిర్వహించనున్నట్లు క్రీడా, యువజన శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. సచిన్ టెండుల్కర్, పివి సింధు, కిడాంబి శ్రీకాంత్ వంటి యూత్ ఐకాన్‌లను ఆహ్వానించినట్లు తెలిపారు. యువజన, క్రీడా శాఖలపై సచివాలయంలో బుధవారం ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. యువజన పాలసీపై యువతకు అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తామన్నారు. అనుమతిస్తే శాసనసభలో యూత్ అసెంబ్లీ నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్రంలో పలు చోట్ల శాశ్వత ఆర్మీ శిక్షణా తరగతుల ఏర్పాటు, రిటైర్డ్ ఆర్మీ సిబ్బంది సేవల వినియోగంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు.

ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదు

- సిఎస్ దినేష్‌కుమార్



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గహ నిర్మాణ పథకాల లక్ష్యాన్ని విస్మరించిన అధికారుల్ని ఉపేక్షించేదిలేదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ స్పష్టం చేశారు. గహనిర్మాణంపై సచివాలయంలో ఆ శాఖ అధికారులతో సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ రూరల్, పిఎంఎవై పథకాల కింద ఇళ్ల నిర్మాణాలకు నిధులు అందుబాటులో ఉన్నాయని, వీటి వినియోగానికి మంజూరు చేసిన ఇళ్లను లక్ష్యానికి అనుగుణంగా సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు. సొంత ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇల్లు నిర్మించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందరికీ ఇళ్లు అనే నినాదంతో ముందుకెళుతున్నట్లు చెప్పారు. వివిధ పథకాల కింద మంజూరైన ఇళ్లను సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణాలను మరింత వేగంగా పూర్తి చేసేందుకు వీలుగా జిల్లా కలెక్టర్లు, ప్రాజెక్టు డైరెక్టర్లతో ప్రతి నెలా వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించనున్నట్లు చెప్పారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల్లో 9,170 ఇళ్లను మంజూరు చేసి మూడేళ్లు దాటినా వాటిని ఇంకా పూర్తి చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎన్టీఆర్ గహనిర్మాణ పథకానికి ముందు చేపట్టిన ఐఏవైలో మంజూరు చేసిన ఇళ్లలో నిర్మాణం పూర్తి చేయని 11వేల ఇళ్లను వచ్చే ఏడాది ఫిబ్రవరికి పూర్తి చేయాలని చెప్పారు. అంతకుముందు గహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కాంతిలాల్ దండే గహ నిర్మాణ పథకాలకు సంబంధించి జిల్లాల వారీగా వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో సిఎస్‌కు వివరించారు. ఇళ్ల నిర్మాణాలను వేగవతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఇప్పటికే అన్ని జిల్లాల ప్రాజెక్టు డైరెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. ఈ సమావేశంలో గహనిర్మాణ సంస్థ ఎస్ఇలు ఆర్.శ్రీరాములు, మల్లిఖార్జునరావు, వెంకట రెడ్డి, ఇఇలు తదితరులు పాల్గొన్నారు.

రూ.2 వేల కోట్లతో ధరల స్థిరీకరణ

'అనంత'పాదయాత్రలో వైఎస్.జగన్

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

తాము అధికారంలోకి వస్తే దళారీ వ్యవస్థ లేకుండా చేస్తామని, రెండు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామని వైసిపి అధ్యక్షులు వైఎస్.జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. దీనికి అదనంగా మరో రెండు వేల కోట్ల రూపాయలు కేంద్రం నుంచి నిధులు తీసుకొస్తామని తెలిపారు. అనంతపురం జిల్లాలో మూడో రోజు ప్రజా సంకల్ప యాత్ర చిన్నవడుగూరు నుంచి తరిమెల మీదుగా కల్లుమడి వరకు పాదయాత్ర సాగింది. ఈ యాత్రలో రైతులు, వ్యవసాయ కూలీలతో జగన్ మాట్లాడారు. పత్తి రైతులు గిట్టుబాటు ధరలేదని, నకిలీ విత్తనాలతో పంటనష్టపోయామని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడారు. పంటలు పండిన సమయంలో తక్కువ ధరలకు ఆహార ధాన్యాలను హెరిటేజ్ సంస్థ ద్వారా కొనుగోలు చేసి ఆకర్షణీయంగా ప్యాకింగు చేయించి, అధిక ధరలకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్న దళారీ చంద్రబాబునాయుడు అని ఆరోపించారు. గిట్టుబాటు ధర కల్పించకుండా రైతులను దళారీలకు అమ్మేస్తున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు గిట్టుబాటు ధర సమస్య లేకుండా నేరుగా ప్రభుత్వమే గిట్టుబాటు ధరకు ఆహారా ధాన్యాలు కొనుగోలు చేయనున్నట్లు వివరించారు. ప్రకృతి వైపరీత్యాలతో పంటలు దెబ్బతింటే రైతులను సకాలంలో ఆదుకునే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం న్యాయవాదులు ఆయన్ను కలసి రాయలసీమలో అడ్వకేట్ ఆకడామీ ఏర్పాటు చేయాలని కోరారు. తరిమెల గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదని విచారం వ్యక్తం చేశారు.


అనంతపుం జిల్లాలో వైఎస్ జగన్ ప్రజాసంకల్పయాత్రకు సంఘీభావం తెలిపిన న్యాయవాదులు

గిట్టుబాటు ధర కల్పించేందుకు స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తానని ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, దాన్నీ అమలు చేయలేదని తెలిపారు.

సచివాలయ ఉద్యోగులే కీలకం

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజ్యాంగ ఫలాలు దిగువ స్థాయికి అందాలంటే సచివాలయ ఉద్యోగుల బాధ్యతలే కీలకమని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ అన్నారు. బుధవారం వెలగపూడి సచివాలయ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 62వ అంబేద్కర్ వర్ధంతిలో ఆయన ప్రసంగించారు. భారత దేశంలో అంబేద్కర్‌కు సంస్కృతం నేర్పించకపోతే జర్మనీ వెళ్ళి నేర్చుకున్నారన్నారు. ఆ పరిజ్ఞానంతో భారతదేశాన్ని పట్టిపీడిస్తున్న, కుల వ్యవస్థకు మూలమైన సంస్కృతంలో ఉన్న మనుధర్మ శాస్త్రాన్ని క్షణ్ణంగా అధ్యయనం చేసి, దానిని తగులబెట్టారన్నారు. చదువునే ఆయుధంగా చేసుకొని మనువాదం, కుల వ్యవస్థ, అంటరానితనంపై పోరాటం చేశారన్నారు. దేశ ప్రజలంతా అన్నదమ్ముల్లా ఐక్యమత్యంతో ముందుకెళ్తున్నామంటే అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లనే సాధ్యమైందన్నారు. ఎస్సీ, ఎస్టీల ప్రమోషన్‌ల విషయంలో ఇంకా పోరాటం చేయవలసి రావడం బాధాకరమన్నారు. దేశంలో ఇంకా కుల వివక్ష కొనసాగడం బాధాకరమని, దేశంలో ఉన్న చట్టాలన్నీ సక్రమంగా అమలు చేస్తే కుల వివక్ష దానంతట అదే పోతుందని తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ అన్నారు. ప్రపంచానికి మానవత్వం నేర్పిన మహామనీషి అంబేద్కర్ అని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర అన్నారు. ఆయన ఒక కులానికో, ఒక వర్గానికో చెందిన వ్యక్తి కాదని, అందరివాడని అన్నారు. అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన సేవలు అమోఘమన్నారు.

అంబేద్కర్ ఆలోచనా విధానంతోనే కుల వివక్ష నిర్మూలన సాధ్యమని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి అన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్‌ల విషయంలో సంఘాల నేతలతో ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేసే విధంగా చొరవ తీసుకోవాలని కారెం శివాజీని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘాల నేతలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

చంద్రుని మీద రోబో స్టేషన్ ఏర్పాటు

చైనా సన్నాహాలు



బీజింగ్: చంద్రుని భౌగోళిక పరిస్థితులను మరింత లోతుగా అధ్యయనం చేసేందుకు అక్కడ ఓ రోబో స్టేషన్‌ని ఏర్పాటు చేయాలని చైనా సన్నాహాలు చేస్తోంది. ఈ స్టేషన్ ఏర్పాటు వల్ల ప్రతి చిన్న శాంపిల్‌ను భూమ్మీదికి తీసుకువచ్చే అవసరం లేకుండా అక్కడే పరిశోధించే అవకాశం కలుగుతుందని పెకింగ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జియో వీక్సిన్ తెలిపారు. ఒక సోలార్ పవర్ జనరేటర్‌ను అక్కడ ఏర్పాటు చేస్తే, రోవర్లు అవసరం లేకుండానే చంద్రుని భౌగోళిక పరిస్థితులను లోతుగా అధ్యయనం చేసే అవకాశం కలగనుంది. ఈ ప్రయోగానికి సంబంధించి మొదటి క్యారియర్ రాకెట్‌ను 2030లోగా పంపేందుకు చైనా యోచిస్తోంది. అలాగే 2018లో 'చాంగ్ఏ-4' పేరిట చంద్రుని మీది చీకటి భాగాన్ని పరిశోధించేందుకు చైనా ప్రయత్నాలు చేస్తోంది.

Published and Printed by Paturu Ramaiah on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governarpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Paturu Ramaiah, Ph : 2577248, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68



'రాష్ట్రంలో నిరుపేదలెవరూ డబ్బులేని కారణంగా ఉన్నత విద్యకు దూరం కాకూడదు. అందుకే ఫీజుల చెల్లింపు పథకాన్ని చేపట్టాం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4+16 వెల: ₹ 5.00

సంపుటి: 10
సంచిక: 256

గురువారం 7-12-2017



రేట్లలో మార్పుల్లేవు

రెపో రేటు 6%, రివర్స్ రెపో 5.75%గా కొనసాగింపునకే ఆర్‌బీఐ నిర్ణయం -10లో



డిస్కౌంట్లు కేక.. కారు చొక

కార్లపై భారీ డిస్కౌంట్లు ఇస్తున్న కంపెనీలు.. - 10లో

SIMULTANEOUSLY PRINTED AT KADAPA | VIJAYAWADA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

నమ్మకమే నడిపిస్తోంది..



ప్రజల కష్టాలు తెలుసుకుని భరోసానిచ్చేందుకే పాదయాత్ర • ప్రత్యేక ఇంటర్వ్యూలో ప్రతిపక్ష నేత వైఎస్ జగన్

ఆనాడు నేను అమ్మకు ఒకటే చెప్పాను. అమ్మా రెండు దార్లున్నాయి. ఒక దారి అయితే మాట తప్పమంటున్నారు.. పదవులు ఇస్తామన్నారు. రెండో దారి అయితే మాట మీద నిలబడతాం. పదవులు రావు. బహుశా ఇబ్బందులు పెడతారు. మాట మీద నిలబడతారన్న పేరు నాన్నకు ఉంది. అల్టిమేట్‌గా పదో ఒక రోజు అందరం చనిపోతాం. ఆ తర్వాత కూడా ప్రజలు ఏమనుకుంటున్నారన్నదే వాట్ విల్ లీవ్ బ్యాక్. ఆ మాట అన్నందుకు అమ్మ, భారతి, షర్మిల నాకు సపోర్ట్ చేశారు. - వైఎస్ జగన్

"ఎన్నో కష్టాలు.. ఎన్నో కడగండ్లు..
ఎన్నో సమస్యలు.. ఎన్నో కన్నీళ్లు..
ఎన్నో విజ్ఞాపనలు.. మరెన్నో వినతిపత్రాలు..

ప్రజాసంకల్ప పాదయాత్రలో ప్రజలు పడుతున్న కష్టాలన్నిటినీ చాలా దగ్గర నుంచి చూస్తున్నాను. రైతులు, రైతు కూలీలు, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, నిరుద్యోగులు, కార్మికులు, మోడల్ స్కూల్స్ టీచర్లు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, వివిధ వృత్తిదారులు.. ఇలా సమాజంలోని అన్ని వర్గాల వారూ సమస్యలతో సతమతమవుతున్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీలను నమ్మి మోసపోయామని, ఈ పాలనలో నరకయాతన అనుభవిస్తున్నామని చెబుతున్నారు. జగన్ వస్తే తమ కష్టాలు పోతాయని వారు నమ్ముతున్నారు. వారి నమ్మకమే నన్ను నడిపిస్తోంది.'' అని ప్రతిపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ప్రజా సంకల్ప యాత్రకు నెల రోజులు పూర్తయిన సందర్భంగా వైఎస్ జగన్.. సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ ఇంటర్వ్యూ పూర్తి పాఠం మీకోసం...

- సాక్షి, అమరావతి

ఇన్ని కోట్ల మంది మనమీద నమ్మకం పెట్టుకున్నప్పుడు వాళ్ల కోసం నిలబడాలి. దేవుడు అవకాశం ఇస్తే చరిత్ర సృష్టించాలన్న తపన నాలో ఉంది. 30 ఏళ్ల పాటు గొప్ప పరిపాలన ఇచ్చి.. చనిపోయిన తర్వాత కూడా ప్రతి ఇంట్లో నాయన ఫొటో పక్కన నా ఫొటో ఉండాలనేది నా కోరిక.

నేటి ఉ. 10 గంటలకు సాక్షి టీవీలో వైఎస్ జగన్ ఇంటర్వ్యూ పునఃప్రసారం

పూర్తి వివరాలు 2, 4 పేజీల్లో

డీఎస్సీ-2018 షెడ్యూల్ విడుదల

మొత్తం పోస్టులు 12,370 • ఈ నెల 15న నోటిఫికేషన్ జారీ

మార్చి 23, 24, 26 తేదీల్లో రాత పరీక్షలు • డిసెంబర్/జనవరిలో టెట్

సాక్షి, అమరావతి

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 12,370 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 15న డీఎస్సీ-2018 నోటిఫికేషన్‌ను ప్రభుత్వం జారీ చేయనుంది. వచ్చే విద్యా సంవత్సరం జూన్ 11 నాటికి ఎంపికైనవారికి నియామక పత్రాలు ఇవ్వాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను రాష్ట్ర మానవవనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు బుధవారం సచివాలయంలో విడుదల చేశారు. మార్చి 23, 24, 26 తేదీల్లో రాతపరీక్ష నిర్వహించనున్నారు. ఖాళీగా ఉన్న 10,313 స్కూల్ అసిస్టెంట్స్, ఎస్‌జీటీ, లాంగ్వేజ్ పండిట్స్, పీఈటీ తదితర పోస్టులు, స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి రెండు కేటగిరీల్లో అదనపు పోస్టులు 860, ఆదర్శ పాఠశాలల్లో 1197 ఖాళీలు కలిపి మొత్తం 12,370 పోస్టులు భర్తీ చేయనున్నారు.

కమిటీని నియమించాం: మంత్రి గంటా

10,313 రెగ్యులర్ టీచర్ పోస్టుల భర్తీకే ఆర్థిక శాఖ ఆమోదం తెలిపిందని, మిగిలిన పోస్టులకు క్లియరెన్స్ రావాల్సి ఉందని మంత్రి గంటా తెలిపారు. జిల్లాల వారీగా పోస్టులు, సబ్జెక్టుల వారీ ఖాళీలు తదితర వివరాలను త్వరలో వెల్లడిస్తామని చెప్పారు. ఈ నెల/జనవరిలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. టెట్‌లో ఉత్తీర్ణులైనవారే డీఎస్సీకి అర్హులన్నారు. 1998, 2008, 2012 డీఎస్సీల్లో ఎంపికైన అభ్యర్థుల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం

మిగతా 6వ పేజీలో ▶



ఉత్తరకోస్తాకు వాయుగండం

- మచిలీపట్నానికి వెయ్యి కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం
- తీవ్రరూపం దాల్చే అవకాశం
- నేడు, రేపు భారీ వర్షాలు.. తీరం వెంబడి ఈదురుగాలులు

సాక్షి, విశాఖపట్నం: ఉత్తర కోస్తాకు వాయు'గండం' పొంచి ఉంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో బుధవారం ఉదయం ఏర్పడిన వాయుగుండం ఉత్తర వాయవ్య దిశగా కదులుతోంది. బుధవారం రాత్రికి ఇది మచిలీపట్నానికి తూర్పు ఆగ్నేయంగా 1,020 కిలోమీటర్ల దూరంలోనూ, ఒడిశాలోని గోపాల్‌పూర్‌కు దక్షిణ ఆగ్నేయంగా 1,100 కిలోమీటర్ల దూరంలోనూ

మిగతా 2వ పేజీలో ▶

భారత్ ప్రపంచ రికార్డు 9

సిరీస్ నం.

తమ ఆధిపత్యాన్ని చాటుకుంటూ భారత జట్టు వరుసగా తొమ్మిదో టెస్టు సిరీస్ విజయాన్ని దక్కించుకుంది. న్యూఢిల్లీలో శ్రీలంకతో ముగిసిన చివరిదైన మూడో టెస్టు 'డ్రా'గా ముగియడంతో కోహ్లి సేన సిరీస్‌ను 1-0తో కైవసం చేసుకుంది. తాజా ఫలితంతో గతంలో వరుస తొమ్మిది టెస్టు సిరీస్ విజయాలు సాధించిన ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్ల రికార్డును భారత్ సమం చేసింది.



- స్పోర్ట్స్‌లో

గుజరాత్ బీజేపీదే.. కానీ!

తగ్గనున్న కమలం స్థానాలు.. పుంజుకుంటున్న కాంగ్రెస్





ఏకపక్షమనుకున్న గుజరాత్ ఎన్నికలు హోరాహోరీగా మారుతున్నట్లు ప్రీపోల్ సర్వేలు వెల్లడిస్తున్నాయి. మరోసారి బీజేపీకే అధికారం దక్కుతుందని చెబుతున్నా.. కమలం పార్టీ ఆశించినన్ని స్థానాలు రాకపోవచ్చని చెబుతున్నాయి. ఏబీపీ-సీఎస్‌డీఎస్ సర్వే బీజేపీకి 91-99 స్థానాలు, కాంగ్రెస్‌కు 76-88 స్థానాలు వస్తాయని అంచనా వేయగా.. టైమ్స్‌నౌ-వీఎంఆర్ బీజేపీకి 111 సీట్లు, కాంగ్రెస్ 68 సీట్లు గెలవొచ్చని తెలిపింది. అటు కాంగ్రెస్ పుంజుకుంటోంది. నాలుగు నెలల్లో 14% ఓటుబ్యాంకును పెంచుకుంది. - 8లో

పెట్టుబడులకు
ఏపీ గమ్యస్థానం
కొరియా కంపెనీలకు సీఎం ఆహ్వానం
ముగిసిన దక్షిణ కొరియా పర్యటన 7లో

టీడీపీ, బీజేపీలు ప్రజలను
మోసం చేశాయి
వారికి ఓట్లు అడిగే హక్కు లేదు
జనసేన అధ్యక్షుడు పవన్ 7లో



మహారాష్ట్రలో భారీ ఎన్‌కౌంటర్



ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన మావోయిస్టు మృతదేహాలు

ఐదుగురు మహిళలు సహా ఏడుగురు నక్సల్స్ మృతి

చెన్నూర్/కాళేశ్వరం(మంథని)

మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మహిళలు సహా ఏడుగురు మావోయిస్టులు హతమ య్యారు. సిరోంచ తహశీల్‌లోని జింగనూర్ ఔట్‌పోస్టుకు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న కల్లెడ అనే గ్రామంలోని అడవుల్లో బుధ వారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచే సుకుంది. పక్కా సమాచారంతో మహారాష్ట్ర నక్సల్ వ్యతిరేక పోలీసులను ఈ ఆపరేషన్‌కు

మిగతా 6వ పేజీలో ▶

పోలవరాన్ని కేంద్రం నుంచి ఎందుకు తీసుకున్నారు?



7లో

ఇప్పుడెందుకు వెనక్కి తగ్గారు?

- ముఖ్యమంత్రికి వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ప్రశ్న
- ప్రాజెక్టును భ్రష్టుపట్టించారని మండిపాటు
- నేడు ప్రాజెక్టు సందర్శనకు పార్టీ ప్రతినిధుల బృందం



అయితే రష్యాలో ఓ నాలుగైదు బ్యాంకులను ముంచండి సార్! హ్యాపీగా అక్కడే ఉండొచ్చు!!



నమ్మకమే నడిపిస్తోంది



కొమ్మినేని: నెల రోజులుగా పాదయాత్ర చేస్తున్నారు. ఎలా ఉంది ఈ అనుభవం?

జగన్: పాదయాత్ర కొత్త అనుభూతులు ఇస్తోంది. ప్రజల సమస్యలు తెలియని వ్యక్తిని కాదు. ఓదార్పుయాత్ర చేశాను. అది కూడా గొప్ప కార్యక్రమం. ఆ కార్యక్రమంతో ప్రజల్లోకి బాగా చొచ్చుకొని పోగలిగా. ప్రజల కష్టాలను నిజంగా తెలుసుకోగలిగా. ఎందుకంటే ఎవరూ చేయని, ఎవరూ మామూలుగా పోలేని పూరి గుడిసెల్లోకి కూడా ఓదార్పు నన్ను తీసుకెళ్లింది. దారి పొడవునా ఎక్కడ ఓ పది మంది అవ్వాతాతలు, ఎవరు కనిపించినా ఆగి మాట్లాడి వెళ్లే గుణం నాది కాబట్టి. ఓదార్పు కూడా ప్రజల కష్టాలను బాగా తెలియజెప్పింది. పాదయాత్ర అనేది దానికంటే ఒకడుగు ముందుకు...

అంటే దానికీ దీనికీ పోలిక ఉందన్నమాట..

జగన్: దానికన్నా ఇది మరింత ప్రభావవంతమైనది. కారణమేమంటే... నేను ఏదారిలో పయనిస్తాననేది అందరికీ తెలుసు. కాబట్టి దారిపొడవునా ఎవరైనా నన్ను కలుసుకునేందుకు అవకాశం ఉంటుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ వచ్చి కలిసి అర్జీలు ఇస్తున్నారు. సమస్యలు చెబుతున్నారు. ఇలాంటివి శత కోటి సమస్యలు. ప్రతి సమస్యపైనా వాళ్లు వచ్చి మనకు అర్జీ ఇచ్చి చెప్పగలిగే పరిస్థితి ఉన్నందున పాదయాత్ర అనేది భిన్న అనుభూతులు మిగుల్చుతోంది.

ప్రజల నుంచి ఎలాంటి స్పందన గమనిస్తున్నారు? వారి నుంచి అనుబంధం అనండి. ఆత్మీయత అనండి. ఎలా ఉంది?

జగన్: ప్రజలు నడిపిస్తున్నారు కాబట్టే నేను నడవగలుగుతున్నా. నిజంగా ప్రజల్లో ఆ ఆప్యాయత కనబడకపోతే ఇన్నివేల కిలోమీటర్లు నడవడం, అది కూడా పగటి పూట ఈ ఎండ, ఈ దుమ్ము ఇవన్నీ ఏవీ లెక్కపెట్టకుండా చేయగలుగుతున్నామంటే వారు చూపుతున్న ఆప్యాయతాభిమానాలవల్లే. నిజంగా మీరన్నట్లు బిగ్గెస్ట్ కిక్ అదే. ప్రజల ఆప్యాయత, అనురాగాలే నడిపిస్తున్నాయి.

మీ కాళ్లకు బొబ్బలు వచ్చాయని సోషల్ మీడియాలో ప్రచారం సాగుతోంది కదా?

జగన్: ఇన్ని వందల కిలోమీటర్లు నడిచేప్పుడు సాధారణంగా ఇలాంటి బొబ్బలు రావడం లాంటివి సహజమే. బొబ్బలొచ్చిన చోట్ల గట్టిగా బ్యాండేజి వేసేసి నడిచేస్తున్నా. దాంతో బొబ్బలు గట్టిపడిపోతాయి.

ఇన్నివేల కిలోమీటర్లు నడవాలనుకున్నప్పుడే మీరు మానసికంగా వీటికి సిద్ధమయ్యారా?

జగన్: అలవాటు చేసుకున్నా. (నవ్వుతూ..) మానసికంగా సిద్ధమయ్యాం. కాబట్టి కష్టాలను అధిగమించడానికి ఏమేమి చేయాలో అవన్నీ చేస్తాం.

ఈ జనాన్ని చూస్తే ఆశ్చర్యం వేస్తోంది. ఇంత జనం ఎలా వస్తున్నారు? మీలో ఉన్న ప్రత్యేకత ఏమిటి?

జగన్: ప్రాథమికంగా చంద్రబాబు నాయుడి పాదయాత్రతో పోల్చవచ్చు. ఎందుకంటే చంద్రబాబు పగలు ప్రజలు తిరిగే సమయంలో పాదయాత్ర చేయలేదు. ఆయన సాయంత్రం నాలుగుకు మొదలు పెట్టి ప్రజలంతా నిద్ర పోయిన తర్వాత రెండు గంటలకో లేదంటే ఒంటిగంటకో పన్నెండు గంటలకో ముగించే వారు. కాబట్టి ఆయనకు ప్రజలతో పనిలేదు. ఎక్కడ నుంచి ఎక్కడకు పోవాలనుకుంటారో అక్కడకు వెళ్లేవారు. నాన్న అలా కాదు. నాన్న పగటిపూటే పాదయాత్ర చేశారు. నేనూ అలాగే పగలే చేస్తున్నా.

మధ్యతరగతి, చదువుకున్న వారు పట్టణాల్లో ఎక్కువగా ఉంటారు. వారు చదువుకున్నందున సామాజిక రాజకీయ పరిస్థితులపై అవగాహన ఉంటుంది. రాజకీయాలను చూస్తున్నారు. చదువుతున్నారు. ఇతరులకంటే వారు త్వరగా అర్థం చేసుకుంటారు. అందువల్ల చంద్రబాబు పాలన ఎంత అన్యాయమైనదో ఇతరులకంటే వారికే బాగా అర్థమైంది. గత నాలుగేళ్లలో ఆయన ఏరకంగా అబద్ధాలాడారు? ఏరకంగా మోసం చేశారో వారు గమనించారు.

కానీ మీరు ఎండలో చేస్తున్నారు ఇబ్బంది కాదా?

జగన్: సహజంగా జరిగిపోతుంటాయి. చెయ్యాలి. పగటి పూట చేస్తేనే ప్రజలకు మనం దగ్గరవుతాం. ప్రజల సమస్యలు తెలుస్తాయి. వారి కష్టాలు చూడగలుగుతాం. వాళ్లు కలవడానికి కూడా అవకాశం ఉంటుంది.

మీనాన్న గారి యాత్ర పల్లెటూర్లమీద వెళుతుంటే జనం వచ్చి చూసేవారుగానీ, మీ పాద యాత్రకు ఇన్నివేల మంది వస్తున్నారు.

జగన్: దేవుని దయ.

మీరు వాడే బూట్లకు కూడా ఏదో స్పెషాలిటీ ఉందని ప్రచారం జరుగుతోందే?

జగన్: ఏమీ లేదన్నా. ఇవి మామూలు బూట్లే. బజారులో దొరికేవే. కాకపోతే కాస్త నాణ్యమైనవి అనుకుంటా..

పాదయాత్ర సందర్భంగా ఎదురవుతున్న ప్రధాన సమస్యలు మీరేమి గుర్తించారు?

జగన్: ప్రజలకు సమస్యలు విపరీతంగా ఉన్నాయి. ముఖ్యమంత్రి పదవి అనేది అయిదు కోట్ల మంది ప్రజల్లో దేవుడు ఒకరికే ఇస్తారు. అది దేవుడు ఇచ్చిన ఆశీర్వాదం. ఆ దీవెనలతో అధికారంలోకి వచ్చినప్పుడు ప్రజలకు ఎంత చేయాలంటే... రేపు పొద్దున మనం ఉన్నా లేకపోయినా మనం చనిపోయినా ప్రతి ఇంట్లో మన ఫొటో ఉండాలి. ప్రతి గుండెలోనూ మనం బతికే ఉండాలి అనే ఆరాటం ఈ కష్టాలను చూసినప్పుడు ఎక్కువైంది. ఈ కష్టాల్లో నుంచి వీరిని బయటకు తీసుకొచ్చే కార్యక్రమం చేపట్టాలనే భావన మనసులో బలంగా నాటుకుపోతోంది.

నెల రోజుల యాత్రలో ముఖ్యమైన అంశాలు ఏమి గుర్తించారు?

జగన్: చెప్పుకుంటూ వస్తే ఒక్కో వర్గం ఒక్కో ముఖ్యమైన అంశం చెబుతూ వస్తోంది. ఉదాహరణకు 62 శాతం ఎకానమీ వ్యవసాయం మీదే ఆధారపడుతోంది. అయితే ఇవాళ ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. ఆశ్చర్యకరమైన అంశం ఏమంటే. టమోటాలు రైతు నుంచి కిలో రెండు మూడు రూపాయలకు కొంటున్నారు. ఇవే హెరిటేజ్ షాపులోకి, దళారుల దగ్గరకు వెళ్లిన తర్వాత వారు కిలో రూ. 40కి అమ్ముతున్నారు. ప్రతివిషయంలోనూ అంతే. బాధ ఎక్కడంటే. చంద్రబాబుకు తెలియక కాదు. చంద్రబాబే దళారీగా మారి దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తున్నారు. బాబుకు ఉన్న షాపులు ఇవే ఉత్పత్తులను అమ్ముతున్నందున ఆయన కూడా దళారీగా మారి తక్కువ ధరకు రైతుల నుంచి కొంటున్నా చూస్తూ ఉండిపోతున్నారు.

రైతులు దీనిని ప్రభుత్వ వైఫల్యంగా భావిస్తున్నారా? తమ ఖర్మనుకుంటున్నారా?

జగన్: రెండూ... ఏమి చేయగలుగుతారు పాపం. గత నాలుగేళ్లలో రైతులు పండించిన ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. శ్రీశైలంలో నీళ్లు కనిపిస్తుంటాయి గానీ రాయలసీమలోని ఏ ప్రాజెక్టూ పూర్తికాలేదు. నాన్న హయాంలో దాదాపు 80 శాతం పూర్తయిన ప్రాజెక్టుల్లో మిగిలి ఉన్న 15 లేదా 20 శాతం పనులు కూడా ఇప్పుడు పూర్తికాని పరిస్థితి. 44 వేల క్యూసెక్కుల నీరు పోతిరెడ్డిపాడు నుంచి తీసుకుపోగలిగితే పెండింగు ప్రాజెక్టులన్నింటికీ నీళ్లు ఇవ్వవచ్చు.

మీ పార్టీ అధికారంలోకి వస్తే ఇవన్నీ చేయగలుగుతారనే భరోసా ఈ మూడు జిల్లాల ప్రజల్లో ఏర్పడిందా?

జగన్: నేను అదే చెబుతున్నా. ఆ నమ్మకంతో ప్రజలు మనవైపు చూస్తున్నారు కాబట్టే పాదయాత్రను ఇంత నమ్మకంగా చేయగలుగుతున్నాం. జనంలో ఆ నమ్మకం స్పష్టంగా కనిపిస్తోంది.

మీ పాదయాత్ర పట్ల యువత ఎలా స్పందిస్తోంది?

జగన్: దేవుని దయవల్ల అన్ని వర్గాల వారు అభిమానం చూపుతున్నారు. విశ్వసనీయత అతి ముఖ్యమైన అంశంగా పదే పదే చెప్పడంవల్ల ప్రజలు కూడా దానిని గ్రహిస్తున్నారు. సాధారణంగా ఒక మనిషిని మరొకరు నమ్మాలన్నా, ఒక నాయకుణ్ణి ఇంకొకరెవరైనా నమ్మాలన్నా విశ్వసనీయత ఉండాలి. నమ్మకం అనేది వారు ఇచ్చే మాటను బట్టి, చేసే పనులను బట్టి ఉంటుంది.

మీ పాదయాత్ర ప్రధాన అస్త్రం విశ్వసనీయతేనా?

జగన్: చంద్రబాబు గానీ మరొకరు గానీ ఔనన్నా కాదన్నా విశ్వసనీయత అనేది ప్రతి మనిషిలో ఉండాలి. ఇదే ప్రధానమైన అంశం. రాజకీయాలు దేవుడు ఆశీర్వదిస్తే చేస్తాం. లేకుంటే ఇంటికి పోతాం. ఇది వేరే విషయం. అయితే దేవుడు ఆశీర్వదించినప్పుడు మోసం చేయడమనేది సరికాదు. అబద్దాలు చెప్పడం సమంజసం కాదు. అది చాలా ముఖ్యం. ప్రాథమిక అంశం. చంద్రబాబు మోసం చేశారన్నది ప్రజల్లో బాగా నాటుకుపోయింది.

మీరు పాదయాత్రలో ఆచరణ సాధ్యం కాని హామీలిస్తున్నారన్న ఆరోపణలో వాస్తవం ఏమిటి?

జగన్: ఇవన్నీ కూడా నేను కొత్తగా ఈరోజు చెబుతున్నవి కాదు. నవరత్నాలు ప్లీనరీలో కొన్ని నెలల క్రితమే ప్రకటించాం. పాదయాత్రలో అవే పునరుద్ఘాటిస్తున్నా. వాటికి జత చేసింది అతి స్వల్పం. బహుశా కరెంటు విషయంలో 200 యూనిట్లు అంటూ కొంచెం పెంచామనుకుంటా. మిగతావన్నీ చిన్న చిన్న చేర్పులే. వైఎస్ భరోసా ఎంతవుతుంది? ఇవాళ రూ.1.50 లక్షల కోట్ల బడ్జెట్ ఉంది. బహుశా మనం అధికారం లోకి వచ్చేసరికి బడ్జెట్ రూ. 1.80 లక్షల కోట్లకు చేరుతుంది. అంత బడ్జెట్‌లో ఇవి చాలా చిన్నవి. మేజర్‌గా చెప్పేవన్నీ ప్లీనరీలోనే చెప్పేశా. ఆరోజు ఎవరూ విమర్శలు చేయలేదు. ఇప్పుడు ప్రజల్లో వస్తున్న స్పందన చూసి ఏదో అంటుండటం సహజమే.

ప్రభుత్వం అన్నిరకాలుగా మోసం చేసింది, అన్యాయం చేసిందనేది ప్రజల్లో విపరీతంగా నాటుకుపోయింది. దేవుడి దయవల్ల మనకు కచ్చితంగా జగన్ ఏదో చేస్తాడు. జగన్ మనకు భరోసా ఇవ్వడానికి ఎండలో తిరుగుతూ వస్తున్నాడు. జగన్‌కు చెబితే కచ్చితంగా ఈరోజు కాకపోయినా కచ్చితంగా మంచి చేసే పరిస్థితి ఉంటుంది ఎప్పుడో ఒకసారి జగన్‌ను దేవుడు, మనందరం ఆశీర్వదిస్తాం. ఆయన మేలు చేస్తారనే నమ్మకం అన్ని వర్గాల్లో కనిపిస్తోంది. వారిలోని ఆ నమ్మకం చూసి వీళ్లకు ఏదైనా చేయాలనే తపన నాలో పెరుగుతోంది.



జనం స్పందనలో గ్రామాలు, పట్టణాల మధ్య తేడా ఏమైనా గమనించారా?

జగన్: అంతగా తేడాలు ఏమీ కనిపించలేదు.

మేధావి వర్గాలైన డాక్టర్లు, లెక్చరర్లు... మీకు పాదయాత్రలో తారసపడుతున్నారా? రాష్ట్ర విస్తృత ప్రయోజనాలకు సంబంధించిన ఈ అంశంపై గతంలో మీరు నదస్సులు పెట్టారు. దీక్షలు చేశారు. ఇప్పడు పాదయాత్రలోనూ మేధావులతో చర్చిస్తున్నారా?

జగన్: ప్రతి సందర్భంలోనూ చర్చ సాగుతోంది. అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న వారు వణికిపోతున్నారు. ఉద్యోగాలను చంద్రబాబు పీకేస్తున్నారని భయపడుతున్నారు. ప్రభుత్వ సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు. ఆస్పత్రులు దారుణంగా తయారయ్యాయి.

45 ఏళ్లకే పింఛను అనడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి..

జగన్: ధర్మవరంలో చేనేతల కష్టాలను చూసిన సందర్భంగా 45 ఏళ్లకే పింఛను అని హామీ ఇచ్చా. దాదాపు 35 రోజుల నుంచి వారు అక్కడ నిరాహార దీక్షలు చేస్తున్నారు. 35 మంది చేనేతలు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆ రోజు నేను వెళ్లిన రోజు రిలే దీక్షలో మహిళలు పాల్గొన్నారు. వాళ్ల కష్టాలను చూసి ఉద్వేగానికి లోనయ్యా. చేనేతలు, మత్స్యకారులు.... కూలికి వెళితే గానీ కడుపు నిండని పరిస్థితి. పొలాల్లో కూలి పనులు చేస్తూ కనిపించేది పేదవర్గాల అక్కచెల్లెమ్మలే. పనులకు వెళితే తప్ప కడుపు నిండని పరిస్థితి వీరిది. పనులు చేసి చేసి 45 ఏళ్ల వయసు వచ్చేసరికి వీరి పని సామర్థ్యం దారుణంగా తగ్గిపోతుంది. వీరు అనారోగ్యం వల్లో ఒంటినొప్పుల వల్లో పనులకు పోలేకపోతే పస్తుండాలి. ఇలాంటి వారికి 45 ఏళ్లకే రూ. 2,000 ఇవ్వడంలో తప్పేముంది? మనిషిలో ఆమాత్రం మానవతా దక్పథం లేకపోతే నా దృష్టిలో మానవతకు, అమానవతకు తేడా ఏమీ లేనట్లే.



పాదయాత్రలో మహిళలు ఎలా స్పందిస్తున్నారు?

జగన్: అన్ని వర్గాల కంటే మహిళలనే చంద్రబాబు దారుణంగా మోసం చేశారు. మోసగించకుండా చంద్రబాబు ఏ వర్గాన్నీ వదిలిపెట్టలేదు. ఆరోజు బ్యాంకుల్లో పెట్టిన బంగారం ఇంటికి రావాలంటే బాబు రావాలన్నారు. ఈరోజు బ్యాంకుల్లోని బంగారం ఇంటికి రాకపోగా బ్యాంకుల నుంచి బంగారం వేలం నోటీసులు వస్తున్నాయి. రూ.87,612 కోట్ల వ్యవసాయ రుణాలు పూర్తిగా బేషరతుగా మాఫీ చేస్తామని ప్రకటించిన చంద్రబాబు ఈ రోజు చేస్తున్న రుణమాఫీ పథకం వడ్డీలకు కూడా చాలని పరిస్థితిలో రైతులు అవస్థలు పడుతున్నారు. గత నాలుగేళ్లుగా పంటల సాగు విస్తీర్ణం తగ్గిపోయింది. ఈరోజు మహిళలు, రైతులకు జీరో వడ్డీ పోయింది, పావలా వడ్డీ పోయింది. ఈరోజు రూపాయన్నర వడ్డీ కట్టాల్సిన పరిస్థితి. సకాలంలో చెల్లించలేకపోవడంవల్ల చాలామంది చక్రవడ్డీ కట్టాల్సిన దుస్థితి. ప్రతివర్గంలోనూ అసంతృప్తే. ఉపాధి హామీ పనుల్లో విపరీతమైన అవినీతి సాగుతోంది.

జగన్ పాదయాత్రను జనం పట్టించుకోనందున మీరు కూడా పట్టించుకోవద్దని టీడీపీ నేతలకు బాబు చెప్పినట్లు వార్తలు వచ్చాయి..

జగన్: జనం పట్టించుకోవడంలేదని ఆయనంతట ఆయనే ఒక అబద్దాన్ని నిజమనుకుని ఇంకో నలుగురికి ఇదే అబద్ధం చెప్పే కార్యక్రమం ఆయన చేస్తున్నారు. వాస్తవాలను చూడనుకుంటే ఆయన మూర్ఖత్వం. ప్రజలు పట్టించుకుంటున్నారా? లేదా అనేది పాదయాత్ర సందర్భంగా టీవీలు చూపిస్తున్నాయి. లైవ్ టెలికాస్టులు జరుగుతున్నాయి. ఏరకంగా ప్రజలు పట్టించుకుంటున్నారనేది అందరికీ తెలిసిన విషయమే. బాగా జరుగుతోందని చెప్పడానికి ఆయన మనసు అంగీకరించదు. అందువల్ల కథలు అల్లుతాడు.

జగన్ కేసుల నుంచి తప్పించుకోవడానికి అంటూ మంత్రులు కామెంట్లు చేస్తున్నారు?

జగన్: దానికి, దీనికి సంబంధం లేదు. పాదయాత్ర ఇంత బాగా జరుగుతుండటాన్ని జీర్ణించుకోలేక ఇలాంటి విమర్శలు చేస్తుంటారు. అసలు నామీద కేసులు ఎలా వచ్చాయి? వీరు పెట్టినవే కదా? ఈ కేసుల్లో పిటిషనర్లు ఎవరు? ఒకరు చంద్రబాబు నాయుడి పార్టీ మరొకరు కాంగ్రెస్ పార్టీ. నాన్న బతికున్నంత వరకూ నామీద కేసులు లేవు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నంత వరకూ నామీద కేసులు లేవు. ఎప్పుడైతే సోనియాగాంధీతో విభేధించానో ఆరోజు తెలుగుదేశం, సోనియా గాంధీ ఇద్దరూ కలిసి ఒక్కటై నామీద కేసులు పెట్టారు. విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచారని కిరణ్ సర్కార్‌పై అవిశ్వాసం పెడితే.. చంద్రబాబు విప్ జారీ చేసి మరీ ప్రభుత్వాన్ని కాపాడారు.

గెలిచేది న్యాయం, ధర్మమే.. 4లో



అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం కొట్టాలపల్లి శివారులో బుధవారం అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రతిపక్ష నేత వైఎస్ జగన్. చిత్రంలో పార్టీ నేతలు

తెలంగాణ పోలీసులకు నీతి ఆయోగ్ ప్రశంస

సాక్షి, హైదరాబాద్: ప్రపంచ పారిశ్రామికవేత్తల (జీఈఎస్) సదస్సును ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించడంలో కీలకపాత్ర పోషించిన రాష్ట్ర పోలీసు శాఖను నీతి ఆయోగ్ సీఈఓ అమితాబ్ కాంత్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు ఆయన బుధవారం రాష్ట్ర డీజీపీ మహేందర్‌రెడ్డికి లేఖ రాశారు. 150 దేశాలకు చెందిన దాదాపు 2 వేల మంది ప్రతినిధులు పాల్గొన్న ఈ సదస్సు ఎంతో అద్భుతంగా జరిగిందని, దిగ్గజాలు పాల్గొన్న ఇలాంటి అంతర్జాతీయ సదస్సులను విజయవంతంగా నిర్వహించడం అంతతేలికైన విషయం కాదని ఆయన పేర్కొన్నారు.

డీఎన్‌ఏ కలిపింది.. తల్లీబిడ్డలను

- హైదరాబాద్‌లోని నాచారం ఈఎస్‌ఐ ఆస్పత్రిలో బిడ్డలు తారుమారు
- డీఎన్‌ఏ పరీక్షతో తేలిన పంచాయితీ

సాక్షి, హైదరాబాద్: ఆ తల్లీ బిడ్డలను డీఎన్‌ఏ పరీక్ష కలిపింది. ఎవరి పిల్లలు వారికి దక్కడంతో వారం రోజులుగా తల్లడిల్లిన ఆ తల్లుల కళ్లల్లో ఆనందం వ్యక్తమైంది. హైదరాబాద్‌లోని ఏఎస్‌ఆర్ నగర్‌కు చెందిన శివకుమార్ భార్య అఖిల, ఎల్బీ నగర్‌కు చెందిన మహేశ్ సతీమణి మనీషారాణి ప్రసవం కోసం ఇటీవల నాచారం ఈఎస్‌ఐ ఆస్పత్రిలో చేరారు. వీరిద్దరు నవంబర్ 29న ఒకే సమయంలో వేర్వేరుగా ఇద్దరు మగ శిశువులకు జన్మనిచ్చారు. ప్రసూతి విభాగంలోని కిందిస్థాయి సిబ్బంది శిశువులకు కట్టిన ట్యాగ్‌ను పూర్తిగా పరిశీలించకుండానే ఒకరి బిడ్డను మరొకరికి అప్పగించారు. శిశువుల పోలికలపై ప్రసవించిన తల్లులతో పాటు బంధువులకు అనుమానం వచ్చి ఆందోళనకు దిగడంతో అప్రమత్తమైన ఆస్పత్రి వైద్యులు అదే రోజు శిశువులకు రక్త పరీక్ష నిర్వహించి, వారి తల్లులకు అప్పగించిన విషయం తెలిసిందే. అయితే ఈ పరీక్షలపై తమకు నమ్మకం లేదని, డీఎన్‌ఏ పరీక్షలు నిర్వహించాలని శిశువుల తల్లిదండ్రులు పట్టుబట్టడంతో ఆ మేరకు డిసెంబర్ 1న జన్మించిన శిశువులతో పాటు తల్లిదండ్రుల నుంచి రక్తపు నమూనాలు సేకరించారు. అప్పటి నుంచి బిడ్డలతో పాటు తల్లులను కూడా ఆస్పత్రిలోనే ఉంచారు. బుధవారం ఉదయం డీఎన్‌ఏ ఫలితాలు వచ్చాయి. రిపోర్టు ఉన్న సీల్డ్ కవర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే ప్రభాకర్, ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పద్మజ, శిశువుల తల్లిదండ్రుల సమక్షంలో తెరిచి, అందులో ఏముందనేదీ బయటికి చదివి వినిపించారు. ముందస్తుగా అప్పగించి నట్లు ఎవరి శిశువు వారి చెంతే ఉన్నట్లుగా తేలడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

ఉత్తరకోస్తాకు వాయుగండం

▶ మొదటి పేజీ తరువాయి

కేంద్రీకృతమై ఉంది. రానున్న 12 గంటల్లో తీవ్ర వాయుగుండంగా బలపడి.. శుక్రవారం సాయంత్రానికి ఉత్తరకోస్తా-దక్షిణ ఒడిశాల మధ్య తీరాన్ని తాకే అవకాశముందని భారత వాతావరణ విభాగం(ఐఎండీ) బుధవారం రాత్రి విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. కాగా, వాయుగుండం ప్రభావంతో గురు, శుక్రవారాల్లో కోస్తాంధ్రలోని పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, ఉభయగోదావరి జిల్లాల్లో వాయుగుండం ప్రభావం ఎక్కువగా ఉంటుందని, తీరం వెంబడి గంటకు 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. ఈనెల 9 వరకు సముద్రంలో చేపలవేటకు వెళ్లొద్దని మత్స్యకారులను హెచ్చరించింది. వాయుగుండం నేపథ్యంలో మచిలీపట్నం, కృష్ణపట్నం, నిజాంపట్నం, విశాఖ, గంగవరం, కాకినాడ పోర్టుల్లో ఒకటో నంబరు ప్రమాద సూచికను ఎగురవేశారు. వాయుగుండం తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం కోస్తా జిల్లాల్లోని కలెక్టరేట్‌లలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసింది.

వారసుడొచ్చాడు

కుమారుడికి జన్మనిచ్చిన మైసూరు యువరాణి

సాక్షి, బెంగళూరు: మైసూరు రాజవంశానికి వారసుడొచ్చాడు. మైసూరు రాజు యదువీర్ కృష్ణదత్త చామరాజ ఒడయార్, త్రిషికా దంపతులకు బుధవారం కుమారుడు జన్మించాడు. దీంతో రాజవంశంతో పాటు మైసూరు అంతటా సంబరాలు అంబరాన్నంటాయి. మైసూరు యువరాణి త్రిషికా బుధవారం రాత్రి పొద్దుపోయాక పండంటి బాబుకు జన్మనిచ్చారు. దీంతో సుమారు 400 ఏళ్ల నాటి శాపానికి విముక్తి కలిగిందని మైసూరు రాజ కుటుంబ వర్గాలు చెబుతున్నాయి. చరిత్ర ప్రకారం.. క్రీ.శ 1600 సంవత్సరంలో అప్పటి మైసూరు రాజు విజయనగర సామ్రాజ్యంపై దండెత్తి ఆ రాజ్యాన్ని కై వసం చేసుకున్నారు. విజయనగర రాజు అయిన తిరుమల రాజుతోపాటు ఆయన భార్య అలివేలమ్మను బంధించాలని సైనికులను పంపారు. వారి నుంచి తప్పించుకునేందుకు అలివేలమ్మ సమీపంలోని మాలతి గ్రామంలో తలదాచుకున్నారు. విషయం తెలుసుకున్న సైనికులు ఆమెను చంపేందుకు ప్రయత్నించగా, ఆమె ఆగ్రహంతో.. మైసూరు రాజవంశానికి సంతాన భాగ్యం కలగదని శపించి కావేరీ నదిలో దూకి తనువు చాలించింది. అప్పటి నుంచి మైసూరు రాజ వంశీయులకు పిల్లలు కలగడం లేదు. దీంతో బంధువుల్లో యోగ్యుడైన యువకుడిని దత్తత తీసుకుని మహారాజుగా ప్రకటిస్తూ వస్తున్నారు.



యదువీర్, త్రిషికా దంపతులు

ఆయిల్ ఇండియా లిమిటెడ్ (భారత సర్కార్ का उद्यम) Oil India Limited (A Government of India Enterprise)

KG Basin Project, D.No.11-4-7, (3rd Floor), Nookalamma Temple Street, Ramaraopet, Kakinada-533004, A.P, (India)

పత్రికా ప్రకటన

ఆయిల్ ఇండియా లిమిటెడ్ వారు, ఇందుమూలముగా ప్రజానీకమునకు తెలియచేయునది ఏమనగా, ఆంధ్రప్రదేశ్ లోని తూర్పుగోదావరి జిల్లా వద్ద నిర్వహిస్తున్న మా ప్రాజెక్ట్ వర్కులో భాగంగా బ్లాక్ కేజి-ఓ యన్ యన్ -2004/1 కి చెందిన 18 (పద్దెనిమిది) అదనంగా పరిశోధనపూర్వక బావుల త్రవ్వకాలకు సంబంధించిన పర్యావరణ పూర్వక అనుమతి ది. 27.11.17 తేదీన పర్యావరణం మరియు అడవుల మంత్రిత్వశాఖ నుండి అనుమతి వచ్చినది. ఈ అనుమతి లేఖ తాలూకు ప్రతులు ఏపీపీసీబీ వారి వద్ద అందుబాటులో ఉన్నాయి. ఈ సమాచారమును చూసేందుకుగాను పర్యావరణం మరియు అడవుల మంత్రిత్వ శాఖ వారి వెబ్‌సైట్ http://envfor.nic.in ను కూడా సందర్శించగలరు.

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (జేజీబీ & విఐపీ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ

3వ అంతస్తు, అమ్మున ఎస్టేట్, ప్రకాశం రోడ్, గవర్నర్‌పేట్, విజయవాడ 520 002

ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

క్రమ సంఖ్య	పనిపేరు	టెండర్ నోటీసు నెం.	కాంట్రాక్టు విలువ సుమారు
1	విజయవగరం జిల్లా పాచిపెంట మండలంలోని వేగావతి నదిపై కేవీ ఎత్తిపోతల పథకములు లిఫ్ట్ ప్రాతిపదికన నిర్మించి, ప్రారంభంచుట మరియు 2 సంవత్సరాల పాటు నిర్వహించుట కొరకు.	20/2017-18 తేదీ: 2/6-12-2017	రూ.160.08 లక్షలు


ఈ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ నుండి : 07-12-2017 ఉ. 10.00గంల నుండి
టెండరు షెడ్యూల్స్ తీసుకొనవలసిన తేదీ : 21-12-2017 సా. 4.00గంల వరకు
ఆన్‌లైన్ ద్వారా టెండరు స్వీకరించు చివరి తేదీ : 21-12-2017 సా. 4.30గంల వరకు

టెండర్ అధికారించు అధికారి : జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్
ఫోన్ నంబర్ : 0866 2434597
మరిన్ని వివరములు కొరకు www.apeprocurement.gov.in నందు లేదా జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ, విజయవాడను సంప్రదించగలరు.

సం.జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్

ఎర్రబంగారాన్ని కాల్చేస్తున్నారు!

- శేషాచలం అడవుల్లో టాస్క్‌ఫోర్స్ అధికారుల నిర్వాకం
- దాడుల్లో పట్టుబడ్డ దుంగలు తీసుకురాలేక..
- అటవీ అధికారులకు అప్పగించటం ఇష్టంలేక..
- విలువైన ఎర్రచందనానికి రహస్యంగా నిప్పు



సాక్షి, తిరుపతి టాస్క్‌ఫోర్స్: చిత్తూరు జిల్లా శేషాచలం అడవుల్లో పట్టుబడుతున్న ఎర్రచందనాన్ని టాస్క్‌ఫోర్స్ అధికారులు కొద్దికాలంగా కాల్చేస్తున్నారు. చంద్రగిరి సమీపంలో రెండ్రోజుల క్రితం దాడులు చేసి స్వాధీనం చేసుకున్న సుమారు పది టన్నుల ఎర్రచందనం దుంగలకు వారు నిప్పుపెట్టి బూడిద చేశారు. అలాగే, నాలుగు రోజుల క్రితం శ్రీవారి మెట్టు సమీపంలో పట్టుబడ్డ 18 టన్నులు, అదేరోజు మంగళం వద్ద పట్టుబడ్డ మరో తొమ్మిది టన్నుల ఎర్రచందనం దుంగలను టాస్క్‌ఫోర్స్ సిబ్బంది తగులబెట్టినట్లు విశ్వసనీయ సమాచారం. ఇలా సుమారు ఆరునెలలుగా పట్టుబడ్డ కోట్ల రూపాయలు విలువచేసే ఎర్రచందనం దుంగలను బూడిద చేస్తున్నారు. టాస్క్‌ఫోర్స్ అధికారుల దారుణాన్ని జీర్ణించుకోలేని ఓ అధికారి 'సాక్షి'కి ఉప్పందించారు. రెండు రోజుల క్రితం మంగళం సమీపంలో పట్టుబడ్డ ఎర్రచందనం దుంగలను తగులబెట్టిన దృశ్యాన్ని ఆ అధికారి అందించారు. అత్యంత విలువైన ఎర్రచందనం చెట్లను స్మగ్లర్ల వేటుకు బలికాకుండా ఉండటంతో పాటు దొరికిన దుంగలను ప్రభుత్వానికి అప్పగించాల్సిన అధికారులు వీటిని బూడిద చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

టాస్క్‌ఫోర్స్ రంగప్రవేశంతో..: ఎంతో విలువైన ఈ ఎర్రచందనానికి విదేశాల్లో మంచి డిమాండ్ ఉన్న విషయం తెలిసిందే. ఈ దుంగలతో దేవతామూర్తుల విగ్రహాలు, గృహోపకరణాలు తయారుచేస్తారు. ఫార్మా కంపెనీలు ఔషధాల్లో వినియోగిస్తున్నాయి. ముఖ్యంగా ఎర్రచందనం చెట్టు నరికేసిన అనంతరం భూమిలోని మొదళ్ల

శ్రీవారి దర్శనానికి రూ.300 నకిలీ టికెట్లు

ముంబైకి చెందిన 188 మందికి విక్రయించిన ఘనుడు

సాక్షి, తిరుమల: టీటీడీ దాతల నకిలీ పాస్ పుస్తకాల కుంభకోణం మరువకముందే.. రూ.300 నకిలీ టికెట్ల ఉదంతం బయటపడింది. ముంబైకి చెందిన 192 మంది భక్తులు బుధవారం తిరుమలకు వచ్చారు. అందరూ రూ.300 దర్శనం టికెట్లతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోకి చేరుకున్నారు. విజిలెన్స్ స్కానింగ్ కేంద్రంలో టికెట్లపై బార్‌కోడ్‌ను తనిఖీ చేయగా.. నాలుగు టికెట్లు మినహా మిగిలిన 188 టికెట్లు నకిలీవని తేలింది. దీంతో వారిని శ్రీవారి దర్శనానికి అనుమతించలేదు. వీరిని తీసుకొచ్చిన ముంబైకి చెందిన ప్రశాంత్‌ను అదుపులోకి తీసుకున్నట్లు



మీడియాతో మాట్లాడుతున్న రవికృష్ణ, సదాలక్ష్మి

తెలిసింది. టీటీడీ సీవీఎస్‌వో ఆకే రవికృష్ణ మాట్లాడుతూ.. నకిలీ టికెట్లు తయారు చేసిన ప్రశాంత్‌పై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఇందులో ముంబై భక్తుల తప్పేమీ లేదన్నారు. ప్రత్యేక కంపార్ట్‌మెంట్ ద్వారా వారికి స్వామి దర్శనం కల్పించినట్లు చెప్పారు. విజిలిన్స్ తనిఖీలు, బార్‌కోడింగ్ వ్యవస్థ పటిష్టంగా ఉండటం వల్లే నకిలీ టికెట్లను గుర్తించగలిగామన్నారు. సమావేశంలో మీఎస్‌వోలు సదాలక్ష్మి, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

17 నుంచి సుప్రభాత సేవ రద్దు

నెలరోజులపాటు శ్రీవారి ఆలయంలో తిరుప్పావై పారాయణం

సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో పవిత్రమైన ధనుర్మాసం పూజలు ఈనెల 16 నుంచి 2018 జనవరి 14 వరకు జరగనున్నాయి. 17 నుంచి శ్రీవారికి సుప్రభాతం బదులు గోదాదేవి విరచిత తిరుప్పావై పాశురాలు పారాయణం చేయనున్నారు. రోజుకొకటి చొప్పున నెలరోజుల పాటు మొత్తం 30 పాసురాలు వేద పండితులు పారాయణం చేయనున్నారు. ఈ నెల రోజులు గర్భాలయంలో భోగ శ్రీనివాసమూర్తికి బదులుగా శ్రీకృష్ణస్వామి వారికి నిత్య కైంకర్యాలు నిర్వహిస్తారు. భగవంతుడు నిద్ర నుంచి మేల్కొని సర్వజగత్ సృష్టిని లయ బద్ధంగా నడిపించడానికి ఈ ధనుర్మాసం నుంచి శ్రీకారం చుడతారని పురాణప్రసిద్ధి. ధనుర్మాసం అంటే దివ్యప్రార్థనకు అనువైన మాసమని అర్థం. ఆండాల్ అమ్మవారి పూజ, తిరుప్పావై పఠనం, గోదా కల్యాణం ప్రసాదాలు ధనుర్మాసంలోనే నిర్వహిస్తారు. 2018 జనవరి 15 నుంచి యథావిధిగా సుప్రభాత సేవ పునఃప్రారంభిస్తారు.



కాణిపాకంలో గుర్తింపు కార్డు ఉంటేనే సేవా టికెట్లు

ఈవో పి.పూర్ణచంద్రరావు వెల్లడి

కాణిపాకం: శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో నిత్య సేవల్లో పాల్గొనాలనుకునే వారు ఇకపై తప్పని సరిగా గుర్తింపు కార్డు (ఆధార్, పాన్ కార్డు)లను వెంట తెచ్చుకోవాలని దేవస్థాన ఈవో పి.పూర్ణ చంద్రరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవస్థాన నిత్య సేవల విక్రయ కేంద్రంలో ఆన్‌లైన్ కంప్యూటరీకరణ సేవలను ఆయన ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అభిషేకం, సత్య ప్రమాణాలు, పాలాభిషేకంలలో పాల్గొనే వారు కచ్చితంగా గుర్తింపు కార్డు నంబర్‌ను నమోదు చేయించుకోవాలన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు నిత్య సేవల్లో పాల్గొనే భక్తుల వివరాలను కంప్యూటరీకరణ చేస్తున్నామని, భక్తులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ, ఏఈవోలు కేశవరావు, రవీంద్రబాబు పాల్గొన్నారు.













గెలిచేది న్యాయం, ధర్మమే..



ఎన్నికల నాటికి పార్టీలో మీరు ఒక్కరే మిగులుతారని, ఇంకా ఎవరెవరో వెళ్లిపోతారని, ఎమ్మెల్యేలంతా వెళ్లిపోతారని వాళ్లు అంటుంటారు కదా? దీనిపై మీ అభిప్రాయం?

జగన్: ఎవరో ఒక మనిషిని తీసేస్తేనో, ఒక లీడర్‌నో, ఒక ఎమ్మెల్యేనో తీసేస్తేనో పార్టీ ఉండదన్న తప్పుడు అభిప్రాయంతో చంద్రబాబు ఉన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి అలాంటి ఆలోచన చేయడం మూర్ఖత్వం. 2011లో పార్టీ పెట్టినప్పుడు నేను, అమ్మ మాత్రమే ఉన్నాం. 175 సీట్లలో పులివెందుల తప్ప మిగతా 174 ఖాళీయే. ఆ తర్వాత ప్రజలు దీవించారు, దేవుడు ఆశీర్వదించారు. ఈ నాయకుడు కాకపోతే ఇంకో నాయకుడు మన జెండా మోస్తారు. ఒక నాయకుడు పోతే ఇంకొకరు వస్తారు. ప్రజలు వాళ్లవైపు నిలుస్తారు. ప్రజల మనసుల్లో స్థానం సంపాయించాలి. అవతలి మనిషికి రూ.25 కోట్లో, రూ.30 కోట్లో ఇచ్చి పదవుల వ్యామోహం చూపించి తీసుకుంటున్నారంటే నాకు ఆశ్చర్యం అనిపిస్తోంది. చంద్రబాబు లాంటి వ్యక్తులు వాళ్లకు హామీలు ఇవ్వడం, ప్రలోభ పర్చడం ఆశ్చర్యం కలిగిస్తోంది. రాజ్యాంగం ప్రకారం చట్టం చేయాల్సిన చట్టసభల్లోని వ్యక్తులే చట్టాలకు తూట్లు పొడుస్తూ ఉంటే చంద్రబాబు అనుకూల మీడియా ఆహా ఓహో అంటూ కీర్తిస్తూ ప్రచారం చేస్తుండడం, తప్పును తప్పు అని చెప్పలేకుండా ఉండడం విస్మయం కలిగిస్తోంది. ఎమ్మెల్యేలు పార్టీలు ఎందుకు మారుతున్నారో అందరికీ తెలుసు. ఊళ్లల్లో చిన్న పిల్లలను అడిగినా చెబుతారు. డబ్బులు, పదవులతో ప్రలోభ పెడుతూ ప్రతిపక్ష ఎమ్మెల్యేలను చంద్రబాబు కొనేస్తున్నారు.

ఎమ్మెల్యేలను నిలబెట్టుకోలేకపోతున్నారంటూ మీపైనే నిందలు వేస్తున్నారు కదా?

జగన్: నిలబెట్టుకోవడం లేదూ అంటే నేను కూడా రివర్స్‌లో రూ.25 కోట్లో, రూ.30 కోట్లో ఇవ్వాలి. అంత డబ్బు నా దగ్గర లేదు. చంద్రబాబు అవినీతితో విపరీతంగా సంపాదించాడు కాబట్టి కొంటున్నాడు. ఆయన ఏం చేస్తున్నాడో ఆయనకే అర్థం కావడం లేదు కాబట్టి ఆ పని చేస్తున్నాడు.

ప్రతిపక్షంలో ఉన్న మీ దగ్గరకు ఎవరైనా వస్తే రాజీనామా చేయించిన తర్వాతే పార్టీలో చేర్చుకుంటున్నారు. కానీ, చంద్రబాబు లాంటి సీనియర్లు, ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తులు ఆ పని చేయించడం లేదు. దీన్ని ఎలా అర్థం చేసుకోవాలి?

జగన్: మీరన్నది నిజం. నా దగ్గరకు శిల్పా చక్రపాణిరెడ్డి వచ్చినప్పుడు ఆయన అప్పటికి ఎమ్మెల్సీ అయి మూడు నెలలు కూడా కాలేదు. ఆరేళ్ల పదవీ కాలంలో ఐదేళ్ల 9 నెలలు ఇంకా మిగిలే ఉంది. ఆయనకు స్పష్టంగా చెప్పా. అన్నా.. మన పార్టీలోకి రావాలంటే కచ్చితంగా రాజీనామా చేసి రావాల్సిందే, విలువలతో కూడిన రాజకీయాలనే మన పార్టీ చేస్తుందని చెప్పా. వేరే రకంగా ఒప్పుకోనన్నా అని చెప్పా. నేను చెప్పిన దాన్ని ఆయన అర్థం చేసుకున్నారు. పదవికి రాజీనామా చేసి, మా పార్టీలో చేరారు. ఇక్కడ చంద్రబాబుకు, నాకు తేడా ఏమిటంటే రామాయణం చూసినా, మహాభారతం చూసినా ఇదే విషయం తెలుస్తుంది. రాముడు మాట మీద నిలబడ్డాడు కాబట్టి, నిజాయతీగా బతికాడు కాబట్టి, విలువలకు కట్టుబడి ఉన్నాడు కాబట్టి కష్టాలు అనుభవించాడు. అరణ్య వాసం చేశాడు. రకరకాల ఇబ్బందులు పడ్డాడు. చివరకు దేవుడు మంచినే గెలిపించాడు. మహాభారతంలోనూ అంతే.. పాండవులు నీతి నిజాయతీ, సత్యం, ధర్మం వైపు నిలిచారు. అవతలి వైపున ఉన్న శకుని, కౌరవులు అన్యాయం, మోసం వైపు నిలిచారు. తాత్కాలికంగా అన్యాయం గెలిచినా చివరకు దేవుడు మంచిని, ధర్మాన్ని, న్యాయాన్నే గెలిపిస్తాడు.

నాకు ప్రజలపై, దేవుడిపై విశ్వాసం ఎక్కువ. మనుషులకు వ్యక్తిత్వం ఉండాలని నేను ఆశిస్తా. నేనూ అలాగే ఉంటా. నాతోపాటు నడిచే ఎమ్మెల్యేలు, నాయకులూ అలాగే ఉండాలని భావిస్తా. అప్పుడు మాత్రమే ప్రజల మనస్సుల్లో స్థానం సంపాదించుకోగలుగుతాం. ఒక నాయకుడు పోతే ఇంకొకరు ఆ ఖాళీని భర్తీ చేస్తారు. ప్రజలే నాయకులను తయారు చేస్తారు.

గత ఎన్నికల్లో మీరు రుణమాఫీ వంటి కొన్ని హామీలు ఇవ్వలేకపోవడం వల్ల దెబ్బతిన్నారు కదా? చంద్రబాబు ఇచ్చిన హామీలను బట్టి చూస్తే ప్రతిపక్షానికి అసలు సీట్లే రాకూడదు. కానీ, మీరు 67 సీట్లు గెలిచారు. అదేమీ చిన్న విషయం కాదు. చంద్రబాబు లాగా మీరు లేనిపోని హామీలు ఇచ్చినా, మీ వద్దకు వచ్చిన వారందర్నీ చేర్చుకుని ఉన్నా పరిస్థితి వేరుగా ఉండేది. అటువంటి హామీలు ఇవ్వలేకపోవడం వల్లో, అతి విశ్వాసం వల్లనో మీరు అధికారాన్ని కోల్పోవలసి వచ్చింది.

జగన్: ఆ రోజు చంద్రబాబు అబద్ధాలు చెబుతున్నాడని తెలిసే మావాళ్లు చాలామంది ఆయన ఇచ్చే హామీలేవో మనమూ ఇస్తే సరిపోతుంది కదా! అని సలహా ఇచ్చారు. అబద్ధాలు చెప్పడం ధర్మం కాదని నేను చెప్పా.

చంద్రబాబు మోసగాడు, మనిషే కాదు అని చెప్పిన గిడ్డి ఈశ్వరి రాజీనామా చేయకుండానే పార్టీ ఫిరాయించారు. మోసం చేసినా, అబద్ధాలు చెప్పినా చంద్రబాబు వైపే ఎమ్మెల్యేలు వెళ్లిపోవడం రాజకీయంగా మీకు నష్టం కదా? అటువంటివి జరిగినప్పుడు మీరు ఎలా ఫీలవుతారు?

జగన్: కొంచెం బాధనిపిస్తుంది. మా పార్టీలో మిగిలిన 44 మంది ఎమ్మెల్యేలకూ ఇప్పటికీ అటువంటి ఆఫర్లు వస్తూనే ఉన్నాయి. అవేవీ మామూలు ఆఫర్లు కావు. అయినా వాళ్లు వాటికి లొంగకుండా, వాటిని కాదని న్యాయంగా, నిజాయతీగా ఉన్నారు. అది చాలా గట్టి విశ్వాసాన్ని కలిగిస్తోంది. మేమిప్పుడు ప్రతిపక్షంలో ఉన్నాం. వాళ్లకు మనం ఇచ్చేదేమీ లేదు. మన మీద నమ్మకంతో ఉండాల్సిందే. కానీ, గిడ్డి ఈశ్వరమ్మ అలా చేయడం (పార్టీ ఫిరాయించడం) చాలా బాధాకరమైన అంశం. టిక్కెట్ ఇచ్చేటప్పుడు ఆమె స్కూల్ టీచర్. అట్లాంటి ఆమెను గుర్తించి టిక్కెట్ ఇచ్చాం. ఎమ్మెల్యే అయ్యారు. పార్టీలో ఆమెకు నాలుగేళ్లుగా మంచి ప్రాధాన్యం ఇచ్చాం. కానీ, ఆమె దాన్ని నిలబెట్టుకోలేదు. మనకూ టైం వస్తుంది. దేవుడు ఆశీర్వదిస్తే ఏడాదిలో మన టైమూ వస్తుంది.

నంద్యాల ఉప ఎన్నిక ఫలితం ఆశాభంగం కలిగించిందా?

జగన్: ఆ ఎన్నిక ఎలా జరిగిందో అందరికీ తెలిసిందే. రూ.200 కోట్లు ఖర్చు పెట్టడం.. ఓటుకు రూ.6 వేల నుంచి రూ.10 వేల వరకు పంపిణీ చేయడం... మాకు ఓటు వేసినా చంద్రబాబే అధికారంలో కొనసాగుతాడన్నది ప్రజలందరికీ తెలిసిన విషయం.. చంద్రబాబుకు ఓటు వేయకపోతే పింఛన్, బియ్యం రావన్న భయం, 13 వేల ఇళ్లు కట్టిస్తామని ప్రజలను ప్రలోభపెట్టిన తీరు అందరికీ తెలిసిందే. ఒకవేళ తనకు ఓటు వేయకపోతే తెలిసిపోతుందని, ఏ బూత్‌లో ఓట్లు తగ్గాయో (మైనస్) గుర్తించి జన్మభూమి కమిటీల ద్వారా సంక్షేమ పథకాలు నిలిపివేస్తామని భయపెట్టడం వంటి కారణాలు అక్కడ పని చేశాయి. అందువల్ల చంద్రబాబు గెలిచారు. ఇది మొత్తంగా ఓ విభిన్నమైన అంశం. 13 రోజులు అక్కడ ఉండి.. నాయకుడిగా ముందుండి యుద్ధం చేశాం. నేను అక్కడ ఉండి యుద్ధం చేయించకపోతే చంద్రబాబు ఏ కార్యకర్తనూ మిగిలనిచ్చేవాడు కాదు. అందరికీ రూ.20 లక్షలు, రూ.30 లక్షలు, రూ.50 లక్షలంటూ నేనుండగానే ఆఫర్లు ఇవ్వడం, అర్ధరాత్రి మా కార్యకర్తల ఇళ్ల ముందే రేట్లు నిర్ణయించడం, భయం పుట్టించడం, కొనుగోళ్లు ఇలా రకరకాలుగా ఓటర్లను ప్రలోభపెట్టారు.

రాజకీయం చేసేటప్పుడు విశ్వసనీయత ఉండాలి. దేవుడు ఆశీర్వదిస్తే, ప్రజలు దీవిస్తే ముఖ్యమంత్రి సీట్లో కూర్చుంటాం. ఆ విషయంలో మేము చాలా దృఢంగా ఉన్నాం. ఆ రోజు అంత నిజాయతీగా, అబద్ధాలు చెప్పకుండా విలువలకు కట్టుబడి ఉన్నాం కాబట్టే ఇప్పుడు నేను ఏ అధికారంలో లేకపోయినా, సినిమా యాక్టర్‌ను కాకపోయినా ప్రజలు నాకు తోడుగా నిలబడ్డారు. నాయకుడిని చూసి ప్రతి కార్యకర్త గర్వంగా చెప్పుకునేలా ఉండాలి. నేను అది ఎల్లప్పుడూ నమ్ముతా.

మరి ఇలాంటి పరిస్థితే వచ్చే ఎన్నికల్లో రాదా? ఇన్ని రకాల కుయుక్తులు పన్నరా? దాన్ని మీరు ఎలా ఎదుర్కొంటారు?

జగన్: ఉప ఎన్నికకు, సాధారణ ఎన్నికలకు తేడా ఉంటుంది. ఉప ఎన్నికల్లో ఓటు వేసినా, వేయకపోయినా చంద్రబాబు అధికారంలో కొనసాగుతారు. చంద్రబాబు నైజం వల్ల వచ్చే సంక్షేమ పథకాలు రాకుండా పోతాయని జన్మభూమి కమిటీలతో భయపెట్టించారు. రోడ్ల మధ్యలో ఆగిపోతాయని బెదిరించారు. అదే సాధారణ ఎన్నికలైతే పరిస్థితి వేరుగా ఉంటుంది. అధికార పార్టీ ఇచ్చే డబ్బులు తీసుకునే బదులు జగన్‌ను అధికారంలోకి తెచ్చుకుంటే చంద్రబాబు మాదిరి మోసం చేయడు కదా, మనకు ఇంకా ఎక్కువ మేలు జరుగుతుంది కదా అన్న భావనకు వస్తారు.

మీరు పాదయాత్రలో ఉన్నారు? పార్టీ యంత్రాంగాన్ని పటిష్టం చేస్తున్నారా?

జగన్: పార్టీకి పూర్తిగా పని చేసే నాయకత్వం ఉంది. రీజినల్ కో-ఆర్డినేటర్లను నియమించాం. ఒకటి రెండు జిల్లాలకు కలిపి నియామకాలు జరిగాయి. ఈ ఆరు నెలల పాదయాత్ర జరిగేంత కాలం పార్టీ ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించాలో ప్రణాళిక ఖరారైంది. ఇప్పటికే ఎమ్మెల్యేలు, నియోజకవర్గ కోఆర్డినేటర్లు పల్లె నిద్ర, రచ్చబండ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ప్రశాంత్ కిషోర్ బృందం పాత్ర ఏమిటి?

జగన్: ఎవరైనా సలహా ఇస్తారు. తీసుకుంటామా లేదా అనేది వేరే విషయం. అలాగే ప్రశాంత్ కిషోర్ కూడా. సలహాలు ఇస్తారు. ఆయన చెప్పే ప్రతి అంశాన్ని తీసుకుంటామని కాదు. డిబేట్ చేస్తాం. మంచిదైతే తీసుకుంటాం. బాగుందని అనిపిస్తే అమలు చేస్తాం. ఆ అమలులో కూడా ఆయన సలహాలు ఇస్తారు.

టిక్కెట్ల ఎంపికలో ప్రశాంత్ కిశోర్ బృందం పాత్ర ఉంటుందా?

జగన్: ప్రతి పార్టీకి సర్వే టీమ్‌లు ఉంటాయి. ఎన్నికలప్పుడు సర్వేలు చేయించుకోవడం మామూలే. ప్రతి పార్టీ ఆ పని చేస్తుంది. ప్రజల మన్ననలు పొందారా? లేదా? అనేది చూస్తారు. ఆ తర్వాత ప్రజల్లో ఎవరు బాగా మన్ననలు పొందారని భావిస్తే వారిని ఎంపిక చేయడం సహజంగా జరిగే పని.

మీరు అసెంబ్లీలో లేని సమయాన్ని అడ్వాంటేజ్‌గా తీసుకున్నారా?

జగన్: కాపులకు రిజర్వేషన్లు ఇచ్చాం, బోయలను ఎస్టీలలో చేర్చామనే పేరిట స్వీట్లు పంచుకోమని తన క్యాడర్‌కు తానే ఫోన్లు చేసుకుని తన ఆఫీసు నుంచే చెప్పించుకున్నారు. ఇచ్చేసామన్న భ్రమను కల్పించేందుకు చేసిన తతంగం ఇదంతా. వాస్తవానికి బోయలపై ఇప్పటికే మూడు తీర్మానాలు చేశారు. మళ్లీ తీర్మానం అక్కడ పడి ఉంది. కాపులపై తీర్మానం కూడా అలాంటిదే. అక్కడ పడి ఉంటుంది. మరో పక్క రిజర్వేషన్లు 50 శాతం దాటవద్దని కోర్టు తీర్పులున్నాయి. ఈ పరిస్థితుల్లో కాపులపై తీర్మానం చేసి కేంద్రానికి పంపితే మిగతా వాటిలాగే ఇదీ పడి ఉంటుంది.

బీజేపీతో చంద్రబాబు విడిపోయే అవకాశం ఉందా?

జగన్: విడిపోయేంత ధైర్యం చేయడానికి చంద్రబాబు ఇప్పుడు భయపడతారు. ఓటుకు కోట్లు కేసులో ఆడియో, వీడియో టేపులతో సహా దొరికిపోయాడు. ఇంకా ఎన్నో అవినీతి కేసులున్నాయి. కాబట్టి కేంద్రంతో అంత త్వరగా విభేదించడు. చివరి నాలుగు నెలల్లో, ఆరు నెలల్లో చేయొచ్చు. కచ్చితంగా చేసిన తప్పులన్నీ నావి కాదు, కేంద్రం నన్ను పనిచేయనివ్వలేదని సహజంగానే నెపం వాళ్లమీద వేసేస్తాడు.

మీరు బీజేపీతో కలిసే అవకాశముందని ఇప్పటికే వార్త వచ్చింది.

జగన్: చంద్రబాబు ఎలాంటి విలువలు లేని వ్యక్తి. సంద్యాల ఉప ఎన్నిక సమయంలో ఆయన బీజేపీతో కలిసి ఉన్నాడు. అయినా కూడా జగన్ బీజేపీతో కలుస్తాడని చెప్పి తనంతట తానే ప్రచారం చేశారు. దానికి సంబంధించి తన తోక పత్రికలు, తోక మీడియాలో వార్తలు రాయించారు. ఒకవైపు తానే బీజేపీతో ఉండి, వేరొకరు బీజేపీతో పోతారంటూ ప్రచారం చేయిస్తారు.

మీరు కాంగ్రెస్‌తో డిఫర్ అయ్యారు. బయటకు వచ్చేశారు. అలా వచ్చినప్పుడు వ్యూహాత్మకంగా మీరు బీజేపీతో ఎందుకు పొత్తు పెట్టుకోలేదు?

జగన్: పలు కారణాల వల్ల పొత్తు పెట్టుకోలేదు. కానీ, ఈ రోజుకు కూడా కాంగ్రెస్ కానీ, బీజేపీ కానీ వాళ్ల వ్యక్తిగత బలం రాష్ట్రంలో ఏమీ లేదు. ఏదో ఒక పార్టీపై ఆధారపడి వారు ఎన్నికల్లో పోటీ చేయాలి. ఈ రోజు మా వైఖరిలో ఎలాంటి దాపరికం లేదు. నేను స్పష్టంగా చెబుతున్నా. ప్రత్యేక హోదా ఇవ్వండి. ప్రత్యేక హోదా ఇస్తేనే మీతో నేను ఉంటాను. మనం ప్రత్యేక హోదా ఇవ్వకుండా ఎవ్వరితోనూ పెట్టుకోం.

జనంలోకి ఆ సెంటిమెంట్‌ను తీసుకెళ్లగలుగుతున్నారా?

జగన్: ప్రత్యేక హోదా వస్తేనే ఉద్యోగాలు ఇవ్వగలుగుతామని నేను గట్టిగా నమ్ముతున్నాను. అందుకే ప్రత్యేక హోదా ఇస్తే ఐయామ్ విత్‌యూ అని చెబుతున్నాం.

ప్రధాని మోదీ గారిని కలిశారు కదా?

జగన్: మోదీగారితో కూడా అన్నాను. సార్.. నాది ఒక్కటే రిక్వెస్టు. ప్రత్యేక హోదా ఇవ్వండి, హోదా ఇస్తే మీతో కలిసి పనిచేస్తాను అని చెప్పాను. దానికి ఆయన సానుకూలంగా స్పందించారు. ఇస్తారన్న నమ్మకం నాకుంది. ఇస్తే కలుస్తాం. ఇవ్వకపోతే కలవాల్సిన పనిలేదు.

చరిత్ర సృష్టించాలన్నదే నా తపన

పవన్ కల్యాణ్ ప్రత్యేక హోదా ఇష్యూలో పాజిటివ్‌గా ఉన్నారు. బీజేపీని తీవ్రంగా విమర్శిస్తూ వచ్చారు కదా? మీరూ ప్రత్యేక హోదా కోసం పోరాడుతున్నారు. మీరిద్దరూ కలిసే అవకాశం ఉందా? ఆయన యాక్టివిటీస్ గురించి మీరెలా ఫీలవుతున్నారు?

జగన్: ప్రస్తుత పరిస్థితిలో ఆయన చంద్రబాబునాయుడిని విమర్శించడు. బాబుకి ఎప్పుడు అవసరముంటే అప్పుడు పవన్ కల్యాణ్ వచ్చి చంద్రబాబుకి అంతో ఇంతో మేలు చేసే దిశగానే ఇంతవరకు ఆయన ప్రస్థానం జరిగింది. వియ్ ఆర్ హోపింగ్. పవన్ కల్యాణ్ ఫస్ట్ చంద్రబాబునాయుడు షెల్‌లో నుంచి బయటకు రావాలి. చంద్రబాబునాయుడు మోసం, అన్యాయం చేసే వ్యక్తి అని ఆయన రియలైజ్ అయితే, గమనించగలిగితే ఆరోజు డిఫరెంట్ బాల్‌గేమ్ అవుతుంది.

చంద్రబాబు, పవన్ కల్యాణ్ బీజేపీని వదిలేసి వాళ్లిద్దరూ కలిసి పోటీ చేస్తారంటూ ఒక పత్రికలో కథనం వచ్చింది. ఆ దిశగా ఆలోచనలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఏమంటారు?

జగన్: ఎవరేం చేసినా, ఎవరెలా పోటీచేసినా ప్రజలు దీవించాలి.. దేవుడు ఆశీర్వదించాలి. మనమైతే నిజాయతీగా చిత్తశుద్ధితో చేసుకుంటూ ముందుకుపోతున్నాం. ఆ తర్వాత దేవుడే ఉన్నాడు.

పాదయాత్ర నేపథ్యంలో ఇంట్లో అమ్మగారు, భారతిగారు, పిల్లలు ఎట్లా రియాక్ట్ అవుతున్నారు. మీ పాప లండన్‌లో చదువుతోంది కదా?

జగన్: పాదయాత్ర అనేది ముందు నాన్న చేశారు. రాజకీయాల్లో ఇప్పుడు ప్రజలకు అతి సమీపంగా దగ్గరుండి చూసే ప్రస్థానం ఇది. వారితో మమేకం కావడం, వారిలో ఒకరు కావడం, ఇంతకు ముందు ఓదార్పు యాత్ర చేసిన దానికంటే మోర్ ఇంటెన్సివ్ ఇది. ఇటువంటి కార్యక్రమంలో కుటుంబం మద్దతు చాలా ముఖ్యం. దేవుడి దయ వల్ల ఫ్యామిలీ సపోర్ట్ చాలా ఉంది.

వాళ్లేమైనా టెన్షన్ ఫీలవుతున్నారా?

జగన్: ఏమీ లేదు.

పాపను స్కూల్లో చేర్చడానికి లండన్ వెళ్లొచ్చారు కదా? పాప ఆ స్థాయికి వెళ్లడం చూస్తుంటే ఆమెను చాలా క్రమశిక్షణగా పెంచారనే ఫీలింగ్ ఉంది. పాప ఆ స్థాయికి ఎలా చేరుకోగలిగింది?

జగన్: దేవుడి దయ. అంతకంటే ఏముంది.

మీరు ఎక్కువగా దేవుడిని నమ్ముతారా?

జగన్: కచ్చితంగా నమ్ముతాను. ఐ స్ట్రాంగ్‌లీ బిలీవ్. ఏమైనా జరగాలి అంటే దేవుని చిత్తం లేనిదే ఏమీ జరగదని గట్టిగా నమ్ముతాను. నన్ను అండర్‌ప్రెజర్ అంటే.. నన్ను జైలులో పెట్టడం, ఓదార్పుయాత్ర చేస్తూ ఇంట్లో తక్కువ సమయం ఉండడం వల్ల ఎక్కువ సమయం పిల్లలతో గడపలేకపోయాను. అయితే ఉన్న కొద్ది సమయంలో మాత్రం పిల్లలతో చాలా దగ్గరగా ఉంటాను. పాప అంత బాగా చదివి ప్రెస్టీజియస్ లండన్ స్కూల్లో సీటు రావడమన్నది మెచ్చుకోదగింది. వాళ్లమ్మను కూడా అప్రిషియేట్ చేయాలి.

అమ్మగారు కానీ, మీ సోదరి కానీ మళ్లీ రాజకీయాల్లోకి వచ్చి చురుగ్గా ఉంటున్నారా? మళ్లీ ఎన్నికల్లో పోటీచేయడం వంటివి ఉంటాయా?

జగన్: అమ్మ, షర్మిల ఇద్దరూ నా కోసం ఏమైనా చేస్తారు. వాళ్లేమీ రాజకీయాల్లో ఉండాలని అనుకోలేదు. ఆరోజు నన్ను అన్యాయంగా జైల్లో పెట్టి పార్టీయే లేకుండా చేయాలని చూశారు. మూడు నెలల్లో కచ్చితంగా చట్ట ప్రకారం బెయిల్ రావాల్సి ఉన్నా రానీయకుండా చేశారు. ఆరు నెలల పాటు మనిషే లేకుండాపోతే పార్టీయే లేకుండా పోతుందనే దుర్బుద్ధితో వీళ్లు చేసిన కుట్రల్లో నుంచి వారిద్దరూ బయటకు వచ్చారు. నాకు తోడుగా నిలబడ్డారు. పదవీ వ్యామోహం అమ్మకు.. పాపకు.. నా భార్యకు లేదు. ఎవరూ అలాంటి భావనతో ఉండరు. రిలేషన్‌షిప్స్ కూడా మా ఇంట్లో చాలా స్ట్రాంగ్. మా ఇంటి ఆడవాళ్లలో చాలా బలమైన బంధం ఉంది.

దాదాపు తొమ్మిదేళ్లు అవుతోంది. ఈ పోరాటంపై ఎలా ఫీలవుతున్నారు. ఎప్పుడైనా ఎందుకీ పోరాటం అని అనిపిస్తోందా?

జగన్: నాన్న చనిపోయి తొమ్మిదేళ్లు అయింది. నాన్న చనిపోయినప్పటి నుంచి పోరాటమే కదా! దాదాపుగా కోటి 30 లక్షల మంది ప్రజలు మనల్ని నమ్ముకొని ఓటు వేశారు. మన మీద నమ్మకంతో తోడుగా ఉన్నారు. గెలుపుకి, ఓటమికి మధ్య తేడా ఒక్క శాతం మాత్రమే. అయిదు లక్షల ఓట్లు తేడా. 67 మంది ఎమ్మెల్యేలు, 9 మంది ఎంపీలు గెలిచారు. మిగిలిన చోట ఓడిపోయిన వాళ్లు కూడా మనతో ఉన్నారు. ఇన్ని కోట్ల మంది మన మీద నమ్మకం పెట్టుకొని ఉన్నప్పుడు మనం చేసే ఏ చర్య అయినా వాళ్లల్లో ఏమాత్రం తేడా రాకూడదు. మనం.. వాళ్ల కోసం ఉండాలి. అది కాకుండా దేవుడు అవకాశమిస్తే చరిత్ర సృష్టించాలన్న తపన నాలో ఉంది. 30 ఏళ్లపాటు ఎంత గొప్ప పరిపాలన ఇవ్వాలంటే నా జీవితమున్నంత కాలం నేను చనిపోయిన తర్వాత కూడా ప్రతి ఇంట్లో నాన్నగారి ఫొటో పక్కన నా ఫొటో ఉండాలనుకుంటున్నా. ఒక్క అవకాశం.. అయిదు కోట్ల మంది జనాభాలో దేవుడు ఒక్కరికి ఇస్తాడు.

మొన్న కూడా మనదే గెలుపని, దానిలో ధోకా లేదని, ఎవరూ అప్రమత్తంగా ఉండొద్దని చంద్రబాబు అన్నారు. దీనిపై మీరేమంటారు?నిజంగానే మీరు అధికారంలోకి వస్తారనే ధీమా కలిగిందా? ఈ పాదయాత్ర ద్వారా ఏమనిపించింది?

జగన్: చంద్రబాబునాయుడు చెప్పే మాటలన్నీ అబద్ధాలు అని ఆయనకు కూడా తెలుసు కాబట్టే ఆ 20 మంది ఎమ్మెల్యేలను ఎన్నికలకు తీసుకొని పోవడం లేదు. ఎమ్మెల్యేలను కొనుక్కొని ఆ ఎమ్మెల్యేలు డిస్‌క్వాలిఫై కాకుండా వారిని ఎందుకు ప్రొటెక్ట్ చేయాలి. నిజంగా గెలుస్తామనే నమ్మకం ఉంటే ఇది సెమీఫైనల్ కింద ఆ 20 మంది ఎమ్మెల్యేలను డిస్‌క్వాలిఫై చేసి 20 చోట్ల ఎన్నికలు పెట్టండి. ఆ నమ్మకం ఆయనకు లేదనేది ఆయన మాటల్లోనే తేలుతోంది. ఆయన మాటలు అబద్ధాలని, ఆయనకు ఆ నమ్మకం లేదని స్పష్టమవుతోంది కదా?

నిజంగా ప్రజలు పాదయాత్రలో ఇంత అపారమైన నమ్మకం పెట్టారు కనుకనే 'ఈ లెవెల్లో అర్జీలు ఇవ్వడం, బాధలు చెప్పుకోవడం జరుగుతోంది. అదే ఒక సూచిక.. చంద్రబాబునాయుడి ప్రభుత్వం లేదు. వెళ్లిపోతా ఉంది అన్నదానికి అదే నిదర్శనం. లేకపోతే ఇంతమంది రావడమూ.. అర్జీలు ఇవ్వడం.. సమస్యలు చెప్పుకోవడము. ఆ సమస్యలు ఇప్పుడే పరిష్కారం కావని తెలిసీ ఇస్తున్నారు.

ఈ ఎన్నికల్లో అయినా నంద్యాల మోడల్‌లో చేయరనేముంది? చేయవచ్చు కదా?

జగన్: 20 చోట్ల చేయాలంటే 4 వేల కోట్లు కావాలి. 20 చోట్ల చేయాలంటే తన మిషనరీ కానీ, తన ఇది కానీ అంత ఉండదు. ప్రజలు కూడా భయపడరు. ఒక్క చోట అంటే భయపెట్టవచ్చు. 20 చోట్ల అంటే భయపెట్టలేరు. ఇప్పుడు చంద్రబాబు జరిపితే నా నెత్తిన పాలు పోసినట్లే. కొత్త ట్రెండు మళ్లీ స్టార్ట్ అవుతుంది. విజబులిటీ వస్తుంది.

చంద్రబాబునాయుడు వ్యూహకర్త అని రకరకాల ఎత్తులు పన్నుతాడని అంటారు. మీరు ఫెయిర్ రాజకీయాలు చేయాలంటారు. అది సాధ్యమేనా?ఆయన ఎత్తుల ముందు మీ ఫెయిర్ రాజకీయం నిలబడుతుందా?

జగన్: రాజకీయాలనేది ధర్మం, అధర్మం మధ్య యుద్ధం జరిగినప్పుడు, న్యాయం అన్యాయం మధ్య యుద్ధం జరిగినప్పుడు.. అధర్మం, అన్యాయం టెంపరరీగా గెలిచినట్లుగా కనిపిస్తాయి. ఫైనల్‌గా ధర్మం, న్యాయమే గెలుస్తాయి.

గతంలో సోనియాగాంధీతో తేడా ఎక్కడ వచ్చింది మీకు?

జగన్: ఆమె ఓదార్పుయాత్రకు పర్మిషన్ ఇచ్చి ఉంటే అసలు ఇంత దూరం వచ్చేదే కాదు. ఆవిడకు ఎందుకో నెగిటివ్ చెప్పే వాళ్లు ఎక్కువయినారో కాకపోతే ఆమెనే అట్లా మైండ్‌సెట్ మారిందో మొత్తానికి ఓదార్పు యాత్రకు ఉన్న సెంటిమెంటును, దానితో నాకున్న ఎమోషనల్ కనెక్టును ఆమె అర్థం చేసుకోలేకపోయింది. నేను, అమ్మ, పాప.. ముగ్గురం ఫైనల్‌గా రిక్వెస్టు చేసి కన్విన్స్ చేసి ఒప్పించడానికి పోయినం. ఆమె (సోనియాగాంధీ) ఎంతసేపు చెప్పినా వినలేదు.. అందరినీ ఒకేచోట ఓదార్చండి అన్నారు.

మీరు పెద్దనాయకులు అయిపోతున్నారన్న ఫీలింగ్ ఏమన్నా ఉందా? ఎవరైనా ఎక్కించి ఉంటారా?

జగన్: ఏమో మరి ఆవిడ ఏమనుకుందో ఏమో కాని నిజం చెప్పాలంటే అసలు ఆరోజు ఆవిడ ఒప్పుకొని ఉంటే ఈ సమస్య ఇంత దూరం వచ్చేదే కాదు. అమ్మ నేను, పాప ముగ్గురం పోయి మేము అడిగిందేమిటి? ఓదార్పుకు పర్మిషన్ ఇవ్వండని. అసలు ఓదార్పుకు పర్మిషన్ తీసుకోవడమంటేనే ఒక ఆశ్చర్యం. నాన్న మరణాన్ని తట్టుకోలేక చనిపోయిన కుటుంబాలను పరామర్శించడానికి ఇంకొకరి పర్మిషన్ కావాలనడమే బిగ్గెస్ట్ ఆశ్చర్యం. నాకైతే కాంగ్రెస్ కల్చరే తెలియదు. ఎందుకంటే అప్పటికి నేను ఎంపీ అయి వందరోజులైంది. అంతలోపలే నాన్న చనిపోయారు. మామూలుగా ఎవరైనా చనిపోతే పరామర్శకు పోతాం మనం. దానికి పర్మిషన్ తీసుకొని పోవాలన్న సంగతి నాకు అసలు తెలియదు. నాన్న చనిపోయిన ప్రదేశంలో మాట చెప్పాము. ఆ మాట నిలబెట్టుకోలేకపోతే ఎలా అని మనసును కదలిస్తా ఉంది. ఆవిడకేమో అర్థం కాదు. ఆవిడ ఎంతసేపు ఉన్నా వేరే యాంగిల్‌లో చూసేదేమో నాకు తెలీదు కానీ అందరినీ ఒకే చోటుకు పిలిచి మాట్లాడదామన్నారు.

కేవీపీ గారు చెప్పారట కదా? వద్దు మనం వెళ్తే ఇబ్బంది అవుతుంది. ఇబ్బందులు వస్తాయని చెప్పారంటారు.?

జగన్: నేను మాట ఇచ్చిన తరువాత ఏమైనా చెప్పొచ్చు. నేను మాట ఇచ్చిన తరువాత మాట ఎందుకిచ్చావని అడిగితే ఏం చెబుతాం. హెలికాప్టర్ ప్రమాదంలో నాన్న చనిపోయిన ప్రదేశానికి వెళ్లినం. 20 రోజులు కూడా కాలా. ఆ ప్రాంతం చూసిన తరువాత కిందికి నడుచుకుంటూ వస్తున్నాం. మాటల్లో నాన్న మరణం తట్టుకోలేక ఇంతమంది చనిపోయారు. ఆత్మహత్యలు చేసుకున్నారనే చర్చ వచ్చింది. అది మనసులో ఎందుకో తిరుగుతా ఉంది. కిందకు వస్తే సంతాప సభ. దాదాపు కొన్ని వేలమందితో కండోలెన్సు మీటింగ్ జరుగుతా ఉంది. అప్పుడు నాటైమ్ వచ్చినప్పుడు నేను మాట్లాడేదానికి మైక్ తీసుకున్నాను. మాట్లాడేప్పుడు ఎమోషనల్‌గా చెప్పిన. చనిపోయిన ప్రతి కుటుంబంలోని వాళ్లంతా నా కుటుంబ సభ్యులే. వాళ్ల ఇంటికి వస్తా. వారికి తోడుగా ఉంటా. వారికి భరోసా ఇస్తానని చెప్పిన. ఎందుకు చెప్పావంటే నాకు తెలీదు. జస్ట్ ఎమోషనల్‌గా చెప్పిన. నాయిన చనిపోయిన ప్రదేశంలో చెప్పినం కాబట్టి మాట నిలబెట్టుకోవాలని నా ఆరాటం. అది వీళ్లకు అర్థం కాదు. అది చినికిచినికి గాలివాన అయి అది లాస్ట్‌కు ఏ స్టేజికి వచ్చిందంటే నువ్

వైఎస్సార్‌సీపీ నేత దారుణ హత్య

- పొలానికి వెళుతుండగా కాపుకాచి ప్రత్యర్థుల దాడి
- అనంతపురం జిల్లా బడన్నపల్లిలో ఘటన



హత్యకు గురైన చెన్నారెడ్డి

ధర్మవరం: అనంతపురం జిల్లా ధర్మవరం మండలం బడన్నపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు యర్రగుంట చెన్నారెడ్డి(55)ని ప్రత్యర్థులు దారుణంగా నరికిచంపారు. పొలానికి ఎరువుల మందు చల్లేందుకు తన ద్విచక్రవాహనంపై యారియా మూట వేసుకుని వెళుతుండగా దుండగులు ఆయనపై ఒక్కసారిగా వేటకొడవళ్లతో విచక్షణారహితంగా దాడికి దిగి అత్యంత పాశవికంగా నరికారు. వైఎస్సార్‌సీపీ తరపున క్రియాశీలంగా వ్యవహరిస్తూ గ్రామంలో ఆయన మంచిపేరు తెచ్చుకోవడం ఓర్వలేని ప్రత్యర్థులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. గ్రామసమీపంలో ఉన్న పొలానికి నీరుపెట్టి, ఎరువులమందు చల్లేందుకోసమని చెన్నారెడ్డి బుధవారం ఉదయం తన ద్విచక్రవాహనంపై ఎరువు మూట వేసుకుని బయల్దేరారు. హత్యకు పక్కా ప్రణాళికను రచించిన ప్రత్యర్థులు కాపుకాచి.. చెన్నారెడ్డి తన పొలానికి సమీపంలోకి రాగానే అటకాయించి, వేటకొడవళ్లతో విచక్షణ రహితంగా దాడి చేశారు. ఆయన్ను కిరాతకంగా నరికిచంపి పరారయ్యారు. చాలాసేపటి తర్వాత అటుగా వెళ్లినవారు విగతజీవుడై పడిపోయివున్న చెన్నారెడ్డిని చూసి సమాచారమిచ్చారు. హతుడికి భార్య భాగ్యలక్ష్మి, ఇద్దరు కుమార్తెలు (సాహిత్య, శిరీష) ఉన్నారు. సాహిత్యకు ఇటీవల పెళ్లి సంబంధం కుదరడంతో ఆ పనుల్లో కుటుంబం నిమగ్నమైంది. ఇంతలోనే ఇంటిపెద్ద దారుణహత్యకు గురికావడం అందర్నీ కలచివేసింది.

రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకే..

చెన్నారెడ్డి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకునిగా క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. అందరితో కలుపుగోలుతనంగా ఉంటూ మంచివాడుగా పేరు తెచ్చుకున్నారు. ఆయన రాజకీయ ఎదుగుదలను ఓర్వలేని గ్రామానికి చెందిన టీడీపీ మద్దతుదారులు ఈ దురాగతానికి పాల్పడినట్టు భావిస్తున్నారు. చెన్నారెడ్డి కుటుంబానికి, గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు గంగాధర్ కుటుంబానికి 25 ఏళ్లక్రితం జరిగిన ఓ గొడవలో పాతకక్షలున్నాయి. ఈ నేపథ్యంలో అధికారపార్టీ అండతోనే ఈ దురాగతానికి పాల్పడినట్టుగా తెలుస్తోంది. పోలీసులు రంగంలోకి దింపిన జాగిలాలు సైతం గ్రామంలోని టీడీపీ నేత గంగాధర్ కళ్లం వద్ద తిరుగాడడం గమనార్హం. కాగా, చెన్నారెడ్డి కుటుంబ సభ్యులిచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామానికి చెందిన ఆరుగురు.. గంగాధర్, సూర్యనారాయణ, పెద్దన్న, శివయ్య, ప్రసాద్, రాజులపై కేసు నమోదు చేసినట్టు రూరల్ సీఐ శివరాముడు తెలిపారు.

రాజకీయ ప్రోద్బలంతోనే..: కేతిరెడ్డి

చెన్నారెడ్డి హత్య విషయం తెలియడంతో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి గ్రామానికి చేరుకున్నారు. చెన్నారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. అధైర్య పడవద్దని, అండగా ఉంటానని భరోసానిచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. అధికారపార్టీ ప్రోద్బలంతోనే చెన్నారెడ్డి హత్య జరిగిందన్నారు. మొన్న తమ పార్టీ నాయకుడు ధనుంజయ యాదవ్ హత్యకు కుట్ర పన్నడం, తాడిపత్రిలో వరుస దాడులకు పాల్పడటం... ఇపుడు ధర్మవరం నియోజకవర్గంలో ఏకంగా హత్యకు తెగబడడం చూస్తే టీడీపీ పాలనలో శాంతిభద్రతలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు.

బెజవాడలో రౌడీషీటర్ హత్య

పట్టపగలు నడిరోడ్డుపై నరికి చంపిన ప్రత్యర్థులు





హత్యకు గురైన రౌడీ షీటర్ వేమూరి సుబ్బు — విలపిస్తున్న సుబ్బు భార్య దుర్గ

విజయవాడ/తెనాలిరూరల్: విజయవాడ టీడీపీలో వర్గ విభేదాలు హత్యా రాజకీయాలకు దారితీశాయి. టీడీపీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు అనుచరుడు, పేరుమోసిన రౌడీషీటర్ వేమూరి సుబ్రహ్మణ్యం అలియాస్ సుబ్బును ప్రత్యర్థులు బుధవారం పట్టపగలు నడిరోడ్డుపై నరికి చంపారు. అతనికి టీడీపీ విజయవాడ తెలుగు యువత అధ్యక్షుడు కాట్రగడ్డ శ్రీనుతోనూ, తెనాలిలో పాత ప్రత్యర్థులతోనూ దీర్ఘకాలంగా విభేదాలున్నాయి. విజయవాడ మాచవరం డౌన్‌లో కూర్చొనిఉన్న సుబ్బును మూడు బైక్‌లపై వచ్చిన ఆరుగురు కత్తులు, గొడ్డళ్లతో నరికి చంపారు. ఈ హత్యోదంతం బెజవాడలో కలకలం రేపింది.

పక్కా పథకంతోనే..

అయ్యప్ప మాలధారణలో ఉన్న రౌడీషీటర్ సుబ్బు టూవీలర్‌పై విజయవాడ మాచవరం డౌన్‌కు బుధవారం ఉదయం 11 గంటలకు చేరుకున్నాడు. అక్కడ ఉన్న నలుగురు అతన్ని పలకరించి బెంచిపై కూర్చుని మాట్లాడుతుండగా.. మూడు బైక్‌లపై ఆరుగురు దూసుకొచ్చారు. వారిలో ముగ్గురు అయ్యప్ప మాలధారణలో ఉన్నారు. తనపై దాడిని ఊహించిన సుబ్బు పరుగులు తీశాడు. ఆరుగురూ సుబ్బును వెంటాడి కత్తులు, గొడ్డళ్లతో దాడి చేశారు. వందమీటర్ల దూరంలో కింద పడిపోయిన సుబ్బును విచక్షణారహితంగా కత్తులు, గొడ్డళ్లతో నరికేశారు. దాదాపు 16 చోట్ల నరకడంతో అక్కడ భయానకంగా మారిపోయింది. సుబ్బు చనిపోయాడని నిర్ధారించుకున్నాక ఆరుగురిలో నలుగురు వాహనాల్లో పారిపోయారు. హడవుడిలో మరో ఇద్దరు బైక్‌లు ఎక్కలేకపోయారు. వారిద్దరూ చుట్టుగుంటవైపు రక్తపు మరకలతో పరిగెత్తుతుండటాన్ని ఇద్దరు ట్రాఫిక్ కానిస్టేబుళ్లు గుర్తించి వెంటాడి అదుపులోకి తీసుకున్నారు.

పోలీసుల విచారణ

డీసీపీ గజరావుభూపాల్, ఏసీపీ సత్యానందం, మాచవరం సీఐ ఉమామహేశ్వరరావు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్‌టీం ఆధారాలు సేకరించింది. డాగ్‌స్క్వాడ్‌ను రప్పించి హంతకుల జాడ తెలుసుకొనేందుకు ప్రయత్నించారు. దర్యాప్తుకు పోలీసులు నాలుగు బృందాలను నియమించారు. సుబ్బుకు విజయవాడతోపాటు గుంటూరు జిల్లా తెనాలిలోఉన్న ప్రత్యర్థులు ఎవరెవరు అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. అదుపులో ఉన్న ఇద్దరు హంతకులను పోలీసులు విచారిస్తున్నారు.

టీడీపీలో తీవ్ర విభేదాలు

విజయవాడ చేరిన సుబ్బు టీడీపీ నగర తెలుగు యువత అధ్యక్షుడు కాట్రగడ్డ శ్రీను పంచన చేరి సెటిల్‌మెంట్లు చేయసాగాడు. కాట్రగడ్డ శ్రీనుతో విభేదాలు వచ్చి 2014 ఎన్నికల ముందు బోండా ఉమా మహేశ్వర రావుకు దగ్గరయ్యాడు. ఈ నేపథ్యంలోనే కాట్రగడ్డ శ్రీనుతో తీవ్ర విభేదాలు ఏర్పడ్డాయి. గత అక్టోబర్‌లో అక్రమంగా తుపాకుల కొనుగోలు వ్యవహారంలో హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసిన సుబ్రహ్మణ్యం ఇటీవల బెయిల్‌పై వచ్చాడు. వారం కిందట ఓ కేసు వాయిదా విషయమై తెనాలి కోర్టుకూ హాజరైనట్టు తెలుస్తోంది. తమను టార్గెట్ చేసి తుపాకులు కొనుగోలు చేశాడనే అనుమానంతోనే కాట్రగడ్డ శ్రీను వర్గీయులే సుబ్బును హతమార్చి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. కాట్రగడ్డ శ్రీను నివాసముండే వీధిలోనే సుబ్బు హత్యకు గురికావడం గమనార్హం. తన భర్తను కాట్రగడ్డ శ్రీనే హత్య చేయించాడని సుబ్బు భార్య దుర్గ, తండ్రి వెంకటేశ్వరరావు ఆరోపించారు. హతుడికి ఇద్దరు కుమారులున్నారు.

2010లోనే రౌడీషీట్

2010లోనే త్రీటౌన్ పోలీసులు సుబ్రహ్మణ్యంపై రౌడీషీట్ తెరిచారు. మహేష్‌బాబు ఫ్యాన్స్ మధ్య వివాదంలో, సుబ్రహ్మణం, అతని అన్న సత్యం, వారి అనుచరులు బూరెల దుర్గపై మారణాయుధాలతో తెనాలి రైల్వేస్టేషను వద్ద హత్యాయత్నం చేశారు. ఘటన అనంతరం రౌడీషీట్ తెరిచారు. తండ్రి వెంకటేశ్వర్లుపై వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో 1991లో రౌడీషీట్ తెరిచారు. 2014 ఏప్రిల్‌లో తెనాలిలో జరిగిన వైఎస్సార్‌సీపీ నేత మేడికొట్టి కృష్ణ హత్యకేసులో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఆరు నెలల కిందట కేసు కొట్టివేశారు. హత్యల నేపథ్యంలో గతంలో తెనాలి పోలీసులు సుబ్బుపై ఆర్డ్‌మ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి తెనాలి నుంచి బహిష్కరించారు. ఏడు నెలల క్రితం సుబ్బు విజయవాడకు మకాం మార్చాడు. ఇక్కడ టీడీపీ నాయకులు అండగా నిలుస్తున్నారు.

13న ఎంఎస్సీ నర్సింగ్ రెండో విడత కౌన్సెలింగ్

విజయవాడ (హెల్త్ యూనివర్సిటీ): డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో ఎంఎస్సీ నర్సింగ్ కోర్సులో అడ్మిషన్లకు ఈనెల 13వ తేదీన రెండో విడత కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్టు యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.అప్పలనాయుడు తెలిపారు. అలాగే ఈనెల 12న మాస్టర్ ఆఫ్ ఫిజియోథెరపీ (ఎంపీటీ) కోర్సులో అడ్మిషన్లకు మొదటి విడత కౌన్సెలింగ్ జరుగుతుందన్నారు. ఈ మేరకు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. మరిన్ని వివరాలు http://ntruhs.ap.nic.in వెబ్‌సైట్‌లో పొందవచ్చు.

జస్టిస్ ఆనంద్‌కు హైకోర్టు నివాళి

సాక్షి, హైదరాబాద్: ఇటీవల కన్నుమూసిన సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఏఎస్ ఆనంద్‌కు ఉమ్మడి హైకోర్టు నివాళి అర్పించింది. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్ నేతృత్వంలో హైకోర్టులోని మొదటి కోర్టు హాల్లో జస్టిస్ ఆనంద్ సంతాప సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. చాలాకాలం గుర్తుండిపోయే అనేక ప్రజాప్రయోజన తీర్పుల్ని జస్టిస్ ఆనంద్ వెలువరించారని జస్టిస్ రమేశ్ రంగనాథన్ కొనియాడారు. సమావేశానికి న్యాయమూర్తులు, ఏపీ అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, తెలంగాణ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సి.ప్రతాప్‌రెడ్డి, న్యాయవాదులు హాజరయ్యారు. జస్టిస్ ఆనంద్ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలపాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.


విశాఖ సరోగసీ మహిళ అదృశ్యం

మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు

హైదరాబాద్: అద్దె గర్భాన్ని ధరించేందుకు సంతాన సాఫల్యతా కేంద్రానికి వచ్చిన ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో అదృశ్యమైంది. ఈ ఘటనపై హైదరాబాద్ బంజారాహిల్స్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. బంజారాహిల్స్ రోడ్ నం.14లోని సాయికిరణ్ ఇన్‌ఫెర్టిలిటీ సెంటర్‌లో సరోగసీ పద్ధతిలో అద్దె గర్భం దాల్చేందుకు మహిళలు కావాలంటూ ఆసుపత్రి సంచాలకుడు డాక్టర్ సమిత్ శేఖర్ అలియాస్ డాక్టర్ సాయి కిరణ్ నుంచి నరేశ్‌కుమార్ మెసేజ్ వచ్చింది. దీంతో తమ బంధువైన విశాఖపట్నం జిల్లా అరకు ప్రాంతానికి చెందిన లక్ష్మి(31)ని ఈ ఏడాది సెప్టెంబర్‌లో తీసుకొచ్చి ఒప్పందం మేరకు ఇక్కడ ఉంచి సంబంధిత ధ్రువపత్రాలపై సంతకాలు కూడా చేశారు. అద్దె గర్భం ధరిస్తే రూ. 2.50 లక్షలు ఇస్తారంటూ చెప్పడంతో పేదరికంలో ఉన్న లక్ష్మి ఇందుకు అంగీకరించింది. అప్పటి నుంచి వారి సంరక్షణలో ఉన్న లక్ష్మి వారం రోజుల నుంచి కనిపించడం లేదు. ఈ విషయాన్ని ఆసుపత్రి వర్గాలు దాచిపెట్టాయి. ఆమెను చూడటానికి వచ్చిన నరేశ్ రెండుసార్లు కలవడానికి యత్నించగా కనిపించకపోవడంతో అనుమానం వచ్చి నిలదీశారు. దీంతో అసలు విషయం బయటపడింది. లక్ష్మి కనిపించడం లేదంటూ మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు చేశారు. కమిషన్ ఆదేశాలతో వైద్యాధికారులు సాయికిరణ్ ఫెర్టిలిటీ సెంటర్‌లో తనిఖీలు చేపట్టడంతోపాటు సీసీ ఫుటేజీలను పరిశీలించారు. ఎలాంటి ఆచూకీ లేకపోవడంతో బంజారాహిల్స్ పోలీసులకు కేసు నమోదు చేయాల్సిందిగా ఫిర్యాదు చేశారు. బంజారాహిల్స్ పోలీసులు మిస్సింగ్ కింద కేసు నమోదు చేసి బుధవారం ఆసుపత్రిలో విచారణ చేపట్టారు. సీసీ ఫుటేజీలను స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా గతంలో ఇదే ఆసుపత్రిలో అద్దె గర్భాలపై చోటుచేసుకున్న సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే.

మాజీ మంత్రి మాదాల కన్నుమూత

ఉపరాష్ట్రపతి, వైఎస్ జగన్ సంతాపం



మాదాల జానకిరాం (ఫైల్)

ఉదయగిరి: శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మాదాల జానకిరాం (67) బుధవారం కన్నుమూశారు. రెండ్రోజుల క్రితం అస్వస్థతకు గురికావడంతో ఆయనను నెల్లూరులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా.. చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. దుత్తలూరు మండలం ఉలవవారిపాళెంకు చెందిన మాదాల జానకిరాం 1978లో రాజకీయరంగ ప్రవేశం చేశారు. ఆ ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీచేసి అప్పటి జనతా పార్టీ అభ్యర్థి ఎం.వెంకయ్యనాయుడు చేతిలో ఓటమి పాలయ్యారు. 1989 అసెంబ్లీ ఎన్నికల్లో కె.విజయరామిరెడ్డిపై పోటీచేసి స్వల్ప మెజారిటీతో విజయం సాధించారు. తిరిగి 1994లో టీడీపీ అభ్యర్థి కె.విజయరామిరెడ్డిపై పోటీచేసి ఓడిపోయారు. 1991-1993లో అప్పటి సీఎం నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి కేబినెట్‌లో బొగ్గు, భూగర్భ గనుల శాఖ మంత్రిగా పని చేశారు. జై ఆంధ్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. 1970 దశకంలో ఏర్పాటైన ఆంధ్రసేన వ్యవస్థాపకుల్లో జానకిరాం ఒకరు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ సాధనకు ఉద్యమం చేపట్టారు. కొంత కాలంగా క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. స్వగ్రామం ఉలవవారిపాళెంలో గురువారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు బంధువులు తెలిపారు. కాగా, మాదాల జానకిరాం మృతిపై ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సంతాపం ప్రకటించారు. ఫోన్‌లో మాదాల కుటుంబసభ్యులతో మాట్లాడారు.

మాదాల మృతికి వైఎస్ జగన్ సంతాపం

సాక్షి, హైదరాబాద్: మాజీ మంత్రి మాదాల జానకిరామ్ మృతి పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం తెలిపారు. జానకిరామ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

సిబ్బందిలో జవాబుదారీతనం పెంచాలి

రైల్వే బోర్డ్ చైర్మన్ అశ్వనీ లోహాని

హైదరాబాద్: సమయానుకూలమైన మార్పు చేర్పులు, పటిష్టమైన సంస్థాగత నిర్మాణం, చక్కటి పని సంస్కృతితో సంస్థ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని భారత రైల్వే బోర్డ్ చైర్మన్ అశ్వనీ లోహాని అన్నారు. సిబ్బందికి పూర్తి పని స్వేచ్ఛ ఇస్తూ జవాబుదారితనం పెంచడం ద్వారా చక్కటి పురోగతి సాధ్యమవుతుందని తెలిపారు. ఎర్రమంజిల్‌లోని అస్కీ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన 'అస్కీ 61వ ఫౌండేషన్ డే లెక్చర్'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సిబ్బందిలో నీతి, నిజాయితీతో పనిచేసే సంస్కృతిని ప్రోత్సహించాలని కోరారు. ఉద్యోగులను పోత్సహించడం, వారి ప్రతిభకు తగిన అవకాశాలు కల్పించడం ద్వారా సంస్థను అద్భుతంగా ముందుకు నడపవచ్చని సూచించారు. ఈ సందర్భంగా అస్కీ చైర్మన్ పద్మనాభయ్య, డైరెక్టర్ ఆర్‌హెచ్.భ్యాజా లోహానిని సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. ఇక నుంచి రైల్వే ఉద్యోగులకు అస్కీలో శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ ప్రకటించారు.

కొడుకుల్లేని లోటు తీరుస్తూ..




తండ్రి అంత్యక్రియలు జరిపిస్తున్న కుమార్తె

కోట: చేయిపట్టి నడిపించిన తండ్రి మరణం కుంగదీసినా.. రుణం తీర్చుకునేందుకు ముందుకొచ్చారు ఆ కుమార్తెలు. కొడుకుల్లేని లోటు తీరుస్తూ అన్నీ తామై అంత్యక్రియలు నిర్వహించారు. నెల్లూరు జిల్లా కోట మండలంలోని ఉత్తమ నెల్లూరు దళితవాడకు చెందిన నవకోటి సుబ్రహ్మణ్యం (65) విషజ్వరంతో మంగళవారం మృతి చెందాడు. అతనికి భార్య బుజ్జమ్మ, కుమార్తెలు అంకమ్మ, సుబ్బమ్మ, భాగ్యమ్మ, మస్తానమ్మ ఉన్నారు. అందరికీ వివాహాలు కావడంతో వేర్వేరు గ్రామాల్లో కాపురం ఉంటున్నారు. తండ్రి మరణ వార్తతో వారంతా హుటాహుటిన దళితవాడకు వచ్చారు. సుబ్రహ్మణ్యంకు మగ సంతానం లేనందున.. అంత్యక్రియల విషయంలో ఆ లోటు రానివ్వకూడదని నిర్ణయించుకున్నారు. అన్నీ తామై బుధవారం అంత్యక్రియలు జరిపించారు.

వేమెన్ పోస్టుల డీల్ రూ.6.70 కోట్లు!

- అవసరం లేకపోయినా 67 పోస్టుల నియామకానికి నిర్ణయం
- ఒక్కో పోస్టుకు 10 లక్షలు వసూలు.. బరితెగించిన గుంటూరు మార్కెట్ కమిటీ
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ప్రజాసంఘాలు



సాక్షి, అమరావతి: గుంటూరు మార్కెట్ కమిటీ బరితెగించింది. అవసరం లేకపోయినా, అనుమతి లేకపోయినా మొత్తం 67 వేమెన్ పోస్టుల నియామకం చేపట్టాలని నిర్ణయించి వాటిని అమ్మేసుకుంది. ఒక్కో పోస్టుకు రూ.10 లక్షల రేటు నిర్ణయించి గంపగుత్తగా రూ.6.70 కోట్లకు అమ్ముకుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి పనికీ జిల్లా మంత్రి పేరు చెప్పి అధికారులపై కమిటీ సభ్యులు ఒత్తిడి తెస్తున్నారు. ఆసియాలోనే అతి పెద్దదైన గుంటూరు మార్కెట్‌లో సిబ్బంది కొరత లేదు. ప్రస్తుతం యార్డులో 88 మంది వేమెన్‌లు ఉన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను కంప్యూటర్ వేయింగ్ మిషన్లపై తూకం వేసి, రైతుకో రశీదు, మార్కెట్ కమిటీకి మరో రశీదు ఇవ్వడం వీరి విధి. యార్డులో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికే పూర్తి స్థాయిలో పనిలేదు. ఇటీవల 67 వేమెన్ పోస్టుల భర్తీకి కమిటీ నిర్ణయం తీసుకుంది. కమిటీ చైర్మన్ ఒక్కో సభ్యుడికి రెండేసి పోస్టులను కేటాయించి, మిగిలిన పోస్టులను తనకు ఉంచుకున్నట్టు తెలుస్తోంది. పోస్టులన్నింటినీ అమ్మేసుకున్న తరువాత వీటి నియామకానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోన శశిధర్‌కు ప్రతిపాదనలు పంపారు. కమిటీ పాలకవర్గం గడువు నాలుగు నెలల్లో ముగియనుండడంతో అందినకాడికి దండుకునే క్రమంలో అవసరం లేకపోయినా ఈ పోస్టుల నియామకాన్ని చేపట్టినట్లు ప్రచారం జరుగుతోంది.

కలెక్టర్‌కు ఫిర్యాదు: పోస్టులు అమ్మేసుకోవడాన్ని వ్యతిరేకించిన కొందరు ఉద్యోగ సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం పనిచేస్తున్న వేమెన్‌లు సరిపోతారని, కొత్తగా తీసుకోవడం వల్ల మార్కెట్ కమిటీకి ఆర్థిక భారం మినహా రైతులకు ప్రయోజనం లేదన్నారు. కమిటీ సభ్యులు పోస్టులను అమ్ముకున్నారని, పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయవద్దని కోరారు.

అదనపు వివరాలు కోరాను

మార్కెట్ యార్డులో 67 పోస్టుల భర్తీకి కమిటీ ప్రతిపాదన అందింది. అయితే ప్రస్తుతం యార్డుకు రోజుకు ఎన్ని క్వింటాళ్ల వ్యవసాయ ఉత్పత్తులు వస్తున్నాయి? ఎంత మంది సిబ్బంది ఉన్నారు? వివరాలను పంపాలని మార్కెట్‌యార్డు అసిస్టెంట్ డైరెక్టర్‌కు ఫైల్‌ను పంపాను. వారి నుంచి వివరాలందిన తరువాత భర్తీపై నిర్ణయం తీసుకుంటాను. పోస్టులు భర్తీ చేయాల్సిన అవసరం లేదని కొందరి నుంచి ఫిర్యాదు అందింది.

– కోన శశిధర్, జిల్లాకలక్టర్



- తెలంగాణ

మెట్రో కార్డులపై 10% రాయితీ

సాక్షి, హైదరాబాద్: మెట్రో స్మార్ట్ కార్డు వినియోగదారులకు ఎల్‌అండ్‌టీ సంస్థ 10 శాతం రాయితీని ప్రకటించింది. మార్చి 31, 2018 వరకు ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుందని, పేటీఎం ద్వారా తొలిసారి రీచార్జ్‌కు రూ.100, ఆపైన రీచార్జ్ చేసుకుంటే రూ.20 క్యాష్‌బ్యాక్ అందిస్తామని తెలిపింది. స్టేషన్‌లోని టికెటింగ్ కార్యాలయాల నుంచి స్మార్ట్ కార్డులు కొనుగోలు చేయడంతోపాటు ఏదైనా మెట్రో స్టేషన్‌లో వాటిని రీచార్జ్ చేసుకోవచ్చని పేర్కొంది. టీ సవారీ యాప్, పేటీఎం, హెచ్‌ఎంఆర్ ప్యాసింజర్ వెబ్‌సైట్, స్టేషన్ పెయిడ్ ఏరియాలోని యాడ్ వాల్యూ మెషీన్ ఉపయోగించి స్మార్ట్ కార్డులను రీచార్జ్ చేసుకోవచ్చని తెలిపింది. రైళ్లలో ప్రయాణించేందుకు స్మార్ట్‌కార్డు లేదా టోకెన్‌ను ప్రజలు వినియోగించాలని, డిజిటల్ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించేందుకు స్మార్ట్‌కార్డులను వినియోగించాలని కోరింది. ఇక ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్(ఏఎఫ్‌సీ) వ్యవస్థ పనితీరు పరీక్షించేందుకు ఎల్‌అండ్‌టీ మెట్రో రైల్ ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బృందం ఫేక్ టోకెన్స్‌ను టెస్ట్ టోకెన్స్‌గా వినియోగిస్తుంది. ఇవి ఒరిజినల్ టోకెన్స్‌తో కలసి ఉంటాయి. వీటిని తర్వాత కాలంలో సిస్టమ్ నుంచి తొలగిస్తారు.

పైపుల కొను'గోల్‌మాల్'కు ఈఎన్‌సీ నో

- పంచాయతీరాజ్ శాఖ ఈఎన్‌సీ రామ్మూర్తిపై బదిలీ వేటు
- రూ.600 కోట్ల పైపుల కొనుగోళ్లకు ఆగస్టులో టెండర్లు
- ఉత్తరాంధ్ర టీడీపీ ప్రజాప్రతినిధి కుమారుడు పైరవీ
- మూడు నెలలుగా ధర ఖరారు పెండింగ్‌లోనే
- ఈఎన్‌సీని బదిలీ చేసిన వెంటనే ధర ఖరారుకు భేటీ



నేడు రిలీవ్.. ఆ తర్వాత ధర ఖరారుపై భేటీ

సాక్షి, అమరావతి: పంచాయతీరాజ్ (పీఆర్) శాఖ పరిధిలో చేపట్టే భూగర్భ డ్రైనేజీ పనులకు అవసరమైన పైపులను అధిక ధరతో కొనుగోలు చేయడానికి సహకరించలేదనే కారణంతో ఆ శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ (ఈఎన్‌సీ) రామ్మూర్తిపై బదిలీ వేటు పడింది. రాష్ట్రంలో తొలిదశలో 157 గ్రామాల్లో భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టేందుకు ప్రభుత్వం అనుమతి తెలిపింది. ఒక్కో కి.మీ.కు రూ.25 లక్షల అంచనా ఖర్చుతో ఆయా గ్రామాల్లో 2,400 కి.మీ. పొడవునా మొత్తం రూ.600 కోట్లతో పనులు చేపట్టాల్సి ఉంది. దీనికి అవసరమైన పీవీసీ డ్రైనేజీ పైపులను తక్కువ ధరకు సరఫరా చేసేందుకు ఆసక్తి ఉన్న సంస్థలను ఎంపిక చేయాలి. దీంతో ఆసక్తి వ్యక్తీకరణ (ఈవోఐ) పేరుతో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఈ ఏడాది ఆగస్టులో టెండర్లను ఆహ్వానించింది. ఈ ప్రక్రియలో ఉత్తరాంధ్రలో అధికార పార్టీకి చెందిన ఒక ప్రజా ప్రతినిధి కుమారుడు పైపుల కంపెనీల తరపున ప్రభుత్వంతో చాలా రోజులుగా పైరవీలు చేస్తున్నారని అధికారులు అంటున్నారు. ఆ ప్రజాప్రతినిధి కుమారుడు చెప్పిన విధంగా అధిక ధరకు పైపుల కొనుగోలు చేసేందుకు ఈఎన్‌సీ రామ్మూర్తి అనుమతి తెలపలేదని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ కారణంగానే ఆగస్టులోనే టెండర్ గడువు ముగిసినప్పటికీ పైపుల ధర ఖరారు చేసే ప్రక్రియ గత మూడు నెలలుగా పెండింగ్‌లోనే ఉంది. ఈ పరిస్థితుల్లో సోమవారం రామ్మూర్తిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈఎన్‌సీ బదిలీకి భూగర్భ డ్రైనేజీ పైపుల కొనుగోళ్ల వ్యవహారమే కారణమని అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది.

బదిలీ అయిన రామ్మూర్తికి ముక్కుసూటి అధికారిగా శాఖలో పేరు ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఈఎన్‌సీగా కొనసాగగా.. రాష్ట్ర విభజన తర్వాత 13 జిల్లాల ఏపీకి ఆయనే ఈఎన్‌సీగా కొనసాగుతున్నారు. ప్రభుత్వం అదే శాఖలో డిప్యూటీ సెక్రటరీగా బదిలీ చేయడంతో ఆయన నేడు ఈఎన్‌స



శింగనమల మండలం తరిమెల బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్

బాబు వైదొలిగితేనే విశ్వసనీయత

వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టీకరణ

- బాబును ఇంకా క్షమిస్తే మరిన్ని మోసాలు చేస్తారు
- తరిమెల నాగిరెడ్డి బతికి ఉంటే ఈ ముఖ్యమంత్రిని ఏం చేసేవారో...
- నాలుగేళ్ల టీడీపీ పాలనలో విచ్చలవిడిగా అవినీతి
- గ్రామాల్లో జన్మభూమి కమిటీల పేరుతో మాఫియా
- మోసం చేసే, అబద్ధాలు చెప్పే నాయకుడు కావాలా?
- రాజకీయ వ్యవస్థ బాగుపడాలంటే ప్రజల తోడు కావాలన్న ప్రతిపక్ష నేత

ప్రజాసంకల్ప యాత్ర నుంచి 'సాక్షి' ప్రత్యేక ప్రతినిధి: అబద్ధాలు, మోసాలతో పరిపాలన సాగిస్తున్న చంద్రబాబు నాయుడు వైదొలిగితేనే రాజకీయ వ్యవస్థలో విశ్వసనీయత అనే పదానికి అర్థం వస్తుందని వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చెప్పారు. చంద్రబాబును ఇంకా క్షమిస్తే మరిన్ని మోసాలు చేసే ప్రమాదం ఉందన్నారు. ప్రముఖ కమ్యూనిస్టు నేత తరిమెల నాగిరెడ్డి ఇప్పుడు బతికి ఉండి, చంద్రబాబు అవినీతి పాలనను చూసి ఉంటే ఏం చేసేవారోనని అన్నారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వం ఇంకా కావాలా? అని ప్రశ్నించారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా బుధవారం 28వ రోజు అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలోని తరిమెల గ్రామంలో భారీ జన వాహినిని ఉద్దేశించి జగన్ ప్రసంగించారు. చంద్రబాబు అవినీతి పాలనపై నిప్పులు చెరిగారు. ఆయన ఇంకా ఏం మాట్లాడారంటే...

ఎక్కడ చూసినా అవినీతే

''నాలుగేళ్ల టీడీపీ పాలనలో ఎక్కడ చూసినా విచ్చలవిడిగా అవినీతి తాండవిస్తోంది. ఇసుక, మట్టి, బొగ్గు, మద్యం, రాజధాని భూములు, కాంట్రాక్టులు... అన్నింటిలోనూ అవినీతే. చివరకు గుడి భూములను సైతం వదలడం లేదు. గ్రామాల్లో జన్మభూమి కమిటీల పేరుతో ఓ మాఫియాను ఏర్పాటు చేశారు. పింఛన్లు, మరుగుదొడ్లు కావాలన్నా ఆ కమిటీలకు లంచాలు ఇవ్వాల్సి వస్తోంది. ఎన్నికల ప్పుడు చంద్రబాబు లెక్కలేనన్ని హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఒక్కటంటే ఒక్కటైనా నెరవేర్చలేదు. ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, రుణ మాఫీ లాంటి హామీలకు దిక్కులేకుండా పోయింది. మోసం చేసే, అబద్ధాలు చెప్పే నాయకుడు మనకు కావాలా? చంద్రబాబు లాంటి వ్యక్తులు ఈ రాజకీయ వ్యవస్థ నుంచి వెళ్లిపోవాలి. రాజకీయాల్లో విశ్వసనీయత అనే పదానికి అర్థం రావాలి. రాజకీయ వ్యవస్థ బాగుపడాలంటే ప్రజలందరి తోడు కావాలి.

అండగా నిలిచేందుకే పాదయాత్ర


శింగనమల నియోజకవర్గంలో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. మరోవైపు అధికార పార్టీ నాయకులు ఇష్టానుసారంగా నీరు తీసుకెళ్లి తమ చెరువులు నింపుకుంటున్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలో హెచ్ఎల్‌సీలో నీరు ఎలా పారేదో ప్రజలు చూశారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక నీరు అందడం లేదు. శ్రీశైలం, తుంగభద్రలో నీరున్నా మనకు ఇవ్వడం లేదు. శింగనమల నియోజకవర్గంలో పంటల పరిస్థితి చూస్తే గుండె తరుక్కుపోతోంది. అన్నీ ఎండిపోతున్నాయి. మరోవైపు ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. రైతన్నలకు, పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలకు అండగా నిలిచేందుకు, చదువుకుంటున్న పిల్లలకు ధైర్యం చెప్పేందుకు, నిరుద్యోగులకు భరోసా కల్పించేందుకు పాదయాత్ర చేస్తున్నాను.

రైతన్నల కన్నీరు తుడుస్తాం

చంద్రబాబు పాలనలో అన్నదాతలు కన్నీళ్లు పెడుతున్నారు. వారి దయనీయ స్థితిని సమూలంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మేము అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి రైతుకు 9 గంటలపాటు పగటి పూట ఉచిత విద్యుత్ ఇస్తాం. పంటలు వేసే ముందే మే నెలలో ప్రతి రైతుకు రూ.12,500 పెట్టుబడి కింద అందజేస్తాం. వడ్డీ లేని రుణాలు ఇప్పిస్తాం. ఇవాళ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.3,000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని హామీ ఇస్తున్నా. ప్రభుత్వమే పంటలు కొనుగోలు చేస్తుంది. ప్రకృతి వైపరీత్యాల బారిన పడి నష్ట పోయే రైతులను ఆదుకునేందుకు రూ.2,000 కోట్లు కేటాయిస్తాం. కేంద్రం నుంచి వచ్చే మరో రూ.2,000 కోట్లు కలుపుకుని మొత్తం రూ.4,000 కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి రైతన్నలను ఆదుకుంటాం. పెండింగ్‌లో ఉన్న ప్రతి ప్రాజెక్టునూ పూర్తి చేస్తాం. పోతిరెడ్డిపాడు నుంచి నీటిని తీసుకొచ్చి రాయలసీమను సస్యశ్యామలంగా మారుస్తాం. ప్రతి మండలంలోనూ శీతల గిడ్డంగులు కట్టిస్తాం'' అని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్ఘాటించారు.

28వ రోజు

06-12-2017, బుధవారం
కల్లుమడి, అనంతపురం జిల్లా.



కంచే చేను మేస్తుంటే.. అన్నదాతను ఆదుకునేదెవరు?

ప్రజాసంకల్ప యాత్ర ఈ రోజు తాడిపత్రి, సింగనమల నియోజకవర్గాల్లో జరిగింది. చిట్టూరు అనే గ్రామంలో కాళ్లకు చెప్పులు కూడా లేని వందలాది పేద మహిళలు నన్ను చూడ్డానికి పరిగెత్తుకుంటూ వచ్చారు. చాలా మంది అవ్వలు కళ్లల్లో నీళ్లు నింపుకొని నన్ను దీవించారు. ఐదు సంవత్సరాల సుపరిపాలన అందించినందుకే నాన్నగారిని వాళ్లు తమ గుండెల్లో పెట్టుకున్నారు. ఆ ప్రేమను నా మీద కురిపిస్తున్నారు. వారి ప్రేమను చూశాక నా బాధ్యత మరింత పెరిగింది. చిట్టూరు నుంచి తరిమెలకు వెళ్లడానికి పెన్నా నదిని దాటాలి. ఆ నది మీదుగా వంతెన లేకపోయినా.. ఎట్టి పరిస్థితుల్లో నన్ను తమ ఊరు తీసుకెళ్లాలనే పట్టుదలతో తరిమెల గ్రామస్తులు నది మధ్యలో నుంచి మట్టి, రాళ్లతో తాత్కాలిక రోడ్డు వేసి నన్ను నడిపించారు. వాళ్ల ప్రేమను నేను ఎప్పటికీ గుర్తుంచుకుంటాను. ఇక్కడ పెన్నానదిపై వంతెన నిర్మాణం జరగాలన్నది తరిమెల గ్రామస్తుల చిరకాల కోరిక.

ఉద్యమాల పురిటిగడ్డ తరిమెల గ్రామం. ఈ గడ్డ మీద పుట్టిన తరిమెల నాగిరెడ్డి గారు రాజకీయాల్లో విశ్వసనీయత, విలువలు ఉండాలని అభిలషించిన వ్యక్తి. ఆయన జీవితమంతా పేదల కోసం పోరాడారు. విలువలు, సిద్ధాంతాలకు ప్రాధాన్యమిచ్చే ప్రజా ప్రతినిధులు అనేక మంది ఉన్న ఆనాటి సభలోనే ప్రజలకు న్యాయం జరగదని నమ్మి రాజీనామా చేసిన నాయకుడాయన. మరి అసలు విలువలే లేని, ప్రజాసమస్యల ఊసే ఎత్తని, అబద్ధాలు, మోసాలతో సభను తప్పుదోవ పట్టించే అధికార పక్షం ఉన్న ఈ నాటి సభను చూసి ఉంటే ఆయన మనసు ఎంతగా క్షోభించేదో? ఆయన ఏ నిర్ణయం తీసుకునేవారో!

ఆంధ్ర రాష్ట్ర చరిత్రలోనే అత్యంత దారుణమైన పరిపాలన దాదాపు నాలుగు సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉంది. కోట్లాది రూపాయల అవినీతి సొమ్ముతో, ప్రలోభాలతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా కొని ప్రజాతీర్పుని అపహాస్యం చేసిన, అబద్ధాలకు, మోసాలకు నెలవైన ఈ సభలో న్యాయం జరగదనే నేను అసెంబ్లీకి వెళ్లకుండా మీ దగ్గరకు పాదయాత్రగా వస్తున్నాను.

ఈ రోజు మార్గమధ్యలో పత్తి పంటను పరిశీలించాను. పంట బాగా దెబ్బతిని ఉంది. రైతులను కారణమడిగాను. కన్నీళ్లతో వాళ్లు తమ బాధలు చెప్పుకున్నారు. 'మేలు రకమైన బీటీ విత్తనాలని వ్యాపారులు చెబితే కొన్నాం.. పంట చేతికొచ్చాక తెలిసింది అవి నకిలీ విత్తనాలని.. మేము వ్యాపారుల చేతిలో మోసపోయామని..' అంటూ ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయాన్ని వ్యవసాయ శాస్త్రవేత్తలు కూడా నిర్ధారించారట.

అసలే గిట్టుబాటు ధర లేక, పెట్టిన పెట్టుబడులు చేతికి రాక, అప్పుల ఊబిలో కూరుకుపోయి, సంక్షోభంలో ఒక పక్క రైతులు ఉంటే, ముఖ్యమంత్రి గారు, ఆయన మంత్రివర్గ సహచరులు వారి బినామీలతో నకిలీ విత్తనాలు, మందులు దగ్గరుండి అమ్మిస్తూ స్వలాభం కోసం రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. ఈ ప్రభుత్వమే రైతులకు ఉరి బిగిస్తోంది. బహుశా రైతుని ఇంత నిర్లక్ష్యం చేసి, దారుణంగా మోసం చేసిన ప్రభుత్వం ఇదేనేమో. కంచే చేను మేస్తుంటే ఇక అన్నదాతను ఆదుకునేదెవరు?

వైఎస్ జగన్

అంబేడ్కర్‌కు జగన్ ఘన నివాళి

అనంతపురం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 61వ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆ మహనీయుడికి నివాళులర్పించారు. అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం పెద్దవడుగూరు మండలం కొట్టాలపల్లి శివారులోని బస ప్రాంతంలో బుధవారం అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరుగ నాగార్జున మాట్లాడుతూ అంబేడ్కర్ స్ఫూర్తితోనే దివంగత నేత వైఎస్సార్ పాలన సాగిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ తాడిపత్రి నియోజకవర్గ సమన్వయకర్త కేతిరెడ్డి పెద్దారెడ్డి, కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గ సమన్వయకర్త కైల అనిల్‌కుమార్, ఎస్సీ సెల్ అనంతపురం జిల్లా అధ్యక్షుడు పెన్నోబులేసు, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఆలూరి సాంబశివారెడ్డి పాల్గొన్నారు.

పత్తికి గిట్టుబాటు ధరలేక నష్టపోతున్నాం..

ప్రజాసంకల్ప యాత్ర నుంచి ప్రత్యేక బృందం: పత్తి పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని పెద్ద వడుగూరు మండలం కొట్టాలపల్లి రైతులు బయపరెడ్డి, సుదర్శన్, మనోహర్, నాగేశ్వర్, వెంకట్రాముడు, శ్రీనివాసులు, హరినాథ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు బుధవారం జగన్ ఎదుట ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజాసంకల్ప యాత్ర కొట్టాలపల్లికి రాగానే వారంతా జగన్‌ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా జగన్ సమీపంలోని పత్తి పంటను పరిశీలించారు. బీటీ పత్తి విత్తనాలని వ్యాపారులు చెబితే కొని సాగుచేసి దిగుబడి రాక నష్టపోయామని, శాస్త్రవేత్తలు వీటిని నకిలీ విత్తనాలుగా తేల్చినా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని రైతులు వాపోయారు. వైఎస్ హయాంలో పత్తి ధర క్వింటాకు రూ.1,800 ఉండగా.. రైతులను ఆదుకునేందుకు అప్పుడు ఆయన గిట్టుబాటు ధరను రూ.7 వేలకు పెంచారని, ఈ సర్కారు మాత్రం క్వింటాకు రూ.2 వేలే ఇస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

ఇది సమరోత్సాహం..


ప్రజా సంకల్పం పాదయాత్ర నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి: 'ఆయన పాదయాత్ర చేస్తుంటే.. ఉత్తర గోగ్రహణమే గుర్తుకొస్తోంది. ఆ పాద ధూళి.. ఆ మొండి ధైర్యం.. కౌరవ సేనమీదకు అర్జునుడెళ్తున్నట్టుగా ఉంది.' - జన సమూహంతో కలిసి బుధవారం చిట్టూరు దాటి తరిమెల వైపు కదులుతున్న వైఎస్ జగన్ పాదయాత్రను చూస్తూ స్థానికుడైన 70 ఏళ్ల రామాంజనేయులు అన్న మాటిది. చిట్టూరు నుంచి తరిమెల వరకూ అంతా మట్టి రోడ్డే. ఆ మార్గంలోనే బుధవారం జగన్ పాదయాత్ర సాగింది. ఒకిళ్లద్దరు వెళ్తేనే ధుమ్ము, ధూళి రేగడం సహజం. అలాంటిది అడుగడుగునా జనమే జనం. అభిమాన నేత అడుగులో అడుగులేస్తూ సాగిపోతున్న సమయంలో మట్టి రేణువులు దట్టంగా కమ్ముకున్నాయి. దివంగత మహానేత కటౌట్ ఉన్న వాహనం ముందు వెళ్తుండగా.. 'జై జగనన్నా...' అంటూ జేజేలు పలికే వాళ్లను చూస్తుంటే యుద్ధంలో విజయం సాధించే వాళ్ల కేరింతల్లా ఉన్నాయి. అభిమానులు.. కష్టాలు తీర్చమంటూ అర్జీలిచ్చేవాళ్లు.. ఏ దిక్కూలేక జననేతను ఆశ్రయించే వాళ్లు.. పాలకుల తీరుతో నష్టపోయి, పట్టరాని కోపంతో ఊగిపోయే వాళ్లు.. వివిధ వర్గాల వారు.. వెంట నడిచే నేతలకు భోజన సామగ్రి, వసతి టెంట్లు.. తదితరాలను చూస్తుంటే అలుపెరగని సైన్యం దండయాత్ర కెళ్తున్నట్టు కన్పిస్తోందని పలువురు వృద్ధులు చర్చించుకున్నారు.



పెద్దవడుగూరు మండలం చిట్టూరులో పెన్నానదిపై కొనసాగుతున్న వైఎస్ జగన్ ప్రజా సంకల్ప యాత్ర

సారథి కోసం వారధి...

తరిమెల నుంచి చిట్టూరు వెళ్లాలంటే ఓ ప్రయాస. దాదాపు 4 కిలోమీటర్ల ఈ దారి కేవలం కాలిబాట. పగటి సమయంలో మాత్రమే కాస్త కష్టపడుతూ వెళ్లొచ్చు. మధ్యలో పెన్నానది. ఇక్కడ ఇసుకలోనే నడవాలి. జగన్ ఇలాంటి దారిలో నడుస్తూ ప్రజల కష్టాలు తెలుసుకోవాలనుకున్నారు. చుట్టు పక్కల ప్రజలకు ఈ విషయం తెలిసింది. అంతే.. ఆయనెలా ఈ దారిలో నడుస్తారు. కంప.. కట్టెలు.. రాళ్లు.. మట్టి.. ఇసుక.. చిట్టూరు, తరిమెల ప్రజలు ఏకమయ్యారు. ఇంటికొకళ్లు వెళ్లి కేవలం మూడు రోజుల్లో ఆ నాలుగు కిలోమీటర్ల మేర మట్టి రోడ్డు నిర్మించారు. ఆఖరుకు పెన్నా నది మీద కూడా కొద్ది పాటి వారధి కట్టి తమ సారథిని నడిపించుకున్నారు. దీంతో ఇపుడు కాలి నడక కూడా కష్టమైన ఆ దారిలో అన్ని వాహనాలు వెళ్తున్నాయి.



తరిమెలలో దివ్యాంగురాలు లక్ష్మిదేవి కాళ్లను పరిశీలించి ఆమెతో ఆప్యాయంగా మాట్లాడుతున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

నాగలి బహూకరణ

ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌కు పెద్ద వడుగూరు మండలం కొట్టాలపల్లి రైతు బండ్లపల్లి కృష్ణారెడ్డి ఇత్తడితో ప్రత్యేకంగా తయారు చేయించిన నాగలిని బహూకరించారు. ప్రజాసంకల్ప యాత్ర చేస్తున్న జగన్‌కు సంఘీభావం తెలిపేందుకే నాగలిని తయారు చేయించి ఇచ్చినట్లు ఆయన చెప్పారు.



ప్రజాసంకల్ప యాత్ర 28వ రోజు

ఇప్పటి వరకు నడిచిన దూరం
396.9 కి.మీ

28వ రోజు నడిచిన దూరం
14.3 కి.మీ

ప్రారంభం: ఉ. 8.30 గం.లకు, కొట్టాలపల్లి
ముగింపు: సా. 6.45 గం.లకు, కల్లుమడి (శింగనమల నియోజకవర్గం)

ముఖ్యాంశాలు:
- అడుగడుగునా జనం ఘనస్వాగతం
- దారిపొడవునా సమస్యలు చెప్పుకున్న ప్రజలు
- తరిమెలలో వైఎస్సార్ విగ్రహావిష్కరణ, బహిరంగసభ

నేటి పాదయాత్ర షెడ్యూల్


ప్రారంభం: ఉ. 8.00 గం.లకు, కల్లుమడి

ముఖ్యాంశాలు:
- కల్లుమడిలో జెండా ఆవిష్కరణ
- గుమ్మేపల్లిలో జెండా, వైఎస్సార్ విగ్రహావిష్కరణ

డీఎస్సీ-2018 షెడ్యూల్ విడుదల

▶ మొదటి పేజీ తరువాయి

ఒక కమిటీని నియమించిందని, దాని ద్వారా వారికి న్యాయం చేస్తామన్నారు. ఇంటర్మీడియెట్‌లో జంబ్లింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని, విద్యార్థులపై ఒత్తిడి లేకుండా గ్రేడింగ్ విధానాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. విద్యార్థులను ఒత్తిడి చేస్తే సహించేది లేదని అన్ని ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు ఆదేశాలు జారీ చేశామన్నారు. విద్యార్థులపై ఒత్తిడి తెచ్చినా, వచ్చే వేసవిలో శిక్షణా తరగతుల పేరుతో కళాశాలలు/పాఠశాలలు తెరిచినా వాటి గుర్తింపు రద్దు చేస్తామని చెప్పారు.




డీఎస్సీ-2018 షెడ్యూల్ ఇదే..

డీఎస్సీ నోటిఫికేషన్ జారీ (సిలబస్‌తో సహా)	:	డిసెంబర్ 15, 2017
ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లింపు తేదీలు	:	డిసెంబర్ 26 నుంచి ఫిబ్రవరి 7, 2018 వరకు (ఏపీ ఆన్‌లైన్, మీసేవ, ఈసేవ ద్వారా)
ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించేందుకు గడువు	:	డిసెంబర్ 26 నుంచి ఫిబ్రవరి 8, 2018 వరకు
హాల్‌టిక్కెట్ల డౌన్‌లోడ్	:	మార్చి 9, 2018 నుంచి
రాత పరీక్షలు	:	మార్చి 23, 24, 26, 2018
ప్రాథమిక 'కీ' విడుదల	:	ఏప్రిల్ 9, 2018
ప్రాథమిక 'కీ'పై అభ్యంతరాల స్వీకరణ	:	ఏప్రిల్ 10, 2018 నుంచి ఏప్రిల్ 16, 2018 వరకు
తుది 'కీ' విడుదల	:	ఏప్రిల్ 30, 2018
మెరిట్ జాబితా విడుదల	:	మే 5, 2018
ప్రొవిజినల్ సెలక్షన్ జాబితా విడుదల, అభ్యర్థులకు సమాచారం	:	మే 11, 2018
జిల్లా స్థాయిలో ఎంపికైన అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన	:	మే 14, 2018 నుంచి మే 19, 2018 వరకు
అభ్యర్థులు మెడికల్ సర్టిఫికెట్స్ సమర్పించేందుకు గడువు	:	మే 31, 2018
డీఎస్సీ తుది ఎంపిక జాబితా ధ్రువీకరణ	:	జూన్ 1, 2018 నుంచి జూన్ 6, 2018 వరకు
ఎంపికైన అభ్యర్థులకు కౌన్సెలింగ్ ద్వారా నియామకపత్రాల జారీ	:	జూన్ 8, 2018 నుంచి జూన్ 11, 2018 వరకు

నేడు విశాఖకు రాష్ట్రపతి రాక

- టీయూ142 మ్యూజియాన్ని ప్రారంభించనున్న కోవింద్
- అనంతరం ఏయూ సందర్శన
- 8న నేవీ సబ్‌మెరైన్ స్వర్ణోత్సవాలకు హాజరు



సాక్షి, విశాఖపట్నం: రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం విశాఖ రానున్నారు. రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టాక ఆయన తొలిసారి నగరానికి వస్తున్నారు. గురువారం మధ్యాహ్నం 2.30కు ఢిల్లీ నుంచి భారత వాయుసేన ప్రత్యేక విమానంలో విశాఖలోని ఐఎన్ఎస్ డేగాకు చేరుకుంటారు. అక్కడ తన కోసం సిద్ధం చేసిన ప్రత్యేక సూట్‌లో కొద్దిసేపు విశ్రాంతి తీసుకుంటారు. 3.40కి ఐఎన్ఎస్ డేగా నుంచి బయల్దేరి బీచ్ రోడ్‌లో ఏర్పాటు చేసిన టీయూ 142 యుద్ధ విమాన మ్యూజియాన్ని ప్రారంభిస్తారు. అక్కడ్నుంచి పార్క్ హోటల్ జంక్షన్‌కు వెళ్లి అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేస్తారు. సాయంత్రం 4.30కి ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చేరుకొని.. ఈ-క్లాస్‌రూమ్ కాంప్లెక్స్, ఇంక్యుబేషన్ సెంటర్ల శిలాఫలకాలను ఆవిష్కరించి ప్రసంగిస్తారు. ఆ తర్వాత అంబేడ్కర్ మెమోరియల్ స్కూల్‌ను సందర్శిస్తారు. అక్కడ్నుంచి ఐఎన్ఎస్ డేగాకు చేరుకొని రాత్రి 8 గంటలకు ఐఎన్ఎస్ కాల్వరి స్మారక తపాలా బిళ్లను విడుదల చేస్తారు. అనంతరం భారత నావికాదళం ఇచ్చే విందులో పాల్గొంటారు. రాత్రికి ఐఎన్ఎస్ డేగాలోని ప్రత్యేక సూట్‌లో బస చేస్తారు. ఇక రెండో రోజు శుక్రవారం తూర్పు నావికాదళం జలాంతర్గామి స్వర్ణోత్సవ వేడుకల్లో కోవింద్ పాల్గొంటారు. ఉదయం 8 గంటలకు తూర్పు నావికాదళం ప్రధాన కేంద్రమైన ఐఎన్ఎస్ సర్కార్‌లో జరిగే నేవీ సబ్‌మెరైన్ కలర్స్ ప్రెజెంటేషన్‌లో పాల్గొంటారు. అనంతరం నావికాదళం సాంప్రదాయబద్ధంగా నిర్వహించే వివిధ కార్యక్రమాలకు హాజరై ప్రసంగిస్తారు. ఆ తర్వాత 10.40కి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ విశాఖ నుంచి ఢిల్లీకి పయనమవుతారు.

మహారాష్ట్రలో భారీ ఎన్‌కౌంటర్

▶ మొదటి పేజీ తరువాయి

పంపినట్లు స్పెషల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (యాంటీ నక్సల్ ఆపరేషన్స్) శరద్ షేలార్ తెలిపారు. కోబ్రా బెటాలియన్ సీ-60 కమాండో జాయింట్ ఆపరేషన్ ఎస్పీ మోతీరాం అధ్వర్యంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగిందని పోలీసు వర్గాలు తెలిపాయి.

మృతులు గడ్చిరోలి, ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారే!

పీపుల్స్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) వారోత్సవాల సందర్భంగా కల్లెడ గ్రామంలో మావోయిస్టులు సమావేశం అవుతున్నారనే సమాచారంతో పోలీసులు అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహించారు. పోలీసుల రాకను గమనించిన మావోయిస్టులు కాల్పులు జరపగా, ఎదురుకాల్పులు జరిగినట్లు అధికారులు చెప్పారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారని, వారి నుంచి నాలుగు రైఫిళ్లు, రెండు తుపాకులు, ఒక నాటు తుపాకీని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మృతులంతా గడ్చిరోలి జిల్లా అహేరి, చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన వారని అనుమానిస్తున్నారు. అందులో ఆరుగురిని చందు, అయంత్, సునీత, అనిత, అఖిల, శీలగా గుర్తించినట్లు సమాచారం. ఇంకా వారి పూర్తి వివరాలు వెల్లడికాలేదు.

5 నెలలుగా జీతాల్లేవ్..

ప్రభుత్వ తీరుతో కాంట్రాక్టు వైద్య సిబ్బందికి ఇక్కట్లు

సాక్షి, అమరావతి: కాంట్రాక్టు వైద్య సిబ్బందితో గొడ్డు చాకిరీ చేయించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం.. వేతనాలు మాత్రం ఇవ్వడం లేదు. ఐదు నెలలుగా అంటే.. జూలై నుంచి వేతనాలందక 900 మంది సిబ్బంది ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. 2014లో 84 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మంజూరవ్వడంతో.. వాటిలో పనిచేసేందుకు స్టాఫ్‌నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, అటెండర్లు, ఏఎన్ఎంలు తదితరులు కలిపి దాదాపు 900 మందిని కాంట్రాక్టు పద్ధతిలో తీసుకున్నారు. కానీ వీరందరికీ ఈ ఏడాది జూలై నుంచి వేతనాలివ్వడం మానేశారు. దీనిపై ఎన్నిసార్లు ప్రశ్నించినా అధికారులు సరైన సమాధానమివ్వడం లేదని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెలలో వేతనాలివ్వకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటుపై చర్చలు

ఏఎన్‌యూని సందర్శించిన ఏపీ చలనచిత్ర అభివృద్ధి సంస్థ ప్రతినిధులు

ఏఎన్‌యూ: ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఏపీ చలనచిత్ర, నాటక రంగ అభివృద్ధి సంస్థ ప్రతినిధులు బుధవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ(ఏఎన్‌యూ)ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు వర్సిటీ వీసీ ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్‌తో సమావేశమై ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం అంబికా కృష్ణ మాట్లాడుతూ.. చలనచిత్ర, టీవీ, నాటక రంగాలను అభివృద్ధి చేసేందుకు, ప్రతిభ ఉన్న కళాకారులను పరిశ్రమకు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు.

కాజ టోల్ ప్లాజా వద్ద 25 అంతస్తులతో రామకృష్ణ టెక్నో టవర్స్



సాక్షి, అమరావతి: గుంటూరు జిల్లా చినకాకాని మండలంలోని కాజ టోల్ ప్లాజా వద్ద రామకృష్ణ టెక్నో టవర్స్‌ను 25 అంతస్తుల్లో అత్యాధునిక హంగులతో నిర్మించనున్నారు. దీనికి సంబంధించిన వివరాలను రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత అంజనీకుమార్ బుధవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ట్విన్ టవర్స్‌గా రూపొందుతున్న ఈ భవనంలో ప్రపంచస్థాయి ఐటీ కంపెనీలకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ఉంటాయని పేర్కొన్నారు. నిర్మాణ సంబంధిత చెల్లింపు పథకం ఆధారంగా జనవరి 1, 2019 నుంచే అద్దెలు పొందవచ్చని తెలిపారు. ఈ టవర్స్‌లో 11 లక్షల చదరపు అడుగుల ప్రాంతం, 5 అంచెల పార్కింగ్, 18 హైస్పీడ్ ఎలివేటర్లు, 100 శాతం పవర్ బ్యాకప్, ఫిట్‌నెస్, లైఫ్ స్టైల్ కేంద్రాలు, రెస్టారెంట్లు, బ్యాంకులు తదితర ఏర్పాట్లు జరుగుతాయని వెల్లడించారు.

పలువురు డీఈవోలు బదిలీ

సాక్షి, అమరావతి: జిల్లా విద్యాధికారులను(డీఈవో) బదిలీ చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. వీఎస్ సుబ్బారావు (ప్రకాశం జిల్లా), ఎం.జనార్దనాచార్యులు (అనంతపురం), ఎం.సాయిరామ్ (శ్రీకాకుళం), ఆర్.ఎస్ గంగాభవానీ (గుంటూరు), బి.లింగేశ్వరరెడ్డి (విశాఖపట్నం), అబ్రహం (తూర్పు గోదావరి), సామియేలు (నెల్లూరు) ఎంవీ రాజ్యలక్ష్మీ (కృష్ణా), పి.శైలజ (వైఎస్సార్), ఎం.జ్యోతి కుమారిలను డీఈవోలుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. వీరితో పాటు సర్వశిక్షాభియాన్, డైట్ కాలేజీల్లో పనిచేస్తున్న పలువురిని కూడా బదిలీ చేశారు.

సావిత్రి పురస్కారం విశిష్టమైంది



మహానటి సావిత్రి పురస్కారం సభలో మాట్లాడుతున్న సాక్షి ఎడిటోరియల్ డైరెక్టర్ కె.రామచంద్రమూర్తి

విజయవాడ కల్చరల్: మహానటి సావిత్రి పురస్కారం విశిష్టమైందని సాక్షి ఎడిటోరియల్ డైరెక్టర్ కె.రామచంద్రమూర్తి పేర్కొన్నారు. ఆమె 82వ జయంతి సందర్భంగా బుధవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సభ నిర్వహించారు. మహానటి సావిత్రి సాంస్కృతిక సంక్షేమ సంఘం, భాషా సాంస్కృతిక శాఖలు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మిస్ ఏషియా రన్నరప్ రష్మి ఠాకూర్‌కు మహానటి సావిత్రి పురస్కారం, మరో 82 మందికి సేవా పురస్కారాలు అందించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కె.రామచంద్రమూర్తి మాట్లాడుతూ తనకు సావిత్రి కుటుంబంతో మంచి స్నేహసంబంధాలున్నాయని, ఆమె అల్లుడు గోవిందరావుతో కలిసి పనిచేశానన్నారు. రష్మి ఠాకూర్ భవిష్యత్‌లో ఎన్నో అవార్డులు అందుకోవచ్చునని, కానీ నేడు అందుకున్నది అత్యంత విలువైందని పేర్కొన్నారు. రష్మి ఠాకూర్ మాట్లాడుతూ ఇది జీవితంలో మరిచిపోలేని సంఘటనగా మిగిలిపోతుందన్నారు. సావిత్రి కుమార్తె విజయ చాముండేశ్వరి మహానటి జీవిత విశేషాలను వివరించారు. సావిత్రి కళాపీఠం అధ్యక్షురాలు పరుచూరి విజయలక్ష్మి మాట్లాడుతూ 11 ఏళ్లుగా మహానటి సావిత్రి పురస్కారాలు అందిస్తున్నామన్నారు. మంత్రి గంటా శ్రీనివాసరావు సావిత్రి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. న్యాయవాది వేముల హజరత్తయ్య గుప్తా అధ్యక్షత వహించిన సభలో సీనియర్ పాత్రికేయుడు తుర్లపాటి కుటుంబరావు, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వర్ల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నర్సింగ్ స్కూల్‌లో ర్యాగింగ్

- ప్రతిరోజూ రాత్రి 12 గంటల వరకూ వేధింపులు
- నలుగురు జూనియర్ విద్యార్థినులపై లైంగిక వేధింపులు
- కూల్‌డ్రింక్‌లో మద్యం కలిపి తాగించారంటూ ఫిర్యాదు



తరగతి గదిలో విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న దొరబాబు

గుంటూరు మెడికల్: సేవాభావంతో నర్సింగ్ కోర్సులో చేరిన తమను ప్రతిరోజూ రాత్రి 12 గంటల వరకు ర్యాగింగ్ చేస్తున్నారని, ఈవ్ టీజింగ్ వల్ల వసతి గృహంలో ఉండలేకపోతున్నామని బోరున విలపిస్తూ నర్సింగ్ విద్యార్థినులు బుధవారం గుంటూరు కొత్తపేట పోలీసులకు, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌కు, జీజీహెచ్ సూపరింటెండెంట్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. గుంటూరు జీజీహెచ్‌లో సంచలనం సృష్టించిన ఈ ఘటనకు సంబంధించి విద్యార్థులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రి ఆవరణలో ఉన్న ప్రభుత్వ నర్సింగ్ స్కూల్‌లో జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ (జి.ఎన్.ఎం) కోర్సు నడుస్తోంది. ఇక్కడ 60 మంది విద్యార్థులు ఉన్నారు. ఏటా ఈ కోర్సులో 5 నుంచి 10 మంది యువకులు కూడా చేరే వెసులుబాటు ఉంది. గతేడాది చేరిన వారిలో దొరబాబు అనే విద్యార్థి తమను చెప్పుకోలేని విధంగా దూషిస్తున్నాడని విద్యార్థినులు వాపోయారు. దొరబాబు తరగతి గదిలో నలుగురు విద్యార్థినులతో అనుచితంగా ప్రవర్తించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇటీవల కూల్‌డ్రింక్‌లో మద్యం కలిపి కొందరికి ఇచ్చాడని, ఈ విషయంపై నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ వి.సరోజినికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. అలాగే ప్రభుత్వ సర్వీస్‌లో ఏఎన్ఎంగా పనిచేస్తూ ఇన్ సర్వీస్ కోటాలో జీఎన్ఎం తృతీయ సంవత్సరం చదువుతున్న రాజేశ్వరి తమను మానసికంగా వేధిస్తోందన్నారు. ఇంటివద్ద నుంచి కుటుంబ సభ్యులు వస్తే, బంధువులే అని నిర్ధారణ ఏమిటని రాజేశ్వరి ఆధార్‌కార్డు, రేషన్ కార్డు చూపించాలని వేధిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి



మీడియాతో మాట్లాడుతున్న నర్సింగ్ విద్యార్థినులు

స్కూలుకు రాగా ఆమెకు ఫిర్యాదు చేశారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నేతలు బుధవారం నన్నపనేని రాజకుమారి వద్దకు వెళ్లి విద్యార్థినులపై వేధింపులకు సంబంధించిన ఆధారాలను ఆమెకు చూపించారు. తదుపరి కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆస్పత్రి సూపరింటెండెంట్ చాంబర్‌లో అధికారులు, పోలీసుల సమక్షంలో విద్యార్థుల సమస్యలు తెలిపారు. వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేస్తూ ఇద్దరు నర్సింగ్ విద్యార్థులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా తనపై విద్యార్థినులు పోలీసులకు ఫిర్యాదు చేశారనే విషయం తెలియడంతో భయభ్రాంతులకు గురైన దొరబాబు వివిధ రకాల టాబ్లెట్లు మింగి ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన తోటి విద్యార్థులు అతడిని జీజీహెచ్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతున్నాడు.

ప్రిన్సిపాల్‌కు చెబితే నన్నే తిట్టారు..

జీఎన్ఎం రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థి దొరబాబు బలవంతంగా నాచేత కూలడ్రింక్ తాగించాడు. అయితే అందులో ఆల్కాహాల్ కలపడంవల్ల తలనొప్పి, కళ్లు తిరగడంతో వాంతులు చేసుకున్నాను. ఈ విషయాన్ని ప్రిన్సిపాల్ సరోజిని మేడమ్‌కు చెప్పాను. క్లాస్‌మేట్ కాబట్టి ఇష్టమైతే తాగు, లేదంటే వదిలేయ్, దీన్ని రాద్ధాంతం చేయవద్దంటూ నన్నే తిట్టారు. దొరబాబును ఒక్క మాట కూడా అనలేదు. దీంతో తీవ్ర మనోవేదనకు గురై పోలీసులకు ఫిర్యాదు చేశాను. వీరిపై చర్యలు తీసుకుని భవిష్యత్తులో ఇబ్బందులు కలుగకుండా చూడాలి.

– పి.ప్రియాంక, బాధిత విద్యార్థిని

ఇంతవరకు నాదృష్టికి రాలేదు..

నర్సింగ్ విద్యార్థులు తమ సమస్యలను ఇప్పటి వరకు నా దృష్టికి తీసుకురాలేదు. ఇప్పుడు చెబుతున్న సమస్యలపై విచారణ జరిపేందుకు నర్సింగ్ సూపరింటెండెంట్‌తోపాటు ఇతర సిబ్బందితో విచారణ కమిటీ ఏర్పాటు చేశాం. విద్యార్థినులు తమ సమస్యలను చెప్పుకునేందుకు ప్రతి పదిమందికి ఒక స్టాఫ్‌నర్సును ట్యూటర్‌గా (మెంటార్) నియమిస్తున్నాం. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.

– డాక్టర్ రాజానాయుడు, ఆస్పత్రి సూపరింటెండెంట్

పోలవరాన్ని ఎందుకు తీసుకున్నారు?

ఇప్పుడెందుకు వెనక్కి తగ్గారు?



- ముఖ్యమంత్రికి వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ప్రశ్న
- ప్రాజెక్టును భ్రష్టుపట్టించారని మండిపాటు
- నేడు ప్రాజెక్టు సందర్శనకు పార్టీ ప్రతినిధుల బృందం

సాక్షి, హైదరాబాద్

రాష్ట్ర ప్రజలకు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం నుంచి తానెందుకు తీసుకున్నారో, ఇప్పుడు ఎందుకు వెనక్కి తగ్గారో చంద్రబాబు సమాధానం చెప్పాలని వైఎస్సార్ సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకే పోలవరం ప్రాజెక్టును రాష్ట్రానికి ఇచ్చామని కేంద్ర ప్రభుత్వ అధికారులే స్పష్టం చేశారని ఆయన చెప్పారు. రాష్ట్ర రైతులకు, ప్రజలకు ఎంతో మేలు చేసే ఈ ప్రాజెక్టును చంద్రబాబు భ్రష్టు పట్టించారని ధ్వజమెత్తారు. పోలవరం ప్రాజెక్టును కేవలం కమీషన్ల కోసమే తీసుకున్నారని, పథకం ప్రకారం దీనికి సమాధి కట్టేందుకు చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని వైవీ విమర్శించారు. గతంలో 9 ఏళ్ల పాలించినప్పుడు కూడా ఆయన ఏనాడూ పోలవరం గురించి ఆలోచన చేయలేదని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి దీని ఆవశ్యకతను గుర్తించి అన్ని అనుమతులు తెప్పించగలిగారన్నారు. ఆయన మరణానంతరం ప్రాజెక్టు నిర్మాణం వెనుకబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు తీరు చూస్తుంటే ప్రాజెక్టు 2019లోనైనా పూర్తవుతుందా అనేది అనుమానంగా ఉందన్నారు.

నేడు ప్రాజెక్టు సందర్శన

పోలవరం ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు దుర్మార్గాన్ని ప్రజలకు కళ్లకు కట్టినట్లు చూపించడానికి వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధుల బృందం గురువారం(నేడు) క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళుతోందని తెలిపారు. అక్కడి పరిస్థితులపై పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌కు నివేదికను సమర్పిస్తుందని

చెప్పారు. రాష్ట్రానికి వరప్రదాయిని అయిన ఈ ప్రాజెక్టు కోసం జగన్ ఆధ్వర్యంలో ఎన్నోసార్లు పోరాటాలు చేశామని వైవీ గుర్తు చేశారు. పోలవరంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సమీక్ష జరపడాన్ని తాము స్వాగతిస్తున్నామని చెప్పారు. 2014 లెక్కల ప్రకారం అంచనా వ్యయం రూ.16 వేల కోట్లను భరిస్తామని కేంద్రం చెప్పిందని, అయితే కొత్త లెక్కల ప్రకారం చంద్రబాబు అంచనా వ్యయాన్ని రూ.58,319 కోట్లకు పెంచేశారన్నారు. నాబార్డు నుంచి 23 వేల కోట్లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారని, మిగతా 35 వేల కోట్లు ఎవరిస్తారని వైవీ ప్రశ్నించారు. ఈ అదనపు వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలు భరించాలా అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టును నిర్మించాల్సిన బాధ్యత కేంద్రానిదేనని, ఆ మేరకు చంద్రబాబు ఒత్తిడి తీసుకురావాలని, లేని పక్షంలో తాము ఉద్యమ కార్యాచరణను చేపడతామని వైవీ హెచ్చరించారు.


అంబేడ్కర్ భగవద్గీతలాంటి రాజ్యాంగాన్ని అందించారు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భగవద్గీతలాంటి రాజ్యాంగాన్ని ప్రసాదించారని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం హైదరాబాద్ లోటస్‌పాండ్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్ సీపీ నేతలు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. అంబేడ్కర్ రాజ్యాంగ స్ఫూర్తికి సీఎం చంద్రబాబు, స్పీకర్ కోడెల శివప్రసాదరావు తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్ సీపీ గుర్తుపై గెలిచి పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై ఇప్పటికీ చర్యలు లేవన్నారు. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడిని ఆదర్శంగా తీసుకొని.. పార్టీ మారిన సభ్యులపై శాసనసభ, లోక్‌సభ స్పీకర్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజధాని అమరావతిలో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని సీఎం ప్రకటించారని, అయితే మూడేళ్లయినా విగ్రహ ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైన దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధులు వాసిరెడ్డి పద్మ, పద్మజారెడ్డి, బత్తుల బ్రహ్మానందరెడ్డి, నాయకులు నాగదేశి రవికుమార్, బి.మోహన్ కుమార్, ఎస్.రామసుబ్బారెడ్డి, ఈ.శంకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ధర్మాన కృష్ణదాస్ తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానం

కొరియా కంపెనీలకు సీఎం చంద్రబాబు ఆహ్వానం


ముగిసిన దక్షిణ కొరియా పర్యటన



సాక్షి, అమరావతి: భారతదేశంలో పెట్టుబడులకు ఏపీ సరైన గమ్యస్థానమని సీఎం చంద్రబాబు దక్షిణ కొరియా కంపెనీలకు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆ దేశ కంపెనీలను కోరారు. ఎలక్ట్రానిక్స్ సంస్థ ఎల్‌జీ ప్రెసిడెంట్ సూన్ క్వోన్‌తో సమావేశమైన బాబు ఏపీలో పెట్టుబడులు పెట్టాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఇప్పటివరకు తాము తయారీరంగంలో కొరియా దాటి పూర్తిస్థాయిలో మరే దేశానికి వెళ్లలేదని ఏపీ చేసిన ప్రతిపాదనను పరిశీలిస్తామని చెప్పారు. స్టోరేజ్ బ్యాటరీలు, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు తమకు ఆసక్తి ఉందని పేర్కొన్నారు. దక్షిణ కొరియాలోని అతిపెద్ద లాజిస్టిక్ సంస్థ డారల్స్ డైరెక్టర్ బెన్నీ కాంగ్‌తో కూడా బాబు సమావేశమై ఏపీలో ఏర్పాటు చేస్తున్న లాజిస్టిక్ యూనివర్సిటీలో భాగస్వామి కావాలని కోరారు. అదేవిధంగా యంగ్ ఒన్ సంస్థ చైర్మన్ సన్గ్ కియాక్‌ను కలిసి టెక్స్‌టైల్స్, అపెరల్స్ రంగాల్లో తమ రాష్ట్రంలో అపార అవకాశాలున్నాయని తెలిపారు. కాగా, బుధవారం కియా మోటార్స్, ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన సంయుక్త వ్యాపార సదస్సులో బాబు పాల్గొన్నారు. దక్షిణ కొరియాలో భారత రాయబారి విక్రమ్ దొరైస్వామి మాట్లాడుతూ ఏపీలో పెట్టుబడులకు అపార అవకాశాలున్నాయన్నారు. కొరియన్ పారిశ్రామికవేత్తలు ఏపీలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. కృష్ణపట్నం పోర్టు అభివృద్ధి పనులపై సీఈవో అనిల్ ఎండూరి ప్రజెంటేషన్ ఇచ్చారు. బుసాన్ పోర్టును, కృష్ణపట్నం పోర్టును అనుసంధానించేందుకు ఉన్న అవకాశాలను చర్చించారు. ముఖ్యమంత్రి బృందంలో ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, పరిశ్రమల శాఖ మంత్రి అమరనాథరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి జి.సాయిప్రసాద్, పరిశ్రమల శాఖ కార్యదర్శి సాల్మన్ రాజ్, ఈడీబీ సీఈవో జాస్తి కృష్ణకిశోర్, ఏపీఐఐసీ ఎండీ అహ్మద్ బాబు ఉన్నారు.

టీడీపీ, బీజేపీలు ప్రజలను మోసం చేశాయి

- వారికి ఓట్లు అడిగే హక్కు లేదు
- జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు
- బాబు వాడుకుని వదిలేస్తారని ముందే తెలుసు
- వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీకి మద్దతివ్వను



పెదవాల్తేరు (విశాఖ తూర్పు) /సాక్షి, విశాఖపట్నం: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తనను వాడుకుని వదిలేస్తారని ముందే తెలుసునని జనసేన అధ్యక్షుడు, సినీ నటుడు పవన్‌కల్యాణ్ చెప్పారు. అప్పటి రాజకీయ పరిస్థితుల దృష్ట్యా టీడీపీ, బీజేపీయే మార్గమని తాను భావించానని అన్నారు. కొత్తగా వచ్చిన మొక్క కొన్నాళ్లు వృక్షాల చాటున ఉండాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీకీ మద్దతివ్వనని, తెలుగుదేశం, బీజేపీలకు ఓట్లడిగే హక్కు లేదని చెప్పారు. విశాఖ పోర్టు కళావాణి ఆడిటోరియంలో బుధవారం జరిగిన ఉత్తరాంధ్ర జిల్లాల జనసేన కార్యకర్తల సమావేశంలో, డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డీసీఐ) ప్రైవేటీకరణ యోచనకు నిరసనగా ఆ సంస్థ ఉద్యోగులు విశాఖలో చేపట్టిన నిరాహారదీక్షల శిబిరం వద్ద పవన్ మాట్లాడారు.

కొందరికి శాశ్వతంగా అధికారంలో ఉండాలనే పిచ్చి..

ప్రస్తుత రాజకీయ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని, రాజకీయ దోపిడీతో సమాజాన్ని ఎడారిలా మార్చేశారని ఆయన విమర్శించారు. కొందరికి అధికారం శాశ్వతంగా ఉండాలనే పిచ్చి ఉంటుందని, కాంట్రాక్టులు ఎవరికి ఇవ్వాలని ఆలోచిస్తుంటారని అన్నారు. పలు పార్టీలు కులాలవారీగా విడిపోయాయని, బీజేపీ హిందూమతానికి ప్రతీకగా ఉందని చెప్పారు. ఎన్నికల వేళ, మేనిఫెస్టోలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చని వారిని గుర్తుపెట్టుకుంటామని, 2019 ఎన్నికల్లో వారినెలా ఎదుర్కోవాలో, ఏం చేయాలో తనకు బాగా తెలుసన్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత వారికి ఏనుగు చర్మంలా ఒళ్లు మందం అయిపోయిందని దుయ్యబట్టారు. ఈ నాలుగేళ్లూ ఏవో అద్భుతాలు జరుగుతాయని ఆశించానని, కానీ ఏమీ జరగలేదన్నారు. యువత అంటే లోకేష్ మాత్రమే కాదని, లోకేష్ శక్తిసామర్థ్యాలు చంద్రబాబు చూశారేమో అని వ్యాఖ్యానించారు.

వైఎస్సార్ ఎన్నో మంచి పనులు చేశారు

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఎన్నో మంచి పనులు చేశారని పవన్ కొనియాడారు. అలాగే అవినీతి ఐఏఎస్‌లు కూడా తయారయ్యారని ఆరోపించారు. తాను ఇటీవల లండన్‌లో కొందరు పారిశ్రామికవేత్తలను కలిసినప్పుడు ఓ వ్యక్తి తనకు వాట్సాప్ చూపించారని, అందులో చంద్రబాబు లక్ష కోట్లు అవినీతికి పాల్పడినట్టుగా వ్యంగ్య చిత్రం ఉందని, అలాగే వైఎస్ జగన్‌పైనా మరో వ్యంగ్య చిత్రం ఉందని, ఏపీలో ఇలాంటి పరిస్థితులు ఉన్నప్పుడు తాము కోట్లాది రూపాయల పెట్టుబడులు ఎలా పెట్టగలమని ఆ పారిశ్రామికవేత్త ప్రశ్నించడంతో తానేమీ మాట్లాడలేక పోయానని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిపై తనకేమీ కోపం లేదని, శత్రుత్వం కూడా ఏమీ లేదని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో సామాజిక మార్పుకు జనసేన నాంది పలుకుతుందన్నారు. ప్రజారాజ్యం పార్టీని దెబ్బకొట్టిందెవరో తానింకా మరిచిపోలేదని, వారందరికీ జనసేన చెప్పుతో సమాధానం చెబుతుందంటూ కన్నీటి పర్యంతమయ్యారు. డీసీఐని ప్రైవేటీకరించవద్దని కోరుతూ ప్రధాని మోదీకి లేఖ రాస్తున్నట్లు తెలిపారు.

- తెలంగాణ

31 పబ్‌లపై 131 కేసులు!

కేసులు నమోదు చేసిన అబ్కారీ శాఖ

సాక్షి, హైదరాబాద్: అబ్కారీ శాఖ నిబంధనలను ఉల్లంఘిస్తూ తెల్లవారుజాము 3 గంటల వరకు పబ్‌లను నిర్వహిస్తున్న పబ్ నిర్వాహకులపై ఎక్సైజ్ శాఖ కొరడా ఝుళిపించింది. ఎక్సైజ్ కమిషనర్ చంద్ర వదన్ ఆదేశాల మేరకు ఆ శాఖ అధికారులు ఇటీవల నగరంలో 31 బార్ అండ్ పబ్‌లపై ఎక్సైజ్ ఉల్లంఘనలకు సంబంధించి 131 కేసులు నమోదు చేసినట్లు సమాచారం. మైనర్లకు మద్యం సరఫరా చేయడం, బార్ లేదా పబ్‌లకు సంబంధించిన అకౌంట్లు సరిగా నిర్వహించకపోవడం, రాత్రంతా బార్లను నిర్వహించడం వంటి ఉల్లంఘనలపై కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. నిబంధనలు ఉల్లంఘించిన పబ్‌ల లైసెన్స్‌లు రద్దు చేయనున్నట్లు బుధవారం ఆయా నిర్వాహకులకు ఎక్సైజ్ కమిషనర్ స్పష్టం చేసినట్లు తెలిసింది. కాగా ఈ ఏడాది జూలైలో డ్రగ్స్ కేసు కలకలం సృష్టించిన నేపథ్యంలో సామాజిక కార్యకర్త పి.ఎం.సాయిప్రసాద్ అప్పట్లో హోంశాఖ ఉన్నతాధికారులు, డీజీపీకి ఇదే అంశంపై ఫిర్యాదు చేశారు. అబ్కారీ పోలీసులు ఆయా పబ్‌లపై కేసులు నమోదు చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

భలే స్కెచ్ గీసిన 'బంగారు' బాబులు

నోట్ల రద్దు రోజున 'బ్లాక్' అండ్ వైట్ గేమ్

సాక్షి, హైదరాబాద్: సొంత డబ్బులనే ఇతర వ్యాపారుల ఖాతాల్లోకి మళ్లించారు.. వారు తమ వద్ద బంగారం కొన్నట్టు రికార్డుల్లో చూపారు.. తర్వాత వ్యాపారుల నుంచి ఆ సొమ్ములంతా రప్పించుకున్నారు.. 'బ్లాక్'ను వైట్ చేయడంలో సహకరించినందుకు ఆ వ్యాపారులకు 30 శాతం కమీషన్ ముట్టజెప్పారు! పదులు.. వందల్లో కాదు.. గంటల వ్యవధిలోనే 5 వేల మంది తమ దుకాణాలకు వచ్చి ఏకంగా 340 కిలోల బంగారం కొన్నట్టు చూపి నకిలీ బిల్లులు సృష్టించారు. ఆ కస్టమర్లలో కొందరిని పోలీసులు ఆరా తీస్తే తాము అసలు ఆ దుకాణానికే వెళ్లలేదని చెప్పారు! పెద్దనోట్ల రద్దు తర్వాత హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చిన ముసద్దీలాల్ కేసులో లీలలివీ!! రూ.97.85 కోట్లకు సంబంధించిన ఈ స్కామ్‌లో పక్కా ఆధారాలు సేకరించిన నగర నేర పరిశోధన విభాగం(సీసీఎస్) అభియోపత్రాలు దాఖలు చేసింది. కేసులో మొత్తం పది మంది నిందితులతో పాటు మూడు కంపెనీలపై చార్జిషీట్ దాఖలు చేసినట్లు సీసీఎస్ డీసీపీ అవినాష్ మహంతి బుధవారం వెల్లడించారు. రూ.97.85 కోట్ల నగదు మొత్తం ముసద్దీలాల్ యాజమాన్యానికి చెందినదే అని నిర్ధారణ అయినట్లు స్పష్టంచేశారు.

రాత్రి 9 నుంచి 12 గంటల మధ్య..

గతేడాది నవంబర్ 8న పెద్దనోట్ల రద్దు ప్రకటన వెలువడింది. ఊహించని ఈ పరిణామంతో కంగుతిన్న ముసద్దీలాల్ యాజమాన్యం తమ వద్ద ఉన్న నల్లధనాన్ని మార్చుకోవడానికి భారీ కుట్ర చేసింది. తమ ప్రధాన సంస్థ ముసద్దీలాల్ జెమ్స్ అండ్ జ్యువెలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ దీని అనుబంధ సంస్థలు ముసద్దీలాల్ జెమ్స్ అండ్ జ్యువెలర్స్, వైష్ణవి బులియన్ ప్రైవేట్ లిమిటెడ్‌ల కేంద్రంగా బంగారం 'విక్రయాలకు' స్కెచ్ రెడీ చేసింది. ఆ రోజు రాత్రి 9 నుంచి 12 గంటల మధ్య మొత్తం 5,200 మంది వినియోగదారులు రూ.97.85 కోట్ల విలువైన 340 కేజీల బంగారం ఖరీదు చేసినట్లు బోగస్ అడ్వాన్స్ పేమెంట్ రశీదులు సృష్టించారు. ఆ మొత్తాన్ని పంజాగుట్టలోని ఎస్‌బీఐ, బంజారాహిల్స్‌లోని యాక్సిస్ బ్యాంక్‌ల్లో డిపాజిట్ చేశారు. ఈ లావాదేవీలపై అనుమానం వచ్చిన ఆదాయపు పన్ను శాఖ అధికారుల సీసీఎ

గుజరాత్ బీజేపీదే.. కానీ!

గతంలో కంటే స్థానాలు తగ్గుతాయంటున్న సర్వేలు

- 111 చోట్ల కమలం గెలుస్తుందన్న టైమ్స్‌నౌ
- బీజేపీకి 91-99 స్థానాలన్న ఏబీపీ సర్వే
- తగ్గిన బీజేపీ ఓట్ల శాతం.. పుంజుకుంటున్న కాంగ్రెస్

న్యూఢిల్లీ: గుజరాత్ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ రాష్ట్రంలో పరిస్థితులు ఆసక్తికరంగా మారుతున్నాయి. కుల, మత సమీకరణాలు శరవేగంగా మారుతున్నాయి. దీంతో బీజేపీకి ఏకపక్ష ఫలితాలను తెలిపిన తొలి రెండు ఒపీనియన్ సర్వేలకు భిన్నంగా తాజా సర్వేలో కాంగ్రెస్ పుంజుకుంటున్నట్లు స్పష్టమైంది. బీజేపీకే అధికారం దక్కుతుందని చెబుతున్నా.. సీట్ల సంఖ్య తగ్గొచ్చని ఏబీపీ-సీఎస్‌డీఎస్, టైమ్స్‌నౌ తాజా సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఏబీపీ సర్వే ప్రకారం బీజేపీ 91-99 స్థానాల్లో, కాంగ్రెస్ 76-88 చోట్ల గెలిచే అవకాశాలున్నాయి. అయితే టైమ్స్ నౌ మాత్రం బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఓట్ల తేడా 5 శాతం ఉంటుందని.. బీజేపీ 111 స్థానాలను, కాంగ్రెస్ 68 స్థానాలను కైవసం చేసుకుంటాయని పేర్కొంది. అయితే బీజేపీ అనుకుంటున్నట్లుగా 150+ మార్కును చేరుకోవటం అసంభవమని రెండు సర్వేలు స్పష్టం చేశాయి. మొత్తం సీట్లు 182 కాగా, మేజిక్ ఫిగర్ 92.

టైమ్స్‌నౌ సర్వే ప్రకారం..

ప్రాంతాల వారీగా బీజేపీ గెలిచే స్థానాల్లో పెద్దగా మార్పులేకపోయినా ఓట్ల శాతంలో స్వల్ప తగ్గుదల ఉందని టైమ్స్‌నౌ-వీఎంఆర్ సర్వే పేర్కొంది. మధ్య గుజరాత్‌లో బీజేపీకి 46 శాతం, కాంగ్రెస్‌కు 41 శాతం మంది అనుకూలంగా స్పందించగా.. కచ్, సౌరాష్ట్రల్లో బీజేపీ-44, కాంగ్రెస్-41, ఉత్తర గుజరాత్‌లో బీజేపీ-45, కాంగ్రెస్-42, దక్షిణ గుజరాత్‌లో బీజేపీ-46, కాంగ్రెస్-37 శాతం మద్దతు వ్యక్తమైంది. 2012తో పోలిస్తే అధికార పార్టీకి 3 శాతం ఓట్లు తగ్గగా.. కాంగ్రెస్ 1శాతం ఓటు బ్యాంకును పెంచుకున్నట్లు తెలిసింది. అయితే, ఈ ఏడాది ఆరంభంలో వరదలతో అతలాకుతలమైన ఉత్తర గుజరాత్‌లో బీజేపీ 5 శాతం ఓట్లను కోల్పోనుందని టైమ్స్‌నౌ సర్వే వెల్లడించింది. అయితే మొత్తం ఓటర్లలో కేవలం 7 శాతం మందే.. ఈ ఎన్నికల్లో కుల ప్రభావం ఉంటుందని అభిప్రాయపడగా.. 31 శాతం మంది పార్టీ ప్రభావం ఉంటుందని, 23 శాతం మంది 'గుజరాత్ గౌరవాన్ని కాపాడటం' కీలకాంశమని తెలిపారు.

టైమ్స్‌నౌ-వీఎంఆర్ సర్వేలో వెల్లడైనవి:

- హార్దిక్, జిగ్నేశ్‌లతో దోస్తీ వల్ల కాంగ్రెస్‌కే లాభమని 47 శాతం మంది అభిప్రాయపడ్డారు. బీజేపీ ఇప్పటికీ రాష్ట్రంలో అత్యంత బలమైన పార్టీ అని 34 శాతం మంది పేర్కొన్నారు.
- ప్రపంచబ్యాంకు, మూడీస్ రేటింగ్ వల్ల బీజేపీకి మేలు జరిగిందని 52 శాతం మంది, కాదని 37 శాతం తెలిపారు.
- జీఎస్టీ పన్నురేట్లలో మార్పు బీజేపీకి కలిసొస్తుందా? అంటే.. 45 శాతం అవునని, 46 శాతం కాదన్నారు.
- రాహుల్ దేవాలయాల సందర్శన కాంగ్రెస్‌కు ఓట్లు తెస్తుందా? అంటే 45 శాతం అవునని, 55 శాతం కాదని చెప్పారు.
- రాహుల్ ఒక్కరే కాంగ్రెస్‌ను రాష్ట్రంలో అధికారంలోకి తేగలరా? అన్న ప్రశ్నకు 37 శాతం అవునని, 39 శాతం కాదన్నారు. 24 శాతం మంది మాత్రం ఇతరుల సాయం అవసరమన్నారు.
- సర్దార్ సరోవర్ డ్యామ్ వంటి భారీ ప్రాజెక్టులు మోదీకి, బీజేపీకి మేలు చేస్తాయా? అంటే 71 శాతం మంది అవునని, 29 శాతం కాదన్నారు.

ఏబీపీ-సీఎస్‌డీఎస్ సర్వే ప్రకారం..

గుజరాత్‌లో 22 ఏళ్లుగా అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ నెమ్మదిగా పుంజుకుంటోంది. ఆగస్టులో తొలి విడత సర్వే ఫలితాలతోపోలిస్తే.. నవంబర్ చివరి వారంలో నిర్వహించిన తాజా సర్వేలో రాష్ట్రవ్యాప్తంగా 14 శాతం వరకు ఓట్లను అదనంగా సంపాదించుకోనున్నట్లు తేలింది. అటు బీజేపీ ఓట్ల శాతం కూడా నెమ్మదిగా (ఆగస్టులో 59 శాతం ఓట్లతో 144-152 సీట్లు)తగ్గుతోంది. తాజా అంచనాల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చెరో 43 శాతం ఓట్లు పొందుతాయని వెల్లడైంది. సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాల్లో మాత్రమే బీజేపీ ఆధిక్యం కనబరుస్తుండగా.. ఉత్తర, దక్షిణ, మధ్య గుజరాత్‌లలో కాంగ్రెస్ ముందంజలో ఉంది. దక్షిణ గుజరాత్‌లో బీజేపీకి 40 శాతం మంది, కాంగ్రెస్‌కు 42 శాతం ఆమోదం తెలిపినట్లు సర్వే చెబుతోంది. ఉత్తర గుజరాత్‌లోని గ్రామాల్లో 41 శాతం మంది బీజేపీ వెంట ఉండగా.. 56 శాతం మంది కాంగ్రెస్‌కే పట్టంగడతామని చెబుతున్నారు. మధ్య గుజరాత్‌లో బీజేపీకి 41 శాతం మంది, కాంగ్రెస్‌కు 40 శాతం మంది మద్దతు తెలిపారు. వ్యాపారులపైనా జీఎస్టీ ప్రభావం స్పష్టంగా కనబడుతోంది. ఇన్నాళ్లూ బీజేపీకి అండగా ఉన్న వ్యాపారుల్లో ఈసారి 43 శాతం మంది కాంగ్రెస్‌కు, 40 శాతం మంది కమలం పార్టీకి మద్దతు తెలిపారు.

కులాల వారీగా..

ఎప్పటిలాగే అగ్రవర్ణ ఓటర్లు బీజేపీకే పట్టం గట్టగా.. కోలీలు, ఓబీసీలూ అధికార పార్టీకే జై కొడుతున్నారు. అటు పటేళ్లకు కాంగ్రెస్‌కు మద్దతిస్తారని భావిస్తున్నా.. ఈ వర్గంలోనూ బీజేపీయే మెజారిటీ ఓట్లు గెలుచుకోవచ్చని తెలుస్తోంది. అయితే, హార్దిక్ పటేల్‌కు అండగా నిలుస్తున్న పటేళ్లతోపాటు ముస్లింలు, దళితులు కాంగ్రెస్‌తోనే నడవాలనుకుంటున్నట్లు సర్వేలో తేలింది. మొదటినుంచీ బీజేపీకి అండగా ఉంటున్న ఆదివాసీలూ ఈసారి కాంగ్రెస్‌కు ఓటేయాలనుకుంటున్నట్లు వెల్లడైంది. క్షత్రియుల ఓట్లూ చీలుతున్నా మెజారిటీ వర్గం హస్తానికే మద్దతివ్వాలనుకుంటున్నారు. అయితే గుజరాతీ ప్రధానిగా ఉన్న మోదీ ప్రభావం కాస్త తగ్గుతోందని ఏబీపీ సర్వే పేర్కొంది. ఆగస్టు సర్వేలో 82 శాతం మంది మోదీనే ఉత్తమ నేతగా పేర్కొనగా.. తాజా సర్వేలో మోదీపై గుజరాతీల అభిమానం 64 శాతానికి తగ్గిపోయింది. బీజేపీకి మరోసారి అవకాశం ఇవ్వటంపైనా గతంలో 50 శాతం మద్దతు తెలిపిన గుజరాతీల సంఖ్య ఈసారి 35 శాతానికి చేరింది. 39 శాతం మంది ప్రభుత్వం మారటమే సరైందని అభిప్రాయపడ్డారు.

ఎవరికెన్ని సీట్లు?

సర్వే	బీజేపీ	కాంగ్రెస్	ఇతరులు
టైమ్స్‌నౌ	111	68	3
ఏబీపీ	91-99	76-88	5-7

ఏబీపీ-సీఎస్‌డీఎస్ సర్వే ఓట్ల శాతం

పార్టీ	ఆగస్టు మొదట్లో	అక్టోబర్ చివర్లో	నవంబర్ చివర్లో
బీజేపీ	59%	47%	43%
కాంగ్రెస్	29%	41%	43%
ఇతరులు	12%	12%	14%

ప్రాంతాలవారీగా..

	కాంగ్రెస్	బీజేపీ	ఇతరులు
సౌరాష్ట్ర, కచ్	39%	45%	16%
ఉత్తర గుజరాత్	49%	45%	6%
మధ్య గుజరాత్	40%	41%	19%
దక్షిణ గుజరాత్	42%	40%	18%



పుంజుకుంటున్న హస్తం

వ్యూహం మార్చిన కమలం ● 'హిందుత్వ' పైనే మోదీ విశ్వాసం

సాక్షి, న్యూఢిల్లీ

గుజరాత్ ఎన్నికల తొలిదశలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోరు తప్పదని పరిస్థితులు చెబుతున్నాయి. ఇప్పటికే ఇరు పార్టీలు తమ వ్యూహాలను పకడ్బందీగా అమలుచేస్తున్నాయి. అయితే గుజరాత్‌లో కాంగ్రెస్ రోజురోజుకూ పుంజుకుంటోంది. యూపీ ఎన్నికల్లో విజయానికి బీజేపీ అనుసరించిన వ్యూహాన్నే గుజరాత్‌లో కాంగ్రెస్ అమల్లో పెట్టింది. సోషల్ ఇంజనీరింగ్ ఫార్ములానే ఫాలో అవుతోంది. అయితే నాలుగు నెలల్లో కాంగ్రెస్ జోరు పెరిగేందుకు నాలుగు ముఖ్య కారణాలున్నాయి. మొదటిది, పార్టీపై ఉన్న హిందుత్వ వ్యతిరేక ముద్ర. దీన్ని తొలగించుకునేందుకు రాహుల్ గాంధీ దేవాలయాల సందర్శనకు ప్రాధాన్యమిస్తున్నారు. రెండోది, ఎన్నికల ప్రచారంలో బయటివారితో కాకుండా స్థానిక నేతలతోనే ఎక్కువగా ప్రచారం చేస్తున్నారు. మూడోది, సాంప్రదాయ పద్ధతిలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేసేందుకే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. నాలుగోది, రాహుల్, హార్దిక్ పటేల్‌ల విమర్శలకు ప్రధాని మోదీ నేరుగా స్పందించేలా చేయటం. ఇది బీజేపీని కాస్త ఇబ్బందిపెట్టే అంశమే.

అందుకే తెరపైకి 'హిందుత్వ'?

గుజరాత్ ఎన్నికల్లో మోదీ, అమిత్ షాల జోడీకి విజయం నల్లేరుమీద నడకే అనే పరిస్థితులు మొదట్లో కనిపించాయి. కానీ ప్రచారం ముగింపునకు వస్తున్నకొద్దీ కాంగ్రెస్ జోరు పుంజుకుంటున్నట్లు స్పష్టమైంది. గుజరాత్‌లో గెలవటం మోదీ, అమిత్ షాలకు అత్యంత ప్రతిష్టాత్మకం. అందుకే కాంగ్రెస్ జోరు నేపథ్యంలో దేశానికి 'గుజరాత్ మోడల్'ను పరిచయం చేసిన మోదీ ప్రచార వ్యూహాన్ని మార్చారు. అభివృద్ధి అంశాన్ని పక్కనపెట్టి 'హిందుత్వ' అస్త్రాన్ని అందుకున్నారు. 2012 ఎన్నికల్లో 'సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్' నినాదంతో బీజేపీని విజయతీరాలకు చేర్చారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో 'గుజరాత్ మోడల్'ను చూపించే మోదీ ఢిల్లీ గద్దెనెక్కారు. అయితే.. ఇప్పుడు ప్రధాన మంత్రి హోదాలో సొంత రాష్ట్రంలో 'అభివృద్ధి'కి బదులు ఔరంగజేబు, అయోధ్య అంశాలను ప్రచారంలో లేవనెత్తుతున్నారు. 'హిందుత్వకు బీజేపీ వంటి అసలైన ప్రతినిధి ఉండగా.. రెండోదానితో పనేంట'ని ఇటీవలే జైట్లీ కూడా వ్యాఖ్యానించారు. అయితే హిందుత్వ చాంపియన్ బీజేపీయే అయినప్పటికీ నిరుద్యోగ సమస్య, రిజర్వేషన్లపై ఆందోళనలు ఈ ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపనున్నాయనేది వాస్తవం.

11న రాహుల్ పట్టాభిషేక ప్రకటన

- కొత్త పీసీసీలపై కసరత్తు
- ప్లీనరీపై సీడబ్ల్యూసీలో నిర్ణయం
- యూపీఏ చైర్‌పర్సన్‌గా సోనియా గాంధీ



సాక్షి ప్రతినిధి, న్యూఢిల్లీ: ఏఐసీసీ అధ్యక్షుడిగా రాహుల్ గాంధీని ప్రకటించేందుకు రంగం సిద్ధమైంది. ఏఐసీసీ అధ్యక్ష పదవికి నామినేషన్ల ఉపసంహరణ గడువు 10వ తేదీతో ముగియనుంది. రాహుల్ నామినేషన్ ఒక్కటే దాఖలు కావడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు 11వ తేదీన ప్రకటించనున్నారు. దీంతోపాటు గుజరాత్ ఎన్నికలు ముగిసిన వెంటనే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం కొత్త అధ్యక్షుడి నేతృత్వంలో జరుగుతుంది. ఈ సమావేశంలోనే ఏఐసీసీ ప్లీనరీ తేదీని నిర్ణయిస్తారు. ప్లీనరీకి నెల ముందుగానే నోటీసులు జారీ చేస్తారు. ప్లీనరీలో రాహుల్ ఎన్నికను లాంఛనంగా ప్రకటిస్తారు. ఈ సందర్భంగా సీడబ్ల్యూసీకి ఎన్నికలు జరుపుతారు. ఈ కమిటీలో ఉండే 20 మందిలో పది మందిని నామినేట్ చేస్తారు. మిగతా వారిని ఏఐసీసీ ప్రతినిధులు ఎన్నుకుంటారు. పార్టీలో నూతనోత్సాహం నింపేందుకు కొత్తగా బాధ్యతలు చేపట్టబోయే రాహుల్ సిద్ధమవుతున్నారని పార్టీ వర్గాలు అంటున్నాయి. సంక్రాంతి తర్వాత.. రాష్ట్రాల స్థాయిలో పీసీసీలు, డీసీసీలను పునర్‌వ్యవస్థీకరిస్తారని తెలుస్తోంది.

చాలా రాష్ట్రాల పీసీసీలు అంతర్గత కలహాలతో నిస్తేజంగా, నామమాత్రంగా మారాయని, 2014 ఎన్నికల తర్వాత ఏఐసీసీ కూడా సంస్థాగతంగా బలహీనపడిందని పార్టీ వర్గాలు అంటున్నాయి. దీనిపై ఫిర్యాదులతో తనను కలిసిన కొందరు నేతలతో రాహుల్.. సోనియా మేడమ్ వద్దకు వెళ్లండని చెబుతుండగా.. సోనియా వద్దకు వెళ్లిన వారికి కూడా రాహుల్‌ను కలవండనే సమాధానం ఎదురైంది. దీంతో ఏం చేయాలో తెలియని సందిగ్ధంలో చాలా పీసీసీలు ఉన్నాయి. ఇన్నాళ్లూ.. ఇలాగే కాలం గడిచినా ఇకపై పరిస్థితి మారుతుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. సమస్యలను ప్రజాస్వామ్యయుతంగా పరిష్కరించటంతోపాటు, అందరినీ కలుపుకుని పోగల నేత రాహుల్ అని అంటున్నారు. సమర్థవంతంగా నిర్ణయాలు తీసుకోవటంతో రాష్ట్ర విభాగాలకు మరింత స్వేచ్ఛ ఇచ్చే అవకాశాలున్నాయని సమాచారం. ఇదే సమయంలో సీనియర్ నేతలకు సముచితస్థానం కల్పిస్తారని భావిస్తున్నారు. యువ నేతలకు ప్రోత్సాహం, సీనియర్లకు సముచిత స్థానం కల్పిస్తూ రాహుల్ పార్టీని ఐక్యంగా ముందుకు తీసుకెళ్తారని పార్టీ వర్గాలు అంటున్నాయి. ఏఐసీసీ నుంచి వైదొలుగుతున్న సోనియా గాంధీ ఇకపై యూపీఏ సారథ్య బాధ్యతలను చేపడతారని భావిస్తున్నారు. భాగస్వామ్య పక్షాలతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ, కూటమిని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తారని పార్టీ వర్గాలు అంటున్నాయి.

హిందూ సంస్థల శౌర్య దివస్..
ముస్లింల విషాద దినం

అయోధ్య / లక్నో: బాబ్రీ మసీదు కూల్చివేతకు 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ), బజరంగ్ దళ్ 'శౌర్య దివస్' పేరిట సంబరాలు నిర్వహించగా, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఏఐఎంపీఎల్‌బీ) వంటి ముస్లిం సంస్థలు 'విషాద దినం'గా పాటించాయి. అయోధ్యతో పాటు ఫైజాబాద్‌లో భారీసంఖ్యలో పోలీస్ బలగాలను మోహరించారు. వీహెచ్‌పీ ఉత్తరప్రదేశ్‌లో పలుచోట్ల సంబరాలు నిర్వహించింది. మందిరం నిర్మాణానికి ప్రస్తుతం దేశంలో పరిస్థితి అనుకూలంగా ఉందని శ్రీరామ్ జన్మభూమి న్యాస్ చైర్మన్ మహంత్ గోపాల్‌దాస్ చెప్పారు. బాబ్రీ కూల్చివేత ఘటనలో లిబర్హాన్ కమిషన్ దోషులుగా తేల్చిన వారందరికీ కఠిన శిక్ష విధించాలని ఏఐఎంపీఎల్‌బీ కార్యనిర్వాహక సభ్యుడు రషీద్ డిమాండ్ చేశారు.



సంయుక్త వైమానిక విన్యాసాల్లో భాగంగా కొరియా ద్వీపకల్పంపై అమెరికా, దక్షిణకొరియాకు చెందిన సూపర్‌సోనిక్ బాంబర్లు చక్కర్లు కొడుతున్న దృశ్యం. అమెరికాకు చెందిన బీ1బీ బాంబర్లు, ఎఫ్-35 స్టెల్త్, ఎఫ్-16, దక్షిణ కొరియా ఎఫ్15కే, కేఎఫ్-16 యుద్ధవిమానాలు ఇందులో పాల్గొన్నాయి.

బ్రిటన్ ప్రధాని హత్య కుట్ర భగ్నం

లండన్: బ్రిటన్ ప్రధాని థెరిసా మే హత్యకు పన్నిన కుట్రను పోలీసులు భగ్నం చేశారు. ప్రధాని కార్యాలయం డౌనింగ్ స్ట్రీట్ గేట్లను పేల్చేసి ఆ గందరగోళంలో లోపలికి చొరబడి థెరిసా మేను కత్తితో పొడిచి హత్య చేయడానికి ఇస్లాం ఉగ్రవాదులు ప్రణాళికలు రచించారని బ్రిటన్ కౌంటర్ టెర్రరిజం అధికారులు వెల్లడించారు. ఈ ఆరోపణలపై నైముర్ జకారియా రహ్మాన్(20), మహమ్మద్ ఆకిబ్ ఇమ్రాన్(21) అనే ఇద్దరు యువకులను నవంబర్ 28నే అదుపులోకి తీసుకున్నారు. బుధవారం వెస్ట్‌మినిస్టర్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచిన ఈ ఇద్దరిపై ఉగ్రవాద అభియోగాలు మోపారు. డిసెంబర్ 20న లండన్‌లోని ఓల్డ్ బెయిలీ కోర్టులో హాజరుపరిచేందుకు వీలుగా వారిని పోలీసు రిమాండ్‌కు పంపారు.

భారతీయ అమెరికన్లపై వివక్ష

న్యూయార్క్: యూఎస్‌ఏలో ఉండే భారతీయ అమెరికన్లు నిత్యం జాతి వివక్షకు గురవుతున్నట్లు తేలింది. ఆసియా-అమెరికన్ల జీవనంపై నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడైంది. 'అమెరికాలో వివక్ష' అంశంపై నేషనల్ పబ్లిక్ రేడియో, రాబర్ట్ వుడ్ జాన్సన్ ఫౌండేషన్, హార్వర్డ్ టీహెచ్ చాన్ పబ్లిక్ హెల్త్ స్కూల్ కలిసి చేపట్టిన సర్వే ఫలితాలను ఇటీవల విడుదల చేశారు. ఈ సర్వేలో పాల్గొన్న ఆసియన్ అమెరికన్లు... తమను గానీ తమ కుటుంబసభ్యులను గానీ పోలీసులు అనవసరంగా ఆపి ప్రశ్నలతో వేధించటం, వివక్ష చూపటం వంటివి నిత్యకృత్యంగా మారాయని తెలిపారు. ఈ విషయంలో చైనీస్ అమెరికన్ల కంటే కూడా భారతీయ సంతతి వారే ఎక్కువగా వేధింపులకు గురవుతున్నట్లు వెల్లడయింది. రెండు శాతం మంది చైనీస్ అమెరికన్లు మాత్రమే పోలీసులు తమపై వివక్ష చూపుతున్నట్లు తెలపగా, పోలీసులు మార్గమధ్యలో అనవసరంగా ఆపటం, ప్రశ్నలతో వేధించటం వంటివి చేస్తున్నట్లు 17% మంది భారతీయ సంతతి వారు చెప్పారు.

'అయోధ్య'పై రాజకీయమా?

- సున్నితాంశాలను రాజకీయ లబ్ధి కోసం వాడటమా: మోదీ
- సిబల్ వ్యాఖ్యలపై మండిపాటు
- ఆయన మా న్యాయవాది కాదు: సున్నీ వక్ఫ్‌బోర్డు



లక్నో/ధంధుక: రామజన్మ భూమి-బాబ్రీ మసీదు కేసు విచారణను 2019 సార్వత్రిక ఎన్నికలయ్యే వరకు వాయిదా వేయాలంటూ కాంగ్రెస్ నాయకుడు కపిల్ సిబల్ సుప్రీంకోర్టును కోరడంపై రాజకీయ దుమారం రేగుతోంది. గుజరాత్ ఎన్నికల ప్రచారంలో ఉన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కపిల్ సిబల్, కాంగ్రెస్‌లపై బుధవారం తీవ్ర విమర్శలు చేశారు. ఇలాంటి సున్నితమైన విషయాలను రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ వాడుకోవడం తగదని మోదీ హితవు పలికారు. అహ్మదాబాద్ జిల్లాలోని ధంధుకలో మోదీ మాట్లాడుతూ 'సార్వత్రిక ఎన్నికలు పూర్తయ్యే వరకు విచారణను వాయిదా వేయాలని కోరడం తప్పు. కాంగ్రెస్ ఎన్నో చిక్కులను పరిష్కరించకుండా ఎందుకు వదిలేసిందో నాకు ఇప్పుడు అర్థమౌతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం వారు ఇలా చేయడం సహేతుకం కాదు' అని అన్నారు. ముస్లిం మతంలో తక్షణం విడాకులిచ్చే ముమ్మారు తలాక్ విధానాన్ని సుప్రీంకోర్టులో వ్యతిరేకిస్తే యూపీ ఎన్నికల్లో తమకు ఎదురుదెబ్బ తప్పదని అప్పట్లో అందరూ హెచ్చరించారనీ, అయినా ముస్లిం మహిళల శ్రేయస్సు కోసం తాము వెనకడుగు వేయలేదని మోదీ చెప్పారు. కాగా, తొలిదశ ఎన్నికల ప్రచారం గురువారంతో ముగియనుంది.

అవి మా వాదనలు కావు: వక్ఫ్‌బోర్డు

సిబల్ కోర్టులో తమ సంస్థ తరపున వాదించలేదని యూపీ సున్నీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ జాఫర్ ఫరూఖీ స్పష్టం చేశారు. 'ఈ కేసులో కక్షిదారు అయిన హసీం అన్సారీ కొడుకు తరపున మాత్రమే సిబల్ వాదించారు. విచారణను వాయిదా వేసేలా కోర్టును కోరమని సున్నీవక్ఫ్‌బోర్డు ఆయనకు చెప్పనేలేదు' అని అన్నారు. కాగా, సుప్రీంకోర్టులో తాను ఎవరి తరపున వాదనలు వినిపిస్తున్నానన్న దాని కన్నా, దేశం ముందున్న సవాళ్లపై మోదీ దృష్టి పెట్టాలంటూ సిబల్ ఎదురుదాడి చేశారు.

తెర వెనుక హైడ్రామా

విశాల్ నామినేషన్ తిరస్కరణలో రాజకీయం!




సాక్షి, చెన్నై: సినీ నటుడు విశాల్ ఆర్కే నగర్ ఉప ఎన్నికలో పోటీచేయకుండా అడ్డుకునేందుకు సినిమా స్టైల్లోనే కుట్ర జరిగినట్లు అనుమానిస్తున్నారు. తెలుగు ప్రజల ఓటు చీలడం ఖాయమన్న సంకేతాలతో అధికార పక్ష అన్నాడీఎంకే వర్గం తెర వెనక రాజకీయం సాగించినట్టు ఆరోపణలు వస్తున్నాయి. విశాల్ పేరును ప్రతిపాదిస్తూ ఆర్కే నగర్‌కు చెందిన పదిమంది సంతకాలు చేశారు. పరిశీలన సమయంలో వారిలో సుమతి, దీపన్‌ల సంతకాలపై అన్నాడీఎంకే పార్టీ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. దీంతో తొలుత విశాల్ నామినేషన్ పత్రాన్ని పెండింగ్‌లో పెట్టారు. ఈలోగా సుమతి, దీపన్‌లకు వచ్చిన బెదిరింపుల ఆడియో టేపుల్ని విశాల్ ఆర్వో దృష్టికి తీసుకెళ్లారు. విచారణ ముగియడంతో నామినేషన్‌కు ఆమోదం తెలిపారు. చివరకు 11 గంటల సమయంలో సుమతి, దీపన్‌ల సంతకాలు బోగస్ అని తేల్చి విశాల్ నామినేషన్‌ను తిరస్కరిస్తున్నట్లు ఆర్వో వేలుస్వామి అధికారికంగా ప్రకటించారు. ఇతర స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లను పెద్దగా పట్టించుకోని ఆర్వో ఒక్క విశాల్ నామినేషన్‌పైనే ప్రధానంగా దృష్టి పెట్టడాన్ని చూస్తే, తెర వెనుక ఏమేరకు రాజకీయం సాగిందో స్పష్టమవుతోంది.

అడ్డుకోవడం అక్రమం: విశాల్

తన నామినేషన్ తిరస్కరణకు గురవడంతో విశాల్ ఈ విషయాన్ని ట్వీటర్ ద్వారా రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని మోదీల దృష్టికి తీసుకెళ్లారు. సినీ వర్గాలు విశాల్‌కు బాసటగా నిలిచాయి.

ఇజ్రాయెల్ రాజధానిగా జెరూసలేం!

- టెల్ అవీవ్ స్థానంలో గుర్తిస్తూ ట్రంప్ నిర్ణయం
- వ్యతిరేకించిన అరబ్ దేశాలు
- ఇది చట్టవ్యతిరేకం: ఇరాన్



జెరూసలేంలోని టెంపుల్ మౌంట్‌పై 'వెస్టర్న్ వాల్', డోమ్ ఆఫ్ రాక్ చారిత్రక కట్టడాలు

వాషింగ్టన్: ఇజ్రాయెల్ రాజధానిగా ప్రస్తుత టెల్ అవీవ్ స్థానంలో జెరూసలేంను గుర్తిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం కీలక నిర్ణయం తీసుకున్నారు. టెల్ అవీవ్‌లో ఉన్న అమెరికా రాయబార కార్యాలయాన్ని జెరూసలేంకు తరలించే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాల్సిందిగా అమెరికా విదేశాంగ శాఖను ట్రంప్ ఆదేశించారు. 'జెరూసలేంను ఇజ్రాయెల్ రాజధానిగా అధికారికంగా గుర్తించేందుకు ఇదే సమయమని నేను నిర్ణయించాను' అని ట్రంప్ అన్నారు. ఈ పనిని అమెరికా ఎప్పుడో చేసి ఉండాల్సిందని ఆయన పేర్కొన్నారు. 'ఏదైనా చేయాలని (ఇజ్రాయెల్ అంశంలో) గత అధ్యక్షులు చెప్పేవారు. కానీ వారు చేసిందేమీ లేదు. వాళ్లకు ధైర్యం లేకనో, మనసు మార్చుకోవడం వల్లనో నేను చెప్పలేను' అని ట్రంప్ అన్నారు. తాజా నిర్ణయంతో అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ముఖ్యమైన హామీని ట్రంప్ నెరవేర్చినట్లైంది. కాగా, ట్రంప్ నిర్ణయంపై పలు అరబ్ దేశాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ట్రంప్ చర్యతో మధ్య ప్రాచ్య దేశాల్లో ఉద్యమం రావొచ్చని ఆ దేశాధినేతలు హెచ్చరించారు. ట్రంప్ మాట్లాడుతూ 'జెరూసలేం మూడు గొప్ప మతాలకు (ముస్లింలు, క్రైస్తవులు, యూదులు) ప్రధాన కేంద్రం మాత్రమే కాదు. గత ఏడు దశాబ్దాల్లో ఇజ్రాయెల్ ప్రజలు యూదులు, ముస్లింలు, క్రైస్తవులు కలసి జీవించే దేశాన్ని నిర్మించారు. ఇజ్రాయెల్-పాలస్తీనా... ఇరు దేశాలకు ఆమోదయోగ్యంగా ఉండేలా శాంతి ఒప్పందం కుదరడంలో సాయమందించేందుకు కూడా అమెరికా కట్టుబడి ఉంది' అని తన ప్రసంగంలో పేర్కొన్నారు.

ట్రంప్ నిర్ణయంపై వ్యతిరేకత..

ట్రంప్ నిర్ణయంపై పలు అరబ్ దేశాల అధినేతలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అల్లకల్లోలంగా ఉన్న మధ్య ప్రాచ్య దేశాల్లో ట్రంప్ చర్య మరింత ఉద్రిక్తతలను తెస్తుందని హెచ్చరిస్తున్నారు. ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదంపైనా దీని ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయంటున్నారు. జెరూసలేంపై నిర్ణయం తీసుకునే ముందు మధ్యప్రాచ్యంలోని దేశాధినేతలతో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ, పాలస్తీనా అధ్యక్షుడు అబ్బాస్‌లతోపాటు జోర్డాన్, సౌదీ, ఈజిప్ట అధినేతలతోనూ చర్చించారు.

ముస్లింలను రెచ్చగొట్టే చర్య: సౌదీ

సౌదీ రాజు సల్మాన్, ఈజిప్ట్ అధ్యక్షుడు అల్ సిసీలు ట్రంప్ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింల మనోభావాలను ట్రంప్ చర్య రెచ్చగొడుతుందనీ, ఇదొక అపాయకర చర్య అని సల్మాన్ అన్నారు. ట్రంప్ చర్య 'తప్పు, చట్ట వ్యతిరేకం, అత్యంత ప్రమాదకరం, రెచ్చగొట్టేది' అని ఇరాన్ అధ్యక్షుడు రౌహానీ విమర్శించారు.

పర్సన్ ఆఫ్ ది ఇయర్‌గా 'మీ టూ'



న్యూయార్క్: లైంగిక వేధింపులు, దాడులను ధైర్యంగా ప్రపంచం దృష్టికి తీసుకొచ్చిన 'సైలెన్స్ బ్రేకర్స్'ను టైమ్ మేగజీన్ ఈ ఏడాది 'పర్సన్ ఆఫ్ ది ఇయర్'గా ప్రకటించింది. హాలీవుడ్ నిర్మాత హార్వే వీన్‌స్టెయిన్ లైంగికంగా వేధించాడంటూ ఇటీవల పలువురు నటీమణులు, మోడళ్లు ప్రకటించడంతో సినీ ప్రపంచం కుదుపునకు లోనైన సంగతి తెలిసిందే. హార్వేపై ఆరోపణలు చేసిన వారితోపాటు, లైంగిక దాడులకు గురయ్యామని ప్రపంచ వ్యాప్తంగా 'మీ టూ హ్యాష్‌ట్యాగ్' ద్వారా తమ బాధలను పంచుకున్న మహిళలందరినీ 'సైలెన్స్ బ్రేకర్స్'గా పరిగణిస్తున్నారు. ఈ ఏడాది 'పర్సన్ ఆఫ్ ది ఇయర్' రేసులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండో స్థానంలో నిలిచారు.

దరఖాస్తు చేశారా?


- బ్యాంక్ ఆఫ్ బరోడాలో 428 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టులకు చివరి తేదీ: డిసెంబర్ 8.
- ఇస్రో-సతీష్ ధవన్ స్పేస్ సెంటర్(షార్)లో 68 టెక్నీషియన్, డ్రాట్స్‌మ్యాన్ పోస్టులకు చివరి తేదీ: డిసెంబర్ 8.
- ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియాలో 19 టెక్నికల్ అసోసియేట్స్ పోస్టులకు చివరి తేదీ: డిసెంబర్ 8.
- ఆర్‌బీఐలో 6 రీసెర్చ్ పొజిషన్స్ పోస్టులకు చివరి తేదీ: డిసెంబర్ 8.



- పోటీ పరీక్షల ప్రత్యేకం : తెలుగు
- టెన్త్‌క్లాస్: ఫిజికల్ సైన్స్
- బ్యాంక్ పీవోస్, క్లర్క్స్: క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్

నేటి విద్యలో..

మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన చిరునామా: సాక్షి ఎడ్యుకేషన్ డెస్క్, సాక్షి దినపత్రిక, రోడ్ నంబర్-1, బంజారాహిల్స్, హైదరాబాద్-34. ఈ-మెయిల్ sakshieducation@gmail.com



ఐఐటీల్లో సూపర్ ఆఫర్స్

దేశంలోని ప్రతిష్టాత్మక ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూట్స్.. ఐఐటీల్లో ఫైనల్ ప్లేస్‌మెంట్స్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈనెల 1వ తేదీన ఐఐటీ క్యాంపస్‌లలో... ప్లేస్‌మెంట్స్ డ్రైవ్స్ ప్రారంభం కాగా.. తొలి దశ తొలి రెండు రోజుల్లో వందల సంఖ్యలో ఆఫర్లు లభించాయి. ముఖ్యంగా రూ.1.4 కోట్లతో మైక్రోసాఫ్ట్ భారీ ఆఫర్ ఇవ్వడం విశేషం. ఈ నేపథ్యంలో... ఐఐటీల్లో ఫైనల్ ప్లేస్‌మెంట్ తాజా ట్రెండ్స్.. కంపెనీలు కోరుకుంటున్న స్కిల్స్‌పై విశ్లేషణ..

ముందుగా టాప్ ఐఐటీల్లో

జాబ్ మార్కెట్ పరిస్థితుల దృష్ట్యా 'ఈ ఏడాది క్యాంపస్ రిక్రూట్‌మెంట్స్ ఎలా ఉంటాయో? ఎలాంటి ఆఫర్స్ వస్తాయో?' అనే ఆందోళన.. ఐఐటీ విద్యార్థుల్లో సైతం కనిపించింది. కానీ.. తాజాగా ప్రారంభమైన ఫైనల్ ప్లేస్‌మెంట్స్‌లో కంపెనీల ఆఫర్లతో ఆ సందిగ్ధతకు తెరపడింది. ఎప్పటిలాగే రూ.లక్షల వేతనంతో డొమెస్టిక్ ఆఫర్లు, రూ.కోటికిపైగా వేతనంతో ఇంటర్నేషనల్ అవకాశాలు లభించాయి. ముందుగా టాప్ ఐఐటీలుగా పేరొందిన ఢిల్లీ, ముంబై, చెన్నై, రూర్కీ క్యాంపస్‌లలో అడుగు పెట్టిన కంపెనీలు.. ప్రతిభావంతులకు ఆకర్షణీయ వేతనాలతో మంచి ఆఫర్స్ ఇచ్చాయి. ఫైనల్ ప్లేస్‌మెంట్ సీజన్ తొలి దశ మొదటి రోజునే మూడు వందల మందికి పైగా విద్యార్థులకు ఆఫర్లు లభించాయి. వాస్తవానికి ప్రస్తుతం మార్కెట్ పరిస్థితులను బేరీజు వేసుకుంటే.. ఈ స్థాయిలో ఆఫర్లను ఊహించలేదని.. ఆయా క్యాంపస్‌ల ప్లేస్‌మెంట్ సెల్ ప్రతినిధులు పేర్కొంటున్నారు.

మైక్రోసాఫ్ట్ : రూ.1.4 కోట్లు

ఐటీ రంగ దిగ్గజంగా భావించే మైక్రోసాఫ్ట్ సంస్థ.. రూ.1.4కోట్లతో ఇంటర్నేషనల్ ఆఫర్ అందించడం విశేషం. ఐఐటీ ఢిల్లీకి చెందిన ఓ విద్యార్థికి అమెరికాలోని తమ ప్రధాన కేంద్రంలో పని చేసేందుకు ఈ ఆఫర్ ఇచ్చింది. ఈ వేతనం మొత్తంలో బేసిక్ శాలరీ 1,08,000 డాలర్లు; పనితీరు ఆధారిత బోనస్ 21,600 డాలర్లు; జాయినింగ్ బోనస్ 15,000 డాలర్లు; 70 వేల డాలర్ల విలువ కలిగే స్టాక్ ఆప్షన్స్ కలిసి ఉన్నాయి. అదే విధంగా చెన్నై క్యాంపస్‌కు చెందిన విద్యార్థికి రూ.1.39 కోట్లతో ఆఫర్ చేతికందించింది. ఉబెర్ సంస్థ కూడా రూ.99.87 లక్షల వార్షిక వేతనంతో ఆఫర్ ఇచ్చింది. శాంసంగ్ కూడా 96.8 లక్షల వార్షిక వేతనంలో ఇంటర్నేషనల్ ఆఫర్‌ను అందించింది.

యాపిల్ సంస్థ తొలిసారి

ఐఐటీ క్యాంపస్ రిక్రూట్‌మెంట్స్‌లో ఈ ఏడాది ప్రధానంగా ప్రస్తావించాల్సిన అంశం.. ప్రముఖ ఐ ఫోన్ దిగ్గజ సంస్థ యాపిల్.. ఐఐటీ క్యాంపస్‌లలో అడుగుపెట్టడం. ఈ సంస్థ దాదాపు అన్ని ఐఐటీల్లో క్యాంపస్ డ్రైవ్స్ నిర్వహించింది. రూ.15 లక్షల నుంచి రూ. 20 లక్షల వార్షిక డొమెస్టిక్ వేతనంతో ఆఫర్లు చేతికందించింది.

ఆధిక్యంలో అమెజాన్

అంతర్జాతీయ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్.. గతేడాది కంటే ఈ సంవత్సరం 25 శాతం అధికంగా ఆఫర్స్ ఇచ్చింది. వేతనాలను దాదాపు 20 శాతం పెంచింది. ఈ సంస్థ సగటున రూ.25 లక్షల నుంచి రూ.30 లక్షల వార్షిక వేతనాన్ని ఖరారు చేసింది. అమెజాన్ అత్యధికంగా బిట్స్ విద్యార్థికి రూ.27.8 లక్షల వేతనం ఆఫర్ చేసింది. మరోవైపు అమెజాన్‌కు పోటీ సంస్థగా నిలిచిన ఫ్లిప్‌కార్ట్ అన్ని క్యాంపస్‌లలోనూ రిక్రూట్‌మెంట్స్ చేపట్టాలని నిర్ణయించినప్పటికీ.. వేతనాలు, ఆఫర్ల సంఖ్య విషయంలో అమెజాన్ తర్వాత స్థానానికే పరిమితం అవుతోంది. ఇప్పటివరకు అమెజాన్ అందించిన అత్యధిక వేతనం రూ.27.8 లక్షలు. కాగా, ఫ్లిప్‌కార్ట్ అత్యధిక ఆఫర్ రూ. 23.8 లక్షలుగా ఉంది.

20శాతంపైగా పెరిగిన వేతనం

డొమెస్టిక్(స్వదేశీ) ఆఫర్ల విషయంలోనూ వార్షిక వేతనాలు.. గతేడాది కంటే 20శాతం నుంచి 25 శాతం మధ్యలో పెరిగాయి. డొమెస్టిక్ ఆఫర్లు-వార్షిక వేతనాల పరంగా టవర్ రీసెర్చ్ సంస్థ ముందంజలో నిలిచింది. ఈ సంస్థ రూ.42 లక్షల నుంచి రూ.45 లక్షల వార్షిక వేతనాన్ని ప్రకటించింది. ఈ తర్వాత స్థానాల్లో మైక్రోసాఫ్ట్ ఇండియా, ఉబెర్ ఇండియా, గోల్డ్‌మన్ శాచ్స్, ఐటీసీలు నిలిచాయి.

ప్రాధాన్యం.. సీఎస్ఈ

ఫైనల్ ప్లేస్‌మెంట్స్‌లో పలు కంపెనీలు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్(సీఎస్ఈ) విద్యార్థులకు తొలి ప్రాధాన్యం ఇచ్చాయి. ఆ తర్వాతి క్రమంలో ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యార్థులను ఎంపిక చేసుకున్నాయి. సీఎస్ఈ విద్యార్థుల కోణంలో తొలి దశలో ఇప్పటివరకు.. మొత్తం విద్యార్థుల్లో 60 శాతం మందికి ఆఫర్లు ఖరారయ్యాయి. భారీ స్థాయిలో రిక్రూట్‌మెంట్ ఆఫర్స్ ఖరారు చేసిన పలు కంపెనీలు.. తమ సంస్థల్లో ఇంటర్న్‌షిప్ చేసిన వారికి ప్రాధాన్యం ఇచ్చాయి. సదరు విద్యార్థులకు సంస్థ గురించిన అవగాహన, ఇంటర్న్‌ట్రినీగా అభ్యర్థులు చూపిన ప్రతిభ ఇందుకు దోహదం చేసింది.

ఈ నైపుణ్యాలకు పెద్దపీట

సీఎస్ఈ విద్యార్థులకు భారీ మొత్తంతో వేతనాలు ఆఫర్ చేస్తున్న సంస్థలు.. దానికి అనుగుణంగానే సదరు విద్యార్థుల్లో ఆధునిక నైపుణ్యాలను లోతుగా పరిశీలిస్తున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, బిగ్‌డేటా, ఐటీ అంశాల్లో పరిజ్ఞానం ఉన్న వారికి పెద్ద పీట వేస్తున్నాయి. ఈ నైపుణ్యాలున్న విద్యార్థులు రూ.15లక్షల నుంచి రూ.20లక్షల వరకు అధిక వేతనాలు ఆఫర్ చేస్తున్నాయి. ఆధునిక నైపుణ్యాలు లేని కొందరు విద్యార్థులను సైతం సంస్థలు రూ.30 లక్షల వరకు వార్షిక వేతనంతో ఐటీ విభాగాల్లో నియమించుకుంటున్నాయి. దీనికి సదరు సంస్థలు ప్రామాణికంగా తీసుకుంటున్న అంశం.. అభ్యర్థుల్లోని లెర్నింగ్ అప్రోచ్. ఇంటర్వ్యూ సమయంలో అభ్యర్థిలోని నేర్చుకునే తత్వాన్ని పరిశీలిస్తున్నాయి. ఇలా.. ఇప్పటివరకు దాదాపు ఇరవై శాతం మంది సీఎస్ఈ, ఎలక్ట్రానిక్స్ అభ్యర్థులు ఐటీ, ఏఐ జాబ్ ప్రొఫైల్స్ ఉద్యోగాలు సొంతం చేసుకున్నారు.

ఐఐటీ-హెచ్‌లో ఇలా

ఐఐటీ-హైదరాబాద్‌లోనూ ఈ ఏడాది క్యాంపస్ డ్రైవ్స్ అత్యంత ఆశాజనకంగా కనిపిస్తున్నాయి. తొలిదశ ఎంపిక ప్రక్రియకు దాదాపు 90 కంపెనీలు నమోదు చేసుకోవడమే ఇందుకు నిదర్శనం. గతేడాది కంటే ఇరవై కంపెనీలు అధికంగా రానున్నాయి. దాదాపు అందరికీ ఆఫర్స్ లభిస్తాయనే అభిప్రాయం సంబంధిత వర్గాల్లో వ్యక్తమవుతోంది.

తుది దశనాటికి వంద శాతం

ఐఐటీ క్యాంపస్‌లలో ఫైనల్ ప్లేస్‌మెంట్ సీజన్ దాదాపు ఆరు నెలలపాటు కొనసాగుతుంది. డిసెంబర్ 1 నుంచి తదుపరి సంవత్సరం మే వరకు ప్లేస్‌మెంట్స్ ప్రక్రియ జరుగుతుంది. మే నెలలో ముగిసే తుదిదశ రిక్రూట్‌మెంట్ డ్రైవ్స్ సమయానికి ఆఫర్ల సంఖ్య భారీగా ఉంటుందని.. ముఖ్యంగా కోర్ బ్రాంచ్‌ల విద్యార్థులకు వంద శాతం అవకాశాలు ఖాయమని క్యాంపస్ ప్లేస్‌మెంట్ వర్గాలు పేర్కొంటున్నాయి. వార్షిక వేతనాల పరంగానూ గతేడాది కంటే 20 శాతం మేరకు ఎక్కువ లభించే అవకాశం ఉందంటున్నారు.

2018 హైలెట్స్

- రూ.1.4 కోట్లు, రూ.1.39 కోట్ల వార్షిక వేతనంతో ఇద్దరికి ఇంటర్నేషనల్ ఆఫర్ అందించిన మైక్రోసాఫ్ట్ సంస్థ.
- తొలిసారి ఐఐటీ ప్రాంగణాల్లో అడుగు పెట్టిన యాపిల్ సంస్థ.
- సగటున రూ.75 లక్షల నుంచి రూ. కోటి మధ్యలో ఇంటర్నేషనల్ ఆఫర్లు.
- సగటున రూ. 15 లక్షల నుంచి రూ. 25 లక్షల మధ్యలో డొమెస్టిక్ ఆఫర్లు.
- గరిష్టంగా రూ.47 లక్షలతో స్వదేశీ ఆఫర్.
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్ నైపుణ్యాలున్న వారికి 30 శాతం మేర అధిక వేతనాలు.
- ప్రతి క్యాంపస్‌లోనూ 70 నుంచి వంద కంపెనీల నమోదు.
- పీఎస్‌యూలు సైతం రూ.40 లక్షల వరకు ఆఫర్లు అందించినట్లు సమాచారం.

టాప్-10 రిక్రూటర్స్

- మైక్రోసాఫ్ట్
- ఉబెర్
- శాంసంగ్
- యాహూ
- యాపిల్
- జేపీ మోర్గాన్ ఛేజ్
- టవర్ రీసెర్చ్
- గోల్డ్‌మ్యాన్ శాచ్స్
- వెబ్‌స్టాఫ్ కో లిమిటెడ్
- రుబ్రిక్

ఆశాజనకంగానే

ప్రస్తుతం ఐఐటీ క్యాంపస్ ప్లేస్‌మెంట్ సీజన్‌లో పరిస్థితులు ఆశాజనకంగానే కనిపిస్తున్నాయి. కేవలం టెక్నికల్ డొమైన్‌లోనే కాకుండా.. బీఎఫ్ఎస్ఐ, కన్సల్టింగ్, సర్వీస్ సెక్టార్‌లకు చెందిన సంస్థలు కూడా ఐఐటీల్లో క్యాంపస్ డ్రైవ్స్‌కు వస్తున్నాయి. ఐఐటీ- హైదరాబాద్ విషయాన్నే పరిగణనలోకి తీసుకుంటే.. పీపీఓల సమయంలోనే పరిస్థితి ఆశాజనకంగా కనిపించింది. ఐఐటీ హైదరాబాద్‌లో తొలిదశ ఫైనల్ ప్లేస్‌మెంట్ సీజన్ ఈ నెల 22 వరకు జరుగుతుంది. ఈ దశలో ఎంపిక కాని విద్యార్థులు నిరాశ చెందకుండా.. కంపెనీల అవసరాలను గుర్తించి తదుపరి దశ నాటికి వాటిని మెరుగుపరచుకుంటే మంచి అవకాశాలు లభిస్తాయి.

– ప్రొఫెసర్. ఏముల ప్రదీప్ కుమార్, ఫ్యాకల్టీ ఇన్‌ఛార్జ్ (ప్లేస్‌మెంట్స్), ఐఐటీ-హెచ్



ఫ్లేస్‌మెంట్స్ ట్రెండ్స్

ఐఐఎంల్లో ఫైనాన్స్.. హాట్ కేక్

ఐఐఎంలు.. దేశంలోని ప్రతిష్టాత్మక బిస్కూల్స్. మేనేజ్‌మెంట్ విద్యకు పెట్టిందిపేరు. ఐఐఎంల్లో అడుగుపెడితే భవిష్యత్తు బంగారమే అనే అభిప్రాయం. అందుకే విద్యార్థులు..ఫైనల్ ప్లేస్‌మెంట్ సీజన్ కోసం ఉత్కంఠగా ఎదురుచూడటం సహజం. ఇప్పటికే ముగిసిన సమ్మర్ ప్లేస్‌మెంట్స్‌లో ఫైనాన్షియల్ సెక్టార్ హాట్‌కేక్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో.. ఐఐఎంల్లో జనవరి,2018లో ప్రారంభం కానున్న ఫైనల్ ప్లేస్‌మెంట్స్ ట్రెండ్స్‌పై విశ్లేషణ..

సమ్మర్ ప్లేస్‌మెంట్ ఆఫర్(ఎస్‌పీఓ) లభించిందంటే.. దాదాపు ఫైనల్ ప్లేస్‌మెంట్ ఖరారైనట్లే! విద్యార్థులు తమంతట తాము వదులుకుంటే తప్ప.. ఎస్‌పీఓ ఆధారంగా ఫైనల్ ప్లేస్‌మెంట్ సొంతం చేసుకోవడం ఖాయం. ఎస్‌పీఓల ద్వారా విద్యార్థులకు ఆయా సంస్థల్లో ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం అందుతుంది. ఇంటర్న్‌షిస్ సమయంలో సంస్థ తీరుతెన్నులు, విధి విధానాలు, మార్కెట్ పరిస్థితులు, వ్యూహ రచన వంటి అంశాలపై నైపుణ్యం లభిస్తుంది. అందుకే ఎస్‌పీఓ ఆఫర్లు ఇచ్చిన అభ్యర్థులకే ఫైనల్ ప్లేస్‌మెంట్ ఆఫర్స్ ఖరారు చేయడం పరిపాటి.

బీఎఫ్ఎస్ఐ హవా

ఈఏడాది ఐఐఎంలతోపాటు, ఇతర బి-స్కూల్స్ ఫైనల్ ప్లేస్‌మెంట్స్‌లో బీఎఫ్ఎస్ఐ(బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్) రంగం హవా కొనసాగడం ఖాయంగా కనిపిస్తోంది. ఎస్‌పీఓల పరంగా నమోదైన గణాంకాలే ఇందుకు నిదర్శనం. ఐఐఎంలలో ఇటీవల నిర్వహించిన సమ్మర్ ప్లేస్‌మెంట్‌ఆఫర్స్‌లో బీఎఫ్ఎస్ఐ రంగం అగ్రస్థానంలో నిలిచింది. ఐఐఎం-కోజికోడ్‌లో 25శాతం; ఐఐఎం-కోల్‌కతలో 26శాతం మేర బీఎఫ్ఎస్ఐ రంగాలకు చెందిన సంస్థల ఎస్‌పీఓలు పెరిగాయి. ఐఐఎం-ఇండోర్‌లో 12శాతం మేరకు బీఎఫ్ఎస్ఐ ఎస్‌పీఓల్లో పెరుగుదల నమోదైంది. మొత్తంగా చూస్తే అన్ని ఐఐఎం క్యాంపస్‌లలోనూ గతేడాది కంటే 30శాతం నుంచి 40శాతం మేర బీఎఫ్ఎస్ఐ రంగంలో అధికంగా ఎస్‌పీఓలు లభించడం విశేషం.

ఆఫర్లు పెంచిన సంస్థలు

2016-18లో బ్యాచ్ విద్యార్థులకు బీఎఫ్ఎస్ఐ సంస్థలు గతేడాది కంటే రెట్టింపు సంఖ్యలో ఎస్‌పీఓలను అందించడం గమనార్హం. ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, డెలాయిట్ ఇండియా, బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్‌వంటి సంస్థలు ఇంటర్న్‌షిప్ ఆఫర్స్ పరంగా 2015-17 బ్యాచ్‌తో పోల్చితే.. 2016-18 బ్యాచ్‌కు దాదాపు 20శాతం అధికంగా ఎస్‌పీఓలను అందజేశాయి. గోల్డ్‌మన్ శాచ్స్, డెయ్చ్ బ్యాంక్ వంటి ప్రముఖ కంపెనీలు కూడా ఎస్‌పీఓల సంఖ్యను గతేడాది కంటే రెట్టింపు చేశాయి. డెయ్చ్ బ్యాంక్ 47 మందికి ఇంటర్న్‌షిప్ ఆఫర్స్ అందించింది.

> గతేడాదికంటే 30 శాతం నుంచి 40 శాతం మేర బీఎఫ్ఎస్ఐ రంగానికి అధికంగా ఆఫర్స్.

స్టయిపండ్ అధికంగానే

బీఎఫ్ఎస్ఐ రంగంలోని సంస్థలు రెండు నెలల వ్యవధిలో ఉండే ఇంటర్న్‌షిప్స్ పొందిన అభ్యర్థులకు అందిస్తున్న స్టయిపండ్ అత్యంత ఆకర్షణీయంగా ఉంది. స్వదేశీ సంస్థలు రూ.లక్ష వరకు, విదేశీ సంస్థలు రూ.రెండు లక్షల వరకు స్టయిపండ్‌ను అందించడమే ఇందుకు నిదర్శనం. ఎస్‌పీఓ పేరుతో ఇంటర్న్‌షిప్‌లో రూ.లక్ష నుంచి రూ.రెండు లక్షల వరకు స్టయిపండ్ అందించే సంస్థలు.. ఫైనల్ ప్లేస్‌మెంట్స్‌లో తమకు అనుకూలమైన అభ్యర్థులు లభిస్తే రూ.30లక్షల నుంచి రూ.40లక్షల వరకు వార్షిక వేతనం ఇవ్వడానికి సైతం వెనుకాడవు.

ప్రొఫైల్స్ ఇవే

బీఎఫ్ఎస్ఐ రంగంలోని సంస్థలు ప్రధానంగా నాలుగు ప్రొఫైల్స్ (విభాగాలు)లోనే ఎస్‌పీఓలను అందించాయి. అవి...

- సేల్స్ అండ్ మార్కెటింగ్
- జనరల్ మేనేజ్‌మెంట్
- డేటాఅనలిటిక్స్, బిగ్‌డేటా
- మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్.

సాంకేతిక నైపుణ్యాలుంటే

మేనేజ్‌మెంట్ విద్యార్థులకు.. తమ రంగానికి అవసరమైన సాంకేతిక నైపుణ్యాలుంటే.. ఆఫర్స్ ఇచ్చేందుకు బీఎఫ్ఎస్ఐ సంస్థలు వెనుకాడటంలేదు. ప్రధానంగా డేటా అనలిటిక్స్, బిగ్ డేటా మేనేజ్‌మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్కిల్స్ ఉన్న అభ్యర్థులకు అగ్రపీఠం లభిస్తోంది. ఇది గత వేసవిలో ఆయా సంస్థలు ఇచ్చిన ఇంటర్న్‌షిప్ ఆఫర్స్‌లో స్పష్టంగా కనిపించింది. బీఎఫ్ఎస్ఐ సంస్థలు మేనేజ్‌మెంట్ విద్యార్థులను ఎంపిక చేసుకునే సమయంలో ప్రధానంగా పరిగణిస్తున్న మరో అంశం.. ఆయా విద్యార్థుల్లో ఉన్న ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్. అభ్యర్థుల ఆటిట్యూడ్, ఆప్టిట్యూడ్, సమస్య పట్ల స్పందించే గుణాలను నిశితంగా పరిశీలిస్తున్నాయి. వీటి ఆధారంగానే ఎస్‌పీఓలు, పీపీఓలు అందించే విషయంలో అచితూచి అడుగేస్తున్నాయి. ఎంపిక చేసుకునే సమయంలోనే..నిర్దిష్టంగా ఒక టాస్క్‌ను ఇచ్చి వాటిని ఏ రీతిలో పరిష్కరించారు? ఎంత సమయం వెచ్చించారు? అనే విషయాలను పరిగణనలోకి తీసుకుంటున్నాయి.

పెరగనున్న వేతనాలు!

- ఈ ఏడాది బీఎఫ్ఎస్ఐ సంస్థలు ఫైనల్ ప్లేస్‌మెంట్స్‌లో ఆకర్షణీయ వేతనాలు అందించే అవకాశముందని అంచనా.
- గతేడాది డొమెస్టిక్ ఆఫర్స్ పరంగా రూ.25 లక్షల సగటు వేతనం నమోదు కాగా.. ఈ ఏడాది ఆ మొత్తం రూ.30 లక్షల వరకు ఉంటుందని భావిస్తున్నారు.
- ఇంటర్నేషనల్ ఆఫర్స్ విషయంలో గతేడాది సగటు వేతనం రూ.50లక్షలు ఉండగా.. ఈ సంవత్సరం ఆ సంఖ్య రూ.70 లక్షలకు చేరే అవకాశముందని అభిప్రాయం.

జనవరిలో ఫైనల్ ప్లేస్‌మెంట్స్

ఐఐఎంలలో ఫైనల్ ప్లేస్‌మెంట్స్ ప్రక్రియ జనవరిలో ప్రారంభం కానుంది. వాస్తవానికి టాప్ కంపెనీలు.. ఐఐటీల్లో డిసెంబర్‌లో మొదలయ్యే క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్స్ తొలి దశలో పాల్గొని..టెక్నికల్ ప్రొఫైల్స్‌కు అభ్యర్థులను ఎంపిక చేసుకుంటాయి. ఆ తర్వాత జనవరి నుంచి ఐఐఎంలలో కోర్ మేనేజ్‌మెంట్ ప్రొఫెషనల్స్ కోసం ప్లేస్‌మెంట్‌కు వస్తాయి. దీన్ని దృష్టిలో పెట్టుకునే ఐఐఎంలు కూడా తమ ప్లేస్‌మెంట్ సీజన్‌ను జనవరిలో ప్రారంభిస్తున్నాయి. విద్యార్థులు సైతం ఆ సమయానికి తమ ప్రాజెక్ట్ వర్క్ పూర్తి చేసుకొని... ఇండస్ట్రీ రెడీ స్కిల్స్‌తో సిద్ధంగా ఉంటారు.

బీఎఫ్ఎస్ఐ రిక్రూట్‌మెంట్స్ అంచనా

- గతేడాదితో పోల్చితే బీఎఫ్ఎస్ఐ ఆఫర్లు రెట్టింపు అయ్యే అవకాశం.
- వార్షిక వేతనాల సగటులో కూడా 30 శాతం మేర పెరుగుదల నమోదుకానుందని అంచనా.
- సగటున రూ.30లక్షలు(డొమెస్టిక్), రూ.70లక్షలు (ఇంటర్నేషనల్)తో ఆఫర్స్ లభించే ఆస్కారం.
- డేటాఅనలిటిక్స్, బిగ్‌డేటా, డేటామేనేజ్‌మెంట్ నైపుణ్యాలున్న విద్యార్థులకు అదనపు ప్రయోజనాలు.

ఇప్పటికే పలు సంస్థల సంప్రదింపులు

ఈసారి ఫైనల్ ప్లేస్‌మెంట్ ప్రక్రియలో కచ్చితంగా బీఎఫ్ఎస్ఐ సంస్థల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థలు సంప్రదింపులు జరిపాయి. క్యాంపస్ డ్రైవ్స్‌లో పాల్గొనేందుకు వివరాలు నమోదు చేసుకున్నాయి. అంతేకాకుండా విద్యార్థుల నుంచి వారు కోరుకుంటున్న నైపుణ్యాలను కూడా తెలియజేశాయి. ప్రధానంగా ప్రాబ్లమ్ సాల్వింగ్, అనలిటికల్ స్కిల్స్‌కు ప్రాధాన్యమిస్తున్నాయి.

– బి.కవితా కుమార్, ఐఐఎం-బి ప్రతినిధి

బులెటిన్ బోర్డ్

ముంబై పోర్ట్ ట్రస్ట్‌లో 20 ఖాళీలు

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్(ఎంబీపీటీ).. క్లాస్-3 కేటగిరీలోని 20 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టు పేరు:** టైపిస్ట్ కమ్ కంప్యూటర్ క్లర్క్.
- **మొత్తం ఖాళీలు:** 20(అన్‌రిజర్వ్‌డ్-8+ ఎస్సీ-1+ ఎస్టీ-6+ ఓబీసీ-5).
- **వేతనం:** రూ.24,389.
- **అర్హతలు:** ఇంటర్మీడియెట్ లేదా తత్సమాన విద్యతోపాటు కంప్యూటర్ అప్లికేషన్స్‌లో సర్టిఫికెట్/ డిప్లొమా/డిగ్రీ.
- **వయస్సు:** 2017 నవంబర్ 1 నాటికి 18-25 ఏళ్ల లోపు ఉండాలి. రిజర్వేషన్ కేటగిరీలకు సడలింపు ఉంటుంది. **ఎంపిక:** రాతపరీక్ష.
- **రాతపరీక్ష విధానం:** దీన్ని ఆబ్జెక్టివ్ విధానంలో 200 మార్కులకు నిర్వహిస్తారు. ఇందులో రీజనింగ్, జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లిష్ లాంగ్వేజ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ అనే నాలుగు విభాగాలు ఉంటాయి. ఒక్కో విభాగం నుంచి 50 ప్రశ్నల చొప్పున మొత్తం 200 ప్రశ్నలు ఇస్తారు. ప్రతి సరైన సమాధానానికి ఒక మార్కు కేటాయిస్తారు. ఒక్కో విభాగానికి 40 నిమిషాల చొప్పున వ్యవధి ఉంటుంది.
- **దరఖాస్తు రుసుం:** ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగ/ఎంబీపీటీ ఉద్యోగులకు రూ.50 (ఇంటిమేషన్ చార్జెస్)+ జీఎస్‌టీ 18శాతం; మిగిలిన కేటగిరీల అభ్యర్థులకు రూ.500(అప్లికేషన్ ఫీ+ఇంటిమేషన్ చార్జెస్)+ జీఎస్‌టీ 18శాతం.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్.
- **దరఖాస్తుకు చివరి తేదీ:** డిసెంబర్ 22, 2017.
- **వెబ్‌సైట్:** www.mumbaiport.gov.in

లోక్‌సభ సెక్రటేరియట్‌లో 25 రీసెర్చ్ ఫెలోషిప్స్

ఫెలోషిప్‌లు

న్యూఢిల్లీలోని లోక్‌సభ సెక్రటేరియట్.. 'స్పీకర్స్ రీసెర్చ్ ఇనిషియేటివ్' ప్రోగ్రామ్ కింద 2018-19 సంవత్సరానికిగాను రీసెర్చ్ ఫెలోషిప్స్ కోసం దరఖాస్తులు కోరుతోంది. ఎంపికైన అభ్యర్థులు పార్లమెంటరీ వ్యవహారాలపై అత్యున్నత ప్రమాణాలతో పరిశోధనలు చేయాల్సి ఉంటుంది.

- **కోర్సు:** రీసెర్చ్ ఫెలోషిప్.
- **మొత్తం ఖాళీలు:** 25 **వ్యవధి:** రెండేళ్లు.
- **ఫెలోషిప్ మొత్తం:** రూ.10లక్షలు+ కంటింజెన్సీ అలవెన్సు రూ.50,000.
- **అర్హతలు:** సోషల్ సైన్స్ విభాగాల్లో మాస్టర్ డిగ్రీతోపాటు రీసెర్చ్ పబ్లికేషన్స్ ప్రచురితమై ఉండాలి. అలాగే పీజీ వరకు మంచి అకడమిక్ బ్యాక్‌గ్రౌండ్ ఉండాలి.
- **వయస్సు:** 25-70 ఏళ్ల లోపు ఉండాలి. **ఎంపిక:** ఇంటర్వ్యూ.
- **దరఖాస్తు విధానం:** ఈ మెయిల్- **sricell-lss@sansad.nic.in** ద్వారా దరఖాస్తు చేసుకోవాలి (లేదా) నిర్దేశిత విధానంలో వివరాలు నింపిన దరఖాస్తు పత్రం హార్డ్‌కాపీని 'ది డైరెక్టర్, లోక్‌సభ సెక్రెటేరియట్, రూమ్.నెం. ఎఫ్-121, పార్లమెంటరీ లైబ్రరీ బిల్డింగ్, న్యూఢిల్లీ-110001' చిరునామాకు గడువులోగా పంపాలి.
- **దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 10, 2018.
- **వెబ్‌సైట్:** www.loksabha.nic.in, www.sri.nic.in

ఏసీఎస్ఐఆర్- సమ్మర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ 2018

అకాడమీ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇన్నోవేటివ్ రీసెర్చ్(ఏసీఎస్ఐఆర్).. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సమ్మర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ 2018లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. దీనిద్వారా దేశవ్యాప్తంగా ఉన్న సీఎస్ఐఆర్-ల్యాబ్స్‌లో ప్రసిద్ధ శాస్త్రవేత్తలతో కలసి పనిచేసే అవకాశం లభిస్తుంది. అలాగే ఫెలోషిప్ లభిస్తుంది.

- **ప్రోగ్రాం పేరు:** డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సమ్మర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ 2018.
- **ఫెలోషిప్:**రూ.25,000. **మొత్తం సీట్లు:**20.
- **శిక్షణ వ్యవధి:** 2 నెలలు(మే-ఆగస్టు మధ్యలో).
- **అర్హతలు:** బీఈ/బీటెక్/తత్సమాన విద్యలో మూడో సంవత్సరం (లేదా) ఎంఎస్సీ/ఎంఈ/ఎంటెక్/తత్సమాన విద్యలో ప్రథమ సంవత్సరం(లేదా) ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ/ఎంఈ/ఎంటెక్/తత్సమాన విద్యలో మూడో సంవత్సరం చదువుతుండాలి.
- **ఎంపిక:** స్క్రీనింగ్, ఇంటర్వ్యూ.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్.
- **దరఖాస్తుకు చివరి తేదీ:** డిసెంబర్ 31, 2017.
- **వెబ్‌సైట్:** acsir.res.in

సాక్షి బిజినెస్
గురువారం 7-12-2017
WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు (శుక్రవారం రాత్రి 11:30 కు)

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
205 ▼	74 ▼
32,597	10,044

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు

నాస్‌డాక్	6,739	▼ 23
డోజోన్స్	24,162	▼ 18
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,343	▲ 16
డాక్స్	12,923	▼ 125
షాంఘై	3,294	▼ 10
నికాయ్	22,177	▼ 445

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			• కొనుగోలు	• అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	58.63	67.98
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	87.93	88.10
€	యూరో	ఎస్‌బీఐ	77.52	77.68
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	58.02	58.13
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	49.90	49.99
S$	సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	48.42	48.52
SAR	సౌదీ రియాల్	ఫామస్‌కుక్	15.54	18.43
UAE D	యూఏఈ దిర్హామ్	ఫామస్‌కుక్	15.91	18.60
¥	చైనా యువాన్	ఫామస్‌కుక్	6.88	11.15

రేట్లలో మార్పుల్లేవు



ముంబైలోని ఆర్‌బీఐ ప్రధాన కార్యాలయంలో పాలసీ రేట్లు ప్రకటిస్తున్న ఆర్‌బీఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్, డిప్యూటీ గవర్నర్లు, డైరెక్టర్లు.

- ముగిసిన ఆర్‌బీఐ పాలసీ సమీక్ష
- కీలక రేట్లు యథాతథం
- రెపో రేటు 6 శాతం
- రివర్స్ రెపో 5.75 శాతం
- జీడీపీ అంచనాలూ 6.7 శాతంగానే కొనసాగింపు
- ద్రవ్యోల్బణం అంచనాలు 4.3-4.7శాతానికి పెంపు

ముంబై: పెరుగుతున్న చమురు ధరలు, ఇతర అంశాల నేపథ్యంలో ద్రవ్యోల్బణం ఒత్తిళ్లను దృష్టిలో ఉంచుకుని ఆర్‌బీఐ మానిటరీ పాలసీ (ఎంపీసీ) కమిటీ సంచలనాలకు పోకుండా సాదాసీదాగా ద్రవ్యపరపతి విధాన సమీక్షను ముగించేసింది. వడ్డీ రేట్లు తగ్గించాలన్న ప్రభుత్వ, పరిశ్రమ డిమాండ్లను ప్రస్తుతానికి పక్కనపెట్టేసి కఠిన విధానానికే కట్టుబడింది. కీలకమైన రెపో రేటును 6 శాతంగా, రివర్స్ రెపోను 5.75 శాతంగా కొనసాగిస్తూ తాజా నిర్ణయాలను ప్రకటించింది. దీంతో రుణాలపై వడ్డీ రేట్లు మరింత తగ్గే అవకాశాలకు దాదాపుగా తలుపులు మూసుకున్నట్టే అయింది. సెప్టెంబర్ త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధి రేటు 6.3 శాతంగానే నమోదు కాగా, పూర్తి ఆర్థిక సంవత్సరానికి 6.7 శాతంగా ఉండొచ్చన్న గత అంచనాలకే ఆర్‌బీఐ కట్టుబడి ఉంది. ఆర్‌బీఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ అధ్యక్షతన ఆరుగురు సభ్యులతో మంగళ, బుధవారాల్లో జరిగిన ఎంపీసీ సమావేశం ఈ మేరకు నిర్ణయాలు తీసుకుంది. ఆరుగురు సభ్యుల్లో రవీంద్ర హెచ్ ఢోలాకియా మాత్రం రెపో రేటును పావుశాతం తగ్గింపునకు ఓటేశారు. వృద్ధికి మద్దతుగా ఉండేందుకు గాను మధ్య కాలానికి వినియోగ ధరల ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి (ప్లస్ లేదా మైనస్ 2) పరిమితం చేయాలన్న లక్ష్యాన్ని సాధించడమే తాజా నిర్ణయాల వెనుకనున్న ఉద్దేశంగా ఆర్‌బీఐ పేర్కొంది.

ద్రవ్యోల్బణానికే ప్రథమ ప్రాధాన్యం

ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి పరిమితం చేయాలన్న లక్ష్యానికే ఆర్‌బీఐ కట్టుబడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయార్ధానికి ద్రవ్యోల్బణం 4.3-4.7 శాతంగా ఉండొచ్చని తెలిపింది. ద్రవ్యోల్బణం అక్టోబర్-మార్చి కాలానికి 4.2-4.6 శాతంగానే ఉండొచ్చన్న అంచనాలను అక్టోబర్‌లో జరిగిన పాలసీ సమావేశంలో ఆర్‌బీఐ వ్యక్తం చేసింది. అయితే, అంతర్జాతీయ మార్కెట్లో పెరుగుతున్న ముడి చమురు ధరలు, ఏడో వేతన కమిషన్ సిఫారసులతో ద్రవ్యోల్బణంపై పడే ఒత్తిళ్లను పరిగణనలోకి తీసుకుని తాజాగా సవరణలు చేసింది.

జీడీపీ వృద్ధి 6.7 శాతం

జీడీపీ వృద్ధి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 6.7 శాతంగానే ఉంటుందన్న అంచనాలను ఆర్‌బీఐ మార్చలేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్‌లో వృద్ధి 5.7 శాతంతో మూడేళ్ల కనిష్ట స్థాయికి పడిపోగా, రెండో క్వార్టర్లో 6.3 శాతంగా ఉంది. రెండో క్వార్టర్లో వృద్ధి రేటు గత అక్టోబర్ సమావేశంలో వేసిన అంచనాల కంటే తక్కువగా ఉండడానికి ఇటీవలే పెరిగిన చమురు ధరల ప్రభావం కంపెనీల మార్జిన్లపై, గ్రాస్ వ్యాల్యూ యాడెడ్(జీవీఏ)పై ప్రభావం చూపి ఉండొచ్చని ఆర్‌బీఐ పేర్కొంది. రియల్ ఎస్టేట్ రంగంలో మందగమనం ఉన్నప్పటికీ, సేవలు, ఇన్‌ఫ్రా రంగాల్లో డిమాండ్ పుంజుకోవచ్చని పేర్కొంది.

డెబిట్ కార్డు లావాదేవీలకు బూస్ట్!

డిజిటల్ చెల్లింపులను మరింతగా పెంచే దిశగా ఆర్‌బీఐ డెబిట్ కార్డు లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్)లో మార్పులు చేసింది. చిన్న, పెద్ద వర్తకులకు వేర్వేరుగా రేట్లను నిర్ణయించింది. డెబిట్, క్రెడిట్ కార్డు సేవలకు గాను వర్తకుల నుంచి బ్యాంకులు వసూలు చేసే చార్జీనే ఎండీఆర్‌గా వ్యవహరిస్తారు. వార్షిక టర్నోవర్ రూ.20లక్షల్లోపు ఉన్న వర్తకులకు ఎండీఆర్ చార్జీని 0.40 శాతంగా ఖరారు చేసింది. వార్షిక టర్నోవర్ రూ.20 లక్షలకు మించి ఉన్న వ్యాపారులకు ఎండీఆర్ చార్జీలు లావాదేవీ విలువలో 0.90 శాతంగా ఉంటాయి.

ముఖ్యాంశాలు

- రెపో రేటు 6 శాతం.
- రివర్స్ రెపో రేటు 5.75 శాతం.
- ద్రవ్యలోటుపై తస్మాత్ జాగ్రత్త...
- 2017-18 జీడీపీ వృద్ధి అంచనా 6.7 శాతం.
- ఎంపీసీ నిర్ణయాలకు ఐదుగురు సభ్యులు ఆమోదం తెలువగా ఒకరు వ్యతిరేకించారు.
- తదుపరి ఆర్‌బిఐ ఎంపీసీ సమీక్షా సమావేశం వచ్చే ఏడాది ఫిబ్రవరి 6, 7 తేదీల్లో జరగనుంది.

వృద్ధికి మెరుగైన అవకాశాలు: పటేల్



సాధారణంగా సీజన్ వారీ ఆహార ధరలు మోస్తరు స్థాయిలో ఉండొచ్చని, ఇటీవల తగ్గించిన జీఎస్టీ రేట్లు ఒత్తిళ్లను కొంత మేర తగ్గించొచ్చని ఎంపీసీ భావిస్తోంది. తన తటస్థ విధానాన్ని కొనసాగిస్తూనే ద్రవ్యోల్బణం, వృద్ధిపై వచ్చే గణాంకాలను జాగ్రత్తగా గమనిస్తుంది. ఇటీవలి పరిణామాల (ప్రభుత్వ చర్యలు)తో వృద్ధికి మంచి అవకాశాలున్నాయి''

– ఉర్జిత్ పటేల్, ఆర్‌బీఐ గవర్నర్

అంచనాలకు అనుగుణంగానే...



దేశీయ బ్యాంకుల విదేశీ సబ్సిడరీలు ఏఏఏ- రేటింగ్ కలిగిన కార్పొరేట్ సంస్థలకు రీఫైనాన్స్ చేసేందుకు అనుమతించడం వల్ల బ్యాంకులు నాణ్యమైన అసెట్స్ (ఖాతాలు)ను నిలబెట్టుకునేందుకు వీలు కల్పిస్తుంది. పాలసీ రేట్లలో మార్పుల్లేకపోవడం అంచనాలకు అనుగుణంగానే ఉంది.

– రజనీష్‌కుమార్, ఎస్‌బీఐ ఎండీ

తగిన నిర్ణయం...



సంస్కరణలు, బ్యాంకులకు రీక్యాపిటలైజేషన్ వంటి చర్యల కారణంగా వృద్ధి మరింత మెరుగయ్యే అవకాశాలను పరిగణనలోకి తీసుకుంది. లిక్విడిటీ కార్యాచరణపై ఆర్‌బీఐ స్పష్టత స్వాగతించతగ్గది. అవసరమైతే లిక్విడిటీని సర్దుబాటు చేసేందుకు, పెంచేందుకు ఆర్‌బీఐ సిద్ధంగా ఉంది''

– చందా కొచర్, ఐసీఐసీఐ బ్యాంకు సీఈవో

పన్నులు తగ్గించండి.. ప్రోత్సాహకాలివ్వండి

ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీకి కార్పొరేట్ల వినతి



న్యూఢిల్లీ: కార్పొరేట్ పన్ను తగ్గించాలని, పెట్టుబడులకు మరిన్ని ప్రోత్సాహకాలు ఇవ్వాలని దేశీ కార్పొరేట్ వర్గాలు కేంద్రాన్ని కోరాయి. ప్రస్తుతం 30 శాతం దాకా ఉన్న కార్పొరేట్ ట్యాక్స్‌ను 18-25 శాతానికి తగ్గించాలని పేర్కొన్నాయి. బడ్జెట్ ముందస్తు సమాలోచనల్లో భాగంగా కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీతో బుధవారం భేటీ అయిన సందర్భంగా కార్పొరేట్లు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. అలాగే జీఎస్‌టీ రీఫండ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఎగుమతి సంస్థల ప్రతినిధులు కోరారు. ఎగుమతి ఆదాయాలపై పన్ను మినహాయింపులు లేదా తక్కువ లెవీ విధింపు అంశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేట్ ట్యాక్స్ రేటును 25 శాతానికి తగ్గిస్తామంటూ జైట్లీ గతంలోనే హామీ ఇచ్చారని, ఈ బడ్జెట్‌లో దాన్ని నెరవేరుస్తారని ఆశిస్తున్నామని ఫిక్కీ ప్రెసిడెంట్ పంకజ్ పటేల్ పేర్కొన్నారు. కార్పొరేట్ ట్యాక్స్ అత్యధికంగా ఉన్న దేశాల్లో భారత్ కూడా ఒకటని, ఈ నేపథ్యంలో దీన్ని తగ్గించాలని కోరినట్లు సీఐఐ ప్రెసిడెంట్ శోభన కామినేని చెప్పారు.

మార్కెట్‌లోకి 'అపాచీ ఆర్ఆర్ 310'



'అపాచీ ఆర్ఆర్ 310' బైక్‌ను ఆవిష్కరిస్తున్న టీవీఎస్ మోటార్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ వేణు, సంస్థ ప్రెసిడెంట్, సీఈవో కె.ఎన్.రాధాకృష్ణన్

చెన్నై: ప్రముఖ వాహన కంపెనీ 'టీవీఎస్ మోటార్' తాజాగా సూపర్ ప్రీమియం బైక్స్ విభాగంలోకి ఎంట్రీ ఇచ్చింది. 'అపాచీ ఆర్ఆర్ 310' పేరుతో సరికొత్త స్పోర్ట్స్ బైక్‌ను మార్కెట్‌లో ఆవిష్కరించింది. దీని ధర రూ.2.05 లక్షలు (ఎక్స్‌షోరూమ్). అపాచీ ఆర్ఆర్ 310లో 4 స్ట్రోక్, 4 వాల్వ్స్, సింగిల్ సిలిండర్, రివర్స్ ఇన్‌క్లైన్డ్, 312 సీసీ ఇంజిన్‌ను అమర్చినట్లు కంపెనీ తెలిపింది. ఇందులో ట్విన్ ప్రొజెక్టర్ హెడ్ ల్యాంప్స్, డ్యూయెల్ చానల్ ఏబీఎస్, డిస్క్ బ్రేక్స్, ఫుల్ డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ ప్యానెల్, ఎల్ఈడీ టెయిల్ లైట్, ఎల్ఈడీ టర్న్ సిగ్నల్స్, హై క్వాలిటీ స్విచ్‌గేర్, అప్‌సైడ్ డౌన్ ఫ్రంట్ ఫోర్క్స్, ఎలక్ట్రానిక్ ఫ్యూయెల్ ఇంజెక్షన్, 6-స్పీడ్ గేర్‌బాక్స్ వంటి పలు ప్రత్యేకతలున్నాయని వివరించింది. ఎరుపు, నలుపు రంగుల్లో లభ్యం కానున్న ఈ బైక్ గరిష్ట వేగం గంటకు 163 కిలోమీటర్లని పేర్కొంది. కాగా ఈ నెల చివరకు ఈ బైక్స్ రోడ్లపై పరిగెత్తనున్నాయి. టీవీఎస్ మోటార్ కంపెనీ 500 సీసీలోపు విభాగంలో బైక్స్ తయారీ కోసం 2013 ఏప్రిల్‌లో బీఎండబ్ల్యూ మోటొరాడ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. ఒప్పందంలో భాగంగా రూపొందిన తొలి బైక్ ఇదే.

త్వరలో అపాచీ 160 సీసీలో కొత్త వెర్షన్: అపాచీ 160 సీసీలో త్వరలో అప్‌డేటెడ్ వేరియంట్‌ను మార్కెట్‌లోకి తెస్తామని జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ వేణు తెలిపారు.

సాక్షి బిజినెస్ వెబ్‌సైట్‌లో...


- బిట్ కాయిన్ ఎందుకు దండగ ! ఈ షేర్లు ఉండగ..!!
- కరెక్షన్‌లో కొనుగోళ్లు చేయండి
- ఎన్‌పీఎస్‌లో రాబడులు ఎంత ?
- ఈపీఎఫ్ సభ్యుల పేర్లు, ఇతర వివరాల్లో మార్పులు ఆన్‌లైన్‌లోనే
- కేపీఐటీకి బ్రోకరేజ్ సంస్థల బూస్ట్

మరిన్ని ఆసక్తికర కథనాలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం..
WWW.SAKSHIBUSINESS.COM
SAKSHIBUSINESS యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

ద్రవ్యోల్బణం... మోడీ ప్రభుత్వానికి ఇప్పుడిదే పరీక్ష!

2014 మే నెలలో మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత వినియోగ సూచీ ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం భారీగానే 8.33 శాతంగా ఉండేది. 2017 జూన్ నాటికి ఏకంగా 1.54 శాతం స్థాయికి పడిపోయింది. ఇదే కాలంలో ఆహార ద్రవ్యోల్బణం 8.89 స్థాయి నుంచి 0.61 శాతానికి చేరువయ్యింది. అంతర్జాతీయంగా చమురు ధరలు ఈ ఏడాది భారీగా పడిపోవడం దీనికి కారణం. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక దశలో బ్రెంట్ క్రూడ్ బేరల్ ధర 44.50 డాలర్ల దిగువ స్థాయిని సైతం చూసింది. ఈ దన్నుతో ప్రభుత్వం ధరల కట్టడికి తీసుకుంటున్న చర్యలూ ఫలించాయి. 2 ప్లస్ లేదా మైనస్‌తో 4 శాతం వద్ద ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయాలని ప్రభుత్వం, ఆర్‌బీఐ నిర్దేశించుకున్నాయి. ఆయా అంశాల నేపథ్యంలో... ఆర్‌బీఐ రెపో రేటును 2017 ఆగస్టు నాటికి ఏడేళ్ల కనిష్ట స్థాయి 6 శాతానికి తగ్గించింది. ఇప్పుడు మళ్లీ పరిస్థితి మారిపోయింది. క్రూడ్ ధర మూడేళ్ల గరిష్ట స్థాయిలను (64.65 డాలర్లు) చూస్తున్నాయి. ఇదే ధోరణి కొనసాగితే, ఇకపై మోదీ సర్కారుకు ఇది పెద్ద పరీక్షే. ద్రవ్యోల్బణం భయాలతో ఇప్పుడు ఆర్‌బీఐ రేట్ల తగ్గింపుకు నో అంటోంది. ఈ విషయంలో ప్రభుత్వ, పారిశ్రామిక వర్గాల ఒత్తిడికీ తలొగ్గడం లేదు. అక్టోబర్‌లో ద్రవ్యోల్బణం ఏడు నెలల కనిష్ట స్థాయి 3.58 శాతంగా నమోదయ్యింది. వచ్చే ఆరు నెలల్లో 4.7 శాతం వరకూ పెరుగుతుందన్నది ఆర్‌బీఐ తాజా అంచనా.

2014 నుంచీ రిటైల్ ద్రవ్యోల్బణం కదలికలు...



డిస్కౌంట్లు కేక.. కారు చౌక

కార్లపై భారీగా డిస్కౌంట్లిస్తున్న కంపెనీలు ◆ రూ.25,000-8.85 లక్షల శ్రేణిలో ఆఫర్లు ◆ ఇప్పుడు కొనండి... తర్వాత చెల్లించండి తరహా స్కీమ్‌లు

కార్ల కంపెనీలు.. డీలర్లు అందిస్తున్న డిస్కౌంట్లు, ఆఫర్లు కేక పుట్టిస్తున్నాయి. కొత్త ఏడాది కొత్త మోడల్ కొనుక్కోవచ్చంటూ కొనుగోలుదారులు ఈ నెలలో కార్ల కొనుగోళ్లను వాయిదా వేస్తారు. వారిని ఆకర్షించడం, సంవత్సరాంత నిల్వలను తగ్గించుకోవడం లక్ష్యాలుగా కార్ల కంపెనీలు భారీ డిస్కౌంట్లు ఆఫర్ చేస్తున్నాయి. వీటితో పాటు ఉచిత బీమా, ఎక్స్చేంజ్ బోనస్‌లు, తక్కువ వడ్డీరేట్లకే రుణాలు, యాక్సెసరీలు ఉచితంగా అందించడం, వార్షిక మెయింటెనెన్స్ కాంట్రాక్టుల్లో కూడా డిస్కౌంట్లనివ్వడం, బంగారు నాణేలు, హాలిడే ట్రిప్‌లు ఆఫర్ చేయడం, ఉచిత ఈఎంఐ వంటి ఆఫర్లను డీలర్లు అందిస్తున్నారు. కొన్ని కంపెనీలు 'ఇప్పుడు కొనండి తర్వాత చెల్లించండి' అంటూ ఆకర్షణీయమైన ఆఫర్లు తెచ్చాయి. ప్రాంతాన్ని బట్టి, డీలర్‌ను బట్టి డిస్కౌంట్లు, ఆఫర్లు మారుతుంటాయి. మీకు కనుక బేరమాడే శక్తి బాగా ఉంటే మరింతగా డిస్కౌంట్లు, ఆఫర్లు పొందే అవకాశాలూ ఉన్నాయి. ఏతావాతా రూ.25,000 నుంచి రూ.8.85 లక్షల రేంజ్‌లో డిస్కౌంట్లను కార్ల కంపెనీలు ఆఫర్ చేస్తున్నాయి. ఈ డిస్కౌంట్లు, ఆఫర్లపై సాక్షి బిజినెస్ స్పెషల్ స్టోరీ...



మారుతీ డిస్కౌంట్ రూ.90,000 వరకూ..

భారత్‌లో అతి పెద్ద కార్ల కంపెనీ మారుతీ సుజుకీ, తన మోడళ్లపై భారీగానే డిస్కౌంట్లను, ఆఫర్లను అందిస్తోంది. ఆల్టో, వ్యాగన్‌ఆర్, స్విఫ్ట్, సియాజ్, సెలెరియో, ఇగ్నిస్, ఎర్టిగ తదితర మోడళ్లపై ఆ కంపెనీ పెద్ద స్థాయిలోనే డిస్కౌంట్లనందిస్తోంది. స్విఫ్ట్‌పై రూ.35,000 వరకూ, సియాజ్ డీజిల్ మోడళ్లపై రూ.90,000 వరకూ డిస్కౌంట్లను ఆఫర్ చేస్తోంది. అయితే బాగా అమ్ముడయ్యే బాలెనో, బ్రెజా, డిజైర్ వంటి మోడళ్లపై ఈ కంపెనీ ఎలాంటి డిస్కౌంట్లను ఇవ్వడం లేదు.

హ్యుందాయ్ డిసెంబర్ డిలైట్..

కొరియా కంపెనీ హ్యుందాయ్ ఏకంగా డిస్కౌంట్ల కోసమే ప్రత్యేకంగా డిసెంబర్ డిలైట్ పేరుతో ఒక స్కీమ్‌నే ప్రకటించింది. బాగా అమ్ముడయ్యే స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్.. క్రెటాకు మినహా దాదాపు అన్ని మోడళ్లపై ఈ కంపెనీ డిస్కౌంట్లనందిస్తోంది. గ్రాండ్ ఐ10పై రూ.90,000 వరకూ, ఇలీట్ ఐ20పై రూ.55,000 వరకూ డిస్కౌంట్లనందిస్తోంది. అన్ని వేరియంట్లపై రూ.10,000 విలువైన ఇన్సూరెన్స్ సిస్టమ్‌ను ఆఫర్ చేస్తోంది.

హోండా కార్స్.. ఉచితంగా ఏడాది బీమా

హోండా కార్స్ ఇండియా.. సిటీ కారు కొనుగోలు చేస్తే, ఏడాది బీమాను ఉచితంగా అందిస్తోంది. సీఆర్-వీ మోడల్‌పై లక్ష నుంచి రూ.1.5 లక్షల వరకూ డిస్కౌంట్‌నిస్తోంది. ఇక జాజ్ కారు కొంటే రూ.30,000 తగ్గింపు లభిస్తుంది. ఏడాది బీమా కూడా ఉచితంగా అందుతుంది. ఒక్క డబ్ల్యూఆర్‌వీ మోడల్‌పై మాత్రం ఎలాంటి తగ్గింపులు లేవు.

టాటా మోటార్స్ తగ్గింపు రూ.1.87 లక్షల వరకూ

టాటా మోటార్స్ కంపెనీ రూ.26,000-రూ.1.87 లక్షల వరకూ డిస్కౌంట్లను ఆఫర్ చేస్తోంది. టియాగో, హెక్సాలపై రూ.78,000 వరకూ తగ్గింపులు ఇస్తోంది. మరోవైపు రూ. ఒక్క రూపాయి డౌన్ పేమెంట్‌గా చెల్లించి టాటా కార్లను సొంతం చేసుకునే ఆకర్షణీయ స్కీమ్‌ను ఆఫర్ చేస్తోంది. టాటా ఇండిగో ఈ-సీఎస్ మోడల్‌పై రూ.1.87 లక్షల వరకూ డిస్కౌంట్‌ను ఆఫర్ చేస్తుండటంతో ఈ కారు ధర రూ.3,15,000కు తగ్గింది. కొనుగోలుదారుడు ఎవరైనా పేటీఎమ్ ద్వారా చెల్లింపులు జరిపితే అదనంగా మరో రూ.10,000 తగ్గింపు లభిస్తుంది. అంటే ఈ కారు రూ.3.05 లక్షలకే లభిస్తుంది.

జర్మనీ

లగ్జరీ కంపెనీ ఆడి కూడా తగ్గింపుల విషయంలో ఏ మాత్రం తగ్గట్లేదు. ఈ కంపెనీ ఏ3, ఏ4, ఏ6, క్యూ3 మోడళ్ల ధరలను రూ.3 లక్షల నుంచి రూ.8.85 లక్షల రేంజ్‌లో తగ్గించింది. ఆడి రష్ పేరుతో ఒక కొత్త ఆకర్షణీయమైన స్కీమ్‌ను కూడా అందుబాటులోకి తెచ్చింది. ఆడి కార్లను ఈ నెలలో కొనుగోలు చేసి 2019 నుంచి ఈఎమ్ఐలు చెల్లించేలా ఈ స్కీమ్‌ను డిజైన్ చేసింది. ఆడి కంపెనీ లాగానే స్కోడా ఇండియా కూడా ఇప్పుడు కొనండి, తర్వాత చెల్లించండి పేరుతో ఒక ఆకర్షణీయమైన స్కీమ్‌ను ఆఫర్ చేస్తోంది. కొంత డౌన్ పేమెంట్ చెల్లించి కారును కొనుగోలు చేసిన ఏడాది తర్వాత ఈఎంఐలు చెల్లించే వెసులుబాటు ఈ స్కీమ్ ఇస్తోంది.

ఆడి తగ్గింపులు రూ.3 లక్షలు - 8.85 లక్షల రేంజ్‌లో..

ఫోక్స్‌వ్యాగన్ రాయితీ రూ.1.1 లక్షల వరకూ

జర్మనీ కార్ల కంపెనీ ఫోక్స్‌వ్యాగన్ రూ.1.1 లక్షల వరకూ డిస్కౌంట్ నందిస్తోంది. పోలో కారు కొనుగోలు చేస్తే నగదు డిస్కౌంట్‌తో పాటు, ఎక్స్చేంజ్ బోనస్ కూడా కలుపుకొని రూ.60,000 వరకూ తగ్గింపు లభిస్తుంది. వెంటో మోడల్‌కు అయితే రూ.90,000 నగదు డిస్కౌంట్‌ను అందిస్తోంది.

తక్కువ రేటుకే రెనో రుణాలు..

ఫ్రెంచ్ కార్ల కంపెనీ రెనో రూ.10,000 విలువైన ఉచిత యాక్సెసరీలు అందిస్తోంది. క్విడ్ కార్ల కొనుగోళ్ల కోసం 7.99 శాతానికే రుణాలందిస్తోంది. డస్టర్ ఏఎమ్‌టీపై రూ.90,000 క్యాష్ డిస్కౌంట్‌తో పాటు ఏడాదిపాటు ఉచిత బీమాను అందిస్తోంది.



పత్తి (వరంగల్, (వ్యాపారస్తులు)
రూ.4,050 (కనిష్టం)
రూ.4,650 (గరిష్టం)

మిర్చి (వరంగల్, తేజ)
రూ.3,200(కనిష్టం)
రూ.7,611 (గరిష్టం)

పసుపు (నిజామాబాద్, కొమ్ము)
రూ.4,006 (కనిష్టం)
రూ.7,919 (గరిష్టం)

ఉల్లి (కర్నూలు)
రూ.1,800 (కనిష్టం)
రూ.4,150 (గరిష్టం)

చక్కెర (చెన్నై)
రూ.3,900

బియ్యం (కరీంనగర్)
రూ.3,800
(హెచ్‌ఎంటీ)

కందిపప్పు (చెన్నై)
రూ.6,900

సుబాబులు (కృష్ణా)
రూ.4,400
(టన్నుకు)

ఆయిల్ పామ్
(పశ్చిమ గోదావరి)
రూ.8,222

మంగళూరు వాసికి
మలబార్ మెగా బంపర్ ప్రైజ్



మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తాజాగా మెగా బంపర్ ప్రైజ్ విజేతను ప్రకటించింది. మంగళూరుకు చెందిన జాక్వెలిన్ కెరోలిన్ విజేతగా నిలిచారు. ఈమె బెంగళూరులో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రముఖ నటి తమన్నా భాటియా చేతుల మీదుగా ఐదు కేజీల బంగారాన్ని బహుమతిగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

భారత్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్‌లో
విదేశీ వాటా పెంపు

ముంబై: సూక్ష్మ రుణ సంస్థ, భారత్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ కంపెనీలో విదేశీ ఇన్వెస్టర్లు...వారి వాటాను పెంచుకోవడానికి భారత రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) అనుమతిచ్చింది. భారత్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ కంపెనీలో పోర్ట్‌ఫోలియో ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్ కింద విదేశీ ఇన్వెస్టర్ల వాటా నిర్దేశిత పరిమితి కంటే తక్కువకు చేరిందని ఆర్‌బీఐ వివరించింది. అందుకే ఈ కంపెనీ షేర్ల కొనుగోళ్లకు సంబంధించి ఆంక్షలను తక్షణం తొలగిస్తున్నామని పేర్కొంది.

ఆర్‌కామ్‌పై
ఫిచ్ రేటింగ్స్ ఉపసంహరణ



న్యూఢిల్లీ: అంతర్జాతీయ క్రెడిట్ రేటింగ్ సంస్థ, ఫిచ్.. ఆర్‌కామ్ రేటింగ్స్‌ను ఉపసంహరించింది. వాణిజ్యపరమైన కారణాల వల్ల ఆర్‌కామ్ రేటింగ్స్‌ను ఉపసంహరిస్తున్నామని ఫిచ్ సంస్థ తెలిపింది. అంతేకాకుండా ఆర్‌కామ్‌పై ఎలాంటి విశ్లేషణాత్మక కవరేజ్‌ను ఇవ్వబోమని వివరించింది. కాగా సింగపూర్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్టైన తమ బాండ్లకు గతంలో ఇచ్చిన 'సి' రేటింగ్‌ను ఫిచ్ సంస్థ ఉపసంహరించిందని ఆర్‌కామ్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు నివేదించింది.పలు ప్రతికూల వార్తలతో గత నాలుగు ట్రేడింగ్ సెషన్లలో పతనమవుతున్న ఆర్‌కామ్ షేర్ ఫిచ్ రేటింగ్స్ ఉపసంహరణ నేపథ్యంలో బుధవారం కూడా నష్టపోయింది.

సెన్సెక్స్ 205 పాయింట్లు డౌన్

మార్పుల్లేని ఆర్‌బీఐ పాలసీ నేపథ్యం

- ద్రవ్యోల్బణ అంచనాల పెంపు
- వడ్డీరేట్ల ప్రభావిత షేర్లకు నష్టాలు
- బలహీనంగా అంతర్జాతీయ సంకేతాలు
- 205 పాయింట్ల పతనంతో 32,597కు సెన్సెక్స్
- 74 పాయింట్ల నష్టంతో 10,044కు నిఫ్టీ

ఆర్‌బీఐ కీలక రేట్లను యథాతథంగా ఉంచినప్పటికీ, ద్రవ్యోల్బణం అంచనాలను పెంచడంతో బుధవారం స్టాక్ మార్కెట్ నష్టాల్లో ముగిసింది. స్టాక్ సూచీల నష్టాలు రెండో రోజూ కొనసాగాయి. డాలర్‌తో రూపాయి మారకం క్షీణించడం, అంతర్జాతీయ సంకేతాలు బలహీనంగా ఉండటం, గుజరాత్ ఎన్నికల్లో బీజేపీ విజయం సునాయాసం కాదన్న మీడియా వార్తలు కూడా ప్రతికూల ప్రభావం చూపించాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 205 పాయింట్లు నష్టపోయి 32,597 పాయింట్ల వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 74 పాయింట్లు నష్టపోయి 10,044 పాయింట్ల వద్ద ముగిశాయి. సెన్సెక్స్ ఆరు వారాల, నిఫ్టీ ఎనిమిది వారాల కనిష్టానికి పడిపోయాయి. ఐటీ మినహా అన్ని రంగాల సూచీలు నష్టపోయాయి.



లోహ షేర్లు విలవిల...

అంతర్జాతీయ మార్కెట్లో కమోడిటీల ధరలు తగ్గడంతో లోహ షేర్లు పతనమయ్యాయి. ఇంట్రాడేలో 6-19 శాతం రేంజ్‌లో పతనమైన .నాల్కో, వేదాంత, ఎంఓఐఎల్, హిందాల్కో, సెయిల్ హిందుస్తాన్ జింక్, కోల్ ఇండియా, టాటా స్టీల్ తదితర లోహ షేర్లు చివరకు 4 శాతం వరకూ నష్టాల్లో ముగిశాయి. ఆర్‌బీఐ కీలక రేట్లను తగ్గించకపోవడంతో గృహ, వాహన రుణాలపై వడ్డీరేట్లు తగ్గుతాయనే అంచనాలు తల్లకిందులయ్యాయి. దీంతో వడ్డీరేట్ల ప్రభావిత షేర్లు-బ్యాంకింగ్, రియల్టీ, వాహన షేర్లు నష్టపోయాయి. ఎస్‌బీఐ 2.2 శాతం, పంజాబ్ నేషనల్ బ్యాంక్ 2.2 శాతం, బ్యాంక్ ఆఫ్ బరోడా 2.2 శాతం, కోటక్ మహీంద్రా బ్యాంక్ 0.06 శాతం, యస్ బ్యాంక్ 0.76 శాతం, చొప్పున నష్టపోయాయి. గోద్రెజ్ ప్రాపర్టీస్ 1.5 శాతం, ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ 2.2 శాతం, ఒబెరాయ్ రియల్టీ 0.62 శాతం చొప్పున క్షీణించాయి. మహీంద్రా అండ్ మహీంద్రా 1.3 శాతం, టాటా మోటార్స్ 1.3 శాతం, బజాజ్ ఆటో 1.6 శాతం చొప్పున పడిపోయాయి.

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	3,423
ఎన్ఎస్ఈ (ఈక్విటీ)	25,481
ఎన్ఎస్ఈ (డెరివేటివ్స్)	6,77,445
ఎఫ్ఐఐ	-1,218
డీఐఐ	995

అయిదేళ్లలో రెండింతల సామర్థ్యం
ఎన్‌ఎండీసీ చైర్మన్ బైజేంద్ర కుమార్



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: మైనింగ్ రంగ సంస్థ ఎన్‌ఎండీసీ 2022 నాటికి 6.7 కోట్ల టన్నుల ఉత్పత్తిని చేరుకోవాలని లక్ష్యంగా చేసుకుంది. 2016-17లో 3.4 కోట్ల టన్నుల ముడి ఇనుము ఉత్పత్తి చేసినట్టు సంస్థ చైర్మన్ ఎన్.బైజేంద్ర కుమార్ బుధవారమిక్కడ మీడియాకు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ స్థాయిని దాటి ఉత్పత్తి ఆశిస్తున్నట్టు చెప్పారు. ఆస్ట్రేలియాలో కంపెనీ కొనుగోలు చేసిన గనుల్లో బంగారం ఆన్వేషణ మొదలు పెడతామన్నారు. అలాగే మధ్యప్రదేశ్‌లో బంగారు గనుల వేలంలోనూ పాల్గొంటామని వివరించారు. మొత్తంగా ఈ ఏడాది రూ.3,500 కోట్ల మూలధన వ్యయం చేయనున్నట్టు వెల్లడించారు. దక్షిణాఫ్రికాలోని టంగ్‌స్టన్ గనిలో వాటాకై త్వరలో మసన్ రిసోర్సెస్‌తో ఎన్‌ఎండీసీ ఒప్పందం చేసుకోనుంది. ఎన్‌ఎండీసీ వజ్రోత్సవాల్లో భాగంగా డిసెంబర్ 8న శిల్పకళా వేదికలో ఓ వేడుకను నిర్వహిస్తోంది.

హువావే నుంచి 'హానర్ 7ఎక్స్'
ప్రారంభ ధర రూ.12,999



లండన్: చైనాకు చెందిన ప్రముఖ మొబైల్ హ్యాండ్‌సెట్స్ తయారీ కంపెనీ 'హువావే' తాజాగా 'హానర్ 7ఎక్స్' స్మార్ట్‌ఫోన్‌ను మార్కెట్‌లో ఆవిష్కరించింది. ఇది రెండు వేరియంట్ల రూపంలో కస్టమర్లకు అందుబాటులో ఉండనుంది. 4 జీబీ ర్యామ్/ 32 జీబీ మెమరీ వేరియంట్ ధర రూ.12,999గా, 4 జీబీ ర్యామ్/ 64 జీబీ మెమరీ వేరియంట్ ధర రూ.15,999గా ఉంది. 'హానర్ 7ఎక్స్'లో డ్యూయెల్ లెన్స్ 16 ఎంపీ+2 ఎంపీ రియర్ కెమెరా, 3,340 ఎంఏహెచ్ బ్యాటరీ, ఆక్టాకోర్ కిరిన్ 659 ప్రాసెసర్, ఫుల్‌వ్యూ డిస్‌ప్లే, 5.93 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ప్లస్ స్క్రీన్, ఫింగర్‌ప్రింట్ స్కానర్, 8 ఎంపీ ఫ్రంట్ కెమెరా వంటి పలు ప్రత్యేకతలున్నాయని కంపెనీ వివరించింది. హానర్ 7ఎక్స్ స్మార్ట్‌ఫోన్లు దిగ్గజ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్‌లో నేటి నుంచి వినియోగదారులకు అందుబాటులో ఉంటాయని పేర్కొంది. కాగా కంపెనీ 'హానర్ వ్యూ 10' అనే మరో ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌ను కూడా ఆవిష్కరించింది. ఇవి వచ్చే నెల నుంచి అందుబాటులోకి రానున్నవి.

టాటా టిగోర్‌లో ఎలక్ట్రిక్ వెర్షన్



ముంబై: దేశీ ప్రముఖ వాహన తయారీ కంపెనీ 'టాటా మోటార్స్' తాజాగా తన కాంపాక్ట్ సెడాన్ 'టిగోర్'లో ఎలక్ట్రిక్ వెర్షన్‌ను మార్కెట్‌లోకి తీసుకువచ్చింది. ప్రభుత్వ రంగ ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ (ఈఈఎస్ఎల్) కోసం వీటిని రూపొందించింది. ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ అక్టోబర్‌లో 10,000 యూనిట్ల ఎలక్ట్రిక్ సెడాన్ కార్ల కోసం బిడ్లు ఆహ్వానించింది. తొలిదఫా 500 కార్ల సరఫరాకు సంబంధించి టాటా మోటార్స్, మహీంద్రా కంపెనీలు ఆర్డర్ గెలుచుకున్నాయి. ఆర్డర్ ప్రకారం.. మహీంద్రా కంపెనీ 150 ఈ-వెరిటో కార్లను, టాటా మోటార్స్ 350 ఈ-టిగోర్ కార్లను ఈఈఎస్ఎల్‌కు సరఫరా చేయాలి. టాటా మోటార్స్ 350 కార్లకుగానూ తొలి దశలో 250 కార్లను ఈఈఎస్ఎల్‌కు సరఫరా చేయాలి. ఇందులో భాగంగానే సంస్థ ఇప్పుడు తొలి బ్యాచ్ ఈ-టిగోర్ వాహనాలను మార్కెట్‌లోకి తెచ్చింది.

హైదరాబాద్ మెట్రో నిర్మాణానికి
భారతి సిమెంట్

తెలంగాణలోని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు సరఫరా...

మేడిపల్లి: నిర్మాణ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సరికొత్త టెక్నాలజీతో వినియోగదారులకు అత్యుత్తమ సేవలందిస్తున్నట్లు భారతి సిమెంట్ వైస్ ప్రెసిడెంట్ ఎం.సి.మల్లారెడ్డి చెప్పారు. ఉప్పల్ పరిధిలోని బిల్డర్లతో మంగళవారం రాత్రి మేడిపల్లి ఎస్‌వీఎం గ్రాండ్ హెటల్‌లో సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుతో సహా, కొచ్చిన్, చెన్నై, బెంగళూరు మెట్రోరైల్ ప్రాజెక్టుల నిర్మాణానికి సుమారు 5లక్షల మెట్రిక్‌టన్నుల సిమెంట్ సరఫరా చేసినట్లు మల్లారెడ్డి తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా అభివృద్ధి చేయాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ దృఢ సంకల్పానికి మద్దతుగా నాణ్యమైన సిమెంట్‌ను అందించి తమవంతు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. భారతి సిమెంట్ తెలంగాణలోని అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు సరఫరా చేస్తున్నట్లు సీజీఎం కొండల్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, డబుల్ బెడ్‌రూంల నిర్మాణాలకు కూడా భారతి సిమెంట్ సరఫరా చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిల్డర్స్ అసోసియేషన్స్ సెక్రటరీ వెంకటరెడ్డి, సీనియర్ టెక్నికల్ మేనేజర్ ఓబుల్‌రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ సతీష్‌రాజు, టెక్నికల్ మేనేజర్ నరేష్‌కుమార్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న భారతి సిమెంట్ సీజీఎం. సమావేశంలో పాల్గొన్న బిల్డర్స్ తదితరులు

ఎయిర్‌టెల్-ఇంటెక్స్..
చౌక 4జీ స్మార్ట్‌ఫోన్స్

ప్రారంభ ధర రూ.1,649



న్యూఢిల్లీ: భారతీ ఎయిర్‌టెల్ తాజాగా మొబైల్ హ్యాండ్‌సెట్స్ తయారీ కంపెనీ 'ఇంటెక్స్' భాగస్వామ్యంతో చౌక ధరలో 'ఆక్వా లయన్స్ ఎన్1' అనే 4జీ స్మార్ట్‌ఫోన్‌ను మార్కెట్‌లోకి తీసుకువచ్చింది. దీని ధర రూ.1,649. అయితే ఇక్కడ కొన్ని షరతులున్నాయి. వినియోగదారులు రూ.3,149 డొనేపేమెంట్‌తో ఈ స్మార్ట్‌ఫోన్‌ను కొనుగోలు చేయాలి. తర్వాత 36 నెలలపాటు రూ.169తో రీచార్జ్ చేసుకోవాలి. కస్టమర్ 18 నెలల తర్వాత రూ.500, 36 నెలల తర్వాత రూ.1,000 క్యాష్ రిఫండ్ పొందొచ్చు. వినియోగదారుడు రూ.169 ప్లాన్ వద్దనుకుంటే ఇతర టారిఫ్‌లను ఎంచుకోవచ్చు. అయితే తొలి 18 నెలల కాలంలో రూ.3,000 మొత్తానికి సమానమైన రీచార్జ్‌లను చేసుకోవాలి. అప్పుడు రూ.500 రిఫండ్ పొందొచ్చు. తర్వాతి 18 నెలల్లో మరో రూ.3,000 విలువైన రీచార్జ్ చేసుకోవాలి. అప్పుడు రూ.1,000 రిఫండ్ వస్తుంది. ఇక ఆక్వా లయన్స్ ఎన్1 స్మార్ట్‌ఫోన్‌లో 4 అంగుళాల స్క్రీన్, 1 జీబీ ర్యామ్, 8 జీబీ మెమరీ వంటి ప్రత్యేకతలున్నాయి. కాగా భారతీ ఎయిర్‌టెల్, ఇంటెక్స్ సంస్థలు సంయుక్తంగా 'ఆక్వా ఏ4', 'ఆక్వా ఎస్' అనే మరో రెండు స్మార్ట్‌ఫోన్లను కూడా ఆవిష్కరించాయి. వీటి ధర వరుసగా రూ.1,999గా, రూ.4,379గా ఉంది.

బులియన్ రూ.లలో

ముంబై			
బంగారం (99.9, 10గ్రా)	29,135	▼	110
బంగారం (99.5, 10గ్రా)	28,985	▼	110
వెండి (కిలో)	37,305	▼	405
చెన్నై			
బంగారం (24 క్యారెట్లు)	--		
బంగారం (22 క్యారెట్లు)	27,690	▼	100
వెండి (కిలో)	--		
హైదరాబాద్			
బంగారం (24 క్యారెట్లు)	29,570	▼	110
బంగారం (22 క్యారెట్లు)	27,640	▼	110
వెండి (కిలో)	38,395	▲	430
ప్రొద్దుటూరు			
బంగారం (24 క్యారెట్లు)	30,000	▼	150
బంగారం (22 క్యారెట్లు)	27,750	▼	150
వెండి (కిలో)	38,300	▼	600
విశాఖపట్నం			
బంగారం(24 క్యారెట్లు)	29,720	▼	120
బంగారం (22 క్యారెట్లు)	27,640	▼	110
వెండి (కిలో)	39,900		
విజయవాడ			
బంగారం (24 క్యారెట్లు)	30,000	▼	100
బంగారం (22 క్యారెట్లు)	27,990	▼	90
వెండి(కిలో)	38,300	▼	500
ఏపీ బులియన్ అసోసియేషన్			
బంగారం (24 క్యారెట్లు)	29,960	▼	130
బంగారం (22 క్యారెట్లు)	27,740	▼	120
వెండి (కిలో)	40,400	▼	500

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన పాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారల్)

నైమెక్స్ లైట్ స్వీట్	56.37	$57.66
	రాత్రి 11.00కు	మంగళవారం ముగింపు
బ్రెంట్	61.60	$62.86
	రాత్రి 11.00కు	మంగళవారం ముగింపు

కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్/100కు రూ.లలో) 07-12-2017

విశాఖ	390-00
చిత్తూరు	428-00
వరంగల్	410-00
ముంబై	455-00
చెన్నై	435-00
విజయవాడ	390-00
గోదావరి	390-00
నమక్కల్	425-00
06-12-2017 ఫామ్ ధర...	
హైదరాబాద్	410-00
రిటైల్ (ఒక గుడ్డుకు)	4.70
బెంగళూరు	435-00
ఢిల్లీ	418-00
కోల్‌కతా	425-00

ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ADANI PO	388.85	388.15
ADANI PO	385.75	388.85
AMBUJA C	261.7	260.45
ASIAN PA	1104.35	1115
AXIS BAN	530.5	533.15
BAJAJ AU	3109.55	3163.9
BAJAJ FI	1671.45	1707.4
BHARTI A	483.45	490.65
BOSCH LI	19149.95	19894.2
BHARAT P	490.95	500.9
CIPLA LT	596.45	596.45
COAL IND	265.1	265.25
EICHER M	28157.8	28928.8
GAIL (IN	456.05	462.15
HCL TECH	858.6	848
HDFC LTD	1648.4	1679.5
HDFC BAN	1803.3	1820.45
HERO MOT	3505.6	3520.55
HINDALCO	232.1	240.05
HIND.PETROLEUM	406	412
HIND.UNILEVER	1275.6	1261
INDIABUL	1173.15	1189.15
ICICI BA	299.5	305.25
INDUSIND	1653.7	1665.4
BHARTI I	370.35	378.55
INFOSYS	990.3	984.35
INDIAN O	388.75	390.5
ITC LTD	251.6	253.85
KOTAK MA	999.65	999.85
LARSEN &	1191.25	1209.9
LUPIN LI	809.35	808.95
MAHINDRA	1367.45	1388.2
MARUTI S	8612.4	8500.4
NTPC LTD	175.65	177.1
OIL AND	175.85	178.4
POWER GR	200.25	200.3
RELIANCE	926.65	913.7
STATE BA	312.4	319.1
SUN PHAR	511.35	523.15
TATA MOT	397.05	402.25
TATA STE	667.6	675.7
TATA CON	2633.3	2635.55
TECH MAH	472.25	465.4
ULTRATEC	4037.4	4108.3
UPL LIMI	685.9	698.75
VEDANTA	281.8	288.45
WIPRO LT	282.5	283.45
YES BANK	306.45	308.7
ZEE ENTE	569.75	568.45

నిఫ్టీ నెక్స్ ఫిఫ్టీ

ABB INDI	1346.7	1367.7
ACC LIMI	1690.1	1698.2
ASHOK LE	114.45	114.05
BAJAJ FI	4964.65	5003.65
BANK OF	165.95	170
BHARAT E	179.15	182.1
BHEL	90.3	90.15
BRITANNI	4760.45	4761.85
CADILA H	418.6	424.55
COLGATE	1040.1	1032.65
CONTAINE	1299.7	1290.05
CUMMINS	859.4	869.85
DABUR IN	342.55	344.05
DLF LIMI	231.35	230.3
AVENUE S	1123.95	1133.35
EMAMI LI	1271.7	1283.15
GLAXOSMI	2448.4	2483.55
GLENMARK	535.9	544.75
GODREJ C	1003.75	976.45
GLAXOSMI	6098.85	6097.4
HAVELLS	510.15	506.35
HIND.ZINC	285.85	295.9
ICICI PR	367.3	372.55
IDEA CEL	93.1	93.6
INTERGLO	1137.05	1154.75
JSW STEE	242.15	247.7
LIC HOUS	553.4	572.75
MARICO L	305.75	309.75
UNITED S	3359.65	3396.75
MOTHERSO	357	361.9
MRF LTD	66871.05	66842.75
NHPC LTD	28	28.15
NMDC LTD	128.25	132
ORACLE F	3719.85	3753.55
OIL INDI	347.9	354.4
PIRAMAL	2733	2759.4
PETRONET	244.1	249.5
POWER FI	118.35	119.3
P&G HYGI	9665.65	9801.6
PIDILITE	834.55	833.25
PUNJAB N	172.1	175.95
RURAL EL	151.6	152.2
STEEL AU	75.95	78.25
SHREE CE	16987.55	17018.45
SIEMENS	1127.15	1162
SHRIRAM	1342.65	1372.65
SUN TV N	842.25	857.8
TATA POW	87.4	88.9
TITAN CO	773.6	792.6
TORRENT	1303.45	1285.05

A B C D

20 MICRO	54.55	55.8
20 MICRO	53.6	54.55
3M INDIA	15430.85	15214.85
5PAISA C	206.45	196.65
63 MOONS	118.45	124.65
8K MILES	920	918.35
AARTI DR	545.2	558
AARTI IN	880.15	883.1
AARVI EN	102.5	99.55
ABAN OFF	190.65	194
ABBOTT I	5517.25	5545.95
ACCELYA	1374.6	1389.65
ACTION C	139.75	142.15
ADANI EN	142.25	145.75
ADANI TR	194.75	191.55
ADF FOOD	305.55	311.45
ADITYA B	76.6	77.3
ADITYA B	165.1	163.05
ADITYA B	186.65	190.15
ADOR WEL	489.8	492.55
ADVANCED	271	278.35
ADVANI H	70.4	72.15
AEGIS LO	254	245.8
AGC NETW	116.65	108.3
AGRI-TEC	112	115.8
AGRO TEC	584.15	587.3
AHLUWALA	362.25	376.3
AIA ENGI	1501.15	1491.25
AIRAN LI	197.1	198
AJANTA P	1277.65	1338.2
AJMERA R	339.9	343.55
AKASH IN	73.6	72.5
AKSHARCH	656.55	666.25
AKZO NOB	1775.7	1781.1
ALBERT D	340.2	351.9
ALEMBIC	514.4	515.35
ALICON C	558.95	560.05
ALKALI M	73	74.3
ALKEM LA	2093.15	2105.5
ALKYL AM	588.05	587
ALLAHABA	73.95	74.85
ALLCARGO	176.35	176.95
ALLSEC T	441.8	442.5
ALPHAGEO	901.3	930.55
AMBIKA C	1289.05	1292.45
AMRUTAJA	588.25	599.45
ANANT RA	58.35	59.45
ANI INTE	161.85	166.15
ANIK IND	52.75	52.35
ANJANI P	231.05	234.2
APAR IND	767.4	760.65
APCOTEX	492.55	486.65
APEX FRO	901.25	859.15
APL APOL	1887.1	1857.85
APOLLO H	1154.5	1166.1
APOLLO S	804.5	803.3
APOLLO T	238.25	239.6
APTECH L	350.15	364
ARCHIDPL	96.25	96.45
ARCOTECH	51.45	51.4
ARIHANT	150.3	153
ARMAN FI	255.3	263
ARO GRAN	68.3	68.2
ARROW GR	489.35	486.85
ARSHIYA	96.15	99.4
ARSS INF	68.7	62.7
ARTEM GL	120.1	121.05
ARVIND L	429.5	424.2
ARVIND S	177.55	182.35
ASAHI IN	361.15	364.05
ASAHI SO	340.5	343.6
ASHAPURA	92.2	91.25
ASHAPURA	525.2	522.2
ASHIANA	170.15	172.2
ASHOKA B	241.95	248.4
ASIAN GR	490.9	502.3
ASIAN HO	142.75	140.8
ASIAN HO	266.05	268
ASPINWAL	404.95	400.6
ASTEC LI	534.85	552.25
ASTRA MI	112.55	112.2
ASTRAL P	826.15	834.2
ASTRAZEN	1113.35	1112.2
ATLANTA	98.2	99.5
ATUL AUT	421.7	421.85
ATUL LTD	2509.05	2535.6
AU SMALL	672.85	684.6
AURIONPR	179.2	171.3
AUSOM EN	59.5	59.25
AUTOLINE	103.15	106.1
AUTOLITE	68.7	69.6
AUTOMOTI	79.95	80.85
AUTOMOTI	1370.65	1376.65
AVADH SU	1053.95	1048.5
AVANTI F	2619.7	2578.75
AXISCADE	140.65	144.5
AYM SYNT	59.9	59.9
B.L.KASH	61.45	60.3
BAJAJ CO	458.35	467.9
BAJAJ EL	474.1	448.05
BAJAJ HO	2900.15	2896.6
BAL PHAR	96.25	97.2
BALAJI T	155.1	158.2
BALKRISH	67.85	69.95
BALKRISH	2184.15	2186.55
BALMER L	260.55	262.85
BALRAMPU	153.3	157.7
BANARAS	63.1	63.6
BANCO PR	236.6	239.75
BANK OF	182.3	184
BANNARI	315	319.9
BANNARI	2304	2258.35
BANSAL M	119.5	119.55
BANSWARA	132.15	131.35
BASF IND	1969.2	1993.85
BATA IND	733.2	723.65
BAYER CR	3958	3946.05
BEARDSEL	63.5	64.2
BEML LIM	1512	1564.55
BERGER P	247.3	251
BETA DRU	186	194.15
BF INVES	386.45	389.15
BF UTILI	466.9	469.05
BGR ENER	128.6	130.7
BHAGERIA	274.9	282.4
BHAGYANA	49.65	55.15
BHANSALI	158.1	165.15
BHARAT B	1077.6	1085.85
BHARAT F	696.6	696.8
BHARAT F	985.55	993.15
BHARAT G	184.4	185.05
BHARAT R	192.1	194.7
BHARAT R	3742.5	3662.45
BHARAT W	117.25	114.35
BHARTIYA	552.65	549.5
BHUSHAN	66.15	67.05
BIGBLOC	118.25	119.8
BINANI I	97.1	92.65
BIOCON L	519	512.85
BIRLA CO	1130.15	1127
BLISS GV	189.1	191.15
BLS INTL	228.45	230.4
BLUE DAR	4098.85	4137.85
BLUE STA	764.55	750.75
BODAL CH	166.15	164.5
BOMBAY B	1480.9	1489.4
BOMBAY D	204.4	202.2
BOMBAY R	188.8	177.75
BPL LTD	74.8	76.15
BRIGADE	296.8	297.35
BROOKS L	103.85	105.15
BSE LIMI	913.85	921.95
BSL LTD	66.75	66.95
CAMBRIDG	72.55	73.6
CAMLIN F	103.05	104.7
CAN FIN	457.95	464.15
CANARA B	364.05	373.85
CANTABIL	96.35	94.6
CAPACITE	404.75	414.05
CAPITAL	533.3	540
CAPITAL	682.1	695.55
CAPLIN P	661.5	662.15
CAPRI GL	117.5	119.3
CARBORUN	380	383.15
CARE RAT	1368.15	1365.5
CAREER P	131.55	133.6
CASTROL	392.55	393.25
CCL PROD	311.95	313.25
CEAT LIM	1705.3	1720.05
CENTRAL	77.6	77.8
CENTRAL	345.55	348.9
CENTUM E	640.6	658.65
CENTURY	307.45	305.55
CENTURY	329.35	330.95
CEN

అంబేడ్కర్‌పై ప్రేమ ఇదేనా...



అంబేడ్కర్ విగ్రహ స్థాపనకు శంకుస్థాపన చేసి 9 నెలలు గడిచినా పనులు ప్రారంభం కాకపోవడంతో విపరీతంగా మొలిచిన పిచ్చిమొక్కలు



గతంలో సీఎం చంద్రబాబు విడుదల చేసిన అంబేడ్కర్ స్మృతి వనం డిజైన్

సాక్షి, గుంటూరు: రాజధానిలో 20 ఎకరాల్లో 100 కోట్లతో అంబేడ్కర్ స్మృతివనం.. అందులో 125 అడుగుల ఎత్తులో రాజ్యాంగ నిర్మాత విగ్రహం.. ఇదీ ఈ ఏడాది ఫిబ్రవరి 24న అట్టహాసంగా ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తూ ప్రభుత్వ పెద్దలు చెప్పిన మాటలు.. ఇదిగో పక్క చిత్రంలో మాపించినట్లుగా దీనికీ ఒక గ్రాఫిక్ సినిమా చూపించేశారు సీఎం చంద్రబాబు.. కట్ చేస్తే వాస్తవ పరిస్థితి ఇది.. తొమ్మిది నెలలు గడుస్తున్నా అక్కడ ఎటువంటి పనులు చేపట్టకపోవడంతో ఆప్రాంతంలో గడ్డి, పిచ్చిమొక్కలు మొలిచి అధ్వాన్నంగా మారింది. అసాంఘిక కార్యకలాపాలకు ఈ ప్రాంతం అడ్డాగా మారింది. దీంతో ప్రభుత్వ తీరుపై ప్రజలు మండిపడుతున్నారు. ఈ ప్రభుత్వానికి అంబేడ్కర్‌పై ఉన్న ప్రేమ ఇదేనా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

డిజిటల్ వెంకన్న!

- శ్రీవారి ఆస్తుల భద్రత కోసం డిజిటలైజేషన్‌కు టీటీడీ నిర్ణయం
- రికార్డులతోపాటు స్థిర, చరాస్తుల వివరాల సేకరణ
- మార్చినాటికి పూర్తి చేసేందుకు సన్నాహాలు

సాక్షి, తిరుమల

భక్తకోటి కోర్కెలు తీర్చే కోనేటిరాయుని ఆభరణాలు, వస్తువుల విలువ అమూల్యం. ఆ దేవదేవుడికి ఎంతోమంది భక్తులు భక్తి శ్రద్ధలతో కానుకల రూపంలో సమర్పించిన భూములు, భవనాలు, ఇతర ఆస్తులు 4,143 ఎకరాలున్నాయి. డిజిటలైజ్ చేయటం ద్వారా ఈ ఆస్తులకు మరింత రక్షణ కల్పించాలని టీటీడీ సంకల్పించింది. శ్రీవారికి భక్తుల నుంచి నిత్యం నగదు, కానుకలు, ఆభరణాల రూపంలో సుమారు రూ.3 కోట్లపైబడి అందుతున్నాయి. వీటితోపాటు భూములు, భవనాలు, ఇతర ఆస్తులు కూడా సమర్పిస్తూ భక్తి ప్రపత్తులు చాటుకుంటారు. ఇలా ప్రస్తుతం తిరుమల వెంకన్నకు 4,143 ఎకరాలు భూములు, ఆస్తులు సమకూరాయి. 2009లో హైకోర్టు ఆదేశాలతో స్వామివారి ఆస్తుల జాబితాను టీటీడీ అధికారులు కోర్టుకు సమర్పించారు.

పలుచోట్ల శ్రీవారి ఆస్తులు అన్యాక్రాంతం

తిరుమల శ్రీవారికి ఏపీ, తెలంగాణా, దక్షిణాది, ఉత్తరాది రాష్ట్రాలతోపాటు నేపాల్‌లోనూ ఆస్తులున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో 88% ఆస్తులు, ఉత్తరాదిన 11%, నేపాల్‌లో 1 శాతం ఆస్తులున్నాయి. ఇందులో కొన్ని అన్యాక్రాంతం అవుతున్నట్టు విమర్శలున్నాయి. మరికొన్ని ఆస్తులు లీజు పద్ధతిలో ఉన్నా అద్దెలు సక్రమంగా వసూలు కావటం లేదు. మరికొన్ని ఆస్తులు టీటీడీ ఖాతాలో ఉన్నప్పటికీ కోర్టు వివాదాల్లో చిక్కుకున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేక పలు చోట్ల స్వామివారి ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నట్టు విమర్శలున్నాయి.

డిజిటల్ ద్వారా ఆస్తులకు భద్రత

డిజిటలైజ్ చేయటం ద్వారా లక్షల కోట్ల విలువైన శ్రీవారి ఆస్తులకు రక్షణ కల్పించాలని ధార్మిక సంస్థ టీటీడీ నిర్ణయించింది. స్వామి సొత్తు సెంటు భూమి కూడా అన్యాక్రాంతం కాకుండా సంపూర్ణంగా డిజిటల్ చేసి పర్యవేక్షించాలని టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ ఆదేశించారు. 2018 మార్చి నాటికి ఆస్తుల డేటాను సిద్ధం చేయాలని నిర్దేశించారు. దీంతో దేవస్థానం రెవెన్యూ, ఐటీ విభాగాలు స్వామి ఆస్తులను డిజిటల్ చేయటంలో



శ్రీవారి నమూనా విగ్రహం

నిమగ్నమయ్యాయి. అందుబాటులో ఉన్న రికార్డులతోపాటు శ్రీవారికి ఉన్న స్థిర, చరాస్తుల ఫొటోల డిజిటలైజేషన్‌కు శ్రీకారం చుట్టారు. ఈ ప్రకియ పూర్తైతే భవిష్యత్‌లో స్వామివారి ఆస్తుల రక్షణకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండదని అధికారులు స్పష్టం చేశారు.

36 వెంకన్న ఆలయాల అభివృద్ధికి రూ.7 కోట్లు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని 13 జిల్లాల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న 36 పురాతన వేంకటేశ్వరస్వామి ఆలయాల అభివృద్ధికి టీటీడీ నిధుల నుంచి రూ.7 కోట్లు విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ మేరకు దేవాదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మన్‌మోహన్‌సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఈ ఆలయాలు దేవాదాయ శాఖ అధీనంలో ఉన్నాయి.

రేపటి నుంచి డ్వాక్రా మహిళలకు శిక్షణ

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని డ్వాక్రా సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) శుక్రవారం నుంచి విస్తృత స్థాయి శిక్షణా తరగతులు నిర్వహించనుంది. గ్రామ సంఘం సభ్యులు, జిల్లా, మండల సమాఖ్య సభ్యులు ఇలా అన్ని స్థాయిల్లో ఉన్నవారందరికీ 2018 మార్చి వరకు శిక్షణ తరగతులు నిర్వహించేందుకు సెర్ప్ ప్రణాళిక సిద్ధం చేసింది. ప్రస్తుతం 9,10,937 స్వయం సహాయ బృందాల్లో 92.19 లక్షల మంది సభ్యులు ఉన్నారు. వీరిలో 72 లక్షల మంది గ్రామీణ ప్రాంతాల్లో, 20 లక్షల మంది పట్టణ ప్రాంతాల్లో ఉన్నారని సెర్ప్ సీఈవో కృష్ణమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఇంకా హుద్‌హుద్ ఇళ్లు పూర్తి కాలేదా: సీఎస్



సాక్షి, అమరావతి: హుద్‌హుద్ తుపాను సంభవించి మూడేళ్లు పూర్తయినా బాధితులకు కట్టించాల్సిన ఇళ్ల నిర్మాణం ఇంకా పూర్తి కాకపోవడంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) దినేశ్ కుమార్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో 9,170 ఇళ్లను మంజూరు చేసి మూడేళ్లు దాటినా వాటిని ఇంకా పూర్తి చేయకపోవడమేంటని సీఎస్ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎన్టీఆర్ గ్రామీణ, హుద్‌హుద్ తుపాను ఇళ్ల నిర్మాణాల పురోగతిపై బుధవారం ఆ శాఖ ఇంజినీర్లు, అధికారులతో సీఎస్ సమీక్షించారు. హుద్‌హుద్ తుపాను ఇళ్లను పూర్తి చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. అలాగే ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకానికి ముందు చేపట్టిన ఐఏవై గృహ నిర్మాణాలను వచ్చే ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలన్నారు. గృహనిర్మాణ శాఖలో పనులు సక్రమంగా పనిచేయని అధికారులు, ఇంజినీర్లపై చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణశాఖ మేనేజింగ్ డైరెక్టర్ కాంతిలాల్ దండేకు సీఎస్ స్పష్టం చేశారు.

పంచాయతీలకు ఎల్‌ఈడీ దెబ్బ

- భారంగా మారుతున్న ఎల్‌ఈడీ బల్బుల ఏర్పాటు
- ఉచితంగా ఏర్పాటు చేస్తామన్న మంత్రి లోకేశ్
- ఇప్పుడు కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చేలా నిబంధనలు

సాక్షి, అమరావతి: ఎల్‌ఈడీ బల్బుల ఏర్పాటు గ్రామ పంచాయతీలకు పెనుభారంగా మారనుంది. పైసా భారం లేకుండా ఎల్‌ఈడీ బల్బులు ఏర్పాటు చేస్తామన్న పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేశ్.. యథావిధిగా చేతులెత్తేశారు. బల్బుల ఏర్పాటులో సైతం కాంట్రాక్టర్లకు దోచిపెట్టేందుకు రంగం సిద్ధం చేశారు. మార్కెట్‌లో రూ.950 ధర ఉన్న బల్బును ఏకంగా రూ.2,200 ధరకు అమర్చాలంటూ కాంట్రాక్టర్లకు అప్పగించారు. ఇందుకుగానూ పంచాయతీలు అడ్వాన్స్‌గా ఒక్కోబల్బుకు రూ.150 చొప్పున కాంట్రాక్టర్లకు చెల్లించాల్సి ఉంటుంది. ఆ తర్వాత కూడా ఏటా ఒక్కొక్క బల్బుకు రూ.457 చొప్పున పదేళ్ల పాటు చెల్లించేలా నిబంధనలు రూపొందించింది. తద్వారా ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న గ్రామ పంచాయతీలపై పంచాయతీరాజ్ శాఖ మరో 'బండ' వేసింది. రాష్ట్రంలో 12,918 గ్రామ పంచాయతీలుండగా.. వాటి పరిధిలో 29,89,630 విద్యుత్ స్తంభాలున్నాయి. లోకేశ్ మంత్రి అయ్యాక 'చంద్రన్న కాంతి' పేరుతో వీధి దీపాల స్థానంలో ఎల్‌ఈడీ బల్బులను ప్రవేశపెట్టారు. ఏడాదిలోగా అన్ని పంచాయతీల్లోని విద్యుత్ స్తంభాలకు ఎల్‌ఈడీ బల్బులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నెడ్‌క్యాప్, ఈఎస్ఎస్ఎల్ సంస్థలను మధ్యవర్తులుగా ఉంచి ప్రైవేట్ కాంట్రాక్టర్లకు ఈ పనులు అప్పగించారు. ఇప్పటివరకు 153 గ్రామాల్లో మాత్రమే ఎల్‌ఈడీ బల్బులు ఏర్పాటు చేశారు. కానీ రాష్ట్రంలోని ప్రతి గ్రామ పంచాయతీ ఒక ఎస్కో అకౌంట్ తెరిచి, బల్బుకు రూ.150 చొప్పున వెంటనే అందులో వేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో పంచాయతీలు ఇప్పటికిప్పుడు కాంట్రాక్టర్లకు దాదాపు రూ.45 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. ఇది కాకుండా అదనంగా ప్రతి గ్రామ పంచాయతీ కూడా ఒక్కో బల్బుకు రూ.457 చొప్పున పదేళ్ల పాటు చెల్లించాల్సి ఉంటుంది. తద్వారా మరో రూ.150 కోట్ల చొప్పున పదేళ్ల పాటు కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ పదేళ్లలో పంచాయతీల్లో అధికారం మారినా.. కాంట్రాక్టర్లకు ఇబ్బంది ఏర్పడకుండా.. ముందే గ్రామ కార్యదర్శి, మండల ఈవోపీఆర్‌డీలతో ఒప్పందం చేసుకోవాలని ఆదేశాలు కూడా జారీ చేశారు.

బల్బు ధర రూ.950.. ప్రభుత్వం చెప్పేది రూ.2,200

పంచాయతీల్లో ఏర్పాటు చేస్తున్న 24 వాట్ల ఎల్‌ఈడీ బల్బు ధర 'మార్కెట్'లో రూ.950గా ఉంది. కొన్ని కంపెనీలవి అయితే రూ.750 నుంచి కూడా లభ్యమవుతున్నాయి. కానీ ప్రభుత్వం మాత్రం ఒక్కో బల్బును రూ.2,200 చొప్పున పంచాయతీలకు అందించేలా కాంట్రాక్టర్లకు 'వీలు' కల్పించింది.

ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా?

- ప్రభుత్వంపై ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి ధ్వజం
- దీక్ష చేస్తున్న ఎమ్మెల్యే రాచమల్లుకు పరామర్శ

ప్రొద్దుటూరు టౌన్: చేనేత కార్మికులకు మంజూరైన పింఛన్లు ఇవ్వాలని 3 రోజులుగా ఒక ఎమ్మెల్యే మున్సిపల్ కార్యాలయం వద్ద బైఠాయిస్తే ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం చూస్తే మనం అసలు ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా? అన్న అనుమానం కలుగుతోందని కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి ధ్వజమెత్తారు. వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు మున్సిపల్ కార్యాలయం వద్ద చేనేత కార్మికులకు మద్దతుగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి 3 రోజులుగా దీక్ష చేస్తున్నారు. ఆయనను బుధవారం ఎంపీ అవినాశ్‌రెడ్డితోపాటు కడప మేయర్ సురేష్‌బాబు, జమ్మలమడుగు సమన్వయకర్త సుధీర్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ.. చేనేత కార్మికులకు ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేసిందని, కానీ టీడీపీ నేత వరదరాజులరెడ్డి ఇవ్వొద్దని చెబితే



చేనేత కార్మికులతో మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి. చిత్రంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తదితరులు

అధికారులు ఇవ్వకుండా వేధిస్తున్నారని ఆరోపించారు. అవినాశ్‌రెడ్డి స్పందిస్తూ.. అధికారులు వెంటనే స్పందించి చేనేతలకు పింఛన్లు ఇవ్వకపోతే గురువారం నుంచి తాను దీక్షలో పాల్గొంటానని తేల్చిచెప్పారు. ఈ నెల 8న ఉపరాష్ట్రపతి వస్తున్నారని ఆయనను కలసి కార్మికుల సమస్యలను వివరిస్తామన్నారు.

విశాఖ నుంచి కార్గో సేవలు విస్తృతం

ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వరదారెడ్డి

డాబాగార్డెన్స్ (విశాఖ దక్షిణ): విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి అంతర్జాతీయ కార్గో సేవలు విస్తృతం అయ్యే అవకాశాలు ఉన్నాయని ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వరదారెడ్డి తెలిపారు. ఈ విషయంపై ఈ నెల 9న విశాఖ బీచ్‌రోడ్డులోని హోటల్ నోవాటెల్‌లో 'వైజాగ్-గ్లోబల్ కార్గో హబ్' పేరిట సదస్సు నిర్వహించనున్నట్టు చెప్పారు. విశాఖలోని ఓ హోటల్లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విశాఖపట్నం కేంద్రంగా ప్రపంచ దేశాలకు ఎగుమతులు, ఏ రోజుకారోజు ఆర్గానిక్ ఉత్పత్తులను పంపేందుకు ఈ సౌకర్యం అందుబాటులోకి రానుందని చెప్పారు. ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ (ఏటీఏ), గుజరాత్ స్టేట్



ఎక్స్‌పోర్ట్ కార్పొరేషన్ (జీఎస్ఈసీ) సంయుక్త నిర్వహణలో నిర్వహించనున్న సెమినార్‌కు కేంద్ర మంత్రి పి.అశోక్‌గజపతి రాజు, రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు, రాజ్యసభ సభ్యుడు టి.సుబ్బరామిరెడ్డి, విశాఖ ఎంపీ కంభంపాటి హరిబాబు, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి, ఎన్.భాస్కరరావు, జీఎంఆర్ గ్రూప్ చైర్మన్ గ్రంధి మల్లికార్జునరావు, జీఎన్ఈసీ చైర్మన్ రాకేష్, పలువురు ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. పలు విమాన సంస్థల ప్రతినిధులు పాల్గొనే ఈ సదస్సులో కార్గోకు సంబంధించి విశాఖకు రాబోయే అదనపు సౌకర్యాలు, తదితర అంశాలు తెలియజేయనున్నారని తెలిపారు.

పీఎం, సీఎం విదేశీ పర్యటనలు అందుకే: రఘువీరా



మడకశిర: ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు చేస్తున్న విదేశీ పర్యటనలతో దేశానికి గానీ, రాష్ట్రానికి గానీ ఎలాంటి ఉపయోగం లేదని పీసీసీ చీఫ్ ఎన్.రఘువీరారెడ్డి అన్నారు. తాత్కాలిక సమస్యల నుంచి తప్పించుకోవడానికే వారు విదేశీ పర్యటనలు చేస్తున్నారన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన మడకశిరలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. పోలవరం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం భరోసా ఇచ్చిందని మంత్రి దేవినేని ఉమా చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టును 2018లోగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

నిరుద్యోగ భూతానికి నిలువెత్తు సాక్ష్యం

- ఓఎన్‌జీసీలో 459 అప్రెంటిస్‌షిప్‌ల కోసమూ 20 వేల మంది దరఖాస్తు
- ఇంటర్ అభ్యర్థులే అర్హులని పేర్కొన్నా.. ఎంటెక్, ఎంబీఏ పట్టభద్రులూ దరఖాస్తు

సాక్షి, రాజమహేంద్రవరం: అప్రెంటిస్‌షిప్‌ల కోసం ఓఎన్‌జీసీ దరఖాస్తులు ఆహ్వానించగా.. నిరుద్యోగుల నుంచి వేల సంఖ్యలో అప్లికేషన్లు వచ్చిపడ్డాయి. 459 అప్రెంటిస్‌షిప్‌ల కోసం ఏకంగా 20 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇంటర్, ట్రేడ్ విభాగంలో సర్టిఫికెట్ ఉన్నవారే అర్హులని పేర్కొన్నా.. బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ పట్టభద్రులూ దరఖాస్తు చేయడంతో ఓఎన్‌జీసీ సిబ్బంది ఆశ్చర్యపోయారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఓఎన్‌జీసీ దేశవ్యాప్తంగా ఉన్న 21 కేంద్రాల ద్వారా నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా కృష్ణా, గోదావరి జిల్లాల పరిధిలోని 19 విభాగాల్లో ఏడాది పాటు శిక్షణ ఇచ్చేందుకు అక్టోబర్‌లో నోటిఫికేషన్ జారీ చేసింది. అకౌంటెంట్(ఇంటర్, డిగ్రీ), ఆటోమెకానిక్, కంప్యూటర్ ఆపరేటర్, డేటా ఎంట్రీ ఆపరేటర్, డ్రాఫ్ట్స్‌మెన్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్ మెకానిక్, ఫిట్టర్, హౌస్ కీపర్, కంప్యూటర్ల నిర్వహణ, లేబొరేటరీ అసిస్టెంట్ (బీఎస్సీ), లైబ్రరీ అసిస్టెంట్, డీజిల్ మెకానిక్, స్టోర్ కీపర్, సర్వేయర్, వెల్డర్ తదితర విభాగాల్లో ఇంటర్ గానీ సంబంధిత ట్రేడ్ విభాగంలో సర్టిఫికెట్ ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేయాలని సూచించింది. ఏడాది కాలంలో స్టైఫండ్‌తో పాటు శిక్షణ పూర్తయిన తర్వాత సర్టిఫికెట్ ఇస్తామని పేర్కొంది. అయితే గడువు ముగిసేసరికి 459 అప్రెంటిస్‌షిప్‌ల కోసం దాదాపు 20 వేల మంది దరఖాస్తు చేశారు. దీంతో ఓఎన్‌జీసీ సిబ్బంది ఆశ్చర్యపోయారు. తాము ఇలాంటి స్పందన ఊహించలేదని, వందల్లో పోస్టులకు వేలల్లో దరఖాస్తులు రావడంతో ఎంపిక ప్రక్రియ ఆలస్యమవుతోందని ఓఎన్‌జీసీ అధికారులు పేర్కొన్నారు. బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ పట్టభద్రులు అనర్హులని నోటిఫికేషన్‌లో పేర్కొన్నా కూడా.. దరఖాస్తులు భారీగా వచ్చాయని వివరించారు.

సినిమా పరిశ్రమ హబ్‌గా విశాఖ: మంత్రి గంటా

పెదవాల్తేరు(విశాఖతూర్పు): సినీ పరిశ్రమ హబ్‌గా విశాఖపట్నం అభివృద్ధి చెందుతోందని రాష్ట్ర మానవవనరులశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఏయూ ప్లాటినం జూబ్లీ అతిథి గృహంలో వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో గంటా మాట్లాడుతూ.. ప్రపంచ సినిమాలు ప్రజలకు చేరువ కావడానికి ఫిలిం ఫెస్టివల్స్ దోహదం చేస్తాయన్నారు. ఈ ఫెస్టివల్ ఈ నెల 10వ తేదీ వరకు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఫిలిం ఫెస్టివల్ కమిటీ చైర్మన్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఏయూ వీసీ జి.నాగేశ్వరరావు, సినీనటులు ఎస్.రోజారమణి, ఎస్.చక్రపాణి, సత్యనారాయణ, ఎస్కే మిశ్రో తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీపై కేంద్రం నష్ట నివారణ చర్యలు

- సమూల మార్పులు చేయాలని నిర్ణయం
- సూచనలు చేసేందుకు సమీక్షా కమిటీ ఏర్పాటు..
- సభ్యులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు



సాక్షి, అమరావతి బ్యూరో: వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) విధానంపై తీవ్ర విమర్శలు వస్తుండటంతో కేంద్ర ప్రభుత్వం నష్ట నివారణ చర్యలు చేపట్టింది. జీఎస్టీ చట్టంలో సమూల మార్పులు చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం తగిన సిఫార్సులు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులతో కేంద్ర ఆర్థిక శాఖ ఇటీవల ఓ సమీక్షా కమిటీని ఏర్పాటు చేసింది. రాష్ట్ర వాణిజ్య శాఖ కమిషనర్ జె.శ్యామలరావును తొలుత ఈ కమిటీలో సభ్యునిగా నియమించారు. కానీ ఆ తర్వాత ఆయన స్థానంలో మధ్యప్రదేశ్ వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ రాఘవేంద్రకుమార్ సింగ్‌ను నియమిస్తూ సవరణ ఉత్తర్వులు జారీ చేశారు.

సమీక్షించే అంశాలివీ..

జీఎస్టీ విధానంలో తీవ్ర విమర్శలకు దారితీసిన అన్ని అంశాలనూ ఈ కమిటీ సమీక్షిస్తుంది. వాటిలో ప్రధానమైనవి పన్ను స్లాబులు. రేట్లలో మార్పులతో పాటు వివిధ వస్తు, సేవలను ఇతర పన్ను స్లాబుల్లోకి మార్చే అంశాన్ని పరిశీలించనుంది. 28 శాతం పన్ను రేటుపై పూర్తి స్థాయిలో సమీక్షించనున్నారు. అలాగే రిటర్న్స్ దాఖలులో సంక్లిష్టత తొలగించడం, కాంపోజిషన్ పథకం గరిష్ట పరిమితిని పెంచడం తదితరాలను ఈ కమిటీ సమీక్షించనున్నట్లు తెలిసింది. కాగా, ఈ కమిటీ తమ సిఫార్సులను ఈ ఏడాది డిసెంబర్ 31లోగా జీఎస్టీ కౌన్సిల్‌కు సమర్పించాల్సి ఉంది. వాటిని పరిశీలించి కేంద్ర ఆర్థిక శాఖకు పంపుతారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ చట్ట సవరణకు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెడుతుంది. వచ్చే బడ్జెట్ సమావేశాల్లోనే ఈ బిల్లును ప్రవేశపెట్టాలని కేంద్రం భావిస్తోంది.

కమిటీ వివరాలు..

చైర్మన్: వినోద్‌కుమార్, జీఎస్టీ చీఫ్ కమిషనర్, బెంగుళూరు

కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు: యోగేంద్ర గార్గ్, రాజేశ్ పాండే, సంజయ్‌గుప్తా, సచిన్ జైన్

రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు: అనురాగ్ గోయల్ (అస్సాం), సరస్వతి మిశ్రా(ఒడిశా), వీపీ సింగ్(పంజాబ్), అలోక్ గుప్తా(రాజస్థాన్), రాఘవేంద్రకుమార్ సింగ్(మధ్యప్రదేశ్)

శాశ్వత కో-ఆప్షన్ సభ్యులు: శశాంక్ ప్రియ, ధీరజ్ రస్తోగీ, ఎస్.కె.రహమాన్

కమిటీకి సహకరించే సభ్యులు: నేహా గార్గ్, ఎం.ఎస్.కోమిల పూర్ణిమ

జర్నలిస్టుల సంక్షేమానికి చట్టం తేవాలి

ఏపీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి సుబ్బారావు డిమాండ్



మాట్లాడుతున్న ఐవీ సుబ్బారావు

ఎమ్మిగనూరు: ప్రభుత్వాల చేతుల్లో పత్రికా యాజమాన్యాలు కీలుబొమ్మలుగా మారుతున్నాయని, జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక చట్టం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐవీ సుబ్బారావు అన్నారు. బుధవారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో ఏపీయూడబ్ల్యూజే వజ్రోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో, దేశంలో జర్నలిస్టులపై దాడులు ప్రభుత్వాల ప్రేరణతోనే జరుగుతున్నాయని ఆరోపించారు. సీఎం చంద్రబాబు నంద్యాల ఉప ఎన్నిక సభలో జర్నలిస్టులకు ఇచ్చిన త్రిబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం హామీ విషయం ఏమైందని ప్రశ్నించారు. కొత్త అక్రిడేషన్లు ఇవ్వకుండా మరో మూడు నెలలు రెన్యువల్ చేయటం వెనుక కుట్ర దాగి ఉందన్నారు. అక్రిడేషన్లు తగ్గించి జర్నలిస్టులను ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం చేయాలనే కోణం కనిపిస్తోందని విమర్శించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారనే ఆరోపణలతో పలువురు ఏపీయూడబ్ల్యూజే నాయకులను పత్రికా యాజమాన్యాలు ఉద్యోగాల నుంచి తొలగించేందుకు కూడా వెనుకాడట్లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐజేయూ నాయకులు శ్రీనివాసరెడ్డి, ఆలపాటి సురేష్, వేంనరేంద్రరెడ్డి, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు నల్లి ధర్మారావు, మంత్రాలయం మఠం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్రతీర్థులు, సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, బీజేపీ మహిళామోర్చా రాష్ట్ర నాయకులు హేమలతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి పెద్దపీట

నూతన పాలసీని రూపొందించిన కర్ణాటక ప్రభుత్వం

సాక్షి, బెంగళూరు: కర్ణాటక ప్రభుత్వం కాలుష్య నియంత్రణతో పాటు సంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగం పెంపుపై ప్రత్యేక దృష్టి సారించింది. వినూత్న ఆఫర్లను ప్రకటిస్తూ పెట్టుబడులను ఆకర్షించడమే కాక మానవ వనరుల అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తోంది. అందులో భాగంగా ప్రత్యేక పాలసీని రూపొందించగా, ఇది త్వరలోనే అమల్లోకి రానుంది. ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి ముందుకొచ్చే సంస్థలకు ఐదేళ్ల పాటు ట్యాక్స్ హాలిడేను ప్రకటించనుంది. ల్యాండ్ కన్వర్షన్ ఫీజు మొత్తాన్ని (100%) రీయింబర్స్ చేయడంతో పాటు స్టాంప్ డ్యూటీ మొత్తాన్ని ప్రభుత్వమే భరించనుంది. అలాగే ఎలక్ట్రిక్ వాహనాల తయారీ యూనిట్ ఏర్పాటుకు అయ్యే మొత్తంలో 50% ప్రభుత్వం సబ్సిడీ రూపంలో భరించనుంది. ఈ వాహనాల టెస్టింగ్ ట్రాక్‌ను పీపీపీ విధానంలో ప్రభుత్వమే నిర్మించనుంది. వాహనాల చార్జింగ్ పాయింట్లకు అవసరమైన స్థలాన్ని స్థానిక సంస్థలే సమకూర్చనున్నాయి. ఇక ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగించే వారికి (నాన్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు) కూడా అనేక రాయితీలను ప్రభుత్వం కల్పించనుంది. ముఖ్యంగా రోడ్, రిజిస్ట్రేషన్ చార్జీలను రద్దు చేయనుంది. ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి సంబంధించిన కోర్సులు (డిప్లొమో నుంచి పీహెచ్‌డీ వరకూ) చదివే విద్యార్థుల ఫీజుల్లో 50 శాతం వరకూ రీయింబర్స్ చేయనుంది.

నటి విజయశాంతికి హైకోర్టులో ఊరట

సాక్షి, చెన్నై: సినీ నటి విజయశాంతికి మోసం కేసు నుంచి మద్రాసు హైకోర్టు ఊరటను ఇచ్చింది. విజయశాంతి తనను మోసం చేశారంటూ గతంలో ఇందర్‌చంద్ జైన్ అనే వ్యక్తి చెన్నై జార్జ్ టౌన్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఓ స్థల యజమాని, దాని విక్రయం నిమిత్తం విజయశాంతికి పవరాఫ్ పట్టాను ఇచ్చారని, అయితే తనకు కాకుండా మరో వ్యక్తికి విక్రయించి మోసం చేశారని ఆరోపించారు. దీనిపై బుధవారం న్యా

సాక్షి స్పోర్ట్స్
గురువారం 7-12-2017




పుల్లెల గోపీచంద్ అకాడమీ ప్రతిభాన్వేషణ కార్యక్రమం

బ్యాడ్మింటన్ క్రీడలో ఓనమాలు దిద్దుతోన్న చిన్నారులకు మంచి అవకాశం. పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ, ఐడీబీఐ ఫెడరల్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ సంయుక్తంగా కొత్త టాలెంట్ సెర్చ్ కార్యక్రమాన్ని చేపట్టాయి. దీని ప్రకారం అండర్-10 స్థాయిలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించి వారికి గోపీచంద్ అకాడమీలో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణకు ఎంపికవ్వాలంటే చిన్నారులు బ్యాడ్మింటన్ ఆడుతున్న 2 నిమిషాల నిడివి ఉన్న వీడియోలను ఈనెల 28వ తేదీలోపు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లోని 'ఐడీబీఐ ఫెడరల్ క్వెస్ట్ ఫర్ ఎక్స్‌లెన్స్' పేజీల్లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఫుట్‌వర్క్, స్పీడ్, ఆడే తీరు, రాకెట్ సమన్వయం తదితర అంశాలను పరిశీలించి 10-15 మంది చిన్నారులను ఎంపిక చేస్తామని భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ గోపీచంద్ తెలిపారు.

భారత్ నాలుగు రోజులు ఆడుకుంది. బ్యాటింగ్‌లో నిలకడను చూపెట్టింది. బౌలింగ్‌లో వైవిధ్యాన్ని కనబరిచింది. మొత్తానికి అంతటా ఆధిపత్యాన్ని చాటింది. కానీ శ్రీలంక... ఒకే ఒక్క రోజు పోరాడింది. ఆతిథ్య జట్టు విజయాన్ని ఆఖరి పోరాటంతో అడ్డుకుంది. చివరి రోజు భారత్ ఆశల ముంగిట పరుగుల మేడ కట్టేసింది. మూడో టెస్టుకు 'డ్రా' ట్విస్ట్ ఇచ్చింది.

చేయి తిరగక... చేజారింది!



ఇవీ 9 సిరీస్ విజయాలు...

ప్రత్యర్థి	వేదిక	ఏడాది	టెస్టులు	ఫలితం
శ్రీలంక	శ్రీలంక	2015	3	2-1
దక్షిణాఫ్రికా	భారత్	2015	4	3-0
విండీస్	విండీస్	2016	4	2-0
న్యూజిలాండ్	భారత్	2016	3	3-0
ఇంగ్లండ్	భారత్	2016	5	4-0
బంగ్లాదేశ్	భారత్	2017	1	1-0
ఆస్ట్రేలియా	భారత్	2017	4	2-1
శ్రీలంక	శ్రీలంక	2017	3	3-0
శ్రీలంక	భారత్	2017	3	1-0

9

టెస్టుల్లో భారత్‌కిది వరుసగా తొమ్మిదో సిరీస్ విజయం. గతంలో ఈ ఘనత సాధించిన ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్ల సరసన టీమిండియా నిలిచింది.

బౌలర్ల వైఫల్యంతో ఆఖరి టెస్టు డ్రా

- 1-0తోనే భారత్‌కు తొమ్మిదో సిరీస్
- లంకేయుల వీరోచిత పోరాటం
- ధనంజయ సెంచరీ, రాణించిన రోషన్

న్యూఢిల్లీ: లంక పోరాడింది. వీరోచితంగా పోరాడింది. మూడో టెస్టును కాపాడుకుంది. 'డ్రా'తో గట్టెక్కింది. యువ బ్యాట్స్‌మన్ ధనంజయ డిసిల్వా శతకంతో పరాజయ బాటను తుడిపేస్తే... రోషన్ సిల్వా, నిరోషన్ డిక్‌వెలా కడదాకా నిలిచి మ్యాచ్‌కు ఊహించని ఫలితాన్నిచ్చారు.

నిరాశ వెంటే ఆనందమంటే ఇదేనేమో! ఈ టెస్టు ఫలితం కోహ్లి శిబిరంలో నిరాశను మిగిల్చితే... సిరీస్ విజయం ఓదార్చింది. మ్యాచ్ ముగిశాక 'డ్రా'తో మైదానాన్ని భారంగా వీడిన భారత ఆటగాళ్లు... నిమిషాల వ్యవధిలో అదే మైదానంలో 1-0తో సిరీస్ ట్రోఫీని అందుకొని మురిసిపోయారు.

అదరగొట్టిన ధనంజయ

ఓవర్‌నైట్ స్కోరు 31/3తో చివరి రోజు ఆట కొనసాగించిన శ్రీలంక మ్యాచ్ ముగిసే సమయానికి 103 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 299 పరుగులు చేసింది. ఓవర్‌నైట్ బ్యాట్స్‌మన్ ధనంజయ డిసిల్వా (219 బంతుల్లో 119; 15 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీతో కదం తొక్కగా... మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ రోషన్ సిల్వా (154 బంతుల్లో 74 నాటౌట్; 11 ఫోర్లు), డిక్‌వెలా (72 బంతుల్లో 44 నాటౌట్; 6 ఫోర్లు) రాణించారు. ఆఖరి రోజు ఆటలో జడేజా (3/81), అశ్విన్ (1/126) కేవలం ఒక్కో వికెట్ మాత్రమే పడగొట్టగలిగారు. ఈ మ్యాచ్‌లో డబుల్ సెంచరీని... సిరీస్‌లో రెండు డబుల్ సెంచరీలు చేసిన కెప్టెన్ విరాట్ కోహ్లికే 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్', 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' అవార్డులు లభించాయి. మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ 1-0తో కైవసం చేసుకుంది. తొలి టెస్టు కూడా 'డ్రా'గా ముగియగా... రెండో టెస్టులో కోహ్లి సేన ఘనవిజయం సాధించిన సంగతి తెలిసిందే.

ఫిరోజ్ షా కోట్లా స్టేడియం భారత స్పిన్నర్లకు స్వర్గధామం. ఒక్కడే (కుంబ్లే) ఒక ఇన్నింగ్స్‌లోనే పది వికెట్లు తీసిన పిచ్‌పై భారత్ భంగపడటం నిజంగా వైఫల్యమే. లంక బ్యాట్స్‌మెన్ వీరోచిత పోరాటాన్ని తక్కువ చేయలేం. అలాగే భారత బలగాన్ని తక్కువ చూడలేం. కానీ చూశాం! వరుసగా తొమ్మిదో సిరీస్ విజయాన్ని 2-0తో గెలుచుకుంటామనుకుంటే 1-0తోనే తృప్తి పడ్డాం.

ఐదో రోజు ఆట మొదలైన కాసేపటికే రవీంద్ర జడేజా ఓవర్‌నైట్ బ్యాట్స్‌మన్ మాథ్యూస్ (1)ను రహానే క్యాచ్‌తో అవుట్ చేశాడు. దీంతో లంక పతనం ప్రారంభమైందని అంతా అనుకున్నారు. కానీ కెప్టెన్ చండిమాల్ (90 బంతుల్లో 36; 2 ఫోర్లు) అండతో ధనంజయ డిసిల్వా ఇన్నింగ్స్‌ను కుదుట పరిచాడు. ఇద్దరూ జాగ్రత్తగా ఆడారు. ఈ క్రమంలో డిసిల్వా 92 బంతుల్లో, 8 ఫోర్లు, 1 సిక్స్‌తో అర్ధసెంచరీని పూర్తి చేసుకున్నాడు. జట్టు స్కోరు వందకు చేరింది. మరో వికెట్ చేజార్చుకోకుండా 119/4 స్కోరు వద్ద లంక లంచ్ బ్రేక్‌కు వెళ్లింది.

స్కోరు వివరాలు

భారత్ తొలి ఇన్నింగ్స్: 536/7 డిక్లేర్డ్; శ్రీలంక తొలి ఇన్నింగ్స్: 373; భారత్ రెండో ఇన్నింగ్స్: 246/5 డిక్లేర్డ్; శ్రీలంక రెండో ఇన్నింగ్స్: కరుణరత్నే (సి) సాహా (బి) జడేజా 13; సమరవిక్రమ (సి) రహానే (బి) షమి 5; ధనంజయ డిసిల్వా రిటైర్డ్ హర్ట్ 119; లక్మల్ (బి) జడేజా 0; మాథ్యూస్ (సి) రహానే (బి) జడేజా 1; చండిమాల్ (బి) అశ్విన్ 36; రోషన్ సిల్వా నాటౌట్ 74; డిక్‌వెలా నాటౌట్ 44; ఎక్స్‌ట్రాలు 7; **మొత్తం (103 ఓవర్లలో 5 వికెట్లకు) 299.**

వికెట్ల పతనం: 1-14, 2-31, 3-31, 4-35, 5-147.

బౌలింగ్: ఇషాంత్ శర్మ 13-2-32-0, షమి 15-6-50-1, అశ్విన్ 35-3-126-1, జడేజా 38-13-81-3, విజయ్ 1-0-3-0, కోహ్లి 1-0-1-0.

అశ్విన్‌కు ఏమైంది

కుంబ్లే తర్వాత హర్భజన్‌లో వైవిధ్యం కనిపించినప్పటికీ... అతనికంటే మిన్నగా కెప్టెన్ల విశ్వాసం పొందిన బౌలర్ అశ్విన్. సొంతగడ్డపై టెస్టుల్లో తన మార్కు స్పిన్‌తో టీమిండియా వరుస విజయాల్లో భాగమైన ఈ చెన్నై స్పిన్నర్ ఈ మ్యాచ్‌లో తేలిపోయాడు. ఏకంగా 35 ఓవర్లు వేసిన అశ్విన్ 126 పరుగులు సమర్పించుకొని ఒక వికెటే తీశాడు.

రెండో సెషన్‌లోనూ ధనంజయ, చండిమాల్ ఒత్తిడి దరిచేరకుండా ఆడారు. ఈ జోడీని విడగొట్టేందుకు కోహ్లి స్పిన్నర్లను అదేపనిగా పురమాయించాడు. ఎట్టకేలకు అశ్విన్... కెప్టెన్ చండిమాల్‌ను బౌల్డ్ చేయడంతో లంక ఐదో వికెట్‌ను 147 పరుగుల వద్ద కోల్పోయింది. క్రీజులో పాతుకుపోయిన ధనంజయకు రోషన్ జతయ్యాడు. వీళ్లిద్దరు లంక పాలిట ఆపద్బాంధవులయ్యారు. ఎక్కడా ఏకాగ్రత కోల్పోకుండా జాగ్రత్త పడ్డారు. ఈ దశలో డిసిల్వా 188 బంతుల్లో 13 ఫోర్లు, 1 సిక్స్‌తో సెంచరీని పూర్తి చేసుకున్నాడు. అనంతరం కండరాల నొప్పితో అసౌకర్యంగా కనిపించిన అతను జట్టు స్కోరు 200 దాటాక రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. తర్వాత వచ్చిన డిక్‌వెలా కూడా ఓ పట్టాన భారత బౌలర్లకు లొంగకపోవడంతో కోహ్లి చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు. 226/5 స్కోరు వద్ద రెండో సెషన్ ముగిసింది. మూడో సెషన్ కూడా కలిసిరాకపోవడంతో భారత బౌలర్లకు కష్టాలు తప్పలేదు. రోషన్, డిక్‌వెలా అర్ధ సెంచరీలు పూర్తి చేసుకొని మ్యాచ్ ముగిసే సమయానికి ఆరో వికెట్‌కు 94 పరుగులు జోడించారు.

లంక పాలిట ఆపద్బాంధవులు





ఎక్కడ కొట్టింది తేడా?

సాక్షి క్రీడావిభాగం

మూడో టెస్టు డ్రాకు కారణమేంటి..? లంక బ్యాట్స్‌మెన్ పోరాట పటిమా..? భారత బౌలర్ల (ప్రత్యేకించి స్పిన్నర్లు) వైఫల్యమా..? మన ఖాతాలో మరో విజయం చేరకపోవడానికి లోపం ఎక్కడుంది? ఈ ప్రశ్నలన్నిటికీ సమాధానం బౌలింగ్‌ను విశ్లేషించడమే..!

నాలుగో రోజే స్వల్ప వ్యవధిలో మూడు వికెట్లు పడగొట్టి... విజయానికి బాటలు వేసుకుని... పిచ్, వాతావరణ పరిస్థితులు అనుకూలించి... కావల్సినన్ని ఓవర్లు అందుబాటులో ఉన్నా చివరి రోజు లంక రెండో ఇన్నింగ్స్‌ను చుట్టేయలేకపోవడం మన బౌలర్ల వైఫల్యమే. మరీ ముఖ్యంగా స్పిన్నర్లను వేలెత్తి చూపాల్సిన పరిస్థితి. అంతమాత్రాన లంక బ్యాట్స్‌మెన్ ధనంజయ డిసిల్వా, రోషన్ సిల్వా, డిక్‌వెలాల ప్రదర్శనను విస్మరించలేం. ఫిరోజ్ షా కోట్లా వంటి స్పిన్నర్లకు స్వర్గధామమైన పిచ్‌పై భారత బౌలింగే స్థాయికి తగ్గట్లు లేదనుకోవాలి. వాస్తవానికి బుధవారం 87 ఓవర్ల ఆట సాగింది. ఈ లెక్కన రోజులో దాదాపు మొత్తం ఓవర్లు వేసినట్లే. ఇందులో అశ్విన్ 30, జడేజా 33 ఓవర్లు వేశారు. అంటే.. సుమారు 80 శాతం బౌలింగ్ వారే చేశారు. అయినా సాధించింది చెరో వికెట్టే. ఇందులోనూ చండిమాల్ ముందుకొచ్చి ఆడి అనవసరంగా అశ్విన్‌కు వికెట్ ఇచ్చాడు. జడేజా... మాథ్యూస్‌ను అవుట్ చేసినా అది నోబాల్. అయితే రివ్యూకు వెళ్లకపోవడంతో వికెట్ లభించింది. దీనిప్రకారం చూస్తే పడిన రెండు వికెట్లలోనూ బౌలర్ల ప్రతిభ లేదు. ఒకట్రెండు మంచి అవకాశాలు చేజారడం ఆటలో సహజం. వాటి కారణంగానే ఫలితం రాలేదని నిందించలేం. మేటి బ్యాట్స్‌మెన్ ఉన్న ఆసీస్, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్‌లనే అయిదో రోజు కుదురుకోనీయకుండా చేసి, రెండు సెషన్లలోపే ముగించిన అశ్విన్, జడేజాలకు ఇది నిజంగా 'టెస్టు' సమయమే. ఓవైపు తొలుత విశ్రాంతి అని చెప్పి నెమ్మదిగా టి20లు, వన్డేల నుంచి తప్పించిన వైనం.. మరోవైపు చహల్ వంటి లెగ్ స్పిన్నర్‌ను టెస్టుల్లోనూ ఆడించాలన్న వ్యాఖ్యలు, వైవిధ్యం చూపే కుల్దీప్‌లాంటివారు తుది జట్టులో తప్పక ఉండాలన్న అంచనాలు.. అక్షర్ పటేల్ వంటి లెఫ్టార్మ్ స్పిన్నర్‌ను ఎంపిక చేయాలన్న విశ్లేషణల మధ్య... సీనియర్ స్పిన్ ద్వయం మేల్కొనాల్సిన సమయం వచ్చింది.

'స్లిప్' పారా'హుషార్'...

'క్యాచ్‌లే మ్యాచ్‌లను గెలిపిస్తాయి' అనేది సంప్రదాయ నానుడి. మరీ ముఖ్యంగా టెస్టుల్లో స్లిప్ ప్రాధాన్యం అంతా ఇంతా కాదు. ఈ ప్రదేశంలో ఎంత చురుగ్గా ఉంటే అంత ప్రయోజనం. ప్రస్తుత జట్టులో 'స్లిప్ స్పెషలిస్ట్'ల కొరత కనిపిస్తోంది. ఈ మ్యాచ్‌లో రహానేను గల్లీ ఏరియాలో ఉంచడం చర్చకు తావిచ్చింది. దాంతోపాటు విశ్లేషకులు కూడా జట్టులోని స్లిప్ స్పెషలిస్ట్‌లను సరిగ్గా వినియోగించుకోవడం లేదని వ్యాఖ్యానించారు.

రాబోయే దక్షిణాఫ్రికా సిరీస్‌లో ఎదురయ్యేది పేస్ పిచ్‌లు. అలాంటిచోట స్లిప్‌లోకి దూసుకొచ్చే బంతిని అంతే ఒడుపుగా అందుకునే నైపుణ్యం అవసరం. విదేశాల్లోనూ జైత్రయాత్ర సాగించాలన్న ప్రణాళికల్లో ఉన్న కోహ్లి సేన ఈ విషయమై శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది. దీంతోపాటు షార్ట్ లెగ్ ఫీల్డర్‌గా ఎవరిని ఉంచాలన్నదీ ఆలోచించాల్సిన విషయమే. ఇక దేశంలో నెంబర్ వన్ టెస్టు కీపర్‌గా పేరొందిన సాహా... కీలక సమయంలో స్టంపౌట్ అవకాశాన్ని వదిలేశాడు.

కొసమెరుపు: ఢిల్లీ టెస్టుకు లంక మూడు మార్పులతో బరిలో దిగింది. ఈ కారణంగా జట్టులోకి వచ్చిన ధనంజయ డిసిల్వా, రోషన్ సిల్వాలే భారత్ విజయానికి అడ్డుగోడలా మారారు.

ఢిల్లీ X మధ్యప్రదేశ్

సాక్షి, విజయవాడ స్పోర్ట్స్: లీగ్ దశలో ఒక్క పరాజయం కూడా చవిచూడని ఢిల్లీ జట్టు రంజీ ట్రోఫీలో నాకౌట్ పోరుకు సమాయత్తమైంది. మూలపాడులోని గోకరాజు లైలా గంగరాజు ఏసీఏ క్రికెట్ కాంప్లెక్స్‌లో ఐదురోజులపాటు జరిగే ఈ క్వార్టర్ ఫైనల్లో మధ్యప్రదేశ్‌తో ఢిల్లీ తలపడనుంది. సీనియర్ క్రికెటర్ గంభీర్‌తోపాటు రిషభ్ పంత్, హిమ్మత్ సింగ్, నితీశ్ రాణా, ఉన్ముక్త్ చంద్‌లతో ఢిల్లీ పటిష్టంగా కనిపిస్తోంది. మరోవైపు బుండేలా సారథ్యంలోని మధ్యప్రదేశ్ జట్టు ఆశలన్నీ నమన్ ఓజా, ఈశ్వర్ పాండే, మిహిర్ హిర్వాణీలపై ఆధారపడి ఉన్నాయి. ఇతర వేదికల్లో గురువారమే మొదలయ్యే క్వార్టర్ ఫైనల్స్‌లో ముంబైతో కర్ణాటక (నాగ్‌పూర్‌లో), విదర్భతో కేరళ (సూరత్‌లో), గుజరాత్‌తో బెంగాల్ (జైపూర్‌లో) తలపడతాయి.

నేటి నుంచి రంజీ క్వార్టర్స్

ఆసీస్‌దే అడిలైడ్ టెస్టు



అడిలైడ్: ఇంగ్లండ్ పోరాటం... కెప్టెన్ రూట్ పట్టుదలతో ఉత్కంఠ రేపిన యాషెస్ సిరీస్‌లోని రెండో టెస్టు ఫలితం చివరకు ఆస్ట్రేలియా వైపే మొగ్గింది. పేసర్లు మిచెల్ స్టార్క్ (5/88), హాజల్‌వుడ్ (2/49) ధాటికి పర్యాటక జట్టు అయిదో రోజు 57 పరుగులు మాత్రమే చేయగలిగింది. 354 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 233 పరుగులకు ఆలౌటైంది. దీంతో ఆసీస్ 120 పరుగులతో 'యాషెస్ తొలి డే నైట్' టెస్టును గెలుచుకుని సిరీస్‌లో 2-0తో ఆధిక్యంలో నిలిచింది. ఓవర్‌నైట్ స్కోరు 176/4తో బుధవారం ఆట కొనసాగించిన ఇంగ్లండ్‌ను హాజల్‌వుడ్ దెబ్బ తీశాడు. రూట్ (67; 9 ఫోర్లు), వోక్స్ (5)లను ఓవర్‌నైట్ స్కోర్ వద్దే అవుట్ చేశాడు. మొయిన్ అలీ (2) విఫలమయ్యాడు. ఓవైపు బెయిర్ స్టో (36; 5 ఫోర్లు) నిల్చున్నా... ఓవర్టన్ (7), బ్రాడ్ (8)లను స్టార్క్ వెనక్కి పంపాడు. చివరికి అతడి బౌలింగ్‌లోనే బెయిర్‌స్టో అవుటయ్యాడు. మూడో టెస్టు ఈనెల 14 నుంచి పెర్త్‌లో జరుగుతుంది.

సింగిల్స్ చాంప్స్ ప్రణవ్, అభిలాష

సాయి విష్ణు జంటకు డబుల్స్ టైటిల్

సాక్షి, తెనాలి: జాతీయ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ క్రీడాకారులు అండర్-15 విభాగంలో మూడు టైటిల్స్‌ను కైవసం చేసుకున్నారు. బాలుర సింగిల్స్‌లో గంధం ప్రణవ్ రావు, బాలికల సింగిల్స్‌లో అభిలాష విజేతలుగా నిలిచారు. బాలుర డబుల్స్ విభాగంలో పుల్లెల సాయివిష్ణు-ప్రణవ్ రావు జంట చాంపియన్‌గా అవతరించింది. అండర్-15 బాలుర ఫైనల్లో ప్రణవ్ రావు (తెలంగాణ) 15-21, 23-21, 21-4తో జయంత్ రాణా (హరియాణా)పై గెలుపొందాడు. బాలికల ఫైనల్లో అభిలాష (తెలంగాణ) 21-6, 21-12తో తస్నీమ్ (గుజరాత్)ను ఓడించింది. బాలుర డబుల్స్ టైటిల్ పోరులో ప్రణవ్ రావు-సాయివిష్ణు ద్వయం 21-14, 21-23, 21-12తో జయంత్ రాణా (హరియాణా)-షేక్ అర్షద్ (ఆంధ్రప్రదేశ్) జంటపై విజయం సాధించింది.



ట్రోఫీలతో సాయి విష్ణు, ప్రణవ్, అభిలాష

ధోని... తిరిగి చెన్నైకి



న్యూఢిల్లీ: ధోని మళ్లీ చెన్నై చెంత చేరనున్నాడు. ఒక ఫ్రాంచైజీ గత జట్టు నుంచి గరిష్టంగా ఐదుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకునే అవకాశాన్ని ఐపీఎల్ పాలక మండలి కల్పించింది. వచ్చే సీజన్ కోసం ఆటగాళ్ల వేలాన్ని జనవరి చివరి వారంలోగానీ ఫిబ్రవరి తొలి వారంలో గానీ నిర్వహిస్తామని లీగ్ వర్గాలు తెలిపాయి. 2013 స్పాట్ ఫిక్సింగ్ నేపథ్యంలో గత రెండు సీజన్‌లకు సస్పెన్షన్‌తో దూరమైన చెన్నై సూపర్ కింగ్స్, రాజస్తాన్ రాయల్స్ తిరిగి లీగ్‌లోకి వచ్చేశాయి. ఆటగాళ్ల కొనుగోలు వ్యయాన్ని రూ. 66 కోట్ల నుంచి రూ. 80 కోట్లకు పెంచింది. ఫ్రాంచైజీలు 2019లో రూ. 82 కోట్లు, 2020లో రూ. 85 కోట్ల మేర ఖర్చు పెట్టవచ్చు. వేలానికి ముందే ముగ్గురిని రీటెయిన్ చేసుకుంటే ఈ మొత్తంలో నుంచి రూ. 33 కోట్లను తగ్గిస్తారు. అన్ క్యాప్డ్ ఆటగాళ్లకు రూ. 30 లక్షల నుంచి 40 లక్షలకు పెంచింది. క్యాప్డ్ ఆటగాళ్లను రూ. 50 లక్షల నుంచి రూ. 75 లక్షల మొత్తంతో చేజిక్కించుకోవచ్చు. గతంలో ఇది రూ. 30 లక్షల నుంచి 50 లక్షలే ఉండేది.

బెల్జియంను బోల్తా కొట్టించి...

భువనేశ్వర్: లీగ్ మ్యాచ్‌ల్లో నిలకడలేమి ఆటతో నిరాశపరిచిన భారత జట్టు నాకౌట్ మ్యాచ్‌లో మాత్రం అద్భుతం చేసింది. హాకీ వరల్డ్ లీగ్ (హెచ్‌డబ్ల్యూఎల్) ఫైనల్స్ టోర్నీలో సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. రియో ఒలింపిక్స్ రజత పతక విజేత బెల్జియంతో బుధవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో భారత్ 'షూటౌట్'లో 3-2తో గెలిచింది. నిర్ణీత సమయానికి రెండు జట్లు 3-3తో సమంగా ఉండటంతో విజేతను నిర్ణయించడానికి షూటౌట్‌ను నిర్వహించారు. షూటౌట్‌లో భారత గోల్‌కీపర్ ఆకాశ్ చిట్టే బెల్జియం ఆటగాళ్లకు అడ్డుగోడలా నిలబడి జట్టును గెలిపించాడు. షూటౌట్‌లో భారత్ తరపున లలిత్ ఉపాధ్యాయ్, రూపిందర్, హర్మన్‌ప్రీత్ గోల్స్ చేయగా... బెల్జియం జట్టు తరపున ఫ్లోరెంట్, ఆర్థర్ సఫలమయ్యారు. నిర్ణీత సమయంలో భారత్ తరపున గుర్జంత్ సింగ్ (31వ ని.లో), హర్మన్‌ప్రీత్ సింగ్ (35వ ని.లో), రూపిందర్ పాల్ (46వ ని.లో) ఒక్కో గోల్ చేయగా... బెల్జియం జట్టుకు లుపేర్ట్ (39వ, 46వ .లో) రెండు గోల్స్, కెయుస్టర్స్ (53వ ని.లో) ఒక గోల్ అందించారు.

హెచ్‌డబ్ల్యూఎల్ సెమీస్‌లో భారత్



MARUTI SUZUKI
Way of Life!


భారతదేశంలో ప్రతిరోజూ సీటుబెల్ట్
పెట్టుకోకపోవడం వలనా 15 మంది చనిపోతున్నారు.

వారిలో మీరూ ఒకరు కాకుడదు.

డ్రైవ్ చేసే ముందు మీతో పాటు కారులో వున్న
ఇతరులను కూడా అడగండి

#PehniKya?

Issued in public interest for road safety by Maruti Suzuki. Source: Road Accident Data 2016, MORTH. #MovingIndiaAhead



BAJAJ
2 సంవత్సరాల ఉచిత ఇన్సూరెన్స్
ఆదా ₹3600* వరకు
కొత్త సంవత్సరం రాక ముందే,
కొత్త సంవత్సరపు వేడుకలు.
త్వరపడండి! ఆఫర్ కేవలం 2017 డిసెంబర్ 15 వరకే
ఆదా ₹2,900 వరకు
pulsar ఆదా ₹3,600 వరకు
CT100 ఆదా ₹1,300 వరకు
Discover ఆదా ₹2,800 వరకు
PLATINA ఆదా ₹2,600 వరకు
AVENGER ఆదా ₹3,200 వరకు
Call 04033992453
*Savings applicable only for Andhra Pradesh. 2 years insurance at no cost to customer. Offer available on the entire range except RS200, NS200, Pulsar 220, Avenger 220 and CT100. These variants have only 1 year free insurance. No offer on CT100B. Fixed offer, insurance provided at the discretion of Bajaj dealer.
Authorised Dealers For Bajaj Auto Ltd.: Cuddapah HAROON BAJAJ 08562-244228, 244284 • Proddatur HAROON BAJAJ 9948060786, 9948089087. **Authorised Service Centre**: RAYACHOTY 9948089080, RAJAMPET 9948020515, RLY KODUR 9948089086, BADVEL 9490653654, VEMPALLI 9848861343, NANDALUR 9948093080, KAMALAPURAM 9948089085, MUDDUNUR 9676410864, MADHAVARAM 9912062100, JAMMALAMADUGU 9966931909, YERRAGUNTLA 9963989143, PULIVENDULA 8125282923, JAMMALAMADUGU 9948030110, MYDUKUR 8500900795, PORUMAMILLA 9573107337, R KONDAPURAM 9966467954, GALIVEEDU 9440556086.

Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No. 310, Tadigotla Village, Chintakommadinne Mandal, YSR Kadapa District. 516 003 and Printed at Jagati Publications Limited, Survey No. 310, Tadigotla Village, Chintakommadinne Mandal, YSR Kadapa District. 516 003 EDITOR: V. Murali, Phone No. 08562-200076, 77 RNI Regn No. APTEL/2008/23796.



● కూతురు ఆరాధ్యతో ఐశ్వర్య

స్కూల్ చంకెక్కిందా?

మంగళూరులో పెళ్లి. బాజాబజంత్రీ. పెళ్లికూతురు, పెళ్లికొడుకు వెరీ హ్యాపీ. హండ్రెడ్ టైప్స్ పుడ్డు. ఫిఫ్టీ టైప్స్ స్వీట్లు. ఇక స్నాకులు, పానీయాలు లెక్కలేనన్ని. కానీ ఎవరూ అటు చూడ్డం లేదు. పెళ్లికొడుకునీ, పెళ్లికూతుర్నీ చూడటం లేదు. స్వీట్లను, హాట్లను, పానీయాలనూ చూడ్డం లేదు. ఎందుకూ అనుకుంటున్నారా? నైట్ మ్యారేజ్‌లో కరెంటు పోయిందనుకుంటున్నారా? అదేదీ కాదండీ, పెళ్లికి ఐశ్వర్యారాయ్ వచ్చింది. ఆవిడొస్తే ఇంకేమన్నా కనిపిస్తుందా అండీ. దానికి తోడు చంకలో ఇంకో అందమైన అమ్మాయి. అదేనండీ.. కూతురు ఆరాధ్య. అంతా బానే ఉందండీ, వచ్చినందుకు ఐశ్వర్యకు ప్రాబ్లమ్ లేదు. పిలిచినందుకు పెళ్లికూతురు వైపు వాళ్లకూ ప్రాబ్లం లేదు. మంగళూరు మంగళూరంతా హ్యాపీ. కానీ అదేంటో.. షిర్‌జమాన్‌కి నచ్చలా! 'ఎప్పుడు చూసినా ఆరాధ్య.. అమ్మ చంకలో వేలాడుతుంది. స్కూల్‌కి పోదా? అసలా స్కూలేం స్కూలు? మా అమ్మ చంక ఎక్కాలీ అన్నప్పుడల్లా సెలవిస్తుందా? వి.ఐ.పి.లకు ఇలాంటి వెసులుబాట్లు కూడా ఉంటాయా? మా పిల్లలేం పాపం చేశారు వాళ్లకు కూడా మేం పెళ్లిళ్లకు పోయినప్పుడు సెలవులు ఇవ్వొచ్చుగా. ఇవన్నీ ఎందుకు లెండి. అసలు అమ్మాయి చదువేం కావాలి? అందం చందం ఉండే చాలు, చదువు సంధ్య అక్కర్లేదు అనుకుంటున్నారా'అని కాస్త ఘాటుగానే ట్వీటిందండోయ్. ఇంతకీ షిర్‌జమాన్? ఎవరో మరి. ఆమె ఉండటం అయితే ఫారిన్‌లో నట. అక్కణ్ణుంచి, ఇక్కడి విశేషాలు చదివి ట్వీట్ చేసింది.

హనీ దగ్గర మనీ లేదు!



● హనీప్రీత్, గుర్మీత్

'డేరా సచ్చా సౌదా' చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ 2002లో చేసిన అత్యాచారాలకు మొన్న ఇరవై ఏళ్ల జైలు శిక్ష, ముప్పై లక్షల జరిమానా ఖరారైంది. తెలిసిన వార్త ఎందుకు చెబుతున్నారు అని మీరు అనుకునే లోపే అసలు విషయంలోకి వచ్చేస్తాం. రామ్ రహీమ్ ఇష్టతనయ, దత్తపుత్రిక హనీప్రీత్ సింగ్.. 'నో హనీ, నో మనీ' అని లబోదిబోమంటోంది. ''కోర్టులో కేసు కొట్లాట్టానికి కూడా క్యాష్ కరువైంది. నా బ్యాంక్ అకౌంట్ ఫ్రీజ్ అయిపోయింది. దుడ్లన్నీ ఐస్ అయిపోయినయ్. చలికాలం కదా లాయర్లు 'ఐసొద్దు, హాట్ హాట్ నోట్స్ ఇవ్వు' అంటున్నారు. కనుక కోర్టు నాయందు దయ ఉంచి బ్యాంకు ఫ్రిజ్జు ఓపెన్ చేయనిస్తే మంచి లాయర్‌ను పెట్టుకుని నా అమాయకత్వాన్ని నిరూపించుకుంటాను' అని బోరుమందట. వాడెవడో అత్యాచారం చేస్తే ఈవిడ అమాయకత్వం నిరూపించుకోవాల్సిన అవసరం ఏమొచ్చిందని అనుకుంటున్నారా? పెంపుడు తండ్రిని అరెస్ట్ చేసిన వెంటనే ఆశ్రమం చుట్టూ ఉన్న పంచకుల ఏరియాలో అల్లర్లకు 41 మంది చనిపోయారు. 260 మంది గాయాల పాలయ్యారు. ఆ అల్లర్ల వెనుక మాస్టర్ మైండ్ ఈ మేడమేనంట. అదీ కేసు. లేదు క్యాష్!

ఆర్షీ వంతు వచ్చింది



● ఆర్షీఖాన్

బియాల్టీ షో లలో ఎన్ని వింతలు, విడ్డూరాలు జరుగుతాయో తెలుగు 'బిగ్ బాస్' షోలో మీరు చూసే ఉంటారు. హిందీ 'బిగ్ బాస్ 11' షోలో ఇప్పుడు అలాంటి విడ్డూరమే ఒకటి ప్రేక్షకుల్ని నవ్వించింది. అందులో వికాస్ గుప్త, ఆర్షీ ఖాన్ అనే ఇద్దరు కంటెస్టెంట్‌లు ఉన్నారు. ఎవరో.. పొద్దుపోక 'క్విజ్ ఆడదాం' అనగానే, మిగతా కంటెస్టెంట్‌లంతా క్విజ్ మాస్టర్‌గా వికాస్‌ను సెలక్ట్ చేసుకున్నారు. ఆర్షీ ఖాన్ వంతు వచ్చింది. ఆయన ప్రశ్నలు వేస్తే ఈమె సమాధానాలు చెప్పాలి. మొదటి ప్రశ్న వేశాడు వికాస్.

''ఢిల్లీ రాజధాని ఏది?''

''భోపాల్'' అని టక్కున చెప్పేసింది ఆర్షీ.

పెద్దగా నవ్వేశాడు వికాస్. వెంటనే కెమెరా వైపు తిరిగి, ''హాయ్ ఆలియా.. మీట్ యువర్ ఫ్యాన్. ఈమె నీలా కావాలనుకుంటోంది'' అన్నాడు. (ఆలియా జనరల్ నాలెడ్జి మీద చాలా జోకులున్నాయి. అందుకే వికాస్ అలా అన్నాడు).

క్వొశ్చన్ నెం.2

''కేజీ ఇనుము ఎక్కువ బరువుంటుందా? కేజీ దూది ఎక్కువ బరువుంటుందా?''

''ఇనుము'' అని టక్కున చెప్పింది ఆర్షీ. మళ్లీ పెద్దగా నవ్వాడు వికాస్. బిగ్ హౌస్ లోపల, ముంబైలో టీవీ చూస్తున్న ప్రతి హౌస్ లోపల నవ్వులే నవ్వులు. నవ్వించడానికి ఆర్షీ ఈ సమాధానాలు చెప్పి ఉంటుందని ఎపిసోడ్ చివర వికాస్ ఆమెను గట్టెక్కించాడు. తను క్యాప్టెన్ ఆఫ్ ది హౌస్‌గా చాన్స్ కొట్టేశాడు.

సమర్పణ: నూరు దడవై



టొమాటోని పేస్ట్‌లా చేసి దానిలో తాజా కలబంద రసం,పెరుగు కలిపి ముఖానికి అప్లయ్ చేసుకోవాలి. ఇలా చేస్తే మొటిమలతోపాటు వాటివల్ల ఏర్పడే మచ్చలు కూడా పోతాయి.

ఢిల్లీలో ఇవ్వాళ్ల ఉన్న కాలుష్యం... కొన్ని రోజుల్లోనే మనకీ రావచ్చనుకోడానికి ఎవరూ సందేహించనక్కర్లేదు. అంటే ఢిల్లీ దూరం లేనట్టేగా? మరి ఢిల్లీలాంటి కాలుష్యాల్నుంచి... మనల్ని దూరంగా ఉంచడానికి మన ఊపిరితిత్తులు ఏం చేస్తాయి? వాటిని కాపాడుకోడానికి మనం ఏం చేయాలి? ఈ కథనంలో తెలుసుకుందాం!

ఢిల్లీ దూరం లేదు!



కాలుష్య తీవ్రతను సూచించే 'చిత్ర'మిది: ప్రపంచాన్నే అబ్బురపరిచేంతగా ఢిల్లీని కాలుష్యం ఆవరించింది. ఇటీవల జరిగిన ఇండియా అండ్ శ్రీలంక క్రికెట్ మ్యాచ్‌లో ఆటగాళ్లు మాస్క్ ధరించి ఆడటం కాలుష్య తీవ్రతను సూచించింది.

కాలుష్యం ఎంతటి తీవ్రమైన అనర్థాలు తెచ్చిపెడుతుందో ఇటీవల ఢిల్లీ నగరం మనకు పాఠాలు చెప్పింది. రోజుల తరబడి స్కూళ్లకు సెలవులివ్వడం, ఆంక్షలతో మాత్రమే వాహనాలను రోడ్డు మీదకి అనుమతించడం... ఈ వార్తలను కొన్నాళ్ల పాటు దాదాపు ప్రతిరోజూ విన్నాం. కాలుష్యం ఇప్పుడు ఢిల్లీకి మాత్రమే పరిమితం కాదు. అన్నిచోట్లా ఉంది. పైగా ఈ చలికాలంలో 'ఇన్వర్షన్' అనే వాతావరణ ప్రక్రియ వల్ల గాలి అంతా ఒకచోట కదలకుండా ఉండిపోతుంది. ఇలాంటి సమయాల్లో కాలుష్యం అక్కడే అలాగే చాలాసేపు ఉండిపోతుంది. ఇలా ఒకేచోట స్టాగ్నేట్ అయిపోయి... అక్కడి పొగ, మంచు, కాలుష్యం కలగలిసిపోయి... 'స్మాగ్' అనే పేరున్న కాలుష్యమేఘం అందరినీ ఆవరిస్తుంది. శీతాకాలంలోని చలి వాతావరణంలో కాలుష్యం ఎటూ కదలలేకపోవడం వల్ల వచ్చే కొన్ని ఆరోగ్య సమస్యలు, వాటిని నివారించడానికి అవసరమైన జాగ్రత్తలను తెలుసుకునేందుకు ఉపయోగపడేదే ఈ కథనం.

కాలుష్యం ఒక చోట పోగుపడిపోవడానికి కేవలం కాలుష్య కారణాలు మాత్రమే కారణం కాదు. కేంద్రీకృతమైన జనసాంద్రత, వారు ఉపయోగించే కార్లు, ఇతర ఉపకరణాలూ ఇందుకు కారణమవుతాయి. భూమి మీది స్మాగ్ ఓజోన్ (దీన్నే గ్రౌండ్ లెవెల్ ఓజోన్ అంటారు) కూడా



ఇందుకు కారణమవుతుంది. ఇది ఎన్నో ఆరోగ్య సమస్యలు తెచ్చిపెడుతుంది.

హానికారక ఓజోన్ వేరు... పైన ఉండే ఓజోన్‌పొర వేరు!

ఇక్కడ ఓజోన్ అనగానే మానవాళితో పాటు సకల జీవరాశినీ రక్షించేందుకు పైన ఉండే ఓజోన్ పొరగా పొరబాటు పడకూడదు. వాతావరణం పైన ఉండే ఆ ఓజోన్ పొర... అల్ట్రా వాయొలెట్ కిరణాల వంటి హానికరమైన రేడియేషన్ నుంచి మొత్తం గ్లోబును కాపాడుతుంది. ఇలా కింద ఏర్పడే ఈ ఓజోన్‌ను 'గ్రౌండ్ లెవెల్ ఓజోన్' అంటారు. ఇది వాతావరణంలోని నైట్రోజన్‌తో ఆక్సైడులు, ఇతర వోలటైల్ ఆర్గానిక్ రసాయనాలు చర్య జరపడం వల్ల పుడుతుంది. ఇందులో కాలుష్యాలతో కూడిన పొగ, మంచు, రసాయనాలు కలగలిసి ఉంటాయి. ఈ కాలుష్యాలన్నీ మన శరీరం మీద అనేక దుష్ప్రభావాలు చూపుతాయి. అయితే మనం నిత్యం ఊపిరి పీలుస్తూ ఉంటాం కాబట్టి... ప్రత్యేకంగా ఊపిరితిత్తుల మీద మరింత దుష్ప్రభావాలు చూపుతాయి. దాంతో ఛాతీలో నొప్పి, దగ్గు, గొంతులో మంట, ఇరిటేషన్, ఛాతీ పట్టేసినట్లుగా ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. (అమెరికా వంటి దేశాల్లో అక్కడి ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (ఈపీఏ) అని పిలిచే సంస్థ... ఈ గ్రౌండ్ లెవెల్ ఓజోన్ తీవ్రతను లెక్కిస్తూ ఉంటుంది). దీని తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు ఒక్కోసారి ఇది చిన్నపిల్లల, వృద్ధుల ప్రాణాలు సైతం బలిగొనే అవకాశం ఉంది. కొన్ని సందర్భాల్లో క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మునరీ డిసీజ్ (సీవోపీడీ) వంటి ప్రమాదకరమైన జబ్బులకు దారితీయవచ్చు. అందుకే కాలుష్యం నుండి మనల్ని మనమే కాపాడుకోవాలి.

మరి ఊపిరితిత్తులకు రక్షణ ఎలా?


ఈ సీజన్‌లో చలివల్ల ఇలా హాని కారక కాలుష్యాలూ, వాతావరణంలో వేలాడుతుండే పొగ తాలూకు నల్లటి నుసి, ఊపిరితిత్తుల్లోకి వెళ్లే ధూళికణాలు, పుప్పొడి, ఇతరత్రా ఫారిన్‌బాడీస్ (వీటన్నింటినీ కలుపుకొని సస్పెండెడ్ ఎయిర్ పార్టిక్యిల్స్ అంటారు) మన ఊపిరితిత్తుల్లోకి ప్రవేశించే ఆస్కారం ఉంది కదా. అయితే వాటినన్నింటినీ స్వాభావికంగానే బయటకు పంపడానికి వీలైన రక్షణ వ్యవస్థ మనలో ఉంటుంది. ఈ పని కోసం ఊపిరితిత్తులతో పాటు ముక్కులో ప్రత్యేకమైన ఏర్పాటు ఉంది. ఊపిరితిత్తులోని కాలుష్యాలను బయటికి పంపే అత్యంత సునిశితమైన అవయవ సముదాయం పేరే 'మ్యూకో సీలియేటరీ ఎస్కలేటర్స్'. కాలుష్యాలను బయటికి నెట్టివేసే మ్యూకో సీలియరీ ఎస్కలేషన్ వ్యవస్థను రక్షించుకుంటే చాలావరకు మనల్ని మనం కాపాడుకున్నట్లే.

ఎలా పనిచేస్తాయి ఈ ఎస్కలేటర్స్?

మ్యూకోసీలియరీ ఎస్కలేటర్స్‌లో అనేక రకాల కణాలు ఉంటాయి. వీటి ఉపరితలంలో ప్రత్యేకంగా పొడవైన కణాలు ఉంటాయి. వీటిని సీలియా అంటారు. ఈ సీలియాలు వెంట్రుకలను పోలి ఉండి, నిరంతరం అదేపనిగా కదులుతూ ఉంటాయి. అలా వేగంగా కదలడం ద్వారా అవి మన శ్వాసవ్యవస్థలో ఉత్పత్తి అయ్యే వ్యర్థ స్రావాలను, కణాలను, బ్యాక్టీరియాను బయటకు నెట్టేస్తూ ఉంటాయి. పదార్థాలను బయటకు నెట్టివేసే సీలియా సక్రమంగా పనిచేయడానికి వీటి మట్టూ పలుచని మ్యూకస్ ఎప్పుడూ తయారవుతూ ఉంటుంది. ఇలా సాధారణంగా మన శరీరంలో రోజూ 15-20 మి.లీ. మ్యూకస్ (ఫ్లమ్) తయారవుతూ ఉంటుంది. ఇలా ఊపిరితిత్తుల నుంచి ముక్కు వరకు చేరిన మ్యూకస్ ఎప్పుడూ ఎండిపోతూ, గాలికి రాలిపోతూ ఉంటుంది.

కాలుష్యాలను గెంటేయడానికి దగ్గు ఉపయోగపడేదెలా?

- సీలియరీ వ్యవస్థ చక్కగా పనిచేయడానికి మన దగ్గు కూడా మనకు దోహదపడుతుంటుంది. మనలోని ఊపిరితిత్తుల్లో రక్షణ కోసం కొన్ని స్రావాలు ఊరుతాయన్నది తెలిసిందే కదా. అలా అక్కడ ద్రవాలు చేరినప్పుడు మనకు స్వాభావికంగా దగ్గు వచ్చేలా ప్రకృతి ఒక ఏర్పాటు చేసింది. మనం దగ్గినప్పుడు మన శ్వాసనాళాల్లోని గాలి చాలా వేగంగా బయటకు వస్తుంది. దాంతోపాటు హానికారకమైన కాలుష్య కణాలూ బయటకు



డాక్టర్ ఎస్.ఎ. రఫీ
కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్
కేర్ హాస్పిటల్, బంజారాహిల్స్,
హైదరాబాద్

మరి మన సీలియాలను రక్షించుకోవడానికి ఏం చేయాలి...?

- కాలుష్యాల నుంచి దూరంగా ఉండాలి. అందుకోసం వీలైనంతగా ఈ చలివాతావరణంలో బయటకు రాకపోవడం ఉత్తమం.
- మరీ తప్పనిసరై బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు ముక్కుకు అడ్డుగా మాస్క్ లేదా మఫ్లర్ లేదా పరిశుభ్రమైన గుడ్డను కట్టుకోవాలి.
- ఈ సీజన్‌లో వాకింగ్ వంటి వ్యాయామాలను వీలైతే కాలుష్యం లేని చోట చేయాలి. ఇకవేళ బాగా కాలుష్యం ఉన్నచోటనైతే ఇన్‌డోర్స్‌లో చేస్తే మంచిది.
- మన రక్షణ వ్యవస్థలోని సీలియా బాగా పనిచేయడానికి గాలిలో తేమ అవసరం. ఇందుకోసం చలి వాతావరణంలో ఆవిరి పట్టడం చాలా బాగా ఉపకరిస్తుంది. డాక్టర్ సలహా మేరకు అక్కడ స్రావాలు ఎక్కువగా చేరినా, శ్వాసకు ఇబ్బంది అయినా డాక్టర్ సలహా మేరకు మందులు వాడాలి.
- దగ్గును మందులతో అణచకూడదు.
- కొన్ని సందర్భాల్లో దగ్గుతో పాటు కఫం పడుతున్నప్పుడు... ఆ కఫం తేలిగ్గా బయట పడేందుకు వీలుగా డాక్టర్ సలహా మేరకు కొన్ని మందులు వాడాలి.



- ఈ చలికాలంలో కాలుష్యాలు ఊపిరితిత్తుల్లోకి ప్రవేశించడం వల్ల ప్రధానంగా సీవోపీడీ (క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మునరీ డిసీజ్) వంటి తీవ్రమైన జబ్బుతో పాటు మరికొన్ని ఆరోగ్య సమస్యలూ వచ్చే అవకాశం ఉంటుంది. ఇలాంటి సమయాల్లో లక్షణాలను చూసి... సమస్యను తక్కువగా అంచనా వేయకుండా, ఒకసారి డాక్టర్‌కు చూపించి తగిన సలహా లేదా అవసరమైన చికిత్స తీసుకోవాలి.

వెళ్లిపోతాయి. ఇలా దగ్గు ఒక రక్షణ ప్రక్రియలా కాలుష్యాలను బయటకు నెట్టేస్తుంది. మన ఊపిరితిత్తుల్లో స్రావాలు చిక్కబడ్డా, అక్కడ వాయునాళాల్లో ఏదైనా అడ్డుపడ్డా, మనకు దగ్గు పెరుగుతుంది. దగ్గుతో పాటు కళ్లె / కఫం పడుతుంది. వాటితో పాటు కొన్ని కాలుష్యాలూ బయటకు వెళ్తాయి. ●


చెట్టు నీడ

విలువలకు కంచె ఉండదు

''యుద్ధంలో నీకు అత్యంత విలువైనది ఏది?' అని అడిగినప్పుడు ఏ దేశ సైనికుడైనా 'రైఫిల్' అనే చెబుతాడు. అతడికి రైఫిల్ విలువైనదే కావచ్చు. కానీ దేశ పౌరులకు అతడి ప్రాణం విలువైనది. అందుకే దేశానికీ, దేశాధినేతలకూ ఇచ్చినంత గౌరవాన్ని మనం సైనికుడికీ ఇవ్వాలి. శత్రు దేశ సైనికుడు అయినా సరే అతడికుండే గౌరవం అతడికి ఉంటుంది. ఆ గౌరవాన్ని ఇరు దేశాల సైనికులు ఇచ్చిపుచ్చుకోవాలి. ఇక్కడ 'గౌరవం' అంటే అవతలి సైనికుడు బందీగా దొరికినప్పుడు యుద్ధనీతిని మరిచి ప్రవర్తించకుండా ఉండటం.''

రెండో ప్రపంచ యుద్ధ కాలపు బ్రిటన్ సేనాని మాంట్ గొమరీ అన్న మాటలివి. 'పీపుల్స్ జనరల్' అని ఆయనకు పేరు. ఆదేశాలతో కాకుండా, సైనికుల మీద నమ్మకంతో ఆయన తన సైన్యాన్ని నడిపించాడు. లొంగిపోయిన శత్రుదేశ సైనిక అధికారిని విందుకు ఆహ్వానించి వీర సైనికుల మంచీ చెడుల గురించి మాట్లాడిన యుద్ధ 'దశపతి' చరిత్రలో బహుశా ఆయన ఒక్కరేనేమో! దేశాల మధ్య కంచె ఉంటుంది. దేశాల సైనికుల మధ్య దేశభక్తి అనే కంచె ఉంటుంది. కానీ మనిషిగా మనం పాటించవలసిన విలువలకు కంచె ఉండదు.

జవహర్‌లాల్ నెహ్రూలో మాంట్ గొమరీ పోలికలు కొన్ని కనిపిస్తాయి. భారత ప్రధానిగా నెహ్రూ 1954 నవంబరు చివరివారంలో ఇండో-చైనా సరిహద్దు ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడి మన



సైనికులలోని స్నేహశీలతను, సరిహద్దు గ్రామాల్లోని ప్రజలతో వారు కలిసిపోయిన తీరును చూసి నెహ్రూ అబ్బురపడ్డారు. ప్రతికూల పరిస్థితులలో సైతం వివేకం కోల్పోకుండా, నిగ్రహంతో మనవాళ్లు తమ విధులలో నిమగ్నమై ఉండటం ఆయనకు నచ్చింది. పైగా ఇటువాళ్లు గానీ, అటువాళ్లు గానీ కయ్యానికి కాలు దువ్వుతుండే వాతావరణానికి భిన్నంగా.. ఎవరి దేశానికి వారు కాపలా కాస్తూనే, ఎవరి పరిధితో వారు ఉండి రెండో వారితో కలుపుగోలుగా ఉండటం.. ప్రపంచవ్యాప్త సైనికులపై నెహ్రూకు గౌరవభావం కలిగేలా చేసింది. ఇదే విషయాన్ని బోర్డర్ నుంచి తిరిగి వచ్చాక డిసెంబర్ 7న నెహ్రూజీ బహిరంగంగా ప్రకటించారు!

సైనికుడు దేశాన్ని కాపాడితే, సైనికుడి కుటుంబాలను దేశ పౌరులు కాపాడాలి అని పిలుపు కూడా ఇచ్చారు. ఆ పిలుపును ప్రతి తరం అందుకోవాలి. ఎదురు పడిన సైనికుడికి వందనం చేసి ఊరుకోకండి. నేను మీకెలాగైనా సహాయపడగలనా? అని అడగండి.


(నేడు భారత సైనిక దళాల పతాక దినోత్సవం. 'ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే).

గుడ్‌ఫుడ్

దీర్ఘకాలిక యౌవనాన్ని
ఇచ్చే చిలగడదుంప!

చిలగడదుంపను కొన్ని ప్రాంతాల్లో మోరం గడ్డ అనీ, మరికొన్ని చోట్ల గణుసుగడ్డ అని కూడా పిలుస్తారు. దీర్ఘకాలం యౌవనంగా ఉండేలా చేసే గుణం చిలగడదుంపలో ఉంది. సాధారణంగా చాలా రకాల దుంపలను డయాబెటిస్ రోగులు తీసుకోకూడదని అంటారు. కానీ గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల చిలగడదుంపలను డయాబెటిస్ ఉన్నవారూ పరిమితంగా తీసుకోవచ్చని న్యూట్రిషన్ నిపుణుల మాట. దీంతో ఒనగూనే మరికొన్ని ఆరోగ్య ప్రయోజనాలివి...

- చిలగడదుంప చర్మంలోని కణాలను గట్టిగా దగ్గరగా పట్టి ఉంచే కొలాజెన్ ఉత్పత్తికి విటమిన్-సి బాగా దోహదపడుతుంది. ఈ కారణం వల్లనే విటమిన్-సి పోషకాలను పుష్కలంగా తీసుకునేవారి చర్మం చాలా కాలం యౌవనంగా ఉంటుంది. దీనిలోనూ విటమిన్-సి పాళ్లు ఎక్కువ. అందుకే దీన్ని తినేవారి చర్మం అంత త్వరగా ఏజింగ్ దుష్ప్రభావాలకు గురికాదు.
- చిలగడదుంపలో శరీరంలోని విషాలను బయటకు పంపే గుణం కూడా ఉంది. ఒత్తిడితో పాటు అనేక కారణాలతో ఒంట్లో పేరుకునే విషాలను కూడా చిలగడదుంప సమర్థంగా తొలగిస్తుంది. ఈ కారణంగానే దీన్ని తినేవారిలో ఏజింగ్ ప్రక్రియ చాలా ఆలస్యంగా జరగడం, తద్వారా దీర్ఘకాలం యౌవనంగా ఉండటం సాధ్యపడుతుంది.
- చిలగడదుంపలో ఐరన్ పాళ్లు ఎక్కువ. అందుకే రక్తహీనత ఉన్నవారు దీన్ని తీసుకోవడం వల్ల ఒంట్లో రక్తహీనత తగ్గుతుంది. అంతేకాదు... ఎర్ర రక్తకణాలు, తెల్ల రక్తకణాల ఉత్పత్తి పెరుగుతుంది.
- చిలగడదుంపలోని మెగ్నీషియమ్... ధమనులు, ఎముకలు, గుండె, నరాల పనితీరును మెరుగుపరుస్తుంది.



సాక్షి ఫ్యామిలీ
వైఎస్ఆర్ జిల్లా
గురువారం
7-12-2017

లవ్ డాక్టర్ నన్నడగొద్దు ప్లీజ్



ప్రియదర్శిని రామ్
లవ్ డాక్టర్

హాయ్ సర్! మీ లవ్ డాక్టర్ డైలీ ఫాలో అవుతాను. నా బాధ కూడా మీకు చెప్పాలనిపించింది సార్. నేను ఒక అబ్బాయిని ఏడేళ్లుగా లవ్ చేస్తున్నా. తను నన్ను ఇష్టపడ్డాడు. మా నేపథ్యాలు వేరు. మా ఇంట్లో కూడా ఓకే అన్నారు. ఇద్దరం కూడా మంచి పొజీషన్‌లోనే ఉన్నాం. బట్ వాళ్ల మమ్మీ నన్ను అంగీకరించడం లేదు. ''మా అమ్మకి ఇష్టంలేదు, నువ్వింక నన్ను మరిచిపో'' అంటున్నాడు. నేను వన్ ఇయర్ మెంటల్ షాక్‌లోకి వెళ్లిపోయాను. ఇప్పటికీ మరిచిపోలేకపోతున్నా. ఇంకొకరిని పెళ్లి చేసుకోవాలనే ఊహే చాలా కష్టంగా ఉంది. ప్రేమించిన వ్యక్తి దూరం కావడం చాలా నరకంగా ఉంది అన్నయ్యా. ఏదైనా మంచి సలహా ఇవ్వండి ప్లీజ్!

- అను



రమ్మన్నప్పుడు రావడానికి..
పొమ్మన్నప్పుడు పోవడానికి..
ప్రేమ ఏమైనా కుక్క పిల్లా..?????

'మరి ఏంటి సార్ ప్రేమ??'

కోతి!

'ఏంటి సార్ ప్రేమను కోతి గీతి అంటున్నారు???'

ఎప్పుడయినా కోతి కొమ్మచ్చి ఆట ఆడావా?

'ఏ కాలం ఆట సార్ అది నేను వినను‌గూడా వినలేదు.. అసలు రూల్స్ ఏంటి సార్?'

చెట్టు కింద ఫోర్ ఫీట్ సర్కిల్ గీస్తారు.. ఒక త్రీ ఫీట్ కర్రను దూరంగా విసిరేస్తారు. ఒకడు కర్రను తెచ్చి సర్కిల్‌లో పెట్టే లోపు అందరూ కోతుల్లా చెట్టెక్కేస్తారు. కర్ర తెచ్చి సర్కిల్‌లో పెట్టి.. ఎవరినైనా టచ్ చేస్తే.. ఈ సారి వాడు పోయి కర్రను తీసుకురావాలి. కానీ టచ్ చేసే లోపలే ఎవరైనా చెట్టు దిగి కర్రను పట్టుకుంటే మళ్లీ మొదటి నుంచి గేమ్ స్టార్ట్...

'సార్.. ఇప్పుడు కోతి ఎవరు? చెట్టు ఎవరు? కర్ర ఎవరు సార్!?'

చెట్టు ప్రేమ.. అందకుండా చెట్టెక్కింది ప్రేమికుడు.. పట్టుకోవడానికి ఎక్కుతున్నది మన అను.. కర్ర లవర్ బాబు గారి మమ్మీ..!

'అంటే కర్రను చూపించి చెట్టెక్కి కూర్చున్నాడు బ్యాడ్ బాబు.. అను పైకెక్కితే బాబు దొరుకుతాడని.. అను పైకి వస్తే బాబు ప్రేమ చెట్టు నుంచి దూకేసి.. అమ్మ సాకు చెప్పేద్దామని చీటింగ్ చేస్తున్నాడు అంటున్నారా సార్?'

భలే క్యాచ్ చేశావు నీలూ! అను హ్యాపీగా ఉండాలంటే.. ఈ కోతిని మరిచిపోవాలి..!

'మమ్మీడాడీ చూపించిన చెట్టును గుండెల్లో నాటుకోవాలి..'

అబ్బా.. ఏం కవిత్వం నీలూ!? ఇదిగో అరటిపండు.!!

లవ్ డాక్టర్, సాక్షి ఫ్యామిలీ, సాక్షి టవర్స్, రోడ్ నంబరు 1, బంజారాహిల్స్, హైదరాబాద్-34. lovedoctorram@sakshi.com

తీర్పరి

తన జీవితానికి తానే న్యాయమూర్తి



కల్లెడ సొజన్య

కోర్టులో న్యాయమూర్తులు వినిపించే జడ్జిమెంట్‌ను రాసుకునే స్థాయి నుంచి ఆమె డిక్టేషన్ చేసే స్థాయికి ఎదిగింది. కోర్టులో స్టెనోగా పనిచేస్తూ జడ్జిగా ఎదగాలన్న సంకల్పాన్ని నెరవేర్చుకునేందుకు మూడు సంవత్సరాల పాటు జీతాన్ని కోల్పోయినప్పటికి జీవితంలో తాను నిర్దేశించుకున్న గమ్యాన్ని చేరుకోగలిగింది. రోడ్డు ప్రమాదంలో భర్త మృతిచెందినప్పటికీ, కుటుంబం రోడ్డున పడకుండా కాపాడుకుంటూ తన ఇద్దరు చిన్నారులకు తల్లీ తండ్రీ తానై... అనుకున్నది సాధించింది. ఆదిలాబాద్‌కు చెందిన కల్లెడ సొజన్య జిల్లా కేంద్రంలోని ఎస్సీఎస్టీ కోర్టులో స్టెనోగా పనిచేస్తూనే, ఇటీవల హైకోర్టు నిర్వహించిన మెజిస్ట్రేట్ పరీక్షల్లో ఉత్తీర్ణురాలై, తన జీవితానికి తానే తీర్పు చెప్పుకున్నారు. ఈనెల 14న న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరిస్తున్న సొజన్య జీవన గమ్యం...

- న్యాయమూర్తులను చూస్తూ.. ఆ స్థాయికి ఎదగాలన్న తపనే నడిపించింది
- భర్తను బలి తీసుకుని విధి అన్యాయం చేస్తే, తనకు తానే న్యాయం చెప్పుకుంది

నిజామాబాద్ జిల్లాకి చెందిన శంకర్ శాస్త్రి- శోభ దంపతుల ముగ్గురు సంతానంలో ఒక్కగానొక్క ఆడపిల్ల సొజన్య. న్యూ ఇండియా ఇన్సురెన్స్ కంపెనీ ఉద్యోగి అయిన శంకర్ శాస్త్రి నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాలలో పనిచేశారు. దాంతో సొజన్య ప్రాథమిక విద్య నిజామాబాద్, మెదక్ జిల్లాల్లోనూ, 8వ తరగతి నుంచి ఆదిలాబాద్‌లోనూ చదువుకున్నారు. స్థానిక ప్రభుత్వ కళాశాలలో బీఎస్సీ చేశారు. ఇంటర్ చదివేటప్పుడే టైప్ షార్ట్‌హ్యాండ్ కోర్సు చేశారు. డిగ్రీ పూర్తి కాగానే ఆదిలాబాద్ జిల్లాలోని బోధ్ కోర్టులో స్టెనోగా చేరారు. ఆ తర్వాత ఆదిలాబాద్‌లోని ఆయా కోర్టుల్లో పనిచేస్తూ వచ్చారు.

దుఃఖాన్ని దిగమింగుకుంది

స్టెనోగా కోర్టులో ఉద్యోగం వచ్చిన తర్వాత సొజన్యకు 2001లో వెటర్నరీ డాక్టర్ రమాకాంత్‌తో వివాహం జరిగింది. వారికి కూతురు సాక్షి, కుమారుడు కృష్ణ సంతానం. అంతా సాఫీగా సాగిపోతోందనుకున్న తరుణంలో... నార్నూర్‌లో పశువైద్యాధికారిగా పనిచేస్తున్న రమాకాంత్, 2010 నవంబర్‌లో విధులు ముగించుకొని ద్విచక్ర వాహనంపై ఆదిలాబాద్‌కు తిరిగి వస్తుండగా రోడ్డుప్రమాదంలో మృతిచెందారు. అప్పుడు వారి పిల్లలు ఇద్దరు పసివాళ్లే. భర్త మృతితో సొజన్య జీవితంలో విషాదం చోటుచేసుకుంది. అయితే అంత దుఃఖాన్నీ దిగమింగుకొని పిల్లల కోసం జీవితంతో పోరాడింది. వారే లోకంగా బతికింది. ప్రస్తుతం పిల్లలు ఇద్దరు ఆదిలాబాద్ పట్టణంలోని కాన్వెంట్ హైస్కూల్‌లో 6, 8 తరగతులు చదువుతున్నారు.



కార్యాలయంలో స్టెనో వర్క్ చేస్తున్న కల్లెడ సొజన్య

సంకల్పమే నడిపించింది

కోర్టులో 19 సంవత్సరాలుగా స్టెనోగా చేస్తున్న సొజన్య కోర్టులో జరిగే వ్యవహారాలను దగ్గరి నుంచి చూసింది. ప్రధానంగా మెజిస్ట్రేట్ కోర్టులో ఇచ్చే తీర్పులను షార్ట్‌హ్యాండ్‌లో రాసుకొని ఆ తర్వాత కంప్యూటర్‌లో ఆ తీర్పును సవివరంగా పొందుపరిచి మెజిస్ట్రేట్‌కు అందజేయడం ఆమె బాధ్యత. ఇన్నేళ్ల ఈ ప్రస్థానంలో ఆమె మనసులో తాను ఎలాగైనా మెజిస్ట్రేట్ కావాలన్న ఆలోచనకు బీజం పడింది. 'లా' చదివితేగానీ తన లక్ష్యంలో తొలి మెట్టు ఎక్కలేదు మరి. ఆమె ఆశయాన్ని అమ్మానాన్నా అర్థం చేసుకున్నారు. తోబుట్టువులు సంజీవ్, సందీప్‌లు తోడుగా నిలిచారు. సొజన్య నాందేడ్‌లో లా కోర్సు చదివారు. మూడేళ్లపాటు జీతాన్ని కోల్పోవాల్సి వచ్చినా సంకల్పాన్ని వీడకుండా ముందుకు సాగారు. 2015లో లా కోర్సును పూర్తిచేసి తిరిగి ఉద్యోగంలో చేరారు.

ఆమె కల ఇప్పటికి నెరవేరింది. మొన్న మంగళవారం మేడ్చల్ కోర్టు ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిగా నియామకపు ఉత్తర్వులు అందుకున్నారు.



పిల్లలతో సొజన్య

అవకాశాన్ని అందిపుచ్చుకుంది

హైకోర్టు ఈ సంవత్సరం ఫిబ్రవరిలో మెజిస్ట్రేట్ పరీక్షలు నిర్వహించింది. ఇందులో రెండు రాత పరీక్షలు, ఒక ఓరల్ టెస్ట్‌లో ఆమె అర్హత సాధించారు. ఏప్రిల్‌లో దీనికి సంబంధించి ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 52 మంది మెజిస్ట్రేట్‌లుగా ఎంపికయ్యారు. అందులో సొజన్య ఒకరు. మంగళవారం హైకోర్టు మెజిస్ట్రేట్‌లకు పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు వెలువరించింది. పాత రంగారెడ్డి జిల్లాలోని మేడ్చల్ కోర్టులో ఆమె మేజిస్ట్రేట్‌గా ఈ నెల 14న బాధ్యతలు స్వీకరించనున్నారు. సొజన్య జీవిత గమనం అనేకమంది మహిళలకు ఆదర్శం.

- గొడిశెల కృష్ణకాంత్ గౌడ్, సాక్షి, ఆదిలాబాద్
ఫొటోలు: చింతల అరుణ్ రెడ్డి

జిమ్‌దగీ

గోడమీద బల్లి... వ్యాయామానికి స్ఫూర్తి

క్లైంబింగ్ అనేది తొలుత పర్వతాలతో ప్రారంభమైంది. పర్వతారోహణ (మౌంటెనీరింగ్), రాక్‌క్లైంబింగ్, ఐస్ క్లైంబింగ్.. ఇలా విస్తరించింది. రాక్ మీద ఐస్ ఫామ్ అయితే దాన్ని మిక్స్‌డ్ క్లైంబింగ్ అంటారు. క్లైంబింగ్ అద్భుతమైన వ్యాయామంగా ఇటీవల ప్రాచుర్యంలోకి వచ్చింది. దీనిని ఇప్పుడ బౌల్డరింగ్ అంటున్నారు.

వ్యాయామ సాధనంగా క్లైంబింగ్‌ను అనుసరించే వారి కోసం ఆర్టిఫిషియల్ వాల్స్ అందుబాటులోకి వచ్చాయి. దీనిని స్పోర్ట్స్ క్లైంబింగ్ అంటారు. దీనిలో కూడా 3 విభాగాలున్నాయి. వాల్ ఎత్తు 15 అడుగులు అంతకన్నా లోపుంటే బౌల్డరింగ్ సెగ్మెంట్ అంటారు. ఈ సెగ్మెంట్‌లో పాల్గొనేవాళ్ల కోసం కింద పడినా గాయాలు కాకుండా ఫ్లోర్ మీద పరుపులు వేసి ఉంచుతారు. లీడ్ క్లైంబింగ్‌లో గోడ 30-40 అడుగుల ఎత్తు పైన ఉంటుంది. భయం లేకుంటేనే లీడ్ క్లైంబింగ్. దీనిలో గోడకు హ్యాంగర్స్ ఉంటాయి. వేగం ప్రధానంగా సాగేది స్పీడ్ క్లైంబింగ్. దీనిలో క్రీడాకారుడు రోప్ కట్టుకుని వాల్ మీద ఎక్కుతాడు.

ఫిట్‌నెస్ సాధనం...

లీడ్, స్పీడ్ క్లైంబింగ్‌లు మౌంటెనీరింగ్‌ను సీరియస్ హాబీగా తీసుకున్నవారికే పరిమితం. పైగా అంత కాంపిటీటివ్ వాల్స్ కూడా నగరాల్లో అందుబాటులో లేవు. దీంతో బౌల్డరింగ్ ఒక ఫన్ యాక్టివిటీగా, ఫిజికల్ ఫిట్‌నెస్‌కు ఉపకరించేదిగా ఇప్పుడు ఆకర్షిస్తోంది. ఇప్పటికే బౌల్డరింగ్‌ని ఒక వినోద సాధనంగా. వ్యాయామ మార్గంగా జిమ్స్‌లోనూ ఈ బౌల్డరింగ్ సాధన కోసం అమర్చిన వాల్స్ ఉన్నాయి.



హై ఎనర్జీ...

హై ఎనర్జీ, హైపర్ యాక్టివిటీ ఉన్న చిన్నారులకు ఇప్పుడు వాల్ క్లైంబింగ్ అద్భుతమైన హాబీ. గంట పాటు బౌల్డరింగ్ చేస్తే 900 కేలరీలు బర్న్ అవుతాయని నిపుణులు చెబుతున్నారు. అదే అన్ని కేలరీలు బర్న్ కావాలంటే వేరే వర్కవుట్‌లో కనీసం 2గంటలు చేయాలి. అంతేకాకుండా మంచి ఫన్ కూడా ఉండడంతో అలసట ఎక్కువగా రాదు. అంతే కాకుండా బ్యాలెన్సింగ్ చేసుకునే సామర్థ్యం బాగా పెరుగుతుంది. కోర్ మజిల్స్ శక్తిమంతంగా మారతాయి. చేతులు, కాళ్ల మజిల్స్ టోనప్ అవుతాయి.

ఇంట్లోనూ...

వీటిని ఇంట్లో కూడా వ్యక్తిగతంగా ఏర్పాటు చేసుకోవచ్చు. ఆర్టిఫిషియల్ వాల్‌ని ఫైబర్‌తో చేసి సపోర్ట్ స్ట్రక్చర్ సాలిడ్ వుడ్, లేదా స్టీల్ ఉంటుంది. అయితే వుడ్ ఖరీదు ఎక్కువ కాబట్టి... స్టీల్ బెటర్. క్లైంబింగ్ సర్ఫేస్‌గా ప్లైవుడ్ లేదా ఫైబర్ గ్లాస్ గాని వాడి చేసే 8విడ్త్ 12 ఫీట్ హైట్ వాల్‌కి రూ.1లక్ష ఖర్చులోనే అయిపోతుంది. అదే 24ఫీట్ వాల్‌కి అయితే రూ.4లక్షలు వరకూ అవుతుంది. అయితే దీన్ని తయారు చేసేవారు ఎక్కడ పడితే అక్కడ అందుబాటులో లేరు. పూనె లాంటి నగరాల్లో చిల్డ్రన్ బెడ్‌రూమ్స్‌లోనే వీటిని ఏర్పాటు చేస్తున్నారు. పిల్లల కోసం అయితే 8, 9 అడుగుల వాల్ సరిపోతుంది. ఆల్రెడీ ఉన్న వాల్‌కి దీన్ని సెటప్ చేస్తారు. బెడ్‌రూమ్ ఉంటే ఒక కార్నర్‌లో క్లైంబింగ్ వాల్ పెడతారు.

- ఎస్.సత్యబాబు

హోమియో కౌన్సెలింగ్స్

మెడనొప్పి చేతులకు ఎందుకు పాకుతోంది?

నా వయసు 52 ఏళ్లు. నేను కొంతకాలంగా మెడనొప్పితో బాధపడుతున్నాను. ఆ నొప్పి ఇప్పుడు చేతుల వరకూ పాకుతోంది. వేళ్లు బలహీనంగా అనిపిస్తున్నాయి. డాక్టర్‌ను సంప్రదిస్తే మెడ భాగంలోని ఎముకలు అరుగుదలకు గురయ్యాయని చెప్పారు. మందులు వాడుతున్నంత కాలం బాగానే ఉన్నా ఆపేస్తే మాత్రం మళ్లీ నొప్పి వస్తోంది. హోమియో మందులతో ప్రయోజనం ఉంటుందా?

- సంజయ్, హైదరాబాద్

మీరు చెబుతున్న లక్షణాలను బట్టి ఇది సర్వైకల్ స్పాండిలోసిస్ అనిపిస్తోంది. మెడ భాగంలోని వెన్నెముక డిస్కులు, ఫేసెట్ జాయింట్స్‌లోని మృదులాస్థి క్షీణతకు గురికావడాన్ని సర్వైకల్ స్పాండిలోసిస్ అంటారు. దీనినే సర్వైకల్ స్పైనల్ ఆర్థరైటిస్ అని కూడా అంటారు.

కారణాలు: ● వయసు పెరగడం, వ్యాయామం లేకపోవడం ● డిస్కులు జారిపోవడం లేదా చీలికలకు గురికావడం ● వృత్తిరీత్యా అధిక బరువులు మోయడం ● ఎక్కువ సమయం పాటు మెడను అసాధారణ భంగిమలో ఉంచడం ● ఎక్కువ సేపు కంప్యూటర్‌పై పనిచేయడం, ఎక్కువ సమయం మెడను వంచి ఫోన్‌లలో మాట్లాడటం ● ఎత్తైన దిండ్లు వాడటం ● మెడకు దెబ్బతగలడం ● మెడకు శస్త్రచికిత్స జరిగి ఉండటం ● తీవ్రమైన మానసిక ఒత్తిడి, అధిక బరువు, పొగతాగే అలవాటు, జన్యుపరమైన కారణాలతో ఈ సమస్య వచ్చే అవకాశం ఉంది.

లక్షణాలు: ● సాధారణం నుంచి తీవ్రస్థాయి మెడనొప్పి ● నొప్పి మెడ నుంచి భుజాలకు, చేతులకు, వేళ్లకు పాకడం ● మెడ బిగుసుకుపోవడం ● తలనొప్పి, తల వెనక భాగంలో మొదలై నుదురు వరకు వ్యాపించడం ● నరాలపై ఒత్తిడి పడి, చేతులలో సూదులు గుచ్చినట్లుగా అనిపించడం, చేతులు మొద్దుబారడం, సత్తువ కోల్పోవడం ● చిన్న బరువునూ ఎత్తలేకపోవడం వంటి లక్షణాలు గమనించవచ్చు.

నిర్ధారణ పరీక్షలు: సీబీపీ, ఈఎస్ఆర్, ఎక్స్-రే సర్వైకల్ స్పైన్, ఎమ్మారై పరీక్షలు చేయించడం ద్వారా వ్యాధిని నిర్ధారణ చేయవచ్చు.

చికిత్స: జెనెటిక్ కాన్స్‌టిట్యూషన్ చికిత్స విధానం ద్వారా రోగి మానసిక, శరీరక లక్షణాలను పరిగణనలోకి తీసుకొని చికిత్స అందించడం వల్ల మెడనొప్పిని పూర్తిగా తగ్గేలా చేయవచ్చు. వెన్నెముకను దృఢంగా చేయడం ద్వారా సర్వైకల్ స్పాండిలోసిస్ సమస్యను సంపూర్ణంగా నయం చేయవచ్చు.



డాక్టర్ శ్రీకాంత్ మోర్లావర్
సీఎండీ, హోమియోకేర్ ఇంటర్నేషనల్, హైదరాబాద్

ఫ్యామిలీ డాక్టర్

అమ్మాయి ఎప్పుడూ ఒంటరిగా.. పరధ్యానంగా!

మా అమ్మాయి వయసు 25 ఏళ్లు. గత ఆర్నెల్లుగా పరధ్యానంగా ఉంటోంది. ఎవరితో సరిగా మాట్లాడటం లేదు. ఒంటరిగా కూర్చొని ఏదో ఆలోచిస్తూ ఉంటోంది. ఆమెకు సరైన హోమియో మందు సూచించండి.

- నిరుపమ, గూడూరు

మీరు చెబుతున్న లక్షణాలు డిప్రెషన్ వ్యాధిని సూచిస్తున్నాయి. డిప్రెషన్‌ను మనసుకు సంబంధించిన ఒక రకమైన రుగ్మత. దీనికి గురైన వారు విచారం, నిస్సహాయత, అపరాధభావం, నిరాశలలో ఉంటారు. భావోద్వేగాలు మారుతుంటాయి. శారీరకంగానూ కొన్ని మార్పులు కనిపిస్తాయి. అకస్మాత్తుగా బరువు కోల్పోవడం లేదా పెరగడం, చికాకు పడుతుండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొందరు నిర్దిష్టంగా కొన్ని కాలాలలో డిప్రెషన్‌కు గురయ్యే అవకాశం ఉంది. ఈ వ్యాధితో బాధపడేవారు పూర్తి డిప్రెషన్‌లోకి కూరుకుపోయేలోపే చికిత్స అందించడం మంచిది. హోమియో విధానంలో దీనికి పరిపూర్ణ చికిత్స ఉంది.

డిప్రెషన్‌ను 1950-60లలో రెండు రకాలుగా విభజించారు. ఒకటి వంశపారంపర్యంగా వచ్చేది. రెండోది న్యూరోటిక్ డిప్రెషన్. ఇవి... మన చుట్టూ ఉండే వాతావరణం, సంఘంలో అసమానతలు, ఉద్యోగం కోల్పోవడం, ఎవరైనా దగ్గరివాళ్లు దూరం కావడం లేదా చనిపోవడం, తీవ్రస్థాయి మానసిక వేదన... వంటి ఎన్నో అంశాల వల్ల రావచ్చు. వివిధ పరిశోధనల ద్వారా ఈ ఆధునిక కాలంలో దీన్ని డిప్రెసివ్ డిజార్డర్‌గా పేర్కొన్నారు. దీనిలో రకాలు:



- **మేజర్ డిప్రెషన్:** ఇందులో డిప్రెషన్ లక్షణాలు తీవ్రస్థాయిలో ఉంటాయి. ఆకలి లేకపోవడం, నిద్రలేకపోవడం, పనిలో శ్రద్ధ లేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.
- **డిస్థిమిక్ డిజార్డర్:** రోగి తక్కువస్థాయి డిప్రెషన్‌లో దీర్ఘకాలం పాటు ఉంటాడు. అయితే కొన్నిసార్లు రోగి నార్మల్‌గా ఉన్నట్లుగా అనిపించి, తిరిగి డిప్రెషన్ లక్షణాలు కనిపిస్తాయి.
- **సైకియాటిక్ డిప్రెషన్:** డిప్రెషన్‌తో పాటు భ్రాంతులు కూడా కనిపిస్తుంటాయి.
- **పోస్ట్ నేటల్ డిప్రెషన్:** మహిళల్లో ప్రసవం తర్వాత దీని లక్షణాలు కనిపిస్తుంటాయి.
- **సీజనల్ ఎఫెక్టివ్ డిప్రెషన్:** సూర్యరశ్మి తగ్గడం వల్ల కొంతమందిలో సీజనల్‌గా డిప్రెషన్ లక్షణాలు కనిపిస్తుంటుంది.
- **బైపోలార్ డిజార్డర్:** ఈ డిప్రెషన్‌లో కొంతమంది పిచ్చిగా, కోపంగా, విపరీతమైన ప్రవర్తనను కనబరుస్తుంటారు. కొంత ఉద్రేకం తర్వాత నార్మల్ అయిపోతారు.

హోమియో వైద్యవిధానంలో నేట్రమ్ మూర్, ఆరమ్‌మెట్, సెపియా, ఆర్సినిక్ ఆల్బ్, సిమిసిఫ్యూగో వంటి మందులు డిప్రెషన్ తగ్గించడానికి బాగా పనిచేస్తాయి.



డాక్టర్ మురళి కె. అంకిరెడ్డి,
ఎండీ (హోమియో) స్టార్ హోమియోపతి, హైదరాబాద్

పైల్స్ సమస్యకు పరిష్కారం చెప్పండి...

నా వయసు 54 ఏళ్లు. నాకు కొంతకాలం నుంచి మలద్వారం వద్ద బుడిపెలా ఏదో బయటకు వస్తోంది. మల విసర్జనలో రక్తం పడుతోంది. సూదితో గుచ్చినట్లుగా నొప్పి వస్తోంది. డాక్టర్‌ను కలిస్తే పైల్స్ అన్నారు. హోమియోలో శాశ్వత పరిష్కారం ఉందా?

- జీవరత్నం, కాకినాడ


చాలా ఇబ్బంది కలిగించే సమస్యల్లో మొలల సమస్య ఒకటి. ఈ సమస్యలో మల ద్వారపు గోడల మార్పుల వల్ల ఆ చివరన ఉండే రక్తనాళాలు (సిరలు) ఉబ్బి అవి మొలలుగా ఏర్పడతాయి. ఇవి మలాశయం లోపల, వెలుపల చిన్న చిన్న బుడిపెల రూపంలో ఏర్పడి ఇబ్బంది పెడతాయి.

మొలల దశలు: గ్రేడ్-1 దశలో మొలలు పైకి కనిపించవు.నొప్పి కూడా ఉండదు. కానీ రక్తం మాత్రం పడుతుంది.

గ్రేడ్-2లో రక్తం పడవచ్చు, పడకపోవచ్చు కానీ మల విసర్జన సమయంలో బయటకు వస్తాయి. వాటంతట అవే లోపలకు వెళ్లిపోతుంటాయి.

గ్రేడ్-3లో మల విసర్జన చేసేటప్పుడు మొలలు బయటకు వస్తాయి. కానీ మల విసర్జన తర్వాత తర్వాత వాటంతట అవి లోపలికి పోకుండా వేలితో నెడితే లోనికి వెళ్తాయి.

గ్రేడ్-4 దశలో మొలలు మలద్వారం బయటే ఉండిపోతాయి. నెట్టినా లోనికి వెళ్లవు.



కారణాలు: ● మలబద్ధకం ● మలవిసర్జన సమయంలో గట్టిగా ముక్కడం వల్ల అక్కడే ఉండే కండరబంధనం సాగిపోతుంది. తద్వారా మొలలు బయటకు పొడుచుకుని వస్తాయి ● సరైన వ్యాయామం, శారీరక శ్రమ లేకపోవడం ● స్థూలకాయం (ఒబేసిటీ) ● చాలాసేపు కూర్చొని పనిచేసే ఉద్యోగులకు ఈ సమస్య ఎక్కువ ● మలబద్ధకం మాత్రమే గాక అతిగా విరేచనాలు కావడం కూడా ఈ సమస్యకు దారితీయవచ్చు ● మంచి పోషకాహారం తీసుకోకపోవడం ● నీరు తక్కువగా తాగడం ● ఎక్కువగా ప్రయాణాలు చేయడం ● అధిక వేడి ప్రదేశంలో పని చేస్తుండటం ● మానసిక ఒత్తిడి ఎక్కువగా ఉన్నప్పుడు ఇవి వచ్చే అవకాశాలు ఎక్కువ.

లక్షణాలు: నొప్పి, రక్తస్రావం, కొన్నిసార్లు దురద, ఏదో గుచ్చుతున్నట్లుగా నొప్పి ● మలవిసర్జన సమయంలో ఇబ్బంది కలగడం.

నివారణ: ● మలబద్ధకం లేకుండా జాగ్రత్తలు తీసుకోవడం ● సమయానికి భోజనం చేయడం ముఖ్యం ● ఆహారంలో పీచుపదార్థాలు ఎక్కువగా ఉండేలా చూసుకోవడం ● నీరు ఎక్కువ మోతాదులో తీసుకోవడం ● మసాలాలు, జంక్‌ఫుడ్, మాంసాహారం తక్కువగా తీసుకోవడం ● మెత్తటి పరుపు మీద కూర్చోవడం వంటివి పైల్స్ నివారణకు తోడ్పడే కొన్ని జాగ్రత్తలు.

హోమియోలో రోగి వ్యాధి నిరోధక శక్తిని పెంచేలా మందులు ఇచ్చి వ్యాధిని నయం చేయవచ్చు.



డాక్టర్ ఎ.ఎం. రెడ్డి, సీఎండీ
పాజిటివ్ హోమియోపతి, హైదరాబాద్

కాసుకో సుడోకు

								8
9			1			5	6	7
2	8		5	9				3
				2	1	7	4	
	6	2	8	4	5	9	3	
	3	1		6				
3				1	9		2	5
6	1	4			8			9
5								

నిబంధనలు

ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా,నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరం లోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు

1	9	3	5	7	2	4	8	6
4	7	6	8	9	8	2	1	3
8	9	2	4	3	1	7	5	8
5	1	9	3	2	4	6	8	7
3	6	4	7	1	5	9	8	2
2	5	7	8	8	9	1	3	4
9	4	8	2	5	3	6	7	1
5	3	6	1	4	7	8	2	9
7	2	1	9	8	6	3	4	5

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 270 1083

పరి పరిశోధన

కారు కొంటే.. కరెంటు ఫ్రీ!



బైక్ కొంటే పెట్రోలు ఫ్రీ అన్న ప్రకటనలు మీరెప్పుడైనా చూశారా? ఐదు, పది లీటర్ల పెట్రోలు ఇవ్వడం గొప్ప కాకపోవచ్చుగానీ.. స్వీడన్‌కు చెందిన ఓ కంపెనీ ఐదేళ్లపాటు కారుకు ఇంధనం ఉచితంగా ఇచ్చేస్తామని ప్రకటించింది. అవునండి.. ఇది నిజం. ఫొటోలో కనిపిస్తోందే.. ఆ కారు పేరు యూనిటి. పూర్తిగా విద్యుత్తుతో నడుస్తుంది. మోడల్‌ను బట్టి ఇద్దరు లేదంటే నలుగురు వెళ్లగలిగే ఈ కారు బ్యాటరీలను ఒక్కసారి ఛార్జ్ చేస్తే 150 నుంచి 300 కిలోమీటర్ల దూరం ప్రయాణించవచ్చు. పర్యావరణానికి హాని కలిగించని రీతిలో విద్యుత్తు కారును తయారు చేయడం వరకూ బాగానే ఉందిగానీ.. కరెంటు ఎందుకు ఫ్రీగా ఇస్తున్నారు? అంటే ''కారు కొన్న తరువాత చాలామంది తమ ఇళ్లల్లోనే ఛార్జింగ్ చేసుకుంటారు. ఈ విద్యుత్తు తయారీ వెనుక మళ్లీ కాలుష్యకారక శిలాజ ఇంధనాలు ఉంటాయి. అందుకే మేము వినూత్న రీతిలో కేవలం సోలార్ ప్యానెల్స్ ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్తును యూనిటీ కార్ల కోసం ఐదేళ్లపాటు ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించాం'' అంటారు టోబియాస్ ఎక్‌మాన్. సౌర శక్తి సరఫరాకు యూనిటి ఇప్పటికే ఈ-ఆన్ అనే కంపెనీతో ఒక ఒప్పందం కూడా కుదుర్చుకుంది. కారు తయారీ, ఇంధనం విషయంలో కొత్త పోకడలకు తెరతీసిన యూనిటి అమ్మకాల విషయంలోనూ అంతే వినూత్నంగా ఆలోచన చేస్తోంది. ఆన్‌లైన్ పోర్టల్‌లో మొబైల్ ఫోన్లు కొనుక్కున్నట్లుగానే తమ కార్లను కూడా కొనుక్కోవచ్చునని.. ఆర్డర్ వచ్చిన తరువాత నేరుగా వినియోగదారుడి ఇంటికే కారు డెలివరీ అవుతుందని కంపెనీ చెబుతోంది. ఇంకో విషయం.. ఇప్పటికే దాదాపు వెయ్యి కార్లకు ఆర్డర్లు అందుకున్న యూనిటి కారు... స్వీడన్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా అమ్మకానికి వచ్చేది నేడే!

బజ్జీలు వేస్తే... మేఘాలు ఏర్పడతాయా?



బజ్జీలకూ.. మేఘాలకు లింకేమిటబ్బా? ఇదెలా సాధ్యం?... ఇవేగా మీ డౌట్స్! ఒక్క నిమిషమాగితే అన్నీ క్లియర్ అయిపోతాయి. ఒక్క బజ్జీలేమిటి.. నూనెలో వేయించే ప్రతి వంటకం తోనూ నగరాల్లో మేఘాలు ఏర్పడే అవకాశాలు పెరుగుతాయని అంటున్నారు యూరోపియన్ శాస్త్రవేత్తలు. నూనెలో ఉండే ట్రైగిజరైడ్ కొవ్వు పదార్థాలు వాతావరణంలోని కణాల చూట్టూ చేరిపోవడం వల్ల ఇలా జరుగుతోందని వీరు అంటున్నారు. ట్రైగిజరైడ్లు అంటుకోవడం వల్ల వాతావరణంలోని దుమ్ము, ధూళి కణాలు ఎక్కువ తేమను ఆకర్శించగలవని.. ఎక్కువ దూరం ప్రయాణించగలవని.. తద్వారా అవి మేఘాలుగా ఏర్పడే అవకాశాలూ పెరుగుతాయని అంచనా. ఇళ్లల్లో పాత్రలు శుభ్రం చేసేటప్పుడు ఎలా గైతే సోప్ పౌడర్‌కు మట్టి అంటుకుంటుందో.. అలాగన్నమాట. లండన్ నగరంలో ప్రతిరోజూ వాతావరణంలోకి చేరే అతిసూక్ష్మ కణాల్లో కనీసం పదిశాతం ఇలా బాగా వేయించిన వంటనూనెల నుంచి వెలువడ్డవేనని అందుకే ఈ నగరంపై మేఘాలు ఎక్కువ ఉంటున్నాయని బాత్ యూనివర్శిటీ శాస్త్రవేత్త అడమ్ స్మైర్స్ అంటున్నారు. అయితే తాము ల్యాబ్‌లో చేసిన పరిశోధనకు, వాస్తవ పరిస్థితికి మధ్య తేడా ఉండవచ్చునని. ఎంత మోతాదులో ట్రైగిజరైడ్ కొవ్వులు విడుదలైతే మేఘాలు ఎక్కువ అవుతాయన్న కచ్చితమైన అంచనాలకు మరిన్ని పరిశోధనలు అవసరమని ఆడమ్ చెప్పారు.

మధుమేహం శాశ్వతం కాదు!

చక్కెర వ్యాధి ఒకసారి వస్తే.. జీవితాంతం మందులు వాడుతూనే ఉండాలని చాలామంది చెబుతూంటారు. అయితే ఇందులో వాస్తవం కొంతే. న్యూక్యాసల్, గ్లాస్‌గౌ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు రాయ్‌టేలర్, మైక్ లీన్‌లు మధుమేహం శాశ్వతమేమీ కాదని ఇటీవల ఒక అధ్యయనం ద్వారా తెలుసుకున్నారు. ప్రఖ్యాత వైద్య పరిశోధనల మ్యాగజైన్ 'ద లాన్‌సెట్'లో ప్రచురితమైన వివరాల ప్రకారం.. వైద్యుల సహకారంతో తగిన విధంగా బరువు తగ్గడం ద్వారా దాదాపు సగం మంది మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ పరిస్థితిని పూర్తిగా మెరుగుపరచుకోగలిగారు. మూడు నుంచి ఐదు నెలలపాటు అతితక్కువ కేలరీలున్న ఆహారాన్ని తీసుకున్న వారిలో 45.6 శాతం మంది తమ మధుమేహం మందుల వాడకాన్ని నిలిపివేయగలిగారని, జనరల్ ప్రాక్టీషనర్ సిబ్బంది సహకారంతో బరువును అదుపులో ఉంచుకోవడం ఇందులో కీలకంగా ఉందని రాయ్ టేలర్ తెలిపారు. శరీర బరువు గణనీయంగా తగ్గినప్పుడు కాలేయం, క్లోమ గ్రంథుల్లోని కొవ్వు చాలావరకూ కరిగిపోయి. వాటి పనితీరు సాధారణ స్థితికి రావడం వల్ల ఇలా జరుగుతున్నట్లు శాస్త్రవేత్తలు అంటున్నారు. రక్తంలోని హెచ్‌బీఏ1సీ మోతాదు దాదాపు 12 నెలలపాటు 6.5 శాతం కంటే తక్కువ ఉండటం.. రెండు నెలల పాటు మందులు వాడకున్నా ఈ పరిస్థితి కొనసాగడాన్ని మధుమేహం నుంచి బయటపడినట్లుగా గుర్తించినట్లు ఆయన చెప్పారు. మధుమేహంతో బాధపడుతన్న రెండు గుంపుల ప్రజలపై తాము పరిశోధనలు నిర్వహించామని.. ఒక గుంపులోని వారికి మధుమేహ మందులు అందించగా.. రెండో వర్గానికి సమతుల ఆహారం, వ్యాయామాల ద్వారా బరువు తగ్గేందుకు ఏర్పాట్లు చేశామని.. ఐదు నెలల తరువాత దాదాపు 57 శాతం మందిలో మధుమేహం మాయమైనట్లు తెలిసిందని రాయ్ టేలర్ చెప్పారు.



ముగ్గురిలో విక్టరీ ఎవరికి?

అనుష్క, కాజల్ అగర్వాల్, రాధికా ఆప్టే.. ఈ ముగ్గురిలో విక్టరీ ఎవరిది? అదేనండి.. గెలుపు ఎవరిది? ఇక్కడ విక్టరీ వెంకటేశ్ ఫొటో ఉంది కాబట్టి... ఆయన మనసును గెలుచుకునేది ఎవరు? ఇంతకీ వెంకీ మనసును వీళ్లు గెలవడం ఏంటి? అంటే.. ఓ సినిమాలో జత కట్టేందుకు. అది తేజ సినిమా. వెంకటేశ్ హీరోగా తేజ దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందనున్న విషయం తెలిసిందే. సురేశ్ ప్రొడక్షన్స్, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మించనున్న ఈ చిత్రం పూజా కార్యక్రమాలు ఇటీవల జరిగాయి. రెగ్యులర్ షూటింగ్ జనవరిలో ఆరంభమవుతుంది. ఇప్పుడు డిస్కషన్ అంతా ఈ సినిమాలో వెంకీ సరసన నటించనున్నది ఎవరు? అని. ముగ్గురు పేర్లను తేజ పరిశీలిస్తున్నారట. వెంకీ కాంబినేషన్‌లో ఆల్రెడీ 'చింతకాయల రవి', 'నాగవల్లి' చిత్రాల్లో నటించిన అనుష్క, వెంకీతో ఇప్పటివరకూ నటించని కాజల్ అగర్వాల్, రాధికా ఆప్టే.. ఈ ముగ్గురిలో ఎవరో ఒకర్ని కథానాయికగా తీసుకోవాలని తేజ అనుకుంటున్నారట. మరి.. ముగ్గురిలో ఎవరికి చాన్స్ దక్కుతుందో ఈ ఇయర్ ఎండింగ్‌లో తెలిసిపోతుంది. ఎందుకంటే జనవరిలో ఈ చిత్రం షూటింగ్‌ని ప్రారంభించాలనుకుంటున్నారు. అన్నట్లు.. ఈ చిత్రంలో యాంగ్రీ మేన్ రాజశేఖర్ ఓ కీలక పాత్ర చేయనున్నారని టాక్. వెంకీ బావగా నెగటివ్ షేడ్ ఉన్న పాత్ర చేయనున్నారట. అది నిజమా? కాదా? అనే క్లారిటీ కూడా ఇయర్ ఎండింగ్‌లో వచ్చేస్తుంది.

మోగింది సైరా శంఖారావం



రామ్‌చరణ్, సురేందర్ రెడ్డి



చిరంజీవి



లీ విట్టేకర్, రత్నవేలు

స్వాతంత్ర్యం, స్వేచ్ఛ, సమానత్వం పదాలు చిన్నవే. కానీ వీటి కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలు గొప్పవి. ఆ మహాను భావుల్లో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు మొదటి వరుసలో ఉంటుంది. స్వాతంత్ర్యం కోసం బ్రిటిషర్లపై పోరాడిన ప్రథమ స్వాతంత్ర్య సమర యోధునిగా చరిత్ర పుటల్లోకి ఎక్కారు ఉయ్యాలవాడ. ఆయన జీవిత చరిత్ర ఆధారంగా చిరంజీవి హీరోగా సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'సైరా'. కొణిదెల ప్రొడక్షన్స్ పతాకంపై చిరంజీవి సతీమణి సురేఖ సమర్పణలో ఆయన తనయుడు రామ్‌చరణ్ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ బుధవారం మొదలైంది. ప్రత్యేకంగా వేసిన సెట్‌లో ఈ నెల 22 వరకు షూటింగ్ జరుగుతుంది. హాలీవుడ్ ఫైట్ మాస్టర్ లీ విట్టేకర్ ఆధ్వర్యంలో కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. రీల్ లైఫ్‌లో బ్రిటీషర్లపై చిరంజీవి తొలి సమర శంఖారావం మోగిందన్నమాట. '' 'సైరా' షూటింగ్ స్టార్ట్ అయ్యింది. మాకిది మెమొరబుల్ జర్నీ'' అని చరణ్ పేర్కొన్నారు. ''వెరీ ఎగ్జైటెడ్ అబౌట్ ద జర్నీ ఆఫ్ అమేజింగ్ టీమ్'' అన్నారు సురేందర్‌రెడ్డి. ఇదిలా ఉంటే.. ఫస్ట్ డే చిరంజీవి ఫొటోలు ఏవీ బయటకు రాలేదు. అయితే ఆయనది లేటెస్ట్ ఫొటో ఒకటి హల్‌చల్ చేసింది. పైన ఫొటో అదే. ఈ చిత్రానికి మాటలు: పరుచూరి బ్రదర్స్, కెమెరా: రత్నవేలు, ఆర్ట్: రాజీవ్.



నాగార్జున

కొన్ని రోజులు ఓన్లీ యాక్షన్

"నేను కూడా కొన్ని రోజులు ప్రొడక్షన్ ఆపేసి నటనపైనే దృష్టి పెట్టాలనుకుంటున్నా. మంచి కథలు వస్తే హీరోగా చేస్తా. ఎవరైనా మంచి కథతో వస్తే నేను, చైతు, అఖిల్ చేయడానికి కూడా సిద్ధమే" అని అక్కినేని నాగార్జున అన్నారు. అఖిల్, కల్యాణి ప్రియదర్శన్ జంటగా విక్రమ్ కె.కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'హలో'. అన్నపూర్ణ స్టూడియోస్, మనం ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణలో నాగార్జున నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 22న విడుదల కానుంది. ఈ నెల 10న వైజాగ్‌లో ఆడియో వేడుక నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నాగార్జున హైదరాబాద్‌లో విలేకరులతో మాట్లాడారు.

● చిన్న వయసులో తప్పిపోయిన సోల్‌మేట్ కోసం వెతికే అవినాష్ పాత్రలో అఖిల్ కనపడతాడు. 'హలో' సినిమా చూడగానే బాలీవుడ్ 'యాదోం కీ బారాత్' సినిమా గుర్తుకొచ్చింది. ● 'మనం' వంటి క్లిష్టమైన కథను విక్రమ్ ఎంతో సింపుల్‌గా తీసి, చూపించాడు. 'హలో' బ్యూటీఫుల్ రొమాంటిక్ స్టోరీ. యాక్షన్‌తో మిళితమై ఉంటుంది. విక్రమ్ సినిమాల్లో మ్యాజిక్ ఈ సినిమాలోనూ ఉంటుంది. ఓ మ్యాజిక్ మనుషులను ఎలా విడదీస్తుంది? ఎలా కలుపుతుందనేదే కథ. సినిమా చూశా. చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నా. ● మంచి సినిమా కోసం అఖిల్ రెండేళ్లుగా వెయిట్ చేసి, చేసిన సినిమా ఇది. సినిమా చూస్తే అఖిల్ కష్టం అర్థమవుతుంది. 'హలో' ట్రైలర్ 8 మిలియన్ వ్యూస్ రాబట్టుకుంది. ఆడియో వేడుకలో అఖిల్ స్టేజ్‌పై పాట పాడటంతో పాటు డ్యాన్స్ చేస్తాడు. వైజాగ్‌లో తుఫాన్ సూచనలున్నాయంటున్నారు. కానీ, దేవుడు మాతో ఉన్నాడనుకుంటున్నాం. ● నాతో, అమలతో 'నిర్ణయం' సినిమా తీసిన డైరెక్టర్ ప్రియదర్శన్‌గారి అమ్మాయి కల్యాణి ఈ సినిమాలో హీరోయిన్. కల్యాణిగారి మదర్ లిజిగారిని నా సినిమా ద్వారా పరిచయం చేయాలనుకున్నా.. కుదరలేదు. కానీ, ఇప్పుడు ఆమె కూతురు కల్యాణిని అఖిల్ సినిమా ద్వారా పరిచయం చేస్తున్నాం. ● హాలీవుడ్ ఫైట్‌మాస్టర్ బాబ్ బ్రౌన్‌తో 30 రోజులు యాక్షన్ పార్ట్ చేశాం. తెలుగు తెరపై ఇలాంటి యాక్షన్‌ను చూసి ఉండరు. అక్కడక్కడా జాకీచాన్ యాక్షన్ సీన్స్ గుర్తుకొస్తాయి. ● ఈ నెల 15, 16, 17 తేదీల్లో అఖిల్ అమెరికా వెళ్లి ఫ్యాన్స్‌ను కలుస్తాడు. తను 18న ఇక్కడికి రాగానే ప్రీ-రిలీజ్ వేడుక ఉంటుంది. ● నేను నిర్మించిన లేదా నటించిన సినిమా విడుదలవుతుందంటే నాకు పరీక్షలాగానే ఉంటుంది. రాత్రిళ్లు నిద్ర పట్టదు. 'హలో' సినిమాకు నేను వాయిస్ ఓవర్ మాత్రమే ఇచ్చా. ● హ్యాపీగా లేకపోతే 'హలో' రిలీజ్ చేసేవాణ్ణి కాదు. 'హలో' తర్వాత విక్రమ్ బయటి సంస్థలో మరో సినిమా చేస్తాడు. ఆ తర్వాత చైతన్యతో సినిమా ఉంటుంది. వర్మ సినిమా బాగా వస్తోంది.



సమంత, విక్రమ్

15న 10 చిత్రం

"10 ఎన్రదుకుళ్ల'... అంటే తెలుగులో పది లెక్కపెట్టే లోపు అని అర్థం. అయితే పది అంకెలు దేనికి లెక్కపెట్టాలి? ఆ టైమ్‌లో ఏం జరుగుతుందనే ఆసక్తికర అంశాలు తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందే'' అంటున్నారు నిర్మాతలు. విక్రమ్, సమంత జంటగా విజయ్ మిల్టన్ దర్శకత్వంలో రూపొందిన తమిళ చిత్రం '10 ఎన్రదుకుళ్ల'. ఈ సినిమాను తెలుగులో '10' అనే టైటిల్‌తో శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ పతాకంపై జి.సుబ్రమణ్యం, ఎం. సుబ్బారెడ్డి, రామారావు ఈ నెల 15న తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. వారు మాట్లాడుతూ.." ఈ చిత్రంలో విక్రమ్ పాత్ర కొత్తగా ఉంటుంది. సమంత ద్విపాత్రాభినయం హైలైట్. మాస్ ఆడియన్స్‌తో పాటు క్లాస్ ఆడియన్స్‌ను ఆకట్టుకొంటుందన్న నమ్మకం ఉంది. తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక థియేటర్లలో విడుదల చేయనున్నాం" అన్నారు.

సిగరెట్ అలవాటు మానుకోవాలని ఆశిస్తున్నాం - జ్యోతికృష్ణ



రత్న, జ్యోతికృష్ణ

గోపీచంద్, రాశీఖన్నా, అనూ ఇమ్మాన్యుయేల్ ముఖ్య తారలుగా ఏ.యం. జ్యోతికృష్ణ దర్శకత్వంలో ఎస్.ఐశ్వర్య నిర్మించిన 'ఆక్సిజన్' ఇటీవల విడుదలైంది. స్టేట్ హెల్త్ అసోసియేషన్ మరియు ఐడీఏ, టొబాకో ఇంటర్‌వెన్షన్ ఇంటేటివ్ సంస్థల కోసం హైదరాబాద్‌లో 'ఆక్సిజన్' ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. జ్యోతికృష్ణ మాట్లాడుతూ- ''సినిమా విడుదలైనప్పుడు మిక్స్‌డ్ రివ్యూస్ వచ్చాయి. చాలా ప్రాంతాల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. విజయవాడ స్టేట్ హెల్త్ అసోసియేషన్ నుంచి శివశంకర్ గారు ఫోన్ చేసి 'మేం చేయాల్సిన పనిని మీ సినిమా ద్వారా చేశారు' అన్నారు. ఈ చిత్రానికి చాలా అవార్డులు ఎక్స్‌పెక్ట్ చేస్తున్నా. చాలామంది పేషెంట్స్‌లో కనిపిస్తున్న సమస్యలను సినిమాలో చాలా అర్థవంతంగా చూపించాం. ఈ సినిమా చూశాక కొందరైనా సిగరెట్ అలవాటు మానుకోవాలని ఆశిస్తున్నాం'' అన్నారు.

ఈ సినిమాకి ముగ్గురు హీరోలు



సప్తగిరి

"కమెడియన్ అయిన నేను 'సప్తగిరి ఎక్స్‌ప్రెస్' చిత్రంలో చేసిన సెంటిమెంట్, ఎమోషన్స్‌కు ప్రేక్షకులు కనెక్ట్ అయ్యి హిట్ చేశారు. అందుకే మళ్లీ మరో మెసేజ్ ఓరియంటెడ్ సినిమా చేయాలనుకుని 'సప్తగిరి ఎల్.ఎల్.బి' చేశా " అని సప్తగిరి అన్నారు. ఆయన హీరోగా కశిష్ మోహ్రా కథానాయికగా చరణ్ లక్కాకుల దర్శకత్వంలో డా. రవికిరణ్ నిర్మించిన 'సప్తగిరి ఎల్.ఎల్.బి' ఈ రోజు విడుదలవుతోంది. ఈ సందర్భంగా సప్తగిరి చెప్పిన విశేషాలు.

- భారతదేశంలో ప్రతి పౌరుడుకీ న్యాయం దక్కాలని మన రాజ్యాంగం చెబుతుంది. అలాంటి న్యాయం ప్రతి ఒక్కరికీ దక్కడం కోసం పోరాడే ఓ చిన్న లాయర్ కథే 'సప్తగిరి ఎల్.ఎల్.బి.'.
- 'జాలీ ఎల్.ఎల్.బి' రీమేక్ ఆలోచన నాది, రవికిరణ్‌గారిదే. 'సప్తగిరి ఎక్స్‌ప్రెస్' చిత్రాన్ని కానిస్టేబుల్స్‌కు అంకితం ఇచ్చాం. 'సప్తగిరి ఎల్.ఎల్.బి.'ని నిజాయితీ గల లాయర్స్‌కు అంకితం ఇస్తున్నాం. ● ఈ సినిమా ఎమోషన్స్‌తో నడిచినా, నా కామెడీ అలరిస్తుంది. చివరి 45 నిమిషాలు ప్రేక్షకులను కట్టిపడేసే సన్నివేశాలుంటాయి. కమెడియన్‌గా 75 సినిమాలు చేసినా అన్నిటిలో కనపడేది ఒకేలానే కదా? అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఏడేళ్లు కష్టపడ్డాను. అనుకోకుండా కమెడియన్‌గా మారా. అలాగే హీరోగా మారా. ఇప్పుడు ఆ ఆలోచనలను ప్రెజెంట్ చేస్తూ నిజాయితీతో సినిమాలు చేయాలనేదే నా ప్రయత్నం. ● చరణ్ లక్కాకులగారు సీనియర్ మోస్ట్ కో-డైరెక్టర్. నేను అనుకున్న టైమ్‌లో సినిమా పూర్తి కావాలనే ఆయన్ని కలిశా. రవికుమార్‌గారు నిర్మాణంలో ఎక్కడా రాజీ పడలేదు. ● 'జాలీ ఎల్.ఎల్.బి' చిత్రంలో బొమన్ ఇరానీగారు చేసిన పాత్రని సాయికుమార్‌గారు చేశారు. సౌరవ్ శుక్లాగారు చేసిన క్యారెక్టర్‌ను శివప్రసాద్‌గారు చేశారు. ఈ సినిమాలో నేను, శివప్రసాద్‌గారు, సాయికుమార్‌గారు ముగ్గురు హీరోల్లా చేశాం.

సౌందర్యలా చేశావని అంటున్నారు



కారుణ్య

శ్రీరత్ శ్రీరంగం, కారుణ్య జంటగా అనిల్ గోపిరెడ్డి దర్శకత్వంలో శిల్పా శ్రీరంగం, సరిత గోపీరెడ్డి నిర్మించిన చిత్రం 'సీత రాముని కోసం'. ఈ నెల 15న సినిమా రిలీజవుతోంది. ఈ సందర్భంగా కారుణ్య మాట్లాడుతూ - ''సీత రాముని కోసం' సినిమా కంటే ముందు నేను కొన్ని సినిమాలు చేశా. అయితే, ప్రేక్షకులకి పెద్దగా రీచ్ కాలేదు. ఈ సినిమాతో కచ్చితంగా ప్రేక్షకులకి దగ్గరవుతాననే నమ్మకం ఉంది. అందుకే 'సీత రాముని కోసం' నా తొలి సినిమాలా భావిస్తా. ఇదొక ఫ్యామిలీ ఎమోషనల్ థ్రిల్లర్. ఈ చిత్రంలో నా పాత్ర పేరు సీత. అనిల్‌గారు ఎంతో ఇష్టపడి రాసుకున్న కథ. బాపుగారి సినిమాల్లో హీరోయిన్స్ ఎలా ఉంటారో ఇందులో నేనలా కనిపిస్తా. సెట్స్‌లో అందరూ సీత అనే పిలిచేవారు. నా నటన చూసి సౌందర్యలా చేశావని యూనిట్ సభ్యులు అన్నారు. ఆమె గొప్ప నటి. సౌందర్యగారిలో నేను ఒక శాతం నటించినా గొప్పగానే భావిస్తా. ఆమెలా ఫ్యామిలీ ఓరియెంటెడ్ రోల్స్ చేయాలనుంది. ప్రస్తుతం కొన్ని సినిమాల్లో అవకాశాలు వస్తున్నాయి'' అన్నారు.



సంజన

సీరియల్ కోసం స్వారీ!

ఫ్రమ్ సిల్వర్ స్క్రీన్ టు స్మాల్ స్క్రీన్‌కి వెళ్లినంత మాత్రాన తారలు తక్కువైపోరు. ఇంకా చెప్పాలంటే ప్రతి ఇంట్లోనూ ఉంటారు. ఇవాళ టీవీ లేని ఇల్లు ఉందా? చెప్పండి. బిగ్ బి నుంచి మన చిన్న ఎన్టీఆర్ వరకూ ఫామ్‌లో ఉన్న స్టార్స్ అందరూ టీవీ షోస్ చేస్తున్నారు. ఇప్పుడు కన్నడ బ్యూటీ సంజన స్మాల్ స్క్రీన్‌కు అరంగేట్రం చేయనున్నారు. బుజ్జిగాడు మేడిన్ చెన్నై, సత్యమేవ జయతే, సర్దార్ గబ్బర్ సింగ్ వంటి చిత్రాల్లో నటించిన ఈ బ్యూటీ 'స్వర్ణ ఖడ్గం' అనే సీరియల్‌లో నటించనున్నారు. ''ఇండియన్ ఎపిక్ 'బాహుబలి'ని నిర్మించిన 'ఆర్కా మీడియా' సంస్థ ప్రసాద్ దేవినేని, శోభు యార్లగడ్డ ఈ సీరియల్‌ను నిర్మించనున్నారు. టెలివిజన్ టాప్ డైరెక్టర్ యాతా సత్యనారాయణగారు దర్శకుడు. 'బాహుబలి'కి పని చేసిన వీఎఫ్ఎక్స్ మరియు సీజీ టీమ్ ఈ సీరియల్‌కు పని చేస్తున్నారు. ''ఇది పీరియాడిక్ సీరియల్ కాబట్టి గుర్రపు స్వారీ నేర్చుకున్నాను. హీరోయిన్ సెంట్రిక్ సీరియల్. 100కు పైగా ఎపిసోడ్లు ఉన్న ఈ మెగా సీరియల్‌లో నేను నా డ్రీమ్ రోల్ చేస్తున్నా'' అని 'సాక్షి'తో సంజన చెప్పారు.



అడవిలో ఫైట్

ఫారెస్ట్‌లోకి ఎంట్రీ ఇచ్చారు ఆమిర్ ఖాన్. ఆ వెంటనే బిగ్ బి అమితాబ్ బచ్చన్ కూడా వెళ్లారు. వాళ్ల తర్వాత 'దంగల్' ఫేమ్ ఫాతిమా సనాషేక్ కూడా వెళ్లారు. 'ముందు మీరు వెళ్లండి.. సల్మాన్ ఖాన్ కోసం నేను చేయాల్సిన వర్క్ కొంచెం ఉంది. తర్వాత వస్తా' అని అన్నారట కత్రినా కైఫ్. ఇంతకీ ఆ అడవి ఎక్కడుందో చెప్పలేదు కదూ! థాయ్‌ల్యాండ్ పరిసర ప్రాంతాల్లో. అమిర్, అమితాబ్, కత్రినా, ఫాతిమా సనా షేక్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'థగ్స్ ఆఫ్ హిందోస్థాన్'. 'ధూమ్ 3' చిత్రంతో దర్శకునిగా మారిన విజయ్ కృష్ణ ఆచార్య ఈ సినిమాకు దర్శకుడు. ఇప్పటికే మాల్టా, ముంబై లొకేషన్స్‌లో రెండు షెడ్యూల్స్‌ని కంప్లీట్ చేసిన ఈ చిత్రబృందం థర్డ్ షెడ్యూల్ కోసం థాయిలాండ్ వెళ్లారు. అక్కడ కొన్ని యాక్షన్ సీక్వెన్స్, కీలకమైన సన్నివేశాలను తెరకెక్కిస్తారట విజయ్. అదండీ సంగతి. ఇంతకీ కత్రినా తన మాజీ ప్రేమికుడు సల్మాన్ కోసం చేయబోయే వర్క్ గురించి తెలుసుకోవాలనుంది కదూ! అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వంలో సల్మాన్, కత్రినా జంటగా రూపొందిన 'టైగర్ జిందా హై' చిత్రం ఈ నెల 22న విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్స్ కోసం కత్రినా థాయిలాండ్ వెళ్లలేదు. సల్మాన్‌తో కలసి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటారు. అదీ..మేటర్.


అమితాబ్ బచ్చన్

ఆమిర్ ఖాన్


లొకేషన్లో ఇషాన్ కట్టర్, జాన్వీ, శశాంక్ కేతన్

అట్టా బెదరగొట్టొద్దు సారూ

జూనియర్ శ్రీదేవి జాన్వీ కపూర్ కెమెరాకు కొత్త కాదు. ఎక్కడికెళ్లినా 'శ్రీదేవి కూతురు' అంటూ వెంటాడే కెమెరాలు ఎన్నో. కానీ, కెమెరా ముందు నటనకు ఆమె కొత్త. ఇషాన్ కట్టర్, జాన్వీ కపూర్ జంటగా శశాంక్ కేతన్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా 'ధడక్'. మరాఠి చిత్రం 'సైరట్'కు ఈ సినిమా రీమేక్. 'ధడక్' షూటింగ్ రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఇటీవల మొదలైన సంగతి తెలిసిందే. షూటింగ్‌లో భాగంగా జాన్వీ కపూర్ పై మండిపడ్డారట శశాంక్ కేతన్. అంతేకాదు.. ఎక్కువ టేక్స్ తీసుకోకుండా యాక్ట్ చేయాలని ఇషాన్, జాన్వీలకు వార్నింగ్ ఇచ్చారట ఆయన. ఇన్‌సెట్‌లో ఉన్న ఫొటో చూస్తే.. ఎవరికైనా ఇలాంటి ఫీలింగే కలుగుతుంది. ఇషాన్ దండం పెట్టడం, జాన్వీ బెదురు చూపులు చూస్తే ఎవరైనా ఇలానే అనుకుంటారు. 'సార్.. కాస్త సుకుమారంగా హ్యాండిల్ చేయండి. పాపం.. పాప బెదిరిపోతోంది' అని రిక్వెస్ట్ చేస్తున్నారట శ్రీదేవి ఫ్యాన్స్. ఫొటో చూసి శశాంక్ వార్నింగ్ ఇచ్చారని ఊహించుకున్నారేమో కానీ, అక్కడ అలాంటిదేం జరిగి ఉండకపోవచ్చు. సీన్ ఎక్స్‌ప్లెయిన్ చేస్తుంటే సరదాగా ఇషాన్ దండం పెట్టినప్పుడు, జాన్వీ శ్రద్ధగా వింటున్నప్పుడు ఎవరైనా క్లిక్‌మనిపించిన ఫొటో అయ్యుండొచ్చు.


జాన్వీ కపూర్

బాలీవుడ్ స్పాట్స్

గోల్డ్‌తో హిట్!

ముంబైలోని ఓ స్పోర్ట్స్ గ్రౌండ్‌లోకి ఉదయం ఏడున్నర గంటలకు అడుగుపెట్టారు హీరో అక్షయ్‌కుమార్. సాయంత్రం ఐదున్నర వరకు అక్కడే ఉన్నారట. ఏదైనా గేమ్ చూడ్డానికి వెళ్లి ఉంటారనకుంటే పొరపాటే. ఆడడానికి వెళ్లారు. గ్రౌండ్‌లో రెచ్చిపోయి ఆడడం మొదలుపెట్టారు. మరి.. గెలిచారా? అంటే.. చెప్పలేం. ఎందుకంటే సిల్వర్ స్క్రీన్‌పైనే చూడాలి. అక్షయ్‌కుమార్ హీరోగా దర్శకురాలు రీమా ఖగ్తి రూపొందిస్తున్న చిత్రం 'గోల్డ్'. హాకీ ప్లేయర్ బల్బీర్‌సింగ్ జీవిత కథ ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. 1948 లండన్ ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన ప్లేయర్ బల్బీర్ సింగ్. రీసెంట్‌గా ఈ సినిమా సెకండ్ షెడ్యూల్‌ను ముంబైలో స్టార్ట్ చేశారు. సినిమాలో కీలకమైన రెయినీ సీక్వెన్స్‌ను షూట్ చేశారు. బల్బీర్ బెంగాలీ అనే విషయం తెలిసిందే. అందుకే స్పెషల్‌గా ఓ కోచ్‌ని పెట్టుకుని బెంగాలీ నేర్చుకుంటున్నారు అక్షయ్. అంతేకాదు.. క్యారెక్టర్‌లో పర్‌ఫెక్షన్ కోసం బెంగాలీ కల్చర్, కట్టుబొట్టులపై అక్షయ్ పట్టు సాధిస్తున్నారు. ఇందతా చూస్తుంటే అక్షయ్ సినిమాతో హిట్ గోల్ కొట్టడం పక్కా అని ఊహించవచ్చు. ఇంతకీ ఈ మ్యాచ్ రిలీజ్ డేట్ .. అదేనండీ సినిమా విడుదల ఎప్పుడంటే వచ్చే ఏడాది ఆగస్టులో.


అక్షయ్ కుమార్

భయపెడతాం... నవ్వుకోండి!


రాజ్‌కుమార్ రావ్

నవ్వుతూ నీళ్లు తాగడం కష్టం. నవ్వుతూ భయపడటం కూడా అంతే. అయితే 'మేం భయపెడతాం.. మీరు నవ్వుకోండి' అంటున్నారు శ్రద్ధా కపూర్. రాజ్‌కుమార్ రావు హీరోగా ఓ హారర్ కామెడీ సినిమా రూపొందనుంది. అంటే.. భయంలోంచి నవ్వు పుట్టుకొస్తుందన్న మాట. ఇందులో కథానాయికగా నటించబోతున్నారు శ్రద్ధా. నాలుగేళ్ల క్రితం వరుణ్ సందేశ్, సందీప్ కిషన్ కలిసి తెలుగులో నటించిన 'డీ ఫర్ దోపిడి' సినిమాకు సహ నిర్మాతలుగా వ్యవహరించిన నిడిమోరు రాజ్, కృష్ణ డీకే ఈ సినిమాకు దర్శకులు. కథ కూడా వాళ్లదే. స్మాల్ టౌన్ గాళ్‌గా నటించబోయే శ్రద్ధా కపూర్ క్యారెక్టర్ చుట్టూ ఈ సినిమా సాగుతుందని బీ టౌన్ టాక్. అయితే ప్రభాస్ హీరోగా చేస్తున్న 'సాహో' సినిమాలో తన వంతు సీన్స్‌ను కంప్లీట్ చేసిన తర్వాతే శ్రద్ధ ఈ సినిమా షూటింగ్‌లో జాయిన్ అవుతారట. ''ఇప్పటి వరకు నేను చేయని హారర్ జోనర్‌లో నటించబోతున్నందుకు థ్రిల్లింగ్‌గా ఉంది. సూపర్ అమేజింగ్ యాక్ట్రస్ శ్రద్ధా కపూర్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నందుకు ఆనందంగా ఉంది'' అన్నారు రాజ్‌కుమార్ రావు. ''నా అభిమాన నటుల్లో ఒకరైన రాజ్‌కుమార్ రావుతో నటించ బోతున్నాను. దర్శక ద్వయం రాజ్ అండ్ డీకేలతో సినిమా చేయబోతున్నందుకు ఆనందంగా ఉంది'' అన్నారు శ్రద్ధా.


శ్రద్ధాకపూర్

గన్ కాదు గులాబి


తాప్సీ

ఒక్క అమ్మాయిని ఇద్దరు అబ్బాయిలు ప్రేమించడం చాలా సినిమాల్లో చూశాం. ఆ ఇద్దరిలో ఒక యువకుడి ప్రేమ మాత్రమే గెలుస్తుంది. ఇలా ముక్కోణపు ప్రేమకథలు ఎన్ని వచ్చినా.. ఏదో ఒక్క కొత్త ట్విస్ట్ పెట్టి, కొత్త కథలా చూపిస్తుంటారు దర్శకులు. ఇప్పుడు దర్శకుడు అనురాగ్ కశ్యప్ అలాంటి లవ్‌స్టోరీ చూపించే పని మీదే ఉన్నారు. యాక్చువల్‌గా అనురాగ్ అంటే గుర్తొచ్చేది గన్స్. 'గ్యాంగ్స్ ఆఫ్ వస్సీపూర్', 'బాంబే వెల్వట్' వంటి యాక్షన్ మూవీస్ అందుకు నిదర్శనం. కానీ, ఈసారి ఆయన గులాబీలు వైపు మొగ్గు చూపారు. మరి.. ప్రేమకథ అంటే గులాబీలు ఉంటాయి కదా! ఇందులో తాప్సీ, విక్కీ కుశాల్, మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ లీడ్ రోల్స్ చేస్తున్నారు. దుల్కర్ సల్మాన్‌కి ఇది రెండో హిందీ సినిమా. దుల్కర్ తొలి హిందీ చిత్రం 'కర్వాన్' విడుదలకు సిద్ధంగా ఉంది. మలయాళ చిత్రం 'కమ్మాటిపాడం'లో దుల్కర్ నటన చూసి అనురాగ్ క్లీన్ బౌల్డ్ అయ్యారట. అందుకే తన తాజా లవ్‌స్టోరీకి ఆయన్ను తీసుకోవాలనుకున్నారట. ఆనంద్.ఎల్.రాయ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'మన్‌మర్జియా' అనే టైటిల్ ఖరారు చేశారు.


దుల్కర్ సల్మాన్ — విక్కీ కుశాల్

మంచి పోజ్ ఇవ్వు భాయ్

అని.. బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్‌ను అడిగి మరీ, కెమెరా క్లిక్‌మనిపించారు వరుణ్ ధావన్. ఈ యంగ్ హీరో ఫొటోగ్రాఫర్‌గా మారారేమో అనుకుంటున్నారా? అదేం కాదు. సరదాగా సెల్ కెమెరాని క్లిక్‌మనిపించారు. సల్మాన్ నటిస్తోన్న 'రేస్ 3' షూటింగ్ జరుగుతున్న లొకేషన్‌ను సందర్శించారు వరుణ్. షూటింగ్ గ్యాప్‌లో ఇలా ఆట విడుపుగా ఫొటోలు తీసి, సందడి చేశారు. 'మంచి పోజ్ ఇవ్వు భాయ్' అని వరుణ్ ఫొటోలు క్లిక్‌మనిపించారు. ఈ ఫొటోని సల్మాన్ తన ట్విట్టర్ అకౌంట్‌లో షేర్ చేసుకున్నారు. 'రేస్ 3' మరియు బిగ్ బాస్ రియాలిటి షోలతో బిజీ బిజీగా గడుపుతున్నారు సల్మాన్.


లొకేషన్‌లో సల్మాన్‌ను ఫొటో తీస్తున్న వరుణ్ ధావన్

లాయర్‌గా మారిన రాజు!

చట్టంలోని రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌తో పాటు సెక్షన్స్‌ను డీప్‌గా సెర్చ్ చేస్తున్నారు కింగ్ రాణా రతన్ సింగ్. అరే... సంబంధం లేకుండా మాట్లాడుతున్నారు. రాజుల కాలంలో కోర్టులు, చట్టాలు ఏంటీ? రాజ దర్బారులు, ఆజ్ఞలు, శిక్షలు ఉంటాయి కదా అనుకుంటున్నారా! అసలు విషయం ఏంటంటే.. సంజయ్ లీలా బన్సాలీ దర్శకత్వంలో రూపొందిన 'పద్మావతి' చిత్రంలో కింగ్ రతన్ సింగ్ పాత్రలో షాహిద్ కపూర్ నటించారు. ఆ సిన్మా షూటింగ్, విడుదల వివాదాల గురించి పక్కన పెడితే... నెక్స్ట్ షాహిద్ కపూర్ 'టాయ్‌లెట్: ఏక్ ప్రేమ్ కథ' చిత్రంతో బీటౌన్‌లో దర్శకునిగా పరిచయం అయిన శ్రీ నారాయణ్‌సింగ్ రూపొందిస్తున్న 'బట్టీ గుల్ మీటర్ ఛలా'లో ఇలియానాను కథానాయికగా తీసుకోవాలనుకుంటున్నారన్నది బాలీవుడ్ లేటెస్ట్ కబర్. ఈ సినిమాలో షాహిద్ లాయర్‌గా కనిపించనున్నారు. 'పద్మావతి'కోసం రతన్ సింగ్ రాజుగా మౌల్డ్ అయినా షాహిద్ ఇప్పుడు లాయర్‌గా మారుతున్నారు. ఈ సినిమా షూటింగ్‌ను జనవరి 19న స్టార్ట్ చేయాలనుకుంటున్నారు. ''సామాన్యునికి ఎలక్ట్రిసిటీ పవర్ అందాల్సిన అవసరం, వారు ఎదుర్కొనే కష్టాలు, పవర్ బిల్స్ వంటి అంశాలతో సినిమాను తెరకెక్కించనున్నాం'' అని పేర్కొన్నారు నారాయణ్. ఈ సినిమాను ఆగస్టు 31న రిలీజ్ చేయనున్నట్లు చిత్రబృందం తెలిపింది.


షాహిద్ కపూర్







సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 7 డిసెంబర్ 2017 | విజయవాడ



సంపుటి 11 | సంచిక 46

పేజీలు 12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, కార్తీక మాసం, బహుళ పక్ష తిథి : దశమి మ 12.58, పుష్యమి రా.2.08, వర్జ్యం ఉ.11.07 నుంచి 12.37 వరకు
రాహుకాలం: మ.1.30 నుంచి 3.00 వరకు; దుర్ముహూర్తం: ఉ.10.00 నుంచి 10.44 వరకు, తిరిగి మ.2.25 నుంచి 3.09 వరకు సూర్యోదయం : ఉ. 6.37 గం; సూర్యాస్తమయం: సా. 5.38 గం.

నిరాశ పరిచిన రిజర్వు బ్యాంకు



- కీలక పాలసీ రేట్లు యథాతథం • పరపతిని మార్చని ఆర్‌బీఐ • రెండో రోజూ నష్టపోయిన స్టాక్ మార్కెట్లు • 10,100 దిగువకు పడిపోయిన నిఫ్టీ • 32,597 పాయింట్ల వద్ద ముగిసిన సెన్సెక్స్ • డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ.64.49

కీలక వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ యథాతథంగా ఉంచింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇదే మొదటిసారి పరపతి విధాన సమీక్ష నిమిత్తం పరపతి విధాన కమిటీ (ఎంపీసీ) మంగళ, బుధవారాల్లో భేటీ అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశ నిర్ణయాలను ఆర్‌బీఐ బుధవారం వెల్లడించింది. ఈసారి కీలక రేట్లలో మార్పులు చేయలేదని, వాటి యథాతథంగానే ఉండనున్నట్లు ప్రకటించింది.

5వ పే

కెప్టెన్‌గా విరాట్ కోహ్లీ రికార్డు



- వరుసగా తొమ్మిదో సీరీస్‌లో విజయం • మహేంద్రసింగ్ ధోనీ రికార్డును సొంతం చేసుకున్న కోహ్లీ • శ్రీలంకతో మూడో టెస్టు డ్రా • లంకకు ఆరుకున్న చండీమల్, దినేష్ చండీమల్ • భారత్‌కు దూరమైన విజయం • లంక కెప్టెన్‌కు కోహ్లీ, రోహిత్ కంగ్రాట్స్ • ఛటైర్ వార్డ్‌గా వెనుదిరిగిన ధనంజయ, దినేష్ • మూడు మ్యాచ్‌ల సీరీస్ భారత్ కైవసం • మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, సీరీస్ విరాట్ కోహ్లీ

విజయాలు 11వ పే

నవ్యాంధ్రకు ఎల్‌జీ

- ఏపీలో పెట్టుబడులకు ఎల్‌జీ ఆసక్తి • భారత్‌లో పెట్టుబడులకు ఏపీ సరైన గమ్యస్థానం • ప్రభుత్వంతో ముంచెత్తిన రీయల్ ప్రామిసెస్ హామీ వ్యూ పార్స్ • సాంకేతిక సహకారానికి ఎల్‌జీ సంసిద్ధత • ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తుల యూనిట్ల స్థాపనకు ఎల్‌జీ సంసిద్ధత • ఇంధ పొదుపుకు ఇంక పాంకేతిక ఉన్నా సీఎంను చూసరేదు: ఎల్‌జీ కితాబు • సీఎం చంద్రబాబు మూడో రోజు పర్యటనకు అపూర్వస్పందన



(సెమిల్ నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ద్గిన ఎల్జీ ఎలక్ట్రానిక్స్ సంస్థ ఎలీట్ ఆసక్తి కనబరిచింది. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు గల అవకాశాలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎలీట్ ప్రెసిడెంట్ సూన్ కోన్ ఆదిని తెలుపు మన్నారు. దక్షిణకొరియాలో మూడోరోజు పర్యటనలో భాగంగా చంద్రబాబు తొలుత ఓసిం కంపెనీ సీఈవో పార్థసాధి ఓసిం తోనూ, మధ్యాహ్నం ఎల్‌జీ సంస్థ అధినేత బిఎస్ కూన్‌తో సమావేశమయ్యారు. ఎలీట్ ప్రెసిడెంట్ సూన్ కోన్ తో జరిగిన చర్చల్లో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల అనుకూలతలను ముఖ్యమంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రానిక్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను ఎలీట్ ప్రెసిడెంట్ సూన్ కోన్ వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తుల యూనిట్ల స్థాపనకు ఎల్‌జీ సంసిద్ధత • ఇంధ పొదుపుకు ఇంక పాంకేతిక ఉన్నా సీఎంను చూసరేదు: ఎల్‌జీ కితాబు • సీఎం చంద్రబాబు మూడో రోజు పర్యటనకు అపూర్వస్పందన

మిగతా 6వ పే

నేనూ మనిషినే

తప్పు చేస్తుంటానన్న రాహుల్

- నేను మోదీని కాదు మనిషిని • తప్పు దిద్దుకున్న రాహుల్ గాంధీ • టీట్లు సంచనేని మళ్లీ పోస్టులు • పొరపాట్లు ఎత్తి చూపిన వారిని కృతజ్ఞతలు • గుజరాత్‌లో తీరుగా ప్రచారం



మ్యూనిచ్‌లో ప్రధాని మోదీని ప్రశ్నించే అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. తాను కూడా మనిషినేనని, తప్పులు చేస్తుంటానని కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ అంగీకరించారు. ఓ వైపు క్షమాపణ చెబుతూనే.. మరోవైపు ఇన్ఫీ కూడా ప్రధానిని విమర్శించేందుకు ఉపయోగించుకున్నారు. ఇవాళ ఆయన ట్విటర్‌లో స్పందిస్తూ... ఓజీసీ మాజీఛైర్మన్, దేవేంద్రఫడ్నవీస్‌ను కాదు. నేను మనిషిని.. చేయడం లేదు.. అయితే తప్పులన్నీ అంగీకరిస్తూనే మళ్లీనే తప్పు అని పొరపాటును ఎత్తిచూపినందుకు థ్యాంక్స్. ఇక మొదటి కూడా ఇదే ఒరవడి కొనసాగించండి. నిజంగా నేను మెరుగయ్యేం దుకు ఇది చాలా సహాయపడుతుంది. లవ్ యూ ఆల్.. అని రాహుల్ ట్వీట్ చేశారు. గుజరాత్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ ప్రధాని మోదీకి లేఖలో ఫ్రశ్న సంధిస్తున్న నేపథ్యంలో ఆయన ఈ ట్వీట్ చేశారు. గుజరాత్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ ప్రధాని మోదీకి లేఖలో ఫ్రశ్న సంధిస్తున్న, నేనూ తెలియండి. సోచనారు మిగతా

మిగతా 6వ పే

ప్రభుత్వ భరం మేయగలదు ఆయన మోదీని ప్రశ్నించారు. అయితే ఆయన అతనేనని ఎత్తిచూపిన వెంటనే ట్వీట్ తప్పులు దొర్లాయి. ఇది కంటబడిన మొదలు ట్వీట్ పీ నేతలతో పాటు సొంత మీడియాలోనూ రాహుల్ పై పెద్ద ఎత్తున ట్రోల్ వ్యాఖ్యలు వెల్లువెత్తాయి. దీంతో

మిగతా 6వ పే

కారు ఉంటే సబ్సిడీ కట్?

- కొత్త నిర్ణయం తీసుకొన్న కేంద్రం • ఇప్పటికే గీవ్ ఇట్ అప్ ద్వారా సబ్సిడీ కోత • 3.6 కోట్ల నకిలీ గ్యాస్ కనెక్షన్ తొలగింపు

మిగతాలు 5వ పే

ప్రజలే నా బంధువులు

- సమస్యల పరిష్కారమే ముఖ్యం • నాకు ఎలాంటి పదవులూ వద్దు • దీనిపై ప్రైవేటీకరణపై మోదీకి లేఖ రాశా • మోదీ, చంద్రబాబు నాకు బంధుత్వాలు కారు • 2019 ఎన్నికలు మన్నుత్యాయి పార్టీలు మారవద్దు • వెంకటాలలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్



(కొణవలపల్లి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి): ఇవాళ మాలాంటి ఉన్న ప్రభుత్వ కార్పొరేషన్ లపై ఇబ్బందులేదీనిపై ప్రైవేటీకరించడం సరికాదని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అన్నారు. విశాఖలో తొమ్మిది రోజులుగా దీక్ష చేస్తున్న టీచిల ఉద్యోగులను బుధవారం పవన్ పరామర్శించి మద్దతు ప్రకటించారు. సోచనారం ఆశ్చర్యకర చేసుకున్న టీచల ఉద్యోగులతో మాట్లాడారు. టీచిల సమస్యలు పట్టని ఛాలాపల్లు టీచిలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము మీ సమస్యలపై పోరాడాం. అధికారంలోకి వచ్చాక మీ సమస్యలు పట్టించుకోవడం లేదు. ఇది సరైన పద్ధతి కాదు. ఇక్కడ ఉన్న ఉపాధ్యాయులు ఎవరూ ఆందోళన చెందవద్దు. మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది. ఈ ప్రభుత్వం ఎక్కువ కాలం ఉండదు. 2019లో ఎన్నికలు వస్తాయి. అప్పుడు మీ సమస్యలు పరిష్కరించే ప్రభుత్వం వస్తుంది. అప్పటి వరకు ఓపిక పట్టండి

సూర్య
హైదరాబాద్
గురువారం
7 డిసెంబర్ 2017
2

'రేవంత్' ముహూర్తం ఖరారు!

శ్రీకరించిన తర్వాతనే గాంధీభవన్ గడప తొక్కాలని నిర్ణయించుకున్న రేవంత్ ఈ మేరకు ఈనెల 9న సాయంత్రం 4గంటలకు గాంధీభవన్‌లో ఉదయ సముద్రం నుద్దేశించి మాట్లాడనున్నట్లు తెలిసింది. ఒకటి, రెండు రోజుల్లోనే తెలంగాణ కాంగ్రెస్‌లో ఉదయకిరణ్ అధ్యాయం పూర్తవుతుందని సమాచారం వినిపిస్తున్నది. దీనిలో భాగంగానే రాహుల్ గాంధీ పట్టాభిషేక వార్షికదినం, ఆ తర్వాత దీపంలో దొమ్మిదిన ఏఐసీసీ అధ్యక్షులుగా సోనియాగాంధీ అన్నదిన కార్యక్రమం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన ప్రకటన వెలువడిన రోజు కావడంతో ఆ రోజు నుంచి కాంగ్రెస్‌లోకి రేవంత్ చేరికలు ఉంటాయని తెలుస్తున్నది. అధ్యక్ష పదవిపట్ల ఆసక్తి వ్యక్తంచేయలేదని, ఎవరు అధ్యక్షులైనా వారి నాయకత్వంలో పనిచేస్తానని రేవంత్ స్పష్టంచేసినట్లు తెలిసింది. ఒకటి, రెండు రోజుల్లో ఢిల్లీ వెళ్లి రాహుల్‌ను కలిసి పార్టీలో చేరుతారని సమాచారం.



చెర్యుల నిర్మాణానికి ప్రాధాన్యత

- ఆదిలాబాద్‌లో 26, మెదక్‌లో 8
- మిషన్ కాకతీయ 4వ దశకు శ్రీకారం
- మంత్రి హరీశ్ రావు



హైదరాబాద్, మే 6(నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో భూములున్నచోటున్న చెరువులు పునరుద్ధరించాలని పాలు కొత్తవి నిర్మాణాలకు ఎంపిక చేసిన వాటిని పూర్తిచేయాలని మంత్రి హరీశ్‌రావు అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం 2.45 గంటలకు సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. ఆయన మాట్లాడిన ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే.. ‘‘రాష్ట్రంలో 26,968 చెరువులు ఉన్నాయి. వీటిలో 9,573 చెరువులు పునరుద్ధరించాలని నిర్ణయించాం. వీటిలో 4,127 చెరువులు పూర్తయ్యాయి. మిగిలిన 5,446 చెరువుల పనులు ఈ ఏడాది పూర్తిచేయాలి. ఇందుకోసం రూ.1,204 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశాం. ఇప్పటికే రూ.1,000 కోట్లు విడుదలయ్యాయి. మిగిలిన నిధులు కూడా త్వరలోనే విడుదలవుతాయి. ఈ ఏడాది మిషన్ కాకతీయ 4వ దశ పనులు ప్రారంభిస్తాం. ఈ దశలో 4,000 చెరువులు పునరుద్ధరించాలని నిర్ణయించాం. ఇందుకోసం రూ.2,000 కోట్లు అవసరమవుతాయి. ఈ ఏడాది 2,500 చెరువులు పూర్తిచేస్తాం. వచ్చే ఏడాది 1,500 చెరువులు పూర్తిచేస్తాం. మిగిలిన చెరువులను 2018-19లో పూర్తిచేస్తాం. ఈ ఏడాది 26 జిల్లాల్లో పనులు ప్రారంభిస్తాం. వచ్చే ఏడాది 8 జిల్లాల్లో పనులు ప్రారంభిస్తాం. మొత్తం 34 జిల్లాల్లో పనులు పూర్తిచేస్తాం. ఆదిలాబాద్‌లో 26, మెదక్‌లో 8 చెరువులు పూర్తిచేస్తాం. ఈ ఏడాది మిషన్ కాకతీయ 4వ దశకు శ్రీకారం చుడుతున్నాం. ఈ ఏడాది 4,000

సూర్య
హైదరాబాద్
గురువారం
7 డిసెంబర్ 2017



బడుగుల అభివృద్ధి కోసం లోతైన అధ్యయనం

ఎమ్మెల్సీ కడ్డి ప్రభాకర్

హైదరాబాద్, మేఘనిమ్స్ : దీపం అర్హుడ్డి కోసం లోతైన అధ్యయనం జరుగుతుందని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కడ్డి ప్రభాకర్ చెప్పారు. ఆదివారం కామారెడ్డిలో మంత్రులు ఈటల రాజేందర్, జోగు రామన్న, అధ్యక్షులలో మాట్లాడిన ప్రభాకర్ చెప్పులుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీపం అర్హుడ్డి కోసం ఇప్పటికే ఒక సర్వే పూర్తయిందని, ఇంకా కొన్ని మిగిలిపోయిన వారి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. ఈ సర్వే ఆధారంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ దీపం అర్హుడ్డి అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మంత్రులు ఈటల రాజేందర్, జోగు రామన్న, అధ్యక్షులలో మాట్లాడిన ప్రభాకర్ చెప్పులుతూ ఈ విషయాన్ని వెల్లడించ

“కాంగ్రెసులో సంస్థాగత ఎన్నికల సందర్భంగా పార్టీ అధ్యక్ష పదవి కోసం ప్రస్తుత ఉపాధ్యక్షుడు, అమేథీ ఎంపి రాహులే గాంధి రెండోసారీ పోటీలో ఉన్నారు. అంటే రాహులే ఎన్నిక అవటం కాయమన్న నిర్ధారణకు రావటానికి ఎవరూ పెద్ద పండితులై ఉండనవసరం లేదు. ఆ పదవి కోసం మరెవరూ నామినేషన్ వేయలేదు. ఎన్నిక ఏకగ్రీవమవుతుంది. ఇదంతా ఒక ప్రహసనం. ఇందులో ఆశ్చర్యపడవలసిన విషయమే లేదు. అయినా ఈ ఎన్నిక సందర్భంగా ఒక విషయాన్ని మాత్రం ప్రత్యేకంగా ప్రస్తావించుకోవలసి ఉంది. ఆ విషయం ఏమిటంటే, ఇప్పుడు ఈ ఎన్నిక ఏకగ్రీవమవుతున్నందుకు కాంగ్రెసు నాయకులు ఎంతో సంతోషపడుతున్నారు. ఇప్పుడు రాహుల్ అధ్యక్ష పదవిని చేపట్టిన తరువాత మరింత సమర్థంగా పనిచేస్తారని ఆంధోళన వ్యక్తం చేస్తూ అందరికీ నమస్కారాలతో కర్తవ్యబోధ చేశారు. ఇది ఎంతో ఆశ్చర్యకరమైన విషయం. ఇప్పుడు రాహుల్ అధ్యక్ష పదవిని చేపట్టిన తరువాత మరింత సమర్థంగా పనిచేస్తారని అందరూ ఆశించటం ఎంతో ఆశ్చర్యకరమైన విషయం. ఇప్పటి

మోసం చేయలేదు, జరిగిందిదే: లండన్ కోర్టులో మాల్యా



లండన్: ఇండియాలోని ఏ బ్యాంకునూ కూడా తాను మోసం చేయలేదని యూబీ గ్రూప్ మాజీ ఛైర్మన్, ఎం. పి విజయ్ మాల్యా మరోసారి స్పష్టం చేశారు. తనపై దీర్ఘకాలం క్రితం తీసుకున్న రుణాలను చెల్లించకుండా ఎగవేశారన్న ఆరోపణలపై ఈడీ, సీబీఐ అధికారులు తనపై చేసిన ఆరోపణలు అర్థరహితమని, తనకు ఎలాంటి నేరపూరిత ఉద్దేశాలూ లేవని మాల్యా తెలిపారు. లండన్ కోర్టులో ఆయన ఈ మేరకు వాంగ్మూలమిచ్చారు. ఇండియాలోని బ్యాంకులకు తాను ఎగవేసిన రుణాలను తిరిగి చెల్లించేందుకు తాను ఆఫర్ చేసినా, ఆ బ్యాంకులు తన ఆఫర్‌ను తిరస్కరించాయని మాల్యా తెలిపారు. ఈ కేసులో తనపై ఇండియా ప్రభుత్వం మోపిన అభియోగాలు అర్థరహితమని, ఇవన్నీ రాజకీయ ప్రేరేపితమని ఆయన అన్న

సూర్య
ఉమ్మడి గుంటూరు
7 డిసెంబర్ 2017
6

నాడు ఎంపీగా... నేడు రాష్ట్రపతిగా

ఏయూకు వస్తున్న రాష్ట్రపతి రామ్‌నాథ్

విశాఖపట్నం, సూర్య ప్రతినిధి : రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ నెల 7న ఆంధ్ర విశ్వవిద్యాలయానికి వస్తున్న సందర్భంలో వర్సిటీ సర్వ్సాగత సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఏయూకు 33 ఏళ్ల అంతరం రాష్ట్రపతి పర్యటనకు ఏయూ సిద్ధమవుతోంది. 1984లో అప్పటి రాష్ట్రపతి జైల్‌సింగ్ ఏయూను సందర్శించారు. 2006లో అప్పటి రాష్ట్రపతి ఎ.పి.జె.అబ్దుల్‌కలాం తుర్తుపోకాతరాకి వస్తారు. ఏయూకు మాత్రం రాలేదు. ఇన్నాళ్లకు రామ్‌నాథ్ వస్తున్నారు. ఏయూ పీఠీ ఆచార్యులతో పాటు రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఏయూ ప్రత్యేక అధికారులు ఇప్పటికే రాష్ట్రపతి భద్రతా ఏర్పాట్లపై సమీక్షలు నిర్వహించారు. ఏయూ ప్రధాన ద్వారం నుంచి ఆడిటోరియం వరకు రాష్ట్రపతి ప్రయాణించే మార్గాన్ని పరిశీలించారు. ఈ రాష్ట్రపతి పర్యటనకు ఏయూ ఎంతో ఉత్సాహం చూపుతోంది. ఏయూ ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్రపతి దృష్టికి తెచ్చేందుకు ఏయూ ఉపకులపతి ప్రొ.పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి సన్నాహాలు చేస్తున్నారు. ఏయూ ఉపకులపతి ప్రొ.పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి ఏయూ ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లనున్నారు.

సూర్య
హైదరాబాద్
గురువారం
7 డిసెంబర్ 2017
7



మిషన్‌ల పేరుతో కమిషన్ దండా

టిటిపిని రాష్ట్ర అధ్యక్షుని ఎన్.రమణ

మేజర్‌మ్యాజిమ్యాగ్రా: రాష్ట్రంలో మిషన్ ల పేరుతో ముఖ్యమంత్రి కేసీ ఏన్ ల దందా ను నిర్వహిస్తున్నారని టిటిపి రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ ఆరోపించారు. బుధవారం ఉగాల్లా లక్ష్మి శిల్పంలో గట అయన సమావేశంలో మాట్లాడుతూ కేసీఆర్ ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై శ్వేత్ పత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ఆరేళ్ళ పాలనలో ఏమి చేసారని ప్రజలకు వివరించాలని అన్నారు. ముఖ్యంగా కేసీఆర్ ఫ్యామిలీ ఆయన కేసీఆర్ కుటుంబ సభ్యులు ఏ పదవులు చేపట్టారు, రాష్ట్ర ఖజానాలో ఎన్ని వేలు కోట్లు ఖర్చులు పెట్టారు, ఎన్ని వేలు కోట్లు ఆదాయం వచ్చిందో ప్రజలకు వివరించాలని అన్నారు. ముఖ్యంగా

సూర్య
హైదరాబాద్ ఎడిషన్
7 నవంబర్ 2017
8

అసమానతలులేని సమాజ స్థాపనే అంబేద్కర్‌కు నిజమైన నివాళి : మంత్రి దేవినేని ఉమా

విజయవాడ, సూర్య బ్యూరో : బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా మనరీడిజైన్ భారతరత్న, రా. టి.జి.వెంకటేష్ నూర్రు కొసెపాలంకేడు సిబ్బంది నెలలో ఒక అలవెన్సు అందిస్తున్నట్లు రాష్ట్ర మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ 61వ వర్ధంతి పురస్కరించుకుని బుధవారం అమరావతి అభివృద్ధి సంస్థ కార్యాలయంలో మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి, ఏసీ.. ఎస్ సంఘం నేతారావులతో పాలాభిషేకం చేసి ముందుగానే ప్రత్యేక నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ అకుంఠిత దీక్షా దక్షతలు, అలుపెరగని కృషి, పట్టుదల వల్లనే నేడు దేశంలో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో కూడా ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముందుకు తీసుకువెళ్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక కింద 27 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, ఇందులో 20 వేల కోట్ల రూపాయలు ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి ఖర్చు చేసినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ఇప్పటివరకు 1,500 కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టామని, ఇంకా 1,000 కాలనీలలో ఈ పనులు చేపట్టాల్సి ఉందన్నారు. ఈ పనులు కూడా వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలలో ఉన్న ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇవ్వడం జరిగిందని, ఇందుకోసం రూ.1,000 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిప

సర్వేంద్రియాణాం... నయనం ప్రధానం!

సర్వేంద్రియాణాం నయనం ప్రధానం అంటారు. కంటిచూపే ప్రపంచాన్ని చుట్టేయవచ్చు. కనునన్నట్లో ఆ ప్రపంచం లో బతికేయవచ్చు. అదే చూపు లోపిస్తే అంధకారమే . జీవితం చీకటిమయం అయిపోతుంది. రంగుల ప్రపంచము సుందరతీరాలకు వెళ్ళిపోతుంది. ఆ కలిక చీకటిలో ఆ తీరము ఎప్పటికీ అందకుండానే మిగిలిపోతుంది. అందుకే ఆ చూపును ఎప్పుడూ పదిలంగా కాపాడుకోవాలి. అందుకే చూపుకున్న ప్రాధాన్యతను గుర్తించి, అంధత్వ సమస్యపై ప్రజలకు జాగ్రురతపరిచే ఉద్దేశం తో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరము అక్టోబర్ రెండో గురువారం..ప్రపంచ దృష్టి దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించినిది. 1998 నుంచి దీనిని నిర్వహిస్తున్నారు.

అంధత్వం అంటే....

అంధత్వం అంటే వ్యర్థిగా గని గాని చూడలేని స్థితి. కంటి చూపు పోవడాన్ని గుర్తించడం లేదా అంధత్వం అంటారు. అయితే అంధత్వం అనేది పేళ్ళ సంబంధమైన లేదా నరాల సంబంధమైన కారణాల వలన కలుగుచున్నది.

అంధులలో చాలావరకు పుట్టుకతో వచ్చిన సమస్యలు ఉంటాయి. ఇవి కాకుండా ఇతర కారణాల వలన కూడా అంధత్వం రావచ్చు. ఉదాహరణకు ప్రమాదాలు, విటమిన్ లోపం వలన కలిగే రేచీకటి, మధుమేహం వలన కలిగే కంటి సమస్యలు, కంటి కాటరాక్ట్ (శుక్లాలు), గ్లకోమా, అధిక రక్తపోటు వలన కలిగే కంటి సమస్యలు, కంటి ఇన్ఫెక్షన్లు, మచ్చలకంటి వ్యాధి (మాక్యులర్ డీజనరేషన్), మధుమేహం(డయాబెటిస్) కలిగిన వారిలో కంటిచూపు మందగిస్తుంది. ఇక వృద్ధాప్యం కారణంగా కూడా కంటిచూపు మందగిస్తుంది. ఇక వృద్ధి కుంటిలో 10–20వెబ్ మీటర్ల దీటి ఒత్తిడి ఉంటుంది. ఇది 20మిల్లీమీటర్ల కంటే పెరిగితే ఏర్పర్చే ఒత్తిడిని గ్లకోమా అంటారు. కంటిలో నిరంతరం రసం 10నుంచి 20ఎంఎం ఒత్తిడితో సర్యులేట్ అవుతుంది. ఎప్పుడైతే కంటిలో రసం సర్యులేట్ కాకుండా స్తంభించి పోతుందో అప్పుడు ఒత్తిడి విపరీతంగా పెరిగిపోతుంది. దీనివల్ల చూపునరాలు(ఆప్టిక్ నర్వ్), కంటి రక్తనాళాలు, మూసుకుపోయి రక్తము సరఫరా కాలాన్ని కర్తం, నీరు నిలిచిపోతుంది. ఫలితంగా నీరు లేక ఒక మెళ్ళ ఎలా చూపునరాలు(ఆప్టిక్ నర్వ్), కంటి రక్తనాళాలు, మూసుకుపోయి రక్తము సరఫరా కాలాన్ని కర్తం, నీరు నిలిచిపోతుంది. ఫలితంగా నీరు లేక ఒక మెళ్ళ ఎలా ఎందిపోయి చనిపోతుంది, కన్ను కూడా అంగో చూపు మందగించి, చివరకు అంధత్వం ఏర్పడుతుంది.



చదువుకోనేవారిలో...

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అంధులలో 70- 80 శాతం మందిలో నెమ్మది వెర్చ్యంతో దృష్టి కొంత లేదా పూర్తిగా తగ్గి పోవడమన్నది వాస్తవం. పాశ్చాత్యదేశాలలో కలిగి అంధత్వం సమీపంలోనున్నవారు మళ్ళు ఆ లేదా రెటినా లోపం వలన కలుగుతుంది. మగాళ్ళ కంటిలో వెలుగు నింపుకునే శక్తి ఎక్కువగా ఉంటుంది. ఇక 40–70ఏళ్ళ వారికి కంటి సమస్యలు అధికం. శుక్లాలు, గ్లకోమా, అధిక రక్తపోటువలన కలిగే కంటి సమస్యలు అధికంగా కనిపిస్తున్నాయి. ఇక 20మిల్లీమీటర్ల కంటే ఎక్కువ ఒత్తిడి ఉన్నవారు ఇక 70–80 శాతం మందిలో నెమ్మది వెర్చ్యంతో దృష్టి కొంత లేదా పూర్తిగా తగ్గి పోవడమన్నది వాస్తవం. ఈ మధ్యలో ఎక్కువగా ఉన్నవారు ఇక 40–70ఏళ్ళ వారికి కంటి సమస్యలు అధికం. శుక్లాలు, గ్లకోమా, అధిక రక్తపోటువలన కలిగే కంటి సమస్యలు, మధుమేహం(డయాబెటిస్) కలిగిన వారిలో కంటిచూపు మందగిస్తుంది. ఇక వృద్ధాప్యం కారణంగా కూడా కంటిచూపు మందగిస్తుంది. ఇక వృద్ధి కుంటిలో 10–20వెబ్ మీటర్ల దీటి ఒత్తిడి ఉంటుంది. ఇది 20మిల్లీమీటర్ల కంటే పెరిగితే ఏర్పర్చే ఒత్తిడిని గ్లకోమా అంటారు. కంటిలో నిరంతరం రసం 10నుంచి 20ఎంఎం ఒత్తిడితో సర్యులేట్ అవుతుంది. ఎప్పుడైతే కంటిలో రసం సర్యులేట్ కాకుండా స్తంభించి పోతుందో అప్పుడు ఒత్తిడి విపరీతంగా పెరిగిపోతుంది. దీనివల్ల చూపునరాలు(ఆప్టిక్ నర్వ్), కంటి రక్తనాళాలు, మూసుకుపోయి రక్తము సరఫరా కాలాన్ని కర్తం, నీరు నిలిచిపోతుంది. ఫలితంగా నీరు లేక ఒక మెళ్ళ ఎలా ఎందిపోయి చనిపోతుంది, కన్ను కూడా అంగో చూపు మందగించి, చివరకు అంధత్వం ఏర్పడుతుంది.

చదువుకోనేవారిలో...

కొన్ని కంటి జబ్బులు మనకు అధారంగా చప్పినివి. ఇంకొన్ని వ్యక్తుతకోసే చప్పినివి. గోళాలలో గుర్తించి రికిళ్ళ చేసే వీలుకు ఉంటుందని బల్లా అంధత్వ నివారణ అధికారి చీలంద్‌కోజ్ తెలిపారు. మనతో తలపుల వంటి 15మిల్లీ లోపే ఒత్తిడే కొందరికి వత్తుతకోసే మెళ్లకున్న, కళ్లకు ఏర్పరతాయి. ఇది కాకుండా 7, కొందర్లో వత్తిడి తక్కువకు కొన్ని సంవత్సర్లో ఆక్టిజన్ పెర్చాలి వస్తుంది. దీనివల్ల కంటి నరాలు దెబ్బతిని చూపు కోల్పోతారు. కంటిలో ద్రవం చిన్నదనుకు కంటి జబ్బులు చప్పినివి మనకు అధిక చివరించారు. పొష్టికాహారం అందకపోవటం వలనకూడా కంటిజబ్బులు చప్పినివి. 20–40ఏళ్ల వయసు వారి విషయానికి వస్తే..కాలువ్లు, కంటి మేకప్‌కు తొలిగించకపోవటం వల్ల కళ్లలోకి చేరిన దుమ్ము ధూళి వల్ల కంటిలో ఇన్ఫెక్షన్లు అయిరసు మళ్ళకు ఉనుమించరాదు. కళ్లకింద నల్లటి వలయాలు ఏర్పడటం, కళ్లు ఉబ్బినట్లు కనిపించడం, కళ్లు ఎర్రబడటం, కళ్లలో నీరు కారడం, కళ్లు దురదపెట్టడం, కళ్లు మండటం, కళ్లు అలసిపోయినట్లు ఉండటం, కళ్లు మసకబారడం, కళ్లు నొప్పి పెట్టడం, కళ్లు పొడిబారడం, కళ్లు ఎర్రబడటం, కళ్లు వాపు రావడం, కళ్లు వాపు రావడం, కళ్లు వాపు రావడ

cinema@suryaa.com
సూర్య
హైదరాబాద్
గురువారం
7 డిసెంబర్ 2017
10

సూర్య సినిమా

అదే మాకు ఆస్కార్‌తో సమానం

-నాగార్జున అక్కినేని



బిల్ కిరోగా కళ్ళకి మేరువుగా ఆస్కార్‌నే పెట్టుకొని ఆస్ట్రేలియాకు అండ్ మరు ఎంటర్‌టైనర్ గురువులలో 'మనం' మేటి చిత్రమే. దివంగత దర్శకుడులలో అక్కినేని నాగార్జున గారిన్నర్ని ప్రొడిలి, రొమాంటిక్ యాక్షన్ చిత్రం 'మాఫీ'. ఈ చిత్రం మాటీన్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని సోషల్ ప్రొడక్షన్ కార్యక్రమాలను ఆరంభించింది. హైదరాబాద్ బ్యాడ్‌లో ఫ్లా లక్కిత్‌లో ఏర్పాటుతో రూపొందుతున్న 'హలో' చిత్రం దివంగత దర్శకుడులలో విక్రమ్ కుమార్ దర్శకత్వంలో రెబిల్ అవుతుంది. ఈ చిత్రంలో 'హలో' చిత్ర విశేషాలను తెలుపారిని నిర్మాత నాగార్జున మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

ఫుల్ హోప్స్

"హలో' చిత్రాన్ని దివంగత 2324 దర్శకత్వంలో రిలీజ్ చేస్తున్నాం. టీజర్‌కి ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. దీంతో మాలో ఒక ఉత్సాహం ఉత్పన్న, వచ్చింది. యూ-ట్యూబ్‌లలో, దివంగత్ మీడియాలో టీజర్‌కి రిలీజ్ అయిన మూడు గంటలు రోజులోనే మిలియన్ వ్యూస్ వచ్చాయి. ఇ మిలియన్ వ్యూస్ అంటే అప్పటిదు. సినిమాపై ఎక్స్‌పెక్టేషన్స్ 'హలో' వ్యూస్‌లు మిలియన్ అందుకుంటాయి అనుకుంటున్నాం. సినిమా మాత్రం చాలా చాలా హ్యాపీగా వ్యూస్‌లో.

అఖిల్ అదరగు.. పోరాడగు

ఈ సినిమాకి ఆయన చూపిన చురుకుదల్ మ్యాజక్ ఇష్టాను. అలాగే రీ-రికార్డింగ్ సౌండ్ ట్రీమింగ్‌ని ఇష్టాను. దివంగత 10S ప్లానింగ్ ఎంఎం.కీరవాణి. గ్రాఫిక్స్‌లో ప్రేక్షకులు, అభిమానులు సమర్థంలో 'హలో' అదిమాను చాలా పర్ఫ్ ఫీల్‌లో చేయగలిగాను. చాలా కష్టపడి చేశాడు అఖిల్. ఇప్పటి వరకు అఖిల్ ఫ్లైట్ ఒక పాట చాలా ఛార్జ్ చేయడంలో ఎక్స్‌పర్ట్ అని మాటిలో స్పెక్ట్ ఇచ్చాం. ఈ చిత్రంలో ఆ ఫ్లైట్‌లో అఖిల్ ఫ్లైట్ ఒక పాట చాలా ఛార్జ్ చేయడంలో చూడబోతున్నారు. ఈ చిత్రాన్ని కొత్తపాట ప్రొడక్షన్ కంపెనీపై రామ్ చరణ్ నిర్మిస్తున్నారు.

సైరా షూటింగ్ షురూ



ఆ అభిమానులు..ఇటు తెలుగు సినీ పరిశ్రమ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడుగా నటించనున్న 151వ చిత్రం ఫైరా గురించిన్‌రెపై బుధవారం అధికారికంగా స్క్రీన్ ను వెల్లడించి. హైదరాబాద్ లోని కోట్ల మంది టాలీవుడ్ ఫ్యాన్స్ చిరకాల కోరిన ప్రతీక్షణం నిర్మించిన స్క్రీన్ లో ఏకధాటిగా మారిలీన్ జరగనుంది.

నయనతార అక్కినేని, అమితాబ్ బచ్చన్, విజయ్ సేతుపతి, జగపతిబాబు, సుదీప్, జగపతిబాబు, తమన్నా, రవికిషన్, నిహారిక, అనుష్క శెట్టి, రాయ్ లక్ష్మి, ముఖ్య పాత్రలలో నటిస్తున్న ఈ చిత్రానికి దర్శకులు కొణిదెల నాగబాబు సమర్పిస్తున్నారు. ఈ చిత్రాన్ని కొణిదెల ప్రొడక్షన్ కంపెనీపై రామ్ చరణ్ నిర్మిస్తున్నారు.

సప్తగిరిని సరికొత్తగా అవిష్కరించే చిత్రం



ఇంద్ర శ్రీ లక్ష్మీ ఎలలో అయ్యి చిత్రంతో ఎంట్రీ ఇవ్వబోతున్న సప్తగిరి ఎల్.ఎల్.బి' ఫిబ్రవరి 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత కోన వెంకట్ మాట్లాడుతూ - ''సప్తగిరి ఎల్.ఎల్.బి' చిత్రం ఎలా ఉంటుంది?

- ఒక కామన్‌మెన్ మిడిల్ క్లాస్ వ్యక్తి ఎదుర్కొనే సమస్యలు, వాటిని అధిగమించడానికి అతడు చేసే ప్రయత్నాలు, ఫ్యామిలీ ఎమోషన్స్ ఇలా అన్నీ కలగలిపి ఈ చిత్రం ఉంటుంది. ఈ చిత్రం డిసెంబర్ 7న వరల్డ్‌వైడ్‌గా రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా చిత్ర కథానాయకుడు 'సప్తగిరి' తో ఇంటర్వ్యూ.

'సప్తగిరి ఎల్.ఎల్.బి' చిత్రం ఎలా పుంటుంది?

- ఒక కామన్‌మెన్ మిడిల్ క్లాస్ వ్యక్తి ఎదుర్కొనే సమస్యలు, వాటిని అధిగమించడానికి అతడు చేసే ప్రయత్నాలు, ఫ్యామిలీ ఎమోషన్స్ ఇలా అన్నీ కలగలిపి ఈ చిత్రం ఉంటుంది. ఫారినర్‌లలో ఎక్కువ మంది ఇండియన్ ఫ్యామిలీ సినిమాలను చాలా ఇష్టపడుతుంటారు. ఇది పొరుగు ఒక చిన్న రాయల్ కథ ఇది. నీది నాదాయితీతో మనసుకి హత్తుకునేలా సినిమా చూపుంటుంది.

రిపీట్ రేటింగ్‌లు ఎవరుకోరుకుంటారు?

మంచి మెసేజ్ ఓరియంటెడ్ సినిమా చెయ్యాలని నా కోరిక. కామెడీగా మాసనిమాల్ అయితే 'ఇలా ఎల్.ఎల్.బి' కథలో మంచి ట్రాన్సు కంటింది. దానిని తీసుకుని తెలుగు నేటివిటీకి తగ్గట్లు మార్పులు చేసి కమర్షియల్ ఎలిమెంట్స్‌ని జోడించి చేశాం. ఈ ఐడియా మా టీమ్‌ది అందరిది. నీను ఇష్టపడినట్లుగా 70 సినిమాల్లో కామెడియన్‌గా చేశాను. మళ్ళీ అదే చేస్తే నాకు రొటీనీనే వుండదు అందుకే 'ఎల్.ఎల్.బి' లాంటి బ్రైట్‌ర్ మిడిల్‌క్లాస్‌లో ట్రై చేశాను. నా ఫ్యాన్స్ తగ్గట్లు ఒక కొమెడియన్‌ని మిడిల్‌క్లాస్ వ్యక్తిని చేస్తూ సినిమా తయారు అని స్పష్టంగానుకున్నాను. అందరికీ అది సినిమా రాయవుంటుంది అంతకంటే చేశాం.

చరణ్ బ్యానరుకు పర్ఫుంగ్ ఎలా వుంది?

అంబర్‌క్లీలో సినిమా మెళ్ళ క్లీ-ప్రొడక్షన్ చరణ్, అయన్ను నిలబెట్టే మేనజర్‌మెంటే ఓలీన్ ఏంటంటే సినిమా అయన్ను కేర్‌లో ఉండి ఆయన్ని అడిగితే ఇది చిన్నకే కాబట్టి ఆయనకాని వాగాంటుంది అయితే అయన్ను నిలబెట్టే విధంగా చరణ్ సినిమా ప్రొడక్షన్స్‌లో, నాయకరీలో ఫిలింనగర్, దిలీరాజాగారి కేర్‌లలో ఇలా చాలా సినిమాలు చేశారు. ఇవన్ని ఒక కంపెనర్‌గానాలా అయన కో-ప్రొడక్షన్ గా చేశారు. నీను అనుకున్న బెటిఫుల్ ఫిలిమ్‌ని ఇవ్వాను. ఈ సినిమాతో అయన పాజిటివ్ వర్డ్‌ఎంట్ వస్తుంది కాబట్టి ఇలాంటి ప్రయత్నాలు ఇంకా చేస్తారని అనుకుంటున్నాను.

ఫ్యాన్స్‌లు ఏమని చెప్పుకుంటున్నారు?

నాకు ఫ్యాన్స్‌లు చెప్పుకునే బాగా కిని ఫ్యాన్. సాంగ్స్ విడుదలకే ఇంతలా చాలా ఇక మూవీలో వచ్చేది. దానికోసం ఎంతో దిహర్‌ఫుల్ నీ చాలా కష్టపడి ఫ్యాన్స్‌లు ఇలా చేశారు.

లాయర్ క్యారెక్టర్‌కి చేశారు కదా? ఏమన్నా హోప్ ఏర్పు చేశారా?

చాలా చాలా క్యారెక్టర్స్ కలిసాను. సిక్స్‌ర్ నరేంద్ర తెలుసుకున్నాను. అవన్నీ బెస్ట్‌గా వెళ్ళగలిగాను.

నిర్మాత రవికిరణ్ మేకింగ్ ఎలా వుంది?

మా కాంబినేషన్‌లో వచ్చిన ఫస్ట్ సినిమా 'సప్తగిరి ఎక్స్‌ప్రెస్' సూపర్‌హిట్ అయ్యింది. నిర్మాతగా అయన చాలా హ్యాపీ. మేము పెట్టిన రాంకి పాంట్రిబ్ పెట్టుబడి అయ్యిన్ అయ్యాం. ఈ సినిమాని కాంబినేషన్‌తో అయినంత చాలా గ్రాండియర్‌గా నిర్మించారు. అలాగే ఈ చిత్రంలో మా చరణ్ చిన్న క్యారెక్టర్ లాయర్ క్యారెక్టర్ చేశారు కదా? ఏమన్నా హోప్ ఏర్పు చేశారా? చాలా చాలా క్యారెక్టర్స్ కలిసాను. సిక్స్‌ర్ నరేంద్ర తెలుసుకున్నాను. అవన్నీ బెస్ట్‌గా వెళ్ళగలిగాను.

15న 10



ఇప్పటికే యూత్‌లో విక్రమ్, అశ్విన్‌ని నమంత అంటూ నటించగా తెలుగులో రాంచిన మంచి విజయం సొంతం చేసుకొన్న చిత్రం 10 ఎంట్రాంతరుద్దు. విజయ్ మిల్టన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని 10 సినిమాలో తెలుగులోకి తీ విక్రమ్ ప్రభు సమర్పిస్తున్నారు. ఈ సినిమా ఆడియో ఫంక్షన్ ఇటీవల చెన్నైలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత ఆర్.ఉష్రుపాపుంగా-ఎం.సుబ్బారెడ్డి-రాహుల్‌రెడ్డి చిలంతిన్న సంయుక్తంగా తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. డిసెంబర్ 15న ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేయనున్నారు.ఈ సినిమాలో విక్రమ్ క్యారెక్టరైజేషన్, నమంత థ్రిల్లాజులుపుంటుంది. ప్రతీక్షణ అదిరిపోతుంది. 10 చిత్రం చూసి అడియన్స్ థ్రిల్లింగ్‌ఫీల్ అవుతారు. ఇప్పటికే ట్రైలర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం ఆడియో ఫంక్షన్ శ్రీపెరంబదూర్‌లోని ఎస్.ఆర్.ఎం ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విక్రమ్, అశ్విన్ నమంత మరియు చిత్ర దర్శకుడు విజయ్ మిల్టన్ తదితరులు పాల్గొన్నారు.

పరాన్జీ పరిచయం చేస్తున్న నిలేష్



ప్రేమ మిలయతుందాం..రా', 'ఫలానా బాగున్నావా', 'ప్రేమలో ఇదేరా', 'అబ్బరం దొంగ', 'అత్తర్', 'అమ్మీ నమరింతా', 'శంకరదాదా ఎంబిబిఎస్' మంచి హిట్ చిత్రాలను రూపొందించిన దివంగత్ ప్రొడ్యూసర్ శ్రీ ఎ.మహర్షి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఆటాడుకుందాం రా'. ఈ చిత్రంలో నటుడు ఆది మహర్షి కుమారుడు నిలేష్ మహర్షి హీరోగా పరిచయమవుతున్నాడు. ఈ చిత్రంలో నమంత ఆది సరసన కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రం ద్వారా దివంగత్ ప్రొడ్యూసర్ శ్రీ ఎ.



కోతికి జంతు సంరక్షణ అవార్డు

పక్కన్ ఇ బి ఆర్గ్‌ఓం ఎంపిక

జాకార్తా: సెల్ఫీ తీసుకొని సంరంభం సృష్టించి కోర్టు కేసుల దాకా వెళ్లిన ఇండోనేషియా కోతి ఇప్పుడు పద్మశ్రీ అంత ప్రతిష్ఠాత్మక అవార్డును గెలుచుకుంది. ఈ విషయాన్ని అంతర్జాతీయ సహజ్ఞుల బృందం ప్రకటించింది. దీన్ని సెలాంటిమెట్ భరి ది ఎఫెక్ట్ (ట్రీట్‌మెంట్ అఫ్ యూనుసన్)/ ఆనందం ఇవ్వడం చేసింది. ఇండోనేషియాలోని ఓ కోతి 2011లో తీసుకున్న సెల్ఫీ ఫోటో వివాదాస్పదమైంది. సుశాట్ జాతికి చెందిన నరుటో అనే కోతి ప్రెడిట్ ఫోటోగ్రాఫర్ డేవిడ్ స్లేటర్ కెమెరాతో ఈ ఫోటోలు దిగింది. అప్పట్లో ఈ ఫోటోలు పెద్దగా వివాదం కాలేదు. అయితే ఆ ఫోటోలను తమకివ్వకపోతే ఇంటర్నెట్ నుంచి తొలగిస్తామని స్లేటర్ బెదిరించడంతో వివాదం మొదలైంది. దాన్ని ఓ వన్యజంతి యుద్ధంచరణతో ఫిటయం వచ్చి ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఈ ఫోటోలు ఇంటర్నెట్ నుంచి తొలగించారు. ఇప్పుడు ఆ కోతికి పద్మశ్రీ అంత ప్రతిష్ఠాత్మక అవార్డును ఎంపిక చేసింది.

అంబేద్కర్‌కు కాంగ్రెస్ అన్యాయం

- భారత రత్న ఇవ్వక పోవటంపై ఆగ్రహం
- పటేలు అస్థలబుద్ధంచుకోలేదని ఎద్దేవా
- రామాలయం కేసు వాయిదాకు కాంగ్రెస్ కుట్ర
- రాజకీయాల కోసమే విలువ కాలాలకు వ్యాఖ్యలు
- తలాక్ ముస్లిం మహిళల పాలుల వ్యవహారం



న్యూఢిల్లీ: సొంత రాష్ట్రం గుజరాత్ పేదలూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్‌పై మరోసారి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ భారతరత్నలో అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వాలని ఎందరు ఇష్టపడినా ఆయన సిలబస్‌లో ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ దళితులకు వ్యతిరేకంగానే ఆలోచిస్తుందని ఆరోపించారు. దళిత ఉద్యమనేత దివంగత కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలని ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నా కాంగ్రెస్ పట్టించుకోలేదని విమర్శించారు. కాన్షీరామ్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇదిలావుంటే, గుజరాత్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన ధరంపుర ప్రాంతంలో నిర్వహించిన సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై మండిపడ్డారు. ముఖ్యంగా కాంగ్రెస్ అగ్రనేతలు ఎవరూ అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేయలేదని, కానీ ఆయన మరణించిన తర్వాత ఆయన్ను ఎన్నికల్లో ఓడించిన వారే ఆయనకు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారని ఎద్దేవా చేశారు. ఇదిలావుంటే, ఈ ఏడాది ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించిన ప్రధాని నరేంద్ర మోదీ.. ఆయన్ను భారతరత్నతో సత్కరించాలని కోరుతూ ప్రధానికి లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ఢిల్లీలో భూకంపం

జనం పరుగులు - తీవ్రత 5.0గా నమోదు



న్యూఢిల్లీ: బుధవారం రాత్రి ఢిల్లీలో ఉన్నట్టుండి భూమి ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ఉత్తరాఖండ్ భూకంప కేంద్రం ఉన్నట్టు నమోదయిన 6.9 కి.మీల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్టు గుర్తించారు. గురుగ్రామ్, ఫరీదాబాద్, ఆల్వార్, రామ్‌పుర్ ప్రాంతాల్లో భూమి కంపించింది. రాత్రి 8.49 గంటలకు ఈ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ఇక్కడ భూకంప తీవ్రత 5.0 గా నమోదయినట్లు అధికారులు తెలిపారు. ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లాలో ఇవాళ నాలుగు రిక్టర్ స్కేలు తీవ్రతతో భూకంపం వచ్చిన కొన్ని గంటల్లోనే ఢిల్లీలో భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ఢిల్లీలో భూ ప్రకంపనలు ఇంతకు ముందు ఎప్పుడు సంభవించాయో ఇప్పటి వరకు తెలియరాలేదు. ఇంకా, ఇంతకుముందు గుజరాత్ రాష్ట్రంలోని రాజ్‌కోట్, దేవ్‌భూమి ద్వారకా లలో కూడా భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి.

జగ్నీష్ కావ్యాలయిస్ దుర్మరణం

ఇష్టపడి చేసుకున్న ఆరోపణలు



న్యూఢిల్లీ: గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఇంకా వెలువడకముందే ఢిల్లీ సంచలనం జగ్నీష్ మేవానీ కాన్ఫ్రెన్స్‌ను దుర్మరణానికి గురయ్యారు. మేవానీ ఆయన భార్య ఎన్‌ఎస్‌ఎస్ లోని ఓ కారు మంచు అగ్గాలో పూలి పోయాయి. దీనికి మద్యతయారులే కారణం అని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఆ పార్టీకి తానులే భయం బయం ఉంది. ఈ కారణంగా ఇంకా ఎన్నికలు జరగకుండా ఆపాలని ఆరోపిస్తున్నారు. ఈ కారణంగా ఇంకా ఎన్నికలు జరగకుండా ఆపాలని ఆరోపిస్తున్నారు. ఈ కారణంగా ఇంకా ఎన్నికలు జరగకుండా ఆపాలని ఆరోపిస్తున్నారు. ఈ కారణంగా ఇంకా ఎన్నికలు జరగకుండా ఆపాలని ఆరోపిస్తున్నారు.

జరూసలేంకు రాజధానిగా గుర్తింపు

- ఇజ్రాయిల్‌పై అమెరికా కీలక ప్రకటన
- ట్రంప్ ప్రకటనపై ముస్లిం ఆగ్రహం
- ముదురుబోలా పాటు నిరసనలకు నిర్ణయం
- మా మంత్రివాలా చెప్పుకోలాయుక్తి జాని లలితయా రాజా

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేయనున్నారు. తమ దేశానికి ఇజ్రాయిల్ రాజధాని గుర్తింపునిస్తున్నట్లు వెల్లడించనున్నట్లు సమాచారం. ఈ నిర్ణయం ట్రంప్ ఇంకా ఖరారు చేయనప్పటికీ ప్రాంతంలో ఉన్న అమెరికా ఎంబసీని జెరూసలేంకు తరలించే అవకాశాలున్నట్లు వైట్‌హౌస్ వర్గాలు తెలిపాయి. ఇజ్రాయిల్‌లోని టెల్ అవీవ్ నగరంలో అమెరికా ఎంబసీ ఉంది. ఈ నిర్ణయం ఇజ్రాయిల్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమేనని పాలస్తీనియన్లు, ఇజ్రాయిల్ ప్రాంతంలో ఉన్న అమెరికా ఎంబసీ అధికారులు మండిపడ్డారు. ఈ నిర్ణయం ట్రంప్ తీసుకుంటే ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రాంతాల మధ్య ఘర్షణలు చెలరేగే అవకాశాలున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇజ్రాయిల్ రాజధాని టెల్ అవీవ్ నగరంలో ఉన్న అమెరికా ఎంబసీని జెరూసలేంకు తరలించాలని ట్రంప్ ప్రచార సమయంలో హామీ ఇచ్చారు. ఈ నిర్ణయం ట్రంప్ తీసుకుంటే ఇజ్రాయిల్ రాజధాని గుర్తింపునిస్తున్నట్లు వెల్లడించనున్నట్లు సమాచారం. ఈ నిర్ణయం ట్రంప్ ఇంకా ఖరారు చేయనప్పటికీ ప్రాంతంలో ఉన్న అమెరికా ఎంబసీని జెరూసలేంకు తరలించే అవకాశాలున్నట్లు వైట్‌హౌస్ వర్గాలు తెలిపాయి. ఇజ్రాయిల్ రాజధాని టెల్ అవీవ్ నగరంలో ఉన్న అమెరికా ఎంబసీని జెరూసలేంకు తరలించే అవకాశాలున్నట్లు సమాచారం. ఈ నిర్ణయం ట్రంప్ ఇంకా ఖరారు చేయనప్పటికీ ప్రాంతంలో ఉన్న అమెరికా ఎంబసీని జెరూసలేంకు తరలించే అవకాశాలున్నట్లు వైట్‌హౌస్ వర్గాలు తెలిపాయి. ఇజ్రాయిల్ రాజధాని టెల్ అవీవ్ నగరంలో ఉన్న అమెరికా ఎంబసీని జెరూసలేంకు తరలించే అవకాశాలున్నట్లు సమాచారం. ఈ నిర్ణయం ట్రంప్ ఇంకా ఖరారు చేయనప్పటికీ ప్రాంతంలో ఉన్న అమెరికా ఎంబసీని జెరూసలేంకు తరలించే అవకాశాలున్నట్లు వైట్‌హౌస్ వర్గాలు తెలిపాయి.



ఇది అబ్రమ్ సంవత్సరి : జెరూసలేంను రాజధానిగా మార్చాలన్న ఆలోచన ఇప్పటి అబ్రమ్ కొత్త కాదు. ఇది 1950 తొలినాళ్ల నాటిదే. ఇజ్రాయిల్ ఏర్పడిన తొలినాళ్లలోనే ఈ ప్రతిపాదన వచ్చింది. కానీ ఇది ఎప్పుడూ ఆచరణలోకి రాలేదు. ఇజ్రాయిల్ రాజధాని టెల్ అవీవ్ నగరంలో ఉన్న అమెరికా ఎంబసీని జెరూసలేంకు తరలించే అవకాశాలున్నట్లు వైట్‌హౌస్ వర్గాలు తెలిపాయి. ఇజ్రాయిల్ రాజధాని టెల్ అవీవ్ నగరంలో ఉన్న అమెరికా ఎంబసీని జెరూసలేంకు తరలించే అవకాశాలున్నట్లు సమాచారం. ఈ నిర్ణయం ట్రంప్ ఇంకా ఖరారు చేయనప్పటికీ ప్రాంతంలో ఉన్న అమెరికా ఎంబసీని జెరూసలేంకు తరలించే అవకాశాలున్నట్లు వైట్‌హౌస్ వర్గాలు తెలిపాయి. ఇజ్రాయిల్ రాజధాని టెల్ అవీవ్ నగరంలో ఉన్న అమెరికా ఎంబసీని జెరూసలేంకు తరలించే అవకాశాలున్నట్లు సమాచారం. ఈ నిర్ణయం ట్రంప్ ఇంకా ఖరారు చేయనప్పటికీ ప్రాంతంలో ఉన్న అమెరికా ఎంబసీని జెరూసలేంకు తరలించే అవకాశాలున్నట్లు వైట్‌హౌస్ వర్గాలు తెలిపాయి.

సైబర్ దాడిని సరికాదు

తప్పుపట్టిన సున్నీ ముస్లిం లీగ్



న్యూఢిల్లీ: రాజ్యసభ్యుడుగా ఎన్నికైన మనీష్ తివారీ మీద సున్నీ ముస్లిం లీగ్ తరపున సుఫీయాజీద్ ఖాన్ సంచలనాత్మక ఆరోపణలు చేశారు. ఆయన మీద ఎన్నికల అధికారి వద్ద ఫిర్యాదు చేశారు. ఆయన... కేంద్ర ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌ను హ్యాక్ చేసి ఓటర్ల వివరాలను తస్కరించారని ఆరోపించారు. ఈ ఆరోపణలు ఆధారాలు లేకుండా చేశారని

మళ్లీ చెన్నె జెర్సీలో కనిపించనున్న మహీ



న్యూఢిల్లీ : భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని మళ్లీ చెన్నై జట్టుకి ప్రాతినిధ్యం వహించనున్నాడు. చెన్నై సూపర్ కింగ్స్ ఓనర్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ధోని ఆడనుండి మార్గం సుగుమమైంది.

ఈ మేరకు బీసీసీఐ పాలక మండలి ఆధ్వరంగం ఆమోదం తెలిపింది. సిఐఓఏం భారాల పిలా బీసీసీఐ ఆదే అటార్థకు చేల నిర్వహిస్తారు. ఇందులో తమకు కావలసిన వారిని ప్రాంఛైజీలు కొనుగోలు చేసుకుంటాయి. అయితే, ఐదుగురు ఆటగాళ్లను మాత్రం వేలానికి వెళ్లకుండా ఉంచుకునేందుకు ప్రాంఛైజీలకు అవకాశం ఇవ్వాలి. ఈ విలువపై కాకుండా 2018లో రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు పుణ్యం తమ తరపున ఆడిన ఆటగాళ్లను మళ్లీ తెచ్చుకునేందుకు వీలు కలిగింది.

విరాట్ కోహ్లీ రికార్డు

- మూడో టెస్టు డ్రా
- సీరీస్ భారత్ కైవసం
- శభాష్ దినిల్లా!
- లంక క్రికెటర్‌కు కోహ్లీ, రోహిత్ కంగ్రాట్స్
- లిజైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగిన ధనంజయ డిసిల్వా
- మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, సీరీస్ విరాట్ కోహ్లి



CHAMPIONS

స్కోరు పరిశారు – భారత్ తొలి ఇన్నింగ్స్: 7 వికెట్లకు 536 డిక్లేర్డ్, శ్రీలంక తొలి ఇన్నింగ్స్: 373, భారత్ రెండవ ఇన్నింగ్స్: 5 వికెట్లకు 246 డిక్లేర్డ్

శ్రీలంక రెండవ ఇన్నింగ్స్ : దిముత్ కరుణరత్నె (ఓ) వృద్ధిమాన్ సాహా (బి) రవీంద్ర జడేజా 13, సదీర సమరవిక్రమ (ఓ) అశ్విన్ రవిచంద్రన్ (బి) మహమ్మద్ షమీ 5, ధనంజయ డి సిల్వా (ఎల్బీడబ్ల్యూ) బి షమీ 119, సురంగ లక్మల్ (బి) జడేజా 0, ఏంజెలో మాథ్యూస్ (ఓ) ధవన్ (బి) జడేజా 1, దిముత్ దుదిమాల్ (బి) యాదవ్ 36, లహిరు తిరిమన్నె (ఎల్బీడబ్ల్యూ) అశ్విన్ 74, నిరోషన్ డిక్‌వెల్లా నాటౌట్ 44, ఎక్స్‌ట్రాలు 7, మొత్తం (103 ఓవర్లలో) 5 వికెట్లకు 299.

బౌలింగ్ పరిశారు : 1-14, 2-31, 3-31, 4-35, 5-147.

భారత్ బౌలింగ్ : ఇషాంత్ శర్మ 13-2-32-0, మహమ్మద్ షమీ 15-6-50-1, రవిచంద్రన్ అశ్విన్ 35-3-126-1, రవీంద్ర జడేజా 38-13-81-3, మురళీ విజయ్ 1-0-3-0, విరాట్ కోహ్లి 1-0-1-0.

న్యూఢిల్లీ : శ్రీలంకతో జరిగిన మూడు టెస్టు మ్యాచ్‌ల సీరీస్‌ను భారత్ 1-0 తో కైవసం చేసుకుంది. మూడవ టెస్టు మ్యాచ్‌ను కూడా చివరి రోజు ఐదవరం భారత్ గెలుస్తుందని భావించిన ధనంజయ డిసిల్వా (210 బంతుల్లో 119 రిటైర్డ్ హర్ట్: 15 ఫోర్లు, 1 సిక్స్) సమయోచిత ఇన్నింగ్స్ శ్రీలంకను ఆదుకున్నాడు. అనంతరం రోహిత్ శర్మా (74 నాటౌట్), దినేష్ కార్తీక్ (44 నాటౌట్) కూడా బెబేయడం జరిగింది. శ్రీలంక 103 ఓవర్లలో రెండవ ఇన్నింగ్స్‌లో 5 వికెట్లకు 299 పరుగులు స్కోర్ చేసింది. దీనితో ఐదు టెస్టుల సిరీస్‌ను 4-0 తో కైవసం చేసుకుంది. మూడవ టెస్టు మ్యాచ్‌లో ఒక ఇన్నింగ్స్ 53 పరుగుల తేడాతో విజయం సాధించిన భారత్ ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే సీరీస్‌ను కైవసం చేసుకుంది. ఈ విజయంతో భారత్ ఖాతాలో 124 పాయింట్లు చేరాయి. ఈ సీరీస్‌లో ఓడిపోయిన శ్రీలంక ఖాతాలో 56 పాయింట్లు మాత్రమే ఉన్నాయి. ఈ సీరీస్‌లో ఒక్క సెంచరీ కూడా చేయలేకపోయిన విరాట్ కోహ్లి ఈ మ్యాచ్‌లో 213 బంతుల్లో 12 ఫోర్లు, ఒక సిక్సర్‌తో సెంచరీ మార్క్ చేరుకున్నాడు. ధనంజయ డిసిల్వా (210 బంతుల్లో 119 రిటైర్డ్ హర్ట్: 15 ఫోర్లు, 1 సిక్స్) సమయోచిత ఇన్నింగ్స్‌తో శ్రీలంకకు ఆదుకున్నాడు. అనంతరం రోహిత్ శర్మా (74 నాటౌట్), దినేష్ కార్తీక్ (44 నాటౌట్) కూడా బెబేయడం జరిగింది. శ్రీలంక 103 ఓవర్లలో రెండవ ఇన్నింగ్స్‌లో 5 వికెట్లకు 299 పరుగులు స్కోర్ చేసింది. దీనితో ఐదు టెస్టుల సిరీస్‌ను 4-0 తో కైవసం చేసుకుంది. మూడవ టెస్టు మ్యాచ్‌లో ఒక ఇన్నింగ్స్ 53 పరుగుల తేడాతో విజయం సాధించిన భారత్ ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే సీరీస్‌ను కైవసం చేసుకుంది. మూడవ టెస్టు మ్యాచ్‌ను కూడా చివరి రోజు ఐదవరం భారత్ గెలుస్తుందని భావించిన ధనంజయ డిసిల్వా (210 బంతుల్లో 119 రిటైర్డ్ హర్ట్: 15 ఫోర్లు, 1 సిక్స్) సమయోచిత ఇన్నింగ్స్ శ్రీలంకకు ఆదుకున్నాడు. అనంతరం రోహిత్ శర్మా (74 నాటౌట్), దినేష్ కార్తీక్ (44 నాటౌట్) కూడా బెబేయడం జరిగింది. శ్రీలంక 103 ఓవర్లలో రెండవ ఇన్నింగ్స్‌లో 5 వికెట్లకు 299 పరుగులు స్కోర్ చేసింది. దీనితో ఐదు టెస్టుల సిరీస్‌ను 4-0 తో కైవసం చేసుకుంది. మూడవ టెస్టు మ్యాచ్‌లో ఒక ఇన్నింగ్స్ 53 పరుగుల తేడాతో విజయం సాధించిన భారత్ ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే సీరీస్‌ను కైవసం చేసుకుంది. మూడవ టెస్టు మ్యాచ్‌ను కూడా చివరి రోజు ఐదవరం భారత్ గెలుస్తుందని భావించిన ధనంజయ డిసిల్వా (210 బంతుల్లో 119 రిటైర్డ్ హర్ట్: 15 ఫోర్లు, 1 సిక్స్) సమయోచిత ఇన్నింగ్స్ శ్రీలంకకు ఆదుకున్నాడు. అనంతరం రోహిత్ శర్మా (74 నాటౌట్), దినేష్ కార్తీక్ (44 నాటౌట్) కూడా బెబేయడం జరిగింది. శ్రీలంక 103 ఓవర్లలో రెండవ ఇన్నింగ్స్‌లో 5 వికెట్లకు 299 పరుగులు స్కోర్ చేసింది. దీనితో ఐదు టెస్టుల సిరీస్‌ను 4-0 తో కైవసం చేసుకుంది. మూడవ టెస్టు మ్యాచ్‌లో ఒక ఇన్నింగ్స్ 53 పరుగుల తేడాతో విజయం సాధించిన భారత్ ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే సీరీస్‌ను కైవసం చేసుకుంది.

ఘనంగా భుపీ-నుపూర్ రిసెప్షన్



న్యూఢిల్లీ : భారత క్రికెటర్ భువనేశ్వర్ కుమార్, సుపూర్ నాగర్ రెసెప్షన్ ఘనంగా జరిగింది. ఢిల్లీలోని అశోకమౌర్ హోటల్‌లో జంగజాతం విర్పాలు చేసిన ఈ కార్యక్రమానికి టీమిండియాం ఆటగాళ్లు అందరూ హాజరయ్యారు. జహీర్‌ఖాన్, సెహగల్ విజాన్ పిండు కార్యక్రమానికి తన ప్రేమను అందుకున్న భువనేశ్వర్ కుమార్ వివాహ వేడుక ఢిల్లీలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు భారత క్రికెట్ జట్టు ఆటగాళ్లు అందరూ హాజరయ్యారు. ధోనీ, యువీ, సురేష్ రైనా తదితరులు మాజీ క్రికెటర్ మాథ్యూ హెడెన్, టీమిండియా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా దంపతులు కూడా ఈ వేడుకకు హాజరయ్యారు. ఈ వేడుకలో భువనేశ్వర్ కుమార్ తన ప్రేయసి అందమైన చీరలో మెరిసిపోయింది. ఈ వేడుకలో భువనేశ్వర్ కుమార్ తన ప్రేయసి అందమైన చీరలో మెరిసిపోయింది. ఈ వేడుకలో భువనేశ్వర్ కుమార్ తన ప్రేయసి అందమైన చీరలో మెరిసిపోయింది.

గెలుపు రూట్ పట్టని ఇంగ్లాండ్

యాషెస్‌లో ఆసీస్ చేతిలో రెండో ఓటమి



ఆడిలైడ్ : యాషెస్ మహా సమరంలో ఇంగ్లాండ్‌కు వరుసగా నరొక పరాజయం. ఆడిలైడ్ వేదికగా జరిగిన రెండవ మ్యాచ్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియా 120 పరుగుల తేడాతో ఆ జట్టుపై ఘన విజయం సాధించింది. మిచెల్ స్టార్క్ (6/88) బౌలింగ్ రాణించి ఇంగ్లీష్ బ్యాట్స్‌మన్‌లు పిలవడారు. ఓవర్నైట్ స్కోరు 176/4తో ఆదట రోజు ఆటకాంరు ఆట ప్రారంభించిన ఇంగ్లాండ్ ఒక పరుగుకి పరిమితి తొలి రోజు (67; 123 బంతుల్లో 9) రెండో రోజుకు కొనసాగించింది. ఆతడు పరుగులేమీ చేయకుండానే పిలవరుగా. మరి 178 పరుగులు చేసి విజయం అందిస్తారని ఆతిందరి అతిడి ఒక అద్భుత బంతితో హేజిల్‌వుడ్ పెవిలియన్‌కి పంపించాడు. చాలా కొద్ది వ్యవధిలో మొయిన్ అలీ (21)ను రూట్ బౌలింగ్ ఎట్టి రేశాడు. ఆ తరువాత స్టార్క్ వరుసగా క్రిస్ వోక్స్ (7), క్రిస్ వోక్స్ (6), జాక్ లీచ్‌లను (39; 57 బంతుల్లో 5/44)ను పెవిలియన్‌కు పంపించాడు. చివరి రోజు 84.2 ఓవర్లకు 233 పరుగుల స్కోరుకు ఇంగ్లాండ్ కథ ముగిసింది.

ఢిల్లీలో ఐపిఎల్ మ్యాచ్‌లు అనుమానమే



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీ వాసులకు అతిపెద్ద నిరాశాజనక వార్త ఒకటివుంది. ఢిల్లీ డేర్‌డెవిల్స్ సొంత స్టేడియంలో జరిగే మ్యాచ్‌లు అన్నింటికీ తరువాత తతిపరంలలో గ్రీన్‌పార్క్ స్టేడియానికి మార్చుపట్టబ్బ వాళ్లకు వచ్చాయి.

దీనంతటికి కారణం చాయు తాయుపుడు. భారత్, శ్రీలంక మధ్య ధర్మశాల వేదికగా జరిగిన మూడో టెస్టు మ్యాచ్ తొలిరోజు ఆట వర్షం కారణంగా రద్దయింది. రెండో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. మూడో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. నాలుగో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ఐదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ఆరో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ఏడో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ఎనిమిదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. తొమ్మిదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. పదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. పదకొండో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. పన్నెండో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. పదమూడో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. పదునాలుగో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. పదిహేనో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. పదహారో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. పదిహేడో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. పద్దెనిమిదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. పంతొమ్మిదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ఇరవయ్యో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ఇరవై ఒకటో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ఇరవై రెండో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ఇరవై మూడో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ఇరవై నాలుగో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ఇరవై ఐదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ఇరవై ఆరో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ఇరవై ఏడో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ఇరవై ఎనిమిదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ఇరవై తొమ్మిదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ముప్పయ్యో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ముప్పై ఒకటో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ముప్పై రెండో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ముప్పై మూడో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ముప్పై నాలుగో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ముప్పై ఐదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ముప్పై ఆరో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ముప్పై ఏడో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ముప్పై ఎనిమిదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ముప్పై తొమ్మిదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. నలభయ్యో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. నలభై ఒకటో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. నలభై రెండో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. నలభై మూడో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. నలభై నాలుగో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. నలభై ఐదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. నలభై ఆరో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. నలభై ఏడో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. నలభై ఎనిమిదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. నలభై తొమ్మిదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. యాభయ్యో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. యాభై ఒకటో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. యాభై రెండో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. యాభై మూడో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. యాభై నాలుగో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. యాభై ఐదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. యాభై ఆరో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. యాభై ఏడో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. యాభై ఎనిమిదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. యాభై తొమ్మిదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. అరవయ్యో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. అరవై ఒకటో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. అరవై రెండో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. అరవై మూడో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. అరవై నాలుగో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. అరవై ఐదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. అరవై ఆరో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. అరవై ఏడో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. అరవై ఎనిమిదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. అరవై తొమ్మిదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. డెబ్భయ్యో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. డెబ్భై ఒకటో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. డెబ్భై రెండో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. డెబ్భై మూడో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. డెబ్భై నాలుగో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. డెబ్భై ఐదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. డెబ్భై ఆరో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. డెబ్భై ఏడో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. డెబ్భై ఎనిమిదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. డెబ్భై తొమ్మిదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ఎనభయ్యో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ఎనభై ఒకటో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ఎనభై రెండో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ఎనభై మూడో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ఎనభై నాలుగో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ఎనభై ఐదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ఎనభై ఆరో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ఎనభై ఏడో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ఎనభై ఎనిమిదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. ఎనభై తొమ్మిదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. తొంభయ్యో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. తొంభై ఒకటో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. తొంభై రెండో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. తొంభై మూడో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. తొంభై నాలుగో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. తొంభై ఐదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. తొంభై ఆరో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. తొంభై ఏడో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. తొంభై ఎనిమిదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. తొంభై తొమ్మిదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. వందో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. వంద ఒకటో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. వంద రెండో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. వంద మూడో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. వంద నాలుగో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. వంద ఐదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. వంద ఆరో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. వంద ఏడో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. వంద ఎనిమిదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. వంద తొమ్మిదో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. నూరో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. నూరు ఒకటో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. నూరు రెండో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. నూరు మూడో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయింది. నూరు నాలుగో రోజు ఆట కూడా వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ రోజు ఆట కూడా వర్షం కారణంగా రద

కపిల్ చిట్స్‌తో బంధం ఆనందాల అనుబంధం
KAPIL GROUP
కపిల్ చిట్స్ 36
Visit Us:
www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం
epaper.vaartha.com

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years
WWW.VAARTHA.COM
విజయవాడ
fb.com/vaartha

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
7-12-2017 గురువారం సంపుటి :23 సంచిక : 306 పేజీలు :12 వెల : 5.00

పెట్టుబడుల ధామం ఎపి



దక్షిణకొరియాలో ఎల్‌జి ప్రెసిడెంట్‌తో సిఎం చంద్రబాబు బృందం

కియా ప్రెసిడెంట్ హూన్ వూ పార్క్ ప్రశంసలు
సౌరవిద్యుత్ రంగంలో పనిచేయడానికి ఒఐసి ఆసక్తి
ఉత్పాదక యూనిట్ల స్థాపనకు ఎల్‌జి సంసిద్ధత
ఇంత సాంకేతికత ఉన్న సిఎంను చూడలేదంటూ కితాబు..
చంద్రబాబు పర్యటనకు అపూర్వ స్పందన

అమరావతి, డిసెంబరు6 ప్రభాతవార్త: కియా పెట్టుబడుల విస్తరణకు, ఆంధ్రప్రదేశ్‌ను సరైన స్థానంగా గుర్తించినట్లు ఆ సంస్థ ప్రెసిడెంట్ హూన్ వూ పార్క్ స్పష్టం చేశారు. దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం పాల్గొన్న కియా మోటార్స్ కొరియాలోని ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన సంయుక్త బిజినెస్ సెమినార్‌లో హూన్ వూ పార్క్ ప్రసగించారు. భారత మార్కెట్ వాల్యూపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో తమ పరిశ్రమకు అనుమతులు త్వరిత గతిన పూర్తి చేశారని, ఏడాదిలో చేస్తారని తాము భావిస్తే ముఖ్య మంత్రి చంద్రబాబు ప్రభుత్వం కేవలం మూడు నెలల్లో తమకు కేతాయించిన భూమిలో అభివృద్ధి పనులు పూర్తి చేసి ఆశ్చర్యంలో ముంచెత్తిందని ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమ ఏర్పాటు తమకు మంచి అనుభవం అని హూన్ వూ పార్క్ అన్నారు. సదస్సుకు స్వాగతం పలికిన భారత రాయబారి విక్రమ్ దొరైస్వామి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం. పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయన్నారు. కొరియన్ పారిశ్రామిక వేత్తలు ఏపీలో ఉన్న అవకాశాలను అంది పుచ్చుకోవాలని సూచించారు.ఏపీలో సౌర విద్యుత్తు ప్లాంట్‌లు నెల కొల్పేందుకు ఓసీఐ కంపెనీ ఆసక్తి మూడోరోజు ముందుగా ముఖ్య మంత్రి ఓసీఐ కంపెనీ సీఈవో వు హ్యూమ్ లీతో సమావేశమ య్యారు. సౌరవిద్యుత్తు రంగంలో వివిధ దేశాలలో తమ సంస్థ జరుపుతున్న కార్యకలాపాలను, తమ బలాలను, సామర్థ్యాలపై ప్రెజెంటేషన్ ఇచ్చారు. భారత్‌లో కార్యాకలాపాలను ప్రారంభించేం దుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. కొరియా చిన్న దేశమైనందున వివిధ దేశాలలో తమ నిస్పత్తిని పెంచుకునేందుకు సంస్థ కృషి చేస్తోందన్నారు. గత ఏడాది విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సుకు ఓసీఐకి ప్రాతినిధ్యం వహిస్తూ తాము హాజరయ్యామని సీఈవో లీ గుర్తు చేశారు. అప్పటి నుంచి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని నిశితంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగంలో ఆంధ్రప్రదేశ్ విధానం తనను ఎంతగానో ఆకట్టు కుందని ప్రశంసించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ సౌర విద్యుత్ రంగంలో ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఓసిఐ సీఈవోను కోరారు. సమావేశంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సుంగ్ జూన్ కిమ్, టీమ్ మేనేజర్ జే వూక్ బేక్ తదిరులు పాల్గొన్నారు. కాగా ఓసీఐ సంస్థ అమెరికాలోని టెక్సాస్, న్యూజెర్సీ, జార్జియా రాష్ట్రాలలో , మలేషియాలో సౌరవిద్యుత్తు రంగంలో కార్యకలాపాలు కొనసాగిస్తోంది.

తొలిసారిగా ఏపీలోనే మా పరిశ్రమం:తొలిసారి దేశందాటి వస్తున్నాం, ముందుగా ఏపీలోనే మా పరిశ్రమ అని ఎల్‌జి ప్రెసిడెంట్ సూన్ క్వోన్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఆయన సమావైశమై తమ సంస్థ కార్యకలాపాలను వివరించారు. ఏపీలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరగా సూన్ క్వోన్ సానుకూలంగా స్పందించారు.ఇప్పటివరకు తాము తయారీ రంగంలో కోరియా దాటి పూర్తిస్థాయిలో మరే దేశానికి వెళ్లలేదని, ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రతిపాదనను పరిశీలిస్తామని స్పష్టం చేశారు. ఇండియాలో మిగిలిన రాష్ట్రాల కంటే ఏపీకి ఉన్న అనుకూలతలు ఏమిటని ఎల్‌జీ ప్రెసిడెంట్ సీఎంను అడిగి తెలుసు కున్నారు. దేశంలో వ్యాపార అనుకూలత కలిగిన రాష్ట్రాలలో ఇప్ప టికే తాము నెంబర్‌వన్‌గా ఉన్నామని ముఖ్యమంత్రి వివరించారు. మరో కొరియన్ కంపెనీ కియా మోటార్స్ ఏపీలో స్థిరపడిన విధా నం, ఫాక్స్‌కాన్ తమిళనాడును వదిలి ఏపీకి వచ్చి 13వేల మంది తో పనిచేస్తున్న వివరాలను ముఖ్యమంత్రి ఎల్‌జీ కంపెనీ సీఈవో సూన్ క్వోన్ దృష్టికి తెచ్చారు. దేశ సగటు వృద్ధిరేటు కంటే రెట్టిం పు వృద్ధిరేటు సాధిస్తున్నామని చెప్పారు. ఏపీకి విస్తరించే ప్రతి పాదనను తమ బోర్డుతో చర్చిస్తామని సూన్ తెలిపారు. స్టోరేజ్ బ్యాటరీలు, ఎలక్ట్రానిక్స్ రంగాలలో పెట్టుబడులకు తమ కు ఆసక్తి ఉందని ఆయన చెప్పారు. ఒకసారి ఆంధ్ర

≫2



ప్రతిపక్షాల ప్రచారానికి పోల'వరం'

పోటాపోటీకి క్యూ కట్టిన ప్రతిపక్ష నేతలు
వివాదంగా మారిన గడ్కరీ ప్రకటన
గడువులోపే నిర్మిస్తామంటున్న అధికార పార్టీ నేతలు

అమరావతి,డిసెంబరు6,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో రాష్ట్రం,కేంద్రం మధ్య నెలకొన్న చిన్నపాటి వివాదం ప్రతిపక్షాలు ప్రచారానికి వరంగా మారింది.గురువారం వైసీపీ ప్రజా ప్రతినిధులు,జనసేన అధినేత పవన్ కల్యాణ్,ఉభయ కమూ ్యనిస్టు,రేపో,మాపో కాంగ్రెస్‌పార్టీ నేతలు వెళుతున్న తరుణంలో రాష్ట్ర రాజకీయాలు రంజుగా మారాయి.మంగళవారం కేంద్ర రోడ్డు,రవాణా, జలవనరుల శాఖమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు,రా ష్ట్ర సంబంధిత అధికారులు కలసి పలు పెం డింగ్ అంశాలను గడ్కరీ ముందు ఉంచారు.చివరికి దక్షిణ కొరియా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోన్ ద్వారా గడ్కరీతో సంప్రదించారు.అలాగే రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేతలు,రాష్ట్రానికి చెందిన కేంద్ర మాజీమంత్రులు కూడా కలిశారు.గడ్కరీ మాత్రం గడువులోపే నిర్మాణం పూర్తిచేసేందుకు భరోసా ఇచ్చారు.ప్రతి 15రోజుల కొకమారు తానే స్వయంగా పోలవరం పనులను పర్యవేక్షిస్తానని పేర్కొన్నారు.కొత్త టెండర్లపై ముఖ్యమంత్రి రాష్ట్రానికి వచ్చిన వెంటనే మాట్లాడి అనం తరమే నిర్ణయం తీసుకుంటానన్నారు.ప్రస్తుత కాంట్రాక్టర్ల పనులు త్వరగా చేయాలని గడ్కరీని కలిసిన ట్రాన్స్‌ట్రాయ్,త్రివేణి,కిల్లర్,ఎల్ అండ్ టీ, బావర్‌లే వేగవంతంగా పనులు చేపట్టాలని ఆదేశించారు. వారికి,వారి సబ్ కాంట్రాక్టర్ పనులకు పెండింగ్ బిల్లు,ప్రస్తుతం జరిగే పనులకు చెల్లింపు త్రిసభ్యకమిటీని మూడురోజుల్లో పంపి చెల్లింపులు చేస్తామని పేర్కొన్నారు.అలాగే ఇప్పటివరకు

≫2



వామ్మో..తాజ్

వారసత్వ ప్రదేశాల్లో ప్రపంచంలో నం-2
ట్రిప్ అడ్వైజర్ పోర్టల్ సర్వే

న్యూఢిల్లీ, డిసెంబరు6: ప్రేమకు చిహ్నమైన తాజ్ మహల్ ప్రపంచంలోనే రెండవ అత్యుత్తమ యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా ఎంపి కైంది. ప్రపంచ వ్యాప్తంగా వేలాది మంది ఈ పాలరాతి కట్టడాన్ని తిలకించేందుకు అమితాస క్తిని కనపరుస్తున్నట్లు ట్రిప్ అడ్వైజర్ అనే ఆన్‌లైన్ పోర్టల్ నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. షాజహాన్ చక్రవర్తి తన భార్య ముంతాజ్ స్మార కార్థం నిర్మించిన తాజ్‌మహల్‌ను తిలకించడం కోసం ఏటా 80లక్షల మంది సందర్శకులు వస్తుంటారు. కంబోడియాలోని అంగ్‌కోర్ వాట్ తర్వాత అత్యధికంగా సందర్శకులు తిలకించాల నుకునేచోటు తాజ్‌మహలేనని ఆసర్వే పేర్కొంది. సూర్యోదయం, సూర్యాస్తమయం సమ యాల్లో ఎక్కువ మంది తాజ్‌మహల్‌ను

≫2



ప్రశ్నించేందుకే పార్టీ పెట్టా..

నాకు అధికార దాహం లేదు
వారసత్వ రాజకీయాలు ప్రజలకు మేలు చేయవు
ప్రజా సేవకు పదవులు అక్కరలేదు
దేశ రాజకీయాల్లో కొత్త రక్తం రావాలి:
విశాఖలో జనసేనాని సంచలన వ్యాఖ్యలు

ప్రభాతవార్త, విశాఖపట్నం: నేటి రాజకీయాలను పరిశీలిస్తుంటే హేహ్య భావం కలుగుతుందని ఎక్కడ చూసినా వంశపారం పర్య రాజకీయాలు రాజరికాన్ని గుర్తుచేసే విధంగా రాజకీయ పార్టీలు తయారయ్యాని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వివిధ పార్టీల నేతలకు చురకలు వేశారు. ముఖ్యంగా తన తండ్రి వైఎస్‌ఆర్ ముఖ్యమంత్రి అని తాను కూడా ముఖ్యమంత్రి కావాలన్న దృక్పథం తోనే వైసీపీ అధినేత జగన్ వ్యవహరిస్తున్నారన్నారు. ఇదేబాటలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా వ్యవహరించడంపై ఆయన బాధను వ్యక్తం చేశారు. ఇలాంటి మనస్థత్వం ఉన్న నేతలు సమాజానికి ప్రమాదకరమన్నారు. బుధవారం నగరంలోని పోర్టు కళావాణి స్టేడియంలో ఏర్పాటుచేసిన ఉత్తరాంధ్ర స్థాయి జనసేన సమన్వయకర్తల సమీక్షా సమావేశంలో పవన్ మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్ ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. పాద యాత్రలు చేసినంత మాత్రాన ముఖ్యమంత్రులు కాలేరని ప్రజాస మస్యల పరిష్కారం చేసిన వారే జన నేతలుగా మిగలగలరని ఆయన వ్యాఖ్యానించారు. వేల కోట్ల రూపాయల కుంభకోణాల్లో చిక్కుకున్నవారు ముఖ్యమంత్రి అయితే ప్రజలకు మేలు జరగద ్నారు. అటువంటి వారికి తన మద్దతు ఉండబోదని స్పష్టం చేశారు. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కొన్ని మంచిపనులు చేశా రని అదేవిధంగా ఆయన హయాంలో అదేస్థాయిలో అవినీతి జరి గిందన్నారు. ఏ మనిషిలోనూ సంపూర్ణమైన మంచితనం ఉండద న్నారు. పాలకులు మంచివారైతే ప్రజలకు మేలు జరుగుతుంద న్నారు. ప్రస్తుతం రాజకీయ వ్యవస్థ కుళ్ళిపోయిందన్నారు. దేశ రాజకీయాల్లో మార్పులు అవసరమని దానికి యువరక్తం అవసరమన్నారు. దేశంలో ఇప్పుడున్న రెండు జాతీయ పార్టీల వ్యవహార శైలిలో మార్పు అవసరమని ఆయన అభిప్రాయ పడ్డారు. ప్రజల పక్షాన నిలిచేందుకు మరో జాతీయపార్టీ

≫2

కోస్తాకు తీవ్ర వాయుగుండం

9న వాయుగుండం బలహీన పడి అదే రోజు యానాం, కాకినాడ మధ్య తీరం దాటే అవకాశం

విశాఖపట్నం, డిసెంబరు 6 ప్రభాతవార్త: బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రోజు రోజుకు బలపడుతోంది. ఈ అల్పపీడనం నుంచి వాయు గుండగాను, తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం వుందని వాతవరణ కేంద్ర అధికారులు తెలిపారు. ఆగ్నేయ బంగాళాఖాతం నుంచి దక్షిణ కోస్తాంధ్ర, ఉత్తర తమిళనాడు దిశగా కదులు తుందని తెలియజేశారు. వివిధ అంతర్జాతీయ వాతావరణ వెబ్‌సైట్‌ల అంచాన ప్రకారం 9న వాయుగుండం బలహీన పడి అదే రోజు యానాం, కాకినాడ మధ్య తీరం దాటే అవకాశం వుందని చెబుతున్నారు. దీనిమీత వాతవరణ కేంద్ర నుంచి ఎలాంటి సృష్టత ఇవ్వడం లేదు. తీవ్రవాయుగుండంగా మారితే 7వ తేదీ నుంచి కోస్తాంధ్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. 7, 8 తేదీల్లో శ్రీకాకళం, విజయనగరం, విశాఖపట్నం, విశాఖపట్నం, గోదావరి, జిల్లాల్లో పలు చోట్లు భారీ వర్షాలకు అవకాశం వుందని అధికారులు చెబుతున్నారు. 8,9 తేదిల్లో కోస్తాంధ్రలో అన్ని జిల్లాల్లో ఉరు ములతో కూడిన తేలికపాటి,మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈనెల 12న వర్ష ప్రభావం ఉంటుందని పలు వెబ్‌సైట్‌లు తెలిపాయి.

రానున్న కెనడా పెట్టుబడులు

- 15 కెనడా సంస్థలచే సౌర,పవన విద్యుత్ ఉత్పత్తి
- 37కొరియా సంస్థలచే భారీ పరిశ్రమలు
- ప్రపంచస్థాయి విత్తన అభివృద్ధి కేంద్రంగా కర్నూలు
- రూ.20వేల కోట్లుపైగా నిధుల సమీకరణ

అమరావతి,డిసెంబరు 6,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర విభజన అనంతరం చిన్నాభిన్నమైన ఆం ధ్రప్రదేశ్ ఎంతో లోటు బడ్జెట్‌తో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్రాన్ని గట్టెక్కించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దేశ,విదేశాల్లో పర్యటించి పెట్టుబడుల కోసం చేస్తున్న మూడున్నర సంవత్స రాల శ్రమ ఫలిస్తుందని చెప్ప వచ్చును. పెట్టుబడులకు అనుకూలంగా వాతావరణ పరిస్థితులు సత్ఫలితాలిస్తూ రెండేళ్ళుగా పారిశ్రామికంగా ఎదుగుదలకు వచ్చినట్లు నేషనల్ కౌన్సిల్ అప్లైడ్ ఎకనామిక్ రీసెర్చ్ ఇండెక్స్ కూడా తమ సర్వేలో నిర్ధారణ చేసింది.ఈ నేపధ్యంలో ఆమెరికా,సింగపూర్,కెనడా,దక్షిణ కొరియా,బ్రిటన్ దేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు,పలు సంస్థలు ముందుకొచ్చి పరిశ్రమలు నెలకొల్పడానికి సముఖత వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రులు,అధికారులు దక్షిణ కొరియా పర్యటనలో ఉండగా ఇప్పటికే ఆ దేశంలో 37సంస్థలు రూ.10వేలకోట్లు,మిగిలిన దేశాలు మరో రూ.10వేలకోట్లు పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చారు.తద్వారా 20వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.అలాగే దేశంలో విద్యుత్ ఉత్పత్తి సరఫరాలో జార్ఖండ్,గుజరాత్,హరియాణా,తెలంగాణా రాష్ట్రాలతోపాటు ఆంధ్రప్రదేశ్ ఆ జాబితాలో చేరింది.ఈ నేపధ్యంలో విద్యుత్, పవన,సౌర విద్యుత్‌ల ప్లాంట్ ఏర్పాటుచేసి మరో ఏడాదిలో 4600మెగావాట్ల విద్యుత్‌ను పవన,సౌర విద్యుత్ తయారీలో అగ్రస్థానంలో నిలుస్తున్న తరుణంలో కెనడా దేశం అమరావతిలో 15 సంస్థలు పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబరుస్తున్నాయి.ప్రభుత్వం కూడా ప్రాంతాల వారీగా పరిశ్ర మలను నెలకొల్పడానికి తిరుపతి,విశాఖపట్టణం,కరూ ్నల్, విజయవాడ,గుంటూరు,రాజమహేంద్రవరం తదితర ప్రాంతాల ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.మరో నాలుగు మాసాల్లో తొలిదశలో రూ.4వేల కోట్లతో 37కొరియన్ కంపెనీలు, కొరియన్‌సిటీ,కొరియా లాంగ్వేజ్ సెంటర్‌లను రాష్ట్రంలో నెల కొల్పుతుండడంతో వెనుకబడిన అనంతపురంలో ఏర్పాటుకు ప్రభుత్వంతో కొరియన్ కంపెనీలు ఒప్పందం కుదుర్చుకు న్నాయి. ముఖ్యంగా కియాకార్ల తయారీతో పాటు ఆటోమొబైల్ రంగంలోనే పెట్టుబడులు పెట్టనున్నారు.అలాగే కొరియా పారిశ్రామికవేత్తలు చాక్లెట్ కంపెనీ,ఐరిస్ ఆధారిత పరిశ్రమ, సౌరవిద్యుత్ సంస్థచే ఎల్‌ఈడీ బల్బుల తయారీ,ఆహారశుద్ధి పరిశ్రమ,రాష్ట్రంలో అమలయ్యే ఫైబర్ నెట్ పర్ ్ధ,నైలాన్ పాలిస్టర్ కాకినాడలో పరిశ్రమలు,ఎనర్జీ పొదుపు,ఎలక్ట్రానిక్స్, మెడికల్,షిప్, లిక్కర్,కెమికల్స్ కంపెనీలతోపాటు వరల్డ్ క్లాస్ స్మార్ట్ పరిశ్రమలను ముఖ్యంగా హౌసింగ్,పరిశ్రమల పార్కు, వేర్‌హౌసింగ్,వాణిజ్య పరమైన పరిశ్రమలను ఏర్పాటుకు

టిటిడికి తప్పని 'నకిలీ' బెడద

ముంబయి భక్తుల నుంచి 192 టిక్కెట్లు స్వాధీనం



నకిలీ టిక్కెట్లను చూపుతున్న భక్తులు

తిరుమల,డిసెంబరు 6 ప్రభాతవార్త: కలియుగప్రత్య క్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి దర్శనం లో అన్నిసేవాటిక్కెట్లు నకిలీవి తయారవుతున్నాయి. ఆన్‌లైన్‌లో నెట్‌నిర్వాహకులుచేసే తప్పిదాలకు టిక్కెట్లు పొందిన భక్తులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. గతంలో సుప్రభాతం, కల్యాణోత్సవం ఆర్జితటిక్కెట్లు నకిలీవి వచ్చిన విషయం విదితమే. తాజాగా 300రూపాయలు ఆన్‌లైన్ టిక్కెట్లు భారీగా నకిలీవి రావడంతో స్కానింగ్‌పాయింట్ వద్ద టిటిడి అధికారులు గుర్తించారు.దీనిపై

≫2



ప్రశ్నించేందుకే పార్టీ పెట్టా..

ఆవిర్భవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బిజేపీ హిందూత్వ పార్టీగా ముద్రపడిందన్నారు. దేశ రాజకీయాల్లో జాతీయభావం ఉన్న పార్టీలు అసవరం ఎంతైనా ఉందన్నారు. కోట్ల మంది ప్రజలను పరిపాలించాలంటే ఎంతో శక్తి ఉండాలన్నారు. పీఆర్‌పీ ద్వారా రాజకీయ విప్లవం రానందుకు తనకు బాధగా ఉందన్నారు. జనసేన ఒక పార్టీగా ఆవిర్భవించలేదని ప్రశ్నించే మహా వృక్షంగా మారుతుందని ఆయన స్పష్టంచేశారు. సినిమాల వల్ల వ్యవస్థలో మార్పురాదన్నారు. తాను ఒక సినిమా కథను రూపకల్పన చేసి విరమించుకున్నానని ప్రశ్నించే వ్యక్తులు ఉన్నప్పుడే వ్యవస్థలో మార్పులు వస్తాయన్నారు. 2007లోనే తాను రాజకీయాల్లో వస్తే ఇప్పటికి రాటుదేలి ఉండేవాడినన్న అభిప్రాయం వ్యక్తంచేశారు. తనకు రాజకీయాల్లో గాడ్ ఫాదర్స్ లేరని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంటి తండ్రి లేడన్నారు. చంద్రబాబునాయుడు వాడుకొని వదిలేసే వాడని తనకు అందరూ చెప్పారని అతని విషయం తనకు తెలియదా అని ప్రశ్నించారు. పాలకుడు నీతి మంత్రుడైతే ఆ ప్రభావం ప్రజలపై ఉంటుందన్నారు. ఏ పార్టీనీ తాను తక్కువ చేయనన్నారు. ఎవరి అనుభవం వారిదన్నారు. రాజకీయంగా తానేంటో నిరూపించుకోకుండా పదవులను కోరడం ఇష్టం లేదన్నారు. తనకు అధికార దాహం లేదని ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జనసేనానిగా ప్రజల ముందుకు వచ్చానని స్పష్టంచేశారు. అందుకే ఏ పార్టీ నైనా తాను ప్రశ్నించగలనని తనకు ఎటువంటి భయాలూ లేవన్నారు. అసవరమైతే లాఠీ దెబ్బలు తింటాను జైలుకు కూడా వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన ఆవేశపూరితంగా మాట్లాడారు. ఇదే వ్యవహార శైలిని పార్టీలు కొనసాగితే వచ్చే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావని హెచ్చరించారు. ప్రజాసేవ చేయాలంటే పదవులు అక్కరలేదని ప్రశ్నించే దమ్ము వుండి సేవ చేయాలనే దృక్పథం ఉంటే సరిపోతుందన్నారు. ఈ విషయాన్ని సమన్వయ కర్తలు గుర్తుంచుకోవలని సైనికుల్లా మాత్రమే ప్రజా సమస్యల కోసం పనిచేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో అభిమానులకు సీట్లు కేటాయించడం జరగదన్నారు. గతంలో పీఆర్‌పీలో అభిమానులకు సీట్లు కేటాయించి తప్పు చేశామన్నారు. తన అన్న చిరంజీవి పిఆర్‌పీకి అన్యాయం చేసిన వారి చెంప చెళ్ళుమనిపించేలా జనసేన విధివిధానాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జనసేన పార్టీకి చెందిన 1500 మంది సమన్వయకర్తలు పాల్గొన్నారు.

డీసీపీ ప్రైవేటీకరణపై నిప్పులుచెరిగిన పవన్: డీసీఐ ప్రైవేటీకరణను నిరసిస్తూ ఉద్యోగులకు బాసటగా నిలిచేందుకు విశాఖ చేరుకున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై నిప్పులు చెరిగారు. ఎన్నికల సమయంలో అజెండాలు పెట్టి ఓట్లు అడిగితే సరి పోదని ప్రజల సమస్యల పరిష్కారంలోనూ ముందుండాలని ఆయన వ్యాఖ్యానించారు. విశాఖలో ఇద్దరు ఎంపీలు ఉండీ డీసీఐ సమస్యను పరిష్కరించకుండా కనీసం మృతుడి కుటుంబాన్ని కూడా పరామర్శించకుండా తప్పించుకుతిరగడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో బీజేపీ, టీడీపీల ఎజెండాలను నమి ౖ ఇదే విశాఖలో ఓట్లు అడిగి వారికి మద్దతి పలికానని ప్రస్తుతం ఎంపీలు పట్టించుకోక పోయినా ప్రజల పక్షాన తాను నిలుస్తానని హామీ ఇచ్చారు. డీసీఐ సమస్య పరిష్కారం అయ్యేంత వరకూ తాను ఎట్టి పరిస్థితిలోనూ వెనుకంజ వేయనన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తనపై ఆగ్రహం వ్యక్తం చేసినా తాను పట్టించుకోనన్నారు. కడుపు మండి మాట్లాడుతున్నానన్నారు. ముఖ్యంగా ప్రజల కోసం తిరుగుతున్నానంటూ చెప్పుకుంటున్న వైసీపీ నేత జగన్మోహన్‌రెడ్డి ఎక్కడ ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నారని పవన్ ప్రశ్నించారు. లాభాల బాటలో నడుస్తున్న డీసీఐని ప్రైవేటీకరణ చేసేందుకు చేసేందుకు అన్ని ఏర్పాట్లు జరిగిపోతుండడంతోపాటు ఓ కార్మికుడు మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడితే జగన్‌కు ఈ విషయం తెలియలేదా అని ఆయన ప్రశ్నించారు. ప్రతీ ఒక్క పార్టీ ఇటువంటి సంఘటనలపై స్పందించాలని గుర్తు చేశారు. అంటువంటి పార్టీల వెనుక జనసేన ఉంటుందని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం మృతుడి కుంటుంబాన్ని ఆదుకోవాలని అలాగే కేంద్ర ప్రభుత్వం తాను పంపిన లేఖకు వెంటనే స్పందించి ప్రైవేటీకరణ విషయంలో పునరాలోచించాలన్నారు. లేని పక్షంలో తన భవిష్యత్ కార్యచరణ ఏంటో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చూపిస్తానని ఆయన హెచ్చరించారు. దేశ రాజకీయాల్లో కొత్త రక్తం అసరం అన్నారు. రాజకీయాల్లో మార్పులు రావల్సి ఉందని ఆయన స్పష్టం చేశారు. సినిమాల వల్ల వ్యవస్థలో మార్పు రాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటివరకూ కొన్ని పార్టీలు జన సేనను చిన్న విత్తనంగా పోల్చుతున్నారని భవిష్యత్‌లో అది మహా వృక్షమవుతుందని గుర్తుంచుకోవాలన్నారు. ప్రజా సమస్యలపై పోరాటానికి మాత్రమే జనసేన పార్టీని స్థాపించానని జన సైనికులకు కూడా అదే విషయాన్ని స్పష్టం చేస్తున్నానన్నారు. సినిమాలు హిట్ అయినప్పుడు తనకు ఎటువంటి ఆనందం కలగలేదని ప్రజలు సంతోషంగా ఉంటేనే ప్రజా ప్రతినిదులకు ఆనందంగా ఉంటుందని ఆయన స్పష్టంచేశారు. 2003లోనే తాను రాజకీయాల్లోకి రావాలని భావించానని ఈ విషయాన్ని తన తల్లి, సోదరుడు చిరంజీవికీ కూడా చెప్పానన్నారు. నెహ్రూ, వల్లభాయ్‌పటేల్, అంబేద్కర్ వంటి నేతల స్ఫూరితో తాను రాజకీయాల్లోకి వచ్చానని ప్రజా సమస్యల కోసం మాత్రమే తాను పని చేస్తానన్నారు. కొన్ని పార్టీల అధినేతలు ముఖ్యమంత్రి కావాలన్న ఆశతోనే రాజకీయాలు చేస్తున్నారని తనకు ఎటువంటి పదవులు లేకపోయినా ప్రజల తరపున ప్రశ్నిస్తానని ఆయన తెలిపారు. తనతోపాటు సైనికుల్లా కదిలేందుకు జనసేన సిద్ధంగా ఉందని అందరూ కలిసి వ్యవస్థను మార్చగమన్న నమ్మకం తనకుందన్నారు. ఉత్తరాంధ్రాలోని సుమారు 13వందల మంది సమన్వయకర్తలతో తాను మాట్లాడానని ప్రతీ ఒక్కరూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అడుగులు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కుళ్ళిన రాజకీయ వ్యవస్థను మార్చేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామన్నారు. ముఖ్యంగా విశాఖ నగరంలో డీసీఐ ప్రైవేటీకరణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం వెంటనే ఒక నిర్ణయం తీసుకొని బాధిత కుటుంబాన్ని ఆదుకోవడంతోపాటు ఉద్యోగులకు మనోధైర్యాన్ని నింపేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి ఇంటింటికి ఇంటర్నెట్

పనుల వేగం మరింత పెంచండి

ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్‌కు విజయబ్యాంకు రూ.561కోట్లు రుణం

తెలంగాణ ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు

హైదరాబాద్, డిసెంబరు 6 ప్రభాతవార్త: వచ్చే యేడాది డిసెంబర్ నాటికి ఇంటింటికి ఇంటర్నెట్ అందించే లక్ష్యంతో పనిచేయాలని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు అధికారులను ఆదేశించారు. బేగంపేట క్యాంపు కార్యాలయంలో బుధవారం మంత్రి పరిశ్రమలు, ఐటి శాఖల్లో చేపట్టిన పలు ప్రాజెక్టులపై సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. మిషన్ భగీరథ ప్రాజెక్టు నిర్ణీత గడువులోగా పూర్తవుతుందన్న నేపథ్యంలో ఇంటింటికి ఇంటర్నెట్ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి అవసరమైన నిధులపైన ప్రత్యేకంగా మంత్రి సమావేశంలో చర్చించారు. కేంద్ర ప్రభుత్వం భారత్‌నెట్ కింద అందిస్తున్న ఆర్థిక సహాయంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం తరుపున కావాల్సిన ఆర్థిక సహకారాన్ని అధికారులు మంత్రికి వివరించారు.

ఈ సందర్భంగా తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పోరేషన్‌కు విజయబ్యాంకు రూ.561కోట్ల రూపాయాలు రుణాన్ని అందించే పత్రాలను బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ సత్యనారాయణ రాజు మంత్రికి అందించారు. వచ్చే యేడాది నాటికి రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఇంటర్నెట్ అందించడంతో గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయని మంత్రి తెలిపారు. ఈ మార్పులను ప్రపంచానికి చూపేందుకు మహేశ్వరం మండలం నాలుగు గ్రామాల్లో చేపడుతున్న టెక్నాలజీ డెమాస్ట్రేషన్ నెట్వర్క్ జనవరి మొదటి వారంలో పూర్తవుతుందని అధికారులు మంత్రికి తెలిపారు. తెలంగాణాలో ఇంటింటికి ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చిన తరువాతే ఒనగూరే ప్రయోజనాలను ఈ నెట్వర్క్ తెలియజేస్తుంది. ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టులో పది ప్రముఖ కంపెనీలు పాలు పంచుకుంటున్నాయని తెలిపారు.

హైదరాబాద్ ఫార్మాసిటీ భూసేకరణ, అనుమతుల ప్రక్రియను మంత్రి కెటిఆర్ సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి త్వరలోనే పర్యావరణ అనుమతులు వస్తాయని అధికారులు మంత్రికి తెలిపారు. టిఎస్ఐపాస్ చేపట్టిన పలు ఇతర ప్రాజెక్టు, పార్కులు నిర్మాణ పురోగతి వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. టిహబ్-2, ఇమేజ్ టవర్, టి వర్క్స్ ప్రాజెక్టు పురోగతిని సమీక్షించారు. టీవర్క్స్ భవనం, తాలుకు డిజైన్లను సిద్ధం చేయాలని, వచ్చే యేడాది మే మాసాంతానికి టీ వర్క్స్ పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్‌రంజన్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లాలో ఎన్‌కౌంటర్

ఏడుగురు మావోయిస్టులు హతం -మృతుల్లో ఐదుగురు మహిళా నక్స్‌లైట్లు -విస్తృతంగా పోలీసుల తనిఖీలు

గడ్చిరోలి(మహారాష్ట్ర),డిసెంబరు6,ప్రభాతవార్త: మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో ఛత్తీస్‌గడ్ సరిహద్దు ప్రాంతంలో బుధవారం ఉదయం 7గంటల ప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. కల్లద్ గ్రామానికి 15కిలోమీటర్ల దూరంలో జింగనూర్ అవుట్‌పోస్టు వద్ద మహారాష్ట్ర ప్రత్యేక పోలీసుదళం పెట్రోలింగ్ చేస్తుండగా.. సమీపం లోని అటవీ ప్రాంతం నుండి మావోయిస్టులు కాల్పులు జరిపారు. ఇరుపక్షాల మధ్య భారీగా కాల్పులు జరిగినట్లు సమాచారం. ఈ ఘటనలో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. అందులో ఐదుగురు మహిళా నక్స్‌లైట్లుఉన్నట్లు అధికారులు తెలిపారు. పరిసరప్రాంతాలలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు.



గడ్చిరోలి జిల్లా ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టుల మృతదేహాలు

పశ్చిమ జనసేనలో జడలు విప్పుతున్న వర్గ విభేదాలు

ఎవరికి వారే గ్రూపు రాజకీయాలు
ఏలూరులో పొసగని సమన్వయం
ఎస్సీ,బిసిలను చిన్నచూపు చూస్తున్నారంటూ విమర్శలు

ప్రభాతవార్త-ఏలూరు: పశ్చిమగోదావరి జిల్లాలో జనసేన పార్టీలో వర్గ విభేధాలు జడలు విప్పుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎవరికి వారే ఆధిపత్యం కోసం గ్రూపు రాజకీయాలకు తెరలేపడంతో జనసేన పార్టీలో నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం లోపించిందనే ప్రచారం జోరుగానే సాగుతుంది. జిల్లా కేంద్రమైన ఏలూరులో అయితే ఈ వర్గ విభేధాలు తారాస్థాయికే చేరాయని చెప్పుకుంటున్నారు. ఒకే సామాజిక వర్గానికి చెందిన నేతలే కొన్ని సామాజిక వర్గాలకు చెందిన నేతలను ముందుకు రానివ్వడం లేదనే ప్రచారం జరుగుతుంది. జనసేన పార్టీ స్థాపించి మూడేళ్ళు దాటినప్పటికీ క్షేత్రస్థాయిలో పునాదులు వేయడం కంటే నాయకత్వం కోసమే అధికంగా కృషి చేస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. జిల్లాకు చెందినంత వరకు జనసేన పార్టీలో ఎవరికి వారే నాయకులుగా చెలామణి అవుతున్నారనడంలో అతిశయోక్తి లేదు. జనసేన పార్టీలో పశ్చిమగోదావరి జిల్లాకు సంబంధించి ఎటువంటి కమిటీని నియమించకపోవడంతో పవన్ కళ్యాణ్‌పై అభిమానం వున్న వారంతా గ్రూపులుగా ఏర్పడుతుండటం అభిమానులకు పెద్ద ఇబ్బందిగా మారింది. జనసేన పిలుపును అందుకుని కార్యక్రమాలు చేసే విషయంలో కూడా కార్యకర్తల మధ్య సమన్వయ లోపం, ఆధిపత్య పోరు కారణంగా ఆయా కార్యక్రమాలు మిగిలిన రాజకీయ పార్టీల్లా నిర్వహించలేని పరిస్థితి ఏర్పడుతుంది. పశ్చిమగోదావరి జిల్లాలో పవన్ కళ్యాణ్‌కు అభిమానులు అధిక శాతమే వున్నారని చెప్పవచ్చు. అయితే వారిని తమ పార్టీవైపు మళ్ళించుకునే విషయంలో మాత్రం జనసేన నాయకుల లోపం స్పష్టంగా కనిపిస్తుందని పరిశీలకులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ప్రధానంగా అన్ని సామాజిక వర్గాలను సమానత్వంతో ఏకతాటిపై నిలబెట్టాల్సిన పరిస్థితి జిల్లాలో కనిపించడం లేదని పలువురు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలను ఆకర్షించడంలో జిల్లా జనసేన విఫలమైందని ఆయా సామాజిక వర్గ నాయకులే చెబుతుండటం గమనార్హం. 2019 ఎన్నికలకు నేరుగా ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గతంలోనే ప్రకటించారు. అప్పటి వరకు తమ కార్యకర్తలంతా సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. పవన్ పిలుపును అందుకుని కొంత మంది నాయకులు ముందుకు సాగుతుంటే మరికొంత మంది మాత్రం గ్రూపు రాజకీయాలపైనే దృష్టి సారిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. గతంలో పశ్చిమగోదావరి జిల్లాలో సేవాదళ్ సభ్యులుగా జనసేన పార్టీ కొంత మందికి అధికారిక గుర్తింపు ఇచ్చింది. వీరు జనసేన పార్టీ పేరు మీద ఏ కార్యక్రమాలు చేసిన అందరూ ఏకతాటిపై నిలిచి ముందుకు నడవాల్సి వుంది. అయితే ఇక్కడ మాత్రం ఇందుకు విరుద్ధంగా సాగుతుందనే చెప్పవచ్చు. స్థాయిని బట్టి ఎవరికి వారే తమకున్న బలాన్ని చాటుకునేందుకు తహతహలాడుతుండటంతో పార్టీ బలోపేతంపై నీలినీడలు కమ్ముకుంటున్నాయని పరోక్షంగా జనసేన అభిమానులే చెబుతుండటం ప్రాధాన్యత సంతరించుకుంటుంది. ఒక వైపు టిడిపి, వైసిపి పార్టీలు జిల్లాలో పార్టీల పటిష్టానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తుంటే జనసేన మాత్రం అందుకు తగ్గట్టుగా ఎటువంటి ముందడుగు వేయకపోవడం అభిమానులను డోలాయమానంలో వుంచినట్లైంది. ఇప్పటి వరకు పార్టీ విధి విధానాలు సైతం పూర్తి స్థాయిలో ప్రకటించకపోవడంపై కూడా అభిమానుల్లో చర్చ జరుగుతుంది. ఇక జిల్లా కేంద్రం విషయానికి వస్తే ఏలూరులో గ్రూపు రాజకీయాలు తారా స్థాయికి చేరాయనే విమర్శలు బహిరంగంగానే గుప్పుమంటున్నాయి.

ఒకే సామాజిక వర్గానికి చెందిన నేతలంతా వేర్వేరుగా కుంపట్లు పెట్టడం పెద్ద చర్చనీయాంశంగా మారింది. జిల్లాకు ఆదర్శంగా నిలవాల్సిన ఏలూరులోనే ఆధిపత్య పోరు సాగుతుండటం పట్ల పలువురు కార్యకర్తలు, అభిమానులే ముక్కున వేలేసుకుంటున్నారు. ఇటీవల జనసేన పార్టీకి సంబంధించి ఏలూరులో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ వర్గ విభేధాలు భగ్గుమనడం నగరంలో హాల్‌చల్ చేసింది. ముఖ్య నాయకుల సమావేశం విషయంలో చోటు చేసుకున్న ఈ విభేధానికి ముందే ఏలూరు నగరంలో అనేక గ్రూపులు ఏర్పాటైనట్లు బహిరంగంగానే ప్రచారం జరిగింది. పార్టీ నుండి ఏదైనా ఒక కార్యక్రమం నిర్వహించాలని సంకేతాలు అందినా ఎవరికి వారే తమకంటూ ఒక ప్రత్యేకత చాటుకునేందుకు తహతహలాడుతుంటారని పలువురు కార్యకర్తలే అభిప్రాయాలు వ్యక్తం చేస్తుండటం పార్టీ బలోపేతానికి కొంత ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పశ్చిమలో జనసేన రాజకీయాలపై దృష్టిసారించి పార్టీని గాడిలో పెట్టేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని పలువురు అభిమానులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

ప్రతిపక్షాల ప్రచారానికి పోల'వరం'

రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిన రూ.2800కోట్లు విడుదల చేయాలని సీఎం ఫోన్ ద్వారా కోరగా ఆ నిధులను చెలించేందుకు చర్యలు తీసుకొంటానని కేంద్రమంత్రి గడ్కరీ సమాధానం ఇచ్చినట్లు తెలిసింది.తాను పోలవరంకు ఈనెల 22న వచ్చి అన్నీ పరిశీలిస్తానని చెప్పినట్లు తెలిసింది.అయితే కేవలం రూ.381కోట్లుమాత్రమే విడుదల చేశారు.ఆనిధులు కూడా పునరావాసాలకేనని గడ్కరీ అన్నారు.అలాగే డ్యాం డిజైన్,కాఫర్‌డ్యాంల పనులను రెండు వారాల్లోపు కమిటి నిర్ణయిస్తుందని,శుక్రవారం ఎన్‌హెచ్‌పీసీ సభ్యులు ప్రాజెక్టును సందర్శిస్తారని తర్వాత డ్యాం డిజైన్ రివ్యూ కమిటీ చర్చిస్తుందని గడ్కరీ తెలిపారు.ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోలవరం అధారిటీ ప్రాజెక్టు కార్యాలయాన్ని రాజమండ్రికి తరలించాలని ఆయన ఆదేశించారు.గడ్కరీ మాటలు చూస్తుంటే ప్రతిపక్ష పార్టీ నేతలకు అనేక అనుమానాలు బలపడుతున్నాయి.అధికార పార్టీ నేతలకు కేంద్రంపై అనుమానం ఉన్నా పైకి మాత్రం గడువులోపే ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.కేంద్రం పాత అంచనాల మేరకే చెల్లింపులుంటాయని ఒక ప్రక్క ప్రకటిస్తూ మరోపక్క పోలవరం నిర్మాణానికి కావాల్సిన పూర్తి సహకారం అందిస్తామని గడువులోపే పూర్తిచేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకే ప్రాజెక్టు నిర్మాణానికి అన్ని విధాల చేయూత నిస్తామని అంటున్నారు.అయితే రాష్ట్రం ప్రతిపాదించిన పలు వ్యవహారాలపై కేంద్రం పరిశీలిస్తాం,త్రిసభ్య కమిటీ వస్తోందని కేంద్ర మంత్రి గడ్కరి ప్రటించడంపై ప్రతిపక్ష నేతలకు తెదేపా,భాజపాలపై విమర్శించడానికి పోలవరం వరంగా మారిందని చెప్పవచ్చు.

ఉపాధి హామీలో 24కోట్ల పనిదినాలు : మంత్రి నారా లోకేష్

890 ఫీల్డు అసిస్టెంట్ పోస్టుల భర్తీకి చర్యలు

అమరావతి (విజయవాడ సిటి), డిసెంబర్ 6, ప్రభాతవార్త: ఉపాధి హామీ పనుల్లో 24కోట్ల పనిదినాలు కల్పించాలని, 2018 నాటికి కనీసం 20లక్షలకు తగ్గకుండా పనులు చేయించాలని రాష్ట్ర ఐటి, పంచాయితీరాజ్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన కార్యాలయంలో జరిగిన పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ అధికారులతో జరిగిన సమావేశంలో అమలవుతున్న తీరుపై సమీక్ష చేశారు.

వాహ్..తాజ్

తిలకించాలని కోరుకుంటారని కూడా ఆ పోర్టల్ తెలిపింది. సర్వేలో అత్యధిక ప్రజాదరణ పొందిన వారసత్వ ప్రదేశాల్లో గ్రేట్‌వాల్ ఆఫ్ చైనా, పెరూలోని మచు పిచు, బ్రెజిల్‌లోని ఇగ్వాజు నేషనల్ పార్క్, ఇటలీలోని సస్సీ ఆఫ్ మటీరా, ఇజ్రాయెల్‌లోని జెరూసలేం తదితర ప్రదేశాలు ఉన్నాయి.

పెట్టుబడుల ధామం ఎపి

ప్రదేశ్‌కు వచ్చి అక్కడ ఉన్న వ్యాపార అనుకూలతలను పరిశీలించాలని చంద్రబాబు సూచించారు. కాగా ఇంత సాంకేతిక పరిజ్ఞానంతో ఒక ప్రభుత్వాధినేతను చూడటం తనను ఆశ్చర్యపరుస్తోందని ఎల్‌జీ సంస్థ ప్రెసిడెంట్ సూన్ ప్రశంసాపూర్వకంగా అన్నారు. ఇదిలా ఉంటే ఎల్‌జీ సంస్థ భారత్‌లో ఇప్పటికే ఎంతో గుర్తింపు పొందింది. మాన్యుఫ్యాక్చరింగ్, ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ఓఎల్ఈడీ, ఎల్ఈడీ, స్క్రీన్ వంటి డిస్‌ప్లే సిస్టమ్ తయారీ రంగంలో ప్రముఖ పాత్ర పోసిస్తోందన్నారు.

డార్ల్స్ డైరెక్టర్ బెన్నీ కాంగ్‌తో భేటీ: దక్షిణ కొరియాలోని అతిపెద్ద లాజిస్టిక్ సంస్థ డార్ల్స్ డైరెక్టర్ బెన్నీ కాంగ్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. ఏపీలో ఏర్పాటు చేస్తున్న లాజిస్టిక్ యూని వర్సిటీలో భాగస్వామి కావాలని ఆయన కోరారు. లాజిస్టిక్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం అపూర్వం, అందులో భాగస్వామ్యం కావడానికి ఎంతో ఆసక్తిగా ఉన్నామని బెన్నీ ముఖ్యమంత్రికి తెలిపారు. ముఖ్య మంత్రి బృందంలో ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, పరిశ్రమలశాఖ మంత్రి అమరనాథ్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్, సీఎంవో ముఖ్యకార్యదర్శి జి సాయిప్రసాద్, పరిశ్రమలశాఖ కార్యదర్శి సాల్మన్ ఆరోకియారాజ్, ఈడీబీ సీఈవో జాస్తి కృష్ణకిషోర్, ఏపీఐఐసీ ఎండీ ఆహ్మద్‌బాబు ఉన్నారు.

వారం - వర్జ్యం

7-12-2017 గురువారం

హేవళంబి నామ సంవత్సరం దక్షిణాయనం

మార్గశిరమాసం శుక్లపక్షం

చవితి మ. 1.08

పుష్యమి రా. 2.15

రా. మ. 1.30-3.00

వ. ఉ. 11.01-12.33

SINGAM KUIL RED WEDNESDAY
Draw No:130 DrawDate on:06/12/17

SINGAM SERIES	KUIL SERIES
1st Prize Rs.50000/- 346138	1st Prize Rs.50000/- 562260
2nd Prize Rs.7000/- 24040	2nd Prize Rs.7000/- 59069
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
00703 01968 04056 12838 17344	11999 12951 15553 20154 35187
27711 42062 65559 94995 97155	57309 79005 81251 91971 94767
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0627 1319 4308 4895 5568 6006 6304	0224 1400 1478 3008 3314 4205 4668
6659 6870 9132	6309 7898 7963
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0557 0970 1368 2152 3678 4825 5322	0432 1071 3023 3685 3892 4993 5779
6832 8539 9561	7060 9238 9900
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0092 1684 3135 4769 6424 7790 9308	0082 1279 2451 5022 6316 7715 8769
0428 1720 3288 5100 6470 7821 9402	0194 1284 2478 5117 6692 7751 8913
0466 1757 3345 5187 6563 7940 9411	0373 1292 2605 5149 6861 7805 8934
0628 1851 3432 5220 6603 7945 9609	0406 1295 2629 5211 7052 7823 9057
0763 2016 3465 5223 6757 8012 9695	0533 1449 2681 5533 7096 7904 9295
0791 2053 3705 5232 6841 8285 9730	0616 1451 2950 5654 7147 7907 9333
0904 2087 3804 5263 6934 8479 9739	0702 1533 3154 5657 7151 8037 9428
0930 2108 3867 5310 6956 8706 9879	0734 1611 3187 5738 7243 8197 9612
0967 2230 3975 5311 7050 8752 9919	0793 1765 3254 5802 7314 8201 9619
0990 2440 4209 5467 7200 8860 9961	0828 1841 3891 5807 7387 8228 9676
1040 2510 4455 5682 7238 8878	0832 2055 4032 5808 7459 8274
1106 2784 4479 5864 7360 8932	0964 2172 4408 5873 7485 8462
1149 2855 4496 5905 7421 9086	1013 2184 4515 5881 7552 8613
1155 2960 4620 5912 7423 9115	1083 2272 4669 5940 7671 8639
1593 3080 4623 5923 7604 9158	1196 2293 4824 6007 7685 8672

ROSA DEER PEARL WEDNESDAY
Draw No:130 DrawDate on:06/12/17

ROSA SERIES	DEER SERIES
1st Prize Rs.50000/- 319900	1st Prize Rs.50000/- 235474
2nd Prize Rs.7000/- 84256	2nd Prize Rs.7000/- 75197
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
18901 25584 45011 46401 51334	20011 21740 45343 57583 67399
52347 57530 67508 68507 93914	69654 80573 82577 83577 94941
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
3785 3960 4432 5341 6270 6969 7593	0030 0153 1582 1886 2064 2235 5691
8423 9021 9882	7164 8384 8494
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0300 2059 2795 3181 3885 6447 7308	0462 1949 2112 2418 5326 6018 6410
7733 7929 9632	6590 8432 9077
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0015 1446 2777 4329 6043 7702 9191	0095 1973 3333 4796 6050 7611 9156
0294 1473 2804 4842 6071 7741 9201	0207 2042 3411 4952 6236 7783 9387
0333 1609 2886 4891 6199 7770 9267	0392 2089 3533 5046 6339 7785 9403
0341 1703 3131 4975 6253 7791 9324	0516 2098 3726 5216 6509 7916 9490
0348 1786 3251 5071 6351 7920 9427	0805 2104 3736 5393 6587 7926 9502
0417 1846 3369 5135 6528 7954 9434	1341 2111 3842 5398 6698 8030 9534
0435 1980 3381 5276 6636 8063 9457	1401 2540 4196 5500 6729 8266 9671
0447 2195 3437 5428 6831 8084 9537	1417 2544 4217 5589 6753 8508 9755
0635 2216 3447 5607 6912 8206 9682	1452 2609 4249 5618 6758 8536 9862
0754 2263 3698 5670 6926 8452 9705	1759 2756 4336 5668 6840 8552 9898
0785 2304 3971 5747 7020 8805	1763 2878 4423 5786 6864 8686
0948 2328 3996 5762 7603 8842	1794 3116 4598 5819 6903 8779
1195 2672 4212 5816 7605 8869	1896 3198 4612 5885 6998 8881
1303 2703 4218 5961 7610 9070	1952 3267 4713 5933 7153 8924
1346 2760 4223 6040 7631 9134	1962 3275 4754 5956 7590 9046

THANGAM KALLANERAM FORTUNE WEDNESDAY
Draw No:130 DrawDate on:06/12/17

THANGAM SERIES	KALLANERAM SERIES
1st Prize Rs.50000/- 649917	1st prize Rs.10,000/- N 951547
2nd Prize Rs.7000/- 64626	2nd Prize Rs.7,000/- 38254
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3,500/-
05624 34169 50013 51985 58444	11138 21855 26330 42910 43128
60693 61147 73123 90573 95357	50724 63086 72847 83838 99002
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0544 2941 3417 4933 5921 6796 8169	1225 2969 3719 4271 5118 5440 5758
8192 8

ఎపిలో రెండో డిఎస్సీ ప్రకటనలతో
20 వేలకు టీచర్ పోస్టుల భర్తీ

తెలంగాణలో మూడున్నరేళ్లుగా ఒక్క డిఎస్సీ నోటిఫికేషన్‌కే దిక్కులేదు, లక్షలాది ఉపాధ్యాయ అభ్యర్థుల ఆగ్రహం

హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త: పొరుగు తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఈమూడున్నర ఏళ్లలో..రెండు డిఎస్సీ నోటిఫికేషన్లు జారీ చేసి..సుమారు 20 వేలకు పైగానే ఉపాధ్యాయల పోస్టుల భర్తీకి అక్కడి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందుకు భిన్నంగా గత మూడున్నర సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ఒక్క డిఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయక..ఒక్క టీచర్ పోస్టును కూడా భర్తీ చేయకపోవం పట్ల రాష్ట్రంలోని దాదాపు 4 లక్షల బిఇడి, డిఈడి పూర్తి చేసిన టీచర్ అభ్యర్థులు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఏడాది క్రితమే మొదటి డిఎస్సీ నిర్వహించి 10 వేల వరకు టీచర్ ఖాళీలను భర్తీ చేసినా..ఏపి ప్రభుత్వం తాజాగా రెండో డిఎస్సీని ప్రకటించి 12,370 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి ప్రకటన చేసి..ఆ రాష్ట్ర నిరుద్యోగులకు శుభవార్తను అందించింది. ఈనెల 26 నుంచి ఫిబ్రవరి 2 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సీ వ్‌కరించనున్నారు. మార్చి 23, 24, 26 తేదీల్లో ఈపరీక్షలను నిర్వహించి..మే 5న మెరిట్ లీస్టును ప్రకటించనన్నారు. ఎంపికైన అభ్యర్థుల దృవీకరణ పత్రాల పరిశీలన మే 14 నుంచి 19 వరకు నిర్వహించి ఆ తర్వాత జూన్ 8 నుంచి 11 లోపు పోస్టింగ్‌లు ఇవ్వనున్నారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో 2012లోనే డిఎస్సీ నిర్వహించి టీచర్ల ఖాళీలను భర్తీ చేశారు. అదే ఆఖరి డిఎస్సీ..గత ఐదు సంవత్సరాలుగా ఒక్క ఉపాధ్యాయ పోస్టును కూడా ప్రభుత్వం భర్తీ చేయలేదు. రాష్ట్రం విడిపోయి..మూడున్నర ఏళ్ల పూర్తవుతున్నా.. ప్రభుత్వం ఇప్పటికే నాలుగు, అయిదు సార్లు డిఎస్సీకి నోటిఫికేషన్ జారీ చేస్తున్నట్లు హడావుడి చేయడం..ఎదో కారణాలతో వాయిదా పడటం జరుగుతోంది. ఇటీవలే 9 వేల లోపుగానే ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి కొత్తగా ఏర్పాటు చేసిన 31 జిల్లాల ప్రాతిపదికన నోటిఫికేషన్ జారీ చేశారు. అయితే కొందరు అభ్యర్థులు పాత 10 జిల్లాల ప్రకారమే ఈపోస్టులను భర్తీ చేయాలనీ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో కథ మళ్లీ మొదటికొచ్చింది. అనేక వాదోపవాదాల తర్వాత కోర్టు సూచనల మేరకు ఇప్పుడు మళ్లీ ఈపోస్టుల భర్తీకి సవరించిన నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. పాత 10 జిల్లాల ప్రకారమే టీచర్ ఖాళీలను భర్తీ చేయటానికి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సన్నాహాలు చేస్తుంది. ఇదిలా ఉంటే గతంలో డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ (డిఎస్‌సి) ద్వారా ఆయా జిల్లాల్లోని టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియను నిర్వహించేవారు. నోటిఫికేషన్..పరీక్ష నిర్వహణ..ఫలితాల ప్రకటన రా ష్ట్రం యూనిట్‌గానే విద్యాశాఖ నిర్వహించేది. కానీ జిల్లాల వారీగా ఆయా కేటగిరిల్లో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను మాత్రం రోస్టర్, రిజ్వేషన్ విధానం ప్రకారమే జిల్లా అధికారుల కమిటీ (డిఎస్‌సి)నే మెరిట్‌లీస్టును ప్రకటించి..దాని ప్రకారమే భర్తీ చేసేవారు. ఇందులో లోకల్, నాన్ లోకల్ పరంగా స్కూల్ అసిస్టెంట్ (ఎస్‌ఎ)., సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జిటి), తెలుగు, హిందీ, ఉర్దూ, ఇతర భాషాల పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులు, కంప్యూటర్, డ్రాయింగ్, ఇతర కేటగిరిల ఉపాధ్యాయలను భర్తీ చేసేవారు. ఈ విధానంలో ప్రధానంగా కాలయాపన లేకుండా..చకచక ప్రక్రియ పూర్తయ్యేది. అయితే తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక అవినీతి, అక్రమాలక తావులేకుండా..పూర్తి పారదర్శకత కోసం పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కే అన్ని ఉద్యోగ ఖాళీల భర్తీ బాధ్యతను అప్పగించింది. రాష్ట్రంలో లక్షా 12 వేలకు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసేందుకు నిర్ణయించిన ప్రభుత్వం..సర్వీస్ కమిషన్‌పై కొంత పెనుభారాన్ని మోపిందనే వాదనలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ఇంత పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ చేస్తుంటే పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు మరింత అధికారులు, సిబ్బందిని కేటాయించాలనే అభిప్రాయం కూడా వ్యక్తం అవుతోంది. ఇదికాక కమిషన్ ముఖ్య అధికారులు కూడా నిత్యం ఆయా పోస్టుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేస్తూ..పర వ్యేక్షణ చేయాలని నిరుద్యోగులు కోరుతున్నారు. ఇప్పటకైనా ఉపాధ్యాయ ఖాళీల భర్తీని వేగవంతం చేసి..వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాలలు తెరిచే నాటికైనా పోస్టింగ్‌లు ఇవ్వాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో
ప్రజా సంక్షేమానికి మోడీ పెద్దపీట

కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్‌కు అత్యున్నత గౌరవాన్నిస్తోంది: డా.కె.లక్ష్మణ్



బుధవారం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళర్పిస్తున్న బిజెపి తెలంగాణ అధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్, తదితర బిజెపి నేతలు

హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రధాని నరేంద్రమోడీ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని బడుగు, బలహీనవర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా మోడీ ప్రభుత్వం కృషి చేస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డా. కె.లక్ష్మణ్ తెలిపారు. అంబేద్కర్ మహిపరి నిర్వాణ్ దివస్ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్దగల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళర్పించారు. అనంతరం ముషీరాబాద్‌లోని ఇందిరానగర్, విద్యానగర్‌లో సత్యానగర్‌లో జరిగిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బిజెపి మెడికల్‌సెల్ ఆధ్వర్యంలో భీమ్‌రావుబాడలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ప్రసంగిస్తూ కాంగ్రెస్ పాలనలో అంబేద్కర్ అనేక అవమానాలు ఎదుర్కొన్నారని, అప్పటి ఎన్నికల్ల పోటీచేసిన ఆయనను ఓడించిన చరిత్ర కాంగ్రెస్‌దేనని, ఒక కుటంబ చరిత్రనే మనకు నేర్పారని లక్ష్మణ్ ధ్వజమెత్తారు. 70 ఏళ్ల స్వాతంత్ర్యంలో అట్టడుగు వర్గాల ప్రజలు కనీసం అభివృద్ధికి కూడా నోచుకోలేదని, మోడీ పాలనలో సామాన్యుడు సైతం సామాజిక, ఆర్థిక, రాజకీయ ఫలాలు చవిచూస్తున్నారన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంతో ఇంటింటికి ఆత్మగౌరవాలయాలు నిర్మించామని, ఇప్పుడు తల్లులు అడపడుచులు, అక్కాచెళ్లెళ్లు ఎంతో ఆత్మగౌరవంతో జీవిస్తున్నారి ఈసందర్భంగా లక్ష్మణ్ పేర్కొన్నారు. కాంగ్రెస పాలనలో దేశంలోని 18 వేల గ్రామాలకు కనీస విద్యుత్ సౌకర్యం కూడా అందించలేదని, ఇప్పుడు బిజెపి పాలనలో 15 వేల గ్రామాలను విద్యుత్ కాంతులతో జీగెల్‌మంటున్నాయన్నారు. మోడీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో ఈమూడేళ్లలో దేశం ఎంతో ముందడుగు వేసిందన్నారు. అంబేద్కర్‌కు మోడీ ప్రభుత్వం ప్రభుత్వం అత్యున్నతమైన గౌరవాన్ని కల్పిస్తుందని ఆయన స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం విస్తృతమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ముఖ్యంగా అంబేద్కర్ గారిలో అనుబంధం ఉన్న ఐదుస్థలాలను గుర్తించి, పంచతీర్థాలుగా, అభివృద్ధి చేస్తూ అందులో భాగంగా న్యూఢిల్లీలోని జన్‌పథ్‌లో రూ.185 కోట్లతో అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌ను, రూ.95 కోట్లతో అంబేద్కర్ నేషనల్ మెమోరియల్‌ను, లండన్‌లో ఆయన నివసించిన భవనాన్ని ఆయన జా ్ఞపకార్థంగా తీర్చిదిద్దుతూ, నాగ్‌పూర్‌లో బౌద్ధాన్ని సీ ్వకరించిన దీక్షాభూమిని 'అంబేద ్కర్ నేషనల్ మెమోరియల్'గా, ముంబైలో ఆయన నివసించిన గృహాన్ని 'చైతన్యభూమి'గా మధ ్య ప్రదేశ్‌లోని 'మౌ'లోను జన్మభూమి చేపట్టిందని లక్ష్మణ్ వివరించారు. ఈకార్యక్రమంలో కేంద్ర మాజీమంత్రి బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, పార్టీ నాయకులు చింతా సాంబమూర్తి, వేముల ఆశోక్, గౌతమ్‌రావు, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

తెలంగాణలో పార్టీ పటిష్టతపై కమలదళం దృష్టి

నేటి నుంచి లక్ష్మణ్ ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో 4 రోజుల పర్యటన

హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త: తెలంగాణలో పార్టీని పటిష్టం చేయడానికి కమలదళం దృష్టి సారించింది. ప్రధానంగా జిల్లాల్లో బిజెపిని విస్తరించేందుకు..నిస్తేజంగా ఉన్న పార్టీ క్యాడర్‌లో ఉత్సాహం నింపేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కే. లక్ష ్మణ్ నాలుగు రోజుల పాటు జిల్లాల పర్యటనకు శ్రీకారం చుడుతోన్నారు. ఇందులో భాగంగా తొలుత 7, 8 తేదీల్లో ఖమ ్మం..9,10 తేదీల్లో నల్గొండ జిల్లాల్లోని ప్రధా న నియోజకవర్గాలలో ఆయన పర్యటన కార్యక్రమాలు ఖరారు అయ్యాయి. ఈ పర్యటనలో ఆయా నియోజక వర్గాల్లో పార్టీ కార్యకర ్తలు..నాయకులతో భేటీలు కావడం..ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఇకనుంచి దశల వారీగా ప్రజల్లోనే ఉంటూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని నిర్దేశించనున్నారు. తద్వారా పార్టీని ప్రజలకు దగ్గర చేయటం..వారి ఆదరణ పొందవచ్చని యోచిస్తున్నారు. 2019లో జరిగే రాష్ట్ర శాసనసభా ఎన్నికల నాటికి బిజెపిని గ్రామస్థాయి వరకు విస్తరించాలని..పటిష్టం చేయడానికి ఇప్పటినుంచే దశలవారీగా పార్టీపరంగా కార్యక్రమాలు చేపట్టాలని ఈసందర్భంగా పిలుపునివ్వనున్నారు. ఇప్పటికే నగర ప్రాంతాల్లో చేపట్టిన 'గడప గడపకు..బిజెపి' కార్యక్రమం విజయవంతం కావడంతో ఇదే తరహాలో గ్రామాల్లో కూడా 'ఇంటింటికి బిజెపి' కార్యక్రమాన్ని చేపట్టి..కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం చేపడుతోన్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు క్షుణ్ణంగా ఇంటింటికి వెళ్లి వివరించాలని..ఇందుకు సంబంధించిన కరపత్రాలు. పోస్టరక్లను కూడా వారికి అందించి ప్రచారం చేయాలని సూచించనన్నారు. కాగా నేటి నుంచి నాలుగు రోజుల పాటు జరిగే లక్ష్మణ్ రెండు జిల్లాల పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం ఉదయం 7 గంటలకు హైదరాబాద్ నుంచి లక్ష ్మణ్ తన పర్యటనకు బయల్దే ్రి..9 గంటలకు సూర్యాపేటకు చేరుకుంటారు. ఆ నియోజకవర్గ నాయకులతో సమావేశమై..9-30 గంటలకు అక్కడి నుంచి బయల్దేరి ఖమ్మం చేరుకుంటారు. అక్కడ జరిగే కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి హాజరవుతారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించి..6-30 గంటల నుంచి 7-30 గంటల వరకు పోలింగ్ బూత్ స్థాయి సభ్యులతో సమావేశమవుతారు. 9 గంటల నుంచి 11 గంటల వరకు లీగల్ సెల్ మీటింగ్‌లో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతం ఖమ్మంలోనే లక్ష్మణ్ బస చేస్తారు. శుక్రవారం ఉదయం 8-30 గంటల నుంచి 10 గంటల వరకు ఖమ్మం జిల్లా బిజెపి ఆఫీసు బేరర్ల సమావేశంలో లక్ష ్మణ్ ముఖ్యఅతిథిగా హాజరై మార్గనిర్దేశనం చేస్తారు. ఆతర్వాత ఖమ్మం నుంచి ఆయన బయలుదేరి 11-30 గంటలకు ఇల్లెందుకు చేరుకుని ఆక్కడ పార్టీ కార్యకర్తలు నిర్వహించే మోటార్ వాహనాల ర్యాలీలో పాల్గొంటారు. 12-30 గంటలకు కొత్తగూడెం చేరుకుని ఐదు నియోజకవర్గాల పోలింగ్ బూత్‌స్థాయి సభ్యుల సమావేశంలో పాల్గొంటారు. 3 గంటలకు కొత్తగూడెం నుంచి బయల్దేరి 5 గంటలకు రాత్రికి నల్గొండకు చేరుకుని ఆయన బసచేస్తారు. శనివారం ఉదయం 9 గంటలకు జిల్లా కోర్ కమిటీ మీటింగ్‌లో లక్ష ్మణ్ పాల్గొంటారు. 10-30 నుంచి 12-30 గంటల వరకు జిల్లా శక్తి కేంద్ర ఇన్‌ఛార్జీల మీటింగ్‌లో పాల్గొంటారు. 1గంటకు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తారు. 5 గంటలకు నల్గొండ నుంచి బయల్దేరి హుజూర్‌నగర్ చేరుకొని 6-30 గంటలకు మేళ్ల చెర్వు దగ్గర నిరుద్యోగ ధర్నాలో పాల్గొంటారు. 9 గంటలకు అక్కడినుంచి బయల్దేరి భువనగిరికి చేరుకుని అక్కడే లక్ష ్మణ్ బస చేస్తారు. ఆదివారం 9 గంటలకు కోర్ కమిటీలో పాల్గొని 10 గంటలకు ప్రెస్ కాన ్ఫరెన్స్ నిర్వహిస్తారు. 11 గంటల నుంచి 1 గంటవరకు జిల్లా శక్తి కేంద్ర ఇన్‌చార్జీల మీటింగ్‌లో లక్ష ్మణ్ పాల్గొని ప్రసంగించి..2 గంటలకు భువనగిరి నుంచి బయల్దేరి..హైదరాబాద్‌కు చేరుకుంటారు.

ఒఇసిడి సీడ్ స్కీమ్‌కు నేషనల్ టాస్క్‌ఫోర్స్

హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త: ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కోపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఒఇసిడి) సీడ్ స్కీమ్ అమలు నిమిత్తం పనిచేస్తున్న నేషనల్ టాస్క్ ఫోర్స్‌లో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ స్వల్ప మార్పు చేసింది. ఈ నేషనల్ టాస్క్ ఫోర్స్‌కు కేంద్ర వ్యవసాయ శాఖ జాయింట్ సెక్రటరీ (సీడ్) డాక్టర్ రాజేందర్ ఛైర్మన్‌గా, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి పార్థసారధి కో ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. వీరితోపాటు, జాతీయ విత్తన కార్పొరేషన్ లిమిటెడ్ సిఎండి వికె గౌర్, తెలంగాణ స్టేట్ సీడ్ అండ్ ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ డైరక్టర్ డాక్టర్ కేశవులు, రాజస్థాన్ స్టేట్ సీడ్ అండ్ ఆర్గానిక్ ప్రొడక్షన్ సర్టిఫికేషన్ ఏజెన్సీ డైరక్టర్ మధుసూధన్ శర్మ, జాతీయ సీడ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు ఎం ప్రభాకర్‌రావు, యుపిలోని డైరక్టరేట్ ఆఫ్ సీడ్ రీసెర్చ్ (ఐసిఎఆర్) ప్రాజెక్టు డైరక్టర్, న్యూఢిల్లీలోని సీడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ డివిజన్ హెడ్ డాక్టర్ డికె యాదవ్, న్యూఢిల్లీలోని డిఎస్‌ఎస్‌టి, ఐఎఆర్‌ఐ మాజీ డైరక్టర్ డాక్టర్ ఎం దాడ్లానీ , కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ దిలీప్ కేఆర్ శ్రీవాత్సవ సభ్యులుగా ఉంటారు.

విద్యుత్ ఉద్యోగుల వేతనాలకు కమిటీ

హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త: సమాన పనికి సమాన వేతనం అనే ప్రాతిపదికన వేతనాలు పెంచేందుకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. రెండు నెలల్లోగా ఈ కమిటీ తన నివేదికను సమర్పించాలని విద్యుత్ శాఖ సూచించింది. ఏపీ జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కమ్‌లలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనాలు పెంచాలని డిమాండ్లు వస్తున్న నేపథ్యంలో ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీని నియమించారు. ఏపీఎస్‌పీడీసీఎల్, ఈపీడీఎల్, ఏపీ జెన్‌కోల నుండి డైరక్టర్లు, అదనపు కార్యదర్శుల స్థాయి అధికారులతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్లు ఇచ్చిన విజ్ఞప్తులతో పాటు, వివిధ రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలు, రాష్ట్ర ,రాష్ట్రేతర ప్రాంతాల్లోని ప్రభుత్వ రంగ సంస్థల్లో చెల్లింపులు, న్యాయ స్థానాల్లో వివిధ కేసుల్ని పరిశీలించిన తదుపరి ఈ ప్రత్యేక కమిటీ దానికి సంబంధించిన నివేదికను రూపొందించే అవకాశం ఉన్నట్లు తెలియవచ్చింది.

కుతుబ్‌షాహీ టూంబ్స్ అభివృద్ధిపై ఆగాఖాన్ ట్రస్ట్‌తో ఒప్పందం: వెంకటేశం

హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని చారిత్రక పర్యాటక కట్టడమైన కుతుబ్‌షాహీ టూంబ్స్ సరికొత్త సొబగులు సంతరించుకోనున్నాయి. ఈమేరకు టూంబ్స్ అభివృద్ధిపై తెలంగాణ పర్యాటక శాఖ దృష్టి సారించింది. బుధవారం సచివాలయంలో రాష్ట్ర పర్యాటక, పురావస్తు శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం ఆగాఖాన్ ట్రస్టు ప్రతినిధులతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ. ఈ ఒప్పందం ద్వారా ఆగాఖాన్ ట్రస్ట్ సొంత నిధులతో టూంబ్స్‌ను పరిరక్షించడంతో పాటు రూ. 100 కోట్లతో పునర్నిర్మాణం జరిపి అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. ప్రపంచంలో పురాతన కట్టడాలను పరిరక్షించడంలో ఆగాఖాన్ ట్రస్ట్‌కు మంచి పేరుందన్నారు. ఢిల్లీ నగరంలో ఉన్న ఉమాయిన్ టూంబ్స్‌ను ఆగాఖాన్ ట్రస్టు అభివృద్ధి చేసిందన్నారు. అదే మాదిరిగా హైదరాబాద్‌లో ఉన్న కుతుబ్‌షాహీ టూంబ్స్‌ను ట్రస్ట్ సొంత నిధులు రూ.100 కోట్లతో పాటు కేంద్ర ప్రభుత్వం ప్రకటించి రూ. 98 కోట్లతో కలిపి టూంబ్స్ గతంలో ఎలా ఉండేవో అదే విధంగా పునర్నిర్మాణ పనులు చేపట్టి అభివృద్ధి చేయడానికి ఈ ఒప్పందం ద్వారా వీలు కలుగుతుందన్నారు. వచ్చే పదేళ్లలో కుతుబ్‌షాహీ టూంబ్స్ రూపురేఖలు పూర్తిగా మారిపోయి మంచి ఉద్యానవనాలతో పర్యాటకులకు అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో పురావస్తు శాఖ సంచాలకులు డా.విశాలాక్షి, ఆగాఖాన్ ట్రస్ట్ అంతర్జాతీయ ప్రతినిధులు లూయిస్ మండ్రియల్, అశిష్ మర్చంట్, రితీష్ నందాలు పాల్గొన్నారు.

ఆజాది రక్షన్ క్రిమిసంహారక మందులపై నిషేధం

హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త: ఆజాది రక్షన్ క్రిమిసంహారక మందులపై తెలంగాణ వ్యవసాయ శాఖ నిషేధం విధించింది. మెసర్స్ ఇఐడి ప్యారీ (ఇండియా) లిమిటెడ్‌కు చెందిన 170807 బ్యాచ్ నంబరు గల ఆజాది రక్షన్ 0.15 శాతం ఇసి (ప్యారీ ఇండిక) క్రిమి సంహారిక పురుగు మందును హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని పరీక్షా కేంద్రంలో పరిశీలించగా నాసి రకంగా తేలినట్లు వ్యవసాయ శాఖ సస్యరక్షణ విభాగం అదనపు సంచాలకులు తెలిపారు. దీనికి సంబంధించి బుధవారం ఒక ప్రకటనలో నాసి రకం పురుగు ముందుగా బయటపడడంతో దీన్ని నిలువ చేయడం, అమ్మడాన్ని నిలిపివేసినట్లు చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు ఈ పురుగు మందును వినియోగించ వద్దని ఆయన హెచ్చరించారు.

నకిలీలపై పత్తి వ్యాపారులకు లీగల్ నోటీసులు

- పట్టించుకోని అధికార్లు - కోర్టును ఆశ్రయించిన రైతులు

హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త: నకిలీ పత్తి విత్తనాలను గూర్చి తెలంగాణ రాష్ట్రంలోని రైతులు కన్నెర్ర చేశారు. ప్రభుత్వం ఎలాగూ ఆదుకోవడం లేదని, కనీసం తమకు జరిగిన నష్టాన్ని నకిలీ విత్తనాలను సరఫరా చేసిన వారితోనైనా రాబట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు పత్తి రైతులు. నకిలీ విత్తనాలతో తమ పంట పూర్తిగా దెబ్బతిందని, అందుకు కారణం వ్యాపారులేనని భావించిన పత్తి రైతులు వాటిని అమ్మిన వ్యాపారులకు లీగల్ నోటీసులు ఇచ్చారు. అయితే నకిలీ పత్తి విత్తనాల విషయంలో తమ తప్పేమీ లేదని వ్యాపారులు అంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని నాగర్ కర్నూలు జిల్లాలో ఈ ఏడాది విస్తారంగా వర్షాలు కురియడంతో వానాకాంల సీజనులో రైతాంగం మొత్తం పత్తి పంట సాగు వైపు మొగ్గు చూపారు. దీంతో పత్తి విత్తనాలకు డిమాండ్ పెరిగింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రైవేటు వ్యాపారులు నకిలీ పత్తి విత్తనాలను సరఫరా చేసి దండిగా సొమ్ము సంపాదించారు. వ్యాపారుల మాటలు నమ్మి ఈ సారి ఎక్కువగా దిగుబడి వస్తుందనే అభిప్రాయంతో నాగర్ కర్నూలులోని రైతులు విష్ణుచక్రం అనే విత్తనాలను భారీగా కొనుగోలు చేశారు. పంట చేతికొచ్చే సమయానికి మొక్కలు ఏపుగా పెరిగాయి. అయితే వాటికి పత్తి కాయలు కాయకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలకు గురయ్యారు. నకిలీ విత్తనాల కారణంగానే పత్తి కాయలు కాయలేదని దీంతో పూర్తిగా నష్టపోయామని రైతులు గ్రహించారు. ఇదే విషయాన్ని పంట నష్టపోయిన రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించారు. కానీ రైతులు చేసిన ఫిర్యాదులపై వ్యవసాయ అధికారులు పట్టించుకోలేదు. దీంతో విత్తనాలను సరఫరా చేసిన వ్యాపారుల వద్దకు వెళ్లి తాము ఏవిధంగా నష్టపోయిందనే దానిపై వారికి మొరపెట్టుకున్నారు. అయినా అక్కడ కూడా ఎదరుదెబ్బతగల డంతో రైతులకు లాభం లేకపోయింది. పైగా తిరిగి వ్యాపారులు రైతులనే బెదిరించడంతో ఇక చేసేదేమీ లేక జిల్లా కలెక్టరేట్ ఎదుట పంట నష్టపోయిన రైతులు ధర్నాకు దిగారు. అప్పటికీ నకిలీ విత్తనాలు, రైతుల బాధలు, నష్టాలను గూర్చి ఏఒక్క అధికారికూడా వారి విన్నపాలను వినలేదు. దీంతో ఇక చేసేదీ ఏమీ లేక కోర్టును ఆశ్రయించాలనుకున్నారు. విత్తనాలు సరఫరా చేసిన వ్యాపారులందరికీ న్యాయపరంగా నోటీసులు పంపారు. నకిలీ విత్తనాల కారణంగా తమ పంట దెబ్బతిని ఆర్థికంగా నష్టపోయామని, దీంతో అప్పుల పాలయ్యామని రైతులు ఆ నోటీ సుల్లో పేర్కొన్నారు. షాపుల యజమానులు మాత్రం తమకు ఎలాంటి నోటీసులు రాలేదని చెబుతున్నారు.

మెదక్ డయాసిస్ మాజీ బిషప్ కన్నుమూత



మాజీ బిషప్ పీటర్ సుగందర్‌కు భౌతికాయం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ

అడ్డగుట్ట, డిసెంబరు 6, ప్రభాతవార్త: సికింద్రాబాద్ మహేంద్రా హిల్స్‌లో నివాసం ఉంటున్న మెదక్ డయాసిస్ బద్ధం ఫీటర్ సుగందర్ (75) మంగళవారం రాత్రి మృతి చెందాడు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్య పరీక్షల నిమిత్తం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్సపొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. ఆయన మరణవార్త తెలియగానే తెలంగాణ జిల్లాలోని క్రైస్తవ మత పెద్దలు, బిషప్‌లు, ఫాస్టర్లు, వివిధ చర్చిల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అయన భౌతికకాయంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భక్తుల దర్శనార్థం బుధవారం సికింద్రాబాద్‌లోని మెదక్ డయాసిస్ కేంద్ర కార్యాలయంలో ఉంచారు. మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న, ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు, క్రిస్టియన్ నామినేటెడ్ ఎమ్మెల్యే స్టెఫెన్‌సన్, కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు జె.రామకిష్ణ, మాజీ బోర్డు ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్‌తోపాటు మెదక్ డాయసిస్ ప్రస్తుత బిషప్, ఎ.సి.సోలమన్, ఉపాధ్యక్షుడు భాస్కర్, మెదక్ డాయసిస్ ప్రతినిధులు యు.డానియల్, డాక్టర్ దయానంద్, భాస కృపానందం, రెవరెండ్ బిషప్ జాన్ గొల్లపల్లి, సీనియర్ ఫాస్టర్ డేవిడ్ ఖడారి, రెవరెండ్ కె.జోనసన్ ఎడ్వర్డ్, ఫాస్టర్లు షడ్రక్, జీవన్‌లోపాటు వందలాది మంది క్రైస్తవ మతపెద్దలు పాల్గొని సుగందర్ భౌతికకాయంపై పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. సుగందర్ అంత్యక్రియలు సికింద్రాబాద్ పేరెడ్‌గ్రౌండ్ సమీపంలోని సెంట్‌జాన్ సెమెట్రీ స్మశాన వాటికలో జరిగాయి. సుగందర్ అంతిమయాత్ర బుధవారం సికింద్రాబాద్ మెదక్ డాయసిస్ ప్రధాన కార్యాలయం నుంచి సంఘీ చౌరస్తా, సెయింట్ జాన్ చర్చి నుండి పికెట్ చెక్‌పోస్టుమీదుగా పేరేడ్ గ్రౌండ్ సమీపంలో ఉన్న సెంట్‌జాన్ సెమెట్రీ స్మశాన వాటికకు సాగింది.

బిషప్ సుగందర్ సేవలు మరువలేనివి: మంత్రి పద్మారావు

మెదక్ డయాసిస్ మాజీ బిషప్ రెవరెండ్ సుగందర్ చేసిన సేవలు మరువలేనివని తెలంగాణ ఎక్సైజ్, క్రీడలు, యువజన సర్వీసులశాఖ మంత్రి టి.పద్మారావుగౌడ్ తెలిపారు. బుధవారం బిషప్ భౌతికకాయంపై పుష్పగుచ్ఛం అందజేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి విలేకర్లతో మాట్లాడుతూ 35 సంవత్సరాలపాటు మెదక్ డయాసిస్ ఆర్గనైజేషన్‌లో బిషప్ సుగందర్ పనిచేసి గొప్పఉన్నతమైన వ్యక్తిగా ఎదిగాడన్నారు. ఆయన నేతృత్వంలో ఎన్నో విద్యా సంస్థలు ఏర్పాటు చేయడంవల్ల లక్షలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించారని తెలిపారు. సామాన్య కుటుంబంలో జన్మించిన బిషప్ సుగందర్ ఉన్నత విద్యను అభ్యసించి 1973లో 1వ అభిష

వార్త

కడుపు కాలుతున్న నిరుద్యోగికి వ్యక్తి స్వాతంత్ర్యం గూర్చి చెప్పడం వ్యర్థం. అర్థరహితం.

-స్టాలిన్

కత్తీపై హైకోర్టు ఆగ్రహం

అడ్డూఅదుపూ లేకుండా పెరిగిపోతూ ప్రజారోగ్యంపై దాడి చేస్తున్న 'కత్తీ'పై ఉమ్మడి హైకోర్టు మంగళవారం తీవ్రంగా స్పందించింది. ఇదే అదే అని కాకుండా అన్నింటిలోనూ పెరిగిపోతున్న కత్తీకి అడ్డుకట్ట వేసేందుకు ఏంచర్యలు తీసుకుంటున్నారని ఉభయరాష్ట్ర ప్రభుత్వాలను హైకోర్టు నిలదీసింది. ఇటీవల కాలంలో ఎన్ని తనిఖీలుచేశారు?ఎంత మందిపై కేసులు పెట్టారు? ఎంత మందికి శిక్షలు పడ్డాయి?ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు తదితర వివరాలు తదుపరి విచారణ నాటికి న్యాయస్థానం ముందుంచాలని ఆదేశించింది. అలా వివరాలు న్యాయస్థానానికి అందించకపోతే.. కోర్టులంటే ఏమిటో తెలుసుకునేందుకు సిద్ధంగా ఉండాలని ఒక దశలో హెచ్చరించింది.ఇటీవలకాలంలో రాష్ట్ర ప్రభుత్వాలపై ఈస్థాయిలో ఉభయ రాష్ట్రాల అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించిన, హెచ్చరించిన దాఖలాలు లేవనే చెప్పాలి. కాల్షియం,కార్బైడ్‌నుఉపయోగించి పండ్ల వ్యాపాయలు కాయలను మాగబెట్టి అమ్ముతున్నారని పత్రికల్లో వచ్చిన కథనాన్ని హైకోర్టు ప్రజాప్రయోజనాల వ్యాజ్యంగా స్వీకరించింది. మంగళవారం జరిగిన విచారణలో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్‌రమేష్ రంగనాథన్,న్యాయమూర్తి జస్టిస్ శ్యామ్‌ప్రసాద్‌తో కూడిన ధర్మాసనం ఆవేదనతో కూడిన హెచ్చరికలు చేసింది. మీయంతట మీ బాధ్యతలు నిర్వర్తించలేరా? మేంచెప్తే పాలనలో కోర్టులు జోక్యం చేసుకుంటున్నాయంటారు. చెప్పకపోతే మీరంతట మీరు చేయరు ఎలా?అని ఒక దశలో ప్రశ్నించారు. కత్తీ అనేది ఇక్కడ అక్కడ అనికాదు అంతటా పొగమంచులా విస్తరించిపోతున్న మాట వాస్తవం. తాగే నీరు, పాలు, తినే పప్పు, ఉప్పు, నూనె, కారంలో కత్తీ, విత్తనాలు, ఎరువుల్లో కత్తీ, చివరకు ప్రాణపాయస్థితి నుండి కాపాడే అత్యవసర మందుల్లో కూడా కత్తీ. మొత్తం కత్తీమయమైపోతున్నదనేది జగమెరిగిన సత్యం. రానురానూ ఈ కత్తీతో మనిషి మనుగడకే ప్రమాదం వాటిల్లే సూచనలు కన్పిస్తున్నాయి. కత్తీ ఇంత ప్రమాదకరంగా తయారవుతున్నా పొగమంచులా అంతటా వ్యాపిస్తున్నా.. అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోయారు.

అవినీతికి, కత్తీకి అవినాభావసంబంధం ఉంది. ఒకటిని విడిచి మరొకటిఉండదు.అందుకే ఉభయరాష్ట్రాల్లో పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలో కత్తీ పెరుగుతున్నది. దీనిని అరికట్టేందుకు పటిష్టమైన చట్టాలను చేశారు. చర్యలు తీసుకునేందుకు కోట్లాది రూపాయలు ప్రజాధనం వెచ్చించి వేల సంఖ్యలో అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు.ఆ అధికారులుకానీ, ఈ చట్టాలుకానీ కత్తీని నిరోధించలేకపోతున్నాయి. కత్తీ మూలంగా లక్షలాదిమంది తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలవుతున్నారు. అందులో కొందరు శాశ్వత రోగపీడితులవుతున్నారు. ఇంకొందరి ప్రాణాలు ఈ కత్తీకి బలైపోతున్నాయి. ఈ సమస్య ఇంతతీవ్రరూపంలో విలయతాండవం చేస్తున్నా.. పాలకులు ఏమాత్రం శ్రద్ధతీసుకోవడం లేదు. అప్పుడప్పుడూ జనం కన్నీరు తుడవడానికి తమ ఉనికిని గుర్తుచేయడానికి మొక్కుబడి దాడులు చేస్తున్నారేతప్ప.. ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్న కత్తీని నిరోధించడానికి నిర్మాణాత్మకమైన పటిష్టమైన చర్యలు చేపట్టి కత్తీని పునరావృతం కాకుండా చేయలేకపోతున్నాయి. కత్తీ మూడోకంటికి తెలియకుండా ఎక్కడో ప్రజలకు వేరుకుంటున్నదంటే అదేమీలేదు. ఇందులో రహస్యమేమీలేదు. పరిశోధించి, రాత్రింబవళ్లు శ్రమించి మాటువేసి, పట్టుకోవాల్సిన పని అంతకంటేలేదు. కత్తీ అమ్మకాలు రహస్యంగా కూడా జరగడం లేదు. దొంగచాటుగా అసలే లేదు. పబ్లిక్‌గా ప్రదర్శించి మరీ అమ్ముతున్నారు. పోనీ ఇదెక్కడో మారుమూల ప్రాంతాల్లో, గ్రామాల్లో జరగడం లేదు. ఇక్కడా అక్కడా అని తేడా లేకుండా తెలుగు రాష్ట్రాల్లో అన్ని పట్టణాలు, నగరాల్లో ఈ కత్తీ సామ్రాట్లసామ్రాజ్యం విస్తరించిపోయింది.చివరకు ముఖ్యమంత్రి, మంత్రులు, సీనియర్ అధికారులుండే హైదరాబాద్ నగరం, దాని పరిసర ప్రాంతాల్లో పెద్దఎత్తున కత్తీ రిగి ప్రజలు నిలువు దోపిడీకి గురైపోతున్నారు.

ఆర్థికపరంగా నష్టపోతేపర్వాలేదుకానీ.. ఆరోగ్యాన్ని కోల్పోతున్నారు. క్షయ, క్యాన్సర్‌వంటి రోగాలకు గురై కోలుకోలేక ఏళ్లతరబడి మంచానికి అంకితమై కృంగి కృశించి అసువులు బాస్తున్నారు. చికిత్స అలా ఉంచి రోగనిర్ధారణకే అవరమైన పరీక్షలకు వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తున్నది. అయితే పరిమితి లేని ఆదాయం గలవారికి వైద్యం గూర్చి పెద్దగా ఇబ్బంది ఉండక పోవచ్చు కానీ రెక్కాడితేకానీ డొక్కాడనివారు నెలజీతగాళ్ల వంటి పరిమితి ఆదాయవర్గాల పరిస్థితి అయోమయంగా ఉంది. ఇక మందుల విషయంలో కత్తీ ఆందోళనకరంగా ఉంది. రోగులకు తెలిసే అవకాశం లేదు. ప్రాణభిక్ష పెట్టే మందులు అటూ ఇటూ అయినా ప్రాణాలు కబళిస్తాయి. ఈ విషయం తెలియందికాదు. అయినా వీటిపై కూడా నిర్దిష్టమైన చర్యలు తీసుకుని కత్తీ మందులను ఏరివేసేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నాలు జరగడం లేదు. ఇంతటి విపత్కర పరిస్థితులకు దారితీస్తున్న కత్తీని నిరోధించడంలో రాజకీయ నేతలు విఫలమవుతున్నారు. ఇందుకు కారణాలు కూడా అందరికీ తెలిసినవే. ఇప్పుడు తాజాగా హైకోర్టు ఈ విషయంలో జోక్యం చేసుకోవడం కొంతలో కొంతైనా ఈ కత్తీకి అడ్డుకట్టవేసేందుకు పాలకులు నడుంబిగిస్తారని ఆశిద్దాం. అలాగే కత్తీని నిరోధించే విషయంలో స్వచ్ఛంద సంస్థలు, ప్రజాస్వామ్యవాదులు కలిసికట్టుగా కృషిచేయాల్సిన తరుణమిది.

20 వేల కోట్లతో బి.సి సబ్‌ప్లాన్ అవసరం

ఆర్.కృష్ణయ్య

ముఖ్యమంత్రి కేసిఆర్ బిసిల సమస్యలపై బిసి శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులు పార్లమెంటు సభ్యులతో సుదీర్ఘ చర్చలు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉన్నత స్థాయి కమిటీకి ముఖ్యమైన డిమాండ్లను సమర్పించింది. ఇవి ప్రభుత్వా నికి సిఫార్సు చేయవలసిన అవసరం ఉంది.

ఇరవై వేల కోట్లతో బి.సి సబ్-ప్లాన్ ఏర్పాటు చేయడమే కాదు, చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు పెంచాలని అసెంబ్లీచేసిన తీర్మానంపై ముఖ్యమంత్రి నాయకత్వంలో అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి ప్రధానమంత్రితో చర్చిస్తేనే ఇందులో కదలిక వస్తుంది. వచ్చే ఎన్నికలలో బి.సి.లకు 50 శాతం అసెంబ్లీ పార్ల మెంటు టికెట్లు ఇవ్వాలి. పారిశ్రామిక పాలసీలో బి.సిలకు జనాభా ప్రకారం కోటా ఇవ్వాలి. బి.సి పారిశ్రామిక పాలసీ ప్రకటించాలి. బి.సిల విద్యా,ఉద్యోగ రిజర్వేషన్లు జనాభా ప్రకారం 25 శాతం నుంచి 52 శాతానికి పెంచాలి. జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెం చాలని బిసి సంఘం డిమాండ్ చేసింది. కావున బి.సి జనాభా ప్రకారం పెంచ డమేకాదు ఈ మేరకు రాజ్యాంగ సవరణకు ప్రయత్నం చేయాలి. పంచాయితీరాజ్/ స్థానిక సంస్థల రిజర్వేషన్లను 34 శాతం నుంచి జనాభా ప్రకారం52శాతానికి పెంచాలి.ఈరిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత కల్పించాలి. బి.సిల విద్యా,ఉద్యోగరిజర్వేషన్లపై ఉన్న క్రిమి లేయర్‌ను తొలగించాలి. ఏవర్గాలకు లేని క్రిమిలేయర్ బి.సిలకెందుకు? తమిళనాడు రాష్ట్ర క్రిమిలేయర్ తొలగించింది. అన్ని కుల సంఘాలకు ఒక్కొక్కకుల సంఘానికి 10ఎకరాల భూమి, 10 కోట్ల బడ్జెట్ కేటాయిం చాలి. భూములు లేని బి.సి రైతులకు మూడు ఎకరాల భూమి ప్రభుత్వం మంజూరు చేయాలి. నామినేటెడ్ పోస్టులలో ఛైర్మన్లు, డైరెక్టర్లు, ఎమ్మెల్సీ, ఇతర పోస్టులలో బి.సిలకు 50శాతం పోస్టులు ఇచ్చేవిధంగా విధాన నిర్ణయాలు తీసుకోవాలి. కులాంతర వివా హాలు చేసుకునే దంపతులకు ఇచ్చే ప్రోత్సాహక పారితోషికం 10 వేల నుంచి రెండు లక్షలకు పెంచాలి. జూనియర్ అడ్వకేట్లకిచ్చే స్టైఫండును ఒక వెయ్యి నుంచి 10వేలకు పెంచాలి. డబుల్ బెడ్‌రూమ్ స్కీంలో బి.సిలకు జనాభా ప్రకారం 52శాతం కోటా ఇవ్వాలి. బిసి-కమిషనర్‌గా, ప్రిన్సిపల్ సెక్రటరీగా బి.సిలకు చెందిన వారినే నియమించాలి. సింగిల్ విండో ఎన్నికలలో బి.సిల కు 50శాతం రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి. ఎస్సీ,ఎస్టీ యాక్ట్ మాదిరిగా బిసి యాక్ట్ తీసుకురావాలి. బి.సిలకు సామాజిక భద్రత కల్పించాలి. రెసిడెన్షియల్ స్కూల్స్‌సొసైటీ సెక్రటరీగా ఐ.ఎ. ఎస్‌ని నియమించాలి. బి.సి వర్గానికి చెందిన వారినే నియమిం చాలి. ప్రభుత్వం ఇచ్చే ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ యంత్రాల సబ్సిడీ స్కీములతో బి.సిలకు 50 శాతం కోటా ఇవ్వాలి. కల్లుగీత వృత్తిని గీతా కార్పొరేషన్ పరిధిలోకి తీసుకురావాలి. 2014లో తొలగించిన 26 బి.సి కులాలను బి.సి జాబితాలో తిరిగి కలపాలి.

బి.సి కార్పొరేషన్లు-ఫెడరేషన్లు-ఆర్థికవిధానం

బి.సి కార్పొరేషన్‌కు ఏటా ఐదువేల కోట్లు కేటాయించాలి. పరిశ్రమలు,యంత్రాలు రావడంతో కులవృత్తులు దెబ్బతిన్నాయి. కులవృత్తులను కోల్పోయి వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించవలసిన అవసరం ఉంది. ఎమ్‌బిసి కార్పొరేషన్ కేటాయించిన వెయ్యి కోట్ల బడ్జెట్ వెంటనే విడుదల చేసి లబ్ధిదారులకు రుణాలు ఇవ్వాలి. రజక ఫెడరేషన్‌కు 250 కోట్లు, నాయి బ్రాహ్మణ ఫెడరేషన్‌కు 250 కోట్లు కేటాయించిన బడ్జెటునువెంటనే విడుదల చేయాలి. రుణాలు ఇవ్వాలి. బి.సి కులవృత్తుల ఫెడరేషన్లు దాదాపు 12 ఉన్నాయి. ఈ కులాల జనాభా నిష్పత్తిలో బడ్జెట్‌ల కేటాయింపులు చేయాలి. గీత కార్పొరేషన్‌కు రెండువేల కోట్ల నిధులు కేటాయించాలి. వడ్డెర ఫెడరేషన్‌కు 250కోట్ల నిధులు కేటాయించాలి. విశ్వబ్రాహ్మణ ఫెడరేషన్‌కు 500 కోట్ల నిధులు కుమ్మర/ శాలివాహన ఫెడరేషన్‌కు 250 కోట్ల నిధులు వాల్మీకి/బోయ ఫెడరేషన్‌కు 250 కోట్ల నిధులు దర్జీ ఫెడరేషన్‌కు 250 కోట్ల నిధులు కేటాయించాలి. దీనిని బి.సి కార్పొరేషన్ పరి ధిలోకి తీసుకురావాలి. నగర/ ఉప్పర ఫెడరేషన్‌కు రూ.250 కోట్ల నిధులు మేదర కార్పొరేషన్‌కు 250 కోట్ల నిధులు పూసల/క్రిష్ణబలిజ ఫెడరేషన్‌కు కోట్ల నిధులు బట్రాజు ఫెడరేషన్‌కు 250 కోట్లనిధులు కేటాయించాలి. సంచార జాతుల ఫెడరేషన్‌కు 250 కోట్లు, తదితర ఫెడరేషన్లకు జనాభా ప్రకారం నిధులు కేటా యించాలి.అరికటిక-కటిక కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 250 కోట్ల నిధులు కేటాయించాలి. మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రెండువేల కోట్లు కేటాయించాలి. అన్ని ఫెడరేషన్లకు ఛైర్మన్-పాలక మండళ్లను నియ మించాలి. కార్పొరేషన్ ద్వారా స్కీమును బట్టిరుణాలు పరిమితి పెంచడమే కాక మిని పరిశ్రమలు ఏర్పాటు చేసుకొనే విధంగా ఒక కోటి రూపాయల వరకు రుణం ఇచ్చే విధంగా పెంచాలి. బి.సి కార్పొరేష న్ ద్వారా ఫెడరేషన్ల ద్వారా ఇచ్చే రుణాలకు 90 శాతం సబ్సిడీతో లబ్ధిదారులకు నేరుగా రుణాలు మంజూరు చేయాలి. బి.సి ఫెడరేషన్ల ద్వారా ఇచ్చే గ్రూపు రుణాల విధానం రద్దు చేసి వ్యక్తిగత రుణం మంజూరు చేయాలి. గ్రూపురుణాల వలన సొసైటీ మధ్య ఏకాభిప్రాయం లేక గొడవలు, విభేదాలు ఏర్పడ్డాయి. వ్యక్తిగత రుణాలు ఇస్తే ఎవరికీ వారు రుణాలు వసూలు చేసే అవకాశం ఉంది. గ్రూపు రుణాల వాళ్ల ఏ ఒక్కరూ రుణాన్ని తిరిగి చెల్లించని యెడల అందరూ బాధ్యత వహించి నష్టపోవలసి వస్తుంది.

బి.సి స్టడీ సర్కిల్స్

బి.సి స్టడీ సర్కిల్స్‌కు పూర్తి వసతులతో ప్రతి జిల్లాలో స్వంత భవనాలు హాస్టళ్ల వసతి కల్పించాలి. బి.సి స్టడీసర్కిల్స్ అన్ని పోటీ పరీక్షలకు ప్రతి జిల్లాలో అభ్యర్థుల సంఖ్య పెంచి 10 బ్యాచ్‌లుగా కోచింగ్ ఇవ్వాలి. ముఖ్యంగా సివిల్స్‌తోపాటు గ్రూపు-1,గ్రూపు-2, గ్రూపు-3,టీచర్ పోస్టులు, పోలీసు, యస్.ఐ.,బ్యాంకింగు, పంచాయితీరాజ్ సెక్రటరీ, కేంద్ర సర్వీసు ఉద్యోగాలు తదితర అన్ని పోటీ పరీక్షలకు కోచింగు ఇవ్వాలి. బి.సి స్టడీ సర్కిళ్లలో నోటిఫికేషన్ జారీచేయకముందు నుండే రెగ్యులర్‌గా కోచింగ్ ఇచ్చే ఏవిధంగా బి.సి స్టడీ సర్కిల్స్ నియమ నిబంధనలు మార్చాలి. నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత సమయం సరిపోదు. పేరు పొందిన, మంచి ఉన్నత విద్యాప్రమాణాలుగల ప్రైవేట్ కోచింగ్ సెంటర్లను సెలెక్టు చేసి అందులో వివిధ ఉద్యగ పోటీ పరీక్షల కోచింగ్ తీసుకునే అభ్యర్థులకు ఫీజు-స్థిఫండు మంజూరు చేయాలి. డబ్బు దుర్వినియోగం జరగకుండా డబ్బును నేరుగా విద్యార్థి ఖాతాలో వేయాలి. సివిల్స్‌కు 500 మందిని ఎంపిక చేసి ఢిల్లీలో హైదరాబాద్‌లో పేరుగాంచిన స్టడీ సర్కిల్స్‌లో కోచింగ్ ఇప్పించాలి. కాలేజీ హాస్టల్ విద్యార్థులకు బి.సి స్టడీ సర్కిల్ ద్వారా స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు పెట్టించాలి. అలాగే కెరియల్ గైడెన్స్, పర్సనాలి టీ డెవలప్‌మెంట్, స్కిల్ డెవలప్‌మెంట్ క్లాసులు సెలవురోజులలో బోధించాలి. ఇంజనీరింగ్, యం.బి.ఎ, యం.సి.ఎ, ఫార్మసీ, పి.జి డిగ్రీ కోర్సులు చదివే విద్యార్థుల మొత్తం ఫీజులను ప్రభుత్వమే భరించాలి. ప్రభుత్వం విధించిన షరతులను ముఖ్యంగా పదివేల ర్యాంకు వరకు మొత్తం ఫీజులను చెల్లించి మిగతావారికి 35వేలు చెల్లిస్తామని నిబంధన తొలగించి గతంలో మాదిరిగా 2008లో స్కీము ప్రవేశపెట్టినప్పుడు ఉన్న మాదిరిగా స్కీమును యధాత థంగా అమలుచేయాలి. కాలేజీ విద్యార్థులు స్కాలర్ షిప్‌లకు ఫీజు లు రియంబర్స్‌మెంటు, హాస్టల్ అడ్మిషన్లకు ఇతర సౌకర్యాలకు విధించిన సంవత్సరానికి గరిష్ట ఆదాయ పరిమితిని నాలుగు లక్షలకు పెంచాలి.జనాభా నిష్పత్తిలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి నాలుగు బి.సి రెసిడెన్షియల్ పాఠశాలు ఏర్పాటు చేయాలి. అలాగే ఇప్పుడున్న వాటిని జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసి 50 బి.సి రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలి.ప్రభుత్వ పాఠ శాలస్థాయిలో చదివే విద్యార్థులకు అర్హులందరికీ నెలకు రూ. 500 చొప్పున స్కాలర్‌షిప్ మంజూరు చేయాలి. దీనిమూలంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. జాతీయ స్థాయి ఐఐటీ, ఐఐయం, ఎన్‌ఐటీ కోర్సులు చదివే బి.సి విద్యార్థులకు ఫీజుల రియంబర్స్ మెంట్ మంజూరు చేయాలి. ప్రభుత్వ కాలేజీ హాస్టల్స్‌కు, యూనివర్శిటీ హాస్టల్స్‌కు గతంలోరెండువేల సంవత్సరం వరకు కొనసాగిన పాకెట్ మనీ స్కీము పునరుద్ధరించి నెలకు బాలికలకు రూ.600లు,బాలురకు రూ.500లచొప్పున మంజూరు చేయాలి. రాష్ట్రంలోని 251బి.సి కాలేజీ హాస్టళ్లకు అలాగే 132 బి.సి రెసిడెన్షియల్‌కు స్వంత భవనాలు నిర్మించాలి.కాలేజీ హాస్టళ్లలో సీట్లు దొరకక విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, వరంగల్, నల్గొండ, తదితర పట్టణాలలో 80 కాలేజీ హాస్టళ్లు ప్రారంభించాలి. పాఠశాల హాస్టళ్లల్లో కూడా కా లేజీ విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వాలి. చాలా చోట్ల కాలేజీ హాస్టళ్లు లేవు.పాఠశాల హాస్టళ్లు ఉన్నందున కాలేజీ హాస్టళ్లుగామార్చాలి. ఫీజు లరియంబర్స్‌మెంట్‌కు విధించిన షరతులు హాస్టల్ అడ్మిషన్లకు పెట్ట రాదు.కొన్ని సందర్భాల్లో కొన్నికాలేజీలలో పేదవారికి కాలేజీ యాజ మాన్యాలు ఉచితంగా యాజమాన్య కోటా ప్రకారం అడ్మిషన్లు ఇస్తు న్నారు. కాని హాస్టల్ సీట్లు ఇవ్వడం లేదు. ప్రభుత్వం విధించిన ఆదాయ పరిమితి లోబడి ఉన్న వారికి హాస్టల్ అడ్మిషన్లు ఇవ్వాలి. కాలేజీ హాస్టళ్లకు వందలాది విద్యార్థులున్నా ముగ్గురు వర్గర్లనే పెట్టారు. ప్రతి హాస్టల్‌కు నాలుగు పోస్టులు మంజూరు చేయాలి. వందమంది దాటితే ప్రతి 25 మంది విద్యార్థులకు ఒక వర్గర్‌ను పెంచాలి. దీనిపై ఒక విధాననిర్ణయం తీసుకోవాలి.బి.సికాలేజీ, పాఠ శాల హాస్టళ్లకు, రెసిడెన్షియల్ పాఠశాలలకు నాన్-టీచింగ్ పోస్టుల కు ఔట్‌సోర్సింగ్ పద్ధతిపై వర్కర్లను నియంచడాన్నిరద్దు చేసి శాశ్వ త ప్రాతిపదికగా ఉద్యోగాలు భర్తీచేయాలి. ఇప్పుడు పనిచేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయాలి. బి.సి కాలేజీ హాస్టల్ వార్డెన్ పోస్టుల ను గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1గా అప్‌గ్రేడ్ చేయాలి. కాలేజీ హాస్టళ్లలో పి.జి కోర్సులు వృత్తి విద్యాకోర్సులు చదివే విద్యార్థుల హాస్టళ్ల నిర్వహణ చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. అప్‌గ్రేడ్ చేస్తే వార్డెన్లు ఉద్యోగం చేయడానికి ముందుకు వస్తారు. ఖాళీగా ఉన్న వార్డెన్ల-వర్కర్ల పోస్టులను వెంటనేభర్తీ చేయాలి. బి.సి రెసిడె న్షియల్ పాఠశాలలకు హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో ఉన్న మూసివేసిన ఇంజనీరింగ్ కాలేజీ భవనాలను కొనుగోలు చేయాలి. కాలేజీ హాస్టళ్ల నిర్మాణానికి హైదరాబాద్‌లో ప్రభుత్వ/ ఎయిడెడ్ కాలేజీలు/ పాఠశాలల ప్రాంగణంలో స్థలాలు తీసుకొని స్వంత భవనాలు నిర్మించాలి. బి.సి రెసిడెన్షియల్ పాఠశాలలో పనిచేస్తున్న 44మందికాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులరైజ్‌చేయాలి. విద్యా, ఉద్యోగ పోటీ పరీక్ష లలో మార్కులు, వయస్సు, ఇతర అర్హతలు, రాయితీలు ఎస్సీ, ఎస్టీలతో సమానంగా ఉండాలి.ముఖ్యమైన పోస్టింగ్స్‌లలో ఎస్.ఐ, సి.ఐ, ఎస్.పి కలెక్టర్, కమిషనర్స్, ఇతర ఉన్నతాధికారుల పోస్టులలో బి.సిలకు 50 శాతం కోటా ఇవ్వాలి. బి.సిలకు ప్రాధాన్యత లేని పోస్టులు ఇస్తున్నారు. పైన పేర్కొన్న న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. ❐

(రచయిత: అధ్యక్షులు జాతీయ బి.సి సంక్షేమ సంఘం)

“చట్టసభల సభ్యుల అనర్హతపై నిర్ణయం ఆలస్యమైతే ఫిరాయింపుల నిరోధక చట్టం లక్ష్యాన్ని దెబ్బతీసినట్లే.”

■ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు



“కులాలు లేని సమాజాన్ని నిర్మించాలని అంబేద్కర్ ప్రయత్నించారు. ఆయన ఆశయాన్ని సాధించేందుకు ప్రతిఒక్కరూ సోపలిస్టు కావాలి.”

■ కేంద్ర మాజీ మంత్రి ఎన్.జైపాల్‌రెడ్డి



బాలప్రాయమైనా క్షమించరాని నేరాలు

దొరయ్య

పదెనిమిదేళ్లలోపు వారంతా బాలలే అని 2000 సంవత్సరం నాటి బాలల న్యాయచట్టం నేరాలకు పాల్పడే పిల్లలను బాలన్యాయపీఠం విచారించాలని నిర్దేశిస్తోంది. నేర తీవ్రతను బట్టి భారతీయ శిక్షాస్మృతి ప్రకారం వయోజనులకు మరణశిక్ష, యావజ్జీవ కారాగారం వంటివి విధిస్తున్నా బాల నేరస్థులకు అవే మాత్రం వర్తించవని వారికి గరిష్ట నిర్బంధకాలం మూడేళ్లేనని,ఆచట్టం స్పష్టీకరిస్తోంది.అయితే బాలలైనా వారు చేస్తున్న నేరాలు హేయంగా క్రూరంగా ఉంటున్నాయి. నైజీరియా వంటి దేశాల్లో బాలలను ఉగ్రవాద సంస్థలు తమ క్రూర త్వాలకు సమిధులుగా వాడుకొంటున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఘోరనేరాలకు పాల్పడిన బాలలకు శిక్ష కనీసం అన్న పరిధి నుంచి తప్పించి కఠిన శిక్షపడేలా చట్టంసవరించాల్సిన అవసరం ఉందన్న వాదన వినిపిస్తోంది. 2012 డిసెంబరులో దేశ రాజధాని ఢిల్లీ నిర్భయ ఘోరకలిలో అమానుషనేరానికి ఒడిగట్టింది ఆరుగురు కాగా వారిలో మైనారిటీ తీరని బాలుడు ఒక రుండడం, అతగాడికి బాలల న్యాయస్థానం సంస్కరణశాలలో మూడేళ్ల నిర్బంధం విధించడం సంచలనం సృష్టించింది.నిర్భయలో న్యాయంజరిగేలా చట్టం సవర ణలు చేయాల్సి ఉందన్న వాదనలు ఒకవంక, బాలల హక్కుల పరిరక్షణలో రాజీపడరాదన్న ప్రతిపాదనలు మరోవంక న్యాయ మీ మాంసను రేకెత్తిస్తున్న వేళల్లో హేయనేరాల విషయం లో 16 నుంచి 18 ఏళ్లలోపు పిల్లలను పెద్దవాళ్ల కిందే పరిగణించా లన్న కీలకప్రతిపాదనకు మోడీ ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. నేరాల్లో నిందితుల తీవ్రత చూడాలా వయస్సు బట్టి వారు నేరస్థు లా కాదా అన్నది నిర్ణయించాలా?అని 2013 ఫిబ్రవరిలో సుప్రీం ధర్మాసనమే మల్లగుల్లాలు పడింది.

ఇక నుంచి అత్యాచారం,హత్యవంటి నేరాలకు 16-18 ఏళ్లలోపు పిల్లలు పాల్పడితే తెలిసీ తెలియని బాలలుగా వారు నేరానికి పాల్పడ్డారా? అన్నీ తెలిసే పెద్దలుగా హేయానికి సమకట్టారా అన్నది బాలల న్యాయస్థానమే తేల్చవలసి ఉంటుంది.నిర్భయకేసులో నింది తులైన బాలునికికనిష్ట శిక్షపడడం పై దాఖలైన అప్పిళ్లను రెండేళ్ల క్రితం సుప్రీం ధర్మాసనం కొట్టేసింది. బాలలు, పెద్దల మధ్య 18 ఏళ్ల వయస్సును విభజన రేఖగాచట్టం నిర్ణయించి రాజ్యాంగబద్ధంగా సమ్మతించినప్పుడు దానిపై న్యాయస్థానాల్లో విచారణకు తావుండదని న్యాయ మూర్తులు నాడు స్పష్టీకరించారు.బాలనేరస్తులుగా చట్టబద్ధరక్షణలుపొందుతున్న తీరునుప్రశ్నించిన సర్వోన్నత న్యాయ స్థానం సంబంధి త చట్టాన్ని పునస్సమీక్షించాలని తర్వాత కేంద్రానికి సూచించింది. నైజీరియా వంటి దేశాల్లోని ఉగ్రవాద సంస్థలు తమ హింసా కార్యకలాపాలకు బాలలను సాధనాలుగా చేసుకొంటున్నాయి. మొత్తం మీద 1.3 మిలియన్ బాలలు నిర్వాసితులు కాగా వారిలో ఎక్కువ సంఖ్యలో ఉగ్రవాదసంస్థలు హింసాకాండకు ఉపయోగించుకోవడం హేయమైన చర్య. ఇది ఇలావుండగా మనదేశంలో బాల నేరస్థులసంఖ్య పెరిగిపోడానికి కారణం వారు పెరిగిన వాతావరణం, వారిని పెంచి పెద్దచేసిన తల్లిదండ్రుల నిర్లక్ష్యం. దీనికితోడు బాలలు విచ్చలవిడి జల్సాలకు అలవాటుపడడం ఇవన్నీ బాలల్లో నేరప్రవృత్తి ని పెంచుతున్నాయి.

2012లో బాలనేరస్తులు చేసిన అత్యాచారాల సంఖ్య 1316, మరుసటి ఏడు 2074కు పెరిగాయి. 2003లో మైనర్లు హత్యలు 465, పదేళ్లలో అవి వెయ్యి దాటిపోయాయి. కఠినశిక్షలు అమలులోకి వచ్చినా ఈ నేరాలు తగ్గుతాయా లేదా అన్నది వాదన. మొత్తం బాలనేరస్థుల్లో మూడింట రెండొంతుల మంది 15-18 ఏళ్లలోపు వారేనని గణాంకాలు నిర్ధారిస్తున్నాయి. 2005 నుంచి బాలనేరగాళ్లకు మరణశిక్షలను ఆపేసిన అమెరికాలోనూ తీవ్ర నేరాలకు యావజ్జీవ శిక్షలను విధిస్తున్నాయి. 13-16ఏళ్ల మధ్య వయస్సులో నేరాలకు పాల్పడితే పెద్దల మాదిరిగానే విచారించి వారితో పోలిస్తేసగం శిక్షతో ఫ్రాన్స్ సరిపుచ్చుతోంది. ❐

అణుశక్తి లేకుంటే దేశ రక్షణ అసాధ్యం

కనుకుల యాదగిరి రెడ్డి

దేశరక్షణకు అణుశక్తి చాలాఅవసరం.అప్పుడే పొరుగునున్న శత్రుదేశాల దురాక్రమణ చర్యలను నిర్మూలించగలం. అందుకనే శక్తివంతమైన అణుబాంబులను పరీక్షించడం మనదేశంలో దాదాపు 20 ఏళ్ల క్రితమే ప్రారంభమయింది. అణ్వాస్త్రాన్ని తయారు చేయాలా వద్దా అన్న సంశయం 1969ప్రాంతంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీకి కలిగింది. 'వాదనా పటిమ వాదించిన వ్యక్తి బలం మీద ఆధారపడి ఉంటుంది. అదే బలహీనుడి మాటలు అర్థం లేని ప్రేలాపనలుగా అపహాస్యం కావడమేకాక, అవతలి వారిని చిరెత్తిస్తాయి' అని ఆనాటి ప్రధాన కార్యదర్శి పిఎన్ హస్కర్ చెప్పినమాట ఇందిరకు ప్రోత్సాహకర దిశలైపు ప్రేరణ కలిగించింది. ఆ తరువాత ఇందిర ఇక తిరిగి వెనుక చూడలేదు. అణుబాంబుల తయారీకి 1974లో అనుమతించారు. అప్పటి నుంచి అణుపరీక్షలు కొనసాగాయి.

నిజానికి అణుబాంబులు, క్షిపణులు, యుద్ధవిమానాలు, జలాంతర్గాములు, యుద్ధనౌకలు మొదలగునవి మనదేశానికి అత్యంత అవసరం. యుద్ధం మరీ అవసరమైనప్పుడు ఇక తప్పదు అని దృఢ నిర్ణయం తీసుకొన్నప్పుడు మాత్రమేచేయాలి. అయితే ఆయు ధాలు మాత్రం అన్ని వేళలా అనివార్యంగా ఉండాలి. ఈ విషయా నికి సంబంధించి మహాభారత యుద్ధ సమయంలో శ్రీకృష్ణుడు అర్జునుడికి చెప్పింది ఏమిటో ఒకసారి గుర్తు చేసుకుందాం. 'ఆయుధం లేనివారిని ఎవరూ గౌరవించరు,చివరికి బంధుమిత్రులు కూడా పట్టించుకోరు. అలాగే బలం లేనివాడి మాటని ఎవరూ వినరు. అందుకే ముందు నీవు ఆయుధం ధరించి, నీ అంబులపొదిలో ఆయుధాలు ఉండనివ్వు' అని హితబోధ చేశాడు. ఇక ఆ తరువాత

విశాఖ ఎంపీలు దాక్కుంటే సరిపోతుందా?

- టిడిపి, బిజెపి, వైఎస్సార్సీ నేతలెవరైనా మృతుడి కుటుంబాన్ని పరామర్శించారా?

- నేనెవరికీ భయపడను... డిసిఐ ఉద్యోగులకు అండగా ఉంటా: పవన్ కల్యాణ్



బుధవారం విశాఖలో మాట్లాడుతున్న జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, పక్కన మృతుడు వెంకటేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

విశాఖపట్నం, డిసెంబరు 6, ప్రభాతవార్త: డిసిఐ కంభంపాటి హరిబాబు, అనకాపల్లి ఎంపి ముత్తం శెట్టి శ్రీనివాసరావులు స్పందిస్తారని భావించానని, కానీ వారు దాక్కోవడం తనకు మరింత బాధ కలిగించిందన్నారు. వారు బాధ్యతల నుంచి తప్పుకున్నా.. నేనుమాత్రం మీ సమస్యలను వదలనన్నారు. దానికి కారణం ఏరోజైతే ఓట్లకోసం మీ చెంత కొచ్చానో ఆ చిత్తపుద్ధితోనే డిసిఐ సమస్యను పరిష్కారమార్గం వైపు నడిపిస్తానన్నారు. ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ పూర్వకంగా ఇక్కడి సమస్యను తెలియపరుస్తున్నానని దానిపై వచ్చే స్పందనను బట్టి తన భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని బిజెపి అధిస్టానానికి చెప్పకనే చెప్పారు. ఉద్యోగులు తనపై వేసిన భారం తాను మోయగలనన్న ధైర్యం తన పుట్టుకలోనే ఉందన్నారు. ప్రజలకోసం అవసరమైతే తన ప్రాణాలనుకూడా పణంగాపెడతానన్నారు. పవన్ న్యాయం చేస్తాడని మీరు నమ్మారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయబోనన్నారు. ప్రజాప్రతినిధులు ఎన్నికైన వెంటనే రాజ్యాంగంలో ప్రమాణంచేసి ప్రజా సమస్యలను తుంగలో తొక్కడం పరిపాటిగా మారిందన్నారు. భారతీయ జనతా పార్టీ ఈ సమస్యను పరిష్కరించకపోతే.. విశాఖలో ఓటు హక్కు లేదని స్పష్టం చేశారు. 2019లో మళ్లీ తెలుగుదేశం పార్టీగానీ, బిజెపిగానీ ఓట్లు అడగాలంటే సిగ్గుపడాల్సిన పరిస్థితి నూటికి నూరు శాతం ఉందని అందుకు ప్రజలకు వారుచేస్తున్న అన్యాయాలే కారణమన్నారు. ఏ పార్టీ అయితే ప్రజా సమస్యలపై స్పందిస్తుందో ఆ పార్టీకి మాత్రమే తన మద్దతు ఉంటుందన్నారు. తాను కడుపు మండి మాట్లాడుతున్నానని ఇది ప్రజలు గుర్తించాలన్నారు. రాష్ట్రం విడిపోవడం ఎంతో బాధను మిగిలించిందని ఆ విభజన సమస్యలు ఇప్పటికీ వెంటాడుతునే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి విభజన సమస్యలపై పూర్తిస్థాయిలో దృష్టిపెట్టలేదన్నారు. అనేక పర్యాయాలు తాను ముఖ్యమంత్రిని, కేంద్ర మంత్రులను కలిసినా, ప్రధానితో చర్చించినా తాను ఏ పార్టీ పక్షపాతిని కాదన్నారు. పూర్తిగా తెలుగు రాష్ట్రాల ప్రజలపక్షంగా గుర్తించాలన్నారు. భారత దేశానికి బలమైన నాయకులు కావాలని అది ఏ పార్టీకి చెందిన నేతలైనా స్వాగతించాలన్నారు. ఒక సినిమాకి సంబంధించి సెన్సార్ సమస్యలు వచ్చినా తాను నాయకులను సహాయం చేయమని కోరలేదని ఒకే ఒక సమస్యను వారి దృష్టికి తీసుకు వెళుతున్నానని అదీ కూడా డిసిఐ సమస్య అన్నారు. దీనిపై స్పందించకపోతే.. తాను ఏవిధంగా స్పందిస్తానన్నది త్వరలోనే చూస్తారని ఆయన హెచ్చరించారు. ఈరోజు డిసిఐ.. అవసరమైతే స్టీల్‌ప్లాంట్, ఎయిర్ ఇండియాలను కూడా ప్రైవేటీకరణ చేస్తారని ఆయన ఎద్దేవా చేశారు. మృతుడు వెంకటేష్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని తక్షణమే ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే డిసిఐ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని దీనిపై ప్రత్యక్షంగా 1500 మంది ఉద్యోగులు, పరోక్షంగా 5 వేల మంది కార్మికులు ఆధారపడి బతుకుతున్నారన్నారు. అంతకుముందు పవన్ కల్యాణ్ డిసిఐ ఉద్యోగులతో సుమారు అరగంట పాటు చర్చించిన ఆయన ఎట్టి పరిస్థితుల్లోనూ వేదనకు గురికావద్దని కొంత సమయంపట్టినా.. కేంద్రం దిగివస్తుందన్నారు. తాను కడుపు మండి మాట్లాడుతున్న ఈ మాటలకు అటు బిజెపి, ఇటు టిడిపి నాయకులుగాని ఏమీచేయలేరన్నది గుర్తించుకోవాలన్నారు. పవన్ సహనాన్నిమాత్రం పరీక్షించవద్దన్నారు. ముఖ్యంగా వైఎస్సార్సీ అధినేత జగన్ ఇటువంటి సందర్భాల్లోనే ప్రజలకు అండగా ఉండాలని, అంతేగానీ పదవులకోసం పాకులాడ కూడదన్నారు. తనకు అధికార దాహం లేదని, తన జీవితం ప్రజలకే అంకితమన్నారు. నా అడుగు ముందుకు వేశాను, మీ అందరూ కదిలి రండంటూ వివిధ పార్టీల నాయకులకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా డిసిఐ టాప్ 10లో ఉందని, అటువంటి సంస్థను ప్రైవేటీకరణ చేస్తే సహించేది లేదన్నారు. తన కుటుంబాన్ని కూడా ఏ రోజూ వేనకేసుకురాలేదని ఈరోజు తాను ప్రజలకోసం మాత్రమే ప్రజల మనిషిగా జనసేన పనిచేస్తుందన్నారు. ఈరోజు మృతుడు వెంకటేష్ తల్లిదండ్రులన్న మాటలు తనను కదిలించి వేశాయన్నారు. బిడ్డ తమ కుతలకొరివి పెడతాడని భావించామని.. ఐతే అందుకు విరుద్ధంగా ఎదిగొచ్చిన బిడ్డను కోల్పోయి తానే చితికి నిప్పంటించడం బాధను కలిగించిందని ఆ తండ్రి అన్నమాటలు ప్రభుత్వాలకు కనువిప్పు కావాలన్నారు.

భవానీ దీక్షల విరమణకు ఏర్పాట్లు షురూ

గిరి ప్రదక్షణలకు మార్గం సుగమం



బుధవారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతున్న ఇఒ సూర్యకుమారి, చైర్మన్ గౌరంగబాబు

విజయవాడ (ఇంద్రకీలాద్రి), డిసెంబరు 6, ప్రభాతవార్త: 10 నుండి 14 వరకు జరిగే భవానీ దీక్షల విరమణకు శ్రీ కనకదుర్గ మల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఇఒ ఎ.సూర్యకుమారి, చైర్మన్ గౌరంగబాబులు సంయుక్తంగా ప్రకటించారు. బుధవారం విజయవాడ ఇఒ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మొదటి రోజు ఉదయం 6.50లకు అగ్ని ప్రతిష్టాపన అనంతరం భవానీలను దర్శనానికి అనుమతిస్తామన్నారు. గిరి ప్రదక్షిణకోసం ఇప్పటికే ట్రైలర్స్ వేశామని, మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ తదితర శాఖలతో కలిసి పలు ఏర్పాట్లు చేసినట్లు ఇఒ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం మంచినీరు, టాయిలెట్లు, కేశఖండన శాలలు, స్నానఘాట్ల వద్ద బట్టలు మార్చుకునే గదులు ఏర్పాటు చేశామన్నారు. కనకదుర్గానగర్‌లో లడ్డు విక్రయాల కేంద్రాలు, సీతమ్మవారి పాదాల వద్ద కేశఖండనశాల ఏర్పాటు చేశామన్నారు. మాల విసర్జించినవారు ఘాట్లలో విసర్జించిన దుస్తులను పారవేయకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డస్ట్‌బిన్లలో పడేయాలని తెలిపారు. వెయ్యి మంది సిబ్బందితో పారిశుద్ధ్యం నిర్వహించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఘాట్ మార్గంలో ఏర్పాటు చేసిన క్యూలైన్ల ద్వారా మాత్రమే భక్తులను, భవానీలను అమ్మవారి దర్శనానికి అనుమతిస్తామని, ఇఒ, చైర్మన్ తెలిపారు. లిఫ్ట్‌మార్గంలో ఎట్టి పరిస్థితుల్లోనూ దర్శనానికి భక్తులు రావద్దని వారు విజ్ఞప్తి చేశారు. నడవలేనివారు, వికలాంగులు అర్జునవీధి గుండా బ్యాటరీకార్లలో దర్శనానికి అనుమతిస్తామన్నారు. భవానీల సౌకర్యార్థం ఇరుముడి పాయింట్లు, హోమగుండాలు ఏర్పాటు చేశామన్నారు. నూతనంగా నిర్మించిన సివిరెడ్డి ఛారిటీస్ ప్రాంగణంలో భవానీలకు విడిది సౌకర్యం కల్పించామన్నారు.

గృహ నిర్మాణాల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

ఫిబ్రవరి నాటికి ఐఏవై ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి: సిఎస్



బుధవారం సచివాలయంలో అధికారులతో మాట్లాడుతున్న సిఎస్ దినేశ్‌కుమార్

అమరావతి, డిసెంబరు 6, ప్రభాతవార్త: రాష్ట్రంలో అమలు చేస్తున్న ఎన్టీఆర్ రూరల్, గ్రామీణ గృహ నిర్మాణ కార్యక్రమాల్లో నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయని అధికారులు, సిబ్బందిని ఎంతమాత్రం ఉపేక్షించేది లేదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. గ్రామీణ గృహ నిర్మాణ కార్యక్రమంపై బుధవారం సచివాలయంలో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఎన్టీఆర్ రూరల్, గ్రామీణ మరియు ప్రధాన మంత్రి ఆవాస యోజన పథకాల కింద గృహ నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం వద్ద పెద్దఎత్తున నిధులు అందుబాటులో ఉన్నాయని వాటిని సక్రమంగా వినియోగించుకునేందుకు వీలుగా ఆయా పథకాల కింద మంజూరైన గృహాలను లక్ష్యాలకు అనుగుణంగా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణశాఖలో పనులు సక్రమంగా జరగకుంటే ఎంత మాత్రం ప్రేక్షకపాత్ర వహించ వద్దని సరిగా పనిచేయని ఒకరిద్దరు అధికారులు లేదా ఇంజనీర్లపై చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ యండి కాంతిలాల్ దండేకు సిఎస్ స్పష్టం చేశారు. స్వంత ఇళ్లు లేని ప్రతిఒక్కరికీ ఇళ్లు నిర్మించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందరికీ ఇళ్లు కార్యక్రమాన్ని పెద్దఎత్తున అమలు చేస్తున్న నేపథ్యంలో వివిధ పథకాల కింద మంజూరైన ఇళ్లన్నిటినీ నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రానున్న మూడు మాసాలు నెలకొకసారి జిల్లా కలెక్టర్లు, పిడిలతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో గృహనిర్మాణ సంస్థ ఎస్ఇలు ఆర్ శ్రీరాములు, మల్లిఖార్జునరావు, వెంకటరెడ్డిలు, ఇఇలు తదితరులు పాల్గొన్నారు.

రూ. 35 వేల కోట్లతో సిరివాల్ టెక్ టెక్నాలజీతో

పేదలకు గృహాలు: మంత్రి నారాయణ



శ్రీకాళహస్తిలో ఎన్‌టిఆర్ గృహకల్పకు శంకుస్థాపన శిలాఫలకంను ఆవిష్కరిస్తున్న మంత్రి నారాయణ

శ్రీకాళహస్తి, డిసెంబరు 6, ప్రభాతవార్త: రాష్ట్రంలో నిరుపేదల సొంతింటి కల నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ. 35వేల కోట్లతో గృహసముదాయాల నిర్మాణాన్ని చేపట్టారని మున్సిపల్‌శాఖ మంత్రి పి. నారాయణ అన్నారు. శ్రీకాళహస్తిలో బుధవారం సాయంత్రం ఎన్‌టిఆర్ గృహకల్ప సముదాయాల మొదటి విడతకు భూమి పూజను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి నారాయణ ముఖ్యఅతిధిగా విచ్చేసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటి విడతలో మంజూరైన 2916 ఇళ్ళకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి శంకుస్థాపన కార్యక్రమాలను మాజీ మంత్రి బొజ్జలగోపాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి నారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదలు కలలుకనే సొంతిళ్ళు వారి కలలకు సాకారం చేసే విధంగా ఎంత ఖర్చు అయినా వెనుకాడకుండా గృహ సముదాయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. దేశంలోనే ఇలాంటి గృహ నిర్మాణం జరగడం లేదన్నారు. నెల్లూరుతో సహా రాష్ట్రంలో వివిధ మున్సిపాలిటీల్లో అమలు జరుగుతున్న గృహ నిర్మాణాల ప్రారంభోత్సవాలను సంక్రాంతి నాటికి, ఉగాదికి సంబరాలతో పేదలు ప్రారంభోత్సవాలు చేసుకోనున్నారని మంత్రి నారాయణ అన్నారు. రాష్ట్రంలో రూ. 35వేల కోట్లతో సిరివాల్ టెక్నాలజీతో ఇళ్ళు నిర్మాణం శరవేగంగా సాగుతున్నట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వం 5లక్షల ఇళ్ళు మంజూరు చేసిందని పేర్కొన్నారు. గ్రేట్ కమ్యూనిటీ నివాస సముదాయాలుగా ఎన్‌టిఆర్ గృహ కల్ప సముదాయాలను తీర్చిదిద్దే విధంగా ఖర్చుకు వెనుకాడకుండా హైక్వాలిటీతో నిర్మాణాలు సాగిస్తున్నామని మంత్రి నారాయణ వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆర్థిక కష్టాలు ఎన్ని వున్నప్పటికీ ప్రతి పేదవాని కలలు కంటున్న సొంతింటి కలను సాకారం చేసే విధంగా వుండాలని, ఆ ఇళ్ళు సింగపూర్, మలేషియా వంటి దేశాల్లో అత్యాధునిక పద్ధతిలో నిర్మించిన గృహ సముదాయాలను తలపించే విధంగా వుండాలని, ఆ రిచ్‌నెస్, క్వాలిటీ వుండేలా చేసేందుకు ముఖ్యమంత్రి ఎంతో శ్రద్ధ కనబర్చుతున్నారని, ఇందుకు మనమందరం ముఖ్యమంత్రికి రుణపడి వుండాలన్నారు. తమ ప్రభుత్వంపేదల కలను సాకారం చేస్తూ ప్రతి మూడు నెలలకు ఒకసారి పూర్తి చేసిన ఇళ్ళను లబ్దిదారులకు అందిస్తూ 2019 సంక్రాంతినాటికి రాష్ట్రంలోని ప్రతి నిరుపేదల కుటుంబంకు సొంతింటి కలను సాకారం చేయనున్నామని మంత్రి నారాయణ ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి, శ్రీకాళహస్తి శాసనసభ్యులు గోపాలకృష్ణారెడ్డి, పరసారత్నం, మున్సిపల్ ఇన్‌చార్జి ఛైర్మన్ పార్థసారధి, తుడా ఛైర్మన్ నరసింహయాదవ్, శాఫ్ మాజీ ఛైర్మన్ మోహన్, మాజీ ట్రస్టుబోర్డు ఛైర్మన్లు శ్రీరామ్మూర్తి, గురవయ్యనాయుడు, సుధీర్‌రెడ్డి, డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

12 నుండి ఆలిండియా అథ్లెటిక్స్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబరు 6, ప్రభాతవార్త: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వేదికగా ఈనెల 12 నుండి 16వరకు ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ అథ్లెటిక్స్ పోటీలు జరుగనున్నాయి. పోటీల నిర్వహణపై బుధవారం వైస్ చాన్సలర్ ఆచార్య రాజేంద్రప్రసాద్, పోటీల నిర్వహణా డైరెక్టర్ ప్రొఫెసర్ కిషోర్, నిరా ్వహక కార్యదర్శి డాక్టర్ పాల్‌కుమార్‌లు విలేకరుల సమావేశ లో అథ్లెటిక్స్ నిర్వహణపై వివరాలు వెల్లడించారు. ఆల్ ఇండియా యూనివర్సిటీస్ ఆదేశాల మేరకు నిర్వహించే ఇ అథ్లెటిక్స్‌కు 275యూనివర్సిటీల నుండి అథ్లెటిక్స్ జట్లు (మెన్ ఖీ ఉమెన్) రానున్నాయని తెలిపారు. అథ్లెట్‌లకు రవాణా, వసతి, భోజన సౌకర్యాలను అందిస్తున్నామన్నారు. ఆలిండియా క్రీడల నిర్వహణ ఏఎన్‌యుకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని, ఇక్కడ ఉన్న అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు, సౌకర్యాలతో భావి భారత అథ్లెట్‌లు తమ ప్రతిభను నిరూపించుకోనున్నారన్నారు. అర్జున అవార్డీ పి.టి.ఉషా ఈపోటీలకు తన జట్టుతో రానున్నారని చెప్పారు. 23ఈవెంట్‌లలో 3వేల మంది అథ్లెట్‌లు పాల్గొంటారని, వీరికి ఇక్కడి ఏఎన్‌యు బాలబాలిక వసతిగృహాల్లో వసతి సౌకర్యం కల్పిస్తామని వివరించారు.

ఎపి జెఎసిలోకి పలు కాలేజ్ అసోసియేషన్లు

విజయవాడ సిటీ, డిసెంబరు 6, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, విశ్రాంతి ఉద్యోగుల సమస్యలపై అమరావతి జెఎసి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు స్పందిస్తున్న తీరు, త్వరితంగా వారి సమస్యలను పరిష్కరిస్తున్న వైనం గమనించిన పలు ఉద్యోగ సంఘాలు జెఎసి అమరావతిలో చేరారు. బుధవారం ప్రభుత్వ కాలేజ్ బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బందిలకు చెందిన 5 సంఘాలు అమరావతి జెఎసిలో చేరారు. ఈ సందర్భంగా బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బోదన, భోధనేతర సిబ్బందికి వెంటనే హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. ఎయిడెడ్ విద్యాసంస్థల్లో పనిచేసే సిబ్బందికి నవంబర్ 27న ఇచ్చిన 186 ఉత్తర్వుల ప్రకారం, ఆర్థిక, అర్థవేతన సెలవులు నగదుగా మార్చుకునే విధానం సవరించి మే 4 2010 నుండి అమలు చేసేలా ఉత్తర్వులివ్వాలన్నారు. ఎయిడెడ్ సంస్థల్లో పనిచేస్తూ చనిపోయిన వారి కుటుంబసభ్యులకు కారుణ్య నియామకాలివ్వాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న లైబ్రేరియన్‌లకు అదేశాలలో పదోన్నతులివ్వాలని, ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లలోని మహిళా లైబ్రేరియన్లకు మహిళా అధ్యాపకులతో సమానంగా 5 రోజుల ప్రత్యేక సెలవుల మంజూరు తదితర డిమాండ్లను ప్రభుత్వాన్ని చేశారు. వాటి అమలుకు తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.



బొప్పరాజుకు పుష్పగుచ్ఛమిస్తున్న కళాశాలల అసోసియేషన్ సభ్యులు

డ్వామాలో భారీ కుంభకోణం

- కోటి రూపాయలకు పైగా వసూళ్లు

- పాత తేదీలతో బదలీలు, పదోన్నతులు

- గత రెండు రోజులుగా గుట్టు చప్పుడు కాకుండా నిర్ణయాలు

- బదలీ అయిన ఓ జిల్లా అధికారే సూత్రధారి



అనంతపురం, డిసెంబరు 6, ప్రభాతవార్త ప్రతినిధి: జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా)లో భారీ కుంభకోణం చోటు చేసుకున్నట్లు ఆరోపణలువస్తున్నాయి. రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ అనుమతి ఇవ్వనప్పటికి.. డ్వామా నుండి బయటకు ఇటీవల బదిలీ అయిన ఓ జిల్లా అధికారి అడ్డు, అదుపు లేకుండా పాతతేదీలో వేసి పదోన్నతలు, బదిలీల ప్రక్రియ గత రెండు,మూడు రోజులుగా రహస్యప్రదేశాల్లో చేపట్టినట్లు సమాచారం.ఎక్కువగా ఫీల్ట్ అసిస్టెంట్లను టెక్నికల్ అసిస్టెంట్లుగా పదోన్నతలు కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్లు సమాచారం. దాదాపు కోటి రూపాయల వరకు సిబ్బందితో ఇందుకు కోసం వసూలు చేసినట్లు ఆరోపణలు మొదుగూ వినిపిస్తున్నాయి.ఇటీవలే డ్వామా పీడీగా జ్యోతి బస్సు కొత్తగా బాధ్యతలు చేపట్టారు. ఆయనకు బాధ్యతలు అప్పగించకుండా అడ్డుకోవాలని ప్రయత్నించారు. చివరకు ఆదివారమైనా నూతన బాధ్యతలు చేపట్టాడు. నూతన పీడీ జ్యోతిబసు, డ్వామా తరుపున ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని యోచిస్తున్నాడు. ఈనేపథ్యంలో ఆయనకు తెలియకుండానే డ్వామాలో జిల్లా అధికారిగా మొన్నటి వరకు విధులు నిర్వహించిన ఓ అధికారి సాంకేతిక సిబ్బంది, ఫీల్ట్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లును పర్మనెంట్ చేసే పేరుతో నియామక ఉత్తర్వులు, బదిలీ ఉత్తర్వులు ఇస్తానంటూ డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం. జిల్లాలో డ్వామా తరుపున జిల్లాలోని వివిధ మండలాల్లో 98మంది కాంట్రాక్ట్ పద్ధతి కింది సాంకేతిక సిబ్బంది పని చేస్తున్నారు. ఆరు నెలల క్రితం వారిని తీసుకున్నారు. వారికి రూ.5 వేల నుండి రూ.6,700 ల వరకు గౌరవేతనం ఇస్తున్నారు. అదే విధంగా డ్వామాలో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో 38 మంది కంప్యూటర్ ఆపరేటర్ల పని చేస్తున్నారు. వీరికి గౌరవేతనం రూ.12వేలు చొప్పున చెల్లిస్తున్నారు. ప్రస్తుతం కంప్యూటర్ ఆపరేటర్లును పర్మనెంట్ చేస్తామని.. ఒక్కొక్కరి దగ్గర లక్షరూపాయాలకు పైగా వసూలు చేసినట్లు బలంగా ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో 98 మంది సాంకేతిక సిబ్బంది ఉంటే అందులో 20శాతం మంది ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రతిపాదించిన వారిని తీసుకునే ఉంటారు. మిగతా 80 శాతం మంది ఆ జిల్లా అధికారి డబ్బులు ముట్టజెప్పిన వారికే తీసుకున్నట్లు తెలియవచ్చింది. ఒక్కొక్కరితో రూ.20వేల నుంచి 50వేల దాకా వసూలు చేసినట్లు సమాచారం. అదే విధంగా తొమ్మిది సంవత్సరాలు పని చేసి అనుభవం ఉన్న ఫీల్ట్ అసిస్టెంట్లను, టెక్నికల్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పిస్తామని హామీ ఇస్తూ 50వేల నుండి లక్షరూపాయల దాకా ఆ అధికారి వసూలు చేసినట్లు తెలియవచ్చింది. ఈవిధంగా వివిధ రూపాల్లో నియామకాలు, బదిలీలు, పదోన్నతుల పేరుతో కోటి పైగా అవినీతి డ్వామాలో చోటు చేసుకున్నట్లు సమాచారం. జిల్లా కలెక్టర్ వీరపాండియన్ సెలవులో ఉన్న సమయంలో ఈ తంతు జరుగుతుండటం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై జిల్లా అధికారులు, మంత్రులు ఏవిధంగా స్పందిస్తారో వేచిచూడాలి. కరువు కాటకాలకు గురవుతున్న అనంతపురం జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పకడ్భందిగా అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయి. అందులో భాగంగా జిల్లాకు నిధులు విడుదల విషయంలో ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నాయి. అయితే అధికారులు తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తూనే వస్తున్నారనే దానికి ఇటీవల డ్వామాలో జరుగుతున్న అవినీతి తంతు నిలువునా అందం పట్టినట్లు సమాచారం. డ్వామా నుంచి సొంతశాఖకు బదిలీ అయిన ఆ అధికారికి జిల్లాలో కొందరి ప్రజాప్రతినిధుల అండదండలు ఉన్నాయని.. వారి అండతోనే ఆ అధికారి ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తూ అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నారు. ఈ వారంలో కొత్తగా ఫీల్ట్ అసిసెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లుగా విధులు చేపడుతారో..వారి గురించి ఆరాతీస్తే అసలు విషయం భయటపడుతుందని పేరు చెప్పడానికి సుముఖత చూపని ఓ అధికారి తెలిపారు. కాగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పీడీ.జ్యోతిబసుతోపాటు జాయింట్ కలెక్టర్ ఏమేరకు చర్యలు తీసుకుంటారో అధికారుల్లో చర్చనీయాంశంగా మారింది.

రాజకీయాలకతీతంగా పంటలకు సాగునీటిని అందిస్తాం

- ప్రతి మండలంలో కోల్డ్‌స్టోరేజీలు ఏర్పాటు - రైతులకు వడ్డీలేని రుణాలందిస్తాం: జగన్

అనంతపురం, డిసెంబరు 6, ప్రభాతవార్త ప్రతినిధి: ప్రస్తుతం టిడిపి ప్రభుత్వంలో సాగునీటిని విడుదల చేయడంలో ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ తమ నియోజకవర్గాల ఆయకట్టుకే నీరు తీసుకెళ్తున్నారు. ఒక పద్ధతంటూ లేకుండా చేస్తూ రైతులపై వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. వైస్సార్సీ అధికారంలోకి వస్తే రాజకీయాలతీతంగా ఎవ్వరి జోక్యంతో పంటలకు సాగునీటిని అందించే బాధ్యత తీసుకుంటామని, రైతులకు వడ్డీలేని రుణాలు ఇస్తామని వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాసంకల్ప పాదయాత్రలో భాగంగా శింగనమల మండలం తరిమెల గ్రామంలో జరిగిన భారీ బహిరంగసభలో ఆశేష జనసందోహం మధ్య మాట్లాడారు. శ్రీశైలం, తుంగభద్ర ప్రాజెక్టుల్లో నీళ్లున్నా సక్రమంగా ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. అనంతపురం జిల్లా ప్రజాప్రతినిధులైతే ఎవరికి ఇష్టంవచ్చినట్లు వాళ్లు చెరువులకు నీళ్లు తీసుకెళ్తున్నారని ఆరోపించారు. శింగనమల ప్రాంతంలో ఆయకట్టుకు నీళ్లివ్వాలని ఉన్నా పట్టించుకోవడం లేదని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైకాపా అధికారంలోకి వస్తే పెండింగు ప్రాజెక్టులు పూర్తిచేస్తామని పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ వద్ద 44వేల క్యూసెక్కుల నీరు వచ్చేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. చంద్రబాబు దళారీలను వ్యవస్థను ప్రోత్సహిస్తున్నారని రైతులను కూలీలుగా మార్చివేశారని ఆరోపించారు. ప్రతి రైతుకు ఉత్పత్తి వ్యయం తగ్గించి గిట్టుబాటు ధర కల్పించడానికి రూ.3వేల కోట్లతో మార్కెట్ స్థిరీకరణ నిధిని ఏర్పాటుచేస్తామన్నారు.



తరిమెలలో బహిరంగసభలో మాట్లాడుతున్న జగన్

అదేవిధంగా రైతు పంట సాగు చేసేముందే గిట్టుబాటు ధర ప్రకటిస్తామన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక నిధి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.2వేల కోట్లు, కేంద్రం నుంచి రూ.2వేల కోట్ల నిధులుఏర్పాటుచేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టో పేరుతో అన్ని కులాలను మోసం చేసిందన్నారు. ప్రతి కులానికి ఒక పేజీని మేనిఫెస్టోలో కేటాయించి నిలువునా ముంచేసిందని, మళ్లీ మాయమాటలతో వారిని ఇక్కట్లకు గురిచేసేందుకు చంద్రబాబు వస్తున్నారని మండిపడ్డారు. అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలన్నీ టీడీపీ కార్యకర్తలకేనని, ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలన్నీ జన్మభూమి కమిటీల ద్వారా అవినీతి పరులు జేబుల్లోకి నిధులు వెళ్తున్నాయని పంట నష్టపరిహారం రూ.1030కోట్లు నిధులు విడుదల చేసినా రూ.700 కోట్లు మాత్రమే రైతులకు అందాయని మిగతా రూ.300కోట్లు నేటికి రైతులకు అందలేదని విమర్శించారు. శింగనమల వైకాపా సమన్వయకర్త జొన్నలగడ్డ పద్మావతి తన ప్రసంగంలో రాబోయే ఎన్నికల్లో శింగనమల అసెంబ్లీ స్థానంలో గెలిచేది వైకాపానేనని, అధికారంలోకి వస్తే ఎస్సీ, బీసీ అంటూ ప్రత్యేకంగా కాలనీలు ఏర్పాటుచేయకుండా అందరి కులాలతో ఇంటిగ్రేటెడ్ కాలనీలు ఏర్పాటుచేస్తే బాగుంటుందని ఆమె జగన్‌కు సలహా ఇచ్చారు. వైకాపా రైతు సంఘం నాయకులు శరత్‌చంద్రారెడ్డి తన ప్రసంగంలో తరిమెల కమ్యూనిష్టు గడ్డ అని, ఘన చరిత్ర ఉందని ఈ ఊరికి జగన్ రావడం ఎంతో అదృష్టమన్నారు. పెన్నానదిపై చిట్టూరు నుంచి తరిమెలకు బ్రిడ్జి నిర్మించాలని, పెన్నానది మీదుగా చాగల్లుకు హెచ్‌ఎల్‌సీ నీరు వదలాలని సమాంతరకాలువ తవ్వాలని ఆయన కోరారు. అనంతపురం బార్ అసోసియేషన్ నాయకులు రామిరెడ్డి, గౌడ్ తదితరుల

అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించిన నేతలు



బుధవారం హైదరాబాద్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు ఆర్పిస్తున్న పిసిసి చీఫ్ ఉత్తమ్, మాజీ మంత్రి దానం నాగేందర్ తదితరులు

హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 6 ప్రభాతవార్త: భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ 62వ వర్ధంతి కార్యక్రమం బుధవారం ట్యాంక్‌బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా జరిగింది. వివిధ రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల, దళిత సంఘాల నాయకులు. కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా.కె.లక్ష్మణ్ మాట్లాడుతూ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని గోప్ప రాజ్యాంగాన్ని అందించారని, ఆయన అందరికి నాయకుడని కొనియాడారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని, ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం ఆనేక సంక్షేమ పథకాలను చేపట్టారని వారు వివరించారు. వారితోపాటు బిజెపి ఎమ్మెల్యే చింతల రామచంద్రరెడ్డి, నాయకులు బద్దం బాల్‌రెడ్డి, చింతా సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు. పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేయడం లేదని, దళితలు, మైనార్టిలపైన దాడులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని అమలు చేసి, దళితులు, మైనారిటిలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమకోసం ఎంతో కృషి చేసిందని చెప్పారు. ఆయనతోపాటు మాజీ మంత్రి దానం నాగేందర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు మందడి అనిల్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.ప్రజా గాయకుడు గద్దర్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనారిటిలు ఐక్యంగా రాజ్యాధికార సాధనకోసంకృషి చేయాలని, ఇందుకోసం ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ కంచె ఐలయ్య మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనారిటిలకు 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, ఇందుకోసం వారు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. వీరితో ప్రజా గాయని విమలక్క, ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర రావు, టి-మాస్ నాయకులు జాన్ వెస్లీ, శ్రీరాంనాయక్, వి.శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు. అలాగే అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ బిఎస్ రాములు, వి.కృష్ణమోహనరావు, ఎస్సీ కార్పోరేషన్ ఛైర్మన్ పిడమర్తి రవి, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య, దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్, లోక్‌జన శక్తి పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు ఇనుగా భీమారావు, ఆర్‌పిఐ ఎపి కార్యనిర్వహక అధ్యక్షుడు టి.పద్మా రావు, అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాల కమిటి మాజీ ఛైర్మన్‌లు రాజు ఉస్తాద్, కె.యాదగిరితోపాటు వందలాది మంది ఉన్నారు.

దత్తాత్రేయను నిలదీసిన మాల మహానాడు కార్యకర్తలు

కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ ట్యాంక్‌బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి నివాళుల అర్పించి మీడియాతో మాట్లాడుతున్న సందర్భంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య అనేక మంది కార్యకర్తలు బిజెపి డౌన్,డౌన్, దత్తాత్రేయ డౌన్, డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసి ఆయన మాటలు వినపడకుండా అడ్డుకున్నారు. వర్గీకరణ వద్దు, ఎస్సీలంతా కలిసి ఉంటేన్ ముద్దు, వర్గీకరణను అడ్డుకుంటామని హెచ్చరించారు.ఒక దశలో ఆయనని నిలదీశారు. సుప్రీంకోర్టు వర్గీకరణ సాధ్యం కాదని చెప్పినప్పటికి రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ అంశాన్ని భుజాన వేసుకుని మోస్తున్నాయని జి.చెన్నయ్య విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం బిజెపి వర్గీకరణ చేస్తామని ప్రకటిస్తే, తెలంగాణ ప్రభుత్వం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళతామని ప్రకటించడం రాజ్యాంగాన్ని అవమానించడమేనని ఆయన అన్నారు. పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లును అడ్డుకుని తీరుతామని ఆయన హెచ్చరించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే తెలంగాణ రాష్ట్ర వచ్చిందని, ముఖ్యమంత్రి కెసిఆర్ తన మూడున్నర సంవత్సరాల పాలనలో ఒక్క సారి కూడా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు, శ్రద్ధాంజలి ఘటించిన పాపాన పోలేదని, అలాగే తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహాన్‌కూడా ఏనాడు రాలేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు జంగా శ్రీనివాస్, జి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



బుధవారం హైదరాబాద్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు ఆర్పిస్తున్న కేంద్ర మాజీ మంత్రి దత్తాత్రేయ తదితరులు

భూసార పరీక్ష వ్యవసాయానికి గుండెకాయ లాంటిది: మంత్రి పోచారం



బుధవారం హైదరాబాద్‌లో మాట్లాడుతున్న పోచారం

హైదరాబాద్ (నాంపల్లి), డిసెంబరు 6 ప్రభాతవార్త: భూసార పరీక్షలు చేయించుకోవడాన్ని రైతులు తేలికగా తీసుకోరాదని భూసార పరీక్ష ద్వారా భూ పరిస్థితి, పండేపంటలు, ఎరువుల వాడకంలో తీసుకోవాల్సిన చర్యల గురించి తెలుస్తాయని, భూసారపరీక్ష వ్యవసాయానికి గుండెకాయలాంటిదని వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరం ప్రపంచ నేల దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనర్ డా. ఎం.జగన్‌మోహన్ అధ్యక్షతన రైతుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పోచారం శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా, వ్యవసాయశాఖ కార్యదర్శి సి.పార్థసారధి, వ్యవసాయ పరిశోధనా డైరెక్టర్ ప్రదీప్‌కుమార్, శాస్త్రవేత్త బి.నురేంద్ర బాబు, ప్రతినిధి ఎ.రామోమోహన్, పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో భూసార పరీక్షా కేంద్రాలు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలో కొన్ని, వ్యవసాయశాఖలో 12 పనిచేస్తున్నాయని తెలిపారు. వీటితోపాటు 40లక్షలతో 3 వ్యానులు కొన్నాం, అవి తిరుగుతూనే ఉన్నాయని వివరించారు. కానీ భూసార పరీక్ష కార్యక్రమాన్ని మెరుగుపరుచుకోవడానికి, దీని ప్రయోజనాలు, ఫలితాలు చెప్పడానికి కేంద్రప్రభుత్వాన్ని రెండువేల మినీ టెస్టింగ్ ల్యాబ్స్ కోరామని, వెంటనే స్పందించిన కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి రెండున్నర వేల మినీ టెస్టింగ్ క్యాబ్‌లు మంజూరు చేశారని చెప్పారు. వీటి సహకారంతో నియమించుకొన్న 2638 మంది వ్యవసాయ విస్తరణాధికారుల సేవలు ఉపయోగించుకుని భూసార పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ప్రతీ కస్టర్డ్‌లో ఒక వేదిక కట్టిస్తున్నామని, రైతుల వద్ద నుండి మట్టి నమూనాలను సేకరించి పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. భూసార పరీక్షల విషయంలో ఇప్పుడున్న పద్ధతికి స్వస్తిపలికి ఇకముందు ప్రతీ రైతుభూమిని పరీక్ష చేయించాలనుకొంటున్నట్లు తెలిపారు. తద్వారా నేలను సారవంతం చేసుకోవచ్చన్నారు. రాష్ట్రవ్యాప్తం భూసర్వేలు, ప్రక్షాళన కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుందని, ఈ నెలాఖరుకు మొత్తం పూర్తవుతుందని, దీంతో ఎవరికెన్ని ఎకరాల భూమి ఉందో తెలుస్తుందని అన్నారు.ప్రతీ రైతుకు మే 15నాటికి ఎకరానికి పంటకు 4వేలు చొప్పున వానాకాలం, యాసంగి పంటలకు సంవత్సరానికి 8వేల చొప్పున వారి ఖాతాల్లో జమచేయడం జరుగుతుందని వివరించారు. ఈ డబ్బుతో భూసార పరీక్షల ఫలితాలనుబట్టి పంటకు ఏమిచేయాలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సమన్వయ సమితులు సలహాలిస్తాయని, అందుకు వాటిని వినియోగించుకోవచ్చన్నారు. వ్యవసాయాన్ని బలోపేతంచేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి కోతల్లేని 24గంటల విద్యుత్తు, సాగునీరు, పెట్టుబడి అందించే దిశగా కృషిచేస్తున్నారని అన్నారు. ప్రపంచ నేల దినోత్సవంపై కరపత్రాన్ని, 5 ప్రధాన పంటలపై యాప్‌ను పోచారం శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. రైతులకు భూసార పరీక్షాకార్డులను మంత్రి అందజేశారు. అనంతరం భూసార పరీక్షలపై రూపొందించిన వీడియోను ప్రదర్శించారు. వ్యవసాయ కమిషనర్ డా. ఎం.జగన్‌మోహన్ మాట్లాడుతూ ప్రపంచనేల దినోత్సవంలో భాగంగా భూసార పరీక్షల ప్రాధాన్యతను విస్తృ తంగా రైతుల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. బి.సురేష్‌బాబు తెలంగాణలో ఉన్న నేలల రకాలు, నేలలు రూపొందే పద్ధతి, వాడుతున్న ఎరువుల సరళి వంటి అనేక అంశాలను, ప్రధాన పోష కాలు, సూక్ష్మపోషకాల ప్రాధాన్యతను వివరించారు. వ్యవసాయ కార్యదర్శి సి.పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఒక్కొక్క జిల్లాలో నేలల పరిస్థితి వేర్వేరుగా ఎక్కువగా చౌడు భూములున్నాయన్నారు. భవి ష్యత్తులో భూసార కార్డుల ఆధారంగానే ఎరువుల అవసరాలను లెక్కించే ప్రయత్నాలు జరుగుతాయని తెలిపారు.

అమెరికా కంపెనీ ప్రతినిధులతో మంత్రి జగదీష్‌రెడ్డి సమావేశం

సమాజాభివృద్ధిలో కార్పొరేట్ సామాజిక బాధ్యత కీలకం

హైదరాబాద్, డిసెంబరు 6 ప్రభాతవార్త: సమాజాభివృద్ధిలో కార్పొరేట్ సామాజిక బాధ్యత కీలకమని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖమంత్రి జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మంత్రుల నివాస ప్రాంగణంలోని తన నివాస గృహంలో అమెరికాకు చెందిన సైన్‌చోని ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ కేంద్రంలో కార్యకలపాలు నిర్వహిస్తుతున్న ఈ కంపెనీ గతంలో సూర్యపేట నియోజక వర్గ కేంద్రంలోని ఆరు గ్రామాలతో ప్రజలు భాగస్వామ్యంతో నీటి శుద్ది కేంద్రాలను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సైన్‌చోని కంపెనీ సిఈఒ కుర్ట్ గ్రోస్సియంతో పాటు టామ్ ఆర్కరి కతే వోగ్ట్ పైసల్ ఖాన్, సునీల బిజ్జాని, రమేష్‌బాబు, వెంకట్‌లను మంత్రి జగదీశ్వర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఈ తరహా సేవలు అందించేందుకు ముందుకు రావాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పనలో కార్పొరేట్ సంస్థలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్, టిడిపిలు బిసిలను ఓటుబ్యాంక్‌లుగా చూశాయి

బడుగుల బాగుకోసం టిఆర్ఎస్ పభుత్వం లోతైన అధ్యయనం: కర్నె ప్రభాకర్

హైదరాబాద్, డిసెంబర్ 6 ప్రభాతవార్త: కాంగ్రెస్, టిడిపిలు బిసిలను ఓటు బ్యాంకుగా చూశాయని, ఏసి గదుల్లో కూర్చొని బిసిలపై ఆపార్టీ నాయకులు మొసలికన్నీరు కారుస్తున్నారనీ టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ విమర్శించారు. రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల్లోని అన్నికులాల అభ్యున్నతే లక్ష్యంగా ఎలాంటి కార్యక్రమాలు చేపటాలన్న దానిపై ప్రభుత్వం లోతైన అధ్యయనం చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. టిఆర్ఎస్ఎల్పీలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో కర్నె మాట్లాడుతూ గాంధీభవన్ ఏసీగదుల్లో కూర్చొని కాంగ్రెస్ నాయకులు బిసిలపై మొసలీకన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. అట్టడుగువర్గాల బాధలను శాశ్వతంగా తొలగించాలని భావించిన సిఎం కేసిఆర్ సూచన మేరకు మంత్రులు ఈటల రాజేందర్, జోగు రామన్న, టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు గత ఏడాదిగా స్థితిగతులపై లోతుగా అధ్యయనం చేస్తున్నారనీ, బిసిల హక్కుల కోసం పోరాడుతున్న నేతలతో వారు మాట్లాడి మంచి ప్రణాళికల రూపకల్పన కోసం సలహాలు సూచనలు తీసుకుంటున్నారనీ ఆయన పేర్కొన్నారు.

మొత్తం 112 బిసి కులాలకు ప్రయోజనం జరిగేలా వారికినేరుగా ప్రభుత్వ పథకాలు అంది ఆర్థిక పరిపుష్టి చేకూరేలా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కర్నె చెప్పారు. అందులో భాగంగానే రాజకీయాలకు అతీతంగా అన్నిపార్టీల ప్రజాప్రతినిధులను ఆహ్వానించి బిసిల కోసం ఏంచేయాలో దేశంలోనే తొలిసారి అసెంబ్లీ సాక్షిగా 3రోజుల సమావేశాలు నిర్వహించి చర్చించడం బిసిల అభివృద్ధి పట్ల తెలంగాణ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఈసమావేశాలకు హాజరైన కాంగ్రెస్, టిడిపి ప్రతినిధులు ప్రభుత్వాన్ని అభినందిస్తుంటే అదేపార్టీలకు చెందిన ఇతర నాయకులు విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బిసిల కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని చూసి బెంబేలెత్తిపోయిన కాంగ్రెస్, టిడిపి నాయకులకు మతిస్థిమితం తప్పిందన్నారు. ఈరెండు పార్టీల నాయకులు బిసిలగురించి మాట్లాడటానికి ముందు 70 ఏళ్ల పాలించి వారిని నిర్లక్ష్యం చేసినందుకు బిసిలకు క్షమాపణ చెప్పాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు.

ఖాళీల భర్తీపై స్పష్టత ఏదీ..?

మాటతప్పిన కెసిఆర్‌ఆకు హెచ్చరిక బాటగా పోరుబాట: సిపిఐ కార్యదర్శి చాడ

హైదరాబాద్, డిసెంబర్ 6, ప్రభాతవార్త: సామాజిక తెలంగాణ, సమగ్రాభివృద్ధి డిమాండ్‌తో సిపిఐ పోరుబాటకు సామాన్యుల నుంచి అనూహ్యమైన స్పందన లభించిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో పార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపి అజీజ్ పాషా, రాష్ట్ర సహాయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు గుండా మల్లేష్, పశ్యపద్మలతో కలిసి ఆయన మాట్లాడారు. హామిలిచ్చి మాట తప్పుతున్న కెసిఆర్‌ను హెచ్చరించే బాటగా ప్రజలకు పోరుబాట అని అభివర్ణించారు. రాష్ట్రంలో 7,500 కిలోమీటర్లు పోరుబాట సాగగా 336 మండలాల్లో బహిరంగ సభలు, అనేక చోట్ల రోడ్‌షోలు నిర్వహించినట్లు తెలిపారు. పోరుబాట ప్రజల గుండెల్లో నిలిచిందన్నారు. ప్రజల్లో ఒత్తిడి, ఆందోళన, అసంతృప్తి పెరుగుతున్నాయని ప్రభుత్వం నోటిఫికేషన్లు ఎరగా చూపి వాటిని చల్లార్చడానికి ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. ఇప్పటివరకు ఇచ్చిన నోటిఫికేషన్లు ఎన్ని, భర్తీ చేసిన ఖాళీలెన్నో చెప్పాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీల సంఖ్యను ప్రకటించాలని చాడ డిమాండ్ చేశారు. ఉద్యోగాల భర్తీకి సంబంధించి 27 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని చెబుతుంటే టిఎస్‌పిఎస్‌సి మాత్రం 7 వేల ఖాళీలు మాత్రమే భర్తీ చేశామని చెబుతూ పరస్పర భిన్నమైన ప్రకటనలు చేస్తున్నారని మండిపడ్డారు. హడ్కో రుణాలను లక్ష్యాల కోసం కాకుండా దారి మళ్ళించారని ఆరోపించారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం హడ్కో రూ.3,344 కోట్ల రుణం మంజూరు చేసి తొలి దఫా రూ.1600 కోట్లు విడుదల చేస్తే అందులో ప్రభుత్వం రూ.300 కోట్లను మాత్రమే డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం ఖర్చు చేసి రూ.1300 కోట్లను ఇతర శాఖలకు దారి మళ్ళించారని చాడ వెంకటర్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో ఇప్పటికి కేవలం 11 వందల ఇళ్లను మాత్రమే నిర్మించారని అన్నారు. ప్రపంచ పారిశ్రామిక సదస్సుతో ప్రభుత్వం సాధించిందేమిటని చాడ ప్రశ్నించారు. రా ష్ట్రానికి ఎన్ని పరిశ్రమలు వచ్చాయో, ఐటి, ప్రైవేటు రంగంలో కల్పించిన ఉద్యోగాలెన్నో చెప్పాలన్నారు. పంచాయితీరాజ్ చట్ట సవరణ బిల్లుపై ఉభపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పిఆర్ చట్టంలోఎలాంటి మార్పులు తెస్తారో తెలుపాలన్నారు. సర్పంచులకు పరోక్ష ఎన్నికలతో క్యాంపు రాజకీయాలు పెరిగి గందరగోళం నెలకొంటుందని, ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపులు పెరిగిపోతాయన్నారు. కెసిఆర్ విష సంస్కృతిని పంచి పోషించి రాజకీయాలను భ్రష్ట పట్టించారని దుయ్యబట్టారు. హైకోర్టు చీవాట్లు పెట్టినా వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేయలేదని చాడ అన్నారు. రుణమాఫి వడ్డీని మూడు రోజుల్లో చెల్లిస్తామని స్వయంగా సిఎం ప్రకటించినా చెల్లింపులు జరపలేదన్నారు. బీసీలపై ప్రేమంటే బిసి సబ్‌ప్లాన్ సంగతి గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఎంబీసీ, సంచార జాతులకు సంబంధించిన విషయాల్లో కదలిక లేదన్నారు. ఎస్సీ వర్గీకరణపై ఉభపక్ష బృందాన్ని ప్రధాని వద్దకు తీసుకెళ్తానని మళ్లీ ఆ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. కొంత మంది కొలువుల కోసమే కొట్లాట అని మాట్లాడుతున్న టిఆర్ఎస్ నాయకులు గతంలో ఉద్యమాలు తమ కొలువుల కోసమే చేశారా అని ప్రశ్నించారు. ప్రతిపక్షం అంటేనే ప్రజా గొంతుక అని ప్రజల పక్షాన ప్రశ్నించే వారిపై అక్కసు పెంచుకోవడం సరికాదని హితువు పలికారు. బీసీ, మైనారిటీ సబ్‌ప్లాన్ అమలయ్యే వరకు తమ పోరాటం సాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

రేవంత్‌రెడ్డి ఫిర్యాదుపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో నివేదించండి

ఎసిబిని ఆదేశించిన హైకోర్టు

హైదరాబాద్, డిసెంబరు 6 ప్రభాతవార్త: టిఆర్ఎస్ ఫ్లీనరి కోసం గులాబీ కూలి పేరుతో వసూళ్లకు పాల్పడినట్లు కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి వేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరిగింది. రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో ఈనెల 13వ తేదిలోగా నివేదించాలని ఏసిబిని హైకోర్టు ఆదేశించింది. ఏప్రిల్ 27వ తేదిన వరంగల్‌లో టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభను నిర్వహించారు. ఈ సభకు సంబంధించి ఎంపిలు, ఎమ్మెల్యేలు కూలీ పేరిట శ్రమధానం చేసి నిధులను సేకరించాలని టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 15వ తేదిన శ్రమధానం చేశారు. అయితే దాదాపుగా రూ.కోటి రూపాయల మేర వసూలు అయ్యాయంటూ రేవంత్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. శ్రమధానం చేసి వసూలు వారిపై రేవంత్‌రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘంతో పాటు సిబిఐ అధికారులకు ఫిర్యాదు చేశారు. అవినీతి నిరోధక చట్టంలో ప్రజా సేవకులుగా గుర్తించబడిన వ్యక్తులు ఇతరుల నుంచి విలువైన వాటిని స్వీకరించడం నేరమంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. శ్రమధానం చేస్తూ డబ్బులు తీసుకున్న వాటి వివరాలతో రేవంత్‌రెడ్డి రిట్ పిటిషన్ వేశారు. బుధవారం విచారించిన హైకోర్టు నివేదిక సమర్పించాలని ఏసిబి అధికారులను ఆదేశించింది.

ఒబిసి కమిషన్ చైర్మన్ జస్టిస్ జి.రోహిణిని కలిసిన పిసిసి మాజీ అధ్యక్షుడు పొన్నాల

హైదరాబాద్, డిసెంబరు 6 ప్రభాతవార్త: బడుగు, బలహీన వర్గాలు ఆర్థికాభివృద్ధి సాధించినప్పుడే భారత దేశం మరింత శక్తివంతమైన సమాజంగా ఆవిర్భవిస్తుందని తెలంగాణ పిసిసి మాజీ అధ్యక్షుడు, సీనియర్ నాయకులు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. బుధవారం ఓబిసి సబ్ కేటగిరైజేషన్ కమిషన్ చైర్మన్ జస్టిస్ జి.రోహిణిని కలిసారు. వెనుబడిన తరగతుల ఆర్థిక స్థితిగతులు, ఆదాయ గణాంక వివరాలను అందించారు. ఉత్పత్తి రంగంలో కూడా బ్యాంకుల రుణ వితరణ జనాభా దామాషా ప్రకారం అమలుచేయాలన్నారు. ప్రభుత్వాలు ఆ దిశలో పనిచేసి, సమాజంలో అసమానతలు రూపుమాపాలన్నారు. దేశంలో అత్యంత ఉన్నతస్థాయి రాజ్యంగ పదవులతో సహా, పార్లమెంటరీ వ్యవస్థలో జనాభా దామాషా ప్రకారం పరిపాలన విధాన నిర్ణయాలు తీసుకోవడంలో ప్రజాప్రతినిధులు సరైన న్యాయబద్ధమైన భాగస్వామ్యం పొందలేకపోవడమన్నారు. బడుగు, బలహీన వర్గాల సంపద సృష్టిలో భాగస్వామ్యం కలిపించేందుకు దేశంలో ఇచ్చే మొత్తం రుణాలలో జనాభా దామాషా ప్రకారం రుణాలను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

ఇజ్రాయెల్‌కు వ్యవసాయ అధికారులు

హైదరాబాద్, డిసెంబర్ 6, ప్రభాతవార్త: ఇజ్రాయెల్‌కు వెయ్యి మంది అధికారులను పంపించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. వ్యవసాయ, ఉద్యానవన శాఖలకుచెందిన వెయ్యి మంది అధికారులను ఇజ్రాయెల్ పంపించి, అక్కడ వారికి శిక్షణ ఇప్పించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలియవచ్చింది. ఇందుకోసం ఒక్కొక్కరికి 2.50 లక్షల రూపాయల మేర వ్యయం అవుతుందని అంచనా. దీని ప్రకారం ఇజ్రాయెల్ టూర్ నిమిత్తం అధికార్లకు 25 కోట్ల రూపాయల మేర ఖర్చవుతుందని లెక్కకట్టారు. తక్కువ వర్షాలు ఉన్న సమయంలో తక్కువ నీటితో సేద్యం ఏవిధంగా చేయవచ్చనేదానిపై ఇజ్రాయిల్ అధికారులతో వీరికి శిక్షణ ఇప్పించాలని ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలియవచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడడంతోపాటు, రాష్ట్రంలో అత్యధికంగా మెట్ట ప్రాంతాలు కావడం, ఆ ప్రాంతాల్లో బోర్లు, వర్షాధారంపై వ్యవసాయ పంటలను పండించడంతో తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి వచ్చే విధానాలను ఇజ్రాయిల్ నుండి నేర్పిచేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. వీరికి అవసరమైన శిక్షణ మాడ్యూల్‌ను తయారు చేయాలని ఇజ్రాయిల్ అధికారులను కోరినట్లు వ్యవసాయ శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి.

టిడిపిలో అంబేద్కర్ ఆశయాలు అమలు!: మోత్కుపల్లి

హైదరాబాద్, డిసెంబర్ 6 ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేదర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ టిడిపి అని పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు మోత్కుపల్లి నర్సింహులు తెలిపారు. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపర్చిన రిజర్వేషన్లనే అమలు చేస్తున్నారు కానీ ఏప్రభుత్వమూ అదనంగా చేయడం లేదన్నారు. బుధవారం ఎన్టీఆర్‌భవన్‌లో అంబేద్కర్ 61వ వర్ధంతి కార్యక్రమం టిడిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో..అధ్యక్షుడు బొల్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. తొలుత టిడిపి-టిఎస్ నాయకులు ఆయన ఫోటోకు పూలమల వేసి నివాళులర్పించారు. పోలీట్ బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం కావాలని బ్రిటీష్ పాలకులతో పోరాటం చేస్తున్న కాలంలోనే దేశంలో భిన్నజాతులు, సంస్కృలున్నాయని స్వాతంత్ర్యమిచ్చినా దేశమంతా ఒకతాటిపై నిలబడలేదని హెచ్చరించాడన్నారు. మహానుభావుడు అంబేద్కర్ దేశానికిచ్చిన రాజ్యాంగమే దేశాన్ని ఐక్యంగా ఉంచుతుందన్నారు. తెలంగాణలో రాజ్యాంగం నడవటం లేదని కేసిఆర్ చెప్పిందే జరుగుతుందని ఆయన విమర్శించారు. ఇలాంటి సమయంలో ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన అవసరం ఉందని రావుల పేర్కొన్నారు.

ఇంకా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. అమర్‌నాథ్‌బాబు మాట్లాడుతూ స్ఫూర్తివంతమైన రాజ్యాంగాన్ని అందించి సకల జనులకు అంబేద్కర్ దైవాంశ సంభూతుడయ్యారన్నారు. గాంధీ తర్వాత ప్రపంచమంతా వినిపించే అంబేద్కర్..రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఎన్టీఆర్ టిడిపిని స్థాపించారన్నారు. ఈదొరల రాజ్యంలో వాక్ స్వాతంత్ర్యం లేనందున నిజమైన స్వాతంత్ర్యం కోసం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. బుచ్చిలింగం, ఎస్సీసెల్ అధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు సాయిబాబా, టిఎన్‌టియూసి అధ్యక్షుడు బిఎన్‌రెడ్డి, బిసిసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దోజు రవీంద్రాచారి, ఏపి టిడిపి కార్యాలయ కార్యదర్శి ఎవి. రమణ తదితరులు పాల్గొన్నారు.



బుధవారం దౌల్తాబాద్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి

అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా?

మంత్రి మహేందర్‌రెడ్డికి ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి సవాల్

కొడంగల్ (దౌల్తాబాద్)డిసెంబర్ 6ప్రభాతవార్త: న

చిరకాల స్వప్నం ఫలించే తరుణం

బాల్యంలో మనసులో నాటుకునిపోయిన ఒక కోరిక. ఇది కోరిక అనేదానికన్నా చేయాలనే ఒక దృఢనిర్ణయం అంటే బాగుంటుందేమో! అందరి ఆడపిల్లలా ప్రత్యూష పరకాల బాల్యం అందమైన జ్ఞాపకం అని గ్రహించింది. ఆడుతూపాడుతూ పెరిగే వయసులో కొన్ని బలమైన కోరికలు, ఆశయాలు మనసులో నాటుకునిపోతాయి. వయసుతోపాటు ఆ ఆశయం మరింత బలపడుతూ, వెంటాడుతుంటుంది. సాహసయాత్ర చేయాలనే కోరిక ఆమెలో మెల్లమెల్లగా పెరగసాగింది. తన ఆశయానికి తగినట్లుగానే అంటార్కికాను చుట్టివచ్చేందుకు ఎంపికైన సభ్యుల్లో ప్రత్యూష ఒకరు. సౌత్ అండ్ నార్త్ పోలోను చుట్టివచ్చిన మొదటి వ్యక్తిగా పేరొందిన రాబర్ట్ స్వాన్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. అంటార్కిటికా మొత్తాన్ని చుట్టివచ్చేందుకు రాబర్ట్ స్వాన్ తన బృందంతో మరొకసారి సిద్ధమవుతున్నారు. ఈ బృందంలో ప్రత్యూష పరకాల కూడా సంతకం చేసారు. ఇదెంతో సాహసయాత్ర. ఇందుకోసం ఆమె సిద్ధపడుతున్నారు. ఇక్కడి సముద్రాల్లోని నీరు చల్లగా ఉండడమే కాదు, ఇక్కడ వాతావరణ మైనస్ డిగ్రీలకు చేరుకుంటుంది. ఇలా ధైర్యం చేసి, తన పర్యటనను విజయవంతంగా ముగించుకుని వచ్చేందుకు ప్రత్యూష మరొక సాహసయాత్రకు సిద్ధమవుతున్నది. ఈ యాత్ర 2018, ఫిబ్రవరి 26న హైదరాబాద్ నుంచి బయలుదేరనున్నది. ఈ సందర్భంగా ప్రత్యూష గురించి చెప్పాలంటే ఇప్పటికే లడక్‌ట్రిక్, చాదర్ వంటి ఎత్తైన పర్వతాలను, మైనస్‌డిగ్రీలతో వణికించే చలిలో ఆమె విజయవంతంగా అధిరోహించారు. పర్వతారోహణ, సాహసయాత్రలు అంటే తనకు ఎంతో ఇష్టమని ప్రత్యూష అంటారు. ఎందుకంటే నాకు ప్రకృతి అంటే ఎంతో ఇష్టం. దాన్ని స్టడీ చేయాలనే కోరిక నాలో ప్రగాఢంగా నాటుకునిపోయింది. అంతేకాదు నా తల్లిదండ్రులు కూడా ప్రకృతి ఆరాధకులే. మా ఇంట్లోని టెర్రస్‌లోనే దాదాపు వంద మొక్కలను పెంచుతున్నామని అంటారు. మున్సిపాల్టివారికి ఇందుకోసం ఎక్కువ డబ్బును చెల్లిస్తున్నామని చెబుతున్నారు. అంటార్కిటా సాహసయాత్రకు నేను ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది. నేను ఒక యాత్రికురాలిగా వెళ్లడం లేదు, ఒక సాహసంతో వెళ్తున్నాను. కారణం నాకు ప్రకృతి అంటే





లడక్ సాహసయాత్రలో ప్రత్యూష

ఎంతో ఇష్టం. రానున్న రోజుల్లో భూతాపం వల్ల వాతావరణం వేడెక్కనున్నది. అంతేకాదు వాతావరణం కాలుష్యసమస్య రోజురోజుకు పెరిగిపోతున్నది. దీన్ని నావంతు కృషిలో భాగంగా తగ్గించాలనే కోరిక నాకు ఉంది. అందుకే ప్రకృతిని స్టడీ చేయడం వల్ల కొన్ని సమస్యలను అధిగమించవచ్చని నేను అనుకుంటున్నాను అంటారు ప్రత్యూష. ఆ మధ్యకాలంలో మన హైదరాబాద్‌లో కూడా విపరీత వర్షాలు పడ్డాయి. మనదేశంలో పేరొందిన తీరప్రాంతాలైన చెన్నై, ముంబయ్ వంటి ప్రాంతాలు భవిష్యత్తులో ఎలాంటి మార్పులకు గురికానున్నాయో తెలుసుకోవడం అవసరం. అంటార్కిటా, హిమాలయా వంటిమంచుపర్వాతలు వేగంగా కరిగిపోవడం వల్ల కొన్నివందల తీరప్రాంతాలు నీటిలో మునిగిపోయే ప్రమాదం ఉందని ఇప్పటికే 'నాసా' ప్రకటించింది. ఈ తీరప్రాంతాలను సంరక్షించుకోవాల్సిన అవసరం మనపై ఉంది. అందుకే నావంతు కృషిగా అంటార్కిటికా సాహసయాత్ర వల్ల చేసే పరిశోధన వల్ల తీరప్రాంతాలను ఎలా కాపాడుకోవచ్చో వంటి అంశాలతోపాటు అధిక వర్షపాతాల నుంచి సంరక్షించుకోవడం వంటి విషయాలపై అవగాహన కలుగుతుందని ఆశిస్తున్నాను. ❐

అవాంఛిత రోమాలు లేకుండా..


సహజంగా శరీరతత్వాన్ని బట్టి స్త్రీపురుషుల్లో ఒకే సంఖ్యలో అనేక చోట్ల వెంట్రుకలు పుడతాయి. కాని మగవారిలో ఉండే డెంస్టోస్టింట్ అనే హార్మోన్స్ వల్ల బలంగా, నల్లగా, దట్టంగా వెంట్రుకలు పుడతాయి.

స్త్రీలలో హార్మోన్స్, గర్భధారణ సమయంలోనూ, మెనోపాజ్ సమయంలోనూ శరీరం ఒత్తిడికి లోనయి వెంట్రుకలు అనవసరమైన చోట వస్తాయి. కొంతమందిలో వంశపారంపర్య వల్ల కూడా రావచ్చు. స్టెరాయిడ్ క్రీములు, హార్మోన్స్ మాత్రలు వాడేవాళ్లలోనూ అధికంగా ఈ సమస్య రావచ్చు. ఇలాంటి వారు శరీరంపై అనవసర భాగాల్లో వెంట్రుకలు పోగోట్టుకోవాలంటే పంచదార, నిమ్మపండురసం, నీరు సరైన మోతాదులో కలిపి పేస్ట్‌లా చేసి ముఖానికి లేదా మరెక్కడైనా వెంట్రుకలు ఉన్నచోట లేదా పెరిగే దిశలో మాస్క్‌లా వేయండి.

వారానికి రెండుసార్లు చేయటం ద్వారా వెంట్రుకలు పెరుగుదల, తగ్గుదలలో తేడా ఉంటుంది. తాజా నిమ్మపండు రసం, టీస్పూన్ తేనెలని కలిపి ముఖానికి వ్రాయండి. ఇది కూడా వెంట్రుకలు పెరిగే దిశలో వ్రాస్తూ వారానికి రెండుసార్లు చేయొచ్చు.

రెండు టీ స్పూన్ల తాజా నిమ్మరసం, అరటీస్పూన్ పంచదారల మిశ్రమాన్ని పదుకోబోయే ముందు వ్రాయండి. వారానికి రెండు లేదా మూడుసార్లు చేయండి.

మంచి గుణం కనిపిస్తుంది. తెల్లమిరియాల పొడి, కర్పూరపు పొడి, కొద్దిగా కిరోసిన్‌ని కలిపి కాళ్లభాగంలో పెరిగిన వెంట్రుకల వద్ద రాయండి. పావు గంట తర్వాత కడగండి. క్రమం తప్పక చేస్తే కాళ్లకు ఉండే వెంట్రుకలు మాయమవుతాయి. ❐



తోటకూర, చుక్కకూర పులుసు

కావలసినవి: తోటకూర-రెండు కట్టలు
చుక్కకూర-ఒక కట్ట, సన్నగాకోసిన టమాట ముక్కలు-అరకప్పు
పచ్చి శనగపప్పు-రెండు స్పూన్లు
తాలింపుగింజలు-కొద్దిగా, ఎండుమిర్చి-రెండు
ఇంగువ-పావుస్పూన్, సన్నగా కటచేసిన పచ్చిమిర్చి-నాలుగు
ఉప్పు, కారం-తగినంత
నూనె-తగినంత, వాము ఆకులు-రెండు
సన్నగా తరిగిన కొత్తిమీర-రెండు స్పూన్లు
పసుపు-పావు స్పూన్
వెల్లుల్లిరేకలు-మూడు

తయారుచేసే విధానం



ముందుగా తోటకూర, చుక్కకూరలను (కాడలతో కలిపి) శుభ్రంగా కడిగి సన్నగా కటచేసి స్టీలు గిన్నెలోకి తీసుకోవాలి. దీనిలోనే ఉల్లిపాయ ముక్కలు, టమాట ముక్కలు, పచ్చిశనగపప్పు, పచ్చిమిర్చి, పసుపువేసి దీనిలో నీళ్లు పొయ్యకుండా కుక్కర్లో పెట్టి ఒక గ్లాస్ నీళ్లుపోసి నాలుగుకూతలు వచ్చేవరకు ఉడికించి దించి పక్కన పెట్టుకోవాలి. ఇది చల్లారేలోపు స్టౌమీద బాండీపెట్టి తగినంత నూనెవేసి దీనిలో మినపప్పు, ఆవాలు, జీర, ఎండుమిర్చి వేసి దోరగా వేగాక కొద్దిగా ఇంగువ, మెత్తగా చేసిన వెల్లుల్లిరేకలు, సన్నగా కటచేసిన వాము ఆకులు వేసి ఒకసారి బాగా కలిపి దించి ఉడికించిన పులుసు కూరలో వేసి బాగా కలిపి దీనిని మరల ఐదునిమిషాలు స్టవ్ మీద పెట్టి ఉడికించి దించుకోవాలి. తోటకూరతో పెరుగు పచ్చడి కూడా చేస్తారు. ఇది చాలా రుచిగా ఉంటుంది. ❐

వార్తాఫలం

మేషం: వినోదాల్లో పాల్గొంటారు. కొన్ని ఆందోళనలకు అవకాశం. అంతేకాదు వృథాగా కాలక్షేపం చేస్తారు. రాజకీయ పరపతి ఉపకరిస్తుంది. వ్యాపారస్తులకు మధ్యస్థ ఫలితాలు గోచరిస్తున్నాయి.

వృషభం: కొన్ని ఆపదలకు అవకాశం. సంతానంపై చర్చలు చేస్తారు. దూరప్రాంత విషయాలు అనుకూలిస్తాయి. మీపై వచ్చే విమర్శలను లెక్కపెట్టరు. విలాసవంతమైన వస్తువుల కొనుగోలు సూచన.

మిథునం: శత్రువులపై విజయాన్ని పొందుతారు. ధర్మరక్షణ, ధార్మిక చింతనలు. నిష్ణుల సలహాలను అందుకుని లాభపడతారు. ఆర్థిక విషయాలలో ఇతరుల జోక్యాన్ని నిర్మొహమాటంగా ఖండిస్తారు.

కర్కాటకం: వృద్ధులను దర్శిస్తారు. దూరప్రాంత ప్రయాణాలు చేస్తారు. నేత్ర బాధలకు అవకాశం. సమస్యలతో కొన్ని ఇబ్బందులు. ప్రతి విషయంలోనూ జాగ్రత్తగా అడుగులు వేయడం చెప్పదగినది.

సింహం: వ్యాపారంలో రుణాలు చేస్తారు. మనోల్లాసములు. ఉద్యోగంలో ప్రమోషన్స్‌ను పొందు తారు. ఆరోగ్య పరమైన జాగ్రత్తలు అవసరం. తాత్కాలిక భాగస్వాములకు వ్యాపారంలో చోటు కల్పించే సూచనలున్నాయి.

కన్య: వ్యాపారంలో రుణాలు చేస్తారు. మనోల్లాసములు. ఉద్యోగంలో ప్రమోషన్స్‌కు అవకాశం. ఆర్థిక విషయాలలో లాభనష్టాలు లేకుండా బయటపడతారు. మిత్రబృందంలోనికి కొత్తవారిని చేరుస్తారు.

తుల: విద్యాభంగం, గౌరవ మర్యాదలు లోపిస్తాయి. వృత్తియందు ధనలాభాలను పొందుతారు. వివాదాస్పదమైన అంశాలు అనుకూలమైన బాటలో ఉంటాయి. నూతన బాధ్యతలను స్వీకరిస్తారు.

వృశ్చికం: ఆధాయం, శుభకార్యప్రాప్తి, ధనప్రాప్తి, వాహనయోగం, ప్రయాణాలు చేస్తారు. వివాదాస్పద అంశాలకు దూరంగా ఉండటం చెప్పదగినది. మీలో తెలియని కొత్త ధైర్యం ఏర్పడుతుంది.

ధనుస్సు: ఖాయింటు అప్పులు తీరుస్తారు. అలాగే ఉమ్మడి కుటుంబ సభ్యుల మధ్య కొన్ని సమస్యలకు అవకాశం. రాజకీయ రంగంలోని వారికి సలహాలను ఇస్తారు. సహోదరవర్గంతో అభిప్రాయభేదాలు చోటు చేసుకుంటాయి.

మకరం: వ్యవహార విజయం. కుంటుబ సమస్యలు తీరతాయి. స్నేహితుల కలయిక. విదేశీయాన యత్నాలు కలిసి వస్తాయి. క్రీడారంగంలోని వారికి అనుకూలం. కొనుగోలు అమ్మకాలను నేడు వాయిదా వేయడం చెప్పదగినది.

కుంభం: భోజన సౌఖ్యం, విశేష ఆరోగ్యం. ధనలాభాలను పొందుతారు. మానసిక ప్రశాంతకు ఆధ్యాత్మికతపైన దృష్టిని సారిస్తారు. గోప్యంగా చేయవలసిన పనులు చక్కబెట్టుకోగలుగుతారు.

మీనం: ధనస్థానాలకు అవకాశం. మంచికీర్తి, మానసిక ప్రశాంతత వాహనయోగాలు. వృత్తి, ఉద్యోగాలపరంగా సానుకూల వాతావరణం నెలకొని ఉంటుంది. బాధ్యతలు బరువుగా పరిణమించవు.

- పాలకుర్తి సంతోష శర్మ, *విజయపురి కాలనీ, హైదరాబాద్*

ఏవో తలంచుకుని వేదన పడవద్దు

గత నాలుగురోజులుగా నేనొక విచిత్రమైన భయానికి గురౌతున్నాను. నా భర్త సంసారానికి పనికి రాడేమో అన్న అనుమానం వ్యాకులపరుస్తున్నది. అతని విషయం బయటికి చెబితే నన్ను కొట్టి, హింసించి చంపేస్తాడేమో అన్న ఫోబియా కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నది. ఇటీవల చిత్తూరు జిల్లాలో జరిగిన 'తొలిరాత్రే భార్యకు నరకం చూపిన భర్త' సంఘటన మీడియాలో చూసినప్పటి నుంచి నాలో ఇలాంటి భయాలు చోటుచేసుకుంటున్నాయి. ఎవరికి చెబితే ఏమౌతుందోనన్న సంశయం పీడిస్తోంది. మీ సలహా కోసం ఎదురుచూస్తున్నాను. నా వయసు 23 సంవత్సరాలు. ఎం.బి.ఎ చదివాను. ఇంటివద్దనే వుంటూ ఉద్యోగప్రయత్నాలు చేస్తున్నాను. నాలుగు నెలల క్రితం ఒక మంచి సంబంధం చూసి నాకు పెళ్లి చేశారు. అబ్బాయి 5 అడుగుల 10 అంగుళాల పొడవు ఉన్నారు. ఎత్తుకు తగిన బరువు, శరీరసౌష్ఠం ఉంది. అతని ఆకారం చూస్తే ఒక జిల్లాకు పోలీసు అధికారి లేదా మిలిటరీలో మేజర్ ఉద్యోగానికి వన్నె తెస్తాడనిపిస్తుంది. అయితే అతను బి.టెక్ చదివి సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా పనిచేస్తున్నారు. పెళ్లయిన వారానికి శోభనం ఏర్పాట్లు చేశారు. అయితే అతను సున్నితంగా మాట్లాడి శోభనాన్ని వాయిదా వేశారు. ఇద్దరం ఒకరిని ఒకరు బాగా అర్థం చేసుకున్న తర్వాతనే దగ్గరవుదామన్నారు. మనసులు కలిసి, ప్రేమ ఉదయించిన తరువాతనే పిల్లల్ని కనడం మంచిదని చెప్పారు. శరీర సుఖాల కోసం తొందరపడటం జంతుస్వభావమని ఉదవారించారు. తనకు 28 ఏళ్ల వయస్సే కనుక పిల్లల కోసం తొందరపడాల్సిన అవసరం లేదని వివరించారు. ఇంకా రెండు, మూడేళ్లు ఆగుదామని చెప్పారు. ఈ విషయాలేమీ మా తల్లిదండ్రులు, వారి అమ్మనాన్నలు, ఇతర పెద్దలకు చెప్పవద్దని సూచించారు. తాను బెంగళూరులో ఉద్యోగం చేస్తున్నందున వారం, రెండు వారాలకు ఒకసారి ఇక్కడికి వచ్చిపోతుంటారు. ఇంటికి వచ్చిన సమయంలో కూడా ల్యాప్‌టాప ముందు కూర్చుంటారు తప్ప సరదాగా ఉండరు. నేను పేరుకు అత్తవారింటిలో వున్నాను తప్ప, భర్త నుంచి ఎలాంటి సుఖసంతోషాలు, సరదాలు అనుభవించలేకపోతున్నాను. ఈ విషయాలు ఎవరికీ చెప్పకోలేక, మనసులో దాచుకోలేక మదనపడుతున్నాను. కనీసం అతనికి దగ్గరగా వుండామన్న ఉద్దేశ్యంతో ఇద్దరం బెంగళూరులోనే కాపురం పెడదామని కోరాను. దానికి అతను సాకులు చెప్పి తప్పించుకుంటున్నారు. మంచి అద్దె ఇల్లు దొరకడం లేదని, త్వరలో ప్రమోషన్ ఇచ్చి ట్రాన్స్‌ఫర్ చేస్తారని, అంతవరకు ఆగాలని అంటూ దాటవేస్తున్నారు. ఈ పరిస్థితుల వల్ల నేను బాగా ఒత్తిడికి గురవుతున్నాను. ఈ దశలో చిత్తూరు జిల్లాలో జరిగిన సంఘటన నాలో విపరీతమైన భయాన్ని కలిగిస్తున్నది. శోభనం రాత్రి భర్త వైఫల్యాన్ని ఎత్తి చూపినందుకు, అతను రెచ్చిపోయి నవవధువుకు నరకం చూపాడు. ఈ వార్త సంచలనం సృష్టించింది. ఈ వివరాలు చదువుతుంటే నా భర్త కూడా నపుంసకుడేమో అన్న అనుమానం

బలపడుతున్నది. అతన్ని నిలదీస్తే నా జీవితం కూడా బజారుపాలవుతుందేమో అన్న అనుమానం పట్టి పీడిస్తున్నది. నా భర్త అంతరంగం తెలుసుకుని, లోపాలుంటే సరిచేసుకుని, సంసారాన్ని సరిదిద్దుకునే మార్గం చెప్పండి.

- కరుణ, అనంతపురం

అమ్మా, మీరు అనుమానిస్తున్నట్టు మీ భర్తలో శృంగారపరమైన లోపాలు



వుండవచ్చు. అయితే మీరు భయపడుతున్న పరిస్థితులకు ఏమాత్రం ఆస్కారం లేదు. మీరు వర్ణించిన ఆకారం, దృఢత్వాన్నిబట్టి మీ భర్తలో ఎలాంటి శారీరక లోపాలు వుండవని భావిస్తున్నాను. అయితే అతనిలో సిగ్గు, బిడియం, ఆందోళన కొంత ఎక్కువగా వుండవచ్చు. అలాగే తీరికలేని ఉద్యోగం వల్ల తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నందున కోర్కెలు కలుగకపోతుండవచ్చు. లేదా శృంగార ప్రేరకాలైన రసాయనాల అసమత్యత ఏర్పడి వుండవచ్చు. అలాగే అతని పెంపకంలో అతిజాగ్రత్తలు చూపడం వల్ల పిరికితనం వచ్చి వుండవచ్చు. కొందరిలో విపరీతమైన ఆధ్యాత్మిక భావలు, భక్తి, సెంటిమెంట్లు శృంగారానికి అవరోధాలుగా పరిణమిస్తుంటాయి. ఇప్పటి యువతలో సహజంగా కనిపిస్తున్న అవగాహణలోపం కారణం కావచ్చు. ఇవేవీ కాకుంటే కొందరిలో నాడీసమస్యల వల్ల వైఫల్యాలు ఏర్పడుతుంటాయి. అలాగే మధుమేహం, రక్తపోటులాంటి శారీరక రుగ్మతలు పురుషత్వాన్ని దెబ్బతీస్తుంటాయి. అయితే మీవారి వయస్సు, ఆరోగ్యం పరిశీలిస్తే అతనిలో శారీరక లోపాలు, రుగ్మతలు ఉండే అవకాశం ఏమాత్రం లేదు. అతని దృక్పథం, ఆలోచనల్లో తేడా వుండేందుకే ఎక్కువ ఆస్కారం వుంది. కాబట్టి మీరే సున్నితంగా అతనికి నచ్చజెప్పి సైకాలజిస్టును కలిసి కౌన్సెలింగ్ చేయిస్తే సరిపోతుంది. కాగ్నెటివ్ బిహేవియర్ థెరపి ద్వారా అతని వైరి, ప్రవర్తనలో మార్పు తీసుకురావచ్చు. ఒకవేళ అతనిలో భయం, ఆందోళన గూడుకట్టుకుని వుంటే హిప్నాటిజం, విజువలైజేషన్ పద్ధతుల ద్వారా ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి వీలుంటుంది. మానసిక ఒత్తిడి కారణమైతే నిర్వహణా పద్ధతులు, ఉపశమన మార్గాల ద్వారా ఒత్తిడిని అధిగమించేలా చేయవచ్చు. కౌన్సెలింగ్‌తో పాటు సమతుల ఆహారం, చక్కని వ్యాయామం, తగినంత నిద్ర సమకూర్చితే ఉత్తమ ఫలితాలుంటాయి. కౌన్సెలింగ్‌తో మార్పు రాకుంటే శారీరక లోపాలు ఉరే అవకాశం ఉంది.

అలాంటప్పుడు అవసరాన్ని బట్టి సైకియాట్రిస్టు, న్యూరాలజిస్టు, యూరాలజిస్టులలో ఒకరిని కలిస్తే సరిపోతుందిసెవరి దగ్గరికి వెళ్లాలన్నది పరిస్థితుల మీద ఆధారపడి వుంటుంది. ఈ విషయంలో సైకాలజిస్టు తగిన సూచనలిచ్చి తోడ్పడగలరు. అలాగే మీరు అనవసర మైన భయాందోళనల్ని వీడి సానుకూలంగా ఆలోచించడం ప్రారంభించండి. ఎలాంటి శృంగారలోపమైనా సరిదిద్దేందుకు మార్గాలు, చికిత్సలు ఉన్నాయన్న విశ్వాసం పెంచుకోండి. మీ సంసార జీవితాన్ని సుఖమయం చేసుకోండి.

- డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్ట్

వ్యధ



కానుక

◆ చేతులు మొరటుగా ఉండేవారు ఒక గుడ్డు తెల్లసొన, రోజ్‌వాటర్ నాలుగు చుక్కలు, పాలు ఒక చెంచా నిమ్మరసం అరచెంచా, పంచదార మెత్తగా కొట్టినది అరచెంచా ఇవి అన్నియు కలిపి చేతులకు పట్టించి ఆరిన తరువాత గోరువెచ్చని నీటితో కడగాలి. ఈవిధంగా వారానికి రెండుసార్లు చేస్తే చేతులకు మృదుత్వం వస్తుంది.

◆ గోళ్లు పెళుసుగా ఉండి విరిగిపోయే వారు ఈ చిన్న చిట్కా పాటిస్తే మంచిది. గోరువెచ్చని ఆలివ్ ఆయిల్ కానీ, బాదం నూనె గాని అప్లయి చేయాలి. గంట తరువాత గోరువెచ్చని నీటితో కడుక్కోవాలి. సబ్బు వాడవద్దు.

◆ బంగాళా దుంపలు ఉడికించిన నీటిని చల్లార్చిన తరువాత కాసేపు అరచేతులు అందులో ఉంచితే చేతులు మృదువుగా మారతాయి. ❐

జీవితమే నిదర్శనం

ఆధ్యాత్మికం

వివిధ భాషలతో శ్రీసాయిబాబా జీవిత చరిత్రలు వెలువడ్డాయి. తెలుగులో రుషులు కాకపోయినా, జీవితాన్ని సాయికి అంకితం చేసి సాయి జీవితాన్ని రచించినవారు కొందరున్నారు. శ్రీప్రతి నారాయణరావు సంసారాన్ని వదిలివేసి, సాయి కోసమే జీవించి సాయి జీవిత చరిత్రను తెలుగువారికి అందించారు. ఆయన రచించినది స్వంత రచనకాదు. ఆంగ్లమునుండి అనువాదం మాత్రమే. దానిని చదువుతున్నప్పుడు అనువాదం అనే భావన రాదు. ఇంకను విషయసేకరణ ప్రధానంగా మరికొన్ని జీవిత చరిత్రలు వచ్చాయి. అంతేకాక, భక్తిభావంతో, అనుభవ పూర్వకంగా వచ్చిన రచనలున్నాయి. వాటిలో ఒకటి శ్రీసాయినాథ చరిత్ర ఒకటి. ఆయన అనేక అనుభవాలు పొందిన భక్తుడు. వారి గ్రంధం శ్రీప్రత్తి నారాయణరావు అనువాద గ్రంధం తరువాత వెలువడినది. అది ద్వితీయమైన అద్వితీయమైనదే. ఒకసారి వేమూరి వెంకటేశ్వర్లు నీటిమట్టానికి 20 అడుగులపైనున్న ఎత్తున వంతెనపై, చీకటిలో, గుర్రపు బండిలో ప్రయాణం చేస్తున్నారు. అలా ఆయన ప్రయాణం చేస్తునప్పుడు ఎవరో గుర్రాన్ని పట్టి ఆపి 'ఏమీ! కేకలు వేసిన వినబడుటలేదా? చక్రము మేకుపోయినది' అని హెచ్చరించారు. ఆ హెచ్చరిక చేసిన వ్యక్తి ఆ చీకటిలో, కలిసిపోయినాడు. టంగాను నడుపుతున్న వ్యక్తి పరిశీలించాడు. ఆ అజ్ఞాత వ్యక్తి పలికినదంతయు నిజమే. మేకు ఊడిపోయినది. ఇంకొద్ది సేపయినటలయితే, ఆ టాంగా, గుర్రం, అందులోని వ్యక్తులు అందరూ జలనిమర్జనమయి ఉండేవారే. అలా హెచ్చరించిన వారెవరో కాదని, సాయియే అని ఆ టాంగాలో పయనించుచున్న వేమూరి వేంకటేశ్వర్లు తెలియును. ఆ టాంగాలోని ఇతర వ్యక్తులకు చెప్పినా, నమ్ముదురా? ఆ టాంగాలోని వారికి, టాంగా నడుపు వారికి తెలియును. వేమూరి వేంకటేశ్వర్లు సాయి భక్తులని. బండి పరుగెత్తునపుడు చక్రపుశీల (మేకు) ఊడినదని ఎవరూ గుర్తించలేరు. పైగా పరుగెత్తుతున్న గుర్రపుబండిని ఎవరు ఆపగలరు? ఆపిన ఆ వ్యక్తి కనుమరుగెట్లవగలడు? అసలు మేకు ఊడినదని ఆ చీకటిలో ఎవరు గుర్తించగలరు? ఈ విషయాలన్ని తీరుబడిగా, మరల ఆ గుర్రపుబండిలో కూర్చుని అందరూ విచారించినారు. చివరకు సాయినాథుడు అని తేలినది. అలా జలగండం నుండి తన వారిని కాపాడటం సాయికి కొత్తకాదు. సాయి మహాసమాధి చెందకపూర్వం శంతి కిర్వాండేకర్ అనే బాలిక, సాయిబాబాను దర్శించేది. ఒకరోజు ఆ బాలిక ప్రమాదవశాత్తు మారుతీమందిరం ఎదురుగాగల బావిలోపడ్డది. 'బాబా', 'బాబా' అని కేకలు పెట్టసాగింది. ఆ సమయంలో సాయిబాబా ద్వారకామాయిలో కూర్చున్నారు. ఆయన వద్ద బూదీ, దక్షత్ మొదలైన వారున్నారు. సాయిబాబా హఠాత్తుగా తన హస్తాన్ని చాచాడు. అరచేతిని పక్కనే ఉన్న కుండపై కొన్ని క్షణాలు ఉంచి, తీసివేసాడు. సాయి అలా ఎందుకు చేస్తున్నాడో, వారెవరికి అర్థం కాలేదు. సాయిబాబా కూడా తన వింత చేష్టల గూర్చి వివరణ ఇవ్వలేదు. అక్కడ బావిలో పడిన శాంతికిర్వాండీకర్ కేకలు విని, జనం చేరుకున్నారు. ఆ బాలికను పైకి తీశారశార. ఆ బాలిక తాను బావిలో పడిపోకుండా, సాయిబాబా తన హస్తంతో పట్టుకున్నారని చెప్పింది. సాయి చేసిన వింత చేష్టకు అర్థం తెలిసింది. శ్రీవేమూరివారి రచనలో భక్తి ప్రవహిస్తుంది. అంతటి భక్తిభావంతో స్వీయఅనుభవంతో వెలువడ్డ రచన అది.

- యం.పి.సాయినాథ్

మరిన్ని సినిమా వార్తలకు vaartha.com క్లిక్ చేయండి

నరసింహానాయుడు సీక్వెల్!



పూరిజగన్నాధ్ దర్శకత్వంలో నటసింహం బాలయ్య నటించిన పైసావసూల్ చిత్రం తర్వాత బాలయ్య -రవికుమార్‌ల కాంబోలో జైసింహా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. తాజాగా బాలయ్య మరో సినిమాకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది.. అదే ప్రముఖ కథా రచియత చిన్నికృష్ణ చెప్పిన కథ బాలయ్యకు నచ్చటంతో త్వరలోనే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కబోతోందని టాక్. నరసింహానాయుడు చిత్రం ఆయన కెరీర్‌లో చెప్పకోదగ్గ హిట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే.. ఈచిత్రం ఎన్నో రికార్డులను తిరగ రాసింది.. 2001లో బిగోపాల్ దర్శకత్వం వహించిన ఈచిత్రానికి ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు.తాజాగా ఈసినిమాకు సీక్వెల్‌గా ఓ కథను చిన్నికృష్ణ రాసుకున్నారట..బాలయ్యకు విన్పించటంతో ఆయనకూ ఓకే చెప్పారని టాక్.. త్వరలోనే ఈ సీక్వెల్‌పై అధికారికంగా ప్రకటన రానుంది..

సైరా... షూటింగ్ ప్రారంభం

అటు అభిమానులు, ఇటు తెలుగు సినీ పరిశ్రమ ఎంతో ఆసక్తిగా ఎదరుచూస్తున్న మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించ నున్న 151వ చిత్రం సైరా నరసింహా రెడ్డి బుధవారం అధికారి కంగా సెట్స్‌కు వెళ్లింది. హైదరాబాద్‌లోనే నేటి నుంచి డిసెంబర్ 22 వరకు సినిమా కోసం ప్రత్యేకంగా నిర్మించిన సెట్స్‌లో ఏకధాటిగా షూటింగ్ జరగ



నుంది.
ఈ క్రేజీ చిత్రానికి స్టైలిష్ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి దర్శకత్వం వహి స్తున్నారు.. రత్నవేలు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.. మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ కొణిదెల ప్రొడక్షన్ కంపెనీ నిర్మిస్తున్నారు.



'మహానటి' రిలీజ్ డేట్

తెలుగుసినిమా గర్వించదగ్గ నటి సావిత్రి..ఎటువంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా వచ్చి సినిమా ఇండస్ట్రీలో నిలదొక్కుకున్న ఆమె జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కుతున్న చిత్రం మహానటి.. ఎవడే సుబ్రహ్మణ్యం చిత్రంతో దర్శకుడిగా మారిన నాగ అశ్విన్ ఈసినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు.. ఈసినిమా మార్చి 29న విడుదల కాబోతోంది.. ఈసినిమాను ప్రముఖ నిర్మాత అశ్వనీదత్ నిర్మిస్తున్నారు. కీర్తిసురేష్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఈసినిమాలో సమంత, షాలినిపాండే ముఖ్యపాత్రలోకన్పించబోతున్నారు.. సావిత్రి భర్తగా దుల్కర్ సల్మాన్ నటిస్తున్న ఈచిత్రాన్ని తెలుగు,తమిళంలో కూడ ఒకేసారి తెరకెక్కించి ఒకేసారి విడుదల చేయనున్నారు.

అఖిల్‌ను అలా 'హలో'లో చూశా..

యూత్‌కింగ్ అఖిల్ హీరోగా కళ్యాణి ప్రియదర్శిన్ హీరోయిన్‌గా అన్నపూర్ణస్టూడియోస్ అండ్ మనం ఎంటర్‌ప్రైజెస్ సమర్పణలో మనం ఫేమ్ విక్రమ్ కె.కుమార్ దర్శకత్వంలో అక్కినేని నాగార్జున నిర్మిస్తున్న ఫ్యామిలీ , రొమాంటిక్ యాక్షన్‌చిత్రం హలో.. ఈచిత్రం షూటింగ్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలను జరుపుకుంటోంది.. హయ్యస్ట్ బడ్జెట్‌తో హైటెక్నికల్ వాల్యూస్ రూపొందుతున్న హలో చిత్రం డిసెంబర్ 22న వరల్డ్‌వైడ్‌గా అత్యధిక స్క్రీన్‌లో రిలీజ్ అవుతుంది.. ఈసందర్భంగా హలో చిత్ర విశేషాలను తెలపటానికి డిసెంబర్ 6న హైదరాబాద్ అన్నపూర్ణ సెవెన్ ఏకర్స్‌లో మీడియాతో మాట్లాడారు.

నాగార్జున మాట్లాడుతూ, హలో చిత్రాన్ని డిసెంబర 22న ప్రపంచ వ్యాప్తంగా విడుదలచేస్తున్నామన్నారు.. టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చిందరి పేర్కొన్నారు.. దీంతో మాలో ఒక ఉత్సాహం ఊపు వచ్చిందని, యుట్యూబ్‌లో డిజిటిల్ మీడియాలో ట్రైలర్ రిలీజ్ అయిన మూడు, నాలుగు రోజుల్లోనే హయ్యస్ట్ వ్యూస్ వచ్చాయన్నారు.. 8 మిలియన్స్ దాకా టచ్ అవుతోందన్నారు.. తప్పకుండా అందరి అంచనాలకు రీచ్ అవుతుందన్నారు.. సినిమా మూసి చాలా హ్యాపీగా ఉన్నామన్నారు.

10న వైజాగ్‌లోఎంజిఎం గ్రౌండ్‌లో ఆడియో

ఈసినిమాకు అనూప్ రూబెన్స్ మంచి సంగీతం అందించారని, డిసెంబర్ 10న వైజాగ్ ఎంజిఎం గ్రౌండ్‌లో ప్రేక్షకులు,అభిమానుల మధ్య ఆడియోను విడుదల చేయనున్నామన్నారు.. దాదాపు 2గంటలపాటు సాగే ఈ వేడుకలో అఖిల్ లైవ్‌షోలో ఒక పాట పాడి డ్యాన్స్ చేయబోతున్నాడని చెప్పారు.. విజయ్ చాలా మంచి డైరెక్టర్.. హలో కథ విన్నపుడు చాలా ఎగ్జైటింగ్ ఫీలయ్యామన్నారు.. 8,9 నెలలపాటు స్క్రిప్ట వర్క్ చేశామన్నారు..బ్యూటిఫుల్ రొమాం టిక్ యాక్షన్ స్టోరీ అన్నారు.. విక్రమ్ సినిమాల్లో ఉండే మ్యూజిక్ హలో లో ఊకడ ఉంటుందన్నారు..అఖిల్ మంచి సినిమా చేయాలని రెండేళ్లుగా వెయిట్ చేస్తున్నాడని,, తను ఎంత కష్టపడ్డాడో సినిమా చూస్తే అర్థమవుతుందన్నారు.. తనతో, అమలతో ప్రియదర్శన్ నిర్ణయం సినిమా చేశారు.. వారి అమ్మాయి కళ్యాణి ప్రియదర్శన తఖిల్‌తో హీరోయిన్‌గా నటిస్తోందన్నారు.. ఇందులో జగపతిబాబు, రమ్యకృష్ణ, అఖిల్ మదర్ ఫాదర్ క్యారెక్టర్స్‌లో నటించారన్నారు.. ఈసినిమాకు హాలీవుడ్ స్టంట్‌మాస్టర్ బాంబ్ బ్రౌన్ యాక్షన్ సీక్వెన్స్‌ను కంపోజ్‌చేసినట్టు తెలిపారు.. చాలా రియలిస్టిక్‌గా యాక్షన్ ఉంటుందన్నారు.. తొలిసారిగా హైదరాబాద్ మెట్రో, కృష్ణానగర్ రోప్‌టాప్స్ పైన యాక్షన్‌ని చిత్రీకరించామన్నారు..

అదే మాకు ఆస్కార్‌తో సమానం..

సాధారణంగా ఎప్పుడూ మేము కొత్తగా పబ్లిసిటీ చేస్తుంటాం.. హలో చిత్రంలోని వన్‌మినిట్ సాంగ్ రిలీజ్ చేశాం.. దానికి మంచి రెస్పాన్స్ వచ్చింది.. ఆడియోకి 1 మినిట్‌లో 4 సాంగ్స్ రిలీజ్ చేయబోతున్నాం.. డిసెంబర్ 18,19 కానీ ప్రీ రిలీజ్ ఫంక్షన హైదరాబాద్‌లో ప్లాన్ చేస్తున్నామన్నారు.. అఖిల్ యుఎస్‌లో ప్రమోషన్స్‌లో ఉన్నాడు.. రాగాగానే గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ఫంక్షన్ చేస్తామన్నారు.. హలో చిత్రానికి కూడ డిసెంబర్ 22న వసు న్నామన్నారు.. అని సెప్టెంబర్‌లోనే ఎనౌన్స్ చేశామని .ఎన్నిసినిమాలు రిలీజ్ అయినా పెద్దగా ప్రాబ్లమ్ ఉండదు ..మనకి చాలా థియేటర్స్ ఉన్నాయి.. నేను అఖిల్‌నుఎలా చూడాలనుకున్నానో అలా హలో లో చూశాను.. నా వరకు అఖిల్‌కి ఇంట్రడక్షన్ సినిమా ఇదే.. మనం నాన్నగారి చివరి చిత్రం.. ఆ చిత్రాన్ని ఎంతోప్రేమతో ప్రేక్షకులు గుండెల్లో దాచుకున్నారు.. అదే మాకు ఆస్కార్ అవార్డుతో సమానం.. నాగచైతన్య హీరోగా విక్రమ్‌కె.కుమార్ దర్శకత్వంలో ఒకసినిమా ప్లాన్‌చేస్తున్నామన్నారు.. నేను రామ్‌గోపాల్ వర్మ చేసే చిత్రం ఒక షెడ్యూల్ ఫినిష్ అయ్యింది.. సినిమా బాగా వస్తోంది.. తదుపరి షెడ్యూల్ జనవరిలో ప్రారంభమవుతుంది.

అదృష్టంగా భావిస్తున్నా



నటి కారుణ్య.. సినిమా హీరోయిన్ కావాలనే కలను సాకారం చేసుకుని సీత..రాముని కోసం చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది.. తన్మయ్ చిన్మయ ప్రొడక్షన్స్ రోల్ కెమెరా యాక్షన్ బేనర్స్‌పై ఇబాక్స్ తెలుగు టివి సమర్పణలో అనిల్ గోపిరెడ్డి దర్శకుడిగా శిల్పశ్రీరంగం, సరిత గోపిరెడ్డి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. డిసెంబర్ 15న అత్యధిక స్క్రీన్లలో రిలీజ్‌కానుంది.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మాది కాకినాడ.. డిగ్రీ పూర్తిచేశాను.. సినిమా హీరోయిన్ కావాలనేది నా కల.. అందుకు హైదరాబాద్ వచ్చి హీరోయిన్‌గా ట్రై చేశా.. ఈసినిమా ఆఫర్ ఎలా వచ్చిందంటే అనిల్‌గోపిరెడ్డిగారు హీరోయిన్స్‌కోసం సెర్చ్ చేసు్నారని రామిరెడ్డి తనను రికమండ్ చేశారు.. ఫొటోషూట్‌తో నన్ను సెలక్ట్ చేశారు.. ఈచిత్రంలో నా క్యారెక్టర్ సీత.. ఒక బాపు బొమ్మలా ఆ క్యారెక్టర్ ఉంటుంది.. ఆడియన్స్‌కుబాగా కనెక్ట్ అవుతుందనే నమ్మకం ఉంది..



చలో..ఫస్ట్‌సాంగ్ రిలీజ్

ఫ్యామిలీ హీరోగా పేరొందిన నాగశౌర్య వెండి కుడుముల దర్శ కత్వంలో నటిస్తున్న చిత్రం ఛలో..శంకర ప్రసాద్ ముల్పూరి సమర్పణలో నిర్మాత ఉషా ముల్పూరి ఈచిత్రాన్ని ఐరా క్రియేషన్స్ బ్యానర్‌లో ప్రొడక్షన్ నెం.1గా నిర్మిస్తున్నారు.. ఇటీవలే హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఛలో చిత్రంలోని చూసి చూడగానే అనే సాంగ్‌ను విడుదల చేశారు.. మహతి స్వర సాగర్ సంగీతం అందించారు. దర్శకుడు వెంకి కుడుముల మాట్లాడుతూ, ఈ పాటను యూట్యూబ్‌లో రిలీజ్‌చేసిన కొద్ది గంటల్లోనే పాజిటివ్ స్పందన వచ్చిందన్నారు.. సినిమా చాలా బాగా వచ్చిందని, గుంటూరు ఎసి కళాశాలలో ఈసాంగ్ షూట్ చేయటం జరిగిందన్నారు. నాగశౌర్య మాట్లాడుతూ, టీజర్‌కు మంచిస్పందన వచ్చిందని అన్నారు. చూసి చూడగానే పాటను మణిశర్మగారి తనయుడు మహతి స్వరసాగర్ అద్భుతంగా కంపోజ్ చేశారన్నారు.. కార్యక్రమంలో చిత్ర సమర్పకుడు శంకర ప్రసాద్, తదితరులు మాట్లాడారు..

ఇండస్ట్రీలోకి ఎంటరై దర్శకత్వశాఖలో వర్క్ చేసిన సప్తగిరి నటుడిగా మారి అంచెలంచెలుగా ఎదుగుతూ స్టార్ కమెడియన్ రేంజ్‌కి చేరుకున్నారు.. సప్తగిరి ఎక్స్‌ప్రెస్‌తో హీరోగా తెరంగేట్రం చేసి ఆచిత్ర విజయంలో తనకంటూ సెపరేట్ మార్కెట్‌ను ఏర్పరచుకున్నారు. మలి చిత్రంగా సప్తగిరి ఎల్ఎల్‌బి తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు.. అభిరుచిగల నిర్మాత డాక్టర్ రవికిరణ్ నిర్మిస్తున్న ఈచిత్రం నేడు రిలీజ్‌కాబోతోంది.. ఈసందర్భంగా సప్తగిరితో ఇంటర్వ్యూ విశేషాలు.

లాయర్లకు అంకితం



సప్తగిరి ఎల్ఎల్‌బి ప్రతిఒక్కరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది ఈచిత్రం ఎలా ఉంటుంది?

ఒక కామన్‌మాన్‌ని రిప్రజెంట్ చేస్తూ ంచి సందేశాత్మకంగా సప్తగిరి ఎల్ఎల్‌బి చిత్రం ఉంటుంది.. భారతదేశంలో పుట్టిన ప్రతి పౌరుడికి సమానమైన హక్కు ఉండాలి.. ప్రతిఒక్కరికీ న్యాయం దక్కాలి.. అని పోరాడే ఒక చిన్న లాయర్ కథ ఇది.. నీతి నిజాయితీతో మనసుకి హత్తుకునేలా సినిమా ఉంటుంది.

రీమేక్ చేయాలని ఎందుకన్పించింది?

మంచి మెసేజ్ ఓరియెంటెడ్ సినిమాచేయాలని నా కోరిక.. హిందీలో సూపర్‌హిట్ అయినజూలీ ఎల్ఎల్‌బి కథలోమంచి స్ట్రాంగ్ కంటెంట్ ఉంది.. దానిని తీసుకుని తెలుగు నేటివిటీకి తగ్గట్టు మార్పులు చేసి కమర్షియల్ ఎలిమెంట్స్‌ని జోడించి చేశాం.. ఇప్పటికి 70 సినిమాల్లో కమెడియన్‌గా చేశా. మళ్లీ అదేచేస్తే నాకు వేరియేషన్ ఉండదు.. అలాగే ఏడుసంవత్సరాలుడైరెక్షన్ శాఖలో పనిచేశా.. నా థాట్స్‌కి తగ్గట్టు ఒక కెమెరామెన్‌ని రిప్రజెంట్ చేస్తూ సినిమా తీయాలని నిర్ణయించుకున్నా. అందుకే ఈసినిమా లయర్లందిరికీ అంకిత చేశాం..

హీరోగా రైట్‌స్టెప్ వేశారని భావిస్తున్నారా?

కమెడియన్‌గా 70 సినిమాలు చేశాను.. ఇలా లైఫ్‌లో వేరియేషన్ ఏముంది ..ఏసినిమా చూసినా సప్తగిరి అనేవాడు ఒకేలా కన్పిస్తున్నాడు. కొన్ని మంచి క్యారెక్టర్లు చేశాను.. కొన్నిసక్సెస్ అయ్యాయి. కొన్ని ఫెయిల్ అయ్యాయి.. బట్‌నాకు వేరియేషన్ కన్పించలేదు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా చాలా కష్టపడ్డాను.. నాకంటూ కొన్ని ఆలోచనలు ఉన్నాయి.. నాకంటూ ఒక గోల్ ఉంది.. అనుకోకుండా కమెడియన్ అయ్యాను.. అనుకోకుండా హీరోనయ్యాను. నా ఫస్ట్ సినిమాతో సక్సెస్ అయ్యాను.. ఈసినిమాతో కూడ సక్సెస్ అవుతాననే నమ్మకంతో ఉన్నాను. డైరెక్టర్‌గారు నేను అనుకున్న విధంగాఅవుట్‌పుట్ ఇచ్చారు.. ఈసినిమాతో ఆయన వందశాతం సక్సెస్ కొడతారు..

డాన్సులు బాగా చేస్తున్నట్టు ఉన్నారు?

నాకు డ్యాన్సులుచేయాలని కసిగా ఉంది.. సాంగ్స్ వినగానే నాలో ఒక మూమెంట్ వచ్చేది.. దానికోసం ఎంతో రిహార్సల్స్ చేసి చాలా కష్టపడి డ్యాన్సులుచేశాను..

లాయర్ క్యారెక్టర్‌చేశారు కదా ఏమైనా ట్రైనింగ్?

చాలామంది లాయర్లను కలిశా.. సెక్షన్స్ గురించి తెలుసుకున్నా.. అవన్నీ కరెక్టుగా చెప్పగలిగా..

నిర్మాత రవికిరణ్ గురించి?

మా కాంబినేషన్‌లో వచ్చిన మొదటి చిత్రం సప్తగిరి ఎక్స్‌ప్రెస్.. సూపర్‌హిట్ అయ్యింది.. నిర్మాతగా ఆయన చాలా హ్యాపీ.. మేం పెట్టిన దానికి వందశాతం శాటిస్‌ఫై అయ్యాం.. ఈసినిమాను ఆయన కాంప్రమైజ్‌కాకుండా చాలా గ్రాండియర్‌గా నిర్మించారు..

తదుపరి చిత్రాలు: ఎక్కువగా రీమేక్‌లు వస్తున్నాయి.. సినిమా బాగుంటే చేస్తాను..నేను బాగుండటమే కాదు. నా నిర్మాత అందరూ బాగుండాలి.. అలా సేఫ్‌జోన్‌లో ఉండేలా సినిమా చేస్తాను.. సప్తగిరి ఎల్ఎల్‌బిసినిమా నిజాయితీతో కూడిన ఒక లాయర్‌స్టోరీ.. అందరి మనసులు గెలుచుకునేలా ఉంటుంది.

నిలేష్ హీరోగా

డీసెంట్ డైరెక్టర్ జయంత్‌సి.పరాన్జీ దర్శకత్వంలో ఇషాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రూపొందుతున్నచిత్రం నరేంద్ర.. ఈచిత్రంలో నరేంద్ర అనే పవర్‌ఫుల్‌క్యారెక్టర్ ద్వారా నిలేష్ అనే హీరోను తెలుగు తెరకు పరిచయం చేస్తున్నారు.. ఇజబెల్లి హీరోయిన్‌గా పరిచయం అవుతోంది.. జనవరి నెలలో హైదరాబాద్, గుజరాత్‌లో ఏకధాటిగా షెడ్యూల్ ప్లాన్ చేస్తున్నారు.. పాకిస్థాన్ నేపథ్యంలో ఈచిత్రం రూపొం దనుంది.. రామ్ సంపత్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు..





'సాహో' సాగసరి

బాలీవుడ్‌లో నిదానంగా హిట్లు కొడుతూ కాస్త డిపెండబుల్ హీరోయిన్‌గా ఎదిగింది శ్రద్ధాకపూర్.. ఏక్ విలన్, ఆశికి2 వంటి సినిమాలతో ప్రేక్షకులకు దగ్గరైంది.. అయితే గ్లామరసం చిందించకపోతే పెద్దస్టార్ అవ్వటం కష్టమని గుర్తించి ..అటువైపు కూడ బాగాదనే అడుగులు వేసింది.. ప్రస్తుతం 'సాహో' సినిమాలో ప్రభాస్ సరసన హీరోయిన్‌గా చేస్తున్న ఈ సొగసరి ఇపుడు రకరకాల ఫొటో షూట్లతో కూడ ఇంప్రెస్ చేస్తోంది.. తాజాగా ప్రముఖ మ్యాగజైన్ కవర్‌పేజీకి ఎక్కేసింది.. ఎలా హంగామా చేస్తుందో తన వయ్యారపు ఒంపులను నలుపురంగు డ్రస్సులో విరబూయిస్తూ.. అమ్మడు ఆ కాళ్ల సోయగాలను దారబోసింది. ఆచిత్రమే ఇది..

కార్పొరేట్ పన్నురేటు తగ్గించాలి

ఆర్థిక మంత్రి జైట్లీకి పరిశ్రమ వర్గాల విజ్ఞప్తి



న్యూఢిల్లీ, డిసెంబరు 6: ప్రైవేట్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రోత్సాహకాలతో పాటుగా కార్పొరేట్ పన్నురేటు తగ్గించాలని పరిశ్రమల సంఘాలు బుధవారం ప్రభుత్వాన్ని కోరాయి. బడ్జెట్ సమర్పణకు ముందు సన్నాహాకంగా వివిధవర్గాలతో జరిపే సమావేశాల్లో భాగంగా ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ పరిశ్రమ రంగ ప్రతినిధులతో బుధవారం సమావేశమయ్యారు. ప్రస్తుతం 30శాతం దాకా ఉన్న కార్పొరేట్ పన్నును 18-25శాతానికి తగ్గించాలని ఈ ప్రతినిధులు జైట్లీకి సూచించారు. కాగా వర్కింగ్ కేపిటల్ నిలిచిపోవడంతో సమస్యలు ఎదుర్కొంటున్న ఎగుమతిదారులు ఎగుమతి ఆదాయంపై పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలని విదేశీ ద్రవ్య రాబడిపై పన్నురేట్లను తగ్గించాలని జిఎస్‌టి రిఫండ్‌లను సత్వరం చెల్లించాలని ఆర్థిక మంత్రిని కోరారు. కార్పొరేట్ పన్నురేటును 25శాతానికి తగ్గిస్తామని ఆర్థిక మంత్రి గతంలో ఎప్పుడో చెప్పడం జరిగిందని ఆయన ఈ సారి బడ్జెట్‌లో తన హామీని నెరవేరుస్తారని ఆశిస్తున్నామని ఫిక్కి అధ్యక్షుడు పంకజ్ పటేల్ తెలిపారు. జైట్లీ ఫిబ్రవరి1న 2018-19కేంద్ర బడ్జెట్‌ను సమర్పించనున్న విషయం తెలిసిందే. గతజూలై 1న వస్తుసేవల పన్ను (జిఎస్‌టి) అమలుచేసిన తర్వాత సమర్పిస్తున్న తొలిపూర్తిస్థాయి బడ్జెట్ ఇదే. అంతేకాకుండా 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రస్తుత ప్రభుత్వం సమర్పించనున్న చివరి బడ్జెట్ కూడా ఇదే కావడం గమనార్హం. చిన్న, మధ్యతరగతి పరిశ్రమలు, స్టార్టప్‌రంగంలో పెట్టుబడులు ద్వారా ఉపాధికల్పనకు, నూతన ఆవిష్కరణకు ప్రభుత్వం మద్దతు అందించాలని కొత్త పెట్టుబడులకు నిర్దిష్టమైన ప్రోత్సాహకాలను ప్రకటించాలని కూడా ఫిక్కి ప్రభుత్వాన్ని కోరినట్లు పటేల్ చెప్పారు. అలాగే తయారీకి అవసరమైన అన్ని సదుపాయాలతో పాటు ఎలాంటి పన్నులు, నియమనిబంధనలు లేని ఒక ఎక్స్‌పోర్ట్‌జోన్‌ను ఏర్పాటు చేయాలని కూడా ఫిక్కి సూచించినట్లు ఆయన చెప్పారు. 'కార్పొరేట్ పన్నులను తగ్గించాలని మేము ప్రభుత్వాన్ని కోరాము. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు కార్పొరేట్ పన్నులు తగ్గిస్తున్నాయి. భారతదేశం లో ఈ పన్నులు అధికంగా ఉన్నాయి. ప్రైవేట్ రంగానికి అధిక డిమాండ్‌ను అలాగే మరిన్ని పెట్టుబడులను సృష్టించాల్సిన అవసరముంది. అయితే దురదృష్టవశాత్తు జిఎస్‌టిలో పన్నుల రేట్లను పెంచడం జరిగింది' అని సిఐఐ అధ్యక్షురాలు శోభనా కామినేని అన్నారు. జిఎస్‌టి అమలు రిఫండ్‌ల చెల్లింపుల్లో ఆలస్యం ఆందోళన కలిగిస్తుందని, డ్రాబ్యాక్‌తో పాటుగా ఐజిఎస్‌టిరిఫండ్‌ను ఇవ్వాలనితాము ప్రభుత్వా నికి సూచించామని ఇఐపిసి ఇండియా మాజీ అధ్యక్షుడు పికె షా చెప్పారు. అమెరికాలో ఎగుమతి రాబడుల కోసం ప్రత్యేక పన్నురేటుఉందని, అందువల్ల ఎగుమతిరాబడులపై మామూలుగా విధించే కార్పొరేట్ పన్నుల కన్నా తక్కువ పన్నురేటు ఉండాలని తాము సూచించామని ఆయన చెప్పారు. గత జూలైలో జిఎస్‌టి అమలు తర్వాత కనీసం 60-70వేల కోట్ల రూపాయల మేర ఎగుమతుల రిఫండ్‌ను ఆగి పోయాయని ఆయన తెలిపారు. కాగా కార్పొరేట్ పన్నును అభివృద్ధి చెందిన పారిశ్రామికదేశాలతో సమానంగా 25శాతానికి తగ్గించాలని దీనివల్లపెట్టుబడులను ఆకర్షించడానికి మరిన్ని ఉద్యోగాల కల్పనకు వీలుకలుగుతుందని తాము సూచించినట్లు అసోచామ్ అధ్యక్షుడు సందీప్ గజోడియాచెప్పారు. అలాగే దాదాపు 20శాతం ఉన్న డివిడెంట్ పంపిణీ పన్నును కూడా తగ్గించాలని తాము కోరినట్లు ఆయన తెలిపారు.తోలు వస్తువుల ఎగుమతులపై ప్రత్యక్ష పన్నులను తగ్గించాలని మహిళా ఉద్యోగులను ప్రోత్సహించడం కోసం ఒక పథకాన్ని ప్రకటించాలని జిఎస్‌టికింద రిఫండ్ చెల్లింపులను వేగవంతం చేయాలని తాము కోరినట్లు తోలు ఉత్పత్తుల ఎగుమతిదారుల మండలి ఉపాధ్యక్షుడు పిఆర్ అక్వీల్ అహమ్మద్ తెలిపారు.

వడ్డీరేట్లు యథాతథం

ముంబై, డిసెంబరు 6: కీలక వడ్డీరేట్లను రిజర్వ్‌బ్యాంకు యథాతథంగా ఉంచింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఐదో ద్వైమాసిక పరపతి విధాన సమీక్ష నిమిత్తం పరపతి విధాన కమిటీ మంగళ, బుధవారాల్లో భేటీ అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశ నిర్ణయాలను ఆర్‌బిఐ బుధవారం వెల్లడించింది. ద్రవ్యోల్బణం పెరిగిన దృష్ట్యా ఈ సారి కీలకరేట్లలో మార్పులు చేయలేదని, వాటిని యథాతథంగానే ఉంచనున్నట్లు ప్రకటించింది. అక్టోబరులో జరిగిన సమావేశంలోనూ కీలకరేట్ల జోలికి వెళ్లని ఎంపిసి వరుసగారెండోసారి ఎలాంటి మార్పులు చేయకపోవడం విశేషం. చివరిసారి ఆగస్టులో పావుశాతం కోత విధించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడు, నాల్గో త్రైమాసికాలకు ద్రవ్యోల్బణం 4.3 నుంచి 4.7శాతం ఉంటుందని పరపతివిధాన కమిటీ అంచనా వేసింది. కాగా. వృద్ధిరేటులో ఎలాంటి ఉండబోదని పేర్కొంది. వచ్చేఏడాది మార్చి 31తో ముగిసే ఆర్థికసంవత్సరానికి వృద్ధి రేటు 6.7శాతంగా ఉంటుందని ఆర్‌బిఐ గతంలో అంచనావేసిన విషయంతెలిసిందే. తాజా సమావేశంలోనూ అదేరేటును పేర్కొంది. ఈసందర్భంగా ఆర్‌బిఐగవర్నర్ ఉర్జిత్‌పటేల్ మాట్లాడుతూ ఆర్థికవ్యవస్థలో ఇటీవలచోటుచేసుకున్న సంస్కరణలతో వృద్ధిరేటు అంచనాను చేరు కుంటామని ఆశాభావం వ్యక్తంచేశారు. 2018 ఫిబ్రవరి 6,7తేదీల్లో చివరి ద్వైపాక్షిక పరపతివిధాన సమీక్ష జరగనుంది. రెపోరేటు 6శాతం, రివర్స్ రెపోరేటు 5.75 శాతం, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ రేటు 6.25శాతం, బ్యాంకు రేటు 6.25శాతం.



లాభాలు / నష్టాలు

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
ఇన్ఫోసిస్	990.40	0.61
డిఎల్‌ఎఫ్	231.45	0.50
భెల్	90.35	0.33
మారుతిసుజుకి	8617.00	1.42
కోల్‌ఇండియా	265.95	0.26
బ్రిటానియా	4775.00	0.24
టాటాఇండియా	732.85	1.14
అంబుజాసిమెంట్స్	262.50	0.90
జెట్‌ఎయిర్‌వేస్	682.85	0.70
ఎసిసి	1688.50	0.00
హావెల్స్	510.30	0.72

మార్కెట్ నష్టాలు (బిఎస్‌ఇ)

ప్రెస్టీజ్	305.00	-2.24
జిందాల్‌స్టీల్	158.65	-3.91
ఇన్‌ఫ్రాటెల్	369.60	-2.24
హిండాల్కో	231.70	-3.38
ఇక్రా	3881.05	-2.17
గ్రాసిమ్	1095.90	-2.04
ఐసిఐసిఐబ్యాంకు	200.40	-1.96
క్రిసిల్	1774.90	-1.93
ట్రైటాన్	773.55	-2.47
గ్లెన్‌మార్క్	536.55	-1.79
ఇండిగో	1132.05	-1.75

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)
ఫామ్‌గేట్ (Farmgate)	70
డ్రెస్డ్ (Dressed)	84
విత్ స్కిన్ (with skin)	118
స్కిన్‌లెస్ (Skinless)	139

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (7 - 12 - 2017) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	500	Hyderabad
(రిటైల్ ధర రూ.5.60	(Retail Price Rs.5.60)	
విజయవాడ	480	Vijayawada
గోదావరి	480	Godavari
విశాఖపట్నం	480	Visakha
వరంగల్	500	Warangal
చిత్తూరు	513	Chittoor
చెన్నై	520	Chennai
ముంబయి	547	Mumbai
న్యూఢిల్లీ	510	New Delhi
కోల్‌కతా	498	Kolkata
బెంగళూరు	520	Bangalore
నమక్కల్	505	Namakkal

బులియన్ ధరలు

	6 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29690	29870
22 క్యారెట్లు (10గ్రా)99.5	27810	27990
వెండి .999 (కేజీ)	40631	41847
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29700	29890
22 క్యారెట్లు (10గ్రా)99.5	27820	28010
వెండి .999 (కేజీ)	40626	41835
చెన్నయ్		
24 క్యారెట్లు10గ్రా)	29660	29910
22 క్యారెట్లు	27780	28030
వెండి బార్ (కేజీ)	40633	41866
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29710	29940
22 క్యారెట్లు (10గ్రా)	27830	28060
వెండి (కేజీ)	40657	41872
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29660	29910
22 క్యారెట్లు (10గ్రా)99.5	27780	28030
వెండి .999 (కేజీ)	40631	41847
విశాఖపట్నం		
24 క్యారెట్లు10గ్రా)	29660	29910
22 క్యారెట్లు	27780	28030
వెండి బార్ (కేజీ)	40631	41847

మార్కెట్లకు ఆర్‌బిఐ షాక్

సెన్సెక్స్ 205పాయింట్లు పతనం

ముంబై, డిసెంబరు 6: కీలకవడ్డీరేట్లను యథాతథంగా కొనసాగించాలని రిజర్వ్‌బ్యాంకుకు చెందిన ద్రవ్యవిధానం సమీక్ష కమిటీ బుధవారం నిర్ణయించడంతోపాటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4.3-47శాతానికి పెరగవచ్చని అంచనావేసిన నేపథ్యంలో దేశీయ స్టాక్‌మార్కెట్లు భారీ నష్టాలను చవిచూశాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 205.26పాయింట్లు పతనమై, 32.597.18పాయింట్ల వద్ద ముగియగా, నిఫ్టీ సైతం 74.15పాయింట్లు తగ్గి 10,044.10పాయింట్ల వద్ద ముగిసింది. ఐటి, టెక్ రంగాల సూచీలు తప్ప బిఎస్ఇలోని అన్ని రంగాల సూచీలు నష్టాలో ముగిసాయి. ప్రధానంగా మెటల్ సూచి 2శాతానికి పైగా నష్టపోగా, పిఎస్‌యు, బ్యాంకింగ్, మౌలిక సదుపాయాల రంగాల సూచీలు సైతం 1శాతానికి పైగా నష్టపోయాయి. అయితే ఐటి సూచి 0.32 శాతం, టెక్ సూచి 0.03శాతం లాభపడ్డాయి. సెన్సెక్స్‌లో లాభపడిన తొలి 5స్టాక్స్‌లో రిలయన్స్ 1.76శాతం వృద్ధితో అగ్రస్థానంలో నిలువగా, మారుతి, హిందూస్థాన్ యూనిలీవర్, ఇన్ఫోసిస్, పవర్‌గ్రిడ్ ఆ తర్వాత స్థానాల్లో ఉన్నాయి. నష్టపోయిన వాటిలో సన్‌ఫార్మా 2.3శాతం నష్టంతో తొలిస్థానంలో ఉండగా, స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐసిఐసిఐబ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, బజాజ్‌ఆటో కూడా భారీగానే నష్టపోయాయి. దాదాపుగా బ్యాంకింగ్ స్టాక్స్ అన్ని కూడా నష్టాలను చవిచూశాయి. ఇదిలా ఉండగా మంగళవారం విదేశీ పోర్ట్‌పోలియో ఇన్వెస్టర్లు రూ.1,470.56కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశాయి. మరోవైపు దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు సైతం 1,074.39కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశాయి. మంగళవారం వాల్‌స్ట్రీట్‌నష్టాలు చవిచూసిన నేపథ్యంలో ఆసియాస్టాక్స్ సైతం నష్టాల్లో ముగిసాయి. మరోవైపు ఐరోపా మార్కెట్లలో సైతం ట్రేడింగ్ మొదట్లోనే మిశ్రమధోరణి కనిపించింది.



కొత్త అపాచీ బైక్ లాంచ్

హైదరాబాద్, డిసెంబరు 6: టివిఎస్ మోటార్ కొత్త సూపర్ బైక్‌ను లాంచ్ చేసింది. ఇండియన్ మార్కెట్లో అపాచీ ఆర్ఆర్ 310 పేరుతో దీన్ని విడుదల చేసింది. రెడ్ కలర్ పెయింట్ స్కీము ఫినిషింగ్ అపాచీ ఆర్ఆర్ 310బైక్‌ను రేస్ స్పీక్ ట్రెల్లిస్ ఫ్రేమ్, డెవిల్ హార్న్ ఎల్ఇడి టెయిల్ లైట్‌తో అభివృద్ధి చేసింది. ఫాస్ట్, ఏరో డైనమిక్, స్పోర్టీ లుక్‌తో సరికొత్త అపాచీ 310 ఆర్ఆర్ బైక్ లవర్స్‌కు స్పోర్టీ అనుభవాన్ని అందిస్తుందని, 2.9సెకండ్లలో గరిష్టంగా 160 కెఎంపిహెచ్ వేగాన్ని అందుకుంటుందని కంపెనీ తెలిపింది. దీనిధరను రూ.2.05లక్షలు (ఎక్స్‌షోరూం -ఢిల్లీ)గా నిర్ణయించింది. బుకింగ్స్ వెంటనే ప్రారంభం కానుండగా, ఈనెలాఖరుకు డెలివరీ ఇవ్వనుంది. దాదాపు 60 దేశాల్లో ఈ సూపర్‌బైక్ వినియోగదారులకు అందుబాటులో ఉంచనుంది. బిఎమ్ డబ్ల్యూ జి310 ఆర్, జి310జిఎస్ బైకుల్లో పొందు పరిచిన ఇంజిన్‌తో దీన్ని రూపొందించడం విశేషం. అప్‌సైడ్ డౌన్ ఫ్రంట్ ఫోర్క్స్, వెర్టికల్ డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, రెండు చక్రాలకు డిస్క్ బ్రేకులు, ఇరు వైపులా యాంటిలాక్ బ్రేకింగ్ సిస్టమ్ లాంటివి ప్రధాన ఫీచర్లుగా ఉన్నాయి. 313 సిసి కెపాసిటి సింగల్ సిలిండర్ ఇంజన్, గరిష్టంగా 34 బిహెచ్‌పి పవర్ 29 ఎన్ఎమ్ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. కాగా కెటిఎమ్ ఆర్‌సి 390 కవాసకి నింజా 300, బెనెల్లీ 302 ఆర్ వంటి మోటార్ సైకిళ్లకు గట్టి పోటీనివ్వనుందని మార్కెట్ వర్గాల అంచనా. మరోవైపు తొలి ఏడాదిలో 10వేల యూనిట్లను విక్రయించాలని టివిఎస్ మోటార్ లక్ష్యంగా పెట్టుకుంది.



టాటామోటార్స్ ఎలక్ట్రానిక్ వాహనాల విడుదల

ముంబై, డిసెంబరు 6: గుజరాత్‌లోని తన సనంద్‌ప్లాంట్ నుంచి టాటామోటార్స్ బుధవారం టైగర్ ఎలక్ట్రానిక్ వాహనాల తొలి బ్యాచ్‌ని విడుదల చేసింది. 10ఎలక్ట్రానిక్ వాహనాల కోసం ఎనర్జీ ఎఫిషియెన్సి సర్వీసెస్ లిమిటెడ్ పిలిచిన టెండర్‌లో భాగంగా ఈ వాహనాలను టాటామోటార్స్ తయారు చేసింది. టాటా మోటార్స్‌కు ఇది మరపురాని గర్వించదగ్గ క్షణమని టాటాగ్రూప్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ ఒక ప్రకటనలో తెలియచేశారు. భారతదేశంలో ఈ-మొబిలిటి భవిష్యత్తును నిర్మించడంలో తాము కలిసి పనిచేస్తున్నందున ఈ ఎలక్ట్రానిక్ వాహనాలకు తమ కస్టమర్లు సానుకూలంగా స్పందిస్తారన్న నమ్మకం తమకుందని ఆయన ఆ ప్రకటనలో తెలియజేశారు. టైగర్ ఎలక్ట్రానిక్ వాహనాలతో కంపెనీ దేశంలో ఈ-మొబిలిటిని ప్రోత్సహించడంలో తన ప్రయాణాన్ని ప్రారంభించిందని టాటామోటార్స్ సిఇఒ, ఎండి గున్‌టెర్ బుషెక్ తెలిపారు. ఇఇఎస్ఎల్ గత సెప్టెంబరులో 10వేల ఎలక్ట్రానిక్ వాహనాలకు పిలిచిన టెండర్‌లో టాటామోటార్స్ అతితక్కువ బిడ్డర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మొదటి దశలో ఆ సంస్థ 250 ఎలక్ట్రానిక్ వాహనాలను అందచేయాల్సి ఉంది.



జియోకు పోటీగా ఎయిర్‌టెల్ మరో ఫోన్

ముంబై, డిసెంబరు 6: రిలయన్స్ జియోఫోన్‌కు టెలికాం దిగ్గజం ఎయిర్‌టెల్ మరో కౌంటర్ ఇచ్చింది. అత్యంత తక్కువ ధరలో మరో 4జి స్మార్ట్‌ఫోన్ ఇంటెక్స్ ఆక్వా లయన్స్ ఎన్1ను లాంచ్ చేసింది. రూ.1649కే ఈ స్మార్ట్‌ఫోన్ లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఇంటెక్స్ భాగస్వామ్యంలో ఎయిర్ టెల్ ఈ స్మార్ట్‌ఫోన్‌ను తీసుకొచ్చింది. ఈ భాగస్వామ్యంలోనే మరో రెండు ఇతర స్మార్ట్‌ఫోన్లను కూడా అందుబాటులోకి తెచ్చింది. రూ.1999కు ఆక్వా ఏ4ను, రూ.4,379కు ఆక్వా ఎస్3ను లాంచ్‌చేసింది. సెల్‌కాన్, కార్బన్‌లతో ఎయిర్‌టెల్ భాగస్వామ్యం ఏర్పరచుకున్న సంగతి తెలిసిందే. ఇంటెక్స్ భాగస్వామ్యంతో మేరా పెహ్లా స్మార్ట్ ఫోన్ కార్యక్రమాన్ని ఎయిర్‌టెల్ మరింత విస్తరిస్తోంది. ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ జియో ఇంటర్నెట్ ఎనాబుల్డ్ ఫీచర్‌ఫోన్‌ను లాంచ్‌చేసిన సంగతి తెలిసిందే. వొడాఫోన్ కూడా దేశీయ మొబైల్ హ్యాండ్‌సెట్ తయారీ దారు మైక్రోమాక్స్‌తో జతకట్టి, రూ.999కే 4జి స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేసింది. జియోఫోన్ లాంచింగ్ అనంతరం దిగ్గజ టెలికాం కంపెనీలు, మొబైల్ మేకర్స్‌తో భాగస్వామ్యం ఏర్పరచుకుని స్మార్ట్‌ఫోన్లను విడుదల చేస్తున్నాయి. నేడు లాంచ్ చేసిన ఈ ఇంటెక్స్ ఆక్వా లయన్స్ ఎన్1 స్మార్ట్‌ఫోన్‌లో ఆండ్రాయిడ్ 7.0నోగట్, డ్యూయల్ సిమ్ కార్డులు, 4 అంగుళాల డబ్ల్యూవీజిఎ డిస్‌ప్లే 1.1గిగాహెడ్జ్ మీడియా టెక్ ప్రాసెసర్, 1జిబిర్యామ్, 2 మెగా పిక్సెల్ రియల్ కెమేరా, 0.3మెగాపిక్సెల్ ప్రంట్ ఫేసింగ్ కెమెరా, 8జిబి స్టోరేజ్, 128జిబి వరకు విస్తరణ మెమరీ, 4జి వాయిస్ ఓవర్ ఎల్టీఈ, వైఫై ఫీచర్లున్నాయి. ఈ స్మార్ట్‌ఫోన్ అసలు ధర రూ.3,799. రూ.3,149 డౌన్‌పేమెంట్ కట్టి ఈ స్మార్ట్‌ఫోన్‌ను పొందవచ్చు. ఈమొత్తం నుంచి రూ.1500ను ఎయిర్‌టెల్ క్యాష్‌బ్యాక్ రూపంలో అందిస్తుంది. దీంతోఅందుబాటులోకి వచ్చే ఆక్వాలయన్స్ ఎన్1స్మార్ట్‌ఫోన్ ధర రూ.1,649.



2019 నాటికి టాప్-10లో ఉంటాం

ఫ్యూచర్స్ గ్రూప్ సిఇఒ కిశోర్ బియానీ ధీమా

ముంబై, డిసెంబరు 6: బిగ్ బజార్, బ్రాండ్ ఫ్యాక్టరీ, సెంట్రల్ లాంటి ఫ్యాషన్ చైన్స్ కలిగి ఉన్న ఫ్యూచర్ గ్రూప్ 2019 ఆర్థిక సంవత్సరం నాటికి దాదాపు 35 కోట్ల దుస్తుల అమ్మకాలతో ప్రపంచంలోనే టాప్ 10ఫ్యాషన్ కంపెనీల్లో ఒకటిగా నిలుస్తుందని ఆ గ్రూప్ సిఈవొ కిశోర్ బియానీ బుధవారం చెప్పారు. ఈ కంపెనీ నాగపూర్‌లో 30 కోట్లకు పైగా దుస్తులను నిల్వచేయగల సామర్థ్యంతో ఒక సమీకృత గిడ్డంగిని నిర్మించిన విషయం తెలిసిందే. రోజురోజుకు దేశంలో యువతీ యువకుల్లో ఫ్యాషన్ పట్ల పెరుగుతున్న మోజు, లైఫ్‌స్టైల్ ఫ్యాషన్ పట్ల వినియోగదారుల్లో ఆసక్తి పెరుగుతున్నదృష్ట్యా రాబోయే రోజుల్లో తమ వ్యాపారం మరింత విస్తరిస్తుందని కంపెనీ భావిస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరం నాటికల్లా తమ ఫ్యాషన్ యూనిట్ల రాబడే దాదాపు 20 కోట్ల రూపాయలకు చేరుకుంటుందని ఆయన చెప్పారు. అయితే లాభాలు ఏ మేరకు ఉండవచ్చన ప్రశ్నకు ఆయన ఎలాంటి వ్యాఖ్య చేయలేదు. 35 కోట్ల దుస్తుల తయారీతో 2019 ఆర్థిక సంవత్సరం నాటికి ప్రపంచంలోనే టాప్-10 ఫ్యాషన్ కంపెనీల్లో ఒకటిగా తాము ఉంటామని ఆయన చెప్పారు. మిగతా కంపెనీలన్ని ప్రపంచ దేశాల్లో వ్యాపారాలు సాగిస్తుండగా తమ గ్రూప్ మాత్రం ఫ్యాషన్ విభాగం నుంచే 3-3.5 బిలియన్ డాలర్ల ఒక్క భారత్‌లోనే కార్యకలాపాలు నిర్వర్తిస్తోందని రెవిన్యూను ఆర్జించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన గుర్తు చేశారు. ఈ కంపెనీ తమ సొంత ఆయన వివరించారు. ప్రపంచంలోనే టాప్-10 బ్రాండ్లతో పాటు జాన్ మిల్లర్స్, క్లర్క్స్, అర్బన్ ఫ్యాషన్ రిటైల్ సంస్థల్లో జారా, హెచ్ అండ్ ఎం, నైకీ లాంటి ఎమ్, ఇతర బ్రాండ్ల దుస్తులను కూడా విక్రయిస్తోంది. కాగా ఏడాదికి 120 కోట్ల దుస్తుల విక్రయంతో ప్రపంచంలో అగ్రస్థాయి సంస్థ ఉంటుందని ఆయన తెలిపారు. అయితే ఆ సంస్థ ఏదో ఆయన వెల్లడించలేదు. 35 కోట్ల దుస్తుల అమ్మకాలతో ఫ్యూచర్ గ్రూప్ టాప్-10లో ఒకటిగా ఉంటుందని ఆయన తెలిపారు. పూర్తిస్థాయి సామర్థ్యంతో పనిచేయడం ప్రారంభించిన తర్వాత తమ గ్రూప్ ఫ్యాషన్ విభాగం నుంచే 3-3.5 బిలియన్ డాలర్ల

ఆర్నెల్ల ముందుగానే ఐడియా-వొడాఫోన్ విలీనం

న్యూఢిల్లీ, డిసెంబరు 6: టెలికాం సంస్థలు ఐడియా-వొడాఫోన్ ప్రక్రియ వేగవంతమైంది. అనుకున్నదానికంటే ఆర్నెల్ల ముందుగానే ఈ విలీన ప్రక్రియ ముగియనున్నట్లు సమాచారం. విలీన ప్రక్రియ సెప్టెంబరు 2018 నాటికి పూర్తి కావాలని మొదట నిర్ణయించారు. అంతకంటే ఆర్నెల్లకు ముందు అంటే మార్చి-ఏప్రిల్ నాటికి ఈ ప్రక్రియను ముగించాలని ప్రస్తుతం భావిస్తున్నారు. విలీనానికి కావాల్సిన అనుమతులన్నీ 2018 మార్చి-ఏప్రిల్ నాటికి లభించే అవకాశాలు ఉన్నాయని మేనేజ్‌మెంట్ భావిస్తోందని ఇటీవల ఐడియా సెల్యూలర్ లీడర్‌షిప్ సమావేశాన్ని ఉటంకిస్తూ బ్యాంకు ఆఫ్ అమెరికా-మెరిల్ లించ్ ఓ ప్రకటనలో తెలిపింది. వొడాఫోన్ ఇండియా నేతృత్వంలోని వొడాఫోన్, కుమార మంగళం బిర్లా నేతృత్వంలోని ఐడియా దేశంలో రెండో, మూడో అతిపెద్ద టెలికాం సంస్థలు. ఈ రెండు సంస్థలు విలీనం ద్వారా 400 మిలియన్ వినియోగదారులతో దేశంలో పెద్ద టెలికాం కంపెనీగా అవతరించాలని చూస్తున్నాయి.

రూ.5వేల కోట్ల కాంట్రాక్టులు దక్కించుకొన్న రిలయన్స్ ఇన్‌ఫ్రా

ముంబై, డిసెంబరు 6: బంగ్లాదేశ్‌లో రూ.5వేల కోట్ల విలువైన కాంట్రాక్టులను దక్కించుకున్నట్లు అనిల్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ బుధవారం తెలియజేసింది. ఈ కాంట్రాక్టులలో 750 మెగావాట్ల ఎల్ఎన్‌జి ఆధారిత కంబైన్డ్ సైకిల్ విద్యుత్ ప్లాంట్‌కు అవసరమైన మొత్తం మౌలిక సదుపాయాలను కల్పించడంతోపాటు దాన్ని ఏర్పాటు చేయడం కూడా ఉంది. అంతర్జాతీయ పోటీ బిడ్డింగ్‌పై ఈ ప్రాజెక్టులను కంపెనీ దక్కించుకుందని రిలయన్స్ ఇన్‌ఫ్రా ఒక ప్రకటనలో తెలిపింది. ఢాకా సమీపంలో మేఘనా ఘాట్ వద్ద 750మెగావాట్ల ఎల్ఎన్‌జి ఆధారిత కంబైన్డ్ సైకిల్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుతో పాటు మౌలిక సదుపాయాల కల్పన మొదటి కాంట్రాక్టు కాగా, కుతుబ్‌దేయా వద్ద ఇంటిగ్రేటెడ్ ఎల్ఎన్‌జి టెర్మినల్ ప్రాజెక్టు ఏర్పాటు రెండవ కాంట్రాక్టని ఆ ప్రకటన తెలిపింది. 2019నాటికి ఈ ప్రాజెక్టులు పూర్తి అవుతాయని కూడా ఆ కంపెనీ తెలిపింది. రిలయన్స్ టెలికాం భారీ అప్పులు ఊబిలో కూరుకుపోయిన నేపథ్యంలో అనిల్ అంబానీ నేతృత్వంలోని గ్రూప్ ఈ భారీ ప్రాజెక్టులను దక్కించుకోవడం సంస్థకు ఊరట కలిగించే అంశమని చెప్పవచ్చు. ఇటీవలికాలంలో రిలయన్స్ ఇన్‌ఫ్రా మరో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టును కూడా దక్కించుకున్న విషయం తెలిసిందే. ముంబైలోని బాంద్రా-వర్సోవా సీలింక్ ప్రాజెక్టుతో పాటు ముంబై-నాగ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణం ప్రాజెక్టును ఈ సంస్థ దక్కించుకుంది.

హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో నుంచి సౌరవిద్యుత్ బీమాపాలసీ

ముంబై, డిసెంబరు 6: దేశంలో ప్రైవేట్ రంగంలో నష్టేతర సంబంధిత రిస్క్‌లను తట్టుకునేందుకు మూడవ అతిపెద్ద జీవతేతర బీమా సంస్థ అయిన వీలు కల్పించేలా నూతన పాలసీ రూపొందించి హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో జనరల్ ఇన్యూరెన్స్ కంపెనీ చబడింది. భారతదేశవ్యాప్తంగా యుటిలిటీ స్కేల్ దేశంలోనే తొలిసారిగా సోలార్ ఎనర్జీ షార్ట్‌ఫాల్ సోలార్ ఫామ్స్, గ్రీన్ ఫీల్డ్స్ మొదలుకొని వాణి బీమా పాలసీని ప్రవేశపెట్టింది. సోలార్ ప్రాజెక్టు జ్య, ఆవాస భవనాల రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్స్ లు నిరంతరంఎదుర్కొనే సంప్రదాయేతర, భౌతిక వరకు అన్నింటినీ ఈ పాలసీ కవర్ చేస్తుంది.

సైయింట్ ఆధ్వర్యంలో హ్యాకాడ్రోన్-2018

హైదరాబాద్, డిసెంబరు 6: ఇంజినీరింగ్ తయారి ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ తదితరరంగాల్లో అంతర్జాతీయ అగ్రస్థాయి సంస్థ అయిన సైయింట్ దేశంలో మొట్టమొదటిసారిగాహ్యాకాడ్రోన్ 2018 ను నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. మైక్రోసాఫ్ట్ తెలంగాణ ప్రభుత్వాల స్పాన్సర్ షిప్స్‌తో సైయింట్ ఈ ఈవెంట్‌ను నిర్వహిస్తోంది. అత్యాధునాతన డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి వినూత్న మైన వాణిజ్య, పారిశ్రామిక సొల్యూషన్స్‌ను అభివృద్ధి చేయాలని కోరుకునే డెవలపర్లు, స్టార్టప్‌లు, టెక్నాలజీ విద్యార్థులు, స్వతంత్ర్య సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామర్లు అందరూ ఈ ఈవెంట్‌లో పాల్గొనవచ్చునని ఆ సంస్థ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేసింది.




నవతరం కోసం కల్ట్ 'యాంజిషన్'

పటీదార్లకు 'ధొరాజీ' స్థానం ప్రతిష్టాత్మకమే!

అహ్మదాబాద్, డిసెంబరు 6: అసెంబ్లీ ఎన్నికల్లో పటీదార్లనేత లలిత్ వాసోయా పోటీచేస్తున్న ధోరాజీ స్థానం హార్థిక్ పటేల్‌కు, పాస్‌కుసైతం ప్రతిష్టాత్మకంగా మారింది. వాసోయా మాజీ లోక్‌సభ ఎంపి హరిలాల్ పటేల్‌పై పోటీ చేస్తున్నారు. రాజ్‌కోట్ ఝిల్లాలో బలమైనవర్గంగా ఉన్న పటేళ్లలోనే ఈ పోటీ ప్రతిష్టాత్మకం అవుతుంది. ధోరాజీ సహజంగానే కాంగ్రెస్ పార్టీకి పటిష్టంగా ఉంటుంది. పటేల్ వృద్ధ నాయకుడు విఠల్ రాదాడియా ఇదే స్థానం నుంచి ఐదు పర్యాయాలు కాంగ్రెస్ టికెట్‌పై గెలిచారు. రాదాడియా ప్రస్తుతం బిజెపికి లోక్‌సభ సభ్యుడిగా పోర్‌బందర్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ధొరాజీ స్థానం నుంచే కాంగ్రెస్ పాస్ అభ్యర్థి వాసోయాను నిలిపింది. నియోజకవర్గంలో ముస్లింలు, దళితులతోపాటు పటీదార్లుకూడా చెప్పు కోదగిన సంఖ్యలో ఉన్నారు. అయితే ఈ నియోజకవర్గంలో ముస్లింలు, దళితులే అభ్యర్థి విజయాన్ని నిర్ణయిస్తారు. పటీదార్లు దళితుల సమస్యలకంటే స్థానిక అభివృద్ధి కూడా ముఖ్యంగా కనిపిస్తోంది. ఇప్పటికీ భూగర్భ డ్రైనేజి వ్యవస్థ లేదని, రోడ్ల దుస్థితి మరింత దిగజారిందని, ధోరాజీ పట్టణంలో మౌలిక వసతులు లేవని ప్రజలనుంచే నిరసన వ్యక్తం అవుతోంది. అలాగే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, కులాల కుమ్ములాటలు, గిట్టుబాటు ధరల కల్పన, పత్తి, వేరుశెనగ రైతుల ఆక్రోశం వంటివి ఈ ఎన్నికల్లో కీలకంగా మారాయి.



కులం, పటీదార్లకంటే ఇక్కడ స్థానిక సమస్యలే కీలకంగా మారాయి. బిజెపి అధీనంలోని నగర పాలక సంస్థ ఇప్పటికీ భూగర్భ డ్రైనేజి వ్యవస్థను ఆధునీకరించలేకపోయింది. పాస్‌నేత కూడా నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. స్థానిక సంస్థల్లో పెరిగిపోయిన అవినీతిని కూడా ఆయన ప్రస్తావిస్తున్నారు. గ్రామాల్లోని రైతులకు తక్కువ గిట్టుబాటు ధరలు లభిస్తున్నాయని ఆరోపించారు. గడచిన మూడేళ్లుగా మద్దతు ధరలు లేవని, రైతులు పెట్టుబడులు కూడా రావడంలేదని అన్ని కులాలవారు రైతాంగంలో ఉన్నారని, ఇక్కడ కులాల ప్రస్తావన లేదని అన్నారు. బిజెపి అభ్యర్థి హరిలాల్ పటేల్ కూడా పటీదార్ కులానికి చెందినవారే అభివృద్ధి అజెండా పైనే ఆయన ఓట్లు కోరుతున్నారు. అభివృద్ధి మా ప్రధాన అజెండా అని ప్రభుత్వం ధొరాజీ అభివృద్ధికి రూ.110 కోట్లు కేటాయించిందని, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ కొనసాగుతోందని, సగంపనులు పూర్తయ్యాయని అన్నారు. ఇక రైతుల గిట్టుబాటు ధరలను ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పత్తిని రూ.100 బోనస్ ధరతో కొనుగోలు చేస్తున్నదన్నారు. 20 కిలోల మూటకు 100 రూపాయలు గిట్టుబాటు ధరగా అందిస్తుందన్నారు. విద్యావంతులైన పటీదార్లు బిజెపి ప్రభుత్వం ఎలా పనిచేసిందో అర్థం చేసుకుంటారని పటీదార్ల డిమాండ్లకు అనుగుణంగా ప్రభుత్వం ఎంతో మేలు చేసిందన్నారు. బిజెపికి మద్దతు ఇవ్వరని తాను భావించడంలేదన్నారు. ఐతే బయటి వ్యక్తిగా పాస్ వాసోయాపై పోటీచేసి గెలుపొందాలని పట్టుదలతో ఉన్నారు. మొదటిసారిగా పాస్ నేత వాసోయా పోటీచేస్తున్నారు. రిజర్వేషన్ల డిమాండ్‌పై ఆయన కొంత లబ్ధిపొందుతున్నట్లు కనిపిస్తోంది. 2012లో ధొరాజీ స్థానాన్ని కాంగ్రెస్ గెలుచుకుంది. విఠల్ రాదాడియా అప్పటి కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయం సాధించారు. 2012లో ఐదోసారి గెలు పొందారు. అయితే ఆయన రాజీనామాతో 2013లో తిరిగి ఉప ఎన్నిక జరిగింది. బిజెపికి చెందిన ప్రవీన్ మకాడియా ఈ స్థానంలో గెలుపొందారు. వాసోయా ఇపుడు కాంగ్రెస్ బలంతో గెలుపొందేందుకు కృషిచేస్తుంటే.. బిజెపి 2013 ఎన్నికల నాటి పట్టును నిలబెట్టుకోవాలని చూస్తోంది. మొత్తం 17 మంది ఈ స్థానంలో పోటీ చేస్తున్నారు. వీరిలో కొందరు ప్రముఖులు కూడా ఉన్నారు. ఆమ్ ఆద్మీపార్టీ, జనతాదళ్‌యు, బహుజన్ సమాజ్ పార్టీ, మాజీ కాంగ్రెస్ నేత శంకర్‌సింగ్ వాఘేలా జన్ వికల్ప్ ఫ్రంట్, ఆరుగురు ఇండిపెండెంట్లు పోటీలో ఉన్నారు.



రామ మందిరానికి ఎన్నికలకు లింకుపెడుతున్న కాంగ్రెస్

గుజరాత్ ప్రచారంలో మోడీ ధ్వజం



గుజరాత్‌లోని నిధన్‌ధూకలో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ప్రధాని మోడీ

అహ్మదాబాద్, డిసెంబరు 6: రామ మందిర నిర్మాణం అంశాన్ని కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికలకు ఎందుకు ముడిపెడుతున్నదని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విమర్శించారు. సుప్రీంకోర్టులో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలపై మోడీ విస్మయం వ్యక్తం చేసారు. 2019 సార్వత్రిక ఎన్నికలు ముగిసేంతవరకూ రామ మందిర వివాదం దావాను వాయిదా వేయాలని కోరిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టులో కాంగ్రెస్ ఎంపి కపిల్ సిబాల్ వాదించే హక్కు ఆయనకు ఉంది. బాబ్రీ మసీదుపై వాదించే హక్కుకూడా ఉంది. అలాగే 2019 వరకూ వాయిదా వేయాలని కోరే హక్కు కూడా ఉందని, అయితే రామ మందిరం వివాదాన్ని లోక్‌సభ ఎన్నికలకు ముడిపెట్టడమేమిటని ఆయన ప్రశ్నించారు. గుజరాత్‌లో నిధన్‌ధూకలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మోడీ మాట్లాడుతూ ఎన్నికలతో ముడిపెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని, ఈ ఆలోచన సక్రమమేనా? అని మోడీ ప్రశ్నించారు. జాతి శ్రేయస్సు కాంగ్రెస్‌కు ముఖ్యంకాదని, రామ మందిరం నార్మిణాన్ని ఎన్నికలతో ముడిపెట్టడమే వారి లక్ష్యమని ఆయన ఆరోపించారు. సున్నీ వక్ఫ్‌బోర్డు తరపున వాదించిన కపిల్‌సిబాల్ ఈ వాదన లేవనెత్తిన సంగతి తెలిసిందే. అయితే సుప్రీంకోర్టు అందుకు నిరాకరించింది. జూలై 2019 తర్వాత విచారణ చేపట్టాలన్న వాదనను కొట్టివేసింది. ఫిబ్రవరి 8వ తేదీ నుంచి మొత్తం అప్పీళ్ల కేసులు విచారిస్తామని వెల్లడించింది. సిబాల్ వాదనపై కాంగ్రెస్ సొంతం చేసుకోలేదు. అది ఎంతమాత్రం పార్టీ నిర్ణయం కాదని, చెపుతోంది.

సిబల్ విజ్ఞప్తికి, సున్నీ వక్ఫ్‌బోర్డుకు సంబంధంలేదు

హిందూ, ముస్లింలిరువురూ సత్వర పరిష్కారాన్నే కోరుతున్నాం: సున్నీ వక్ఫ్‌బోర్డు స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 6: రామ మందిరం వివాదంపై సుప్రీంకోర్టు విచారణలో సీనియర్ న్యాయవాది సున్నీ వక్ఫ్ బోర్డు తరపున వాదించిన కపిల్‌సిబాల్ వ్యాఖ్యలను సున్నీ వక్ఫ్‌బోర్డు వ్యతిరేకించింది. దేశంలోని ప్రతి హిందూ ముస్లింలు ఈ సమస్యకు సత్వం పరిష్కారాన్నికోరుతున్నారని సున్నీ వక్ఫ్‌బోర్డు హాజీ మెహబూబ్ వెల్లడించారు. ఇదిలా ఉండగా బాబ్రి మసీదు కూల్చివేసి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా బ్లాక్‌డే సందర్భంగా ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని రాష్ట్రాలను కేంద్రం అప్రమత్తం చేసింది. 1992లో వెల్లువెత్తిన మతకలహాలకు తావులేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించింది. సుప్రీంకోర్టుసైతం రామజన్మభూమి బాబ్రి మసీదు కేసును వచ్చే ఏడాది ఫిబ్రవరి 8వ తేదీ విచారించాలని నిర్ణయించింది. 2019 సార్వత్రిక ఎన్నికలయ్యేంతవరకూ వాయిదా వేయాలని చేసిన కపిల్ సిబాల్ విజ్ఞప్తిని తిరస్కరించింది. అయితే కపిల్‌సిబాల్ వ్యాఖ్యలు కోర్టుబయట రాజకీయ గందరగోళం సృష్టించాయి. భారతీయ జనతాపార్టీ అమిత్‌షా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీని రామ్‌మందిర వివాదంపై తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్‌చేశారు. గుజరాత్ ఎన్నికల్లో కాంగ్రెస్,బిజెపి



తలమునకలై ఉన్న తరుణంలో సర్వోన్నత న్యాయస్థానం తన విచారణను ప్రారంభించింది. 22ఏళ్ల బిజెపి పాలననుంచి అధికారం రాబట్టాలని కాంగ్రెస్ శతవిధాలా ప్రయత్నాలు చేస్తోంది. కరసేవక్ పురమ్‌లో సాధవులు సౌర్యసమ్మేళన్‌ను నిర్వహించారు. బాబ్రిమసీదు కూల్చివేసిన 25వ వార్షికోత్సవం సందర్భంగా ఈ ప్రయత్నాలు చేసారు. కేంద్రమంత్రి రవిశంకర్ ప్రసాద్‌కూడా రాహుల్, సోనియాలు తమ వైఖరిని తెలియజేయాలని డిమాండ్‌చేశారు. కపిల్‌సిబాల్ తమ న్యాయవాదేనని అయితే ఒక రాజకీయ పార్టీకి సంబంధించినవారని సుప్రీం కోర్టులో ఆయన చేసిన విజ్ఞప్తి తప్పు అని సున్నీవక్ఫ్‌బోర్డు ఈ సమస్యకు సత్వర పరిష్కారం అవసరమని అభిప్రాయపడింది. అయోధ్యను నాలుగుజోన్లుగా విభజించారు. పదిసెక్టార్లుగా విభజించి నిషేధాజ్ఞలు,144వ సెక్షన్ అమలుచేశారు. ఎలాంటి నిరసన ప్రదర్శనలు చేయకూడదని ఉత్తర్వులు అందాయి. బిజెపి నేత సుబ్రహ్మణ్యస్వామి మాట్లాడుతూ రాజకీయస్థాయిలో కపిల్‌సిబాల్‌తన వాదనలు వినిపించారని లేనిపక్షంలో వారు ఎన్నికల్లో ఓడిపోతారని ఎద్దేవా చేశారు. సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి మాట్లాడుతూ బాబ్రిమసీదు కూల్చివేత అనేది లౌకికప్రజాస్వామ్య దేశంలో పెద్ద మచ్చఅని పేర్కొన్నారు. సిపిఎం ఇతర వామపక్ష పార్టీలతో బ్లాక్‌డేను నిర్వహిస్తుందని అన్నారు. బిజెపి అధికార ప్రతినిధి జివిఎల్ నరసింహారావు మాట్లాడుతూ రామ్‌మందిర్ వివాదంపై ఉన్న కేసుల విచారణను వాయిదా వేయాలన్న సున్నీవక్ఫ్‌బోర్డు తాజా నిర్ణయం ఎలా తీసుకుందని తాను కాంగ్రెస్ పార్టీనిసైతం ప్రశ్నిస్తున్నట్లు వెల్లడించారు. మొత్తంమీద దేశవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడంతో బాబ్రిమసీదు కూల్చివేసిన 25సంవత్సరాల సందర్భంగా నిర్వహించిన బ్లాక్‌డేరోజు ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోలేదు.

సిక్కులపై దాడికేసుల మూసివేతపై సుప్రీం సీరియస్!

న్యూఢిల్లీ, డిసెంబరు 6: సిక్కువ్యతిరేక దాడుల అరాచకానికి సంబంధించి 241 కేసుల మూసివేతపై సుప్రీంకోర్టు నియమించిన న్యాయమూర్తుల ప్యానెల్ అందించిననివేదికను పరిశీలిస్తామని స్పష్టంచేసింది. సుప్రీం కోర్టు 1984 సిక్కు వ్యతిరేక దాడుల సందర్భంగా నమోదయిన 241 కేసులను మూసివేయడాన్ని తీవ్రంగా పరిగణించింది. ఈనెల 11వ తేదీ న్యాయమూర్తులు జస్టిస్ జెఎం పంచాల్, జస్టిస్ కెఎస్‌పిరాధాకృష్ణన్‌లు అందించిననివేదికను క్షుణ్ణంగా పరిశీలిస్తామని ప్రకటించింది. ఒక అత్యాధునిక తోలు సంచిలో నంబర్‌లాక్ వ్యవస్థఉన్న బ్యాగ్‌ను సుప్రీం ఛీఫ్‌జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ ఎఎం కన్విల్కార్, డివై చంద్రచూడ్‌లు ఉన్న బెంచ్‌కు అందించారు. ఈ లాక్‌ను డిసెంబరు 11వ తేదీనే తెరవడం జరుగుతుందని బెంచ్ స్పష్టంచేసింది. అదనపు సొలిసిటర్ జనరల్ పింకీ అనంద్ కూడా అదేరోజు కోర్టులో హాజరు కావాలని సుప్రీం బెంచ్ స్పష్టంచేసింది. ప్యానెల్ సభ్యుల్లో ఒకరు సెప్టెంబరు4వ తేదీన ఒక లేఖరాసారని, సిట్ విచారణచేసి సిక్కులపై దాడుల కేసుల్లో 241కేసులను మూసివేయడం న్యాయసమ్మతమేనా అని ప్రశ్నించినట్లు బెంచ్ వెల్లడించింది. ఆగస్టు 16వ తేదీ సుప్రీంకోర్టు పర్యవేక్షక ప్యానెల్‌ను నియమించి సిట్ 241కేసులను మూసివేయాలన్న నిర్ణయంపై తులనాత్మక అధ్యయనంచేసి



మూడునెలల్లోపు నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. అంతకుముందు కేంద్రం సిట్ దర్యాప్తుచేసిన 250 కేసుల్లో 241కేసులను మూసివేయవచ్చన్న నివేదిక ఇచ్చిందని సుప్రీంకు వెల్లడించింది. ఇప్పటికీ సిట్ తొమ్మిదికేసులను దర్యాప్తుచేస్తోందని, మరో రెండు కేసులు సిబిఐ దర్యాప్తులో ఉన్నాయని వివరించింది. ఈఏడాది మార్చి 24వ తేదీ సర్వోన్నత న్యాయస్థానం కేంద్రప్రభుత్వాన్ని 199 కేసుల పూర్తి వివరాలు అందించాలని కోరింది. హోంమంత్రిత్వశాఖ మూసివేయాలని నిర్ణయించిన ఆకేసుల వివరాలు అందించాలని ఆదేశించింది. 1986 ఐపిఎస్ అధికారి ప్రమోద్ ఆస్తానా ఆధ్వర్యంలో సిట్ దర్యాప్తులు సాగాయి. రాకేష్ కపూర్ రిటైర్డ్ జిల్లా జడ్జి, కుమార్‌గ్యానేష్ అదనపు డిఇ్యూటి కమిషనర్‌లు సిట్‌లో సభ్యులుగా ఉన్నారు. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ హత్యానంతరం ఢిల్లీపరిసర రాష్ట్రాల్లో సిక్కు వ్యతిరేక అల్లర్లు వెల్లువెత్తాయి. ఒక్క ఢిల్లీనగరంలోనే 2733 మంది ప్రాణాలు కోల్పోయారు. సిట్‌టీమ్ దర్యాప్తుచేసిన ఈ కేసులపై కేంద్రం ఒక ప్రగతినివేదికను కూడా అందచేసింది. గుర్లాదిసింగ్ కహ్లాన్ పిటిషనర్‌గా ఉన్నఈకేసులో బెంచ్ మొత్తం 293 దాడులకేసులు పరిశీలనకు తీసుకున్నామని, సిట్ ముగ్గురుసభ్యుల బృందం 199 కేసులు మూసివేతకు సిఫారసుచేసిందని అన్నారు. ఢిల్లీ సిఖ్ గురుద్వారా యాజమాన్యకమిటీ సభ్యుడయిన కెహ్లాన్ ఈ దాడుల్లో బాధిత కుటుంబాలకు సిట్ సత్వర న్యాయం జరిగేటట్లు చూడాలని సుప్రీంకోర్టుకు నివేదించారు.

నేను మోడీ లాంటివాడిని కాను!

ట్విట్టర్‌లో రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ, డిసెంబరు 6: ట్విట్టర్‌లో తప్పులు దొర్లడాన్ని గుర్తించితెలియజేసిన బిజెపి పార్టీకి కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం తన ట్విట్టర్ ప్రశ్నలో ద్రవ్యోల్బణంపై ప్రశ్నలు వేసారు. అయితే తాను ప్రధాన మంత్రి నరేంద్రమోడీలా కాకుండా మనిషినే నని ఎప్పుడైనా తప్పులు దొర్లవచ్చని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా బిజెపి ఇదే విధంగా వ్యవహరించాలని కోరారు. ప్రధానినరేంద్రమోడీలా కాకుండా తాను ఒక మానవతా వాదినని ఆయన పేర్కొన్నారు. అప్పుడప్పుడు చేసే తప్పుల కారణంగా మన జీవితాలు కూడా ఆసక్తికరంగా మారతాయని, ద్రవ్యోల్బణంపైతాను వేసినప్రశ్నల్లో తప్పులు చూపినందుకు ధన్యవాదాలని పేర్కొన్నారు.తాను మరింతగా మెరుగుపడేందుకు దోహదంచేస్తుందని భవిష్యత్తులో కూడా ఇదే విధానం కొనసాగాలని సూచించారు. గుజరాత్ ఎన్నికల సందర్భంగా ప్రతిరోజూ రాహుల్ గాంధీ తన ట్విట్టర్‌లో ఒక ప్రశ్నవేస్తున్నారు. గాంధీ మంగళవారం ప్రభుత్వంపై సంధిస్తూ బిజెపి ప్రభుత్వం కేవలం సంపన్నుల ప్రభుత్వమని వారికోసం మాత్రమే పనిచేస్తుందని అన్నారు. 2014తో పోలిస్తే ధరలు ఎలాపెరిగాయో గమనించాలని బిజెపి అధికారంలోనికి వచ్చిన తర్వాత ఎలా పెరిగాయో చూడాలని ఆయన అన్నారు. అయితే శాతం వారీగా గణాంకాలను తప్పుగా గుణించారు. ఆ తర్వాత ట్విట్టర్‌లో సర్దుబాట్లు చేసి గణాంకాలను మార్చారు.

మోడీకి పోటీ రాహుల్ గాంధీయే!

శివసేన సామ్నా పత్రికలో సంపాదకీయం




ఉద్ధవ్‌థాకరే

ముంబయి, డిసెంబరు 6: ఎఐసిసి అధ్యక్షపదవికి రాహుల్ గాంధీ ఎన్నిక ఔరంగజేబ్ సింహాసనం అధిరోహించిన తరహాలో ఉందన్న ప్రధాని మోడీ విమర్శలు చూస్తుంటే రాహుల్ గాంధీ తనకు గట్టిపోటీ ఇచ్చే నేతగా భావిస్తున్నట్లు అవగతం అవుతోందని శివసేన అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే పేర్కొన్నారు. ఎలాంటి పోటీలేకుండా ఎఐసిసి అధ్యక్ష పదవికి ఎన్నిక అవుతున్న రాహుల్ గాంధీపై మోడీ వ్యంగ్యోక్తులు విసిరిన సంగతి తెలిసిందే. ఔరంగజేబ్ రాజ్‌తరహాలో అధ్యక్ష ఎన్నిక ఉందని అన్నారు. దీనిపై సేన తన పత్రిక సామ్నాలో సంపాదకీయం రాస్తూ మోడీ తన వ్యంగ్యోక్తులు చూస్తుంటే రాహుల్ తనకు పోటీదారుగా భావిస్తున్నట్లు అంగీకరించినట్లుగా ఉందని వ్యాఖ్యలు చేసారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం కంటే మొగల్ రాజుల తరహాలో వంశపారంపర్య పాలనలే ఉన్నాయని వ్యాఖ్యానించారు. పైగా ఔరంగజేబ్ రాజ్‌తరహా ఎన్నికపై కాంగ్రెస్ నేతలను ఆయన అభినందిస్తున్నట్లు వెల్లడించారు. అయితే సామ్నా సంపాదకీయంలోమాత్రం అందరి కళ్లు ఇపుడు గాంధీపై ఉన్నాయని, పార్టీ పునరుద్ధరణతోపాటు, కొత్త ఊపిరి, కొత్త జవసత్వాలిచ్చేందుకు ఎలా ప్రణాళికలు అమలుచేస్తారన్నదే అందరికీ ఆసక్తి అని అన్నారు. ఇప్పటివరకూ ఏకపక్షంగా బిజెపికే సాగిన గుజరాత్ ఎన్నికల్లో రాహుల్ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచారం చూస్తుంటే గట్టిపోటీ కనిపిస్తున్నట్లు భావించింది. నాలుగేళ్లపాటు రాహుల్‌ను పప్పుగా ఎద్దేవాచేసిన పార్టీలే ఇపుడు గట్టిపోటీదారుగా భావిస్తున్నాయన్నారు. అయితే రాహుల్‌ను ప్రశంసించడం శివసేనకు కొత్తేమీకాదు. సీనియర్ నేత రాజ్యసభ ఎంపి సంజయ్ రౌట్ గతంలో రాహుల్‌గాంధీ దేశాన్ని పాలించగల సామర్థ్యం సత్తా ఉన్న నాయకుడని మోడీ పరపతి పలుకుబడి పలచబడుతోందని వ్యాఖ్యానించారు. మూడేళ్లలో పార్టీపరంగా ఎంతో మార్పులు తెచ్చారని, ఆయన్ను పప్పు అనడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. బిజెపి ఎన్‌డిఎ కూటమికి అత్యంత పాతమిత్రునిగా కొనసాగిన సేన ఇపుడు కేంద్రం,మహారాష్ట్రల్లో అంశాల పరంగా విభేదిస్తూ వస్తోంది. ఔరంగజేబు పాలన మోడీకి నచ్చనిపక్షంలో రాష్ట్రంలో ఉన్న ఔరంగజేబ్, అఫ్జల్‌ఖాన్ స్థూపాలను కూల్చివేయాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రికి ఆదేశాలు జారీచేయాలని, ప్రస్తుతం ఇవి ఆరాధనా స్థలాలుగా ఉన్నట్లు సామ్నా వెల్లడించింది.

ఫోర్జరీ చేయలేదు.. ఎలాంటి ఒత్తిడి చేయలేదు: విశాల్

చెన్నై, డిసెంబరు 6, ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి జయలలిత మరణంతో ఖాళీ అయిన ఆర్.కె.నగర్ అసెంబ్లీ ఉప ఎన్నికలో ప్రముఖ తమిళ నటుడు విశాల్ అలియాస్ విశాల్‌కృష్ణ దరఖాస్తును మంగళవారం రెండుసార్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. మొత్తం పదిమంది మద్దతుదారులు దరఖాస్తుపై సంతకం చేయాలని, విశాల్ సమర్పించి దరఖాస్తులో 8మంది సంతకాలే ఉన్నాయని అధికారి అన్నారు. మంగళవారం సంతకం చేసిన వారిలో సుమతి,దీపక్‌లు రిటర్నింగ్ అధికారి ఎదుట హాజరై అఫ్లికేషన్ మీది సంతకం తమది కాదని చెప్పటంతో దరఖాస్తు చెల్లకుండా పోయిందని ఎన్నికల అధికారి తెలిపారు. దీనిపై తీవ్రంగాస్పందించిన విశాల్‌తన మద్దతుదారులను అధికార పార్టీ నాయకులు బెదిరించారని, అందుకు సాక్షాలున్నాయని కొన్ని ఆడియో టేపులను మీడియాకు చూపారు. ప్రపంచం మొత్తం సోషల్‌మీడియాతో ముందుకు వెళుతుంటే ఎన్నికల అధికారి ఆడియో టేపులను సాక్షంగా తేసుకోలేదని....దేశంలో ప్రజాస్వామ్యం ఎక్కడుందని ప్రశ్నించారు. ఏకపక్షంగా విచారించి తన దరఖాస్తున్న తిరస్కరించారని బుధవారం ఆరోపించారు. తనకు అన్యాయం జరిగిందని.. న్యాయపోరాటం చేస్తానని అన్నారు. మరోపక్క ఆర్.కె.నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో యాభైవేలకు పైగా బోగస్ ఓటర్లు ఉన్నారని, గతంలో మద్రాసు హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా.. ప్రభుత్వ ఒత్తిడితో ఎన్నికల సంఘం బోగస్ ఓటర్లను లిస్టునుండి పూర్తిగా తొలగిచలేదని డియంకె ఆరోపించింది. గతంలో తీర్పు ఇచ్చిన పిల్‌ను తిరిగి వాచారించాలంటూ డియంకె బుధవారం మద్రాస్ హైకోర్టులో పిటిషన్ వేసింది.



ప్రైవేటు సంస్థలకు ప్రభుత్వ ఆసుపత్రి 'గ'లీజు!

- ఇదేనా గుజరాత్ హెల్త్‌కేర్ విధానం
- ట్విట్టర్‌లో మోడీకి రాహుల్ ప్రశ్నలు

న్యూఢిల్లీ, డిసెంబరు 6: గుజరాత్‌ప్రభుత్వం ప్రజారోగ్యంపై తీవ్ర అశ్రద్ధ చూపించిందని, దీనివల్ల ప్రజలు రాష్ట్రంలో రోగాల బారిన పడ్డారని ఎఐసిసి ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. రాష్ట్రంలో 39శాతం మంది చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందడంలేదని బిజెపి హెల్త్‌కేర్ విధానం ఏమిటో ప్రజలకు ఇట్టే అవగతం అవుతుందని అన్నారు. ట్విట్టర్‌లో రాహుల్ సంధిస్తున్న ప్రశ్నల్లో ఎనిమిదవ ప్రశ్నగా గుజరాత్ హెల్త్‌కేర్‌పై విమర్శల దాడిచేసారు. రాష్ట్రంలోని భుజ్ ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేటు వ్యక్తులకు అంటే ఆదాని గ్రూప్‌కు లీజుకు ఇచ్చారని, ఆ ప్రైవేటు సంస్థ వైద్యకళాశాల నిర్వహిస్తోందన్నారు. భుజ్ ప్రభుత్వ ఆసుపత్రిని తన మిత్రులకే 99 ఏళ్లపాటు లీజుకిచ్చారని, ఇదేనా హెల్త్‌కేర్‌విధానం అని రాహుల్ ప్రశ్నించారు. రాష్ట్రంలో 39శాతం మంది చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందడంలేదన్నారు. శిశుమరణాలు ప్రతి వెయ్యిమందికి 33గా ఉన్నాయని, వైద్యరంగంలో ధరలు ఛార్జిలు పెరిగిపోయాయని, వైద్యుల కొరత తీవ్రంగా ఉందని ఆరోపించారు. అంతకుముందు కూడా నిరుద్యోగం,మహిళా భద్రత, విద్య, విద్యుత్‌కొనుగోలుతో ప్రైవేటు కంపెనీలకు అనుచిత లబ్ధి, రాఫ్ల రుణం తీరుతెన్నులు వంటి వాటితోపాటు ప్రధాని మోడీ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు అందరికీ పక్కాఇళ్లపై కూడా ప్రశ్నలు సంధించారు.

ట్రిపుల్ తలాక్ ముసాయిదా చట్టానికి యుపి ఆమోదం

లక్నో, డిసెంబరు 6: ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కేంద్రప్రభుత్వ ట్రిపుల్ తలాక్ ముస్లిం విధానానికి వ్యతిరేకంగా రూపొందించినవ ుసాయిదా చట్టానికి ఆమోదం తెలిపింది. ట్రిపుల్ తలాక్ కింద ముస్లిం పురుషులు తమ భార్యలకు మూడుసార్లు తలాఖ్‌చెపితే సరిపోతుంది. విడిపోయినట్లుగానే భావిస్తారు. ప్రస్తుతం రూపొందించిన ముసాయిదా చట్టంలో మూడేళ్లపాటు జైలుశిక్ష, మరియు జరిమానా కూడా విధిస్తారు. ట్రిపుల్ తలాక్ వినియోగించిన వారిపై ఈ చట్టం ప్రయోగిస్తారు. కేంద్రం ప్రతిపాదించిన ఈ ముసాయిదా చట్టాన్ని ముందు రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించాల్సి ఉంటుంది. ముఖ్యమంత్రి అధ్యక్ష తన జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదిస్తారు. తమ కేబినెట్‌లో ట్రిపుల్ తలాక్‌పై వచ్చిన ముసాయిదా బిల్లును ఆమోదిస్తున్నట్లు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. కేంద్ర రాష్ట్రాలను తమ అభిప్రాయాలను 10వ తేదీలోపు పంపించాలని ఆదేశించిందని ప్రభుత్వ అధికార ప్రతినిధి



సిద్ధార్థ్ నాథ్‌సింగ్ వెల్లడించారు. ముసాయిదా చట్టంప్రకారం ప్రస్తుతం తలాక్ మూడుసార్లు చెపితే ఆ నేరం నాన్‌బెయిలబుల్ నేరంగా పరిగణిస్తారు. నేరం రజువైతే మూడేళ్ల జైలు జరిమానా రెండూ ఉంటాయి. అంతేకాకుండా భార్యకు భరణం, చిన్నపిల్లలైతే వారి ఆలనా పాలనా కూడా చూసుకోవాలి. ఆగస్టు 22వ తేదీ సుప్రీంకోర్టు ట్రిపుల్ తలాక్‌ను వ్యతిరేకించింది. ఇస్లామిక్ విధానంలో కొనసాగుతున్న విధానం రాజ్యాంగ వ్యతిరేకమని, రాజ్యాంగంలోని 14వ అధికరణం కింద ఉల్లంఘించినట్లేనని అభిప్రాయపడింది. చట్టంముందు అందరూ సమానమే నన్న భావనకు ట్రిపుల్‌తలాక్ వ్యతిరేకంగాఉందని అభిప్రాయంవ్యక్తం చేసింది.

ఫ్రీగా విమానయానం.. స్పైస్‌జెట్ వినూత్న ఆఫర్

ముంబయి, డిసెంబరు 6: వివిధ రకాల ఆఫర్లతో విమానయాన సంస్థలు ప్రయాణికులను ఊరిస్తున్నాయి. ఇప్పటికే ఇండిగో, ఎయిరిండియా వంటి సంస్థలు తగ్గింపు ధరలకే టికెట్లను అందిస్తుండగా స్పైస్‌జెట్ అందుకు భిన్నమైన ఆఫర్‌తో ముందుకు వచ్చింది. ఉచితంగానే విమాన ప్రయాణం చేసే సౌలభ్యం కల్పిస్తోంది. ప్రయాణానికి చెల్లించిన మొత్తాన్ని తిరిగి వోచర్ రూపంలో చెల్లిస్తోంది. డిసెంబరు 1నే ఈ ఆఫర్ ప్రారంభంకాగా, ఈ నెలాఖరు వరకు వర్తిస్తుంది. డిసెంబరు 1 నుంచి 2018 మార్చి 31 మధ్య ప్రయాణానికి ఈ ఆఫర్ వర్తిస్తుంది. దీనికోసం ప్రయాణికులు తొలుత స్పైస్‌జెట్ వెబ్‌సైట్‌ద్వారా టికెట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. అన్ని ఛార్జీలతో కలిపి టికెట్ మొత్తాన్ని సదరు పోర్టల్ ద్వారా చెల్లించాలి. ఆ లావాదేవీ పూర్తయిన తర్వాత స్పైస్‌జెట్‌కు చెందిన 'స్పైస్‌స్టైల్ డాట్ కామ్' షాపింగ్ వెబ్‌సైట్‌లో లాగిన్ అవ్వాలి. అందులో స్టైల్ క్యాష్‌లోని మై అకౌంట్ సెక్షన్‌లో ఎస్ఎమ్ఎస్‌ద్వారా వచ్చిన కోడ్‌ను ఎంటర్



చేయడంద

సాంకేతిక వ్యవసాయంతో అన్నదాత అభివృద్ధి: మంత్రుల సూచన

- రైతు అభివృద్ధికి పెద్దపీట, ప్రతిపక్ష నాయకుడు అవాస్తవాలు, రైతు రథంకు రూ.1.82కోట్ల రాయితీ

- సాంకేతిక పరిజ్ఞానంతో అధికదిగుబడులు, జిల్లాకు రూ.33వేల కోట్ల రుణమాఫీ, నాడు ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ, నేడు ఏటీ



బుధవారం రాయదుర్గం సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం డిసెంబరు 6 ప్రభాతవార్త: సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వ్యవసాయంతో రైతుల అభివృద్ధికి బాటలు వేయాలని ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు ఆలోచించి అగ్రిటెక్‌ను అన్నదాల కోసం ఏర్పాటు చేశారని రాష్ట్ర వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. రాయదుర్గంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డ్ ఆవరణలో బుధవారం గృహనిర్మాణ, సమాచార, పౌరసంబందాల మంత్రి కాలవ శ్రీనివాసులు అధ్యక్షతన ఏర్పాటుచేసిన రైతు సదస్సుకు వ్యవసాయ శాఖా మంత్రి ముఖ్యఅథితిగా పాల్గొని పలు విషయాలు, ముఖ్యమైన సమాచారం రైతులకు తెలిపారు. అందులో బాగంగ ఈ మద్యనే విశాఖలో జరిగిన అగ్రిటెక్ సమావేశంకు హాజరైన బిల్‌మిరిండగేట్ పౌండేషన్ బిల్‌గెట్స్, పలువురు నిపుణులు, శాస్త్రవేత్తలు అందుకు నిదర్శనమని ఆయన సూచించారు. గత నెల 16, 17 తేదిల్లో విశాఖ పట్టణంలో వ్యవసాయ సాంకేతిక సదస్సు జరిగిన విషయం అందరికి తెలిసిన విషయమని ఈ సదస్సుకు ఉప రాష్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర వ్యసాయశాఖా మంత్రి షెకావత్ బెల్‌గెట్స్‌లు హాజరై ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు అందిస్తున్న సాంకేతిక పరిజ్ఞానంపై కితాబిచ్చారని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఉపగ్రహం (శాటిలైట్) ద్వార భూమిలో ఉన్నలోపాలను తెలయపరిచి పరీక్షించి పంటల సాగుకు అనుకూలతలతో తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులకు ఇది నాంది అని ఆయన చెప్పారు. రైతుల రుణాలకు రూ.87కోట్లు, కౌలు రైతుల పంటరుణాలకు రూ.1400ల కోట్లు, పంటల బీమా రూ.435కోట్లు, తుంపర, బిందు సేద్యంకు రూ.1120కోట్టు ఒక్క అనంతపురం జిల్లాకు కేటాయించడం జరిగిందని ఈ సమాచారం ప్రతిపక్షనేత తెలుసుకోవాలని ఆయన సూచించారు. అసెంబ్లీలీ ప్రజాసమస్యలపై చర్చించాల్సి ందిపోయి రోడ్లపై తిరిగేందుకు వచ్చారని ఆయన ఎద్దేవాచేశారు. అతి తక్కువ వర్షపాతం అనంతపురం జిల్లా నమోదవుతున్నందున జిల్లా రైతుల అభివృద్ధి కోరి అధిక నిధులు జిల్లాకు కేటాయిస్తున్నామని అందులోనూ కర్ణాటక సరిహద్దులో ఉన్న రాయదుర్గం నియోజకవర్గం ప్రజలు, రైతుల అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరుచేస్తున్నటుల ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

ప్రకృతి వ్యవసాయంకు ప్రాధాన్యం

సహజసిద్ధమైన వ్యవసాయంకు తెదేపా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. అందులో బాగంగ రైతు రథయాంత్ర పథకం కింద రాయదుర్గం నియోజకవర్గంలోని 50శాతంతో 95 మంది రైతులకు రూ.1.82కోట్లతో ట్రాక్టర్లు పంపిణీ చేయడం జరగిందన్నారు.

వ్యవసాయంలో నష్టాలు అధిగమించేందుకే సదస్సు: మంత్రి కాలవ

గత 20 సంవత్సరాలగా రైతులు వ్యవసాయంలో నష్టపోతున్నారు. ఈ నష్టాలను అధిగమించేందుకు ఈ వ్యవసాయ సంకేతిక రైతు సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందని గ్రామీణ గృహనిర్మాణ, సమాచార, పౌరసంబందాల శాఖామాత్యులు కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. దేశంలోనే వ్యవసాయ సాంకేతిక సదస్సు ఏపీలో విశాఖలో ఏర్పాటుచేసి రైతులకు ఉపయోగపడేల రైతుల్లో ఉత్సాహం పెచ్చడం జరిగిందన్నారు. ఈ ఉత్సాహం అధిక దిగుబడులు సాందించేలా ఉత్పాదన, ఉత్పత్తులు, జీవన ప్రమాణాలు పెంచడానికి దోహదపడేలా ఉందని ఆయన తెలిపారు. తరతరాలుగా వ్యవసాయాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్న అన్నదాతలకు ఎక్కడ నష్టపోయామో అక్కడే సాధించాలన్న ధ్యేయంతో రైతులు అన్నికరవులుచూసినా, ఆర్థిక నష్టాలు భరిస్తున్నారని భవిష్‌లో ఇలాంటివి జరగరాదన్న ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ సౌకర్యం కలిపంచారని మంత్రి అన్నారు. ఒక్క రెండు నెలలు జీతాలు రాకపోతే ఉద్యోగులు విలవిల్లాడుతారు. అయితే రైతులు అలాకాదు కష్టలకు ఎదురొడ్డి నిలుస్తారని ఆయన అన్నారు. మా జిల్లాకు రూ.56 వేల కోట్ల పంట రాయితీ అందాలిస ఉంది వ్యవసాయశాఖ మంత్రి వర్యలు తమకు మంజూరు చేసి ఆదుకోవాలని ఆయన సభలో విన్నవించారు. అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లుల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతున్నా రైతుల వ్యవసాయ రంగానికి పెద్ద ఎత్తు రాయితి ఇచ్చి అన్నదాతను ఆదుకోవడం ఒక్క చంద్రబాబుకు మాత్రమే సాధ్యమన్నది అందరు గమనించాలని మంత్రి తెలిపారు. కనీవిని ఎరగని రీతిలో జిల్లాకు రూ.1032కోట్ల పంటరాయితి మంజూరుచేసిన ఘనత తెదేపాకు, చంద్రబాబుకే దక్కిందని ఆయన కొనియాడారు. గతంలో అన్నదాతల పేరుచెప్పి రూ.వేల కోట్ల దోచుకున్న కొందరు నాయకులను చేశాం అయితే తమ నాయకుడు చంద్రబాబు రైతు బిడ్డగా రైతుల సంక్షేమమే ధ్యేంగా పనిచేస్తు అనేక రైతు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మెన్ పూల నాగరాజు మాట్లాడారు. అనంతరం మంత్రులు, జెడ్పీ చైర్మెన్ ట్రాక్టర్లు, బిందు, తుంపర పరికరాలు అన్నదాతలకు పంపిణీచేశారు. వ్యవసాయ, పటు పరిశ్రమశాఖ అధికారులు ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను రైతులతో కలసి మంత్రులు సందర్శించారు. ఇందులో రాయదుర్గం మార్కెట్‌యార్డ్ చైర్మెన్ చంద్రహాస్, ఏపీఎంఐపీ స్టేట్ ప్రాజెక్ట్ అధికారి సూర్యప్రకాష్, రెండవ జేసీ ఖాజామొహిద్దీన్, డిఆర్‌డిఏ పీడీ రామారావు, ఏపీఎంఐపీ ఏపీడీ చంద్రశేఖర్, స్థానిక తెదేపా నాయకులు, రైతులు పాల్గొన్నారు.



బుధవారం విజయవాడలో జరిగిన మహామృత్యుంజయ హోమం పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న ఛీఫ్ సెక్రటరీ దినేష్ కుమార్

వేదోక్తంగా మృత్యుంజయ హోమ పూర్ణాహుతి

పాల్గొన్న ఛీఫ్ సెక్రటరీ దినేష్ కుమార్

విజయవాడ (ఇంద్రకీలాద్రి) డిసెంబర్ 5, ప్రభాతవార్త: లోక రక్షణార్థం, ప్రజలంతా సుభిక్షంగా వుండాలనే సంకల్పంతో శ్రీ కనకదుర్గ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నటరాజ స్వామి ఆలయం ప్రక్కన నిర్వహిస్తున్న మహామృత్యుంజయ హోమం సహిత చతుర్వే హనన కార్యక్రమం, పూర్ణాహుతి బుధవారం వేదోక్తంగా పూర్తి చేశారు. ఆలయ అర్చకులు, వేద పండితులు ఈ హోమ ప్రక్రియను జరిపించారు. రుగ్వేదం, కృష్ణ యజుర్వేదం, సామవేద, అధర్వణవేద పండితులు సామూహికంగా ఏక కాలంలో చతుర్వేద హవనం చేస్తూ పూర్ణాహుతిలో అగ్నిదేవుడికి యజ్ఞ సంబారాలను సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్యక్రమాలకోసం వచ్చిన 43 మంది ఎన్ఆర్ఐలు ఆలయానికి వచ్చారు. ఈ పూర్ణాహుతి కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్ సెక్రటరీ దినేష్ కుమార్, ఆలయ ఇఒ ఏ సూర్యకుమారి, ధర్మకర్తల మండలి చైర్మన్ గౌరంగబాబు, ట్రస్టుబోర్డు సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీవారి దర్శనానికి 8గంటలు

తిరుమల,డిసెంబర్ 6 ప్రభాతవార్త: తిరుమలలో శ్రీవారి దర్శనంకోసం మళ్లీ భక్తులు కొంతసంఖ్య లోవున్నారు. పెరిగిన మోస్తరుదర్జీతో బుధవారం సాయంత్రానికి వైకుంఠం-2లోని 26కంపార్టు మెంట్లు భక్తులతోనిండిపోయి 8గంటలు సమయం దర్శనానికి పడుతోంది. సాయంత్రం 6గంటల వరకు సుమారు 37,037వేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల లెక్కింపుల్లో 2.80కోట్లు రూపాయలు ఆదాయం వచ్చింది.

సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి

- 10రోజుల్లో ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం, 3రోజులలో ట్రైల్‌రన్ ప్రారంభం

- విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవంలో కలెక్టర్ సత్యనారాయణ వెల్లడి



బుధవారం కర్నూలు జిల్లా సిద్ధాపురంలో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పర్యవేక్షిస్తున్న కలెక్టర్, ఇరిగేషన్ అధికారులు

ఆత్మకూరు, డిసెంబరు 6, ప్రభాతవార్త: సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తయాయని, త్వరలో ప్రారంభిస్తామని కలెక్టర్ సత్యనారాయణ, శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఇరిగేషన్ సిఇ నారాయణరెడ్డి, విద్యుత్‌శాఖ ఎస్ఇ భార్గవరాముడు అన్నారు. బుధవారం కర్నూలు జిల్లా ఆత్మకూరు మండల పరిధిలోని సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పర్యవేక్షించి, విద్యుత్ సబ్‌స్టేషన్ స్టేజి 1, స్టేజి 2 పవర్ సరఫరా ప్రారంభించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 10రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిచే ప్రారంభోత్సవం నిర్వహించి రైతులకు సాగునీరు, మంచినీరు అందించేందుకు, రైతులకు అంకితం చేసేందుకు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతంగా పూర్తి అయ్యాయని తెలిపారు. ఇప్పటి వరకు దాదాపుగా రూ.76కోట్లతో ఎత్తిపోతల పథకం నిర్మాణానికి వ్యయం చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా 23వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పారు. మూడు రోజుల్లో ట్రైల్ రన్ నిర్వహించి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఎస్ఇ శ్రీనివాసులు, ఏఇ పుల్లారావు, డిఇ దామోధర్, రఘురామ్‌రెడ్డి, ఏఇలు విజయ్‌కుమార్, మంజునాథ్, విద్యుత్‌శాఖ డిఇలు శ్రీనివాసులు, ఉమాపతి, నాగప్ప, ఏడిలు శేషాద్రి, జయశంకర్, ప్రభాకర్, ఏఇ రమేష్‌బాబు, నగరపంచాయతీ కమిషనర్ రమేష్‌బాబు, పోలీస్ శాఖ అధికారులు డిఎస్పి మాదవరెడ్డి, సిఐ కృష్ణయ్య, ఎస్ఐ వెంకట సుబ్బయ్య, రెవెన్యూ శాఖ అధికారులు ఆర్‌డిఓ హుసేన్‌సాహెబ్, తహశీల్దార్ రాజశేఖరబాబు, టిడిపి నాయకులు యుగంధర్‌రెడ్డి, రాంమూర్తి, నాగార్జునరెడ్డి, వంగాల శివరామిరెడ్డి, జెడ్‌పిటిసి కర్నాటి వెంకటరాముడు, వరాల మాలిక్, కృష్ణగౌడ్, జెడ్ శ్రీనివాసరెడ్డి, నగరపంచాయతీ చైర్మన్ శివపురం నూర్‌మహ్మద్, అధికారులు పాల్గొన్నారు.

మాజీ రౌడీషీటర్ దారుణ హత్య

విజయవాడ క్రైం, డిసెంబర్ 6, ప్రభాతవార్త: చాలా సంవత్సరాలుగా ప్రశాంతంగా వున్న విజయవాడలో మాజీ రౌడీషీటర్ హత్య జరగడంతో కలకలం చెలరేగింది. నగరంలో సుబ్బు అనే మాజీ రౌడీషీటర్‌ను అతని వ్యతిరేక వర్గీయులు హత్య చేశారు. బుధవారం జరిగిన ఈ హత్యతో నగరంలో కలకలం చెలరేగింది. హతుడిపై నగరంలో పలు పోలీస్‌స్టేషన్లలో పలు రౌడీషీట్ కేసులు నమోదై వున్నాయి. నిందితులు కత్తులతో నరికి చంపారు. నిందితుడిపై కక్షగట్టిన పాత నేరస్థులే ఈ హత్యకు కారకులై వుంటారని మాచవరం పోలీసులు అనుమానిస్తున్నారు. ఇప్పటికే అనుమానంతో ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకుని వారు హత్యకుపయోగించిన బైకులను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

ఎవ్వరినీ ఉపేక్షించం: డిసిపి గజరావు భూపాల్

ఈ హత్యోదంతంపై నగర పోలీస్ డిసిపి గజరావ్ భూపాల్ మాట్లాడుతూ హత్య చేసిన నిందితులెవరైనా సరే ఉపేక్షించబోమని హెచ్చరించారు.

కాట్రగడ్డ శ్రీనుపై అనుమానాలు

కాట్రగడ్డ శ్రీను అనే టిడిపి నాయకుడి హస్తం వున్నట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. రెండేళ్ల క్రితం నిందితుడి అన్న సత్యనారాయణను కూడా హత్య చేశారు.

డంపింగ్‌యార్డులో మొక్కలు నాటిన మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు

బొబ్బిలి డిసెంబరు 6 ప్రభాతవార్త: స్థానిక వ్యవసాయమార్కెట్ కమిటీ సమీపంలో గల కృష్ణాపురం రహదారిలో గల డంపింగ్ యార్డు పరిధిలో రాష్ట్ర భూగర్భగనులశాఖామాత్యులు ఆర్‌వి సుజయ్‌కృష్ణరంగారావు బుధవారం మొక్కలు నాటారు. ఈ యార్డులో విపరీతంగా మున్సిపాలిటీ వారు చెత్తాచెదారాలను పారబోస్తుండడంతో అక్కడ కాలనీవాసులంతా కలిసి స్వచ్ఛందంగా గత కొద్దిరోజుల నుంచి చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రం చేసుకుంటున్న సంగతి తెలిసిందే, దీనిపై మంత్రి సుజయ్ వారిని అభినందించారు. ఇక్కడ పూర్తిగా చెత్త వేయకుండా తగు చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింతాడ రవి, ముక్క శ్రీనివాసరావు, ఎం.రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షం లేని ప్రజాస్వామ్యం, దూకుడు పెంచిన పవన్ కల్యాణ్

అమరావతి, డిసెంబరు 6, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: జనసేనా అధినేత పవన్‌కల్యాణ్ చలోరే..చలోరే...చల్ అంటూ చాలా రోజుల తర్వాత జనంలోకి వచ్చి రాష్ట్రంలో నాలుగురోజుల పర్యాటనలో భాగంగా బుధవారం పర్యటిస్తూ పలు కార్యక్రమల్లో ప్రసంగిస్తూ 2019ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు ఏపార్టీకి లేదని,ప్రతిపక్షం లేని ప్రజాస్వామ్యమని,పిఆర్పీ నేత కె.చిరంజీవి తన అన్నకు ద్రోహం చేసిన వారిని క్షమించే ప్రసక్తే లేదని పవన్‌కల్యాణ్ ఆవేశభరితంగా ప్రసంగిస్తూ దూకుడు పెంచారు.దీంతో భాజాపా,తెదేపా నేతలు నివ్వెరపోయారు.విశాఖలో డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఇండియాలో ఉద్యోగి ఆత్మహత్య చేసుకొన ్న వెంకటేశ్ కుటుంబసభ్యులను పరామర్శించి డీసీఈ ఉద్యోగులు చేస్తున్న రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని సందర్శించి ఆందోళనకారులను,ప్రజలను,మీడియా నుద్దేశించి కేంద్రంపై విరుచుకుపడ్డారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసమస్యలు పరిష్కరించడంపై ఘోరంగా విఫలమయ్యాయని,పరోక్షంగా ఆరెండు పార్టీలు 2019లో ప్రజలను ఓటు అడిగే అర్హత,నైతికహక్కు లేదని ఘాటుగా విమర్శిస్తూ ధ్వజమెత్తారు.ప్రభుత్వాల పనితీరు సరిగా లేనందున తాను ప్రభుత్వంపై పోరాటమే తన ధ్యేయమని ఆయన స్పష్టంచేశారు.ఇక ప్రతిపక్షం ప్రజాసమస్యలను పరిష్కరించడంలోను,అధికారపార్టీ వైఫల్యాలను ఎదురుకోలేక చివరికి అసెంబ్లీ సమావేశాలకు కూడా హాజరు కాలేకపోయారని ఆరోపించారు.తన అన్న చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో చాలామంది మోసం చేశారని వారిని ఏ ఒక్కరిని వదిలే ప్రసక్తేలేదని ఆయన ఆవేశంగా సంబంధితవారిని హెచ్చరించారు.ఇక రాజకీయాల్లో వారసత్వం ఉండదని తండ్రి ముఖ్యమంత్రిగా కొనసాగితే కుమారుడు ముఖ ్యమంత్రిగా కొనసాగే హక్కులేదని పరోక్షంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డికి చురకలు వేశారు.పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టని నిర్మాణంలో వేగం పెరగకపోవడంపై తాను ప్రాజెక్టు నిర్మాణం కోసం పోరాటం చేస్తానని స్పష్టం చేశారు.తన మూడు విడతల పర్యటనలో తొలి విడత అధ్యాయనం,పరిశీలన,అవగాహన చేసుకొని రెండవ విడత పర్యటనలో వాటిని అమలుకు ప్రభుత్వాలను ప్రశ్నిస్తానని,మూడవ విడత ఆ సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తానని హెచ్చరించారు.నిస్పృహలో ఉన్న యువతను జాగృతం చేయడమే తన అభిమతమని ఈ నేపధ్యంలోనే రే చలో రే చల్ గీతంతో జనంలోకి వచ్చినట్లు పేర్కొన్నారు.పవన్ ప్రసంగంలో కేంద్రంపై దూకుడు పెంచి,దేశంపై అసహనంతో చురకలు అంటించారు.వైసీపీపై కూడా విరుచుకుపడ్డారు.ప్రస్తుత వైసీపీ,తెదేపాలో కొనసాగుతున్న పూర్వ పీఆర్పీ నేతలపై ఘాటుగా విరుచుకుపడుతూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఇందులో ఉభయ కమ్యూనిస్టు నేతలు పవన్ తొలిరోజు పర్యటనపై ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.అలాగే ఆయన నటించిన సినిమాలు పూర్తయ్యాయని ఇక ఫుల్‌టైం రాజకీయాల్లో కొనసాగుతానని హామీఇచా ్చరు.పవన్ కల్యాణ్ తొలిరోజు పర్యటనలో తెలుగుదేశం ప్రభుత్వాన్ని పెద్దగా విమర్శించలేదని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.ప్రధానమంత్రి నరే ంద్ర మోదీపై ప్రత్యేకించి విమర్శ చేయలేదు.2014ఎన్నికల్లో భాజపా,రాష్ట్రంలో తెదేపాకి మద్దతు ఇవ్వడం అభివృద్ధి కోసమేనని ఆపార్టీనేతల హామీలను నమ్మి బలపరిచానని ఈ మూడున్నర సంవత్సరాల్లో అభివృద్ధి చేయకుండా,ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నారని ఆరోపిస్తూ పవన్ ప్రజలముందుకు వచ్చారు.మరో మూడు రోజులపాటు రాష్ట్రంలో పర్యటిస్తున ్నందున తన పర్యటనలో ఏమి మాట్లాడతారోనని అన్నీ రాజకీయ పార్టీ నేతలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.మొత్తం మీద పవన్‌కల్యాణ్ ప్రస్తుత పర్యటనలో దూకుడు పెంచారు.

విశాఖ సెమినార్‌కు మిందికి ఆహ్వానం



మింది విజయమోహనరావు

బొబ్బిలి డిసెంబరు 6 ప్రభాతవార్త: ఈ నెల 8,9 తేదీలలో విశాఖ ఏయూలో జరగనున్న అంతర్జాతీయ ఆంగ్లభాషా సెమినార్‌కు పాతబొబ్బిలికి చెందిన ఆంగ్లభాషోపాధ్యాయుడు మింది విజయమోహనరావుకు నిర్వాహకుల నుంచి ఆహ్వానం అందింది. ప్రపంచ వ్యాప్తంగా వివిధ జాతుల భాషలు, సంస్కృతి, లింగవివక్ష వంటి అంశాలపై చర్చ, పరిశోధన పత్రాల సమర్పణ ఉంటాయని ఆయన తెలిపారు. వలస విధానం-గాయపడిన సంస్కృతి అనే సామాజిక అంశంపై తాను పరిశోధన పత్రాన్ని సమర్పించనున్నట్లు విజయమోహన్ తెలిపారు.

42 నెలల తర్వాత బిసి మంత్రానికి కారణం ఏమిటి?

దళారులు, వ్యాపారులు దోచుకుంటున్నారు: ఎల్.రమణ



బుధవారం జగిత్యాలలో మీడియాతో మాట్లాడుతున్న టిడిపి అధ్యక్షుడు ఎల్.రమణ

ప్రభాతవార్త ప్రతినిధి / జగిత్యాల

రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ 42 పరి పాలనలో 4.52లక్షల కోట్ల ఖర్చుపై శ్వేత పత్రం విడుదల చేయాలని, ఆరుగాలం శ్రమించి అన్నంపెట్టే రైతు కల్లల్లో కన్నీరు పెట్టించడం ప్రభుత్వ పనితనానికి నిదర్శనం అని టిటిడిపి రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ రమణ రాష్ట్ర ముఖ్యమంత్రికెసిఆర్‌పై మండిపడ్డాడు. జగిత్యాల జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో బుధవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎల్.రమణ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం 42 నెలల్లో పరిపాలనో సాధించింది శూన్యం అని తెలంగాణ సాధనలో నలువైపుల నుండి ఉద్యమాలతోపాటు ఆత్మ హత్యలు చేసుకోవడంతోనే తెలంగాణ లభించింది అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తోనే తెలంగాణ అబివృద్ధి జరగడం లేదని తెలంగాణ ఏర్పడ్డాక నీళ్ళు, నిధులు, నియామకాలు మనమే చేసుకున్నామని అనేక సమావేశాల్లో, టిఆర్ఎస్ మేనిఫెస్టోలో పొందుపర్చామని గద్దెనెక్కాక అలాంటి ఏమి లేదన్నారు.రైతులు పండించిన పంటలకు వచ్చే దిగుబడికి గిట్టుబాటు ధరలేక తెచ్చిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నామని రైతులు పంటలను దళారీలు, వ్యాపారులు దోచుకుంటున్న ప్రభుత్వం రైతుల పక్షణ నిలువడం లేదన్నారు. సింగరేని ఎన్నికల్లో ప్రభుత్వం పూర్తి స్థాయిలో అవినీతికి పాల్పడిందని సంఘం ఎన్నికలు చివాట్లు పెట్టిందని కెసిఆర్ తలదించు కోవాలన్నారు. కెసిఆర్ అన్నదాతల పక్షణ కోరుతున్న కరీంనగర్ ప్రాంతానికి వస్తున్నావు కదా దోమ పోటు వచ్చిన రైతుల పొలాల్లో దిగి చూడాలని నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని పేర్కొన్నారు. నిజామబాద్ ఎంపి కవిత 100 రోజుల్లో ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానని మూడు సంవత్సరాలు దాటిన తెరిపించలేదని సిఎం కెసిఆర్ కరీంనగర్ పర్యటన నుండి వెళ్ళేలోపు శర్కర ఫ్యాక్టరీ వెంటనే తెరిపించాలని డిమాండ్ చేసారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ మాటలు నీటి మూటలన్నారు. రాష్ట్రంలో 12 వందల మంది మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించలేదని రాష్ట్రంలో అధికారుల వేదింపులు ఎక్కువయ్యాయని గొల్లపెల్లి మండలంలో భక్కయ్య, మనాకొండూర్‌లో ఇద్దరు దళితులు విద్యార్థులు నిరుద్యోగులు ఇలా ఎందరో ఆత్మహత్యలు చేసుకుంటారన్నారు. ఎంబిసిలో 1000కోట్లు కేటాయిస్తున్నారని బిసిల ఖర్చుపై శ్వేపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేసారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు అయిల్నేని సాగర్‌రావు, పట్టణ అధ్యక్షులు బాలె శంకర్, నాయకులు మహాంకాలి రాజన్న, మల్లారెడ్డి, మల్లేశం, కౌన్సిలర్లు హనుమండ్ల జయశ్రీ, నవ్వోతు రవీంధర్, రఘు, హజ్గర్ ఖాన్, నిరంజన్, మక్కిడి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు మిలీషియా సభ్యులు లొంగుబాటు

ప్రభాతవార్త / విశాఖపట్నం

విశాఖ జిల్లా ఎస్‌పి రాహుల్ దేవ్ శర్మ ఎదుట సీపీఐ మావోయిస్టు మిలీషియా సభ్యులు ముగ్గురు బుధవారం లొంగిపోయారు. విజయనగరం జిల్లా సాలూరు మండలం సారిక పంచాయతీ ఎగువ నంబి గ్రామానికి చెందిన వంతల సీత, ఎలియాస్ వనజ, కొయ్యూరు మండలం నల్లబిల్లి గ్రామానికి చెందిన గొల్లూరి ఈశ్వరరావు, బెదబయలు మండలం గాదిగుంట గ్రామానికి చెందిన వంతల శోభనలు లొంగిపోయిన వారిలో ఉన్నారు. వీరు అనేక నేరాల్లో మావోయిస్టులతో పాటు పాలుపంచుకున్నారు. వీరంతా మావోయిస్టుల మాయమాటలు, పాటలకు ఆకర్షితులై వారు చెప్పిన అసాంఘిక కార్యక్రమాల్లో పాల్గొని ప్రస్తుతం వారి ఆరోగ్యాలు సహకరించక మావోయిస్టులు చేసిన కార్యక్రమాల వల్ల తమ గ్రామాలకు ఎటువంటి ఉపయోగం లేదని గుర్తించి లొంగిపోయినట్టు ఎస్‌పి వివరించారు.

తిరుమలపై పేలుడుసామాగ్రి నిషేధం

భక్తులకు విస్తృతప్రచారం చేస్తాం: సివిఎస్ఒ ఆకే రవికృష్ణ

తిరుమల,డిసెంబర్ 6 ప్రభాతవార్త: పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలకు లైసెన్స్ లేని ఆయుధాలు, పేలుడు సామాగ్రిని తీసుకురాకూడదని,దీనిపై విస్తృత ప్రచారం చేస్తామని టిటిడి సివిఎస్‌వోఆకేరవికృష్ణ తెలిపారు. దీనిపై దేశవ్యాప్తంగా దూరప్రాంతాలనుంచి వచ్చే భక్తులకు అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారంచేస్తామని తెలిపారు. ఇటీవల భక్తులు తమ వాహనాల్లో నిషేధిత ఆయుధాలను తీసుకెళుతుండగా అలిపిరి చెకింగ్‌పాయింట్‌వద్ద టిటిడి విజిలెన్స్, ఎస్‌పిఎఫ్ సిబ్బంది తనిఖీలు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారని వివరించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతంకాకుండా భక్తులకు అవగాహన కల్పించాలని నిర్ణయించినట్లు ఎస్‌వో రవికృష్ణ వివరించారు. లైసెన్స్ వున్న ఆయుధాలు,పేలుడుసామాగ్రి వున్న పక్షంలో అలిపిరి చెక్‌పాయింట్‌వద్ద వాటికి సంబంధించిన ధృవీకరణపత్రాలు సమర్పించాలని, లేనిపక్షంలో చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సివిఎస్‌వో హెచ్చరించారు.

ఆత్మగౌరవం కాదు అవినీతికి గౌరవం

- మరుగుదొడ్ల నిర్మాణం పేరిట రూ 100 కోట్లు స్వాహా

- అత్యుత్సాహంతో జిల్లాను ఒడిఎఫ్‌గా ప్రకటన

- నిధుల దుర్వినియోగంపై విజిలెన్స్‌కు ఫిర్యాదు: జెడ్పీచైర్మన్ రాఘవేంద్రరెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న జెడ్పీచైర్మన్ రాఘవేంద్రరెడ్డి

నెల్లూరు కలెక్టరేట్, డిసెంబరు 6 ప్రభాతవార్త: అత్మగౌరవం పేరుతో నెల్లూరు జిల్లాలో అమలవుతోన్న మరుగుదొడ్ల నిర్మాణంలో భారీస్థాయిలో అవినీతి చోటుచేసుకుందని, రూ. 100 కోట్లకు పైగా నిధుల దుర్వినియోగం జరిగిందని జిల్లాపరిషత్ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లాపరిషత్ కార్యాలయంలో ఇందుకు సంబంధించి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన ఇందుకు సంబంధించిన వివరాలను గణాంకాలతో సహా వివరించారు. జిల్లావ్యాప్తంగా పంచాయితీల వారీగా మరుగుదొడ్లనిర్మాణం,బిల్లుల చెల్లింపులపై సమాచారం తెప్పించు కున్నానని పేర్కొన్న అయన పలు మండలాల్లో మరుగుదొడ్లు నిర్మించ కుండానే నిర్మించినట్లు రికార్డులలో చూపి నిధులు దిగమింగారన్నారు. రికార్డులలో కట్టినట

టీమిండియాకు నిరాశ

భారత్-శ్రీలంక మూడో టెస్టు డ్రా

మూడు టెస్టుల సిరీస్ భారత్ వశం- కోహ్లీ సేనకు వరుసగా 9వ సిరీస్ విజయం - చివరి రోజు తేలిపోయిన భారత్ బౌలర్లు



ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: భారత్-శ్రీలంక జట్ల మధ్య ఢిల్లీలోని ఫిరోజ్ షా కోట్ల వేదికగా జరిగిన మూడో టెస్టు డ్రాగా బుధవారం ముగిసింది. 410 పరుగుల భారీ లక్ష్య ఛేదనకి దిగిన శ్రీలంక జట్టుని ఆలౌట్ చేయడంలో భారత బౌలర్లు సమష్టిగా విఫలమయ్యారు. 1-0తో మూడు టెస్టుల సిరీస్ భారత్‌వశమైంది. మూడో టెస్టులో చివరి రోజు భారత్ ఊహించిన దానికి విరుద్ధంగా జరిగింది. అసాధారణంగా పోరాడారు. తేల్చేస్తారులే అనుకున్న టీమిండియా బౌలర్లు వికెట్లు తీయలేకపోయారు. దీంతో లంక బ్యాట్స్‌మెన్ల ముందు తేలిపోయారు.31/3తో మంగళవారం సాయంత్రానికి లంకను ఒత్తిడిలోకి నెట్టిన భారత్ చివరి రోజు 87 ఓవర్లు బౌలింగ్ చేసినా, మరో రెండు వికెట్లు మాత్రమే పడగొట్టగలిగింది. దీంతో చివరి టెస్టు డ్రా అవ్వక తప్పలేదు. అయితే సిరీస్ విజయమే టీమిండియాకు ఊరటనిచ్చే అంశంగా చెప్పవచ్చు. ఈటెస్టు సిరీస్ గెలవడంతో భారత్ వరుసగా 9 సిరీస్ విజయాలు సాధించింది. దీంతో గతంలో ఈ ఘనత సాధించిన ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌ల సరసన కోహ్లీసేన నిలిచింది. సిరీస్‌లో 610 పరుగులు చేసిన సారథి విరాట్ కోహ్లీకి మ్యాన్ ఆఫ్ ద సిరీస్ దక్కింది.

అడ్డుగోడలా ధనంజయ, రోషన్ సిల్వా: భారత్-శ్రీలంక మూడో టెస్టు చివరికి డ్రాగా ముసిగింది. చివరి రోజు 7 వికెట్లు పడగొట్టాల్సి ఉండటంతో కోహ్లీసేన విజయంపై ధీమాతో తొలి సెషన్ ప్రారంభించింది. కోహ్లీసేన మార్చి మార్చి బౌలర్లను ప్రయోగించినా ఫలితం దక్కలేదు. లంకేయుల అసాధారణ పోరాటం ముందు టీమిండియా ప్రణాళికలు పారలేదు. ఐదో రోజు, బుధవారం ఓవర్‌నైట్ స్కోరు 31/3తో బ్యాటింగ్ ఆరంభించిన పర్యాటక జట్టు పట్టు వదల్లేదు. టీమిండియా మిగతా ఏడు వికెట్లు పడగొట్టకుండా ధనంజయ డిసిల్వా (219 బంతుల్లో 15ఫోర్లు, ఒక సిక్సర్‌తో 119 పరుగులు రిటైర్డ్ హర్ట్), కొత్త కుర్రాడు రోషన్ సిల్వా (154 బంతుల్లో 11ఫోర్లతో 74 నాటౌట్) అడ్డుగా నిలిచారు. వారికి నిరోషన్ డిక్వెలా (72 బంతుల్లో 6ఫోర్లతో 44 నాటౌట్), సారథి దినేశ్ ఛండీమాల్ (90బంతుల్లో 2ఫోర్లతో 36 పరుగులు)తోడుగా నిలిచారు. రోజు మొత్తం బౌలింగ్ చేసిన టీమిండియా 7 వికెట్లు పడగొట్ట లేక పోయింది. 87 ఓవర్లలో కేవలం రెండు వికెట్లే తీసింది. జట్టుస్కోరు 35వద్ద ఏంజెలో మాథ్యూస్ (1)ని జడేజా పెవిలియన్‌కు పంపించాడు. 147వద్ద చండీమాల్ అశ్విన్ బౌల్డ్ చేశాడు. అంతే మిగతాదంతా లంకేయుల పోరాటమే. తొలుత ఆచితూచి ఆడిన ధనంజయ డిసిల్వా అర్ధశతకం ముందు బౌండరీలు బాదడ ప్రారంభించాడు. తొడ కండరాలు పట్టేయడంతో రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగే వరకు అలాగే పూపు కొనసాగించాడు. జడేజా, అశ్విన్ బౌలింగ్‌ను సులభంగా ఆడేశాడు. అతడు మైదానం వీడినా పరిస్థితిని భారత్ సద్వినియోగం చేసుకోలేకపోయింది. తొలి ఇన్నింగ్స్‌లో డకౌటైన అరంగేట్రం కుర్రాడు రోషన్ డిక్వెలా అర్ధశతకంతో వికెట్ పడకుండా కాచుకున్నాడు. అతడికి సీనియర్ డిక్వెలా తోడుగా నిలిచాడు. శ్రీలంక 103 ఓవర్లకు 299/5తో నిలిచింది. ఆట ముగిసేందుకు మరో 7 ఓవర్లు ఉండగా రెండు జట్ల కెప్టెన్లు డ్రాకు అంగీకరించారు. బర్త్‌డే బాయ్ జడేజా 3 వికెట్లు తీశాడు. తొలి టెస్టు డ్రాగా ముగియగా నాగ్‌పూర్‌లో జరిగిన రెండో టెస్టులో భారత్ ఇన్నింగ్స్, 239 పరుగుల తేడాతో విజయం సాధించింది.తాజాగా సిరీస్‌లో చివరిదైన మూడో టెస్టు కూడా ముగియడంతో సిరీస్‌ని భారత్ 1-0తో చేజిక్కించుకుంది. ఈటెస్టులో భారత్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 536 పరుగులకు డిక్లేర్ చేయగా శ్రీలంక 373పరుగులకే ఆలౌట య్యింది. దీంతో టీమిండియాకి 163 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌ని 246/5తో నిలిచిన దశలో భారత్ డిక్లేర్ చేసింది. 409 పరుగుల లక్ష్యంతో రెండో ప్రారంభించిన శ్రీలంక 5వ రోజు ఆటముగిసే సమయానికి 6వికెట్లు కోల్పోయి 299 పరుగులుచేసింది.దీంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది.


ధనుంజయ




రోషన్ డిసిల్వా

తప్పిదాలు చేశాం...దిద్దుకుంటాం : కోహ్లీ: శ్రీలంకతో మూడో టెస్టులో టీమిండియా కొన్ని తప్పిదాలు చేసినట్లు కెప్టెన్ విరాట్ కోహ్లీ అంగీకరించాడు. ఆసక్తికరంగా సాగిన ఈ టెస్టు మ్యాచ్ చివరి డ్రాగా ముగియడంతో సిరీస్ 1-0తో భారత్ వశమైంది. మ్యాచ్ అనంతరం కోహ్లీ మాట్లాడుతూ చివరి రోజైన బుధవారం 7 వికెట్లు పడగొడితే భారత్ గెలిచే అవకాశం ఉన్నా బౌలర్లతో పాటు ఫీల్డర్లు కూడా కొన్ని తప్పిదాలు చేసినట్లు చెప్పుకొచ్చారు. ఈ రోజు మూడు సెషన్లలో కలిపి మొత్తం 87 ఓవర్లు బౌలింగ్ చేసినా భారత బౌలర్లు పడగొట్టిండి రెండు వికెట్లు మాత్రమే. వ్యక్తిగతంగా ఈ సిరీస్ నాకు చాలా కీలకం. మునుపటి ఫామ్‌ని అందుకోగలిగాను. ఇదే ఫామ్‌ని వన్డేల్లోనూ కొనసాగించాలని ఆశిస్తున్నా. జట్టు కొన్ని తప్పిదాలను చేసింది. వాటిని సరిదిద్దుకోవాల్సి ఉంది. బ్యాటింగ్, బౌలింగ్‌లో ఫర్వాలేదనిపించినా, ఫీల్డింగ్‌లో మాత్రం ఇంకా కొంత మెరుగవ్వాలి. ముఖ్యంగా స్లిప్ ఫీల్డింగ్‌లో గత రెండేళ్లుగా నేను సుదీర్ఘ క్రికెట్ ఆడాను కాబట్టి నా శరీరం విశ్రాంతి కోరుతోంది. దక్షిణాఫ్రికా పర్యటనకి ముందు రెస్ట్ తగిన సమయమని నా భావన అని కోహ్లీ వివరించాడు.

వరుస విజయాల కెప్టెన్‌గా కోహ్లీ ప్రపంచ రికార్డు

పోతుగంటి వెంకట రమణ /స్పోర్ట్స్ ప్రతినిధి

టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ మరో అరుదైన మైలురాయిని అందుకున్నాడు. ఫిరోజ్ షా వేది కగా భారత్-శ్రీలంక జట్ల మధ్య చివరి టెస్టు డ్రాగా ముగిసిన సంగతి తెలిసిందే. చివరి రోజు టీమిండియా విజయానికి 7 వికెట్లు అవసరం కాగా 87ఓవర్లలో కేవలం రెండు వికెట్లు మాత్రమే తీయగలిగారు. దీంతో మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ 1-0తో కైవసం చేసుకుంది. కెప్టెన్‌గా ఇది వరుసగా తొమ్మిదో సిరీస్ విజయం కావడం విశేషం. తద్వారా అంతర్జాతీయ క్రికెట్ లో వరుసగా అత్యధిక టెస్టు సిరీస్ విజయాలు సాధించిన ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాం టింగ్ రికార్డుని కోహ్లీ సమం చేశాడు. 2005 నుంచి 2008 మధ్య కాలంలో పాంటింగ్ నేతృ త్వంలో ఆస్ట్రేలియా జట్టు వరుసగా తొమ్మిది సిరీస్‌లను గెలిచింది. ఇంగ్లాండ్ జట్టు కూడా 1884 నుంచి 1892 మధ్య కాలంలో తొమ్మిది టెస్టు సిరీస్‌లలో విజయాలు సాధించింది. 2015లో ధోని నుంచి టెస్టు కెప్టెన్సీ పగ్గాలను అందుకున్న కోహ్లీ తొలి టెస్టు సిరీస్‌ను లంకపైనే గెలవడం విశేషం.ఆ తర్వాత దక్షిణాఫ్రికా (సొంతగడ్డపై), 2016లో వెస్టిండీస్ (బయిట), 2017లో న్యూజిలాండ్ (సొంతగడ్డపై), ఇం గ్లాండ్(సొంతగడ్డపై), ఆస్ట్రేలియా (సొంత గడ్డపై), బంగ్లాదేశ్ (సొంతగడ్డపై), శ్రీలం క(బయిట) కోహ్లీ వరుస సిరీస్‌లను గెలిచాడు. స్వదేశంలో శ్రీలంకతో సిరీస్ అనంతరం కోహ్లీసేన దక్షిణా ఫ్రికా పర్యటనకువెళ్తోంది. ఈ పర్యటనలో భాగంగా ఆతిథ్య దక్షిణాఫ్రికాతో కోహ్లీసేన మూడు టెస్టులు ఆడనుంది. ఈ మూడు టెస్టుల సిరీస్‌లో గనుక టీమిండియా విజయం సాధిస్తే కోహ్లీ కెప్టెన్‌గా ప్రపంచ రికార్డుని నెలకొల్పు తాడు. ఈసిరీస్‌లో భాగంగా భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య తొలి టెస్టు జనవరి 5న ప్రారంభం కానుంది. టెస్టుల్లో భారత్‌కు అత్యధిక విజయాలను అందించిన కెప్టెన్ల జాబితాలో విరాట్ కోహ్లీ 3వ స్థానంలో ఉన్నాడు. కోహ్లీ కెప్టెన్సీలో భారత్ 32 మ్యాచ్‌లాడగా 20 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. కెప్టెన్‌గా మహేంద్ర సింగ్ ధోని భారత్‌కు అత్య ధిక విజయాలను అందించాడు. ధోని కెప్టెన్సీలో భారత్ 60 టెస్టులాడగా 27 టెస్టుల్లో విజయం సాధించింది. ఇక ధోని తర్వాత సౌరవ్ గంగూలీ 49 టెస్టుల్లో 20 విజయాలతో రెండో స్థానంలో ఉన్నాడు. 2017 భారత్ క్రికెట్‌కు అద్భుతమైన ఏడాది. ఈ ఏడాది టీమిండియా మూడు ఫార్మ ట్లలో కూడా అద్భుత ప్రదర్శన చేసింది. ఈ ఏడాది రన్ మెషిన్ విరాట్ కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో పరుగుల వరద పారించాడు.మొత్తం 46 మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ ఇప్పటివరకు 2818 పరుగులు చేశాడు. 68.73 యావరేజీతో పరుగులు చేసిన కోహ్లీ 11 సెంచరీలు, 10 హాఫ్ సెంచరీలు సాధించాడు. వరుసగా రెండో ఏడాది కూడా మూడు డబుల్ సెంచరీలు నమోదు చేశాడు. శ్రీలంకతో ముగిసిన మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో కోహ్లీ ఓ సెంచరీతో పాటు రెండు డబుల్ సెంచరీలు నమోదు చేశాడు.చివరి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో 50 పరుగులు చేసిన కోహ్లీ లంకపై మూడు టెస్టుల్లోనే 610 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ సిరీస్‌ల్లో కూడా కోహ్లీ 600కిపైగా పరుగులు చేశాడు. 2014-15లో ఆసీస్‌పై 692 పరుగులు చేసిన విరాట్ కోహ్లీ 2016-17లో ఇంగ్లాండ్‌పై 655 పరుగులు చేశాడు. తద్వారా మూడు సిరీస్‌ల్లో 600కిపైగా పరుగులు చేసిన తొలి భారత క్రికె టర్‌గా రికార్డు నెలకొల్పాడు.

బిసిసిఐ క్రికెట్ అండర్-19 పోటీల్లో దేవరపల్లి కళాశాల విద్యార్థినుల విజయం



దేవరపల్లి,డిసెంబరు 6 ప్రభాతవార్త: బిసిసిఐ అండర్ 19 మహిళా క్రికెట్ జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ ఆలిండియా ఛాంపియన్‌గా పశ్చిమగోదావరి జిల్లా మండల కేంద్రమైన దేవరపల్లి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో చదువుతున్న బి.ఎ మొదటి సంవత్సరం విద్యార్థి జి. నవ్యదుర్గ, కె.హెప్సిబా ఆంధ్ర ప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించారు.నవంబరు 16-30 తేదీల వరకు గుంటూరులోను, జార్ఖండ్‌లలో జరిగిన పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున మొదటి బహుమతి సాధించారు.వీరికి ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ టీమ్‌కు రూ.12లక్షలు నగదును అందజేసినట్లు కళాశాల వ్యాయామ అధ్యాపకుడు కెవిడివి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా విజయం సాధించిన క్రీడాకారిణులు కె హెప్సిబా,జి నవ్యదర్శులను మంగళవారం కళాశాలలో ఘనంగా సత్కరించారు.ఈ సత్కార సభలో వీరిని కళాశాలల చైర్మన్ డి సువర్ణరాజు,ప్రిన్సిపల్ వి.ఆనంద రావు,పిజి కోర్సుల డైరెక్టర్ బి. కీర్తినాయుడు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.భాస్కర రావు, కళాశాల పిఆర్ఓ చిన్నం వెంకటేశ్వర్లు అభినందించారు.

ధోనీ కీపింగ్ చేస్తుండగా బౌలింగ్ చేయాలి: బసిల్ థంపి



న్యూఢిల్లీ: భారత క్రికెట్ జట్టు మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోని నాయకత్వంలో ఆడాలని ఎంతోమంది యువ క్రికెటర్లు కోరుకుంటున్నారు. ఎందుకంటే అనుభవం గల ఆటగాడు ఇచ్చే సలహాలు, సూచనలు తమకు భవిష్యత్తులో రాణించేందుకు ఉపయోగపడతాయని. కానీ, ధోని కెప్టెన్సీకి వీడ్కోలు చెప్పాడు. అయినప్పటికీ కొందరు ఆటగాళ్లు అతను ఉన్న జట్టులో ఆడాలని కోరుకుంటారు. శ్రీలంకతో టీ20 సిరీస్ కోసం ఎంపికైన భారత యువ ఫేసర్ బసిల్ థంపి..ధోని గురించి తన మనసులో కోరికను వెల్లడించాడు. మహేంద్ర సింగ్ ధోని కెప్టెన్సీలో ఆడాలని ఎంతో మంది యువ క్రీడాకారులు కోరుకుంటారు. వారిలో నేను ఒకడిని. కానీ, ఇప్పుడు అది జరిగే పరిస్థితిలేదు. ఇప్పుడు నా కోరిక ఒకటే. ధోనీ వికెట్ల వెనుక కీపింగ్ చేస్తుండగా...నేను బౌలింగ్‌చేయాలి. త్వరలో ఈ కోరిక తీరుతుందనే ఆశిస్తున్నానని థంపి తెలి పారు. ఈఏడాది ఐపిఎల్‌లో థంపి గుజరాత్ లయన్స్‌కి ప్రాతినిధ్యం వహించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఐపిఎల్ నా కెరీర్‌నే మార్చేసింది. ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో నా చివరి రెండు ఓవర్లలో 10 యార్కర్లు వేశాను. అవి కూడా రోహిత్ శర్మ, కీరన్ పొలార్డ్ లాంటి అగ్రశ్రేణి ఆటగాళ్లకు. నేను భారత్ జట్టుకు ఎంపికైన విషయాల్ని కెసిఏ కార్యదర్శి జయేశ్ జార్జి చెప్పగానే షాకయ్యాను. గత ఏడాదికాలంగా ఎప్పుడెప్పుడు టీమిండియా చోటు దక్కించుకుంటానా అనిఆశగా ఎదురుచూస్తున్నాను. ఇప్పుడు నా కల నెరవేరిందని థంపి వివరించాడు.

శ్రీలంక క్రికెట్ బోర్డుకు మంత్రి వార్నింగ్

న్యూఢిల్లీ: శ్రీలంక క్రికెట్ బోర్డుకి ఆ దేశ క్రీడల మంత్రి దయసిరి జయశేఖర గట్టి హెచ్చరికలు జారీ చేశారు. తనకి కొంత సమయం ఇస్తే, క్రికెట్ బోర్డుని దారిలోకి తెచ్చి జట్టు ఆటతీరుని కూడా సమూలంగా మార్చివేస్తానని వెల్లడించారు. మంగళవారం తన అనుమతి లేకుండానే వన్డే సిరీస్ కోసం భారత్‌కి పయనమైన శ్రీలంక జట్టుని విమానాశ్రయం నుంచి మంత్రి వెనక్కి పిలిపించిన విషయం తెలిసిందే. దీనిపై విమర్శలు చెలరేగడంతో మంత్రి బుధవారం స్పందించారు. నాకు కొంత సమయం ఇవ్వండి. శ్రీలంక క్రికెట్ బోర్డులోని వ్యవహారాలను చక్కదిద్దుతాను. జట్టు పేలవ ప్రదర్శనకి కారణమైన వాటిని అంత సులభంగా విడిచిపెట్టవద్దు. బోర్డు ఎన్నికల్లో ఓట్లని 140నుంచి 75కి తగ్గించాలని చూస్తున్నా. ఈ చర్య ద్వారా క్రికెట్ బోర్డులోకి రాజకీయాలు చొప్పించాలని నాకు లేదు. కానీ, పాలన వ్యవహారాలు మెరుగుపర్చాలని ఆశిస్తున్నానని దయసిరి వివరించారు. డిసెంబర్ 10 నుంచి శ్రీలంక జట్టు భారత్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది.







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 Air Surcharge: Delhi : 40 Ps.